# కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహిత

## వేదార్థదీపికా సహితము

పంచమ కాండము

పంచమ పంవుటము


వ్యాఖ్యాన కర్త:

శిరోమణి, భాషాప్రవీణ,

తర్కవ్యాకరణ పూర్వోత్తర మీమాంసా విశారద

శ్రీ రామవరపు కృష్ణమూర్తిశాస్త్రి

ప్రచురణ:

శ్రీ ఎం. వి. ఎస్. ప్రసాద్, ఐ.ఏ.ఎస్.

కార్యనిర్వహణాధికారి,

తిరుమల తిరుపతి దేవస్థానములు,

తిరుపతి.

1991

Kṛṣṇa Yajurvedīya Taittirīya Samhita
With Telugu Commentary Vedārthadīpikā

Edited, Translated and Commented By :
SIROMANI
RAMAVARAPU KRISHNAMOORTHY SASTRY

T. T. D. Religious Publications Series No.

First Edition 1991

Copies : 2000

Price :

*Published by :*
Sri M. V. S. Prasad, I. A. S.,
Executive Officer,
T. T. Devasthanams, Tirupati.

*Printed at :*
Tirumala Tirupati Devasthanams Press,
Tirupati - 517 507

# ముందుమాట

ఈ ప్రపంచంలో శబ్దార్థప్రకాశకమైన శబ్దం అనే ప్రదీపమే లేకపోతే భువనత్రయం అంతా అంధకార బంధురమై పోతుందని ఆచార్యదండి మహాకవి అన్నది పరమసత్యం. కాలాంతర, దేశాంతర, లోకాంతర విషయాలనూ, అప్రత్యక్షాలూ అనూహ్యాలూ అయిన విషయాలనూ ప్రకాశింపజేసే ఆప్తవాక్యరూపమైన శబ్దం ప్రమాణమై వ్యవహారసిద్ధమై వున్నది.

యథార్థవాది ఆప్తుడు. ఆప్తోచ్చరితం కానిది అప్రమాణం కనుక ఆప్తవాక్య రూపమైన శబ్దం ప్రమాణం అని స్పష్టమయినది. ప్రమాణశబ్దం ఆప్తోపదేశమనీ, పదార్థ సాక్షాత్కారం కలవాడు ఆప్తుడనీ తేలిన సారాంశం. అప్రత్యక్షాలూ, అనూహ్యాలూ అయి, లోకులు గ్రహించదగ్గ విషయ విశేషాలను యథాతథంగా వెల్లడింపగల ఆప్తుడు సర్వజ్ఞుడైన భగవంతుడే. ఆలాంటి ఆప్తవాక్యం వేదమే. సమస్త ప్రపంచాన్నీ సృష్టించి పాలించే భగవంతుడు లోకులకు కర్తవ్యాకర్తవ్యాలను బోధించటానికీ, దుర్జ్ఞేయాలైన తన స్వరూప స్వభావాదులను తెలియజేయటానికీ సర్వార్థప్రకాశమైన వేదాన్ని లోకులకు అనుగ్రహించాడు. అది మొదట బ్రహ్మకు ఆనుగ్రహించబడింది. బ్రహ్మనుంచి మహర్షులకూ, వారినుంచి ఇతరులకూ అధ్యయనాధ్యాపనాదిక్రమంగా, గురుశిష్య పారంపర్యంగా లోకవ్యాప్తి పొందింది.

ఆ వేదమే సృష్ట్యాది ప్రాప్తమై, పురాణ న్యాయ మీమాంసా ధర్మశాస్త్రాలచేత, శిక్షా-వ్యాకరణాది షడంగాల చేత వ్యాఖ్యాతమై, మన్వాది మహాపురుష పరిగృహీతమై, మహర్షిప్రవర్తితమై, మహారాజ పరంపరా పరిపాలితమై, శ్రేయస్కామజనసేవితమై కొలిచ్చుతున్నది. దురవగాహమైన వేదార్థాన్నీ, వేదస్వరూపాన్నీ ప్రతిపాదించడానికి జ్ఞాననిధులూ, తపస్సంపన్నులూ అయిన ఋషులచేత వేదార్థవివరణరూపంతో రచించబడ్డ పూర్వోక్తాలైన పురాణాది విద్యాస్థానాలే సమర్థాలు. వర లోకాదులకు సంబంధించిన సమస్తమూ వేదశాస్త్రాధారంతోనే నడుస్తున్నది. ధర్మాధర్మాలూ, న్యాయాన్యాయాలూ, పుణ్య పాపాలూ, మంచిచెడ్డలూ అని లోకంలో వాడుకొనే మాటలన్నీ వేదశాస్త్ర నిర్ణయాలకు సంబంధించినవే.

క్రూరస్వభావులైన రాక్షసులు కూడ వేదోక్త విధంగా చేసిన తపస్సులకు బ్రహ్మాదులు ప్రత్యక్షమై వారు కోరిన వరాలు నివ్వడం వేదశాస్త్ర నిర్ణయానికి కట్టుబడియే. 'అన్యమిన్ద్రం కరిష్యామి' అనగల శక్తిని విశ్వామిత్ర మహర్షికి కలిగించింది వేదోక్త తపశ్చర్య. అనేక కల్ప జీవిత్వమూ, అణిమాది సిద్ధులూ, దివ్యదృష్టి, శాపానుగ్రహసామర్థ్యమూ మార్కండేయాది మహర్షులకు వేదోక్త తపశ్చర్యవల్లనే లభించాయి. మనుష్యులకుగానీ, దేవతలకుగానీ, పితరులకుగానీ సనాతనమైన చక్షువు వేదమే అని మనువు బోధించాడు. "శ్రుతిస్మృతీ మమైవాజ్ఞే" వేదశాస్త్రాలు నా యాజ్ఞలే అని శ్రీకృష్ణభగవానుడి ప్రవచనం. ఇలాంటి మహామహిమోపేతమైన వేదం ప్రాచీన సంస్కృతభాషలో వున్నది. దానికి సాయణాచార్యాది మహర్షులు వ్రాసిన భాష్యాలు కూడ సంస్కృత భాషలోనే ఉన్నాయి. సంస్కృతంలో వున్న ఆ వేదభాష్యాలను అధ్యయనం చేసి వేదార్థాన్ని అవగతం చేసుకోవడం అందరికీ సాధ్యమయ్యే విషయం కాదు.

ఈ పరిస్థితిని గమనించి తిరుమల తిరుపతి దేవస్థానం కీ॥ శే॥ నేమాని వేంకటనరసింహశాస్త్రిగారు తెలుగులో పద్యరూపంలో అనువదించిన ఋగ్వేదాన్ని మూలసహితంగా ప్రచురించి ఆంధ్రులకు అందజేసింది. మరొకప్రక్క కీర్తిశేషులు విద్వాన్ విశ్వంగారి అనువాదంతో అథర్వవేదం ఐదు సంపుటాలు విడుదల చేశాము. డాక్టరు యస్. బి. రఘునాథాచార్యుల వారి సారథ్యంలో అథర్వణవేదం మిగిలినభాగాల ముద్రణ జరుగవలసివున్నది. ఇక వేద విభాగంలో ఋగాది వేదాల వరుసలో ద్వితీయంగా ఉన్న యజుర్వేదాన్ని తెలుగులో వెలుగులోకి తీసుకరావాలనే సంకల్పంతో దేవస్థానం, ప్రముఖ విద్వాంసులు, శిరోమణి శ్రీ రామవరపు కృష్ణమూర్తిశాస్త్రిగారు తెలుగులో పదపదార్థ తాత్పర్య మంత్రవినియోగ విశేషాంశాలతో విపులంగా వ్రాస్తున్న వేదార్థదీపికా వ్యాఖ్యానంతో కూడ కృష్ణయజుర్వేదాన్ని స్వరసహితంగ వెలువరిస్తున్నది. ఈ ప్రయత్నంలో ఇది పంచమ కాండాత్మకమైన పంచమ సంపుటం. మిగిలిన సంపుటాలను కూడ అనతికాలంలోనే ఆంధ్ర పాఠక మహాశయులకు అందజేయడానికి అవిరళ కృషి చేస్తున్నాము.

వేదవాఙ్మయం ఒక అగాధక్షీరసాగరం. నిర్విరామమథనంతో అనర్ఘరత్నాలను వెలికితీసి అందించవలసిన పవిత్రకర్తవ్యం అందరిమీదా వున్నది. ఈ విషయంలో ప్రతి ఒక్కరి సహకారం లభించగలదన్న ఆకాంక్షతో దేవస్థానం ముందుకు సాగుతున్నది. ఆదరం మీది. అనుగ్రహం శ్రీనివాసునిది.

యం. వి. ఎన్. ప్రసాద్, ఐ. ఏ. ఎస్.,
కార్యనిర్వహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు

తిరుపతి
మే 6, 1991

ఓం శ్రీ వేదపురుషాయ నమః

# ఆ ముఖ ము

ఈ ప్రపంచమున పరిదృశ్యమాన మగుచున్న యీశ్వరుని సృష్టియందు ఋగ్యజుర్వేదాది శాస్త్రము నదసద్వివేకశాలినియగు మమష్యజాతి మద్దేశించి నదసదాత్మకములైన కర్తవ్యాకర్తవ్యావబోధాది విషయములందు ప్రవృత్తము, హితశాసనాత్మకము, విధి – నిషేధ – అధ్యాత్మవిచారాది విషయకము, నియతప్రవృత్తి – నివృత్తి – అధ్యాత్మనిష్ఠాది ప్రయోజకము, ఈశశాసనరూపమునని సర్వత్ర సుప్రసిద్ధమే. ఆ ఋగ్యజురాది శాసన మనుసరించి మహర్షు లందఱు జ్ఞానోపాసన చేత, కర్మయోగాత్మకమైన తపస్సుచేత, యజ్ఞరూప ధర్మముచేత, విశ్వజగత్తుయొక్క ప్రతిష్ఠచేత స్వతంత్రము, శాశ్వతము నిత్యసుఖరూపమునైన యా పరమపదమును పొందిరి. ఆ విధముగనే యిప్పుడు కూడ దానిని పొందుటకు శక్యమని శాస్త్ర ముద్ఘోషించుచున్నది. అందుకనియే మనకు ఉపనయన సంస్కార పూర్వకముగ ఋగ్యజురాది వేదాధ్యయనము, తదర్థ జ్ఞానము, ఆ విధముగనే ఆచరణము, తత్ప్రచారణమును అవశ్య కర్తవ్యములుగా విహితము లైనవి. ఆ విషయమున ప్రాచీన ఋషులయొక్కయు, ఆచార్యులయొక్కయు, సద్విద్యా శిక్షణాచారాది పరంపరచే ఇప్పుడు కూడ సమాగత మైన దనుట యందు భారతీయులమైన మనకు బీజక్షేత్రాది నిసర్గసిద్ధమైన వైదిక సద్విద్యాత్మక సత్యధర్మ పరాయణతే ప్రత్యక్ష ప్రమాణము.

ఈశశాసనాత్మకము, సర్వవిద్యానిధి రూపమునైన ఆ ఋగ్యజుర్వేదాదిశాస్త్రము ప్రదీపమువలె స్వతంత్రముగ సర్వార్థజ్ఞాన ప్రకాశకము, సర్వవిషయములకును, సర్వ జగత్తునకును, ఆ విధముగ తత్కారణీభూత పరబ్రహ్మముయొక్క యథార్థత త్త్వమును తెలిసికొనుటయందు ప్రత్యక్షముగ ప్రమాణభూతము నను నీ విషయము ప్రామాణికులైన ప్రాచీనుల కందఱకు నభిమతము, ఆ విధముగ విద్యావినీతులైన ఆధునిక పాశ్చాత్య వివశ్చిత్తులకు కూడ నిర్వివాదముగ నామోదయోగ్యము నగుచున్నది.

ఇక ప్రత్యక్షబ్రహ్మరూపములైన ఋగ్యజురాది మంత్రములయొక్క గూఢార్థప్రకాశనమునకై ప్రవృత్తమును, గద్యగాథాద్యాత్మకమును, బ్రాహ్మణ – ఆరణ్యక – ఉపనిషదాది నామములచే ప్రసిద్ధమునైన బ్రాహ్మణభాగ గ్రంథము కూడ వేదమంత్రార్థమువాద రూపమునను, కొన్ని స్థలములందు మంత్రవినియోగాది విధాయకముగను వేదముల యొక్క సౌష్ఠవసంబంధమువలన వేదమునందే యంతర్గతమై వేదమే యని వ్యవహరించఁబడుచున్నది. ఈ యర్థమునే "మన్త్రబ్రాహ్మణయోర్వేదనామధేయమ్" అను సూత్రము ధ్రువీకరించుచున్నది.

వేదముల అర్థవిషయమునను, పౌరుషేయాపౌరుషేయత్వాది రూపము, నిత్యత్వానిత్యత్వాది రూపమునైన హేతువుచే ఆ వేదముల ప్రామాణ్యమునను అనేకుల కనేక విధములుగ మతభేదము లున్నను, లౌకిక – దైవత – అధ్యాత్మాది తత్త్వవిజ్ఞానముకొఱకు, సర్వవిద్యా ప్రతిపత్తికొఱకును, ఏదోయొకవిధముగ వేదాశ్రయణ మందఱకు నావశ్యక మగుటచేత సమభిలషితమైన యా వేదాశ్రయణము సమానమే యనుట సంతోషాస్పదము. వైదిక సమాజమందు వేదనాస్తికులుగా పరిగణింపబడుచున్నను, జైనులు వేదము ఈశ్వరోక్తమని యంగీకరింపకున్నను సర్వజ్ఞులైన మహర్షులచే చెప్పఁబడినదనియే తత్ప్రామాణ్యమును స్వీకరించి గాయత్ర్యాది వేదమంత్రముల యవలంబనముచేఁ, భాష్యాదులచేతను ఆ వేదముల యర్థము ప్రకాశిత మగుటవలన తదుపదిష్ట సూర్యాది దేవతోపాసనాదికముచేఁ గూడ తత్త్వజ్ఞానోదయాది సర్వాభీష్టసిద్ధిని తలంచుచున్న విధముగ ఇంగ్లండ్ జర్మని అమెరికాది దేశాంతరీయులు, మతాంతరావలంబులు నైన భట్టమోక్షముల్లర్ (మాక్సుముల్లర్) ప్రభృతులైన పాశ్చాత్యపండితులు కూడ తమ తమ ప్రజ్ఞల కనుగుణముగ స్వాభిమతానుసారముగ లౌకికాది తత్త్వవిమర్శన ముచేతను ఆంగ్ల గ్రీక్ ప్రభృతి భాషాంతరములందు భాష్యములను రచించి తమ దేశములందు స్వకీయ జ్ఞాననిధిత్వాభిమానముచే వేదార్థ ప్రచారము చేసియుండిరి. ఆ విధముగనే యిప్పుడు కూడ విదేశములం దచ్చటచ్చట ప్రయోగాత్మక విధానముచేతను వేదముల తత్త్వసంశోధనము, లౌకిక–ఐతిహాసికాది దృష్టితో తత్త్వవిమర్శనము, తద్వ్యాఖ్యానము, అధ్యయన-గ్రంథప్రకాశనాది రూపమున విశేషముగ ప్రచారణము ప్రచలిత మైనదని ఇచటఁ గల విద్వాంసు లనేకులు తెలిసికొనుచున్నారు. ఇచట కూడ వైదికములైన వల్లెలందు పౌరాణిక–శైవ-వైష్ణవాది విషయక మతభేద మున్నను వేదమునందు మాత్రము సమాన తంత్రమే ప్రచలిత మగుచున్న దనుట ప్రసిద్ధము.

మఱియు భూతాద్యర్థములను, దేవతాద్యలౌకిక తత్త్వములను తెలిసికొనుటయందు ప్రమాణములైన సర్వ వాఙ్మయములకంటె అతిప్రాచీనములైన వేదములు లేనప్పుడు సృష్టికి పూర్వము స్వతస్సిద్ధమైన వస్తుతత్త్వమును, ఆ విధముగనే అనంతరము కూడ అప్పుడే ఆవిర్భవించిన వస్తువిషయాదులైన తత్త్వ విశేషములను ఇప్పుడు మనము తెలిసికొనుట కొఱకు, ఆ విషయమున ప్రాచీనములైన వసిష్ఠాది మహర్షుల అనుభవము ఇతరులకు తెలియుటకొఱకును ప్రమాణాంతరము లేకుండుటవలన ఆ విషయమున ఇప్పటివారికి అంధకారమే అయియుండెడిది. లేదా ప్రమాణాంతరమును కల్పించినను అది కల్పనామాత్ర పర్యవసాయి యగుటచే అప్రామాణ్యమే మిగిలియుండెడిది. ఈ విధముగ అదిసృష్టి నారంభించి వేదావిర్భావానంతరము ఇప్పటివఱకు ఒక్కరూపమున ఉన్నదియు, ఆ విధముగ ఉపదేశపరంపరా ప్రవాహముచే చిరకాలమునుండి సమాగతమైనను, బ్రహ్మవస్తువువలె అవికలిత మగుచు సుప్రతిష్ఠితమును, అనాదిసిద్ధమును, అందఱకు ప్రత్యక్షప్రమాణ భూతము నగు నేదియైన కొంచెము ఇహలోకమునందు ఉన్నదని చెప్పఁబడినచో చెప్పుటకును శక్య మైనచో ప్రత్యక్షిబ్రహ్మరూప మైనది ఆ వేదమే యని చెప్పవలసియుండును. కావున సర్వవిద్యా నిధి రూపమును, సర్వజగత్తున కాదియైనదియు, బ్రహ్మవస్తువు వలె సర్వ ప్రమాణాస్పదమైనదియునగు వేదమే యన్నివిధములచే ప్రతిష్ఠిత మైనదని నిశ్చిత మగుచున్నది.

## వేదైకత్వము

మనుష్యుల హితమునకై సర్వజ్ఞానమును ప్రకాశింపఁ జేయుటకొఱకు ఱుగాది వేదరూప శాస్త్రము ప్రవృత్తమైనదని పూర్వ మభిహిత మైనది. ఆ యీ శాస్త్రరూపమైన వేదము శబ్దరూపము, అర్థరూపము నని రెండు విధములుగ ప్రసిద్ధ మైనది. అందు అర్థరూపమైన శాస్త్రము జ్ఞానాత్మకము, అనుభవాది రూపము నైనది. శబ్దరూపము మాత్రము విదిత-అనుభూతాద్యర్థావబోధకము వాగ్రూపము నైనదని వివేకము. ఈ ఱుగాది వేదరూపమైన శబ్దశాస్త్రమే స్వార్థావబోధమునందు ప్రదీపమువలె అనన్య నిరపేక్షము, స్వతస్సిద్ధమునైన ప్రత్యక్షప్రమాణము. ఈ యుభయవిధమైన శాస్త్రము విద్యా శబ్దముచే వ్యవహరించఁబడుచున్నది. విద్యతే అనేన తత్త్వం జిజ్ఞాసుభిరితి విద్యా, వేదశ్చ. జిజ్ఞానువులచే దీనిచే తత్త్వము తెలియఁబడుచున్నదని విద్యా శబ్దమునకు, వేద శబ్దమునకుఁ గూడ వ్యుత్పత్తి సిద్ధమైన జ్ఞానరూపము. శబ్దరూపము మాత్రము వేదయతి స్వం వాచ్య మర్థమితి విద్యా, వేదశ్చ. స్వీయమైన వాచ్యార్థమనెడి వ్యుత్పత్తిచే శబ్దరూపము (వాగ్రూపము) సిద్ధమైనది. ఈ విధముగ శబ్ద తదర్థజ్ఞానములకు రెండింటికి తదర్థమును తెలియఁజేయుటచే వేదము, విద్య యనెడి సంజ్ఞాద్వయము శాస్త్రమునందు, లోకమునందును ప్రసిద్ధ మైనది. ఈ సంజ్ఞాద్వయము కూడ అర్థజ్ఞానరూపమైన శాస్త్రమునకు ముఖ్యవృత్తిచేతను, శబ్దరూప శాస్త్రమునకు గౌణవృత్తిచేతను ప్రాప్తమైన దను విశేషము గ్రహింపఁదగినది. జ్ఞానరూప విద్యా ప్రాపక మగుటవలన శబ్దవిద్యారూపమైన వేదమునకు విద్యాత్వము ప్రధానమని కొందఱు, శబ్దవిద్యా ఫల రూప మగుటవలన జ్ఞానరూపమైన వేదమునకే విద్యాత్వము ప్రధానమని మఱికొందఱును, సాధ్య సాధన భూతములైన వాచ్యవాచకము లకు తాదాత్మ్యమువలన శబ్ద తదర్థజ్ఞానములకు రెండింటికిని విద్యాత్వము తుల్యమని యితరులును చెప్పుచున్నారు.

యథార్థదృష్టితో పరిశీలించినచో శబ్దతదర్థజ్ఞానరూపములైన శాస్త్రములకు విద్యాత్వములు తుల్యములైనను ఫలరూప మగుటవలన జ్ఞానరూపమే పరవిద్య, ప్రధానము, శ్రేష్ఠము ననియు, శబ్దరూపము తత్సాధన మగుటవలన శబ్దరూపము అపరవిద్య యనియుఁ జెప్పుట యుక్తము. ఈ విషయమునే ఔపనిషద వాక్య మీ విధముగ చెప్పుచున్నది.— "ద్వే విద్యే వేదితవ్యే వరా చైవాపరా చ, తత్రాపరా ఱుగ్వేదో యజుర్వేదః సామవేదోఽథర్వవేదః శిక్షా కల్పో వ్యాకరణం ఛన్దో జ్యోతిషమితి। అథ పరా యయా తదక్షరమధిగమ్యతే" (ముండకోపనిషత్) అని శబ్దవిద్యయు, జ్ఞానవిద్యయు పరాపరత్వ రూపముగ వృథక్కుగ నిర్దిష్టము లైనవి. జ్ఞానాత్మ యేవిధముగ వాఙ్మయుఁడు, అర్థరూపుఁడు, పరబ్రహ్మనంజ్ఞకుఁడు, ఈశ్వరుఁడు, ఏకరూపుఁడు, ఒక్కఁడుగానే నిత్యసిద్ధుఁడునో, ఆ విధముగనే వాచ్యవాచకముల తాదాత్మ్యమువలన తదుచ్ఛ్వాసాత్మకము, వాచకరూపమునైన యీ శబ్దాత్మక సర్వవేదము కూడ దర్శన శ్రవణాదికముచే నావిర్భూతమును, ఏకరూపమునైన యది యొక్కటియే యని ప్రతీయమాన మగుచున్నది. కనుకనే "యో వేదేన దదర్శ మర్తో అగ్నయే" అను శ్రుతియందు సామాన్యముగ ఏకవచనముచే ఏకరూప నిర్దేశము చేయఁబడినది.

'సర్వే వేదా యత్పదమామనన్తి' అను శ్రుతియందు సర్వశబ్దముచేతను, బహువచనముచేతను నిర్దేశము అవాంతరభేదాపేక్షచే చేయఁబడివదని గ్రహింపవలెను. ఒకే వృక్షము మూలము, శాఖ, వర్ణము, పుష్పము, ఫలము అని

అవాంతరభేదముచే అనేకముగ కనఁబడుచున్నను, వృక్షాకారముగ మూల పర్ణాది లేకరూపములే. పర్ణాద్యాకారముగ మాత్రము భిన్నములవలె కనఁబడుచున్నవి. ఫలమునందు, బీజమునందు పర్యాప్తకత్వ మేర్పడుచున్నది. ఈ విధముగనే ఒకే వేదము నం దవాంతరభేదముచే విశిష్టములైన కొన్ని శబ్దసమూహములు 'సర్వే వేదాః' (సర్వవేదములు) అని చెప్పఁబడుచున్నవి. ఆ మాత్రముచే వేదముయొక్క ఏకత్వము, ఏకరూపత్వము హీన మగుట లేదు. అనేకరూపత్వము కూడ ప్రతిషేధింపఁబడుట లేదు. ఈ విధముగ గుణ ధర్మ వృత్తి క్రియాది భేదముచే కూడ అవాంతరభేదము కనఁబడుచున్నది. కనుకనే ప్రాణవాయువు ఒక్కటే యగుచు వృత్తి స్థానాది భేదముచే భిన్ననామములచే పంచధా ప్రసిద్ధ మైనది.

"యోఽస్య ప్రాఙ్సుషిః స ప్రాణః, యః ప్రత్యఙ్సుషిః, సోఽపానః। యోఽస్య దక్షిణః సుషిః స వ్యానః, య ఊర్ధ్వః సుషిః స ఉదానః, య ఉదఙ్సుషిః స సమానః" అను ఛాందోగ్యోపనిషత్తు, హృదయాది స్థానభేదముచేఁ గూడ "హృది ప్రాణో గుదేఽపానః సమానో నాభిమణ్డలే, ఉదానః కణ్ఠదేశే స్యాత్ వ్యానః సర్వశరీరగః" అని అమరనిఘంటువుము పై విషయమునే ధ్రువపఱచుచున్నవి. ఇచట ఈ ప్రాణాదులకు వృత్తి - స్థానాది భేదముచే భేదవ్యవహారము. ఈ విధముగ వేదము కూడ సహజముగ ఏకరూపమై, ఏకమే యగుచున్నను ఒకానొక విశేషముచే ఋగాది సంజ్ఞలచే ననేకముగ వ్యవహరింపఁబడుచున్నది.

"సర్వే వేదాః సర్వే ఘోషాః ఏకైవ వ్యాహృతిః ప్రాణా ఏవ ప్రాణః ఋచ ఇత్యేవ విద్యాత్" అను ఐతరేయ బ్రాహ్మణము కూడ వేదైకత్వమునే ప్రతిపాదించుచున్నది. సర్వే వేదాః-సర్వే ఘోషాః. ఘోషరూపములుగ నభివ్యక్తములైన శబ్దసమూహము లనేకములని యర్థము. ఏకైవ వ్యాహృతిః-తేషాం సర్వేషాం శబ్దసమూహరూపాణాం వేదానాం దర్శనాదినా అభివ్యక్తిః ఏకరూపా ఏకైవేత్యర్థః అనగా ఆ పమస్తములైన శబ్దసమూహరూపములైన వేదములకు దర్శనాదికముచే నభివ్యక్తి ఒకరూపము, ఒక్కటియే యని యర్థము. ప్రాణా ఏవ ప్రాణః=వృత్తి - స్థానాది భేదముచే భిన్నములుగా ప్రసిద్ధములైనను, ప్రాణ రూపమున మాత్రము ఒక్కటియే యని భావము. ఋచ ఇత్యేవ విద్యాత్-ఋగాదికమైన సర్వశబ్దరాశికి దర్శనాదికముచే నభివ్యక్తి రూపమున ఏకత్వము. వృత్తివిషయాది భేదముచే అనేకముగ వ్యవహారము ప్రాణ మువలెనని గ్రహింపఁదగినది. 'సర్వే వేదాః' అను వేదబహుత్వ నిర్దేశము కూడ స్థాన వృత్తి విషయ నామాది బహుత్వాభిప్రాయమునే బోధించుచున్నది.

ఏకరూపమేయైన సమష్ట్యాత్మక వేదమునఁగూడ ఋగాది సంజ్ఞలచే ప్రసిద్ధములైన భేదములు నామమాత్రముచేత ప్రాప్తములాఁ వస్తుసిద్ధములాఁ ప్రవచనాదులవలన ప్రాప్తములాఁ కేవలము గ్రంథమర్యాదాది నియతములాఁ లేక — ఔపాధికములాఁ అని విచారించవలసియున్నది. కొన్ని పదార్థములకు వస్తుతఁ స్వరూప భేదము లేకున్నను, నామమాత్రముచే భేదవ్యవహారము కనఁబడుచున్నది. ఎట్లనఁగా — "తత్తేజోఽసృజత, తదపోఽసృజత, తా అన్నమసృజన్త" అని ఛాందోగ్యోపనిషత్తునందు శ్రుతములైన తేజోఽబన్నాత్మకములైన మూఁడు భూతములు "వాయోరగ్నిః। అగ్నేరాపః। అద్భ్యః పృథివీ" అని తైత్తిరీయోపనిషత్తునందు శ్రుతములైన అగ్న్యప్పృథివీ భూతములకంటె భిన్నములువలె కనఁబడుచున్నవి. అయినను వస్తుస్థితివలనను, అర్థమువలననును అభిన్నములే.

ఆ విధముగ ఈ వేదములకు భేదము వస్తుతత్త్వసిద్ధ మనెడి పక్షము కూడ అసమంజసమే యని భాసించుచున్నది. "వాచారమ్భణం వికారో నామధేయమ్" అని ఛాందోగ్యోపనిషత్తు చెప్పినవిధముగ వాగ్రూపత్వావిశేషమువలన వాగ్వికారమాత్రముచే భేదము ప్రతీయమాన మగుచున్నది. ఈ విధముగ ఋగాది నామరూప భేదమాత్రముచేత వేదములకు భేదమని యంగీకరించవలసియున్నది. ప్రవచన భేదముచేతఁ గూడ వేదభేదము సిద్ధించుట లేదు. శాకల బాష్కల తైత్తిరీయ మైత్రాయణీయాది శాఖా భేదము మాత్రము ఆ యా ఋషులు ప్రవచనము చేసిన శాఖలకు మాత్రమే ఆ యా శాఖల కా యా ఋషుల నామములు ప్రసిద్ధము లైనవి కాని ఋగాది నామములచే ప్రసిద్ధములు కాలేదు.

ఋగాది వేదగ్రంథములు నియతములై యథాయథముగ పరస్పరము భిన్నములై స్వాధ్యాయ ప్రవచన పరంపరా సమాగతములై ఉపదేశానుసారముగ శ్రుతములై యుండుటవలన గ్రంథమర్యాదా నియతమైవ (గ్రంథనిమిత్తక మైవ) వేదభేద మనెడి పక్షము కూడ సమంజసము కాదు. ఒక వేదమునందలి మంత్రములు మఱియొక వేదమునందు కూడ

కనఁబడుచున్నవి. ప్రసిద్ధమైన ఋగ్వేదగ్రంథమునందు ఉన్నవియు, లేనివియునైన ఋక్కులు కూడ యజుర్వేదమునందు కనఁబడుచున్నవి. ఎట్లనఁగా—ఋగ్వేదమునందు శ్రూయమాణములైన 'అగ్నిమీళే', 'తత్సవితుర్వరేణ్యమ్' ఇత్యాది ఋఙ్మంత్రములు యజుర్వేదమునందు కూడ కలవు. అయితే ఈ ఋక్కులకు యజుర్వేదగ్రంథాంతరమునందు పాఠమాత్రము చేత ఏవిధముగనైనను యజుష్ట్వమును చెప్పుట యుక్తము కాదు. ఈ విధముగ ప్రసిద్ధమైన ఋగ్వేదగ్రంథమునందు లేనివి కూడ కొన్ని ఋక్కులు ప్రసిద్ధమైన యజుర్వేదగ్రంథమునందు కనఁబడుచున్నవి. 'దేవో వః సవితోత్పునాతు। అచ్ఛిద్రేణ పవిత్రేణ। వసోఃసూర్యస్య రశ్మిభిః' అను నీ ఋక్కు ఋగ్వేదమునందు పఠితము కానిదియై యజుర్వేదమునందు మాత్రమే వినఁబడుచున్నది.

ఈ ఋక్కునకు ఋగ్వేదమునందు పాఠము లేకుండుటచేత, యజుర్వేదమునందలి పాఠమాత్రముచేతను ఆ ఋక్కునకు స్వతస్సిద్ధమైన ఋక్త్వము క్షీణించదు. యజుష్ట్వమును దానికి ప్రాప్తించదు. ఈ ఋఙ్మంత్రమునకు యజుర్వేదమునందు మాత్రమే పాఠముండుటవలన దీనికి యజుష్ట్వమే ఉండవచ్చుననియు చెప్పుట యుక్తము కాదు. 'సావిత్రియర్చా' అను బ్రాహ్మణమునందలి విధివాక్యముచేత ఈ మంత్రమునకు ఋక్త్వమే యున్నదని స్పష్ట మగుచున్నది. అటనే అనుబ్రాహ్మణమునందు 'దేవో వః సవితోత్పునాత్విత్యాహ। సవిత్రప్రసూత ఏవైనా ఉత్పునాతి' అని ఉదకముల యొక్క ఉత్పవనమునందు ఈ మంత్రమునే ఋక్కుగా నిర్దేశించి వినియోగించుటవలనఁ గూడ దీనికిఁ గల ఋక్త్వము తొలఁగిపోదని విదిత మగుచున్నది. ఇఁక లక్షణమువలననే ప్రాప్తములైన ఋగ్యజుస్సామ సంజ్ఞలు ఋగాది వేదమంత్రములకే ఉంటున్నవి. 'అహే బుధ్న్యమన్తరిం మే గోపాయ। ఋచఃసామాని యజూగ్ంషి' (తై. బ్రా. కా. 1 ప్ర. 2 అ. 2) అను మంత్రమునందు ఋగ్యజుస్సామములకు మంత్రవచనముచేతనే అమవచనము స్పష్టమైనది. అందు ఋక్కులకు మితత్వము, యజుస్సులకు అమితత్వము, సామములకు స్వరత్వము ప్రధాన లక్షణమని "ఋగ్గాథా కుమ్భ్యో తన్మితం యజుర్మ్మగదో వృథా వాల్ తదమితం, సామాథో యఃకశ్చ గేష్టఃస స్వరఃా" అను శ్రుతి లక్షణమును ప్రతిపాదించినది. ఈ విధముగ వేదైకత్వము సప్రమాణముగ నిరూపిత మైనది.

శ్రీయఃపతియగు శ్రీనివాసుని యనుగ్రహముచే యజుర్వేదప్రాజెక్టును నెలకొల్పి అనితర సాధ్యమైన యీ యజుర్వేద ముద్రణాది భారమును శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానము నిర్వహించుటకై ఆమోదించఁజేసిన ఆస్తిక శిరోమణులు, ఆర్షవాఙ్మయమునందు అత్యంతాదరాభిమానులు, అప్పటి టి. టి. డి. కార్యనిర్వహణాధికారులును అయిన శ్రీ వి. ఆర్. కె. ప్రసాద్, ఐ.ఏ.యస్. గారికిని, ఈ ప్రణాళికను నిరాతంకముగ కొనసాగించుచు అనతికాలములోనే ఈ యజుర్వేద వంచమ సంపుటము నావిర్భవింపఁజేసిన శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానముల కార్యనిర్వహణాధికారులు శ్రీ యం.వి.యస్. ప్రసాద్, ఐ.ఏ.యస్., గారికిని నా నమోవాకశతంబులు. నన్ను దేవస్థానము వారికి పరిచితుని చేసి తాము కూడ ఈ వేదార్థ రచనా వ్యాసంగమున భాగస్వామ్యమును వహించి యీ కార్యక్రమము అవిచ్ఛిన్నముగ కొనసాగుటకు కారణభూతులును, ఇప్పుడు కీర్తిశేషులును అయిన కళాప్రపూర్ణ, డాక్టర్ దివాకర్ల వేంకటావధాని, యం.ఏ.,పిహెచ్.డి. గారికి కృతజ్ఞతాపూర్వకములైన సంస్మృతులు.

(కీ.శే. వేంకటావధానిగారు వేదార్థ రచనా వ్యాసంగమున భాగస్వామ్యము వహించి ద్వితీయ సంపుటములో (II volume) మూడు ప్రపాఠకములను మాత్రమే వ్యాఖ్యానించి 1986 అక్టోబరులో దివంగతులైనారని తెలుపుటకు విచారించుచున్నాము. అనగా మొత్తము 82 ప్రపాఠకములలోను మూడు ప్రపాఠకములు మాత్రమే (211 పేజీలు)। వాని బహుకార్య వ్యావృతులగుటచేతను, అనారోగ్యకారణముచేతను ఆ పైని వ్రాయుట కవకాశము లేక అంతటితో ముగించినారు. ఆ మాత్రమే వ్రాసినట్లు 1986 జనవరి 28వ తేదీన తాము దేవస్థానములవారికి ఒక లేఖ వ్రాసి యిచ్చినారు.)

ఈ కార్యక్రమము ఆచరణ సాధ్యమగుటలో అనవరతము నిర్వ్యాజముగ కృషి చేసి యనేకవిధముల ప్రోత్సాహము నిచ్చి యీ వేదార్థము తెలుగులోకి వచ్చుటకు కారణభూతులైన డాక్టర్ శ్రీ రావుల సూర్యనారాయణమూర్తి, యమ్.ఏ. బి.ఇడి., డి.లిట్., టి.టి.డి. ప్రజా సంబంధ శాఖాధికారి గారికిని, ఈ వేదార్థ ముద్రణాదికమును పటుతరముగ పర్యవేక్షించుచు నాకు అనేక విధముల సహకారము నందఁజేసిన సప్తగిరి సంపాదకులు శ్రీ కె. సుబ్బారావు, యమ్.ఏ., గారికిని కృతజ్ఞతాపూర్వక నమస్సులు. ముద్రణములోని లోపములను సరిజేయుటలోను, ఇతరములైన ముద్రణపు కార్యములలోను నాకు బహు

ముఖముగ పంపిన నొసంగుచు, నా కార్యభారమును కూడ తాము కొంత వహించుచు సహాయపడిన శ్రీ ములుకుట్ల రామకృష్ణ శాస్త్రి, యం.ఏ., యం.లిట్., గారికిని, విద్వాన్ శ్రీమాన్ ముదివర్తి కొండమాచార్యులుగారికిని నా హార్దములైన యభి వందనములు.

ఈ యజుర్వేద ముద్రణమునకు ఒక ప్రత్యేకతను కల్పించి త్వరితగతిని సర్వాంగసుందరముగ ఈ యజు ర్వేదార్థ పంచమ సంపుటమును రూపొందింపఁజేసిన శ్రీ యమ్. విజయకుమారరెడ్డి, బి.బి.డి. ప్రెస్ మేనేజరుగారికి కృతజ్ఞతా పూర్వక సాధువాదములు. వారి సిబ్బందికి ఆశీఃపూర్వకములైన నా శుభాకాంక్షలు.

శిరోమణి, భాషాప్రవీణ,
తర్కవ్యాకరణ పూర్వోత్తరమీమాంసా విశారద

**రామవరపు కృష్ణమూర్తిశాస్త్రి**

# పారిభాషిక పదార్థ సంగ్రహము

అంబరీషము : గృహమునందు శాకాదికమును వండుట కుపయోగించునట్టి ఇత్తడి, కంచు మొదలగు లౌకిక మైన లోహపాత్రము.

అభ్యంజనము : అంతటను తడుపుట.

అయావము : అర్ధమాసము. శుక్ల కృష్ణ పక్షములు దీనియందు మిశ్రమములు కావని యర్థము.

ఆర్ద్రవము : పశ్చిమదిక్కునందు ఉపధానము నారంభించి తూర్పుదిక్కునందు సమాప్తి చేయుట.

ఉద్ధి : ఒక భాండముపైని ఇంకొక భాండమును, దానిపైని మఱియొక భాండమును, ఆ పైని వేఱొక భాండము నుంచినచో మూఁడు అరలు, లేదా — కక్ష్యలమాదిరిగ నిర్మితమైన ఉఖా పాత్రముయొక్క పైభాగమున ఉన్న అవయవ విశేషము.

గ్రుముష్టి : స్థూలమైన దర్భముష్టి. దర్భలకట్ట యని యర్థము.

క్షేమము : ఉన్నదానిని పరిరక్షించుకొనుట క్షేమము.

చితి : కాల్చుటకు ఏర్పఱచఁబడిన కాష్ఠముల ప్రోగు. చీయ-స్తే-కాష్ఠాని పుష్టీక్రియ-స్తే ఇతి చితిః 'చిఞ్-చయనే' అను ధాతువునుండి చితిశబ్దము నిష్పన్న మైనది.

ద్రప్స : క్రింద వడిన అవయవ లేశము ద్రప్సము.

ప్రత్యవవర్గపద్ధతి : మూర్పుదిక్కునందు ఉపధేయములైన అయిదు ఇష్టకలలో మొదటి దానిని తూర్పునందు, రెండవ యిష్టకను దానికి పశ్చిమముగను, మూఁడవ యిష్టకను దానికి పశ్చిమముగను, మిగిలిన రెండిందిని ఈ విధముగనే ఉపధానము చేయుట ప్రత్యవవర్గపద్ధతి.

ప్రవృంజాగ్ని : ఆహవనీయమునందు ఉఖనుంచి ఆ యుఖయందుంచిన యగ్ని ప్రవృంజాగ్ని యనఁబడును.

బ్రహ్మసవము : అభిషేక యుక్తమైన యాగము సవ మనఁబడును. అభిషేక మనఁగా యాగాంత్యదినమువందు చేయఁబడునట్టి యవభృథకర్మ. చిత్యాగ్ని (అగ్నిచయనము) బ్రాహ్మణులు చేయఁదగినది. కనుక అది బ్రహ్మసవ మనఁబడును.

యావము : యవః-మిశ్రీభవతః శుక్లకృష్ణపక్షౌ అత్రేతి యావః. శుక్లకృష్ణపక్షములు దీనియందు మిశ్రమము లగును కావున యావ మనఁగా మాసమని వ్యుత్పత్త్యర్థము.

యోగము : లేనిదానిని సంపాదించుట యోగము.

వక్రత్వము : నైర్ఋతి దిక్కునందు ఉపధానము నారంభించి ఈశాన్యదిక్కునందు సమాప్తి చేయుట వక్రత్వము.

వరుణసవము : రాజసూయ యాగము రాజులు చేయఁదగినది. వరుణదేవుఁడు రాజాభిమాని. అందువలన రాజసూయము వరుణసవ మనఁబడుచున్నది.

వ్యుష్టి : ఉషఃకాలము. 'విశేషేణ ఉచ్ఛతి-శమయతి తమో వినాశయతీతి వ్యుష్టిః'. విశేషముగ తమస్సును నశింపఁజేయునదని వ్యుష్టి శబ్దమునకు వ్యుత్పత్త్యర్థము.

స్వయమాతృణ్ణ : చిన్నతొట్టియందు స్వతస్సిద్ధమైన రంధ్రము కల చిన్నతొట్టి స్వయమాతృణ్ణ యని వైదిక వ్యవహారము.

పత్తి : పవతీతి పత్తిః. సేవాది ధర్మములతోఁ గూడియుండునది. "ష్వ-సమవాయే" అను ధాతువు నుండి పత్తి శబ్దము పుట్టినది. అశ్వము.

స్తోమము : గీత్యాశ్రయములు, ఆవృత్తములునైన ఋక్కులయొక్క సమూహము స్తోమ మనఁబడును. ఇది స్తుతి హేతువైన మంత్రసమూహము.

# విషయసూచిక

## ప్రథమ ప్రపాఠకము


| విషయము | | పుట |
|---|---|---|
| సావిత్రాహుత్యభిస్వీకారము | — | 1 |
| అశ్వభూమ్యాక్రమణము | — | 9 |
| అశ్వాక్రమణపూర్వక భూసంస్కారము | — | 18 |
| భూమిఖనన చర్మపవిత్ర సంభరణములు | — | 26 |
| యజ్ఞభూమికి మృదాహరణము | — | 34 |
| ఉఖానిర్మాణము | — | 47 |
| ఉఖాసంస్కారము | — | 53 |
| అగ్న్యావశ్వభిధానము | — | 59 |
| ఉఖ్యజననము | — | 69 |
| ఉఖ్యధారణము | — | 77 |
| అశ్వమేధసంబంధి ప్రయాజ యాజ్యాభిధానము | — | 85 |


## ద్వితీయ ప్రపాఠకము


| | | |
|---|---|---|
| అనందియందు వహ్నిస్థాపన వాత్సప్రోపస్థానములు | | 89 |
| ఉఖ్యాగ్నినయనము | — | 97 |
| గార్హపత్యచయనము | — | 105 |
| ఉఖ్యాగ్నిసంవపనము | — | 113 |
| క్షేత్రకర్షణము | — | 119 |
| సికతాదివాపము | — | 129 |
| రుక్మాద్యుపధానము | — | 135 |
| స్వయమాతృణ్ణా స్థాపనము | — | 143 |
| ఉఖాది స్థాపనము | — | 151 |
| ప్రథమచితియందు అపస్యాద్యుపధానము | — | 161 |
| అసిపథక్లప్తి | — | 166 |
| విశసనాభిధానము | — | 169 |


## తృతీయ ప్రపాఠకము


| | | |
|---|---|---|
| ద్వితీయచితిగతాశ్విన్యాదీష్టకాచతుష్టయాభిధానము | | 173 |
| స్వయమాతృణ్ణాద్యభిధానము | — | 181 |
| అక్షయ్యాస్తోమీయాద్యభిధానము | — | 189 |
| అనవత్యాదీష్టకాభిధానము | — | 205 |
| స్తోమభాగాఖ్యేష్టకాభిధానము | — | 211 |
| నాకసదాది పంచవిధేష్టకాభిధానము | — | 215 |
| ఛన్దోభిధేష్టకాభిధానము | — | 222 |
| సయుజాదీష్టకోపధానము | — | 226 |
| వృష్టిసన్యాదీష్టకా పంచవిధి | — | 229 |
| భూయస్కృదాదీష్టకా షట్కవిధి | — | 235 |
| అశ్వమేధవిధి | — | 239 |


## చతుర్థ ప్రపాఠకము


| విషయము | | పుట |
|---|---|---|
| ఇంద్రతన్వాఖ్యాదీష్టకా త్రయాభిధానము | — | 241 |
| ఋతవ్యాదీష్టకాత్రయ ప్రోక్షణాభిధానము | — | 247 |
| శతరుద్రీయహోమవిధి | — | 251 |
| పరిషేచనాద్యభిధానము | — | 257 |
| వ్యాఘారణాద్యభిధానము | — | 263 |
| సమిదాధానాదివిధి | — | 269 |
| వహ్నిక్షేవవిధి | — | 279 |
| వసుధారాభిధానము | — | 287 |
| వాజప్రసవీయాభిధానము | — | 295 |
| అగ్నిసంయోజనాభిధానము | — | 301 |
| కామ్యచిత్యభిధానము | — | 309 |
| అశ్వమేధీయస్తోత్రఋుగాద్యభిధానము | — | 315 |


## పంచమ ప్రపాఠకము


| | | |
|---|---|---|
| దీక్షణీయేష్టి | — | 319 |
| చయనతత్ఫలాభిధానము | — | 327 |
| ఉఖాహోమాదికము | — | 335 |
| రేతస్సేచనాద్యభిధానము | — | 339 |
| హిరణ్యేష్టకాద్యభిధానము | — | 345 |
| అహోరూపాద్యభిధానము | — | 349 |
| యూపైకత్వాద్యభిధానము | — | 355 |
| ఉపస్థానాద్యభిధానము | — | 359 |
| ఆహుత్యాద్యభిధానము | — | 364 |
| సర్వాహుత్యాద్యభిధానము | — | 369 |
| అశ్వమేధశేషభూత ప్రథమాద్యేకాదశాంతవిధులు | | 377—388 |
| ,, ప్రథమ ద్వితీయ తృతీయ గ్రామ్యపశునంషు విధులు | | 388—390 |


## షష్ఠప్రపాఠకము


| | | |
|---|---|---|
| కుంభేష్టకామంత్రణార్థ మంత్రములు | — | 391 |
| కుంభేష్టతోపధాన విధి | — | 398 |
| భూతేష్టకాద్యభిధానము | — | 405 |
| హోమాభిధానము | — | 410 |
| మతికాన్యహోమములు | — | 415 |
| పూర్వోక్తవిధి ప్రశంస | — | 419 |
| దీక్షావికల్పవిధి | — | 425 |
| అన్వారోహాద్యభిధానము | — | 429 |

| విషయము | పుట |
|---|---|
| ఆసన్న్యాద్యభిధానము | — 437 |
| చయనప్రశంస | — 441 |
| అష్టాదశవతు ప్రథమ సంఘాది దశమ సంఘాంతాభిధానము | 446–455 |
| ద్వంద్వవశ్యభిధానము | 456–457 |
| ఋతువశ్యభిధానము | — 458 |
| సప్తమప్రపాఠకము | |
| చితిపూర్ణాభిధానము | — 461 |
| ఋషభేష్టకాద్యభిధానము | — 465 |
| వజ్రిజేష్టకోపధానవిధి | — 471 |

| విషయము | పుట |
|---|---|
| హోమవిశేష రాష్ట్రభృదిష్టకాభిధానము | — 477 |
| పునఃపరిస్తరణాద్యభిధానము | — 481 |
| వ్రతచరణాద్యభిధానము | — 487 |
| ఆకూతి మంత్రములు | — 494 |
| స్వయంచిత్యాద్యభిధానము | — 499 |
| అగ్నిప్రగమనాద్యభిధానము | — 505 |
| వసుశీర్షాభిధానము | — 507 |
| అశ్వమేధాంగ మంత్రములు | — 511 |
| పంచమకాండమున గత విషయ పమీక్ష | — 527 |

# అంకితము



స నో బన్ధుర్జనితా స విధాతా ధామాని వేద భువనాని విశ్వా।

యత్ర దేవా అమృతమానశానా స్తృతీయే ధామన్యధ్యైరయన్త ॥

వన్దారుజనమన్దారం వన్దే శేషాద్రివాసినమ్ ।
వేదార్థదీపికామేతాం యో గృహ్ణాతి మదర్పితామ్ ॥

అంచితంబుగ శేషాద్రి నధివసించి
కురువనంబినిఁ గాచిన కుంభినీశ
ఆగమార్థపుదీపిక యనెడిఁ గృతిని
అంకితం బిత్తుఁ గరుణతో నందుకొనుము.

—రామవరపు కృష్ణమూర్తిశాస్త్రి

ఓమ్

## అథ పఞ్చమకాణ్డే ప్రథమ ప్రపాఠకే ప్రథమోఽనువాకః।

హరిః ఓమ్

మూలము: [1]సావిత్రాణి జుహోతి ప్రసూత్యై [2]చతుర్గృహీతేన జుహోతి చతుష్పాదః పశవః పశూనేవావరున్ధే [3]చతస్రో దిశో ద్వ్యక్ష్వ్యవ ప్రతి తిష్ఠతి [4]ఛన్దాగ్ంసి దేవేభ్యోఽపాక్రామన్న్ సోఽభాగాని హవ్యం వక్ష్యామ ఇతి తేభ్య ఏతచ్చతుర్గృహీత మధారయన్ పురోనువాక్యాయై యాజ్యాయై దేవతాయై వషట్కారాయ యచ్చతుర్గృహీతం జుహోతి ఛన్దాగ్ంస్యేవ తత్ప్రీణాతి తాన్యస్య ప్రీతాని దేవేభ్యో హవ్యం వహన్తి [5]యం కామయేత (ఇ)పాపీయాన్ స్యాదిత్యేకైకం తస్య జుహుయాదాహుతీభి రేవైన మప గృహ్ణాతి పాపీయాన్ భవతి యం కామయేత వసీయాన్ స్యాదితి సర్వాణి తస్యానుద్రుత్య జుహుయాదాహుత్యైవైన మభి క్రమయతి వసీయాన్ భవత్యథో యజ్ఞస్యైవైషోఽభిక్రాన్తి [6]రితి వా ఏష యజ్ఞముఖా దృద్ధ్యా యోఽగ్నా ర్దేవతాయా ఏత్యష్టావేతాని సావిత్రాణి భవన్త్యష్టాక్షరా గాయత్రీ గాయత్రః (ఎ)అగ్నా స్తేనైవ యజ్ఞముఖా దృద్ధ్యా అగ్నా ర్దేవతాయై నైత్య[7]ష్టౌ సావిత్రాణి భవన్త్యాహుతి ర్నవమీ త్రివృతమేవ యజ్ఞముఖే వి యాతయతి [8]యది కామయేత ఛన్దాగ్ంసి యజ్ఞయశసేనార్పయేయ మిత్యృచ మన్తమాం కుర్యా చ్ఛన్దాగ్ంస్యేవ యజ్ఞయశసేనార్పయతి యది కామయేత యజమానం యజ్ఞయశసేనార్పయేయమితి యజు రన్తమం కుర్యా ద్యజమానమేవ యజ్ఞయశసేనార్పయత్యృచా

ష్టోమగ్ం సమర్ధయేతి (3)ఆహ సమృద్ధ్యై [10]చతుర్ఋ రక్షి మాదత్తే చత్వారి ఛన్దాగ్ంసి ఛన్దోభిరేవ
[11]దేవస్య త్వా సవితుః ప్రసవ ఇత్యాహ ప్రసూత్యా [12]అగ్నా ర్దేవేభ్యో నిలాయత న వేణుం
ప్రావిశత్స ఏతామూతిమను సమచర ద్యద్వేణోః సుషిరగ్ం సుషిరా ఽభి ర్భవతి సయోనిత్వాయ
[13]న యత్ర యత్రావస త్తత్కృష్ణ మభవ త్కల్మాషీ భవతి రూపసమృద్ధ్యా [14]ఉభయతః ష్టూర్భ
వతీత శ్చాముత శ్చార్కస్యావరుద్ధ్యై [15]వ్యామమాత్రీ భవత్యేతావద్వై పురుషే వీర్యం వీర్య
సంమితా [16]ఽవరిమితా భవత్యవరిమితస్యావరుద్ధ్యై [17]యో వనస్పతీనాం ఫలగ్రహిః న ఏషాం
వీర్యాహా న్ఫలగ్రహి ర్వేణు ర్వైణవీ భవతి వీర్యస్యావరుద్ధ్యై ॥5॥
(కామయేత గాయత్రో ఽర్ధయేతి చ నవ్తవిగ్ంశతిశ్చ)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే ప్రథమప్రపాఠకే ప్రథమో ఽనువాకః ।

## వేదార్థదీపిక

**అవతారిక:** చతుర్థకాండమువందు అగ్నిచిదంగమంత్రములు చెప్పఁబడినవి. కనుకనే చతుర్థకాండమునకు అగ్నికాండమని వ్యవహార మేర్పడినది. చతుర్థకాండ గతములైన అగ్నిచయనార్థ మంత్రములకు బ్రాహ్మణము ఈ పంచమకాండమువందు చెప్పఁబడుచున్నవి.

1. **అర్థము:** (యజమానః-యజమానుఁడు) ప్రసూత్యై-కర్మయందు ప్రవృత్తికై, సావిత్రాణి-సవిత్రదేవ ప్రతిపాదక ములైన మంత్రముల (చేత)ను, జుహోతి-హోమము చేయవలెను.

**తాత్పర్యము:** చతుర్థకాండ గత ప్రథమ ప్రపాఠకము నందలి "యుఞ్జానః ప్రథమం మనః" ఇత్యాది మంత్రములచేత యజమానుఁడు తనకు కర్మయందు ప్రవృత్తికై హోమము చేయవలెను. సవితా యేమ మంత్రేమ ప్రతీయతే కాని సావిత్రాణి-సవిత్ర దేవుని ప్రతిపాదించు "యుఞ్జానః" ఇత్యాది మంత్రములు సావిత్రము లవఁబడును. యజమానుఁడు తనకు కర్మయందు ప్రవృత్తి కలుగుటకై ఆ సావిత్ర మంత్రములచే హోమము చేయవలెను. "యుఞ్జానః ప్రథమం మనః" ఇత్యాది మంత్రము హోమ విధాయక మంత్ర

మని యీ బ్రాహ్మణము చెప్పుచున్నది. ఈ బ్రాహ్మణము నమసరించియే సూత్రకారుఁడు "జుహ్వా మష్ట గృహీతం గృహీత్వా....ఆహుతిం జుహోతి" అని "యుఞ్జానః" ఇత్యాదికములైన ఎనిమిది ఋక్కులచే వరుసగ హోమము చేయవలెనని చెప్పినాఁడు. "యుఞ్జానః" ఇత్యాదికము మొదటి ఋక్కు. ఇచట సవిత యనఁగా ప్రేరకుఁడైన పరమేశ్వరుఁడని యర్థము.

2. అర్థము: (యజమానః=యజమానుఁడు,) చతుః గృహీతేన=నాలుగు పర్యాయములు గ్రహింపఁబడిన హోమ ద్రవ్య ముచే, జుహోతి=హోమము చేయవలెను. పశవః=పశువులు, చతుష్పాదః=నాలుగు పాదములు గలవి. (అతః=ఈ సంఖ్యా సాదృశ్యముపలన) పశూన్=పశువులను, అవరున్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: యజమానుఁడు హోమద్రవ్యమును జుహువులోనికి నాలుగు పర్యాయములు తీసికొని హోమము చేయవలెను. ఇట్లు హోమము చేసిన యజమానుఁడు, పశువులు చతుష్పాత్తులు కావున చతుష్ట్వ సంఖ్యా సాదృశ్యము నమస రించి నిశ్చయముగ పశువులను పొందును. (ఇచట హవిస్సునకు చతురాదానము విధించఁబడినది.)

3. అర్థము: దిశః=దిక్కులు, చతస్రః=నాలుగు. (అతః=ఈ కారణమువలన, ఏషః=నాలుగు పర్యాయములు హవిస్సును జుహువులోనికి ఆదానము చేసి హోమము చేసిన ఈ యజమానుఁడు,) దిక్షు=దిక్కులందు, ప్రతితిష్ఠత్యేవ= నిశ్చయముగ ప్రతిష్ఠావంతుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: దిక్కులు నాలుగు కావున, హవిస్సును చతురాదానము చేసి హోమము చేసిన యజమానుఁడు నాలుగు దిక్కు లందు ప్రతిష్ఠను పొందును. ఇచట చతుష్ట్వ సంఖ్య ప్రశంసింపఁబడినది.

4. అర్థము: ఛన్దాంసి=నానావిధ ఛందోఽభిమాని దేవతలు, "హే దేవాఃఽ=ఓ దేవతలారా, అభాగాని=భాగ రహితులైన మేము, వః=మీయొక్క, హవ్యమ్=హవిస్సును, న వక్ష్యామఃఽచెప్పము" ఇతి=అని, దేవేభ్యః=దేవతల నుండి, అపాక్రామన్=తొలఁగిపోయిరి. (తదా=అప్పుడు, దేవాఃఽదేవతలు,) తేభ్యఃఽఆ ఛందస్సులకొఱకు (ఛందోఽభిమాని దేవతల కొఱకు), ఏతత్=ఈ, చతుర్గృహీతమ్=చతుర్గ్రహణమును, అధారయన్=కల్పించిరి. (తతఃఽఅందువలన,) యజమానఃఽయజమానుఁడు, పురోనువాక్యాయైఽపురోనువాక్య యనెడి గాయత్రీచ్ఛందోఽభిమాని దేవతకొఱకు, యాజ్యాయైఽయాజ్య యనెడి త్రిష్టుప్ ఛందోఽభిమాని దేవతకొఱకును, దేవతాయైఽదేవత యనెడి జగతీ చ్ఛందోఽభిమాని దేవతకొఱకును, వషట్కారాయఽవషట్కార మనెడి అనుష్టుప్ ఛందోఽభిమాని దేవతకొఱకును, చతుర్గృహీతమ్=నాలుగు పర్యాయములు హవిస్సును జుహువులోనికిఁ దీసికొని, జుహోతి యత్=హోమము చేయుచో, తత్=అప్పుడు, (యజమానఃఽయజమానుఁడు,) ఛన్దాంసి ఏవ=ఛందోఽభిమాని దేవతలనే, ప్రీణాతి=సంతోషింపఁజేసినవాఁ డగుచున్నాఁడు. ప్రీతాని తాని=సంతుష్టి నొందిన ఆ ఛందస్సులు (ఛందోదేవతలు), అస్యఽఈ యజమానునియొక్క, హవ్యమ్=హవిస్సును, దేవేభ్యఃఽదేవతలకొఱకు, వహన్తి=వహించుచున్నవి.

తాత్పర్యము: గాయత్ర్యాది చ్ఛందో దేవతలు ఒకప్పుడు హవిర్భాగము లేని వగుటచేత కినుక వహించి ఇంద్రాది దేవతలకు హవిస్సును గూర్చి చెప్పము అని ఆ యింద్రాది దేవతల విషయమున విరక్తి చెంది తొలఁగి పోయిరి. అప్పుడు దేవతలు ఆలోచించి హోమ సమయమున హవిస్సును నాలుగు పర్యాయములు గ్రహించుట ఛందో దేవతలకు ప్రీతికర మగుఁగాక యని ఆ ఛందోదేవతలకు హవిస్సునందు భాగమును కల్పించిరి. అందు

ప్రథమ గ్రహణము పురోనువాక్య యనెడి గాయత్రీ చ్ఛందోదేవతకు ప్రీతికరము. ద్వితీయ గ్రహణము యాజ్య యనెడి త్రిష్టు ప్ఛందోదేవతకు తుష్టి కరము. తృతీయ గ్రహణము దేవత యనెడి జగతీ చ్ఛందో దేవతకు తుష్టికరము. చతుర్థ గ్రహణము వషట్కార మనెడి అనుష్టు ప్ఛందోదేవతకు తుష్టికరము. కావున యజమానుఁడు జుహువులోనికి హవిస్సును నాలుగు మారులు గ్రహించి హోమము చేసినచో ఛందోదేవత లను సంతోషపఱచినవాఁడగును. అప్పుడు ఆ దేవతలు కూడ సంతుష్టి నొంది ఇంద్రాది దేవతల నిమిత్తము హవిస్సును వహింతురు. దేవతలకు హవిస్సును వహించుట, లేదా చెప్పుట, అనఁగా యజమానుఁడు హోమ కాలమున ఛందోబద్ధము లయిన మంత్రములచే ఇంద్రాది దేవతల నాహ్వానించునప్పుడు, ఆ ఛందో దేవ తలు తన్మంత్రార్థమును ఇంద్రాది దేవతలకుఁ దెలియపఱచుదురు. ఆ యర్థమును తెలిసికొని ఇంద్రాదులు హవిస్సును గ్రహించుటకు వత్తురు అని భావము. (సూత్రకారుఁడు "అష్టగృహీతం గృహీత్వా" ఎనిమిది పర్యాయములు గ్రహించవలెనని శాఖాంతరము ననుసరించి చెప్పెను).

5. అర్థము: (అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) యమ్ఎవనిని, (ఉద్దిశ్యఉద్దేశించి,) పాపీయాన్అతిదరిద్రుఁడు, స్యాత్అగుఁగాక, ఇతిఅని, కామయేతకోరునో, తస్యఅతని నిమిత్తము, ఏకైకమ్ఒక్కొక్క ఆహుతిని, జుహుయాత్హోమము చేయవలెను. (తదానీమ్అప్పుడు,) ఆహుతిభిరేవఆహుతులచేతనే, ఏనమ్ఈ దారిద్ర్యోద్దిష్టుఁడైన వానిని, (అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) అవగృహ్ణాతిధనమునుండి తొలగింపఁజేయు చున్నాఁడు. (తదాఅప్పుడు, సఃఆ ఉద్దిష్ట పురుషుఁడు,) పాపీయాన్అత్యంత దరిద్రుఁడు, భవతిఅగుచున్నాఁడు. యమ్ఎవనిని (ఉద్దిశ్యఉద్దేశించి,) వసీయాన్అత్యంత ధనవంతుఁడు, స్యాత్అగుఁ గాక, ఇతిఅని, కామయేతకోరునో, తస్యఅతని నిమిత్తము, పర్యాణి అనుద్రుత్యఅన్ని మంత్రములఁ నుచ్చరించి, జుహుయాత్హోమము చేయవలెను. ఆహుత్యైవఒక ఆహుతిచేతనే, (అధ్వర్యుఃఅధ్వ ర్యుఁడు,) ఏనమ్ఈ యజమానుని, అభిక్రమయతిఅభివ్యాప్తునిగాఁ జేయుచున్నాఁడు. (తదానీమ్అప్పుడు, యజమానఃయజమానుఁడు,) వసీయాన్ధనవంతుఁడు, భవతిఅగుచున్నాఁడు. అథోపిమ్మట, ఏషాఈ ఆహుతి, యజ్ఞస్యైవఅగ్నిచయన రూప యజ్ఞమునకే, అభిక్రాన్తిఃఅభిక్రమణ హేతువు, (భవతిఅగుచున్నది).

తాత్పర్యము: ఏ యజమాను మద్దేశించి అధ్వర్యుఁడు అతిదరిద్రుఁడు కావలెనని కోరునో, అతని నిమిత్తము అధ్వర్యుఁడు ఒక్కొక్క మంత్రము నుచ్చరించి హోమము చేయవలెను. అప్పు డధ్వర్యుఁడు ఒక్కొక్క మంత్రము నుచ్చ రించి హోమము చేసిన ఆహుతులచేతనే ఈ యుద్దిష్టుఁడైన యజమానుని ధనమునుండి తొలఁగించు చున్నాఁడు. మంత్రములకు సంశ్లేషము లేదు కావున వరస్పరము అవరక్తములైన ఆహుతులచేత ఇతఁడు దరిద్రుఁ డగుచున్నాఁడు. ఏ యజమాను నుద్దేశించి అధ్వర్యుఁడు ధనవంతుఁడు కావలెనని కోరునో, అతని నిమిత్తము అధ్వర్యుఁడు సర్వ మంత్రముల నుచ్చరించి ఒకే ఆహుతిని హోమము చేయవలెను. ఆ విధ ముగ నుచ్చరితములైన మంత్రములకు పరస్పరము సంశ్లేషము కలదు కావున, అ ఒక ఆహుతిచేతనే ఈ యుద్దిష్టుఁడైన యజమానుని అధ్వర్యుఁడు అభివ్యాప్తునిగాఁ జేయుచున్నాఁడు. అప్పు డీ యజమానుఁడు ధనవంతుఁ డగుచున్నాఁడు. ఈ ఒక ఆహుతి అగ్నిచయన రూప యజ్ఞమునకే అభిక్రాన్తి యగుచున్నది. అప్పుడు యజ్ఞము స్వాధీన మగుచున్నది. (అభివ్యాప్తుఁడుఅంతటను వ్యాపించియుండువాఁడు. అభి క్రాన్తిఅంతటను ఆక్రమించుట.)

6. అర్థము: యఃఏ యజమానుఁడు, అగ్నేఃదేవతాయాఃఅగ్ని రూప దేవతనుండి, (అవ) ఏతితొలఁగి పోవు చున్నాఁడో, ఏషఃఇతఁడు, యజ్ఞముఖాత్యజ్ఞముఖము (ప్రారంభము) నుండి, ఋధ్యాఃయజ్ఞ వల

రూప సమృద్ధినుండియు, ఏతి వై -నిశ్చయముగ తొలఁగిపోవుచున్నాఁడు. (అతః-ఇందువలన,) ఏతాని సావిత్రాణి-"యుఞ్జానః ప్రథమమ్" ఇత్యాది సవితృ దేవతాక మంత్రములు, అష్టౌ భవన్తి=అష్ట సంఖ్యాక ములు అగుచున్నవి. గాయత్రీ-గాయత్రి, అష్టాక్షరా-ఎనిమిది అక్షరములు కలది. అగ్నిః=అగ్ని, గాయత్రః-గాయత్రీ సంబంధి. తేనైవ-ఆ కారణముచేతనే, (ఏషః-యజ్ఞారంభమున సవితృ దేవతాకము లైన ఎనిమిది మంత్రములచే హోమము చేసిన ఈ యజమానుఁడు,) యజ్ఞముఖాత్=యజ్ఞారంభమునుండి, ఋద్ధ్యాః-సమృద్ధినుండియు, అగ్నేః దేవతాయై-అగ్ని దేవతనుండియు, నైతి-తొలఁగిపోవుట లేదు.

తాత్పర్యము: అగ్ని రూప దేవతనుండి తొలఁగిన యజమానుడు యజ్ఞముఖమునుండియే తొలఁగిపోవును. అనఁగా యజ్ఞోప క్రమము మొదలు యజ్ఞ పరిసమాప్తి పర్యంతము గల సమృద్ధినుండియు తొలఁగి పోవును. యజ్ఞ ముఖ మనఁగా "అగ్నిర్వై యజ్ఞముఖమ్" అను శ్రుత్యంతరము ననుసరించి అగ్ని యని యర్థము. దీనికి పరిహార మేమనఁగా- యజ్ఞారంభమునందు సవితృ దేవతాకములయిన మంత్రములు ఎనిమిదింటిచే హోమము చేసినచో ఆ దోషము పరిహృత మగును. ఎట్లనఁగా- ప్రారంభమునందు ఉపయోగించు మంత్రముల సంఖ్య యెనిమిది. గాయత్రీ మంత్ర గతములయిన మూఁడు పాదములు ఒక్కొక్కటి ఎనిమిదేసి యక్షరములు గలది. గాయత్రియు అగ్నియు విరాట్ పురుషుని ముఖమునుండి పుట్టుటచే అగ్ని గాయత్రీ సంబంధియగు చున్నాఁడు. అష్టత్వ సంఖ్యచే గాయత్రి సంపన్న మగుచున్నది. గాయత్రీ సంపత్తియే అగ్ని సంపత్తి కావున ఇట్టి యజమానుఁడు అగ్నిరూప యజ్ఞముఖమునుండి తొలఁగనివాఁడై సమృద్ధినుండియుఁ దొలఁగుట లేదు. (ఇచట మంత్రగతమైన అష్టత్వ సంఖ్య ప్రశంసింపఁబడినది.)

7. అర్థము: సావిత్రాణి-"యుఞ్జానః ప్రథమమ్" ఇత్యాది సావిత్ర మంత్రములు, అష్టౌ-అష్ట సంఖ్యాకములు, భవన్తి-అగుచున్నవి. ఆహుతిః-ఆ మంత్రములచే హోమము చేయఁబడు ఆహుతి, నవమీ-తొమ్మిదవది. (తథా సతి=అట్లు కాఁగా, యజమానః=యజమానుఁడు,) త్రివృతమేవ-త్రివృత్స్తోమమునే, యజ్ఞముఖే=యజ్ఞా రంభమున, వియాతయతి-విశేషముగ ప్రసరింపఁజేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: యజ్ఞారంభమునందు హోమ సమయమున పఠించు మంత్రములు ఎనిమిది. ఆ మంత్రములచే హోమము చేయఁబడు ఆహుతి తొమ్మిదివది. త్రివృత్ స్తోమమునందుఁ గల ఋక్కులు తొమ్మిది. కావున యజమానుఁడు యజ్ఞముఖమునందు త్రివృత్ స్తోమమునే ప్రసరింపఁ జేసిన(పఠించిన)వాఁ డగుచున్నాడు. (ఇచట అష్ట మంత్రోపేతమైన ఏకాహుతి ప్రశంసింపఁబడినది.)

8. అర్థము: యజ్ఞయశసేన=యజ్ఞ ఫలముతో, ఛన్దాంసి-ఛందస్సులను, అర్పయేయమ్ ఇతి-సంయోజనము చేయుదు నని, (అధ్వర్యుః-అధ్వర్యుఁడు,) కామయేత యది-కోరునెడల, ఋచమ్-పూర్వోక్తములైన యెనిమిది మంత్రములలోని "దేవ సవితః" అను ఋక్కును, అన్తిమామ్-చివరిదిగా (ఎనిమిదవదిగా), కుర్యాత్-చేయవలెను. (తదానీమ్-అప్పుడు, అధ్వర్యుః-అధ్వర్యుఁడు,) ఛన్దాంసి ఏవ-ఛందస్సులనే, యజ్ఞ యశ సేన-యజ్ఞ ఫలముతో, అర్పయతి-సంయోజనము చేయుచున్నాఁడు. యజమానమ్=యజమానుని, యజ్ఞ యశసేన-యజ్ఞ ఫలముతో, అర్పయేయమ్ ఇతి-సంయోజనము చేయుదునని, కామయేత యది-కోరు నెడల, యజుః-పూర్వోక్తములయిన యెనిమిది మంత్రములలోని "ఇమం నో దేవ సవితః" అను యజు స్సును (ఛందో రహితమైన మంత్ర విశేషమును), అన్తమ్-చివరిదానినిగా, కుర్యాత్-చేయవలెను. (తదా నీమ్-అప్పుడు,) యజమానమేవ-యజమానునే, యజ్ఞ యశసేన-యజ్ఞ ఫలముతో, అర్పయతి-సంయోజ నము చేయుచున్నాఁడు.

తాత్పర్యము: ఋక్కులు ఛందో బద్ధములై యుండును. యజుస్సులు ఛందో రహితములుగా నుండును. ఋక్కులకు యజుస్సులకు మంత్రము లనియే వ్యవహారము. "యజ్ఞానః ప్రథమమ్" ఇత్యాదృష్టమంత్రములలో ఏడు ఋక్కులు, ఒక యజుస్సు కలవు. యజ్ఞఫలము ఛందస్సులకుఁ జెందవలెనని కోరునెడల హోమసమయమున అధ్వర్యుఁడు ప్రథమమున ఋక్కుల నాఱింటి నుచ్చరించి సప్తమ స్థానమున "ఇమం నో దేవ సవితః" అను యజుస్సును పఠించి, అంతమునందు "దేవ సవితః" అను ఋక్కును పఠించి హోమము చేయవలెను. ఛందో బద్ధమైన ఋక్కు చివర నున్నచో, యజ్ఞ ఫలము ఛందస్సును పొందును. యజ్ఞ ఫలము యజమానునకుఁ జెందవలెనని కోరుచో అధ్వర్యుఁడు మొదట ఋక్కుల నేడింటిని ఉచ్చరించి, అంతమునందు యజుస్సును ఎనిమిదవదిగా నుచ్చరించి హోమము చేయవలెను. యజుస్సు ఛందోరహితము గాన యజ్ఞ ఫలము ఛందస్సును పొందక యజమానునే పొందును.

9. అర్థము: (హే అగ్నేః=ఓ యగ్నీ!, త్వమ్=నీవు,) "ఋచా=స్తోత్ర హేతు సామాధారభూత ఋక్కుచేత, స్తోమమ్=ఋగాత్మ స్తోమమును, లేదా—ఋక్కుల సంఘాతమును, సమర్ధయ=సమృద్ధముగఁ జేయుము." ఇతి=అని, సమృద్ధ్యై=సమృద్ధికొఱకు, ఆహ=“ఋచా స్తోమగ్ం సమర్ధయ” అను మంత్రము చెప్పినది.

తాత్పర్యము: 'ఋచా స్తోమగ్ం సమర్ధయ' అను మంత్రమునందలి 'సమర్ధయ' అను పదము సమృద్ధికొఱకు ప్రయుక్తమైనది. 'గాయత్ర సామ సహిత బృహత్సామమును సమృద్ధముగఁ జేయుము' అని ఈ మంత్రముయొక్క ఉత్తరభాగమున తద్విధానము వివరింపఁబడినది.

10. అర్థము: (అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) చతుర్భిః=“దేవస్య త్వా సవితుః ప్రసవే” ఇత్యాదికములైన నాలుగు మంత్రములచేత, అభ్రిమ్=ఖనన హేతువైన కాష్ఠ విశేషమును, ఆదత్తే=(భూమిని ప్రవ్వుటకై) గ్రహించవలెను. ఛన్దాంసి=గాయత్ర్యాది ఛ్ఛందస్సులు, చత్వారి=నాలుగు. (ఏవం కృతే సతి=ఇట్లు చేయఁగా, అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) ఛన్దోభిరేవ=ఛందస్సులచేతనే, (అభ్రేః ఆదానం కృతవాన్ భవతి=అభ్రిని గ్రహించినవాఁడగుచున్నాఁడు. అభ్రిఃకొయ్యతోఁ జేయఁబడిన త్రవ్వెడు సాధనము—త్రవ్వుకోల.)

తాత్పర్యము: గాయత్రీ, త్రిష్టుప్, జగతీ, అనుష్టుప్—అని ఛందస్సులు నాలుగు కలవు. "దేవస్య త్వా సవితుః ప్రసవే" ఇత్యాదులైన అభ్ర్యాదాన మంత్రములయందు ఆ నాలుగు ఛందస్సులు సహకారులుగా చెప్పఁబడుటచే అధ్వర్యుఁడు ఛందస్సులచేతనే అభ్రిని గ్రహించినవాఁడగుచున్నాఁడు.

11. అర్థము: (హే అభ్రేఃఓ అభ్రీ!,) సవితుఃప్రేరకుఁడైన, దేవస్య=పరమేశ్వరునియొక్క, ప్రసవే(సతి)=ప్రేరణము కలుగుచుండఁగా, త్వా=నిన్ను, (స్వీకరోమి=స్వీకరించుచున్నాను,) ఇతి=అని, (దేవస్య త్వేతి మంత్రము) ప్రసూత్యై=ప్రేరణముకొఱకు, ఆహ=చెప్పినది.

తాత్పర్యము: పూర్వోక్త సావిత్ర మంత్రములలోని "దేవస్య త్వా సవితుః ప్రసవే" ఇత్యాది మంత్రము 'ప్రేరకుఁడైన దేవునియొక్క ప్రేరణముకొఱకు' అను నర్థమున చెప్పుచున్నది. (ఈ మంత్రము 'ప్రసవ' పదమునకు వివరణాత్మకము.)

12. అర్థము: అగ్నిఃఅగ్ని, దేవేభ్యఃదేవతలనుండి, నిలాయత=బయలుదేరి వెళ్లెను. సఃఆ యగ్ని, వేణుమ్=వెదురు చెట్టును, ప్రావిశత్=ప్రవేశించెను. వేణోఃవెదురుయొక్క, (మధ్యే=మధ్యమందు), యత్ సుషిరమ్=ఏ స్థానము, (అస్తి=కలదో), ఏతామ్=ఈ, ఊతిమ్ అను=రక్షణము ననుసరించి, సఃఆ యగ్ని, సమచరత్=

ఱాగుగ సంచరించెను. అభ్రిః=ఖనన సాధనమైన పూర్వోక్త కాష్ఠ విశేషము. సయోనిత్వాయ=రక్షకమైన స్థానము కలిగియుండుటకై, అభ్రిః=అభ్రి, సుషిరా భవతి=రంధ్రము కలదిగా ఉండవలెను.

తాత్పర్యము: పూర్వ మొకప్పుడు అగ్ని ఏదియో యొక కారణముచేత దేవతలయెడ విరక్తినొంది వెడలిపోయి వెదురు చెట్టుయొక్క మధ్యరంధ్రమునందు ప్రవేశించెను. ఆ రంధ్రము మూషికమునకు భూ బిలమువలె అగ్నికి రక్షకమైన స్థానము. రక్షకమైన స్థానము కలిగియుండుటకై అభ్రిని మంచి రంధ్రము కలదిగాఁ జేయ వలెను. ఈ మంత్రము వెదురుతో నిర్మింపఁబడు అభ్రికి లోపల రంధ్రము కలిగియుండుటను విధించినది.

13. అర్థము: సః=ఆ యగ్ని, యత్ర యత్ర=వేణుమధ్యమున ఎచటిచట, అవసత్=నివసించెనో, తత్=ఆ స్థానము, కృష్ణమ్=నల్లనిది, అభవత్=ఆయెను-(అతః=ఇందువలన,) రూప సమృద్ధ్యై=రూప సమృద్ధికొఱకు, (అభ్రిః=అభ్రి), కల్మాషీ=కృష్ణబిందు లాంఛితమై, భవతి=ఉండవలెను.

తాత్పర్యము: వెదురు మధ్యమున సంచరించుచున్న యగ్ని ఏ యే స్థానమునందు నివసించెనో, ఆ స్థానము (అగ్ని దాహముచే) నల్లని దయ్యెను. కావున అగ్ని నివాస ద్యోతనమునకై అభ్రిని కృష్ణ బిందు లాంఛితముగఁ జేయవలెను. అప్పుడు అభ్రిరూపము చిత్ర మగుటచే సమృద్ధి కనఁబడును. దీనివలన యజమానునకు రూప సమృద్ధి కలుగును. (ఇచట అభ్రికి కృష్ణ బిందు లాంఛితత్వము విధింపఁబడినది.)

14. అర్థము: ఉభయతః=అభ్రియొక్క అగ్ర మూలముల రెండింటియందు, ఇతః చ అముతః చ=ఈ భూలోకమునందును, స్వర్గ లోకమునందును, అర్కస్య=పూజయొక్క, అవరుద్ధ్యై=సంపత్తికొఱకు, క్లృప్తిః=తీక్ష్ణత్వము, భవతి=ఉండవలెను.

తాత్పర్యము: ఈ భూ లోక స్వర్గ లోకముల రెండింటి పూజా సంపత్తికై అభ్రియొక్క అగ్ర మూలములు రెండును వదనుగా నుండునట్లు చేయవలెను. అభ్రి మూలము వదనుగా నున్నచో భూ లోకమునందు పూజా సంపత్తియు, అగ్ర భాగము వదనుగా నున్నచో స్వర్గ లోకమునందు పూజా సంపత్తియు సిద్ధించునని భావము. (అభ్రియొక్క రెండు అంచులందు తీక్ష్ణత్వ మిచట విధింపఁబడినది.)

15. అర్థము: (అభ్రిః=అభ్రి,) వ్యామమాత్రీ=నాలుగు అరత్నుల పరిమాణము గలదిగ, భవతి=ఉండవలెను. పురుషే-(ఉత్థితుఁడై యున్న) పురుషునియందు, వీర్యమ్=వీర్యము, ఏతావత్ వై=ఈ మాత్రము పరిమితి కలదియే. (అతః=ఇందువలన, అభ్రిః=అభ్రి,) వీర్య సమ్మితా=వీర్య సమానముగా, (కర్తవ్యా=చేయఁదగినది. అరత్ని=చిటికెన వ్రేలు చాఁచిన పిడిమూర. వ్యామము=నాలుగు అరత్నుల పరిమాణము).

తాత్పర్యము: అభ్రి వ్యామ మాత్ర పరిమాణము గలదిగ నుండవలెను. నిలఁబడియున్న పురుషునియందు వీర్యము ఈ మాత్రము పరిమాణము గలదిగ నుండును. కావున అభ్రి వీర్య సదృశ పరిమాణము గలదిగ నుండవలెను. (ఈ మంత్రము అభ్రికి దైర్ఘ్య పరిమాణమును విధించినది.)

16. అర్థము: అపరిమితస్య=బహుళమైన అన్నాదికమునొయొక్క, అవరుద్ధ్యై=పొందుటకొఱకు, (అభ్రిః=అభ్రి), అపరిమితా=పరిమాణ రహితముగా, భవతి=ఉండవలెను.

తాత్పర్యము: అపరిమితముగ అన్నాదికమును పొందుటకై అభ్రిని పరిమాణ రహితముగ జేయవచ్చును. అభ్రి ఏతావత్పరిమాణము గలది అను నియమము లేకుండగ యథావకాశము అభ్రిని నిర్మించవచ్చును. అట్లు చేసినచో అపరిమితముగ అన్నాదికము సంపన్న మగును. (ఇచట అభ్రికి పరిమాణవిషయమున వక్ష్యాంతరము చెప్పఁబడినది. నియత పరిమాణ రహితత్వము అపరిమితత్వము.)

17. అర్థము: వనస్పతీనామ్-వృక్షములలో, యః-ఏ వృక్షము, ఫలగ్రహిః-బహుఫలములను గ్రహించునదియో, ఏషామ్-అట్టి ఫలగ్రహులైన వృక్షములలో, ఏషః వేణుః-ఈ వెదురు చెట్టు, ఫలగ్రహిః=అతిశయముగ ఫలములు కలిగియుండునది. వీర్యావాన్-(వీర్యవాన్) చెట్టు పైభాగమునందలి బెరడు సారము కలిగినదియు. అతఃఇందువలన, వీర్యస్య-వీర్యమునొక్క, అవరుద్ధ్యై-ప్రాప్తికై, (అభ్రిః-అభ్రి), వైణవీ-వెదురు చెట్టునకు సంబంధించినదై, భవతి-ఉండవలెను.

తాత్పర్యము: వృక్షములలో కొన్ని వృక్షములు ఎక్కువ ఫలములకు ఉత్పాదకములుగ నుండును. అట్టి వృక్షములు ఫలగ్రహు లనఁబడును. ఆ ఫలగ్రహులలోఁ గూడ వెదురుచెట్టు అగ్రములందు ధాన్యపు కంకులవలె బహుళముగ గోధూమ సదృశ బీజములు కలిగియుండును. మఱియు దానిపై భాగము (త్వక్కు) దృఢముగ నుండును. కావున వీర్య సంవృత్తి కలుగుటకై అభ్రిని వెదురుతోఁ జేయవలెను. (పూర్వోక్తమైన అభ్రికి ఇచట వేణు కార్యత్వము విధింపఁబడినది.)

ప్రథమానువాకము సమాప్తము.

## అథ పఞ్చమకాణ్డే ప్రథమ ప్రపాఠకే ద్వితీయోఽనువాకః।

మూలము: [1]వ్యృద్ధం వా ఏతద్యజ్ఞస్య యద్యజుష్కం క్రియత ఇమా మగృభ్ణ న్ప్రశనా మ్మృతస్యేత్య శ్వాభిధానీ మాదత్తే యజుష్కృత్యై యజ్ఞస్య సమృద్ధ్యై [2]ప్రతూర్తం వాజిన్నాద్రవేత్యశ్వ మభి దధాతి రూపమేవాస్యైతన్మహిమానం వ్యాచష్టే [3]యుఞ్జాథాగ్ం రాసభం యువమితి గర్ద భమసత్యేవ గర్దభం ప్రతిష్ఠాపయతి తస్మా దశ్వాద్గర్దభోఽస్తరో [4]యోగే యోగే తవస్తర మిత్యాహ (౧)యోగే యోగ ఏవైనం యుఙ్క్తే [5]వాజే వాజే హవామహ ఇత్యాహాన్నం వై వాజోఽన్న మేవావరున్ధే [6]సఖాయ ఇన్ద్రమూతయ ఇత్యాహేన్ద్రియ మేవావరున్ధే [7]ఽగ్నా ర్దేవేభ్యో నిలాయత తం ప్రజాపతి రన్వవిన్ద ద్ధ్రాజాపత్యోఽశ్వోఽశ్వేన సంభరత్యనువిత్త్యై [8]పావవస్యసం వా ఏతర్హ్యగ్నయే యచ్ఛ్యగ్నయసా చ పాపీయసా చ సమానం కర్మ కుర్వన్తి పాపీయాన్ (౨) హ్యశ్వా ద్గర్దభోఽశ్వం పూర్వం నయన్తి పావవస్యసస్య వ్యావృత్త్యై తస్మాచ్ఛ్యగ్నయాగ్ంసం పాపీయా న్సశ్చా దన్వేతి [9]బహుర్వై భవతో ద్ధాతృవ్యో భవతీవ ఖలు వా ఏష యోఽగ్నిం చినుతే వజ్రోశ్వః ప్రతూర్వ న్నేహ్యవక్రామన్నశస్తీరిత్యాహ వజ్రేణైవ పాప్మానం ద్ధాతృవ్య మవ క్రామతి [10]రుద్రస్య గాణపత్యా దిత్యాహ రౌద్రా వై పశవో రుద్రాదేవ (౩)పశూ న్నిర్యచ్ఛ్యాఽఽత్మనే కర్మ కురుతే[11]పూష్ణా సయుజా సహేత్యాహ పూషా వా అధ్వనాగ్ం సంనేతా సమస్యై [12]పురీషాయతనో వా ఏష యదగ్ని ర్ఛ్ఛరనో వా ఏత మగ్రే దేవతానాగ్ం సమభర

న్పృథివ్యాఃసధస్థాదగ్నిం పురీష్యమఙ్గిరస్వదచ్ఛేహిత్యాహసాయతనమేవైనందేవతాభిఃసంభర[13]త్యగ్నిం పురీష్యమఙ్గిరస్వదచ్ఛేమ ఇత్యాహయేన (౪)సంగచ్ఛతే వాజమేవాస్యవృఙ్క్తే[14]ప్రజాపతయే ప్రతిప్రోచ్యాగ్నిఃసంభృత్యఇత్యాహరియం వై ప్రజాపతిస్తస్యైతచ్ఛ్రిత్రం యద్వల్మీకోఽగ్నిం పురీష్యమఙ్గిరస్వద్ధరిష్యామ ఇతి వల్మీకవపామువపతిష్ఠతేసాక్షాదేవ ప్రజాపతయే ప్రతిప్రోచ్యాగ్నిగ్ం సంభర[15]త్యగ్నిం పురీష్యమఙ్గిరస్వద్ధరామ ఇత్యాహయేన సంగచ్ఛతే వాజమేవాస్యవృఙ్క్తే [16]ఽన్వగ్నిరుషసామగ్రమ్ (౫)అఖ్యదిత్యాహానుఖ్యాత్యా [17]ఆగత్యవాజ్యధ్వన ఆక్రమ్యవాజిన్పృథివీమిత్యాహేచ్ఛత్యేవైనం పూర్వయావిన్దత్యుత్తరయా [18]ద్వాభ్యామాక్రమయతిప్రతిష్ఠిత్యాఅనురూపాభ్యాంతస్మాదనురూపాఃపశవఃప్రజాయన్తే [19]ద్యౌస్తేపృష్ఠంపృథివీసధస్థమిత్యాహైభ్యోవా ఏతం లోకేభ్యఃప్రజాపతిఃసమైరయద్రూపమేవాస్యైతన్మహిమానం వ్యాచష్టే [20]వజ్రీవా ఏష యదశ్వోదధిరన్యతోదద్ధ్యాభూయాల్లోమతిరుధయాదద్ధ్యాయం ద్విష్యాత్తమధస్పదం ధ్యాయేద్వజ్రేణైనగ్ం స్తృణుతే ॥౬॥ (అహ పాపీయాన్రుద్రాదేవ యేనాగ్రం వజ్రీ వై సప్తదశ చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే ప్రథమప్రపాఠకే ద్వితీయోఽనువాకఃll

## వేదార్థదీపిక

అవతారిక: ఈ ద్వితీయానువాకమునందు మృత్తవన పూర్వకముగ అశ్వము భూమి నాక్రమించుట చెప్పఁబడుచున్నది. ఈ ద్వితీయానువాకమునందలి బ్రాహ్మణ వాక్యములు చతుర్థకాండవ ప్రథమ ప్రపాఠక గత ద్వితీయానువాకమునందలి మంత్రములకు వ్యాఖ్యానరూపములు.

1. అర్థము: యజ్ఞస్య=యజ్ఞముయొక్క, యత్=ఏ అంగము, అయజుష్కమ్=మంత్ర రహితముగ, క్రియతే=చేయఁబడుచున్నదో, ఏతత్=ఈ యంగము, వ్యృద్ధంవై=సమృద్ధిహీనమే, (భవతి=అగుచున్నది). యజుష్కత్వాయై=మంత్రసహితత్వ సిద్ధికై, యజ్ఞస్య=యజ్ఞముయొక్క, సమృద్ధ్యై=సమృద్ధికొఱకును, "ఇమా మగృభ్ణన్రశనా మృతస్య ఇతి=(చతుర్థకాండము ప్రథమ ప్రపాఠకము ద్వితీయానువాకమునందలి) "ఇమా మగృభ్ణ" న్నిత్యాది మంత్రముచేత, అశ్వాభిధానీమ్=అశ్వమును బంధించునట్టి త్రాటిని, ఆదత్తే=గ్రహించవలెను.

తాత్పర్యము: మంత్ర రహితముగ అనుష్ఠించఁబడిన యజ్ఞాంగము సమృద్ధి రహిత మగును. అందువలన సమంత్రకత్వ సిద్ధికొఱకు, యజ్ఞసమృద్ధికొఱకును "ఇమా మగృభ్ణ న్రశనామృతస్య" ఇత్యాది మంత్రము నుచ్చరించి అశ్వమును బంధించునట్టి త్రాటిని అధ్వర్యుఁడు గ్రహించవలెను.

2. అర్థము: "హే వాజిన్!=ఓ యశ్వమా!, ప్రతూర్తమ్=మిక్కిలి శీఘ్రముగ, ఆద్రవ=రమ్ము. ఇతి=అను నర్థము గల "ప్రతూర్తం వాజి" న్నిత్యాది మంత్రముచేత, అశ్వమ్=గుఱ్ఱమును, అభిదధాతి=కట్టివేయవలెను. ఏతత్=ఈ మంత్రవాక్యము, అస్య=ఈ యశ్వముయొక్క, రూపమేవ=స్వరూపమే యైన, మహిమానమ్=మహిమను, వ్యాచష్టే=చెప్పుచున్నది.

తాత్పర్యము: "ప్రతూర్తం వాజిన్" ఇత్యాది మంత్రము చతుర్థ కాండములోని ప్రథమ ప్రపాఠక ద్వితీయానువాకము లోనిది. ఆ మంత్రమున కీ బ్రాహ్మణ వాక్యము వినియోగమును తెలుపునది. "ఓ యశ్వమా! శ్రేష్ఠమైన భూమి నుద్దేశించి శీఘ్రముగ రమ్ము" అని "ప్రతూర్తం వాజిన్" అను మంత్రముయొక్క తాత్పర్యము. అశ్వమునకు శీఘ్రముగ పరుగిడుట సహజము. అశ్వముయొక్క శీఘ్రాగమనమును తెలుపునట్టి యీ మంత్ర వాక్యము అశ్వమునకు స్వరూపభూతమయిన (సహజమైన) మహిమనే చెప్పుచున్నది. (అట్టి యీ మంత్రము నుచ్చరించుచు అధ్వర్యుఁడు త్రాటితో అశ్వమును బంధించవలెను. అశ్వమును బంధించునట్టి త్రాటిని తీసికొనవలెనని ప్రథమ బ్రాహ్మణ వాక్యము చెప్పినది.)

3. అర్థము: (హే దంపతీ!=యజమానుఁడు, తత్పత్న్యయునైన ఓ దంపతులారా!.) యువమ్=('యువామ్' అని లౌకిక ప్రయోగము. 'యువమ్' ఇది ఛాందసము) మీరు, రాసభమ్=గాడిదను, యుఞ్జాథామ్=(త్రాటితో) బంధించుఁడు. ఇతి=అను నర్థము గల "యుఞ్జాథాగ్ం రాసభమ్" ఇత్యాది మంత్రముచేత, గర్దభమ్=గాడిదను, అసత్యేవ=మృద్వహన రూప నికృష్ట వ్యాపారమునందే, ప్రతిష్ఠాపయతి=స్థాపించినవాఁడగుచున్నాఁడు. తస్మాత్=మృద్వహన రూప నికృష్టవ్యాపారమునందు గర్దభమును నియమించుటవలన, అశ్వాత్=అశ్వముకంటె, గర్దభ!=గాడిద, అసత్తరఃమిక్కిలి నికృష్ట మైనది.

తాత్పర్యము: 'ఓ యజమాన యజమాన వత్నీరూప దంపతులారా! మీరు గాడిదను త్రాటితో బంధించుఁడు.' అను నర్థముగల "యుఞ్జాథాగ్ం రాసభమ్" ఇత్యాది మంత్రముచేత గాడిదను "మట్టిని మోయుట' అనెడి పనియందు నియమించుటచే అశ్వముకంటె రాసభము నికృష్టతరము. ("యుఞ్జాథాగ్ం రాసభమ్" ఇత్యాది మంత్రము నుచ్చరించుచు రాసభమును యజమాన దంపతులు త్రాటితో బంధించవలెను. ఈ బ్రాహ్మణ వాక్యము "యుఞ్జాథాగ్ం రాసభమ్" ఇత్యాది మంత్రమునకు వినియోగమును తెలియఁజేయునది. అశ్వముకంటె గార్దభము హీనమైనది. కనుకనే రజకాదులే రాసభము నాదరించుచుందురు. అశ్వము శ్రేష్ఠమైనది కావున రాజామాత్యాదులు అశ్వము నాదరించుచుందురు.)

4. అర్థము: యోగే యోగే=(అశ్వమునకు యోగ్యమైన) ఆ యా కర్మయందు, తవస్తరమ్=బలవత్తరమైన అశ్వమును, (హవామహే=ఆహ్వానించుచున్నాము) ఇతి=అను నర్థము గల "యోగే యోగే తవస్తరమ్" ఇత్యాది మంత్రము, ఆహ=చెప్పినది. (అత ఏవ=కనుకనే,) యోగే యోగే ఏవ=(రథవహనము కాని, యోద్ధృవహ

నము గాని అగు యోగ్యమైన కర్మ యేది కలదో) ఆ యా కర్మయందే, (లౌకికఃలౌకికుఁడు,) ఏనమ్-ఈ యశ్వమును, యుఙ్క్తే-నియోగించుచున్నాఁడు.

తాత్పర్యము: అశ్వమునకు యోగ్యమైన ఆ యా కర్మయందు అశ్వమును ఋత్విగ్యజమానులమైన మేము ఆహ్వానించుచున్నాము, అని 'యోగే యోగే' అను మంత్రము చెప్పినది. కనుకనే లోకమునందు మనుజుఁడు అశ్వమును రథవహనము నందుఁ గాని, యోద్ధలను వహించుటయందుఁ గాని నియోగించుచున్నాఁడు. ("యోగే యోగే" అనెడి వీప్సయొక్క ప్రాధాన్య మీ బ్రాహ్మణ వాక్యమునందు లౌకిక దృష్టాంత పూర్వకముగ సమర్థించఁబడినది.)

5. అర్థము: వాజేవాజే-తత్తదన్న ప్రాప్తి నిమిత్తము, అశ్వమ్-అశ్వమును, హవామహే=ఆహ్వానించుచున్నాము" ఇతి-అని, 'యోగే యోగే' ఇత్యాది మంత్రము యొక్క ఉత్తరభాగము చెప్పినది. అన్నమ్=అన్నము, వాజఃవై-వాజశబ్దార్థమే. (తత్-అందువలన, యజమానఃయజమానుఁడు,) అన్నమ్-అన్నమును, అవరున్ధే ఏవ-నిశ్చయముగ పొందుచున్నాఁడు.

తాత్పర్యము: "యోగే యోగే" ఇత్యాది మంత్రముయొక్క ఉత్తరభాగమునందు "వాజే వాజే" అని వాజ శబ్ద మువయోగింపఁబడినది. వాజ మనఁగా అన్నమే. కావున యజమానుఁడు అన్నమును నిశ్చయముగఁ బొందుచున్నాఁడని భావము. "యోగే యోగే" ఇత్యాది మంత్రముయొక్క ఉత్తరభాగమైన వాజే వాజే అను 'వాజశబ్దార్థము ఈ బ్రాహ్మణవాక్యమున వివరింపఁబడినది. యజమానునకు అన్న ప్రాప్తి రూప ఫలము కూడఁ జెప్పఁబడినది.

6. అర్థము: "సఖాయఃవరస్పరము సఖ్యము నొందిన ఋత్విగ్యజమానులమైన మేము, ఇంద్రమ్=ఇంద్రియ ప్రదమైన, అశ్వమ్-అశ్వమును, ఊతయేరక్షణము కొఱకు, హవామహే-ఆహ్వానించుచున్నాము", ఇతి-అని, ఆహ-యోగే యోగే ఇత్యాది మంత్రభాగము చెప్పుటచేత, యజమానఃయజమానుఁడు, ఇన్ద్రియమ్-ఇంద్రియ సామర్థ్యమును, అవరున్ధే ఏవ-నిశ్చయముగఁ బొందుచున్నాఁడు.

తాత్పర్యము: "యోగే యోగే" ఇత్యాది మంత్రమునందు "యోగే యోగే", "ఇన్ద్రియమ్", "వాజే వాజే" అని మూఁడు శబ్దములు గలవు. వీనిలో ఆద్యంత పదములయొక్క అర్థమును పంచమ షష్ఠ బ్రాహ్మణ వాక్యములు వివరించినవి. ఈ బ్రాహ్మణవాక్యము ఇంద్ర శబ్ద తాత్పర్యమును తెలియఁజేయుచున్నది. యజమానుఁడు ఇంద్రియ సామర్థ్యమును నిశ్చయముగఁ బొందునని తాత్పర్యము. ఈ యర్థమును 'ఇంద్ర' పదము వ్యక్తము చేయుచున్నది.

7. అర్థము: అగ్నిఃఅగ్ని, దేవేభ్యఃదేవతలనుండి, నిలాయత-వెడలిపోయెను. తమ్-ఆ వెడలిపోయిన అగ్నిని, ప్రజాపతిఃప్రజాపతి. అన్వవిన్దత్-వెదకి (తెలిసికొనెను) పొందెను. అశ్వఃఅశ్వము, ప్రాజాపత్యఃప్రజాపతి జన్యమగుటచే) ప్రాజాపత్యము, (భవతి-అగుచున్నది.) అనువిత్త్యై-అగ్నిని తెలిసికొనుట కై, అశ్వేన-అశ్వముతోఁగూడ, సంభరతి-అగ్ని హేతువైన మృత్తును సంపాదించుట కై పోవలెను.

తాత్పర్యము: అగ్ని ఏదియో ఒక అపరాధముచే దేవతలమండి వెడలిపోయెను. ప్రజాపతి ఆ యగ్ని నన్వేషించి పొందెను. కనుక అగ్ని ప్రజాపతి సంబంధి. అశ్వము ప్రజాపతి జన్యమగుటచే ప్రాజాపత్య మగుచున్నది. కావున అగ్ని హేతువైన మృత్తును సంపాదించుటకు అశ్వముతోఁ గూడఁ బోవలెను. (ఈ మంత్రము అశ్వ పుర స్సర గమనమును విధించుచున్నది.)

8. అర్థము: శ్రేయసా చ-ఉత్తమ సాధనముచేతను, పాపీయసా చ-నికృష్ట సాధనముచేతను, సమానమ్-సమానముగా, కర్మ-కర్మ (కార్యము)ను, కుర్వన్తి యత్-చేయుచున్నా రనుట యేది కలదో, ఏతత్-ఇది, పావవ్యసం

వై -అత్యంతనికృష్ట మైనదిగానే, క్రియతే=చేయఁబడుచున్నది. అశ్వాత్ -గుఱ్ఱముకంటె, గర్దభః-గాడిద, పాపీయాన్-నికృష్ట మైనది కదా! (తత్-ఆ కారణమువలన) పాపవస్యసస్య-అత్యంత నికృష్టత్వముయొక్క, వ్యావృత్త్యై-నివృత్తికై, పూర్వమ్-ప్రథమముగా, అశ్వమ్-అశ్వమును, నయన్తి -నడిపింపవలెను. తస్మాత్-ఆ కారణమువలన, (లోకే-లోకమునందు,) పాపీయాన్=నికృష్టుఁడు, శ్రేయాంసమ్=ఉత్తముని, పశ్చాత్-వెనుక భాగమున, అన్వేతి=అనుసరించి పోవుచున్నాఁడు.

తాత్పర్యము: ఉత్తమ సాధనముతోడను, నికృష్ట సాధనముతోడను సమానముగాఁ జేయఁబడు కార్యము మిక్కిలి నికృష్టమే యగును. అశ్వముకంటె గర్దభము నీచమైనదను విషయము ప్రసిద్ధము. కావున అశ్వరాసభములకు సమానత్వము కలుగకుండుటకై రాసభముకంటె అశ్వమును ముందుభాగమున నుంచి తీసికొనిపోవలెను. అందువలననే లోకమునందు విద్యా ధనాదులచే శ్రేష్ఠులయినవారు ముందుఁబోవుచుండఁగా విద్యాదులం దల్పులయిన శిష్యులు, ధనము లేని పేదవారును వెనుక భాగమున వారి ననుసరించి పోవుచుందురు. (మృత్సంభారమునకై గర్దభాశ్వములను దీసికొనిపోవునపుడు గర్దభమునకు ముందుభాగమున అశ్వగమనము ఇచట విధింపఁబడినది.)

9. అర్థము: భవతః=ఐశ్వర్యమును పొందిన పురుషునకు, భ్రాతృవ్యః=విఘ్నకారియగు శత్రువు, బహుర్వై=అనేక విధములు కలవాఁడు, (భవతి-అగుచున్నాఁడు. అతః=ఇందువలన) యః=ఏ పురుషుఁడు, అగ్నిం చినుతే-అగ్నిచయనము చేయుచున్నాఁడో, ఏషః-ఈ పురుషుఁడు, భవతీవ ఖలు వై -నిశ్చయముగ శ్రేయస్సును పొందుచున్నాఁడు కదా!. అశ్వః-అశ్వము, వజ్రీ-వజ్రాయుధ యుక్తుఁడైన యింద్రునితో సమానము. (అతః-ఇందువలన) (" హే అశ్వ!=ఓ అశ్వమా!) అశస్తీ:=శత్రువు చేయునట్టి అపకీర్తులను, అవక్రామన్-నివారించుచు, ప్రతూర్వన్-(విరోధులగు శత్రువులను) హింసించుచు, వీహి=రమ్ము " ఇతి ఆహ-అని చెప్పుటచే, వజ్రోవై వ-అశ్వరూప వజ్రముచేతనే, పాప్మానమ్=విఘ్నకారియగు, భ్రాతృవ్యమ్-శత్రువును, అవక్రామతి=(అగ్నిచయనము చేసిన యజమానుఁడు) నిరాకరించుచున్నాఁడు.

తాత్పర్యము: (చతుర్థ కాండములోని ప్రథమ ప్రపాఠక ద్వితీయానువాకమునందలి ద్వితీయ మంత్రగతమైన " అశస్తీరవక్రామన్ " అను భాగమునకు ఈ బ్రాహ్మణ వాక్యము తాత్పర్యమును తెలియఁజేయుచున్నది.) విఘ్నకారియగు శత్రువు అనేక రీతులుగా నుండును కదా! కనుకనే ' శ్రేయాంసి బహువిఘ్నాని ' అను న్యాయమేర్పడినది. కావున అగ్నిచయనము చేసిన యజమానుఁడు శ్రేయస్సును నిశ్చయముగ పొందుచున్నాఁడు. కావున భ్రాతృవ్య పరిహారము అన్వేషణీయము. అశ్వము వజ్రాయుధ యుక్తుఁడైన యింద్రునితో సమానము. కావున అశ్వమును సంబోధించి (" ఓ యశ్వమా! శత్రుకృతములైన అపకీర్తులను నివారించుచు శత్రువును సంహరించుచు రమ్ము " అని ' ప్రతూర్వ ' న్నిత్యాది మంత్రము చెప్పుటచేత అశ్వరూప వజ్రాయుధముచేతనే అగ్నిచయనము చేసిన యజమానుఁడు విఘ్నకారియగు శత్రువును తొలఁగించుచున్నాఁడు.

10. అర్థము: " హే అశ్వ!=ఓ అశ్వమా!, రుద్రస్య-క్రూరదేవునియొక్క, గాణపత్యాత్-పశుసమూహపతిత్వమునుండి. మయోభూ:=మాకు సుఖమును భావన చేయుచు, వీహి-రమ్ము " ఇతి-అని, ఆహ-(ఆ మంత్రము) చెప్పెను. పశవః-పశువులు, రౌద్రాః వై -రుద్రదేవతాకములు కదా! రుద్రోదేవ=పశుస్వామియగు రుద్రుని మండియే, పశూన్-పశువులను, నిర్యాచ్య-నిశ్శేషముగ యాచించి, (తైః పశుభి స్సార్ధమ్-ఆ పశువులతోఁ గూడ,) ఆత్మనే-తనకొఱకు, కర్మ-కర్మను, కురుతే-చేయుచున్నాఁడు.

తాత్పర్యము: ఓ యశ్వమా! క్రూరదేవునియొక్క పశు సమూహపతిత్వమునుండి మాకు సుఖమును భావన చేయుచు రమ్ము అని ప్రతూర్వన్నిత్యాది మంత్రము చెప్పుటచేత, పశువులు రుద్రదేవతాకములు కావున పశు స్వామియగు రుద్రునినుండియే నిశ్శేషముగ పశువులను యాచించి ఆ పశువులచే స్వీయ కర్మను చేయుచున్నాఁడు అను నర్థము " రుద్రస్య గాణపత్యాత్ " అను భాగమువలన వ్యక్త మగుచున్నది. పశువులకు రుద్రదేవతాకత్వము వరమువలన లబ్ధ మైనది. " నోఽబ్రవీద్వరం వృణా అహమేవ పశూనా మధిపతి రసానీతి " అని రుద్రునకు

వరము చెప్పఁబడినది. "ప్రతూర్వన్నిత్యాది మంత్రగతమైన "గాఢవత్యాత్" అను పదముయొక్క తాత్పర్యమును ఈ బ్రాహ్మణము వివరించినది.

11. అర్థము: పూషా వై -పోషకుఁడైన దేవుఁడే, మార్గాణామ్-మార్గములకు, సమ్యక్-బాగుగ, నేతా=దర్శకుఁడు, (భవతి=అగుచున్నాఁడు, అతః-ఇందువలన, తేన-ఆ పూషదేవునితో,) సమష్ట్యై-సంగతికొఱకు, "పూష్ణా సయుజా సహ" ఇతి ఆహ-సహాయభూతుఁడైన పూషదేవునితోఁ గూడ ఓ యశ్వమా! అగ్నిని పొందుటకై పొమ్ము అని "పూష్ణా సయుజా" ఇత్యాది మంత్రము చెప్పినది.

తాత్పర్యము: పోషకుఁడైన దేవుఁడే మార్గములను బాగుగఁ జూపించువాఁడు. కావుననే ఆ పూషదేవుని సాంగత్యముకొఱకు "పూష్ణా సయుజా సహ" అని చెప్పఁబడినది. "ఓ యశ్వమా! నీవు సహాయభూతుఁడైన పూష దేవునితోఁ గూడ అగ్నిని పొందుటకు పొమ్ము" అని ఆ మంత్రముయొక్క అర్థము. (ఆ మంత్రమునందలి "సయుజా" అను పదముయొక్క తాత్పర్యమును ఈ బ్రాహ్మణ వాక్యము వివరించినది.)

12. అర్థము: అగ్నిః యత్-అగ్ని యేది కలదో, ఏషః-ఈ యగ్ని, పురీషాయతనః వై-పాంసువు (ధూళి) స్థానము కలది కదా! అఙ్గిరసః-మహర్షులు, ఏతమ్-ఈ యగ్నిని, దేవతానామ్-దేవతలయొక్క, అగ్రే-ఎదుర, సమభరన్-సంపాదించిరి. "పృథివ్యాః-భూమియొక్క, సదస్థాత్-ప్రదేశ విశేషమునుండి, పురీష్యమ్-పాంసువు స్థానముగాఁ గల, అగ్నిమ్-అగ్నిని, అచ్ఛ=పొందుటకు, ఏహి-పొమ్ము" ఇతి-అని, ఆహ-"అగ్నిం పురీష్యమఙ్గిరస్వత్" అను మంత్రము చెప్పుటచేత, (యజమానః=యజమానుఁడు,) దేవతాభిః-దేవతలతోఁ గూడ, సాయతనమ్ ఏవ=స్థానముతోఁగూడినదేయైన, ఏనమ్=ఈ యగ్నిని, సంభరతి=సంపాదించుచున్నాఁడు.

తాత్పర్యము: అగ్నికి స్థానము ధూళి కదా! మహర్షులు ఈ యగ్నిని దేవతలయెదుర సంపాదించిరి. ఓ యశ్వమా! భూమియొక్క ప్రదేశ విశేషమునుండి పాంసువు స్థానముగాఁ గల యగ్నిని పొందుటకు పొమ్ము" అని "అగ్నిం పురీష్య" మిత్యాది మంత్రము చెప్పుటచే యజమానుఁడు పాంసువు స్థానముగాఁ గల యగ్నినే దేవతలతోఁ గూడ సంపాదించినవాఁ డగుచున్నాఁడు. ("అగ్నిం పురీష్య మిత్యాది మంత్రమునందలి పురీష్య పదము యొక్కయు, "అఙ్గిరస్వత్" అను పదముయొక్కయు తాత్పర్య మిచట వివరింపఁబడినది.)

13. అర్థము: "పురీష్యమ్-పాంసువు స్థానముగాఁ గల, అగ్నిమ్-అగ్నిని, అఙ్గిరస్వత్-మహర్షులవలె, అచ్ఛ=పొందుటకు, ఇమః-పోవుచున్నాము" ఇతి=అని, ఆహ-"అగ్నిం పురీష్య" మిత్యాది మంత్రము చెప్పుటచే, (మార్గమధ్యే-మార్గ మధ్యమందు, యజమానః-యజమానుఁడు,) యేన=ఏ ద్వేషింపఁదగిన విరోధితో, సంగచ్ఛతే-కలసికొనుచున్నాఁడో, అస్య-ఈ ద్వేష్యునియొక్క, వాజమేవ-అన్నమునే, వృజ్త్యై=నశింపఁజేయుచున్నాఁడు.

తాత్పర్యము: చతుర్థ కాండము ప్రథమ ప్రపాఠక ద్వితీయానువాకములోని "అగ్నిం పురీష్య" మిత్యాది మంత్రమును యజమానుఁడు అగ్నిని తెచ్చుటకై పోవుచు మార్గమధ్యమున పఠించవలెను. "పాంసువు స్థానముగాఁ గల అగ్నిని మహర్షులవలె పొందుటకై పోవుచున్నాము" అని ఆ మంత్రమున కర్థము. ఆ మంత్రమును పఠించుటచే యజమానుఁడు త్రోవలో కలసికొనిన శత్రువుయొక్క అన్నమును నశింపఁజేయును.

13. 1 అర్థము: పురీష్యమ్-పాంసువు స్థానముగాఁ గల, అగ్నిమ్-అగ్నిని, అఙ్గిరస్వత్-మహర్షులవలె, భరిష్యామః=సంపాదింపఁగలము, ఇతి-అని, ఆహ-'అగ్నిం పురీష్య మఙ్గిరస్వ ద్భరిష్యామః" అను మంత్రము చెప్పినది. ఉదేతోః-ఉదయించుచున్న, సూర్యస్య-సూర్యునకు, యా-ఏ, వల్మీక వపా-పుట్టయొక్క అగ్రభాగము. అభిముఖా విద్యతే-అభిముఖమై యుంటున్నదో, తామ్-ఆ వపను, ఉద్ధృత్య=పెల్లగించి, ఉపతిష్ఠతే, "అగ్నిం పురీష్య" మిత్యాది మంత్రముచే ప్రార్థించవలెను.

కాత్పర్యము: పుట్టయొక్క పైభాగమున కొన్ని యెత్తైన కొనలుండును. ఆ కొనలకు వపలని వ్యవహారము. ఆ కొనలలో ఏది ఉదయించుచున్న సూర్యున కభిముఖముగ నుండునో, ఆ వపను పెల్లగించి యజమానుఁడు ప్రార్థించ వలెను.

14. అర్థము: ప్రజాపతయే ప్రతిప్రోచ్య–ప్రజాపతి సమీపమునుండి అనుజ్ఞను పొంది, అగ్నిఃఅగ్ని, సంభృత్య–సంపాదింపఁదగినది, ఇతి–అని, ఆహుఃఅభిజ్ఞులు పలికిరి. ఇయం వై –ఈ భూమియే, ప్రజాపతిఃప్రజాపతి. వల్మీకఃయత్–వల్మీకము (పుట్ట) అనునది యేది కలదో, ఏతత్–ఇది, తస్యాఃఆ భూమికి, శ్రోత్రమ్–శ్రోత్రము. "పురీష్యమ్–పాంసువు స్థానముగాఁ గల, అగ్నిమ్–అగ్నిని, అఙ్గిరస్వత్–మహర్షులవలె, భరిష్యామఃసంపాదింపఁగలము" ఇతి–అను మంత్రముచేత, వల్మీక వపామ్–వల్మీక వపను (పుట్టకొనను), ఉపతిష్ఠతే–సేవించవలెను. (తదా–అప్పుడు, యజమానఃయజమానుఁడు,) సాక్షాదేవ–ప్రత్యక్షముగానే, ప్రజాపతయే ప్రతిప్రోచ్య–ప్రజాపతినుండి అనుజ్ఞను పొంది, అగ్నిమ్–అగ్నిని, సంభరతి–సంపాదించుచున్నవాఁడగుచున్నాఁడు. (ఇది వపోపస్థాన విధాయక మంత్రము.)

కాత్పర్యము: ప్రజాపతినుండి అనుజ్ఞ నొంది అగ్ని పంపాదించఁ దగినదని అభిజ్ఞులు చెప్పుచున్నారు. "తం ప్రజాపతిరన్వవిన్దత్" ఆ యగ్నిని ప్రజాపతి పొందెను (తెలిసికొనెను) అని పూర్వము చెప్పఁబడుటవలన ప్రజాపతినుండి అనుజ్ఞ నొంది అగ్నిని పంపాదించవలె ననుట యుక్తమే. కాని ఆ ప్రజాపతినుండి అనుజ్ఞ నొందుట యెట్లుఃఅనఁగా– ప్రజాపతిచే సృజింపఁబడుటచే ఈ భూమియే ప్రజాపతి. వల్మీక వపయే ఆ భూమికి శ్రోత్రము. కావున ఆ వల్మీక వపను ఈ మంత్రముచే ప్రార్థించినచో యజమానుఁడు ప్రజాపతినుండి సాక్షాత్తుగ అనుజ్ఞను పొంది అగ్నిని సంపాదించినవాఁడగుచున్నాఁడు. "శ్రోత్రగ్ం హ్యేతత్పృథివ్యాఃయద్వల్మీకఃఇతి వల్మీకము ఈ పృథివికి శ్రోత్రము అని ఆధాన బ్రాహ్మణమునం దభిహిత మైనది.

15. అర్థము: "పురీష్యమ్–పాంసువు స్థానముగాఁ గల, అగ్నిమ్–అగ్నిని, అఙ్గిరస్వత్–మహర్షులవలె, భరామఃసంపాదించుచున్నాము. ఇతి–అని" ఆహ–"అగ్నిం పురీష్య" మిత్యాది మంత్రము చెప్పినది. యేన–(ఆగమన కాలమునందు) ఏ శత్రువుతో, సంగచ్ఛతే–కలయుచున్నాఁడో, (ఎదురొక్కనుచున్నాఁడో,) అస్య–ఈ శత్రువుయొక్క, వాజమ్–అన్నమును, వృఙ్క్తే ఏవ–(ఈ యజమానుఁడు) నిశ్చయముగ నశింపఁజేయుచున్నాడు.

కాత్పర్యము: అగ్నిని తీసికొనివచ్చుచున్న యజమానుఁడు మార్గమధ్యమున శత్రువు నెదుర్కొనినచో, "అగ్నిం పురీష్య మఙ్గిరస్వ ద్ధరామఃఅను మంత్రముచే ఆ శత్రువుయొక్క అన్నమును నిశ్చయముగ నశింపఁజేయును. (యజమానుఁడు అగ్నికై పోవునపుడు "అగ్నిం పురీష్య మఙ్గిరస్వ ద్ధరిష్యామఃఅను మంత్రమును జెప్పవలెను. తిరిగి వచ్చుసమయమున "అగ్నిం పురీష్య మఙ్గిరస్వ ద్ధరామఃఅని చెప్పవలయును. ఆగమన కాలమునఁ జెప్పవలసిన ఈ మంత్రము ప్రపంగవశమున ఇచటఁ జెప్పఁబడినది.)

16. అర్థము: (అయమ్–ఈ) అగ్నిఃఅగ్ని, ఉషసామ్–ఉషఃకాలములయొక్క, అగ్రమ్–ఉపక్రమమును, అన్వఖ్యత్–అనుక్రమముగఁబ్రకాశింపఁజేసెను. ఇతి–అని, అనుఖ్యాత్యై–అనుక్రమముగ ప్రకాశముకొఱకు, ఆహ–"అన్వగ్నిరుషసామ్" అను మంత్రము చెప్పినది.

కాత్పర్యము: ఈ యగ్ని వలన ఉషఃకాలాదులకు అనుక్రమముగ ఆవిర్భావము సిద్ధించుచున్నదను విషయమును "అన్వగ్నిరుషసామ్" అను మంత్రము విశదీకరించుచున్నది.

17. అర్థము: [1](అయం) వాజీ=(ఈ) అశ్వము, అధ్వనః=మార్గమునుండి, ఆగత్య=వచ్చి, సర్వాశ్మృధః=మార్గశ్రమాదులైన సర్వబాధకములను, విధూమతే=విశేషముగ నశింపఁజేయుచున్నది. [2]హే వాజిన్!=ఓయశ్వమా!, పృథివీమ్=భూమిని, ఆక్రమ్య=ఆక్రమించి, త్వమ్=నీవు, రుచా=స్వీయతేజస్సుచేత (మానసజ్ఞానముచేత), అగ్నిమ్=అగ్ని హేతువైన మృత్తును, ఇచ్ఛ=నిశ్చయించుము. ([1]ఈ యశ్వము మార్గమునుండి వచ్చి మార్గశ్రమాదికములైన సర్వ బాధకములను విశేషముగ నశింపఁజేయుచున్నది. [2]ఓ యశ్వమా! నీవు భూమిని పాదస్పర్శచే పరీక్షించి స్వీయతేజస్సుచేత, లేక మానసజ్ఞానముచేత అగ్ని హేతువైన మట్టిని నిశ్చయించుము.) ఇతి=అని, అహ=చెప్పుటచే, (అశ్వః=అశ్వము, పూర్వయా=" ఆగత్య వాజ్యధ్వనః" ఇత్యాదికమైన పూర్వ ఋక్కుచేత, ఏనమ్=అగ్ని హేతువైన ఈ భూప్రదేశమును, ఇచ్ఛత్యేవ=నిశ్చయముగ సంపాదించుటకు కోరుచున్నది. ఉత్తరయా=" ఆక్రమ్య వాజిన్పృథివీ " మిత్యాదికమైన ఉత్తరఋక్కుచేత, విన్దతి=అగ్ని హేతువైన మృత్ప్రదేశమును పొందుచున్నది (తెలిసికొనుచున్నది).

తాత్పర్యము: " ఆగత్య వాజ్యధ్వనః " " ఆక్రమ్య వాజిన్ పృథివీమ్ " అనునవి రెండు ఋక్కులు చతుర్థకాండము ప్రథమ ప్రపాఠకము నందలి ద్వితీయానువాకమునందుఁ గలవు. ఈ యశ్వము విస్తీర్ణమైన సధస్థము (పొంసువులుగల ప్రదేశము) నందు చక్షుస్సుచేత బాగుగఁజూచి అగ్ని హేతువైన మట్టిని గట్టిగ సంపాదించుటకు ఇచ్ఛయించుచున్నది అని మొదటి ఋక్కునకు భావము. ఓ యశ్వమా! నీవు పాదస్పర్శచే భూమిని పరీక్షించి స్వీయ తేజస్సుచేత (లేదా- మానస జ్ఞానముచేత) అగ్ని హేతువైన మట్టిని నిశ్చయించుము. భూమిని స్పృశించి ఈ ప్రదేశము అగ్ని హేతువైన మృత్తునకు యోగ్యమైనదని మాకు చెప్పుము అని రెండవ ఋక్కునకు తాత్పర్యము. ఇందు మొదటి ఋక్కుచేత అశ్వము అగ్ని హేతువైన మృత్ప్రదేశమును సంపాదించుట నిశ్చయించుచున్నది అను నర్థము వ్యక్తమగుచున్నది. రెండవ ఋక్కు అగ్ని హేతువైన మట్టి గల ప్రదేశము ఇది యని మాకుఁ జెప్పుము అని చెప్పుటచే అశ్వము ఆ ప్రదేశమును పొందుచున్నది (సంపాదించుచున్నది) అను నర్థము స్పష్టమగుచున్నది.

18. అర్థము: అన్ను రూపాభ్యామ్=ఇచ్ఛకు, లాభమునకు అనురూపములైన, ద్వాభ్యామ్=రెండు ఋక్కులచేత, ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠకొఱకు, (అశ్వమ్=అశ్వమును,) ఆక్రమయతి=(అగ్ని హేతు మృత్ప్రదేశమును) ఆక్రమింపఁజేయవలెను (పాదస్పర్శచేత పరీక్షింపఁజేయవలెను). తస్మాత్=ఆ యాక్రమణమువలన, అనురూపాః=అనురూపములైన, పశవః=పశువులు, ప్రజాః=ప్రజలు, ప్రజాయన్తే=ప్రకర్షముగఁ బుట్టుచున్నారు.

తాత్పర్యము: "ఆగత్యే" త్యాది రెండు ఋక్కులలోను మొదటిది ఇచ్ఛకు అనురూపమైనది. "ఆక్రమ్యే" త్యాది ఋక్కు లాభమునకు అనురూప మైనది. కావున అట్టి అనురూపములయిన "ఆగత్యే" త్యాది రెండు ఋక్కులచేతను అశ్వమును అగ్ని హేతు మృత్ప్రదేశము నాక్రమింపఁజేయవలెను. అట్లు చేయుటవలన ప్రతిష్ఠ కలుగును. మఱియు నట్టి యాక్రమణమువలన అనురూపగవాది పశువులు, ప్రజలు ప్రకర్షముగ నుద్భవింతురు.

19. అర్థము: "హే అశ్వ!=ఓ యశ్వమా!, ద్యౌః=ద్యులోకము, తే=నీకు, వృష్ణమ్=వృష్ణభాగము. పృథివీ=భూమి, సధస్థమ్=అగ్నితోఁగూడ నుండుప్రదేశము " ఇతి=అని, అహ=" ద్యౌస్తే పృష్ణ " మిత్యాది మంత్రము చెప్పినది. ప్రజాపతిః=ప్రజాపతి, ఏతమ్=ఈ యశ్వమును, ఏభ్యః లోకేభ్యః=ఈ లోకముల నుండి, సమైరయత్=అన్వేషించియే తెచ్చెను. అస్య=ఈ ద్యులోకాదికమునకు, రూపమ్ ఏతన్మహిమానమేవ=అనురూపమైన (సంబంధించిన) ఈ మహిమనే, వ్యాచష్టే=ఈ మంత్రము చెప్పుచున్నది.

తాత్పర్యము: " ఓ యశ్వమా! ద్యులోకము నీకు వృష్ణము. పృథివి సధస్థము. అంతరిక్షలోకము నీ శరీరమునొక్క మధ్యమున నున్న జీవాత్మ. సముద్రము నీకు జన్మకారణము. " అప్యయోనిర్వా అశ్వః " అని శ్రుతి. ఈ విధముగ స్తుతింపఁబడుచున్న నీవు చక్షుస్సుచేఁ దెలిసికొని యాయోగ్యమైన మృత్తును చూచి యుద్ధము

చేయ నిచ్ఛయించుచున్న శత్రువులను (ఆమృత్తునందు గూఢముగ దాఁగియున్న వారిని)పాదముచే నాక్ర మించి నశింపఁజేయుము అని "ద్యౌస్తే పృష్ఠం పృథివీ సధస్థమ్" అను మంత్రము చెప్పినది. పూర్వము ఒకానొకప్పుడు ప్రజాపతి ఈ యశ్వమును పృథివ్యాది లోకములందు అన్వేషించి తీసికొనివచ్చెను. కావున అశ్వమునకు ద్యులోకాదులతోఁ గల సంబంధరూప మహిమనే ఈ మంత్రము చెప్పినది.

20. అర్థము: యత్ అశ్వః=ఏ యశ్వము, దధ్నిః=దంతములచేత, అన్యతోదద్భ్యాం=ఏకదంతవంక్తులతోఁ గూడియుండు గవాది పశువులకంటెను. లోమభిః=కేసరములచేతను, పుచ్ఛగత లోమములచేతను, ఉభయాదద్భ్యాం=దంత వంక్తిద్వయముతోఁ గూడియుండు గర్దభాదులకంటెను, భూయాన్=గొప్పదియో, (అధిక మైనదో,) ఏషః=ఈ యశ్వము, వజ్రీ వై=వజ్రసమాన దంతవంక్తిద్వయము కలదియే. (యజమానః=యజమానుఁడు), యమ్=ఎవనిని, ద్విష్యాత్=ద్వేషించునో, తమ్=ఆ శత్రువును, అధస్పదమ్=అధోగతునిగా, ధ్యాయేత్=ఆలోచింపవలెను. (తలఁచవలెను. తదా=అప్పుడు, సః=ఆ యజమానుఁడు), ఏనమ్=ఈ శత్రువును, వజ్రేణైవ=అశ్వఖురరూప వజ్రముచేతనే, స్తృణుతే=హింసించుచున్నాఁడు. (నశింపఁజేయుచున్నాఁడు.)

తాత్పర్యము: ఈ పూర్వోక్తమైన యశ్వము వజ్రసమాన దంతవంక్తి ద్వయము కలిగియుండుటచే దంతముల విషయ మున ఏకదంతవంక్తి యుక్తములైన గవాదులకంటె గొప్పది. జూలు, పుచ్ఛము కలిగియుండు విషయ మున దంతవంక్తి ద్వయ యుక్తములైన గర్దభాదులకంటె గొప్పది. (మెడమీఁదిజూలు, తోఁకయందు వెంట్రుకలు. గర్దభాదులకంటె అశ్వమునకు అధికముగ నుండును.) కావున యజమానుఁడు తన శత్రువును కాలిక్రింద పడవైచి నేల రాయుదునని సంకల్పించినచో అప్పు డా యజమానుఁ డా శత్రువును అశ్వ ఖుర రూప వజ్రముచేతనే హింసించును. (నశింపఁజేయును).

ద్వితీయానువాకము సమాప్తము.

## అథ పఞ్చమకాణ్డే ప్రథమ ప్రపాఠకే తృతీయోఽనువాకః ।

మూలము: ఉత్క్రమోదక్రమీదితి ద్వాభ్యా ముత్క్రమయతి ప్రతిష్ఠిత్యా అనురూపాభ్యాం తస్మాదనురూపాః పశవః ప్రజాయన్తే [2]ఽప ఉపస్పృజతి యత్ర వా ఆప ఉపగచ్ఛన్తి తదోషధయః ప్రతితిష్ఠన్త్యోషధీః ప్రతితిష్ఠన్తీః పశవోఽను ప్రతితిష్ఠన్తి పశూన్యజ్ఞో యజ్ఞం యజమానో యజమానం ప్రజాస్తస్మా దప ఉపస్పృజతి ప్రతిష్ఠిత్యై [3]యదధ్వర్యు రనగ్నా వాహుతిం జుహుయా దన్ధోఽధ్వర్యుః (౧)స్యా ద్రక్షాగ్ంసి యజ్ఞగ్ం హన్యు ర్హిరణ్య ముపాస్య జుహోత్యగ్నివత్యేవ జుహోతి నాన్ధోఽధ్వర్యు ర్భవతి న యజ్ఞగ్ం రక్షాగ్ంసి ఘ్నన్తి [4]జిఘర్త్యగ్నిం మనసా ఘృతేనేత్యాహ మనసా హి పురుషో యజ్ఞ మభిగచ్ఛతి [5]ప్రతిక్ష్యన్తం భువనాని విశ్వేత్యాహ సర్వగ్ం హ్యేష ప్రత్యఞ్చేతి [6]పృథుం తిరశ్చా వయసా బృహన్త మిత్యాహాల్పో హ్యేష జాతో మహాన్ (౨) భవతి [7]వ్యచిష్ఠ మన్నగ్ం రభసం విదాన మిత్యాహన్నమేవాస్మై స్వదయతి [8]సర్వమస్మై స్వదతే య ఏవం వేదా[9]ఽఽత్వా జిఘర్మి వచసా ఘృతేనేత్యాహ తస్మాద్యత్పురుషో మనసాఽభిగచ్ఛతి తద్వాచా వదత్య[10]రక్షసేత్యాహ రక్షసా మపహత్యై [11]మర్యశ్రీ స్పృహయద్వర్ణో అగ్నిరిత్యాహాపచితి మేవాస్మి న్దధాత్య[12]పచితిమా న్భవతి య ఏవమ్ (౩)వేద [13]మనసాత్వై తా మాప్నో మర్తి యా మధ్వర్యు రనగ్నా వాహుతిం జుహోతి మనస్వతీభ్యాం జుహోత్యాహుత్యై రాత్యై [14]ద్వాభ్యాం ప్రతిష్ఠిత్యై [15]యజ్ఞముఖే యజ్ఞముఖే వై క్రియమాణే యజ్ఞగ్ం

రక్షాగ్ంసి జిఘాగ్ంసన్త్యేతర్హి ఖలు వా ఏతద్యజ్ఞముఖం యర్హ్యేన దాహుతి రశ్నుతే పరిలిఖతి రక్షసా మవహత్యై [16]తిసృభిః పరిలిఖతి త్రివృద్వా అగ్ని ర్యావానేవాగ్ని స్తస్మా ద్రక్షాగ్ంస్య పహన్తి (4)[17]గాయత్రియా పరిలిఖతి తేజో వై గాయత్రీ తేజసైవైనం పరిగృహ్ణాతి [18]త్రిష్టుభా పరిలిఖతీన్ద్రియం వై త్రిష్టుగిన్ద్రియేణైవైనం పరిగృహ్ణాత్య [19]నుష్టుభా పరిలిఖత్యనుష్టు వ్సర్వాణి ఛన్దాగ్ంసి పరిభూః పర్యాప్త్యై [20]మధ్యతోఽనుష్టుభా వాగ్వా అనుష్టు ప్తస్మా న్మధ్యతో వాచా వదామో [21]గాయత్రియా ప్రథమయా పరిలిఖత్యథాఽనుష్టుభాఽథ త్రిష్టుభా తేజో వై గాయత్రీ యజ్ఞోఽనుష్టు గిన్ద్రియం త్రిష్టు స్తేజసా చైవేన్ద్రియేణ చోభయతో యజ్ఞం పరిగృహ్ణాతి ॥ 3 ॥

(అన్తోఽధ్వర్యు ర్మహాన్భవతి య ఏవగ్ం హన్తి త్రిష్టుభా తేజో వై గాయత్రీ త్రయోదశ చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తై త్తిరీయ సంహితాయాం వఞ్చమాష్టకే ప్రథమప్రపాఠకే తృతీయోఽనువాకః।

## వేదార్థదీపిక

అవతారిక: అగ్నిసహిత భూప్రదేశమునకు అశ్వమును గొనిపోవుట ద్వితీయానువాకమునందు అభిహిత మైనది. ఈ తృతీయానువాకమునందు ఆశ్వాక్రమణము నొందిన భూమికి సంస్కారము చెప్పఁబడుచున్నది.

1. అర్థము: [1]"హే వాజిన్=ఓ అశ్వమా!, త్వమ్=నీవు, యజమానస్య=యజమానునియొక్క, మహతే సౌభగాయ=మహా సౌభాగ్యసిద్ధికై, అస్మాత్=ఈ ఖనన ప్రదేశమునుండి, ఉత్క్రామ=పైకి లేచి పొమ్ము" [2]ద్రవిణోదాః=ధనము నిచ్చునదియు, అర్వా=గమన కుశలియునగు ఈ యశ్వము, స్థానాత్=ఈ ప్రదేశమునుండి, ఉదక్రమీత్=పైకి వెళ్లినది". ఉత్క్రామోదక్రమీదితి="ఉత్క్రామ" "ఉదక్రమీత్" అను ప్రతీకములు కల, అనురూపాభ్యామ్=అనురూపములైన, ద్వాభ్యామ్=రెండు మంత్రములచేత, ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠకొఱకు, ఉత్క్రామయతి=అశ్వమును మృత్ఖననప్రదేశమునుండి ఉత్క్రమింపఁజేయవలెను. తస్మాత్=ఆ యుత్క్రమణమువలన, అనురూపాః=అనురూపములైన, పశవః=పశువులు, ప్రజాయన్తే=ప్రకర్షముగా జనించుచున్నవి.

తాత్పర్యము: "ఉత్క్రామ" "ఉదక్రమీత్" అను పదములు ఆరంభమునందు గల రెండు మంత్రములు చతుర్థ కాండము, ప్రథమ ప్రపాఠకము, ద్వితీయానువాకములోనివి. "ఓ యశ్వమా! ధనప్రదమైన నీవు యజమానునకు మహా సౌభాగ్యము సిద్ధించుటకై ఈ ఖనన ప్రదేశమునుండి పైకి పొమ్ము. ఈ భూమికి పైని అగ్ని

హేతువై న మృత్తును త్రవ్వుటకు ఉద్యుక్తులమైన మేము (అధ్వర్యుఁడు మున్నగువారు) భూమియొక్క అనుగ్రహాచిత్తమునం దుండెదము" అని మొదటి మంత్రముయొక్క భావము. [2]"ధనప్రదమును, గమన కుశలమునగు నీ యశ్వము ఈ ఖనన ప్రదేశమునుండి లేచి వెడలినది. ఊర్ధ్వాంతమైన ఈ యశ్వము విరోధులైన రాక్షసాదులను తొలఁగించి పృథివికి సంబంధించిన ఖనన ప్రదేశమును; బాగుగఁ జేసినది. ఆ ప్రదేశమునుండి అగ్న్యుయోగ్యమైన మృత్తును త్రవ్వెదము", అని రెండవ మంత్రముయొక్క భావము. అనురూపములైన ఈ రెండు మంత్రములను పఠించుచు నశ్వమును ఖనన ప్రదేశమునుండి పైకి వెడలునట్లు అధ్వర్యుఁడు చేయవలెను. దీని వలన ప్రతిష్ఠ కలుగును. మఱియు యజమానునకు అనురూపములైన పశువుల సంపద కలుగును.

2. అర్థము: (అస్మిన్-ఈ ఖనన ప్రదేశమునందు, అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) అపఃఉదకములను, ఉపసృజతి-చల్లవలెను. (ఉదకములతో ఆ ప్రదేశమును తడుపవలెను.) యత్ర వై -ఎచట అయితే, ఆపఃఉదకములు, ఉపగచ్ఛన్తి-పొందుచున్నవో (ఉంటున్నవో), తత్-అచట, ఓషధయఃఓషధులు, ప్రతిష్ఠన్తీఃఓషధీఃఅను=ప్రతిష్ఠితములగుచున్న ఓషధుల ననుసరించి, పశవఃపశువులు, ప్రతిష్ఠన్తి-ప్రతిష్ఠితము లగుచున్నవి. పశూన్ అను-పశువుల ననుసరించి, యజ్ఞఃయజ్ఞము, (ప్రతిష్ఠితి-ప్రతిష్ఠిత మగుచున్నది.) యజ్ఞమను-యజ్ఞము ననుసరించి, యజమానఃయజమానుఁడు, (ప్రతిష్ఠతి-ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు). యజమానమను=యజమాను ననుసరించి, ప్రజాఃప్రజలు, ప్రతిష్ఠన్తి-ప్రతిష్ఠితు లగుచున్నారు. తస్మాత్-అందు వలన, ప్రతిష్ఠిత్యై-ప్రతిష్ఠకొఱకు, అపఃఉదకములను, ఉపసృజతి-సేచనము చేయవలెను.

తాత్పర్యము: అగ్ని హేతు మృత్తును త్రవ్వుటకై ఆ ప్రదేశమునందు ఉదకములను చల్లవలెను. ఉదకములను చల్లిన ప్రదేశమునందు ఓషధులు ప్రతిష్ఠితము లగును. ఆ ఓషధుల ననుసరించి పశువులు, పశువుల ననుసరించి యజ్ఞము, యజ్ఞము ననుసరించి యజమానుఁడు, యజమాను ననుసరించి ప్రజలు ప్రతిష్ఠితు లగుదురు. ఉదకౌషధి పశు యజ్ఞ యజమాన ప్రజలలో ఉత్తరోత్తర ప్రతిష్ఠ పూర్వ పూర్వాధీన మనునది ప్రసిద్ధము. కావున సర్వ ప్రతిష్ఠ నిమిత్తము ఉదకముల నుపసర్జనము చేయవలెను.

3. అర్థము: అధ్వర్యుఃఅధ్వర్యుఁడు, అనగ్నౌ-అగ్ని లేని ప్రదేశమునందు, ఆహుతిమ్-ఆహుతిని, జుహుయాత్ యత్-హోమము చేయుచో, అధ్వర్యుఃఅధ్వర్యుఁడు, అన్ధఃగ్రుడ్డివాఁడు, స్యాత్-అగును. రక్షాంసి-రాక్షసులు, యజ్ఞమ్-యజ్ఞమును, హన్యుఃనాశము చేయుదురు. హిరణ్యమ్-బంగారమును, ఉపాస్య-ఉంచి, జుహోతి-హోమము చేయవలెను. (తదా-అప్పుడు,) అధ్వర్యుఃఅధ్వర్యుఁడు, అన్ధఃగ్రుడ్డివాఁడు, న భవతి-కాఁడు. రక్షాంసి-రాక్షసులు, యజ్ఞమ్-యజ్ఞమును, న ఘ్నన్తి-నాశము చేయరు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు అగ్నిరహిత ప్రదేశమునందు హోమము చేయుచో వతఁడు గ్రుడ్డివాఁ డగును. (హోమమున కధికరణము అగ్ని కావున, అట్టి అగ్ని లేని ప్రదేశమున హోమము చేయరాదు.) ఆ లోపము నాధారము గాఁగొని రాక్షసు లా యజ్ఞమును ధ్వంసము చేయుదురు. ఆ దోషము పోవుటకై క్రింద బంగారము నుంచి ఆ బంగారముపై ని హోమము చేయవలెను. అట్లు చేసినచో హిరణ్యము అగ్ని సదృశము కావున ఆ ప్రదేశము అగ్ని కలదియే యగును. అప్పుడు అధ్వర్యుఁడు అంధుఁడు కాఁడు. రాక్షసులు ఆ యజ్ఞమును ధ్వంసము చేయరు.

4. అర్థము: "అహమ్-నేను, అగ్నిమ్-అగ్నిని, మనసా-మనస్సుతో, ధ్యాయన్-ధ్యానము చేయుచు, ఘృతేన-నేతి చేత, జఘర్మి-తడియుఁజేయుచున్నాను." (అగ్నియందు ఆజ్యమును స్రవింపఁజేయుచున్నాను.) ఇతి-అని, ఆహ-"జిఘర్మ్యగ్నిం" మిత్యాది మంత్రము చెప్పినది. పురుషఃపురుషుఁడు, మనసామనస్సుచేతఃయజ్ఞమ్ అభిగచ్ఛతి హి-యజ్ఞమును చేయఁగలనని సంకల్పించుచున్నాఁడు కదా!

తాత్పర్యము: "నేను మనస్సుతో, నేతిచేత అగ్నిని తడుపుచున్నానని" "జిఘర్మ్యగ్నిం మనసా ఘృతేనే"త్యాది మంత్రము చెప్పినది. పురుషుఁడు యజ్ఞమును చేయఁగలనని మనస్సుతో సంకల్పించును కదా! ఈ యర్థమే పై మంత్రమువలనఁ దెలియుచున్నది. యజ్ఞాభిగమన మనఁగా యజ్ఞమును చేయఁగలననెడి సంకల్పము. "జిఘర్మ్యగ్నిం మనసా ఘృతేన" అను మంత్రముయొక్క ప్రథమ పాదమునందలి 'మన' శబ్దము యొక్క యుపయోగము ఇచట చెప్పఁబడినది.

5. అర్థము: "విశ్వా భువనాని-సర్వలోకములందు, (స త్తమ్యర్థే ద్వితీయా) ప్రతిక్ష్యన్తమ్-ప్రత్యేకముగ నివసించుచున్న, అగ్నిమ్-అగ్నిని, ఇతి-అని, ఆహ-"జిఘర్మ్యగ్నిమ్" అను మంత్రముయొక్క ద్వితీయ పాదము చెప్పినది. ఏషః-ఈ యగ్ని, సర్వమ్-సర్వ యజమానుల నుద్దేశించి, ప్రత్యఙ్ క్షేతి హి-అభిముఖముగ నివసించుచున్నాఁడు కదా, "క్షి"-నివాస గత్యోః" అను ధాతువునకు వర్తమానార్థమున 'లట్' పత్యయము చేయఁగా 'క్షియతి' అని ఏర్పడును. 'క్షేతి' అను నది వైదికైక ప్రయోగము.

తాత్పర్యము: యజ్ఞమునం దారాధించఁబడు అగ్ని సర్వ యజమానుల నుద్దేశించి అభిముఖముగ నుంటున్నాఁడు కదా! ఈ యర్థమునే "ప్రతిక్ష్యన్తం భువనాని విశ్వా" అను మంత్రభాగము చెప్పినది.

6. అర్థము: తిరశ్చా-తిర్యక్పరిమాణముచే, పృథుమ్-విస్తృతమైనవాఁడును, వయసా-వయ ఉపలక్షితమైన కాలము చేత, బృహన్తమ్-ప్రౌఢుఁడునగు, అగ్నిమ్-అగ్నిని, ఘృతేన-ఆజ్యముతో, జిఘర్మి-తడుపుచున్నాను, ఇతి-అని, ఆహ-"జిఘర్మి" త్యాది పూర్వోక్త మంత్రము యొక్క తృతీయ పాదము చెప్పినది. ఏషః-ఈ యగ్ని, అల్పః జాతః-పుట్టుకచే అల్పుఁడై, మహాన్-(ఆహుతులచే వృద్ధినొందుటచే) గొప్పవాఁడు, భవతి హి-అగుచున్నాఁడు కదా!.

తాత్పర్యము: "జిఘర్మి" త్యాది పూర్వోక్త మంత్రముయొక్క తృతీయ పాదమునందలి "పృథుమ్" "వయసా" అను పదముల తాత్పర్యము ఇచట వివరింపఁబడుచున్నది. ఈ యగ్ని పుట్టఁగానే అల్పుఁడే యైనను ఆహుతులచే వృద్ధినొందుచు దేశవ్యాప్తిచేతను, కాలవ్యాప్తిచేతను గొప్పవాఁడగుచున్నాఁడని భావము. "పృథుమ్" అను పదముచే బహుదేశ వ్యాప్తియు, "వయసా" అను పదముచే బహుకాల వ్యాప్తియు సూచితము లైనవి.

7. అర్థము: వ్యచిష్టమ్-భక్ష్య భోజ్యాది రూపముచే బహువిధముగ స్వాదుత్వముచేత పూజ్యమైన, అన్నమ్-అన్నమును, రభసమ్-శీఘ్రముగనే, విదానమ్-పొందుచున్న, అగ్నిమ్-అగ్నిని, అహమ్-నేను, ఘృతేన-ఆజ్యముచే, జిఘర్మి-తడుపుచున్నాను, ఇతి-అని, ఆహ-జిఘర్మి త్యాది పూర్వోక్త మంత్ర చతుర్థ పాదము చెప్పినది. అస్మై-ఈ యగ్నికొఱకు, అన్నమ్-అన్నమును, స్వదయత్యేవ-నిశ్చయముగ స్వాదువు (పూజ్యము) అగుచున్నది.

తాత్పర్యము: పూర్వోక్త మంత్ర చతుర్థ పాదమునందలి "వ్యచిష్టమ్" అను పదముచే సూచితమైన పూజార్థ లక్షణ స్వాదుత్వ మిచట వివరింపఁబడుచున్నది. భక్ష్య భోజ్యాది రూప స్వాదుత్వముచే బహువిధముగ పూజ్యమయిన అన్నమును ఈ యగ్ని పొందుచున్నాఁడని యర్థము.

8. అర్థము: యః-ఎవఁడు, ఏవమ్-ఈ పూర్వోక్త విధముగ, వేద-తెలిసికొనుచున్నాఁడో, అస్మై-ఈ తెలిసికొనినవాని కొఱకు, సర్వమ్-సర్వవిధమైన అన్నము, స్వదతే-స్వాదు వగుచున్నది.

తాత్పర్యము: ఇచట వేదనము (తెలిసికొనుట) ప్రశంసింపఁ బడుచున్నది. ఈ పూర్వోక్త విధమును దెలిసికొనినవానికి సర్వ విధమయిన యన్నము స్వాదు వగును.

9. అర్థము: "హే అగ్నే!=ఓ యగ్నీ!, వచసా-మంత్రముచేత, (వాగ్రూపమైన మంత్రముచే) ఘృతేన-ఆజ్యముచేత, త్వా-నిన్ను, ఆజిఘర్మి=అంతటను తడుపుచున్నాను" ఇతి-అని, ఆహ-ఆ త్వా జిఘర్మీత్యాది మంత్రము చెప్పినది. తస్మాత్-ఆ కారణమువలన, పురుషః=పురుషుడు, మనసా-మనస్సుచేత, యత్-దేనిని, అభిగచ్ఛతి-పొందుచున్నాడో (ఆలోచించుచున్నాడో), తత్-దానిని, వాచా=వాక్కుచేత, వదతి-చెప్పుచున్నాడు.

తాత్పర్యము: 1"జిఘర్మ్యగ్నిం మనసా" ఇత్యాదికము ఒక ఋక్కు. "ఆ త్వా జిఘర్మి వచసా" ఇత్యాదికము మఱియొక ఋక్కు, ఈ రెండు ఋక్కుల మచ్చరించుచు అధ్వర్యుడు అగ్నియందు మృత్తు గల ప్రదేశమును త్రవ్వుటకు ముందు ఆ ప్రదేశమున హిరణ్యము నుంచి దానిపై హోమము చేయవలెనని పూర్వము చెప్పబడినది. రెండు ఋక్కులలో మొదటి ఋక్కునందు 'మనసా' అనియు, ద్వితీయ ఋక్కునందు 'వచసా' అనియు మనో వాక్పదములు వరుసగా ప్రయోగింపబడినవి. ఓ యగ్నీ! నిన్ను ఘనస్సుచేతను, వాక్కుచేతను ధ్యానముచేయుచు ఆజ్యముచే తడుపుచున్నానని సారాంశము. కనుకనే లోకమునందు పురుషుడు మనస్సుచే దేనిని గురించి ఆలోచించునో, దానినే వాక్కుచే నలుకుచున్నాడని లోక ప్రసిద్ధమైన వర్ధతియే యిచట చెప్పబడినది. ద్వితీయ మంత్ర ప్రథమ పాదమునందలి "వచసా" అను పదమునకు తాత్పర్య మిచట వివరింపబడినది.

10. అర్థము: "రక్షసామ్-రాక్షసులయొక్క, అపహత్యై-నాశముకొఱకు, అరక్షసా-క్రౌర్య రహితమైన, మనసా-మనస్సుతో, తత్-ఆ ఘృతమును, జుషస్వ-త్రాగుము." ఇతి-అని, ఆహ-'ఆ త్వా జిఘర్మి' త్యాది మంత్రమునందలి ద్వితీయపాదము చెప్పినది.

తాత్పర్యము: ద్వితీయ ఋక్కుయొక్క ద్వితీయ పాదమునందు 'ఓ యగ్నీ! క్రౌర్య రహితమైన మనస్సుతో నేను హోమము చేయునట్టి ఘృతమును సేవింపుము అని' అరక్షసా మనసా' అను మంత్రభాగముచే చెప్పబడినది. రాక్షస వినాశము కలుగుటకై యీ విధముగ జెప్పబడినది. రక్షో నిషేధవాచి యైన 'అరక్షసా' అను పదమునకు తాత్పర్య మిచట వివరించబడినది.

11. అర్థము: "అయ మగ్నిః-ఈ యగ్ని, మర్యశ్రీః-మనుష్యులచే నాశ్రయణీయుడు, స్పృహయద్వర్ణః-మనుష్యులచే గోరదగిన వర్ణము కలవాడు." ఇతి-అని, ఆహ-'ఆ జిఘర్మి'త్యాది మంత్రముయొక్క తృతీయ పాదము చెప్పుటచే, అస్మిన్-ఈ యగ్నియందు, అవచితిమ్-పూజను, దధాత్యేవ-నిశ్చయముగ నుంచుచున్నాడు.

తాత్పర్యము: ఆహుతి ఘృతముచే తడుపబడుచున్న ఈ యగ్ని మనుష్యులచే నాశ్రయించ దగినవాడు., మనుష్యులచే కోరదగిన వర్ణము కలవాడునని "ఆ త్వా జిఘర్మీత్యాది మంత్ర తృతీయ పాదము చెప్పుటచే ఈ యగ్నియందు యజమానుడు పూజ నుంచుచున్నాడు. ఈ మంత్రభాగమున అగ్ని మనుష్యులచే ఆశ్రయించదగినవాడు, కోరదగిన వర్ణము కలవాడునని చెప్పబడుటచే అగ్నికి పూజ్యత్వము పంపన్న మగుచున్నది.

12. అర్థము: యః-ఏ పురుషుడు, ఏవమ్-ఈ పూర్వోక్త విధముగ, వేద-తెలిసికొనుచున్నాడో, సః-అతడు, అవచితిమాన్-పూజ కలవాడు, భవతి-అగుచున్నాడు.

తాత్పర్యము: ఈ పూర్వోక్త విధమును దెలిసిన యతడు పూజనీయుడగును.

13. అర్థము: అధ్వర్యుః-అధ్వర్యుడు, యామ్ ఆహుతిమ్-ఏ యాహుతిని, అనగ్నౌ-అగ్ని రహిత ప్రదేశమునందు, (హిరణ్యమునుంచి, దానిపైని,) జుహోతి-హోమము చేయుచున్నాడో, తామ్-ఆ యాహుతిని, మనసా

త్వై=మనస్సుచేతనే, ఆప్తుమ్=పొందుటకు, అర్హతి=అర్హుడగుచున్నాడు. ఆహుత్యోః=ఆహుతులయొక్క, ఆప్త్యై=ప్రాప్తికొఱకు, మనస్వతీభ్యామ్=మనశ్శబ్ద ఘటితములైన పూర్వోక్త ఋక్కులచే, జుహోతి=హోమము చేయవలెను.

తాత్పర్యము: అగ్నిలేని ప్రదేశమున హిరణ్యము నుంచి దానిపైని మనశ్శబ్ద ఘటిత ఋక్కులచే ఆహుతిని హోమము చేసిన అధ్వర్యుడు మనస్సుచేతనే ఆ యాహుతిని బొందుచున్నాడు. అనగా అగ్నిరహిత ప్రదేశమున హూయమానమైన ఆహుతి మనస్సుచేతనే పొందుట కర్తమగుచున్నది. అగ్నియందు హుతమైనదని మనస్సుచేత సంకల్పించుటకు శక్యము కావున ఆహుతుల ప్రాప్తికై మనశ్శబ్ద ఘటితములైన "జిఘర్మ్యగ్నిమ్" "ఆ త్వా జిఘర్మి" అను రెండు ఋక్కులచేత హోమముచేయవలెను.

14. అర్థము: ద్వాభ్యామ్=రెండు ఋక్కులచే, ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠకొఱకు, జుహుయాత్=హోమము చేయవలెను.

తాత్పర్యము: ప్రతిష్ఠను బొందుటకై పూర్వోక్త ఋగ్ద్వయముచే హోమము చేయవలెను.

15. అర్థము: యజ్ఞముఖే యజ్ఞముఖే క్రియమాణే సతి=ప్రతియజ్ఞప్రారంభము చేయబడిన దగుచుండగా, రక్షాంసి=రాక్షసులు, యజ్ఞమ్=యజ్ఞమును, జిఘాంసన్తి వై=ధ్వంసమే చేయుచున్నారు. యర్హి=ఎప్పుడైతే, ఆహుతిః=ఆహుతి, ఏనత్=ఈ అశ్వపదాంకితమైన మృత్తనన ప్రదేశమును, అశ్నుతే=పొందుచున్నదో, ఏతర్హి=ఇచ్చట కూడ, ఏతత్ వై=ఈ యశ్వపద స్థానమే, యజ్ఞముఖం ఖలు=యజ్ఞప్రారంభ మగుచున్నది కదా: (అతః=ఈ కారణమువలన, అత్రప్రాప్తానామ్=ఈ యజ్ఞప్రారంభమునందు వచ్చినటువంటి, రక్షసామ్ రాక్షసులయొక్క, అపహత్యై=నాశముకొఱకు, పరిలిఖతి="పరివాజపతి" రిత్యాది మంత్రములచే అశ్వపద స్థానమం దంతటను లేఖలు గీయవలెను.

తాత్పర్యము: ఎప్పుడెప్పుడు యజ్ఞము ఆరంభించబడునో, అప్పుడప్పుడు రాక్షసులు వచ్చి ఆ యజ్ఞమును నాశము చేయ నుద్యమింతురు. అశ్వపదాంకిత స్థానమునందు హిరణ్యము నుంచి ఆహుతిని హోమము చేయుచున్నారు కనుక, ఈ యజ్ఞపదాంకిత స్థానము కూడ యజ్ఞప్రారంభ రూపమే యగుచున్నది. కావున ఈ యజ్ఞ ప్రారంభమున వచ్చినటువంటి రాక్షసుల నాశమునకై పరిలేఖనము చేయవలెను. ("పరివాజపతిః" ఇత్యాది మంత్రములను పఠించుచు ఆ యశ్వ పదాంకిత స్థానమునందు గీతలు గీయుట పరిలేఖన మనబడును.)

16. అర్థము: తిసృభిః=మూడు ఋక్కులచే, పరిలిఖతి=పరిలేఖనము చేయవలెను. అగ్నిః=అగ్ని, త్రివృత్ వై=త్రిగుణాత్మకమే. అగ్నిః=అగ్ని, యావాన్ ఏవ=ఎంతటివాడే యగునో, తస్మాత్=అంతటి యగ్నినుండి, రక్షాంసి=రాక్షసులను, అపహన్తి=నశింపజేయవలెను.

తాత్పర్యము: ఆహవనీయ గార్హపత్య దక్షిణాగ్ని రూపమున అగ్నికి త్రిగుణత్వము సిద్ధించుచున్నది. "పరివాజపతిః" "పరిత్వాగ్నే" "త్వమగ్నే ద్యుభిః" అను మంత్రములు మూడు. ఈ మూడు మంత్రముల నుచ్చరించుచు ఆహవనీయ గార్హపత్య దక్షిణాగ్నులకు అంతటను పరిలేఖనము చేయవలెను. ఇట్లు చేసినచో రాక్షసుల నాశము అగును.

17. అర్థము: గాయత్రియా=గాయత్రీ చ్ఛందో యుక్తమైన "పరివాజపతిః" ఇత్యాది మంత్రముచేత, పరిలిఖతి=పరిలేఖనము చేయవలెను. గాయత్రీ=గాయత్రి, తేజః వై=తేజోరూపమే. (తదా=అప్పుడు, అధ్వర్యుః=అధ్వర్యుడు,) తేజసైవ=తేజస్సుచేతనే, ఏనమ్=ఈ యగ్ని ప్రదేశమును, పరిగృహ్ణాతి=అంతటను గ్రహించిన పాడగుచున్నాడు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు అగ్నిప్రదేశము చుట్టు గాయత్రీ ఛందో యుక్తమైన "పరివాజపతిః" అను మంత్రముచే పరిలేఖనము చేయవలెను. గాయత్రి అగ్నితోఁ గూడ ప్రజాపతి ముఖమునుండి పుట్టుటవలన గాయత్రి తేజోరూపయైనది. గాయత్రీ ఛందో యుక్తమైన "పరివాజపతిః అను మంత్రముతో పరిలేఖనము చేసిన యధ్వర్యుఁడు ఈ యగ్నిప్రదేశము నంతటిని తేజస్సుచేతనే గ్రహించినవాఁ డగుచున్నాఁడు. (గాయత్రియా=గాయత్ర్యా.)

18. అర్థము: త్రిష్టుభా=త్రిష్టుక్ ఛందో యుక్తమైన, "త్వమగ్నే ద్యుభిః" అను మంత్రముచే, పరిలిఖతి=అగ్నిప్రదేశము నంతటిని పరిలేఖనము చేయవలెను. త్రిష్టుక్=త్రిష్టుక్ఛందస్సు, ఇన్ద్రియం వై=(ఇన్ద్రియ) సామర్థ్య రూపము కదాఃఏవంకృతే సతి=ఇట్లు చేయఁబడిన దగుచుండఁగా, (అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) ఏనమ్=ఈ యగ్నిప్రదేశమును, ఇన్ద్రియేణైవ=ఇన్ద్రియ సామర్థ్యముచేతనే, పరిగృహ్ణాతి=పరిగ్రహణము చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు త్రిష్టుక్ ఛందోయుక్తమైన "త్వమగ్నే ద్యుభిః" అను మంత్రముచే అగ్ని ప్రదేశము నంతటిని పరిలేఖనము చేయవలెను. త్రిష్టుక్ ఛందస్సు ఇంద్రియ సామర్థ్య రూపమే కావున అధ్వర్యుఁడు అగ్ని ప్రదేశమును ఇంద్రియ సామర్థ్యముచే పరిగ్రహించినవాఁ డగును.

19. అర్థము: అధ్వర్యుఃఅధ్వర్యుఁడు, అనుష్టుభా=అనుష్టుప్ ఛందో యుక్తమైన "పరిత్వాఽగ్నే" అను మంత్రముచేత, పరిలిఖతి=అగ్నిప్రదేశమున పరిలేఖనము చేయవలెను. అనుష్టుప్=అనుష్టుప్ఛందస్సు, సర్వాణి ఛన్దాంసి=సర్వ ఛందస్సులను, పరిభూఃఅంతటను వ్యాపించునది. (అతఃఈ కారణమువలన, సేయమ్=ఆ యీ అనుష్టుప్పు,) పర్యాప్త్యై=అంతట వ్యాపించుటకై, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: అధ్వర్యుఁడు అనుష్టుప్ ఛందస్సుతోఁ గూడియున్న "పరిత్వాఽగ్నే" ఇత్యాది మంత్రముచే అగ్ని ప్రదేశమున పరిలేఖనము చేయవలెను. అనుష్టుప్ ఛందస్సు సర్వ ఛందస్సులను వ్యాపించియుండునది. కావున ఈ యనుష్టుప్పు అగ్ని ప్రదేశము నంతటను వ్యాపించియుండుట కగుచున్నది. (పరితఃభవతి=వ్యాప్నోతీతి=పరిభూఃఽ.)

20. అర్థము: మధ్యతఃమధ్యమందు, అనుష్టుభా=అనుష్టుప్ ఛందో యుక్తమైన "పరిత్వాఽగ్నే" అను మంత్రముచే, పరిలిఖతి=పరిలేఖనము చేయవలెను. అనుష్టుప్=అనుష్టుప్ ఛందస్సు, వాక్ వై=వాక్స్వరూపమే. తస్మాత్=వాగ్రూపమైన అనుష్టుప్ ఛందోయుక్త "పరిత్వాఽగ్నే" మంత్రము పూర్వోక్త మంత్రత్రయ మధ్యమందు పఠింపఁబడియుండుట వలన, (వయమపి=మనము కూడ,) మధ్యతఃముఖమధ్యవర్తి జిహ్వా సాధ్యమైన, వాచా=వాక్కుచేత, వదామఃసంభాషణము చేయుచున్నాము.

తాత్పర్యము: "పరివాజపతిః" "పరిత్వాఽగ్నే" "త్వమగ్నే ద్యుభిః" పూర్వోక్తములయిన యీ మంత్రములలో "పరిత్వాఽగ్నే" అను అనుష్టుప్ ఛందో యుక్త మంత్రము మధ్యమున పఠితమైనది. ఇది వాక్స్వరూపము. కావున వాక్కు కూడ ముఖమధ్యవర్తియగు నాలుకతో ఉచ్చరించుటకు సాధ్యమైనది. అట్టి వాక్కుతో మనము సంభాషణము చేయుచున్నాము. (ఈ మంత్రమునకు పూర్వోక్త మంత్రత్రయ మధ్యవర్తిత్వము ఇచట ప్రశంసింపఁబడినది.)

21. అర్థము: ప్రథమయా=మొదటిదైన, గాయత్రియా=గాయత్రీచ్ఛందో యుక్తమైన మంత్రముచేత, (ప్రథమమ్=ప్రథమమున,) పరిలిఖతి=పరిలేఖనము చేయవలెను. అథ=పిమ్మట, అనుష్టుభా=అనుష్టుప్ ఛందోయుక్తమైన మంత్రముచేత, పరిలిఖతి=పరిలేఖనము చేయవలెను. అథ=అనంతరము, త్రిష్టుభా=త్రిష్టుప్ ఛందో

యు క్తమైన మంత్రముచేత, పరిలిఖతి=పరిలేఖనము చేయవలెను. గాయత్రీ=గాయత్రీ చ్ఛందస్సు, తేజః వై =తేజస్స్వరూపమే. అనుష్టుక్=అనుష్టుప్ ఛందస్సు, ప్రజ్ఞాః=ప్రజ్ఞా స్వరూపము. త్రిష్టుప్=త్రిష్టుప్ ఛందస్సు, ఇన్ద్రియమ్=ఇంద్రియ సామర్థ్య రూప మైనది. (ఏవం కృతవాన్=ఈ విధముగ పరిలేఖనము చేసిన, అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) తేజసా చ=తేజస్సుచేతను, ఇన్ద్రియేణ చ=సామర్థ్యముచేతను, ఉభ యతఃరెండు వై పులనుండియు, యజ్ఞమ్=యజ్ఞ స్వరూపమైన అనుష్టుప్పును, పరిగృహ్ణాతి ఏవనిశ్చయ యగ అంతటను గ్రహించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వోక్త మంత్రత్రయమునకు మధ్యమునన్నున్న అనుష్టుప్ఛందో యు క్త మైన మంత్రము పూర్వము ప్రశంసింపఁబడినను పార్శ్వస్థములైన గాయత్రీ త్రిష్టుప్ఛందస్సులతోఁ గూడ ఇచట మఱల ప్రశంసింపఁ బడుచున్నది. "పరివాజపతిః" ఇత్యాది మంత్రము గాయత్రీచ్ఛన్దోయు క్త మైనది. మంత్ర త్రయములో పాఠక్రమమున మొదటిది. "పరిత్వాఽగ్నే" ఇత్యాది మంత్రము అనుష్టుప్ఛందోయు క్త మయినది. పాఠక్రమమున మంత్ర త్రయములో మధ్యమున నున్నది. "త్వమగ్నే ద్యుభిః" అను త్రిష్టుప్ ఛందో యు క్త మంత్రము పాఠక్రమమున మంత్రత్రయములో మూఁడవది. గాయత్రీ ఛందస్సు తేజస్స్వ రూపము. త్రిష్టుప్ఛందస్సు ఇంద్రియ సామర్థ్య రూప మైనది. ఈ రెండింటిమధ్యమున నున్న అనుష్టుప్ఛందస్సు యజ్ఞనిష్పాదక వాగ్రూప మగుటచే యజ్ఞరూపముగ నిచట వర్ణింపఁబడినది. ఆద్యంత ములు, తేజ ఇంద్రియ రూపములునైన గాయత్రీ త్రిష్టుప్ ఛందస్సుల మధ్యమున నున్న యజ్ఞరూపమైన అనుష్టుప్పుము తేజస్సుచేతను, ఇంద్రియసామర్థ్యముచేతను పూర్వోక్త విధముగ పరిలేఖనముచేసిన అధ్వ ర్యుఁడు రెండు వై పులను పరిగ్రహించినవాడఁగుచున్నాఁడు.

తృతీయానువాకము సమా ప్తము.

## అథ పఞ్చమకాణ్డే ప్రథమ ప్రపాఠకకే చతుర్థోఽనువాకః।

మూలము: [1]దేవస్య త్వా సవితుః ప్రసవ ఇతి ఖనతి ప్రసూత్యా అథో ధూమ మేవైతేన జనయతి జ్యోతిష్మన్తం త్వాఽగ్నే సుప్రతీక మిత్యాహ జ్యోతిరేవైతేన జనయతి [2]సోఽగ్నిర్జాతః ప్రజాః శుచాఽఽర్పయత్తం దేవా అర్ద్ధర్చేనాశమయచ్ఛివం ప్రజాభ్యోఽహింగ్ంసన్త మిత్యాహ ప్రజాభ్య ఏవైనగ్ం శమయతి [3]ద్వాభ్యాం ఖనతి ద్వయీష్ఠిత్యా [4]అపాం పృష్ఠమసీతి పుష్కరపర్ణ మా (౧)హరత్యపాం వా ఏతత్పృష్ఠం యత్పుష్కరపర్ణగ్ం రూపేణైవైన దాహరతి [5]పుష్కరపర్ణేన సంభరతి యోనిర్వా అగ్నేః పుష్కరపర్ణగ్ం సయోనిమేవాగ్నిగ్ం సంభరతి [6]కృష్ణాజినేన సంభరతి యజ్ఞో వై కృష్ణాజినం యజ్ఞేనైవ యజ్ఞగ్ం సంభరతి [7]యద్గ్రామ్యాణాం పశూనాం చర్మణా సంభరే ద్గ్రామ్యా న్పశూ ఞ్ఛుచార్పయే త్కృష్ణాజినేన సంభరత్యారణ్యానేవ పశూన్ (౨)శుచార్పయతి తస్మాత్సమావత్పశూనాం ప్రజాయమానానా మారణ్యాః పశవః కనీయాగ్ంసః శుచార్పితా [8]లోమతః సంభరత్యతోహ్యస్య మేధ్యం [9]కృష్ణాజినం చ పుష్కర పర్ణం చ సగ్ంస్పృణాతీయం వై కృష్ణాజినమసౌ పుష్కరపర్ణ మాభ్యామేవైన ముభయతః పరిగృహ్ణాత్య[10]గ్నిర్దేవేభ్యో నిలాయత తమథర్వాఽన్వపశ్య దథర్వా త్వా ప్రథమో నిరమన్థ దగ్న ఇతి (౩)ఆహ య ఏవైన మన్వపశ్య త్తేనైవైనగ్ం సంభరతి [11]త్వామగ్నే పుష్కరా దధీత్యాహ పుష్కరపర్ణేహ్యేన ముపశ్రిత మివిన్ద[12]త్తము త్వా దధ్యఙ్ఋషిరిత్యాహ దధ్యఙ్వా

అథర్వణ స్తేజస్వ్యసి తేజ ఏవాస్మిన్దధాతి [13]తము త్వా పాథ్యో వృషేత్యాహ పూర్వ మేవోదిత ముత్తరేణాభిగృణాతి (౪)[14]చతసృభిః సంభరతి చత్వారి ఛన్దాగ్ంసి [15]ఛన్దోభిరేవ గాయత్రీభి ర్బ్రాహ్మణస్య గాయత్రో హి బ్రాహ్మణ స్త్రిష్టుగ్భి ర్రాజన్యస్య త్రైష్టుభో హి రాజన్యో [16]యం కామయేత వసీయాన్త్స్యాదిత్యుభయాభి స్తస్య సంభరే త్తేజశ్చైవాస్మా ఇన్ద్రియం చ సమీచీ దధా[17]త్యష్టాభిః సంభరత్యష్టాక్షరా గాయత్రీ గాయత్రోఽగ్నా ర్యావానేవాగ్నా స్తగ్ం సంభరతి [18]సీద హోతరిత్యాహ దేవతా ఏవాస్మై సగ్ంసాదయతి ని హోతేతి మనుష్యాన్త్సగ్ంసీదస్వేతి వయాగ్ంసి జనిష్వా హి జేన్యో అగ్రే అహ్నా మిత్యాహ దేవమనుష్యానేవాస్మై సగ్ంసన్నా న్ప్రజనయతి ॥౫॥ (ఐవ పశూనితి గృణాతి హోతరితి సప్తవిగ్ంశతిశ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే ప్రథమ ప్రపాఠకే చతుర్థోఽనువాకః।

## వేదార్థదీపిక

అవతారిక: తృతీయానువాకమునందు ఆఖ్యాక్రమణమును పొందిన భూమికి సంస్కారము చెప్పఁబడినది. ఈ చతుర్థానువాకము నందు తద్భూమి ఖననము చర్మపత్ర సంభరణము చెప్పఁబడుచున్నవి.

1. అర్థము: [1]హే అగ్నే!–ఓ యగ్నీ!, పృథివ్యాః–భూమియొక్క, సధస్థే–ఉపరిభాగమునందు, పురీష్యమ్–పాంసు యోగ్యమైన, అగ్నిమ్–అగ్నివగు, త్వా–నిన్ను, అఙ్గిరస్వత్–అంగిరసుల (మహర్షుల) వలె, సవితుః దేవస్య–సవితృదేవునియొక్క, ప్రసవే సతి–ప్రేరణ కలుగుచుండఁగా, అశ్వినోః–అశ్వినీ దేవతలయొక్క, బాహుభ్యామ్–బాహువులచేతను, పూష్ణః–పూష దేవునియొక్క, హస్తాభ్యామ్–హస్తములచేతను, ఖనామి–త్రవ్వుచున్నాను, ఇతి–అని, ప్రసూత్యై–ప్రేరకుఁడైన సవితృదేవునియొక్క ప్రేరణకొఱకు, ఖనతి–భూమిని త్రవ్వవలెను. అథో–అప్పుడు, ఏతేన–ఈ మంత్రముచేత, ధూమమేవ–ధూమమునే, జనయతి–పుట్టించుచున్నాఁడు. [2]హే అగ్నే!–ఓ యగ్నీ!, జ్యోతిష్మన్తమ్–జ్వాలాయుక్తుఁడవును, సుప్రతీకమ్–సుముఖుఁడవును, అజస్రేణ భానునా–నిరంతరము ఉంటున్నకాంతిచేత, దీద్యానమ్–ప్రకాశించుచున్నవాఁడవును, ప్రజాభ్యః–ప్రజలకొఱకు, శివమ్–శాంతుఁడవును, అహింసన్తమ్–హింసించనివాఁడవునగు, త్వా–నిన్ను, ఖనామి–త్రవ్వుచున్నాను. ఇతి–అని, ఆహ–"జ్యోతిష్మన్త"మిత్యాది మంత్రము చెప్పెను. ఏతేన–ఈ మంత్రముచేత, (అధ్వర్యుః–అధ్వర్యుఁడు), జ్యోతిరేవ–జ్యోతిస్సునే, జనయతి–పుట్టించుచున్నాఁడు.

తాత్పర్యము: (చతుర్థకాండ ప్రథమ ప్రపాఠక గత తృతీయానువాక ప్రారంభమునందు [1]"దేవస్య త్వా సవితుః ప్రసవే", [2]"జ్యోతిష్మన్తం త్వాఽగ్నే సుప్రతీకమ్" అను ప్రతీకములతో నారంభమగు రెండు మంత్రములు కలవు. అధ్వర్యుఁడు పాంసుయోగ్యాగ్న్యుక్త భూమిని త్రవ్వు సమయమున అధ్వర్యుఁడు ఈ పై మంత్రములను రెండింటిని పఠించవలెను. ఈ రెండు మంత్రములు సంపూర్ణముగ చతుర్థకాండమునందే వ్యాఖ్యానింపఁబడినవి. ఆ మంత్రముల ముఖ్యభాగమునకు మాత్రము అర్థమిచట వ్రాయఁబడినది.) [1]ఓ యగ్నీ! ప్రేరకుఁడైన దేవుని ప్రేరణ (వలన) కలుగుచుండఁగా అశ్వినీ దేవతల బాహువులవంటి బాహువుల చేతను, పూషదేవుని హస్తముల వంటి హస్తములచేతను పృథివియొక్క పై భాగమున పాంసుయోగ్యమైన అగ్నివగు నిన్ను అంగిరసులవలె త్రవ్వుచున్నాను అని ప్రథమ మంత్ర తాత్పర్యము. ఈ ప్రథమ మంత్రోచ్చారణము ప్రేరణమునకై సంపన్న మగుచున్నది. అధ్వర్యుఁడు ఈ మంత్రముచే ధూమమును పుట్టించినవాఁడగుచున్నాఁడు. (అగ్ని జ్వాలావిర్భావమునకు ముందుగా ధూమ ముత్పన్నమగును గదా!) [2]ఓ యగ్నీ! నీవు జ్వాలలు కలవాఁడవు. సుముఖుఁడవు. నిరంతరము ఉంటున్న రశ్మిచేఁ బ్రకాశించుచున్నవాఁడవు. ప్రజోపయోగమునకై శాంతుఁడవు. కనుకనే హింస చేయనివాఁడవు. అటుపంటి పాంసుయోగ్యమైన నిన్ను భూమియొక్క పై భాగమున త్రవ్వుచున్నాను అని రెండవ మంత్రముయొక్క తాత్పర్యము. ఇందు "జ్యోతిష్మన్తమ్" అను వద ముండుటచే అధ్వర్యుఁడు అగ్ని జ్వాలను పుట్టించినవాఁడగుచున్నాఁడు.

2. అర్థము: సః అగ్నిః=ఆ యగ్ని, జాతస్సన్నేవ=పుట్టినవాఁడగుచునే, ప్రజాః=ప్రజలను, శుచా=తాపముతో, ఆర్పయత్=కూడినవారినిగాఁజేసెను. దేవాః=దేవతలు, తమ్=ఆ యగ్నిని, "శివం ప్రజాభ్యోఽహిగ్ంసన్త"మితి అర్ధ రేచన=శివమిత్యాదికమైన అర్ధ ఋక్కుచేత, అశమయన్=శాంతింపఁజేసిరి; ఇత్యాహ=అనెడి ఈ మంత్రముచే, (అధ్వర్యుః=అధ్వర్యుఁడు,) ప్రజాభ్యః ఏవ=ప్రజలకొఱకే, ఏనమ్=ఈ యగ్నిని, శమయతి=శాంతింపఁజేయుచున్నాఁడు.

తాత్పర్యము: జ్వాలాసహితముగ పుట్టిన మాత్రముచేతనే ఆ యగ్ని ప్రజల నందఱిని తాప సహితులనుగాఁ జేసెను. అప్పుడు దేవతలు అట్టి యగ్నిని ప్రజల యువయోగమునకై "జ్యోతిష్మన్త" మిత్యాదికమైన రెండవ మంత్రమునందలి "శివం ప్రజాభ్యోఽహిగ్ంసన్తమ్" అను అర్థ ఋక్కుచేత శాంతింపఁజేసిరి అని చెప్పుటచే అధ్వర్యుఁడు ప్రజలకొఱకే ఈ యగ్నిని శాంతింపఁజేయుచున్నాఁడు.

3. అర్థము: ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠకొఱకు, ద్వాభ్యామ్=పూర్వోక్తములయిన రెండు మంత్రములచేతను, ఖనతి=త్రవ్వవలెను.

తాత్పర్యము: పూర్వోక్తములయిన రెండు మంత్రములను పఠించుచు ఖననము చేయుటవలన ప్రతిష్ఠ కలుగును.

4. అర్థము: "హే పుష్కరపర్ణ!=ఓ పుష్కర పర్ణమా!, త్వమ్=నీవు, అపామ్=ఉదకములకు, పృష్ఠమ్=పృష్ఠమువలె ఉపరి భాగమున ఉన్నదానవు, అసి=అగుచున్నావు" ఇతి=ఈ యర్థము గల "అపాంపృష్ఠమసి"త్యాది మంత్రము చేత, పుష్కరపర్ణమ్=తామరాకును, ఆహరతి=తీసికొనవలెను. పుష్కరపర్ణం యత్=తామరాకు అనునది యేది కలదో, ఏతత్=ఇది, అపామ్=ఉదకములకు, పృష్ఠం వై=పృష్ఠభాగమే. రూపేణై వ=అనురూప మంత్రము చేతనే, ఏనత్=ఈ పుష్కరపర్ణమును, ఆహరతి=(అధ్వర్యుఁడు)తీసికొనుచున్నాఁడు. పృష్ఠమ్=వెనుకభాగము.

తాత్పర్యము: అధ్వర్యుఁడు పూర్వోక్తమైన భూ ప్రదేశమును త్రవ్వినపుడు తామరాకును "అపాంపృష్ఠమసి"త్యాదిమంత్రమును పఠించుచు చేతిలోనికి గ్రహించవలెను. పుష్కరపర్ణము ఉదకములపై నుండుటచే, యథార్థస్థితినే వర్ణించిన ఈ మంత్రముచేతనే అధ్వర్యుఁడు ఈ పుష్కరపర్ణమును గ్రహించినవాఁడగును. (అధ్వర్యుఁడు ఈ మంత్రము చెప్పుచు తామరాకును దొప్పగాఁ జేసి చేతిలోనికి తీసికొనవలెను.)

5. అర్థము: పుష్కరపర్ణేన=తామరాకుచే, సంభరతి=స్రువ్యనమట్టిని భరింపఁజేయవలెను. పుష్కరపర్ణమ్=తామరాకు, అగ్నేః=అగ్నికి, యోనిః వై=స్థానమే. (ఏవం కృతే సతి=ఇట్లు చేయఁబడఁగా,) అగ్నిమ్=అగ్నిని, సయోనిమేవ=స్వస్థానముతోఁ గూడిన వానినిగానే, సంభరతి=భరింపఁజేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: స్రువ్వి తీసిన అగ్నిసహిత మృత్తును తామరాకునం దుంచవలెను. తామరాకు అగ్ని స్థానము కావున నిట్లు చేసినచో అధ్వర్యుఁడు అగ్నిని స్వస్థానమునందే ఉంచినవాఁ డగుచున్నాఁడు. తామరాకు అగ్నికి స్థానమైన విధము ఆరుణకేతుక చయనమునందు స్రువతిపాదింపఁబడినది. "జానుదఘ్నీ ముత్తరవేదీం ఖాత్వా। అపాం పూరయిత్వా గుల్ఫదఘ్నమ్। పుష్కరపర్ణైః పుష్కరదణ్డైః పుష్కరైశ్చ సగ్ంస్తీర్య। తస్మిన్ విహాయసే। అగ్నిం ప్రణీయోపసమాధాయ"। వేది కుత్తరభాగమున మోఁకాలులోఁతుగ స్రువ్వి చీలమండల పరిమితివఱకు నీటిని నింపి, అందు తామరాకులను, తామరకొడలను మెట్టతామరలను వఱచి ఆపైని అగ్ని నుంచి ప్రజ్వలింపఁజేయవలెనని పై మంత్రముయొక్క యర్థము. దీనిప్రకారము అగ్నికి పుష్కరపర్ణము స్థానమని స్పష్టమగుచున్నది.

6. అర్థము: కృష్ణాజినేన=జింకచర్మముచే, సంభరతి=స్రువ్వి తీసిన మృత్తును బాగుగ భరింపఁజేయవలెను. కృష్ణాజినమ్=జింకచర్మము, యజ్ఞః వై=యజ్ఞస్వరూపమే. ఏవం సతి=ఇట్లు కాఁగా, అధ్వర్యుఃఅధ్వర్యుఁడు, యజ్ఞేనైవ=యజ్ఞ స్వరూపమైన కృష్ణాజినముతోడనే, యజ్ఞమ్=యజ్ఞమును, సంభరతి=బాగుగ భరింపఁజేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: అగ్నిసహిత మృత్తును స్రువ్వి ఆ మృత్తును తామరాకుదొప్పయం దుంచవలెనని పూర్వము చెప్పఁబడినది. ఆ విధముగనే ఆ మట్టిని (కొంత భాగమును) కృష్ణాజినమునం దుంచవలెనని యీ మంత్రము చెప్పుచున్నది. కారణ మేమనఁగా కృష్ణాజినము యజ్ఞ స్వరూపము కావున, ఇట్లు చేసిన యధ్వర్యుఁడు యజ్ఞమును యజ్ఞ స్వరూపమైన కృష్ణాజినముతోడనే సంభరణముచేసినవాఁ డగుచున్నాఁడు. (పుష్కరపర్ణమువలెనే ఆ పూర్వోక్త మంత్రద్వయముచేతనే కృష్ణాజినమును వఱచవలెనని విధించుటకు ముందు కృష్ణాజినమునందు మృత్పాపన మిచట విధింపఁబడినది. కృష్ణాజినమునకు యజ్ఞరూపత్వము దర్శపూర్ణమాస ప్రకరణమునందు "యజ్ఞో దేవేభ్యో నిలాయత। కృష్ణో రూపం కృత్వా। యత్కృష్ణాజినే హవిరధ్వర్యవ ఆహరన్తి। యజ్ఞాదేవ తద్యజ్ఞం ప్రయుఙ్క్తే॥" అని వివరింపఁబడినది. యజ్ఞము కృష్ణాజిన రూపమును ధరించి దేవతలనుండి దాఁగిపోయినది. కృష్ణాజినమునందు హవిశ్శబ్దోపలక్షితములైన తండులములను దంచినచో యజ్ఞ స్వరూపమైన ఆ కృష్ణాజినమువలననే ఆ యజ్ఞమును ప్రయోగించిన ట్లగునని దీని యర్థము. ఆ విధముగ నిచటఁ గూడ కృష్ణాజినరూప యజ్ఞముచేతనె అగ్నిరూప యజ్ఞమును సంభరణము చేసిన ట్లగును.)

7. అర్థము: గ్రామ్యాణాం పశూనామ్=గ్రామములందుండునట్టి గవాది పశువులయొక్క, చర్మణా=చర్మముచేత, సంభరేత్ యత్=అగ్నియుక్త మృత్తును సమకూర్చినచో, గ్రామ్యాన్ పశూన్=గ్రామ్యములైన గవాది పశువులను, శుచా=తాపముతో, అర్పయేత్=సమకూర్చినవాఁ డగును. (తతఃఅందువలన, అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) కృష్ణాజినేన=జింకచర్మముచే, సుభరతి=పూర్వోక్తమైన మృత్తును సంధానము చేయవలెను. (తదా=అప్పుడు,) ఆరణ్యాన్ పశూనేవ=ఆరణ్య పశువులనే, శుచా అర్పయతి=తాపముచేఁ గూర్చినవాఁ డగుచున్నాఁడు, తస్మాత్=ఆ కారణమువలన, ప్రజాయమానానామ్=ప్రకృష్టముగ పుట్టుచున్నట్టి, సమావత్పశూనామ్=చతుష్పాత్త్వ సాదృశ్యముచే సమానములైన పశువులలో, అరణ్యాఃఅరణ్యపశువులు, కనీయాంసఃకనిష్ఠములైనవి. (తే=ఆ యారణ్యపశువులు,) శుచా=తాపముచే, ఋతాః హి=కూడియున్నవి కదా?

తాత్పర్యము: (స్రువ్వితీసిన అగ్నిసహిత మృత్తును చర్మాంతపరిత్యాగముచేసి కృష్ణాజినమునందే యెందుకు ఉంచవలెను? అను ప్రశ్నకు సమాధానము ఈ మంత్రమునఁ జెప్పఁబడుచున్నది.) పూర్వోక్తమైన మృత్తును కృష్ణా

జినమునం దుంచవలెను. గ్రామ్యములైన గవాది పశువుల చర్మమునం దుంచినచో అగ్ని సహిత మృత్తు యొక్క సంసర్గముచే గ్రామ్యపశువులను తాపమునొందించినవాఁ డగును. ఆరణ్య పశువులకు, గ్రామ్య పశువులకు చతుష్పాత్త్వము (నాలుగు పాదములు కలిగియుండుట) సమానము. చతుష్పాత్త్వ ముచే సమానములైన ఆ గ్రామ్యారణ్యపశువులలో తాపముతోఁ గూడి యుండుటచే ఆరణ్య పశువులు గ్రామ్యములకంటె కనిష్ఠములుగా పేర్కొనఁబడినవి.

8. అర్థము: లోమతఃకృష్ణాజినముయొక్క రోమములవలన, సంభరతి-సంభరణము చేయవలెను. అతఃఇందువలన, అస్య-ఈ లోమముయొక్క, (స్థానమ్-స్థానము,) మేధ్యం హి-పవిత్ర మైనది కదా!

తాత్పర్యము: కృష్ణాజినముయొక్క పై భాగమున నున్న లోమములు పవిత్రము లైనవి కావున పూర్వోక్త మృత్తును కృష్ణాజిన రోమముల పై భాగమునం దుంచవలెను.

9. అర్థము: కృష్ణాజినమ్=జింకచర్మమును, చ-మఱియు, పుష్కరపర్ణం చ-తామరాకును, సంస్పృణాతి-బాగుగ పఱచ వలెను. ఇయం వై-ఈ పృథివియే, కృష్ణాజినమ్-కృష్ణాజినము. అసౌ-ఈ యాకాశము, పుష్కరపర్ణమ్-పుష్కరపర్ణము. ఆభ్యామేవ-ఈ భూమ్యాకాశములచేతనే, ఉభయతఃరెండువై పులనుండి, ఏనమ్-ఈ యగ్ని సహిత మృత్తును, పరిగృహ్ణాతి-అంతటను గ్రహించినవాఁ డగును.

తాత్పర్యము: (పూర్వము పుష్కరపర్ణమునందు, కృష్ణాజినమునందును అగ్నిమృత్సంభరణము విహిత మైనది. తత్సం భరణ సిద్ధికై అనఁగా ఆ యగ్నిమృత్తు నుంచుటకై పుష్కరపర్ణ కృష్ణాజినములను పఱచవలెనను విషయము ఇచ్చట చెప్పఁబడుచున్నది.) కృష్ణాజినమును పుష్కరపర్ణమును పఱచవలెను. ఈ భూమియే కృష్ణాజినము. ఈ యాకాశము పుష్కరపర్ణము. కావున కృష్ణాజిన పుష్కరపర్ణములను పఱచినచో ఈ భూమ్యాకాశముల రెండింటిచేత అగ్నిమృత్తును సంభరణము చేసిన ట్లగును. (సంభరణ మనఁగా నిచట అగ్నిమృత్తును వహింపఁజేయుటయని భావము. కృష్ణాజిన పుష్కరపర్ణములకు అధరోత్తర భావముచే లోకద్వయ రూప త్వము.)

10. అర్థము: అగ్నేః-అగ్ని, దేవేభ్యఃదేవతలనుండి, నిలాయత-పాఱిపోయెను. తమ్-ఆ యగ్నిని, అథర్వా-అథర్వ మహర్షి, అన్వవశ్యత్-వెదకిచూచెను. "హే అగ్నేః-ఓ యగ్నే! అథర్వా-అథర్వ మహర్షి, ప్రథమఃఇతరులకంటె మొదటివాఁడై, త్వా=నిన్ను, నిరమన్థత్-నిశ్శేషముగ మథించెను." ఇతి=అని, ఆహ= "అథర్వా త్వా ప్రథమో నిరమన్థదగ్నే" అను మంత్రము చెప్పెను. యఃఏవ-ఏ అథర్వ మహర్షియైతే, ఏనమ్-ఈ యగ్నిని, అన్వవశ్యత్-వెదకి చూచెనో, తేనైవ-ఆ యథర్వమహర్షిచేతనే, ఏనమ్=ఈ యగ్ని మృత్తును, సంభరతి-సంభరణము చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: ("అథర్వా త్వా ప్రథమో నిరమన్థదగ్నే" అను మంత్రమునందు అథర్వ నామక మహర్షి అగ్నిని ఇతరుల కంటె ముందుగా నిశ్శేషముగ మథించెనని చెప్పఁబడినది. ప్రథమ నిర్మథన మనఁగా ప్రథమ ధర్మన మను నభిప్రాయము ఇచ్చట వ్యక్తము చేయఁబడుచున్నది.) పూర్వము అగ్ని దేవతలనుండి పాఱిపోఁగా అథర్వుఁడను మహర్షి ఆ యగ్నిని వెదకి చూచెను. అథర్వ మహర్షి ఇతరులకంటె ముందుగా అగ్నిని నిర్మథనముచేసె ననఁగా ఇదియే యర్థము. ఏ మహర్షి యీ యగ్నిని ప్రథమమున వెదకి చూచెనో, ఆ మహర్షి చేతనే యీ యగ్నిని సంభరణము చేసిన ట్లగును.

11. అర్థము: హే అగ్నేః-ఓ యగ్నే!, (అథర్వాఖ్యఃఋషిఃఅథర్వుఁడను ఋషి.) పుష్కరాత్ అధి=పుష్కర పత్రము యొక్క ఉపరిభాగమునందు, త్వామ్-నిన్ను, నిరమన్థత-నిశ్శేషముగ మథించెను. ఇతి=అని, ఆహ=

"త్వామగ్నే పుష్కరాదధీ" త్యాది ఋక్కు చెప్పినది. పుష్కరపర్ణే=పుష్కరపర్ణమునందు, ఉపశ్రితమ్=ఉన్నటువంటి, ఏనమ్=ఈ యగ్నిని, (అథర్వా=అథర్వ మహర్షి) అవిన్దత్ హి=చూచెను కదా!

తాత్పర్యము: (గాయత్రీచ్ఛందస్కములైన ఋక్కులు మూఁడు చతుర్థ కాండమునందు చెప్పఁబడినవి. వానిలో "త్వామగ్నే పుష్కరాదధీ" త్యాది ఋక్కునందలి "పుష్కరాదధి" అను నంశమునకు అర్థము ఇచట వివరింపఁబడుచున్నది.) ఓ యగ్నీ అథర్వ మహర్షి పుష్కరపత్రమునందు నిన్ను నిశ్శేషముగ మథించె ననఁగా పుష్కరపర్ణమునం దున్నటువంటి నిన్నుఁ జూచెనని యర్థము.

12. అర్థము: "హే అగ్నే!=ఓ యగ్నీ!, దధ్యఙ్ ఋషిః=అథర్వ మహర్షి కుమారుఁడైన 'దధ్యఙ్' అను ఋషి, తమ్ ఉ త్వా=ఆ నిన్నే, ఈధే=ప్రజ్వలింపఁజేసెను." ఇతి=అని, ఆహ="తము త్వా దధ్యఙృషి" రిత్యాది మంత్రము చెప్పెను. దధ్యఙ్="దధ్యఙ్' అను ఋషి, ఆథర్వణః=అథర్వుని సంబంధమైన, తేజః=తేజస్సు. (అతః=ఈ కారణమువలన, సః=ఆ దధ్యఙృషి,) తేజస్వీ=తేజస్వంతుఁడు, ఆసీత్=ఆయెను. (సః=ఆ అథర్వ మహర్షి,) అస్మిన్=ఈ దధ్యఙృషియందు, తేజః ఏవ=తేజస్సునే, దధాతి=ధరింపఁజేసెను.

తాత్పర్యము: ("తముత్వా దధ్యఙృషే" రిత్యాది మంత్రమునందు ఇతర ఋషి నామమును పరిత్యజించి దధ్యఙ్ఋషినే స్వీకరించుటకుఁ గల కారణమును ఈ బ్రాహ్మణ వాక్యము నిరూపించుచున్నది.) అథర్వఋషి నిర్మథించిన అగ్నిని అథర్వుని కుమారుఁడగు దధ్యఙృషి ప్రజ్వలింపఁజేసెనని "తముత్వా దధ్యఙృషి" రిత్యాది మంత్రము చెప్పెను. దధ్యఙృషియే ఆయగ్నిని ప్రజ్వలింపఁజేసెననుటకుఁ గల కారణ మేమనఁగా- దధ్యఙృషి అథర్వ మహర్షి తేజస్సు. కావున దధ్యఙృషి తేజస్వంతుఁడయ్యెను. ఆ యథర్వ మహర్షి ఈ దధ్యఙ్ ఋషియందు తేజస్సునే ఉంచెను. దధ్యఙృషి తేజస్వంతుఁడు కావున ఆ మహర్షి నామము పేర్కొనఁబడినది.

13. అర్థము: "హే అగ్నే!=ఓ యగ్నీ!, వృషా=శ్రేష్ఠుఁడైన, పాథ్యః=పాథ్య నామక ఋషి, తమ్ ఉ త్వా=అటువంటి నిన్నే, సమీధే=బాగుగ జ్వలింపఁజేసెను." ఇతి=అని, ఆహ="తముత్వా పాథ్యో వృషా" ఇత్యాది మంత్రము చెప్పినది. పూర్వమ్=ఉదితమ్ ఏవ=పూర్వము "తముత్వా దధ్యఙృషి" రిత్యాది మంత్రమునందుఁ జెప్పఁబడిన దధ్యఙృషినే, ఉత్తరేణ=తదుత్తరమంత్రమైన "తము త్వా పాథ్యో వృషా" ఇత్యాది మంత్రము చేత, అభిగృణాతి=ప్రతిపాదించుచున్నది.

తాత్పర్యము: "తము త్వా దధ్యఙృషి" రిత్యాది మంత్రమున కనంతరము "తము త్వా పాథ్యో వృషా" ఇత్యాది మంత్రము కలదు. ఓ యగ్నీ! ఆ యథర్వ మహర్షిచే నిర్మథితుఁడవైన ఆ నిన్నే శ్రేష్ఠుఁడైన పాథ్య నామక ఋషి బాగుగ జ్వలింపఁజేసెనని ఈ మంత్రము చెప్పినది. పూర్వ మంత్రమున దధ్యఙృషి అగ్నిని ప్రజ్వలింపఁజేసెనని చెప్పఁబడి యుండఁగా ఈ మంత్రమున పాథ్య నామక ఋషి ప్రజ్వలింపఁజేసెనని చెప్పఁబడియున్నది. ఈ రెండు అర్థములకు పరస్పర విరోధము కల్గుచున్నది కదా యను సందేహమును ఈ బ్రాహ్మణవాక్యము నివారించుచున్నది. పూర్వమంత్రోక్త దధ్యఙృషినే యీ మంత్రము 'పాథ్య' నామముతో ప్రతిపాదించుచున్నది. ఆ దధ్యఙృషియే సన్మార్గవర్తి యగుటచే 'పాథ్యు'ఁడనియు వ్యవహరింపఁబడుచున్నాఁడు. ఆ దధ్యఙృషికే పాథ్యుఁడని నామాంతరము.

14. అర్థము: చతస్రృభిః=నాలుగుఋక్కులచే, సంభరతి=(అగ్ని మృత్తును కృష్ణాజిన పుష్కర వర్ణములయందు) బాగుగ భరింపఁజేయవలెను. ఛన్దాంసి=ఛందస్సులు, చత్వారి=గాయత్రీ త్రిష్టుప్ జగత్యనుష్టుబ్భుల భేదముచే చతుస్సంఖ్యాకములు. (అతః=ఈ కారణమువలన,) ఛన్దోభిరేవ=ఛందస్సులచేతనే, అగ్నిః=అగ్నిః సంభృతః=బాగుగ భరింపఁజేయఁబడినవాఁడు, భవతి=అగుచున్నాఁడు.

తాత్పర్యము: [1]"త్వామగ్నే పుష్కరాదధి," [2]తము త్వా దధ్యఙ్ఙృషిః," [3]"తము త్వా పాథ్యో వృషా" అను ప్రతీకములు గల ఈ మూఁడు ఋక్కులతో [4]"పూర్వా పురీష్యోఽసి" ఇత్యాదికము కలసి నాలుగు ఋక్కు లగుచున్నవి. ఈ నాలుగు ఋక్కుల నుచ్చరించుచు పూర్వోక్తమైన అగ్నిమృత్తును కృష్ణాజిన పుష్కరపర్ణములందు భరింపఁ జేయవలెనని పూర్వ బ్రాహ్మణ వాక్యమునందు చెప్పఁబడినది. అగ్నిమృత్సంభరణమునందు పరింపఁబడు ఋక్కులు, ఛందస్సులు కూడ గాయత్రీ, త్రిష్టుప్, జగతీ. అనుష్టుక్కుల భేదముచే నాలుగు. ఈ చతుష్ట్వ సంఖ్యా సామ్యమువలన ఛందస్సులచేతనే అగ్నిమృత్తు సంభృత మగుచున్నది. ఈ నాలుగు ఋక్కులకు పిమ్మట "సీద హోతః" ఇత్యాది త్రిష్టుప్ ఛందో యుక్తములైన ఋక్కులు చతుస్సంఖ్యాకములు కలవు. ఆ నాలుగు ఋక్కులను గూడ నుచ్చరించుచు అగ్నిమృత్సంభరణము చేయవలెనను నర్థము నధ్యాహారము చేయవలెను. అనఁగా "చతసృభిః సంభరతి" అను విధి నిచట యోజన చేయవలెను.

15. అర్థము: గాయత్రీభిః=గాయత్రీ ఛందో యుక్తములైన నాలుగు ఋక్కులచేత, బ్రాహ్మణస్య=బ్రాహ్మణుఁడైన యజ్ఞకర్తకు. (అధ్వర్యుః=అధ్వర్యుఁడు. సంభరేత్=అగ్నిమృత్తును చర్మపత్రములందు సంభరణము చేయవలెను.) బ్రాహ్మణః=బ్రాహ్మణుఁడు, గాయత్రః హి=గాయత్రీ సంబంధికదా!. రాజన్యస్య=క్షత్రియుఁడైన యజ్ఞకర్తకు, త్రిష్టుగ్భిః=త్రిష్టుప్ ఛందస్కములైన నాలుగు ఋక్కులచేత, (సంభరేత్=అగ్నిమృత్తును లందు సంభరణము చేయవలెను.) రాజన్యః=క్షత్రియుఁడు, త్రైష్టుభః హి=త్రిష్టుప్సంబంధి కదా!. ఇచట గాయత్రి త్రిష్టుప్ఛందస్సులకు అధికారి భేదముచే వ్యవస్థ విధింపఁబడినది.

తాత్పర్యము: యజ్ఞకర్త బ్రాహ్మణుఁడైనచో, అతని యజ్ఞమునందు అధ్వర్యుఁడు గాయత్రీ ఛందస్కములయిన నాలుగు ఋక్కులను పఠించుచు చర్మపత్రములందు అగ్నిమృత్తును సంభరణము చేయవలెను. బ్రాహ్మణుఁడు, గాయత్రీ ఛందస్సు బ్రహ్మముఖమునుండి ఉద్భవించుటచే బ్రాహ్మణుఁడు గాయత్రీ సంబంధి యగుచున్నాఁడు. క్షత్రియుఁడు, త్రిష్టుప్ఛందస్సు బ్రహ్మబాహువులనుండి పుట్టుటచే అతఁడు త్రిష్టుప్సంబంధి యగుచున్నాఁడు.

16. అర్థము: (అధ్వర్యుః=అధ్వర్యుఁడు) యమ్=ఏ యజమాను నుద్దేశించి, వసీయాన్=ధనవంతుఁడు, స్యాత్ ఇతి=అగుఁగాక అని, కామయేత=కోరునో, తస్య=ఆ యజ్ఞకర్తకు, ఉభయాభిః=గాయత్రీ ఛందస్కములైన నాలుగు ఋక్కులచేతను, త్రిష్టుప్ఛందస్కములైన నాలుగు ఋక్కులచేతను (మొత్తము ఎనిమిది ఋక్కులచేతను), సంభరేత్=అగ్నిమృత్సంభరణము చేయవలెను. (తదా=అప్పుడు, అధ్వర్యుః=అధ్వర్యుఁడు,) తేజశ్చ=తేజస్సును, ఇన్ద్రియమ్=ఇంద్రియ సామర్థ్యమును, సమీచీఏవ=సమానములుగానే, దధాతి=ధరింపఁజేయుచున్నాఁడు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు ఏ యజ్ఞకర్త వసుమంతుఁడు కావలెనని కోరునో, ఆ యజ్ఞకర్తయొక్క యాగమునం దా యధ్వర్యుఁడు గాయత్రీ ఛందస్కములు త్రిష్టుప్ఛందస్కములునైన అష్టఋక్కులచేతము అగ్నిమృత్సంభరణము చేయవలెను, ఆ విధముగఁ జేసిన యధ్వర్యుఁడు ఆ యజ్ఞకర్తకు తేజస్సును ఇంద్రియ సామర్థ్యమును కలుగఁజేసినవాఁ డగును. గాయత్రీ ఛందో యుక్త ఋక్కులచేత తేజఃప్రాప్తియు, త్రిష్టుప్ఛందో యుక్త ఋక్కులచేత ఇంద్రియ సామర్థ్యము కలుగునని భావము.

17. అర్థము: అష్టాభిః=ఎనిమిది ఋక్కులచేత, సంభరతి=(అగ్నిమృత్తును చర్మపత్రములందు,) సంభరణము చేయవలెను: గాయత్రీ=గాయత్రీ ఛందస్సు, అష్టాక్షరీ=ఎనిమిది అక్షరములు కలది. అగ్నిః=అగ్ని, గాయత్రీ=గాయత్రి సంబంధి. అగ్నిః=అగ్ని, యావానేవ=ఎంతటి వాఁడో, తమ్=అంతటి యగ్నిని, సంభర సంభరణము చేసిన ట్లగును.

తాత్పర్యము: గాయత్రీ చ్ఛందో యుక్తములయిన నాలుగు ఋక్కులు, త్రిష్టుప్ ఛందో యుక్తములయిన ఋక్కులు నాలుగు, మొత్తము ఎనిమిది ఋక్కులను పఠించుచు అధ్వర్యుడు త్రవ్విన అగ్నిమృత్తును కృష్ణాజిన పుష్కర పర్ణములందు సంభరణము చేయవలెను. అగ్నియు గాయత్రియు బ్రహ్మముఖమునుండి జనించుటచే అగ్నిగాయత్రి సంబంధి. గాయత్రీ చ్ఛందస్సు ఎనిమిది అక్షరములు కలది. కావున అగ్నికిఁ గూడ అష్టత్వ సంఖ్యా సామ్యము ఏర్పడుచున్నది. అష్ట మంత్రములచేత అష్టత్వ సంఖ్యా సామ్యము గల అగ్నిని సంభరణము చేసిన ట్లగును.

18. అర్థము: [1]"హే హోతః=హోమ నిష్పాదకుఁడవైన అగ్నీ!, చికిత్వాన్=అభిజ్ఞుఁడవైన, త్వమ్=నీవు, స్వే లోకే ఉ=స్వీయస్థానమునందే, సీద=కూర్చుండుము" ఇతి=అని, ఆహ=“సీద హోతః” ఇత్యాది త్రిష్టుప్ఛందస్కమైన ఋక్కు చెప్పుటచే, (అధ్వర్యుఁడు,) అస్మై=ఈ యజ్ఞకర్తకొఱకు, దేవతాః ఏవ=దేవతలనే, సంపాదయతి=ఉపవసింపఁజేయుచున్నాఁడు. [2]హోతృషదనే=హోమ నిష్పాదకాగ్నికి యోగ్యమైన ఉత్తరవేది రూప స్థానము నందు, అగ్నిః=అగ్ని, అసదత్=బాగుగ కూర్చుండెను. [3]హే అగ్నే!=ఓ యగ్నీ!, త్వమ్=నీవు, అస్మిన్=ఈ పుష్కరపర్ణమునందు, సంసీదస్వ=బాగుగఁ గూర్చుండుము. [4]హే అగ్నే!=ఓ అగ్నీ!, జేన్యః=జయశీలుఁడవైన, త్వమ్=నీవు, అహ్నామ్ అగ్రే=ప్రభాతకాలమునందు, జనిష్వ=ఉదయించుము. ఈ నాలుగు త్రిష్టుప్ఛందస్కములయిన ఋక్కులు. ఈ ఋక్కుల సంగ్రహార్థము మాత్రము ఇచట వ్రాయఁబడినది. ఈ ఋక్కుల సంపూర్ణార్థము చతుర్థ కాండము ప్రథమ ప్రపాఠక తృతీయానువాకమునందు వ్రాయఁబడినది.

తాత్పర్యము: "సీద హోతః" ఇత్యాది ప్రథమ త్రిష్టుప్ ఋక్కునందు, 'దేవాఁవీఃʼ అను పదముచేత దేవతల సంపాదనము సూచిత మైనది. [2]"నిహోతా" ఇత్యాది ద్వితీయ త్రిష్టుప్ ఋక్కునందు "హోతృషదనే" అను పదముచేత హోత్రాది మనుష్య సంపాదనము సూచిత మైనది. [3]'సంసీదస్వ' ఇత్యాది తృతీయ త్రిష్టుబృక్కునందు, "ధూమం విసృజ" అని యుండుటచే అంతరిక్ష గామియగు ధూమముచేత అంతరిక్ష గాములయిన పక్షులు సూచితము లగుటచే పక్షుల సంపాదనము చెప్పఁబడినది. [4]"జనిష్వ" ఇత్యాది చతుర్థ త్రిష్టుబృక్కునందు "జనిష్వ" అను పదముచే ఉత్పాదనము సూచిత మగుటచే సంపన్నులయిన దేవతలను, మనుష్యులను, తదుపలక్షితములైన పక్షులను అతిశయముగ పుట్టించుచున్నాఁడను నర్థము వ్యక్తమగు చున్నది. ఇచట అర్థమునందే తాత్పర్యము కూడ వివరింపఁబడినది.

చతుర్థానువాకము సమాప్తము

## అథ పఞ్చమకాణ్డే ప్రథమ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః ।

మూలము: [1]క్రూరమివ వా అస్యై ఏతత్కరోతి యత్తనత్యప ఉపస్పృజత్యాపో వై శాన్తాః శాన్తాభిరేవాస్యై శుచగ్ం శమయతి [2]సం తే వాయు ర్మాతరిశ్వా దధాత్విత్యాహ ప్రాణో వై వాయుః ప్రాణేనైవాస్యై ప్రాణగ్ం సందధాతి [3]సం తే వాయురిత్యాహ తస్మా ద్వాయుప్రచ్యుతా దివో వృష్టిరీర్తే [4]తస్యై చ దేవి వషడస్తు (౧)తుభ్యమిత్యాహ షడ్వా ఋతవ ఋతుష్వేవ వృష్టిం దధాతి తస్మా త్పర్వా నృతూ న్వర్షతి [5]యద్వషట్కుర్యా ద్ధుతయామాఽస్య వషట్కారః స్యాద్యన్న వషట్కుర్యా ద్రక్షగ్ంసి యజ్ఞగ్ం హన్యు ర్వడిత్యాహ పరోక్షమేవ వషట్కరోతి నాస్య యాతయామా వషట్కారో భవతి న యజ్ఞగ్ం రక్షగ్ంసి ఘ్నన్తి [6]సుజాతో జ్యోతిషా సహేత్యనుష్టుభోప నహ్యత్యనుష్టుప్ (౨)సర్వాణి ఛన్దాగ్ంసి ఛన్దాగ్ంసి ఖలు వా అగ్నేః ప్రియా తనూః ప్రియయైవైనం తనువా పరి దధాతి [7]వేదుకో వాసో భవతి య ఏవం వేద [8]వారుణో వా అగ్నిరుపనద్ధ ఉదుతిష్ఠ స్వధ్వరోర్ధ్వ ఊషు ణ ఊతయ ఇతి సావిత్రీభ్యా ముత్తిష్ఠతి సవితృప్రసూత ఏవాస్యోర్ధ్వం వరుణమేని ముత్పృజతి [9]ద్వాభ్యాం ప్రతిష్ఠిత్యై [10]సజాతో గర్భో అసి (౩)రోదస్యోరిత్యాహేమే వై రోదసీ తయోరేష గర్భో యదగ్ని స్తస్మాదేవ మాహా[11]గ్నే చారు ర్విభృత ఓషధీష్విత్యాహ యదాహైతం విభరన్త్యథ చారుతరో భవతి [12]ప్ర మాతృభ్యో అధికనిక్ర ద్దా ఇత్యాహౌషధయో వా అస్య మాతర స్తాభ్య ఏవైనం ప్రచ్యావయతి [13]స్థిరో భవ వీడ్వఙ్గ

ఇతి గర్దభ ఆసాదయతి(ళ)సంనహ్యత్యేవైన మేతయా స్థిమ్నా [14]గర్దభేన సంభరతి తస్మాద్గర్దభః పశూనాం భారభారితమో [15]గర్దభేన సంభరతి తస్మాద్గర్దభో ఒన్యానాలేశే ఒత్యన్యా న్పశూన్మే ద్యత్యన్నగ్ం హ్యనేనార్కగ్ం సంభర్న్తి [16]గర్దభేన సంభరతి తస్మాద్గర్దభో ద్విరేతాః సన్క నిష్ఠం పశూనాం ప్రజాయతే ఒగ్ని ర్హ్యస్య యోనిం నిర్దహతి [17]ప్రజాసు వా ఏష ఏత ర్హ్యారూఢః(ఇ)స ఈశ్వరః ప్రజాః శుచా ప్రదహః శివో భవ ప్రజాభ్య ఇత్యాహ ప్రజాభ్య ఏవైనగ్ం శమయతి [18]మానుషీభ్యస్త్వ మగ్నిర ఇత్యాహ మానవ్యో హి ప్రజా [19]మా ద్యావాపృథివీ అభిశూశుచో మా ఒన్తరిక్షం మా వనస్పతీనిత్యాహైభ్య ఏవైనం లోకేభ్యః శమయతి [20]ప్రైతు వాజీ కనిక్రద దిత్యాహ వాజీహ్యేష [21]నానదద్రాసభః పత్వేతి (ఈ)ఆహ రాసభ ఇతి హ్యేత మృష యోఒవద [22]న్భర్న్నగ్నిం పరిష్ఠ్య మిత్యాహాగ్నిగ్ం హ్యేష భరతి [23]మా పాద్యాయుషః పురేత్యా హాఒఒయు రేవాస్మి న్దధాతి తస్మాద్గర్దభః సర్వమాయురేతి తస్మా ద్గర్దభే పురాఒఒయుషః ప్రమీతే బిభ్యతి [24]వృషాఒగ్నిం వృషణం భరన్నిత్యాహ వృషాహ్యేష వృషాఒగ్ని [25]రపాం గర్భమ్ (ఉ) సముద్రియ మిత్యాహాపాగ్ం హ్యేష గర్భో యదగ్ని [26]రగ్న ఆయాహి వీతయ ఇతి వా ఇమౌ లోకౌ వ్యైతామగ్న ఆయాహి వీతయ ఇతి యదాహానయో ర్లోకయోర్వ్యైత్య [27]ప్రచ్యుతో వా ఏష ఆయతనా దగతః ప్రతిష్ఠాగ్ం స ఏతర్హ్యధ్వర్యుం చ యజమానం చ ధ్యాయత్యృతగ్ం సత్య మిత్యాహేయం వా ఋత మసౌ (ఎ)సత్య మనయోరే వైనం ప్రతిష్ఠాపయతి నాఒఒర్తి

మార్భత్యధ్వర్యు ర్న యజమానో [28]పరుణో వా ఏష యజమాన మభ్యేతి యదగ్ని రుపనద్ధ ఓషధయః ప్రతిగృహ్ణీతాగ్ని మేత మిత్యాహ శాన్త్యై [29]వ్యస్యన్విశ్వా అమతీ రరాతీ రిత్యాహ రక్షసా మపహత్యై [30]నిషదన్నో అపదుర్మతిగ్ం హనదిత్యాహ ప్రతిష్ఠిత్యా [31]ఓషధయః ప్రతి మోదధ్వమ్ (౯)ఏన మిత్యాహౌషధయో వా అగ్నే ర్భాగధేయం తాభి రేవైనగ్ం సమర్ధయతి [32]పుష్పావతీః సుపిప్పలా ఇత్యాహ తస్మా దోషధయః ఫలం గృహ్ణన్త్య[33]యం వో గర్భ ఋత్వియ ఇత్యాహ ప్రత్నగ్ం సధస్థ మాసదదిత్యాహ యాభ్య ఏవైనం ప్రచ్యావయతి తాస్వేవైనం ప్రతిష్ఠాపయతి[34]ద్వాభ్యా ముపావహరతి ప్రతిష్ఠిత్యై ॥౧౦॥

(అస్త్వనుష్టుబసి సాదయత్యారూఢః పత్వేతి గర్భమసా మోదధ్వం ద్విచత్వారిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే ప్రథమప్రపాఠకే పఞ్చమోఽనువాకః। ॥౫॥

## వేదార్థదీపిక

అవతారిక: చతుర్థానువాకమునందు భూమి ఖననము, ఆ త్రవ్విన అగ్నిమృత్తును పుష్కరపర్ణ కృష్ణాజినములలోనికిఁ దీసికొను టయుఁ జెప్పఁబడినవి. పుష్కరపర్ణ (తామరాకు) కృష్ణాజినములలోనికి తీసికొనిన మృత్తును యజ్ఞభూమికి తెచ్చుట యీ పంచమానువాకమునందుఁ జెప్పఁబడుచున్నది. ఈ పంచమానువాకమంతయు చతుర్థకాండ ప్రథమ ప్రపాఠక గత చతుర్థానువాక మంత్రములకు వ్యాఖ్యాన రూపము.

1. అర్థము: ఖనతి యత్=త్రవ్వుచున్నాఁడనుట యేది కలదో, ఏతత్=ఈ ఖననము, అస్యాఃఈ భూమికి, క్రూరమివ వై=క్రూరమైనదిగానే, కరోతి=చేయుచున్నాఁడు. (తత్=ఆ కారణమువలన,) అపఃఉదకములను, ఉప స్పృజతి=ఖనన ప్రదేశమునందు) చల్ల (ఁంచ) వలెను. ఆపఃఉదకములు, శాన్తాఃవై=శాంతికరములే. (ఏవం కృతవా నధ్వర్యుఃఈ విధముగఁ జేసిన యధ్వర్యుఁడు,) శాన్తాభిరేవశాంతికరములయిన ఉదకముల చేతనే, అస్యైఈ భూమియొక్క, (షష్ఠ్యర్థే చతుర్థీ) శుచమ్=వ్యధను, శమయతి=శమింపఁజేయు చున్నాఁడు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు భూమిని త్రవ్వుట క్రూరమైన పని యగుచున్నది. తత్క్రౌర్య పరిహారమునకై ఆ ఖనన ప్రదేశమునందు ఉదకములను చల్లవలెను. ఉదకములు చల్లగా నుండును గావున శాంతికరము లగు

చున్నవి. ఇటువంటి శాంతి దాయకములైన ఉదకములచేతనే అధ్వర్యుఁడు భూమికి ఖనన జన్య శోకమును నివారింపఁజేయఁగలుగుచున్నాఁడు.

3. అర్థము: హే పృథివి!–ఓ భూమీ!, మాతరిశ్వా–ఆకాశమునందు వృద్ధినొందునట్టి, వాయుః–వాయువు, ఊర్ధ్వాన్తాయై–ఊర్ధ్వాభిముఖముగనున్న, (షష్ఠ్యర్థే చతుర్థీ) తే–నీయొక్క, హృదయమ్–హృదయ సదృశమైన, యత్–ఏ ఖననస్థానము, విలిష్టమ్, విశేషముగ అల్పముగాఁ జేయఁబడినదో, తత్–ఆ ఖననస్థానమును, సందధాతు–(తృణాది పూరణ సహితముగ ఈ జల ప్రక్షేపముచేత యథాపూర్వముగ,) బాగుగఁ జేయుఁగాక, ఇతి–అని ఆహ–"సంతే వాయు" రిత్యాది మంత్రము చెప్పినది. వాయుః–వాయువు, ప్రాణః వై–ప్రాణ స్వరూపుఁడే. అస్యై–ఈ భూమియొక్క, (షష్ఠ్యర్థే చతుర్థీ,) ప్రాణమ్–ప్రాణమును, ప్రాణేనైవ–ప్రాణముచేతనే, సందధాతి–బాగుగఁ జేసినట్లగును. (మాతరి–అన్తరిక్షే ఇయత్తాపరిచ్ఛేదకారిణి, శేతే–అవతిష్ఠతే ఇతి మాతరిశ్వా ఇతి వ్యుత్పత్తిః. విద్యారణ్యమ్.)

తాత్పర్యము: ఓ భూమీ! నీయొక్క హృదయ సదృశమైన అల్పీకృత ఖనన స్థానమును ఆకాశమున సంచరించు వాయువు తృణాది పూరణపూర్వకముగ ఈ జల ప్రక్షేపముచేత యథాపూర్వ ముండునట్లు బాగుగఁ జేయుఁగాక– అని "సం తే వాయు" రిత్యాది మంత్రము చెప్పినది. వాయువు ప్రాణ స్వరూపుఁడు కావున ఈ భూమియొక్క ప్రాణమును ప్రాణముచేతనే బాగుగఁ జేసిన ట్లగును. ("సం తే వాయు ర్మాతరిశ్వా" ఇత్యాది మంత్రములు చతుర్థకాండ ప్రథమ ప్రపాఠక గత చతుర్థానువాకములోనివి. వాయువు దేవప్రాణ మగుటచే ఆ దేవప్రాణముచేతనే భూమికి ప్రాణ సంధానము సంపన్న మగుచున్నది.)

3. అర్థము: "సం తే వాయుః" ఇతి ఆహ–ఓ భూమీ! హృదయ సదృశమైన నీ ఖనన స్థానమును ఆకాశమున సంచరించునట్టి వాయువు యథాపూర్వముగ బాగుగఁ జేయుఁగాక అని చెప్పఁబడినది. తస్మాత్–ఆ కారణము వలన, పృష్టిః=వర్షము, దివఃదివినుండి, వాయుప్రచ్యుతా–వాయుపుచేత బాగుగ ప్రవింపఁజేయఁబడిన దగుచు, ఈర్తే=ప్రవర్తించుచున్నది.

తాత్పర్యము: ('సం తే వాయు' రిత్యాది మంత్రమునందలి వాయు పదమునకు మఱియొక ప్రయోజనము ఇచట చెప్పఁబడుచున్నది.) వర్షము దివినుండి వాయు ప్రచోదితమై భూమియందు పడుచున్నదను ప్రయోజనము నుద్దేశించియు "సం తే వాయు" రిత్యాది మంత్రమునందు వాయు శబ్ద ముపాత్త మైనది.

4. అర్థము: "హే దేవి!–ఓ భూదేవీ! తుభ్యమ్–నీకొఱకు, తస్యై చ–ఆ వాయువుకొఱకును, వషట్ అస్తు=తృణ సహిత జలము హుత మగుఁగాక, ఇతి–అని, ఆహ–"సం తే వాయు" రిత్యాది మంత్ర చతుర్థపాదము చెప్పినది. ఋతవఃఋతువులు, షట్ వై–ఆఱు కదా! ఋతుష్వేవ–ఋతువులందే, వృష్టిం దధాతి–వర్షమును ధరింపఁ జేయుచున్నాఁడు. తస్మాత్–ఆ కారణముపలన, సర్వాన్ ఋతూన్–అన్ని ఋతువుల (యందు)ను, వర్షతి–వర్షము కురియుచున్నది.

తాత్పర్యము: పూర్వోక్త మంత్ర చతుర్థ పాదమునందు 'వషట్' శబ్ద గతమైన 'షట్' శబ్దముచే స్మరించిన ఋతుసంఖ్య నాధారము చేసికొని ప్రశంస చేయఁబడుచున్నది. ఓ పృథివీ దేవీ! నీకును ఆ వాయు దేవునకును తృణ సహిత జలము హుత మగుఁగాక అని పైమంత్రము చెప్పినది. ఈ మంత్రము చెప్పుచు త్రవ్విన భూప్రదేశమునందు తృణాదికము నుంచి జలము నుంచవలయును కావున ఆ ఉంచిన తృణాదిక సహిత జలము హుత మగుఁగాక అని చెప్పఁబడినది. 'వషట్' అనఁగా హుత మగుఁగాక అని యర్థము. 'వషట్' పదమునందలి 'షట్' శబ్దముచే ఋతు సంఖ్య స్మరింపఁబడినది. ఋతువులు ఆఱు కదా! ఆ యాఱు ఋతువులందు మేఘము వాయుప్రేరితమై దివినుండి భూమిపైని వర్షించుచున్నదని భావము.

5. అర్థము: వషట్ కుర్యాత్ యత్=వషట్కారము చేయుచో, అస్య=ఈ మంత్రముయొక్క, వషట్కారః=వషట్కారము యాతయామా=సారవిహీనము, స్యాత్=అగును. న వషట్ కుర్యాత్=వషట్కారము చేయనిచో, రక్షాంసి=రాక్షసులు, యజ్ఞమ్=యజ్ఞమును, హన్యుః=నశింపఁజేయుదురు. (అతః=ఇందువలన,) వట్ ఇతి='వట్' అని, ఆహ=శాఖాంతరపాఠము చెప్పినది. (తత్=వట్ అని చెప్పుటవలన, పరోక్షమేవ=పరోక్షముగానే, వషట్ కరోతి=(అధ్వర్యుఁడు) వషట్కారము చేయుచున్నాఁడు. అస్య=ఈ పాఠముయొక్క, వషట్కారః=పరోక్షగత వషట్కారము, న యాతయామా భవతి=గతసార మగుటలేదు. రక్షాంసి=రాక్షసులు, యజ్ఞమ్=యజ్ఞమును, న ఘ్నన్తి=నాశము చేయుట లేదు.

తాత్పర్యము: ("తస్యై చ దేవి వషడస్తు" ఇత్యాది బ్రాహ్మణ వాక్యమునందు 'వషట్' అను షకార ఘటిత పదము నమసరించి 'షడ్వా ఋతవః" అని వ్యాఖ్యానము చేయఁబడినది. శాఖాంతర పాఠమున 'వట్ కుర్యాత్' అని యుండుటచే ఆ పాఠము ననుసరించి షకారమును పరిత్యజించి ఈ బ్రాహ్మణ వాక్యము వ్యాఖ్యానము చేయుచున్నది.) "తస్యై చ దేవి వషడస్తు" అను మంత్రమునందు 'వషట్' శబ్దము ప్రయోక్తవ్యమా? ప్రయోక్తవ్యము కాదా? అను ప్రశ్న ఉదయింపుచున్నది. వషట్కార ప్రయోగము చేసినచో గత సారమగుటచే వక్ష్యమాణ వాయవ్య పశ్వాది విషయమున వషట్కారాసంభవము ప్రసక్తమగును. 'వషట్కారమును' ప్రయోగింపనిచో (వజ్రరూపమైన వషట్కారము లేనిచో) రాక్షసులు యజ్ఞమును నశింపఁజేయుదురు. ఏత ద్దోషద్వయ పరిహారమునకై షకారమును పరిత్యజించి 'వట్' అని మాత్రమే ప్రయోగింపవలెను. ఇట్లు చేయఁగా 'వషట్' అని సంపూర్ణముగ ప్రయోగించలేదు కావున గతసారము కాదు. 'వషట్' శబ్దము యొక్క ఏకదేశము ప్రయుక్తమగుటచే రాక్షసులు యజ్ఞమును నశింపఁజేయరు. ఈ విధముగ బ్రాహ్మణమే పాఠవికల్పమును వ్యాఖ్యానించుటచే పాఠద్వయము వ్యవస్థాపనీయమని స్పష్టమగుచున్నది.

6. అర్థము: "హే అగ్నే!=ఓ యగ్నీ!, సుజాతః=బాగుగ పుట్టించిన, (త్వమ్=నీవు,) జ్యోతిషా సహ=నీ తేజస్సుతోఁ గూడ, శర్మ (యథాభవతితథా)=సుఖముగ, సువః=స్వర్గ సదృశమైన, వరూథమ్=కృష్ణాజిన నిర్మిత గృహమును, ఆసదః=పొందుము" ఇతి=అనెడి, అనుష్టుభా=అనుష్టుప్ఛందస్సైన ఋక్కుచే, ఉపనహ్యతి=అగ్ని (సహిత) మృత్తును మూట కట్టవలెను. అనుష్టుప్=అనుష్టుప్ఛందస్సు, వర్షాణి ఛన్దాంసి=సర్వ ఛందస్స్వరూపము. ఛన్దాంసి=ఛందస్సులు, అగ్నేః=అగ్నికి, ప్రియా తనూః ఖలు వై=ప్రియశరీరమే కదా! (ఏవం) కృతే సతి=ఇట్లు చేయఁగా, అధ్వర్యుః=అధ్వర్యుఁడు, ఏనమ్=ఈ యగ్నిని (అగ్ని మృత్తును), ప్రియయా తనువై వ=ప్రియమైన శరీరముతోడనే, పరిదధాతి=పరిధానము చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: ఓ యగ్నీ! బాగుగా పుట్టిన నీవు నీ తేజస్సుతోఁ గూడ స్వర్గ సదృశమైన కృష్ణాజిన నిర్మిత గృహమును సుఖముగఁ బొందుము అను నర్థముగల "సుజాతో జ్యోతిషా సహ" ఇత్యాదియైన అనుష్టుప్ఛందో ఋక్కును పఠించుచు అధ్వర్యుఁడు పూర్వోక్తమయిన అగ్నిమృత్తును కృష్ణాజినమునందు మూట కట్టవలెను. "వాగ్వా అనుష్టుప్ అని శ్రుత్యంతరము చెప్పుటచే అనుష్టుప్పునకు వాక్కు ద్వారా సర్వఛందోరూపత్వము సిద్ధించుచున్నది. ఛందస్సులు అగ్నికి ఇష్టమైన శరీరము కావున అనుష్టుప్ ఛందస్సును పఠించుచు అగ్నిమృత్తును కృష్ణాజినమునందు మూటకట్టిన అధ్వర్యుఁడు అగ్నిని ప్రియమైన శరీరముతోడనే కప్పినవాఁ డగుచున్నాఁడు. (శాఖాంతరమున ఆధాన ప్రకరణమున సర్వ ఛందస్సులు అగ్నికి ప్రియ శరీరముగా వర్ణింపఁబడినవి. "యా తే అగ్నే పశుమ పవమానా ప్రియా తనూ: యా గాయత్రే యా త్రైష్టుభే యా జాగతే" ఇత్యాదికమునందు ఈ పై విషయము స్పష్టీకృత మైనది.)

7. అర్థము: యః=ఏ యజమానుఁడు, ఏవమ్=ఈ పూర్వోక్త విధముగ, వేద=తెలిసికొనునో, (సః=ఆ,) వేదుకః=తెలిసికొను నతఁడు, వాసః భవతి=వస్త్రమును గుఱించి అగుచున్నాఁడు. (వస్త్రమును పొందుచున్నాఁడు).

తాత్పర్యము: పూర్వోక్త క్రమమును తెలిసికొను నతఁడు వస్త్రమును పొందును.

8. అర్థము: ఉపనద్ధః=(కృష్ణాజినముచే) మూటకట్టఁబడిన, అగ్నిః=అగ్ని, వారుణఃవై=ఉపద్రవకారియగు వరుణుని యధీనుఁడే. (తత్పరిహారాయ=ఆ యుపద్రవ పరిహారమున కై) [1]"ఉదుతిష్ఠ స్వధ్వర"ః [2]"ఊర్ధ్వ ఊ షు ణ ఊతయే" ఇతి సావిత్రీభ్యామ్=సవితృశబ్ద చిహ్నితములైన "ఉదుతిష్ఠే"త్యాది ఋక్కుల రెండింటిచేతను, (అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) ఉత్తిష్ఠతి=(కృష్ణాజినపు మూటను తీసికొని) పైకి లేవవలెను. (ఏవంకృతే సతి=ఇట్లు చేయఁగా, అధ్వర్యుఃఅధ్వర్యుఁడు) సవితృ ప్రసూతఃఏవసవితృదేవునిచేతనే అనుజ్ఞాతుఁడై, అస్య=ఈ యగ్నికి, ఊర్ధ్వామ్=పైని ఏర్పడిన, వరుణ మేనిమ్=వరుణ కృతమైన బాధను, ఉత్సృజతి=పరిహరించుచున్నాఁడు.

తాత్పర్యము: కృష్ణాజినమునందు మూట కట్టఁబడిన అగ్ని ఉపద్రవకారియగు వరుణుని యధీనుఁడు. కావున వరుణుని వలన అగ్నికి ఉపద్రవము ఏర్పడును. ఆ ఉపద్రవము పరిహరింపఁబడుటకై అధ్వర్యుఁడు సవితృ శబ్ద చిహ్నితములైన [1]"ఉదుతిష్ఠ స్వధ్వర" [2]"ఊర్ధ్వ ఊ షు ణ ఊతయే" అను ఋక్కులను పఠించుచు ఆ మూటను తీసికొని పైకి లేవవలెను. (వీనిలో రెండవ ఋక్కునందు సవితృ శబ్ద ముండుటచే నివి సావిత్రీ ఋక్కులనఁ బడుచున్నవి.) ఈ సావిత్రీ ఋక్కులను పఠించుచు కృష్ణాజినపు మూటను తీసికొని పైకి లేచిన అధ్వర్యుఁడు సవితృదేవునిచేతనే అనుజ్ఞాతుఁడై ఈ యగ్నిపై నేర్పడిన వరుణ కృత బాధను పోఁగొట్టుచున్నాఁడు. (పై రెండు ఋక్కులు చతుర్థకాండ చతుర్థానువాకమునందే వ్యాఖ్యాతములు.)

9. అర్థము: ద్వాభ్యామ్=సవితృశబ్ద ఘటిత ఋక్కుల రెండింటిచేత, (ఉత్థానమ్=లేచుట,) ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠకొఱకు, (సంపద్యతే=సంపన్న మగుచున్నది.)

తాత్పర్యము: పూర్వోక్తము లయిన రెండు ఋక్కులను పఠించుటవలన ప్రతిష్ఠ యేర్పడుచున్నది. (ఇచట మంత్ర ద్వితయము ప్రశంసింపఁబడినది.)

10. అర్థము: "హే అగ్నే!=ఓ యగ్ని!, సఃత్వమ్=ఆ నీవు, రోదస్యోఃద్యావాభూములయొక్క, గర్భఃసన్=గర్భ మగుచు, (ఇదానీమ్=ఇప్పుడు,) జాతఃఅసి=పుట్టినవాఁడ వగుచున్నావు," ఇతి=అని, ఆహ="స జాతో గర్భ" ఇత్యాది మంత్రము చెప్పినది. ఇమే వై=ఈ ద్యావా పృథువులే, రోదసీ=రోద శ్శబ్దాభిధేయములు. తయోఃఆ ద్యావాభూములయొక్క (మధ్యే=మధ్యమందు,) ఏషఃఅగ్నిఃఈ యగ్ని, యత్=ఏ కారణమువలన, గర్భఃగర్భము, (అసీత్=ఆయెనో,) తస్మాత్=ఆ కారణమువలన, ఏవమ్=ఈ విధముగ, ఆహ="స జాతో గర్భఃఅను మంత్రము చెప్పినది.

తాత్పర్యము: ఓ యగ్ని! అటువంటి నీవు ద్యావాభూములయొక్క గర్భ మగుచు నిప్పుడు పుట్టినవాఁడ వగుచున్నావు" అని "స జాతో గర్భఃఅను మంత్రము చెప్పినది. ఈ యగ్ని ద్యావాభూముల మధ్యమున పుట్టుటచే గర్భ మగుటవలన, అగ్ని ద్యావాభూములయొక్క గర్భమని చెప్పినది. (కావున మంత్రము యుక్తముగానే చెప్పినది. "స జాతో గర్భఃఇత్యాది మంత్రముయొక్క ప్రథమ పాదమునందుఁ జెప్పఁబడిన ద్యావాభూమీ గర్భత్వము ఇచట విశదీకరింపఁబడినది.)

11. అర్థము: హే అగ్నే!=ఓ యగ్ని!, త్వమ్=నీవు, ఓషధీషుఓషధులందు, విభృతఃవిశేషముగ పోషింపఁబడినవాఁడవై, చారుఃమిక్కిలి పటుత్వము కలవాఁడవు, అసిఅగుచున్నావు" ఇతి=అని, ఆహ="స జాతో గర్భో అసి"త్యాది మంత్రము ద్వితీయ పాదము చెప్పినది. యదా=ఎప్పుడు, ఏతమ్=ఈ యగ్నిని, (ఓషధయఃఓషధులు), విభరన్తివిశేషముగఁ పోషించుచున్నవో, అథఅప్పుడు, (ఏషఃఈ యగ్ని,) చారుతరఃపటుతరుఁడు, భవతి హిఅగుచున్నాఁడు కదా!

తాత్పర్యము: ఓ యగ్నీ! నీవు ఓషధులందు విశేషముగ పోషింపఁబడినవాఁడవై, మిక్కిలి పటుత్వము కలవాఁడ వగుచున్నావని "ప జాతో గర్భో భవసీ"త్యాది మంత్రముయొక్క ప్రథమ పాదమునందుఁ చెప్పఁబడినది. జఠరమునందుఁ ప్రవేశించిన ఓషధులు జఠరాగ్నిని విశేషముగ పోషించుటవలన ఆ యగ్ని మిక్కిలి పటుత్వము కలిగియుండును కదా! (పూర్వోక్త మంత్ర ద్వితీయపాదమునందలి "విభృతశ్చారుతరుః" అను పదములకు నిత్య నైమిత్తిక భావముచే అన్వయము చూపఁబడినది.)

12. అర్థము: "హే అగ్నే!=ఓ యగ్నీ!, (త్వమ్=నీవు,) మాతృభ్యః అధి=తల్లులైన ఓషధులకొఱకు, కనిక్రత్=అధికముగ అఱచుచు, ప్రగాః=ప్రకర్షముగ పొమ్ము;" ఇతి=అని, ఆహ=పూర్వోక్త మంత్ర చతుర్థపాదము చెప్పినది. ఓషధయః=ఓషధులు, అస్య=ఈ యగ్నికి, మాతరః వై=తల్లులే. తాభ్యః ఏవ=ఆ తల్లులయిన ఓషధులకొఱకే, ఏనమ్=ఈ యగ్నిని, ప్రచ్యావయతి=(అధ్వర్యుఁడు) ప్రకర్షముగ పంపుచున్నాఁడు. (ఓషధులు జఠరాగ్నిజనకము లగుటచే అవి అగ్నికి తల్లులుగా వర్ణింపఁబడినవి. శిశువు రోదించుచు తల్లిదగ్గఱకు పోవువిధముగ అప్పుడు పుట్టిన అగ్ని శిశువువంటివాఁడు కావున అట్టి శిశువై వ అగ్నిని తల్లులైన ఓషధులయొద్దకు పొమ్మని అధ్వర్యుఁడు చెప్పుటవలన లోకపు తీరు ఇచట చెప్పఁబడినది.) కనుకనే మున్ముందు "ఓషధయః ప్రతిగృహ్ణీతా" అను మంత్రముచే ఓషధులందు అగ్నిస్థాపనము విధింపఁబడ నున్నది.)

13. అర్థము: "హే గర్దభ!=ఓగర్దభమా! త్వమ్=నీవు, స్థిరః=చలన రహితమవు, వీడ్వఙ్గః=దృఢ శరీరము కలదానవును, భవ=అగుము," ఇతి=అనుమంత్రముచే, గర్దభే=గర్దభమునందు, ఆసాదయతి=అగ్నిరూప మృత్తును ఉంచవలెను. ఏతయా=ఈ ఋక్కుచేత, స్థేమ్నే=స్థైర్యముకొఱకు, ఏనమ్=ఈ మృద్రూపాగ్నిని, సన్నహ్యతి=బాగుగ బంధించవలెను. (గర్దభః=గాడిద.)

తాత్పర్యము: భూమిని త్రవ్వి మట్టితీసిన ప్రదేశమునుండి ఆ మట్టిని యజ్ఞభూమికి (తెచ్చుటకై గర్దభముపై నుంచి క్రిందపడకుండునట్లు అధ్వర్యుఁడు ఆ మృద్రూపాగ్నిని గట్టిగా కట్టవలెనని ఈ బ్రాహ్మణవాక్యము వివరించుచున్నది. ఈ తంత్రము జరుపునపుడు "స్థిరో భవ వీడ్వఙ్గ" ఇత్యాది ఋక్కును పఠించవలెను.

14. అర్థము: గర్దభేన=గర్దభముచేత, సంభరతి=అగ్నిమృత్తును బాగుగ వహింపఁజేయవలెను. తస్మాత్=ఆ కారణమువలన, గర్దభః=గార్దభము, పశూనామ్=పశువులలో, భారభారితమః=ప్రౌఢ (అత్యధిక) భారమును వహించునది.

తాత్పర్యము: పూర్వోక్త మయిన అగ్నిమృత్తును గాడిదపై నుంచవలెను కావున పశువులలో గాడిద అత్యధిక భారమును మోయునది. (మట్టిని గాడిదపైనుంచి మోయించుట యిచట ప్రశంసింపఁబడినది.)

15. అర్థము: గర్దభేన=గాడిదచేత, సంభరతి=మోయింపఁజేయవలెను. తస్మాత్=ఆ కారణమువలన, గర్దభః అపి=గర్దభము కూడ, అనాలేశేపి=అల్పమైన అన్నమున్నను, అన్యాన్ పశూన్=అన్య పశువులను, అతి=అతిక్రమించి, మేద్యతి=మేదస్వి (బలము కలది) అగుచున్నది. అనేన=ఈ గర్దభముచేత, అర్కమ్=అర్చనీయమైన, అన్నమ్=అన్న హేతువైన మృత్తును, సంభరతి హి=వహింపఁజేయుచున్నాఁడు కదా!

తాత్పర్యము: గాడిదచేత అగ్నిమృత్తును వహింపఁజేయవలెను. అధ్వర్యుఁడు ఈ గాడిదచేత అర్చనీయమైన అన్న హేతు మృత్తును వహింపఁజేయుటవలన తాను తినునట్టి అన్నము అల్పమైనను బలీవర్దాది పశువులకంటె బలీయమైనది. (అనా శబ్దము వర్ణవికారముచే అన్నవాచకము. గాడిద ఎండిన తృణాదికమును తినియే జీవించుచున్నది. కాని బలీవర్దాదులవలె అప్పుడప్పుడు ఘృతతైలాది పానమును గాని, చణక కులిత్థాది భాద్య భక్షణము కాని అది చేయుట లేదు. అయినను అది బలీయమైనది. ఈ బలము గాడిదకు యజ్ఞాది కర్మలందు అన్న

హేతువై న మృత్తును మోయుటవలన కలుగుచున్నది. ఈ మృత్తును యజ్ఞమునందు ఉపయోగించుటవలన యజ్ఞము సంపూర్ణ మగుచున్నది. ఆ యజ్ఞమువలన అన్నము లభించుచున్నది. ఈ విధముగ ఈ మృత్తు వరంపరచే అన్న హేతు వగుచున్నది. ఇచట ప్రకారాంతరముగ గర్దభ భారవాహిత్వము ప్రశంసింపఁ బడినది.)

16. అర్థము: గర్దభేవ=గర్దభముచేత, సంభరతి=(మృత్తును) వహింపఁజేయవలెను. హి=ఏ కారణమువలన, అగ్నిఃఅగ్ని, అస్య=ఈ గర్దభముయొక్క, యోనిమ్=ప్రజోత్పాదన సామర్థ్యమును, నిర్దహతి=నిశ్శేషముగ దహించు చున్నాఁడో, తస్మాత్=ఆ కారణమువలన, గర్దభఃగర్దభము, ద్విరేతాఃసన్=రండు రేతస్సులు కలదగుచును, (అస్య=దీనికి) పశూనామ్=పశువులలో, కనిష్ఠమ్=కనిష్ఠమైన విలువ గల సంతానము, ప్రజాయతే=పుట్టు చున్నది.

తాత్పర్యము: గర్దభముచేత మృత్తును వహింపఁజేయవలెను. దీనిపై నున్న మృద్రూపాగ్ని దీనియొక్క ప్రజోత్పాదన సామర్థ్యమును నిశ్శేషముగ దహించుచున్నది. కావున గాడిద తన రేతస్సును కంచరగాడిద రేతస్సును (రెండు రేతస్సులను) కలిగియున్నను పశువులలో అత్యల్పమైన విలువ గల సంతానము దీనికిఁ గలుగు చున్నది. అశ్వాది పశువులకున్న బహుమూల్యము గర్దభమున కుండదని భావము. ఇచట గర్దభముయొక్క భారవాహిత్వము మఱియొకరీతిగ ప్రశంసింపఁబడినది. ఇచట కనిష్ఠోత్పాదనము నిందా హేతువైనను అగ్నిరూప మృత్తును భరించుట హేతువు కావున ప్రశంసయే వ్యక్త మగుచున్నది.

17. అర్థము: (యదా=ఎప్పుడు, అయమగ్నిఃఈ యగ్ని, గర్దభమ్=గర్దభమును, ఆరోహతి=అధిష్ఠించుచున్నాఁడో,) ఏతర్హి=ఈ కాలమునందు, ఏషఃఈ యగ్ని, ప్రజాసు వై=ప్రజలయందే, ఆరూఢఃఅధిష్ఠించినవాఁడు. (తతఃఅందువలన,) సఃఆ యగ్ని, శుచా=సంతాపముచేత, ప్రజాఃప్రజలను, ప్రదహఃదగ్ధులనుగాఁ జేయుటకు, ఈశ్వరఃసమర్థుఁడు. (అతఃఇందువలన,) "ప్రజాభ్యఃప్రజలకొఱకు, హే అగ్నే!ఓ యగ్నీ!, శివఃభవశాంతుఁడవు కమ్ము" ఇతిఅని, ఆహ='శివో భవే'త్యాది మంత్రము చెప్పినది. (తేన=శాంతుఁడవు కమ్ము అను ఆ ప్రార్థనచేత) ప్రజాభ్యఃఏవ=ప్రజలకొఱకే, ఏనమ్=ఈ యగ్నిని, (అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) శమయతి=శాంతునిఁ జేయుచున్నాఁడు.

తాత్పర్యము: మృద్రూపాగ్ని గర్దభముపై నధిరోహించిన కాలమున ఈ యగ్ని ప్రజలలోనే అధిష్ఠించినవాఁ డగుచున్నాఁడు. ఎట్లనఁగా– గర్దభము మనుష్యునివలె చేతన మగుటచేతను, ప్రజాపతినుండి ఉద్భవించుటచేతను, గర్దభము ప్రజాంతఃపాతి యగుచున్నది. అట్టి ప్రజాంతఃపాతియగు గర్దభము నధిరోహించిన అగ్ని ప్రజల నధిరోహించి నట్లే యగును. ప్రజ నధిరోహించిన యగ్ని ప్రజలను సంతాపముచే దగ్ధులను జేయుటకు సమర్థుఁ డగు చున్నాఁడు. అందువలన 'ఓ యగ్నీ! ప్రజలకొఱకు శాంతుఁడవు కమ్ము' అని ప్రార్థించుటచేత అధ్వర్యుఁడు ఈ యగ్నిని ప్రజలకొఱకు శాంతింపఁజేసినవాఁ డగుచున్నాఁడు.

18. అర్థము: "హే అఙ్గిరఃఅంగసౌష్ఠవము గల ఓ యగ్నీ!, త్వమ్=నీవు, మానుషీభ్యఃమనూత్పాదితులయిన, ప్రజాభ్యఃప్రజలకొఱకు, శివఃశాంతుఁడువు, భవకమ్ము" ఇతిఅని, ఆహ="శివో భవే"త్యాది మంత్రము చెప్పినది. ప్రజాఃప్రజలు, మానవ్యఃహిమనూత్పాదితులు కదా!

తాత్పర్యము: "అంగసౌష్ఠవము కల ఓ యగ్నీ! నీవు మనూత్పాదితులయిన ప్రజలకొఱకు శాంతుఁడవు కమ్ము" అని "మానుషీభ్యఃఅను విశేషణము మనూత్పాదిత మృగగవాది సమస్త ప్రజావిషయమును విషయమును ఈ బ్రాహ్మణ వాక్యము తెలియఁజేయుచున్నది ("మానుషీభ్యఃఅను విశేషణము "శివో భవ ప్రజాభ్యఃఇత్యాది ఋక్కుయొక్క ద్వితీయపాదమునందలిది).

19. అర్థము: "హే అఙ్గిరఃఓ అంగసౌష్ఠవము కల అగ్నీ!, త్వమ్=నీవు, ద్యావాపృథివీ అభి=ద్యావాభూముల నభిలక్షించి, మా శుచఃసంతాపమును జేయకుము. అన్తరిక్షమ్ అభి=అంతరిక్షము నభిలక్షించి, మా శుచఃసంతాపమును జేయకు. వనస్పతీన్ అభి=వృక్షముల నభిలక్షించి, మా శుచఃసంతాపమును జేయకు" ఇతి=అని, ఆహ="శివో భవే"త్యాది మంత్ర ద్వితీయార్ధభాగము చెప్పినది. (అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) ఏనమ్=ఈ యగ్నిని, ఏభ్యఃలోకేభ్యఃఏవఈ లోకములకొఱకే, శమయతిశమింపఁజేయుచున్నాఁడు.

తాత్పర్యము: "ఓ యగ్నీ! నీవు ద్యావాభూములకు అంతరిక్షమునకు వృక్షములకు సంతాపమును గలుగఁజేయకుమని" "శివో భవే"త్యాది మంత్ర ద్వితీయార్ధభాగమునందుఁ జెప్పఁబడినది. ఇది అధ్వర్యుని ప్రార్థన. ఈ మంత్రముయొక్క ప్రథమార్ధభాగమునందు చేతనముల విషయమున శాంతిని గోరినట్లే అధ్వర్యుఁడు ఈ ద్వితీయార్ధమునందు అచేతనముల విషయమునఁగూడ శాంతిని గోరుచున్నాఁడను విషయమును ఈ బ్రాహ్మణము సూచించుచున్నది.

20. అర్థము: వాజీఈ యశ్వము, కనిక్రత్=సంతోషముతో హేషాశబ్దము చేయుచు, పైత్రు=ప్రథమమున పోవుఁగాక. ఇతి=అని, ఆహ="పైత్రు వాజీ"త్యాది మంత్రము చెప్పినది. ఏషఃఇది, వాజీ హి=అశ్వము కదా!

తాత్పర్యము: ఈ యశ్వము సంతోషముతో హేషాశబ్దము చేయుచు ముందుఁబోవుఁగాక అని 'పైత్రు వాజీ'త్యాది మంత్రము చెప్పినది. ఈ మంత్రమునందలి 'వాజి' శబ్దమునకు అశ్వ మర్థమని యీ బ్రాహ్మణము స్పష్టపఱచుచున్నది. హి శబ్దము లోకప్రసిద్ధిని దెలియఁజేయుచున్నది.

21. అర్థము: 'రాసభఃగర్దభము, నానదత్=సంతోషముతో ధ్వనిచేయుచు, పత్వా=గమన స్వభావముకలదై, పురీష్యమ్=దాహకుఁడైన అగ్నిని, భరన్నపి=వహించుచున్నదైనను, ఆయుషఃపురాతన ఆయువుకంటె ముందు, (అపమృత్యువుచే) మా పాదిమరణించకుండుఁగాక.' ఇతి=అని, ఆహ="పైత్రు వాజీ"త్యాది మంత్ర ద్వితీయ పాదము చెప్పినది. ఋషయఃఋషులు, ఏతమ్=ఈ గర్దభమును, రాసభఃఇతి=రాసభమని, అవదన్హి=చెప్పిరి కదా!

తాత్పర్యము: 'పైత్రు వాజీ'త్యాది మంత్ర ద్వితీయ పాదమునందు గర్దభ శబ్దమును విడిచి రాసభశబ్దమును ప్రయోగించుటకుఁ గల కారణము ఋషులు గర్దభమును రాసభమని వ్యవహరించుటయే యని ఈ బ్రాహ్మణము వివరించినది. ఈ రాసభము దాహకుఁడైన అగ్నిని భరించుచున్నను సంతోషముతో ధ్వనిచేయుచు గమన స్వభావము కలదియై అపమృత్యువుచే మరణించకుండుఁగాక అని ద్వితీయ పాదాదికమునకు తాత్పర్యము.

22. అర్థము: "పురీష్యమ్ అగ్నిమ్=దాహకుఁడైన అగ్నిని, భరన్నపి=వహించుచున్నను" ఇతి ఆహ=అని "పైత్రువాజీ" త్యాది మంత్ర తృతీయపాదము చెప్పినది. ఏషఃఈ గర్దభము, అగ్నిమ్=అగ్నిని, భరతి హి=భరించుచున్నది కదా!.

తాత్పర్యము: ఈ గర్దభము దాహకుఁడైన అగ్నిని భరించుచున్నను అని "పైత్రు వాజీ" అను మంత్ర తృతీయ పాదమునందుఁ జెప్పఁబడినది. దాహకాగ్నిని ఈ గార్దభము వహించుచున్నదను విషయము లోకప్రసిద్ధమని ఈ బ్రాహ్మణము వివరించుచున్నది.

23. అర్థము: "ఆయుషఃపురాస్వకీయమైన ఆయువుకంటె ముందుగా, మాపాదిమరణించకుండుఁగాక". ఇతి=అని, ఆహ="పైత్రు వాజీ"త్యాది మంత్ర చతుర్థ పాదము చెప్పుటచేత, (అధ్వర్యుఃఅధ్వర్యుఁడు), అస్మిన్=ఈ గర్దభమునందు, ఆయురేవఆయువునే, దధాతిపోషించుచున్నాఁడు. తస్మాత్=ఆ ఆయుఃప్రార్థన వలన,

గర్భభఃగర్భము, సర్వమ్ ఆయుఃసమగ్రమైన (సంపూర్ణమైన) ఆయువును, ఏతిపొందుచున్నది. తస్మాత్అందువలన, గర్భభేగర్భభము, ఆయుషఃపురాఆయువుకంటె ముందుగా, ప్రమీతేమరణిం చిన దగుచుండఁగా, బిభ్యతిప్రజలు భయపడుచున్నారు.

తాత్పర్యము: "ఈ గర్భభము స్వకీయమైన ఆయువుకంటె ముందుగా మరణించకుండుఁగాక" అని "పైత్రువాజీ"త్యాది మంత్ర చతుర్థపాదమునందు అధ్వర్యుఁడు అగ్ని వహన ప్రయుక్తాపమృత్యు పరిహారమునకై ఆయుష్ప్రార్థ నను చేయుటచే గర్భభమునందు ఆయువును స్థాపించుచున్నాఁడు. ఆ ఆయుఃప్రార్థనవలన గర్భభము సంపూర్ణాయువును పొందుచున్నది. లోకమునందు సామాన్యముగా గార్భభము విధిలిఖితమైన ఆయుఃపరిసమాప్తికంటె ముందే అపమృత్యువుచే మరణించినచో ప్రజలు ఈ యకాల మరణమును జూచి ఉత్పాతము వచ్చినదని భయపడుచుందురు. ఇప్పుడు ప్రజలు ఆట్టి భయమును పొందరని భావము.

24. అర్థము: "వృషావీర్య సేచన సమర్థమైన (అపత్యోత్పాదన సమర్థమైన) గర్భభము, వర్షణమ్ఫలము నభివర్షించునట్టి, అగ్నిమ్అగ్నిని, భరన్వహించుచు, (గచ్ఛతుపోవుఁగాక)" ఇతిఅని, ఆహ"వృషాఽగ్నిం వృషణం భర"న్నిత్యాది మంత్రము చెప్పినది. ఏషఃఈ గర్భభము, వృషా హివీర్యసేచక మైనది కదా! అగ్నిఃఅగ్ని, వృషాఫలమును వర్షించువాఁడు.

తాత్పర్యము: "వృషాఽగ్నిం వృషణం భర"న్నిత్యాది మంత్రముయొక్క ప్రథమ పాదమునందు గర్భభమునకు అపత్యో త్పాదకత్వముచే వృషత్వమును, అగ్నికి ఫలాభివర్షకత్వముచే వృషత్వమును ప్రసిద్ధమైనవని ఈ బ్రాహ్మణము చెప్పుచున్నది.

25. అర్థము: అపామ్మేఘస్థము లయిన జలములకు, గర్భమ్విద్యుద్రూపమున నుండుటచే గర్భభూతుఁడును, సముద్రి యమ్సముద్ర మధ్యమున బడబాగ్ని రూపమున నుండుటచే సముద్ర సంబంధియునగు, అగ్నిమ్అగ్నిని, భరన్వహించుచు, (ఏషఃఈ గర్భభము), గచ్ఛతుపోవుఁగాక" ఇతిఅని, ఆహ"అపాం గర్భ" మిత్యాది ద్వితీయ పాదము చెప్పినది. అగ్నిఃయత్అగ్నియనునతఁడు ఎవఁడు కలఁడో, ఏషఃఈ యగ్ని, అపాంగర్భఃహిజలములకు గర్భము కదా!

తాత్పర్యము: "వృషాఽగ్నిం వృషణ మిత్యాది మంత్రముయొక్క ద్వితీయ పాదము అగ్నిని జలములకు గర్భముగాఁ జెప్పినది. అగ్ని మేఘస్థ జలముల మధ్యమున విద్యుద్రూపముగను, సముద్రమున బడబాగ్ని రూపము గను ఉండుటచే అగ్ని జలములకు గర్భమను విషయము ప్రసిద్ధమే అని యీ బ్రాహ్మణము వివరించుచున్నది.

26. అర్థము: "హే అగ్నే!ఓ యగ్నే!, వీతయేప్రజననాద్యర్థము. ఆయాహిరమ్మ" ఇతిఅని"అగ్న ఆయాహి వీతయే" అను మంత్రభాగముయొక్క అర్థము. ఇమౌ లోకౌఈ ద్యావాపృథివీ లోకములు, వ్యైతాం హివిడిపోయినవి కదా! "అగ్న ఆయాహి వీతయ" ఇతి యత్ ఆహ"ఆగ్న ఆయాహివీతయే" అని యే మంత్రము ఏది చెప్పెనో, తత్అది, అనయోఃఈ ద్యావాభూములయొక్క, వీత్యైవిడిపోవుటకై, భవతిఅగుచున్నది.

తాత్పర్యము: "వృషాఽగ్నిం వృషణ మి"త్యాది మంత్రముయొక్క తృతీయ పాదమునందలి "వీతయే" అను శబ్దము అగ్ని ప్రజననముకై వివక్ష చేయఁబడినది. ద్యావాభూముల వియోగము అగ్నిజననముకై యేర్పడినదని భావము. (పూర్వము ద్యావాభూములు రెండును ఏకీభావమును జెంది, తరువాత ఎప్పుడు విడిపోయినవో, అప్పుడు ఆ ద్యావాభూముల మధ్యమున అగ్ని యుద్భవించుటకై ఓ యగ్నే! ద్యావాభూముల వియోగము నకై రమ్మ అను నభిప్రాయముచేత అగ్ని కృత ప్రజననాది వ్యాపారమున కవకాశము నిచ్చుటకై అవి వియుక్తము లైనవి కావున, ఈ మంత్రము ప్రజననమునకై అగ్న్యాగమనమును జెప్పుచు అట్టి యవకాశము నిచ్చునట్టి ద్యావాభూముల వియోగమునకై సంపన్న మగుచున్నది.

27. అర్థము: ఏషఃఈ యగ్ని, ఆయతనాత్=స్వకీయ (ఖనన) స్థానమునుండి, ప్రచ్యుతఃవై=విశేషముగ కదలెను కదా, (ప్రకర్షముగ జాతినది, స్థాన భ్రష్ట మైనది). సఃఆ యగ్ని, ప్రతిష్ఠామ్=ప్రతిష్ఠను (ప్రకృష్ట స్థితిని), అగతఃపొందనివాఁడై, ఏతర్హి=ఈ సమయమునందు, అధ్వర్యుం చ=అధ్వర్యుని, యజమానం చ=యజమానుని గూడ, (హన్తుమ్=చంపుటకు), ధ్యాయతి=ఆలోచించుచున్నాఁడు. "ఋతగ్ం సత్యమ్" ఇతి ఆహ="వృషాఽగ్నిం వృషణం భర"న్నిత్యాది మంత్రభాగము, ఋతము, సత్యము అని చెప్పినది. ఇయం వై=ఈ భూమియే, ఋతమ్=ఋతశబ్దాభిధేయము, అసౌ=ఈ స్వర్గము, సత్యమ్=సత్య పదాభిధేయము. (ఏవం సతి=ఇట్లు కాఁగా, అధ్వర్యుఃఅధ్వర్యుఁడు), అనయోఃఏవ=ఈ పృథివ్యాకాశములందే, ఏనమ్=ఈ యగ్నిని, ప్రతిష్ఠాపయతి=ప్రతిష్ఠింపఁజేయుచున్నాఁడు. అధ్వర్యుఃఅధ్వర్యుఁడు, ఆర్తిమ్=దుఃఖమును, నార్ఛతి=పొందుటలేదు. యజమానఃయజమానుఁడు, ఆర్తిమ్=దుఃఖమును, నార్ఛతి=పొందుటలేదు.

తాత్పర్యము: ఈ యగ్ని స్వకీయ ఖనన ప్రదేశమునుండి కదలింపఁబడినవాఁడై (ఇతర స్థలమునం దెచ్చుటను) ప్రకృష్ట మైన ఉనికిని పొందలేదు, ఇట్టి సమయమునందు ఆ యగ్ని కుపితుఁడై అధ్వర్యు యజమానులను చంపుట కాలోచించును. ఆ ప్రమాదము తొలఁగుటకై "వృషాఽగ్నిం వృషణ" మిత్యాది మంత్ర చరమభాగము నందు "ఋతగ్ం సత్యమ్" అని చెప్పఁబడినది. అనఁగా— ఈ భూమియే ఋతశబ్దార్థము. ఈ స్వర్గము సత్య శబ్దార్థము. కావున మంత్ర చరమభాగమున ఋత సత్య శబ్దములు ప్రయుక్తము లగుటచే అధ్వర్యుఁడు ఈ యగ్నిని పృథివీ స్వర్గములందు స్థాపించినవాఁ డగుచున్నాఁడు. అగ్ని తనకు స్థానము కల్పిత మగుటచే అధ్వర్యుని గాని, యజమానుని గాని నశింపఁజేయఁడు. (అవశ్యముగ సంభవించునట్టి కృష్ట్యాది ఫలమునకు హేతు వగుటచే పృథివికి ఋతత్వము సిద్ధించుచున్నది. అవశ్యము సంభవించునట్టి కర్మ ఫలమునకు హేతు వగుటచే స్వర్గమునకు సత్యత్వము సిద్ధించుచున్నది. ఋత సత్య శబ్దముల తాత్పర్యము ఇచటఁ జూపఁబడినది. బ్రాహ్మణము నమసరించి ఇచట ఋత సత్య శబ్దములచే భూమి స్వర్గములు వివక్ష చేయఁబడినవి.)

28. అర్థము: అగ్నిఃఉపనద్ధఃయత్=ఏ యగ్ని కృష్ణాజినమునందు బంధింపఁబడినవాఁడో, ఏషఃఈ యగ్ని, వరుణఃవై=వరుణుఁడే యై, యజమానమ్ అభి ఏతి=యజమాను నభిలక్షించి, (బాధించుటకు) వచ్చుచున్నాఁడు. (అతఃఇందువలన), శాన్త్యై=(అగ్నియొక్క)శాంతికొఱకు, "ఏతమ్=ఈ, అగ్నిమ్=అగ్నిని, హే ఓషధయఃఓ ఓషధులారా!, ప్రతిగృహ్ణీత=స్వీకరింపుఁడు" ఇతి=అని, ఆహ=ఓషధయఃప్రతిగృహ్ణీత" అను మంత్రము చెప్పినది.

తాత్పర్యము: కృష్ణాజినమునందు త్రాటిచే బంధింపఁబడిన అగ్ని బంధకమైన వరుణ పాశమువంటి త్రాటితోఁ గూడియుండుటచే వరుణుఁడే యగుచు యజమానునుద్దేశించి బాధించుటకు వచ్చుచున్నాఁడు. అందువలన ఆ యగ్ని శాంతికై ఈ మంత్రముచే ఓషధి ప్రతిగ్రహము చెప్పఁబడినది. "ఓ ఓషధులారా! మీచే పరిశ్రితమైన ఈ ప్రదేశమునందు మీ కభిముఖముగా వచ్చుచున్న శాంతుఁడైన ఈ యగ్నిని స్వీకరించుఁడు అని "ఓషధయఃప్రతిగృహ్ణీత" అను మంత్ర పూర్వభాగమునకు తాత్పర్యము. ఇది ఓషధి ప్రతిగ్రహ ప్రార్థన. ఈ ప్రార్థనకు కారణము ఈ బ్రాహ్మణమునందు చూపఁబడినది.

29. అర్థము: రక్షసామ్=రాక్షసులయొక్క, అవహత్యై=వినాశముకొఱకు, అయం చ అగ్నిఃఈ యగ్నియు, విశ్వాఃఅరాతీఃఅమతీఃశత్రు సమానములైన సమస్త రోగజన్య బాధలను, వ్యస్యన్=పరిహరించుచు, యుష్మాసు=మీయందు, నిషీదన్=ఉపవిష్టుఁడగుచు, నఃమా యొక్క, దుర్మతిమ్=ప్రమాదాలస్యాది యుక్తమైన బుద్ధిని, అపహనత్=పోఁగొట్టుఁగాక," ఇతి=అని, ఆహ=పూర్వ మంత్రమునొక్క ఉత్తరార్ధము చెప్పినది.

తాత్పర్యము: రాక్షసుల నాశనముపకై "శత్రు సమానములయిన రోగజన్య సర్వబాధలను ఈ యగ్ని పరిహరించుచు ఓషధులందు ఉపవిష్టుఁడై మా దుర్మతిని పోఁగొట్టుఁగాక" అని పూర్వ మంత్రముయొక్క ఉత్తరార్ధము

చెప్పినది. మంత్ర తృతీయపాదమునందలి 'అరాతి' పదముచే రాక్షసులు సూచితులని యీ బ్రాహ్మణము వివరించినది.

30. అర్థము: ప్రతిష్ఠిత్యై-అనుష్ఠాన ప్రతిష్ఠకొఱకు "నిషీదన్నో అవదుర్మతిగ్ం హనత్" ఇతి-ఈ యగ్ని మీయం దువ విష్టఁడై మాయొక్క దుర్మతిని పోఁగొట్టుఁగాక" అని, ఆహ-పై మంత్ర చతుర్థపాదము చెప్పినది.

తాత్పర్యము: దుర్బుద్ధి పరిహారము అనుష్ఠాన ప్రతిష్ఠకొఱకని యీ బ్రాహ్మణము తెలియఁజేయుచున్నది. మంత్రార్థము 28, 29 బ్రాహ్మణవాక్యములందు సంపూర్ణముగ వ్రాయఁబడినది.

31. అర్థము: "హే ఓషధయః-ఓ ఓషధులారా!, ఏనం ప్రతి-ఈ యగ్నిని గూర్చి, మోదధ్వమ్-హృష్టులు కండు," ఇతి-అని, ఆహ-"ఓషధయః ప్రతిమోదధ్వ" మిత్యాది మంత్రము చెప్పినది. ఓషధయః-ఓషధులు, అగ్నేః-అగ్నికి, భాగధేయం వై-భాగ్యమే, (అతః-ఇందువలన) తాభిరేన-ఆ ఓషధులచేతనే, (అధ్వర్యుః-అధ్వర్యుఁడు), ఏనమ్-ఈ యగ్నిని, సమర్ధయతి-సమృద్ధుని చేయుచున్నాఁడు.

తాత్పర్యము: "ఓ ఓషధులారా! ఈ యగ్నిని గూర్చి మీరు సంతుష్టులు కండు" అని "ఓషధయః ప్రతియోదధ్వమ్" ఇత్యాది మంత్రము చెప్పినది. ఓషధులు అగ్నియొక్క భాగ్యము కావున అధ్వర్యుఁడు ఆ ఓషధులచేతనే ఈ యగ్నిని సమృద్ధుని చేయుచున్నాఁడు. ఓషధి ప్రతిమోద ప్రార్థనచే జాతరాగ్ని సమృద్ధి కలుగునని యీ బ్రాహ్మణము తెలియఁజేయుచున్నది. ఓషధి స్థాపనముచే అగ్నిద్వయ సమృద్ధి కలుగుచున్నది.

32. అర్థము: పుష్పావతీః-ప్రశస్తపుష్పములు కలవియు, సుపిప్పలాః-శోభన ఫలోపేతములునై న, ఓషధయః-ఓషధులారా!, ఇతి-అని, ఆహ-పై మంత్రము చెప్పినది. తస్మాత్-శోభన ఫలోపేతములైన ఓషధులని చెప్పుట వలన, ఓషధయః-ఓషధులు, ఫలం గృహ్ణన్తి-స్వకాలమునందు సంపూర్ణ ఫలమును గ్రహించుచున్నవి.

తాత్పర్యము: పై మంత్రముయొక్క ద్వితీయ పాదమునందు ఓషధి పదమునకు పుష్పావతీః, సుపిప్పలాః- అను విశేషణములు ఉపయోగింపఁబడినవి. అనఁగా ఓషధులు మంచి ఫలములతోఁ గూడియున్నవని చెప్పుటవలన ఓషధులు తమ సమయమున మంచి ఫలములను గ్రహించుచున్నవని తాత్పర్యము. ఇచట 'సుపిప్పల' శబ్ద తాత్పర్యము వివరింపఁబడినది.

33. అర్థము: "హే ఓషధయః-ఓషధులారా!, అయమ్ అగ్నిః-ఈ యగ్ని, వః-మీకు, ఋత్వియః-ఋతుకాలీనమైన, గర్భః (భూత్వా)-గర్భమై, ప్రత్నమ్-పురాతనమైన, సధస్థమ్-గర్భయోగ్య స్థానమును, ఆసదత్-పొందెను." ఇతి-అని, ఆహ-"ఓషధయః ప్రమోదధ్వ" మిత్యాది మంత్ర ద్వితీయార్ధభాగము చెప్పినది. యాభ్యః ఏవ-ఏ ఓషధులనుండియే, ఏనమ్-ఈ యగ్నిని, (అధ్వర్యుః-అధ్వర్యుఁడు), ప్రచ్యావయతి-తొలఁగించినాఁడో, తాసు ఏవ-అ ఓషధులయందే, ఏనమ్-ఈ యగ్నిని, ప్రతిష్ఠాపయతి-ప్రతిష్ఠింపఁజేయుచున్నాఁడు.

తాత్పర్యము: "ఓ ఓషధులారా! ఈ యగ్ని మీకు ఋతుకాలిక గర్భమై పురాతన గర్భయోగ్య స్థానమును పొందెను" అని "ఓషధయః ప్రమోదధ్వ" మిత్యాది మంత్ర ద్వితీయార్ధభాగము చెప్పినది. ఈ యగ్ని మృత్తుకొఱకు వ్రవ్విన భూమియందు పూర్వము పుట్టిన ఏ యోషధులనుండి ఈ యగ్నిని కదలించెనో, అధ్వర్యుఁడు ఆ యోషధులందే ఈ యగ్నిని ప్రతిష్ఠించినవాఁ డగుచున్నాఁడు. పైమంత్రమునందలి "సధస్థ మాసదత్" అను పదముల తాత్పర్యము ఇచట వివరింపఁబడినది.

పంచమానువాకము సమాప్తము.

## అథ వఞ్చమకాణ్డే ప్రథమ ప్రపాఠకే షష్ఠోఽనువాకః।

మూలము: [1]వారుణో వా అగ్నిరుప నద్ధో విపాజసేతి విస్రగ్ంసయతి సవితృప్రసూత ఏవాస్య విషూచీం వరుణమేనిం విసృజ [2]త్యప ఉపసృజత్యాపో వై శాన్తాః శాన్తాభిరేవాస్య శుచగ్ం శమయతి [3]తిసృభి రుపసృజతి త్రివృద్వా అగ్నిర్వాసానేవాగ్నిస్తస్య శుచగ్ం శమయతి [4]మిత్రః సగ్ంసృజ్య పృథివీమిత్యాహ మిత్రో వై శివో దేవానాం తేనైవ (౧) ఏనగ్ం సగ్ంసృజతి శాన్త్యై [5]యద్ధ్రి ష్యాణాం పాత్రాణాం కపాలైః సగ్ంసృజే ద్ధ్రిష్యాణి పాత్రాణి శుచాఽర్పయే దర్మకపాలైః సగ్ంసృజత్యేతాని వా అనుపజీవనీయాని తాన్యేవ శుచాఽర్పయతి [6]శర్కరాభిః సగ్ంసృజతి ధృత్యా అథో శంత్వాయా [7]జలోమైః సగ్ం సృజత్యేషా వా అగ్నేః ప్రియా తనూ ర్యదజా ప్రియయైవైనం తనువా సగ్ంసృజత్యథో తేజసా [8]కృష్ణాజినస్య లోమభిః సమ్(ఽ)సృజతి యజ్ఞో వై కృష్ణాజినం యజ్ఞేనైవ యజ్ఞగ్ం సగ్ంసృజతి [9]రుద్రాః సంభృత్య పృథివీమిత్యాహైతా వా ఏతం దేవతా అగ్రే సమభరన్తాభి రేవైనగ్ం సంభరతి [10]ముఖస్య శిరోఽసీత్యాహ యజ్ఞో వై ముఖగ్ం స్తస్యైష తచ్ఛిరో యదుఖా తస్మాదేవ మాహ [11]యజ్ఞస్య పదే స్థ ఇత్యాహ యజ్ఞస్య హ్యేతే (౩)పదే అథో ప్రతిష్ఠిత్యై [12]ప్రాన్యాభి ర్యచ్ఛత్యన్వైనా ర్మన్త్రయతే మిథునత్వాయ [13]త్ర్యుద్ధిం కరోతి త్రయ ఇమే లోకా ఏషాం లోకానామాప్త్యై [14]ఛన్దోభిః కరోతి వీర్యం వై ఛన్దాగ్ంసి వీర్యేణైవైనాం కరోతి [15]యజుషా బిలం కరోతి వ్యావృత్త్యై [16]ఇయతీం కరోతి ప్రజాపతినా యజ్ఞముఖేన

సమ్మితాం [17]ద్విస్తనాం కరోతి ద్యావాపృథివ్యో ర్దోహాయ [18]చతుస్తనాం కరోతి పశూనాం దోహాయా [19]ష్టాస్తనాం కరోతి ఛన్దసాం దోహాయ [20]నవాశ్రిమభిచరతః కుర్యా త్త్రివృతమేవ వజ్రగ్ం సంభృత్య భ్రాతృవ్యాయ ప్రహరతి స్తృత్యై [21]కృత్యాయ సా మహీ ముఖామితి నిదధాతి దేవతాస్వేవైనాం ప్రతిష్ఠాపయతి ॥ 4 ॥ (తేనైవ లోమభిః సమేతే అభిచరత ఏకవిగ్ంశతిశ్చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే ప్రథమప్రపాఠకే షష్ఠోఽనువాకః ॥ ౬ ॥

## వేదార్థదీపిక

అవతారిక: మృత్తనన ప్రదేశమునందు త్రవ్విన అగ్నిమృత్తును యజ్ఞభూమికి తెచ్చుట పంచమానువాకమునందు వర్ణింపఁబడినది. ఈ షష్ఠానువాకమునందు ఉఖా నిర్మాణము చెప్పఁబడుచున్నది.

1. అర్థము: ఉపనద్ధఃకృష్ణాజినమునందు త్రాటిచే బంధింపఁబడిన, అగ్నిఃఅగ్ని, వారుణఃవైవరుణసంబంధియే. (ఏనమ్ఈ యగ్నిని, అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) "విపాజసా" ఇతివిపాజసా పృథునా" ఇత్యాది మంత్రముచేత, విస్రంసయతివిమోచనము చేయవలెను. (ఏవం కృతే సతిఇట్లు చేయఁగా) సవిత్ర ప్రసూతే ఏవప్రేరకుఁడైన వరమేశ్వరుని ప్రేరణము కలుగుచుండఁగనే, అస్యఈ యగ్నియొక్క, విషూచీమ్అంతటను ప్రసరించిన, వరుణమేనిమ్వరుణ సంబంధి పాశకృత బాధను, విసృజతివిమోచనము చేసినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: (చతుర్థకాండ ప్రథమ ప్రపాఠక గత పంచమానువాకమందలి మంత్రములకు ఈ షష్ఠానువాకమునందలి బ్రాహ్మణము వివరణాత్మకము. కావున "విపాజసా పృథునా" ఇత్యాది మంత్రముల కర్థ తాత్పర్యములు అచటనే వ్రాయఁబడినవి. ఇచట ఉదాహరింపఁబడిన ఆ మంత్రములు తావన్మాత్రమే అవసరమును బట్టి వ్యాఖ్యానించఁబడును.) కృష్ణాజినమునందు వరుణ పాశమువంటి త్రాటిచే బంధితుఁడైన అగ్ని వరుణ సంబంధియే యగుచున్నాఁడు. అట్టి యీ యగ్నిబంధనమును అధ్వర్యుఁడు "విపాజసా పృథునా" ఇత్యాది మంత్రమును పఠించుచు ఊడఁదీయవలెను. మంత్ర రహితముగ బంధనము నూడఁదీసినను, బంధనము విముక్తమగును. బంధవిమోచనముకొఱకే "విపాజసా" ఇత్యాది మంత్రము ప్రేరకుఁడైన వరమేశ్వరునిచే నిర్మిత మగుటచేతను సవిత్ర ప్రేరణము లేకుండ వరుణపాశ నివృత్తి కలుగకపోవుటచేతను, అధ్వర్యుఁడు సవిత్ర ప్రేరణము కలుగుచుండఁగనే అంతటను విస్తరించిన వరుణపాశ కృత బాధను పోఁగొట్టిన వాఁడగుచున్నాఁడు.

2. అర్థము: (అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) అపఃఉదకములను, ఉపస్పృజతి(అగ్ని పైని) చల్లవలెను. అపఃఉదకములు, శాన్తాఃవైశాంతియుతములే. (ఏవం కృతే సతిఇట్లు చేయఁగా, అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) శాన్తాభిఃఏవశాంతములైన ఉదకములచేతనే, అస్యఈ యగ్నియొక్క, శుచమ్శోకమును (దాహమును) శమయతిశమింపఁజేసినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు అగ్నిబంధనము నూఁదఁదీసిన పిమ్మట ఉదకముల నగ్నిపైని చల్ల వలెను. ఉదకములు శాంతి యుతములు కావున శాంతములైన ఉదకములచేతనే ఈ అగ్నియొక్క శోకమును (దాహమును) నివారించి నవాఁ డగును.

3. అర్థము: తిస్రభిః-"ఆపోహిష్ఠా" ఇత్యాది ఋక్కుల మూఁటిచేత, ఉపస్పృజతి-(పై మంత్రమునఁ జెప్పఁబడిన విధముగ) ఉదకములను చల్లవలెను. అగ్నిః-అగ్ని, త్రివృత్ వై-ఆహవనీయ గార్హపత్య దాక్షిణాగ్ని రూపమున త్రైగుణ్యము కలవాఁడే. అగ్నిః=అగ్ని, యావానేన=ఎంతటి పరిమితి కలవాఁడుగానే (ఉండెనో), తస్య-ఆ సమస్త సమష్టి స్వరూపుఁడైన అగ్నియొక్క, శుచమ్=శోకము (దాహము)ను, శమయతి-(అధ్వర్యుఁడు) శమింపఁజేయుచున్నాఁడు.

తాత్పర్యము: వరుణ పాశమువంటి త్రాటిచే కృష్ణాజినమునందు బంధింపఁబడిన అగ్నిని ఆ బంధనమునుండి విముక్తుని చేసిన సమయమున బంధనమువలనఁ గల్గిన తాపరూపమైన బాధను పోఁగొట్టుటకు అధ్వర్యుఁడు "ఆపో హిష్ఠా మయోభువః" ఇత్యాదులైన ఋక్కులను మూఁడింటిని వఠించుచు ఆహవనీయ గార్హపత్య దాక్షిణాగ్ని రూప త్రైగుణ్యోపేతుఁడైన అగ్నిపైని ఉదకములను చల్లవలెను. ఇచట అగ్ని త్రైగుణ్యోపేతుఁడు. ఋక్కులు మూఁడు. ఆ మూఁడు ఋక్కులచేతను ఉదకములను చల్లుటచే సమస్తాగ్నికి దాహశాంతి కలుగును. (ఈ బ్రాహ్మణము "ఆపో హిష్ఠా" ఇత్యాది ఋక్త్రయ వినియోగ విధాయకము. "ఆపో హిష్ఠేత్యాది" ఋక్కులు చతుర్థకాండమునందే వ్యాఖ్యాతములు.)

4. అర్థము: మిత్రః-మిత్రనామక దేవుఁడు, పృథివీమ్-విస్తృతమైన, భూమిమ్-మృత్తును, జ్యోతిషా-జ్యోతిశ్శబ్దోపలక్షితమైన అర్మకపాలాదికముతో కూడ, సంసృజ్య-బాగుగ కలిపి, అగ్నిమ్-అగ్నిని, సుజాతమ్-బాగుగ పుట్టిన వానినిగా (అకరోత్-చేసెను.)" ఇతి-అని, ఆహ-"మిత్రః సగ్ంసృజ్యే"త్యాది మంత్రము చెప్పినది. దేవానామ్-దేవతలలో, మిత్రః-మిత్ర నామక దేవుఁడు, శివఃవై-శాంతుఁడే. (అధ్వర్యుః-అధ్వర్యుఁడు,) తేనైవ-ఆ మిత్రదేవుని (సహకారము)తోనే, ఏనమ్-ఈ మృత్తును, శాన్యై-శాంతికొఱకు, సంసృజతి-(అర్మకపాలాదులతో) కలుపవలెను.

తాత్పర్యము: ("మిత్రః సంసృజ్యే" త్యాది మంత్రమునందు దేవతాంతరమును వరిత్యజించి మిత్ర నామక దేవునే స్వీకరించుటకు కారణము ఈ బ్రాహ్మణమునందుఁ జూపఁబడుచున్నది.) "సర్వ దేవతలకు ఆప్తుఁడైన మిత్ర నామక దేవుఁడు విస్తృతమైన ఈ మృత్తును వక్ష్యమాణములైన అర్మ కపాలాదులతో సంసర్గము చేసి అగ్ని శబ్దోపలక్షితమైన ఉఖను నిర్మించెనని "మిత్రః సంసృజ్యే" త్యాది మంత్రమున కర్థము. దేవతలలో మిత్ర నామక దేవుఁడు సర్వదేవతలకు ఆప్తుఁడే గాక, శాంతుఁడును కావున అధ్వర్యుఁడు ఆ మిత్రదేవుని సహకారముతోనే ఈ మృత్తుమ అర్మకపాలాదులతో సంసర్గము చేయుచున్నాఁడు. అగ్నిచయనాఖ్య కర్మవిశేషమునందు ఉఖా నిర్మాణమునకై తీసికొని రాఁబడిన మృత్తును 'ఉఖ' అను పాత్రమునుగాఁ జేయవలెనని "మిత్రః సంసృజ్యే" త్యాది మంత్రము చెప్పినది. ఈ మంత్రమునందలి 'అగ్ని' శబ్దముచే ఉఖా పాత్రము ఉపలక్షితమైనదని భావము.

5. అర్థము: గ్రామ్యాణాం పాత్రాణామ్-పాకసాధనములుగా గ్రామములం దుపయోగించుచున్న భాండములయొక్క కపాలైః-కపాలములతో, సంసృజేత యత్-మృత్తును సంసర్గము చేయునెడల, గ్రామ్యాణి పాత్రాణి-గ్రామ్యములైన సర్వ భాండములను, శుచా-తాపముతో, (అగ్నిదాహముతో) అర్పయేత్ (అధ్వర్యుఁడు) సంయోజనము చేసినవాఁ డగును. (అతః-ఈ కారణమువలన) అర్మకపాలైః-చిరకాల శూన్య గ్రామ భూమియందున్న ప్రాచీనములైన కపాలములతో, సంసృజతి-మృత్తును కలుపవలెను. ఏతాని-ఈ పురాతన కపాలములు, అనువజీవనీయాని వై-ప్రాణులచే వర్తమాన సమయమున ఉపయోగింపఁబడుచుండ

నవియే. తదా–అప్పుడు, తాన్యేవ–ఆ అనుపజీవనీయములైన పురాతన కపాలములనే, శుచా–అగ్ని దాహముతో, అర్పయతి–యోజితములను చేసినవాఁ డగును.

తాత్పర్యము: పాక సాధనములైన గృహ భాండముల కపాలములతో మృత్తుము కలిపినచో, ఆ భాండము అన్నియు గృహదాహాదికృత భంగముతో సమకూర్పఁబడిన వగును. అట్టి యనర్థము కలుగకుండుటకై మృత్తును అర్మకపాలములతో సమకూర్చవలెను. అర్మకపాలము అనఁగా చిరకాల శూన్య గ్రామభూమియందున్న పురాతనకపాలములు. ఆ ప్రాచీన భాండ కపాలములు ప్రాణులచే నుపయోగింపఁబడుచున్నవి కావు. కనుక ఆ భాండ కపాలములనే గృహదాహాది భంగముతో సమకూర్చఁబడిన వగును. (ఇచట దార్ఢ్య హేతువులైన కపాలములతో మృత్తునకు సంసర్గము విధింపఁబడినది.)

6. అర్థము: ధృత్యై–దార్ఢ్యము (గట్టితనము) కొఱకు, శర్కరాభిః–చూర్ణీకృతములై భూమియందుండు అల్ప పాషాణములతో, సంసృజతి–మృత్తుము కలువవలెను. అథో–అప్పుడు, శంత్వాయ–సుఖావస్థితికై, (ఏషః–ఈ సంసర్గము, భవతి–అగుచున్నది.)

తాత్పర్యము: దార్ఢ్యమునకై చూర్ణముగాఁ జేయఁబడి భూమియందున్న సన్నని ఱాలతో ఈ మృత్తును కలువవలెను. అప్పు డీ సంసర్గము పాకకాలమునందుఁ గూడ వగులకుండ నుండుటకు వీలగుచున్నది. అనఁగా మృత్తును ఉఖ యను పాత్రవిశేషాకారముగాఁజేసి దాని నగ్నియందు కాల్చినప్పుడు అది వగులకుండ దృఢముగ నుండుటకై ఱాళ్ళపొడితో మృత్తును కలువవలెనని యిచటఁ జెప్పఁబడినది.

7. అర్థము: అజలోమైః=మేఁకయొక్క వెండ్రుకలతో, సంసృజతి–మృత్తుము కలువవలెను. అజా యత్–మేఁక యను నది యేది కలదో, ఏషా–ఈ మేఁక, అగ్నేః–అగ్నికి, ప్రియా తనూః–ఇష్టమైన శరీరము. (ఏవం సతి–ఇట్లు కాఁగా, అధ్వర్యుఃఅధ్వర్యుడు,) ప్రియయైవ–ఇష్టమైన శరీరముతోనే, ఏనం తనువమ్–ఈ యగ్ని మృత్తును, సంసృజతి–సంసర్గము చేసినవాఁ డగుచున్నాఁడు. అథో–మఱియు, తేజసా–తేజస్సుతోను, సంసృజతి–సంసర్గము చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు ఉఖానిర్మాణమునకై మృత్తును మేఁకయొక్క లోమములతో సంసర్గము చేయవలెను. అజ జాతియు, అగ్నియు ప్రజాపతి ముఖమునుండి పుట్టుటచే, ప్రజాపతి ముఖజత్వ సామ్యమువలన మేఁక అగ్నికి ప్రియమైన శరీర మగుచున్నది. కావున అధ్వర్యుఁడు ఈ యగ్నిమృత్తును ప్రియ శరీరముతోనే సంసర్గము చేసినవాఁ డగుచున్నాఁడు. మఱియు అగ్ని సంబంధమువలన తేజస్సుతోఁ గూడ సంసర్గము చేసిన ట్లగును. అనఁగా ఈ మృత్తుకు తేజోరూపత్వము కూడ సిద్ధించుచున్నది. (ఇచట ద్రవ్యాంతర సంసర్గము విహిత మైనది.)

8. అర్థము: కృష్ణాజినస్య–కృష్ణాజినముయొక్క, లోమభిః–లోమములతో, సంసృజతి–మృత్తును కలువవలెను. కృష్ణాజినమ్–కృష్ణాజినము, యజ్ఞఃవై–యజ్ఞస్వరూపమే. తదా–అప్పుడు, అధ్వర్యుఃఅధ్వర్యుఁడు, యజ్ఞేనైవ–యజ్ఞముతోనే, యజ్ఞమ్–అగ్నిరూప యజ్ఞమును, సంసృజతి–సంసర్గము చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: (ఇచట మృత్తునకు ద్రవ్యాంతర సంసర్గము విధింపఁబడుచున్నది.) అధ్వర్యుఁడు కృష్ణాజినముయొక్క లోమములతో అగ్నిమృత్తును కలువవలెను. "యజ్ఞో దేవేభ్యో నిలాయత కృష్ణో రూపం కృత్వా" ఇత్యాది శ్రుతియందుఁ జెప్పఁబడుటచే యజ్ఞము కృష్ణాజిన రూప మగుచున్నది. కనుక అధ్వర్యుఁడు కృష్ణాజిన రూప యజ్ఞముతో అగ్ని రూప యజ్ఞమును కలిపినవాఁ డగుచున్నాఁడు.

9. అర్థము: "రుద్రాః-రుద్ర నామక దేవతలు, పృథివీమ్-ఉఖా నిష్పాదక మృత్తును, సంభృత్య-బాగుగ మర్దించి, బృహత్ జ్యోతిః-ప్రౌఢాగ్నిని, సమీధిరే-బాగుగ జ్వలింపఁజేసిరి" ఇతి-అని, ఆహ-"రుద్రాః సంభృత్యే" త్యాది మంత్రము చెప్పినది. ఏతాః దేవతాః-ఈ రుద్రాది దెవతలు, అగ్రే-మొదట, ఏతమ్-ఈ ఉఖా నిష్పాదకమైన అగ్నిమృత్తును, సమభరన్-బాగుగ మర్దనము చేసిరి. (ఏషః-ఈ అధ్వర్యుఁడు,) తాభిః ఏవ-ఆ దేవతలచేతనే, సంభరతి-మర్దనము చేయించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వము రుద్ర వసు సినీవాల్యాదితి దేవతలు ఈ మృత్తును బాగుగ మర్దనము చేసి (అనఁగా ఉఖా నిర్మాణమునకు తగునట్లు మెత్తఁబడునట్లు చేతులతో మర్దించి) పెద్ద అగ్నిని జ్వలింపఁజేసిరి" అని "రుద్రాః సంభృత్య", "సగ్ంస్పృష్టాం వసుభిః", "సినీవాలీ సుకపర్దా", "ఉఖాం కరోతు శక్త్యా బాహుభ్యా మదితిః" అను ప్రతీకములు గల మంత్రముల చతుష్టయము చెప్పినది. ఇచట ఏతచ్ఛబ్దముచేత ఈ మంత్ర చతుష్టయమునందుఁ జెప్పఁబడిన రుద్ర వసు సినీవాల్యాదితి దేవతలు పరామర్శింపఁబడుచున్నారు. కావున ఉఖా నిర్మాణమునకై మర్దింపఁబడిన మృత్తు ఆ రుద్రాది దేవతలచేతనే మర్దింపఁబడిన ట్లగుచున్నది.

10. అర్థము: "హే మృత్పిండ!-ఓ మృత్పిండమా!, (మట్టిముద్ద) త్వమ్-నీవు, ముఖస్య-యజ్ఞమునకు, శిరః-స్థానము, అసి-అగుచున్నావు." ఇతి-అని, ఆహ-"ముఖస్య శిరోఽసి" అను మంత్రము చెప్పినది. యజ్ఞః వై-యజ్ఞమే, ముఖమ్-ముఖశబ్దార్థము. ఉఖా యత్-ఉఖయనునది ఏది కలదో, ఏనత్-ఇది, తస్య-ఆ యజ్ఞమునకు, శిరః-స్థానము (ప్రధాన మైనది). తస్మాత్-ఆ కారణమువలన, ఏనమ్-ఈ విధముగ, ఆహ-పై మంత్రము చెప్పినది.

తాత్పర్యము: (మర్దించిన మృత్తును ముద్దగాఁ జేసినపుడు ఆ మృత్పిండము ఇచట ఉఖా శబ్దార్థముగాఁ జెప్పఁబడినది.) "ఓ మృత్పిండమా! నీవు (యజ్ఞము) ముఖమునకు స్థాన మగుచున్నావు." అని 'ముఖస్య శిరోఽసి' అను మంత్రము చెప్పినది. ఆ మంత్రమునందలి ముఖ శబ్దమున కర్థము యజ్ఞమే. మృత్పిండ రూపమున నున్న ఉఖ యజ్ఞమునకు ముఖ్య స్థాన మైనది. కావున "ముఖస్య శిరోఽసి" అని చెప్పఁబడినది.

11. అర్థము: "హే కృష్ణాజిన పుష్కరపర్ణే!-ఓ కృష్ణాజిన పుష్కర వర్ణములారా! యువాముభే-మీ రిద్దఱు, యజ్ఞస్య-యజ్ఞమునకు, పదే-పాదరూపములుగా, స్థః-ఉంటున్నారు" ఇతి-అని, ఆహ-"యజ్ఞస్య పదే స్థః" అను మంత్రము చెప్పినది. ఏతే-ఈ కృష్ణాజిన పుష్కర వర్ణములు, యజ్ఞస్య హి-యజ్ఞమునకు పాదరూపములు కదా! అథో-అందువలన, ప్రతిష్ఠిత్యై-ప్రతిష్ఠకొఱకు, భవతి-అగుచున్నది.

తాత్పర్యము: "ఓ కృష్ణాజిన పుష్కర వర్ణములారా! మీ రిద్దఱు యజ్ఞమునకు పాదరూపములుగ మంటున్నారు" అని "యజ్ఞస్య పదే స్థః" అను మంత్రము చెప్పినది. ఈ కృష్ణాజిన పుష్కర పర్ణములు రెండును యజ్ఞమునకు పాద రూపము లను విషయము ప్రసిద్ధము. అవి యజ్ఞపాదములుగా నుండుట ప్రతిష్ఠావహము.

12. అర్థము: (అధ్వర్యుః-అధ్వర్యుఁడు,) మిథునత్వాయ-మిథునత్వ సిద్ధికై, అన్యాభిః-"వసవస్త్వా" ఇత్యాది యజుస్సులకంటె విలక్షణములైన "సంస్పృష్టా" మిత్యాది ఋక్కులచే, ప్రయచ్ఛతి-(ఉఖానిర్మాణక ర్తకు ఉఖానిర్మాణమునకై సిద్ధపఱచియున్న మృత్తును,) ఈయవలెను. అన్యైః-"సంస్పృష్టా" మిత్యాది ఋక్కులకంటె విలక్షణములైన "వసవస్త్వా" త్యాది యజుస్సులచే, అనుమన్త్రయతే-(యజమానుని) అనుమంత్రించవలెను.

తాత్పర్యము: అధ్వర్యుఁడు "సంస్పృష్టా" మిత్యాది ఋక్కులను పఠించుచు ఉఖా నిర్మాణ కర్తకు ఉఖా యోగ్యమైన మృత్తు నీయవలెను. అటులనే "వసవస్త్వా" ఇత్యాది యజుస్సులను పఠించుచు యజమానుని అనుమంత్రించవలెను. ఇట్లు ఋగ్యజుస్సులచేఁ జేయుటవలన మిథునత్వసిద్ధి కలుగుచున్నది. (ఋక్కులు స్త్రీలింగము లగుటచేతను, యజుస్సులు తద్భిన్నము లగుటచేతను స్త్రీ పురుష మిథునమువలె ఇచట మిథునత్వసిద్ధి యని తాత్పర్యము.)

13. అర్థము: త్ర్యుద్ధిమ్-మూఁడు ఉద్ధులను, కరోతి-చేయవలెను. (ఉద్ధి-పై భాగమునన్నున్న అవయవ విశేషము.) ఇమే లోకాః-ఈ లోకములు, త్రయః-మూఁడు. (ఏతత్-ఈ త్ర్యుద్ధి కరణము,) ఏషాం లోకానామ్-ఈ మూఁడు లోకములయొక్క, ఆప్త్యై=ప్రాప్తికొఱకు, భవతి-అగుచున్నది,

తాత్పర్యము: ఒక భాండముపైని ఇంకొక భాండము, దానిపైని మఱియొక భాండము, ఆ పైని వేఱొక భాండము ఉంచినచో ఏ విధముగా మూఁడు అరలు, లేదా కక్ష్యలు ఏర్పడునో, అట్టి మూఁడు కక్ష్యలు కలదిగా ఉఖాపాత్రమును నిర్మాణము చేయవలెను. ఈ యర్థమునే బ్రాహ్మణము ఈ విధముగఁ జెప్పుచున్నది. ఆ యూర్ధ్వ భాగముల మున్న అవయవ విశేషము 'ఉద్ధి' అనఁబడును. అట్టి మూఁడు ఉద్ధులు కలదిగా ఉఖను నిర్మాణము చేయవలెనని యీ బ్రాహ్మణము విధించుచున్నది. ఈ లోకములు పృథివ్యాది భేదముచే మూఁడు. పైని చెప్పిన విధముగ ఉఖను మూఁడు కక్ష్యలు కలదిగాఁ జేయుటవలన ముల్లోకముల ప్రాప్తి కలుగును.

14. అర్థము: ఛన్దోభిః-ఛందో లింగకములైన "వసవస్త్వా" ఇత్యాది మంత్రములచేత, కరోతి-ఉఖా నిర్మాణము చేయవలెను. ఛన్దాఁసి-ఛందస్సులు, వీర్యం వై -సామర్థ్య రూపములే. (ఏవం కృతవాన్-ఇట్లు చేసినకర్త,) వీర్యేణైవ-వీర్యముచేతనే, కరోతి-చేసినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: (పంద్రెండవ బ్రాహ్మణవాక్యము "వసవస్త్వా" ఇత్యాది మంత్రములచే యజమానునకు అనుమంత్రణమును విధించినది. ఈ బ్రాహ్మణము ఆ మంత్రములచేతనే కర్తకు కర్మనిష్పాదనమును విధించుచున్నది.) కర్త 'వసవస్త్వా' ఇత్యాది మంత్రములను పఠించుచు ఉఖను నిర్మించవలెను. ఛందస్సులు సామర్థ్య రూపములు కావున ఇట్లు చేసిన యతఁడు ఉఖను వీర్యవత్తమముగాఁ జేసినవాఁడగుచున్నాఁడు.

15. అర్థము: వ్యావృత్త్యై-లౌకిక భాండ నిర్మాణ వ్యావృత్తికై, యజుషా-మంత్రముచేత, బిలమ్-రంధ్రమును, కరోతి-చేయవలెను.

తాత్పర్యము: లోకమునందు గృహమునందు ఉపయోగింపఁబడు భాండముయొక్క రంధ్రము మంత్రరహితముగ జేయఁబడు చుండును. తద్వ్యావృత్తికై ఇచట ఉఖ అను భాండమునకు బిలమును మంత్రోచ్చారణ సహితముగఁ జేయవలెను. "అదితిస్తే బిలం గృహ్ణాతు" అను మంత్రమున వంక్తిచ్ఛందో యుక్తమైన మంత్రముచే అదితి దేవత (భూదేవత) ఉఖకు ఛిద్రమును చేయుఁగాక అని చెప్పఁబడినది. దానికిది వివరణము.

16. అర్థము: ఇయతీమ్-ఇంతపరిమితి కలదిగా, అనఁగా, ప్రజాపతినా=ప్రజాపతి రూపమైన, యజ్ఞముఖేన సంమితామ్=యజ్ఞ పురుష ముఖముతో సమానమైన పరిమితి కలదిగా, కరోతి-ఉఖా పాత్రమును చేయవలెను.

తాత్పర్యము: యజ్ఞపురుషుని ముఖము మూర్ధ చుబుకముల మధ్యవర్తియగు ప్రాదేశ మాత్రము. ఉఖా పాత్రమును తావన్మాత్ర పరిమితి కలదిగాఁ జేయవలెను. ఆ పరిమాణము హస్తముచే అభినయించి చూపుటకు 'ఇయతీమ్' అని నిర్దిష్ట మైనది. ఇచట ఉఖకు ప్రాదేశ పరిమాణము విధించఁబడినది.

17. అర్థము: (ఉఖామ్-ఉఖను,) ద్విస్తనామ్-రెండు స్తనములు కలదిగా, కరోతి=చేయవలెను. ఏతత్-ఈ చేయుట,) ద్యావాపృథివ్యోః=ద్యావాభూములయొక్క, దోహాయ-దోహము కొఱకు, (సంపద్యతే-సంపన్న మగుచున్నది.)

తాత్పర్యము: స్త్రీకిఁ గల స్తనములవలె ఉఖకు మట్టితో రెండు స్తనములను చేయవలెను. ఇట్లు చేయుటవలన, ద్యావాభూముల దోహము సిద్ధించును. ద్విత్వ సామ్యమువలన ద్యావాభూములనుండి సారాంశ దోహనము సిద్ధించునని భావము.

18. అర్థము: చతుస్తనామ్-ఊఖను నాలుగు స్తనములు కలదిగా, కరోతి-చేయవలెను. (తత్-అది) పశూనామ్-గవాది పశువులయొక్క, దోహాయ-దోహముకొఱకు, (సిధ్యతి-సిద్ధించుచున్నది.)

తాత్పర్యము: (ఇచట షడ్ఖాంతరము విధింపఁబడుచున్నది.) పశువులకున్న విధముగ ఊఖకు మట్టితో నాలుగు స్తనములను నిర్మించవలెను. ఈ నిర్మాణము పశుదోహము కొఱకు ఏర్పడుచున్నది. చతుష్ట్వ సామ్యమువలన పశువుల మండి పయోదోహనము సిద్ధించుచున్నది.

19. అర్థము: అష్టాస్తనామ్-ఎనిమిది స్తనములు కలదిగా, కరోతి-చేయవలెను. (ఏతత్-ఇది) ఛన్దసామ్-గాయత్ర్యాది ఛందస్సులు ఎనిమిదింటి యొక్క, దోహాయ-దోహముకొఱకు, సిధ్యతి-సిద్ధించుచున్నది.

తాత్పర్యము: (ఇచట మఱియొక షష్ఠము విధింపఁబడుచున్నది.) ఊఖకు ఎనిమిది స్తనములను మట్టితో నిర్మించవలెను. గాయత్రీ, త్రిష్టుప్, జగతీ, అనుష్టుప్, వఙ్కిః, బృహత్, ఉష్ణిక్, కకుత్, అను ఎనిమిది ఛందస్సుల దోహమునకిది వంపన్న మగును, అనఁగా అష్టత్వ సంఖ్యా సామ్యమువలన ఛందస్సార దోహనము సంపన్న మగునని భావము.

20. అర్థము: అభిచరతః-అభిచారము (శత్రుహింసార్థమైన హోమకర్మము) చేయువానికి, (ఊఖామ్-ఊఖను,) నవాశ్రిమ్-తొమ్మిది అంచులు కలదిగా, కుర్యాత్-చేయవలెను. త్రివృతమేవ-త్రివృత్సోమమునే, వజ్రమ్-వజ్రముగా, సంభృత్య-బాగుగఁజేసి, స్తృత్యై-శత్రునాశముకొఱకు, భ్రాతృవ్యాయ-శత్రువుకొఱకు, ప్రహరతి-ప్రయోగించినవాఁడగును.

తాత్పర్యము: శత్రుహింసకై హోమము చేయునతని యాగమునందు ఉపయోగించు ఊఖను తొమ్మిది అంచులు గలదిగాఁ జేయవలెను. త్రివృత్సోమము తొమ్మిది ఋక్కులతోఁ గూడియుండుటచే అంచులసంఖ్య త్రివృత్తుగా నేర్పడుచున్నది. ఆ త్రివృత్సోమము వైరినాశక మగుటచే వజ్ర సమానము కావున నవసంఖ్య శత్రువునకు వజ్రప్రహార మగుచున్నది. (అభిచారము లేనిచో, ఊఖకు నాలుగంచులనుగాని, ఎనిమిది అంచులనుగాని నిర్మించవలెను, అని సూత్రకారుఁడు అశ్రిసంఖ్యను విధించెను.)

21. అర్థము: "సా-ఆ అదితి, మహిమ్-గొప్పదియైన, ఊఖామ్-ఊఖను, కృత్వాయ-చేసి" అను నర్థము గల "కృత్వాయ సా మహిముఖామితి-"కృత్వాయ" ఇత్యాది మంత్రముచేత, (అధ్వర్యుః-అధ్వర్యుఁడు, సికతాసు-ఇసుక యందు) నిదధాతి-ఉంచవలెను. (ఏవం కృతవాన్-ఈవిధముగఁ జేసిన అధ్వర్యుఁడు) దేవతాస్వేవ-దేవతలయందే, ఏనామ్-ఈ ఊఖను, ప్రతిష్ఠాపయతి-ప్రతిష్ఠింపఁజేసినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు "ఆ అదితి మృత్కార్యమైనదియు, అగ్నికి కారణ మైనదియు, గొప్పదియునగు ఊఖను జేసి పిమ్మట ఆ ఊఖను స్వపుత్ర సదృశులైన ఋత్విజులకు దీనిని మీరు కాల్చవలెను" అని యిచ్చెను" అను నర్థము గల "కృత్వాయ సా మహీ ముఖామ్" ఇత్యాది మంత్రమును పఠించుచు "సికతాసు ఊత్తరతః ప్రతిష్ఠాప్య" అను కల్పసూత్రము ననుసరించి ఆ యూఖను ఉత్తరపు భాగమున ఇసుకయం దుంచవలెను. ఇట్లు చేసినచో దేవతలయందే ఈ ఊఖను ప్రతిష్ఠించినవాఁడగును.

షష్ఠానువాకము సమాప్తము.

## అథ పఞ్చమకాణ్డే ప్రథమ ప్రపాఠకే సప్తమోఽనువాకః ।

మూలము: [1]సప్తభి ర్ధూపయతి సప్త వై శీర్షణ్యాః ప్రాణాః శీర ఏతద్యజ్ఞస్య యదుఖా శీర్షన్నేవ యజ్ఞస్య ప్రాణా న్దధాతి తస్మాత్సప్త శీర్షన్ప్రాణాః [2]అశ్వశకేన ధూపయతి ప్రాజాపత్యో వా అశ్వః సయోనిత్వాయా[3]దితి స్త్వేత్యాహేయం వా అదితి రదైత్యాదిత్యం ఖనత్యస్యా అక్రూరంకారాయ న హి స్వః స్వగ్ం హినస్తి [4]దేవానాం త్వా పత్నీరిత్యాహ దేవానామ్ (౧)వా ఏతాం పత్న్యోఽగ్రేఽకుర్వ న్తాభిరేవైనాం దధాతి [5]ధిషణాస్త్వేత్యాహ విద్యా వై ధిషణా విద్యాభి రేవైనా మభీన్ధే గ్నాస్త్వేత్యాహ ఛన్దాగ్ంసి వై గ్నాశ్ఛన్దోభి రేవైనాగ్ం శ్రపయతి వరూత్రయస్త్వే త్యాహ హోత్రా వై వరూత్రయో హోత్రాభిరేవైనాం పచతి జనయస్త్వేత్యాహ దేవానాం వై పత్నీః (౨)జనయస్తాభి రేవైనాం వచతి [6]షడ్భిః పచతి షడ్వా ఋతవ ఋతుభిరేవైనాం పచతి [7]ద్విః పచన్త్విత్యాహ తస్మాద్ద్విః సంవత్సరస్య సస్యం పచ్యతే [8]వారుఙ్యుఖాఽభీద్ధా మైత్రియోపైతి శాన్త్యై [9]దేవస్త్వా సవితోద్వపత్విత్యాహ సవితృ ప్రసూత ఏవైనాం బ్రహ్మణా దేవతాభి రుద్వప[10]త్యపద్యమానా పృథివ్యాశా దిశ ఆపృణ (౩)ఇత్యాహ తస్మాదగ్నిః సర్వా దిశోఽను విభాత్య[11]త్తిష్ఠ బృహతీ భవోర్ధ్వా తిష్ఠ ధ్రువా త్వ మిత్యాహ ప్రతిష్ఠిత్యా [12]అసుర్యం పాత్రమనాచ్ఛృణ్ణ మాచ్ఛృణత్తి దేవత్రాఽక [13]రజక్షీరేణాఽఽచ్ఛృణత్తి పరమం వా ఏతత్పయో యదజక్షీరం పరమేణైవైనాం పయసాఽఽచ్ఛృణత్తి [14]యజుషా వ్యావృత్యై [15]ఛన్దోభి

రాచ్ఛ్ఛన్దోభిర్వా ఏషా క్రీయతే ఛన్దోభిరేవ ఛన్దాగ్ంస్యాచ్ఛ్ఛన్తి ॥ ౪॥

(ఆహ దేవానాం వై పత్నీఃవృణైషా షట్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం వచ్చమాష్టకే ప్రథమప్రపాఠకే సప్తమోఽనువాకః।

## వేదార్థదీపిక

అవతారిక: షష్ఠానువాకమునందు అగ్నిచయన కర్మయం దుపయోగింపఁబడెడి ఉఖయొక్క నిర్మాణము చెప్పఁబడినది. అవఁగా ఉఖా నిర్మాణమునకు సంబంధించిన మంత్రములకు బ్రాహ్మణము చెప్పఁబడినది. ఉఖా సంస్కారమునకు సంబంధించిన మంత్రములకు బ్రాహ్మణము ఈ సప్తమానువాకమునందుఁ జెప్పఁబడుచున్నది.

1. అర్థము: సప్తభిఃన"వసవస్త్వా ధూపయన్తు" అను మంత్రము మొదలు "వరుణస్త్వా ధూపయతు" వఱకుఁ గల సప్త మంత్రములచేత, ధూపయతి=(అధ్వర్యుఁడు ఉఖకు) ధూపము వేయవలెను. శీర్షణ్యాఃశిరస్సునందుండు నట్టి, ప్రాణాఃప్రాణములు, సప్త వై=సప్త సంఖ్యాకములే. ఉఖా యత్=ఉఖ అనునది యేది కలదో, ఏతత్=ఇది, యజ్ఞస్య=యజ్ఞమునకు, శిరఃశిరస్సు. (తథా సతి=అట్లుకాఁగా, అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) యజ్ఞస్య=యజ్ఞమునొక్క, శీర్షన్నేవశిరస్సునందే, ప్రాణాన్=ప్రాణములను, దధాతి=స్థాపించుచున్నాఁడు. తస్మాత్=ఆ కారణమువలన, (ప్రతిపురుషమ్=ప్రతిపురుషునకు) శీర్షన్=శిరస్సునందు, సప్త ప్రాణాఃఏడు ప్రాణములు, (వర్తన్తే=ఉండుచున్నవి).

తాత్పర్యము: అధ్వర్యుఁడు "వసవస్త్వే "త్యాది సప్తమంత్రములచేతను (సప్త మంత్రముల నుచ్చరించుచు) యజ్ఞమునకు శిరస్సుగానున్న ఉఖకు ధూపము వేయవలెను. ప్రాణములు శిరస్సునొక్క సప్తచ్ఛిద్రములందు సంచరించుటచే సప్తసంఖ్యాకము లగుచున్నవి. ఇట్లు చేసినచో అధ్వర్యుఁడు యజ్ఞమునొక్క శిరస్సునందే ప్రాణములను స్థాపించుచున్నవాఁ డగుచున్నాఁడు. కావున లోకమునందు ప్రతి పురుషుని శిరస్సునందు ఛిద్రభేదముచే ఏడు ప్రాణములు ఉండుచున్నవి. (చతుర్థకాండస్థ ప్రథమ ప్రపాఠక గత షష్ఠానువాక మంత్రములకు ఈ సప్తమానువాక గత బ్రాహ్మణము వివరణాత్మకము. ఆ షష్ఠానువాకగతములైన "వసవస్త్వా" ఇత్యాది సప్తమంత్రముల వినియోగము ఇచ్చట చెప్పఁబడినది.)

2. అర్థము: అశ్వశకేన=అశ్వ శకృత్తుచేత, ధూపయతి=ధూపము వేయవలెను. అశ్వఃఅశ్వము, ప్రాజాపత్యఃవై=ప్రజాపతిజన్యమే. ఏతత్=ఇది, సయోనిత్వాయ=సమాన యోనిత్వముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: (ఒకటవ బ్రాహ్మణమున మంత్ర వినియోగము చెప్పఁబడినది. ఈ బ్రాహ్మణము ధూప సాధనమును విధించుచున్నది.) అధ్వర్యుఁడు ఉఖకు అశ్వ మలముతో ధూపము వేయవలెను. అశ్వము ప్రజాపతిజన్యము కావున, అగ్ని కూడ "ప్రజాపతి రగ్నిమచినుత" అని యుండుటచే ప్రాజాపత్యము కావునను ఇట్లు ధూపము వేయుట సమాన యోనిత్వముకొఱకు ఏర్పడుచున్నది.

3. అర్థము: "హే అవటఃఓ అవటమాఃఅదితిఃఅదితిదేవత, త్వాఃనిన్ను, ఖనతు=త్రవ్వుఁగాక." ఇతి=అని, ఆహ="అదితిస్త్వా" ఇత్యాది మంత్రము చెప్పనది. ఇయం వై=ఈ భూమియే, అదితిఃఅదితి (శబ్దార్థము). తథా సతి=అట్లుకాఁగా, అధ్వర్యుఃఅధ్వర్యుఁడు) అస్యాఃఈ భూమియొక్క, అక్రూరంకారాయ=అహింసకొఱకు,

అదిత్యైవ=అదితిచేతనే (భూమిచేతనే), అదిత్యామ్=భూమియందు, ఖనతి=త్రవ్వుచున్నాఁడు. స్వఃతాను, స్వమ్=తనను, న హినస్తి హి=హింసించుచుండుట లేదు కదాఃఁ (అవటము=పల్లము)

తాత్పర్యము: 'ఓ అవటమాఃఁ అదితి దేవత నిన్ను త్రవ్వుఁగాక' అని "అదితిస్త్వా" ఇత్యాది మంత్రము చెప్పినది. ఈ భూమియే అదితి కావున అధ్వర్యుఁడు భూదేవతచేతనే భూమియందు పల్లమును త్రవ్వుటచే ఈ ఖననము హింస కాదు. లోకమునందు తాను తనను హింసించుకొనఁడు కదాఃఁ ఇచట ఖనన కర్తృత్వము అదితికి నిర్దేశించఁబడినది.

4. అర్థము: 'హే ఉఖేః=ఓ ఉఖాఃఁ త్వా=నిన్ను, దేవానాం పత్నీఃఁ (పత్న్యఃఁ) దేవతలభార్యలు, పృథివ్యాఃఁ సధస్థే=భూమియొక్క ఉపరిభాగమునందు, దధతు=స్థాపింతురుగాక. ఇతి=అని, ఆహ="దేవానాం త్వా" ఇత్యాది మంత్రము చెప్పెను. అగ్రే=పూర్వము, దేవానాం పత్నయఃఁ=దేవతల భార్యలు, ఏతామ్=ఈ ఉఖను, అకుర్వన్=చేసిరి. తాభిరేవ=ఆ దేవతలభార్యలచేతనే, (అధ్వర్యుఃఁ=అధ్వర్యుఁడు) ఏనామ్=ఈ ఉఖను, దధాతి=స్థాపింపఁజేయుచున్నాఁడు.

తాత్పర్యము: 'ఓ ఉఖాఃఁ దేవపత్నులు నిన్ను భూమిపైని స్థాపింతురుగాక' అని "దేవానాం త్వా" ఇత్యాది మంత్రము చెప్పినది. పూర్వము దేవతల భార్యలే ఈ ఉఖను నిర్మించిరి. ఆ దేవపత్నులచేతనే అధ్వర్యుఁడు ఈ ఉఖను భూమిపైని స్థాపింపఁజేయుచున్నాఁడు. (దేవపత్నులకు) ఉఖాకర్తృత్వము పురాతన మైనదను విషయమును ఈ బ్రాహ్మణము తెలియఁజేయుచున్నది.)

5. అర్థము: [1]హే ఉఖేః=ఓ ఉఖాఃఁ, ధిషణాఃఁ=విద్యాభిమాని దేవతలు, త్వా=నిన్ను, అభీన్ధతామ్=అంతటను జ్వలింపఁజేయుదురు గాక ఇతి=అని, ఆహ=ధిషణాస్త్వే" త్యాది మంత్రభాగము చెప్పినది. విద్యా వై=విద్యయే, ధిషణా=ధిషణా శబ్దార్థము. (తథా సతి=అట్లు కాఁగా, అధ్వర్యుఃఁ=అధ్వర్యుఁడు,) విద్యాభిఃఁ ఏవ=విద్యాభిమాని దేవతలచేతనే, ఏనామ్=ఈ ఉఖను, అభీన్ధే=అంతటను ప్రజ్వలింపఁజేయుచున్నాఁడు. "[2]హే ఉఖేః=ఓ ఉఖాఃఁ, త్వా=నిన్ను, గ్నాఃఁ=ఛందోభిమాని దేవతలు, శ్రపయన్తు=పక్వ మగుచున్నట్లు చేయుదురుగాక." ఇతి=అని, ఆహ="గ్నాస్త్వా" ఇత్యాది మంత్రము చెప్పినది. ఛన్దాంసి వై=ఛందస్సులే, గ్నాఃఁ=గ్నశబ్దార్థము. (తథా సతి=అట్లు కాఁగా, అధ్వర్యుఃఁ=అధ్వర్యుఁడు) ఛన్దోభిరేవ=ఛందోభిమాని దేవతలచేతనే, ఏనామ్=ఈ ఉఖను, శ్రపయతి=పక్వ మగుచున్నట్లు చేయుచున్నాఁడు. "[3]హే ఉఖేః=ఓ ఉఖాఃఁ, వరూత్రయఃఁ=హోతృ ప్రశాస్త్రాది సప్త ఋత్విజుల నభిమానించు దేవతలు, త్వా=నిన్ను, పచన్తు=పక్వము చేయుదురుగాక" ఇతి=అని, ఆహ="వరూత్రయస్త్వా" ఇత్యాది మంత్రము చెప్పెను. హోత్రాఃఁ వై=హోత్రాద్యభిమాని దేవతలే, వరూత్రయఃఁ=వరూత్రి శబ్దార్థము. (తథా సతి=అట్లు కాఁగా, అధ్వర్యుఃఁ=అధ్వర్యుఁడు,) హోత్రాభిఃఁ ఏవ=హోత్రాద్యభిమాని దేవతలచేతనే, ఏనామ్=ఈ ఉఖను, పచతి=పక్వముచేయుచున్నాఁడు. [4]హే ఉఖేః=ఓ ఉఖాఃఁ, జనయఃఁ=దేవపత్నులు, త్వా=నిన్ను గూర్చి, పచన్తు=పక్వ పరీక్ష చేయుదురుగాక, ఇతి=అని, ఆహ="వరూత్రయస్త్వా" ఇత్యాది మత్రము చెప్పెను. దేవానాం పత్నీఃఁ వై=దేవ పత్నులే, జనయఃఁ=జనిశబ్దార్థము. (తథా సతి=అట్లు కాఁగా, అధ్వర్యుఃఁ=అధ్వర్యుఁడు,) తాభిరేవ=ఆ దేవపత్నులచేతనే, ఏనామ్=ఈ ఉఖనుగూర్చి, పచతి=పక్వ పరీక్ష చేసినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: "ధిషణా స్త్వా దేవీ ర్విశ్వదేవ్యావతీఃఁ పృథివ్యాఃఁ సధస్థేఽగ్నిరస్య దభీన్ధతా ముఖే" ఇత్యాది మంత్రములందు, ధిషణాఃఁ, గ్నాఃఁ, వరూత్రయఃఁ, జనయఃఁ అను నాలుగు పదములకు వరుసగా విద్యాభిమాని దేవతలు, ఛందోఽభిమానిదేవతలు, హోతృ ప్రశాస్త్రాది సప్త ఋత్విగభిమాని దేవతలు, దేవపత్నులు, అని తన్మంత్ర వ్యాఖ్యానమున విద్యారణ్యులు వ్రాసియుండిరి. ఆ యర్థమునే ఈ బ్రాహ్మణము వివరించినది. 'జనయఃఁ' అనఁగా "సేనేన్ద్రస్యేత్యా" ద్యాద్యనువాకోక్త దేవపత్నులని గ్రహింపవలయును.

6. అర్థము: షడ్భిః-"అదితి స్త్వా దేవీ" రిత్యాది షడ్మంత్రములచేత, పచతి-ఉఖను పక్వము చేయవలెను. (ఇచట పక్వము చేయుట అనఁగా మృణ్మయముగానున్న ఉఖను అగ్నియందుంచి కాల్చుట అని యర్థము.) ఋతవః-ఋతువులు, షట్ వై =ఆజే. (తథా సతి-అట్లు కాఁగా, అధ్వర్యుః-అధ్వర్యుఁడు,) ఋతుభిరేవ-ఋతువులచేతనే, ఏనామ్-ఈ ఉఖను, పచతి-పక్వము చేయుచున్నాఁడు.

తాత్పర్యము: "[1]అదితిస్త్వాదేవీఃా", [2]"దేవానాం త్వా పత్నీఃా", [3]"ధిషణా స్త్వా దేవీఃా", [4]"గ్నా స్త్వా దేవీఃా", [5]"వరూత్రయఃా", [6]జనయస్త్వా దేవీఃా" అను ప్రతీకములు గల మంత్రముల నాఱింటి నుచ్చరించుచు అధ్వర్యుఁడు ఉఖను పక్వము చేయుచున్నాఁడని చెప్పుటచే, ఋతువులు కూడ షట్సంఖ్యాకములే కావున ఆఱు ఋతువుల చేతను ఉఖను పక్వము చేసినవాఁ డగుచున్నాఁడని మంత్రగత షట్సంఖ్య ఈ బ్రాహ్మణమున ప్రశంసింపఁబడినది. ఈ ఆఱు మంత్రములలో "అదితిస్త్వా" అను మొదటి మంత్రము అవట ఖననమును విధించినది. "దేవానాం త్వా పత్నీఃా" అను రెండవ మంత్రము అవటమునందు ఉఖా స్థాపనమును విధించినది. కనుక ఈ రెండు మంత్రములు పాకమును విధింపలేదు కదా! "షడ్భిః పచతి" అను బ్రాహ్మణము చెప్పినది సరి కాదు కదా! అనవచ్చును. కాని అవట ఖననాదికము కూడ పాకాంగముగా నిర్దిష్టము కావున బ్రాహ్మణో క్తము సమంజసమే.

7. అర్థము: ద్విఃా పచన్తు-'పచన్తు' అను క్రియాపదమును ద్విరావృత్తము చేయవలెను, ఇతి-అని, "వరూత్రయో జనయస్త్వా" అను మంత్రము, ఆహ-చెప్పినది. తస్మాత్-ఆ కారణమువలన, సంవత్సరస్య-సంవత్సరము నకు, సస్యమ్-సస్యము, ద్విఃా-రెండు మారులు, పచ్యతే-పండింపఁబడుచున్నది. (సస్యము వచనము చేయఁబడుచున్న దనఁగా, సస్యము పండింపఁబడుచున్నదని అర్థము).

తాత్పర్యము: "వరూత్రయో జనయ స్త్వా పచన్తు" అను మంత్రభాగమున, "'వరూత్రయఃా పచన్తు" 'జనయఃా పచన్తు" అని 'పచన్తు' అను క్రియాపదము నా వృత్తము చేసి ఆ మంత్రమును రెండు భాగములుగాఁ జేయవలెను. 'పచన్తు' అను క్రియాపదమునకు ద్విరావృత్తి చేయవలెనను నర్థమును ఈ బ్రాహ్మణము తెలియఁజేయు చున్నది.

8. అర్థము: అభీద్ధా-ప్రజ్వలితమైన, ఉఖా-ఉఖ, వారుణీ=వరుణదేవతాకము, భవతి=అగుచున్నది. సా=ఉఖ, శాన్త్యై-శాంతికొఱకు, మైత్రియా=మిత్రదేవతతో, ఉపైతి=పొందుచున్నది.

తాత్పర్యము: "మిత్రై ఋతా ముఖామ్" ఇత్యాది ఋక్ఋయమందు దేవతాంతర పరిత్యాగము చేసి మిత్రదేవతను స్వీక రించుటకుఁ గల కారణము ఈ బ్రాహ్మణమున వివరింపఁబడుచున్నది. ఆ యా దేవతల అనుగ్రహముతో అధ్వర్యుఁడు ఆ ఉఖను అవటమునం దుంచి కాల్చుట (పక్వము చేయుట) పూర్వ మంత్రములందు వర్ణింపఁ బడినది. అట్లు కాల్చఁబడిన (ప్రజ్వలితమైన) ఉఖ ఉగ్రముగా నుండుటచే వారుణి యగుచున్నది. ఆ ప్రజ్వలితమైన ఉఖకు శాంత్యై మిత్రదేవతా సంబంధము చెప్పఁబడినది. ఈ కారణముచేతనే "మిత్రై ఋతా" మిత్యాది ఋక్కులు మూఁడింటియందు దేవతాంతర పరిత్యాగము చేసి మిత్రదేవతా స్వీకారము చేయఁబడినది.

9. అర్థము: "హే ఉఖేః-ఓ ఉఖాఃా, సవితా దేవఃా-సవిత్ర దేవుఁడు (ప్రేరకుఁడైన పరమేశ్వరుఁడు), త్వా-నిన్ను, శక్త్యా-స్వశక్తిచేత, ఉద్వపతు=అవటమునుండి పైభాగమునకు తెచ్చుఁగాక," ఇతి-అని, ఆహ-"దేవస్త్వా సవితోద్వపతు" ఇత్యాది మంత్రము చెప్పినది. (అధ్వర్యుఃా=అధ్వర్యుఁడు,) సవిత్ర ప్రసూతే వివ=సవిత్ర దేవుని ప్రేరణ యున్నపుడే, ఏనామ్-ఈ ఉఖను, బ్రహ్మణా=మంత్రముచేత, దేవతాభిఃా=దేవతలచేతఁ గూడ, ఉద్వపతి=అవటమునుండి పైకి తీయుచున్నాఁడు.

తాత్పర్యము: ఓ ఉఖా! ప్రేరకుఁడైన పరమేశ్వరుఁడు నిన్ను స్వశక్తిచే అవటమునుండి పైకిఁ దెచ్చుఁగాక అని "దేవస్యా సవితా" ఇత్యాది మంత్రము చెప్పినది. కావున అధ్వర్యుఁడు సవితృ ప్రేరితుఁడైయుండియే ఈ ఉఖను మంత్రముచేత దేవతలచేఁగూడ ఉచ్చపనము చేసినవాఁ డగుచున్నాఁడు. (దేవతలచేఁగూడ=దేవతల సహాయముచే.)

10. అర్థము: "హే ఉఖే!=ఓ ఉఖా!, పృథివి=(సప్తమ్యర్థే ప్రథమా) భూమియందు, త్వమ్=నీవు, అపద్యమానా=భంగ మును పొందనిదానవై, ఆశాః దిశః=ప్రాచ్యాది దిక్కులను, అగ్నేయాది విదిశలను (మూలదిక్కులను), అపృణ=అంతటను పూరించుము", ఇతి=అని, ఆహ="అవద్యమానే"త్యాది మంత్రము చెప్పినది. తస్మాత్= ఆ కారణమువలన, అగ్నిః=అగ్ని, సర్వాః దిశః అను=సర్వ దిక్కుల ననుసరించి, విభాతి=విశేషముగ ప్రకా శించుచున్నాఁడు.

తాత్పర్యము: "ఓ ఉఖా! నీవు పృథివియందు భంగము పొందనిదానవై (పగులకుండ) ప్రాచ్యాది దిక్కులను, ఆగ్నేయాది మూలదిక్కులను అంతటను పూరించుము" అని 'అవద్యమానే'త్యాది మంత్రము చెప్పుటచే –అనఁగా సర్వ దిక్పూర్తి చేయుమని ఉఖను ప్రార్థించుటచే ఉఖతోఁ గూడియున్న అగ్ని తనతేజస్సుచే సర్వదిక్కులను ప్రకాశింపఁజేయుచున్నాఁడు. ఉఖ సర్వదిక్కులను పూరించుచున్న దనఁగా అగ్ని స్వతేజస్సుచే సర్వదిక్కు లందు ప్రకాశించుచున్నాఁడని అర్థమని యీ బ్రాహ్మణము తెలియఁజేయుచున్నది.

11. అర్థము: హే ఉఖే!=ఓ ఉఖా!, త్వమ్=నీవు, ఉత్తిష్ఠ=అవటమునుండి వెలుపలకు వచ్చి లేచియుండుము. (ఉత్థాయ చ=లేచియు) బృహతీ=ప్రౌఢవు, భవ=అగుము. తాదృశీ త్వమ్=అటువంటి నీవు, ఊర్ధ్వముఖీ వగుచు, ధ్రువా భవ=స్థిరమై యుండుము. ఇతి=అని, ఆహ="అవద్యమానే"త్యాది మంత్రముయొక్క ఉత్తరార్ధము చెప్పినది. ఏషా=ఈ ప్రార్థన, ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: ఓ ఉఖా! నీవు అవటమునుండి వెలుపలకు వచ్చి లేచి యుండుము. లేచియు ప్రౌఢ వగుము. అటువంటి నీవు ఊర్ధ్వముఖి వగుచు స్థిరమై యుండుమని ప్రార్థించుట ప్రతిష్ఠకొఱ కగుచున్నది. మంత్రముయొక్క ఉత్తరార్ధముచే స్థిరప్రతిష్ఠ ప్రార్థించఁబడుచున్నదను విషయమును ఈ బ్రాహ్మణము వివరించినది.

12. అర్థము: అనాచ్ఛృణ్ణమ్=అగ్ని దగ్ధమై తడుపఁబడని పాత్రము, అసుర్యమ్=అసురయోగ్యము, భవతి=అగుచున్నది. (తతః=ఆ కారణమువలన,) ఆచ్ఛృణత్తి=ద్రవద్రవ్యముచేత తడుపవలెను. (సిక్తమ్=తడుపఁబడిన పాత్ర మును,) దేవత్ర అకః=దేవతాయోగ్యముగాఁ జేసిన ట్లగుచున్నది.

తాత్పర్యము: అగ్నిదగ్ధమైన పాత్రము ద్రవద్రవ్యముచే తడుపఁబడనిచో అది అసుర యోగ్య మగును. కావున అగ్నిదగ్ధ పాత్రమును ద్రవద్రవ్యముచేత తడుపవలెను. అట్టి సిక్తమైన పాత్రము దేవతాయోగ్య మగుచున్నది.

13. అర్థము: అగ్నిదగ్ధామ్ ఏనామ్=అగ్నిదగ్ధమైన ఈ ఉఖను, అజాక్షీరేణ=మేఁకపాలచేత, ఆచ్ఛృణత్తి=అంతటను తడుపవలెను. అజక్షీరం యత్=అజక్షీర మనునది యేది కలదో, ఏతత్=ఈ, పయః=క్షీరము, పరమం వై= పరమ మైనదియే (పవిత్రమైనది). (తథాకృతే సతి=ఆ విధముగా మేఁకపాలతో ఉఖ తడుపఁబడినది కాఁగా, అధ్వర్యుః=అధ్వర్యుఁడు,) ఏనామ్=ఈ ఉఖను, పరమేణ పయసైవ=పవిత్రమైన పాలచేతనే, ఆచ్ఛృణత్తి= అంతటను తడిపినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు అగ్నిదగ్ధమైన ఉఖను మేఁకపాలచేత తడుపవలెను. "అగ్నేయీ వా ఏషా। యదజా" అను శ్రుతియందు మేఁక అగ్నేయిగా వర్ణింపఁబడుటచే ఈ మేఁకపాలు పవిత్రమైనవి. మేఁకపాలతో ఉఖను తడి పిన అధ్వర్యుఁడు పవిత్రమైన మేఁకపాలచేతనే తడిపినవాఁ డగుచున్నాఁడు. (అగ్నేయీ=అగ్ని సంబంధినీ. ఇచట సేచన సాధనము చెప్పఁబడినది.)

14. అర్థము: వ్యావృత్త్యై-మంత్రము లేకుండ సేచనము చేయు లోకాచార నివృత్తికై, యజుషా-మంత్రముచే, ఆచ్ఛృణత్తి-(దగ్ధమైన ఉఖము అజక్షీరముచే) అంతటను సేచనము చేయవలెను.

తాత్పర్యము: లోకమునందు దగ్ధ పాత్రమును మంత్రోచ్చారణము లేకుండగనే నీటితోఁ దడుపుచుందురు. తద్వ్యావృత్తికై మంత్రము నుచ్చరించుచు దగ్ధమైన ఉఖను మేఁకపాలతో సేచనము చేయవలెనని ఇచటఁ జెప్పఁబడినది.

15. అర్థము: ఛన్దోభిః-గాయత్ర్యాది ఛందస్సులచే, ఆచ్ఛృణత్తి-ఉఖను అజ క్షీరముచే అంతటను తడుపవలెను. ఏషా-ఈ ఉఖ, ఛన్దోభిః వై-ఛందస్సులచేతనే, క్రియతే=చేయఁబడుచున్నది. (తతః-అందువలన,) ఛన్దోభిరేవ=ఛందస్సులచేతనే, ఛన్దాంసి-ఉఖారూప ఛందస్సులను, ఆచ్ఛృణత్తి-అంతటను సేచనము చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు ఉఖను గాయత్ర్యాది ఛందస్సులచే సేచనము చేయవలెను. "వసవస్త్వా కృణ్వన్తు గాయత్రేణ ఛన్దసా" ఇత్యాది ఛన్దోలింగక మంత్రముల నుచ్చరించుచు ఉఖ పూర్వము చేయఁబడియుండుటచే ఈ ఉఖ ఛందోరూప మగుచున్నది. కావున అధ్వర్యుఁడు ఉఖారూప ఛందస్సులను ఛందస్సులచే ఆసేచనము చేసినవాఁ డగుచున్నాఁడు. 14వ బ్రాహ్మణవాక్యము యజుషా అని సామాన్యముగ మంత్రముచే ఉఖ నాసేచనము చేయవలెనని చెప్పినది. ఇప్పుడు విశేషించి గాయత్ర్యాది ఛందో లింగకములైన మంత్రముల నుచ్చరించుచు ఉఖను ఆసేచనము చేయవలెనని ఈ బ్రాహ్మణము చెప్పుచున్నది.

సప్తమానువాకము సమాప్తము.

## అథ వఇచ్ఛమకాణ్డే ప్రథమ ప్రపాఠకే ఽష్టమోఽనువాకః।

మూలము: [1]ఏకవిగ్ంశత్యా మాప్నోః పురుషశీర్ష మచ్ఛైత్యమేధ్యా వై మాషా అమేధ్యం పురుషశీర్ష మమేధ్యేరేవాస్య మేధ్యం నిరవదాయ మేధ్యం కృత్వాఽఽహర [2]త్యేకవిగ్ంశతి ర్భవత్యేకవిగ్ంశో వై పురుషః పురుషస్యాఽఽప్త్యై [3]వ్యృద్ధం వా ఏతత్ప్రాజై రమేధ్యం యత్పురుషశీర్షగ్ం సప్తధా వితృణ్ణాం వల్మీకవపాం ప్రతి నిదధాతి సప్త వై శీర్షణ్యాః ప్రాణాః ప్రాణైరేవైన త్సమర్ధయతి మేధ్యత్వాయ [4]యావత్తః (౧)వై మృత్యుబన్ధవ స్తేషాం యమ అధిపత్యం పరీయాయ యమగాథాభిః పరిగాయతి యమాదేవైనద్వ్యృద్ధ్యై [5]తిసృభిః పరి గాయతి త్రయ ఇమే లోకా ఏభ్య ఏవైనల్లోకేభ్యో వ్యృద్ధ్యై [6]తస్మాద్గాయతే న దేయం గాథా హి తద్వ్యృద్ధ్యై [7]ఽగ్నిభ్యః పశూనాలభతే కామా వా అగ్నయః కామానేవావరున్ధే [8]యత్పశూ న్నాఽఽలభేతానవరుద్ధా అస్య (అ)పశవ స్స్యు ర్యత్పర్యగ్నికృతా నుత్సృజే ద్యజ్ఞవేశసం కుర్యా ద్యత్సగ్ంస్థాపయే ద్యాతయామాని శీర్షాణి స్యు ర్యత్పశూనాలభతే తేనైవ పశూనవరున్ధే యత్పర్యగ్నికృతా నుత్సృజతి శీర్షా మయాతయామత్వాయ ప్రాజాపత్యేన సగ్ంస్థాపయతి యజ్ఞో వై ప్రజాపతి ర్యజ్ఞ ఏవ యజ్ఞం ప్రతిష్ఠాపయతి [9]ప్రజాపతిః ప్రజా అసృజత స రిరిచానోఽమన్యత స ఏతా ఆప్రీరపశ్యత్తాభిర్వై సముఖతః (౩)ఆత్మాన మాఽప్రీత యదేతా ఆప్రియో భవన్తి యజ్ఞో వై ప్రజాపతి ర్యజ్ఞమేవైతాభి ర్ముఖత ఆప్రీణా[10]త్యపరిమిత ఛన్దసో భవన్త్యపరిమితః ప్రజాపతిః ప్రజాపతే రాప్త్యై [11]ఊనాతిరిక్తా మిథునాఃప్రజాత్యై [12]లోమశం వై నామైతచ్ఛన్దః ప్రజాపతేః పశవో

లోమశాః పశూనే వావ రున్ధే [13]సర్వాణి వా ఏతా రూపాణి సర్వాణి రూపాణ్యగ్నౌ చిత్యే క్రియన్తే
తస్మాదేతా అగ్నే శ్చిత్యస్య (౪)భవన్త్యే [14]కవిగ్ంశతిగ్ం సామిధేనీ రన్వాహ రుగ్వా ఏకవిగ్ంశో
రుచమేవ గచ్ఛత్యథో ప్రతిష్ఠామేవ ప్రతిష్ఠా హ్యేకవిగ్ంశ [15]శ్చతుర్విగ్ంశతి మన్వాహ చతుర్విగ్ంశతి
రర్ధమాసాః సంవత్సరః సంవత్సరోఽగ్ని ర్వైశ్వానరః సాక్షాదేవ వైశ్వానర మవరున్ధే [16]పరాచీ
రన్వాహ పరాఙివ హి సువర్గో లోకః [17]సమాస్త్వాఽగ్న ఋతవో వర్ధయన్త్విత్యాహ సమాభి
రేవాగ్నిం వర్ధయతి (౫)ఋతుభిః సంవత్సరం [18]విశ్వా ఆశాహి ప్రదిశః పృథివ్యా ఇత్యాహ
తస్మాదగ్నిః సర్వా దిశోఽను విభాతి [19]ప్రత్యాహతామశ్వినా మృత్యు మస్మాదిత్యాహ
మృత్యుమేవాస్మా దపనుదత్యుద్వయం తమసస్పరీత్యాహ పాప్మా వై తమః పాప్మానమేవాస్మా
దపహన్త్య[20]గన్మ జ్యోతి రుత్తమ మిత్యాహాసౌ వా ఆదిత్యో జ్యోతి రుత్తమ మాదిత్యస్యైవ
సాయుజ్యం గచ్ఛతి [21]న సంవత్సర స్తిష్ఠతి నాస్య శ్రీ స్తిష్ఠతి యస్యైతాః క్రియన్తే జ్యోతి
ష్మతీ ముత్తమా మన్వాహ జ్యోతిరేవాస్మా ఉపరిష్టా ద్ధాతి సువర్గస్య లోకస్యానుఖ్యాత్యై ॥ ౯ ॥

(యావన్తోఽస్య ముఖత శ్చిత్యస్య వర్ధయత్యాదిత్యోఽష్టావిగ్ంశతిశ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే ప్రథమ ప్రపాఠకేఽష్టమోఽనువాకః।

## వేదార్థదీపిక

**అవతారిక:** సప్తమానువాకమునందు ఉఖా సంస్కారము చెప్పఁబడినది. ఈ అష్టమానువాకమునందు సామిధేనీ ఋక్కులకు బ్రాహ్మణము చెప్పవలసియున్నది. పిమ్మట ప్రయాజ యాజ్యలు, ఆఘారమంత్రము, యాజ్యానువాక్యలు వ్యాఖ్యా

నింపఁదగియున్నవి. కాని అవి యన్నియు పశుప్రయోగాంతర్భూతములు కావున, పశువిధిని జెప్పు మంత్రములను వదలి వానికి బ్రాహ్మణము సమంజసము కాదు. పశువిధాయక మంత్రములకంటెను ముందుగా అగ్నిచయనాఖ్య కర్మ యందు పురుషశీర్ష సంపాదనము ఆవసరము కావున, తత్సంపాదనము ప్రథమమునఁ జెప్పఁబడుచున్నది.

1. అర్థము: (అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) ఏకవింశత్యా మాషైఃఇరువదియొక్క మాష బీజములతో (కూడినవాఁడై), పురుషశీర్షమ్పురుషుని శిరస్సును, అచ్ఛైతి(దొందుటకు) వెళ్లవలెను. మాషాఃమాషబీజములు (మినుపగింజలు) అమేధ్యాఃవైఅపవిత్రమైనవే. పురుషశీర్షమ్(చనిపోయిన) పురుషునియొక్క శిరస్సు, అమేధ్యమ్అపవిత్ర మైనది. అస్యఈ అగ్నిచయనాఖ్యకర్మకు, అమేధ్యైరేవఅపవిత్రములయిన మినుపగింజలచేతనే, అమేధ్యమ్పురుషశిరస్సుయొక్క అపవిత్రాంశమును, నిరవదాయతొలఁగించి, మేధ్యంకృత్వాపవిత్రమైనదానినిగాఁ జేసి, ఆహరతితీసికొనిరావలెను.

తాత్పర్యము: బాణహతుఁడు లేదా అశని హతుఁడైన వైశ్యునియొక్క శిరస్సు కాని, క్షత్త్రియుని శిరస్సు కాని, ఈ యగ్నిచయనమునందు అవసరమై యున్నది. అందుకై అధ్వర్యుఁడు ఇరువదియొక్క మినుపగింజలను తీసికొని వెళ్లి ఆ శిరస్సుపై నుంచి ఏడు బెజ్జములతోఁగూడియున్న పుట్టమట్టిని ఆ శిరస్సుపై ఆచ్ఛాదనము చేసి ఆ శిరస్సును తీసికొని రావలయును. రజకుఁడు వస్త్రమాలిన్యమును మలినమైన చవిటి మట్టిచే పోఁగొట్టి వస్త్రమును శుభ్రమైనదిగాఁ జేయువిధముగ మలినమైన పురుష శిరస్సును మలినము లైన మినుపగింజలచే శుద్ధమైన దానినిగాఁ జేసి తీసికొనిరావలెను. మినుములు యజ్ఞమునకు అనర్హములు కావున అవి యజ్ఞము విషయమున అపవిత్రము లైనవి. హతుఁడైన పురుషునియొక్క శిరస్సు అపవిత్రమను విషయము ప్రసిద్ధమే.

2. అర్థము: ఏకవింశతిఃపూర్వోక్త మాషబీజములు ఇరువది ఒక్కటి, భవన్తికావలెను. పురుషఃపురుషుఁడు, ఏకవింశఃవైఇరువదియొక్క సంఖ్య కలవాఁడే. (ఏషాఈ సంఖ్య,) పురుషస్యపురుషునియొక్క, ఆప్త్యైప్రాప్తికొఱకు, భవతిఅగుచున్నది.

తాత్పర్యము: ఇరువదియొక్క మినపగింజలను తీసికొనివెళ్లి పురుష శిరస్సును తీసికొనిరావలెనని పూర్వమంత్రమునఁ జెప్పఁబడినది. ఆ సంఖ్య యీ మంత్రమున ప్రశంసింపఁబడుచున్నది. మాషసంఖ్య ఇరువదియొకటి. పురుషుఁడు ఇరువదియొక్క సంఖ్య కలవాఁడు, ఎట్లనఁగా అతనిచేతుల వ్రేళ్లు పది. పాదముల వ్రేళ్లు పది. ఆత్మ ఒకటి. ఈ విధముగ పురుషుఁడు ఏకవింశతి సంఖ్యోపేతుఁడు. "దశ హస్త్యా అఙ్గులయో దశ పద్యా ఆతైకవిగ్ంశః" అని పురుషునకుఁ గల ఏకవింశతి సంఖ్యాపూరకత్వము శ్రుతియందు వేఱొకచోట చెప్పఁబడినది. కావున ఇచట ఈ మాష సంఖ్య పురుషప్రాప్తికి హేతువగుచున్నది.

3. అర్థము: యత్ పురుషశీర్షమ్తెగిన పురుషుని శిరస్సు ఏది, (అస్తికలదో), ఏతత్ఈ పురుషశిరస్సు, ప్రాణైఃప్రాణములచే, వ్యృద్ధం వైవియుక్తమైనదే. (తత్ఆ కారణమువలన), అమేధ్యమ్అపవిత్ర మైనది. సప్తధాఏడువిధములుగ, విత్తృణ్ణామ్రంధ్రములు చేయఁబడియున్న, వల్మీకివపామ్పుట్టయొక్కకొన మాదిరిగానున్న మృత్పిండమును, ప్రతినిదధాతి(శిరోరహిత కబంధమునందు శిరస్థానమున) శిరస్సునకు బదులుగ నుంచవలెను. శీర్షద్యాఃప్రాణాఃశిరోగత ప్రాణములు, సప్తవైఏడే. (ఏవం సతిఇట్లు కాఁగా, అధ్వర్యుఃఅధ్వర్యుఁడు), ఏనత్ఈ శిరస్సును, ప్రాణైరేవప్రాణములతోడనే, సమర్ధయతిసమృద్ధముగఁ జేసినవాఁడగుచున్నాఁడు. (తచ్చఆ ప్రాణములతోఁగూడియుండుటయు), మేధ్యత్వాయపవిత్రతకొఱకు, భవతిఅగుచున్నది.

తాత్పర్యము: పూర్వోక్తవిధముగ తీసికొని రాఁబడిన పురుషశిరస్సు ప్రాణ వియుక్తమై యుండుటచే అపవిత్ర మైనది. అందువలన శిరస్సును తొలఁగించి దాని స్థానమున వల్మీకముయొక్క వపాకొంముగనున్న ఏడు బెజ్జములు

గలిగిన మృత్పంహతిని (మట్టిగడ్డను) స్థాపించవలెను. జీవించియున్న శిరస్సునందుఁ గల ప్రాణములు కూడ సప్తసంఖ్యాకములే. సప్తచ్ఛిద్రోపేతమైన వపాకార మృత్పంహతిని కబంధముయొక్క శిరస్థానమున నుంచుటచే అది ప్రాణసమృద్ధమై యున్నట్లు ఉండును. ఈ ప్రాణములతోఁ గూడియుండుట వధ్రితకొఱ కగుచున్నది.

4. అర్థము: యావన్తః మృత్యుబన్ధవః వై-ఎందఱు మృత్యుబంధువులై, (సన్తి-కలరో), తేషామ్-వారికి అందఱికి, యమఃయముఁడు, ఆధిపత్యమ్-ఆధిపత్యమును, పరీయాయ-పొందెను. యమగాథాభిః-యమునిగాథలను గానము చేయునట్టి ఋక్కులచేత, పరిగాయతి-అంతటను గానము చేయవలెను. (సఃఆ గానము చేసిన అధ్వర్యుఁడు), యమాదేవ-యమునిమండియే, ఏనత్-ఈ పురుషశిరస్సును, వృఙ్క్తే-విడిపించుచున్నాఁడు.

తాత్పర్యము: "హిరణ్యకక్ష్యామ్బుధరా" నిత్యాది మంత్రముచేతను, ఇతర స్థలములందుఁ గూడ "కాలాంతకాది" శబ్దముల చేతను ప్రతిపాదితులైన మృత్యుబంధువుల కందఱకు యముఁడు ఆధిపత్యమును వహించెను. అరణ్యకాండమునందు పితృమేధ ప్రపాఠకమునందు యముని గాథలను గానము చేయునట్టి "కౌష్ట్యే"త్యాది ఋక్కులు కొన్ని చెప్పఁబడినవి. అధ్వర్యుఁడు ఇచట ఆ ఋక్కులను పఠించవలెను. అట్లు పఠించిన అధ్వర్యుఁడు ఈ పూర్వోక్తమైన పురుష శిరస్సును యముని సమీపమునుండి విడిపించినవాఁడగుచున్నాఁడు.

5. అర్థము: తిసృభిఃమూఁడు ఋక్కులచేత, పరిగాయతి-అంతటను గానము చేయవలెను. ఇమే లోకాఃఈ పృథివ్యాది లోకములు, త్రయఃమూఁడు, విభ్యఃఏవ-ఈ ముల్లోకములనుండియే, ఏనత్-ఈ పురుషశిరస్సును, వృఙ్క్తే-విడిపించుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వోక్తములయిన యమగాథలు గల ఋక్కులలో అధ్వర్యుఁడు మూఁడు ఋక్కులను గానము (పఠనము) చేయవలెను. ఈ పృథివ్యాది లోకములు మూఁడు కావున, అట్లు గానము చేసిన అధ్వర్యుఁడు ఈ ముల్లోకములనుండి ఈ పురుషశిరస్సును వేఱుచేసి స్వాధీనము చేసికొనుచున్నాఁడు.

6. అర్థము: హి-ఏ కారణమువలన, గాథా-గానవిద్య, తత్-ఆ ద్రవ్యమును, (అమేధ్యం కృత్వా-అపవిత్రముఁజేసి), వృఙ్క్తే-(దేవపితృ కార్యములనుండి) విడిపించుచున్నదో, తస్మాత్-ఆ కారణమువలన, గాయతే-గానము చేయు బ్రాహ్మణునకై, న దేయమ్-దానము చేయరాదు.

తాత్పర్యము: గానవిద్య ఆ దానము చేసిన ద్రవ్యమును అపవిత్రముగాఁ జేసి దేవపితృకార్యములందు వర్జితమగునదిగాఁ జేయుచున్నది. కావున యాజనాధ్యాపన ప్రతిగ్రహములను విడిచి గానముచేతనే జీవికను సంపాదించుకొను నట్టి బ్రాహ్మణునకు దానము చేయరాదు. (ఇది ప్రసంగవశమునఁ జెప్పిన విషయము.)

7. అర్థము: అగ్నిభ్యఃఅగ్నులకొఱకు, పశూన్-పశువులను, ఆలభతే-ఆలంభనముచేయవలెను. అగ్నయఃఅగ్నులు, కామాఃవై-పుత్ర పశ్వాది హేతువులే. తస్మాత్-ఆ యాలంభనమువలన, యజ్వా-యాగకర్త, కామాన్-పుత్ర పశ్వాదులను, అవరున్ధే ఏవ-నిశ్చయముగఁ బొందుచున్నాఁడు.

తాత్పర్యము: కామ్యన్తే ఇతి కామాఃకోరఁబడుచున్నవి కనుక కామాఃఅనఁగా పుత్రులు పశువులు మున్నగునవి. యజమానుఁడు అగ్నులకొఱకు పశువుల నాలంభనము చేయవలెను. ఇట్లు ఆలంభనము చేసిన యజమానుఁడు నిశ్చయముగ పశువులను పొందు(చున్నాఁడు)ను.

8. అర్థము: పశూన్-పశువులను, నాలభేత యత్-ఆలంభనము చేయనిచో, అస్య=ఈ యాగకర్తకు, పశవఃపశువులు, అవరుద్ధాఃన స్యుఃప్రాప్తములు కావు. (పొందఁబడినవికావు.) వర్యగ్నికృతాన్=అగ్నికి ప్రదక్షిణము

చేయఁబడిన పశువులను, ఉత్సృజేత్-విడిచినచో, యజ్ఞవేశసమ్-యజ్ఞవిఘాతమును, కుర్యాత్-చేయు వాఁడగును. సంస్థాపయేత్ యత్-యజ్ఞ పరిసమాప్తి పర్యంతము అగ్నిసమీపమున ఉంచినచో, శీర్షాణి-పశువుల శిరస్సులు, యాతయామాని-సారము పోయినవి (సారవిహీనములు), స్యుః-అగును. (తస్మాత్-అందువలన), పశూన్-పశువులను, ఆలభేత-ఆలంభనము చేయవలయును. (యజమానఃయజమానుఁడు), తేనైవ-ఆ పశ్వానంభనముచేతనే, పశూన్-పశువులను, అవరున్ధే-పొందుచున్నాఁడు. పర్యగ్నికృతాన్-అగ్నికి ప్రదక్షిణము చేయఁబడిన పశువులను, ఉత్సృజతి యత్-విడిచినచో, శీర్ష్ణామ్ అయాతయామత్వాయ= శిరస్సులు సారహీనములు కాకుండుటకై, ప్రాజాపత్యేన-ప్రజాపతి దేవతాకమైన తూపరముచే (కొమ్ములులేని పశువిశేషముచే), సంస్థాపయతి-సమాపనము చేయవలెను. ప్రజాపతిఃప్రజాపతి, యజ్ఞో వై -(యజ్ఞోత్పాదకుఁడగుటవలన) యజ్ఞ స్వరూపుఁడే. (తదా-అప్పుడు), యజ్ఞే ఏవ=యజ్ఞమునందే, యజ్ఞమ్-యజ్ఞమును, ప్రతిష్ఠాపయతి-ప్రతిష్ఠింపఁజేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: అగ్నిచయనమునందు యజమానుఁడు పశువులను ఆలంభనము చేయనిచో పశువులు యజమానునకు అలభ్యము లగును. పశువులను అగ్నికంతటను ప్రదక్షిణము చేయించి విడుచుట ఒకపక్షము. అట్లు విడిచినచో యజ్ఞ భ్రంశము కలుగును. యజ్ఞపరిసమాప్తి పర్యంతము పశువులను అగ్నిసమీపమున నిలిపి యుంచినచో ఆ పశువుల శిరస్సులు సారవిహీనములై భవిష్య చ్చయనమునందు అనుపధేయత్వ ప్రసంగము ఏర్పడును. కావున ఈ దోషత్రయము కలుగకుండుటకై పశువుల నాలంభనము చేయవలయును. మఱియు కొన్ని పశువులను అగ్నికి ప్రదక్షిణము చేయించి విడువవలెను. ఈ విధముగ ఆలంభనము, ఉత్సర్జనము రెండింటిని ఆచరించినచో పశువులు అలభ్యము లగుట, అనుపధేయత్వము అను రెండు దోషములు పరిహృతము లగును. ప్రజాపతిదేవతాకమైన తూపరమును ఆలంభనము చేయుటచేత యజ్ఞభ్రంశ రూపదోషము కూడ నుండదు. యజ్ఞోత్పాదకుఁడగుటచే ప్రజాపతి యజ్ఞస్వరూపుఁడే. కావున యజమానుఁడు యజ్ఞమునందే యజ్ఞమును ప్రతిష్ఠింపఁజేసినవాఁ డగును.

9. అర్థము: ప్రజాపతిఃప్రజాపతి, ప్రజాఃప్రజలను, అసృజతసృజించెను. సఃఆ ప్రజాపతి, రిరిచానఃఇతి)=(తాను) రిక్తుఁడనని, అమన్యతతలఁచెను. సఃఅతఁడు, ఏతాఃఆప్రీఃఈ ఆప్రీనామక ఋక్కులను, అపశ్యత్-చూచెను(కనుఁగొనెను.) సఃప్రజాపతి, తాభిఃఆ అప్రీనామక ఋక్కులచేత, ముఖతఃఏవ=యజ్ఞప్రారంభమునందే, ఆత్మానమ్=తనను, ఆప్రీణిత-సంతోష(తృప్తి)పఱచుకొనెను. యత్-ఏకారణమువలన, ఏతాఃఈ ఋక్కులు, ఆప్రియఃభవన్తి-ఆత్మను సంతోషపఱచునవి అగుచున్నవో, ప్రజాపతిఃప్రజాపతి, యజ్ఞఃవై -యజ్ఞ స్వరూపుఁడే. యజ్ఞమేవ=యజ్ఞమునే, ఏతాభిఃఈ ఆప్రీ ఋక్కులచేత, ముఖతఃఏవ=ప్రారంభమునందే, ఆప్రీణాతి-సంతుష్టమైనదిగాఁ జేయుచున్నాఁడు.

తాత్పర్యము: (ఈ యనువాకమునందు ఇంతవఱకు ఉపోద్ఘాత రూపమున పశువులు విహితము లైనవి. ఇఁక చతుర్థకాండ గత ప్రథమ ప్రపాఠకమునందలి సప్తమాష్టమానువాకోక్త మంత్రములకు బ్రాహ్మణము చెప్పవలసియున్నది. వానిలో సప్తమానువాకమునందు సామిధేనీ ఋక్కులు కలవు. అష్టమానువాకమునందు ఆప్రీనామక ఋక్కులు కలవు. ఈ ఉభయవిధములైన ఋక్కులలో సామిధేనీఋక్కులు పూర్వాభిహితములు, పూర్వానుష్ఠేయములు కూడ. అయినను "అభ్యర్హితం పూర్వం" అను వైయాకరణోక్త న్యాయము ననుసరించి ప్రీతి హేతువులైన ప్రయాజ యాజ్యలు అభ్యర్హితము లగుటవలనఁ గాని, "సూచీకటాహ" న్యాయము ననుసరించి అల్పములుగా వక్తవ్యము లగుటవలనఁగాని ప్రథమమున అష్టమానువాకోక్తములయిన ఆప్రీనామక ఋక్కులే చెప్పఁబడుచున్నవి.)

పూర్వము ప్రజాపతి ప్రజలను సృజించుటచే సామర్థ్యము క్షీణించుటవలన తనను తాను రిక్తునిగా (సామర్థ్యవిహీనునిగా) తలఁచెను. పిమ్మట అతఁడు ఆప్రీ నామక ఋక్కులను బలప్రపూరకములుగా మనస్సున

ఆలోచించి నిశ్చయించుకొనెను. పిమ్మట ఆ ప్రజాపతి ఆ ఆప్రీ ఋక్కులచేత యజ్ఞప్రారంభమునందే ఆత్మను సంతృప్తముగాఁ జేసికొనెను. అందువల్ల ప్రయాజానుష్ఠానమునకై ఈ ఆప్రీ నామక ఋక్కులు ప్రయోక్తవ్యములై యున్నవి. ఆత్మను ప్రీతియుక్తముగాఁ జేయునవి అని 'ఆప్రీ' శబ్దార్థము. కావున యజమానుఁడు ప్రజాపతివలె ఈ ఆప్రీనామక ఋక్కులచే ఈ యజ్ఞమును ప్రారంభమునందే సంప్రీతమైనదిగాఁ జేయవలెను. ప్రజాపతిజన్య మగుటచే యజ్ఞము ప్రజాపతియే యగుచున్నది.

10. అర్థము: ("ఊర్ధ్వా అస్యే" త్యాద్యా ఋచః-'ఊర్ధ్వా అస్య' ఇత్యాదులయిన ఆప్రీ నామక ఋక్కులు,) అపరిమిత ఛన్దసాం-బహుప్రకార ఛందస్సు కలవి, భవన్తి-అగుచున్నవి. ప్రజాపతిః-ప్రజాపతి, అపరిమితః-అపరిమితుఁడు. (ఏతాః-ఈ అపరిమిత ఛందస్సు గల ఋక్కులు,) ప్రజాపతేః-ప్రజాపతియొక్క, ఆప్త్యై-ప్రాప్తికొఱకు, (భవన్తి-అగుచున్నవి.)

తాత్పర్యము: "ఊర్ధ్వా అస్య" ఇత్యాదులైన ఋక్కులు ఆప్రీ నామకములు. ఇవి వివిధములైన ఛందస్సులు కలిగియున్నవి. ఎట్లనఁగా-ఈ ఋక్కు లన్నియు మూఁడేసి పాదములు కలిగియున్నవి. వీనియొక్క ఆద్యంత్యపాదములు ఏకాదశాక్షరములు కలిగియున్నవి. వీనిలో కొన్నింటి మధ్యమ పాదములు పంచాక్షరములు కలవిగాను, కొన్ని షడక్షరములు కలవిగాను, కొన్ని సప్తాక్షరములు, అష్టాక్షరములు కలవిగాను ఉన్నవి. ఈ ఋక్కులలో కొన్ని ఉష్ణిక్ ఛందస్సును, కొన్ని గాయత్రీ ఛందస్సును కలిగియున్నవి. ప్రజాపతియు అపరిమిత మహిమ కలవాడు. అపరిమితత్వ సామ్యముచే ఈ ఋక్కులు ప్రజాపతి ప్రాప్తికి హేతువు లగుచున్నవి.

11. అర్థము: ఊనాతిరిక్తాః-అల్పాక్షరములు, అధికాక్షరములు కల ఈ ఋక్కులు, మిథునాః-మిథునమువంటివై, ప్రజాత్యై-సంతానోత్పత్తికై, (భవన్తి-హేతువు లగుచున్నవి.)

తాత్పర్యము: పంచాక్షరత్వము మొదలు అష్టాక్షరత్వము వఱకుఁగల ఋక్కుల మధ్యమ పాదములలో ఉత్తరోత్తరాపేక్షచే పూర్వపూర్వమునకు ఊనత్వము, పూర్వపూర్వాపేక్షచే ఉత్తరోత్తరమునకు అతిరిక్తత్వము (అధికత్వము) కలదు. ఈ విధముగ కోటిద్వయాత్మకత్వ ముండుటచే ఈ ఋక్కులకు మిథునత్వము సిద్ధించుచున్నది. ఈ మిథునత్వము ప్రజాననమునకు (సంతానోత్పత్తికి) సంపన్న మగుచున్నది. ఈ ఛందస్సుల మధ్యమ పాదములయందలి తారతమ్యము ఇచట ప్రశంసింపఁబడినది.

12. అర్థము: ఏతత్ ఛన్దసాం-అల్పాక్షర మధ్యమ పాదము కల ఈ పూర్వోక్తమైన ఛందస్సు, లోమశం వై నామ-లోమములవలె అల్పమైనదికదా: ప్రజాపతేః-ప్రజాపతియొక్క, పశవః-పశువులు, లోమశాః-సూక్ష్మమైనవి. అతః-ఈ సూక్ష్మత్వ సాదృశ్యమువలన, యజమానః-యజమానుఁడు, పశూన్ ఏవ-పశువులనే, అవరున్ధే-పొందుచున్నాఁడు.

తాత్పర్యము: అల్పాక్షర మధ్యమ పాదము గల ఈ పూర్వోక్త ఛందస్సు లోమ సదృశమైనది. (హస్త పాదాద్యల్పాద్యపేక్షచే లోమములు సూక్ష్ముములైనవి. ప్రజాపతిచే సృజింపఁబడిన పశువులు సూక్ష్ములైనవి. ఈ సూక్ష్మత్వ సామ్యమువలన అగ్నిచయనమునందు ఆప్రీ నామక ఋక్కుల నుపయోగించిన యజమానుఁడు పశువులను పొందుచున్నాఁడు.

13. అర్థము: ఏతాః-ఈ ఆప్రీ నామకములైన ఋక్కులు, సర్వాణి రూపాణి-న్యూనాతిరిక్త భావముచే వివిధరూపములు కలవై, (భాసన్తే-ప్రకాశించుచున్నవి.) చిత్యా అగ్నేః-చేతవ్యాగ్నియందు, సర్వాణి రూపాణి-సర్వరూపములు, క్రియన్తే-చేయఁబడుచున్నవి. తస్మాత్-ఆప్రీ ఋక్కులకు చిత్యాగ్నికిఁగల ఆ సాదృశ్యమువలన, ఏతాః-ఈ ఆప్రి ఋక్కులు, చిత్యస్య అగ్నేః-చిత్యాగ్నికి, భవన్తి-అంతటను ప్రియము అగుచున్నవి.

తాత్పర్యము: "ఊర్ధ్వా అస్య" ఇత్యాది ఋక్కులు న్యూనాతిరిక్త భావముచే వివిధ రూపములు కలవియై ప్రకాశించుచున్నవి. చిత్యాగ్నియందుఁ గూడ సర్వరూపములు చేయఁబడుచున్నవి. ఆప్రీ ఋక్కులకు చిత్యాగ్నికి ఈ విధముగ సాదృశ్య ముండుటవలన ఈ ఆప్రీ ఋక్కులు చిత్యాగ్నికి అత్యంతము ప్రియము లగుచున్నవి.

14. అర్థము: ఏకవింశతిః సామిధేనీఃఇరువదియొక్క సామిధేనీ ఋక్కులను, అను ఆహ–పఠించవలెను. ఏకవింశఃఇరువది యొకటి అను సంఖ్యచే గ్రాహ్యమైన ఏకవింశస్తోమము, రుగ్వై=దీప్తిరూపమే. (తతఃఅందువలన, యజమానఃయజమానుఁడు,) రుచమ్–దీప్తిని, గచ్ఛత్యేవ–నిశ్చయముగఁ బొందుచున్నాఁడు, అథో–మఱియు, ప్రతిష్ఠామ్–ప్రతిష్ఠను, గచ్ఛత్యేవ–నిశ్చయముగఁ బొందుచున్నాఁడు. ఏకవింశఃఏకవింశతి స్తోమము, ప్రతిష్ఠా హి–ప్రతిష్ఠారూపము కదా!

తాత్పర్యము: "ఏకాదశ ప్రాకృతీఃసమాస్త్వాగ్న ఇతి దశాఽఽగ్నికీఃప్రకృతి యాగమునకు సంబంధించిన సామిధేనీ ఋక్కులు పదునొకండు, చతుర్థకాండ ప్రథమ ప్రపాఠక సప్తమానువాకోక్తము లయిన "సమాస్త్వాగ్న" ఇత్యాదికము లయిన ఆగ్నికీ సామిధేనీ ఋక్కులు పది అని సూత్రకారులు నిర్వచించినారు. ఈ విధముగ సామిధేనీ ఋక్కు లిరువదియొకటి అయినవి. ఈ ఏకవింశతి సంఖ్యచే ఏకవింశ స్తోమము బుద్ధిస్థ మైనది స్ఫురించుచున్నది. "య ఏవం విద్వాగ్ంస ఏకవిగ్ంశతిరాత్ర మాసతే రోచన్త ఇతి" అని సప్తమ కాండము నందు ఏకవింశతి సంఖ్య దీప్తిహేతువుగా శ్రూయమాణ మగుటచే ఇచటనున్న ఏకవింశతి సంఖ్యచే బుద్ధిస్థ మైన ఏకవింశస్తోమము దీప్తిరూప మైనదని స్పష్ట మగుచున్నది. ఆ విధముగ ప్రకృతి యాగమునందు కామ్య సామిధేనీ ప్రస్తావమున ఏకవింశతి స్తోమములకు ప్రతిష్ఠ అనీ చెప్పఁబడుటవలన ఏకవింశ స్తోమము ప్రతిష్ఠారూపము కూడ నగుచున్నది. ఈ కారణముచే ఆ యేకవింశతి సంఖ్యచే ఏకవింశతి సామిధేనీ ఋక్కుల నుపయోగించిన యజమానుఁడు దీప్తిని, ప్రతిష్ఠను గూడఁ బొందుచున్నాఁడు.

15. అర్థము: చతుర్వింశతిమ్ అను ఆహ–ఇరువదినాలుగు ఋక్కులను పఠించవలెను. చతుర్వింశతిఃఅర్ధమాసాఃఇరువది నాలుగు అర్ధమాసములు, సంవత్సరఃసంవత్సరము, భవతిఅగుచున్నది. వైశ్వానరఃఅగ్నిఃవైశ్వానరాగ్ని, సంవత్సరఃసంవత్సర రూపుఁడు. (యజమానఃయజమానుఁడు, తతఃఆ చతుర్వింశతి సంఖ్య వలన,) సాక్షాత్ ఏవసాక్షాత్తుగానే, వైశ్వానరమ్వైశ్వానరాగ్నిని. అవరున్ధేపొందుచున్నాఁడు.

తాత్పర్యము: శాఖాంతరమునందు "ఉపేమసృక్షివాజయుఃఇత్యాది ధాయ్యఋక్కులు మూఁడు చెప్పఁబడినవి. ఆ మూఁడు ఋక్కులతోఁ గూడ పూర్వోక్తము లయిన ఇరువదియొక్క ఋక్కులు కలిసి ఇరువదినాలుగు ఋక్కు లగుచున్నవి. ఇరువదినాలుగు అర్ధమాసములు ఒక సంవత్సర మగుచున్నది. విశ్వేషాం నరాణాం హితఃవైశ్వానరఃఅగ్ని సర్వనరులకు దోహ పాకాదికారిగా హితుఁడు కావున వైశ్వానరుఁ డగుచున్నాఁడు. "సంవత్సరం ముఖ్యం భృత్వా" అని అగ్నికి సంవత్సర సంబంధము చెప్పఁబడుటచే అట్టి వైశ్వానరాగ్ని సంవత్సర రూపుఁడు. కావున అగ్నిచయనకర్త చతుర్వింశతి సంఖ్యవలన అర్ధమాస సంవత్సరముల మూలమున ముఖ్యమైన వైశ్వానరాగ్నిని పొందుచున్నాఁడు.

16. అర్థము: వరాచీఃసామిధేనీ ఋక్కుల నావృత్తముగాకుండ, అన్వాహ–పఠించవలెను. సువర్గఃలోకఃస్వర్గలోకము, వరాజిపహి–ఆవృత్తము కానిదియే కదా!

తాత్పర్యము: "త్రిఃప్రథమా మన్వాహ త్రిరుత్తమామ్" అని ప్రకృతి యాగమునందుఁ చెప్పఁబడినది. అనఁగా సామిధేనీ ఋక్కులలో మొదటి ఋక్కును, అంత్యఋక్కును త్రిరావృత్తము చేయవలెనని యర్థము. దాని కపవాదముగా ఈ బ్రాహ్మణము అగ్నిచయనమునందు సామిధేనీ ఋక్కులను ఆవృత్తముగాకుండ పఠించవలెనని

చెప్పుచున్నది. స్వర్గలోకము ఆవృత్తము కానిది కావున సామిధేనీ ఋక్కులను ఆవృత్తి రహితముగ పఠ్యయనము చేయవలెనని భావము. కనుకనే ఏకవింశతి ఋక్కులను గాని, చతుర్వింశతి ఋక్కులను గాని పఠించవలెనని "ఏకవింశతిం చతుర్వింశతిం వా పరాచీః సామిధేనీ రన్వాహ" అని సూత్రకారులు నిర్దేశించిరి.

17. అర్థము: "హే అగ్నే!-ఓ యగ్నీ!, సమాః-సంవత్సరము, ఋతవః-ఋతువులు, సంపత్సరాః-సంవత్సరావయవములైన మాసములు, అర్ధమాసములు, ఋషయః-మంత్రద్రష్టలు, యాని సత్య-సత్యవచనములు ఏవి, (సన్తి-కలవో, తే సర్వేపి-అవియన్నియు), త్వా-నిన్ను, వర్ధయన్తు-వృద్ధి నొందించుఁగాక", ఇతి-అని, ఆహ-చతుర్థకాండ ప్రథమ ప్రపాఠక సప్తమానువాకమునందలి "సమాస్త్వాఽగ్న ఋతవో వర్ధయన్తు" ఇత్యాది మంత్రము చెప్పినది. (యజమానః-యజమానుఁడు, ఉఖాగ్నిధాఁణేన-ఉఖాగ్ని ధారణముచేత,) సమాభిరేవ-సంవత్సరముచేతనే, అగ్నిమ్-అగ్నిని, వర్ధయతి-వృద్ధి నొందించుచున్నాఁడు. ఋతుభిః-ఋతువులచేత, సంవత్సరమ్-సంవత్సరమును, వర్ధయతి-వృద్ధి నొందుచున్నాఁడు.

తాత్పర్యము: "ఓ అగ్నీ!, సంవత్సరము, ఋతువులు, మాసములు, అర్ధమాసములు నిన్ను వృద్ధి నొందించుఁగాక" అని అగ్నికి ఋక్కు చెప్పుటచే సంవత్సరము, ఋతువులు, మాసములు, అర్ధమాసములు అగ్న్యభివృద్ధి సాధనములని ఈ బ్రాహ్మణము స్పష్టము చేయుచున్నది.

18. అర్థము: "హే అగ్నే!-ఓ అగ్నీ!, (త్వదీయయా దీప్త్యా-నీ తేజస్సుచే, పృథివ్యాః-పృథివీ సంబంధములైన, విశ్వాః ప్రదిశః-ప్రధానములయిన ప్రాచ్యాది దిక్కులను, ఆగ్నేయాది విదిశలను, ఆభాహి-అంతటను భాసింపఁజేయుము", ఇతి-అని, ఆహ-పూర్వోక్త ఋక్కుయొక్క చతుర్థ పాదము చెప్పినది. తస్మాత్-ఆకారణమువలన, అగ్నిః-అగ్ని, సర్వా దిశః-సర్వ దిక్కులను, అను-అనుసరించి, విభాతి-విశేషముగ భాసించుచున్నాఁడు.

తాత్పర్యము: 'ఓ యగ్నీ! నీ తేజస్సుచే సమస్తములైన ప్రాచ్యాది ప్రదిశలను, ఆగ్నేయాది విదిశలను అంతటను భాసింపఁజేయుము' అని పూర్వోక్త మంత్ర చతుర్థపాదము చెప్పుటచే అగ్ని అన్ని దిక్కులందును ప్రకాశించుచున్నాఁడు అని స్పష్టమగుచున్నది. "ఆభాహి" అను పదముయొక్క తాత్పర్యము ఈ బ్రాహ్మణమున వివరించఁబడినది.

19. అర్థము: "హే అగ్నే!-ఓ యగ్నీ! దేవానాం భిషజా-దేవతల వైద్యులయిన, అశ్వినా-అశ్వినీ దేవతలు, (భిషజా-భిషజౌ, అశ్వినా-అశ్వినౌ, లుప్తద్వివచనాంతములు ఛాందసములు) శచీభిః-స్వకీయ శక్తులచేత, అస్మాత్-ఈ యజమానునుండి, మృత్యుమ్-మృత్యువును, ప్రత్యౌహతామ్-తొలఁగించుదురుగాక", ఇతి-అని, ఆహ-పూర్వోక్తానువాకమునందలి తొమ్మిదవ ఋక్కు చెప్పినది. (తత్-ఆ కారణమువలన, అధ్వర్యుః-అధ్వర్యుఁడు,) అస్మాత్-ఈ యజమానునుండి, మృత్యుమ్-మృత్యువును, అపనుదత్యేవ-నిశ్చయముగ పోఁగొట్టుచున్నాఁడు.

తాత్పర్యము: "ఓ అగ్నీ! అశ్వినీ దేవతలు ఈ యజమానునుండి అపమృత్యువును తొలఁగించుదురుగాక" అని పూర్వోక్త ఋక్కుయొక్క తృతీయపాదము చెప్పినది. "ప్రత్యౌహతామ్" అని యుండిన ఈ ఋక్కును పఠించుటవలన అగ్ని ఈ యజమానునుండి నిశ్చయముగ అపమృత్యువును తొలఁగించునని భావము "అశ్వినా"-అశ్వినౌ-లుప్త ద్వివచనాంతము.)

20. అర్థము: వయమ్-మేము, తమసః-తమస్సుకంటె, ఉత్తరమ్-ఉత్కృష్టమైన, జ్యోతిః-అగ్ని సంబంధమైన జ్యోతిస్సును, పశ్యన్తః-చూచుచున్నవారమై, దేవత్రా-దేవతల మధ్యమందు, సూర్యం దేవమ్-సూర్యదేవుని రూపమున నుంటున్న, ఉత్తమం జ్యోతిః-అగ్నిసంబంధియేయైన ఉత్తమ జ్యోతిస్సును, అగన్మ-

పొందితిమి. ఇతి=అని, ఆహ=“ఉద్వయం తమసస్పరి” త్యాది దశమ ఋక్కు చెప్పినది. పాప్మా వై=పాపమే, తమఃతమ శ్శబ్దార్థము. (అతఃఇందువలన, అగ్నిఃఅగ్నిదేవుఁడు,) అస్మాత్=ఈ యజమానుఁడి, పాప్మానమేవ=పాపమునే, అపహన్తి=నశింపఁజేయుచున్నాఁడు.

తాత్పర్యము: ఇచట దశమ ఋక్కునందలి తమ శ్శబ్దార్థము నిర్వచింపఁబడినది. “మేము తమస్సుకంటె నుత్కృష్టమైన అగ్నిసంబంధి జ్యోతిస్సును చూచుచున్నవారమై దేవతల మధ్యమున సూర్యరూపమున ఉంటున్న అగ్ని సంబంధియగు ఉత్తమ జ్యోతిస్సును పొందితిమి” అని దశమఋక్కు చెప్పుటవలన అగ్ని ఈ యజమానుని పాపమును పోఁగొట్టుచున్నాఁడని భావము. ఈ దశమ ఋక్కు నందలి తమశ్శబ్దము పాపార్థకమని ఈ బ్రాహ్మణము నిర్వచించినది. జ్యోతిస్సు తమోనివారక మగుటచే ఉత్కృష్ట మైనది.

21. అర్థము: “అగన్మ జ్యోతిరుత్తమమ్” ఇతి ఆహ=ఉత్తమం జ్యోతిఃఅగన్మ=ఉత్తమ జ్యోతిస్సును పొందితిమి” అని దశమఋక్కుయొక్క చతుర్థ పాదము చెప్పినది. అసౌ ఆదిత్యఃవై=ఈ ఆదిత్యుఁడే, ఉత్తమం జ్యోతిఃఉత్తమ జ్యోతిస్సు. (అతఃఇందువలన, యజమానఃయజమానుఁడు,) అస్య=ఈ ఆదిత్యునియొక్క, సాయుజ్యమేవ=సహభావమునే, గచ్ఛతి=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వోక్త దశమఋక్కు చతుర్థపాదము “ఉత్తమ జ్యోతిస్సును పొందితిమి” అని చెప్పినది. ఉత్తమ జ్యోతిస్సు అనఁగా ఈ ఆదిత్యుఁడే కావున ఈ అగ్నిచయనకర్త దేవలోకమునందు సూర్యుని సహభావమును పొందునని భావము. ఈ బ్రాహ్మణము జ్యోతిశ్శబ్దార్థమును వివరించినది.

22. అర్థము: యస్య=ఏ యజమానుని నిమిత్తము, ఏతాఃఏ“సమాస్త్వాగ్నే” ఇత్యాది సామిధేనీ ఋక్కులు, క్రియన్తే=చేయఁబడుచున్నవో, (అగ్నిచయనమునందు ఉపయోగింపఁబడుచున్నవో,) అస్య=ఈ యజమానునకు, సంవత్సరఃస్వర్గాధిగత్యర్థ ముఖ్యాగ్ని ధారణ హేతువైన సంవత్సరము, న తిష్ఠతి=ఉండుట లేదు. శ్రీఃఏతదగ్ని సాధన సమూహరూప శ్రీ, న తిష్ఠతి=ఉండుటలేదు. జ్యోతిష్మతీమ్=జ్యోతిశ్శబ్ద ఘటితమైన, “ఉద్వయం తమసస్పరి జ్యోతిరుత్తరమ్” ఇత్యాది ఋక్కును, ఉత్తమామ్=సామిధేనీ ఋక్కులలో ఉత్తమముగా (వదిఋక్కులలో ఉత్తమము అనఁగా చివరిదిగా), అన్వాహ=పేర్కొనెను. (అతఃఈ కారణము వలన,) అస్మై=ఈ యజమానునికొఱకు, సువర్గస్య లోకస్య=స్వర్గలోకము యొక్క, అనుఖ్యాత్యై=అనుఖ్యాతికొఱకు, జ్యోతిరేవ=జ్యోతిస్సునే, ఉపరిష్టాత్=ఉపరిభాగమున, దధాతి=ధరింపఁజేయుచున్నాఁడు.

తాత్పర్యము: “సమాస్త్వాఽగ్నే” ఇత్యాది సామిధేనీ ఋక్కులు పదింటిలో “ఉద్వయం తమసస్పరి” త్యాది ఋక్కు దశమఋక్కుగా పఠింపఁబడినది. అగ్నిచయన కర్మయందు తచ్చయనకర్త నిమిత్తమై అధ్వర్యుఁడు సామిధేనీ ఋక్కులను పఠించును. ఆ ఋక్కులలో “ఉద్వయం తమసస్పరి” త్యాది ఋక్కును దశమ ఋక్కుగా పఠించుట వలనఁ గలుగు ప్రయోజనమును ఈ బ్రాహ్మణము సూచించుచున్నది. ఈ దశమ ఋక్కులో “జ్యోతి” శ్శబ్ద మున్నది. కనుక ఇది ‘జ్యోతిష్మతి’ అనఁబడుచున్నది. ఈ జ్యోతిష్మతీ ఋక్కును ఋక్కులలో నుత్తమముగా అనఁగా ఉపరిభాగమున పఠించుట వలన యజమానునకై ఊర్ధ్వదేశ వర్తియగు స్వర్గలోకము ప్రకటింపఁబడిన దగును. ఈ యజమానుఁడు స్వర్గమునొందుటకు సాధనమైన అగ్నిని ధరించుటకు కారణమైన సంవత్సరము కాని, ఏతదగ్ని సాధన సమూహరూప శ్రీ కాని సమర్థ మగుట లేదు. అనఁగా జ్యోతి రభావమువలన అవి స్వర్గమును పొందలేవు. అందువలన స్వర్గాధిగతి క్షమమైన జ్యోతిష్మతీ ఋక్కును ఉత్తమముగా (చరమభావిగా) పఠించవలెను. పఠించుటవలన పూర్వోక్త ఫలము కలుగును.

అష్టమానువాకము సమాప్తము

## అథ పఞ్చమకాణ్డే ప్రథమ ప్రపాఠకే నవమోఽనువాకః।

మూలము: షడ్భి ర్దీక్షయతి షడ్వా ఋతవ ఋతుభిరేవైనం దీక్షయతి [2]సప్తభి ర్దీక్షయతి సప్త ఛన్దాగ్ంసి ఛన్దోభిరేవైనం దీక్షయతి [3]విశ్వేదేవస్య నేతు రిత్యనుష్టుభోత్తమయా జుహోతి వాగ్వా అనుష్టు ప్తస్మా త్ప్రాణానాం వాగుత్తమై[4]కస్మాదక్షరా దనాప్తం ప్రథమం పదం తస్మా ద్యద్వాచోఽనా ప్తం తన్మనుష్యా ఉపజీవన్తి పూర్ణయా జుహోతి పూర్ణ ఇవ హి ప్రజాపతిః (౧)ప్రజాపతేరాప్త్యై న్యూనయా జుహోతి న్యూనాద్ధి ప్రజాపతిః ప్రజా అసృజత ప్రజానాగ్ం సృష్ట్యై [5]యదర్చిషి ప్రవృఞ్జ్యాద్ఘృతమవ రున్ధీత యదఙ్గారేషు భవిష్య దఙ్గారేషు ప్రవృణక్తి భవిష్యదేవావ రున్ధే భవిష్యద్ధి భూయో భూతాద్ధ్యాగ్ం ప్రవృణక్తి ద్విపాద్యజమానః ప్రతిష్ఠిత్యై [7]బ్రహ్మణా వా ఏషా యజుషా సంభృతా యదుఖా సా యద్ధిద్యేతాఽఽర్తి మార్ఛేత్ (౨)యజమానో హన్యేతాస్య యజ్ఞో మిత్రేణా ముఖాం తపేత్యాహ బ్రహ్మ వై మిత్రో బ్రహ్మన్నేవైనాం ప్రతిష్ఠాపయతి నాఽఽర్తిమార్ఛతి యజమానో నాస్య యజ్ఞో హన్యతే [8]యది భిద్యేత తైరేవ కపాలైః సగ్ంసృజేత్సైవ తతః ప్రాయశ్చిత్తి [9]ర్యో గతశ్రీః స్యాన్మథిత్వా తస్యావదధ్యా ద్ఘృతో వా ఏష స స్వామ్ (౩)దేవతా ముపైతి [10]యో భూతికామః స్యాద్య ఉఖాయై సంభవే త్పవిత్ర ఏవ తస్య స్యాదతో హ్యేష సంభవత్యేష వై స్వయంభూ ర్నామ భవత్యేవ [11]యం కామయేత ప్రాతృవ్య మస్మై జనయేయ మిత్యన్యత స్తస్యాఽఽహృత్యావదధ్యా త్సాక్షా

దేవాస్తై ప్రాతర్భవ్యం జనయ[12]త్యమ్బరీషా దన్నకామస్యావదధ్యా దమ్బరీషే వా అన్నం
ప్రియతే సయోన్యోవాన్నమ్ (4)అవరున్ధే [13]ముఖ్జా నవదధాత్యూర్గ్వై ముఖ్జా ఊర్జమేవాస్మా
అపి దధా[14]త్యగ్నిర్దేవేభ్యో నిలాయత స క్రుముకం ప్రావిశ త్క్రుముక మవదధ్యాతి యదేవాస్య
తత్ర న్యక్తం తదేవావరున్ధ [15]ఆజ్యేన సంయౌత్యేతద్వా అగ్నేః ప్రియం ధామ యదాజ్యం
ప్రియేణైవైనం ధామ్నా సమర్ధయత్యథో తేజసా (5)[16]వైకఙ్కతీ మాదధాతి భా ఏవావరున్ధే
[17]శమీమయీ మాదధాతి శాన్త్యై [18]సీద త్వం మాతురస్యా ఉపస్థ ఇతి తిస్రుభి ర్జాత ముప
తిష్ఠతే త్రయ ఇమే లోకా ఏష్వేవ లోకేష్వావిదం గచ్ఛత్యథో ప్రాణానేవాఽఽత్మ న్ధత్తే ॥ 6 ॥
(ప్రజాపతి ర్నచ్ఛేత్వావమేవాన్నం తేజసా చతుర్విగ్ంశచ్చ 1)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే ప్రథమప్రపాఠకే నవమోఽనువాకః ॥ 9 ॥

## వేదార్థదీపిక

అవతారిక: అష్టమానువాకమునందు అగ్నిచయనకర్మయందలి అగ్నికి సంబంధించిన పశువులు మున్నగువానిని గూర్చి వివరింపఁ బడినది. ఈ నవమానువాకమునందు ఉఖ్యజననముఁ గూర్చి చెప్పఁబడుచున్నది. 'ఉఖ' అను పాత్రమందు పుట్టినది కావున ఉఖ్యము. అనఁగా ఉఖాగ్ని యని యర్థము. అట్టి ఉఖ్యమయొక్క జననము ఈ యనువాకమునఁ జెప్పఁబడును.

1. అర్థము: షడ్భిః-"ఆకూతిమగ్నిం ప్రయుజగ్ం స్వాహా" ఇత్యాది షణ్మంత్రములచే సాధ్యమైన హోమముచేత, దీక్ష యతి-యజమానునకు దీక్షాఖ్య సంస్కారమును జేయవలెను. ఋతవః=ఋతువులు, షట్ వై=ఆజే. (తథా కృతే సతి-ఆ విధముగఁ జేయఁబడఁగా,) ఏనమ్=ఈ యజమానుని, (అధ్వర్యుః-అధ్వర్యుఁడు), ఋతుభిరేవ-ఋతువులచేతనే, దీక్షయతి=దీక్షాఖ్య సంస్కారమును జేయించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు అగ్నిచయనము చేయు యజమానునకు చతుర్థ కాండ ప్రథమప్రపాఠక నవమానువాక గతములైన "ఆకూతి మగ్నిం ప్రయుజగ్ం స్వాహా" ఇత్యాదులైన ఆఱు మంత్రములచేఁ జేయు హోమముచేత దీక్ష యను సంస్కారము చేయవలెను. ఋతువులు షట్సంఖ్యాకములు. ఈ హోమ సాధనములయిన

మంత్రములు షట్సంఖ్యాకములు. దీక్షాఖ్య సంస్కారము చేయించిన అధ్వర్యుడు షట్త్వ సంఖ్యా సామ్యముచే ఋత్విజులచేతనే యజమానునకు దీక్షా సంస్కారము చేయించినవాఁ డగుచున్నాఁడు.

2. అర్థము: సప్తభిః="ఆకూతిమగ్నిం ప్రయుజగ్ం స్వాహా" అను మంత్రము మొదలు "విశ్వేదేవస్య నేతుః" అను మంత్రము అంతముగాఁ గల ఏడు మంత్రములచేతను సాధ్యమైన హోమముచేత, (అధ్వర్యుః=అధ్వర్యుఁడు, యజమానమ్=యజమానుని,) దీక్షయతి=దీక్షా సంస్కారము కలవానినిగాఁ జేయవలెను. ఛన్దాంసి=గాయత్ర్యాది ఛందస్సులు, సప్త=సప్త సంఖ్యాకములు. (ఏవం కృతే సతి=ఈ విధముగఁ జేయఁబడఁగా, అధ్వర్యుః=అధ్వర్యుఁడు), ఏనమ్=ఈ యజమానుని, ఛన్దోభిరేవ=ఛందస్సులచేతనే, దీక్షయతి=దీక్ష కల వానినిగాఁ జేయుచున్నాఁడు.

తాత్పర్యము: "గాయత్రీ త్రిష్టుబ్జగతీ" ఇత్యాది మంత్రోక్తములయిన ఎనిమిది ఛందస్సులలో అంత్యములయిన 'ఉష్ణిక్' 'కకుభ్', ఛందస్సుల రెండింటి నొకటిగాఁ బేర్కొనుట వలన ఛందస్సులు సప్త సంఖ్యాకములని యిచటఁ బేర్కొనఁబడినది. అధ్వర్యుఁడు "ఆకూతి మగ్నిం ప్రయుజగ్ం స్వాహా" అను మంత్రము మొదలుకొని ఏడు మంత్రములచేఁ జేయు హోమముచేత యజమానునకు దీక్ష నొసఁగవలెను. ఇట్లు చేసినచో ఛందస్సులు సప్త సంఖ్యాకములు కావున సప్త ఛందస్సులచే అధ్వర్యుఁడు యజమానుని దీక్షితునిగాఁ జేసినవాఁ డగును. పూర్వోక్త మంత్రములలో మొదటి ఱు మంత్రములు హోమసాధనములు. "విశ్వేదేవస్య నేతుః "అను సప్తమ మంత్రము పూర్ణాహుతి సాధన మంత్రము.

3. అర్థము: ఉత్తమయా=ఉత్తమమైన, "విశ్వేదేవస్య నేతుః" ఇతి అనుష్టుభా="విశ్వేదేవస్య నేతుః" అనెడి అనుష్టుప్ ఛందస్కమైన ఋక్కుచేత, జుహోతి=హోమము చేయవలెను. అనుష్టుప్=అనుష్టుప్ ఛందస్సు, వాక్ వై=వాక్స్వరూపమే. తస్మాత్=ఆ కారణమువలన, ప్రాణానామ్=చక్షురాదీంద్రియములలో, వాక్=వాక్కు, ఉత్తమా=ఉత్తమ మైనది.

తాత్పర్యము: అనుష్టుప్ ఛందస్సు వాగ్రూపమైనదియు, సర్వ మంత్రములలో అంత్యమైనదియుఁ గావున అనుష్టుప్ఛంద స్కమైన "విశ్వేదేవస్య నేతుః" ఇత్యాది మంత్రముచేత అధ్వర్యుఁడు యజమానునకు దీక్షాసంస్కారము నొసఁగు సమయమున హోమము చేయవలెను. "ఆకూతి మగ్నిం ప్రయుజగ్ం స్వాహా" ఇత్యాదికము లయిన మంత్రములలో "విశ్వేదేవస్య నేతుః" అను మంత్రము సప్తమను. ఇది పూర్ణాహుతి సాధనము. మొదటి ఱు మంత్రములు సాధారణ హోమసాధనములు. వాక్కు విద్యత్సభయందు రాజసభయందు పూజింపఁబడుచున్నది. కావున ఉత్తమ మైనది. అనుష్టుప్పును వాగ్రూపముగా నభివర్ణించుటచే ఉత్తమ మైనది. కనుకనే ఉత్తమమైన అనుష్టుప్ఛందస్క ఋక్కుచే పూర్ణాహుతి చేయవలెనని చెప్పఁబడినది.

4. అర్థము: ఏకస్మాత్ అక్షరాత్=ఒక అక్షరము వలన, ప్రథమం పదమ్=ప్రథమపాదము, అనాప్తమ్=అసంపూర్ణ మైనది. తస్మాత్=అందువలన, వాచః=వాక్కుయొక్క, యత్ అనాప్తమ్=అసంపూర్ణ మైనది యేది (కలదో), మనుష్యాః=మనుష్యులు, తత్ ఉపజీవన్తి=దాని నాధారముగఁ గాని జీవించుచున్నారు. పూర్ణయా=అక్షర పూర్ణమైన ఋక్కుచేత, జుహోతి=హోమము చేయవలెను. ప్రజాపతిః=ప్రజాపతి, పూర్ణః ఇవ హి=సృష్టిచే పూర్ణుని వంటివాఁడు కదా! ప్రజాపతేః ఆప్త్యై=ప్రజాపతియొక్క ప్రాప్తికొఱకు, న్యూనయా=ఏకాక్షర ముచే న్యూనమైన ప్రథమపాదము కల ఋక్కుచే, జుహోతి=హోమము చేయవలెను. న్యూనాత్ హి=శూన్యము మండియే కదా!, ప్రజాపతిః=ప్రజాపతి, ప్రజాః=ప్రజలను, అసృజత=సృజించెను. (ఏతత్=ఈ అక్షర న్యూనత్వము,) ప్రజానామ్=ప్రజలయొక్క, సృష్ట్యై=సృష్టికొఱకు, (భవతి=అగుచున్నది).

తాత్పర్యము: "విశ్వేదేవస్య నేతుః" అను ఋక్కుయొక్క ప్రథమపాదమున ఒక అక్షరము న్యూన మైనది. లోకమున మనుష్యులు అసంపూర్ణ మైన వాక్కుయొక్క ప్రథమ పదము నాధారముగఁ గొని జీవించుచున్నారు కదా! అనఁగా–మూలాధారమునుండి ఉత్పన్న మైన వాయువు శిరఃపర్యంతము ప్రసరించుచున్నదై ముఖమున ఆ యా స్థానములందు వర్ణములను పుట్టించుచున్నది. వీనిలో మొదటి మూఁడు పదములు కంఠమున కథోభాగమునందే ఉండును. నాల్గవ పదము అభివ్యక్తమగును. కావున వాక్కుయొక్క చతుర్థపదమే వర్ణాభివ్యక్తి లక్షణ మైనది. "కనుకనే" గుహా త్రీణి నిహితా నేఙ్గయన్తి తురీయం వాచో మనుష్యా వదన్తి" అని చెప్పఁబడుచున్నది. ఇదియే వైఖరి వాక్కు అనఁబడును. ప్రజాపతి సృష్టిచే పరిపూర్ణుని వలె నున్నవాఁడు కనుక ప్రజాపతి ప్రాప్తికై అక్షర సంపూర్ణ పాదములు కల ఋక్కుచే హోమము చేయ వలెను. ఏకాక్షర న్యూనమైన పాదము గల ఋక్కుచేతను హోమముచేయవలెను. శూన్యము నుండియే ప్రజాపతి ప్రజలను సృజించెను. కావున ఇది ప్రజాసృష్టికిఁ గారణ మగుచున్నది. ఇచట ఈ మంత్రములు అశేష జగద్వ్యవహార సమర్థకములుగా వర్ణింపఁబడినవి.

5. అర్థము: (ఊఖామ్–ఊఖను) అర్చిషి=జ్వాలయందు, ప్రవృశ్చ్యాత్ యత్, (తపింపఁజేయుటకు) విడిచినచో, (యజమానః–యజమానుఁడు) భూతమ్–పూర్వ మున్నటువంటి ధనాదికమును, అవరున్ధీత–పొందును. అఙ్గారేషు ప్రవృశ్చ్యాత్ యత్–నిప్పుకణికలయందు ఊఖ నుంచినచో, భవిష్యత్–(ఇదివఱకు గృహమునందే) లేని ధనాదికమును, అవరున్ధీత–పొందును. (తత్–ఆ కారణము వలన) అఙ్గారేషు–నిప్పుకణికలయందు, (ఊఖామ్–ఊఖను,) ప్రవృణక్తి–బాగుగ విడువవలెను. (తదా–అప్పుడు, యజమానః=యజమానుఁడు), భవిష్యదేవ–ఇదివఱలో లేని ధనాదికమునే, అవరున్ధే–పొందుచున్నాఁడు. భూతాత్=గడచినదానికంటె (ఉన్నదానికంటె) భవిష్యత్–రాఁబోవునది, భూయః హి–గొప్పది కదా!

తాత్పర్యము: (మట్టితోఁ జేయఁబడిన 'ఊఖ' యను పాత్రమును అగ్నియందుంచి కాల్చుట ఇచట చెప్పఁబడుచున్నది.) ఊఖను అగ్నిజ్వాలయందుంచి కాల్చినచో ఆ యజమానుఁడు ఇంతవఱకు తనయింటిలో నున్న ధనమును పొందును. నిప్పుకణికలయందుంచి కాల్చినచో ఇదివఱలో తనయింట లేని ధనమును పొందును. లోకమునందే మానవుఁడును భూతార్థమును గూర్చి ప్రయత్నించఁడు. భవిష్యదర్థమును గూర్చియే సర్వమానవులు ప్రయత్నించుచుందురు. మానవులు ఉన్నధనముకంటె రాఁబోవు ధనమునే గొప్పదిగా భావింతురు. కావున భవిష్యదర్థ లాభమునకై అంగారములయందే ఊఖనుంచి కాల్చవలెను.

6. అర్థము: ద్వాభ్యామ్–"మా సుభిక్షా మా సుహరిషః" ఇత్యాది మంత్రముల రెండింటిచేత, ప్రవృణక్తి–బాగుగ అగ్నియందు కాల్చవలెను. యజమానః–యజమానుఁడు, ద్విపాత్–రెండు పాదములు కలవాఁడు. ఏతత్–ఇది, ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠకొఱకు, (భవతి–అగుచున్నది.)

తాత్పర్యము: అధ్వర్యుఁడు ఊఖా పాత్రమును అగ్నికణములందుంచి [1]"మా సుభిక్షా మా సుహరిషః" [2]"దృగ్ంహస్వ దేవి పృథివి" అను రెండు మంత్రములను పఠించుచు కాల్చవలెను. యజమానుఁడు రెండు పాదములు కలవాఁడు. ద్విత్వ సామ్యముచే రెండు మంత్రములను పఠించుచు కాల్చుటవలన యజమానునకు ప్రతిష్ఠ కలుగును.

7. అర్థము: ఊఖా యత్–ఊఖ యను పాత్రమేది (కలదో), ఏషా–ఈ ఊఖాపాత్రము, బ్రహ్మణా–బ్రహ్మ స్వరూపమైన, యజుషా–"వసవస్త్వా కృణ్వన్తు" ఇత్యాది మంత్రముచేత, సంభృతా వై–సంపాదింపఁబడినదియే. సా–ఆ ఊఖ, భిద్యేత యది–భిన్నమగుచో, యజమానః–యజమానుఁడు, ఆర్తిమ్–మరణమును, ఆర్ఛేత్–పొందును. అస్య–ఈ యజమానుని యొక్క, యజ్ఞః–యజ్ఞము, హన్యేత–నశింపఁజేయుబఁడును. (అతః=ఈ కారణమువలన), "హే మిత్రః=ఓ మిత్రదేవా!, ఏతామ్–ఈ, ఊఖామ్–ఊఖాపాత్రమును, తవ–తపింపఁ

జేయుము (కాల్చుము), ఇతి=అని, ఆహ=“మిత్రైతా ముఖామ్” ఇత్యాది మంత్రము చెప్పెను. మిత్రః=మిత్రదేవుఁడు, బ్రహ్మ వై=బ్రహ్మస్వరూపుఁడే. (ఏవం సతి=ఇట్లు కాఁగా, అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) బ్రహ్మన్నేవ=బ్రహ్మయందే, ఏనామ్=ఈ ఉఖను, ప్రతిష్ఠాపయతి=ప్రతిష్ఠింపఁజేయుచున్నాఁడు. యజమానఃయజమానుఁడు, ఆర్తిమ్=మరణమును, నార్ఛతి=పొందుట లేదు. అన్య=ఈ యజమానుని యొక్క, యజ్ఞఃయజ్ఞము, నహన్యతే=నశింపఁజేయఁబడుట లేదు.

తాత్పర్యము: ఉఖాపాత్రమును మిత్రదేవున కిచ్చి తపింపఁజేయవలసినదిగా “మిత్రైతా ముఖామ్” ఇత్యాది మంత్రము నందు చెప్పఁబడినది. దేవతాంతరమును పరిత్యజించి మిత్రదేవునకే ఉఖను ఇచ్చుటకుఁ గల కారణము ఈ బ్రాహ్మణమునందు చూపఁబడుచున్నది. ఉఖాపాత్రము బ్రహ్మ స్వరూపమైన “వసవస్త్వా కృణ్వన్తు” ఇత్యాది మంత్రముచే సంపాదింపఁబడినది. (తన్మంత్రము నుచ్చరించుచు నిర్మించఁబడినది.) కావున ఇది లోకమున మంత్రరహితముగ కుమ్మరిచే నిర్మించఁబడు ఘటాదికముకంటె భిన్న మైనది, పవిత్రమైన దియు. కావున ఇట్టి ఉఖ ప్రమాదవశమున పగిలినచో, యజమానుఁడు నశించును. యజమానుని యజ్ఞము నష్ట మగును. ఇట్టి దోషము సంభవింపకుండుటకై “ఓ మిత్రదేవాఃఈ ఉఖను తప్తమైనదిగాఁ జేయు”మని “మిత్రైతా ముఖామ్” అను మంత్రము చెప్పినది. మిత్రదేవుఁడు బ్రహ్మ స్వరూపుడు కావున ఈ విధముగ ప్రార్థించుటచే ఉఖాపాత్రమును బ్రహ్మయందే అర్పించిన ట్లగును. అప్పుడు యజమానుఁడు మరణించఁడు. యజ్ఞము నష్టము కాదు.

8. అర్థము: భిద్యేత యది=ఉఖాపాత్రము వగులునెడల, తైఃకపాలైఃఏవ=ఆ ఉఖయొక్క కపాలములచేతనే, సంస్కృతేత్=ఆ ఉఖను కలువ (అతికించ) వలెను. తతఃఆ భేదరూపమైన అపరాధమునుండి, సైవ=పునర్నిష్పాదితమైన ఆ ఉఖయే, ప్రాయశ్చిత్తిఃవిమోచన హేతువు, (భవతి=అగుచున్నది).

తాత్పర్యము: పక్వమైన ఉఖ పగిలినచో ఆ పగిలిన ముక్కలతోనే మఱికొంత మృత్తును మిశ్రణము చేసి మఱల ఉఖను నిష్పన్నము చేయవలెను. పునర్నిష్పన్నమైన ఆ ఉఖయే భేదరూపమైన అపరాధమునుండి విమోచన హేతు వగుచున్నది. (ఇచట ఉఖ పగిలినపుడు ప్రాయశ్చిత్తి విధింపఁబడినది.)

9. అర్థము: యఃఏ యజమానుఁడు, గతశ్రీఃఐశ్వర్యమును కోల్పోయినవాడు, స్యాత్=అగునో, తస్య=అతనికి, మథిత్వా=అగ్నిని మథించి, (తమ్=ఆ అగ్నిని, ఉఖాయామ్=ఉఖయందు,) అవపద్యాత్=ఉంచవలెను. ఏషఃఇతఁడు, భూతఃవై=ఐశ్వర్యవంతుఁడే, సఃఅతఁడు, స్వాం దేవతామ్=మథితాగ్నిరూప దేవతను, ఉపైతి=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: ఐశ్వర్యమును కోల్పోయి అగ్నిచయనము చేయు యజమానుఁడు అగ్నిని మథించి, ఆ యగ్నిని ఉఖయం దుంచవలెను. ఈ విధముగఁ జేసిన యతఁడు ఐశ్వర్యవంతుఁడే. అతఁడు స్వీయమైన మథితాగ్ని రూప దేవతను పొందును. పూర్వ మంత్రమున ఆహవనీయాగ్నియందు ఉఖను ఉంచవలెనని చెప్పఁబడినది. అది సామాన్య విషయము. గతశ్రీ కుఁడైనచో యజమానుఁడు అప్పు డగ్నిని మథించి ఆ యగ్ని ముఖయందుంచి ఉఖను పక్వము చేయవలెనని యీ బ్రాహ్మణము చెప్పుచున్నది.

10. అర్థము: యఃఏ యజమానుఁడు, భూతికామఃఐశ్వర్యము గోరువాఁడు, స్యాత్=అగునో, యఃఏ యగ్ని, ఉఖాయామ్=ఆహవనీయమందు ప్రతప్తమైన ఉఖయందు, సంభవేత్=సంభవించునో, సఃఏవ=ఆ యగ్నియే, తస్య=ఆ భూతికామునకు, స్యాత్=చేయఁదగినది అగును. హి=ఏ కారణమువలన, అతఃఈ ఉఖనుండి, ఏషఃఈ యగ్ని, సంభవతి=సంభవించుచున్నదో, ఏషఃవై=ఈ యగ్నియే, స్వయంభూఃనామ=స్వయంభువని, (ఉచ్యతే=చెప్పఁబడుచున్నది). భవత్యేవ=యజమానుఁడు నిశ్చయముగ ఐశ్వర్య వంతుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: ఐశ్వర్యమును కోల్పోయి మఱల ఐశ్వర్యమును గోరునతఁడు చేయు అగ్నిచయనమునందు ఆహవనీయాగ్ని యందు ఉఖను తప్తము చేయవలెను. అప్పు డా ప్రతప్తమైన ఉఖయందు అగ్ని యేర్పడును. ఆ భూతి కామున కా యగ్ని నరిపోవును. మఱల అగ్నిని మథించ నవసరము లేదు. మథించనవసరము లేకయే ఉఖయందు స్వయముగనే ఉద్భవించిన అగ్ని కావున ఈ యగ్ని 'స్వయంభువు' అని వ్యవహరింపఁ బడును. ఇట్లు కాఁగా ఈ యజమానుఁడు నిశ్చయముగ ఐశ్వర్యమును పొందును. (వెనుకటి ఐశ్వర్యమును కోల్పోయి మఱల ఐశ్వర్యమును గోరునట్టి యజమానునకు మథితాగ్ని నవవదించి పూర్వమువలె ప్రవృఙ్జనము ఇచట విధింపఁబడినది. (ప్రవృఙ్జనము 5వ మంత్రమునందు వివరింపఁబడినది.)

11. అర్థము: అస్మై=ఈ యజమానునికొఱకు, భ్రాతృవ్యమ్=శత్రువును, జనయేయమ్=పుట్టించుదును, ఇతి=అని, యమ్=ఏ యజమాను నుద్దేశించి, (అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) కామయేత=కోరుకొనునో, తస్య=ఆ యజమానుని నిమిత్తము, అన్యతఃగృహాంతరమునుండి, ఆహృత్య=అగ్నిని తెచ్చి, అవదధ్యాత్=ఉఖ యందు ఉంచవలెను. (తదా=అప్పుడు, అధ్వర్యుఃఅధ్వర్యుఁడు) సాక్షాదేవవిలంబము లేకుండనే, అస్మై=ఈ యజమానునకై, భ్రాతృవ్యమ్=శత్రువును, జనయతి=పుట్టించుచున్నాఁడు.

తాత్పర్యము: యజమానుని ద్వేషించునట్టి అధ్వర్యుఁడు ఆ యజమానునకు శత్రువును పుట్టించుదునని కోరుకొనినచో అప్పు డా అధ్వర్యుఁడు గృహాంతరమునుండి అగ్నిని దెచ్చి ఉఖయం దుంచవలెను. అప్పు డతఁడు విలం బము లేకుండ శీఘ్రముగనే శత్రువును పుట్టించును. (ఇచట యజమాన ద్వేషియగు అధ్వర్యునకు ప్రకారాం తరము చెప్పఁబడినది.)

12. అర్థము: అన్నకామస్య=అన్నమును గోరు యజమానునకు, అమ్బరీషాత్=లోహపు పాత్రమునుండి, (అగ్నిం మాహృత్యఅగ్నిని దెచ్చి,) అవదధ్యాత్=ఉఖయం దుంచవలెను. అమ్బరీషే=లోహపు పాత్రమందు, అన్నమ్=అన్నము, హ్రియతే వై=ధరింపఁజేయఁబడుచున్నది కదా: సయోన్యేవ=అగ్ని అన్నముతో సమాన స్థానముకలదియే. (తత్=ఆ కారణమువలన, యజమానఃయజమానుఁడు) అన్నమ్=అన్నమును, అవరున్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: ఇచట కామనా విశేషముచే మఱియొక అగ్ని విధింపఁబడుచున్నది. అంబరీష మనఁగా- గృహములందు శాకా దికమును వండుట కుపయోగించునట్టి ఇత్తడి, కంచు మొదలగు లౌకికమైన లోహపు పాత్రము. ఈ లోహపు పాత్రమున అన్నమునుంచి భద్ర పఱచుచుండుట లోకపుతీరు. ఆ అంబరీషము నగ్నియందుంచి తప్తము చేసి ఆజ్యమును పోసినచో దానినుండి ప్రౌఢమైన అగ్నిజ్వాల ఉద్భవించును. అన్నమును గోరునట్టి యజ మానుని నిమిత్తము అధ్వర్యుఁడు ఆ అగ్నిజ్వాలనుండి అగ్నిని దెచ్చి ఉఖయం దుంచవలెను. అప్పు డా యగ్ని అన్నముతో సమాన స్థానము కలది యగును కావున యజమానుఁడు అన్నమును పొందును.

13. అర్థము: ముఞ్జాన్=ముంజాఖ్య తృణవిశేషములను (ముంజిగడ్డిని) అవదధాతి=(ఉఖయందు) ఉంచవలెను. ముఞ్జాఃముంజాఖ్య తృణములు, ఊర్క్ వై=అన్న స్వరూపములే (బలవర్ధకములే). (ఏవం కృతే సతి=ఇట్లు చేయఁగా, అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) అస్మై=ఈ యజమానునికొఱకు, ఊర్జమేవ=అన్నమునే, అవిదధాతి=సంపాదింపఁ జేయుచున్నాఁడు.

తాత్పర్యము: (ఆహవనీయమునందు ఉఖనుంచి దానియందు అగ్నికణము లుంచవలెనని 5వ మంత్రమునందుఁ జెప్పఁ బడినది. ఆ యగ్ని ప్రవృంజాగ్ని యనఁబడును. పిమ్మట ప్రసంగవశమున కామనా విశేషముల ననుసరించి అగ్ని విశేషములు విధింపఁబడినవి. మఱల ఆ ప్రవృంజాగ్నిని గుఱించి కొన్ని విశేషములు ఈ మంత్రము

నుండి చెప్పఁబడుచున్నవి.) ఆహవనీయమందలి ఉఖయం దుంచఁబడిన అగ్నికణములపైని ఎండిన ముంజిగడ్డి నుంచవలెను. మహిష్యాదులచే భక్షింపఁబడుటచే ముంజిగడ్డి ఆహారరూపమే (బలవర్ధకము). ఇట్లు ఉఖయందు ముంజిగడ్డి నుంచిన అధ్వర్యుఁడు యజమానునకు అన్నమునే సంపాదించుచున్నవాఁడగుచున్నాఁడు.

14. అర్థము: అగ్నేః=అగ్ని, దేవేభ్యఃదేవతలనుండి, నిలాయత=పారిపోయెను సఃఅతఁడు, క్రుముకమ్=కాష్ఠశకలమును, ప్రావిశత్=ప్రవేశించెను. క్రుముకమ్=కాష్ఠశకలమును, అవదధాతి=ఉఖయం దుంచవలెను. అస్య=ఈ అగ్ని యొక్క, యదేవ=ఏరూపమే, తత్ర=ఆ కాష్ఠశకలమునందు, న్యక్తమ్=విలీనమైనదో, యజమానఃయజమానుఁడు, తదేవ=ఆ అగ్నిరూపమునే, అవరున్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వ మొకప్పుడు అగ్ని దేవతలనుండి పారిపోయి కాష్ఠశకలమునందు దాఁగెను. అధ్వర్యుఁడు అట్టి కాష్ఠశకలమును ఉఖయం దుంచవలెను. కాష్ఠశకలమునందు అగ్నియొక్క ఏ రూపము ప్రవేశించెనో, యజమానుఁడు ఆ యగ్ని రూపమునే పొందును. (కాష్ఠశకలమునందు అగ్ని విలీనమై యుండుటచే, అట్టి కాష్ఠశకలమును ఉఖయందలి అగ్నికణములపై నుంచుటవలన యజమానునకు అగ్నిదేవానుగ్రహము లభించునని భావము.)

15. అర్థము: (క్రుముకమ్=కాష్ఠశకలమును,) ఆజ్యేన=నేతితో, సంయౌతి=బాగుగ మిశ్రణము చేయవలెను. ఆజ్యం యత్=ఆజ్య మనునది యేది కలదో, ఏతత్=ఈ ఆజ్యము, అగ్నేః=అగ్నికి, ప్రియం ధామ వై=ఇష్టమైన స్థానమే. (తథా సతి=అట్లు కాఁగా, అధ్వర్యుఃఅధ్వర్యుఁడు, ఏనమ్=ఈ యగ్నిని, ప్రియేణ ధామ్నా=ఇష్టమైన స్థానముతో, సమర్ధయతి=సమృద్ధుని చేయుచున్నాఁడు. అథో=మఱియు, తేజసాతేజస్సుచే, సమర్ధయతిసమృద్ధుని చేయుచున్నాఁడు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు కాష్ఠశకలమును (సమిధను) ఉఖాగ్న్యం దుంచునపుడు ఆ కాష్ఠశకలమును నేతితో బాగుగ తడిపి దాని నుఖాగ్న్యం దుంచవలెను. ఆజ్యము అగ్ని కిష్టమైన స్థానము కావున ఈ విధముగఁ జేసిన అధ్వర్యుఁడు అగ్నిని ప్రియమైన స్థానముచే సమృద్ధునిగా చేసినవాఁడగుచున్నాఁడు. మఱియు కాష్ఠశకలమును ఆజ్యసమ్మిశ్రణము చేయుట జ్వాలోత్పత్తికి కారణమగుచున్నది.

16. అర్థము: వైకఙ్కతీమ్=పుల్లవెలఁగ చెట్టుయొక్క శకలమును (సమిధగా), ఆదధాతి=ఉఖాగ్న్యం దుంచవలెను. (తదా=అప్పుడు, యజమానఃయజమానుఁడు,) భాఃదీప్తిని, (ద్వితీయార్థే ప్రథమ,) అవరున్ధే ఏవనిశ్చయముగఁ బొందుచున్నాఁడు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు పుల్లవెలఁగ చెట్టుయొక్క శకలమును నేతితో మిశ్రణము చేసి సమిధగా "వరస్యా అధి" అను మంత్రమును పఠించుచు ఉఖాగ్న్యం దుంచవలెను. అగ్ని సంబంధమైన దీప్తి వికంకత (పుల్లవెలఁగ) చెట్టునందే ఉండును. కనుకనే ఆధాన బ్రాహ్మణమునందు "అగ్నేః సృష్టస్య యతఃవికఙ్కతం మా ఆరభ్" అని ప్రశంసింపఁబడినది. ఈ వైకంకత సమిధచే యజమానునకు అగ్నిసంబంధమైన దీప్తి లభించుచున్నది. (ఈ పుల్లవెలఁగచెట్టునకు స్రువావృక్షమనియు పేరు కలదు. హోమసాధనములయిన స్రుక్, స్రువాదులను ఈ వికంకత వృక్ష కాష్ఠముతోనే చేయుదురు.)

17. అర్థము: శాన్త్యై=శాంతికొఱకు, శమీమయీమ్=జమ్మిచెట్టుయొక్క శకలమును (సమిధమ), ఆదధాతి=ఉఖాగ్న్యం దుంచవలెను.

తాత్పర్యము: అధ్వర్యుఁడు జమ్మిచెట్టుయొక్క సమిధను ఊఖాగ్నియం దుంచవలెను. ఈ సమిధ నుంచుటవలన శాంతి లభించును. (శమీవృక్షము అగ్నిదాహ శమన హేతు వగుటచే తత్సమిధచే శాంతి యేర్పడును. అధ్వర్యుఁడు "పరమస్యాఃపరావతః" అను మంత్రమును పఠించుచు ఊఖాగ్నియందు శమీమయియైన సమిధ నుంచ వలెను.)

18. అర్థము: "హే అగ్నేః=ఓ యగ్నీ!, త్వమ్=నీవు, మాతుఃమాతృ సమానయైన, అస్యాఃఈ ఊఖయొక్క, ఉపస్థే=ఉత్సంగమునందు, సీద=కూర్చుండుము", ఇతి=అనునర్థము గల "సీద త్వం మాతురస్యా ఉపస్థే" ఇత్యాదికములైన, తిసృభిఃమూఁడు ఋక్కులచేత, జాతమ్=ఊఖయందు జనించిన అగ్నిని, ఉపతిష్ఠతే=సేవించ (ప్రార్థించ) వలెను. ఇమే లోకాఃఈ లోకములు (పృథివ్యాదికములు), త్రయఃత్రిసంఖ్యాక ములు. (ఉపస్థాతా=ప్రార్థించిన యజమానుఁడు,) ఏషు లోకేష్వేవ=ఈ మూడు లోకములందే, ఆవిదమ్=ఖ్యాతిని, గచ్ఛతి=పొందుచున్నాఁడు. అథో=మఱియు, ప్రాణాన్ ఏవ=(త్రిత్వసంఖ్యా సామ్యముచే) ప్రాణాపాన వ్యానములనే, ఆత్మన్=స్వాత్మయందు, ధత్తే=స్థాపించుకొనుచున్నాఁడు.

తాత్పర్యము: చతుర్థకాండ ప్రథమ ప్రపాఠక నవమానువాకాంతమునందు [1]"సీద త్వం మాతురస్యా ఉపస్థే" "[2]అన్తరగ్నే రుచా త్వ ముఖాయై" "[3]శివో భూత్వా మహ్యమగ్నే" అను ప్రతీకములుగల మూఁడు ఋక్కులు కలవు. యజమానుఁడు ఊఖయం దుద్భవించిన అగ్నిని ఆ మూఁడు ఋక్కులచేతను ప్రార్థించవలెను. పృథివ్యంతరిక్ష ద్యులోకములు మూఁడు కావున ఈ విధముగ ప్రార్థించిన యజమానుఁడు ఈ ముల్లోకములందే ఖ్యాతిని పొందును. మఱియు త్రిత్వ సంఖ్యా సామ్యముచే ప్రాణాపానవ్యాన వాయువులను మూఁడింటిని స్వాత్మ యందు స్థాపించుకొనినవాఁడగును.

నవమానువాకము సమాప్తము

## అథ పఞ్చమకాణ్డే ప్రథమ ప్రపాఠకే దశమోఽనువాకః।

మూలము: [1]న హ॑ స్మ వై పురాఽగ్నిరవ॑రశువృక్తం దహతి తద॑స్మై ప్రయోగ ఏవర్షి॑ రస్వదయ ద్యద॑గ్నే యాని కాని చేతి సమిధ మాద॑ధాత్యవ॑రశువృక్త మేవాస్మై స్వదయతి [2]సర్వ మస్మై స్వదతే య ఏవం వేదో[3]దుమ్బరీ మాద॑ధాత్యూర్గ్వా ఉదుమ్బర ఊర్జ॑మేవాస్మా అపి దధాతి [4]ప్రజాప॑తి రగ్ని మసృజత తగ్ం సృష్టగ్ం రక్షాగ్ంసి (౧)అజిఘాగ్ంస॑న్త్స ఏత॑ద్రాక్షోష్ణ మప॑శ్యత్తేన వై స రక్షాగ్ం స్యపా॑హత॒ యద్రాక్షోష్ణం భవత్యగ్నే॑రేవ తేన జా॑తా ద్రక్షాగ్ంస్యప॑హన్త్యా [5]శ్వత్థీ మాద॑ధాత్యశ్వత్థో వై వనస్పతీ॑నాగ్ం సపత్నసా॑హో విజి॑త్యై [6]వైకఙ్కతీ మాద॑ధాతి భా ఏవా॑వరున్ధే [7]శమీమయీ మాద॑ధాతి శాన్త్యై [8]సగ్ంశి॑తం మే బ్రహ్మోదే॑షాం బాహూ అతి రమిత్యు॑త్తమే ఔదుమ్బరీ (౨)వాచయతి బ్రహ్మ॑ణైవ క్షత్త్రగ్ం సగ్ంశ్య॑తి క్షత్త్రే॑ణ బ్రహ్మ తస్మా॑ద్బ్రాహ్మ॑ణో రా॑జన్యా॑నత్యన్యం బ్రా॑హ్మణం తస్మా॑ ద్రాజన్యో బ్రా॑హ్మణా॑నత్యన్యగ్ం రా॑జన్యం [9]మృత్యు॑ర్వా ఏష యదగ్ని రమృతగ్ం హిర॑ణ్యగ్ం రుక్మ మన్త॑రం ప్రతిముఞ్చ॑తే ఽమృత॑మేవ మృత్యో॑ రన్తర్ధ॑త్తే [10]ఏకవిగ్ంశతినిర్బ్ధో భవ॑త్యేకవిగ్ంశతిర్వై దే॑వలోకా ద్వాద॑శ మాసాः పఞ్చ॑ర్తవ స్త్రయ॑ ఇమే లోకా అసావా॑దిత్యः (౩)ఏకవిగ్ంశ ఏవా॑వన్తో వై దే॑వలోకా స్తేభ్య॑ ఏవ బ్రాతృ॑వ్య మన్త॑రేతి [11]నిర్బ్ధిర్వై దేవా అసు॑రా న్నిర్బ్ధి॑ఽకుర్వత తన్నిర్బ్ధా॑ నాం నిర్బ్ధ॑త్వం నిర్బ్ధి॑ భవతి బ్రాతృ॑వ్యానే॑వ నిర్బ్ధి॑ కురుతే [12]సావి॑త్రియా ప్రతి

ముళ్ఛతే ప్రసూత్యై [13]నక్తోషాసేత్యుత్తరయాఽహోరాత్రాభ్యా మేవైన ముద్యచ్ఛతే [14]దేవా అగ్నిం ధారయ న్ద్రవిణోదా ఇత్యాహ ప్రాణా వై దేవా ద్రవిణోదా అహోరాత్రాభ్యా మేవైన ముద్యత్య (౪)ప్రాణై ర్ధారా[15]ఽఽసీనః ప్రతీముళ్ఛతే తస్మా దాసీనాః ప్రజాః ప్రజాయన్తే [16]కృష్ణాజిన ముత్తరం తేజో వై హిరణ్యం బ్రహ్మ కృష్ణాజినం తేజసాచైవైనం బ్రహ్మణా చోభయతః పరిగృహ్ణాతి [17]షడుద్యామగ్ం శక్యం భవతి షడ్వా ఋతవ ఋతుభిరేవైన ముద్యచ్ఛతే [18]యద్వాదశోద్యామగ్ం సంవత్సరేణైవ [19]మూర్జం భవత్యూర్గ్వై ముర్జా ఊర్జైవైనగ్ం సమర్ధయతి [20]సుపర్ణోఽసి గరుత్మానిత్యవేక్షతే రూపమేవాస్యై తన్మహిమానం వ్యాచష్టే [21]దివం గచ్ఛ సువఃపతేత్యాహ సువర్గమేవైనం లోకం గమయతి ॥౫॥

(రక్షాగ్ంస్యాదుమ్బరీ ఆదిత్య ఉద్యత్య సం చతుర్విగ్ంశతిశ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే ప్రథమ ప్రపాఠకే దశమోఽనువాకః। ౧౦।

## వేదార్థదీపిక

అవతారిక: నవమానువాకమువందు ఉఖ్యాగ్ని జననము చెప్పఁబడినది. ఈ దశమానువాకమునందు ఉఖ్యాగ్ని ధారణము చెప్పఁబడు చున్నది.

1. అర్థము: పురా=ఈ మంత్రప్రయోగమునకు పూర్వము, అగ్నిఃఅగ్ని, అపరశువృక్ణమి=గొడ్డలిచే ఛేదింపఁబడని కాష్ఠ మును, న హ స్మ వై దహతి=దహించుటయే లేదు. (ఛేదింపఁబడని కాష్ఠము అగ్నియం దుంచఁబడిన దైనను అది భస్మ మగుటలేదు. మంటచే కొంతభాగము కృష్ణవర్ణము కలదగుచున్నది.) ప్రయోగఃఋషిరేవ= ప్రయోగింపఁబడుచున్న మంత్రమే, అస్మై=ఈ అగ్నికొఱకు, తత్=అవిదారితమైన ఆ కాష్ఠమును, అస్వద యత్=స్వాదువుగాఁ జేసెను. (తస్మాత్=ఆ కారణమువలన,) "యదగ్నే యాని కాని చ" ఇతి="యదగ్నే యాని కాని చ"అను మంత్రముచేత, సమిధమ్=సమిధను, ఆదధాతి=ఉఖాగ్నియందు ఉంచవలెను. (తేన "యదగ్నే యాని కాని చ" ఇత్యాది మంత్రమును పఠించుచు ఆ సమిదాధానము చేయుటచే,) అస్మై=ఈ యగ్నికొఱకు, (అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) అపరశువృక్ణమ్=పరశుచ్ఛేద రహిత కాష్ఠమును, స్వదయత్యేవ= స్వాదువుగానే చేయుచున్నాఁడు.

తాత్పర్యము: (చతుర్థకాండ ప్రథమ ప్రపాఠక దశమానువాకమునందు "యదగ్నే యాని కాని" ఇత్యాది మంత్రములు ఆమ్నాతములై ఉన్నవి. ఆ మొదటి మంత్రములు ఐదింటిని పఠించుచు గొడ్డలిచే ఛేదింపఁబడని జౌదుంబర కాష్ఠమును ఇధ్మముగా ఉఖాగ్నియం దుంచవలెనని చెప్పఁబడినది. తద్వివరణము ఈ మంత్రమునఁ జేయఁబడుచున్నది.) "హే అగ్నే!=ఓ యగ్నిః తే=నీ కొఱకు, యాని కాని చ దారూణి=కుఠారచ్ఛేద్య రహితములై వ ఏవియేని కాష్ఠములను అరణ్యవతితములను, ఆనీయ=తెచ్చి, దధ్మసి యత్=ధరించుచున్నా మనుట యేది కలదో, తత్=అది యఁతయు, తుభ్యమ్=నీకొఱకు, ఘృతమిత్=ఆజ్యమువలె, అస్తు=ప్రియమైనది అగుఁగాక. హే యవిష్ఠ!=ఓ యువతముఁడవైన అగ్నే!, తత్=ఆ దారుజాతమును, జుషస్వ=అనుభవించుము" అను నర్థముగల "యాని కానీ"త్యాది మంత్రమును పఠించుచు అధ్వర్యుఁడు సమిధను ఉఖాగ్నియం దుంచవలెను. ఈ మంత్ర ప్రయోగమునకు పూర్వము అగ్ని కుఠారచ్ఛేద రహిత కాష్ఠమును దహించుట లేదు. ఏతన్మంత్ర ప్రయోగ పూర్వకముగ అగ్నియందు కుఠారచ్ఛేద రహిత కాష్ఠము నుంచిన అధ్వర్యుఁడు అగ్నికి స్వాదువు గానే చేయుచున్నాఁడు. (కుఠారచ్ఛేద రహిత కాష్ఠ మనఁగా=అరణ్యమునందు స్వచ్ఛందముగ వృక్షముల నుండి వడిన పుల్ల. గొడ్డలిచే వృక్షమునుండి ఛేదింపఁబడినది కాదని భావము.)

2. అర్థము: యః=ఏ యజమానుఁడు, ఏవమ్=ఈ పూర్వోక్తవిధముగ, వేద=తెలిసికొనునో, అస్మై=ఇతనికొఱకు, సర్వమ్=సమస్తము, స్వదతే=ప్రియ మగ్గుచున్నది.

తాత్పర్యము: ఈ పూర్వోక్తవిధముగఁ దెలిసికొనినవానికి సర్వము స్వాదు వగును.

3. అర్థము: ఔదుమ్బరీమ్=అత్తిచెట్టునకు సంబంధించిన కాష్ఠమును, ఆదధాతి=ఉఖాగ్నియం దంతట నుంచవలెను. ఉదుంబరః=అత్తిచెట్టు, ఊర్క్ వై=బలస్వరూపమే. (ఏషః=ఔదుంబరి సమిధనుంచిన ఈ యధ్వర్యుఁడు) అస్మై=ఈ యగ్నికొఱకు, ఊర్జమేవ=బలమునే, అవిదధాతి=సంపాదింపఁ జేయుచున్నాఁడు.

తాత్పర్యము: ఉదుంబర (అత్తిచెట్టు) సంబంధమైన సమిధము ఉఖాగ్నియందు ఉంచవలెను. ఈ విధముగా సమిదాధానము చేసిన అధ్వర్యుఁడు ఉదుంబరము బలస్వరూపము కనుక ఈ యగ్నికి బలమునే సమకూర్చినవాఁ డగును. (పూర్వమంత్రమున ఉఖాగ్నియందు సమిదాధానము విహిత మైనది. ఆ సమిధ ఏ వృక్షమునకు సంబంధించినదో, తద్వృక్షజాతి విశేష మిచట అభిహిత మైనది.)

4. అర్థము: ప్రజాపతిః=ప్రజాపతి, అగ్నిమ్=అగ్నిని, అసృజత=సృజించెను. సృష్టమ్=సృజింపఁబడిన, తమ్=ఆ యగ్నిని, రక్షాంసి=రాక్షసులు, అజిఘాంసన్=హింసించిరి. (తదా=అప్పుడు,) సః=ఆ ప్రజాపతి, ఏతత్ రాక్షోఘ్నమ్=ఈ రక్షోఘ్న సూక్తమును, అపశ్యత్=చూచెను (తెలిసికొనెను). తేన వై=ఆ సూక్తము చేతనే, సః=ఆ ప్రజాపతి, రక్షాంసి=రాక్షసులను, అపాహత=పోఁగొట్టెను. రాక్షోఘ్నం యత్ భవతి=ఏ సూక్తము రక్షోఘ్న మగుచున్నదో, తేన=ఆ సూక్తముచేత, జాతాత్=పుట్టిన, అగ్నేః=అగ్ని నుండి, రక్షాంసి=రాక్షసులను, (అధ్వర్యుః=అధ్వర్యుఁడు,) అపహన్తి=పోఁగొట్టుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వము ప్రజాపతి అగ్నిని సృష్టించెను. ఆ సృజింపఁబడిన అగ్నిని రాక్షసులు హింసించిరి. అప్పుడు ప్రజాపతి "యదగ్నే యాని కానిచే"? త్యాది మంత్రము మొదలు "అమిత్రా నున్నయామి స్వాగ్ం అహమ్" అనునది అంతముగాఁ గల మంత్రసూక్తమును రాక్షస వినాశకముగా కనుఁగొనెను. అనంతర మా ప్రజాపతి ఆ సూక్తముచేతనే రాక్షసులను పోఁద్రోలెను. కావున రక్షోఘ్నమైన సూక్తమేది కలదో, ఆ సూక్తము నుండి పుట్టిన అగ్నినుండి రాక్షసులను అధ్వర్యుఁడు పోఁగొట్టుచున్నాఁడు. (ఇచట "యదగ్నే" ఇత్యాది మంత్రసంఘ రూప సూక్తము ప్రశంసింపఁబడినది. రక్షోఘ్నః అయమగ్నిః తత్సూక్తం రాక్షోఘ్నమ్. ఈ రక్షోఘ్నసూక్తమును పఠించుచు అధ్వర్యుఁడు ఔదుంబరీ సమిధను ఉఖాగ్నియం దుంచవలెను. ఇట్లు చేసిన అధ్వర్యుఁడు అగ్నినుండి రాక్షసులను బోఁగొట్టునని భావము.)

5. అర్థము: వైకఙ్కతీమ్=పుల్లవెలఁగ చెట్టుయొక్క సమిధను, ఆదధాతి=ఉఖాగ్నియందు ఉంచవలెను. (తదా=అప్పుడు, అయమ్=ఈ అగ్ని,) భాఃదీప్తిని, అవరున్ధే ఏవ=నిశ్చయముగఁ బొందుచున్నాఁడు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు పుల్లవెలఁగచెట్టుయొక్క సమిధను ఉఖాగ్నియం దుంచవలెను. అట్లు చేయఁగా అగ్ని స్వకీయమైన దీప్తిని పొందును. (అధ్వర్యుఁడు "యే జనేషు మలిమ్లువఃఁ" ఇత్యాది మంత్రమును పఠించుచు పూర్వోక్త సమిధను ఉఖాగ్నియం దుంచవలెను. తన్మంత్ర సాధ్యమైన సమిదాధానము ఇచట విహితమైనది.

6. అర్థము: శాన్త్యై=శాంతికొఱకు, శమీమయీమ్=జమ్మిచెట్టుయొక్క సమిధను, ఆదధాతి=ఉఖాగ్నియం దుంచవలెను.

తాత్పర్యము: అధ్వర్యుఁడు దోషశాంతికై జమ్మిచెట్టుయొక్క సమిధము ఉఖాగ్నియం దుంచవలెను. "యో అస్మభ్యమ్" ఇత్యాది మంత్రమును పఠించుచు అధ్వర్యుఁడు శమీమయియైన సమిధ నుంచవలెను. "యో అస్మభ్యమ్" ఇత్యాది మంత్రసాధ్యమైన సమిదాధాన మిచట విహితమైనది.

7. అర్థము: "సగ్ంశితం మే బ్రహ్మ", "ఉదేషాం బాహూ అతిరమ్" ఇతి ఉత్తమే=రక్షోఘ్న సూక్తముయొక్క అంత్యములైన "[1]సగ్ంశితం మే బ్రహ్మ" "[2]ఉదేషాం బాహూ అతిరమ్" అను రెండు మంత్రములను, (అధ్వర్యుఃఁ=అధ్వర్యుఁడు, యజమానేన=యజమానునిచేత) వాచయతి=పఠింపఁజేయవలెను. (తతఃఁ=పిమ్మట) ఔదుంబరీఁ=ఉదుంబరవృక్ష సమిధలను రెండింటిని, (తూష్ణీమ్=మంత్ర రహితముగ, ఆదధ్యాత్=ఉఖాగ్నియం దుంచవలెను). బ్రహ్మైవ=బ్రాహ్మణునిచేతనే, క్షత్త్రమ్=క్షత్రియ ధర్మము, సంశ్యతి=బాగుగ తీక్ష్ణీకృత మగుచున్నది. క్షత్త్రేణ=క్షత్త్రియునిచేత, బ్రహ్మ=బ్రాహ్మణ ధర్మము, సంశ్యతి=బాగుగ తీక్ష్ణీకృత మగుచున్నది. తస్మాత్=ఆ కారణమువలన, రాజన్యవాన్=రాజుచే నియమితుఁడైన, బ్రాహ్మణఃఁ=బ్రాహ్మణుఁడు, అన్యం బ్రాహ్మణమ్=రాజుచే నియమితుఁడు కాని బ్రాహ్మణుని, అత్యేతి=అతిక్రమించుచున్నాఁడు. తస్మాత్=అందువలన, బ్రాహ్మణవాన్=ధర్మబోధక బ్రాహ్మణునితోఁ గూడిన క్షత్త్రియుఁడు, అన్యం రాజన్యమ్=బ్రాహ్మణ రహితుఁడైన అధార్మిక క్షత్త్రియుని, అత్యేతి=అతిక్రమించుచున్నాఁడు.

తాత్పర్యము: రక్షోఘ్న సూక్తముయొక్క అంతమునందున్న "సగ్ంశితం మే బ్రహ్మ" "ఉదేషాం బాహూ అతిరమ్" అను మంత్రములను రెండింటిని అధ్వర్యుఁడు యజమానునిచేత పఠింపఁజేయవలెను. పిమ్మట మంత్ర రహితముగ ఔదుంబరి సమిధలను రెండింటిని ఉఖాగ్నియం దుంచవలెను. మే=నాయొక్క, బ్రహ్మ=బ్రాహ్మణ్యము, సంశితమ్=బాగుగ తీక్ష్ణీకృతమైనది. శాస్త్రీయ మార్గవర్తిగాఁ జేయఁబడినదని అర్థము. "ఏషామ్=ఈ రాజ బ్రాహ్మణాదులలో, బాహూ=ఒక్కొక్కరి బాహువులను, ఉదతిరమ్=పైవానినిగాఁజేసితిని, (లోకమున విజయము పొందిన యతఁడు నా చేయియే పైనున్న దని చెప్పుకొనుట ప్రసిద్ధము. ఆ యర్థమే యిచట వ్యక్తమైనది.) ఇది యజమానుఁడు పఠించునట్టి మంత్రముల యర్థము, రాజుచే పురోహితునిగా నియమితుఁడైన బ్రాహ్మణునిచే రాజు స్వధర్మమును బాగుగ నాచరించును. నియామకుఁడైన రాజుచేత బ్రాహ్మణుఁడు కూడ స్వధర్మమును యథావిధిగ నాచరించును. అందువలన రాజుచే పురోహితుఁడుగా నియమితుఁడైన బ్రాహ్మణుఁడు రాజనియమితుఁడు కాని యితర బ్రాహ్మణునికంటె అతిరిక్తుఁడు (అధికుఁడు) అగును. పురోహిత బ్రాహ్మణునితోఁ గూడియున్న రాజు పురోహిత బ్రాహ్మణ రహిత రాజన్యునికంటె నధికుఁడగును. "సగ్ంశితం మే బ్రహ్మ" ఇత్యాది మంత్రద్వయ సాధ్యమైన యజమాన వాచనము ఇచట విహితమైనది.

8. అర్థము: అగ్నిఃయత్=అగ్ని యనునది యేది కలదో, ఏషఃఈ యగ్ని, మృత్యుఃవై=మృత్యు స్వరూపమే, హిరణ్యమ్=బంగారము, అమృతమ్=అమృత (మృత్యురహిత) స్వరూపమైనది. (తతఃఅందువలన, యజమానఃయజమానుఁడు), రుక్మమ్=బంగారమును, అన్తరమ్=స్వకీయ వక్షస్థ్సల మధ్యవర్తినిగా, ప్రతి

ముఖేన్-పొడవైన దారమున గ్రుచ్చి కంఠమునందు ఉంచవలెను. (తేన-దానిచేత, యజమానః=యజమానుఁడు,) మృత్యోః-మృత్యుస్వరూపమైన అగ్నికి, అమృతమ్-అమృత స్వరూపమైన బంగారమును, అన్తః-వ్యవధాన రూపముగా, ధత్తే-ధరించినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: అగ్ని మంటచే వినాశకమగుటచే మృత్యు స్వరూపము కావున, యజమానుఁడు అమృత స్వరూపమైన హిరణ్యమును దారమున గ్రుచ్చి మున్నుందు అగ్నిని ధరించు వక్షస్థలమునకు మధ్యవర్తిగా నుండునట్లు కంఠమున ధరించవలెను. ఇట్లు చేయుటవలన దాహకమైన అగ్నిరూప మృత్యువునుండి అమృత స్వరూపమైన హిరణ్యమును వ్యవధానముగాఁ జేసిన ట్లగును.

9. అర్థము: ఏకవింశతినిర్బాధః-పూర్వోక్తమైన హిరణ్యము ఇరువదియొక్క బుడుపులు కలదియై, భవతి-ఉండవలెను. దేవలోకాః-దేవలోకములు, ఏకవింశతిః వై-ఇరువదియొక్కటియే, ద్వాదశ మాసాఃపండ్రెండు మాసములు, పఞ్చర్తవఃఅయిదు ఋతువులు, ఇమే లోకాః త్రయఃఈ పృథివ్యాది లోకములు మూఁడు, అసౌ ఆదిత్యఃఈ ప్రత్యక్షమైన సూర్యుఁడు, (మొత్తము కలసి) ఏకవింశఃఇరువదియొక్క సంఖ్య కలవారు. ఏతావన్తఃఏతదేకవింశతి సంఖ్యాక ద్వాదశమాసాది ఆదిత్యాంతాదికములు, దేవలోకాః వై-దేవతల భోగ సాధనములే. (ఏషఃఈ యజమానుఁడు,) తేభ్యఃఏవఅ లోకములనుండియే, భ్రాతృవ్యమ్-శత్రువును, అన్తరేతి=అంతరింపఁజేయుచున్నాఁడు.

తాత్పర్యము: అగ్నిచయనకర్తయగు యజమానుఁడు హృదయమునందు అగ్న్యాధానము చేసికొనుటకు ముందు బంగారమును దారమున గ్రుచ్చి వక్షస్థలమునందు ధరించవలెనని పూర్వము చెప్పఁబడినది. ఆ బంగారము ఇరువదియొక్క బుడుపులు కలదిగా నుండవలెను. దేవలోకములు ఏకవింశతి సంఖ్యాకములు. అనఁగా ద్వాదశమాసములు, అయిదు ఋతువులు, పృథివ్యాది లోకములు మూఁడు, ఈ కనఁబడుచున్న సూర్యుఁడు కలసి మొత్తము ఏకవింశతి సంఖ్యాకములైన ఇవి దేవతలకు భోగసాధనములు కావున లోకములుగా నిచట చెప్పఁబడినవి. హేమంత శిశిరముల నొక్కఋతువుగాఁ జేసి మొత్తము అయిదు ఋతువులని పూర్వము కూడ పెక్కుచోట్ల చెప్పఁబడినది. మాసాదులు దేవతలకు భోగసాధనములు కావున అవియే లోకములుగా వ్యవహరింపఁబడినవి. కావున ఇట్టి యజమానుఁడు తాను ధరించిన హిరణ్య గతమైన ఏకవింశతి సంఖ్యచే ఆ ఏకవింశతి లోకములనుండియే శత్రువులను తొలఁగించుచున్నాఁడని భావము. లోక్యన్తే=భజ్యన్తే యైఃదేశకాలాది సాధన విశేషైఃతే లోకాఃఅని వ్యుత్పత్తి.

10. అర్థము: దేవాఃదేవతలు, అసురాన్-రాక్షసులను, నిర్బాధైఃఆయుధగతములైన బుడుపులచేత, నిర్బాధేనిశ్చిత బాధయందు, అకుర్వత వై=చేసిరి కదాఃతత్-ఆ కారణమువలన, నిర్బాధానామ్-నిర్బాధ పద వాచ్యములకు, నిర్బాధత్వమ్-నిశ్చిత బాధ రూపార్థము. (తతఃఆ కారణమువలన,) నిర్బాధీ భవతిపూర్వోక్త హిరణ్యము బుడుపులు కలదిగా నుండవలెను. (ఏవం కృతే సతిఇట్లు చేయఁగా, యజమానఃయజమానుఁడు,) భ్రాతృవ్యాన్-శత్రువులను, నిర్బాధే కురుతే-నిశ్చితబాధయందు పడిన వారినిగాఁ జేయుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వము దేవతలు చర్మఖడ్గములను ధరించినవారై తమ్ము పట్టుకొనుటకై వచ్చిన రాక్షసులను ఆ ఖడ్గములకు వెలువల తాపనము చేయఁబడిన బుడుపులచే కొట్టి వారిని నిశ్చితబాధయందు పడినవారినిగాఁ జేసినారఁట! కావున యజమానుఁడు తాము వక్షస్సునందు ధరించిన బంగారమును ఇరువది ఒక్క బుడుపులు గలదిగాఁ జేసి దానిని ధరించవలెను. ఆ కారణముచేత నిర్బాధశబ్ద వాచ్యములకు నిర్బాధ అను నర్థము ఏర్పడినది. ఇట్లు చేసినచో యజమానుఁడు శత్రువులను నిశ్చయముగ నిశ్చిత బాధ కలవారినిగాఁ జేయును.

11. అర్థము: ప్రసూత్యై=ప్రేరణకొఱకు, సావిత్రియా-"సవితా వరేణ్యః" అను పదములు కల "విశ్వా రూపేణ ప్రతీ" త్యాది ఋక్కుచేత, ప్రతిముఞ్చతే-ధరించవలెను.

తాత్పర్యము: "విశ్వారూపాణి ప్రతిముఞ్చతే" అను ఋక్కునందు "సవితా వరేణ్యః" అని యుండుటచే ఈ సావిత్రీఋక్కు మంచి ప్రేరణకు సాధన మగుచున్నది. (ఈ ఋక్కును పఠించుచు యజమానుఁడు శిక్యపాశమును ధరించ వలెను. శిక్యము- శక్నోతి-భారం వోఢుమ్ ఇతి శిక్యః, "శక్ఌ=శక్తౌ" అను ధాతువునుండి పుట్టినది- కావడిమట్టు.)

12. అర్థము: (యజమానః-యజమానుఁడు,) "నక్తోషాసా" ఇతి-"నక్తోషాసా సమనసా" ఇత్యాదికమైన, ఉత్తరయా=ఉత్తర ఋక్కుచేత, (కృష్ణాజినమ్-కృష్ణాజినమును, ప్రతిముఞ్చతే-ధరించవలెను. తథాసతి-అట్లు కాఁగా, యజమానః-యజమానుఁడు,) అహోరాత్రాభ్యామేవ-అహోరాత్రులచేతనే, ఏనమ్-ఈ యగ్నిని, ఉద్యచ్ఛతే-ఊర్ధ్వభాగమున ధరించినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: "నక్తోషాసా-రేయుంబవలు, విరూపే-విలక్షణము లయినను, సమీచీ-అనుకూలము లగుచు, ఏకమ్ అగ్నిమ్-యజమాన కర్తృకమైన అగ్నిధారణమును, ధాపయేతే-సంపాదించుచున్నవి. రాత్రి నల్లనిది, పగలు తెల్లనిది అగుటచే రేయుంబవలు విలక్షణము లైనవి. అయినను అనుకూలములై యజమానునిచే అగ్నిని ధరింపఁజేయుచున్నవి" అను నర్థము గల "నక్తోషాసా సమనసా" ఇత్యాది ఋక్కును పఠించుచు యజమానుఁడు కృష్ణాజిననును ధరించవలెను. శిక్యపాశ ప్రతిమోక ఋక్కు అయిన "విశ్వా రూపాణి ప్రతీ" త్యాదికమునకంటె "ఈ నక్తోషాసా" ఇత్యాది ఋక్కు ఉత్తరపు దగుటచే ఈ ఋక్కు ఉత్తర ఋక్కుగాఁ బేర్కొనఁబడినది. ఈ ఋక్కునందు రేయుంబవలు యజమానునిచే అగ్నిని ధరింపఁజేయుచున్నవని యుండుటచే, ఈ రేయుంబవళ్లచేతనే యజమానుఁడు కృష్ణాజినమును ఊర్ధ్వభాగమున ధరించినవాఁడగుచున్నాఁడు. ఈ బ్రాహ్మణవాక్యము కృష్ణాజిన ధారణ విధాయకము. "నక్తోషాసా" ఇత్యాది మంత్రము యజమాన కర్తృకమైన అగ్నిధారణ విధాయకము.

13. అర్థము: "దేవాః-విహరించుచున్న ప్రాణములు, ద్రవిణోదాః-(యాగము మూలమున,) ధనరూప ఫలము నొసఁగుచున్నవియై, అగ్నిమ్-అగ్నిని, ధారయన్-ధరించినవి." ('ధారయన్తః భవన్తి' అని యుండవలెను.) ఇతి-అని, ఆహ-"నక్తోషాసా సమనసా" ఇత్యాది మంత్రముయొక్క చతుర్థపాదము చెప్పినది. ప్రాణాః=ప్రాణములు, దేవాః వై=దేవశబ్ద వాచ్యములే. ద్రవిణోదాః-యాగముద్వారా యజమానునకు ధనరూప ఫలము నొసఁగునవి. (తతః=అందువలన, యజమానః-యజమానుఁడు) అహోరాత్రాభ్యామేవ-అహోరాత్రములచేతనే, ఏనమ్-ఈ కృష్ణాజినమును, ఉద్యత్య-ఊర్ధ్వముగ ఎత్తి, ప్రాణైః-ప్రాణములచే, దాధార-ధరించెను.

తాత్పర్యము: "యజమానుని ప్రాణములు యాగము మూలమున ధనరూపఫలము నొసఁగుచున్నవియై అగ్నిని ధరించినవి" అని "నక్తోషాసా సమనసా" అను మంత్ర చతుర్థపాదమునఁ జెప్పఁబడినది. ఆ మంత్రమునందలి 'దేవ' శబ్దము 'దీవ్యన్తి-విహరన్తీతి దేవాః' అను వ్యుత్పత్తిచే ప్రాణవాచకమని యీ బ్రాహ్మణము స్పష్టము చేసినది. యజమానుఁడు అహోరాత్రములచే కృష్ణాజినమును పైకెత్తి, ప్రాణములచే ధరించుచున్నాఁడు. ఉద్యమన మాత్రము అహోరాత్ర కృత్యము. ధారణము ప్రాణకృత్యము అని భావము.

14. అర్థము: (యజమానః-యజమానుఁడు,) ఆసీనః-కూర్చుండినవాఁడై, ప్రతిముఞ్చతే-(హిరణ్య శిక్యపాశ కృష్ణాజినములను) ధరించవలెను. తస్మాత్-ఆకారణమువలన, ప్రజాః-ప్రజలు, ఆసీనాః-కూర్చుండినవారై, ప్రజాయన్తే-ప్రకృష్టముగ పుట్టుచున్నారు.

తాత్పర్యము: యజమానుఁడు పూర్వోక్తములయిన హిరణ్య శిక్యపాశ కృష్ణాజినములను కూర్చుండినవాఁడై ధరించవలెను. కూర్చుండి ధరించుటవలననే ప్రజలు కూర్చుండియే పుట్టుచున్నారు. కాని నిలుచుండి పుట్టుట లేదు. ఇచట హిరణ్య శిక్యపాశ కృష్ణాజిన ధారణము కూర్చుండి చేయవలెనని చెప్పఁబడినది.

15. అర్థము: కృష్ణాజినమ్=కృష్ణాజినము, ఉత్తరమ్=శిక్యపాశమున కుత్తరముగా, (భవేత్=ఉండవలెను). హిరణ్యమ్=బంగారము, తేజః వై=తేజస్స్వరూపమే. కృష్ణాజినమ్=కృష్ణాజినము, బ్రహ్మ=బ్రహ్మ స్వరూపము. ఏనమ్=ఈ శిక్యపాశమును, తేజసాచ=తేజస్సుచేతను, బ్రహ్మణాచ=బ్రహ్మచేతను, ఉభయతః=ఇరు పార్శ్వముల యందు, పరిగృహ్ణాతి=స్వీకరించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: కృష్ణాజినము శిక్యపాశమున కుత్తరభాగమున నుండవలెను. ఇట్లు ధరించినచో యజమానుఁడు ఈ శిక్యపాశమును తేజస్సుచేతను బ్రహ్మచేతను ఇరుపార్శ్వములందు ధరించినవాఁ డగుచున్నాఁడు. హిరణ్యము తేజస్స్వరూపము. కృష్ణాజినము బ్రహ్మస్వరూపము. శిక్యపాశమునకు పూర్వభాగమున హిరణ్యము, ఉత్తర భాగమున కృష్ణాజినము ఉండుటచే పై విధముగ వర్ణింపఁబడినది. కృష్ణాజినమునకు శిక్యపాశముకంటె బహిర్దేశవర్తిత్వ మిచట విధించఁబడినది.

16. అర్థము: శిక్యమ్=శిక్యము, షట్ ఉద్యామమ్=ఆఱు త్రాళ్లు కలదిగా, భవతి=ఉండవలెను. ఋతవః=ఋతువులు, షట్ వై=ఆఱు కదా! (తథా సతి=అట్లుకాఁగా, ఏషః=ఈ యజమానుఁడు,) ఋతుభిః ఏవ=ఋతువులచేతనే, ఏనమ్=ఈ శిక్యమును ఉద్యచ్ఛతే=లేవనెత్తుచున్నాఁడు.

తాత్పర్యము: (ఇచట శిక్యోద్యమన హేతు రజ్జుసంఖ్య విధింపఁబడుచున్నది.) శిక్యము ఆఱు త్రాళ్లు కలదిగా నుండవలెను. ఋతువులు ఆఱే కావున యజమానుఁడు ఋతువులచేతనే ఈ శిక్యమును లేవనెత్తినవాఁ డగుచున్నాఁడు.

17. అర్థము: ద్వాదశోద్యామం యత్=పండ్రెండు త్రాళ్లుకలదియైనచో, సంవత్సరేణై వ=సంవత్సరాభిమాని దేవతచేతనే, ఏనమ్=ఈ శిక్యమును, ఉద్యచ్ఛతే=లేవనెత్తినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: శిక్యము పండ్రెండు త్రాళ్ళుకలదిగా మన్నచో, పండ్రెండు మాసములు ఒక సంవత్సరము కావున యజమానుఁడు సంవత్సరాభిమాని దేవతచేతనే ఈ శిక్యమును లేవనెత్తినవాఁ డగుచున్నాఁడు.

18. అర్థము: (శిక్యమ్=శిక్యము,) మౌఞ్జాం భవతి=ముంజిగడ్డితోఁ జేయఁబడినదై యుండవలెను. ముఞ్జా=ముంజిగడ్డి, ఊర్క్ వై=బలస్వరూపమే (బలకరమైనదే. తథా సతి=అట్లు కాఁగా). ఊర్జైవ=దృఢత్వముతోనే, ఏనమ్=ఈ శిక్యమును, సమర్ధయతి=సమృద్ధముగఁ జేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: (శిక్యమును నిర్మించుటకు సాధనమైన ద్రవ్యము ఇచట విధింపఁబడుచున్నది.) శిక్యము ముంజిగడ్డితోఁ జేయఁబడినదై యుండవలెను. ముంజిగడ్డి బలకరమే. కావున ఇట్లు చేసిన యజమానుఁడు ఈ శిక్యమును దృఢముగనే చేసినవాఁ డగుచున్నాఁడు.

19. అర్థము: "హి అగ్నే!=ఓ ఉఖ్యాగ్నీ! త్వమ్=నీవు, సువర్ణః=మంచి రెక్కలు గల, గరుత్మాన్=పక్షిరాజువు, అసి=అగుచున్నావు" ఇతి=అను నర్థము గల మంత్రముచేత, అపేక్షతే=ఉఖ్యాగ్నిని మాడవలెను. అస్య=గరుత్మంతుని ఆకారముతోనున్న ఈ ఉఖ్యాగ్నియొక్క, రూపమేవ=ఆకారమే, ఏతన్మహిమానమ్=గరుత్మంతుని ఆకారముతోనున్న ఈ ఉఖ్యాగ్నియొక్క మహిమను, వ్యాచష్టే=చెప్పుచున్నది.

తాత్పర్యము: ఉఖ్యాగ్ని పక్షిరూపమున నుండవలెనని "వయసాం వా ఏష ప్రతిమయా చీయతే" అను శ్రుతి చెప్పుచున్నది. "ఓ ఉఖ్యాగ్నీ! నీవు మంచి ఱెక్కలు గల గరుడపక్షివి అగుచున్నావు" అను నర్థము గల "సుపర్ణోఽసి గరుత్మాన్" అను మంత్రమును పఠించుచు యజమానుఁడు ఉఖ్యాగ్నిని చూడవలెను. పక్ష్యాకారమే ఈ వక్ష్యాకారమున ఉన్న ఉఖ్యాగ్నియొక్క మహిమను చెప్పుచున్నది. "సుపర్ణోఽసి గరుత్మాన్" అను మంత్రమునందు ఉఖ్యాగ్ని పక్షిరూపముగ సమగ్రముగ వర్ణింపఁబడినది.

20. అర్థము: "హే అగ్నే!=ఓ యగ్నీ!, త్వమ్=నీవు, సువర్ణఃమంచి ఱెక్కలు గల, గరుత్మాన్=గరుడపక్షివి, అసి=అగుచున్నావు. (అతఃఈ కారణమువలన,) దివమ్=ఆకాశమును గూర్చి, గచ్ఛ=పొమ్ము. (తతఃపిమ్మట), సువఃస్వర్గలోకమును, వత=పొందుము. ఇతి=అని, ఆహ="సుపర్ణోఽసి గరుత్మా న్దివం గచ్ఛ" అను మంత్రము చెప్పినది. (అతఃఇందువలన, ఏషఃఈ ఉఖ్యాగ్ని,) ఏవమ్=ఈ యజమానుని, సువర్గం లోకమ్ =స్వర్గలోకమును, గమయత్యేవ=నిశ్చయముగ పొందించుచున్నది.

తాత్పర్యము: ఓ యగ్నీ! నీవు గరుడునివలె పక్షిరూపుఁడ వగుచున్నావు. కావున ఆకాశమునకు పోయి పిమ్మట స్వర్గమును పొందుము అని "సుపర్ణోఽసి గరుత్మా న్దివం గచ్ఛ" అను మంత్రము చెప్పినది. కావున ఈ ఉఖ్యాగ్ని ఈ యజమానుని నిశ్చయముగ స్వర్గలోకమును పొందించును. ఈ యనువాకమునందు యజమానుఁడు ఉఖ్యాగ్నియందు జొదుంబరాది సమిధలనుంచి తన కంఠమునందు హిరణ్యప్రతిమను, అగ్నితోఁగూడిన ఉఖా శిక్యపాశమును, కృష్ణాజినమును ధరించి ఆ యగ్నిని జూడవలెనని చెప్పఁబడినది.

దశమానువాకము సమాప్తము

---

## అథ పఞ్చమకాణ్డే ప్రథమ ప్రపాఠక ఏకాదశోఽనువాకః।

మూలము: [1]సమిద్ధో అఞ్జన్కృదరం మతీనాం ఘృతమగ్నే మధుమత్పిన్వమానః। వాజీ వహన్వాజినం జాతవేదో దేవానాం వక్షి ప్రియమాసధస్థమ్। [2]ఘృతేనాఞ్జన్త్సం వథో దేవయానా న్పృఞ్జాన న్వాజ్యపేతు దేవాన్। అను త్వా సప్తే ప్రదిశః సచన్తాగ్ం స్వధా మస్మై యజమానాయ ధేహి। [3]ఈడ్యశ్చాసి వన్ద్యశ్చ వాజిన్నాశుశ్చాసి మేధ్యశ్చ సప్తే। అగ్నిష్ట్వా (౧)దేవై ర్వసుభిః సజోషాః ప్రీతం వహ్నిం వహతు జాతవేదాః। [4]స్తీర్ణం బర్హిః సుష్టరీమా జుషాణోరు పృథు ప్రథమానం పృథివ్యామ్। దేవేభి ర్యుక్తమదితిః సజోషాః స్యోనం కృణ్వానా సువితే దధాతు। [5]ఏతా ఉ వః సుభగా విశ్వరూపా వి పక్షోభిః శ్రయమాణా ఉదాత్తైః। ఋష్వాః సతీః కవషః శుమ్భమానా ద్వారోదేవీః సుప్రాయణా భవన్తు। [6]అన్తరా మిత్రావరుణా చరన్తీ ముఖం యజ్ఞానామభి సంవిదానే। ఉషాసాం వామ్ (౨)సుహిరణ్యే సుశిల్పే ఋతస్య యోనావిహ సాదయామి: [7]ప్రథమా వాగ్ం సురథినా సువర్ణా దేవా పశ్యన్తో భువనాని విశ్వా। అపిప్రయం చోదనా వాం మిమానా హోతారా జ్యోతిః ప్రదిశా దిశన్తా। [8]ఆదిత్యై ర్నో భారతీ వష్టు యజ్ఞగ్ం సరస్వతీ సహరుద్రై ర్న ఆవీత్। ఇడోపహూతా వసుభిః సజోషా యజ్ఞం నో దేవీ రమృతేషు ధత్త। [9]త్వష్టా వీరం దేవకామం జజాన త్వష్టు రర్వా జాయత అశురశ్వాః। (౩)త్వష్టేదం విశ్వం భువనం జజాన బహోః కర్తార మిహ యక్షి హోతః। [10]అశ్వో ఘృతేన త్మన్యా సమక్త

ఉప దేవాగ్ం ఋతుశః పాథ ఏతు। వనస్పతి ర్దేవలోకం ప్రజాన న్నగ్నినా హవ్యా స్వదితానీ వక్షత్। [11]ప్రజావతే స్తపసా వావృధానః సద్యో జాతో దధిషే యజ్ఞమగ్నే। స్వాహాకృతేన హవిషా పురోగా యాహి సాధ్యా హవిరదన్తు దేవాః ॥ 4 ॥ (అగ్నిష్ట్వా వామశ్వో ద్విచత్వారిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తై త్తిరీయ సంహితాయాం వళ్చమాష్టకే ప్రథమప్రపాఠక ఏకాదశోఽనువాకః।

సావిత్రాణి వ్యృద్ధముత్క్రామ దేవస్య ఖనతి క్రూరం వారుణః సప్తథి రేకవిగ్ంశత్యా షడ్భిర్న హ స్మ సమిద్ధో అజ్ఞన్నేకాదశ ॥ ౧౧ ॥

[సావిత్రాణ్యుత్క్రామ క్రూరం వారుణః పశవః స్యుర్న హ స్మ నవపళ్చాశత్ ॥ ౨౯ ॥]

హరిః ఓమ్

ఇతి కృష్ణయజుర్వేదీయ తై త్తిరీయ సంహితాయాం వళ్చమాష్టకే ప్రథమఃప్రపాఠకః ॥ ౧ ॥

## వేదార్థదీపిక

ఆవతారిక: దశమానువాకమునందు యజమానుఁడు ఉఖ్యాగ్ని ధారణము చేయుట వర్ణింపఁబడినది. ఈ యేకాదశానువాకమునందు అశ్వమేధమునకు సంబంధించిన ప్రయాజ యాజ్యలు చెప్పఁబడుచున్నవి. ఇవి అశ్వమేధకాండమునందు వివియోగింపఁబడును.

1. అర్థము: సమిద్ధఃఁబాగుగ జ్వలింపఁజేయఁబడిన వాఁడవును, వాజీ=అన్నము కలవాఁడవును, (అన్నసంపాదకుఁడవును) అగు, హే జాతవేదఃఁ=ఓ యగ్నీ! (త్వమ్=నీవు,) మతీనామ్=అభిజ్ఞులకు, కృదరమ్=తుసూల స్థానీయమైన (గరిసెవంటిదైన) త్వక్స్వరూపమును, అజ్ఞన్=ప్రకాశింపఁజేయుచు, మధుమత్=మధురమైన, ఘృతమ్=ఆజ్యమును, పిబన్=త్రాగుచు, వక్షి=దేవతలకొఱకు సర్వహవిస్సులను వహించుచు, దేవానామ్=దేవతలకు, ప్రియమ్=ప్రీతిహేతువును, ఆ సధస్థమ్=అంతటను పశ్వంతరములతో నున్నదియునగు, వాజినమ్=అశ్వమును, వహన్=వహించుచు, వహ=దేవతలను పొందించుము.

తాత్పర్యము: ఓ యగ్నీ! నీవు అశ్వమును వహించుచు దేవతలయొద్దకుఁ జేర్చుము. నీవు బాగుగ జ్వలింపఁజేయఁబడిన వాఁడవు. అన్న సంపాదకుఁడవు. ధాన్యాదులను నిల్వఁజేయుట కుపయోగించు గరిసెవంటిదైన అభిజ్ఞుల త్వక్స్వరూపమును ప్రకాశింపఁజేయుచు, మధురమైన ఆజ్యమును త్రాగుచు, దేవతలకై సర్వ హవిస్సులను వహించుచు అశ్వమును దేవతలయొద్దకుఁ జేర్చుము. అశ్వము దేవతల ప్రీతిహేతువైనది. అంతటను ఇతర పశువులతో కలసియుండునది.

2. అర్థము: (అయం) వాజీ-ఈ యశ్వము, ఘృతేన-తనపై ని ఉన్న ఆజ్యముచేత, దేవయానాన్-దేవలోక మార్గములను, సమఞ్జన్-బాగుగ తడుపుచు, ప్రజానన్-ఆ నేతిగుర్తుచే తెలియునట్లు చేయుచు, దేవాన్-దేవతలను, అప్యేతు-పొందుఁగాక. హే సప్తే!-అశ్వమా!, ప్రదిశః-ప్రకృష్టములైన సర్వదిక్కులు, త్వా అను-నిన్నమ సరించి, సచన్తామ్-అందఱకు తెలియఁబడినవి అగుఁగాక. త్వమ్-నీవు, అస్మై యజమానాయ-ఈ యజమానునికొఱకు, స్వధామ్-స్వధాకారోపలక్షితమైన అన్నమును, ధేహి-సంపాదించుము.

తాత్పర్యము: ఈ యశ్వము తనపైని ఉన్న ఆజ్యముచే దేవలోకమునందలి మార్గములను తడుపుచు ఆ నేతిగుర్తుచే ఆ మార్గముల నందఱకుఁ దెలియునట్లు ప్రకాశింపఁజేయుచు దేవతలను పొందుఁగాక. ఓ అశ్వమా! ప్రకృష్టములయిన సర్వ దిక్కులు ని న్ననుసరించి అందఱకు తెలియఁబడునవి అగుఁగాక (దేవతలను పొందుటయందు అనుకూల్యమును జేయుఁగాక). మఱియు నీవు ఈ యజమానున కన్నమును సంపాదించుము. (ఇచట స్వధా శబ్దముచేత అన్నము ఉపలక్షిత మైనది.)

3. అర్థము: హే వాజిన్!-ఓ యశ్వమా! త్వమ్-నీవు, ఈడ్యశ్చ-మాచే స్తుతింపఁదగిన దానవును, వన్ద్యశ్చ-నమస్కరింపఁ దగినదానవును, అసి-అగుచున్నావు. హే సప్తే!-ఓ యశ్వమా!, ఆశుశ్చ-శీఘ్రగామివియు, మేధ్యశ్చ-యాగయోగ్యమును, అసి-అగుచున్నావు. వసుభిః-జగన్నివాస హేతువులైన, దేవైః-దేవతలతో, సజోషాః-సమానప్రీతి కలవాఁడగు, జాతవేదాః-జాతమైన సర్వమును దెలిసిన, అగ్నిః-అగ్ని, ప్రీతమ్-ప్రీతివిషయమును, వహ్నిమ్-వహించుదానవునగు, త్వా-నిన్ను దేవతలయొద్దకుఁ జేర్చుగాక.

తాత్పర్యము: ఓ యశ్వమా! నీవు మాచే స్తుతింపఁదగినదానవు, నమస్కరింపఁదగినదానవును, శీఘ్రగామివియు, యాగయోగ్యము నగుచున్నావు. జగన్నివాసమునకు హేతువులైన దేవతలతో సమానప్రీతి గల అగ్ని నిన్ను దేవతలయొద్దకుఁ జేర్చుఁగాక. నీవు భారమును వహించుదానవు. దేవతలకు ప్రీతిపాత్రమవు. (వాజీ- వాజః-వేగః అస్య అస్తీతి వాజీ-వేగము కలది. సప్తిః-సపతీతి సప్తిః-సేవాదిధర్ముములతోఁ గూడియుండునది. "ష్వప"-సమవాయే అను ధాతువునుండి సప్తి శబ్దము పుట్టినది.)

4. అర్థము: స్తీర్ణమ్-(సంజ్ఞపనమునకై అశ్వమును వరుండఁబెట్టుటకు) పఱచఁబడినదియు, సుష్టరీమ్-పఱచుటకు యోగ్యమైనదియు, పృథివ్యామ్-భూమియందు, ఉరు-బహుళ మగునట్లుగను, పృథు-విస్తృత మగునట్లుగను, ప్రథమానమ్-ప్రసారితమైనదియునగు, బర్హిః-దర్భను, జుషాణా-సేవించుచున్న, అదితిః-భూదేవి, దేవేభిః-దేవతలతో, సజోషాః-సమానప్రీతి కలదియు, యుక్తమ్-యోగ్యమైన, స్యోనమ్-సుఖకరమైన స్థానమును, కృణ్వానా-చేయుచున్నదియునై, సువితే-శోభన ప్రాప్తి యోగ్య స్థానమునందు, దధాతు-అశ్వమును స్థాపించుఁగాక.

తాత్పర్యము: పృథివీదేవి అశ్వమును సత్ప్రాప్తియోగ్య స్థానమునం దుంచుఁగాక. అశ్వమును అశ్వమేధమునందు సంజ్ఞపనము చేయుటకు ముందుగా నేలపైని దర్భలను విస్తృతముగా పఱచి దానిపై ని వరుండఁజేయుదురు. ఆ దర్భను భూదేవి సేవించుచున్నదని యర్థము. మఱియు భూదేవి దేవతలతో సమానప్రీతి కలది. భూమి అశ్వమునకు కలుగఁజేయు స్థానము సుఖకరము, సత్ప్రాప్తికి యోగ్యమైనదియునై యుండునని భావము.

5. అర్థము: వః-మీకు (ఋత్విగ్యజమానులకు), సుభగాః-సౌభాగ్యప్రదులును, విశ్వరూపాః-బహువిధ రూపములతోఁ గూడియుండువారును, ఆత్రేః-నతత గమన సాధనములైన వాహనములచేతను, వక్షోభిః-వక్ష స్థానీయములైన నడకలచేతను, వ్యుచ్ఛయమానాః-విశేషముగ ఊర్ధ్వభాగమునఁ బోవుచున్నవారును, ఋష్వాః సతీః-గమనాగమన యోగ్యులగుచు, కవషః-కవాటములచేత, శుమ్భమానాః-ప్రకాశించుచున్నవారునగు, ఏతా ఉ ద్వారః దేవీః-ఈ ద్వారాభిమాని దేవతలు కూడ, సుప్రాయణాః భవన్తు-ఈ అశ్వమును బాగుగ (దేవతల వన్నిధిని) పొందింతురు గాక.

తాత్పర్యము: ఈ ద్వారదేవతలు కూడ అశ్వమును దేవతల సన్నిధికిఁ జేర్చుదురు గాక. ద్వారదేవతలు ఋత్విగ్యజమానులకు సౌభాగ్యము నొసఁగువారు. బహువిధరూప యుక్తులు. సతత గమన సాధనములయిన వాహనములచేతను, పక్ష స్థానీయములైన నడకలచేతను ఊర్ధ్వభాగమునకుఁ బోవువారు. గమనాగమన యోగ్యులగుచు కవాటములవే శోభించువారు. (ద్వారాభిమాని దేవతలు కవాటసమీపమున నున్నవారై ప్రకాశించుచుందురు కదా!)

6. అర్థము: మిత్రావరుణే=మిత్రావరుణ రూపులును, అన్తరా=బ్రహ్మాండముయొక్క మధ్యమందు, చరన్తీ=చరించుచున్నవారును, యజ్ఞానాం ముఖమభి=యజ్ఞముల ప్రారంభము నభిలక్షించి, సంవిదానే=పరస్పరము ఐకమత్యముతో మండువారును, సుహిరణ్యే=శోభన హిరణ్యమువలె సూర్యచంద్రుల ప్రకాశముతోఁ గూడియుండువారునగు, హే ఉషసౌ=ఓ అహోరాత్ర దేవతలారా! వామ్=మిమ్ము, ఋఞ్జస్య=యజ్ఞమునకు, యోనౌ=కారణమైన, ఇహ=ఈ యశ్వమునందు, సాదయామి=స్థాపించుచున్నాను.

తాత్పర్యము: ఓ అహోరాత్ర దేవతలారా! మిమ్ము యజ్ఞమునకుఁ గారణమైన ఈ యశ్వమునందు స్థాపించుచున్నాను. "మైత్రం వా అహః వారుణీ రాత్రిః" అను శ్రుతి అహోరాత్ర దేవతలు మిత్రావరుణ స్వరూపులని చెప్పుచున్నది. బ్రహ్మాండ మధ్యమున నుండువారు. యజ్ఞము ననుసరించి వరస్పరము ఐకమత్యముతో నుండువారు. శ్రేష్ఠమైన బంగారమువలె సూర్యచంద్రుల ప్రకాశము కలిగియుండువారు. సర్వ వ్యవహార హేతువు లగుటచే మంచి శిల్పములతోఁ గూడియుండువారు. ఇచట ఉషశ్శబ్దము అహోరాత్ర దేవతలకు ఉపలక్షకము.

7. అర్థము: హే దమ్పతీ!=ఓ యజమాన దంపతులారా!, (యజమానుఁడు, యజమానభార్య.) వామ్=మీ నిమిత్తము, ప్రథమా=ముఖ్యులును, సరథినా=ఒక రథము కలవారును, సువర్ణా=మంచివర్ణముతోఁ గూడియుండువారుమ, దేవౌ=ప్రకాశించువారును, విశ్వా భువనాని=సర్వలోకములను, పశ్యన్తౌ=చూచుచున్నవారును, వాం చోదనా మిమానా=మీకు విహితములైన కర్మలను క్రమబద్ధము చేయువారును, ప్రదిశా=ప్రకృష్టములైన దిక్కులందు, జ్యోతిః=(స్వీయ)ప్రకాశమును, దిశన్తా=ప్రసరింపఁజేయువారునగు, హోతారా=దేవహోతలను, అపిప్రయమ్=సంతోషపఱచుచున్నాను. (హోతారా=హోతారౌ, లుప్త ద్వివచనాంతము, ఏతద్విశేషణములైన ప్రథమా, సరథినా ఇత్యాదులు కూడ లుప్త ద్వివచనాంతములుగానే ఉన్నవి. ఇది వైదికప్రయోగ వైలక్షణ్యము. ఇట్లే ప్రదిశా=ప్రకృష్టాను దిక్కు అని యర్థము. లుప్త సప్తమ్యంతము. చోదనా=విహితకర్మలని యర్థము.)

తాత్పర్యము: ఓ యజమానదంపతులారా! మీ నిమిత్తము దేవతలను సంతోషపఱచుచున్నాము. మీరు ముఖ్యులు. ఒక రథము కలవారు. శోభన వర్ణముతో ప్రకాశించుచుండువారు. సర్వలోకములను చూచుచుండువారు. మీకు విహితములైన కర్మలను క్రమబద్ధము చేయువారు. ప్రకృష్టములైన దిక్కులందు తమ ప్రకాశమును ప్రసరింపఁజేయువారు.

8. అర్థము: భారతీ=భారతి యనుదేవి, ఆదిత్యైః సహ=ఆదిత్యులతోఁ గూడ, నః=మాయొక్క, యజ్ఞమ్=యజ్ఞమును, వష్టు=ఇచ్ఛయించుఁగాక. సరస్వతీ=సరస్వతియను దేవి, రుద్రైః సహ=రుద్రులతోఁ గూడ, నః=మమ్ము, ఆవీత్=రక్షించుఁగాక. ఇడా=ఇడయను దేవి, వసుభిః సహ=వసువులతోఁ గూడ, సజోషాః=సమానప్రీతి కలదై, ఉపహూతా సతీ=అనుజ్ఞాత యగుచు, నః=మమ్ము, (అవతు=రక్షించుఁగాక). హే దేవీః!=ఓ దేవతలారా!, నః=మాయొక్క, (సర్వమ్=సమస్తమైన), యజ్ఞమ్=యజ్ఞమును, అమృతేషు=మరణరహితులైన దేవతలందు, ధత్త=స్థాపించుఁడు.

తాత్పర్యము: భారతి యను దేవి ఆదిత్యులతోఁ గూడ మా యజ్ఞమును కోరుఁగాక. సరస్వతి యను దేవి రుద్రులతోఁ గూడ మమ్ము రక్షించుఁగాక. ఇడ యను దేవి వసువులతోఁగూడ సమానప్రీతి కలదై అనుజ్ఞాత యగుచు మమ్ము రక్షించుఁగాక. ఓ భారత్యాది దేవతలారా! మీరు మా యజ్ఞమును సర్వమును మరణరహితులైన దేవతలయందు స్థాపించుఁడు. (వష్టు ఆవీత్=ఇవి వైదికైక ప్రయోగములు.)

9. అర్థము: త్వష్టా=త్వష్ట నామకదేవుఁడు, దేవకామమ్=దేవతలను గోరునట్టి, వీరమ్=కర్మశూరుఁడైన పుత్త్రుని, జజాన=పుట్టించెను. సః=ఆ పుత్త్రుఁడు, త్వష్టుః=త్వష్టసమీపమునుండి, అర్వా=గమన కుశలము, ఆశుః=శీఘ్ర గామియునగు, అశ్వః=అశ్వముగా, జాయతే=పుట్టెను. త్వష్టా=త్వష్టదేవుఁడు, ఇదం విశ్వం భువనమ్=ఈ సమస్త లోకమును, జజాన=పుట్టించెను. హే హోతః!=ఓ హోతా!, బహోః=బహుళమైన జగత్తునకు, కర్తారమ్=సృష్టయైన త్వష్ట దేవుని, ఇహ=ఈ కర్మయందు, యక్షి=పూజించుము. (జాయతే- భూతార్థమున లట్ ప్రయోగము).

తాత్పర్యము: త్వష్టదేవుఁడు దేవతలను కోరునట్టి కర్మశూరుఁడైన పుత్త్రుని పుట్టించెను. ఆతఁడు త్వష్టసమీపమునుండి గమనకుశలము, శీఘ్రగామియునగు అశ్వముగాఁబుట్టెను. వేయేల? త్వష్టదేవుఁడు ఈ సమస్త లోకమును గూడ పుట్టించెను, ఓ హోతా! బహుళ జగత్తునకు సృష్టయగు త్వష్టదేవుని పూజింపుము. ('యక్షి'-'యక్ష'-పూజాయామ్ అను ధాతువునకు లోడర్థమున వైదికప్రయోగము. 'జజాన'-'జనీ'-'ప్రాదుర్భావే' అను ధాతువునకు జిజంతమున లిడర్థమున వైదికప్రయోగము.)

10. అర్థము: అశ్వః=(ఈ)అశ్వము, త్మన్యా=స్వయముగనే, ఘృతేన=నేతితో, సమక్తః=బాగుగ తడిసిన దగుచు, పాథః(నత్)=దేవతలకు అన్నము అయి, ఋతుశః=ఆ యా ఋతుకాలములందు, దేవాన్=దేవతలను, ఉపైతు=పొందుఁగాక. వనస్పతిః=వనస్పతి నామక దేవుఁడు, దేవలోకమ్=దేవలోకమును, ప్రజానన్=బాగుగ తెలిసికొనుచు, అగ్నినా(సహ)=అగ్నితోఁ గూడ, స్వదితాని=స్వాదువులైన, హవ్యా(ని)=హవిస్సులను, వక్షత్=దేవతలకు పొందించుఁగాక.

తాత్పర్యము: ఈ యశ్వము స్వయముగ (తానే) నేతితోఁ దడిసిన దగుచు (రుచికర మగుచు) దేవతలకు అన్నముగ అయి ఆ యా ఋతుసమయములందు దేవతలకుఁ జెందుఁగాక. వనస్పతి దేవుఁడు దేవలోకమును దెలిసికొనుచు అగ్నితోఁ గూడ రుచికరములైన హవిస్సులను దేవతలకు వంపించుఁగాక. (హవ్యా=హవ్యాని. వక్షత్=వహతు.)

11. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ!, ప్రజావతేః=జగదీశ్వరునియొక్క, తపసా=తపస్సుచే (పర్యాలోచనచే), వావృధానః=మిక్కిలి వృద్ధిపొందుచున్నవాఁడవైన నీవు, జాతః=ఉత్పన్నమాత్రుఁడవే అయి, సద్యః=వెంటనే, యజ్ఞమ్=యజ్ఞమును, దధిషే=ధరింపఁ జేయుచున్నావు. స్వాహాకృతేన=స్వాహాకార సమర్పితమైన, హవిషా(సహ)=హవిస్సుతోఁగూడ, పురోగాః=ముందు పోవుచు, యాహి=దేవతలను పొందుము. సాధ్యాః=సాధనీయులైన (మాచే పూజింపఁదగినవారైన), దేవాః=దేవతలు, ఇదమ్=ఈ, హవిః=హవిస్సును, అదన్తు=భక్షింతురు గాక.

తాత్పర్యము: ఓ యగ్నీ! నీవు పరమేశ్వరుని తపస్సు(పర్యాలోచన)చే వృద్ధి పొందుచు పుట్టిన వెంటనే యజ్ఞమును నిర్వహింపఁ జేయుచున్నావు. యజ్ఞకర్త 'స్వాహా' అని ఉచ్చరించుచు సమర్పించిన హవిస్సుతోఁ గూడ ముందు పోవుచు దేవతలను పొందుము. మాచే పూజింపఁదగినవారైన దేవతలు ఈ సమర్పించిన హవిస్సును భక్షింతురు గాక.

పంచమకాండ ప్రథమ ప్రపాఠకమునందలి మొదటి పది అనువాకములు చతుర్థకాండమొదలోని అగ్నిచయన మంత్రములకు వ్యాఖ్యారూపములు. ఈ పదియనువాకములందు సావిత్రాహుత్యభిస్వీకారములు మొదలు కొని ఉఖ్యాగ్ని ధారణము వఱకుఁగల విషయ మంతయు వివరింపఁబడినది. ఏకాదశానువాకమునందు అశ్వమేధ సంబంధి ప్రయాజ యాజ్యలు చెప్పఁబడినవి. ఆ ప్రయాజయాజ్యల ఋక్కులు అశ్వమేధ ప్రకరణమునందు ఉపయుక్తము లగును.

ఇట్లు కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితా వ్యాఖ్యయైన వేదార్థదీపికయందు పంచమకాండ ప్రథమ ప్రపాఠకము ప్రథమాద్యేకాదశానువాకాంతము ముగిసినది.

---

## అథ పఞ్చమకాణ్డే ద్వితీయః ప్రపాఠకః

### తత్ర ప్రథమోఽనువాకః।

హరిః ఓమ్

మూలము: [1]విష్ణుముఖా వై దేవా శ్ఛన్దోభి రిమాంల్లోకా ననపజయ్య మభ్యజయ న్యద్విష్ణుక్రమా న్క్రమతే విష్ణురేవ భూత్వా యజమాన శ్ఛన్దోభి రిమాంల్లోకా ననపజయ్యభి జయతి విష్ణోః క్రమోఽస్యభి మాతిహేత్యాహ గాయత్రీ వై పృథివీ త్రైష్టుభ మన్తరిక్షం జాగతీ ద్యౌ రానుష్టుభీ ర్దిశశ్ఛన్దోభి రేవేమాంల్లోకా న్యథాపూర్వమభి జయతి [2]ప్రజాపతి రగ్నిమసృజత సోఽస్మా త్సృష్టః (౧) పరాజైత్త మేతయాఽన్వై దక్రన్దదితి తయా వై సోఽగ్నేః ప్రియం ధామావారున్ధ యదేతా మన్వాహాగ్నే రేవైతయా ప్రియం ధామాప రున్ధ [3]ఈశ్వరో వా ఏష పరాఙ్ప్రదహో యో విష్ణుక్రమా న్క్రమతే చతసృభిరా వర్తతే చత్వారి ఛన్దాగ్ంసి ఛన్దాగ్ంసి ఖలు వా అగ్నేః ప్రియా తనూః ప్రియామేవాస్య తనువమభి (అ)పర్యావర్తతే [4]దక్షిణా పర్యావర్తతే స్వమేవ వీర్యమను పర్యావర్తతే తస్మా ద్దక్షిణోఽర్ధ ఆత్మనో వీర్యావత్తరోఽథో ఆదిత్యస్యైవాఽఽవృత మను పర్యావర్తతే [5]శునఃశేప మాజీగర్తిం వరుణోఽగృహ్ణాత్ప ఏతాం వారుణీ మపశ్య త్తయా వై స ఆత్మానం వరుణపాశా దముఞ్చ ద్వరుణో వా ఏతం గృహ్ణాతి య ఉఖాం ప్రతిముఞ్చత ఉదుత్తమం వరుణ పాశ మస్మదిత్యాహాఽఽత్మాన మేవైతయా (౨)వరుణపాశాన్ముఞ్చత్యా [6]త్యాఽహార్ష మిత్యాహాఽఽహ్యనగ్ం హరతి [7]ధ్రువస్తిష్ఠావిచాచలిరిత్యావ ప్రతిష్ఠిత్యై [8]విశస్త్వా

సర్వా వాళ్ఛన్త్వితా3హ విశైవైనగ్ం సమర్ధయత్యస్మి న్రాష్ట్రమధి శ్రయేతా3హ రాష్ట్ర మేవాస్మి న్దధ్ర్యవ మకా3ర్యం కామయేత రాష్ట్రగ్ం స్యాదితి తం మనసా ధ్యాయే ద్రాష్ట్రమేవ భవతి (౪)[10]అగ్నే బృహన్నుషసా మూర్ధ్వ అస్థాదిత్యాహాగ్ర మేవైనగ్ం సమానానాం కరోతి నిర్దగ్ధ్వాన్తమస ఇత్యాహ తమ ఏవాస్మాదప హన్తి జ్యోతిషాఽగా దిత్యాహ జ్యోతిరేవాస్మి న్దధాతి [11]చతసృభిః సాదయతి చత్వారి ఛన్దాగ్ంసి ఛన్దోభి రేవా[12]తిచ్ఛన్దసోత్తమయా వర్ష్మ వా ఏషా ఛన్దసాం యతిచ్ఛన్దా వర్ష్మైవైనగ్ం సమానానాం కరోతి [13]సద్వతీ (౫)భవతి సత్త్వమే వైనం గమయతి [14]వాత్సప్రేణోప తిష్ఠత ఏతేన వై వత్సప్రి ర్భలన్దనోఽగ్నేః ప్రియం ధామావారున్ధాగ్నే రేవైతేన ప్రియం ధామావ రున్ధ [15]ఏకాదశం భవత్యేకధైవ యజమానే వీర్యం దధాతి [16]స్తోమేన వై దేవా అస్మింల్లోక ఆర్ధ్నువన్ఛన్దోభి రముష్మిన్నోమస్యైవ ఖలు వా ఏతద్రూపం యద్వాత్సప్రం యద్వాత్సప్రేణోపతిష్ఠతే (౬)ఇమమేవ తేన లోకమభి జయతి యద్విష్ణుక్రమాన్క్రమతేఽముమేవ తైర్లోకమభి జయతి [17]పూర్వేద్యుః ప్రక్రామద్యుత్తరేద్యు రుపతిష్ఠతే తస్మాద్యోగేఽన్యాసాం ప్రజానాం మనః క్షేమేఽన్యాసాం తస్మాద్యాయావరీ క్షేమ్యస్యైశే తస్మాద్యాయావరీ క్షేమ్య మధ్యవస్యతి [18]ముష్టి కరోతి వాచం యచ్ఛతి యజ్ఞస్య ధృత్యై ॥౭॥ (సృష్టాఽ?స్యేతయా భవతి సద్వత్యుపతిష్ఠతే ద్విచత్వారిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే ద్వితీయప్రపాఠకే ప్రథమోఽనువాకః। ॥౧॥

## వేదార్థదీపిక

అవతారిక: ప్రథమ ప్రపాఠకమునందు ఉఖ్యాగ్ని సవిస్తరముగ ప్రతిపాదింపఁబడినది. ఈ ద్వితీయ ప్రపాఠకమువందు ద్వాదశానువాకములు గలవు. ప్రథమానువాకమునందు ఆసందియందు ఉఖాగ్ని స్థావనము, వాత్సప్రోపస్థానము చెప్పఁబడుచున్నవి. ఈ ప్రథమానువాకము చతుర్థకాండస్థ ద్వితీయ ప్రపాఠక గత ప్రథమ ద్వితీయానువాకములకు వివరణాత్మకము, ఆసంది–ప్రేమునఁజేసిన చెక్క–దము. ఆసన్ద్యాఃజాదుమ్బ్యాఃఅని విద్యారణ్యము

1. అర్థము: విష్ణుముఖాఃవిష్ణువు ముఖ్యుఁడుగాఁ గల, దేవాఃదేవతలు, ఛన్దోభిఃఛందోభిమాని దేవతలతో, (సహితాఃకూడినవారై,) ఇమాన్ లోకాన్=ఈ పృథివ్యాది లోకములను, అనపజయ్యమ్=ఇతరులచే జయింప శక్యముకాని విధముగ, అభ్యజయన్ వై=జయించిరి కదాఃవిష్ణుక్రమాన్–విష్ణుపాద విన్యాసములను, క్రమతే యత్–చేసినచో, యజమానఃయజమానుఁడు, విష్ణురేవ భూత్వా=విష్ణువేయై, ఇమాన్ లోకాన్–ఈ లోకములను, అనపజయ్యమ్–ఇతరులు జయింపలేని విధముగ, అభిజయతి–అంతటను జయించుచున్నాఁడు. హే ప్రథమపాద విన్యాసఃఓ ప్రథమపాద విన్యాసమాఃత్వమ్=నీవు, విష్ణోఃయజమానునియొక్క, అభిమాతిహా–పాపమును నశింపఁజేయునట్టి, క్రమఃపాదవిన్యాసము, అసి=అగుచున్నావు. ఇతి–అని, అహ–"విష్ణోఃక్రమోఽసి"త్యాది మంత్రము చెప్పినది. గాయత్రీ–గాయత్రీచ్ఛందోభిమాని దేవత, పృథివీ వై–పృథివీలోక స్వామిని కదాఃత్రైష్టుభమ్=త్రిష్టుప్ ఛందోదేవత, అన్తరిక్షమ్–అంతరిక్షలోక స్వామిని. జాగతీ–జగతీ చ్ఛందోదేవత, ద్యౌఃద్యులోక స్వామిని. అనుష్టుభిఃఅనుష్టుప్ ఛందోదేవత, దిశఃదిక్కులకు స్వామిని. ఏవం సతి–ఇట్లు కాఁగా, యజమానఃయజమానుఁడు, యథాపూర్వమ్=పూర్వోక్తవిధముగ, ఛన్దోభిరేవ=గాయత్ర్యాది దేవతలచేతనే, ఇమాన్ లోకాన్–ఈ పృథివ్యాది లోకములను, అభిజయతి–అంతటను జయించుచున్నాఁడు.

తాత్పర్యము: యజమానుఁడు ఉఖాగ్నిని ఆసందియం దుంచుటకై అచటకు తీసికొనిపోవలయును. ఆ ఉఖాగ్నిని తీసికొని పోవునపుడు తూర్పుదిశగా నాలు గడుగులు వేయవలెను. ఆ నాలు గడుగులు వేయునపుడు యజమానుఁడు తనను విష్ణువుగా భావించుకొని, ఆ నాలు గడుగులను విష్ణుపాద విన్యాసములుగా భావన చేయవలెను. ఈ విషయమునే చతుర్థకాండములోని ద్వితీయ ప్రపాఠక గత ప్రథమానువాకమునందలి "విష్ణోఃక్రమోఽసి" అను మంత్రము చెప్పుచున్నది. ఆ యనువాకమున కిది వివరణాత్మకము. పూర్వము దేవతలు విష్ణువును తమలో ముఖ్యునిగాఁ జేసికొని గాయత్ర్యాది చ్ఛందోభిమాని దేవతలచే ఈ పృథివ్యాది లోకములను ఇతరులు జయింప లేని విధముగ అంతటను జయించి రఁటఃఆసందియొద్దకు ఉఖాగ్నిని గొనిపోవుచున్న యజమానుఁడు విష్ణుక్రమములను చేసినచో తాను విష్ణువే అయి దేవతల వలెనే ఛందోదేవతలచే ఈ ముల్లోకములను దిక్కులను జయించును. కారణ మేమనఁగా – గాయత్రీ చ్ఛందోదేవత పృథివికి దేవత. త్రిష్టుప్ ఛందోదేవత పూర్వోక్తవిధముగ అంతరిక్షమునకు దేవత. జగతీ చ్ఛందోదేవత ద్యులోకదేవత. అనుష్టుప్ ఛందోదేవత దిక్కులకు దేవత. యజమానుఁడు ఛందోదేవతలచేతనే ఈ లోకములను జయించును.

2. అర్థము: ప్రజావతిఃప్రజావతి, అగ్నిమ్–అగ్నిని, అసృజత–సృజించెను. అస్మాత్–ఈ ప్రజావతినుండి, సృష్టఃసృజింపఁబడిన, నఃఆ యగ్ని, పరాఙ్ ఐత్–తిరిగి రాకుండ వెళ్లిపోయెను. (ప్రజావతిఃప్రజావతి,) అక్రన్దత్ ఇతి ఏతయా–"అక్రన్దదగ్నిస్తన్నయన్నివ" అనెడి ఋక్కుచే, తమ్–ఆ యగ్నిని, అన్వైత్–పొందెను. తయా వై–ఆ ఋక్కుచేతనే, సఃఆ ప్రజావతి, అగ్నేఃఅగ్నియొక్క, ప్రియం ధామ–ప్రియమైన స్థానమును, అవారున్ధ–పొందెను. (యజమానఃయజమానుఁడు,) ఏతామ్–ఈ "అక్రన్దత్" అను ఋక్కును, అన్వాహ యత్–వెంటనే వఠించినచో, అగ్నేఃఅగ్నియొక్క, ప్రియం ధామ–ప్రియమైన స్థానమును. అవరున్ధే–పొందుచున్నాఁడు.

తాత్పర్యము: ప్రజాపతి అగ్నిని సృష్టించెను. ప్రజాపతిచే సృజింపబడిన అగ్ని తిరిగి రాకుండ వెడలిపోయెను. అప్పు డా ప్రజాపతి "అక్రన్దదగ్నిస్తనయన్నివ" అను ఋక్కుచే అగ్నిని తెలిసికొని, ఆ ఋక్కుచేతనే ఆ యగ్ని యొక్క ప్రియమైన స్థానమును పొందెను. కావున యజమానుఁడు "అక్రన్దత్" అను ఋక్కును పఠించినచో అగ్ని స్థానమును పొందును. (ఏతన్మంత్రానువచనము అగ్నియొక్క ప్రియమైన స్థానమును పొందుటకు సాధన మగుచున్నది.)

3. అర్థము: యః-ఏ యజమానుఁడు, విష్ణుక్రమాన్-విష్ణుపాదములజాడలను (అనుసరించి), క్రమతే-అడుగుల నుంచు చున్నాఁడో, ఏషః-ఈ యజమానుఁడు, వరాజ్-ఆవృత్తి రహితుఁడై, ఈశ్వరః వై-పోవుటకుసమర్థుఁడే యగుచున్నాఁడు. (అతః-ఈ కారణమువలన, యజమానః-యజమానుఁడు), చతసృభిః-"అగ్నేఽభ్యావర్తిన్" ఇత్యాది ఋక్కులు నాలుగింటిచేత, పర్యావర్తతే-అగ్నికి చుట్టు తిరుగవలెను. ఛన్దాంసి-ఛందస్సులు, చత్వారి-నాలుగు, అగ్నేః-అగ్నికి, ఛన్దాంసి-ఛందస్సులు, ప్రియా తనూః ఖలు వై-ప్రియమైన శరీరమే. (ఏవం కృతవాన్-ఈ విధముగ అగ్నికి ఆవర్తనము చేసిన యజమానుఁడు), అస్య-ఈ యగ్నికి, ప్రియామ్-ఇష్టమైన, తనువమ్ ఏవ అభి-శరీరము నభిలక్షించియే, పర్యావర్తతే-అంతటను ఆవర్తనము చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: విష్ణుపాదముల జాడల ననుసరించి అడుగుల నుంచుచుఁ బోయిన యజమానుఁడు ఆవృత్తి రహితుఁడై (తిరిగిరాకుండగ) పోవుటకు సమర్థుఁడగుచున్నాఁడు. (పునరావృత్తిని పొందుట లేదని భావము.) అందువలన ఆవృత్తిలాభముకొఱకు యజమానుఁడు "అగ్నేఽభ్యావర్తిన్" ఇత్యాది ఋక్కులను నాలుగింటి మచ్చరించుచు అగ్నికి చుట్టు తిరుగవలెను. ఛందస్సులు నాలుగు కావునను, ఆ ఛందస్సులు అగ్నికి ప్రియమైన శరీరము కావునను, ఈ విధముగ అగ్నికి చుట్టు తిరిగిన యజమానుఁడు అగ్నికి ప్రియమైన శరీరము నభిలక్షించియే తిరిగినవాఁ డగును. ఇచట "అగ్నేఽభ్యావర్తిన్" ఇత్యాది మంత్రములచే ఆవర్తనము విధింపఁబడినది.

4. అర్థము: దక్షిణా పర్యావర్తతే-కుడివైపుగా ప్రదక్షిణము చేయవలెను. (దక్షిణ భాగమును ఉంచి వామభాగమును త్రిప్పుట-ప్రదక్షిణము) తస్మాత్-అందువలన, ఆత్మనః-శరీరముయొక్క, దక్షిణః అర్ధః-కుడివైపున నగము భాగము, వీర్యావత్తరః-మిక్కిలి బలిష్ఠమైనది. అథో-మఱియు, ఆదిత్యస్య-సూర్యునియొక్క, ఆవృతమ్ అను-పరిభ్రమణము ననుసరించి, పర్యావర్తతే ఏవ-ప్రదక్షిణము చేయుచున్నవాఁడే అగుచున్నాఁడు.

తాత్పర్యము: మూఁడవ మంత్రమునందు యజమానుఁడు ఆవర్తనము (పరిభ్రమణము) చేయవలెనని చెప్పఁబడినది. ఆ పరిభ్రమణమును యజమానుఁడు ప్రదక్షిణముగాఁ జేయవలెనని యిచట ప్రాదక్షిణ్యము విధింపఁబడినది. దక్షిణభాగమును ఉంచి వామ భాగమును పరిభ్రమింపఁజేయుట ప్రదక్షిణము. కనుకనే పురుషునియొక్క దక్షిణపు నగము భాగము బలవత్తర మైనది. ఇట్లు ప్రదక్షిణము చేసినచో యజమానుఁడు సూర్యుఁడు మేరువును ప్రదక్షిణముచేయుట ననుకరించినవాఁడు కూడ నగును.

5. అర్థము: వరుణః-వరుణుఁడు, ఆజీగర్తిమ్-అజీగర్తుని పుత్రుఁడైన, శునశ్శేపమ్-శునశ్శేపుఁడను ఋషిని, అగృహ్ణాత్-పట్టుకొనెను. (శునశ్శేపుని జలోదరవ్యాధి పట్టుకొనెనని భావము.) సః-ఆ శునశ్శేపుఁడు, ఏతాం వారుణీమ్-ఈ వరుణదేవతాకమైన "ఉదుత్తమం వరుణపాశమ్" ఇత్యాది ఋక్కును, అపశ్యత్-(వరుణపాశ విమోచకముగా) చూచెను (తెలిసికొనెను). సః-ఆ శునశ్శేపఋషి, తయా వై-ఆ "ఉదుత్తమం వరుణపాశ" మిత్యాది ఋక్కుచేతనే, వరుణపాశాత్-వరుణ పాశమునుండి, ఆత్మానమ్-తనను, అముఞ్చత్-విడిపించు కొనెను. యః-ఏ యజ్ఞకర్త, ఋతామ్-ఋతును, ప్రతిముఞ్చతే-విడుచుచున్నాఁడో, ఏతమ్-ఈ యజ్ఞ కర్తను, వరుణః-వరుణుఁడు, గృహ్ణాతి వై-తప్పక పట్టుకొనును. "హే వరుణ!-ఓ వరుణదేవా!, ఉత్తమమ్-ఉత్తమాంగమైన శిరస్సునందు, (స్థాపితమ్-స్థాపించఁబడిన,) పాశమ్-పాశమును, అవశ్రథాయ-తొలఁగించి నశింపఁజేయుము, అని "ఉదుత్తమం వరుణపాశ మిత్యాహ"-ఉదుత్తమమిత్యాదిమంత్రము చెప్పినది. (యజమానః-యజమానుఁడు,) ఏతయైవ-ఈ ఋక్కుచేతనే, ఆత్మానమ్-తనను, వరుణపాశాత్-వరుణ పాశమునుండి, ముఞ్చతి-విడిపించుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వము వరుణదేవుఁడు ఆజీగర్తుని కుమారుఁడైన శునశ్శేపుఁడను ఋషిని పట్టుకొనెను. అనఁగా ఆ ఋషి జలోదరవ్యాధిచే గ్రహింపఁబడెనని అర్థము. ఆ ఋషి యప్పుడు "ఉదుత్తమం వరుణపాశమ్" అను ఋక్కును తద్విమోచక మైనదిగా తెలిసికొని ఆ ఋక్కుచేతనే వరుణపాశమునుండి విముక్తుఁడయ్యెను. "ఓ వరుణదేవా! ఉత్తమాంగమైన నా (యజమానునియొక్క) శిరస్సునందు స్థాపితమైన పాశమును తొలఁగించి దానిని నశింపఁజేయుము" అని ఆ ఋక్కున కర్థము. యజమానుఁడు కూడ ఆ విధముగ ఆ ఋక్కుచేతనే వరుణపాశము నుండి తనను విడిపించుకొనుము.

6. అర్థము: "హే అగ్నే!=ఓ యగ్నీ!, త్వా=నిన్ను, ఆహార్షమ్=తీసికొనివచ్చితిని" ఇతి=అని, ఆహ="ఆ త్వాఽహార్ష" మిత్యాది మంత్ర ప్రథమ పాదము చెప్పినది. (అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) ఏనమ్=ఈ యగ్నిని, ఆహరతి హి=తీసికొనివచ్చుచున్నాఁడు కదా!

తాత్పర్యము: "ఆత్వాఽహార్ష" మిత్యాది మంత్ర ప్రథమ పాదమును పఠించు అధ్వర్యుఁడు వహ్నిని తీసికొనివచ్చుచున్నాఁడనుట ప్రసిద్ధమను విషయ మిచట చెప్పఁబడినది. ఈ బ్రాహ్మణము ననుసరించియే "ఆ త్వాఽహార్ష మిత్యాహృత్య" అని కల్పసూత్రము చెప్పినది.

7. అర్థము: "హే అగ్నే!=ఓ యగ్నీ!, త్వమ్=నీవు, అవిచాచలిఃచలన రహితుఁడవు, ధ్రువఃస్థిరుఁడవునై, తిష్ఠ=ఉండుము" ఇతి=అని, ఆహ="ఆత్వాఽహార్ష" మిత్యాది మంత్ర ద్వితీయపాదము చెప్పినది. ఏతత్=ఇది, ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠకొఱకు, సిధ్యతి=సిద్ధించుచున్నది.

8. అర్థము: "హే అగ్నే!=ఓ అగ్నీ!, సర్వాఃవిశఃసర్వ ప్రజలు, త్వా=నిన్ను, వాఞ్ఛన్తు=వాంఛింతురు గాక." ఇతి=అని, ఆహ=పై మంత్రముయొక్క తృతీయపాదము చెప్పినది. (అగ్నిఃఅగ్నిఁ,) విశైవ=ప్రజచేతనే, ఏనమ్=ఈ యజమానుని, సమర్ధయతి=సమృద్ధుని చేయుచున్నాఁడు. "అస్మిన్=ఈ యజమానునియందు, రాష్ట్రిమ్=రాష్ట్రిమును, అధిశ్రయ=అధికముగ స్థాపించుము." ఇతి=అని, ఆహ=పై మంత్రముయొక్క చతుర్థ పాదము చెప్పినది. (అగ్నిఃఅగ్నిఁ,) అస్మిన్=ఈ యజమానునియందు, రాష్ట్రిమ్=రాష్ట్రిమును, ధ్రువమేవ=స్థిరముగానే, అకఃచేయుచున్నాఁడు. (వర్తమానార్థమున భూతకాలిక ప్రయోగము.)

తాత్పర్యము: "ఓ యగ్నీ! సర్వ ప్రజలు నిన్ను వాంఛించుచున్నార"ని పూర్వోక్త మంత్ర తృతీయ పాదము చెప్పుటచే యజమానునకు ప్రజా సమృద్ధి ఏర్పడుచున్నది. "ఈ యజమానునియందు రాష్ట్రిము నధికముగ స్థాపించుము" అని చతుర్థ పాదము చెప్పుటచే యజమానునకు రాజైశ్వర్యము సిద్ధించుచున్నది.

9. అర్థము: (చతుర్థపాద పాఠకాలే='అస్మిన్రాష్ట్రి మధిశ్రయ' అను మంత్రమును పఠించు సమయమునందు, అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) యమ్=ఏ యజమాను నుద్దేశించి, రాష్ట్రిమ్=రాష్ట్రిము, స్యాత్=కలుగుఁగాక. ఇతి=అని, కామయేత=కోరునో, తమ్=ఆ యజమాన సంబంధి వాంఛను, మనసా=మనస్సుచేత, ధ్యాయేత్=ధ్యానము చేయవలెను. (తదా=అప్పుడు,) రాష్ట్రిమ్=రాష్ట్రిము, భవత్యేవ=నిశ్చయముగ కలుగును.

తాత్పర్యము: పూర్వోక్త మంత్ర చతుర్థపాదమును పఠించు సమయమున అధ్వర్యుఁడు యజమానునకు రాష్ట్రిము సిద్ధించ వలెనని కోరుకొనినచో, అప్పు డా యజమాన సంబంధియగు కోరికను మనస్సుచే ధ్యానించవలెను. అట్లు ధ్యానించినచో నిశ్చయముగ యజమానునకు రాష్ట్రిము సిద్ధించును.

10. అర్థము: "[1]అయ మగ్నిఃఈ యగ్ని, బృహన్=గొప్పవాఁడగుచు, ఊషసామ్=ఉషస్సులయొక్క, అగ్రే=ముఖము నందు, (ప్రారంభమునందు,) ఊర్ధ్వఃఊర్ధ్వుఁడై, అస్థాత్=ఉండెను." (అగ్నిహోత్రాది కర్మలందు బోధ్యమానుఁడై ఉత్తిష్ఠుఁడగుచున్నాఁడని యర్థము.) ఇతి=ఇని, ఆహ="అగ్రే బృహ" న్నిత్యాది మంత్రము

చెప్పినది. (అనేన=ఈ చెప్పుటచే, అయమ్=ఈ యగ్ని,) ఏనమ్=ఈ యజమానుని, సమానానామ్=సమానులలో, అగ్రమేవ=ముఖ్యునిగానే, కరోతి=చేయుచున్నాఁడు. "[2]తమసఃచీఁకటినుండి, నిర్ణగ్మివాన్=నిర్గతుఁడై వెళ్లెను", ఇతి=అని, పై మంత్రముయొక్క ద్వితీయ భాగము, ఆహ=చెప్పెను. (అనేన=ఈ చెప్పుటచేత,) అస్మాత్=ఈ యజమానునినుండి, తమఃఅజ్ఞానమును, అపహన్తి=పోఁగొట్టుచున్నాఁడు. "[3]జ్యోతిషాస్వీయ తేజస్సుతో, అగాత్=వెళ్లెను" ఇతి=అని, ఆహ=పై మంత్రముయొక్క తృతీయ భాగము చెప్పెను. (అతఃఇందువలన, అగ్నిఃఅగ్ని,) అస్మిన్=ఈ యజమానునియందు, జ్యోతిరేవ=తేజస్సునే, దధాతి=ఉంచుచున్నాఁడు.

తాత్పర్యము: "అగ్రే బృహన్నుషసా మూర్ధ్వో అస్థా న్నిర్జగ్మివా న్తమసో జ్యోతిషాఽగాత్" అను మంత్రముయొక్క ప్రథమార్ధమును భాగత్రయము చేసి యీ బ్రాహ్మణము వ్యాఖ్యానము చేయుచున్నది. అందు ప్రథమ భాగము "ఈ యగ్ని ఉషఃకాలముల ప్రారంభమున గొప్పవాఁడై ఊర్ధ్వస్థితుఁడగుచున్నాఁడ"ని చెప్పుటచే ఈ యగ్ని ఈ యజమానుని సమానులలో ముఖ్యునిగాఁ జేయుచున్నాఁడని వ్యక్తమగుచున్నది. గృహస్థుఁడు ఉషఃకాలముల ప్రారంభమున అగ్నిహోత్రారాధన చేయును గావున అగ్ని యప్పుడు ఉత్తిష్ఠఁడగుచున్నాఁడని భావము. "తమస్సునుండి బయలువెడలిపోయెను" అని ద్వితీయ భాగము చెప్పుటచే అగ్ని ఈ యజమానునినుండి అజ్ఞానమును బోఁగొట్టుచున్నాఁడని యర్థము. 'స్వీయ తేజస్సుతో వెళ్లెను' అని తృతీయ భాగముయొక్క యర్థము. దీనిచే అగ్ని ఈ యజమానుని తేజస్వంతునిగాఁ జేయుచున్నాఁడను భావము స్పష్టమగుచున్నది.

11. అర్థము: చతసృభిఃఁ"సీద త్వమ్" ఇత్యాదులైన నాలుగు ఋక్కులచేత, సాదయతిఁజౌదుంబరియందు ఉఖ్యాగ్నిని స్థాపించవలెను. ఛన్దాంసిఁఛందస్సులు, చత్వారిఁనాలుగు. (అతఃఁఇందువలన), ఛన్దోభిరేవఁఛందస్సుల చేతనే, సాదయతిఁస్థాపించినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: [1]సీద త్వమ్", [2]"అన్తరగ్నిరుచా", [3]"శివో భూత్వా", [4]"హగ్ంనష్ట్వచిషత్". ఈ నాలుగు, నాలుగు ఋక్కులయొక్క ప్రతీకములు. యజమానునకై అధ్వర్యుఁడు ఈ నాలుగు ఋక్కులను పఠించుచు ఉఖ్యాగ్నిని ఆసందియందు స్థాపించవలెను. ఛందస్సులు నాలుగు. కావున చతుష్ట్వ సంఖ్యా సామ్యముచే అధ్వర్యుఁడు ఛందస్సులచేతనే ఉఖ్యాగ్నిని ఆసందియందు స్థాపించినవాఁడగును. "చతసృభిఃసాదయతి" అను వాక్యమునందలి 'సాదయతి' అను క్రియాపదము 'ఛన్దోభిరేవ'అను వాక్యములోనికి అనువర్తించుచున్నది.

12. అర్థము: ఉత్తమయాఁచివరిదియైన, అతిచ్ఛన్దసాఁశ్రేష్ఠమైన ఛందస్సుగల "హగ్ంస ష్ట్వచిషత్" అను ఋక్కుచేత, సాదయతిఁఆసందియందు ఉఖ్యాగ్నిని ఆసాదనము చేయవలెను. అతిచ్ఛన్దాఃయత్ఁఅతిచ్ఛందస్కఋక్కు ఏదికలదో, ఏషాఁఈ ఋక్కు, ఛందసామ్ఁఛందస్సులలో, వర్ష్మ వై ఁశరీరస్థానీయమైనదియే. (ఏవం కృతవాన్ఁఈ విధముగఁజేసిన అధ్వర్యుఁడు), ఏనమ్ఁఈ యజమానుని, సమానానామ్ఁసజాతీయులలో, వర్ష్మనఁశరీరస్థానీయునిగానే (ముఖ్యునిగానే), కరోతిఁచేయుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వోక్తములైన "సీద త్వమ్" ఇత్యాది ఋక్కులలో "హగ్ంస ష్ట్వచిషత్" అను చివరి ఋక్కు ఇతర సర్వ ఛందస్సులలో అంతర్భూత మగుటచే అతిచ్ఛందస్సు అయినది. కావున ఇది శరీర స్థానీయమైనది. కావున ఋక్కును పఠించుచు ఆసందియందు ఉఖ్యాగ్నిని ఆసాదింపఁజేసిన అధ్వర్యుఁడు యజ్ఞకర్తను సజాతీయులలో శరీరస్థానీయునిగా (ముఖ్యునిగాఁ) జేయుచున్నాఁడు.

13. అర్థము: ఇయమ్ఁహగ్ంస ష్ట్వచిషత్" అను ఈ ఋక్కు, సద్వతీఁఅనేకములయిన 'సత్' అను శబ్దములు కలది, భవతిఁఅగుచున్నది. (ఏషాఁఈ ఋక్కు,) ఏనమ్ఁఈ యజమానుని, సత్త్వమేవఁచిరకాలావస్థితిని గమయతిఁపొందించుచున్నది.

తాత్పర్యము: "హగ్ంస శ్శుచిషత్" అను ఋక్కునందు 'సత్' అను శబ్దములు బహుళముగా నుండుటచే ఇది సత్త్వవతి యైనది. ఇట్టి ఋక్కును పఠించుచు ఉఖ్యాగ్ని నుంచుటచే ఈ సత్యవతియైన ఋక్కు యజమానుని చిర కాలము స్థితి కలవానినిగాఁ జేయును. లేదా–ఈ ఋక్కును పఠించుచు ఉఖ్యాగ్నిని ఆసఁదియం దుంచిన అధ్వర్యుఁడు యజమానుని చిరకాలము స్థితి కలవానినిగాఁ జేయుననియుఁ జెప్పవచ్చును.

14. అర్థము: (యజమానఃయజమానుఁడు), వాత్సప్రేణ–వాత్సప్ర సూక్తముచేత, ఉపతిష్ఠతే–ఆసంది స్థాపితాగ్నిని ధ్యానము చేయవలెను. భాలందనఃభాలందన కుమారుఁడైన, వత్సప్రీఃవత్సప్రీ నామక మహర్షి, ఏతేన వై–ఈ వాత్సప్ర సూక్తముచేతనే, అగ్నేఃఅగ్నికి, ప్రియం ధామప్రియమైన స్థానమును, అవారున్ధపొందెను. (తతఃఅందువలన, యజమానోఽపియజమానుఁడు కూడ), ఏతేన–ఈ వాత్సప్ర సూక్తముచేత అగ్నేఃఅగ్నికి, ప్రియమ్–ఇష్టమైన, ధామస్థానమును, అవరున్ధే ఏవ–నిశ్చయముగఁ బొందును.

తాత్పర్యము: చతుర్థకాండ ద్వితీయప్రపాఠక గత ద్వితీయానువాకమునందు వదునొకండు ఋక్కులు గలవు. ఈ యేకాదశ ఋక్కులు సాముదాయికముగ ఒక సూక్తముగ వ్యవహరింపఁబడుచున్నవి. భాలందన పుత్రుఁడైన వత్సప్రీ నామక మహర్షి ఈ సూక్తముచే అగ్నిని ఉపస్థానము చేసి అగ్నికి ప్రియమైన స్థానమును పొందెను. ఈ ఈ యజమానుఁడు ఆసంది స్థాపితాగ్నిని వాత్సప్ర సూక్తముచే ప్రార్థన చేయవలెను. అట్లు ప్రార్థన చేసిన యజమానుఁడు అగ్నికి ప్రియమైన స్థానమును పొందును. వత్సప్రీ నామక మహర్షి ప్రార్థన కుపయోగిం చిన సూక్తము కావున ఈ సూక్తమునకు వాత్సప్ర సూక్త మను వ్యవహార మేర్పడినది. ఈ సూక్తము ఏకా దశ మంత్రాత్మకము.

15. అర్థము: ఏకాదశమ్–పూర్వోక్త సూక్తము ఏకాదశ మంత్ర సమూహాత్మకము, భవతి–అగుచున్నది. (తత్–ఆ ఏకాదశ మంత్ర సమూహాత్మక సూక్తము), ఏకధైవ–ఒక్కసారిగానే, యజమానే–యజమానునియందు, వీర్యమ్–సామర్థ్యమును, దధాతి–కలుగఁజేయుచున్నది.

తాత్పర్యము: పూర్వోక్త వాత్సప్ర సూక్తము ఏకాదశ మంత్ర సమూహాత్మక మగుచున్నది. కావున ఆ సూక్తము యజ మానునియందు ఒక్కసారిగానే సామర్థ్యమును కలుగఁజేయుచున్నది.

16. అర్థము: దేవాఃదేవతలు, స్తోమేన వై–స్తోమముచేతనే, అస్మిన్ లోకేఈ భూలోకమునందు, అర్ధ్నువన్–సమృద్ధిని పొందిరి. ఛన్దోభిఃఛందశ్శబ్దోపేత మంత్రములచే, అముష్మిన్స్వర్గలోకమునందు, అర్ధ్నువన్–సమృద్ధిని పొందిరి. వాత్సప్రం యత్–వాత్సప్ర సూక్త మేది కలదో, ఏతత్ రూపమ్–ఈ రూపము, స్తోమస్యైవ ఖలు వై–స్తోమమునకువలెనే కదా! వాత్సప్రేణ ఉపతిష్ఠతే యత్–వాత్సప్ర సూక్తముచే ఉపస్థానము చేయు చున్నచో, తేన–ఆ సూక్తముచే, ఇమం లోకమేవఈ భూలోకమునే, అభిజయతి=అంతటను జయించు చున్నాఁడు. విష్ణుక్రమాన్ క్రమతే యత్–విష్ణుపాద విన్యాసముల ననుసరించి పదవిన్యాసము చేయు చున్నచో, తైఃఆ విష్ణుక్రమ మంత్రములచే, అముం లోకమేవస్వర్గలోకమునే, అభిజయతి–అంతటను జయించుచున్నాఁడు.

తాత్పర్యము: (గీత్యాశ్రయములు ఆవృత్తములునైన ఋక్కుల సమూహము స్తోమ మనఁబడును. ఇది స్తుతిహేతువైన మంత్ర సమూహము). దేవతలు స్తోమముచేతనే ఈ భూలోకమునందు సమృద్ధిని పొందిరి. ఛందశ్శబ్దో పేతములయిన విష్ణుక్రమ మంత్రములచే స్వర్గలోకమునందే సమృద్ధిని పొందిరి. ఈ వాత్సప్ర సూక్తము సూక్తలక్షణోపేతమై యున్నది. ఇట్టి వాత్సప్ర సూక్తముచే అగ్న్యుపస్థానము చేసిన యజమానుఁడు ఈ భూలోకమునందు సమృద్ధిని పొందును. ఛందశ్శబ్దోపేతము లయిన మంత్రముల నుచ్చరించుచు యజ మానుఁడు విష్ణు పాదవిన్యాసములం దడుగు లిడి నడచినచో ఆ ఛందశ్శబ్దోపేత విష్ణుక్రమ మంత్రములచే స్వర్గలోక సమృద్ధిని పొందును. (వాత్సప్ర సూక్తము, విష్ణుక్రమ మంత్రములు లోకద్వయ హేతువులుగా ప్రశంసింపఁబడినవి).

17. అర్థము: పూర్వేద్యుఃపూర్వదినమున, ప్రక్రామతి=విష్ణు పాద విన్యాసమునందు పాదన్యాసము చేయవలెను. ఉత్తరేద్యుఃపరదినమునందు, ఉపతిష్ఠతే=అగ్న్యుపస్థానము చేయవలెను. తస్మాత్=ఆ కారణమువలన, అన్యాసాం ప్రజానామ్=ఇతరప్రజలకు (కొందఱకు), యోగే=యోగమునందు, మనఃమనస్సు, ప్రవర్తతే=ప్రవర్తించుచున్నది. అన్యాసామ్=(మఱికొందఱు) ఇతరులకు, క్షేమే=క్షేమమునందు, ప్రవర్తతే=ప్రవర్తించుచున్నది. తస్మాత్=ఆ కారణమువలన, యాయావరఃప్రయాణ శీలుఁడైన పురుషుఁడు, క్షేమ్యస్య=విద్యమాన ద్రవ్య రక్షణమునకు, ఈశే=సమర్థుఁడగుచున్నాఁడు. తస్మాత్=ఆ కారణమువలన, యాయావరఃదేవయజన ప్రదేశమునకుఁ బోవు యజమానుఁడు, క్షేమ్యమ్=విద్యమానములయిన అగ్న్యాది సాధనములను ఉపస్థానాది వ్యాపారములచే రక్షించుకొమ్మటను, అధ్యవస్యతి=నిశ్చయించుచున్నాఁడు.

తాత్పర్యము: యజమానుఁడు అగ్నిచయన కర్మయందు పూర్వ దినమునందు విష్ణుక్రమక్రమణమును, పరదినమున అగ్న్యుప స్థానమును ఆచరించవలెను. అధిక వ్యయము కలిగి ఆర్జనపరులైన కొందఱు ప్రజలు యోగము శ్రేయస్కరమని భావించుచుందురు. వ్యయము చేయుటకు భయపడి, ఆర్జించుట కశక్తులయిన కొందఱు ప్రజలు క్షేమమే శ్రేయస్కరమని భావించుచుందురు. ఈ ప్రజా మనో వైలక్షణ్యము విష్ణుక్రమ క్రమణ అగ్న్యుప స్థాన కాలములకు హేతు వగుచున్నది. లేనిదానిని సంపాదించుట యోగము. ఉన్నదానిని పరిరక్షించుకొనుట క్షేమము. ప్రయాణశీలుఁడైన పురుషుఁడు తనకు లేనిదానిని సంపాదించుట కవకాశము లేనప్పుడు విద్యమాన ద్రవ్య పరిరక్షణమునకే సమర్థుఁడగుచున్నాఁడు. లోకపతీరు ఈ విధముగనున్నది కావున, దేవయజన ప్రదేశమునకుఁ బోవునట్టి యజమానుఁడు సాధనాంతర సంపాదనేచ్ఛను విడిచి, తనకు ఉన్నటువంటి అగ్న్యాది సాధనములనే ఉపస్థానాది (ప్రార్థనాది) వ్యాపారములచే పరిరక్షించుటకొఱకు నిశ్చయించును. ఇచట ఉభయానుష్ఠానమునకు కాలవిశేషము విహిత మైనది.

18. అర్థము: (యజమానఃయజమానుఁడు), యజ్ఞస్య=యజ్ఞముయొక్క, ధృత్యై=ధృతికొఱకు, ముష్టికరోతి=పిడికిలి బిగించవలెను. వాచం యచ్ఛతి=వాఙ్నియమము చేయవలెను.

తాత్పర్యము: యజమానుఁడు యజ్ఞముయొక్క పలాయన పరిహారమునకై "స్వాహా యజ్ఞం మనసా" ఇత్యాది మంత్రములను పఠించుచు చేతుల ప్రేళ్లను ముడిచి మౌనముగ నుండవలెను. ఈ అగ్నిచయనము సోమయాగ వికృతియని తెలియుటకు, తదంగానుష్ఠాన కాలవిశేషమును తెలియఁజేయుటకును స్వల్పమైన దీక్షాంగము ఇచట విహిత మైనది.

ప్రథమానువాకము సమాప్తము.

## అథ వఞ్చమకాణ్డే ద్వితీయప్రపాఠకే ద్వితీయోఽనువాకః।

హరిః ఓమ్।

మూలము: [1]అన్నపతేఽన్నస్య నో దేహీత్యాహాగ్నిర్వా అన్నపతిః స ఏవాస్మా అన్నం ప్రయచ్ఛ[2]త్యన మీవస్య శుష్మిణ ఇత్యాహాయక్ష్మస్యేతి వావైతదాహ [3]ప్ర ప్రదాతారం తారిష ఊర్జం నో ధేహి ద్విపదే చతుష్పద ఇత్యాహాఽఽశిష మేవైతామా శాస్తే [4]ఉదు త్వా విశ్వే దేవా ఇత్యాహ ప్రాణా వై విశ్వే దేవాః (౧)ప్రాణైరేవైన ముద్యచ్ఛతే[5]ఽగ్నే భరన్తు చిత్తిభి రిత్యాహ యస్మా ఏవైనం చిత్తాయోద్యచ్ఛతే తేనైవైనగ్ం సమర్ధయతి [6]చతసృభిరా సాదయతి చత్వారి ఛన్దాగ్ంసి ఛన్దోభి రేవాతిచ్ఛన్దసోత్తమయా వర్ష్మ వా ఏషా ఛన్దసాం యదతిచ్ఛన్దా వర్ష్మైవైనగ్ం సమానానాం కరోతి సద్వతీ భవతి సత్త్వమేవైనం గమయతి [7]ప్రేదగ్నే జ్యోతిష్మాన్ (ఒ) యాహిత్యాహ జ్యోతిరేవాస్మి న్దధాతి [8]తనువా వా ఏష హినస్తి యగ్ం హినస్తి మా హిగ్ంసి స్తనువా ప్రజా ఇత్యాహ ప్రదాభ్య ఏవైనగ్ం శమయతి [9]రక్షాగ్ంసి వా ఏతద్యజ్ఞగ్ం సచన్తే యదన ఉత్సర్జత్యక్రన్ద దిత్యన్వాహ రక్షసా మపహత్యా [10]అనసా వహన్త్యవచితి మేవాస్మి న్దధాతి తస్మా దనస్వి చ రథీ చాతిథినా మవచితతమౌ (౩)[11]అవచితిమా న్ఋవతి య ఏవం వేద [12]సమిధాఽగ్నిం దువస్యతేతి ఘృతానుషిక్తా మవసితే సమిధమా దధాతి యథాఽతిథయ ఆగతాయ సర్పిష్వదాతిథ్యం క్రియతే తాదృగేవ త[13]ద్గాయత్రియా బ్రాహ్మణస్య గాయత్రో హి

బ్రాహ్మణ స్త్రిష్టుభా రాజన్యస్య త్రైష్టుభో హి రాజన్యో2[14]ప్వ భస్మప్ర వేశయత్యప్వయో నిర్వా అగ్నిః స్వామేవైనం యోనిం గమయతి [15]తిసృభిః ప్ర వేశయతి త్రివృద్వై (4)అగ్నిర్యావానేవాగ్నిస్తం ప్రతిష్ఠాం గమయతి [16]పరా వా ఏషోఽగ్నిం వపతి యోఽప్వ భస్మ ప్రవేశయతి జ్యోతిష్మతీభ్యామవ దధాతి జ్యోతి రేవాస్మి న్దధాతి [17]ద్వాభ్యాం ప్రతిష్ఠిత్యై [18]పరా వా ఏష ప్రజాం పశూ న్వపతి యోఽప్వ భస్మ ప్రవేశయతి పునరూర్జా సహ రయ్యేతి పునరుదైతి ప్రజామేవ పశూ నాత్మన్ధత్తే [19]పునస్త్వోఽదిత్యాః (5)రుద్రా వసవః సమిన్ధతా మిత్యాహైతా వా ఏతం దేవతా అగ్రే సమైన్ధత తాభి రేవైనగ్ం సమిన్ధే [20]బోధా స బోధీత్యుప తిష్ఠతే బోధయత్యేవైనం తస్మాత్పుప్త్వా ప్రజాః ప్ర బుధ్యన్తే [21]యథాస్థానముప తిష్ఠతే తస్మా ద్యథాస్థానం పశవః పునరేత్యుప తిష్ఠన్తే ॥౬॥ (వై విశ్వే దేవా జ్యోతిష్మా నపచితతమో త్రివృద్వా ఆదిత్యా ద్విచత్వారిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే ద్వితీయప్రపాఠకే ద్వితీయోఽనువాకః।

## వేదార్థదీపిక

అవతారికః. ప్రథమానువాకమువందు ఆనందియందు వహ్నిస్థాపనము, వాత్సప్ర సూక్తముచే ఉఖ్యాగ్న్యవస్థానము చెప్పఁబడినవి. ఈ ద్వితీయానువాకమునందు ఉఖ్యాగ్నినయనము చెప్పఁబడుచున్నది. చతుర్థకాండ ద్వితీయప్రపాఠక తృతీయానువాకస్థ మంత్రములకు ఈ యనువాకము వ్యాఖ్యాన రూపమైన బ్రాహ్మణ భాగము. 'ఇత్యాహ' అనునంతవఱకుఁ గల మంత్ర భాగము లన్నియు ఆ తృతీయానువాకములోనివే. ఉదాహరణమునకై చూపఁబడిన మంత్రములు కూడ అందులోనివే. ఉఖ్యాగ్ని ని దేవయజన ప్రదేశమువఱకుఁ గొనిపోవుటయే ఉఖ్యాగ్నినయనము.

1. అర్థము: "హే అన్నపతేః=అన్నస్వామివైన ఓ యగ్నీ! (త్వమ్=నీవు,) అనమీవస్య=రోగరహితమైనదియు, శుష్మిణః=బల హేతువునగు, అన్నస్య=అన్నముయొక్క, (ప్రా ప్తిమ్=ప్రా ప్తిని,) నః=మా కొఱకు, దేహి=ఒసఁగుము. ఇతి=అని, అహ="అన్నపతేఽన్నస్య" ఇత్యాది మంత్రము చెప్పినది. అగ్నిః=అగ్ని, అన్నపతిః వై=అన్నస్వామియే, నః ఏవ=ఆ అన్నపతియైన అగ్నియే, అస్మై=ఈ యజమానునికొఱకు, అన్నమ్=అన్నమును, ప్రయచ్ఛతి=అధికముగ నొసఁగుచున్నాఁడు.

తాత్పర్యము: "అన్నవతేఽన్నస్య" ఇత్యాది మంత్ర ప్రథమపాదమునందలి 'అన్నవతి' శబ్దార్థ మిచట వివరింపఁబడినది. అగ్ని అన్నస్వామియే కావున అన్నవతియైన అగ్ని చయనకర్తయైన యజమానునకు అన్నము నొసఁగును.

2. అర్థము: "అనమీవస్య శుష్మిణః" ఇతి–అని, ఆహ–పూర్వోక్త మంత్ర ద్వితీయ పాదము చెప్పినది. ఏతత్–ఇది, అయక్ష్మస్య ఇతి వావ–క్షయరోగరహిత మనియే, ఆహ–చెప్పినది.

తాత్పర్యము: పూర్వోక్త మంత్రముయొక్క ద్వితీయ పాదమునందలి 'అనమీవ' శబ్దముయొక్క అర్థము ఇచట వివరింపఁబడినది. అనమీవస్య=రోగరహిత మైనది. శుష్మిణః=బలహేతువు – అని యర్థము. రోగరహిత మనఁగా క్షయరోగ రహితమని ఈ బ్రాహ్మణ వాక్యము వివరించినది.

3. అర్థము: "హే అగ్నే!–ఓ యగ్నీ!, ప్రదాతారమ్–అతిశయముగ హవిస్సు నొసఁగు యజమానుని, ప్రతారిషః–దురితమునుండి అతిశయముగ దాఁటించుము. నః–మాయొక్క, ద్విపదే–మనుష్యునికొఱకు, చతుష్పదే–పశువుకొఱకును, ఊర్జమ్–బలమును, ధేహి–సంపాదించుము." ఇతి–అని, ఆహ–పూర్వోక్త మంత్రము యొక్క ఉత్తరార్ధము చెప్పినది. ఏతామ్–ఈ ప్రార్థనము, ఆశిషమేవ–ఆశీస్సుగానే, ఆశాస్తే–కోరుచున్నాఁడు. (యజమానుఁడు.)

తాత్పర్యము: పూర్వ మంత్రముయొక్క ఉత్తరార్ధమునందలి తారిషః, ధేహి అను పదములయొక్క తాత్పర్యము నీ బ్రాహ్మణము వివరించుచున్నది. ఓ యగ్నీ! నీకు అతిశయముగ హవిస్సునొసఁగు యజమానుని దురితము నుండి అతిశయముగ తొలఁగించుము. మా మనుష్యునకు, పశువునకును బలమును సంపాదించుము అని యజమానుని నిమిత్తము అధ్వర్యుఁడు ప్రార్థించుచున్నాఁడు. యజమానుఁడు దీనిని ఆశీస్సునుగానే కోరుచున్నాఁడు.

4. అర్థము: హే అగ్నే!–ఓ యగ్నీ!, విశ్వే దేవాః=ప్రాణరూప సర్వదేవతలు, చిత్తిభిః–ఉద్యమన కుశలములైన ధీవృత్తులచే, త్వా–నిన్ను, ఉదు–ఊర్ధ్వముగానే, భరన్తు–భరింతురు గాక," ఇతి–అని, ఆహ–'ఉదు త్వా విశ్వే దేవాః' అను మంత్ర ప్రథమ పాదము చెప్పినది. విశ్వే దేవాః–విశ్వేదేవ శబ్దార్థము, ప్రాణాః వై–ప్రాణములే. (యజమానః–యజమానుఁడు,) ప్రాణైః ఏవ=ప్రాణములచేతనే, ఏనమ్–ఈ ఉఖ్యాగ్నిని, ఉద్యచ్ఛతే–పైకి ఎత్తుచున్నాఁడు.

తాత్పర్యము: "ఉదు త్వా విశ్వే దేవాః" అను మంత్రముయొక్క ప్రథమ పాదమునందలి 'దేవ' శబ్దార్థము ఇచట వివరింపఁబడుచున్నది. ఓ యగ్నీ! ప్రాణ రూప సర్వ దేవతలు ఉద్యమన కుశలములైన ధీవృత్తులచే నిన్ను ఊర్ధ్వముగానే భరింతురుగాక." అని "ఉదు త్వా విశ్వే" అను మంత్రముయొక్క ప్రథమ పాదము చెప్పినది. ప్రాణములే దేవ శబ్దార్థము. యజమానుఁడు ప్రాణములచేతనే ఈ ఉఖ్యాగ్నిని పైకి ఎత్తుచున్నాఁడు అని భావము. దీవ్యన్తి స్వ స్వ కార్యేషు వ్యవహరన్తీతి–దేవాః. స్వ స్వ కార్యములందు వ్యవహరించునవి ప్రాణములని దేవశబ్దమునకు వ్యుత్పత్త్యర్థము. "దివు=క్రీడా విజిగీషా వ్యవహార ద్యుతి స్తుతి మోద మద స్వప్న కాన్తి గతిషు" అను వ్యవహారార్థక 'దివు' ధాతువునుండి దేవ శబ్దము నిష్పన్న మైనది. కావున ఇది యిచట ప్రాణార్థక మైనది.

5. అర్థము: "అగ్నే భరన్తు చిత్తిభి రిత్యాహ" (అర్థము 4 వ వాక్యమున వ్రాయఁబడినది.) యస్మై చిత్యాయ ఏవ–ఏ కార్యముకొఱకే, ఏనమ్–ఈ ఉఖ్యాగ్నిని, ఉద్యచ్ఛతే–అధ్వర్యుఁడు పైకెత్తుచున్నాఁడో, తస్మై వ–ఆ కార్యముచేతనే, ఏనమ్–ఈ ఉఖ్యాగ్నిని, సమర్ధయతి–సమృద్ధునిగాఁ జేయుచున్నాఁడు.

తాత్పర్యము: ఈ మంత్రమునందలి చిత్తి శబ్దమునకు చిత్యాభిప్రేతమైన కార్యము కూడ చెప్పఁబడుచున్నది. ఏ కార్యము నకై ఈ ఉఖ్యాగ్ని ఎత్తఁబడుచున్నదో, ఆ కార్యముచేతనే యజమానుఁడు ఈ యగ్నిని సమృద్ధునిగాఁ జేయుచున్నాఁడు.

6. అర్థము: "చతసృభి రాసాదయతి చత్వారి ఛన్దాగ్ంసి" ఈ బ్రాహ్మణము ప్రథమానువాకమునందు వ్యాఖ్యాతము.

7. అర్థము: "హే అగ్నే!-ఓ అగ్నే!, శివేభిః-శాంతములైన, అర్చిభిః-జ్వాలచే, జ్యోతిష్మాన్-ప్రకాశవంతుడవై న, త్వమ్-నీవు, ప్రేద్యాహి-(దేవయజనప్రదేశమును గూర్చి నిశ్చయముగ ప్రకర్షముగ పోవుచున్నావు" ఇతి-అని, ఆహ-"ప్రేదగ్నే" ఇత్యాది మంత్రము చెప్పినది. (అతః=ఇందువలన, "అయమగ్నిః-ఈ యగ్ని,) అస్మిన్-ఈ చయన కర్తయగు యజమానునియందు, జ్యోతిః-ప్రకాశమును, దధాతి-ఉంచు చున్నాడు.

తాత్పర్యము: "ప్రేదగ్నే" అను మంత్రముయొక్క ప్రథమ పాదమునందలి జ్యోతిష్మ చ్ఛబ్దముయొక్క అర్థము ఇచట వివరింపబడుచున్నది. ఓ యగ్నీ! శాంతములైన జ్వాలచేత ప్రకాశవంతుడవైన నీవు దేవయజన ప్రదేశమును గూర్చి ప్రకర్షముగ పోవుచున్నావు" అని "ప్రేదగ్నే జ్యోతిష్మాన్" అను మంత్రముయొక్క ప్రథమ పాదము చెప్పినది. ఈ విధముగ చెప్పుటచే అగ్ని ఈ చయనకర్తయందు ప్రకాశమును సంపాదించుచున్నాడని యర్థము.

8. అర్థము: ఏషః-ఈ యగ్ని, యమ్-ఎవనిని, హినస్తి-హింసించుచున్నాడో, (తమ్-అతనిని), తనువా వై-శరీరము చేతనే, హినస్తి-హింసించుచున్నాడు. (అతః-ఈ కారణమువలన), హే అగ్నే!-ఓ యగ్నీ!, తమువా-శరీరముచే, ప్రజాః-ప్రజలను, మా హింసీః-హింసించవలదు. ఇతి-అని, ఆహ-"ప్రేదగ్నే" ఇత్యాది మంత్ర చతుర్థ పాదము చెప్పినది. (అనేన-ఈ చెప్పుటచేత, యజమానః-యజమానుడు), ప్రజాభ్యఏవ-ప్రజలకొఱకే, ఏనమ్-ఈ యగ్నిని, శమయతి-శాంతింపఁ జేయుచున్నాడు.

తాత్పర్యము: అగ్నిహోత్రుడు ఎవనిని హింసించినను జ్వాలామయమైన స్వ శరీరముచేతనే హింసించుచుండును. శస్త్రాదులచే కొట్టి హింసించఁడు. కావున ఓ యగ్నీ! శరీరముచే ప్రజలను హింసింపకుమని "ప్రేదగ్నే" అను మంత్రము చెప్పినది. ఇట్లు ప్రార్థించుటచే యజమానుడు ప్రజలకొఱకే ఈ యగ్నిని శాంతింపఁజేయుచున్నాడు. (హింసను నిషేధించుటకు ఇచట ప్రసంగము చేయఁబడినది.)

9. అర్థము: అనః=శకటము, ఉత్సర్జతి యత్-ధ్వనిచేయుచున్నచో, రక్షాంసి వై-రాక్షసులే, ఏతద్యజ్ఞమ్-ఈ యజ్ఞ సాధనమైన శకటమును, సచన్తే-ముట్టడించుచున్నారు. (అతః-ఇందువలన,) రక్షసామ్-రాక్షసులయొక్క, అపహత్యై-నాశముకొఱకు, "అక్రన్ద"దితి-"అక్రన్దదగ్నిఃస్తనయన్నివ ద్యౌః" అను ఋక్కును, అన్వాహ-పఠించవలెను.

తాత్పర్యము: ఉఖ్యాగ్నిని దేవయజన ప్రదేశమునకు శకటముమీఁద తీసికొని పోవలెను. తీసికొనిపోవునపుడు శకటము ధ్వనిచేయుచో దానిని రాక్షసులు ఆక్రమింతురట! తద్దోష పరిహారమునకై అధ్వర్యుడు "అక్రన్దదగ్నిఃస్తనయన్నివ ద్యౌః" అను ఋక్కును వెంటనే పఠించవలెను. ఇట్లు అనువచనము చేసినచో ఆ రాక్షసులు నశింతురు. ఈ ఋక్కు చతుర్థకాండ ద్వితీయ ప్రపాఠక చతుర్థానువాకమునఁ గలదు. ఇది అచటనే వ్యాఖ్యాత మైనది.

10. అర్థము: అనసా=శకటముచేత, వహన్తి-దేవయజన ప్రదేశమును పొందించవలెను. (తథా సతి-అట్లు కాఁగా, యజమానః-యజమానుఁడు,) అస్మిన్-ఈ అగ్నియందు, అవచితిమేవ దధాతి-పూజను సంపాదించినవాఁడే యగుచున్నాడు. తస్మాత్-ఆ కారణమువలన, అనస్వీ చ-శకటముకలవాఁడును, రథీ చ-రథము కలవాఁడును, అతిథీనామ్-అతిథులలో, అవచితతమౌ-ఎక్కువ పూజింపఁ బడినవారు.

తాత్పర్యము: ఉఖ్యాగ్ని దేవయజన ప్రదేశమునకు శకటముమీఁద తీసికొనిపోవలెను. కనుకనే లోకములో అతిథులలో శకటముమీఁదను, రథముమీఁదను వచ్చిన అతిథులు మిక్కిలి పూజార్హులుగా నున్నారు. సంపన్నుఁడే శకటముపైఁగాని, రథముపైఁగాని పోవుటకు సమర్థుఁడు కాని, దరిద్రుఁడు సమర్థుఁడు కాఁడు కదా!

11. అర్థము: యః=ఏ వ్యక్తి, ఏవమ్=ఈ పూర్వోక్త విధముగ, వేద=తెలిసికొనుచున్నాఁడో, సః=అతఁడు, అవచితిమాన్=పూజావంతుఁడు, భవతి=అగుచున్నాఁడు.

తాత్పర్యము: ఈ విధానము తెలిసిన యతఁడు కూడ పూజావంతుఁ డగును.

12. అర్థము: అవసితే సతి=ప్రయాణము సమాప్తమగుచుండఁగా, "సమిధా=సమిధచేత, అగ్నిమ్=అగ్నిని, దువస్యత=పరిచర్యచేయుఁడు" ఇతి=అను మంత్రముచేత, ఘృతానుషిక్తామ్=నేతిచేఁదడువఁబడిన, సమిధమ్=సమిధను, ఆదధాతి=అగ్నియందుంచవలెను. యథా=ఏ విధముగా, ఆగతాయ=వచ్చినట్టి, అతిథయే=అతిథికొఱకు, సర్పిష్వత్=ఘృతయుక్తమైన అన్నము, ఆతిథ్యమ్=అతిథిమర్యాదగా, క్రియతే=చేయఁబడుచున్నదో, తత్=అగ్నియందు ఆ ఘృతాక్త సమిధ నుంచుట, తాదృగేవ=అటువంటిదియే.

తాత్పర్యము: ఉఖ్యాగ్ని దేవయజన ప్రదేశమునకు తెచ్చుట సమాప్తము కాఁగానే నేతితో తడిపిన సమిధను "సమిధాఽగ్నిం దువస్యత" అను మంత్రమును పఠించుచు ఆ అగ్నియం దుంచవలెను. ఇంటికి వచ్చిన అతిథికి అతిథి మర్యాదగా నేతితోఁగూడిన అన్నము పెట్టిన విధమువంటిదే దేవయజన ప్రదేశమునకు తీసికొనిరాఁబడిన అగ్ని యందు ఘృతాక్త సమిధ నుంచుట కూడ. ఇచట దేవయజన ప్రదేశమునకు తీసికొనిరాఁబడిన యగ్ని అతిథి వంటివాఁడు.

13. అర్థము: బ్రాహ్మణస్య=బ్రాహ్మణుఁడైన చయనకర్తకు, గాయత్రియా=గాయత్రీ చ్ఛందోయుక్తమైన, "సమిధాఽగ్నిం దువస్యత ఘృతైర్బోధయతాతిథిమ్। ఆ అస్మిన్ హవ్యా జుహోతన" అను ఋక్కుచేత, సమిధమ్=సమిధము, ఆదధాతి=ఉంచవలెను. బ్రాహ్మణః=బ్రాహ్మణుఁడు, గాయత్రఃహి=గాయత్రీచ్ఛందో దేవత కలవాఁడుకదా। రాజన్యస్య=క్షత్త్రియుఁడైన చయనకర్తకు, త్రిష్టుభా=త్రిష్టుప్ఛందోయుక్తమైన "ప్రప్రాయమగ్నిర్భరతస్య శృణ్వే వి యత్సూర్యో న రోచతే బృహద్భాः। అధి యః పురుం పృతనాసు తస్థౌ దివాయ దైవ్యో అతిథిः శివో నः।" అను ఋక్కుచేత, సమిధమ్=సమిధను, ఆదధాతి=అగ్నియందుంచవలెను. రాజన్యः=క్షత్త్రియుఁడు, త్రైష్టుభः హి=త్రిష్టుప్ఛన్దో దేవత కలవాఁడు కదా।

తాత్పర్యము: సమిదాధాన మంత్రములు రెండు కలవు. ఆ రెండింటిలో గాయత్రీ చ్ఛందస్సుకల "సమిధాఽగ్నిం దువస్యత" అను మంత్రముచేత బ్రాహ్మణుఁడైన చయనకర్తకు సమిధ నగ్నియందుంచవలెను. బ్రాహ్మణుఁడు గాయత్రీచ్ఛందో దేవతోపాసకుఁడు కదా। క్షత్త్రియుఁడు త్రిష్టుప్ఛందో దేవతోపాసకుఁడు కావున అతఁడు చయనము చేయునపుడు త్రిష్టుప్ఛందస్సు కల "ప్రప్రాయమగ్నిः" అను ఋక్కును పఠించుచు సమిధ నగ్నియం దుంచవలెను.

ఈ సమిదాధాన మంత్రముల అర్థము:-

[1]హే ఋత్విగ్యజమానాः!=ఓ ఋత్విగ్యజమానులారా!, (ఏతమ్=ఈ), అగ్నిమ్=అగ్నిని, సమిధా=(ఘృతముతో తడువఁబడిన) సమిధచే, దువస్యత=పరిచర్య చేయుఁడు. ఘృతైः=ఆజ్యములచే, అతిథిమ్=అతిథిని వలె, బోధయత=ఉద్దీపింపఁజేయుఁడు. (తతः=పిమ్మట), అస్మిన్=ఈ అగ్నియందు, హవ్యా=హవిస్సులను, ఆజుహోతన=సాకల్యముగ హోమము చేయుఁడు. ఇది ప్రథమ సమిదాధాన మంత్రార్థము.

(తాత్పర్యము) ఓ ఋత్విగ్యజమానులారా! నేతితో తడిసిన సమిధచే ఈ యగ్నికి పరిచర్య చేయుఁడు. ఇష్టమైన పదార్థములచే అతిథిని పూజించినవిధముగ ఆజ్యధారలచే ఈ యగ్నిని ఉద్దీపింపఁజేయుఁడు. పిమ్మట

ఈ యగ్ని యందు హవిస్సులను సౌకర్యముగ హోమము చేయుఁడు. ఇది ప్రథమ సమిదాధాన మంత్ర తాత్పర్యము.

²అయమగ్నిఃఈ యగ్ని, భరతస్య=హవిస్సుమ పట్టుకొనియున్న యజమానునియొక్క, (ఆహ్వానమ్=ఆహ్వానమును,) ప్రప్రశర్ద్ధ్యై=అతిప్రకర్షముగ వినుఁగాక. యత్=ఏ యగ్ని, (అగ్న్యర్థమున ప్రయుక్తమైన "యత్" అను నపుంసక యచ్ఛబ్ద ప్రయోగము వైదికము.) సూర్యస్య=సూర్యునివలె, భాసన్=భాసమానుఁడగుచు, బృహత్ రోచతే=అతిశయముగ దీపించుచున్నాఁడు. యఃఏ యగ్ని, పృతనాసు=సంగ్రామములందు, పూరుమ్=జయపూర్తిని, అభితస్థౌ=అంతటను చేయుచున్నాఁడో, దైవ్యఃహితుఁడును, శివఃపరమ మంగళ రూపుఁడునగు, సఃఆ యగ్ని, నఃమాకు, అతిథిఃదీదాయ=అతిథివలె ఇచటకు వచ్చుఁగాక. ఇది ద్వితీయ సమిదాధాన మంత్రార్థము.

(తాత్పర్యము)ఈ యగ్ని హవిస్సుమ పట్టుకొనియున్న యజమానునియొక్క ఆహ్వానమును అతి ప్రకర్షముగ వినుఁగాక. సూర్యునివలె భాసమానుఁడగుచు అతిశయముగ దీపించుచున్నవాఁడును, సంగ్రామములందు విజయమును సంపూర్ణముగఁ గలుగఁజేయువాఁడును, హితుఁడును, పరమ మంగళ రూపుఁడునగు ఆ యగ్ని మాకు అతిథివలె ఇచటకు వచ్చుఁగాక. ఇది ద్వితీయ సమిదాధాన మంత్ర తాత్పర్యము.

14. అర్థము: అప్సు=ఉదకములందు, భస్మ=బూడిదను, ప్రవేశయతి=ప్రవేశ పెట్టవలెను. (ఉంచవలెను). అగ్నిఃఅగ్ని, అప్సుయోనిఃవై=ఉదకమే జన్మస్థానముగాఁ గలవాఁడు. (తథా సతి=అట్లుకాఁగా, అధ్వర్యుఃఅధ్వర్యుఁడు), ఏనమ్=ఈ యగ్ని ని, స్వాం యోనిమేవ=స్వీయ జన్మస్థానమునే, గమయతి=పొందించుచున్నాఁడు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు, ఉఖాగ్ని కుపరిభాగమున ఏర్పడిన బూడిదను ఉదకములందు ప్రక్షేపము చేయవలెను. అగ్నికి జన్మస్థానము ఉదకమే కావున ఇట్లు చేసినచో ఈ యగ్ని ని తన జన్మస్థానమునందే ప్రవేశ పెట్టినట్లగును.

15. అర్థము: తిసృభిఃమూఁడు ఋక్కులచేత, ప్రవేశయతి=ప్రవేశ పెట్టవలెను. అగ్నిఃఅగ్ని, త్రివృత్ వై=ఆహవనీయాది రూపమున త్రివృత్తే. అగ్నిఃఅగ్ని, యావాన్=ఎంత పరిమితి కలవాఁడో, తమేవఅంతటి పరిమితి గల వాఁడైయైన అగ్ని ని, గమయతి=స్వ జన్మస్థానమును పొందించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు "ఆపో దేవీఃప్రతిగృహ్ణీత," "అప్స్వగ్నే సధిష్టవ" "గర్భో అస్యోషధీనామ్" అను మూఁడు ఋక్కులను పఠించుచు ఉఖ్యాగ్ని పైని ఏర్పడిన భస్మమును ఉదకములందు ప్రవేశ పెట్టవలెను. అగ్ని ఆహవనీయ, గార్హపత్య, దాక్షిణాగ్ని రూపమున త్రిత్వ సంఖ్యావంతుఁడు. అగ్ని యెంతటివాఁడో, అంతటి యగ్ని ని అధ్వర్యుఁడు జన్మస్థానమునందు ప్రవేశ పెట్టినవాఁ డగును.

16. అర్థము: యఃఏ యజమానుఁడు, భస్మ=ఉఖ్యాగ్ని సంబంధియైన భస్మమును, అప్సు=ఉదకములందు, ప్రవేశయతి=ప్రవేశ పెట్టుచున్నాఁడో, సఃఏషఃఆయా యజమానుఁడు, అగ్నిమ్=అగ్ని ని, పరావపతి వై=నశింపఁజేసినవాఁడే యగుచున్నాఁడు. (అతఃఈ కారణమువలన, వినాశ పరిహారాయ=వినాశపరిహారమునకై, భస్మ నిష్పీడ్య=జలగతమైన భస్మమును పిండి), జ్యోతిష్మతీభ్యామ్=జ్యోతిష్మచ్ఛబ్దోపేతములయిన రెండు ఋక్కులచేత, అవదధాతిఉఖయం దుంచవలెను. (తథా సతి=అట్లుకాఁగా, ఏషఃఈ యగ్ని,) అస్మిన్=ఈ యజమానియందు, జ్యోతిరేవ=తేజస్సునే, దధాతి=స్థాపించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: ఉఖ్యాగ్ని మీఁదనున్న భస్మమును ఉదకములందు పడవైచిన యజమానుఁడు అగ్ని ని నశింపఁజేసినవాఁడగును. కావున ఆ దోషము పోవుటకై యజమానుఁడు "త్వం జ్యోతిష్మాన్ పునరాసదఃఅని జ్యోతిష్మచ్ఛబ్దోపేతములయిన రెండు ఋక్కులను పఠించుచు జలగతమైన భస్మమును పిండి ఉఖయం దుంచవలెను. ఇట్లు చేసినచో ఆ యగ్ని ఈ యజమానునియందు తేజస్సును స్థాపించును. తేజోవంతునిఁజేయుననియర్థము.

17. అర్థము: ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠకొఱకు, ద్వాభ్యామ్=రెండు ఱుక్కులచేత, అవదధ్యాత్=పిండిన భస్మమును ఉఖయం దుంచవలెను.

తాత్పర్యము: పూర్వోక్తవిధముగ రెండు ఱుక్కులచే జలగత భస్మమును పిండి ఉఖయం దుంచుటవలన ప్రతిష్ఠ కలుగును. ఇచట మంత్ర ద్వితీయము ప్రశంసింపఁబడినది.

18. అర్థము: యః=ఏ యజమానుఁడు, అప్సు=ఉదకములందు, భస్మ=భస్మమును, ప్రవేశయతి=ప్రవేశపెట్టుచున్నాఁడో, ఏషః=ఈ యజమానుఁడు, ప్రజామ్=ప్రజను, పశూన్=పశువులను, పరావపతి వై=నశింపఁజేసినవాఁడే యగుచున్నాఁడు. (ఏతద్దోష పరిహారాయ=ఈ దోషము పోవుటకై, యజమానః=యజమానుఁడు), "పునరూర్జా", "సహ రయ్యా"=ఈ ప్రతీకములు గల ఱుక్కులచేత, పునరుదైతి=నిష్పీడిత భస్మోపేతమైన ఉఖయందు అగ్నిని స్థాపించవలెను. (తథా సతి=అట్లు కాఁగా, సః=ఆ యజమానుఁడు), ప్రజామ్=ప్రజను, పశూన్=పశువులను, ఆత్మన్=ప్రజాపశువుల ఆత్మయందు, ధత్తే ఏవ=నిశ్చయముగ స్థాపించినవాఁ డగు చున్నాఁడు.

తాత్పర్యము: ఉఖ్యాగ్నిమీఁదనున్న భస్మమును ఉదకములందు ప్రక్షేపము చేసిన యజమానుని పుత్ర పౌత్రాది ప్రజలు, పశువులుమ నశించును. ఈ దోషము పోవుటకై యజమానుఁడు "పునరూర్జా నివ ర్తస్వాగ్నే" అను ఱుక్కులను పఠించుచు, నిష్పీడిత భస్మోపేతమైన ఉఖయందు అగ్నిని స్థాపించవలెను. ఇట్లు చేసిన యజమానుఁడు ప్రజలను పశువులను తమ తమ ఆత్మలందు స్థాపించినవాఁ డగును. "హే అగ్నే!=ఓ యగ్నీ!, త్వమ్=నీవు, ఊర్జా=క్షీరాది రసముతోఁగూడ, పునః నివ ర్తస్వ=మఱల రమ్ము." అని మొదటి ఱుక్కునకు అర్థము. హే అగ్నే!=ఓ యగ్నీ!, రయ్యా సహ=ధనముతోఁ గూడ, నివ ర్తస్వ=రమ్ము." అని రెండవ ఱుక్కుయొక్క అర్థము.

19. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ!, త్వా=నిమ్ను, ఆదిత్యాః=ఆదిత్యులు, రుద్రాః=రుద్రులు, వసవః=వసువులు, సమిన్ధతామ్=బాగుగ ప్రజ్వలింపఁజేయుదురు గాక." ఇతి=అని, ఆహ="పునస్త్వాదిత్యా రుద్రా వసవః". ఇత్యాది మంత్రము చెప్పినది. అగ్రే=మొదట, ఏతా దేవతాః వై=ఈ ఆదిత్యాది దేవతలే, ఏతమ్=ఈ యగ్నిని, సమైన్ధత=బాగుగ ప్రజ్వలింపఁజేసిరి. (అనేన=ఈ చెప్పుటచే, యజమానః=యజమానుఁడు), తాభిరేవ=ఆ ఆదిత్యాదిదేవతలచేతనే, ఏనమ్=ఈ ఉఖ్యాగ్నిని, సమిన్ధే=బాగుగ జ్వలింపఁ జేయుచున్నాఁడు.

తాత్పర్యము: నిష్పీడిత భస్మోపేతమైన ఉఖయందు మఱల అగ్నిని స్థాపింపవలెనని పూర్వ మంత్రమునఁ జెప్పఁబడినది. పునః ప్రతిష్ఠితమైన అగ్నిని "పునస్త్వాదిత్యా రుద్రాః" ఇత్యాదికమైన ఱుక్కును పఠించుచు యజమానుఁడు ప్రజ్వలింపఁజేయవలెను.

"ఓ యగ్నీ! రుద్రాదిత్య వసుదేవతలు నిన్ను మఱల ప్రజ్వలింపఁజేయుదురు గాక." అని ఆదిత్య రుద్రాది శబ్ద ఘటిత ఱుక్కుయొక్క అర్థము. మొదట రుద్రాదిత్య వసు దేవతలు ఈ యగ్నిని జ్వలింపఁ జేసిరి కావున ఈ ఱుక్కును పఠించుచు అగ్నిని జ్వలింపఁజేయుచున్న యజమానుఁడు ఆ రుద్రాదిత్యవసు దేవతలచేతనే ఈ ఉఖ్యాగ్నిని ప్రజ్వలింపఁజేసినవాఁ డగుచున్నాఁడు. ఆ మంత్రమునందుఁ గల రుద్రా ద్యుక్తికి ఇచట తాత్పర్యము వివరింపఁబడినది.

20. అర్థము: (యజమానః=యజమానుఁడు), "బోధా స బోధితి"=[1]"బోధా నో అస్య వచసో యవిష్ఠ," [2]"స బోధి సూరిర్మఘవా" అను రెండు మంత్రములను పఠించుచు, ఉపతిష్ఠతే=ఉఖ్యాగ్నిని ప్రార్థించవలెను. (సేవించ వలెను.) (ఏవం కృతవాన్=ఇట్లు చేసిన యజమానుఁడు,) ఏనమ్=ఈ ప్రశాంతుఁడైన అగ్నిహోత్రుని, బోధయత్యేవ=మేల్కొల్పినవాఁడే యగుచున్నాఁడు. తస్మాత్=ఆ కారణమువలన, ప్రజాః=ప్రజలు, సుప్త్వా= నిద్రించి, ప్రబుధ్యన్తే=మేల్కొనుచున్నారు.

తాత్పర్యము: "ఓ యగ్నీ! మా స్తుతిరూపమైన వాక్కుయొక్క తాత్పర్యమును తెలిసికొనుము" అని "బోధా నో అస్య వచసః" అను మంత్రముయొక్క తాత్పర్యము. "ఓ యగ్నీ! నీవు మా యభిప్రాయమును తెలిసికొనుము నీవు విద్వాంసుడవు, అన్నవంతుడవు. ధనవతివి. అటువంటి నీవు శత్రుకృత ద్వేషములను మానుండి వేఱుచేయుము" అని ద్వితీయ మంత్ర తాత్పర్యము. యజమానుడు ఈ రెండు మంత్రములను పఠించుచు ఉఖ్యాగ్నిని సేవించవలెను. ఇట్లు చేసినచో యజమానుడు ప్రశాంతుడై అగ్నిని మేల్కొల్పినవాడగుచున్నాడు. కావుననే లోకమునందు ప్రజలు మొదట నిద్రించి తరువాత మేల్కొనుచున్నారు.

21. అర్థము: (యజమానః=యజమానుడు, యథాస్థానమ్=తనకు నిర్దిష్టమైన స్థానమునందు, ఉపతిష్ఠతే=పూర్వోక్తవిధముగ అగ్న్యుపస్థానము చేయవలెను. తస్మాత్=ఆ కారణమువలన, పశవః=గవాది పశువులు, పునః=మఱల, ఏత్య=అరణ్యాది ప్రదేశమునుండి వచ్చి, యథాస్థానమ్=యథాస్థానమునే, ఉపతిష్ఠన్తే=సేవించుచున్నవి.

తాత్పర్యము: ఇరువదవ మంత్రమునందుఁ జెప్పఁబడిన అగ్న్యుపస్థానమును యజమానుడు తనకు నిర్దిష్టమైన స్థానమునందే ఉండి చేయవలెను. ఆహవనీయాగ్నికి దక్షిణభాగము యజమానుడు ఉపస్థానము చేయవలసిన స్థానము. ఇచట ఈ విధముగఁ జెప్పఁబడుటవలననే లోకమునందు గవాది పశువులు ప్రాతఃకాలమునందు గోశాలమండి బయలువెడలి అరణ్యమునకుఁబోయి సాయంకాలమునందు తిరిగివచ్చి తమతమ స్థానములనే సేవించుచున్నవి.

ద్వితీయానువాకము సమాప్తము.

## అథ పఞ్చమకాణ్డే ద్వితీయ ప్రపాఠకే తృతీయోఽనువాకః।

మూలము: [1]యావతీ వై పృథివీ తస్యై యమ ఆధిపత్యం పరీయాయ యో వై యమం దేవయజన మస్యా అనిర్యాచ్యాగ్నిం చినుతే యమాయైనగ్ం స చినుతేఽపేతేత్యధ్యవ సాయయతి యమ మేవ దేవయజన మస్యై నిర్యాచ్యాఽత్మనేఽగ్నిం చినుత [2]ఇష్వ్రగేణ వా అస్యా అనామృత మిచ్ఛన్తో నావిన్దన్తే దేవా ఏతద్యజు రవశ్యన్న పేతేతి యదేతేనాధ్యవసాయయతి (౧)అనామృత ఏవాగ్నిం చినుత [3]ఉద్ధన్తి యదేవాస్యా అమేధ్యం తదప హన్త్య[4]పోఽవోక్షతి శాన్త్యై [5]సికతా నివపత్యేతద్వా అగ్నేరైవ్శ్వానరస్య రూపగ్ం రూపేణైవ వైశ్వానరమవ రున్ద్ధ [6]ఊషాన్ని వపతి పుష్టిర్వా ఏషా ప్రజననం యదూషాః పుష్ట్యామేవ ప్రజననేఽగ్నిం చినుతేఽథో సంజ్ఞానం ఏవ సంజ్ఞానగ్ం హ్యేతత్ (౨)పశూనాం యదూషా [7]ద్యావాపృథివీ సహాఽఽస్తాం తే వియతీ అబ్రూతా మన్యోవ నౌ సహ యజ్ఞియమితి యదముష్యా యజ్ఞియ మాసీత్తదస్యా మదధాత్త ఊషా అభవన్యదస్యాయజ్ఞియ మాసీత్తదముష్యా మదధాత్తదద శ్చన్ద్రమసి కృష్ణమూషా న్నివపన్నదో ధ్యాయే ద్యావాపృథివ్యోరేవ యజ్ఞియేఽగ్నిం చినుతేఽ[8]యగ్ం సో అగ్నిరితి విశ్వామిత్రస్య (౩)సూక్తం భవత్యేతేన వై విశ్వామిత్రోఽగ్నేః ప్రియం ధామావారున్ధాగ్నే రేవైతేన ప్రియం ధామావ రున్ద్ధే [9]ఛన్దోభిర్వై దేవాః సువర్గం లోకమాయన్నృతస్రుః ప్రాచీరుప దధాతి చత్వారి ఛన్దాగ్ంసి ఛన్దోభిరేవ తద్యజమానః సువర్గం లోకమేతి [10]తేషాగ్ం సువర్గం లోకం యతాం దిశః

సమ్ప్లీయన్త తే ద్వే పురస్తా త్సమీచీ ఉపాదధత ద్వే (4)పశ్చా త్సమీచీ తాభిర్వై తే
దిశోఽదృగ్ంహన్యద్ద్వే పురస్తా త్సమీచీ ఉపదధాతి ద్వే పశ్చాత్సమీచీ దిశాం విధృత్యా [11]అథో
పశవో వై ఛన్దాగ్ంసి పశూనేవాస్మై సమీచో దధాత్యష్టావుప దధాత్యష్టాక్షరా గాయత్రీ
గాయత్రోఽగ్నిర్వా నేవాగ్నిస్తం చినుతేఽష్టావుప దధాత్యష్టాక్షరా గాయత్రీ గాయత్రీ సువర్గం
లోక మభ్జసా వేద సువర్గస్య లోకస్య (5)ప్రష్ట్యై [12]త్రయోదశ లోకంపృదా ఉపదధాత్యేక
విగ్ంశతిః సం పద్యన్తే ప్రతిష్ఠా వా ఏకవిగ్ంశః ప్రతిష్ఠా గార్హపత్య ఏకవిగ్ంశస్యైవ ప్రతిష్ఠాం
గార్హపత్యమను ప్రతి తిష్ఠతి [13]ప్రత్యగ్నిం చిక్యానస్తిష్ఠతి య ఏవం వేద [14]పఞ్చచితీకం
చిన్వీత ప్రథమం చిన్వానః పాఙ్క్తో యజ్ఞః పాఙ్క్తాః పశవో యజ్ఞమేవ పశూనవ రున్ధే
[15]త్రిచితీకం చిన్వీత ద్వితీయం చిన్వాన త్రయ ఇమే లోకా ఏష్వేవ లోకేషు (6)ప్రతి
తిష్ఠ[16]త్యేకచితీకం చిన్వీత తృతీయం చిన్వాన ఏకధా వై సువర్గో లోక ఏకవృతైవ సువర్గం
లోకమేతి [17]పురీషేదాభ్యూహతి తస్మాన్నాగ్ంసేనాస్థి ఛన్నం [18]న దుశ్చర్మా భవతి య ఏవం
వేద [19]పఞ్చ చితయో భవన్తి పఞ్చభిః పురీషై రభ్యూహతి దశ సంపద్యన్తే దశాక్షరా
విరాడన్నం విరాడ్విరాజ్యేవాన్నాద్యే ప్రతి తిష్ఠతి ॥ 6 ॥

(అధ్యవసాయయతి హ్యేతద్విశ్వామిత్రస్యాదధత ద్వే లోకస్య లోకేషు సప్తచత్వారిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే ద్వితీయప్రపాఠకే తృతీయోఽనువాకః।

## వేదార్థదీపిక

అవతారిక: ద్వితీయానువాకమువందు ఉఖ్యాగ్నిని శకటముపై దేవయజనప్రదేశమునకుఁ గొనిపోవుట చెప్పఁబడినది. గార్హపత్యచయనము ఈ తృతీయానువాకమునందు చెప్పఁబడుచున్నది. ఈ యనువాకము చతుర్థకాండ ద్వితీయ ప్రపాఠక చతుర్థానువాకమునందలి మంత్రములకు వివరణాత్మకము. ఇందు వివరింపఁబడు మంత్రము లన్నియు ఆ చతుర్థ కాండములోనివే.

1. అర్థము: పృథివీ=భూమి, యావతీ వై =ఎంత పరిమితి కలదో, తస్యై=ఆ సర్వ భూమికి, (షష్ఠ్యర్థే చతుర్థీ.) యమఃయముఁడు, ఆధిపత్యమ్=అధిపతిత్వమును, పరీయాయ=పొందెను. యఃవై =ఏ యజమానుఁడైతే, యమమ్-యమునిగూర్చి, అస్యాఃఈ భూమికి సంబంధించిన, దేవయజనమ్=దేవయజన ప్రదేశమును, అనిర్యాచ్య=యాచించక, అగ్నిం చినుతే=అగ్నిచయనము చేయుచున్నాఁడో, సఃఆ యజమానుఁడు, యమాయ=యమునికొఱకు, ఏనం చినుతే=ఈ అగ్నిచయనము చేయుచున్నవాఁడగుచున్నాఁడు. (అతఃఈ కారణమువలన.) "అపేత" ఇతి="అపేత వీత వి చ సర్పత" అను మంత్రముచే, అధ్యవసాయయతి=దేవయజనప్రదేశమును నిశ్చయించవలెను. (ఏవం సతి=ఇట్లుకాఁగా) అస్యై=ఈ భూమికి సంబంధించిన, దేవయజనమ్=దేవయజన ప్రదేశమును గూర్చి, యమం నిర్యాచ్యైవ=యమునియాచించియే, ఆత్మనే-తనకొఱకు, అగ్నిం చినుతే-అగ్నిచయనము చేయుచున్నవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: సర్వ భూమికి యముఁడు ఆధిపత్యమును పొందియుండుటచే, ఈ భూమికి సంబంధించిన అగ్నిచయన ప్రదేశమును గూర్చి యమునియాచించక అగ్నిచయనము చేసిన యజమానుఁడు యమునికొఱకే ఆ అగ్నిచయనము చేసినవాఁడగుచున్నాఁడు. అనఁగా ఆ అగ్నిచయన ఫలము యమునకే చెందును. కావున యజమానుఁడు "అపేత వీత వి చ సర్పత" అను మంత్రమును పఠించుచు అగ్నిచయన ప్రదేశమును నిశ్చయించవలెను. ఇట్లు చేసినచో యమునిని యాచించియే అగ్నిచయన ప్రదేశమును నిశ్చయించిన ట్లగును. అప్పు డా ప్రదేశమునందు చేసిన అగ్నిచయనము తనకొఱకే చేయఁబడిన దగుచున్నది.

2. అర్థము: అనామృతమ్=ప్రేతలచే ఆక్రమింపఁబడని, అస్యాఃస్థానమ్)-ఈ భూమికి సంబంధించిన స్థానమును, ఇచ్ఛన్తఃకోరుచున్న, దేవాఃదేవతలు, ఇష్వగ్రేణ=బాణాగ్రముచే, (పరిమితమ్=పరిమితమైన,) ఈషదపి=కొంచెము స్థానమును కూడ, నావిన్దన్త=పొందలేకపోయిరి. (ఏవం సతి=ఇట్లుకాఁగా, తత్పరిహారాయ-తత్పరిహారమునకై), ఏతత్ యజుఃయజుర్వేదమునందలి ఈ "అపేత వీత" అను మంత్రమును, అపశ్యన్=కనుఁగొనిరి. అపేతేతి యత్-"అపేత వీత" అను మంత్ర మేది కలదో, ఏతేన-ఈ మంత్రముచేత, అధ్యవసాయయతి-అగ్నిచయన ప్రదేశమును నిశ్చయించవలెను. (తదా-అప్పుడు, యజమానఃయజమానుఁడు,) అనామృతే ఏవ=ప్రేతలచే ఆక్రమింపఁబడని ప్రదేశమునందే, అగ్నిం చినుతే-అగ్నిచయనము చేయుచున్నవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వము ప్రేత లాక్రమించని భూ ప్రదేశమును కాంక్షించిన దేవతలు బాణాగ్ర పరిమిత ప్రదేశమును గూడ పొందలేకపోయిరి. భూ ప్రదేశ మంతయు ప్రేత లాక్రమించినదియే. ఈ విషయమును గూర్చియే [1]అత్ర భీష్మశతం దగ్ధం ద్రోణానాం చ శతత్రయమ్" అని భారతమున స్మరింపఁబడినది. అప్పుడు దేవతలు తత్పరిహారముగా "అపేత వీత వి చ సర్పత" అను మంత్రమును కనుఁగొనిరి. "ఓ యమ భృత్యులారా! ఈ దేవయజన స్థానమునందు ప్రాచీనులును, నవీనులును మీ రెవరున్నారో, ఆ మీ రందఱు ఈ స్థానమునుండి తొలఁగిపొండు. మిక్కిలి దూరముగ పొండు. ఈ సాన్నిధ్యమును విడిచి వివిధగతులు కలవారై పొండు" అని ఆ మంత్రమునొక్క తాత్పర్యము. కావున ఈ అపేతేత్యాది మంత్రముచే దేవయజన ప్రదేశమును నిశ్చయించవలెను. ఇట్లు చేసినచో ప్రేతలు ఆక్రమించని ప్రదేశమునందే యజమానుఁడు అగ్నిచయనము చేసినవాఁడగుచున్నాఁడు. 'అపేతే'త్యాది మంత్రము ఇచట ప్రశంసింపఁబడినది.

3. అర్థము: ఉద్ధన్తి-గార్హపత్య చితి స్థానమును పెల్లగించవలెను, అనేన-ఈ ఉద్ధననముచేత, (యజమానః-యజమానుఁడు), అస్యాః-ఈ భూమియొక్క, యదేవ అమేధ్యమ్-ఏ స్థానమైతే నిష్ఠివనాదికముచే అపవిత్ర మైనదో, ఉద్ధననతత్=దానిని, అపహన్తి=పోఁగొట్టుచున్నాఁడు.

తాత్పర్యము: యజమానుఁడు గార్హపత్య చితి స్థానమును పెల్లగించవలెను. నిష్ఠివనాదికముచే భూమిపై భాగము ఏది అపవిత్ర మగునో, ఈ ఉద్ధననముచే యజమానుఁడు ఆ అపవిత్ర భాగమును పోఁగొట్టుచున్నాఁడు. ఇది విధాయక మంత్రము.

4. అర్థము: శాన్త్యై-శాంతికొఱకు, అవః-ఉదకమును, అవోక్షతి-చల్లవలెను.

తాత్పర్యము: శాంతికై పెల్లగించిన భూమి యందు నీటిని చల్లవలెను. ఉద్ధననముచే ఏర్పడిన భూమి నీటిచే శాంత మగును.

5. అర్థము: సికతాః-ఇసుకను, నివపతి=చల్లవలెను. వైశ్వానరస్య అగ్నేః=వైశ్వానరాగ్ని యొక్క, రూపమ్-రూపము, ఏతత్ వై=ఇదియే. (ఏవం కృతే సతి-ఇట్లు చేయఁబడఁగా, యజమానః-యజమానుఁడు,) రూపేణైవ-వైశ్వానరాగ్ని రూపముచేతనే, వైశ్వానరమ్-వైశ్వానరాగ్నిని, అవరున్ధే-పొందుచున్నాఁడు.

తాత్పర్యము: ఉద్ధననము చేయఁబడిన గార్హపత్య చితి స్థానమునందు "అగ్నే ర్భస్మాసీతి సికతా నివపతి" అను కల్ప సూత్రము ననుసరించి "అగ్నే ర్భస్మాసి" అను మంత్రమును పఠించుచు ఇసుకను చల్లవలెను. ఇసుకయే వైశ్వానరాగ్ని యొక్క రూపము కావున తదీయ రూపముచేతనే యజమానుఁడు వైశ్వానరాగ్నిని పొందుచున్నాఁడు. ఇచట సికతావాపము విధించఁబడినది.

6. అర్థము: ఊషాన్-చవిటి మట్టిని, నివపతి-గార్హపత్య చితిస్థానమునందు చల్లవలెను. ఊషాః యత్-చవిటిమన్ను ఏది కలదో, ఏషా-ఈ చవిటిమన్ను, పుష్టిః వై=పుష్టి హేతువే, ప్రజననమ్-ప్రజనన హేతువు. (ఏవం సతి-ఇట్లుకాఁగా, యజమానః=యజమానుఁడు), పుష్ట్యామ్=పుష్టి హేతువును, ప్రజననే ఏవ-ప్రజనన హేతువునగు స్థానమునందే, అగ్నిం చినుతే=అగ్నిచయనము చేసినవాఁ డగుచున్నాఁడు. అథో-మఱియు, పంజ్ఞానే ఏవ-పంజ్ఞాన హేతువునైన ప్రదేశమునందే, అగ్నిం చినుతే-అగ్నిచయనము చేసినవాఁ డగుచున్నాఁడు. ఊషాః యత్-చవిటి మన్ను ఏది కలదో, ఏతత్=ఇది, పశూనామ్-పశువులకు, సంజ్ఞానం హి-సంజ్ఞాన హేతువు కదా!

తాత్పర్యము: యజమానుఁడు 'సంజ్ఞానమసి' అను మంత్రభాగమును పఠించుచు ఉద్ధననము చేసి ఇసుకను చల్లిన గార్హపత్య చితిస్థానమునందు చవిటి మట్టిని చల్లవలెను. ఈ చవిటిమన్ను పుష్టిని, ఉత్పత్తిని కలుగఁజేయునదియే! మఱియు సంజ్ఞాన హేతువు కూడ. కావున ఇట్లు చేసిన యజమానుఁడు పుష్టికి, ప్రజననమునకు, సంజ్ఞానమునకును హేతువైన ప్రదేశమునందే అగ్నిచయనము చేసినవాఁ డగుచున్నాఁడు. చవిటి మన్ను పశువులకు సంజ్ఞాన హేతువుకదా! చవిటి మన్ను పశుజ్ఞాన హేతువను విషయము లోక ప్రసిద్ధము. పశువులు చవిటినేలకు పోయి అచటమన్ను లవణోదకమును త్రాగి పుష్టిని పొందుచున్నవి. కావున సంజ్ఞానత్వము పుష్టి హేతుత్వము ఊషర క్షేత్రమువకుఁ గలదు.

7. అర్థము: (పురా-పూర్వము) ద్యావాపృథివీ=ద్యావాభూములు, సహ అస్తామ్-కలసి యుండినవి.. తే=ఆ ద్యావాభూములు, వియతీ=విడిపోయినవై, "నౌ-మాకు, యజ్ఞియమ్=యజ్ఞ యోగ్యమైన సారము, సహైవ-కలసియే, అస్తు=ఉండుఁగాక", ఇతి=అని, అబ్రూతామ్=వలికినవి. అముష్యాః=ద్యులోకమునకు, యజ్ఞి

యం యత్=యజ్ఞయోగ్య సార మేది కలదో, తత్=ఆ సారమును, అస్యామ్=ఈ భూమియందు, (సా=ఆ దివి) అదధాత్=స్థాపించెను. తే ఊషాः అభవన్=ఆ సారములు చవిటి నేలలు అయినవి. అస్యాः=ఈ భూమికి, యజ్ఞియమ్=యజ్ఞయోగ్యమైన సారము, యత్ (అస్తి)=ఏది కలదో, తత్=దానిని, సా=ఆ భూమి, అముష్యామ్=దివియందు, అదధాత్=స్థాపించెను. తత్=అది, చన్ద్రమసి=చంద్రునియందు, అదः కృష్ణమ్=ఈ కనఁబడుచున్న నల్లని రూపము (మచ్చ), ఆసీత్=ఆయెను. (అతः=ఇందువలన, యజమానः =యజమానుఁడు, అగ్నిచయన ప్రదేశే=అగ్నిచయన ప్రదేశమునందు), ఊషాన్=చవిటి మట్టిని, నివపన్=చల్లుచు, అదः=ఈ చంద్రుని యందలి కృష్ణ రూపమును, ధ్యాయేత్=ధ్యానము చేయవలెను. (తేన=ఆ ధ్యానముచేత, యజమానः=యజమానుఁడు,) ద్యావాపృథివ్యోः=ద్యావాభూముల సంబంధియైన, యజ్ఞియే ఏవ=యజ్ఞసారమునందే, అగ్నిం చినుతే=అగ్నిచయనము చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వము సృష్టికాలమున ప్రజాపతిచే సృష్టింపఁబడిన ద్యావాపృథువులు జతుకాష్ఠమువలె కలసి యుండెడివి. అవి ప్రజాపతి యనుజ్ఞచే విడిపోవుచు ''మా యుభయులకు యజ్ఞయోగ్యమైన సారము కలసియే ఉండ వలెనని'' పరస్పరానురాగముతో భాగమును ఏర్పఱుచుకొనినవి. అప్పుడు దివియందు యజ్ఞయోగ్యసారమేది కలదో, దానిని భూమియందు ఆ దివి స్థాపించెను. ఆ సారము భూమియందు చవిటినేల ఆయెను. పృథివి యందు యజ్ఞయోగ్యమైన సార మేది కలదో, దానిని దివియందు భూమి స్థాపించెను. ఆ సారము చంద్రునియందు మనకు కనఁబడుచున్న కృష్ణ రూపము (మచ్చ) ఆయెను. కావున రెండు సారముల ఏకీ భావముకొఱకు అగ్నిచితి స్థానమునందు చవిటి మట్టిని ఉంచుచు చంద్రునియందలి కృష్ణ రూపమును యజ మానుఁడు ధ్యానము చేయవలెను. ఆ ధ్యానముచే ఆ చయనకర్త ద్యావాభూముల సంబంధియగు యజ్ఞ యోగ్య సారమునందే అగ్నిచయనము చేసినవాఁ డగును. ఈ విషయమునే కల్పసూత్రకారుడు ''తాన్ని వవన్యదదశ్చన్ద్రమసి తదిహా స్త్వితి మనసా ధ్యాయతి'' అని సూత్రించెను. ఆ చవిటి మట్టిని అగ్నిచితిస్థాన మునం దుంచుచు చంద్రునియందలి కృష్ణ రూపము ఇచట ఉండుఁగాక'' అని యజమానుఁడు ధ్యానము చేయవలెనని సూత్రార్థము.

8. అర్థము: ''అయగ్ం సో అగ్నిः'' ఇతి–''అయగ్ం సో అగ్నిः'' అను ఋక్కు నుండి, ''అథా నో వర్ధయా రయిమ్'' అను భాగమువఱకుఁ గల ఋక్షట్కము, విశ్వామిత్రస్య సూక్తం భవతి=విశ్వామిత్రుని సూక్త మగు చున్నది. విశ్వామిత్రः=విశ్వామిత్రుఁడు, ఏతేన వై=ఈ సూక్తముచేతనే, అగ్నేः=అగ్నియొక్క, ప్రియం ధామ=ప్రియమైన స్థానమును, అవారున్ధ=పొందెను. (తతः=అందువలన, యజమానः అపి=యజమానుఁడు కూడ,) ఏతేన=ఈ సూక్తముచేత, అగ్నేः ప్రియం ధామ=అగ్నియొక్క ప్రియమైన స్థానమును, అవరున్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: చతుర్థకాండ ద్వితీయ ప్రపాఠక చతుర్థానువాకమునందు ''అయగ్ం సో అగ్నిः'' అను ఋక్కునుండి, ''ఇడామగ్నే పురుదగ్ం సగ్ంసనిమ్'' అను ఋక్కులోని ''అథా నో వర్ధయా రయిమ్'' అను భాగమువఱకుఁ గల ఋక్కులు ఆఱును కలసి విశ్వామిత్ర సూక్తమైనది. ఈ ఋక్కులు ఇష్టకోపధాన మంత్రములు. విశ్వా మిత్రుఁడు ఈ ఆఱు ఋక్కులను పఠించుచు అగ్నిచయన కర్మయందు ఇష్టకోపధానము చేయుటచే అతఁడు అగ్నియొక్క ప్రియమైన స్థానమును పొందెను. అందువలన ఈ ఋక్షట్కమునకు విశ్వామిత్ర సూక్తమని పేరు వచ్చినది. ప్రస్తుత చయనకర్త కూడ ఈ సూక్తమును పఠించుచు ఇష్టకోపధానము చేసినచో అగ్ని యొక్క ప్రియమైన స్థానమును పొందును. ఇష్టకోపధానము=ఇటుకలను పఱచుట, లేక పేర్చుట.

9. అర్థము: దేవాः=దేవతలు, ఛన్దోభిः=ఛందోయుక్తములైన మొదటి నాలుగు ఋక్కులచే, (ఉపధాయ=ఇష్టకలమ పేర్చి), సువర్గం లోకమ్=స్వర్గలోకమును, అయన్ వై=పొందిరఁట। (అతः=ఇందువలన, యజమానः=యజమానుఁడు, చతస్రः=నాలుగు ఇటుకలమ, ప్రాచీः=ప్రాగగ్రములు కలవిగా, ఉపదధాతి=ఉపధానము

చేయవలెను. ఛన్దాంసి=ఛందస్సులు, చత్వారి=నాలుగు, తత్=ఆ కారణమువలన, యజమానః=యజమానుఁడు, ఛన్దోభిః ఏవ=ఛందోయుక్తములయిన ఋక్కులచేతనే, సువర్గం లోకమ్=స్వర్గ లోకమును, ఏతి=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వము దేవతలు పూర్వోక్త సూక్తమందలి ఛందోయుక్తములయిన మొదటి నాలుగు ఋక్కులచేత ఇష్టకోపధానము చేసి స్వర్గలోకమును పొందిరఁట! చయనకర్త నాలుగు ఇటుకలను ప్రాచీ దిగ్రమములుగా ఉపధానము చేయవలెను. ఛందస్సులు నాలుగు. కావున సంఖ్యా సామ్యము ననుసరించి యజమానుఁడు ఛందోయుక్తములయిన పూర్వోక్తములైన మొదటి నాలుగు ఋక్కులచేత ఇష్టకోపధానము చేసి స్వర్గ లోకమును పొందును.

10. అర్థము: సువర్గం లోకం యతామ్=స్వర్గలోకమును గూర్చి పోవుచున్న, తేషామ్=ఆ దేవతలయొక్క, దిశః=దిక్కులు, సమ్ప్రీయన్త=విశీర్ణములైనవి. తే=ఆ దేవతలు, పురస్తాత్=తూర్పుదిక్కునందు, ద్వే సమిచీ=రెండు ఇష్టకలను సమీచీనములైనవిగా, (ఋగ్భ్యామ్=పంచమ షష్ఠఋక్కులు రెండింటిచే,) ఉపాదధత=ఉపధానము చేసిరి. పశ్చాత్ చ=పశ్చిమదిక్కునందును. ద్వే=రెండు ఇష్టకలను, యజుర్భ్యామ్=ఉపరితన మంత్రముల రెండింటిచేత, సమీచీ=సమీచీనములైనవిగా, ఉపాదధత=ఉపధానము చేసిరి. తే=ఆ దేవతలు, తాభిః వై=ఆ ఇష్టకలచేతనే, దిశః=దిక్కులను, అదృంహన్=దృఢములుగాఁ జేసిరి. (తత్=ఆ కారణమువలన, యజమానః=యజమానుఁడు,) ద్వే=రెండు ఇష్టకలను, పురస్తాత్=తూర్పుదిక్కునందు, సమీచీ=రెండు ఋక్కులచే సమీచీనము లైనవిగాను, పశ్చాత్=పశ్చిమదిక్కునందు, సమీచీ=ఉపరితన యజుస్సులచే సమీచీనము లైనవిగాను, ఉపాదధీత యత్=ఉపధానము చేసినచో, ఏతత్=ఈ ఉపధానము, దిశామ్=దిక్కులయొక్క, విధృత్యై=దార్ఢ్యముకొఱకు, (భవతి=అగుచున్నది.)

తాత్పర్యము: దేవతలు పూర్వోక్త విశ్వామిత్ర సూక్తమునందలి ప్రథమ ఋక్కులు నాలుగింటిచేత నాలుగు ఇష్టకల నుపధానము చేసి స్వర్గలోకమునకు పోవుచుండఁగా ఆ దిక్కులు పాలకులు లేకుండుటచే విశీర్ణము లైనవి. అనఁగా ఆ దిక్కులందలి ప్రజలు భయవిహ్వలులైరి. అట్లు కాకుండుటకై అప్పుడు దేవతలు విశ్వామిత్ర సూక్తమునందలి పంచమ షష్ఠ ఋక్కులచే తూర్పుదిక్కునందు రెండు ఇష్టకలను సమానమైనవిగాను, పశ్చిమదిక్కునందు ఆ ఋక్కులకు ఉపరితనములైన రెండు యజుస్సులచే రెండు ఇష్టకలను ఉపధానము చేసి దిక్కులను దృఢములుగాఁ జేసిరి. కావున యజమానుఁడు కూడ పంచమ షష్ఠ ఋక్కులచే తూర్పుదిక్కునందు ఈ రెండు ఇటుకలను సమమైనవిగాను, పశ్చిమదిక్కునందు ఉపరితన యజుస్సులు రెండింటిచే రెండు ఇటుకలను సమమైనవిగాను ఉపధానము చేయవలెను. ఈ ఉపధానము దిక్కుల దార్ఢ్యముకొఱకగుచున్నది.

11. అర్థము: అథో=మఱియు, ఛన్దాంసి=ఛందస్సులు, పశవః వై=(పశుప్రాప్తి హేతువు లగుటచే) పశురూపములే. (తత్=ఆ కారణమువలన, (ఏషః=ఈ యగ్ని), అస్మై=ఈ యజమానునికొఱకు, సమిచః పశూనేవ=సమీచీనములైన పశువులనే, దధాతి=సంపాదించుచున్నాఁడు. అష్టౌ=(మొత్తము) ఎనిమిది ఇష్టకలను, ఉపదధాతి=ఉపధానము చేయుచున్నాఁడు. గాయత్రీ=గాయత్రీ ఛందస్సు, అష్టాక్షరా=ఎనిమిది అక్షరములు కలది. అగ్నిః=అగ్ని, గాయత్రః=(ముఖజన్యత్వ సామ్యముచే,) గాయత్రీ సంబంధి, (తతః=అందువలన, అగ్నిః=అగ్ని, యావానేవ=ఎంత పరిమితి కలవాఁడో, (యజమానః=యజమానుఁడు,) తమ్=ఆ సర్వాగ్నిని, చినుతే=చయనము చేయుచున్నాఁడు. అష్టౌ=ఎనిమిది ఇష్టకలను, ఉపదధాతి=ఉపధానము చేయుచున్నాఁడు. గాయత్రీ=గాయత్రీ ఛందస్సు, అష్టాక్షరా=ఎనిమిది అక్షరములు కలది. గాయత్రీ=గాయత్రి, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, అజ్ఞసా=శీఘ్రముగా, వేద=తెలిసికొనెను. (ఏతత్=ఈ గాయత్రీ సామ్యము,) సువర్గస్య లోకస్య=స్వర్గలోకముయొక్క, ప్రజ్ఞాత్యై=అభిజ్ఞానముకొఱకు, (భవతి=అగుచున్నది.)

తాత్పర్యము: మఱియు ఛందస్సులు పశుప్రాప్తి హేతువు లగుటచే పశురూపములే. పూర్వము దిక్కుల దార్ఢ్యమునకై ఇష్టకోపధానము చెప్పఁబడినది. ఛందస్సులు పశురూపములుగా వర్ణింపఁబడుటచే ఇప్పుడు ఛందోయుక్తములైన ఋక్కులచే ఇష్టకోపధానము చేయుటచే అగ్ని ఈ యజమానునకు యోగ్యములయిన పశువుల నొసఁగును. విశ్వామిత్ర సూక్తగత ఋక్కులు ఆఱు. తదుపరితన యజుస్సులు రెండు. మొత్తము ఎనిమిది మంత్రములచే ఇష్టకోపధానము చేయుటచే అష్టాక్షర పరిమిత గాయత్రీ సామ్యము ఏర్పడినది. గాయత్రి స్వర్గలోకాభిజ్ఞానము కలదగుటచే గాయత్రీ సామ్యముచే యజమానునకు స్వర్గలోకాభిజ్ఞానము కలుగును.

12. అర్థము: త్రయోదశ లోకంపృణాఃపదుమూఁడు 'లోకంపృణ' అను ఇష్టకలను, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. ఏవం సతి=ఇట్లుకాఁగా, ఏకవింశతిఃఇరువదియొక్క ఇష్టకలు, సంపద్యన్తే=ఏర్పడుచున్నవి. ఏకవింశఃఏకవింశస్తోమము, ప్రతిష్ఠా వై=గౌరవమైనదియే. (తథా=ఆ విధముగ), గార్హపత్యఃగార్హపత్యాగ్ని, ప్రతిష్ఠాగౌరవనీయుఁడు, ఏకవింశస్య=ఏకవింశ స్తోమముయొక్క, ప్రతిష్ఠామ్=గౌరవమును, గార్హపత్యమ్=గార్హపత్యాగ్నిని, అను=అమసరించి, (యజమానఃయజమానుఁడు,) ప్రతితిష్ఠతి=ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: ఇష్టకలచే నాక్రమింపఁబడని ప్రదేశమును పూరించు ఇష్టకలకు 'లోకంపృణ'లని పేరు. లోకమ్=ఇష్టకానాక్రాంతమ్ అవశిష్టం దేశం పూరయన్తీతి, లోకంపృణాఃఅని వ్యుత్పత్తి. యజమానుఁడు అట్టి లోకపృణలు పదుమూఁడింటిచేత ఉపధానము చేయవలెను. వెనుక ఎనిమిది ఇష్టకలను ఉపధానము చేయవలెనని చెప్పఁబడినది. ఆ యెనిమిది, ఈ పదుమూఁడు కలసి త్రయోదశ సంఖ్య ఏర్పడుచున్నది. త్రివృదాది స్తోమములలో ఏకవింశ స్తోమము గౌరవమైనవిధముగ ఆహవనీయాదగ్నులలో గార్హపత్యాగ్ని గౌరవనీయుఁడు. ఆ రెండింటియొక్క ప్రతిష్ఠ ననుసరించి యజమానుఁడు ప్రతిష్ఠావంతుఁ డగును.

13. అర్థము: యఃఏ యజమానుఁడు, ఏవం వేద=ఈ విధముగఁ దెలిసికొనుచున్నాఁడో, (సఃఅతఁడు,) అగ్నిం చిక్యానఃఅగ్నిచయనము చేసినవాఁడై, ప్రతితిష్ఠతి=ప్రతిష్ఠావంతుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: ఈ పూర్వోక్తవిధముగఁ దెలిసికొనిన యతఁడు అగ్నిచయనము చేసినవాఁడై ప్రతిష్ఠావంతుఁ డగును. ఇచట వేదన ప్రశంసింపఁబడినది.

14. అర్థము: ప్రథమం చిన్వానఃమొదటి పర్యాయము చయనము చేయుచున్న యజమానుఁడు, పంచచితీకం చిన్వీతఅయిదు చితులు కల అగ్నిని చయనము చేయవలెను. యజ్ఞఃయజ్ఞము, పాఙ్క్తఃపాఙ్క్తము. పశవఃపశువులు, పాఙ్క్తాఃపుచ్ఛము, నాలుగు పాదములు కలిగియుండుటచే, పాఙ్క్తము లైనవి. (పంచత్వ సంఖ్య కలవి.) ఏవం చయనం కుర్వాణఃఈ విధముగ చయనము చేయుచున్న యతఁడు,) యజ్ఞమ్=యజ్ఞమును, పశూన్=పశువులను, అవరున్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: చీయన్తే కాష్ఠాని పుష్కీ కియన్తే ఇతి చితిఃచిఞ్–చయనే। అను ధాతువునుండి చితి శబ్దము ఏర్పడినది. కాల్చుటకు ఏర్పఱచఁబడిన కాష్ఠముల ప్రోగు. ప్రథమ పర్యాయము అగ్నిచయనము చేయు యజమానుఁడు అయిదు చితులు కల అగ్నిని చయనము చేయవలెను. యజ్ఞమువందు ధానాది వయస్యాంతములైన హవిస్సులు అయిదు వేల్చఁబడుటచే యజ్ఞము పాంక్త మగుచున్నది. (పంచత్వ సంఖ్య కలది.) పశువులు ఒక తోఁక, నాలుగు కాళ్లు కలిగియుండుటచే పాంక్తము లగుచున్నవి. ఈ విధముగ అగ్నిచయనము చేసిన యజమానుఁడు పాంక్తత్వ సామ్యముచే పాంక్తములైన పశువులను, యజ్ఞమును పొందును. ఇచట చితులకు పంచత్వ సంఖ్య విధించఁబడినది.

15. అర్థము: ద్వితీయం చిన్వానఃరెండవ పర్యాయము అగ్నిచయనము చేయు యజమానుఁడు, త్రిచితీకం చిన్వీతమూఁడు చితులు గల అగ్నిని చయనము చేయవలెను. ఇమే లోకాఃఈ పృథివ్యంతరిక్ష ద్యులోకములు,

త్రయః=మూఁడు. (ఏవం అగ్నిచయనం కుర్వాణః=ఈ విధముగ అగ్నిచయనము చేయుచున్న యజమానుఁడు,) ఏమ లోకేమ=ఈ పృథివ్యాది లోకములందు, ప్రతితిష్ఠత్యేవ=నిశ్చయముగ ప్రతిష్ఠావంతుఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: రెండవ పర్యాయము అగ్నిచయనము చేయుచున్న యజమానుఁడు మూఁడు చితులు గల అగ్నిని చయనము చేయవలెను. ఈ పృథివ్యాది లోకములు మూఁడు. కావున ఈ త్రిత్వ సంఖ్యా సామ్యముచే అతఁడు ఈ ముల్లోకములందు నిశ్చయముగ ప్రతిష్ఠావంతుఁడగును. ద్వితీయ పర్యాయము అగ్నిచయనము చేయువానికి చితి సంఖ్య యిచట విధించఁబడినది.

16. అర్థము: తృతీయం చిన్వానః=మూఁడవ పర్యాయము అగ్నిచయనము చేయునతఁడు, ఏక చితీకం చిన్వీత=ఒక చితి గల అగ్నిని చయనము చేయవలెను. సువర్గః లోకః=స్వర్గ లోకము, ఏకధైవ=ఏక ప్రకారము కలదియే. ఏకవృతైవ=ఏకగుణమైన చితిచేతనే, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, ఏతి=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: మూఁడవ పర్యాయము అగ్నిచయనము చేయుచున్న యజమానుఁడు ఏకచితీకాగ్నిచయనము చేయవలెను. స్వర్గము ఏకప్రకారము కలది. కావున ఏకగుణ చిత్యగ్నిచయనముచేతనే యజమానుఁడు స్వర్గమును పొందును.

17. అర్థము: పురీషేణ=పాంసువుచేత, అభ్యూహతి=ఇష్టకలను ఆచ్ఛాదింపఁజేయవలెను. తస్మాత్=ఆ కారణమువలన, మాంసేన=మాంసముచేత, అస్థి=ఎముక, ఛన్నమ్=ఆచ్ఛాదితము, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: అస్థివలె కఠినములయిన ఇష్టకలను మాంసమువలె మృదువైన పాంసువుచే కప్పవలెను. కనుకనే లోకమునందును మృదువైన మాంసముచే కఠినమైన అస్థి ఆచ్ఛాదితమై యుండును. ఇచట పాంసుప్రక్షేపము విహితమైనది.

18. అర్థము: యః=ఏ యజమానుఁడు, ఏవమ్=ఈ పూర్వోక్తవిధముగ, వేద=తెలిసికొనుచున్నాఁడో, సః=అతఁడు, దుశ్చర్మా=దుష్టచర్మము కలవాఁడు, న భవతి=అగుటలేదు.

తాత్పర్యము: ఈ పూర్వోక్తవిధముగ తెలిసికొనిన యతఁడు దుశ్చర్మము కలిగి యుండఁడు.

19. అర్థము: చితయః=చితులు, వళ్భ భవన్తి=అయిదు అగుచున్నవి. వళ్భిః పురీషైః=వంచపాంసువులచేత, అభ్యూహతి=ఆచ్ఛాదనము చేయుచున్నాఁడు. దశ సంపద్యన్తే=వది యేర్పడుచున్నవి. విరాట్=విరాట్ ఛందస్సు, దశాక్షరా=వది అక్షరములు కలది. విరాట్=విరాట్ ఛందస్సు, అన్నమ్=అన్న(స్వరూపము) హేతువు. (తతః=అందువలన, యజమానః=యజమానుఁడు,) విరాజ్యే=విరాట్ స్వరూపమైన, అన్నాద్యే=అన్నమ నందు, ప్రతితిష్ఠత్యేవ=నిశ్చయముగ ప్రతిష్ఠావంతుఁడగుచున్నాఁడు. (పాంసువు=ధూళి.)

తాత్పర్యము: అగ్నిచయనకర్త ఒక చితి నేర్పఱచి దానిని పాంసువుచే నాచ్ఛాదింపఁజేయవలెను. దానిపైని రెండవ చితి నేర్పఱచవలెను. ఆ చితిని పాంసువుచే నాచ్ఛాదింపఁజేయవలెను. ఈ విధముగ చితి వంచకమును పాంసువంచకముచే నాచ్ఛాదింపఁజేయఁగా దశసంఖ్య ఏర్పడుచున్నది. విరాట్ ఛందస్సు దశాక్షరములు కలది. అది అన్న హేతు వగుటచే అన్న స్వరూపముగా వర్ణింపఁబడినది. కావున ఈ విధముగఁ జేసిన యజమానుఁడు విరాట్ ఛందస్సుద్వారా అన్నమునందు ప్రతిష్ఠితుఁడగును.

తృతీయానువాకము సమాప్తము.

## అథ వఖ్ఛమఖాఖ్యే ద్వితీయ ప్రపాఠకే చతుర్థోఽనువాకః।

మూలము: [1]వి వా ఏతౌ ద్విషాతే యశ్చ పురాఽగ్ని ర్యశ్చోఖాయాగ్ం సమితమితి చతసృభిః సం ని వవతి చత్వారి ఛన్దాగ్ంసి ఛన్దాగ్ంసి ఖలు వా అగ్నేః ప్రియా తనూః ప్రియయైవైనౌ తనువా నగ్ం శాస్తి [2]సమిత మిత్యాహ తస్మాద్బ్రహ్మణా క్షత్రగ్ం సమేతి [3]యత్సంన్యవ్య వివరతి తస్మాద్బ్రహ్మణా క్షత్రం వ్యే[4]త్యృతుభిః (౧)వా ఏతం దీక్షయన్తి స ఋతుభిరేవ విముచ్యే మాతేవ పుత్రం పృథివీ పురీష్య మిత్యాహర్తుభి రేవైనం దీక్షయిత్వర్తుభి ర్విముఞ్చతి [5]వైశ్వా నర్యా శిక్యమా దత్తే స్వదయత్యేవైన [6]నైర్ఋతీః కృష్ణాస్తిస్రః స్తుషపక్వా భవన్తి నిర్ఋత్యై వా ఏత ద్భాగధేయం యత్తుషా నిర్ఋత్యై రూపం కృష్ణగ్ం రూపేణైవ నిర్ఋతిం నిరవ దయత [7]ఇమాం దిశం యన్త్యేషా (౨)వై నిర్ఋత్యై దిక్ష్వాయామేవ దిశి నిర్ఋతిం నిరవ దయతే [8]స్వకృత ఇరిణ ఉప దధాతి ప్రదరే వైతద్వై నిర్ఋత్యా ఆయతనగ్ం స్వ ఏవాఽఽ యతనే నిర్ఋతిం నిరవదయతే [9]శిక్య మభ్యుప దధాతి నైర్ఋతో వై పాశః సాక్షాదేవైనం నిర్ఋతిపాశా న్ముఞ్చతి [10]త్రిర ఉప దధాతి త్రేధావిహితో వై పురుషో యావానేవ పురుష స్తస్మా న్నిర్ఋతిమవ యజతే [11]పరాచీరువ (౩)దధాతి పరాచీ మేవాస్మా న్నిర్ఋతిం ప్ర ణుదతే [12]ఽప్రతీక్షమా యన్తి నిర్ఋత్యా అన్తర్హిత్యై [13]మార్జయిత్వోపతిష్ఠన్తే మేధ్యత్వాయ [14]గార్హపత్యమువ తిష్ఠన్తే నిర్ఋతిలోక ఏవ చరిత్వా పూతా దేవలోక ముపావర్తన్త

[15]ఏకయోప తిష్ఠన్త ఏకధైవ యజమానే వీర్యం దధతి [16]నివేశనః సంగమనో వసూనా
మిత్యాహ ప్రజా వై పశవో వసు ప్రజయైవైనం పశుభిః సమర్ధయన్తి ॥౪॥

(ఋతుభి రేషా పరాచీ రుపాష్టౌచత్వారిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే ద్వితీయ ప్రపాఠకే చతుర్థోఽనువాకః ।౪।

## వేదార్థదీపిక

ఆవకారిక: తృతీయానువాకమునందు గార్హపత్యాగ్నిచయనమునకు సంబంధించిన మంత్రములకు బ్రాహ్మణము చెప్పఁబడినది. ఈ చతుర్థానువాకమునందు ఉభ్యాగ్ని సంభవనము చెప్పఁబడుచున్నది. చతుర్థకాండ ద్వితీయ ప్రపాఠక పంచమానువాకస్థ మంత్రముల కీ యనువాకము వివరణాత్మకము. ఉభ్యాగ్ని సంభవనము=ఆహితాగ్నితో ఉభ్యాగ్నిని కలుపుట.

1. అర్థము: యశ్చ అగ్నిః=ఏ యగ్నియైతే, పురా=పూర్వము, (స్థితః=ఉండెనో,) యశ్చ=ఏ యగ్నియైతే, ఉభా యామ్=ఉభయందు, (స్థితః=ఉండెనో,) ఏతౌ=ఈ ఉభయాగ్నులు, విద్విషాతే వై=పరస్పరము ద్వేషిం చుకొనుచునే ఉందురు. (అతః=ఈ కారణమువలన,) సమితమ్ ఇతి=(మీరు ఉభయులు) కలసికొనుఁడని, చతసృభిః=నాలుగు ఋక్కులచేత, సంనివపతి=బాగుగ మిశ్రమము చేయవలెను. ఛన్దాంసి=ఛందస్సులు, చత్వారి=చతుస్సంఖ్యాకములు. ఛన్దాంసి=ఛందస్సులు, అగ్నేః=అగ్నికి, ప్రియా తనూఃలు వై=ప్రియ మైన శరీరమే కదా। (ఏవం సతి=ఇట్లు కాఁగా, యజమానఃయజమానుఁడు,) ఏనౌ=ఈ ఉభయాగ్ను లను, ప్రియయా తనువై వ=ఇష్టమైన శరీరముతోనే, సంశాస్తి=సంయుక్తులనుగాఁ జేయుచున్నాఁడు.

తాత్పర్యము: అగ్నిని నిర్మించవలెనని కోరునట్టి యజ్వకు పూర్వసిద్ధమైన అగ్నియు, ఉభయంద లి అగ్నియుఁ గలరు. ఆ యుభయాగ్నులు 'నేనే ఆహుతికి ఆధారభూతుఁడ నగుదును, నేనే ఆహుతి కాధారభూతుఁడ నగుదునని' పరస్పరము ద్వేషించుకొనుచుందురు. ఆ విద్వేషము పోవుటకై యజమానుఁడు "సమితగ్ం సంకల్పేథామ్" ఇత్యాది ఋక్కులు నాలుగింటిచేత ఆ ఉభయాగ్నులను సంయుక్తులను చేయవలెను. అగ్న్యాధానాదులందు గాయత్ర్యాది ఛందస్సులు నాలుగు సాధనము లగుటచే ఆ ఛందస్సులు అగ్నికి ప్రియమైన శరీరము. కావున నాలుగు ఋక్కులచే సంయుక్తులనుగాఁ జేయవలెనని చెప్పుటచే మంత్రగత చతుస్సంఖ్య బుద్ధిస్థ మగుచున్నది. అప్పుడు యిజమానుఁడు అగ్నిని తనకు ప్రియమైన శరీరముతోడనే కలిపినవాఁ డగు చున్నాఁడు.

2. అర్థము: (యస్మాత్=ఏ కారణమువలన,) "సమిత"మితి="సమితగ్ం సంకల్పేథామ్" అను మంత్రము, 'సమితమ్' 'సంగతు లగుఁడు', ఇతి=అని, ఆహ=చెప్పినదో, తస్మాత్=ఆ కారణమువలన, బ్రహ్మణా=బ్రాహ్మణునితో, క్షత్త్రియమ్=క్షత్త్రియుఁడు, సమేతి=కలయుచున్నాఁడు. "సమితమ్" ఇత్యాది మంత్రములు చతుర్థకాండ ద్వితీయ ప్రపాఠక పంచమానువాకమునందలివి.

తాత్పర్యము: "సమితమ్" అను మంత్రము "ఓ యగ్నులారా!" మీ రుభయులు కలసికొనుఁడు" అని చెప్పినది. కనుకనే లోకమునందు పురోహిత రూప బ్రాహ్మణునితో క్షత్త్రియరూపుఁడై న రాజు కలయుచున్నాఁడు. ఈ విషయ మునే "తస్మాద్బ్రాహ్మణో రాజన్యవాన్, తస్మా ద్రాజన్యో బ్రాహ్మణవాన్" అమ శ్రుతి చెప్పుచున్నది.

3. అర్థము: యత్–ఏ కారణమువలన, (యజమానః=యజమానుఁడు,) సంన్యుప్య–ఉభయాగ్నులను సంయోగపఱచి, విహరతి–ఆ సంయుక్తాగ్నియందు ఉత్తరకాలీనమైన వివిధానుష్ఠానమును చేయుచున్నాఁడో, తస్మాత్–ఆ కారణమువలన, బ్రహ్మణా–బ్రాహ్మణునితోఁగూడిన, క్షత్త్రమ్–క్షత్త్రియుఁడు, వ్యేతి–శాస్త్రీయమైన వివిధ రాజ్య పరిపాలనమును చేయుచున్నాఁడు.

తాత్పర్యము: యజమానుఁడు ఉభయాగ్నులను ఏకము చేసి ఆ సంయుక్తాగ్నియందు ఉత్తరకాలీనమైన వివిధానుష్ఠానమును చేయుచున్నాఁడు. కావున లోకమునందుఁ గూడ బ్రాహ్మణ క్షత్త్రియులు కలసియుండఁగా పిమ్మట బ్రాహ్మణునిచే నియమితుఁడైన క్షత్త్రియుఁడు వివిధ శాస్త్రీయ రాజ్య పరిపాలనము చేయుచున్నాఁడు.

4. అర్థము: ఏతమ్=ఈ యజమానుని, ఋతుభిః వై – ఋతువులచేతనే, దీక్షయన్తి–దీక్షాసంస్కారమును చేయుచున్నారు. సః–ఆ యజమాన సంబంధియగు ఉఖ్యాగ్ని, ఋతుభిరేవ=ఋతువులచేతనే, విముచ్యతే=విమోచనము చేయఁదగినవాఁడు. పృథివీ–పృథివీరూపయైన ఉఖ, మాతా పుత్రమివ–తల్లి కుమారునివలె, స్వే యోనౌ–స్వీయ స్థానమునందు, పురీష్యమ్=ఈ పాంసురూపాగ్నిని, అభాఃభరించుచున్నది. (వర్తమానార్థమున భూతార్థక ప్రయోగము.) ఇతి–అని, ఆహ–"మాతేవ పుత్ర" మిత్యాది మంత్రము చెప్పినది. (తత్–ఆ కారణమువలన,) ఋతుభిరేవ=ఋతువులచేతనే, ఏతమ్–ఈ యజమానుని, దీక్షయిత్వా=దీక్షావంతునిఁ జేసి, ఋతుభిః=ఋతువులచేత, ఏనమ్=ఈ ఉఖాగ్నిని, విముఞ్చతి–శిక్యపాశమునుండి విడిపించుచున్నాఁడు.

తాత్పర్యము: "షడ్భి ర్దీక్షయతి షడ్వా ఋతవః ఋతుభి రేవైనం దీక్షయతి" అని శ్రుతి చెప్పుటచే ఈ యజమానుని ఋతువులచేతనే దీక్షాసంస్కారము కలవానినిగాఁ జేయుచున్నారు. తల్లి కుమారుని భరించు విధముగ పృథివీ వికారమైన ఉఖ పాంసురూపమునమున్న అగ్నిని స్వీయస్థానమున భరించుచున్నది. అట్టి యజమాన సంబంధియైన ఆ ఉఖ్యాగ్ని కూడ ఋతువులచేతనే విమోచనీయుఁడగుచున్నాఁడు. కావున విమోచన సాధనమైన "మాతేవ పుత్రమ్" అను మంత్రమునందు 'ఋతు' శబ్ద ముండుటవలన యజమానుని దీక్షకు, తత్సంబంధియైన ఉఖ్యాగ్నికి, శిక్యపాశమునుండి విమోచనమునకు ఏక సాధనత్వము సంపన్న మగుచున్నది.

5. అర్థము: వైశ్వానర్యా–వైశ్వానర శబ్ద ఘటితమైన "యదస్య పారే రజసః" అను ఋక్కుచేత, శిక్యమ్–శిక్యపాశమును, ఆదత్తే–గ్రహించవలెను. (వైశ్వానరః–వైశ్వానరాగ్ని,) ఏతత్=ఈ శిక్యపాశమును, స్వదయతి–స్వాదువుగాఁ జేయుచున్నాఁడు.

తాత్పర్యము: "ధూమావసానమునందు ఈ ఉఖ్యాగ్నినుండి ఆవిర్భవించిన తేజస్సు శత్రువుల నతిక్రమించి మమ్ము సంతోషపఱచుఁగాక. ఓ వైశ్వానరాగ్నీ! నీ శిక్యపాశము సుస్థిర హుత మగుఁగాక." అని వైశ్వానర ఋక్కు యొక్క తాత్పర్యము. ఉఖ్యాగ్ని సంబంధియైన శిక్యపాశమును ఈ వైశ్వానర ఋక్కును పఠించుచు గ్రహించవలెను. "అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహ మాశ్రితః" అను స్మృతి ననుసరించి జాఠరాగ్నిరూప వైశ్వానరాగ్ని స్వాదుకారి యగుటవలన తదీయ మంత్రముచే ఉపాత్తమైన శిక్యపాశము స్వాదుకృతమగుచున్నది.

6. అర్థము: నైర్ఋతీః=నిర్ఋతి దేవతాకములును, కృష్ణాః=నల్లనివియునగు, త్రిసృ=మూఁడు ఇటుకలు, తుషవక్త్రాః=పొట్టుచే కల్పఁబడినవిగా, భవన్తి–ఉండవలెను. తుషా యత్–పొట్టు (ఊక) అనునది యేది కలదో, ఏతత్ ఇది, నిర్ఋత్యై=నిర్ఋతి దేవతయొక్క, భాగధేయం వై=భాగమే. నిర్ఋత్యై=నిర్ఋతి దేవతయొక్క, రూపమ్=రూపము, కృష్ణమ్=కృష్ణమైన (నల్లని)ది. (యజమానః=యజమానుఁడు,) రూపేణైవ=కృష్ణ రూపముచేతనే, నిర్ఋతిమ్=నిర్ఋతి దేవతను, నిరవదయతే=తొలఁగింపఁజేయుచున్నాఁడు.

తాత్పర్యము: ఆహవనీయాగ్ని చయనమునకై యజమానుఁడు నిర్ఋతి దేవతాకములయిన మూఁడు ఇటుకల నుంచవలెను. అవి పొట్టుచే కొల్చఁబడినవిగను, నల్లనివిగను ఉండవలెను. తుష నిర్ఋతిదేవతకు భాగము కావున నిర్ఋతి దేవతాకములయిన యిష్టకలు తుషపక్వములై యుండవలెనని భావము. తుషచే కొల్చఁబడిన యిటుకలు నల్లగా నుండును. నిర్ఋతి దేవతయొక్క రూపము కూడ నల్లనిదే. కావున నల్లని రూపముచేతనే నిర్ఋతి దేవతను తొలఁగించినవాఁ డగుచున్నాఁడు.

7. అర్థము: ఏషా వై-ఇదియే, (హస్తనిర్దిష్టమైనది) నిర్ఋత్యై-నిర్ఋతిదేవతయొక్క, (షష్ఠ్యర్థే చతుర్థీ.) దిక్-దిక్కు. ఇమాం దిశమ్-ఈ దక్షిణ పశ్చిమ మధ్య స్థితావాంతరదిక్కును గూర్చి, యన్తి-నిర్ఋతిదేవతను పంపించవలెను. (తథా సతి-అట్లు కాఁగా, యజమానః-యజమానుఁడు,) స్వాయాం దిశ్యేవ=స్వీయ దిక్కునందే, నిర్ఋతిమ్-నిర్ఋతి దేవతను, నిరవదయతే-సాగనంపినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: ఈ హస్త నిర్దిష్టమైన దక్షిణ పశ్చిమ మధ్య స్థితావాంతరదిక్కే నిర్ఋతి దేవతయొక్క దిక్కు. యజమానుఁడు నిర్ఋతి దేవతను ఈ దిశకు పంపించవలెను. ఇట్లు చేసినచో నిర్ఋతి దేవతను ఆ దేవతయొక్క దిక్కునందే సాగనంపినవాఁ డగును.

8. అర్థము: స్వకృతే-స్వయముగ నిష్పన్నమైన, ఇరిణే-చౌటినేలయందు, వా-లేదా, ప్రదరే-భూచ్ఛిద్రమునందు, ఉపదధాతి-పూర్వోక్తములైన మూఁడు ఇటుకలను ఉపధానము చేయవలెను. ఏతత్ వై-ఈ యుభయమే, నిర్ఋత్యాఃనిర్ఋతి దేవతయొక్క, ఆయతనమ్-స్థానము. (ఏవం కృతే సతి-ఇట్లు చేయఁగా, యజమానః-యజమానుఁడు) నిర్ఋతిమ్=నిర్ఋతి దేవతను, స్వే ఆయతనే ఏవ=స్వస్థానమునందే, నిరవదయతే-స్థాపించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: యజమానుఁడు దేశాంతరమునుండి తెచ్చియుంచుకుండ స్వయముగ నిష్పన్నమైన చౌటినేలయందుఁగాని, భూచ్ఛిద్రమునందుఁగాని పూర్వ మంత్రమునందుఁ జెప్పఁబడిన నల్లని మూఁడు ఇటుకలను ఉపధానము చేయవలెను. (పఱచవలెను,) చౌటినేల, భూచ్ఛిద్రము ఈ రెండే నిర్ఋతి దేవతకు స్థానము కావున ఇచట ఇష్టకోపధానము చేసిన యజమానుఁడు నిర్ఋతి దేవతను స్వీయ స్థానమునందే స్థాపించినవాఁ డగుచున్నాఁడు.

9. అర్థము: శిక్యమభి=శిక్యపాశ భాగము నభిలక్షించియున్న ప్రదేశమునందు, ఉపదధాతి-ఇష్టకోపధానము చేయవలెను. పాశఃశిక్యపాశము, నైర్ఋతఃవై-నిర్ఋతి దేవతా సంబంధియే. (ఏవం సతి-ఇట్లు కాఁగా, అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) సాక్షాదేవ-విలంబము లేకుండగనే; ఏనమ్-ఈ యజమానుని, నిర్ఋతి పాశాత్=నిర్ఋతి పాశమునుండి, ముఞ్చతి-విడిపించుచున్నవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: శిక్యపాశముయొక్క మూలభాగమును వదలి మిగిలిన పాశరూపమైన అగ్రభాగము నభిలక్షించి యున్న ప్రదేశమునందు అధ్వర్యుఁడు పూర్వోక్త విధముగ ఇష్టకోపధానము చేయవలెను. శిక్యపాశము నిర్ఋతి దేవతా సంబంధి కావున విలంబము లేకుండఁగనే అధ్వర్యుఁడు ఈ యజమానుని శిక్యపాశమునుండి విడిపించినవాఁ డగును.

10. అర్థము: తిస్రఃమూఁడు ఇటుకలను, ఉపదధాతి-ఉపధానము చేయవలెను. పురుషఃపురుషుఁడు త్రేధా విహితఃవై-శరీరమయొక్క ఊర్ధ్వాధో మధ్య భాగములు మూఁడింటితోనే కూడినవాఁడు. పురుషఃపురుషుఁడు, యావానేవయావన్మాత్రుఁడో, తస్మాత్-తావన్మాత్ర పురుషు నుండి, నిర్ఋతిమ్-నిర్ఋతి దేవతను, త్రిసంఖ్యా-త్రిసంఖ్య,) అవయజతే-నశింపఁజేయుచున్నది.

తాత్పర్యము: మూఁడు ఇటుకల నుపధానము చేయవలెను. పురుషుఁడు ఊర్ధ్వాధోమధ్య భాగములు మూఁడింటితో కూడి యుండెను. కావున ఆ మూఁడు భాగములతోఁ గూడియున్న పురుషునినుండి త్రిసంఖ్య నిర్ఋతి దేవతను నశింపఁజేయును.

11. అర్థము: పరాచీఃపరాక్త్వ విధానముగ, ఉపదధాతిఇష్టకోపధానము చేయవలెను. (ఏవం కృతే సతిఇట్లు చేయఁబడఁగా, అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) అస్మాత్ఈ యజమానునినుండి, లేదా, ఈ దేవయజన ప్రదేశమునుండి, నిర్ఋతిమ్నిర్ఋతి దేవతను, ప్రణుదతిపోఁగొట్టుచున్నాఁడు.

తాత్పర్యము: పురుషుఁడు దక్షిణాభిముఖుఁడై ప్రథమమున ఒక ఇటుకను ఉపధానము చేయవలెను. పిమ్మట ఆ యిటుకకు దక్షిణభాగమున రెండవ ఇటుకను ఉపధానము చేయవలెను. తరువాత దానికి దక్షిణభాగమున మూఁడవ ఇష్టక నుపధానము చేయవలెను. ఇట్లు చేయుట వరాక్త్వ మనఁబడును. ఈ విధముగ అధ్వర్యుఁడు ఇష్టకోప ధానము చేయవలెను. ఇట్లు చేయఁగా అధ్వర్యుఁడు నిర్ఋతి దేవతను దేవయజనమునుండి కాని, ఈ యజమానునినుండి కాని, వరాజ్ఞనిగాఁ జేసి పోఁగొట్టినవాఁ డగును.

12. అర్థము: నిర్ఋత్యాఃనిర్ఋతియొక్క, అన్తర్హిత్యైఅంతర్ధానముకొఱకు, అప్రతీక్షమ్వెనుకకు తిరిగి చూడకుండ, ఆయన్తిదేవయజన ప్రదేశమునకు రావలెను.

తాత్పర్యము: యజమానుఁడు ఇష్టకోపధానానంతరము ఇష్టకోపధానముచేసిన ప్రదేశమునుండి వెనుకకు తిరిగి చూడకుండ దేవయజన ప్రదేశమునకు రావలెను. ఇట్లు వచ్చుట నిర్ఋతి దేవత కనఁబడకుండుటకు ఉపయోగపడును.

13. అర్థము: మేధ్యత్వాయపవిత్రతకొఱకు, మార్జయిత్వామార్జనము చేసికొని, ఉపతిష్ఠన్తేఉపస్థానము (ప్రార్థన) చేయవలెను.

తాత్పర్యము: అధ్వర్యు యజమానాదులు పవిత్రతకై "శం నో దేవీ రభీష్టయే" అను మంత్రముచేత మార్జనము చేసికొని, "నివేశనఃసంగమనో వసూనామ్" అను మంత్రముచే ప్రార్థన చేయవలెను. ఈ ఉపస్థానముచేత యజ మానుఁడు పవిత్రుఁ డగును.

14. అర్థము: గార్హపత్యమ్గార్హపత్యాగ్నిని, ఉపతిష్ఠన్తేప్రార్థన చేయవలెను. నిర్ఋతిలోకే ఏవదక్షిణ పశ్చిమ మధ్య స్థితావాంతర దిగ్రూప స్థానమునందే, చరిత్వాఈ విధముగ చయనమునకై సంచరించి, (పిమ్మట) పూతాఃమార్జనముచే పవిత్రులగుచు, (యజమానాదులు) దేవలోకమ్గార్హపత్య సమీపరూప దేవలోకమును గూర్చి, ఉపావర్తన్తేతిరిగి వచ్చుచున్నారు.

తాత్పర్యము: యజమానాదులు గార్హపత్యాగ్నిని ప్రార్థన చేయవలెను. దక్షిణ పశ్చిమ మధ్య స్థితావాంతర దిగ్రూపమైన నిర్ఋతిదేవతా స్థానమునందే చయనమునకై సంచరించి పిమ్మట మార్జనముచే పవిత్రులగుచు గార్హపత్య సమీపరూప దేవలోకమునకు తిరిగి వచ్చినవారగుచున్నారు. ఈ మంత్రము ప్రార్థనీయాగ్ని విధాయకము.

15. అర్థము: ఏకయా"నివేశనఃసంగమనో వసూనామ్" అను ఒక్క ఋక్కుచేత, ఉపతిష్ఠన్తేసేవించ (ప్రార్థించ) వలెను. ఏకధైవఒకపర్యాయమే, యజమానేయజమానునియందు, వీర్యమ్సామర్థ్యమును, దధతిస్థాపించుచున్నది.

తాత్పర్యము: ఇచట "నివేశనః సంగమనో వసూనామ్" అను మంత్రముయొక్క ఏకత్వ సంఖ్య ప్రశంసింపఁబడినది. యజమానుఁడు "నివేశనః సంగమనో వసూనామ్" అను ఒక మంత్రముచేతనే ప్రార్థించవలెను. ఏతన్మంత్ర గతమైన ఏకత్వ సంఖ్య యజమానునియందు సామర్థ్యము నుంచుచున్నది.

16. అర్థము: "అయమగ్నిఃఈ యగ్ని, నివేశనఃనివేశనః-(యజమానులను స్వ స్వ గృహమునందు) నివసింపఁజేయువాఁడును, వసూనాం సంగమనఃవసూనాం సంగమనః-ప్రజా వసు రూప ద్రవ్యములను కలుగఁజేయువాఁడు నగుచు, శచీభిఃశచీభిః-స్వకీయ శక్తులచేత, విశ్వా(ని) రూపా (ణి)విశ్వా రూపాణి-సర్వరూపములను, (అత్ర ద్వితీయా బహువచనాంతము ఛాందసము) అభిచష్టేఅభిచష్టే-అంతటను స్థాపించుచున్నాఁడు," ఇతి-అని, ఆహ-"నివేశనః సంగమనో వసూనామ్" అను మంత్రము చెప్పినది. ప్రజా-సంతానము, పశవఃపశవః-పశువులు, వసు వై-వసుశబ్దార్థమే, (ఏవం సతి-ఇట్లు కాఁగా, అగ్నిఃఅగ్నిదేవుఁడు,) ఏనమ్ఏనమ్-ఈ యజమానుని, ప్రజయా-సంతానముచేతను, పశుభిఃపశుభిః-పశువుల చేతను, సమర్ధయన్తిసమర్ధయన్తి-సమృద్ధునిగాఁ జేయుచున్నాఁడు. "సమర్ధయన్తి"తి ఏకత్వార్థే బహువచనం ఛాన్దసమ్.

తాత్పర్యము: "నివేశనః సంగమనో వసూనామ్" అను మంత్రమునందలి వసు శబ్దము ప్రజార్థకము పశ్వర్థకమునని యీ బ్రాహ్మణము చెప్పుచున్నది. కావున యజమానునకు ప్రజా సమృద్ధియు, పశు సమృద్ధియుఁ గలుగునని భావము.

చతుర్థానువాకము సమాప్తము.

## అథ పఞ్చమకాణ్డే ద్వితీయ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః।

మూలము: [1]పురుషమాత్రేణ వి మిమీతే యజ్ఞేన వై పురుషః సంమితో యజ్ఞపురుషైవైనం వి మిమీతే [2]యావాన్పురుష ఊర్ధ్వబాహు స్తావాన్భవత్యేతావద్వై పురుషే వీర్యం వీర్యేణైవైనం వి మిమీతే [3]పక్షీ భవతి న హ్యపక్షః పతితు మర్హ[4]త్యరత్నీ పక్షౌ ద్రాఘీయాగ్ంసౌ భవత స్తస్మా త్పక్ష ప్రవయాగ్ంసి వయాగ్ంసి [5]వ్యామమాత్రౌ పక్షౌ చ పుచ్ఛం చ భవత్యేతావద్వై పురుషే వీర్యమ్ (౧)వీర్యసంమితో [6]వేణునా వి మిమీత ఆగ్నేయో వై వేణుః సయోనిత్వాయ [7]యజుషా యునక్తి యజుషా కృషతి వ్యావృత్త్యై [8]షడ్గవేన కృషతి షడ్వా ఋతవ ఋతుభి రేవైనం కృషతి [9]యద్ద్వాదశగవేన సంవత్సరేణైవ[10]యం వా అగ్నే రతిదాహా దబిభేత్సైత ద్ద్విగుణ మపశ్యత్కృష్టం చాకృష్టం చ తతో వా ఇమాం నాత్యదహ ద్యత్కృష్టం చాకృష్టం చ (౨) భవత్యస్యా అనతిదాహాయ [11]ద్విగుణం త్వా అగ్ని ముద్యన్తు మర్హతీత్యాహు ర్యత్కృష్టం చాకృష్టం చ భవత్యగ్నే రుద్యత్యా [12]ఏతావన్తో వై పశవో ద్విపాదశ్చ చతుష్పాదశ్చ తాన్యత్వా9చ్ఛ ఉత్సృజే ద్రుద్రాయాపీ దధ్యాద్యద్దక్షిణా పితృభ్యో ని ధువేద్యత్స్9తీచో రక్షాగ్ంసి హన్యు రుదీచ ఉత్సృజత్యేషా వై దేవమనుష్యాణాగ్ం శాన్తా దిక్(౩)తామేవైనా ననూత్సృజత్యథో ఖల్విమాం దిశముత్సృజత్యసౌ వా ఆదిత్యః ప్రాణః ప్రాణ మేవైనా ననూత్సృజతి [13]దక్షిణా పర్యావర్తన్తే స్వమేవ వీర్యమను పర్యావర్తన్తే తస్మాద్దక్షిణోఽర్ధ ఆత్మనో వీర్యావత్తరోఽథో ఆదిత్యస్యైవాఽఽ

వృతమను పర్యావర్తన్తే తస్మాత్పరాఞ్చః పశవో వి తిష్ఠన్తే ప్రత్యఞ్చ ఆ వర్తన్తే [14]తిస్రస్తిస్రః
సీతాః (4)కృషతి త్రివృతమేవ యజ్ఞముఖే వి యాతయత్యో[15]షధీ ర్వపతి బ్రహ్మణాఽన్న మవ
రున్ధేఽర్కే శ్రీయతే [16]చతుర్దశ ర్వపతి సప్త గ్రామ్యా ఓషధయః సప్తాఽఽరణ్యా ఉభయీషా
మవరుద్ధ్యా అన్నస్యాన్నస్య వపత్యన్నస్యాన్నస్యావరుద్ధ్యై [17]కృష్టే వపతి కృష్టే హ్యోషధయః
ప్రతితిష్ఠన్త్య[18]నుసీతం వపతి ప్రజాత్యై [19]ద్వాదశసు సీతాసు వపతి ద్వాదశ మాసాః సంవత్సరః
సంవత్సరేణైవాస్మా అన్నం పచతి [20]యదగ్నిచిత్ (5)అనవరుద్ధస్యాశ్నీయా దవరుద్ధేన
వ్యృధ్యేత యే వనస్పతీనాం ఫలగ్రహాయ స్తానిధ్మేఽవి ష్టోషే దనవరుద్ధస్యావరుద్ధ్యై
[21]దిగ్భ్యో లోష్టాన్త్సమస్యతి దిశామేవ వీర్య మవరుధ్య దిశాం వీర్యేఽగ్నిం చినుతే [22]యం
ద్విష్యాదమ్ముత స స్యాత్తస్యై దిశో లోష్ట మాహరే దివమూర్జ మహమిత ఆ దద ఇతీషమేవోర్జం
తస్యై దిశోఽవరున్ధే క్రోధుకో భవతి య స్తస్యాం దిశి భవత్య[23]త్తరవేదిముప వపత్యుత్తరవేదాగ్ం
హ్యగ్నిశ్చీయతేఽథో పశవో వా ఉత్తరవేదిఃపశూనేవావ రున్ధేఽథో యజ్ఞపురుషోఽనన్తరిత్యై ॥ 6 ॥
(చ భవత్యేతావద్వై పురుషే వీర్యం యత్కృష్టం చాకృష్టం చ దిక్సీతా అగ్నిచిదవ పళ్ళవిగ్ం
శతిశ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పళ్ళమాష్టకే ద్వితీయప్రపాఠకే పళ్ళమోఽనువాకః ॥ ౧౦ ॥

# వేదార్థదీపిక

**అవతారిక:** చతుర్థానువాకమునందు ఉఖ్యాగ్ని సంభరణము చెప్పఁబడినది. ఈ పంచమానువాకమునందు క్షేత్ర కర్షణము చెప్పఁబడు చున్నది. అనఁగా ఆహవనీయాగ్ని చయనమునకై కావలసిన భూమిని నాఁగలితోదున్నుట చెప్పఁబడుచున్నది. కర్షణము నకు ముందుగా ఆ భూమిని కొలుచుట మున్నగు విషయములు వివరించఁబడును. చతుర్థకాండ ద్వితీయ ప్రపాఠక పంచమానువాకమునందలి కొన్ని మంత్రములకు, షష్ఠానువాకగత మంత్రములకును ఈ యనువాకము వివరణాత్మకము.

1. **అర్థము:** పురుషమాత్రేణ=పురుషప్రమాణము గల దండముతో, విమిమీతే=(ఆహవనీయాగ్నిచయనమున కవసర మయిన భూమిని) కొలువవలెను. పురుషఃలౌకికపురుషుఁడు, యజ్ఞేన సంమితఃవై=యజ్ఞాభిమాని దేవునితో సమాన ప్రమాణము కలవాఁడే. (తథా సతి=అట్లు కాఁగా) యజ్ఞపురుషా ఏవ=యజ్ఞముయొక్క ప్రమాణము చేతనే, ఏనమ్=ఈ యగ్నిని, విమిమీతే=విశేషముగ కొలిచినవాఁ డగుచున్నాఁడు.

**తాత్పర్యము:** ఆహవనీయాగ్ని చయనము చేయుటకు అవసరమైన భూమిని అధ్వర్యుఁడు పురుష ప్రమాణము గల దండ ముతో కొలువవలెను. లౌకిక పురుషుఁడు యజ్ఞాభిమాని దేవునితో సమానప్రమాణముకలవాఁడు కావున పై విధముగ కొలిచిన అధ్వర్యుఁడు ఈ యగ్నిని యజ్ఞప్రమాణముతోనే కొలిచినవాఁ డగుచున్నాఁడు. ఇచట ఆహవనీయాగ్ని చయన భూమి ప్రమాణము విధింపఁబడినది.

2. **అర్థము:** ఊర్ధ్వబాహుఃఊర్ధ్వభాగమున చాచఁబడిన బాహువులు కల, పురుషఃపురుషుఁడు, యావాన్=ఎంత ప్రమా ణము కలవాఁడో, (అగ్నిచయనభూమిఃఅగ్నిచయన భూమి,) తావాన్=అంత ప్రమాణము కలదిగా, భవతిఉండవలెను. పురుషేఊర్ధ్వబాహువైన పురుషునియందు, యావత్ వీర్యం వై=ఎంతసామర్థ్య ముండునో, వీర్యేణైవతావన్మాత్రసామర్థ్యముతోడనే, ఏనమ్=ఈ యగ్నిని, విమిమీతే=కొలిచినవాఁ డగు చున్నాఁడు.

**తాత్పర్యము:** ఊర్ధ్వబాహువైన పురుషుని పరిమాణము ఒకవిధముగను, అధోబాహువైన పురుషుని పరిమాణము మఱియొక విధముగను ఉండును. ఇచట పురుష పరిమాణ మనఁగా ఊర్ధ్వబాహువైన పురుషుని పరిమాణము గల దండముతో అగ్నిచయన భూమిని కొలువవలెను. పురుషుఁడు ఊర్ధ్వభాగమునకు చాచఁబడిన బాహువునకు పైని ఉన్న వస్తువును గ్రహించలేఁడుకదా! కావున ఊర్ధ్వబాహువైన పురుషుని సామర్థ్య మెంతటిదో, తావ న్మాత్ర సామర్థ్యముతోనే ఈ యగ్నిని కొలిచిన ట్లగును. ఇచట పురుషవిశేష పరిమాణము విధింపఁబడినది.

3. **అర్థము:** (అగ్నిఃచేతవ్యఁడైన అగ్ని,) పక్షీపక్ష్యాకారము కలవాఁడుగా, భవతిఉండవలెను. అపక్షఃఱెక్కలు లేని పక్షి, పతితుమ్ఎగురుటకై, నార్హతి హిసమర్థమగుటలేదు కదా!

**తాత్పర్యము:** చేతవ్యఁడయిన అగ్నిని, పక్ష్యాకారముగఁ జేయవలెను. అనఁగా అగ్నికి ఇరుపార్శ్వములందు పక్షము లుండునట్లు చేయవలెను. ఱెక్కలు లేని పక్షి ఎగురుటకు సమర్థము కాదు కదా! అనఁగా అగ్నిచయనప్రదేశము పక్ష్యాకారముగ నుండవలెను. నిలువు ఊర్ధ్వబాహు పురుష ప్రమాణమున నుండవలెను. రెండు పార్శ్వము లందు పక్షపరిమాణస్థల ముండవలెనని భావము.

4. **అర్థము:** అరత్నినాం=(ఇరువదినాలుగు అంగుళుల పరిమాణము) అరత్నిచే, పక్షౌఱెక్కలు, ద్రాఘీయాంసౌదీర్ఘ తరములై, భవతఃఉండవలెను. తస్మాత్ఆ కారణమువలన, వయాంసిపక్షులు, పక్షప్రవయాంసిఱెక్కల యందు వృద్ధి కలవి.

తా త్పర్యము: ఱెక్కలపరిమాణము, పురుష పరిమాణముకంటె అరత్ని పరిమాణము అధికముగ నుండవలెను. పురుష పరిమాణముకంటె ఱెక్కలు ఇరువదినాలుగు అంగుళములు దీర్ఘ తరములై యుండవలెను. పక్షులు ఱెక్కలందు వృద్ధికలవిగానుండును. అనఁగా పక్షుల పరిమాణముకంటె పక్షుల ఱెక్కల పరిమాణము అధికముగా నుండు నని భావము.

5. అర్థము: షట్టౌ చ=ఱెక్కలును, పుచ్ఛం చ=వెనుకవై పును, వ్యామమాత్రౌ, (వ్యామమాత్రమ్) వ్యామమాత్ర పరిమాణము కలవిగా నుండవలెను. పురుషే=పురుషునియందు, వీర్యమ్=వ్యవహార సామర్థ్యము, ఏతావత్ వై = ఇంతమాత్రమే. (ఏవం సతి=ఇట్లు కాఁగా, అయమగ్నిఃఁ=ఈ యగ్ని,) వీర్యసంమితఃఁ=సామర్థ్యముతో సమాన పరిమాణము కలవాఁడుగా నుండును.

తా త్పర్యము: పక్ష్యాకారముగమన్న అగ్నియొక్క ఱెక్కలు, వెనుకభాగము వ్యామమాత్ర పరిమాణము కలవిగా నుండవలెను. వ్యామ మనఁగా ప్రసారితమైన బాహువుయొక్క పరిమాణము. పురుష వ్యవహార సామర్థ్యము తావన్మాత్రము. కావున ఈ యగ్ని పురుష వ్యవహార సామర్థ్య పరిమితికలవాఁ డగుచున్నాఁడు. (పూర్వము పక్షముల అధిక్యమును చెప్పి ఇచ్చట పక్షముల స్వరూప పరిమాణము చెప్పఁబడినది.)

6. అర్థము: సయోనిత్వాయ=స్వకీయ స్థాన సహితత్వముకొఱకు, వేఱునా=వెదురు (బద్ద)తో, విమిమీతే=(అగ్నిచయన భూమిని) కొలువవలెను. వేఱుఃఁ=వెదురు, అగ్నేయఃఁ వై =అగ్నిసంబంధియే.

తా త్పర్యము: "అగ్నిర్దేవేభ్యో నిలాయత, స వేఱుం ప్రావిశత్" 'అగ్ని దేవతలనుండి పాఱిపోయి వెదురులో ప్రవేశించెను' అని శ్రుతివలనఁ దెలియుచున్నది. కావున అగ్ని స్వకీయస్థాన సహితత్వముకొఱకు అగ్నిచయన భూమిని వెదురు (బద్ద)తో కొలువవలెను. (మానసాధన మిచట విహిత మైనది.)

7. అర్థము: వ్యావృత్త్యై=లౌకికమైన అమంత్రకత్వ వ్యావృత్తికొఱకు, యజుషా=మంత్రముచేత, యునక్తి=ఎద్దుల మెడలపైని నాఁగలిని సంధానము చేయవలెను. యజుషా=మంత్రముచేత, కర్షతి=భూమిని దున్నవలెను.

తా త్పర్యము: అధ్వర్యుఁడు "సీరాయుఞ్జన్తి", "యునక్తి సీరా" అను రెండు మంత్రములను పఠించుచు నాఁగలిని ఎద్దులకు కట్టి "లాఙ్గలం పవీరవమ్", "శునం నఃఁ ఫాలాఃఁ" అను రెండు మంత్రములను పఠించుచు అగ్నిచయన భూమిని దున్నవలెను. సమంత్రముగ చేయుటవలన లౌకికమైన అమంత్రక లాంగలయోగము, అమంత్రక కర్షణమ్ వ్యావృత్తము లగును. లోకమున మంత్రపఠమునము లేకయే నాఁగలిని ఎద్దులకు కట్టుటయు, భూమిని దున్నుటయుఁ జేయుచుందురు. తద్వ్యావృత్తికై ఇచట సమంత్రక విధానము విహిత మైనది.

8. అర్థము: షడ్గవేన=ఆఱు ఎద్దులను కూర్చిననాఁగలిచే, కృషతి=భూమిని దున్నవలెను. ఋతవఃఁ=ఋతువులు, షట్ వై = ఆఱే. (ఏవం సతి=ఇట్లు కాఁగా,) ఋతుభిఃఁ ఏవ=ఋతువులచేతనే, ఏనమ్=ఈ అగ్నిచయన ప్రదేశమును, కృషతి=దున్నుచున్నవాఁ డగుచున్నాఁడు.

తా త్పర్యము: మూఁడు కక్ష్యలుగానున్న మూఁడు నాఁగళ్ళను ఆఱు ఎద్దులకు కట్టి, అగ్నిచయన ప్రదేశమును దున్నవలెను. ఋతువులు ఆఱు కావున, తత్సామ్యముచే ఋతువులచేతనే దున్నిన ట్లగును. (ఇచట ఎద్దుల సంఖ్య విధింపఁబడినది)

9. అర్థము: ద్వాదశగవేన=పండ్రెండు ఎద్దులు గల నాఁగలిచే, కృషతి యత్=దున్నుచున్నచో, సంవత్సరేణై వ=సంవత్సరముచేతనే, కృషతి=దున్నినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: ఆఱు కక్ష్యలు గల ఆఱు నాఁగళ్ళను వండ్రెండు ఎద్దులకు కట్టి భూమిని దున్నినచో, వండ్రెండు మాసములు ఒక సంవత్సరము కావున తత్సామ్యముచే సంవత్సరముచేతనే దున్నిన ట్లగును. (ఇచట ఎద్దుల సంఖ్యకు పక్షాంతరము విహిత మైనది.)

10. అర్థము: ఇయమ్=ఈ భూమి, అతిదాహాత్=ఎక్కువదాహము (కాలుట) గల, అగ్నేః వై=అగ్నివలననే, అబిభేత్=భయపడెను. సా=ఆ భూమి, కృష్టం చ=దున్నఁబడినదియు, అకృష్టం చ=దున్నఁబడనిదియునగు, ఏతత్ ద్విగుణమ్=ఈ ఉభయవిధమును, అవశ్యత్=(దాహాభావమునకై ఉపాయముగ) చూచెను. తతః వై=దానివలననే, అగ్నిఃఅగ్ని, ఇమామ్=ఈ భూమిని, న అత్యదహత్=ఎక్కువగా కాల్పలేదు. కృష్టం చ=దున్నఁబడినదియు, అకృష్టం చ=దున్నఁబడనిదియు, భవతి యత్=అగుచున్నచో, ఏతత్=ఇది, అస్యాఃఈ భూమియొక్క, అనతిదాహాయ=అతిదాహము (ఎక్కువ కాల్పుట) లేకుండుటకై, (భవతి=అగుచున్నది).

తాత్పర్యము: అగ్నిచయన భూమిని సర్వమును దున్నినచో, ఆ భూమియందు చయనము చేయఁబడిన అగ్ని ఆ భూమిని ఎక్కువగా కాల్చును. ఈ కారణముచే సంపూర్ణముగ దున్నఁబడిన భూమి అగ్నియొక్క అతిదాహమువలన భయపడినది. అప్పు డా భూమి అతిదాహమును పరిహరించుటకై కొంత ప్రదేశమును దున్నుట, కొంత ప్రదేశమును దున్నకుండుట అను ద్విగుణమైన ఉపాయము నాలోచించెను. లోకమునందుఁ గూడ దెబ్బ వలన గాయము కలిగిన శరీర భాగమునకు అగ్నిసామీప్యముచే నెక్కువ బాధ కలుగును. గాయము లేని శరీర భాగమునకు అగ్నిసామీప్యముచే ఎక్కువ బాధ కలుగదు. ఆ విధముగ దున్నఁబడిన భూ భాగమునకు అగ్నిసామీప్యమువలన ఎక్కువ బాధ కలుగును. అందువలననే భూమి అధికముగ దహింపఁజేయునట్టి అగ్ని వలన భయపడి పూర్వోక్తమైన ద్విగుణోపాయము నాలోచించెను. అగ్నిచయన భూమిని సంపూర్ణముగ దున్నకుండ కొంత భాగమునే దున్నినచో అప్పు డా భూమి అతిదాహమువలన భయపడదు. కావున అతిదాహము లేకుండుటకై అగ్నిచయన భూమిని కొంత భాగము దున్ని, కొంతభాగమును దున్నకుండ నుంచవలెను.

11. అర్థము: హే అగ్నేఃఓ అగ్నీ!, అగ్నిం త్వా=అగ్నివైన నిన్ను, ద్విగుణమ్=కృష్టాకృష్ట భేదముచే ద్విగుణమైన స్థానము, ఉద్యన్తుమ్=ఎత్తి తీసికొనిపోవుటకై, అర్హతి ఇతి=యోగ్యమగుచున్నదని, ఆహుఃఅభిజ్ఞులు చెప్పిరి. కృష్టం చ అకృష్టం చ యత్=దున్నఁబడినదియు, దున్నఁబడనిదియునగు ఏ స్థానము కలదో, తత్=అది, అగ్నేఃఅగ్నియొక్క, ఉద్యత్యై=ఉద్యమనముకొఱకు, భవతి=యోగ్య మగుచున్నది.

తాత్పర్యము: గార్హపత్యమునుండి ఉత్తరవేదికి అగ్నినిఁ గొనిపోవునపుడు ఇనుకతో నిండిన ఒక పాత్రముపైని అగ్ని నుంచిన మఱియొక పాత్రము నుంచవలెనని ద్విగుణ పాత్రముచే అగ్నియొక్క ఉద్యమనము పూర్వము చెప్పఁబడినది. ఆ విధముగ ఇచటఁగూడ కృష్టాకృష్ట భేదముచే ద్విగుణమైన స్థానము అగ్నియొక్క ఉద్యమమునకు యోగ్యమని అభిజ్ఞులు చెప్పిరి. కావున అగ్నియొక్క ఉద్యమమునకు భూమిని ద్విగుణముగఁ జేయవలెను.

12. అర్థము: ద్విపాదఃచ=రెండుపాదములు కల మనుష్యులు, చతుష్పాదఃచ=నాలుగు పాదములు కల పశువులును, ఏతావన్తఃవై వశవఃపశువులు ఈ మాత్రమే, తాన్=ఆ పశువులను, ప్రాచఃప్రాగ్దిగభిముఖములుగా (తూర్పుదిక్కున కభిముఖముగ), ఉత్సృజేత్ యత్=విడుచుచో, (యజమానఃయజమానుఁడు,) రుద్రాయరుద్రునికొఱకు, అపిదధ్యాత్=దత్తములు చేసినవాఁడగును. దక్షిణాయత్=దక్షిణదిగభిముఖములుగా అయినచో పితృభ్యఃపితృదేవతలకొఱకు, నిధువేత్=అత్యంతము అర్పించినవాఁడగును. ప్రతీచఃయత్=పశ్చిమదిగభిముఖములుగా అయినచో, రక్షాంసిరాక్షసులు, హన్యుఃసంహరింతురు. (అతఃఇందువలన), ఉదీచఃఉత్తరదిగభిముఖములుగా

ఉత్తర దిగభిముఖములుగ, ఉత్సృజతి=విడువవలెను. ఏషా=ఈ ఉత్తరదిక్కు, దేవమనుష్యాణామ్=దేవతలకు మనుష్యులకు, శాన్తా దిక్=శాంతమైన (బాధక రహితమైన) దిక్కు. (తత్=ఆ కారణమువలన) తామేవ అను=ఆ శాంతమైన దిక్కు ననుసరించియే, ఉత్సృజతి=విడువవలెను. అథోఖలు=మఱియు, ఇమాం దిశమ్=ఈ ఉత్తరదిక్కును గూర్చి, ఉత్సృజతి యది=విడుచుచున్నచో, అసౌ ఆదిత్యః=ఈ ఉత్తరదిక్కునందున్న సూర్యుఁడు, ప్రాణః వై=ప్రాణస్వరూపుఁడే (ప్రాణస్వామి). తత్=ఆ కారణమువలన, ప్రాణమేవాను=ప్రాణస్వరూపుఁడైన ఆదిత్యు ననుసరించియే, ఉత్సృజతి=విడుచుచున్నవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: భూమిని దున్నుట సమాప్తమైన పిమ్మట ఎద్దులను ఏ దిక్కునందు విడువవలెనో, ఆ దిక్కు ఇచట విధించఁ బడుచున్నది. ద్వపాత్పశువులు ఎద్దులను తోలునట్టి కర్షకులు. చతుష్పాత్పశువులు ఎద్దులు. భూమిని దున్నుట సమాప్తమైన పిమ్మట యజమానుఁడు బలీవర్ద ప్రేరకులయిన కర్షకులను ఎద్దులను తూర్పుదిక్కునకు పంపినచో ఈశాన్యదిక్కునం దుండునట్టి రుద్రుఁడు తనదిక్కునకు సమీపమునన్నున్న తూర్పునకు వచ్చియుండును కనుక ఆ యెద్దులను రుద్రున కర్పించినవాఁ డగును. దక్షిణదిక్కునకు పంపినచో, అచట పితృదేవత లుందురు. కావున పితృదేవతలకే నిస్సందేహముగ అర్పించినవాఁ డగును. పశ్చిమదిక్కునందు విడిచినచో అచట పరుణ ప్రేరితులయిన రాక్షసులు ఆ పశువులను హింసింతురు. ఉత్తరదిక్కు బాధక రహిత మగుటచే శాంత మైనది. కావున ఆ ఉత్తరదిక్కునందు ఎద్దులను విడువవలెను. మఱియు ఉత్తర దిక్కునందు ఎద్దులను విడిచినచో ప్రాణరూపుఁడైన ఆదిత్యు ననుసరించి ఎద్దులను విడిచినవాఁ డగును. ఆదిత్యుఁడు ప్రాణస్వామి కావున ప్రాణరూపుఁడుగా నభివర్ణింపఁబడెను. ఆదిత్యునకు ఉత్తరది గ్వర్ణిత్వము తత్తుల్యుషాపేక్షితము. మేరువర్వత మున కన్ని దిశలందు ఆ యా లోకములు కలవు. ఆ యా లోకములందు ఆ యా ప్రాణులు కలరు. మేరువును ప్రదక్షిణము చేయుచున్న ఆదిత్యుఁడు మనకు త్తరపుదైన దిక్కునందుఁ గూడ వచ్చుచుండును. అప్పుడు మేరుపర్వత పార్శ్వమునం దొకచోట ఉన్నవారు ఆదిత్యుని చూచుచుందురు. ఆ సమయమున వారికి సూర్యోదయము కనఁబడును. ఈ విధముగ ఇచట ఉత్తరదిక్కు ప్రశంసింపఁబడినది.

13. అర్థము: దక్షిణా=ప్రదక్షిణముగ, వర్యావర్తన్తే=(కర్షణ సమయమున) తిరుగవలెను. (తదా=అప్పుడు,) స్వం వీర్య మేవ అను=తన సామర్థ్యమునే అనుసరించి, పర్యావర్తన్తే=ఆ వృత్తి చేసినవా రగుచున్నారు. తస్మాత్=ఆ కారణమువలన, ఆత్మనః=తనయొక్క, దక్షిణః అర్ధః=కుడివై పుదైన అర్ధభాగము, వీర్యావత్తరః=మిక్కిలి సామర్థ్యము కలది. అథో=మఱియు, ఆదిత్యస్య ఏవ=సూర్యునియొక్కయే, ఆవృతమను=ఆ వృత్తి ననుసరించి, పర్యావర్తన్తే=ఆ వృత్తు లగుచున్నారు. తస్మాత్=ఆ కారణమువలన, పశవః=పశువులు, పరాఞ్చః=కుడివై పుగ (అరణ్యమునకు మేఁతకై) వెళ్లినవియై, వితిష్ఠన్తే=వివిధముగ సంచరించుచున్నవి. (తతః=పిమ్మట,) ప్రత్యఞ్చః=అభిముఖములై, ఆవర్తన్తే=(గృహమునకు) తిరిగి వచ్చుచున్నవి.

తాత్పర్యము: పూర్వోక్తమైన అగ్నిచయనభూమిని ఎద్దులచే దున్నించునప్పుడు ఆ యెద్దులను (కుడివై పుగ) ప్రదక్షిణ పద్ధతిగ త్రిప్పవలెను. అందువలన పురుషుని యొక్క దక్షిణభాగము మిక్కిలి సామర్థ్యము కలిగియుండును. లోకమునందు సర్వవ్యాపారములందు దక్షిణహస్తమునకే వీర్యాతిశయము కనఁబడుచున్నది. ఇట్లు చేసినచో సూర్యుఁడు మేరువును ప్రదక్షిణము చేసిన విధము ననుసరించిన ట్లగును. లోకమున పశువులు కూడ ప్రాతఃకాలమునందు పరాంచముగ అరణ్యమునకుపోయి వివిధముగ సంచరించి సాయంకాలమున తిరిగి గృహమున కభిముఖముగ వచ్చుచున్నవి. ఇచట కర్షణ సమయమున ప్రదక్షిణపద్ధతిగ ఆ వృత్తి విధించఁ బడినది.

14. అర్థము: త్రిస్రస్త్రిస్రః సీతాః కృషతి=మూఁడు మూఁడు నాఁగటిచాలులను దున్నవలెను. (ఏవం కృతే సతి=ఇట్లు చేయఁ బడఁగా,) యజ్ఞముఖే=యజ్ఞప్రారంభమునందు, త్రివృతమేవ=త్రివృత్స్తోమమునే, ప్రయాతయతి=ప్రసారము చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: కర్షణ ప్రకార విశేష మిచట విధింపఁబడుచున్నది. అగ్ని చయనభూమి పక్ష్యాకారముగ నుండవలెనని పూర్వము చెప్పఁబడినది. ప్రథమమున ఆ భూమియందు పుచ్ఛభాగము నారంభించి శిరఃపర్యంతము మూఁడు నాఁగటి చాలులను దున్నవలెను. పిమ్మట దక్షిణ పక్షము నారంభించి ఉత్తర పక్షమువఱకు మూఁడు నాఁగటి చాలులను, తరువాత దక్షిణపు టంచు మొదలు ఉత్తరపుటంచువఱకు మూఁడు చాలులను, అటుపిమ్మట ఉత్తరపు టంచుమొదలు దక్షిణపుటంచువఱకు మూఁడుచాలులను దున్నవలెను. ఇట్లు చేయఁగా పండ్రెండు నాఁగటి చాలు లగును. ఈ విధముగ ఆవృతమైన త్రిసంఖ్యచే యజమానుఁడు యజ్ఞ ప్రారంభమునందు త్రివృత్ స్తోమమునే ప్రసారము చేయుచున్నవాఁ డగును. (పండ్రెండు పర్యాయము లావృత్తములయిన ఋక్సము దాయము త్రివృత్ స్తోమ మగుచున్నది.)

15. అర్థము: ఓషధీఃఓషధులను, బ్రహ్మణామంత్రముచే, వపతిచల్లవలెను. (తేనతదో షధి వాప హేతుభూత మంత్ర సామర్థ్యముచేత, యజమానఃయజమానుఁడు) అన్నమ్అన్నమును, అవరున్ధేపొందుచున్నాఁడు. (వీవం పతిఇట్లు కాఁగా,) అర్కేఅర్చనీయస్థానమునందు, అర్కఃఅగ్ని, చీయతేచయనము చేయఁబడినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: చయనకర్త చతుర్థకాండ ద్వితీయప్రపాఠకస్థ షష్ఠానువాకమునందలి మొదటి పదునాలుగు ఋక్కులను పఠించుచు దున్నఁబడిన అగ్నిచయన భూమియందు ఓషధులను చల్లవలెను. ఇట్లు చల్లుటవలన తన్మంత్ర సామర్థ్యముచే యజమానుఁడు అన్నమును పొందును. మఱియు అగ్ని అర్చనీయ స్థానమునఁదు చయనము చేయఁబడినవాఁ డగును.

16. అర్థము: గ్రామ్యాఃఓషధయఃగ్రామమునందలి ఓషధులు, సప్తసప్త సంఖ్యాకములు. ఆరణ్యాఃఅరణ్యమునందలి ఓషధులు, సప్తసప్త సంఖ్యాకములు. ఉభయీషామ్ఈ రెండు విధములయిన ఓషధులయొక్క, అవరుద్ధ్యైప్రాప్తికొఱకు, చతుర్దశభిఃపూర్వోక్తానువాకమునందలి మొదటి పదునాలుగు మంత్రములచేత, (యజమానఃయజమానుఁడు,) వపతిఈ పదునాలుగు రకములయిన ఓషధులను చల్లవలెను. అన్నస్య అన్నస్య అవరుద్ధ్యైనానావిధాన్నమును పొందుటకై, అన్నస్య అన్నస్య వపతినానావిధమైన అన్నమునకు సంబంధించిన ఓషధులను చల్లవలెను.

తాత్పర్యము: యజమానుఁడు సప్త గ్రామ్యములు, సప్త ఆరణ్యకములునైన ఓషధులకు సంబంధించిన అన్నమును పొందుటకై ఆ పదునాలుగు రకములయిన ఓషధులను పూర్వోక్తానువాకమునందలి మొదటి పదునాలుగు మంత్రములను పఠించుచు దున్నినభూమియందు చల్లవలెను. నానావిధాన్నప్రాప్తికొఱకు నానావిధము లయిన ఓషధులను చల్లవలెను. తిల, మాష, వ్రీహి, యవ, ప్రియఙ్గ్వణువులు అను ఏడు గ్రామ్యములైన ఓషధులు- వేణు, శ్యామాక, నీవార, జర్తిల, గవీధుక, మర్కటక, గార్ముతములు అను ఏడు రకములయిన ఓషధులు ఆరణ్యకములు. (తిలలునువ్వులు, మాషములుమినుములు వ్రీహివడ్లు, యవలుధాన్య విశేషము, ప్రియంగువుకొఱ్ఱలు, అణువులుచిఱువడ్లు. ఇవి గ్రామములందుండునవి. వేణువెదురు, శ్యామాకముతృణధాన్య విశేషము. నీవారమువిత్తక పండెడు దూసర్లు మొదలగు తృణధాన్యవిశేషము. జర్తిలముఅడవినువ్వులు, గవీధుకముఅడవిగోదుమలు, మర్కటకముధాన్యవిశేషము, గార్ముతముధాన్యవిశేషము. (ఇచట మంత్రసంఖ్య విధింపఁబడినది.)

17. అర్థము: కృష్టేదున్నఁబడిన భూమియందు, గ్రామ్యాన్గ్రామ్యములైన ఓషధులను) వపతిచల్లవలెను. కృష్టేకృష్టమైన నేలయందు, ఓషధయఃఓషధులు, ప్రతితిష్ఠన్తి హిప్రతిష్ఠితము లగుచున్నవి కదా!

తాత్పర్యము: దున్నిన భూమియందు విత్తఁబడిన ఓషధులు ప్రతిష్ఠితము లగును. అనఁగా వేళ్లు నేలలోనికి బాగుగవ్యాపించి దృఢములుగా నుండును. కావున దున్నిన భూమియందు గ్రామ్యములయిన ఓషధులను చల్లవలెను. సప్త

గ్రామ్యాఃకృష్టే సప్తాఽఽరణ్యా అకృష్టే" అను కల్పసూత్రము ననుసరించి ఇచట "గ్రామ్యాన్" అనుపద మధ్యాహృత మైనది.

18. అర్థము: ప్రజాత్యై=ప్రకృష్టమైన ఉత్పత్తికొఱకు, అనుసితమ్=నాఁగటిచాలు ననుసరించి, వపతి=ఓషధులను చల్లవలెను.

తాత్పర్యము: బాగుగ మొలకలెత్తుటకై ఓషధులను నాఁగటిచాలు ననుసరించి చల్లవలెను. (నాఁగటిచాలులో పడిన విత్తనములు బాగుగ మొలక లెత్తును.)

19. అర్థము: ద్వాదశసు సీతాసు=పండ్రెండు నాఁగటిచాలులందు, వపతి=ఓషధులను చల్లవలెను. ద్వాదశ మాసాఃపండ్రెండు మాసములు, సంవత్సరఃఒక సంవత్సరము, (భవతి=అగుచున్నది). సంవత్సరేణైవ=సంవత్సరముచేతనే, అస్మై=ఈ యజమానునికొఱకు, అన్నమ్=అన్నమును, వచతి=పక్వముచేయుచున్నవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: పండ్రెండు నాఁగటిచాలులను దున్నవలెనని పూర్వము చెప్పఁబడినది. ఆ పండ్రెండు నాఁగటి చాలులందు ఓషధులను విత్తవలెను. పండ్రెండు మాసములు ఒక సంవత్సర మగును కావున సంవత్సరకాలము ఈ యజమానునికై అన్నము పక్వము చేసిన ట్లగును. (ఇచట అన్ని నాఁగటిచాలులందు బీజావాపము విధింపఁబడినది.)

20. అర్థము: అగ్నిచిత్=అగ్నిచయనకర్త, అనవరుద్ధస్య=నాగఁటి చాలులందు విత్తని ఓషధిసంబంధమైన అన్నమును, అశ్నీయాత్ యత్=భుజించినచో, (తదా=అప్పుడు), అవరుద్ధేన=నాఁగటి చాలునందు విత్తిన ఓషధి సంబంధమైన అన్నముతో, వ్యృద్ధ్యేత=వియుక్తుఁడగును. (అతఃఇందువలన), వనస్పతీనామ్=వృక్షములలో, ఫలగ్రహయఃయే=పుష్పము లేకుండ ఫలమును గ్రహించునట్టి ఉదుంబరాదులు ఏవి కలవో, అనవరుద్ధస్య=విత్తని ఓషధి సంబంధమైన అన్నముయొక్క, అవరుద్ధ్యై=ప్రాప్తికొఱకు, తానపి=ఆ ఉదుంబరాదులను కూడ, ఇధ్మే=ఇధ్మమునందు, (ప్రక్షిప్య=ఉంచి,) ప్రోక్షేత్=ప్రోక్షించవలెను.

తాత్పర్యము: అగ్నిచయనకర్త నాఁగటి చాలునందు విత్తఁబడని ధాన్య సంబంధమైన అన్నమును భుజించినచో, నాఁగటి చాలునందు విత్తఁబడిన ధాన్య సంబంధమయిన అన్నము కూడ లేనివాఁడగును. కావున విత్తఁబడని ధాన్యము కూడ విత్తఁబడిన దగుటకై పుష్పము లేకుండ ఫలములను గ్రహించునట్టి (పువ్వులు లేకుండ కాయలను కాయునట్టి) ఉదుంబరాదులను గూడ ఇధ్మముతోకూడఁ జేర్చి కట్టకట్టి దానిపైని ప్రోక్షణము చేయవలెను. అప్పు డీ అగ్నిచయనకర్తకు భక్ష్యజాత మంతయు లభ్య మగును.

21. అర్థము: దిగ్భ్యఃదిక్కులనుండి, లోష్టాన్=మంటిగడ్డలను, సమస్యతి=క్షేత్రమునందు కలుపవలెను. (తథా సతి=అట్లు కాఁగా,) దిశాం వీర్యమేవ=దిక్కులయొక్క సామర్థ్యమునే, అవరుధ్య=పొంది, దిశామ్=దిక్కులయొక్క, వీర్యే=సామర్థ్యమునందు, అగ్నిం చినుతే=అగ్నిచయనము చేసినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: భూమిని దున్నుసమయమున భూమికి వెలుపల పడిన మట్టిగడ్డలను "మా నో హిగ్ంసి జ్జనితా" ఇత్యాదులయిన నాలుగు మంత్రములను (కాం 4 ప్ర 2 అను 7) పఠించుచు దున్నుచున్న భూమియందు వడవేయవలెను. అనఁగా అగ్నిచయనము చేయుటకై నిర్దిష్టమైన భూమిని అగ్నిచయనకర్త నాఁగలిచే దున్నవలెను. దున్నునపుడు ఆ పరిమితమైన భూమికి వెలుపల నలుదిక్కులందు పడిన మంటి గడ్డలను తీసి ఆ దున్నుటచే భూమియందు వేయవలెను. ఇట్లు చేసిన చయనకర్త దిక్కుల సామర్థ్యమునే పొంది ఆ దిక్కుల సామర్థ్యమునందు అగ్నిచయనము చేసినవాఁడగును.

22. అర్థము: (అగ్నిచిత్=అగ్నిచయనకర్త) యమ్=ఎవనిని, ద్విష్యాత్=ద్వేషించునో, సః=ఆ ద్వేషింపఁబడినవాఁడు, యత్ర=ఎచ్చట, స్యాత్=ఉండునో, "ఇషమూర్జ మహమిత ఆదదే" ఇతి, ఇతః=ఈ ద్వేషింపఁబడిన యతఁడుండునట్టి ప్రదేశమునుండి, అహమ్=నేను (అగ్నిచయనకర్త), ఇషమ్=అన్నరూప మయినదియు, ఊర్జమ్=రసరూప మైనదియునగు లోష్టమును, ఆదదే=తీసికొనుచున్నాను, ఇతి=అను నర్థము గల ఈ మంత్రముచేత 'తస్యైదిశః=ఆ దిక్కునుండి' లోష్టమ్=మంటిగడ్డను, ఆహరేత్=తీసికొనవలెను. (తథా సతి=అట్లు కాఁగా, ఏషః=ఈ యజమానుఁడు, తస్యై దిశః=ఆ దిక్కునుండి, (తదీయమ్=ఆద్వేష్యుని సంబంధమైన) ఇషమ్=అన్నమును, ఊర్జమ్=బలరూప రసమును, అవరున్ధే ఏవ=నిశ్చయముగ పొందుచున్నాఁడు. (స్వీకృతేసతి=స్వీకరించఁబడిన దగుచుండఁగా) తస్యాం దిశి=ఆ దిక్కునందు, యః=ఏ ద్వేష్యుడు, భవతి=ఉంటున్నాఁడో, సః=ఆ శత్రువు, క్షోధుకః=ఆఁకలిగొన్నవాఁడు (అన్నరహితుఁడు), భవతి=అగుచున్నాఁడు.

తాత్పర్యము: అగ్నిచయనకర్త ద్వేషించిన యతఁడు ఏదిక్కునం దుండునో, ఆ దిక్కు నుండి 'ఇషమూర్జ' మిత్యాది మంత్రమును పఠించుచు మట్టిగడ్డను తీసికొనవలెను. ఇట్లు తీసికొనినచో ఆ శత్రు సంబంధమైన అన్నమును బలరూప రసమును తీసికొనినవాఁ డగును. అప్పు డా దిక్కునందున్న శత్రువు ఆఁకలిగొన్నవాఁడు (అన్నరహితుఁడు) అగును.

23. అర్థము: ఉత్తరవేదిమ్=(పూర్వోక్త భూమియందు) ఉత్తరవేదిని, ఉపవపతి=చేయవలెను. ఉత్తరవేద్యామ్=(ఆ) ఉత్తరవేదియందు, (పశ్చాత్=వెనుక భాగమున,) అగ్నిః=చీయతే హి=నిరతాగ్ని ఉంచఁబడుచున్నది కదా! అథో=మఱియు, పశవః వై=పశువులే, ఉత్తరవేదిః=ఉత్తరవేది. (తథా సతి=అట్లు కాఁగా, యజమానః=యజమానుఁడు) పశూన్=పశువులను, అవరున్ధే ఏవ=నిశ్చయముగ పొందుచున్నాఁడు. అథో=మఱియు, (ఉత్తరవేదిః=ఉత్తరవేది,) యజ్ఞవరుషః=యజ్ఞావయవమునకు, అనంతరిత్యై=అంతరాయము లేకుండుటకై, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: అగ్నిచయనకర్త అగ్నిచయనమునకై దున్నిన భూమియందు ఉత్తరవేదిని నిర్మించవలెను. అగ్నిచయనకర్త ఉత్తరవేదియందు నిరతాగ్ని నుంచుకొనును కదా! ఉత్తరవేదికి సమీపముననున్న యూపస్తంభము లందు యజ్ఞపశువులను బంధించియుందురు కావున పశువులే ఉత్తరవేది యనఁబడుచున్నది. ఈ ఉత్తరవేది నిర్మాణమువలన చయనకర్తకు పశుప్రాప్తి కలుగును. మఱియు ఈ యుత్తరవేదివలన యజ్ఞావయవమునకు అంతరాయము కలుగదు.

పంచమానువాకము సమాప్తము

———

## అథ పఞ్చమకాణ్డే ద్వితీయ ప్రపాఠకే షష్ఠోఽనువాకః।

మూలము: [1]అగ్నే తవ శ్రవో వయ ఇతి సికతా ని వపత్యేతద్వా అగ్నే ర్వైశ్వానరస్య సూత్తగ్ం సూక్తేనైవ వైశ్వానరమవ రున్ధే [2]షడ్భిర్ని వపతి షడ్వా ఋతవః సంవత్సరః సంవత్సరోఽగ్ని ర్వైశ్వానరః సాక్షాదేవ వైశ్వానరమవ రున్ధే [3]సముద్రం వై నామైతచ్ఛన్దః సముద్రమను ప్రజాః ప్ర జాయన్తే యదేతేన సికతా ని వపతి ప్రజానాం ప్రజననాయే[4]న్ద్రః (౧)వృత్రాయ వజ్రం ప్రాహరత్స త్రేధా వ్యభవత్ప్ల[5]స్తీయగ్ం రథ స్తృతీయం యూప స్తృతీయం యోఽన్తఃశరా అశీర్యన్త తా శర్కరా అభవ న్తచ్ఛర్కరాణాగ్ం శర్కరత్వం వజ్రో వై శర్కరాః పశురగ్ని ర్యచ్ఛర్కరాభిరగ్నిం పరిమినోతి వజ్రేణైవాస్మై పశూన్పరి గృహ్ణాతి తస్మాద్వజ్రేణ పశవః పరి గృహీతా స్తస్త్రిత్సేయా నస్థేయనో నోప హరతే [6]త్రిపవ్తాభిః పశుకామస్య (౨)పరి మినుయాత్ప్ర త్తై వైష్ణవ్యాః ప్రాణాః ప్రాణాః పశవః ప్రాణైరేవాస్మై పశూనవ రున్ధే [7]త్రిణవాభి ర్భృత్య వ్యవత స్త్రివృతమేవ వజ్రగ్ం సంభృత్య భ్రాతృవ్యాయ ప్ర హరతి స్తృత్యా [8]అపరిమితాభిః పరి మినుయా దపరిమితస్యావరుద్ధ్యై [9]యం కామయేతావశుః స్యాదిత్యపరిమిత్య తస్య శర్కరాః సికతా వ్యూహే దపరిగృహీత ఏవాస్య విషూచినగ్ం రేతః పరా సిఞ్చత్యవశురేవ భవతి (౩) యం కామయేత పశుమాన్స్యాదితి పరిమిత్య తస్య శర్కరాః సికతా వ్యూహే త్పరిగృహీత ఏవాస్మై సమీచినగ్ం రేతః సిఞ్చతి పశుమానేవ భవతి [10]సౌమ్యా వ్యూహతి సోమో వై రేతోధా

రేత ఏవ తద్ధాతి [10]గాయత్రియా బ్రాహ్మణస్య గాయత్రో హి బ్రాహ్మణ స్త్రిష్టుభా రాజన్యస్య త్రైష్టుభో హి రాజన్యః [11]శంయుం బార్హస్పత్యం మేధో నోపానమత్పోఽగ్నిం ప్రావిశత్ (4) సోఽగ్నేః కృష్ణో రూపం కృత్వోదాయత సోఽశ్వం ప్రావిశత్పోఽశ్వస్యావాన్తరశఫోఽభవ ద్యదశ్వ మాక్రమయతి య ఏవ మేధోఽశ్వం ప్రావిశ త్తమేవావ రున్ధే [12]ప్రజాపతినాఽగ్నిశ్చే తవ్య ఇత్యాహుః ప్రాజాపత్యోఽశ్వో యదశ్వ మాక్రమయతి ప్రజాపతినైవాగ్నిం చినుతే [13]వుష్కరపర్ణముప దధాతి యోనిర్వా అగ్నేః వుష్కరపర్ణగ్ం సయోనిమేవాగ్నిం చినుతే[14]ఽపాం పృష్ఠమసీత్యుప దధాత్యపాం వా ఏతత్పృష్ఠం యత్పుష్కరపర్ణగ్ం రూపేణైవైన దుపదధాతి॥ ౩॥

(ఇన్ద్రః వశుకామస్య భవత్యవిశత్పయోనిం విగ్ంశతిశ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం వళ్చమాష్టకే ద్వితీయప్రపాఠకే షష్ఠోఽనువాకః॥ ౬॥

## వేదార్థదీపిక

అవతారిక: పంచమానువాకమునందు క్షేత్ర కర్షణము చెప్పఁబడినది. ఈ షష్ఠానువాకమునందు సికతాది వాపము (దున్నినభూమి యందు సికతాదుల నుంచుట) చెప్పఁబడుచున్నది.

1. అర్థము: (అగ్నిచయనకర్తా-అగ్నిచయనము చేయు యజమానుఁడు,) "అగ్నే తవ శ్రవో వయః" ఇతి-'అగ్నే తవేత్యాది సూక్తముచేత, సికతాః-ఇసుకను, (సికతా శబ్దము నిత్యబహువచనము స్త్రీలింగము) నివపతి-(దున్నిన అగ్నిచయన క్షేత్రమునందు,) చల్లవలయును. ఏతత్ వై-అగ్నే తవేత్యాది షడృచాత్మకమేఁ వైశ్వానరాగ్ని సంబంధమైన, సూక్తమ్-సూక్తము. సూక్తేనైవ-(ఈ) సూక్తముచేతనే, (యజమానఃయజమానుఁడు,) వైశ్వానరమ్-వైశ్వానరాగ్నిని, అవరున్ధే-పొందుచున్నాఁడు.

తాత్పర్యము: అగ్నిచయనము చేయుటకు యోగ్యమైన క్షేత్రమును దున్నవలయునని ఇదివఱలో చెప్పఁబడినది. ఆ దున్నిన క్షేత్రమునందు యజమానుఁడు (చతుర్థకాండము ద్వితీయ ప్రపాఠకము సప్తమానువాకము నందలి) "అగ్నే తవ శ్రవో వయః" ఇత్యాది షడృచాత్మక సూక్తమును పఠించుచు ఇసుకను చల్లవలెను. ఈ షడృచాత్మక సూక్తము వైశ్వానరాగ్ని సంబంధ మైనది. కావున ఈ విధముగఁ జేసిన యజమానుఁడు వైశ్వానరాగ్నిని పొందును. వైశ్వానరాగ్నియొక్క అనుగ్రహమునకు పాత్రుఁ డగునని భావము. వైశ్వానరాగ్ని సర్వ మనుష్య ప్రియుఁడు.

2. అర్థము: షడ్భిః=ఆఱు ఋక్కులచేత, నివపతి=(ఇసుకను) ఉంచవలెను. షట్ ఋతవః=ఆఱు ఋతువులు, సంవత్సరః వై=సంవత్సరము కదా: అగ్నిః వైశ్వానరః=వైశ్వానరాగ్ని=సంవత్సరః=సంవత్సరస్వరూపుఁడు. (తథా సతి=అట్లు కాఁగా, యజమానః=యజమానుఁడు) సాక్షాద్దేవ=ప్రత్యక్షముగనే, వైశ్వానరమ్=వైశ్వానరాగ్నిని, అవరుద్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వోక్త సూక్తగత ఋక్కులు ఆఱు. ఆఱు ఋతువులు ఒక సంవత్సరము. "సంవత్సరమభ్యం భూత్వా" ఇత్యాధియందు అగ్నిని ఉఖాపాత్రమందు సంవత్సరకాల ముండునట్లుగాఁ జెప్పుటచే. అగ్నికి సంవత్సర రూపత్వము వర్ణింపఁబడినది. ఈ సంవత్సర సౌమ్యముచే యజమానుఁడు షడృచాత్మక సూక్తమును పఠించుచు క్షేత్రమునందు ఇసుకను ఉంచుటచే నిశ్చయముగ సంవత్సరకాలములో వైశ్వానరాగ్నిని పొందును.

3. అర్థము: ఏతత్ ఛన్దః=ఈ పూర్వోక్త షడృచాత్మక సూక్త ఛందస్సు, సముద్రం వై=సముద్ర స్వరూపమే. ఏతేన=సముద్ర స్వరూపమైన ఛందస్సు కల ఈ షడృచాత్మక సూక్తముచేత, సికతాః=ఇసుకను, నివపతి యత్=(అగ్నిచయన క్షేత్రమునందు) ఉంచినచో, (తదా=అప్పుడు,) సముద్రమను=సముద్రము ననుసరించి, ప్రజాః=ప్రజలు, ప్రజాయన్తే=ప్రకర్షముగ పుట్టుదురు.

తాత్పర్యము: పూర్వోక్తమైన షడృచాత్మక సూక్తగత ఛందస్సు సముద్ర స్వరూప మైనదియే. సముద్రము బహుళముగ నుండు విధముగ ఛందస్సు కూడ బహువిధమైనది కావున ఛందస్సునకు సముద్ర రూపత్వము వర్ణింపఁబడినది. ఇట్టి ఛందస్సు గల సూక్తము మచ్చరించుచు అగ్నిచయన క్షేత్రమునందు ఇసుకను ఉంచినచో బహులమైన సముద్రము ననుసరించి బహువిధములుగ ప్రజలు పుట్టుదురు. సూక్తగత షడృక్కులలో ప్రథమ చతుర్థ ఋక్కులు మధ్యమ పాదములలో ఏకాదశాక్షరము లుండుటచేత 'విస్తారవంక్తి' ఛందస్సు కలవి. ద్వితీయ తృతీయ ఋక్కులు ప్రథమ తృతీయ పాదములలో ద్వాదశాక్షరము లుండుటచే 'పదపంక్తి' ఛందస్సు కలవి. పంచమ షష్ఠ ఋక్కులు చతుర్థ పాదమునందు ఎనిమి దక్షరము లుండుటచే జ్యోతిశ్ఛందస్సు కలవి. ఈ విధముగ ద్వితీయ తృతీయ ఋక్కులు, ప్రథమ చతుర్థ ఋక్కులు, పంచమ షష్ఠ ఋక్కులు వరస్పర విలక్షణాక్షర సంఖ్యాకము లగుటచే విభిన్న ఛందస్సులు కలవిగా నుండుటవలన ఏత ష్షడృచాత్మక సూక్తము బహుళమైనది. కావున ఈ సూక్తము సముద్ర రూపముగా వర్ణింపఁబడినది.

4. అర్థము: ఇన్ద్రాయ=ఇంద్రుడు, వృత్రాయ=వృత్రాసురునికొఱకు, వజ్రమ్=వజ్రాయుధమును, ప్రాహరత్=పంపెను. సః=ఆ వజ్రాయుధము, త్రేధా=మూఁడు విధములుగా, వ్యభవత్=విఱిగిపోయెను. తృతీయమ్=(ఆ మూఁడు భాగములలో ఒక) మూఁడవ భాగము, స్ఫ్యః=స్ఫ్యము' అను ఖడ్గవిశేషము, (అభవత్=అయినది.) తృతీయమ్=ఒక మూఁడవ భాగము, రథః=రథము, (అభవత్=అయినది.) తృతీయమ్=ఒక మూఁడవ భాగము, యూపః=యూప స్తంభము (అభవత్=అయినది.) అన్తః శరాః యే=లోపలి అవయవములు ఏవి, అశీర్యన్త=నలిగినవో, తాః శర్కరాః=అవి గులకఱాలుగా, అభవన్=అయినవి. తత్=అందువలన, శర్కరాణామ్=గులకఱాలకు, శర్కరత్వమ్=శర్కర అను పేరు, నిష్పన్నమ్=నిష్పన్న మైనది. వజ్రః వై=వజ్రాయుధమే, శర్కరాః=గులకఱాయి. పశవః=పశువు, అగ్నిః=అగ్ని స్వరూపము. శర్కరాభిః=గులకఱాలచే, అగ్నిమ్=అగ్నిని, పరిమినోతి యత్=పరిశ్రయణము చేసినచో, (అగ్నిస్థానమునందు గులకఱాలను పఱచినచో) అస్మై=ఈ యజమానునికొఱకు (అధ్వర్యుః=అధ్వర్యుఁడు) వజ్రేణైవ=వజ్రాయుధముచేతనే, పశూన్=పశువులను, పరిగృహ్ణాతి=అంతటను స్వీకరించుచున్నవాఁ డగుచున్నాఁడు తస్మాత్=ఆ కారణమువలన, వజ్రేణ=వజ్ర సమానమైన హస్తముచే, (పాశము లేకుండఁగనే) పశవః=పశువులు, పరిగృహీతాః=అంతటను గ్రహింపఁబడిన వగుచున్నవి. తస్మాత్=ఆ కారణమువలన, స్థేయాన్=అతిప్రబలుఁడైన పురుషుఁడు, అస్థేయసః=దుర్బల పురుషులను, నోపహరతే=ఆశయించుట లేదు.

తాత్పర్యము: పూర్వము ఇంద్రుడు వృత్రాసురుని వజ్రాయుధముతో కొట్టెను. ఆ వజ్రము కఠినమైన వృత్రుని శరీరమును తాకి మూడు ముక్కలుగా అయినది. ఆ మూడు భాగములలో ఒక భాగము 'స్ఫ్య' మను ఆయుధ మైనది. ఇంకొక భాగము రథముగా అయినది. మఱియొక భాగము యూపముగా అయినది చితికిపోయిన వజ్రాయుధపు లోవలి అవయవములు గులకఱాలుగా అయినవి. 'శర్యైఃక్రియన్తే ఇతి శర్కరాః' అను వ్యుత్పత్తిచే గులకఱాలకు 'శర్కర' అను పేరు ఏర్పడినది. వజ్రాయుధమే గులకఱాయి. అగ్ని పశుసాధన మగుటచే పశు స్వరూపము. కావున అగ్నిప్రదేశమునందు గులకఱాలను పఱచవలెను. అట్లు చేసినచో అధ్వర్యుడు వజ్రాయుధ (సాధన)ముచే ఈ యజమానునికొఱకు పశువులను స్వీకరించుచున్నవాడగుచున్నాడు. ఆ కారణమువలన లోకమునందు మనుష్యులు వజ్ర సమానమైన హస్తముచే (పాశాది సాధనములు లేకుండగనే) పశువులను పట్టుకొనుచున్నారు. ఇచట అగ్నికి దృఢత్వ విషయమున శర్కరాపేక్ష కలదు కాని, శర్కరకు అగ్న్యపేక్ష లేదు. కనుక అతి ప్రబలుడైన పురుషుడు అత్యంత దుర్బలుడైన పురుషుని ఆశ్రయించుట లేదు.

5. అర్థము: పశుకామస్య-పశువులను కోరునట్టి యజమానుని నిమిత్తము, (అధ్వర్యుఃఅధ్వర్యుడు,) త్రిసప్తాభిఃమూడు సప్తకములు గల గులకఱాలచేత, పరిమినుయాత్=అంతటను స్థాపనము చేయవలెను. శీర్షణ్యాఃప్రాణాఃశిరోగత ప్రాణములు, సప్త వై=సప్తసంఖ్యాకములే. పశవఃపశువులు, ప్రాణాఃశిరోగత సప్తచ్ఛిద్రస్థ ప్రాణ యుక్తములు. (ఏవం సతి=ఇట్లు కాగా, అధ్వర్యుఃఅధ్వర్యుడు,) అప్యై=ఈ యజమానునికొఱకు, ప్రాణై రేవ (యుక్తాన్) పశూన్=ప్రాణములతోనే ఉన్న పశువులను, అవరున్ధే=పొందుచున్నాడు.

తాత్పర్యము: పశుకాముడైన యజమానుని నిమిత్తము అధ్వర్యుడు, ఏడేసి గులకఱాలను మూడు పర్యాయములు దున్నిన అగ్నిచయన క్షేత్రమునందు పఱచవలెను. శిరస్సునందలి ఏడు రంధ్రములందు ప్రాణములు సంచరించుటచే శిరోగత ప్రాణములు సప్తసంఖ్యాకములని వ్యవహరింపబడుచున్నవి. ఇచట సప్తసంఖ్యచే శిరోగత ఛ్ఛిద్ర స్థిత ప్రాణములు స్మరింపబడుచున్నవి. కావున ఇట్లు ఏడేసి ఱాలను మూడు మారులు అగ్నిచయన క్షేత్రమునందు వఱచిన అధ్వర్యుడు ప్రాణములతోడ గూడియున్న పశువులను యజమానుని కొఱకు సంపాదించినవాడగుచున్నాడు.

6. అర్థము: ఖాతృవ్యవతఃశత్రువులు గల యజమానుని నిమిత్తము, (అధ్వర్యుఃఅధ్వర్యుడు) త్రిణవాభిఃఇరువది యేడు గులకఱాలచేత, పరిమినుయాత్=అంతటను పరిమితిగా స్థాపనము చేయవలెను. (ఏవం సతి=ఇట్లు కాగా, అధ్వర్యుఃఅధ్వర్యుడు,) త్రివృతమేవ=త్రివృత్స్తోమమునే, వజ్రమ్=వజ్రాయుధముగా, సంభృత్య=సంపాదించి, ఖాతృవ్యాయ స్తృత్యై=శత్రుసంహారమునకై, ప్రహరతి=ప్రహారము చేసినవాడగుచున్నాడు.

తాత్పర్యము: అధ్వర్యుడు శత్రువులు కలిగియున్న యజమానుని నిమిత్తము అగ్నిచయన ప్రదేశమునందు తొమ్మిదేసి గులకఱాలను మూడు పర్యాయములు పఱచవలెను. ఇట్లు చేసిన అధ్వర్యుడు సప్తవింశతి సంఖ్యాకమైన త్రివృత్స్తోమమునే వజ్రాయుధముగ సంపాదించి శత్రుసంహారమునకై ప్రయోగించినవాడగుచున్నాడు. 'త్రిణవ' సంఖ్యచే సప్తవింశతి సంఖ్యాక ఋక్స్వరూపమైన త్రివృత్స్తోమము స్మరింపబడుచున్నది.

7. అర్థము: (అథవా=లేదా,) అపరిమితాభిఃసంఖ్యాపరిమితి లేని అనేకములైన గులకఱాలచే, పరిమినుయాత్=స్థాపనము చేయవలెను. (ఏతత్=ఈ స్థాపనము,) అపరిమితస్య=పరిమితి లేని సంపదయొక్క, అవరుద్ధ్యై=సంప్రాప్తి కొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: అపరిమిత లాభమునకై సంఖ్య పరిమితి లేని గులకఱాలను వఱచవలెను. ఇట్లు చేసినచో అపరిమిత లాభము కలుగును.

8. అర్థము: (అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) యమ్-ఏ యజమానుని గూర్చి, అపశుఃపశురహితుఁడు, స్యాత్ ఇతి-అగుఁగాక అని, కామయేత-కోరునో, తస్య-ఆ యజమానుని నిమిత్తము, శర్కరాఃగులకఱాళ్లను, అపరిమిత్య-పఱచకుండ, సికతాఃఇసుకను, వ్యూహేత్-చల్లవలెను. (తథా సతి-అట్లు కాఁగా) అపరిగృహీతే ఏవ-ఱాళ్లుపఱచని ప్రదేశమునందే, అస్య=ఈ యజమానునియొక్క, రేతఃవీర్యమును, విషూచీనమ్-వివిధమగునట్లుగా, వరాసిఞ్చతి=స్థలనమగునట్లు చేయును. (నశింవఁజేయును,) తదా-అప్పుడు, సఃఆ యజమానుఁడు, అపశురేవ-పశు రహితుఁడే, భవతి-అగుచున్నాఁడు. పశుమాన్-స్యాత్ ఇతి-పశుమంతుఁడు అగుఁగాక యని, యమ్-ఏ యజమాను నుద్దేశించి, కామయేత-కోరునో, తస్య=ఆ యజమాను నుద్దేశించి, శర్కరాఃగులక ఱాళ్లమ, పరిమిత్య-అంతటను పఱచి, సికతాఃఇసుకను, వ్యూహేత్=చల్లవలెను (తథాసతి-అట్లుకాఁగా· (అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) అస్మై-ఈ యజమానునికొఱకు, రేతఃవీర్యమును, సమిచీనమ్=సమీచీనముగ (వివిధము కాకుండ), సిఞ్చతి-స్థలనమగునట్లు చేయును. (తదా-అప్పుడు, యజమానఃయజమానుఁడు,) పశుమానేవ-పశుమంతుఁడే, భవతి-అగుచున్నాఁడు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు ఏ యజమానుఁడు పశు రహితుఁడు కావలయునని కోరునో, అట్టి యజమాని నిమిత్తము ఆ యధ్వర్యుఁడు అగ్నిచయన ప్రదేశమునందు గులకఱాళ్లను పఱచకుండఁగ ఇసుకను చల్లవలెను. అట్లు చేసినచో ఆ యజమాని వీర్యమును వివిధముగ స్థలన మగునట్లు నశింవఁజేసినవాఁ డగును. అప్పుడు యజమానుఁడు పశురహితుఁడే యగును. అధ్వర్యుఁడు ఏ యజమానుఁడు పశువులు కలవాఁడు కావలెనని కోరునో, ఆ యజమానుని నిమిత్తము గులకఱాళ్లను పఱచి పిమ్మట ఇసుకను చల్లవలెను. అట్లు చేసినచో ఆ యజమాని వీర్యమును సమీచీనముగ స్థలన మగునట్లు చేసినవాఁ డగుచున్నాఁడు. అప్పుడు యజమానుఁడు పశువులు కలవాఁ డగును. ఇచట అన్వయ వ్యతిరేకములచే శర్కరా పరిశ్రయణ పూర్వకముగ సికతా వ్యూహనము చేయవలెనని చెప్పఁబడినది. అనఁగా అగ్నిచయనమునకై దున్నిన ప్రదేశమునందు గులకఱాళ్లను పఱచి పిమ్మట ఇసుకను చల్లవలెనన తాత్పర్యార్థము.

9. అర్థము: సౌమ్యా-సోమదేవతాక ఋగ్ద్వయమునచేత, వ్యూహతి-ఇసుకను చల్లవలెను. సోమఃఏవ-సోమదేవతయే రేతోధాఃరేతస్సును ధరింవఁజేయునది. తత్-అందువలన, రేతఃరేతస్సును, (యజమానఃయజమానుఁడు,) దధాతి ఏవ-నిశ్చయముగ ధరింవఁజేయుచున్నాఁడు.

తాత్పర్యము: "ఆప్యాయస్వ సమేతు తే, విశ్వతఃసోమ వృష్టియమ్" అను ఋక్కునందు సోమదేవతా వాచక సోమపదము కలదు. "సం తే పయాగ్ంసి ఆప్యాయమానో అమృతాయ సోమ" అను ఋక్కునందుఁ గూడ సోమదేవతా వాచక సోమవదము కలదు. కావున ఈ ఋగ్ద్వయము సౌమి యనఁబడును. అధ్వర్యుఁడు ఈ ఋగ్ద్వయము నుచ్చరించుచు పూర్వోక్త క్షేత్రమునందు ఇసుకను చల్లవలెను. (దున్నిన క్షేత్రమునందు ఇసుక మంచ వలెనని 1,2,3 మంత్రములందుఁ జెప్పఁబడినది. ఒకచోట నుంచిన ఇసుకము ఈ సౌమీ ఋగ్ద్వయము నుచ్చరించుచు క్షేత్రమునం దంతటను చల్లవలెనని భావము.

10. అర్థము: బ్రాహ్మణస్య-బ్రాహ్మణుఁడైన యఁమానుని నిమిత్తము, (అధ్వర్యుఃఅధ్వర్యుఁడు) గాయత్రియా-గాయత్రీచ్ఛందస్సు కల "ఆప్యాయస్వ సమేతు తే" అను ఋక్కుచేత, వ్యూహతి-ఇసుకను చల్లవలెను. బ్రాహ్మణఃబ్రాహ్మణుఁడు, గాయత్రఃహి-గాయతీచ్ఛందోభిమాని దేవత దేవతగాఁగలవాఁడు కదాఃి. రాజన్యస్య-క్షత్త్రియుఁడైన యజమాని నిమిత్తము, త్రైష్టుభా-త్రిష్టుప్ ఛందస్సు కల "సం తే పయాగ్ంసి" అను ఋక్కుచేత వ్యూహతి-ఇసుకను చల్లవలెను. రాజన్యఃక్షత్త్రియుఁడు, త్రైష్టుభఃహి-త్రిష్టుప్ ఛన్దోభిమాని దేవత దేవతగాఁ గలవాఁడు కదాఃి

తాత్పర్యము: (పూర్వ మంత్రమునందు సౌమీ ఋగ్వినియోగము సామాన్యాకారముగఁ జెప్పఁబడినది. ఇచట పురుష భేదముచే వ్యవస్థ చేయఁబడినది.) అగ్నిచయనము చేయు యజమానుఁడు బ్రాహ్మణుఁడైనచో అతని

నిమిత్తము అధ్వర్యుఁడు పూర్వోక్త ఋగ్వ్యయమునందు మొదటిదైన "ఆప్యాయస్వ సమేతు తే" అను గాయత్రీచ్ఛందస్కమైన ఋక్కును వఠించుచు ఇసుకను చల్లవలెను. యజమానుఁడు క్షత్త్రియుఁడైనచో అతని నిమిత్తము "సం తే పయాగ్ంసి" అను త్రిష్టుప్ ఛందస్కమైన ఋక్కు నుచ్చరించుచు పూర్వోక్త క్షేత్రమునందు ఇసుకను చల్లవలెను.

11. అర్థము: శంయుమ్=శంయువను పేరు గల, బార్హస్పత్యమ్=బృహస్పతి కుమారుని, మేధఃయజ్ఞపురుషుఁడు, నోపానమత్=పొందలేదు. సఃఆ యజ్ఞపురుషుఁడు, అగ్నిమ్=అగ్నిని, ప్రావిశత్=ప్రవేశించెను. సఃఆ యజ్ఞపురుషుఁడు, కృష్ణఃకృష్ణమృగమై, రూపం కృత్వా=ఆ కృష్ణమృగ రూపమును (సంపూర్ణముగ) చేసి, అగ్నేః=అగ్నినుండి, ఉదాయత=ఎగిరిపోయెను. సఃఆ యజ్ఞపురుఁడు, అశ్వమ్=గుఱ్ఱమును, ప్రావిశత్=ప్రవేశించెను. సఃఆ యజ్ఞపురుషుఁడు, అశ్వస్య=గుఱ్ఱముయొక్క, అవాంతరశఫఃప్రధానమైన గొరిసెలో నున్న అవాంతరపు గొరిసెగా, అభవత్=ఆయెను. అశ్వమ్=గుఱ్ఱమును, ఆక్రమయతి యత్=(పూర్వోక్త క్షేత్రమునందు) ఆక్రమింపఁజేసినచో, యఃమేధఃఏవ=ఏ యజ్ఞపురుషుఁడే, అశ్వమ్=గుఱ్ఱమును, ప్రావిశత్=ప్రవేశించెనో, (యజమానఃయజమానుఁడు,) తమేవ=ఆ యజ్ఞపురుషునే, అవరున్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వము బృహస్పతి కుమారుఁడైన శంయువను నతఁడు యజ్ఞమును చేసెను కాని, కారణాంతరమువలన యజ్ఞపురుషుని పొందలేకపోయెను. (యజ్ఞపురుషుఁ డతని ననుగ్రహించలేదని భావము.) అప్పు డా యజ్ఞపురుషుఁడు అచట అంతర్ధానము చెంది అగ్నిలో ప్రవేశించెను. శంయువు యజ్ఞపురుషు నన్వేషించుచు అగ్నియొద్దకు రాఁగా, యజ్ఞపురుషుఁడు కృష్ణమృగరూపమును ధరించి అగ్నిదగ్గరనుండి వరుగిడుచు పోయి అశ్వముయొక్క కాలిగొరిసెలోని చిన్నగొరిసెగా ఆయెను. దున్ని యిసుకను చల్లిన అగ్నిచయన ప్రదేశమునందు అశ్వమును ఆక్రమింపఁజేసినచో యజమానుఁడు అశ్వములో ప్రవేశించిన యజ్ఞపురుషునే పొందును. కావున ఆ ప్రదేశమునం దశ్వమును ఆక్రమింపఁజేయవలెను.

12. అర్థము: ప్రజాపతినా అగ్నిఃచేతవ్యఃఇతి=ప్రజాపతిచే అగ్ని చయనము చేయఁదగినదని, ఆహుఃఅభిజ్ఞులు పలికిరి. అశ్వఃఅశ్వము, ప్రాజాపత్యఃప్రజాపతి దేవతాకము. అశ్వమ్=గుఱ్ఱమును, ఆక్రమయతి యత్=అగ్ని చయన ప్రదేశమునందు ఆక్రమింపఁజేసినచో, (యజమానఃయజమానుఁడు,) ప్రజాపతినైవ=ప్రజాపతిచేతనే, అగ్నిం చినుతే=అగ్నిచయనము చేయించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: ప్రజాపతిచే అగ్నిచయనము చేయఁదగినదని అభిజ్ఞులు చెప్పిరి. అశ్వము ప్రాజాపత్యము కావున అశ్వమును అగ్నిచయన ప్రదేశమునందు ఆక్రమింపఁజేసినచో ప్రజాపతియే అగ్నిచయనము చేసిన ట్లగును.

13. అర్థము: పుష్కరపర్ణమ్=తామరాకును, ఉపదధాతి=(అశ్వపాదమునందు,) ఉంచవలెను. పుష్కరపర్ణమ్=తామరాకు, అగ్నేః=అగ్నికి, యోనిఃవై=స్థానమె. (కారణమే). తథా సతి=ఐట్లు కాఁగా), సయోనిమేవ అగ్నిం చినుతే=స్థాన సహితాగ్నిచయనమే చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: అగ్నిచయనకర్త గుఱ్ఱము పాదమునందు తామరాకును (ఉత్తానముగా) ఉంచవలెను. "త్వామగ్నే పుష్కరాదధర్వా నిరమన్థత" అనుశ్రుతియందు అగ్నికి పుష్కరము యోనియని చెప్పఁబడుటవలన అగ్నిచయనకర్త అగ్నియోనియైన పుష్కరపర్ణముతో కూడిన అగ్నిని చయనము చేసినవాఁ డగుచున్నాఁడు.

14. అర్థము: (యజమానఃయజమానుఁడు,) "అపాం పృష్ఠమసీతి"–"అపాం పృష్ఠమసి" ఇత్యాది మంత్రముచేత, ఉపదధాతిఅశ్వపాదమునందు పుష్కరపర్ణము ఉంచవలెను. పుష్కరపర్ణం యత్=తామరాకు ఏది కలదో,

ఏతత్-ఇది, అపామ్-ఉదకములకు, పృష్ఠం-వై-పృష్ఠమువలె ఉపరిభాగవర్తియే. ఏవం సతి-ఇట్లు కాగా, రూపేణైవ-అను రూపమంత్రముచేతనే, ఏనత్-ఈ పుష్కరపర్ణమును, ఉపదధాతి-ఉంచుచున్నాడు.

తాత్పర్యము: అగ్నిచయనకర్త "అపాం పృష్ఠమసి" ఇత్యాది మంత్రమును పఠించుచు అశ్వపాదమునందు తామరాకు నుంచవలెను. ఇట్లు చేసిన యజమానుడు అనురూపమంత్రముచేతనే తామరాకును అశ్వపాదమునందుంచిన ట్లగును. పుష్కరపర్ణము ఉదకములకు పృష్ఠమువలె ఉపరిభాగమునందే ఉండును. అగ్నిచయనకర్త వద్ద వ్రతోపధానము చేయునపుడు "అపాం పృష్ఠమసి" ఇత్యాది మంత్రము పఠించవలెనని ఇచట మంత్ర వినియోగము చెప్పబడినది.

షష్ఠానువాకము సమాప్తము

## అథ పఞ్చమకాణ్డే ద్వితీయ ప్రపాఠకే సప్తమోఽనువాకః।

మూలము: [1]బ్రహ్మ జజ్ఞానమితి రుక్మముప దధాతి బ్రహ్మముఖా వై ప్రజాపతిః ప్రజా అసృజత బ్రహ్మ
ముఖా ఏవ తత్ప్రజా యజమానః సృజతే [2]బ్రహ్మ జజ్ఞాన మిత్యాహ తస్మా ద్బ్రహ్మణో
ముఖ్యో [3]ముఖ్యో భవతి య ఏవం వేద [4]బ్రహ్మవాదినో వదన్తి న పృథివ్యాం నాన్తరిక్షేన దివ్యగ్ని
శ్చేతవ్య ఇతి యత్పృథివ్యాం చినుత పృథివీగ్ం శుచాఽర్పయే నౌషధయో న వనస్పతయః
(౧)ప్ర జాయేర న్యదన్తరిక్షే చినుతాన్తరిక్షగ్ం శుచాఽర్పయేన్న వయాగ్ంసి ప్రజాయేర
న్యద్దివి చినుత దివగ్ం శుచాఽర్పయేన్న పరస్యా వర్షేద్రుక్మముప దధాత్యమృతం వై హిరణ్య
మమృత ఏవాగ్నిం చినుతే ప్రజాత్యై [5]హిరణ్మయం పురుషముప దధాతి యజమానలోకస్య
విధృత్యై యదిష్టకాయా అతృణ్ణ మనూపదధ్యా త్పశూనాం చ యజమానస్య చ ప్రాణమపి
దధ్యాద్దక్షిణతః (౨)ప్రోళ్ఛముప దధాతి దాధార యజమానలోకం న పశూనాం చ యజ
మానస్య చ ప్రాణమపి దధాత్యథో ఖల్విష్టకాయా అతృణ్ణ మనూప దధాతి ప్రాణానా ముత్సృష్ట్యై
[6]ద్రప్స శ్చస్కన్దేత్యభి మృశతి హోత్రాస్వేవైనం ప్రతిష్ఠాపయతి [7]స్రుచావుప దధా[8]త్యాజ్యస్య
పూర్ణాం కార్ష్మర్యమయీం దధ్నః పూర్ణామౌదుమ్బరీ [10]మియం వై కార్ష్మర్యమయ్యసావౌదుమ్బరీ
మే ఏవోప ధత్తే (౩)[11]తూష్ణీముప దధాతి న హీమే యజుషాఽఽప్తు మర్హతి [12]దక్షిణాం
కార్ష్మర్యమయీ ముత్తరా మౌదుమ్బరీం తస్మాదస్యా అసావుత్తరా[13]ఽఽజ్యస్య పూర్ణాం కార్ష్మ

ర్యమయీం వజ్రో వా ఆజ్యం వజ్రః కార్ష్మర్యో వజ్రేణైవ యజ్ఞస్య దక్షిణతో రక్షాగ్ంస్యప హన్తి దధ్నః పూర్ణా మౌదుమ్బరీం వశవో వై దధ్యూర్గుదుమ్బరః పశుష్వేవోర్జం దధాతి [14]పూర్ణే ఉప దధాతి పూర్ణే ఏవైనమ్ (4)అముష్మింల్లోక ఉప తిష్ఠతే [15]విరాజ్యగ్నిశ్చేతవ్య ఇత్యాహుః స్వయ్యై విరాడ్యత్ప్రిచా వుపదధాతి విరాజ్యేవాగ్నిం చినుతే [16]యజ్ఞముఖే యజ్ఞముఖే వై క్రియమాణే యజ్ఞగ్ం రక్షాగ్ంసి జిఘాగ్ంసన్తి యజ్ఞముఖగ్ం రుక్మో యద్రుక్మం వ్యాఘారయతి యజ్ఞముఖాదేవ రక్షాగ్ంస్యప హన్తి[17]పళ్భి ర్వ్యాఘారయతి పాజ్క్తో యజ్ఞో యావానేవ యజ్ఞస్తస్మా ద్రక్షాగ్ంస్యప హ[18]న్త్యక్ష్ణయా వ్యాఘారయతి తస్మాదక్ష్ణయా పశవోఽఙ్గాని ప్రహరన్తి ప్రతిష్ఠిత్యై ॥౩॥ (వనస్పతయో దక్షిణతో ధత్త ఏనం తస్మాదక్ష్ణయా పళ్భి చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే ద్వితీయ ప్రపాఠకే సప్తమోఽనువాకః ॥౭॥

## వేదార్థదీపిక

అవతారిక: షష్ఠానువాకమునందు అగ్నిచయన ప్రదేశమునందు సికతాదివపము అశ్వాక్రమణము. అశ్వపాద ఖురమునందు పుష్కర పర్ణోపధానము చెప్పఁబడినవి. ఈ సప్తమానువాకమునందు రుక్మాద్యుపధానము చెప్పఁబడుచున్నది. రుక్మము-బంగారము.

1. అర్థము: "బ్రహ్మ జజ్ఞానమ్" ఇతి ఆహ-"ప్రథమమున ఉత్పన్నమైన రుక్మము పరివృఢ మైనది. సర్వపదార్థములను ప్రకాశింపఁజేయునట్టి సూర్యునితో సమానమైనది" అని చతుర్థకాండ ద్వితీయ ప్రపాఠకమునందలి అష్టమానువాకమునందు వర్ణింపఁబడినది. తస్మాత్-ఆ కారణమువలన, బ్రాహ్మణః-బ్రాహ్మణ జాతీయుఁడు, ముఖ్యః-ముఖ్యుఁడు.

తాత్పర్యము: బ్రహ్మసృష్టిలో ప్రథమోత్పన్న పదార్థము ముఖ్యమైనదను విషయమునందు "బ్రహ్మజజ్ఞానమ్" అను మంత్రార్థము ఇచట దృష్టాంతముగ అభిహిత మైనది. ప్రథమోత్పన్నమైన రుక్మము గొప్పది. సర్వపదార్థ ప్రకాశకుఁడైన సూర్యునివంటిది అని చతుర్థకాండమునందు వర్ణింపఁబడినది. అట్లే బ్రాహ్మణాది నాలుగు జాతులలో ప్రథమోత్పన్నమైన బ్రాహ్మణజాతి ముఖ్య మైనది.

2. అర్థము: "బ్రహ్మ జజ్ఞానమ్" ఇతి ఆహ-ప్రజాపతి ప్రజాసృష్టి చేయునపుడు బ్రాహ్మణ జాతిని ప్రథమమున సృజించెనని, "బ్రహ్మ జజ్ఞానమ్" ఇత్యాది మంత్రము చెప్పెను. తస్మాత్-ఆ కారణమువలన, బ్రాహ్మణః-బ్రాహ్మణుఁడు, ముఖ్యః-ముఖ్యుఁడు.

తాత్పర్యము: ప్రజాపతి క్షత్త్రియాది జాతులకు జన్మప్రాథమ్య మీయక, బ్రాహ్మణజాతికి జన్మప్రాథమ్య మిచ్చుటవలన లోకమునందు బ్రహ్మ శబ్దార్థమైన బ్రాహ్మణుఁడే ముఖ్యుఁడు.

3. అర్థము: యః=ఏ వ్యక్తి, ఏవమ్=ఈ పూర్వోక్తవిధముగ, వేద=తెలిసికొనుచున్నాఁడో, (సః=అతఁడు), ముఖ్యః=ముఖ్యుఁడు, భవతి=అగుచున్నాఁడు.

తాత్పర్యము: ప్రజాపతి ప్రజాసృష్టిలో బ్రాహ్మణజాతిని ప్రథమమున సృజించుటచేత బ్రాహ్మణుఁడు ముఖ్యుఁ డయ్యెనని తెలిసికొనిన వ్యక్తి కూడ ముఖ్యుఁడగుచున్నాఁడు. ఇచట వేదనము ప్రశంసింపఁబడినది. ఇది అర్థవాదము.

4. అర్థము: పృథివ్యామ్=భూమియందు (నేలమీఁద), అగ్నిః న చేతవ్యః=అగ్నిచయనము చేయరాదు. అన్తరిక్షే=ఆకాశమునందు, అగ్నిః న చేతవ్యః=అగ్నిచయనము చేయరాదు. దివి=ద్యులోకమునందు, అగ్నిఃన చేతవ్యః=అగ్నిచయనము చేయరాదు. ఇతి=అని, బ్రహ్మవాదినఃమంత్రజ్ఞులు, వదన్తి=చెప్పుచున్నారు. పృథివ్యామ్=భూమియందు, చిన్వీత యత్=అగ్నిచయనము చేయుచో, పృథివీమ్=భూమిని, శుచా అర్పయేత్=సంతాపముతో కూర్చినవాఁ డగును. (తదా=అప్పుడు,) ఓషధయఃఓషధులు, వనస్పతయఃవృక్షములు, న ప్రజాయేరన్=ఉద్భవించవు. అన్తరిక్షే=ఆకాశమునందు, చిన్వీత యత్=అగ్నిచయనము చేయుచో, అన్తరిక్షమ్=ఆకాశమును, శుచా=సంతాపముతో, అర్పయేత్=కూర్చినవాఁ డగును. (తదా=అప్పుడు,) వయాంసి=పక్షులు, న ప్రజాయేరన్=జన్మింపవు. దివి=ద్యులోకమునందు, చిన్వీత యత్=అగ్నిచయనము చేయుచో, దివమ్=దివిని, శుచా=సంతాపముతో, అర్పయేత్=కూర్చినవాఁ డగును. (తదా=అప్పుడు), పర్జన్యఃవర్జన్యుఁడు (మేఘము), న వర్షేత్=వర్షించఁడు. (తత్=ఆ దోషము పోవుటకై,) రుక్మమ్=బంగారమును, ఉపదధాతి=(అగ్ని కాధారముగ) ఉంచవలెను. హిరణ్యమ్=బంగారము, అమృతం వై=అమృత స్వరూపమే. (వినాశము లేనిదే.) ప్రజాత్యై=ప్రకృష్టమైన ఓషధాదుల జననమునకై, అమృతే ఏవ=వినాశ రహితమైన హిరణ్యమునందే, అగ్నిం చినుతే=అగ్నిచయనము చేయవలెను. (చేసినవాఁ డగును).

తాత్పర్యము: అగ్నిచయనము చేయు యజమానుఁడు భూమియందుఁ గాని, అంతరిక్షమునందుఁ గాని, దివియందుఁ గాని, అగ్నిచయనము చేయరాదు. అతఁడు భూమియందు అగ్నిచయనము చేసినచో భూమికి అగ్నితాపము కలుగఁ జేసినవాఁ డగును. అనఁగా భూమి కాలిపోవును. అప్పుడు భూమియందు ఓషధులు వృక్షములు ఉద్భవించవు అంతరిక్షమునందు అగ్నిచయనము చేసినచో అంతరిక్షమును అగ్నిచే కాల్చినవాఁ డగును. అప్పు డంతరిక్షమునందు పక్షులు ఉద్భవింపవు. (సంచరింపనేరవు.) దివియందు అగ్నిచయనము చేయుచో, దివిని అగ్నిచే తపింపఁజేసినవాఁ డగును. అప్పుడు దివియందు వర్జన్యదేవుఁడు వర్షమును వర్షింపఁజేయఁడు. కావున అగ్నిచయనకర్త అగ్ని కాధారముగ హిరణ్యము నుంచవలెను. అగ్ని సంపర్కమున్నను హిరణ్యము నశింపదు. కావున యజమానుఁడు (నాశ రహితమైన) అమృతమైన హిరణ్యమునందే అగ్నిచయనము చేసినవాఁ డగును. అప్పుడు ఓషధాదులు ఉద్భవించును. ('పర్జన్యఃపృషతీతి పర్జన్యః. పృషు=సేచనే, వర్షించును గనుక పర్జన్యుఁడు. ఇదియే రుక్మోపధాన విధి యని అంగీకరించినచో "బ్రహ్మజజ్ఞానమితి రుక్మ ముపదధాతి" అను మంత్రము మంత్రమాత్రవిధి యని భావించవలెను, అదియే రుక్మోపధాన విధియని భావించినచో ఈ మంత్రము అర్థవాద సంబంధమువకై అనువదింపఁబడినదని భావింపవలెను.

5. అర్థము: యజమాన లోకస్య=యజమానుని స్థానమునొక్క, విధృత్యై=విశేష ధారణమునకై, హిరణ్మయం పురుషమ్=హిరణ్య స్వరూప పురుషుని, ఉపదధాతి=ఉపధానము చేయవలెను (ఉంచవలెను.).

తాత్పర్యము: యజమాన స్థానమును ధరింపఁజేయుటకై "హిరణ్యగర్భఃసమవర్తాగ్రే" ఇత్యాది మంత్రమును పఠించుచు హిరణ్మయ పురుషుని ఉంచవలెను.

6. అర్థము: ఇష్టకాయాఃబంగారపు ఇటుకయొక్క, ఆతృణ్ణమను=ఛిద్రమును అనుసరించి, ఉపదధ్యాత్ యత్=ఉపధానము చేయుచో, పశూనామ్=పశువులయొక్కయు, యజమానస్య చ=యజమానునియొక్కయు, ప్రాణమ్=ప్రాణమును, అపిదధ్యాత్=మూసినవాఁడగును. (తత్=ఆ కారణమువలన,) దక్షిణతఃన=(బంగారు ఇటుకకు), దక్షిణపు వైపున, ప్రాఞ్చమ్=ప్రాఙ్ముఖుఁడైన పురుషుని, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. (ఏవం సతి=ఇట్లు కాఁగా,) యజమాన లోకమ్=ఆహవనీయమునకు దక్షిణదేశ రూపమైన యజమాన స్థానమును, దాధార=ధరించినవాఁడగును. (తదా=అప్పుడు,) పశూనాం చ=పశువులయొక్కయు, యజమానస్య చ=యజమానునియొక్కయు, ప్రాణమ్=ప్రాణమును, నాపిదధాతి=మూసినవాఁడగుటలేదు. అథో ఖలు=లేనిచో, ఇష్టకాయాఃన=రుక్మరూపమైన ఇటుకయొక్క, ఆతృణ్ణమమ=రంధ్రమును అవలక్షించకయే, ప్రాణానామ్=ప్రాణములయొక్క, ఉత్సృష్ట్యై=సంచారముకొఱకు, ఉపదధాతి=ఉపధానము చేయవలెను.

తాత్పర్యము: పంచమ మంత్రమున హిరణ్మయ పురుషోపధానము చెప్పఁబడినది. ఆ పురుషోపధానమునకు స్థాన మీ మంత్రమున విహిత మైనది. (ఉపధానము=స్థాపించుట – లేక ఉంచుట.) అగ్నిచయనకర్మయందు ఇష్టకోపధానము ఉండును. ఇటుకకు రంధ్ర ముండును. ఆ రంధ్రమున కభిముఖముగ పూర్వమంత్రోక్త హిరణ్మయ పురుషుని ఉంచినచో, ఆ ఛిద్రము పిహిత మగును. అప్పుడు యజమాన ప్రాణము, పశు ప్రాణము కూడ పిహితము లగును. ప్రాణము పిహిత మగుచో శ్వాస ఉండదు. ఆ దోషము పోవుటకై ఇటుకయొక్క వశ్చిమ భాగమునన్నున్న రంధ్రము నుపేక్షించి, అధ్వర్యుఁడు బంగారు రూపమైన ఇటుకయొక్క దక్షిణపు దిశయందు పూర్వోక్త పురుషుని ప్రాఙ్ముఖునిగా నుంచవలెను. ఇట్లు చేయుటవలన ఆహవనీయమునకు దక్షిణ దేశ రూపమైన యజమానుని స్థానము విశేషముగ స్థిరమై యుండును. ఆ ఛిద్రము ఆవరింపఁబడియుండ లేదు. కావున యజమానుని ప్రాణము, పశు ప్రాణము కూడ అనావృత మగును. లేదా– రుక్మరూపమైన ఇటుకయొక్క రంధ్రమున కభిముఖము కాకుండ హిరణ్మయ పురుషు నుంచవలెను. (ఇది పక్షాంతరము. 'అథో' 'ఖలు' అను అవ్యయములు పక్షాంతర సూచకములు.) ఈ పక్షమునఁ గూడ ఇటుకయొక్క రంధ్రము ఆవృతము కాదు కావున యజమానునియొక్కయు, యజ్ఞపశువుయొక్కయు ప్రాణసంచారము యథా పూర్వముగనే ఉండును.

7. అర్థము: "ద్రవ్యశ్చస్కన్దే"తి="ద్రవ్యశ్చస్కన్ద" అను మంత్రముచే, అభిమృశతి=ద్రవ్యమునంతటను స్పృశించవలెను. (ఏవం కృతవాన్ అధ్వర్యుఃఇట్లు చేసిన అధ్వర్యుఁడు,) ఏనమ్=ఈ యజమానుని, హోత్రాసు=హోతృ మైత్రావరుణాదులైన ఏడుగురు ఋత్విజులయందు, ప్రతిష్ఠాపయతి=ప్రతిష్ఠింపఁజేసినవాఁడగుచున్నాఁడు. (హిరణ్మయ పురుషునియొక్క అవయవలేశము ద్రవ్యాంతరముయొక్క రాపిడిచే విఱిగి క్రింద పడును. ఆ పడిన అవయవ లేశమునకు ద్రవ్య మని పేరు.)

తాత్పర్యము: చతుర్థకాండము ద్వితీయ ప్రపాఠకము అష్టమానువాకమునందు "ద్రవ్యశ్చస్కన్ద పృథివీమను" అమ మంత్రము కలదు. అధ్వర్యుఁడు ఆ మంత్రము నుచ్చరించుచు ఆ ద్రవ్యమును అంతటను స్పృశించవలెను. ఇట్లు చేసిన అధ్వర్యుఁడు యజమానుని హోతృ మైత్రావరుణాదు లయిన ఏడుగురు ఋత్విజులయందు ప్రతిష్ఠింపఁజేసినవాఁడగును.

8. అర్థము: స్రుచౌ=స్రుక్కులను, ఉపదధాతి=ఉపధానము చేయవలెను.

తాత్పర్యము: పుష్కరపర్ణాదుల ఉపధానము పూర్వము విహిత మైనది. ఇచట స్రుక్కుల ఉపధానము ఈ మంత్రముచే విధింపఁబడినది.

9. అర్థము: అజ్యస్య=నేతితో, (తృతీయార్థమున షష్ఠీవిభక్తి ఛాందసము.) పూర్ణామ్=నిండిన, కార్ష్మర్యమయీమ్=శ్రీపర్ణ వృక్షముయొక్క కఱ్ఱతో నిర్మితమైన స్రుక్కుమ ఒకదానిని, దధ్నఃన=దధిచే, ఈ షష్ఠియు తృతీయార్థకమె.)

పూర్ణామ్=నిండిన, ఔదుమ్బరీమ్=ఉదుంబర వృక్ష సంబంధమైన కట్టతో నిర్మితమైన స్రుక్కును ఇంకొక దానిని, ఉపదధాతి=ఉపధానము చేయవలెను.

తాత్పర్యము: పై మంత్రమునఁ జెప్పఁబడిన స్రుక్కులలో ఒకటి శ్రీవర్ణ వృక్షశాఖతో నిర్మితమై ఆజ్యముచే నింపఁబడినదియై ఉండవలెను. ఇంకొకటి ఉదుంబరవృక్ష శాఖతో నిర్మితమై పెరుఁగుచే నింపఁబడినదై యుండవలెనని పూర్వోక్త స్రుక్కులయొక్క విశేష మీ మంత్రమున వివరింపఁబడినది. (శ్రీపర్ణవృక్షము=కూరనెల్లిచెట్టు. దీని యాకులు శోభాయమానముగ నుండును. ఈచెట్టును అగ్నిమథనమున కుపయోగింతురు. ఉదుమ్బర వృక్షము=అత్తిచెట్టు. ఇది బంగారువంటి పాలు కలిగియుండును. ఔన్నత్యముచే నాకాశమునంటియుండును. దీనిని యజ్ఞమునందు యూపస్తంభమున కుపయోగింతురు.)

10. అర్థము: కార్ష్మమయీ=శ్రీపర్ణవృక్ష శాఖతోనిర్మితమైన స్రుక్కు, ఇయం వై=ఈ భూమి స్వరూపమే. ఔదుమ్బరీ=ఉదుంబర శాఖతో నిర్మితమైన స్రుక్కు, అసౌ వై=ఈ ద్యులోకస్వరూపమే. (ఏవం సతి=ఇట్లు కాఁగా, అసౌ=ఈ యజమానుఁడు,) ఇమే ఏవ=ఈ భూలోక ద్యులోకములనే, ఉపధత్తే=ఉపధానము చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: శ్రీపర్ణశాఖా నిర్మితస్రుక్కు, భూలోక స్వరూపము. ఉదుంబరశాఖా నిర్మిత స్రుక్కు ద్యులోక స్వరూపము కావున యజమానుఁడు ఈ భూలోక ద్యులోకములనే ఉపధానము చేసినవాఁ డగును. పూర్వోక్తములైన స్రుక్కులు ఈ మంత్రముచే లోకద్వయరూపముగ ప్రశంసింపఁబడినవి.

11. అర్థము: తూష్ణీమ్=మంత్ర రహితముగ, ఉప దధాతి=ఉపధానము చేయవలెను. (యజమానః=యజమానుఁడు,) ఇమే=ఈ స్రుక్కులను, యజుషా=మంత్రముచే, ఆప్తుమ్=పొందుటకై (ఉపధానముచేయుటకై), నార్హతి హ=అర్హుఁ డగుట లేదు కదా!

తాత్పర్యము: ఈ స్రుగుపధానము చేయుటకు తగిన మంత్ర మభిహితము కాలేదు కావున యజమానుఁడు మంత్రోచ్చారణము చేయుచు స్రుగుపధానము చేయరాదు. (ఇష్టకాంతరోపధానము చేయునపుడు మంత్రోచ్చారణము చేయు విధముగ స్రుగుపధానమునకుఁ గూడ మంత్రోచ్చారణము చేయునను శంకను నివారించుటకు ఈ విధముగఁ జెప్పఁబడినది.)

12. అర్థము: కార్ష్మర్యమయీమ్=శ్రీపర్ణసంబంధియగు ద్యులోకరూప స్రుక్కును, దక్షిణామ్=దక్షిణదిక్కునమనరించియు, ఔదుమ్బరీమ్=ఉదుంబరవృక్షసంబంధి భూలోకరూప స్రుక్కును, ఉత్తరామ్=ఉత్తరదిక్కు ననుసరించియు, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. తస్మాత్=ఆ కారణమువలన, అసౌ=ఈ దివి, అస్యాఃభువికి, ఉత్తరా=ఉత్తరపు పైపుది.

తాత్పర్యము: శ్రీవర్ణీయ భూలోక రూప స్రుక్కును యజమానునకు దక్షిణదిక్కునందును, ద్యులోకరూపమైన ఔదుంబరి స్రుక్కును ఉత్తరదిక్కునందు ఉపధానము చేయవలెనని విధి ఉండుటవలననే లోకమునందుఁ గూడ ఈ ద్యులోకము ఈ భూమికి ఊర్ధ్వమున నున్నది. అనఁగా భూమికి ఉత్తరమున ద్యులోకము ఉన్నది. ఈ విషయమునే కల్పసూత్రకారుఁడు కూడ "ఆజ్యస్య పూర్ణాం కార్ష్మర్యమయీం దక్షిణేన పురుషమ్" ఇతి, పూర్ణామౌదుమ్బరీ ముత్తరేణ పురుషమ్ ఇతి చ" అని స్పష్టీకరించెను.

13. అర్థము: పూర్ణే=దధ్యాజ్యములతో నిండియున్న స్రుక్కులను, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. పూర్ణే ఏవ=దధ్యాజ్యములతో నిండిన స్రుక్కులే, ఏనమ్=ఈ యజమానుని, అముష్మిన్ లోకే=స్వర్గలోకమునందు, ఉపతిష్ఠేతే=ఉపసింపఁజేయుచున్నవి.

తాత్పర్యము: యజమానుఁడు దధ్యాజ్యములతో నిండియున్న స్రుక్కులను ఉపధానము చేయవలెను. దధ్యాజ్యములతో నిండిన స్రుక్కులను ఉపధానము చేసినప్పుడే అట్టి స్రుక్కులు ఈ యజమానుని స్వర్గలోకమునందు నివసింపఁ జేయును. ఇచట స్రుక్కులకు దధ్యాజ్యపూర్ణత్వము ప్రశంసింపఁబడినది.

14. అర్థము: విరాజి=వివిధములుగ ప్రకాశించుచున్న ప్రదేశమునందున, అగ్నిః చేతవ్యఃఇతి=అగ్నిచయనము చేయఁదగినదని, ఆహుఃఅభిజ్ఞులు చెప్పిరి. స్రుక్=స్రుక్కు, విరాట్ వై =అనేకవిధములుగ ప్రకాశించునదియే. స్రుచౌ=స్రుక్కులను, ఉపదధాతి యత్=ఉపధానము చేయుచో, విరాజ్యేవ=వివిధముగ ప్రకాశించుచున్న ప్రదేశమునందే, అగ్నిం చినుతే=అగ్నిచయనము చేసినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: వివిధముగ ప్రకాశించుచున్న ప్రదేశమునందు అగ్నిచయనము చేయవలెనని అభిజ్ఞులు చెప్పుచున్నారు. స్రుక్కులు ఆజ్యాదులతో నిండియుండుటచే అది విశేషముగ ప్రకాశించుచుండును. అందువలన ఆజ్యాదులతో నిండియున్న స్రుక్కుల నుపధానముచేసిన యజమానుఁడు వివిధముగ ప్రకాశించుచున్న ప్రదేశమునందే అగ్నిచయనము చేసినవాఁడగుచున్నాఁడు. (ఇచట స్రుగుపధానము ప్రశంసింపఁబడినది.)

15. అర్థము: యజ్ఞముఖే యజ్ఞముఖే=ప్రతియజ్ఞాంగానుస్థానము, క్రియమాణే=చేయఁబడుచుండఁగా, రక్షాంసి=రాక్షసులు, యజ్ఞమ్=యజ్ఞమును, జిఘాంసన్తి వై =తప్పక ధ్వంసముచేయుచుందురు. రుక్మఃరుక్మము, యజ్ఞముఖమ్=యజ్ఞాంగానుస్థాన రూపము. (తతఃఅందువలన,) రుక్మమ్=రుక్మమును, వ్యాఘారయతి యత్=వ్యాఘారముచేసినచో, (యజమానఃయజమానుఁడు,) యజ్ఞముఖాత్ ఏవ=యజ్ఞాంగానుస్థానమునుండియే, రక్షాంసి=రాక్షసులను, అపహన్తి=పోఁగొట్టుచున్నాఁడు. వ్యాఘారము=ఆజ్యాది హవిస్సులను ధారగా పోయుట.

తాత్పర్యము: ప్రతియజ్ఞాంగము అనుష్ఠింపఁబడుచుండఁగా రాక్షసులు అ యజ్ఞాంగమును తప్పక నశింపఁజేయుచుందురు. ఉపధానము చేయఁబడిన రుక్మము యజ్ఞాంగము. కావున యజ్ఞాంగముపై ని వ్యాఘారము చేయవలెను. అట్లు చేసినచో యజమానుఁడు యజ్ఞాంగానుస్థానమునుండి రాక్షసులను పాఱఁదోలును. (ఈ మంత్రము వ్యాఘార విధాయకము.)

16. అర్థము: పఞ్చభిఃధానాది పంచ హవిస్సులచేత, వ్యాఘారయతి=వ్యాఘారము చేయవలెను. యజ్ఞఃయజ్ఞము, పాఙ్క్తఃధానాది పంచ హవిస్సులచే పంచత్వ సంఖ్యోపేత మైనది. యజ్ఞఃయజ్ఞము, యావానేవఎంత పరిమితికలదియో, (యజమానఃయజమానుఁడు,) తస్మాత్=తావత్పరిమితి గల యజ్ఞమునుండి, రక్షాంసిరాక్షసులను, అపహన్తిపోఁగొట్టుచున్నాఁడు.

తాత్పర్యము: అగ్న్యాధానకర్త రుక్మముపైని ధానాది పంచహవిస్సులచే వ్యాఘారము చేయవలెను. యజ్ఞము ధానాది పంచహవిస్సులు కలది కావున అదిపాంక్తము. (పంచత్వ సంఖ్యోపేత మైనది.) ఇట్లు వ్యాఘారము చేసిన యజమానుఁడు అట్టి యజ్ఞమునుండి రాక్షసులను పోఁగొట్టును. ధానములుబొరుగులు, లేక పేలాలు.

17. అర్థము: అక్ష్ణయావక్రముగా, వ్యాఘారయతి=వ్యాఘారము చేయవలెను. తస్మాత్=ఆ కారణమువలన, వశవఃపశువులు, అక్ష్ణయావక్రముగా, అఙ్గాని=అవయవములను, ప్రతిష్ఠిత్యైప్రతిష్ఠకొఱకు, ప్రహరన్తిప్రవర్తింపఁజేయుచున్నవి.

తాత్పర్యము: యజమానుఁడు పంచహవిస్సులను రుక్మముపైని వక్రముగా వ్యాఘారము చేయవలెను. కావున పశువులు తమ నిలకడకై స్వీయాంగములను వక్రముగ ప్రవర్తింపఁజేయుచున్నవి. (పూర్వము ఆఘార హోమములు చెప్పఁబడినవి. ఆఘారము వివిధముగ నున్నది. అందువలన ఇచట వ్యాఘారమని చెప్పఁబడినది. దక్షిణ

భుజము కొననుండి ఉత్తరక్రోడివఱకు, మఱల దక్షిణ క్రోడినుండి ఉత్తర భుజము మధ్యభాగమువఱకు ధానాదిహవిస్సులను పోయు పద్ధతి వక్రపద్ధతి యని కల్పసూత్రకారుఁడు వక్రరీతిని వివరించియుండెను. పాతుకోత్తరవేదివ్యాపారము కూడ ఇట్లేచెప్పఁబడినది. వక్షులు కుడికాలిని ముందుంచి, పిమ్మట వెనుక ఉన్న ఎడమ కాలిని ముందుంచుచుండును. అట్లు చేయుటవలన అవి పడకుండ నిలువఁ గలుగుచున్నవి. కనుక వక్రత్వము ప్రతిష్ఠకై ఏర్పడుచున్నది.

సప్తమానువాకము సమాప్తము.

## అథ వఞ్చమకాణ్డే ద్వితీయ ప్రపాఠకే ఽష్టమోఽనువాకః।

మూలము: [1]స్వయమాతృణ్ణామువ దధాతీయం వై స్వయమాతృణ్ణేమా మేవోప ధత్తే [2]ఽశ్వముప ప్రూప యతి ప్రాణమేవాస్యాం ధధాత్యథో ప్రాజాపత్యో వా అశ్వః ప్రజాపతినైవాగ్నిం చినుతే [3]ప్రథ మేష్టకోపధీయమానా పశూనాం చ యజమానస్య చ ప్రాణమపి దధాతి స్వయమాతృణ్ణా భవతి ప్రాణానా ముత్సృష్ట్యా అథో సువర్గస్య లోకస్యానుఖ్యాత్యా [4]అగ్నావగ్నిశ్చేతవ్య ఇత్యాహు రేష వై(ఁ) అగ్నిర్వైశ్వానరో యద్బ్రాహ్మణస్తస్మై ప్రథమా మిష్టకాం యజుష్కృతాం ప్ర యచ్ఛేత్తాం బ్రాహ్మణశ్చోపదధ్యాత్తా మగ్నావేవ తదగ్నిం చినుత [5]ఈశ్వరో వా ఏష ఆర్తి మార్తోర్యోఽవిద్వా నిష్టకా ముపదధాతి త్రీన్వరా న్దద్యాత్త్రయో వై ప్రాణాః ప్రాణానాగ్ం స్పృణ్వన్తి ద్వావేవ దేయౌ ద్వౌ హి ప్రాణావేక ఏవ దేయ ఏకో హి ప్రాణః [6]పశుః (ఒ)వా ఏష యదగ్నిర్న ఖలు వై పశవ ఆయవసే రమన్తే దూర్వేష్టకాముప దధాతి పశూనాం ధృత్యై [7]ద్వాభ్యాం ప్రతిష్ఠిత్యై [8]కాణ్డాత్కాణ్డా త్ప్రరోహన్తీత్యాహ కాణ్డేన కాణ్డేన హ్యేష ప్రతి తిష్ఠ[9]త్యేవా నో దూర్వే ప్ర తనుసహస్రేణ శతేన చేత్యాహ సాహస్రః ప్రజాపతిః ప్రజాపతే రాప్త్యై [10]దేవలక్ష్మం వై క్రియమాణా తాముత్తరలక్ష్మాణం దేవా ఉపాదధతా ధరలక్ష్మాణ మసురా యమ్ (ఇ)కామయేత వసీయాన్స్యాదిత్యుత్తరలక్ష్మాణం తస్యోప దధ్యాద్వసీయానేవ భవతి యం కామయేత పాపీయాన్స్యాదిత్యధరలక్ష్మాణం తస్యోప దధ్యాదసురయోని మేవైనమను

పరా భావయతి పాపీయాన్భవతి [11]త్రయ్యలిఖితా భవతీమే వై లోకా స్త్రయ్యలిఖితైభ్య ఏవ
లోకేభ్యో బ్రహ్మవ్య మన్తరే[12]త్యగ్నీరసః సువర్గం లోకం యతః పురోడాశః కూర్మో భూత్వా
ఒను ప్రాసర్పత్ యత్కూర్మముప దధాతి యథా క్షేత్రవిదఞ్జసా నయత్యేవ మేవైనం కూర్మః
సువర్గం లోకమఞ్జసా నయతి [13]మేధో వా ఏష పశూనాం యత్కూర్మో యత్కూర్మ ముప
దధాతి స్వమేవ మేధం పశ్యన్తః పశవ ఉపతిష్ఠన్తే [14]శ్మశానం వా ఏతత్క్రియతే యన్మృ
తానాం పశూనాగ్ం శీర్షాణ్యుపధీయన్తే యజ్జీవన్తం కూర్మ ముపదధాతి తేనాశ్మశానచి ద్వా
స్తవ్యో వా ఏష యత్ (ఌ)కూర్మో [15]మధు వాతా ఋతాయత ఇతి దధ్నా మధుమిశ్రేణా
భ్యనక్తి స్వదయత్యేవైనం [16]గ్రామ్యం వా ఏతదన్నం యద్దధ్యారణ్యం మధు యద్దధ్నా
మధుమిశ్రేణాభ్యనక్త్యుభయస్యావరుద్ధ్యై [17]మహి ద్యౌ పృథివీ చ న ఇత్యాహాఒభ్యా మేవైన
ముభయతః పరిగృహ్ణాతి [18]ప్రాఞ్చముప దధాతి సువర్గస్య లోకస్య సమష్ట్యై [19]పురస్తా త్ప్రతీచ్యఞ్చ
ముప దధాతి తస్మాత్ (౬)పురస్తా త్ప్రతీచ్యఞ్చః పశవో మేధముప తిష్ఠన్తే [20]యో వా అప
నాభిమగ్నిం చినుతే యజమానస్య నాభిమను ప్ర విశతి న ఏన మీశ్వరో హిగ్ంసితో రులూఖల
ముప దధాత్యేషా వా అగ్నేర్నాభిః సనాభి మేవాగ్నిం చినుతేఒహిగ్ంసాయా [21]ఔదుమ్బరం
భవత్యూర్గ్వా ఉదుమ్బర ఊర్జమేవావ రున్ధే [22]మధ్యత ఉప దధాతి మధ్యత ఏవాస్మా
ఊర్జం దధాతి తస్మా న్మధ్యత ఊర్జా భుఞ్జత [23]ఇయద్భవతి ప్రజాపతినా యజ్ఞముఖేన

సంమిత [24]మవ హన్త్యన్న మేవాక [25]రైష్టవ్యర్చోప దధాతి విష్ణుర్వై యజ్ఞో వైష్ణవా వనస్పతయో యజ్ఞ ఏవ యజ్ఞం ప్రతి ష్ఠాపయతి(౭) ॥

(ఏష వై పశు ర్యమసర్పదేష యత్తస్మా త్తస్మా త్స్రప్తవిగ్ంశతిశ్చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే ద్వితీయ ప్రపాఠకేఽష్టమోఽనువాకః ॥ ౮ ॥

## వేదార్థదీపిక

అవతారిక: నప్తమానువాకమువందు దక్ష్మాద్యవధానము విహిత మైనది. ఈ అష్టమానువాకమునందు స్వయమాతృణ్ణోపధానము విధింపఁబడుచున్నది. చిన్నఱాళ్ళయందు స్వతస్సిద్ధమైన రంధ్రము కల చిన్నఱాయి (శర్కర) స్వయమాతృణ్ణ యనఁబడును.

1. అర్థము: స్వయమాతృణ్ణామ్=స్వయమాతృణ్ణ యనెడి చిన్నఱాతిని, ఉపదధాతి=స్థాపించవలెను. ఇయంవై=ఈ భూమియే, స్వయమాతృణ్ణా=స్వయమాతృణ్ణారూప మైనది. (ఏవం కృతవాన్=ఇట్లుచేసిన యతఁడు) ఇమా మేవ=ఈ భూమినే, ఉపధత్తే=ఉపధానము చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: అగ్నిచయనము చేయఁబోవునపుడు యజమానుఁడు అగ్ని కాధారముగ హిరణ్యము నుంచవలెననియు, పిమ్మట హిరణ్య సన్నిధానమున పృగాదుల నుంచవలెననియు, పూర్వము చెప్పఁబడినది. అచట స్వయం సిద్ధమైన రంధ్రము గల శర్కరను (చిన్నఱాతిని) ఉంచవలెను. ఈ స్వయమాతృణ్ణ భూమినుండి ఉద్భవించినదే కావున భూస్వరూపమే యగుచున్నది. కావున స్వయమాతృణ్ణను ఉపధానము చేసిన యజమానుఁడు భూమినే ఉపధానము చేసినవాఁ డగును.

2. అర్థము: అశ్వమ్=గుఱ్ఱమును, ఉపఘ్రాపయతి=స్వయమాతృణ్ణను వాసన చూచునట్లు చేయవలెను. (ఏవం కృతవాన్=ఈ విధముగఁ జేసిన యజమానుఁడు) అస్యామ్=ఈ స్వయమాతృణ్ణయందు, ప్రాణమేవ=ప్రాణమునే, దధాతి=ధరింపఁజేయుచున్నాఁడు. అథో=మఱియు, అశ్వ:=అశ్వము, ప్రాజాపత్యఃవై=ప్రజాపతి సంబంధియే. (ఏవం సతి=ఇట్లు కాఁగా), ప్రజాపతిమై వ=ప్రజాపతిచేతనే, అగ్నిం చినుతే=అగ్నిచయనము చేయించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: అగ్నిచయనకర్త స్వయమాతృణ్ణను అశ్వముచే ఆఘ్రాణింపఁజేయవలెను, ఇట్లు చేసిన యజమానుఁడు స్వయమాతృణ్ణయందు ప్రాణమునుంచినవాఁ డగును. మఱియు అశ్వము ప్రజాపతి సంబంధి కావున అశ్వముచే స్వయమాతృణ్ణను ఆఘ్రాణింపఁజేసిన యజమానుఁడు ప్రజాపతిచేతనే అగ్నిచయనము చేయించినవాఁ డగును.

3. అర్థము: ఉపధీయమానా=చీయమానాగ్ని సమీపమున ఉంచఁబడుచున్న ప్రథమేష్టకా=మొదటి ఇష్టక (ఇటుక) పశూనాం చ=పశువులయొక్కయు, యజమానస్య చ=యజమానునియొక్కయు, ప్రాణమ్=ప్రాణమును,

అపిదధాతి=నిరోధించును. (అతః=ఇందువలన) ప్రాణానామ్=ప్రాణములయొక్క, ఉత్సృష్ట్యై=సంచారము కొఱకు, అథో=మఱియు, సువర్గస్య లోకస్య=స్వర్గలోకముయొక్క, అనుఖ్యాత్యై=అనుఖ్యాతికొఱకు, స్వయమాతృణ్ణా=స్వతస్సిద్ధ ఛిద్రయుక్తమైన యిటుక, భవతి=ఉండవలెను.

తాత్పర్యము: అగ్నిచయనము చేయునపుడు అగ్నికి నలుదిక్కులందు నియమిత సంఖ్యకల యిటుకల నుంచుదురు. ఆ యిటుకలలో స్వతస్సిద్ధముగ రంధ్రమున్న యిటుకను ప్రథమముగ ఉంచవలెను. అట్లు గాక స్వతస్సిద్ధ ఛిద్రరహితమైన యిటుక నుంచినచో యజమానుని పశువుల ప్రాణములు, యజమానుని ప్రాణము సంచారరహితములై నిరోధింపఁబడిన వగును. ఆ దోషము పోవుటకై స్వతస్సిద్ధ ఛిద్రము కల యిటుక నుంచినచో ఆవరణము లేకుండుటచే యజమానునకు, పశువులకు ప్రాణములు నిరుద్ధములు కావు. మఱియు స్వర్గలోకమునందు కూడ ప్రకాశితము లగును.

4. అర్థము: అగ్నౌ=అగ్నియందు, అగ్నిః చేతవ్యః ఇతి=అగ్నిచయనము చేయవలెనని, ఆహుః=అభిజ్ఞులు చెప్పిరి. బ్రాహ్మణః యత్=బ్రాహ్మణుఁడెవఁడు కలఁడో, ఏషః వై ఈ బ్రాహ్మణుఁడే, వైశ్వానరః అగ్నిః=వైశ్వానరనామకుఁడైన అగ్ని. తస్మై=ఆ బ్రాహ్మణరూపుఁడైన అగ్నికొఱకు, యజుష్కృతామ్=మంత్రసంస్కృతమైన స్వయమాతృణ్ణ యనెడి ఇష్టకను, ప్రయచ్ఛేత్=ఈయవలెను. తామ్=ఆ యిష్టకను, బ్రాహ్మణః చ=ఆబ్రాహ్మణుఁడు, అధ్వర్యుఁడును, ఉపదధ్యాతామ్=ఉపధానము చేయవలెను. (తత్=అప్పుడు, యజమానః=యజమానుఁడు) అగ్నౌ ఏవ=అగ్నియందే, అగ్నిం చినుతే=అగ్నిచయనము చేసినవాఁడగు చున్నాఁడు.

తాత్పర్యము: అగ్నినే ఆధారముగాఁ జేసి ఆ యగ్నియందే అగ్నిచయనము చేయవలెనని అభిజ్ఞులు చెప్పిరి. అందుకొక ఉపాయము ఇచట చెప్పఁబడినది. అగ్ని బ్రాహ్మణాభిమాని కావున బ్రాహ్మణుఁడు అగ్నిస్వరూపుఁడు. ఆ బ్రాహ్మణుఁడే అగ్నికి ఆధారభూతుఁడైన వైశ్వానరనామకాగ్ని స్వరూపుఁడు. కావున అట్టి బ్రాహ్మణుని హస్తమునందు యజమానుఁడు మంత్రసంస్కృతమైన స్వయమాతృణ్ణ నీయవలెను. పిమ్మట ఆ బ్రాహ్మణుఁడు, అధ్వర్యుఁడును ఉభయులు కలసి ఆ స్వయమాతృణ్ణను ఉపధానము చేయవలెను. ఇట్లు చేసినచో అగ్నియందు అగ్నిచయనము చేసినట్లగునని భావము.

5. అర్థము: యః=ఏ యజమానుఁడు, అవిద్వాన్=పూర్వోక్తవిధమును తెలియనివాఁడై, ఇష్టకామ్=స్వయమాతృణ్ణయను ఇష్టకను, ఉపదధాతి=ఉపధానము చేయుచున్నాఁడో, ఏషః=ఇతఁడు, ఆర్తిమ్=దుఃఖమును, ఆప్తోః (ఆప్తుమ్)=పొందుటకు, ఈశ్వరః వై=సమర్థుఁడే. (తత్పరిహారాయ=ఆ దోషము పోవుటకై, యజమానః=యజమానుఁడు, అధ్వర్యవే=అధ్వర్యుని కొఱకు) త్రీన్ వరాన్=మూఁడు గోవులను, దద్యాత్=ఈయవలెను. ప్రాణాః=ప్రాణములు, త్రయః వై=ప్రాణాపాన వ్యాన రూపమున మూఁడే. (ఏతత్=ఈ గోదానము) ప్రాణానామ్=ప్రాణములయొక్క, సృత్యై=సంచారముకొఱకు, భవతి=అగుచున్నది. (అథవా=లేదా) ద్వావేవ=రెండు గోవులే, దేయౌ=ఈయఁదగినవి. ప్రాణౌ=ప్రాణములు, ద్వౌహి=(ప్రాణాపానరూపమున) రెండే. (అథవా=లేదా) ఏకః ఏవ=ఒక గోవే, దేయః=ఈయఁదగినది. ప్రాణః=ప్రాణము, ఏకః హి=అపానము నంతర్భావము చేసినచో ఒకటే.

తాత్పర్యము: పూర్వోక్త విధమును తెలియని బ్రాహ్మణుఁడు స్వయమాతృణ్ణయను ఇష్టకను ఉపధానము చేసినచో ఆపదనొందును. ఆ దోషము పోవుటకై అనఁగా ప్రాణములు యథావిధిగ సంచరించుటకై అధ్వర్యునకు మూఁడు గోవులను దానము చేయవలెను. ప్రాణాపాన వ్యానము లనెడి ప్రాణములు మూఁడు. లేదా—వ్యాన వాయువును ప్రాణాపానములందే అంతర్భావము చేసినచో ప్రాణాపానములు రెండు కావున రెండు గోవులనే దానము చేయవలెను. అపాన వ్యాన వాయువుల రెండింటిని ప్రాణమునందే అంతర్భావము చేసినచో ప్రాణము ఒక్కటియే కావున ఒక్క గోవునే దానము చేయవలెను. ఇచట వర శబ్దమునకు శ్రేష్ఠమగుటచే 'గోవు' అను నర్థము చెప్పఁబడినది. "వరశబ్దేన శ్రేష్ఠత్వా ద్గౌరుచ్యతే" ఇతి విద్యారణ్యమ్.

6. అర్థము: అగ్నిః యత్-అగ్ని యేది కలదో, ఏషః-ఈ యగ్ని, పశుః వై-పశుస్వరూపమే. పశవః=పశువులు, ఆయ వసే=అల్పమైన వచ్చిగడ్డికల ప్రదేశమునందు, నరమన్తే ఖలు వై-విహరించుటయే లేదు కదా (క్రీడించు టయే లేదు కదా!) పశూనామ్-పశువులయొక్క, ధృత్యై-ధారణము కొఱకు, దూర్వేష్టకామ్-గఱికరూపమైన ఇష్టకను, ఉపదధాతి-ఉపధానము చేయువలెను. (దూర్వ్యతే పశుభిరితి దూర్వా-పశువులచే పీడకఁబడునది గఱిక.)

తాత్పర్యము: అగ్ని పశుప్రాప్తి హేతు వగుటచేత పశువుగ వర్ణింపఁబడినది. పశువులు కసవులేని భూమియందు సంచరించ లేవు కదా! కావున పశుధారణకై దూర్వేష్టక నుపధానము చేయువలెను. చతుర్థకాండ ద్వితీయ ప్రపాఠక నవ మానువాకమునందలి "కాణ్డాత్కాణ్డాత్ప్ర రోహన్తీ పరుషఃపరుషఃపరి" యా శతేన ప్రతనోషి సహస్రేణ విరోహసి" అను రెండు మంత్రములను పఠించుచు పైని చెప్పిన దూర్వేష్టకను ఉపధానము చేయవలెను. "సలోష్టం హరితదూర్వా స్తమ్బ మప్రచ్ఛిన్నాగ్రమ్" అని కల్పసూత్రకారుఁడు దూర్వేష్టకయొక్క స్వరూ పమును వివరించియుండెను. అవఁగా మొదలునందు మట్టిగడ్డ కలిగిన ఆకుపచ్చని ఛిన్నాగ్రముకాని గఱిక కాండ (దూర్వాస్తంబము)ను ఉపధానము చేయవలెనని తాత్పర్యము.

7. అర్థము: ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠకొఱకు, ద్వాభ్యామ్="కాణ్డాత్కాణ్డాత్," "యా శతేన ప్రతనోషి" అను రెండు మంత్ర ములచేతను, ఉపదధాతి-ఉపధానము చేయువలెను.

తాత్పర్యము: ప్రతిష్ఠ యనఁగా దృఢమైన స్థితి. అట్టి ప్రతిష్ఠకై పూర్వోక్తముల రెండింటిని పఠించుచు దూర్వేష్టకను ఉప ధానము చేయవలెను.

8. అర్థము: కాణ్డాత్ కాణ్డాత్ ప్రరోహన్తీ ఇతి ఆహ-"కాణ్డాత్కాణ్డాత్ప్ర రోహన్తీ" అని చెప్పుటచే, ఏషామ్-దీనికి, ప్రతితిష్ఠతి హి-ప్రతిష్ఠ యేర్పడుచున్నది కదా!

తాత్పర్యము: కాణ్డమనఁగా ఇచట స్తంబమని యర్థము. గఱికకాండ యని భావము. ఎన్ని కాండములు కలవో, అన్నిటి నుండియు గఱిక మొలచుచుండును అని యీ మంత్రార్థము చతుర్థకాణ్డమునందు వివరింపఁబడినది. దూర్వేష్టక నుపధానము చేయునపుడు ఈ మంత్రమును పఠింపవలయును. కావున ప్రతి స్తంబమువలన దృఢ మైన స్థితి యేర్పడునని భావము.

9. అర్థము: "ఏవా నో దూర్వే ప్రతను సహస్రేణ శతేన చ ఇతి ఆహ". 'హే దూర్వే-ఓ గఱికా! త్వమ్-నీవు, శతేన-శత సంఖ్యాక స్వరూపముతోను, సహస్రేణ-సహస్ర సంఖ్యాక స్వరూపముతోను, ఏవా-ఆ యా కాండము నందు నీవు పుట్టి విస్తరించినవిధముగ, నఃమా కొఱకు, ప్రతను=విస్తరించుము' అని పై మంత్రము చెప్పినది. ప్రజావతిః=ప్రజాపతి, సాహస్రఃసహస్ర సంఖ్యాక ప్రాణ్యుత్పాదకుఁడగుటచే సాహస్రుఁడగు చున్నాఁడు. ప్రజాపతేః-సహస్ర సంఖ్యాక ప్రాణ్యుత్పాదక ప్రజాపతియొక్క, ఆప్త్యై-ప్రాప్తికొఱకు, ఇదమ్-ఏతన్మంత్రోచ్చారణము, భవతి-అగుచున్నది.

తాత్పర్యము: దూర్వేష్టక నుపధానము చేయునపుడు "ఏవా నో దూర్వే ప్రతను సహస్రేణ" ఇత్యాది మంత్రమును పఠిం చుటచేత, తన్మంత్రగత సహస్ర శబ్దముచే, సహస్ర సంఖ్యాక ప్రాణ్యుత్పాదక ప్రజాపతి లాభము కలుగును.

10. అర్థము: త్ర్యాలిఖితా వై-త్రిపుండ్రమువలె రేఖాత్రయ చిహ్నితమైన యిష్టకే, దేవలక్ష్మమ్=దేవతల చిహ్నము కలది. తామ్=ఆ యిటుకను, ఉత్తర లక్ష్మాణమ్-ఊర్ధ్వ దేశవర్తి చిహ్నముగా, దేవాఃదేవతలు, ఉపా దధత-ఉపధానము చేసిరి. అసురాఃరాక్షసులు, అధరలక్ష్మాణమ్-అధోదేశవర్తి చిహ్నముగా, ఉపాదధత -ఉపధానము చేసిరి. (అధ్వర్యుఃఅధ్వర్యుఁడు), యమ్-ఏ యజమానుని, వసీయాన్-ధనవంతుఁడు,

స్యాత్ ఇతి=అగుఁగాక అని, కామయేత=కోరునో, తస్య=ఆ యజమానునకు, ఉత్తరలక్ష్మాణమ్=ఇటుకను ఊర్ధ్వదేశవర్తి చిహ్నము గలదిగా, ఉపదధ్యాత్=ఉపధానము చేయవలెను. (తథా సతి=అట్లు కాఁగా, సః =ఆ యజమానుఁడు), వసీయాన్=ధనవంతుఁడు, భవత్యేవ=నిశ్చయముగ అగుచున్నాఁడు. యమ్=ఏ యజమానుని, (అధ్వర్యుఃఅధ్వర్యుఁడు), పాపీయాన్=పాపవంతుఁడు, స్యాత్ ఇతి=అగుఁగాక అని, కామయేత=కోరునో, తస్య=ఆ యజమానునకు, అధరలక్ష్మాణమ్=అధోదేశవర్తి చిహ్నము గల యిటుకను, ఉపదధ్యాత్=ఉపధానము చేయవలెను. తథా కృతవాన్=అట్లు చేసిన అధ్వర్యుఁడు, ఏనమ్=ఈ యజమానుని, అసురయోనిమేవ=అసుర జాతి ననుసరించువానినిగానే, పరాభావయతి=పరాభూతునిగాఁ జేయుచున్నాఁడు. సఃఆ యజమానుఁడు, పాపీయాన్=పాపాత్ముఁడు, భవతి=అగుచున్నాఁడు.

తాత్పర్యము: ఉఖా నిర్మాణ కాలమునందే నిర్మితమైన యిష్టకకు 'అషాఢ' అని పేరు. ఆ యిష్టక తడిగానున్నపుడే దానిపై త్రిపుండ్రములవలె మూఁడు రేఖలు చిహ్నితములై యుండవలెను. పూర్వము దేవతలు యజ్ఞమునందు ఇష్ట కోపధానము చేయునపుడు మూఁడు రేఖలు పై భాగమున కనుపించునట్లుగా ఆ యిష్టక నుపధానము చేసిరి. ఆ త్ర్యాలిఖితాత్వము దేవతలకు చిహ్నము. ఆ దేవతలు అట్టి త్ర్యాలిఖితమైన అషాఢ నామకమైన యిష్టకను ఉపధానము చేయుటచే వారు ధనసమృద్ధులైరి. అసురులు ఆ మూఁడు రేఖలు అధోముఖముగ వచ్చునట్లుగ ఇష్టకను ఉపధానము చేసిరి. కావున ఆ యసురులు పరాభూతులైరి. ఇచ్ఛట అన్వయ వ్యతిరేకములచే అషాఢేష్టకోపధానము విధింపఁబడినది. ఎట్లనఁగా– తన యజమానుఁడు ధనవంతుఁడు కావలయునని కోరుకొనిన అధ్వర్యుఁడు దేవతలవలె అషాఢేష్టకను ఊర్ధ్వదేశవర్తి చిహ్నము కలదిగా ఉపధానము చేయవలెను. అప్పు డా యజమానుఁడు ధనవంతుఁడగును. తన యజమానుఁడు పాపి కావలయునని కోరునట్టి అధ్వర్యుఁడు అసురులవలె ఆ లేఖలు అధోభాగమునకు వచ్చునట్లు ఆ అషాఢేష్టకను ఉపధానము చేయవలెను. అప్పు డా యజమానుఁడు అసురజాతి ననుసరించుచు పరాభూతుఁడగును.

11. అర్థము: త్ర్యాలిఖితా=పూర్వోక్తమైన యిష్టక మూఁడు లేఖలు కలదిగా, భవతి=ఉండవలెను. ఇమే లోకాఃఈ భూరాది లోకములు, త్ర్యాలిఖితాఃవై=త్రిత్వసంఖ్యాకములే. (ఏవం కృతే సతి=ఇట్లు చేయఁగా), ఏభ్యఃలోకేభ్యఃఏవ=ఈ మూఁడు లోకములనుండియే, భ్రాతృవ్యమ్=శత్రువును, (యజమానఃయజమానుఁడు), అన్తరేతి=తొలగించినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: తిసృభిఃఅంగుళీభిఃఆలిఖితా త్ర్యాలిఖితా=ఉపధానము చేయవలసిన "అషాఢ' అను ఇష్టకపైని మూఁడు రేఖలు గీయవలెను. ఇది దేవచిహ్నము. అట్టి యిష్టకను ఉపధానము చేయవలెను. పృథివ్యాది లోకములు మూఁడు కావున త్రిత్వ సంఖ్యా సామ్యముచే త్ర్యాలిఖితమైన యిష్టక లోకత్రయ రూపమగుచున్నది. కావున యజమానుఁడు లోకత్రయమునుండి శత్రువును తొలఁగించినవాఁడగును. ఈ మంత్రమున ఇష్టకకు దేవచిహ్నమైన త్ర్యాలిఖితాత్వము విహితమైనది.

12. అర్థము: అఙ్గిరసఃమహర్షులు, (యదా=ఎప్పుడు), సువర్గం లోకమ్=స్వర్గలోకమును గూర్చి, గతాఃవెళ్లిరో, కూర్మఃకూర్మము (తాఁబేలు), యతఃఏ కారణమువలన, పురోడాశఃభూత్వా=పురోడాశముగా అయి, అనుప్రాసర్పత్=ఆ మహర్షుల ననుసరించి వెళ్లెనో, (తతఃఅందువలన), కూర్మమ్=కూర్మమును, ఉపదధాతి యత్=ఉపధానము చేసినచో, యథాఏ విధముగా, క్షేత్రవిత్=క్షేత్రజ్ఞుఁడు, అఞ్జసాశీఘ్రముగా, నయతిగమ్యమును ప్రాపించుచున్నాఁడు, ఏవమ్=ఈ విధముగ, కూర్మఃకూర్మము, ఏనమ్=ఈ యజమానుని, సువర్గం లోకమ్=స్వర్గలోకమును గూర్చి, అఞ్జసాశీఘ్రముగా, నయతి=కొనిపోవు(చున్నది)ను.

తాత్పర్యము: పూర్వము మహర్షులు స్వర్గమునకు వెళ్లినపుడు కూర్మము కూడ పురోడాశమై వారి ననుసరించి స్వర్గమునకు పోయినది. కూర్మమును ఉపధానము చేసినచో మార్గము తెలిసినవాఁడు గమ్యమును శీఘ్రముగఁ జేర్చువిధముగ స్వర్గ మార్గమును తెలిసిన కూర్మము కూడ ఈ యజమానుని స్వర్గమునకు శీఘ్రముగఁ గొనిపోవును.

చతుర్థకాండము ద్వితీయ ప్రపాఠకములోని "మహీ ద్యౌ: పృథివీ చ న ఇమం యజ్ఞం మిమిక్షతామ్" అను మంత్రమును పఠించుచు స్వయమాతృష్ణకు తూర్పున కూర్మమును వశ్చిమముఖముగ నుపధానము చేయ వలెను.

13. అర్థము: కూర్మ: యత్-కూర్మ మనునది యేది కందో, ఏషా-ఇది, పశూనామ్=పశువులలో, మేధ: వై-యజ్ఞము వంటిదే. (యజ్ఞమువలె ప్రాప్తి హేతు వైనది.) కూర్మమ్=కూర్మమును, ఉపదధాతి యత్-ఉపధానము చేసినచో, (తమ్-ఆ కూర్మమును,) పశవ:-పశువులు. స్వమేవ పశ్యన్త:-తమకు హేతువైన యజ్ఞమును గానే చూచుచున్నవియై, ఉపతిష్ఠన్తే-యజమాన గృహమునందు ప్రాప్తము లగుచున్నవి.

తాత్పర్యము: కూర్మము పశువులలో యజ్ఞమువలె ప్రాప్తిహేతు వైనది. కావున కూర్మోపధానముచేత, ఆ కూర్మమును పశువులు స్వహేతుభూత యజ్ఞమునుగానే చూచుచున్నవై యజమాన గృహమునందు లభ్యము లగుచున్నవి. ఇచట కూర్మోపధానము ప్రశంసించఁబడినది.

14. అర్థము: మృతానాం పశూనామ్-చనిపోయిన పశువులయొక్క, శీర్షాణి-శిరస్సులు, ఉపధీయన్తే యత్-ఉపధానము చేయఁబడివచో, ఏతత్-ఈ స్థానము, శ్మశానం వై-శ్మశానముగానే, క్రియతే-చేయఁబడుచున్నది. జీవన్తం కూర్మమ్=ప్రాణము కలిగియున్న కూర్మమును, ఉపదధాతి యత్-ఉపధానము చేసినచో, యజమాన:-యజమానుఁడు, అశ్మశానచిత్-శ్మశానభిన్న స్థానమునందు చయనము చేసినవాఁడగుచున్నాఁడు. కూర్మ: యత్-కూర్మ మనునది యేది కదో, ఏష:-ఇది, వాస్తవ్య: వై=(భూమి కూర్మపృష్ఠముపై నుండుటచే,) నివాస యోగ్యమైనదే. అందువలనఁ గూడ కూర్మోపధానము యుక్త మైనది.

15. అర్థము: "మధు వాతా ఋతాయతే" ఇతి-'తనకు యజ్ఞమును కోరుచున్న యజమానునికొఱకు వాయువులు మధువును ప్రవింవఁజేయుచున్నవి' అను నర్థము గల "మధు వాతా ఋతాయతే" ఇత్యాది మంత్రముచేత, మధుమిశ్రేణ-మధువుతో మిశ్రితమైన, దధ్నా-పెరుఁగుతో, అభ్యనక్తి-ఉపధానము చేయవలసియున్న కూర్మమును అభ్యంజనము చేయవలెను. (అభ్యంజనము-అంతటను తడుపుట. తేన-ఆ అభ్యంజనము చేత, యజమాన:-యజమానుఁడు), ఏనమ్-ఈ కూర్మమును, స్వదయత్యేవ=నిశ్చయముగ స్వాదువుగానే చేసినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: చతుర్థకాండము ద్వితీయ ప్రపాఠకములోని "మధు వాతా ఋతాయతే" ఇత్యాది మంత్రమును పఠించుచు తేనెతో మిశ్రమము చేయఁబడిన పెరుఁగుతో కూర్మమును ఉపధానమునకు పూర్వము అభ్యంజనము చేయ వలెను. ఆ అభ్యంజనముచేత యజమానుఁడు కూర్మమును స్వాదువుగ చేసినవాఁడగును.

16. అర్థము: దధి యత్-దధి యేది కదో, ఏతత్-ఇది, గ్రామ్యం అన్నం వై-గ్రామ సంబంధమైన అన్నమే. మధు-తేనె, ఆరణ్యమ్-అరణ్య సంబంధ మైనది. మధు మిశ్రేణ దధ్నా-తేనెతో కలసిన పెరుఁగుతో, అభ్యనక్తి యత్-(కూర్మమును) అంతటను తడిపినచో, (ఏతత్=ఈ అభ్యంజనము), ఉభయస్య-మధువు, దధి అను భోగ్యజాతమైన పదార్థ ద్వయముయొక్క, అవరుద్ధ్యై-ప్రాప్తికై, భవతి-అగుచున్నది.

తాత్పర్యము: దధి గ్రామ్యమైన ఆహారము. మధువు అరణ్య లభ్యమయినది. ఈ మధుఁమిశ్రితమైన దధితో కూర్మము నంతటను తడిపినచో యజమానునకు దధి మధువులు రెండును లభ్యము లగును.

17. అర్థము: "మహీ ద్యౌ: పృథివీ చ న:" ఇతి ఆహ-'మహాంతములైన ద్యావాపృథువులు రెండును మా యీ యజ్ఞ ముయొక్క ఫలపుష్టిచే తడుపుటకు ఇచ్ఛయించుఁగాక' అను అర్థమును, "మహీ ద్యౌ: పృథివీ చ న:" అను కూర్మోపధాన మంత్రము చెప్పుటచే, ఆభ్యామేవ--ఈ ద్యావాపృథువులచేతనే, (యజమాన:-యజమా

నుఁడు), ఏనమ్–ఈ యజ్ఞమును, ఉభయతః–రెండింటినుండి, పరిగృహ్ణాతి–అంతటను గ్రహించినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: కూర్మోపధాన మంత్రమునందలి "ద్యౌః" "పృథివీ" అను శబ్దద్వయముయొక్క తాత్పర్యము ఇచటఁ జూపఁబడినది. "మహీ ద్యౌః పృథివీ చ నఃఁ" అని కూర్మోపధాన మంత్రమునందలి ద్యు పృథివీ శబ్దార్థములైన ద్యావాపృథువులచేతనే యజమానుఁడు ఈ యజ్ఞమును అంతటను గ్రహించినవాఁడగునని స్పష్ట మగుచున్నది.

18. అర్థము: సువర్గస్య లోకస్య–స్వర్గలోకముయొక్క, సమష్ట్యై–ప్రాప్తికొఱకు, ప్రాఞ్చమ్–స్వయమాతృణ్ణకు ప్రాగ్దేశవర్తినిగా (కూర్మమును), ఉపదధాతి–ఉపధానము చేయవలెను.

తాత్పర్యము: స్వయమాతృణ్ణకు ప్రాగ్దేశమున (తూర్పువైపున) కూర్మము నుపధానము చేయవలెను. ఈ విధముగ చేయుటచే స్వర్గలోక ప్రాప్తి కలుగును. ఉపధేయమైన కూర్మమునకు పూర్వదేశవర్తిత్వము ఇచట విధించఁబడినది.

19. అర్థము: పురస్తాత్–స్వయమాతృణ్ణకు తూర్పువైపున, ప్రత్యఞ్చమ్–కూర్మమును పశ్చిమ ముఖము కలదిగా, ఉపదధాతి–ఉపధానము చేయవలెను. తస్మాత్–ఆ విధమైన కూర్మోపధానమువలన, పురస్తాత్–ఆహవనీయాగ్నికి ప్రాగ్దిశయందు యూపమునందు బద్ధములైన, పశవః–పశువులు, ప్రత్యఞ్చఃఁ–పశ్చిమ ముఖము కలవియై, మేధమ్–యజ్ఞమును, ఉపతిష్ఠన్తే–సేవించుచున్నవి.

తాత్పర్యము: ప్రాగ్దేశమునందు ఉపధేయమైన కూర్మమునకు ప్రత్యఙ్ముఖత్వము ఈ మంత్రమున విధించఁబడినది. స్వయమాతృణ్ణకు ప్రాగ్దిశయందు కూర్మమును పశ్చిమ ముఖము కలదానినిగా ఉపధానము చేయవలెను. అందువలన ఆహవనీయాగ్నికి ప్రాగ్దిశయందు యూపమున బంధింపఁబడిన పశువులు పశ్చిమ ముఖము కలవియై యజ్ఞమును సేవించుచుండును.

20. అర్థము: యో వై–ఏ యజమానుఁడైతే, అపనాభిం అగ్నిం చినుతే–నాభిరహితముగ అగ్నిని చయనముచేయునో, సఃఁ–ఆ యగ్ని, యజమానస్య–యజమానునియొక్క, నాభిమ్ అనుప్రవిశతి–నాభినిఁనుసరించి ప్రవేశించును. (అపిచ–మఱియు), ఏనమ్–ఈ యజమానుని, హింసితోఃఁ–హింసించుటకు, ఈశ్వరఃఁ–సమర్థుఁడు, (భవతి–అగుచున్నాఁడు.) ఉలూఖలమ్–ఓటిని, ఉపదధాతి–ఉపధానము చేయవలెను. ఏషా–ఈ ఓలు, అగ్నేఃఁ–అగ్నికి, నాభిర్వై–నాభివంటిదే, (తత్–ఆ కారణమువలన), అహింసాయై–హింస లేకుండుటకై, సనాభిమ్ అగ్నిమేవ చినుతే–నాభిసహితాగ్నిచయనమే చేయవలెను. (విధేయమైన నాభిశబ్ద ప్రాధాన్యముచేత "ఏషా" అని స్త్రీలింగము ప్రయుక్తమైనది).

తాత్పర్యము: నాభిరహితాగ్నిచయనము చేసిన యజమానుని నాభియం దగ్ని ప్రవేశించి ఆ యజమానుని హింసించును. అగ్నికి ఈ నిర్దేశింపఁబడిన ఓలు నాభివంటిది. కావున హింస జరుగకుండుటకై నాభి స్థానీయమైన ఉలూఖలమును ఉపధానము చేయవలెను. ఉలూఖలము–ఓలు.

21. అర్థము: ఔదుమ్బరమ్–ఉలూఖలము మేడికఱ్ఱతో జేయఁబడినదిగా, భవతి–ఉండవలెను. ఉదుమ్బరఃఁ–మేడికఱ్ఱ, ఊర్క్ వై–దృఢమైనది. తస్మాత్–మేడికఱ్ఱతో జేయఁబడిన ఉలూఖలము నుపధానము చేయుటవలన, (యజమానఃఁ–యజమానుఁడు), ఊర్జమ్–బలమును (దార్ఢ్యమును), అవరున్ధే ఏవ–నిశ్చయముగ పొందును.

తాత్పర్యము: ఉపధేయమైన తోలు మేడికఱ్ఱతో చేయఁబడినదియై యుండవలెను. మేడికఱ్ఱ దృఢ మైనది కావున అట్టి మేడికఱ్ఱతో చేయఁబడిన తోటిని ఉపధానము చేయుటవలన యజమానుఁడు నిశ్చయముగ దార్ఢ్యమును కలిగియుండును. ఇచట ఉపధేయమైన ఉలూఖలమునకు ప్రకృతిద్రవ్యము విధింపఁబడినది.

22. అర్థము: మధ్యతఃఅగ్నియొక్క మధ్యభాగమునందు, ఉపదధాతిఉలూఖలమును ఉపధానము చేయవలెను. మధ్యతఃమధ్యమునుండియే, అస్మైఈ యజమానునికొఱకు, ఊర్జమ్బృథత్వమును, దధాతికలుగఁ జేయుచున్నాఁడు. తస్మాత్ఆ కారణమువలన, మధ్యతఃమధ్యమునుండి, ఊర్జమ్సారమైన ఆహారమును, భుఞ్జతేభుజించుచున్నారు.

తాత్పర్యము: యజమానుని నిమిత్తమై అధ్వర్యుఁడు ఉలూఖలమును అగ్నియొక్క మధ్యమందు ఉపధానము చేయవలెను. అప్పుడా అధ్వర్యుఁడు ఈ యజమానికొఱకు మధ్యమునుండియే దార్ఢ్యమును కలుగఁజేయును. ఆ కారణమువలన లోకమునందు మనుష్యులు మధ్యమునుండియే సారమైన ఆహారమును భుజించుచున్నారు. (ఇచట ఉలూఖలోపధానమునకు దేశవిశేషము విహిత మైనది.)

23. అర్థము: యజ్ఞముఖేనయజ్ఞమునకు ముఖమువంటివాఁడైన, ప్రజాపతినా సమ్మితమ్ప్రజాపతితో సమానమైన ఉలూఖలము, ఇయత్ఇంత(ప్రాదేశ)పరిమాణము కలదిగా, భవతిఈండవలెను.

తాత్పర్యము: (ఇచట ఉలూఖలమునకు పరిమాణము విధింపఁబడుచున్నది.) యజ్ఞమునకు ముఖమువంటివాఁడైన ప్రజాపతితో సమానమైన ఉలూఖలము ఇంత (ప్రాదేశ)పరిమాణము కలదిగా ఉండవలెను. 'ఇయత్' అని హస్తనిర్దేశముచే ఉలూఖల పరిమాణము చూపఁబడినది.

24. అర్థము: అవహన్తిఉపధేయమైన ఉలూఖలమునందు (తోటియందు) సర్వౌషధులను, అవహనము(దంచుట) చేయవలెను. (తేనఆ అవహాననముచేత,) అన్నమేవఅన్నమునే, అకఃచేసినవాఁడగును.

తాత్పర్యము: ఉపధానమునకు ముందు ఉపధేయమైన ఉలూఖలమునందు సర్వౌషధులను దంచవలెను. అట్లు చేసినచో అన్నమునే చేసిన ట్లగును. ఇచట సర్వౌషధ్యవఘాతము విహితమైనది.

25. అర్థము: వైష్ణవ్యావిష్ణుపద ఘటితమైన, ఋచాఁ"ఇదం విష్ణుర్విచక్రమే" అను ఋక్కుచేత, ఉపదధాతిఉపధానము చేయవలెను. యజ్ఞఃయజ్ఞము, విష్ణుర్వైవిష్ణుస్వరూపమే. వనస్పతయఃఓషధులు, వైష్ణవాఃవిష్ణుసంబంధమైనవి. ఏవం సతిఇట్లు కాఁగా, యజ్ఞే ఏవయజ్ఞమునందే, యజ్ఞమ్యజ్ఞమును, ప్రతిష్ఠాపయతిప్రతిష్ఠింపఁజేసినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు పూర్వోక్తమైన ఉలూఖలమును విష్ణుపదఘటితమైన "ఇదం విష్ణుర్విచక్రమే త్రేధా నిదధే పదమ్" అను ఋక్కును పఠించుచు ఉపధానము చేయవలెను. యజ్ఞము విష్ణు స్వరూపమైనది. ఓషధులు విష్ణు సంబంధ మైనవి. ఇట్లు చేయఁగా అధ్వర్యుఁడు యజ్ఞమును యజ్ఞస్వరూపుఁడైన విష్ణువునందే ప్రతిష్ఠింపఁజేసినవాఁడగును. ["ఇదం విష్ణుర్విచక్రమే" అను ఋక్కు పూర్వోక్తములైన ఉపధానమంత్రముల వరుసలో లేదు. నుతియొకచోట ఆమ్నాత మైనది.]

అష్టమానువాకము సమాప్తము.

———

## అథ పఞ్చమకాణ్డే ద్వితీయ ప్రపాఠకే నవమోఽనువాకః।

మూలము: [1]ఏషాం వా ఏతల్లోకానాం జ్యోతిః సంభృతం యదుఖా యదుఖా ముపదధాత్యేభ్య ఏవ లోకేభ్యో జ్యోతిరవ రున్ధే[2]మధ్యత ఉప దధాతి మధ్యత ఏవాస్మై జ్యోతిర్దధాతి తస్మాన్మధ్యతో జ్యోతి రుపాస్మహే [3] సికతాభిః పూరయత్యేతద్వా అగ్నే ర్వైశ్వానరస్య రూపగ్ం రూపేణైవ వైశ్వా నరమవ రున్ధే [4] యం కామయేత క్షోధుకః స్యాదిత్యూనాం తస్యోప (౧)దధ్యాత్క్షోధుక ఏవ భవతి యం కామయేతానుపదస్య దన్నమద్యాదితి పూర్ణాం తస్యోప దధ్యా దనుపదస్యదేవా న్నమత్తి [5]సహస్రం వై ప్రతి పురుషః పశూనాం యచ్ఛతి సహస్రమన్యే పశవో మధ్యే పురుషశీర్ష ముపదధాతి సవీర్యత్వాయోఖాయామపి దధాతి ప్రతిష్ఠామేవైన ద్గమయతి[7]వ్యృద్ధం వా ఏతత్పాత్రై ర్మేధ్యం యత్పురుషశీర్ష నుమృతం ఖలు వై ప్రాణాః (౨) అమృతగ్ం హిరణ్యం ప్రాణేషు హిరణ్యశల్కా న్పత్యస్యతి ప్రతిష్ఠామేవైన ద్గమయిత్వా ప్రాణైః సమర్ధ యతి [8]దధ్నా మధుమిశ్రేణ పూరయతి మధవ్యోఽసానీతి [9]శృతాతజ్క్యేన మేధ్యత్వాయ [10]గ్రామ్యం వా ఏతదన్నం యద్దధ్యారణ్యం మధు యద్దధ్నా మధుమిశ్రేణ పూరయత్యుభయ స్యావరుద్ధ్యై [11]పశుశీర్షాణ్యుప దధాతి పశవో వై పశుశీర్షాణి పశూనేవావ రున్ధే[12]యం కామయేతా పశుః స్యాదితి (౩)విషూచీనాని తస్యోపదధ్యా ద్విషూచ ఏవాస్మాత్పశూ న్దధాత్యపశురేవ భవతి యం కామయేత పశుమాన్స్యాదితి సమీచీనాని తస్యోప దధ్యాత్సమీచ ఏవాస్మై పశూ

న్దధాతి పశుమానేవ భవతి [12]పురస్తా త్పృతీచీన మశ్వస్యోప దధాతి పశ్చాత్పృచీన మృష
భస్యోపశవో వా అన్యే గోఅశ్వేభ్యః పశవో గోఅశ్వానేవాస్మై సమీచో దధాత్యే[13]తావన్తో వై
పశవః (4)ద్విపాదశ్చ చతుష్పాదశ్చ తాన్యా ఎతదగ్నౌ ప్ర దధాతి యత్పశుశీర్షాణ్యుప దధా
త్యము మారణ్యమను తే దిశామిత్యాహ గ్రామ్యేభ్య ఏవ పశుభ్య ఆరణ్యా న్పశూన్ప్ర చ
మనూత్పృజతి తస్మాత్పశావత్పశూనాం ప్రజాయమానానా మారణ్యాః పశవః కనీయాగ్ంసః
శుచాహ్యృతాః [14]సర్పశీర్షముప దధాతి యైవ సర్పే త్విషిస్తామేవావ రున్ధే(3) [15]యత్సమీచీనం
పశుశీర్షే రుపదధ్యా ద్గ్రామ్యా న్పశూన్దగ్ంశుకాః స్యుర్యద్విషూచీన మారణ్యా న్యజురేవ వదే
దవ తాం త్విషిగ్ం రున్ధే యా సర్పే న గ్రామ్యాన్పశూ న్హినస్తి నాఽఽరణ్యా[16]నథో ఖల్వాప
ధేయమేవ యదుపదధాతి తేన తాం త్విషిమవ రున్ధే యా సర్పే యద్యజుర్వదతి తేన
శాన్తమ్ ॥ ౬ ॥

(ఊనాం, తస్యోప ప్రాణాః స్యాదితి వై పశవో రున్ధే చతుశ్చత్వారిగ్ంశచ్చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే ద్వితీయప్రపాఠకే నవమోఽనువాకః ॥ ౬ ॥

## వేదార్థదీపిక

అవతారిక: ఆష్టమానువాకమునందు స్వయమాత్మజ్ఞా స్థాపనము చెప్పఁబడినది. ఈ నవమానువాకమునందు ఉఖా స్థాపనము చెప్పఁబడుచున్నది. ఉఖ-అన్నమును వండుటకుపయోగించు స్థాలి. (ఓషతి-భోజనస్థానం గచ్ఛతీతి, ఉఖా. ఉఖ-గతౌ'- భోజ స్థానమును పొందునది.

1. అర్థము: ఉఖాం-ఉఖ. సంభృతం యత్-సంపాదింపఁబడినచో, ఏతత్-ఇది, ఏషాం లోకానామ్-ఈ పృథివ్యాది లోకములకు, జ్యోతిర్వై-జ్యోతిస్సై. ఉఖామ్-ఉఖను, ఉపదధాతి యత్-ఉపధానము చేసినచో, యజమానః-యజమానుఁడు, ఏభ్యఃలోకేభ్యః ఏవ-ఈ పృథివ్యాది లోకములనుండియే, జ్యోతిః-తేజస్సును, అవరున్ధే-పొందుచున్నాఁడు.

తాత్పర్యము: ఉఖారూప వస్తువు ఈ పృథివ్యాదిలోకములకు సంబంధించిన తేజస్సే. ఉఖను ఉపధానము చేసినచో యజమానుఁడు ఈ పృథివ్యాది లోకములనుండియే తేజస్సును పొందును. కావున తేజస్సంపాదనముకొఱకు ఉఖను ఉపధానము చేయవలెను. ఈ మంత్రము ఉఖోపధాన విధాయకము.

2. అర్థము: మధ్యతఃఅగ్నిమధ్యమందు, ఉపదధాతిఉఖను ఉపధానము చేయవలెను. మధ్యతఃమధ్యమునుండియే, అస్యైఈ యజమానునికొఱకు, జ్యోతిఃతేజస్సును, దధాతిఅగ్ని కలుగఁజేయుచున్నాఁడు. తస్మాత్ఆ కారణము వలన, మధ్యతఃఉదర మధ్యమందలి, జ్యోతిఃజఠరాగ్నిరూప తేజస్సును, ఉపాస్మ హేసేవించుచున్నాము (అనుభవించుచున్నాము).

తాత్పర్యము: అగ్నిమధ్యమందు ఉఖను ఉపధానము చేయవలెను. మధ్యమునుండియే అగ్ని యజమానునకు తేజస్సు నొసఁగుచున్నాఁడు. కావున మనము ప్రతిదినము ఉదర మధ్యమందలి జఠరాగ్నిరూప జ్యోతిస్సును అనుభవించుచున్నాము.

3. అర్థము: సికతాభిఃఇసుకతో, పూరయేత్ఉపధేయమైన ఉఖను పూరించవలెను. ఏతత్ వైఇదియే, వైశ్వానరస్య అగ్నేఃవైశ్వానరాగ్నియొక్క, రూపమ్స్వరూపము. (ఏవం సతిఇట్లు కాఁగా, యజమానఃయజమానుఁడు), వైశ్వానరమ్వైశ్వానరాగ్నిని, రూపేణైవవైశ్వానరాగ్ని రూపముచేతనే, అవరున్ధేపొందుచున్నాఁడు.

తాత్పర్యము: ఉపధానమునకు పూర్వము ఉపధేయమైన ఉఖను ఇసుకతో నింపవలెను. ఇదియే వైశ్వానరాగ్నియొక్క స్వరూపము. ఇట్లు చేసినచో యజమానుఁడు వైశ్వానరాగ్నిని వైశ్వానరాగ్ని రూపముతోనే పొందును. ఇచట ఉఖకు సికతాపూరణము విహితమైనది. సికతాశబ్దము నిత్యబహువచనము.

4. అర్థము: అధ్వర్యుఃఅధ్వర్యుఁడు, యమ్ఏ యజమానుని, క్షోధుకఃస్యాదితిఅన్నరహితుఁడు కావలయునని, కామయేతకోరునో, తస్యఆ యజమానునకు, ఊనామ్కొంచెము ఇసుకతో పూరింపఁబడిన ఉఖను, ఉపదధ్యాత్ఉపధానము చేయవలెను. (తదాఅప్పుడు, నఃఆ యజమానుఁడు,) క్షోధుకఃఏవఅన్నరహితుఁడే, భవతిఅగుచున్నాఁడు. యమ్ఏ యజమానుని, అనుపదస్యత్క్షీణించని, అన్నమ్అన్నమును, అద్యాత్ ఇతిభుజించుఁగాక అని, కామయేతకోరునో, తస్యఆ యజమానునకు, పూర్ణామ్ఇసుకతో సంపూర్ణముగ నిండిన ఉఖను, ఉపదధ్యాత్ఉపధానము చేయవలెను. తథా సతిఅట్లు కాఁగా, సఃఆ యజమానుఁడు, అనుపదస్యత్అన్నమ్ ఏవక్షీణించని అన్నమునే, అత్తితినుచున్నాఁడు.

తాత్పర్యము: ఇచట సికతాపూరణము అన్వయవ్యతిరేకములచే ప్రశంసింపఁబడుచున్నది. అధ్వర్యుఁడు ఏ యజమానుఁడు అన్నము లేనివాఁడు కావలయునని కోరునో, ఆ యజమానుని నిమిత్తము ఇసుకతో సంపూర్ణముగా నిండింపఁబడని (కొంచెము ఇసుకతో నిండిన) ఉఖను ఉపధానము చేయవలయును. అప్పు డా యజమానుఁడు అన్నరహితుఁ డగును. (ఇది వ్యతిరేకము.) ఏ యజమానుఁడు క్షీణించనట్టి అన్నమును తినుఁగాక అని కోరునో, ఆ యజమానుని నిమిత్తము ఇసుకతో సంపూర్ణముగ నిండిన ఉఖను ఉపధానము చేయవలెను. అప్పు డా యజమానుఁడు క్షీణించని అన్నమునే తినును. (ఇది అన్వయము.)

5. అర్థము: (ఇచట పురుషుని శిరస్సు, అశ్వము, వృషభము, పొట్టేలు, మేఁకపోతులయొక్క శిరస్సులు ఉపధానము చేయఁబడవలసియున్నవి. వానిలో) పురుషఃవైపురుషుఁడు ఒక్కఁడే, పశూనాం సహస్రమ్వేయి పశువులను, (యజమానాయయజమానునికొఱకు,) ప్రతియచ్ఛతిఇచ్చుచున్నాఁడు అన్యే పశవఃఅశ్వ వృషభాది పశువులు (నాలుగును కలసి), సహస్రమ్వేయి పశువులను, (యజమానాయయజమానునికొఱకు,

ప్రతిదుచ్ఛన్తి=ఇచ్చుచున్నవి. తత్=ఆ కారణమువలన,) సవీర్యత్వాయ=వీర్యసాహిత్యమునకై, మధ్యే=అశ్వ వృషభాదుల శిరస్సుల మధ్యమందు, పురుష శీర్షమ్=పురుష శిరస్సును, ఉపదధ్యాత్=ఉపధానము చేయవలయును.

తాత్పర్యము: ఈ కర్మవిశేషమునందు ఇష్టకాదుల ఉపధానమువలె పురుషశిరస్సును, అశ్వ వృషభాదుల శిరస్సులను యజమానుడు అగ్నియందు ఉపధానము చేయవలయును. ఉపధేయములయిన వీనిలో పురుషుడొక్కడే యజమానునకు పశుసహస్రము నిచ్చుచున్నాడు. అశ్వ వృషభాదులు నాలుగును కలసి యజమానునకు పశుసహస్రము నిచ్చుచున్నవి. ఇందువలన అశ్వాదులకంటె పురుషుడు అతిప్రశస్తుడని వ్యక్త మగుచున్నది. కావున ఉపధేయములయిన అశ్వాదుల శిరస్సుల నడుమ పురుషశిరస్సు నుపధానము చేయవలెను. ఇట్లు చేసినచో యజమానునకు వీర్యసాహిత్యము కలుగును. యజమానుడు వీర్యవంతుడగునని యర్థము.

6. అర్థము: ఊధ్న్యామ్=ఊధస్సమీపమునందు, అపిదధాతి=పురుషశిరస్సు నుంచవలెను. (ఏవం సతి=ఇట్లు కాగా) ఏనత్=ఈ పురుష శిరస్సు, ప్రతిష్ఠామ్=ప్రతిష్ఠను, గమయతి=(యజమానునకు) కలిగింపజేయును.

తాత్పర్యము: ఉపధేయమైన పురుషశిరస్సును ఊధస్సమీపమున నుంచవలెను. ఇట్లు చేసినచో పురుష శిరస్సు యజమానునకు ప్రతిష్ఠను కలుగజేయును.

7. అర్థము: పురుషశీర్షం యత్=పురుషశిరస్సు అనునది యేది కలదో, ప్రాణైః వ్యర్ధమ్=ప్రాణములచే వియుక్తమైన, ఏతత్=ఈ పురుష శిరస్సు, అమేధ్యం వై=అపవిత్రమైనదే (యజ్ఞానర్హము). ప్రాణాః వై=ప్రాణములే, అమృతం ఖలు=అమృతము కదా: హిరణ్యమ్=బంగారము, అమృతమ్=అమృతము. (అతః=ఈ కారణము వలన,) ప్రాణేషు=ప్రాణస్థానములైన ముఖాదులందు, హిరణ్యశల్కాన్=బంగారపు ముక్కలను, ప్రత్యస్యతి=ఉంచవలెను. తథా సతి=అట్లు కాగా, ఏనత్=ఊధస్సమీపమున ప్రతిష్ఠాపితమైన ఈ పురుష శిరస్సు, ప్రతిష్ఠామ్=ప్రతిష్ఠను, గమయిత్వా=పొందించి, ప్రాణైః=ప్రాణములతో, సమర్ధయతి ఏవ=నిశ్చయముగ సమృద్ధిని కలుగజేయుచున్నది.

తాత్పర్యము: ఊధస్సమీపమున ప్రతిష్ఠాపితమైన ఈ పురుష శిరస్సు ప్రాణవిహీన మగుటచే (అమేధ్యము) యజ్ఞానర్హమైనది. ప్రాణములైతే మరణము లేనివి కావున అమృతమని చెప్పబడుచున్నవి. లోకమునందు ఏ ప్రాణికైనను ప్రాణ వియోగము కాగానే శరీరమునకే మరణము కాని ప్రాణములకు కాదనుట ప్రసిద్ధము. బంగారము అగ్ని సంయోగమునందుగూడ నశించదు కావున అమృతము. కావున ప్రాణ సంచార స్థానములైన ముఖాదులందు హిరణ్యశకలముల నుంచవలెను. ఇట్లు చేసినచో ఊధస్సమీపమున ప్రతిష్ఠాపితమైన పురుష శిరస్సు యజమానునకు ప్రతిష్ఠను కలుగజేసి ప్రాణములచే సమృద్ధిని కలుగజేయును.

8. అర్థము: మధవ్యః అసాని ఇతి='నేను మధురరస భోగ యోగ్యుడను అగుదునుగాక' అను నభిప్రాయముతో, పురుషశిరః=పురుషశిరస్సును, మధుమిశ్రేణ=తేనెతో కలిపిన, దధ్నా=పెరుగుతో, పూరయతి=నిండింపజేయవలెను.

తాత్పర్యము: నేను మధురరసము ననుభవించుటకు యోగ్యుడ నగుదును గాక అను నభిప్రాయముతో యజమానుడు ఈ పురుషశిరస్సును మధువుతో కలిపిన దధితో పూరించవలెను.

9. అర్థము: మేధ్యత్వాయ=పవిత్రతకొఱకు, శృతాతస్యేన=క్షీరాతంచనములచే నిష్పన్నమైన దధితో, పురుషశిరః=పురుష శిరస్సును, పూరయేత్=పూరించవలెను. ఆతంచనము=తోడుపెట్టుట, చేమిరిపెట్టుట.

తాత్పర్యము: దధి రెండు విధములుగా నేర్పడును. రజతాదికము నుంచిన పాలు స్వయముగానే ఘనీభవించును. అది యొకర్థకమైన దధి. వక్వమైన క్షీరమునందు తోడుపెట్టినచో అదియు దధి యగును. ఈ రెండవ విధమైన దధితో పురుషశిరస్సును పూరించవలెను. దీనివలన పురుషశిరస్సునకు పవిత్రత యేర్పడును.

10. అర్థము: దధి యత్–దధి యేది కలదో, ఏతత్–ఇది, గ్రామ్యమ్ అన్నం వై–గ్రామమునందు సంపన్నమగు ఆహారమే. మధు–తేనె, ఆరణ్యమ్–అరణ్యమునందు సంభవించునది. మధు మిశ్రిత దధ్నా–మధువుతో కలిపిన పెరుగుతో, పూరయతి యత్–పురుషశిరస్సును నింపినచో, ఏతత్–ఇది, ఉభయస్య–గ్రామ్యము, ఆరణ్యమును అయిన ఉభయ విధాహారముయొక్క, అవరుద్ధ్యై–ప్రాప్తికొఱకు, భవతి–అగుచున్నది.

తాత్పర్యము: దధి గ్రామమునందు ఉత్పత్తియగు ఆహారము, మధువు అరణ్యమునందు ఉత్పత్తియగు ఆహారము. ఇట్టి మధుమిశ్రితమైన దధితో పురుషశిరస్సును పూరించి ఆ పురుషశిరస్సును ఉఖా సమీపమున ప్రతిష్ఠించిన యజమానుడు ఉభయ విధమగు ఆహారమును పొందును. (ఇచట దధిమధు ద్వయము ప్రశంసించబడినది.)

11. అర్థము: పశుశీర్షాణి–పశువుల శిరస్సులను, ఉపదధాతి–ఉపధానము చేయవలెను. పశవః వై–పశువులే, పశుశీర్షాణి–పశుశిరస్సులు. ఏవం కృతవాన్–ఇట్లు చేసిన యజమానుడు, పశూన్–పశువులను, అవరుద్ధే ఏవ–నిశ్చయముగ పొందుచున్నాడు.

తాత్పర్యము: పశువుల శిరస్సులను ఉపధానము చేయవలెను. పశువులే పశుశిరస్సులు కనుక పశుశీర్షోపధానము చేసిన యజమానుడు నిశ్చయముగ పశువులను పొందును. (ఇచట పశుశీర్షోపధానము విహిత మైనది).

12. అర్థము: (అధ్వర్యుః–అధ్వర్యుడు), యమ్–ఏ యజమానుని గూర్చి, అపశుః–పశురహితుడు, స్యాత్ ఇతి–అగుగాక అని, కామయేత–కోరునో, తస్య–ఆ యజమానునకు, విషూచీనాని–పురుషశిరస్సునుగూర్చి పశుశీర్షములను విముఖములనుగా, ఉపదధ్యాత్–ఉపధానము చేయవలెను. (తదా–అప్పుడు, అధ్వర్యుః–అధ్వర్యుడు,) అస్మాత్–ఈ యజమానునివలన, పశూన్–పశువులను, విషూచః ఏవ–విముఖములైనవానినిగానే, దధాతి–కలుగఁజేయుచున్నాడు. యజమానః–యజమానుడు, అపశుః ఏవ–పశురహితుడే, భవతి–అగుచున్నాడు. అధ్వర్యుః–అధ్వర్యుడు, యమ్–ఏ యజమానునిగూర్చి, పశుమాన్–పశువులు కలవాడు, స్యాత్ ఇతి–అగుగాక అని, కామయేత–కోరునో, తస్య–ఆ యజమానునకు, సమీచీనాని–పశుశీర్షములను పురుషశిరస్సున కభిముఖము లైనవానినిగా, ఉపదధ్యాత్–ఉపధానము చేయవలెను. (తథా కృతే సతి–అట్లుచేయఁబడఁగా, అధ్వర్యుః–అధ్వర్యుడు), అస్మై–ఈ యజమానునికొఱకు, పశూన్–పశువులను, సమీచః ఏవ–అభిముఖములైన వానినిగానే, దధాతి–కలుగఁజేయుచున్నాడు. తదా–అప్పుడు, సః–ఆ యజమానుడు, పశుమానేవ–పశువులు కలవాడే, భవతి–అగుచున్నాడు.

తాత్పర్యము: ఏ యజమానుడు పశురహితుడు కావలెనని అధ్వర్యుడు కోరునో, ఆ యజమానుని నిమిత్తము పశుశిరస్సులను పురుషశిరస్సును గూర్చి విముఖములుగా ఉపధానము చేయవలెను. అట్లు ఉపధానము చేసిన అధ్వర్యుడు ఆ యజమానునకు పశువులను విముఖములనుగాఁ జేసినవాఁ డగుచున్నాడు. అప్పు డా యజమానుడు పశురహితుఁ డగును. ఏ యజమానుడు పశుమంతుడు కావలెనని అధ్వర్యుడు కోరునో, ఆ యజమానుని నిమిత్తము పశుశిరస్సులను పురుషశిరస్సున కభిముఖములైన వానినిగా ఉపధానము చేయవలెను. అట్లు ఉపధానము చేసిన అధ్వర్యుడు ఆ యజమానునకు పశువుల నభిముఖములైనవానినిగాఁ జేసినవాఁ డగుచున్నాడు. అప్పు డా యజమానుడు పశుమంతుఁ డగును. ఇచట అన్వయ వ్యతిరేకములచే పశుశీర్షములకు పురుషశీర్షాభిముఖ్యము విధింపఁబడినది. ఇందు మొదటిభాగము వ్యతిరేకము. రెండవభాగము అన్వయము.

13. అర్థము: అశ్వస్య=అశ్వముయొక్క, (శిరః=శిరస్సును), పురస్తాత్=తూర్పుదిక్కునందు, ప్రతీచీనమ్=పశ్చిమ దిగభిముఖముగ, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. ఋషభస్య=వృషభముయొక్క (శిరః=శిరస్సును,) పశ్చాత్=పశ్చిమ దిక్కునందు, ప్రాచీనమ్=తూర్పుదిక్కున ప్రభిముఖముగ, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. గోఅశ్వేభ్యః=గవాశ్వములకంటె, అన్యే పశవః=ఇతర పశువులు, అపశవః వై=పశువులు కానివే. తస్మాత్=గవాశ్వముల శిరస్సులను అభిముఖ్యముగ ఉపధానము చేయుటవలన, అధ్వర్యుః=ఉపధానము చేసిన అధ్వర్యుడు, అస్మై=ఈ యజమానునికొఱకు, గోఅశ్వాన్=గోవులను, అశ్వములను, సమీచః=అభిముఖములనుగా, దధాతి=ధరింపఁ జేయుచున్నాఁడు (చేయుచున్నాఁడు).

తాత్పర్యము: (పూర్వమంత్రమున సామాన్యాకారముగ విహితమైన పశుశీర్షోపధానము ఇచట విశేషాకారముగ విహితమైనది.) అశ్వ శిరస్సును తూర్పుదిక్కునందు పశ్చిమ దిగభిముఖముగ ఉపధానము చేయవలెను. వృషభ శిరస్సును పశ్చిమ దిక్కునందు ప్రాగ్దిగభిముఖముగ ఉపధానము చేయవలెను. గోఅశ్వములకంటె భిన్నములయిన పశువులు పశుత్వజాతికి చెందినను అవి అప్రశస్తము లగుటచే అపశువులుగా పరిగణింపఁబడుచున్నవి. అందువలన ప్రశస్తము లయిన గవాశ్వ శిరస్సులను అభిముఖ్యముగ ఉపధానము చేయుటచే అధ్వర్యుఁడు యజమానునకు పర్వ పశువులను అభిముఖములైన వానినిగానే చేయుచున్నాఁడు.

14. అర్థము: ద్విపాదః=రెండు పాదములు గల మనుష్యాదులు, చతుష్పాదః చ=నాలుగు పాదములుగల గవాదులును, (యే=ఏవి, సన్తి=కలవో,) ఏతావన్తః ఏవ=ఈ మాత్రమే (ఇవియే), పశవః=లోకములందుఁ గల పశువులు. యత్=ఎప్పుడు, పశుశీర్షాణి=పశుశిరస్సులను, ఉపదధాతి=(అగ్నియందు) ఉపధానము చేయుచున్నాఁడో, ఏతత్=ఇప్పుడు, తాన్ వై=ఆ యన్నిటినే, అగ్నౌ=అగ్నియందు, ప్రదధాతి=ప్రక్షేపము చేసినవాఁ డగుచున్నాఁడు. హే అగ్నే!=ఓ యగ్నీ!, తే=నీకు, ఆరణ్యమ్=ఆరణ్య సంబంధియగు పశువుమ, అనుదిశామి=అనుపరించి యిచ్చుచున్నాను, ఇతి ఆహ=అని చెప్పుటచే, గ్రామ్యేభ్యః=గ్రామ సంబంధులగు, పశుభ్యః=పశువులకంటె, ఆరణ్యాన్ పశూనేవ=అరణ్య సంబంధు లయిన పశువులనే, శుచమను=అగ్ని తాపమును గూర్చి, ఉత్పృజతి=ప్రేరణచేసినవాఁ డగుచున్నాఁడు. తస్మాత్=ఆ కారణవలన, సమావత్ ప్రజాయమానానామ్=సమానముగా పుట్టుచున్న, పశూనామ్=పశువులలో, ఆరణ్యాః పశవః=అరణ్య పశువులు, శుచా ఋతాః హి=వహ్నితాపముచే పొందఁబడిన వగుటచే, కనీయాంసః=అల్పము లైనవి. (మూల్యానర్హములైనవి.)

తాత్పర్యము: ఉపస్థాన మంత్రములందు అరణ్య పశువిధికిఁ గల తాత్పర్యము ఇచట చెప్పఁబడుచున్నది. లోకమునందు ద్విపాదులగు మనుష్యాదులు, చతుష్పాదులగు గవాదులు అను రెండు విధములయిన పశువులే కలవు. అగ్నియందు పురుష శిరస్సులకు కూడ ఉపధానము చెప్పఁబడుటచే యజ్ఞకర్త అగ్నియందు అన్ని విధములయిన శీర్షముల నుపధానము చేయుచున్నాఁడని స్పష్టమగుచున్నది. తత్పరిహారమునకై అగ్నియందు ఆరణ్యపశు శిరఃప్రక్షేపము మఱల విహిత మైనది. సర్వశిరస్సును అగ్నియందు ఉపధానము చేయవలెనని 15వ మంత్రమునందు చెప్పుటచే గ్రామ్యపశువులనుండి వేరుచేసి ఆరణ్యపశువులను గూర్చి వహ్నితాపము ప్రేరణ చేయఁబడినది. ఆరణ్య పశువులు వహ్నితాపము పొందుటచే అవి గ్రామ్యపశువులకంటె హీనము లయినవి. అవఁగా మూల్య రహితము లైనవని స్పష్టమగుచున్నది.

15. అర్థము: సర్వశీర్షమ్=సర్వశిరస్సును, ఉపదధాతి=అగ్నియందు ఉపధానము చేయవలెను. సర్వే=సర్వమునందు, యైవ త్విషిః=ఏ కాంతియే, (అస్మి=కలదో,) తామేవ=ఆ కాంతినే, (యజమానః=యజమానుఁడు,) అవరున్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: సర్వశిరస్సును అగ్నియందు ఉపధానము చేయవలెను. అట్లు చేసిన యజ్ఞకర్త సర్వమునం దుండునట్టి కాంతినే పొందును. ఇది సర్వశీర్షోపధాన విధాయక మంత్రము.

16. అర్థము: పశుశీర్షైః=పశుశిరస్సులతో, సమీచీనమ్=సమ్ముఖముగ, (సర్పశిరః=సర్పశిరస్సును,) ఉపదధ్యాత్ యత్=ఉపధానము చేయుచో, గ్రామ్యాన్ పశూన్=గ్రామ్యపశువులను, దంశుకాః=హింసించునవి, స్యుః=అగును. విషూచీనమ్=విముఖముగా, ఉపదధ్యాత్ యత్=ఉపధానము చేయుచో, ఆరణ్యాన్=ఆరణ్య పశువులను, దంశుకాః=హింసించునవి, స్యుః=అగును. (తత్=ఆ కారణమువలన,) యజురేవ=మంత్రమునే, వదేత్=పఠించవలెను. (తదా=అప్పుడు, యజమానః=యజమానుఁడు,) సర్పే=సర్పమునందు, యా=ఏ కాంతి, అస్తి=కలదో, తాం త్విషిమ్=ఆ కాంతిని, అవరున్ధే=పొందుచున్నాఁడు. గ్రామ్యాన్ పశూన్=గ్రామ్య పశువులను, న హినస్తి=హింసించుట లేదు. ఆరణ్యాన్=ఆరణ్య పశువులను, న హినస్తి=హింసించుట లేదు.

తాత్పర్యము: సర్పశిరస్సును పశుశిరస్సులతో సమ్ముఖముగ ఉపధానము చేసినచో సర్పములు గ్రామ్యపశువులను హింసించునవి యగును. విముఖముగ ఉపధానము చేయుచో ఆరణ్య పశువులను హింసించునవి యగును. ఏత ద్దోషద్వయము లేకుండుటకై సర్పశిరస్సును ఉపధానము చేయకుండ మంత్రమునే పఠించవలెను. ఇట్లు చేసిన యజమానుఁడు సర్పమునందుఁ గల కాంతిని పొందును. మఱియు ఆ యజమానుఁడు గ్రామ్యపశువులను గాని, ఆరణ్యపశువులను గాని హింసించినవాఁడు కాఁడు.

17. అర్థము: అథో ఖలు=అటులైనచో, ఉపధేయమేవ=సర్పశిరస్సు నుపధానము చేయవలసినదే. తేన=ఆ ఉపధానముచే, సర్పే=సర్పమునందు, యా(త్విషిః)=ఏ కాంతి, అస్తి=కలదో, తాం త్విషిమ్=ఆ కాంతిని, (యజమానః=యజమానుఁడు), అవరున్ధే=పొందుచున్నాఁడు. యజుః=మంత్రమును, వదతి యత్=పఠించినచో, తేన=ఆ మంత్ర పాఠముచే, శాన్తం భవతి=పూర్వోక్తదోషద్వయము శమించుచున్నది.

తాత్పర్యము: అటులైనచో సర్పశిరస్సు నుపధానము చేయవలసినదియే. ఆ ఉపధానముచే యజమానుఁడు సర్పము నందలి కాంతిని పొందును. మంత్రపఠనముచేత పూర్వమంత్రమునందు చెప్పఁబడిన దోషద్వయము పరిహృత మగును. కేవల మంత్ర పఠన పక్షము నుపేక్షించి పూర్వోక్త దోషద్వయ పరిహారోపాయ ప్రదర్శన పూర్వకముగ ఉపధానమును ఈ మంత్రము విధించినది.

నవమానువాకము సమాప్తము.

— — —

అథ వళ్చమకాణ్డే ద్వితీయ ప్రపాఠకే దశమోఽనువాకః ।

మూలమ్ : [1]పశుర్వా ఏష యదగ్నిర్యోనిః ఖలు వా ఏషా పశోర్విక్రీయతే యత్పాఽచీన మైష్టకాద్యజుః క్రియతే రేతోఽవస్యా అపస్యా ఉప దధాతి యోనావేవ రేతో దధాతి [2]పళ్భ్యోప దధాతి పాక్త్రాః పశవః పశూనేవాస్మై ప్ర జనయతి [3]పళ్చ దక్షిణతో వజ్రో వా అపస్యా వజ్రేణైవ యజ్ఞస్య దక్షిణతో రక్షాగ్ంస్యప హన్తి [4]పళ్చ పశ్చాత్ (౧) ప్రాచీరుప దధాతి పశ్చాదేవాస్మై ప్రాచీనగ్ం రేతో ధీయతే పశ్చాదేవాస్మై ప్రాచీనగ్ం రేతో దధాతి [5]పళ్చ పురస్తా త్పఽతీచీ రుప దధాతి పళ్చ పశ్చాత్పఽచీ స్తస్మాత్ప్రాచీనగ్ం రేతో ధీయతే ప్రతీచీః ప్రజా జాయన్తే [6]పళ్భ్యోత్తరత శ్ఛన్దస్యాః పశవో వై ఛన్దస్యాః పశూనేవ ప్రజాతాన్ప్ర మాయతనమభి పద్యాహుత [7]ఇయం వా అగ్నే రతిదాహా దబిభేత్తైతాః (౨) అపస్యా అపశ్యత్తా ఉపాధత్త తతో వా ఇమాం నాత్యదహ ద్యదవస్యా ఉపదధాత్యస్యా అనతిదాహాయో[8]పచ హేయమదదిత్స బ్రహ్మణాఽన్నం యస్యైతా ఉపధీయన్తై య ఉ చైనా ఏవం వేదదితి [9]ప్రాణభృత ఉప దధాతి రేతస్యేవ ప్రాణా న్దధాతి తస్మా ద్వదన్పఽశ్యన్పశ్యఞ్ఛృణ్వ న్పశుర్జాయతే[10]ఽయం పురః (౩) ఋవ ఉతి పురస్తాదుప దధాతి ప్రాణ మేవైతాభి ర్ధారాయం దక్షిణా విశ్వకర్మేతి దక్షిణతో మన ఏవైతాభి ర్ధారాయం పశ్చాద్విశ్వవ్యచా ఇతి పశ్చాచ్ఛక్ష రేవైతాభి ర్ధారేద ముత్తరా త్పవరిత్యుత్తరతః శ్రోత్ర మేవైతాభి ర్ధారేయ ముపరి మతిరిత్యుపరిష్టా

ద్వాచ మేవైతాభి ర్దాధార [11]దశదశోప దధాతి సవీర్యత్వయా[13]క్షయా (౪)ఉప దధాతి తస్మా
దక్షయా పశవోఽక్షాని ప్ర హరన్తి ప్రతిష్ఠిత్యై [13]యాఃప్రాచీ స్తాభి ర్వసిష్ఠ ఆర్ధ్నోద్యా
దక్షిణా తాభి ర్భరద్వాజో యాఃప్రతీచీ స్తాభి ర్విశ్వామిత్రో యా ఉదీచీ స్తాభి ర్జమదగ్ని ర్యా
ఊర్ధ్వా స్తాభి ర్విశ్వకర్మా [14]య ఏవ మేతాసా మృద్ధిం వేదర్ధ్నోత్యేవ య ఆసామేవం
బన్ధుతాం వేద బన్ధుమా న్భవతి య ఆసామేవం కృప్తిం వేద కల్పతే (౫)అస్మై య ఆసా
మేవ మాయతనం వేదాఽఽయతనవా న్భవతి య ఆసామేవం ప్రతిష్ఠాం వేద ప్రత్యేవ తిష్ఠతి
[15]ప్రాణభృత ఉపధాయ సంయత ఉప దధాతి ప్రాణానేవాస్మి న్ధిత్వా సంయద్ధిఃసం
యచ్ఛతి తత్సంయతాగ్ం సంయత్త్వ మథో ప్రాణ ఏవాపానం దధాతి తస్మాత్ప్రాణాపానౌ
సంచరతో [16]విషూచీరుప దధాతి తస్మాద్విష్వఞ్చౌ ప్రాణాపానౌ [17]యద్వా అగ్నే రసం
యతమ్ (౬)అసువర్గ్యమస్య తత్సువర్గ్యోఽగ్ని ర్యత్సంయత ఉపదధాతి సమేవైనం
యచ్ఛతి సువర్గ్యమేవాక స్త్ర్యహిర్వయసఃకృతమయానా మిత్యాహ వయోభి రేవాయానవ
రున్ధేఽయై ర్వయాగ్ంసి [19]సర్వతో వాయుమతీ ర్భవన్తి తస్మాదయగ్ం సర్వతఃపవతే(౭)॥

(వశ్చాదీతాఃపురోఽక్షయా కల్పతేఽసంయతం వళ్చత్వారిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే ద్వితీయప్రపాఠకేద్రశమోఽనువాకఃఽ ॥౧౦॥

## వేదార్థదీపిక

**అవతారిక:** నవమానువాకమునందు ఉఖాది స్థాపనము చెప్పఁబడినది. ఈ దశమానువాకమువందు ప్రథమ చితియందు అవస్యాదీష్టకోపధానము చెప్పఁబడుచున్నది. అట్లింగ గతములైన మంత్రములచే ఉపదేయములైన ఇష్టకలకు అవస్యలని పేరు.

1. **అర్థము:** అగ్నిః యత్-అగ్ని యేది కలదో, ఏషః-ఈ యగ్ని, వపుః వై-వపువే, ఐష్టకాత్-ఇష్టకోపధానముకంటె, ప్రాచీనం యజుః యత్-పూర్వపుదైన ఏ అంగజాతము చేయఁబడుచున్నదో, వపోః-వపువునకు,ఏషా యోనిః వై-ఈ యోనియే, విక్రియతే ఖలు-వికృత మగుచున్నది కదా: అవస్యా-అవస్య నామకమైన ఇష్టక (ఇటుక), రేతః-రేతస్స్థానీయ మైనది. అవస్యాః-అవస్య నామకములైన ఇష్టకలను, ఉపదధాతి-ఉపధానము చేయవలెను. (తథా సతి-అట్లు కాఁగా, యజమానః-యజమానుఁడు,) యోనావేవ-యోనియందే, రేతః-రేతస్సును, దధాతి-స్థాపించినవాఁ డగుచున్నాఁడు.

**తాత్పర్యము:** అగ్ని వపుప్రాప్తి హేతు వగుటచే వపు స్వరూపమే యనఁబడుము. (వపువుగా పరిణంవఁబడినది.) ఇష్టకోపధానమునకు పూర్వము అనుష్ఠింపఁబడిన అంగజాతముచేత వపువునకు ఈ యోనియే వికృత మగుచున్నది. లోకమునందు ఋతుకాలమునందు యోని రేతోధారణము నపేక్షించువిధముగ ఇష్టకోపధానమునకు పూర్వము వపువునకు యోనియైన అగ్ని రేతస్స్థానీయమైన ఇష్టకధారణము నపేక్షించుచున్నది. అవస్య నామకమైన ఇష్టక రేతస్స్థానీయ మైనది. కావున యజమానుఁడు అవస్యనామకములైన ఇష్టకల నుపధానము చేయవలెను. అట్లు చేసిన యజమానుఁడు యోనియందే రేతోధారణము చేసినవాఁ డగుచున్నాఁడు. చతుర్థకాండము చతుర్థ ప్రపాఠకము ప్రథమానువాకమునందలి "గాయత్రీ చ్ఛన్దః" ఇత్యాది మంత్రములచే చేయవలసిన ఇష్టకోపధానము ఈ మంత్రమున విధింపఁబడినది.

2. **అర్థము:** (పురస్తాత్-తూర్పుదిక్కునందు,) వళ్చ-అయిదు అవస్యలను (ఇటుకలను), ఉపదధాతి-ఉపధానము చేయవలెను. వపవః-వపువులు, పాఙ్క్తాః-పాంక్తములు. (నాలుగుపాదములు, ఒక పుచ్ఛము, మొత్తము అయిదు కలవి కావున పంచత్వ సంఖ్యాకములు. తేన-ఆ ఉపధానముచేత, అధ్వర్యుః-అధ్వర్యుఁడు,) అస్మై-ఈ యజమానునికొఱకు, పశూన్-పశువులను ప్రజనయత్యేవ-నిశ్చయముగ పుట్టించుచున్నాఁడు.

**తాత్పర్యము:** అగ్నికి తూర్పుదిక్కునందు అయిదు అవస్య నామకములైన ఇష్టకలను ఉపధానము చేయవలెను. పుచ్ఛ పాదములతో వపువులు పంచత్వ సంఖ్య కలవి. అధ్వర్యుఁడు అయిదు ఇష్టకల నుపధానము చేయుటచేత ఈ యజమానునకు నిశ్చయముగ పశువులను పుట్టించును. పూర్వమంత్రమునందు సామాన్యాకారముగ విహితమైన ఇష్టకోపధానము ఈ మంత్రమున విశేషాకారముగ విధింపఁబడినది.

3. **అర్థము:** దక్షిణతః-దక్షిణదిక్కునందు, వళ్చ-అయిదు ఇష్టకలను, ఉపదధాతి-ఉపధానము చేయవలెను. అవస్యా-అవస్య నామకమైన ఇష్టక, వజ్రో వై-వజ్రమే. (తథా సతి-అట్లు కాఁగా, అధ్వర్యుః-అధ్వర్యుడు,) వజ్రేణైవ-వజ్రముచేతనే, యజ్ఞస్య-యజ్ఞముయొక్క, దక్షిణతః-దక్షిణ దిక్కునందలి, రక్షాంసి-రాక్షసులను అపహన్తి-పంహరించుచున్నాఁడు.

**తాత్పర్యము:** అధ్వర్యుఁడు అగ్నికి దక్షిణ దిక్కునందు అయిదు ఇష్టకల నుపధానము చేయవలెను. వజ్రమువలె ఈ అవస్య నామకమైన యిష్టక శత్రు నివారణ సమర్థ మగుటచే వజ్రమే. ఇట్లు ఉపధానము చేయుటవలన అధ్వర్యుఁడు యజ్ఞమునకు దక్షిణదిక్కునందున్న రాక్షసులను వజ్రముచేతనే సంహరించినవాఁ డగును. ఇచట ద్వితీయేష్టకా పంచకోపధానమునకు ప్రదేశము విహిత మైనది.

4. అర్థము: పశ్చాత్=పశ్చిమదిక్కునందు, పశ్చా=అయిదు అవస్య నామకములైన ఇష్టకలను, ప్రాచీః=ప్రాఙ్ముఖము కలవానినిగా, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. (లోకే=లోకమునందు, పశ్చాత్=పశ్చిమదిక్కునందు, ప్రాఙ్ముఖ స్థితేన=ప్రాఙ్ముఖుఁడుగా ఉన్నట్టి, పురుషేణ=పురుషునిచేత, యోనౌ=యోనియందు, రేతః=రేతస్సు, ధీయతే వై =ఉంచఁబడుచున్నది కదా: (ఏవం సతి=ఇట్లు కాఁగా,) అస్మై=ఈ యజమానుని కొఱకు, (అధ్వర్యుః=అధ్వర్యుఁడు,) పశ్చాత్=పశ్చిమదిక్కునందు, ప్రాచీనమ్=ప్రాఙ్ముఖాభి ముఖముగా, రేతః=రేతస్సును, దధాత్యేవ=నిశ్చయముగ ఉంచినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు పశ్చిమదిక్కునందు అయిదు అవస్య నామకములైన యిష్టకలను ప్రాఙ్ముఖములుగా ఉప ధానము చేయవలెను. లోకమునందు పురుషుఁడు పశ్చిమదిక్కునందు ప్రాఙ్ముఖుఁడుగా నుండి యోనియందు రేతస్సు నుంచుచున్నాఁడు కదా: కావున పై విధముగ నాచరించిన అధ్వర్యుఁడు యజమానునికొఱకు కూడ ఆ విధముగ చేసినవాఁ డగును. ఇచట తృతీయేష్టకా పంచకోపధానమునకు ప్రదేశము విహిత మైనది.

5. అర్థము: పురస్తాత్=తూర్పుదిక్కునందు, పశ్చా=అయిదు ఇష్టకలను, ప్రతీచీః=ప్రత్యవవర్గములుగా, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. పశ్చాత్=పశ్చిమదిక్కునందు, పశ్చా=అయిదు ఇష్టకలను, ప్రాచీః=ప్రతీచి నుండి ప్రాచీదిక్కున కభిముఖముగ, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. తస్మాత్=ఆ కారణము వలన, రేతః=రేతస్సు, ప్రాచీనమ్=తూర్పుదిక్కున కభిముఖముగ, ధీయతే=యోనియం దుంచఁబడు చున్నది. ప్రతీచీః=పశ్చిమదిగభిముఖులుగా, ప్రజాః=ప్రజలు, (సంతానము) జాయన్తే=పుట్టుచున్నారు.

తాత్పర్యము: తూర్పుదిక్కునందు ఉపధేయములైన అయిదు ఇష్టకలలో మొదటి దానిని తూర్పునందు, రెండవ యిష్ట కము దానికి పశ్చిమముగను, మూఁడవ యిష్టకము దానికి పశ్చిమముగను, మిగిలిన రెండింటిని ఈ రీతిగనే ఉపధానము చేయవలెను. ఇదియే ప్రత్యవవర్గ పద్ధతి. పశ్చిమ దిక్కునందు ఉపధేయములయిన అయిదు ఇష్టకలను తద్విపరీత పద్ధతిగ ఉపధానము చేయవలెను. కావున లోకమునందు తూర్పుదిక్కున కభిముఖముగ యోనియందు రేతస్సు ఉంచఁబడుచున్నది. పశ్చిమ దిగభిముఖముగ సంతానము పుట్టుచున్నది. ఇచట పూర్వ పశ్చిమ దిక్కులందలి ఇష్టకోపధానము ప్రశంసింపఁబడినది.

6. అర్థము: ఛన్దస్యాః=గాయత్ర్యాది చ్ఛందో దేవతాకములైన, పశ్చా=అయిదు ఇష్టకలను, ఉత్తరతః=ఉత్తర దిక్కు నందు, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. పశవః=పశువులు, ఛన్దస్యాః వై =ఛందో దేవతాకములే. (అధ్వర్యుః=ఈ విధముగ ఉపధానము చేసిన అధ్వర్యుఁడు,) ప్రజాతాన్=పుట్టిన, పశూన్=పశువులను, స్వమాయతనమేవ=స్వీయస్థానమునే, అభివర్యూహతి=పొందించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: గాయత్ర్యాది చ్ఛందో దేవతాకములైన అయిదు ఇష్టకలను ఉత్తర దిక్కునందు ఉపధానము చేయవలెను. పశువులు ఛందో దేవతాకములు కావున ఈ విధముగ ఉపధానము చేసిన అధ్వర్యుఁడు పుట్టిన పశువులను స్వస్థానమునే పొందించినవాఁ డగును. ఇచట చతుర్థ పంచకేష్టకోపధానమునకు ప్రదేశము విహిత మైనది.

7. అర్థము: ఇయమ్=ఈ భూమి, అగ్నేః=అగ్నియొక్క, అతిదాహాత్=ఎక్కువ తాపమువలన, అబిభేత్ వై =భయపడిన దఁట. సా=ఆ భయపడిన భూమి, ఏతాః అవస్యాః=ఈ అవస్యనామకేష్టకలను, అపశ్యత్=చూచెను. తాః=ఆ అవస్యేష్టకలను, ఉపాధత్త=ఉపధానము చేసెను. తతః=ఆ అవస్యేష్టకల ఉపధానమువలన, (అగ్నిః=అగ్ని,) ఇమామ్=ఈ భూమిని, నాత్యదహత్=ఎక్కువగ తపింపఁజేయలేదు. అవస్యాః=అవస్య నామకము లైన ఇష్టకలను, ఉపదధాతి యత్=ఉపధానము చేయుచున్నచో, (తత్=ఆ ఉపధానము,) అస్యాః=ఈ భూమియొక్క, అనతిదాహాయ=అతితాపము కలుగకుండుటకై, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: ఈ భూమి అగ్నియొక్క అతిదాహమువలన భయపడెను. అప్పుడు ఆ భూమి అవస్యేష్టకలను అగ్నిదాహ నివారకములనుగా తెలిసికొనెను. అవ్వు డా భూమి అవస్యేష్టకల నుపధానము చేసెను. ఆ యుపధానము

వలన అగ్ని యీ భూమిని ఎక్కువగ తపింపఁజేయలేదు. కావున, అవస్యేష్టకోపధానము అగ్ని అతిగ దహింపకుండుటకు సాధన మగుచున్నది.

8. అర్థము: యస్య=ఏ యజమానుని నిమిత్తము, ఏతాఃఈ అపస్యేష్టకలు, ఉపధీయన్తే=ఉపధానము చేయఁబడునో, చ=మఱియు, యఃఏ యజమానుఁడు, ఏనాఃఈ అపస్యేష్టకలను, ఏవమ్=ఈ పూర్వోక్త విధముగ, వేద=తెలిసికొనునో, సఃఆ యజమానుఁడు, బ్రహ్మణా=ముఖ్యవృత్తిచే, అన్నమ్=అన్నమును, అదత్=తినును, ఇతి=అని, ఇయమ్=ఈ భూమి, ఉవాచ హ=చెప్పెనఁట.

తాత్పర్యము: ఏ యజమానుని నిమిత్తము ఈ అపస్యేష్టకలు ఉపధానము చేయఁబడునో, (తనకై అవస్యేష్టకల నుపధానము చేయించుకొనిన యజమానుఁడు,) మఱియు ఏ యజమానుఁడు పూర్వోక్త విధమున అవస్యేష్టకోపధానము తెలిసికొనునో, (అవస్యేష్టకోపధానమును పూర్వోక్తవిధముగ తెలిసికొనిన యజమానుఁడును) ఆ యజమానుఁడు ముఖ్యవృత్తిచే అన్నమును తినునని (సంపాదించుకొనునని) ఈ భూదేవి చెప్పెనఁట. కావున అవస్యేష్టకలు ప్రశస్తములని స్పష్ట మగుచున్నది.

9. అర్థము: ప్రాణభృతఃప్రాణభృత్' అను పేరుగల ఇష్టకలను, ఉపదధాతిఉపధానము చేయవలెను. (ఏవం కృతవాన్=ఇట్లు చేసిన యతడు,) రేతస్యేవ=రేతస్సునందే, ప్రాణాన్=ప్రాణములను, దధాతి=స్థాపించినవాఁడగుచున్నాఁడు. తస్మాత్=అందువలన, పశుఃపశువు, వదన్=మాటలాడుచు, ప్రాణన్=ప్రకర్షముగ శ్వాసాదుల బయట వెడలించుచు, పశ్యన్=చూచుచు, శృణ్వన్=వినుచు, జాయతే=పుట్టుచున్నది.

తాత్పర్యము: అధ్వర్యుఁడు యజమానుని నిమిత్తము రేతస్స్థానీయములైన అవస్యేష్టకలను ఉపధానము చేసిన పిమ్మట ప్రాణభృన్నామకము లయిన ఇష్టకలను ఉపధానము చేయవలెను. ఇట్లు చేసిన అధ్వర్యుఁడు రేతస్సునందే ప్రాణములను స్థాపించినవాఁడగును. కావున పశువు వాగాదివ్యాపారములతో కూడినదై పుట్టుచున్నది.

10. అర్థము: "అయం పురోభువఃఇతి='అయుం పురోభువ, అను మంత్రముచేత, పురస్తాత్=తూర్పుదిక్కునందు, ఉపదధాతి='ప్రాణభృత్' అను ఇష్టకలను ఉపధానము చేయవలెను. అయమ్=ఈచిత్యాగ్ని కాని, యజమానుఁడు కాని, ఏతాభిఃఈ ప్రాణభృన్నామకములయిన ఇష్టకలచేత, ప్రాణమేవ=ప్రాణమునే, దాధార=ధరించినవాఁడగును. "అయం దక్షిణా విశ్వకర్మా". ఇతి="అయం దక్షిణా విశ్వకర్మా" అను మంత్రముచేత, దక్షిణతఃదక్షిణదిక్కునందు, ఉపదధాతి=ప్రాణభృ దిష్టకలను ఉపధానము చేయవలెను. ఏతాభిఃఈ యిష్టకలచేత, అయమ్=ఈ చిత్యాగ్ని కాని, యజమానుఁడు కాని, మనఃఏవ=మనస్సునే, దాధార=ధరించినవాఁడగును. "అయం పశ్చా ద్విశ్వవ్యచాఃఇతి="అయుం పశ్చా ద్విశ్వవ్యచాఃఅను మంత్రముచేత, పశ్చాత్=పశ్చిమ దిక్కునందు, ఉపదధాతి=ప్రాణభృ దిష్టకలను ఉపధానము చేయవలెను. ఏతాభిఃఈ యిష్టకలచేత, అయమ్=ఈ చిత్యాగ్ని కాని, యజమానుఁడు కాని, చక్షుఃఏవ=చక్షుస్సు (దృష్టి)నే, దాధార=ధరించినవాఁడగును. ఉత్తరతఃఉత్తరదిక్కునందు, "ఇదముత్తరాత్సువఃఇతి="ఇదముత్తరాత్సువఃఅను మంత్రముచేత, ఉపదధాతి=ప్రాణభృ దిష్టకలను ఉపధానము చేయవలెను. ఏతాభిఃఈ యిష్టకలచేత, అయమ్=ఈ చిత్యాగ్ని కాని, యజమానుఁడు కాని, శ్రోత్రమేవ=శ్రోత్రము (వినికిడి) నే, దాధార=ధరించినవాఁడగును. "ఇయము వరి మతిఃఇతి="ఇయ ముపరిమతిఃఅను మంత్రముచే, ఉపరిష్టాత్=ఊర్ధ్వభాగమున, ఉపదధాతి=ప్రాణభృన్నామకములయిన ఇష్టకలను ఉపధానము చేయవలెను. ఏతాభిఃఊర్ధ్వభాగమున ఉపధానము చేయఁబడిన ఈ ప్రాణభృన్నామకేష్టకలచేత, అయమ్=ఈ చిత్యాగ్ని కాని, యజమానుఁడు కాని, వాచమేవ=వాక్కునే, దాధార=కలిగినవాఁడగును.

తాత్పర్యము: యజమానుని నిమిత్తము అధ్వర్యుఁడు "అయం పురోభువస్తస్య ప్రాణో భూయాసో వసన్తః ప్రాణాయనఃఇత్యాది మంత్రములను పఠించుచు ప్రాణభృత్సంజ్ఞకము లయిన యిష్టకలను ప్రాచ్యాది దిక్కు

లందు ఉపధానము చేయవలెను. ఈ మంత్రములు చతుర్థకాండము తృతీయ ప్రపాఠకము ప్రథమానువాకమునందుఁ గలవు. ఓ యిష్టకాఃప్రజావతి గృహీతమైన నీచేత సర్వప్రజల ప్రాణాది సిద్ధికొఱకు నిన్ను ఉపధానము చేయుచున్నాను అని ఆ యా మంత్రముల తాత్పర్యార్థము. తత్తద్వివరణము చతుర్థకాండమునందుఁ జేయఁబడినది. ఉపధానము చేయఁబడిన ఈ ప్రాణభృత్సంజ్ఞకములయిన యిష్టకలచేత చిత్యాగ్ని కాని, యజమానుఁడు కాని ప్రాణాదులను ధరించినవాఁడగును.

11. అర్థము: దశదశ ఉపదధాతి=ఒక్కొక్క మంత్రమును పది పర్యాయములు పఠించి పది యిష్టకలను ఉపధానము చేయవలెను. ఏతత్=ఈ యుపధానము, వీర్యత్వాయ=చిత్యాగ్నికి వీర్య దార్ఢ్యముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: పూర్వోక్త మంత్రములను పదేసి పర్యాయములు ఆవృత్తి చేసి పది యిష్టకల నుపధానము చేయవలెను. ఈ ఉపధానముచేత చిత్యాగ్నికి వీర్య దార్ఢ్యము కలుగును.

12. అర్థము: అక్షయా=వక్రరీతిచే, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. (పశ్చిమ దిక్కునందు ఉపధానము నారంభించి తూర్పుదిక్కునందు సమాప్తి చేయుట ఆర్జవ మనఁబడును. నైర్ఋతి దిక్కునందు ఉపధానము నారంభించి ఈశాన్య దిక్కునందు సమాప్తి చేయుట వక్రత్వము.) తస్మాత్=ఆ కారణమువలన, పశవఃపశువులు, అఙ్గాని=అవయవములను (పాదములను), అక్షయా=వక్రముగా, ప్రహరన్తి=చలింపఁజేయుచున్నవి. (ఏతత్=ఈ ఉపధానము,) ప్రతిష్ఠిత్యై=ప్రకృష్టమైన స్థితి (ఉనికి) కొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: పూర్వోక్తమైన వక్రరీతిగ ఇష్టకల నుపధానము చేయవలెను. కావున లోకమునందు పశువులు ముందున్న దక్షిణ (కుడి) పాదమును ముందుకు జరిపి వెన్నుట ఎడమ వైపుదైన పెనుకనున్న పాదమును జరుపుచున్నవి. ఇది వక్రరీతి. 'అక్షయా' అను పదమునకు ఇదియే అర్థము. ఈ యుపధానము ప్రకృష్ట స్థితికి కారణ మగుచున్నది.

13. అర్థము: యాఃప్రాచీఃప్రాగ్దిక్కునకు సంబంధించిన యే యిష్టకలను, ఉపదధౌ=అధ్వర్యుఁడు ఉపధానము చేసెనో, తాభిఃఆ యిష్టకలచేత, వసిష్ఠఃవసిష్ఠమహర్షి, ఆర్ధ్నోత్=వృద్ధి నొందెను. దక్షిణాఃయాఃదక్షిణ దిక్కునకు సంబంధించిన యే యిష్టకలను, ఉపదధౌ=ఉపధానము చేసెనో, తాభిఃఆ యిష్టకలచే, భరద్వాజఃభరద్వాజ మహర్షి, ఆర్ధ్నోత్=వృద్ధి నొందెను. యాఃప్రతీచీఃపశ్చిమ దిక్సంబంధులయిన యే యిష్టకలను, ఉపదధౌ=అధ్వర్యుఁడు ఉపధానము చేసెనో, తాభిఃఆ యిష్టకలచేత, విశ్వామిత్రఃవిశ్వామిత్రమహర్షి ఆర్ధ్నోత్=వృద్ధినొందెను. ఉదీచీఃయాఃఉత్తరదిక్సంబంధులైన యే యిష్టకలను, ఉపదధౌ=ఉపధానము చేసెనో, తాభిఃఆ యిష్టకలచేత, జమదగ్నిఃజమదగ్ని మహర్షి, ఆర్ధ్నోత్=వృద్ధి నొందెను. ఊర్ధ్వాఃయాఃఊర్ధ్వ దిక్సంబంధులయిన యే యిష్టకలను, ఉపదధౌ=అధ్వర్యుఁడు ఉపధానము చేసెనో, తాభిఃఆ యిష్టకలచేత, విశ్వకర్మా=విశ్వకర్మ, ఆర్ధ్నోత్=వృద్ధి నొందెను.

తాత్పర్యము: ప్రాచ్యాది దిక్కులందు ఉపధానము చేయఁబడిన ఆ యా యిష్టకలచేత వసిష్ఠాది మహర్షులు వృద్ధి నొందిరని తాత్పర్యార్థము. ఇచట తత్తద్దిగ్విశిష్టములైన యిష్టకలయొక్కయు, వసిష్ఠాది మహర్షులయొక్కయు ప్రశంస చేయఁబడినది.

14. అర్థము: యఃఏ యజమానుఁడు, ఏతాసామ్=ఈ యిష్టకలయొక్క, ఋద్ధిమ్=సమృద్ధిహేతుత్వమును, ఏవమ్=ఈ పూర్వోక్తవిధముగ, వేద=తెలిసికొనెనో, సఃఅతఁడు, ఋధ్నోత్యేవ=నిశ్చయముగ వృద్ధినొందును. యఃఏ యజమానుఁడు, ఆసామ్=ఈ యిష్టకలయొక్క, బన్ధుత్వమ్=బంధుత్వమును, ఏవమ్=ఈ పూర్వోక్తవిధముగ, వేద=తెలిసికొనెనో, సఃఅతఁడు, బన్ధుమాన్=బంధుమంతుఁడు, భవతి=అగుచున్నాఁడు. యఃఏ యజమానుఁడు, ఆసామ్=ఈ యిష్టకలయొక్క, కృప్తిమ్=వక్రత్వకల్పనను, వేద=తెలిసికొనెనో, అస్మై

కల్పతే=ఈ తెలిసికొనిన యతఁడు, సమర్థుఁ డగుచున్నాఁడు. యః=ఏ యజమానుఁడు, ఆసామ్=ఈ యిష్టకలయొక్క, ఆయతనమ్=ప్రాగాది దేశవిశేష స్థానమును, వేద=తెలిసికొనెనో, సః=అతఁడు, ఆయతనవాన్=స్థానవంతుఁడు, భవతి=అగుచున్నాఁడు. యః=ఏ యజమానుఁడు, ఆసామ్=ఈ యిష్టకలయొక్క, ప్రతిష్ఠామ్=ఆ యాప్రదేశములందు స్థానమును, వేద=తెలిసికొనెనో, సః=అతఁడు, ప్రతితిష్ఠత్యేవ=నిశ్చయముగ ప్రతిష్ఠావంతుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: ఇచట ఏతద్వేదనము ప్రశంసింపఁబడినది. ఈ యిష్టకలకుఁ గల సమృద్ధి హేతుత్వమును తెలిసికొనిన యతఁడు నిశ్చయముగ సమృద్ధిమంతుఁ డగును. ఈ యిష్టకల బంధుత్వమును (ప్రదేశముల సమూహకారముమ), తెలిసికొనిన యతఁడు బంధుమంతుఁ డగును. ఈ యిష్టకల వక్రత్వ కల్పనము తెలిసికొనిన యతఁడు సమర్థుఁ డగును. (వక్రత్వమునకు వివరణము 12వ మంత్ర వ్యాఖ్యానమునఁగలదు.) ఈయిష్టకల ఆయతనము (ప్రాగాది దేశవిశేషము)ను తెలిసికొనిన యతఁడు స్థానవంతుఁ డగును. ఈ యిష్టకల స్థానవముమ తెలిసికొనిన యతఁడు నిశ్చయముగ ప్రతిష్ఠావంతుఁ డగును. "అయం పురోభువస్తస్య ప్రాణోభౌవాయనః" అను మంత్ర మొక్కటియే ప్రాణభృత్తనమ "ఛత్రిణో గచ్ఛన్తి" అను ఛత్రిన్యాయమున సరించి పర్వమంత్రములు ప్రాణభృచ్ఛబ్దముచే వ్యవహరింపఁబడినవి.

16. అర్థము: ప్రాణభృతః=ప్రాణభృ దిష్టకలను, ఉపధాయ=ఉపధానము చేసి, సంయతః=సంయత్సంజ్ఞకములైన యిష్టకలను, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. (ఏవం కృతవాన్=ఇట్లు చేసిన యతఁడు), అస్మిన్=ఈ యగ్నియందు, ప్రాణానేవ=ప్రాణములనే, ధిత్వా=స్థాపించి, సంయద్భిః=సంయ దిష్టకలచే, సంయచ్ఛతి=అగ్నిని దృఢముగా చేసినవాఁ డగుచున్నాఁడు. తత్=ఆ కారణమువలన, సంయతామ్=సంయ దిష్టకలకు, సంయత్త్వమ్=సంయత్ అనునామము, సంయచ్ఛతి ఏతాభిరితి సంయత్ అను వ్యుత్పత్తిచే, సిధ్యతి=సిద్ధించుచున్నది. అధో=మఱియు, ప్రాణే ఏవ=ప్రాణమునందే, అపానమ్=అపానమును, దధాతి=స్థాపించుచున్నవాడగుచున్నాఁడు. తస్మాత్=ఆ కారణమువలన, ప్రాణాపానౌ=ప్రాణాపానములు, సంచరతః=సంచరించుచున్నవి. ఈ సంయదిష్టకలకు అపానభృదిష్టక లనియు పేరు కలదు.

తాత్పర్యము: అంతర్దేశమునందు ప్రాణభృ దిష్టకలను ఉపధానము చేసి బహిర్దేశమునందు సంయన్నామకములైన అపానభృ దిష్టకలను ఉపధానము చేయవలెను. అట్లు చేయఁగా అగ్నియందు ప్రాణములను స్థాపించి సంయన్నామకేష్టకలచేత దృఢముగాఁ జేసినట్లగును. కనుకనే "సంయచ్ఛతి ఏతాభిః"=ఈ యిష్టకలచే దృఢముగ చేయుచున్నాఁడు అను వ్యుత్పత్తి ననుసరించి ఈ యిష్టకలకు (సంయత్త్వము) 'సంయత్' అను పేరు సార్థక మగుచున్నది. మఱియు బహిస్సంచార రూపమైన ప్రాణమునందు మఱల అంతస్సంచార రూపమైన అపానమును స్థాపించినట్లగుచున్నది. కావున లోకమునందు కూడ ప్రాణాపానములు కలసియే సంచరించుచున్నవి.

18. అర్థము: విషూచీః=వివరీత క్రమములు గల అపానభృ దిష్టకలను, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. తస్మాత్=ఆ కారణమువలన, ప్రాణాపానౌ=ప్రాణాపాన వాయువులు, విష్వఞ్చౌ=వివరీత స్వరూపము కలవి.

తాత్పర్యము: ప్రాణభృ దిష్టకలకంటె వివరీత స్వరూపము గల అపానభృ దిష్టకలను ఉపధానము చేయవలెను. ప్రాణభృత్తులకు అపానభృత్తులకు వివరీత క్రమము కలదు కావున ప్రాణాపానములు వివరీత స్వరూపములు. ప్రాణము బహిర్గతి. అపానము అంతర్గతి. ఇదియే ఈ రెండింటికిఁ గల వైపరీత్యము.

17. అర్థము: అగ్నేః=అగ్నియొక్క, యత్=ఏ యంగము, అసంయతమ్=బాగుగ నియమితము కానిదో, అస్య=ఈ యగ్నియొక్క, తత్=ఆ యంగము, అసువర్గ్యమ్=స్వర్గ హితము కానిది, భవతి=అగుచున్నది.) అగ్నేః=

అగ్ని, సువర్గ్యః వై=స్వర్గహితుఁడే. సంయతః=సంయ దిష్టకలను, ఉపదధాతి యత్=ఉపధానము చేయుచో, ఏనమ్=ఈ యగ్నిని, సంయచ్ఛత్యేవ=నియమితాంగము కలవానినిగానే చేయుచున్నాఁడు (తదా=అప్పుడు), సువర్గ్యమ్=స్వర్గ హితునిగ, ఆకః ఏవ=నిశ్చయముగ చేసినవాఁ డగును.

తాత్పర్యము: అగ్నికి ఏ యంగము బాగుగ నియమితము కానిదో, అది స్వర్గమున కర్హము కాదు. అగ్ని స్వర్గహితుఁడు కావలెననియే మన మపేక్షించుచున్నాము. కావున అగ్నిని స్వర్గహితునిగాఁ జేయుటకు సంయ దిష్టకలను ఉపధానము చేయవలెను. అప్పుడు అగ్నిని స్వర్గ హితునిగాఁ జేసినవాఁ డగును. ఇచట సంయదిష్టకల ప్రశంస చేయఁబడినది.

18. అర్థము: (హే ఇష్టకేః=ఓ యిష్టకా!, త్వమ్=నీవు), వయఃసు=వయస్సులలో, త్ర్యవిఃసు=సార్ధ సంవత్సర రూప వయస్సువు, అయానామ్=యుగములో, కృతమ్=కృతయుగమును, (అసి=అగుచున్నావు), ఇతి=అని, ఆహ=చతుర్థకాండ తృతీయ ప్రపాఠక తృతీయానువాకస్య ప్రథమ మంత్రము చెప్పినది. వయోభిః ఏవ=వయస్సుంచేతనే, అయాన్=కృతాదియుగములను, అవరున్ధే=(ప్రాప్తి)పొందుచున్నాఁడు. (తథా=ఆ విధముగ,) అయైఃసు=యుగములచేత, వయాంసి=వయస్సులను, అవరున్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: చతుర్థకాండము తృతీయ ప్రపాఠకము తృతీయానువాకములోని ప్రథమ మంత్రమునందలి ఒకానొక యంశమునకు తాత్పర్య మిచట చెప్పఁబడినది. ఓ యిష్టకా! నీవు వయస్సులలో సార్ధ సంవత్సరరూప వయస్సువు, (1½ సంవత్సర రూప వయస్సు) యుగములలో కృతయుగము నగుచున్నా వని పూర్వోక్త మంత్రము చెప్పినది. లోకమునందు జీవుఁడు వయస్సులచే యుగములను, యుగములచే వయస్సులను పొందుచున్నాఁడు. మహాప్రళయమునందు యుగ విచక్షణ లేదు. జన్మ రహితులకు వయోవిశేషము ఉండదు. కావున అన్యోన్య సాపేక్ష గల వయోయుగములు రెండును ఇచట గ్రహింపఁబడినవి.

19. అర్థము: (యస్మాత్=ఏ కారణమువలన), సర్వతఃసు=అంతటను (అగ్ని యిష్టకలను), వాయుమతీఃసు=వాయు శబ్దోపేతములైన మంత్రములచే, భవన్తి=ఉపధేయములు అగుచున్నవో, తస్మాత్=ఆ కారణమువలన, అయమ్=ఈ వాయువు, సర్వతఃసు=అంతటను (అగ్ని దిక్కులందును), వవతే=వీచుచున్నది.

తాత్పర్యము: ఇష్టక లన్నియు వాయుశబ్దోపేతములయిన మంత్రములచే ఉపధేయములు కావున, లోకమునందు కూడ వాయువు సర్వదిక్కులందు వీచుచున్నది. చతుర్థకాండము తృతీయ ప్రపాఠకము తృతీయానువాకమునందు పురోవాతము, దక్షిణాద్వాతము మొదలగు వాయువిశేషములు చెప్పఁబడినవి. ఆ యా వాయువిశేష ఘటిత ములయిన పంచమంత్రములచే పూర్వోక్తములయిన యిష్టకలు ఉపధేయములుగా చెప్పఁబడినవి. ఇచట తద్వాయు విశేష ప్రశంస చేయఁబడినది.

దశమానువాకము సమాప్తము.

## అథ పఞ్చమకాణ్డే ద్వితీయ ప్రపాఠక ఏకాదశోఽనువాకః।

మూలము: [1]గాయత్రీ త్రిష్టుబ్జగత్యనుష్టుక్ప్రక్త్యా నవ। బృహత్యుష్ణిహా కకుప్పాదీభిః శిమ్యన్తు త్వా। [2]ద్విపదా యా చతుష్పదా త్రిపదా యా చ షట్పదా। సప్తపదా యా చ విచ్ఛన్దాః సూచీభిః శిమ్యన్తు త్వా। [3]మహానామ్నీ రేవత్యో విశ్వా ఆశాః ప్రసూవరీః। మేఘ్యా విద్యుతో వాచః సూచీభిః శిమ్యన్తు త్వా। [4]రజతా హరిణీ సీసా యుజో యుజ్యన్తే వర్మభిః। అశ్వస్య వాజినస్త్వచి సూచీభిః శిమ్యన్తు త్వా। [5]నారీ (ఏ) తే పత్నయో లోమ విచిన్వన్తు మనీషయా। దేవానాం పత్నీర్దిశః సూచీభిః శిమ్యన్తు త్వా। [6]కువిదఙ్గ యవమన్తో యవం చిద్యథా దాన్త్యనుపూర్వం వియూయ। ఇహేహైషాం కృణుత భోజనాని యే బర్హిషో నమోవృక్తిం న జగ్ముః ॥ అ ॥ (నారీ త్రిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే ద్వితీయ ప్రపాఠక ఏకాదశోఽనువాకః ।౧౧।

## వేదార్థదీపిక

ఆవకారిక: దశమానువాకమువందు ప్రథమ చితియందు ఆవప్యా ప్రాణశ్యాదులయిన యిష్టకల ఉపధానము చెప్పఁబడినది. ఈ యేకాదశ ద్వాదశానువాకములు అశ్వమేధయాగమువకు సంబంధించినవి. అశ్వమేధయాగము రాజులు చేయవలసినది. రాజపత్నులు ఉత్తమ, మధ్యమ, అధమ అని మూఁడు విధములుగ నుందురు. వారికి వరుసఁగా 'మహిషి', 'వావాత' 'పరివృక్తి' అను నామధేయములు కలవు. అశ్వమేధమున మృతమైన అశ్వమును కత్తితో ఛేదించుటకై సూదులతో గీకలము గీయవలెను. ఆ మువ్వురిలో మహిషి యను రాజపత్ని మొదటి రెండు ఱొక్కులచేత, మూడులతో మృతాశ్వ ముపై ఆ యా స్థానములందు గీకలను గీయవలెను.

1. అర్థము: హే అశ్వ!=ఓ యశ్వమా!, గాయత్రీ, త్రిష్టుప్, జగతీ, అనుష్టుప్=గాయత్ర్యాది చ్ఛందోదేవతలు, పఙ్క్త్యా సహ=పంక్తిచ్ఛందో దేవతతో కూడ, బృహతీ=బృహతీ చ్ఛందోదేవత, ఉష్ణిహా సహ=ఉష్ణిక్ఛందోదేవతతోఁ గూడ, కకుత్=కకుచ్ఛందోదేవత, త్వా=నిన్ను, సూచీభిః=బంగారపు సూదులచే, శిమ్యన్తు=లిఖింతురు గాక.

తాత్పర్యము: ఓ యశ్వమా! గాయత్ర్యాది చ్ఛందోదేవతలు బంగారపు సూదులచే నీ పై లిఖింతురు గాక. (ఇది ప్రథమ ఋక్కు.)

2. అర్థము: ద్విపదా=ద్విపదాత్మక మంత్రాభిమానినియగు, యా=ఏ దేవత, అస్తి=కలదో, చతుష్పదా=చతుష్పదాత్మక మంత్రాభిమానినియగు, యా=ఏ దేవత, అస్తి=కలదో, త్రిపదా=త్రిపదాత్మక మంత్రాభిమానినియగు, యా=ఏ దేవత, అస్తి=కలదో, చ=మఱియు, షట్పదా=షట్పదాత్మక మంత్రాభిమానినియగు, యా=ఏ దేవత, అస్తి=కలదో, పఞ్చన్దాః=ఛన్దస్సహిత మంత్రాభిమానినియగు ఏ దేవత, అస్తి=కలదో, చ=మఱియు, విచ్ఛన్దాః=ఛందోరహిత మంత్రాభిమానినియగు, యా=ఏ దేవత, అస్తి=కలదో, తాః=ఆ దేవతలు, హే అశ్వ!=ఓ అశ్వమా!, త్వా=నిన్ను, సూచీభిః=సూదులచే, శిమ్యన్తు=లిఖింతురు గాక.

తాత్పర్యము: ఓ యశ్వమా! ద్విపదాది రూప మంత్రాభిమానినులగు దేవతలు నిన్ను సూదులచే లిఖింతురు గాక. (గీఁతలు గీయుదురు గాక. ఇది ద్వితీయఋక్కు. మహిషియను రాజపత్ని ఈ ఋక్కులచే బంగారపు సూదులతో మృతాశ్వముయొక్క ఱొమ్మునకు పూర్వభాగమున గీఁతలు గీయవలెను.)

3. అర్థము: హే అశ్వ=ఓ అశ్వమా! మహానామ్న్యిః=అత్యంత ప్రసిద్ధమైన నామధేయము కల మహానామ్నియను దేవతలు, రేవత్యః=ధనవంతులయిన రేవతులనెడి దేవతలును, ప్రసూవరీః=సర్వ ప్రసవ హేతువులైన, విశ్వా ఆశాః=సర్వ దిగ్దేవతలును, మేఘ్యాః=మేఘములం దుండెడి, విద్యుతః=విద్యుదభిమానులయిన దేవతలును, వాచః=గర్జనాభిమానులగు దేవతలును, త్వా=నిన్ను, సూచీభిః=సూదులచేత, శిమ్యన్తు=లిఖింతురు గాక.

తాత్పర్యము: ఓ అశ్వమా! మహానామ్న్యాది దేవతలు నిన్ను (నీశరీరముపై అసిపథములకు గుర్తులుగా) సూదులచే రేఖలు గీయుదురు గాక. మహానామ్నిఃమహానామ్న్యః ప్రథమార్థమున ద్వితీయాంత ప్రయోగము ఛాందసము. 'వావాత' యను రాజపత్ని ఈ మూఁడు నాలుగు ఋక్కులచే ఱొమ్మునకు నాభికి మధ్య భాగమున సూదులతో రేఖలు గీయవలెను. అందు ఇది మొదటి ఋక్కు.

4. అర్థము: రజతాః=వెండివియు, హరిణీః=బంగారముతోఁ జేయఁబడినవియు, సీసాః=సీసమను లోహముతోఁ జేయఁబడినవియునైన యుజ్యః=లేఖన యోగ్యములైన సూదులు, వాజినః=అన్న హేతువైన, అశ్వస్య=అశ్వముయొక్క, త్వచి=చర్మమునందు, కర్మభిః=లేఖనాది వ్యాపారములతో, యుజ్యన్తే=కూడియున్నవి. హే అశ్వ!=ఓ అశ్వమా! త్వా=నిన్ను సూచీభిః=ఆసువంటి సూదులచే, శిమ్యన్తు=లేఖన కుశలులైన దేవతలు లిఖింతురు గాక.

తాత్పర్యము: రజతము హిరణ్యము, సీసముల సూదులు మృతాశ్వముయొక్క చర్మముపై లేఖలు గీయుటకు యోగ్యములైనవి. ఆ యా స్థానములందు కత్తితో కోయుటకు గుర్తులుగా ఈ గీఁతలు మహిష్యాది రాజపత్నులు గీయుదురు. ఓ అశ్వమా! లేఖన కుశలులైన దేవతలు పూర్వోక్తములైన సూదులచే నీ చర్మముపైని గీఁతలు గీయుదురు గాక అని 'వావాత' యను రాజపత్ని ఈ రెండవ ఋక్కుచే సూదులతో ఊరు నాభుల మధ్యమున గీఁతలు గీయవలెను.

5. అర్థము: హే అశ్వ!=ఓ అశ్వమా!, నారీః పత్న్యః=మహిష్యాది రాజపత్నులు, మనీషయా=స్వ బుద్ధిచేత, తే=నీయొక్క, లోమ=రోమముల సముదాయమును, విచిన్వన్తు=వేఱు చేయుదురు గాక. (తథా=ఆ విధముగా,) దేవానామ్=దేవతలయొక్క, పత్నీః=(పత్న్యః) భార్యలు, దిశః=దిగ్దేవతలు, త్వా=నిన్ను, సూచీభిః=పూర్వోక్తము అయిన సూదులచేత, శిమ్యన్తు=లిఖింతురు గాక.

తాత్పర్యము: ఓ అశ్వమా! మహిష్యాది రాజపత్నులు స్వ బుద్ధిచే నీ లోమ సముదాయమును అసివథము (కత్తికిమార్గము) ఏర్పడుటకై వేఱుచేయుదురు గాక. ఆ విధముగ దేవతల పత్నులు, దిగ్దేవతలు పూర్వోక్తములయిన లోహపు సూదులచే గీతలు గీయుదురు గాక. ఈ 5, 6 ఱుక్కులచే వరివృక్తియను రాజపత్ని అశ్వ శరీరము మీద సూదులతో గీతలు గీయవలెను.

6. అర్థము: హే అజ్గ!=అశ్వమేధహవిర్భాక్కులైన ఓ ప్రియ దేవతలారా! యథా=ఏ విధముగ, (లోకే=లోకమునందు) యవమన్తః=యవాది ధాన్యములు కలిగియున్న కర్షకులు, కువిత్‌చిత్=గోధూమప్రియంగ్వాది బహుళధాన్య సమూహమును, అను పూర్వమ్=తత్తత్పరిపాకానుక్రమముగ, వియూయ=విశేషముగ వృథక్కరించి, దాన్తి=కోయుచున్నారో, (తథా=ఆ విధముగా) యే=ఏ యజ్వలు, బర్హిషః=యాగము యొక్క, నమోవృక్తిమ్=నమస్కారనాశమును, నజగ్ముః=పొందలేకుండిరో, ఏషామ్=ఆ యీ యజ్వలయొక్క, భోజనాని=హవిర్విషయ భోజనములను, ఇహ=చేయుఁడు.

తాత్పర్యము: అశ్వమేధహవిర్భాక్కులైన ఓ ప్రియదేవతలారా! లోకమునందు యవాదిధాన్యములు కలిగియున్న కర్షకులు గోధుమ మొదలగు ధాన్యములలో ఏవి పండినవి? ఏవి పండలేదు? అని విచక్షణతో పండిన ధాన్యమునే కోయుచున్నారో, ఆ విధముగ ఏ యజ్వ నాస్తికుఁడు? ఏ యజ్వ ఆస్తికుఁడు? అని విచక్షణచేసి ఆస్తికులైన యజ్వలయొక్క హవీరూపములైన భోజనములు చేయుఁడు. (మిమ్ము నమస్కరించని నాస్తికుని యాగ హవిస్సును గ్రహించకుఁడు. మిమ్ము నమస్కరించునట్టి శ్రద్ధాళువైన యజ్వల యాగహవిస్సును భుజింపుఁడు అని భావము.)

ఏకాదశానువాకము సమాప్తము.

## అథ పఞ్చమకాణ్డే ద్వితీయ ప్రపాఠకే ద్వాదశోఽనువాకః।

మూలము: [1]కస్త్వా ఛ్యతి కస్త్వా వి శాస్తి కస్తే గాత్రాణి శిమ్యతి। క ఉ తే శమితా కవిః। [2]ఋతవస్తే ఋతుధా పర్వుః శమితారో వి శాసతు। సంవత్సరస్య ధాయసా శిమీభిః శిమ్యన్తు త్వా। [3]దైవ్యా అధ్వర్యవస్త్వా ఛ్యన్తు వి చ శాసతు। గాత్రాణి పర్వశస్తే శమాః కృణ్వన్తు శిమ్యన్తః। [4]అర్ధమాసాః పరూగ్ంషి తే మాసాశ్ఛ్యన్తు శిమ్యన్తః। అహోరాత్రాణి మరుతో విలిష్టమ్ (౧) సూదయన్తు తే। [5]పృథివీ తేఽన్తరిక్షేణ వాయుశ్ఛిద్రం భిషజ్యతు। ద్యౌస్తే నక్షత్రైః సహ రూపం కృణోతు సాధుయా। [6]శం తే పరేభ్యో గాత్రేభ్యః శమస్త్వవరేభ్యః। శమస్థభ్యో మజ్జభ్యః। శము తే తనువే భువత్ (౨)॥ (విలిష్టం త్రిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే ద్వితీయప్రపాఠకే ద్వాదశోఽనువాకః ॥ ౧౨ ॥

విష్ణుముఖా అన్నపతే యావతీ వై వి వై పురుషమాత్రేదాగ్నే తవ శ్రవో వయో బ్రహ్మ జజ్ఞానగ్ం స్వయమాతృణ్ణామేషాం వై పశుర్గాయత్రీ కస్త్వా ద్వాదశ ॥ ౧౨ ॥

విష్ణుముఖా అపచితిమాన్వి వా ఏతావగ్నే తవ శ్రవః స్వయమాకృణ్ణాం విషూచీనాని గాయత్రీ చతుఃషష్టిః ॥ ౬౪ ॥

హరిః ఓమ్।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే ద్వితీయః ప్రపాఠకః ॥ ౨ ॥

## వేదార్థదీపిక

**అవతారిక:** ఏకాదశానువాకమునందు అశ్వచర్మము మీద కత్తిపేటు తైవగుర్తులు చెప్పఁబడినవి. ఈ ద్వాదశానువాకమునందు (వికసవము (మృతాశ్వముయొక్క చర్మమును కోయుట) చెప్పఁబడుచున్నది.

1. **అర్థము:** హే అశ్వ!=ఓ అశ్వమా!, కఃప్రజాపతి, త్వా=నిన్ను, ఛ్యతి=ఛేదించుచున్నాఁడు. (తతఃపిమ్మట) కఃప్రజాపతి, త్వా=నిన్ను, విశాస్తి=నీ అవయవములను విభజించి స్థాపించుచున్నాఁడు. (తతఃఅనంతరము) కర్తృకి (ఏవ)=ప్రజాపతియే, తే గాత్రాణి=నీయొక్క అవయవములను, శమ్యతి=సురక్షితములుగా చేయుచున్నాఁడు, కవిఃవిద్వాంసుఁడు (అర్థజ్ఞుఁడు, ఛేదనాభిజ్ఞుఁడు) అగు, కఃఉ=ప్రజాపతియే, తే=నీకు, శమితా=శమిత (శమింపఁజేయువాఁడు).

**తాత్పర్యము:** ఓ అశ్వమా! ప్రజాపతి నిన్నుఁగోయుచున్నాఁడు. పిమ్మట అతఁడు నీ అవయవములను విభజించి స్థాపించుచున్నాఁడు. అనంతర మతఁడు నీ యవయవములను సురక్షితముగఁ జేయుచున్నాఁడు. విద్వాంసుఁడు=అనఁగా=అర్థజ్ఞుఁడు ఛేదనాభిజ్ఞుఁడునగు ఆ ప్రజాపతియే నిమ్ము శాంతింపఁ జేయువాఁడు. ఈ ఋక్కును చదువుచు అధ్వర్యుఁడు అశ్వముయొక్క చర్మమును కోయవలెను. ఇది మొదటిఋక్కు.

2. **అర్థము:** హే అశ్వ!=ఓ అశ్వమా!, ఋతవఃవసంతాదిఋత్వభిమానిదేవతలు, శమితారఃశాంతింపఁజేయువారుగా, (భూత్వా=అయి) ఋతుధా=ఆ యా ఋతుకాలములందు, తే=నీయొక్క, వరుఃపర్వమును, విశాసతు=వివిధముగ స్థాపింతురు గాక. సంవత్సరస్య=సంవత్సరముయొక్క, ధాయసా=ధారణముచేత, శమీభిఃశమన హేతువులైన క్రియలచే, త్వా=నిన్ను, శమ్యన్తు=శమింపఁజేయుదురుగాక.

**తాత్పర్యము:** ఓ అశ్వమా! వసంతాది ఋతుదేవతలు శమితలై ఆ యా ఋతుకాలములందు నీ పర్వమును వివిధముగ స్థాపింతురుగాక. సంవత్సరధారణముచేత శమన హేతువులైన క్రియలచే నిన్ను శాంతింపఁజేయుదురు గాక. ఋతుదేవతలే సంవత్సరధారకు లగుచు తత్తత్కాలోచిత వ్యాపారములచే నిన్ను దేవయోగ్యముగాఁ జేయుదుర్గుగాక అన్నితాత్పర్యము. ఇది ద్వితీయ ఋక్కు. సంవత్సరధారకు లనఁగా—ఆఱు ఋతువులు ఒకసంవత్సరము కావున ఋతువులు సంవత్సర ధారకము లగుచున్నవి అని అర్థము.

3. **అర్థము:** హే అశ్వ!=ఓ అశ్వమా!, దైవ్యాఃదేవతలయందున్నట్టి, అధ్వర్యవఃద్యుత్ప్రభృతులైన అధ్వర్యులు, త్వా=నిన్ను, ఛ్యన్తు=శస్త్రములతో ఛేదింతురుగాత. చ=మఱియు, విశాసతు=వివిధముగ స్థాపింతురుగాక. శమ్యాఃశమన హేతువు లగుచు, తే=నీయొక్క, గాత్రాణి=అవయవములను, పర్వశఃతత్తత్పర్వానుక్రమముగ, శమ్యన్తఃరక్షించుచున్నవారై, కృణ్వన్తు=తత్తదుచితవ్యాపారమును జేయుదురుగాక.

**తాత్పర్యము:** ఓ అశ్వమా! దేవతలలోనుండునట్టి ద్యుత్ప్రభృతులైన అధ్వర్యులు నిన్ను శస్త్రములచే ఛేదింతురుగాక. మఱియు వివిధముగా స్థాపించి శమన హేతువు లగుచు నీ అవయవములను తత్తత్పర్వానుసారముగ రక్షించుచు తత్తదుచితవ్యాపారమునుఁ జేయుదురుఁగాక. "ద్యౌరధ్వర్యుఃా", "అశ్వినావధ్వర్యూ", "సత్యహవిరధ్వర్యుఃా" అను శ్రుతిననుసరించి, "దివి" 'అశ్వినులు' 'సత్యహవి' మున్నగువారు దేవతలలో అధ్వర్యులుగా నున్నారని తెలియుచున్నది. ఇది తృతీయఋక్కు.

4. **అర్థము:** హే అశ్వ!=ఓ అశ్వమా!, అర్ధమాసాఃఅర్ధమాసాభిమానిదేవతలు, మాసాశ్చ=మాసాభిమానిదేవతలును, తే=నీయొక్క, పరూంషి=పర్వములను (అవయవములను), శమ్యన్తఃశమింపఁజేయు (రక్షించు) చున్నవారై,

ధ్యన్తు=ఛేదింతురుగాక. (తథా=ఆ విధముగ) అహోరాత్రాఙ్గి=అహోరాత్రాభిమాని దేవతలు, మరుతః చ=మరుత్తులును, విలిష్టమ్=వినాశితమైన అంగమును, సూదయన్తు=స్వాదువుగాఁ జేయుదురుగాక.

తాత్పర్యము: ఓ అశ్వమా! అర్ధమాసాభిమాని దేవతలు, మాసాభిమానిదేవతలు ని అవయవములను శమింపఁజేయుచు ఛేదింతురుగాక. ఆ విధముగానే అహోరాత్రాభిమాని దేవతలు, మరుద్దేవతలును వినాశితమైన నీ యంగమును స్వాదువుగాఁ జేయుదురుగాక.

5. అర్థము: హే అశ్వ!=ఓ అశ్వమా!, తే=నీయొక్క, ఛిద్రమ్=వినష్టమైన అంగమును, అంతరిక్షేణ (సహితా)=అంతరిక్షముతోఁగూడిన, పృథివీ=పృథివి, భిషజ్యతు=బాగుగనుంచుఁగాక. వాయుశ్చ=వాయువుకూడ, భిషజ్యతు=బాగుగ నుంచుఁగాక. ద్యౌ:=దివి, నక్షత్రైశ్చ=నక్షత్రములతోఁగూడ, తే=నీయొక్క, రూపమ్=స్వరూపమైన హవిస్సును, సాధుయా=సమీచీనముగ, కృణోతు=చేయుఁగాక.

తాత్పర్యము: ఓ అశ్వమా! నీ వినష్టమైన అంగమును అంతరిక్షముతోఁ గూడిన భూమి వాయువు బాగుగ నుంచుఁగాక. దివి నక్షత్రములతోఁగూడ నీ స్వరూపమైన హవిస్సును సమీచీనముగఁ జేయుఁగాక.

6. అర్థము: హే అశ్వ!=ఓ అశ్వమా, తే=నీయొక్క, వరేభ్యః గాత్రేభ్యః=ఉత్కృష్టములైన అవయవములవలన, అవరేభ్యః=నికృష్టములైన అవయవములవలనను, శమ్=సుఖము, అస్తు=అగుఁగాక. తథా=ఆ విధముగ, తే=నీయొక్క, అస్థభ్యః=ఎముకలవలన, మజ్జభ్యః=ఎముకలలోని చమురువలనను, శమ్=సుఖము, అస్తు=అగుఁగాక. తే=నీయొక్క, తనువే=శరీరమునకొఱకు, శము=సుఖమే, భువత్=అగుఁగాక.

తాత్పర్యము: ఓ యశ్వమా! నీ యొక్క ఉత్కృష్టములు, నికృష్టములునైన సర్వావయముల వలనను, నీయెముకలవలన, ఆ యెముకలలోని ద్రవమువలనను సుఖము కల్గుఁగాక. నీ శరీరమునకు సుఖమే అగుఁగాక.

ద్వాదశామవాకము సమాప్తము.

వేదార్థ దీపికయందు పంచమకాండమునందలి ద్వితీయ ప్రపాఠకము సమాప్తము.

## అథ పఞ్చమకాణ్డే తృతీయ: ప్రపాఠక:

### తత్ర ప్రథమోఽనువాక:।

హరి: ఓమ్

మూలము: [1]ఉత్పన్నయజ్ఞో వా ఏష యదగ్నిః కిం వాఽహైతస్య క్రియతే కిం వా న యద్వై యజ్ఞస్య క్రియమాణస్యాన్తర్యన్తి పూయతి వా అస్య తదాశ్వినీరుప దధాత్యశ్వినౌ వై దేవానాం భిషజౌ తాభ్యామేవాస్మై భేషజం కరోతి [2]పళ్భ్యోప దధాతి పాఙ్క్తో యజ్ఞో యావానేవ యజ్ఞస్తస్మై భేషజం కరోత్యృ[2]తవ్యా ఉప దధాత్యృతూనాం ర్ణవ్యై (౧) [4]పళ్భ్యోప దధాతి పళ్ వా ఋతవో యావన్త ఏవర్తవ స్తాన్కల్పయతి [5]సమానప్రభృతయో భవన్తి సమానో దర్కా స్తస్మాత్సమానా ఋతవ [6]ఏకేన పదేన వ్యావర్తన్తే తస్మాదృతవో వ్యావర్తన్తే [7]ప్రాణభృత ఉప దధాత్యృతుష్వేవ ప్రాణాన్దధాతి తస్మాత్సమానాః సన్త ఋతవో న జీర్యన్త్యథో ప్ర జనయత్యేవైనా [8]నేష వై వాయు ర్యత్పృ[8]ణో యదృతవ్యా ఉపధాయ ప్రాణభృతః (౨)ఉపదధాతి తస్మాత్పర్వా నృతూనను వాయురా పరీవర్తి [9]వృష్టినసనీరుప దధాతి వృష్టిమేవావ రున్ధే[10]యదేకధోపదధ్యా దేకమృతుం వర్షేదనుపరిహారగ్ం సాదయతి తస్మాత్పర్వా నృతూ న్వర్షతి[11]యత్పృ[11]ణభృత ఉపధాయ వృష్టినసనీరుప దధాతి తస్మాద్వాయుప్రచ్యుతా దివో వృష్టిరీర్తే [12]పశవో వై వయస్యా నానామనసః ఖలు వై పశవో నానావ్రతా స్తేఽప ఏవాభి సమనసః (౩) [13]యం కామయేతాపశుః స్యాదితి వయస్యా స్తస్యోపధాయాపస్యా ఉప

దధ్యాదసంజ్ఞాన మేవాస్మై పశుభిః కరోత్యపశురేవ భవతి యం కామయేత పశుమాన్స్యాది
త్యవస్యా స్తస్యోపధాయ వయస్యా ఉప దధ్యాత్సంజ్ఞాన మేవాస్మై పశుభిః కరోతి పశుమా
నేవ భవతి [14]చతస్రః పురస్తాదుప దధాతి తస్మాచ్చత్వారి చక్షుషో రూపాణి ద్వే శుక్లే ద్వే
కృష్ణే (౪)[15]మూర్దన్వతీ ర్భవన్తి తస్మాత్పురస్తాన్మూర్ధా [16]వళ్చ దక్షిణాయాగ్ం శ్రోణ్యాముప
దధాతి వళోత్తరస్యాం తస్మాత్పశ్చా ద్వర్షీయా న్పురస్తా త్పృథివణ్ణ పశు [17]ర్బస్తో వయ
ఇతి దక్షిణేఽగ్ంస ఉప దధాతి వృష్టిర్వయ ఇత్యుత్తరేఽగ్ంసావేవ ప్రతి దధాతి [18]వ్యాఘ్రో
వయ ఇతి దక్షిణే పక్ష ఉప దధాతి సిగ్ంహో వయ ఇత్యుత్తరే పక్షయోరేవ వీర్యం దధాతి
[19]పురుషో వయ ఇతి మధ్యే తస్మాత్పురుషః పశూనా మధిపతిః (౫) ॥

(శ్యస్యా ఉపధాయ ప్రాణభృతః సమనసః కృష్ణే పురుషో వయ ఇతి పళ్చ చ)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పళ్చమాష్టకే తృతీయ ప్రపాఠకే ప్రథమోఽనువాకః ॥ ౧ ॥

## వేదార్థదీపిక

అవతారిక: ఈ తృతీయ ప్రపాఠకమునందు ద్వాదశానువాకములు కలవు. అందలి ఈ ప్రథమానువాకమునందు అశ్విన్యాదులయిన ఇష్టకల చతుష్టయము ద్వితీయ చితియందు ఉపాధేయముగా విధింపఁబడినది.

1. అర్థము: అగ్నిః యత్-ఈ చీయమానాగ్ని యేది కలదో, ఏషః-ఈ యగ్ని, ఊత్సన్న యజ్ఞః వై-నష్టాంగమైన యజ్ఞముకలదియే. ఏతస్య-ఈ చీయమానాగ్ని సంబంధమైన, కిం వా క్రియతే:-ఏ అంగము అనుష్ఠింపఁబడుచున్నదిః కిం వా న-ఏ యంగము అనుష్ఠింపఁబడుటలేదుః (ఇతి-అని, జ్ఞాతుమ్-తెలిసికొనుటకై, కః శక్నోతి-ఎవఁడు సమర్థుఁడగుచున్నాఁడుః) అహ-నిశ్చయముగ సమర్థుఁడు కాడు. (తథా సతి-అట్లు కాఁగా) క్రియమాణస్య అస్య యజ్ఞస్య-ఈ యనుష్ఠింపఁబడుచున్న యజ్ఞముయొక్క, యత్-ఏ యంగమును, అన్తర్యన్తి-అంతరితముగఁజేయుచున్నారో, అస్య-ఈ యజ్ఞముయొక్క, ఏతత్-ఈ యంతరితమైన

అంగము,- పూయతి వై -నిశ్చయముగ నశించుచున్నది. తత్ -ఆ కారణమువలన (అంతరాయ-దోష పరిహారమునకై,) అశ్వినీః-అశ్వినీష్టకలను, ఉపదధాతి-ఉపధానము చేయవలెను. అశ్వినౌ-అశ్వినీదేవతలు, దేవానామ్-దేవతలకు, భిషజౌ వై -వైద్యులే. (ఏవం సతి-ఇట్లు కాగా, యజమానఃయజమానుడు) త్వాభ్యామేవ-ఆ యశ్వినీదేవతలచేతనే, అస్మై-ఈ యజ్ఞముకొఱకు, భేషజమ్=వైద్యము (చికిత్స)ను, కరోతి-చేయుచున్నవాడగుచున్నాడు.

తాత్పర్యము: ప్రతిక్రియమాణాగ్నియు ఉత్పన్నయజ్ఞమే యగుచున్నది. ఈ యగ్నియందు అనుష్ఠేయములయిన అంగములు బహుశముగా మండుటచే ప్రమాదవశమున ఎవ్వడో ఏ యంగమో ఉత్పన్న మగుచునే యుండును. ఈ చీయమానాగ్నికి సంబంధించిన ఏ యంగము అనుష్ఠించబడినదిః ఏ యంగము అనుష్ఠింపబడలేదుః అని తెలిసికొనుటకు ఎవ్వరికిని సాధ్యము కాదు. కనుక అనుష్ఠింపబడుచున్న యజ్ఞము యొక్క యే యంగము అంతరించునో (అనుష్ఠింపబడక ప్రమాదవశమునదాటి వేయబడునో) ఆ యంగము నశించినదే యగును. ఆ అంతరాయ దోష పరిహారమునకై 'అశ్వినీ' నామకములైన ఇష్టకలను ద్వితీయచితి యందు ఉపధానము చేయవలెను. అశ్వి దేవతా యుక్తములైన మంత్రములచే ఉపధేయములైన ఇష్టకలు 'అశ్వినీ'ష్టక లనబడును. ఆ యిష్టకల నుపధానము చేయుటచే యజమానుడు దేవ వైద్యులచేతనే ఈ యజ్ఞమునకు ఔషధమును చేసినవాడగుచున్నాడు. యజ్ఞమునకు సంభవించిన అంతరాయ దోషము పరిహారము చేసినట్లగునని భావము చతుర్థకాండస్థ తృతీయ ప్రపాఠకగత చతుర్థానువాకమునందలి "దివో మూర్దాఽసి" త్యాది మంత్రములచే సాధ్యమైన ఇష్టకోపధానము ఇచట విహిత మైనది.

2. అర్థము: వళ్చ-అయిదు ఇష్టకలను, ఉపదధాతి-ఉపధానము చేయనలెను. యజ్ఞఃయజ్ఞము, ప్రాజ్ఞాపత్యఃపంచత్వ సంఖ్యోపేతము. యజ్ఞఃయజ్ఞము, యావానేవ-ఏమాత్రపుదో, తస్మై=అంతటి యజ్ఞముకొఱకు, యజమానఃయజమానుడు,) భేషజమ్-వైద్యమును, కరోతి-చేయుచున్నవాడగుచున్నాడు.

తాత్పర్యము: అయిదు ఇష్టకల నుపధానము చేయవలెను. యజ్ఞము పంచత్వ సంఖ్యోపేతము. ఇట్లు ఉపధానము చేసిన యజమానుడు మొత్తము యజ్ఞమునకు భేషజము చేసినవాడగును. ఇచట ఇష్టక సంఖ్య విహిత మైనది.

3. అర్థము: ఋతూనామ్-వసంతాది ఋతువులయొక్క, క్ష్మాప్త్యై-స్వ స్వ వ్యాపారసామర్థ్యముకొఱకు, ఋతవ్యాఃఋతవ్య నామకేష్టకలను, ఉపదధాతి-ఉపధానము చేయవలెను.

తాత్పర్యము: వసంతాది ఋతువులయొక్క స్వ స్వ వ్యాపార సామర్థ్యముకొఱకు అయిదు ఋతవ్య నామకములైన యిష్టకలను ఉపధానము చేయవలెను. పూర్వమంత్రమున అశ్వినీష్టకోపధానము విహిత మైనది. ఆశ్వినీష్టకోపధానానంతరము "సఋతుభిః" ఇత్యాది మంత్రములచే ఋతవ్య నామకేష్టల నుపధానము చేయవలెనని "సఋతుభిరితి వళ్చర్త్వా ఆశ్వినీ రనూపధాయ" అని కల్పసూత్రము చెప్పుచున్నది.

4. అర్థము: వళ్చ-అయిదు ఋతవ్యేష్టకలను, ఉపదధాతి-ఉపధానము చేయవలెను. ఋతవఃఋతువులు, వళ్చ వై =అయిదే. ఋతవఃఋతువులు, యావన్తఃఏవ-ఎన్నియో, తాన్-అన్ని ఋతువులను, కల్పయతి-స్వ స్వోచిత వ్యవహారక్షమములుగా చేయుచున్నాడు.

తాత్పర్యము: "సఋతుభిః" ఇత్యాది మంత్రసాధ్యమైన ఋతవ్యేష్టకోపధానము పూర్వమంత్రమున చెప్పబడినది. ఈ మంత్రముచే ఇష్టకల సంఖ్య విధింపబడినది. హేమంత శిశిర ఋతువుల నొకటిగాజేర్చి, మొత్తము అయిదు ఋతువులని యిచట చెప్పబడినది. వేదమున అనేక స్థలములందు ఋతువులు అయిదుగానే (అనగా హేమంత శిశిర ఋతువుల నొకటిగాజేర్చి) చెప్పబడినవి. ఋతువులు అయిదు కావున ఋతవ్యేష్టకలను అయిదిండిని ఉపధానము చేయవలెను. ఈ విధముగ ఋతవ్యేష్టకోపధానము చేసిన యజమానుడు

ఋతువు లెన్ని కలవో, అన్ని ఋతువులను ఆ యా ఋతువుల స్వీయ వ్యాపారములందు సమర్థములుగాఁ జేసినవాఁ డగుచున్నాఁడు.

5. అర్థము: సమానప్రభృతయఃన్–"సజూర్ఋతుభిః సజూర్వీధాభిః" ఇత్యాది మంత్రములు సమానమైన ఉపక్రమము కలవి, భవన్తి–అగుచున్నవి. సమానోదర్కాఃన్–సమానమైన అవసానము కలవి, భవన్తి–అగుచున్నవి. తస్మాత్–అందువలన, ఋతవఃన్–ఋతువులు, సమానాఃన్–మానస్వయాత్మకముగా సమానములు.

తాత్పర్యము: ఋతవ్యేష్టకలను "సజూర్ఋతుభిః" ఇత్యాది మంత్రముల నుచ్చరించుచు ఉపధానము చేయవలెనని పూర్వము చెప్పఁబడినది. ఇచట ఉపక్రమభాగమునకు ప్రభృతి యనియు, అవసాన భాగమునకు ఉదర్క మనియు అర్థము. ఇష్టకోపధానమున పఠించవలసిన "సజూర్ఋతుభిః" ఇత్యాది మంత్రము లన్నియు సమానోప క్రమము, సమానమైన అవసానము కలవి. కావున లోకమునందుఁ గూడ ఋతువులు అన్నియు మానస్వ యాత్మకముగ (రెండేసి మాసములు ఒక ఋతువుగా) సమానము లగుచున్నవి. (ఈ మంత్రములు కాం 4 ప్ర 3 అను 4 లో కలవు.) ఇచట పూర్వోత్తరభాగ వివరణము ఎట్లనఁగా:–

"సజూర్ఋతుభిః సజూర్వీధాభిః" ఇంతవఱకు పూర్వభాగము. "సజూర్దేవైర్వయోనాధైఃన్" అనునది ఉత్తర భాగము. "[1]సజూర్వసుభిః", [2]"సజూరుద్రైఃన్, [3]"సజూరాదిత్యైఃన్", "[4]సజూర్విశ్వైర్దేవైఃన్", [5]"సజూర్దేవైఃన్" ఈ అయిదు మంత్రములకు పూర్వోత్తరభాగములు రెండును అను షంగము చేయవలయును. అట్లు చేయు టచే ఈ మంత్రములు అయిదును సమానమైన ఉపక్రమము, సమానమైన అవసానము కలవియని స్పష్ట మగుచున్నది. ఇచట పూర్వభాగము ప్రతిమంత్రమునకు ఉపక్రమ మగుచున్నది. ఉత్తరభాగము అవసానము (ఉదర్కము) అగుచున్నది. అయిదు మంత్రములచేతను అయిదు ఇషకల నుపధానము చేయవలెనని నాళ్గివ మంత్రమునఁ జెప్పఁబడినది.

8. అర్థము: ఏకేన పదేన=ఒక పదముచేత, వ్యావర్తన్తే–ఇతర మంత్రములు వ్యావృత్తము లగుచున్నవి. తస్మాత్–ఆ కారణమువలన, ఋతవఃన్–వసంతాది ఋతువులు, వ్యావర్తన్తే–వ్యావృత్తము లగుచున్నవి.

తాత్పర్యము: మంత్రములందలి సమానాంశము పూర్వమంత్రమునందు చెప్పఁబడినది. మంత్రములందలి భేదకాంశము ఇచట చెప్పఁబడుచున్నది. "సజూర్వసుభిః" ఇత్యాది మంత్రములందు వసుభిఃన్, రుద్రైఃన్, ఆదిత్యైఃన్ ఇత్యాదులు విభిన్న పదములు. వసుభిఃన్ అను పదము యొక్క ఆదియందు వకారము కలదు. ఇటులనే రుద్రైఃన్ ఇత్యాదులందు రేఫాదులు కలవు. వసుభిఃన్ అను పదమునందలి వకారముచేత ఇతర మంత్రములనుండి "సజూర్వసుభిః" అను మంత్రము వ్యావృత్త (విభిన్న) మగుచున్నది. ఇట్లే రుద్రైఃన్ ఇత్యాది పదము లందలి రేఫాదులచే ఇతరములనుండి ఆ యా పదములు వ్యావృత్తము లగుచున్నవి. ఆ కారణమువలన వసంత ఋతువాచక పదమునందలి వకారముచే వసంత ర్తువు ఇతర ఋతువులనుండి వ్యావృత్త మగుచున్నది. ఇట్లే గ్రీష్మాది ఋతువుల విషయము కూడ గ్రాహ్యమ్ము.

7. అర్థము: ప్రాణభృతఃన్–ప్రాణభృత్తు లనెడి సంజ్ఞ కల ఇష్టకలను, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. (ఏవం కృతవాన్–ఇట్లు చేసిన యజమానుఁడు,) ఋతుష్వేవ–ఋతువులయందే, ప్రాణాన్–ప్రాణములను, దధాతి=ధరింపఁజేసిన (ఉంచిన) వాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: యజమానుఁడు ఋతవ్యములు అను పేరు గల ఇష్టకలను ఉపధానము చేసిన పిమ్మట ప్రాణభృత్తులు అను పేరు గల ఇష్టకలను ఉపధానము చేయవలెను. ఇట్లు చేసిన యజమానుఁడు ఋతువులందు ప్రాణములనే స్థాపించినవాఁ డగును. ("ప్రాణం మే పాహి" అను మంత్రము నుచ్చరించుచు ఋతవ్య నామకములైన యిష్టకల నుపధానము చేసిన యనంతరము ప్రాణభృత్సంజ్ఞకము లయిన అయిదు ఇష్టకల నుపధానము

చేయవలెనని కల్పసూత్రము చెప్పుచున్నది. "ప్రాణం మే పాహి" ఇత్యాది మంత్రములు నాల్గవ కాండము తృతీయ ప్రపాఠకము చతుర్థానువాకమునందుఁ గలవు.)

8. అర్థము: ప్రాణః యత్=ప్రాణ మనునది యేది కలదో, ఏషః=ఇది, వాయుః వై=వాయువే, యత్=ఎందువలన, ఋతవ్యాః=ఋతవ్య నామకేష్టలను, ఉపధాయ=ఉపధానముచేసి, ప్రాణభృతః=ప్రాణభృత్తులను ఇష్టకలను, ఉపదధాతి=ఉపధానము చేయుచున్నాఁడో, తస్మాత్=అందువలన, సర్వాన్ ఋతూన్ అను=సర్వ ఋతువుల ననుసరించి, వాయుః=వాయువు, ఆవరీవర్తి=అంతటను మాటిమాటికి ఆవృత్త మగుచుండును.

తాత్పర్యము: ప్రాణమనునది వాయువే. ఋతవ్య నామకములయిన ఇష్టకల నుపధానముచేసి ప్రాణభృత్తు లనెడి ఇష్టకలను ఉపధానము చేయుటవలన వాయువు అన్ని ఋతువులందు మాటిమాటికి ఆవృత్త మగుచుండును. ఋతవ్యేష్టకోపధానానంతరమైన ప్రాణభృ దిష్టకోపధానము ఇచట ప్రశంసింపఁబడినది.

9. అర్థము: వృష్టిసనీః=వృష్టిసనీ నామకములైన ఇష్టకలను, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. (ఏవం కృతవాన్=ఇట్లు చేసిన యజమానుఁడు) వృష్టిమ్=వర్షమును, అవరున్ధే ఏవ=నిశ్చయముగ పొందుచున్నాఁడు.

తాత్పర్యము: ప్రాణభృ దిష్టకోపధానానంతరము యజమానుఁడు వృష్టిసనీ నామకేష్టల నుపధానము చేయవలెను. ఇట్లు చేయుటవలన యజమానునకు వర్షము లభించును. (వర్షమును ఇచ్చునవి కనుక ఈయిష్టకలకు "వృష్టిసని" అను పేరు వచ్చినది. ఈ యిష్టకలను అయిదింటిని ఉపధానము చేయవలెనని కల్పసూత్రము చెప్పుచున్నది.)

10. అర్థము: ఏకధా=ఒక్క పర్యాయము, ఉపదధ్యాత్ యత్=అయిను ఇష్టకలను ఉపధానము చేయుచో, ఏకమ్=ఒక, ఋతుమ్=ఋతువును గుఱించి, వర్షేత్=వర్షము కురియును. (తత్పరిహారాయ=ఆ దోషము పోవుటకై,) అనువరిహారమ్=అనుక్రమముగ అంతటము గ్రహించి, సాదయతి=స్థాపించవలెను. (ఉపధానము చేయవలెను.) తస్మాత్=అంతటను గ్రహించి స్థాపించుటవలన, సర్వాన్ ఋతూన్=సర్వ ఋతువులను గూర్చి, వర్షతి=వర్షము కురియును.

తాత్పర్యము: అయిదు ఇష్టకలను ఒక్కపర్యాయమే ఉపధానము చేసినచో ఒక్క ఋతువునందే వర్షము కురియును. ఆ యనిష్టము జరుగకుండుటకై అయిను ఇష్టకలను ఒక్కటొక్కటిగా తీసికొని ఒక్కటొక్కటిగా ఆ యా స్థానము లందు స్థాపించవలెను. అట్లు చేయుటవలన అన్ని ఋతువులందు వర్షము కురియును. అనఁగా తూర్పు దిక్కున ఒక ఇష్టకను స్థాపించి ఇంకొక యిష్టకను అంతటము ఆవృత్తి చేసి దక్షిణదిక్కున స్థాపించవలెను. ఇట్లే మఱియొక యిష్టకను చేతిలోనికి తీసికొని ఆ చేతిని అంతటము ప్రదక్షిణముగ ఆవృత్తిచేసి పశ్చిమ దిక్కునందు స్థాపించవలెను. ఇట్లే మిగిలిన యిష్టకలను గూడ స్థాపించవలెను. ఇచట ఇష్టకోపధాన ప్రకారము విహితమైనది.

11. అర్థము: యత్=ఏ కారణమువలన, ప్రాణభృతః=ప్రాణభృత్తు లనెడి ఇష్టకలను, ఉపధాయ=ఉపధానము చేసి, (తతః=అనంతరము), వృష్టిసనీః=వృష్టిసని యనెడి ఇష్టకలను, ఉపదధాతి=ఉపధానము చేయుచున్నాఁడో, తస్మాత్=ఆ కారణమువలన, (పూర్వమ్=మొదట,) దివః=దివినుండి, వాయుప్రచ్యుతా=వాయుప్రేరితమై, వృష్టిః=వర్షము, పశ్చాత్=అనంతరము, ఈర్తే=ప్రవర్తించుచున్నది.

తాత్పర్యము: ప్రథమమున ప్రాణభృ దిష్టకోపధానము, అనంతరము వృష్టిసనీష్టకోపధానము కావున, ప్రథమమున వర్షము దివిమండి వాయుప్రేరితమై, పిమ్మట కురియుచున్నది. (ప్రాణము అనఁగా వాయువని పూర్వము చెప్పఁబడినది. అనఁగా ప్రాణభృ దిష్టకోపధానము పూర్వభావి. వర్షముమ గురియించునట్టి వృష్టిసనీష్టకోపధానము తదనంతరభావి. వర్షము మొదలు వాయుప్రేరితమై, అనంతరము కురియుచున్నదని భావము.)

12. అర్థము: వయస్యాఃవయస్య నామకములైన ఇష్టకలు, పశవఃవై–(పశుప్రాప్తి హేతువు లగుటచే,) పశురూపములే. పశవఃపశువులు, నానామనసఃనానావిధములైన అభిరుచులు కలవి, నానాప్రతాఃఖలునానావిధములయిన కర్మలు కలవియుఁ గదాఃతేఆ పశువులు, అపఃఏవఉదకములను గూర్చియే, అభి సమనసఃఅంతటను సమాన మనస్సు (అభిరుచి) కలవి.

తాత్పర్యము: ("త్ర్యవిర్వయస్త్రిష్టుప్బృహతీ" ఇత్యాది మంత్రముల నుచ్చరించుచు ఉపధానము చేయఁదగిన ఇష్టకలకు 'వయస్యము' అని పేరు. ఈ మంత్రములు చతుర్థకాండస్థ తృతీయ ప్రపాఠకగత పంచమానువాకము నందుఁ గలవు. చతుర్థానువాకావసానమున చెప్పఁబడిన అవస్య నామకము (వృష్టినని నామకము) లయిన ఇష్టకలతో వయస్య నామకములయిన ఇష్టకలకు పౌర్వాపర్యమును నిశ్చయించుటకు ముందుగా ఇచట తత్ప్రశంస చేయఁబడుచున్నది. "త్ర్యవిర్వయస్త్రిష్టుప్బృహతీ" ఇత్యాది వయ శ్శబ్దఘటిత మంత్రములచే ఉపధానముచేయఁదగిన ఇష్టకలకు 'వయస్య'అని పేరు. "అవస్వివ్వ" ఇత్యాది మంత్రములచే ఉపధానము చేయఁదగిన ఇష్టకలకు అవస్య లనియు, వృష్టిదాయకము లగుటచే, 'వృష్టినను' లనియు వ్యవహారము కలదు.)

పశులబ్ధికి హేతువు లగుటచే వయస్యలు పశువులే. (పశువులుగా వర్ణింపఁబడినవి.) పశువులు విభిన్న రుచులు, విభిన్నకర్మలును కలిగియున్నవి. నీరు త్రాగుటయందు మాత్రము పశువు లన్నియు ఏకమనస్కములుగానే ఉండును. ఎట్లనఁగాఃఒక పశువు కొఱకి పాఱవేసిన గడ్డిపఱకను మఱియొక పశువు తినును. అనఁగా మొదటిదానికి రుచించని గడ్డిపఱక రెండవ దాని కిష్టమగుచున్నది. కనుక పశువులు భిన్న మనస్కములు. ఒక పశువు నాఁగలిచే భూమిని దున్నుచుండఁగా మఱియొకటి బండిని లాగుచుండును. ఇంకొకటి వీఁపుచే బరువును మోయును. పశువులు భిన్నవ్యాపారములు కలవనుటకు ఈ ఉదాహరణము. మధ్యాహ్నకాలమునందు పశువు లన్నియు ఒకే పర్యాయము నీరు త్రాగుచుండును కావున, ఉదక పానము విషయమున మాత్రము పశువు లన్నియు ఏకమనస్కములుగా నున్నవి.

13. అర్థము: (అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) యమ్–ఏ యజమానుని ఉద్దేశించి, అపశుఃస్యాత్ ఇతి–పశురహితుఁడు కావలయునని, కామయేత–కోరునో, తస్య–ఆ యజమానుని నిమిత్తము, (ప్రథమమ్–మొదట,) వయస్యాఃవయస్య నామకములైన యిష్టకలను, ఉపధాయ–ఉపధానము చేసి, (తతఃఅటుపిమ్మట,) అవస్యాఃఅవస్య నామకము లయిన ఇష్టకలను, ఉపదధ్యాత్–ఉపధానము చేయవలెను. (తదా–అప్పుడు, అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) అస్మై–ఈ యజమానునికొఱకు, పశుభిఃపశువులతో, అసంజ్ఞానమేవ–అనాదరమునే, కరోతి–చేయుచున్నవాఁడగుచున్నాఁడు (అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,)యమ్–ఏ యజమానుని గూర్చి, పశుమాన్ స్యాత్ ఇతి–పశువులు కలవాఁడగుఁగాక అని, కామయేత–కోరునో, తస్య–ఆ యజమానుని నిమిత్తము, (ప్రథమమ్–మొదట) అవస్యాఃఅవస్య నామకము లయిన ఇష్టకలను, ఉపధాయ–ఉపధానము చేసి, (తతఃఅనంతరము,) వయస్యాఃవయస్య నామకములైన ఇష్టకలను, ఉపదధ్యాత్–ఉపధానము చేయవలెను. (తథాకృతే సతి–అట్లు చేయఁగా, అధ్వర్యుఃఅధ్వర్యుఁడు) అస్మై–ఈ యజమానునికొఱకు, పశుభిఃపశువులతో, సంజ్ఞానమేవ–ఆదరమునే, కరోతి–చేయుచున్నవాఁడగుచున్నాఁడు. (తదా–అప్పుడు, సఃఆ యజమానుఁడు,) పశుమానేవ–పశువులు కలవాఁడే, భవతి–అగుచున్నాఁడు. అవజ్ఞా విపరీతమైన ఆదరము సంజ్ఞానమనఁబడును. 'అవజ్ఞా విపరీతఃఆదరఃసంజ్ఞానమ్' అని విద్యారణ్యము.

తాత్పర్యము: ఏ యజమానుఁడు పశురహితుఁడు కావలెనని అధ్వర్యుఁడు కోరునో, ఆ యజమాని నిమిత్తము అధ్వర్యుఁడు ప్రథమమున వయస్య నామకము లయిన ఇష్టకలను ఉపధానము చేసి పిమ్మట అవస్యనామకము లయిన ఇష్టకలను ఉపధానము చేయవలెను. అట్లు చేయుటవలన ఉత్తరభావులయిన అవస్యేష్టకలచే పశురూపము లయిన ఇతర వయస్యేష్టకలు తిరస్కృతము లగుటచే ఈ యజమానునకు పశువులతో అనాదరము (అసంజ్ఞా

నము) చేసిన ట్లగును. అప్పుడు ఆ యజమానుఁడు పశురహితుఁ డగును. ఏ యజమానుఁడు పశుమంతుఁడు కావలెనని అధ్వర్యుఁడు కోరునో, ఆ యజమానుని నిమిత్తము అధ్వర్యుఁడు ప్రథమమున అవస్యేష్టకల నుపధానము చేసి అనంతరము వయస్యేష్టకల నుపధానము చేయవలెను. ఇట్లు చేసినచో ఉత్తరభావులయిన పశురూప వయస్యేష్టకలు అవస్యలచే తిరస్కృతములు కాకుండుటచే ఈ యజమానునకు పశువులతో పంజ్ఞానము (అవరము) చేసిన ట్లగుచున్నది. పశునిమిత్తకమైన సంజ్ఞానము చేయఁబడిన దగుచున్నదని భావము. ఇట్లు చేయుటచే ఈ యజమానుఁడు నిశ్చయముగ పశుమంతుఁ డగును. కావున పూర్వము అవస్యేష్టకోపధానము చేసి అనంతరము వయస్యేష్టకోపధానము చేయవలెననియు, అవస్యలు పూర్వభావులు, వయస్యలు ఉత్తరభావులు అనియు ఈ పాఠమువలనఁ దెలియుచున్నది. ఇచట అన్వయ వ్యతిరేకములచే వయస్యేష్టకలకు ఉత్తరభావిత్వము విహిత మైనది.

14. అర్థము: పురస్తాత్-తూర్పుదిక్కునందు, చతస్రః-నాలుగు ఇష్టకలను, ఉపదధాతి-ఉపధానము చేయవలెను. తస్మాత్-ఆ కారణమువలన, చక్షుషః-చక్షురింద్రియముయొక్క, రూపాణి-రూపములు, చత్వారి-నాలుగు. శుక్లే-శుక్లమండలములు, ద్వే-రెండు. కృష్ణే-కృష్ణమండలములు, ద్వే-రెండు.

తాత్పర్యము: "విష్ణుర్వా వయః" ఇత్యాది మంత్రములచే ఉపధేయములయిన ఇష్టకలకు ప్రాగ్దేశము ఇచట విధించఁబడుచున్నది. "విష్ణుర్వా వయః" ఇత్యాది మంత్రములచే ఉపధేయములయిన ఇష్టకలలో నాలుగు ఇష్టకలను తూర్పుభాగమున ఉపధానము చేయవలెను. కావున చక్షురింద్రియ సంబంధులయిన రెండు గోళములలో రెండు శుక్లమండలములు, రెండు కృష్ణ మండలములు (మొత్తము నాలుగు మండలములు) కలవు.

15. అర్థము: మూర్ధన్వతీః-మూర్ధన్ శబ్దముతో కూడియున్న మంత్రములచే ఉపధానము చేయఁదగిన ఇష్టకలు మూర్ధన్వత్తులు, భవన్తి-అగుచున్నవి. తస్మాత్-ఆ కారణమువలన, మూర్ధా-చీయమానమైన పక్ష్యాకారపు అగ్నియొక్క శిరస్సు, పురస్తాత్-తూర్పుదిక్కునందు, అస్తి-కలదు.

తాత్పర్యము: పూర్వ (తూర్పు) దిక్కునందు ఉపధేయము లయిన ఇష్టకలు మూర్ధన్ శబ్దోపేత మంత్ర సాధ్యములు కావున పక్ష్యాకారముగమున్న చీయమానాగ్నికి కూడ శిరస్సు తూర్పుదిక్కునందుఁ గలదు. "విష్ణుర్వా వయః" ఇత్యాది మంత్రములలో చివరిదైన "మూర్ధా వయః ప్రజాపతిశ్ఛన్దః" అను మంత్రమునందలి 'మూర్ధన్' శబ్దమిచట ప్రశంసించఁబడినది.

16. అర్థము: దక్షిణస్యాం శ్రోణ్యామ్-అగ్నియొక్క దక్షిణపు టంచునందు, పఞ్చ-అయిదు ఇష్టకలను, ఉపదధాతి-ఉపధానము చేయవలెను. ఉత్తరస్యామ్-ఉత్తరపు టంచునందు, పఞ్చ-అయిదు ఇష్టకలను, ఉపదధాతి-ఉపధానము చేయవలెను. తస్మాత్-ఆ కారణమువలన, పశుః-పశువు, పశ్చాత్-వెనుకభాగమున, వర్షీయాన్-పెద్దదిగాను, పురస్తాత్-ముందుభాగమున, ప్రపదాః-చిన్నదిగాను, వర్తతే-ఉండుచున్నది.

తాత్పర్యము: "త్ర్యవిర్వయుః" ఇత్యాది మంత్ర వంచకముచేతను, "పఞ్చావాద్వయుః" ఇత్యాది మంత్ర వంచకముచేతను ఉపధేయములైన ఇష్టకలకు దేశవిశేషము ఇచట విహిత మైనది. పక్ష్యాకారమునన్న చీయమానాగ్నికి దక్షిణపు టంచునందు అయిదు ఇష్టకలను, ఉత్తరపు టంచునందు అయిదు ఇష్టకలను ఉపధానము చేయవలెను. అగ్నియొక్క దక్షిణోత్తరశ్రోణులందు ఇష్టకలు అధికముగా ఉపధానము చేయుటవలన పక్ష్యాకారముగమున్న అగ్నియొక్క దక్షిణోత్తరశ్రోణులు ఎత్తుగాను, మిగిలిన భాగములు నిమ్నముగాను ఉండును. ఈ విధముగనే పశువునకుఁగూడ శ్రోణియొక్క పూర్వభాగము నిమ్నముగాను, పశ్చిమభాగము పెద్దదిగాను ఉండును.

17. అర్థము: "బస్తో వయుః" ఇతి-"బస్తో వయుః" అను మంత్రముచేత, దక్షిణే అంసే=దక్షిణభుజమునందు, ఉపదధాతి-ఉపధానము చేయవలెను. "వృష్టిర్వయుః" ఇతి-"వృష్టిర్వయుః" అను మంత్రముచేత, ఉత్తరే-

ఉత్తరభుజమునందు, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. (తేన=ఆ ఉపధానద్వయముచేత,) అంసౌ వేవ=అగ్నికి భుజములనే, ప్రతిదధాతి=సంపాదింపఁజేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: "బస్తో వయః" అను మంత్రము నుచ్చరించుచు అధ్వర్యుఁడు అగ్నికి దక్షిణాంసమునందును, "పృష్టి ర్వయః" అను మంత్రము నుచ్చరించుచు అగ్నికి ఉత్తరాంసమునందును ఇష్టకల నుపధానము చేయ వలెను. ఈ ఉపధాన ద్వయముచేత అధ్వర్యుఁడు అగ్నికి భుజములనే సంపాదింపఁజేసినవాఁ డగు చున్నాఁడు. మంత్ర ద్వయముచేత ఉపధేయములయొక్క విశేషము ఇచట విహిత మైనది.

18. అర్థము: "వ్యాఘ్రో వయః" ఇతి-"వ్యాఘ్రో వయః" అను మంత్రముచేత, దక్షిణే పక్షే=పక్ష్యాకారమైన చీయ మానాగ్నియొక్క దక్షిణపు ఱెక్కయందు, ఉపదధాతి=ఇష్టకల నుపధానము చేయవలెను. "సింహో వయః" ఇతి-"సింహో వయః" అను మంత్రముచేత, ఉత్తరే=ఉత్తర పక్షమునందు, ఉపదధాతి=ఉప ధానము చేయవలెను. అనేన=ఈ ఉపధానముచేత, అధ్వర్యుః=అధ్వర్యుఁడు, పక్షయోః=ఱెక్కలయందు, వీర్యమేవ,=శక్తినే (సామర్థ్యమునే), దధాతి=స్థాపించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు "వ్యాఘ్రో వయః" అను మంత్రము నుచ్చరించుచు పక్ష్యాకారముగనున్న చీయమానాగ్ని యొక్క దక్షిణపు ఱెక్కయందు ఇష్టకల నుపధానము చేయవలెను. "సింహో వయః" అను మంత్రము నుచ్చరించుచు ఉత్తరపు ఱెక్కయందు ఇష్టకల నుపధానము చేయవలెను. వ్యాఘ్రు సింహములు రెండును అధిక శక్తి మంతము లగుటవలన వ్యాఘ్ర సింహ పద ఘటిత మంత్రములచే ఇష్టకోపధానము చేసిన అధ్వర్యుఁడు ఆ ఱెక్కలయందు అధిక శక్తిని స్థాపించినవాఁ డగుచున్నాఁడు. అన్య మంత్రద్వయముచే ఉపధేయము లయిన ఇష్టకలకు స్థాన విశేషములు ఇచట విహితము లైనవి.

19. అర్థము: "పురుషో వయః" ఇతి-"పురుషో వయః" అను మంత్రముచే, మధ్యే=మధ్యమందు, ఉపదధ్యాత్=ఇష్ట కలను ఉపధానము చేయవలెను. తస్మాత్=ఆ కారణమువలన, పురుషః=పురుషుఁడు, పశూనామ్=పశువులకు, అధిపతిః=స్వామి.

తాత్పర్యము: అధ్వర్యుఁడు "పురుషో వయః" అను మంత్రము నుచ్చరించుచు ఇష్టకను మధ్య ప్రదేశమునందు ఉప ధానము చేయవలెను. మధ్యప్రదేశమందలి ఉపధాన మంత్రమునందు పురుషశబ్ద ముండుటచేత, లోకము నందు పురుషుఁడు పశువులకు అధిపతి యగుచున్నాఁడు ఇతర వయస్యేష్టకలు పశువులని భావము. ఇచట "పురుషో వయః" అను మంత్రముచే ఉపధేయమైన ఇష్టకకు స్థానవిశేషము విహిత మైనది.

ప్రథమానువాకము సమాప్తము.

## అథ పఞ్చమకాణ్డే తృతీయ ప్రపాఠకే ద్వితీయోఽనువాకః ।

మూలము: [1]ఇన్ద్రాగ్నీ అవ్యథమానామితి స్వయమాతృణ్ణామువ దధాతీన్ద్రాగ్నిభ్యాం వా ఇమౌ లోకౌ విధృతా వనయో ర్లోకయో ర్విధృత్యా[2] అధృతేవ వా ఏషా యన్మధ్యమా చితి ర న్తరిక్షమివ వా ఏషేన్ద్రాగ్నీ ఇత్యాహేన్ద్రాగ్నీ వై దేవానా మోజోభృతా వోజసైవానా మన్తరిక్షే చినుతే ధృత్యై [3]స్వయమాతృణ్ణామువ దధాత్యన్తరిక్షం వై స్వయమాతృణ్ణాఽన్తరిక్ష మేవోప ధత్తే [4]ఽశ్వమువ (౧)ల్లూపయతి ప్రాణమేవాస్యాం దధాత్యథో ప్రాణాపత్యో వా అశ్వః ప్రజావతి నైవాగ్నిం చినుతే [5]స్వయమాతృణ్ణా భవతి ప్రాణానా ముత్సృష్ట్యా అథో సువర్గస్య లోక స్యానుఖ్యాత్యై [6]దేవానాం వై సువర్గం లోకం యతాం దిశః సమప్లీయన్త త ఏతా దిశ్యా అపశ్యన్తా ఉపాదధత తాభిర్వై తే దిశోఽదృగ్ంహన్యద్దిశ్యా ఉపదధాతి దిశాం విధృత్యై [7]దశ ప్రాణభృతః పురస్తాదుప (అ)దధాతి నవ వై పురుషే ప్రాణా నాభి ర్దశమీ ప్రాణానేవ పురస్తాద్ధత్తే తస్మా త్పురస్తాత్ప్రాణా [8]జ్యోతిష్మతీ ముత్తమాముప దధాతి తస్మాత్ప్రాణానాం వాగ్జ్యోతిరుత్తమా [9]దశోప దధాతి దశాక్షరా విరాడ్విరాట్ప్రజానాం జ్యోతిర్జ్యోతిరేవ పురస్తాద్ధత్తే తస్మాత్పురస్తా జ్జ్యోతిరుపాఽఽస్మహే [10]ఛన్దాగ్ంసి పశవస్త్వాజిమయు స్తాన్మృత్యుదజయ త్తస్మాద్వార్ధ్రతాః (౨)పశవ ఉచ్యన్తే [11]మా ఛన్ద ఇతి దక్షిణత ఉప దధాతి తస్మాద్దక్షిణావృతో మాసాః. వృధివీ ఛన్ద ఇతి పశ్చాత్ప్రతిష్ఠిత్యా అగ్నిర్దేవతేత్యుత్తరత ఓజో వా అగ్నిరోజ

ఏవోత్తరతో ధత్తే తస్మాదుత్తరతోభిప్రయాయీ జయతి [13]షట్త్రిగ్ంశత్సం పద్యన్తే షట్త్రిగ్ంశ దక్షరా బృహతీ బార్హతాః పశవో బృహత్యైవాస్మై పశూనవ రున్ధే బృహతీ ఛన్దసాగ్ం స్వా రాజ్యం పరీయాయ యస్యైతాః (4)ఉపధీయన్తే గచ్ఛతి స్వారాజ్యగ్ం [13]సప్త వాలఖిల్యాః పురస్తాదుప దధాతి సప్త పశ్చాత్సప్త వై శీర్షణ్యాః ప్రాణా ద్వావవాళ్వౌ ప్రాణానాగ్ం సవీర్యత్వాయ [14]మూర్దాఽసి రాడితి పురస్తాదుప దధాతి యస్త్రీ రాడితి పశ్చాత్స్త్రీవా నేవాస్మై నమీచో దధాతి (5) ॥

(అశ్వమువ పురస్తాదుప బార్హతా ఏతా శ్చతుస్త్రిగ్ంశచ్చ)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ నంహితాయాం పఞ్చమాష్టకే తృతీయ ప్రపాఠకే ద్వితీయోఽనువాకః ॥ ౨ ॥

## వేదార్థదీపిక

అవతారిక: ప్రథమానువాకమునందు పయస్యాదీక్షకోపధానము చెప్పఁబడినది. ఈ ద్వితీయానువాకమునందు తృతీయచితియందు ఉపధేయములైన స్వయమాతృణ్ణాదీక్షకలు చెప్పఁబడుచున్నవి. పయస్యాదీక్షకోపధానముతో ద్వితీయచితి సమాప్తమైనది. స్వయమాతృణ్ణాదీక్షకల ఉపధానమున పఠించునట్టి 'ఇన్ద్రాగ్నీ అవ్యథమానామ్' ఇత్యాది మంత్రములు చతుర్థ కాండము తృతీయ ప్రపాఠకము షష్ఠానువాకములోనివి. ఆ మంత్రము లన్నియు అచటనే వ్యాఖ్యాతములైనవి కావున ఆ మంత్రముల కిచట మఱల అర్థము వ్రాయుటలేదు.

1. అర్థము: "ఇన్ద్రాగ్నీ అవ్యథమానామ్" ఇతి-"ఇన్ద్రాగ్నీ అవ్యథమానామ్" అను మంత్రముచేత, స్వయమాతృణ్ణామ్-"స్వయామాతృణ్ణ" అనెడి ఇష్టకను, ఉపదధాతి=(తృతీయ చితియందు) ఉపధానము చేయవలెను. ఇమౌ లోకౌ-ఈ లోకములు, ఇన్ద్రాగ్నిభ్యామ్-ఇంద్రాగ్నులచేత, విధృతౌ వై-విశేషముగ (దృఢముగఁ జేయఁబడినవి) ధరింపఁబడినవియే. (ఇదమ్-'ఇంద్రాగ్నీ అవ్యథమానామ్' అను మంత్రముచేఁ జేయఁబడు స్వయమాతృణ్ణాఖ్యేష్టకోపధానము,) అనయోః లోకయోఃఈ లోకములయొక్క, విధృత్యై-విశేషమైన దార్ఢ్యముకొఱకు, భవతి-అగుచున్నది.

తాత్పర్యము: తృతీయ చితియందు 'ఇన్ద్రాగ్నీ అవ్యథమానామ్' ఇత్యాది మంత్రమును వఠించుచు స్వయామాతృణ్ణ అను ఇష్టకను ఉపధానము చేయవలెను. ఈ భూలోకమును, ద్యులోకమును ఇంద్రాగ్నులు దృఢముగఁ జేసిరి కావున ఇంద్రాగ్నీ వద ఘటిత మంత్రముచేఁ జేయు ఇష్టకోపధానము ఈ లోకములయొక్క దృఢత్వముకొఱకు కారణ

మగుచున్నది (స్వయామాతృణ్ణ=ఊలలో మనుష్యనిర్మితము కాక, సహజసిద్ధమైన రంధ్రము గల ఊయి. 1"ఇన్ద్రాగ్నీ అవ్యథమానామ్", 2"విశ్వకర్మా త్వా సాదయతు" అను మంత్రములను రెండింటిని ఉచ్చరించుచు స్వయమాతృణ్ణేష్టకమ అభిమర్శించి ఉపధానము చేయవలెనని కల్పసూత్రము చెప్పుచున్నది.)

2. అర్థము: మధ్యమా చితిఃయత్=మధ్యమచితి యేదికలదో, ఏషా=ఈ మధ్యమచితి, అధృతేవవై =భూమిచే ధరించఁబడని దివ్వలెమన్నదియే. (తత్=ఆ కారణమువలన) ఏషా=ఈ తృతీయచితి, అంతరిక్షమివ వై =అంతరిక్షమువంటిదే కదా: "ఇన్ద్రాగ్నీ" ఇతి+ఆహ=(కనుకనే) 'ఇన్ద్రాగ్నీ' అని చెప్పఁబడినది. దేవానామ్=దేవతలలో, ఇంద్రాగ్నీ=ఇంద్రాగ్నులు, ఓజోభృతౌ వై =బలధారులే (బలవంతులే.) కదా: (తత్=ఆ కారణమువలన), ధృత్యై=మధ్యమచితియొక్క ధార్ఢ్యముకొఱకు, ఏనామ్=ఈ స్వయమాతృణ్ణాఖ్యలైన ఇష్టకలను, ఓజసైవ=బలముచేతనే, అన్తరిక్షే=అంతరిక్షమువంటి మధ్యమ చితియందు, చినుతే=చయనము చేయుచున్నాఁడు.

తాత్పర్యము: ఒకదానిపైని ఒకటి చొప్పున మొత్తము అయిదు చితులను ఏర్పఱచి, ఆ చితుల యందు ఆయా ఇష్టకల ఉపధానము చేయవలసియున్నది. ఆ అయిదు చితులలో రెండు చితులయందు ఇష్టకోపధానము పూర్వము చెప్పఁబడినది. క్రిందనున్న రెండు చితులపైని ఈ మూఁడవ చితి యుండును. ఈ చితికి భూమి స్పర్శ లేదు కావున ఇది అంతరిక్షమువంటిది. కనుక ఆధార రహితవలె ఈ తృతీయ (మధ్యమ) చితి దృఢముగ నుండుటకై ఇంద్రాగ్నివద ఘటితమైన మంత్రముచే ఇష్టకోపధానము చెప్పఁబడినది. తన్మంత్రవాచ్యులైన ఇంద్రాగ్నులు ఇద్దఱు దేవతలలో మిక్కిలి బలవంతులు. ఈ మంత్రముచే ఇష్టకోపధానము చేయుటచే మధ్యమ చితియొక్క ధృఢత్వము కొఱకు బలముచేతచే అంతరిక్షమువంటి మధ్యమ చితియందు ఈ యిష్టక ఉపధానముచేయు చున్నట్లు అగుచున్నది. మంత్రగతులయిన ఇంద్రాగ్నులు ప్రకారాంతరముగ ఇచట ప్రశంసింపఁబడిరి.

3. అర్థము: స్వయమాతృణ్ణామ్=స్వయమాతృణ్ణేష్టకను, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. స్వయమాతృణ్ణా=స్వయమాతృణ్ణేష్టక (కలిగిన మధ్యమచితి), అంతరిక్షంవై =(భూమిస్పర్శాభావరూపసాదృశ్యముచే) అంతరిక్షమువంటిదే. (తత్=ఆ కారణమువలన, అధ్వర్యుఃఅధ్వర్యుఁడు), అంతరిక్షమేవ=అంతరిక్షమునే, ఉపధత్తే=ఉపధానముచేసినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: స్వయమాతృణ్ణేష్టక నుపధానము చేయవలెను. ఇది అంతరిక్షమువంటిది. అంతరిక్షమునకు భూమిస్పర్శ లేనట్లే మధ్యమ చితియందు ఉపధేయమైన స్వయమాతృణ్ణకుఁ గూడ భూమి స్పర్శ లేదు. కావున స్వయమాతృణ్ణేష్టక అంతరిక్షముగ వర్ణింపఁబడినది. కనుక స్వయమాతృణ్ణేష్టకోపధానము చేసిన అధ్వర్యుఁడు అంతరిక్షమునే ఉపధానము చేసినవాఁడగుచున్నాఁడు. ఇచట స్వయమాతృణ్ణను ఉద్దేశించి ప్రశంస చేయఁబడినది. ఈ స్వయమాతృణ్ణేష్టకోపధానవిధి అనువాదవిధి కావున ఏతదిష్టకోపధానమున "ఇన్ద్రాగ్నీ" ఇత్యాది మంత్రమునే వినియోగించవలెను.

4. అర్థము: అశ్వమ్=గుఱ్ఱమును, ఉపక్రామయతి=స్వయమాతృణ్ణేష్టకము ఆక్రమింపఁజేయవలెను. (ఏవం కృతే సతి=ఇట్లు చేయఁబడఁగా, అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) అస్యామ్=ఈ యిష్టకయందు. ప్రాణమ్ ఏవ=ప్రాణమునే, దధాతి=స్థాపించుచున్నవాఁడగుచున్నాఁడు. అథో=మఱియు, అశ్వఃగుఱ్ఱము, ప్రాజాపత్యఃవై =ప్రజాపతి దేవతాకమే. ఏవం సతి=ఇట్లు కాఁగా, ప్రజాపతినైవ=ప్రజాపతిచేతనే, అగ్నిం చినుతే=అగ్నిచయనము చేసినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: గుఱ్ఱమునే ఇష్టక నాక్రమింపఁజేయవలెను. దానిచే ఇష్టకయందు ప్రాణమును స్థాపించినవాఁడగును.

5. అర్థము: స్వయమాతృణ్ణా- 'స్వయమాతృణ్ణ' అనెడి ఇష్టక, ప్రాణానామ్-ప్రాణాదివాయువులయొక్క, ఉత్పృష్ట్యై-ఉచ్ఛ్వాసము కొఱకు, భవతి-అగుచున్నది. అథో-మఱియు, సువర్గస్య లోకస్య-స్వర్గలోకముయొక్క, అనుఖ్యాత్యై-ప్రాప్తికొఱకు, భవతి-అగుచున్నది.

తాత్పర్యము: 'స్వయమాతృణ్ణ' అను ఇష్టక రంధ్రము కలిగియుండును కావున, అట్టి యిష్టక నుపధానము చేయుటవలన ఉపరుద్ధము కానిదై పైకి వెడలి స్వర్గలోకమును (ఆవరణము లేకుండుటచే) పొందుటకు సమర్థమగుచున్నది. ఇచట ఇష్టకయందున్న ఛిద్రము ప్రశంసింపఁబడినది.

6. అర్థము: సువర్గం లోకమ్-స్వర్గలోకమును గూర్చి, యతామ్-వెళ్లుచున్న, దేవానామ్-దేవతల సంబంధములైన, దిశః-(భూమియందలి) దిక్కులు, సమప్లీయన్త-బాగుగ విశీర్ణము లైనవి. తే-ఆ దేవతలు, ఏతాః-దిశ్యాః-దిశ్యములనెడి ఈ యిష్టకలను, అపశ్యన్-చూచిరి. తాః-ఆ ఇష్టకలను, ఉపాదధత-ఉపధానము చేసిరి. తే-ఆ దేవతలు, తాభిః వై-ఆ యిష్టకలచేతనే, దిశః-దిక్కులను, అదృంహన్-దృఢముగాఁ జేసిరి. దిశ్యాః-దిశ్యము లనెడి ఇష్టకలను, ఉపదధాతి యత్-ఉపధానము చేసినచో, (ఏతత్-ఈ యుపధానము,) దిశామ్-దిక్కులయొక్క, విధృత్యై-విశేషమైన దార్ఢ్యముకొఱకు, భవతి-అగుచున్నది.

తాత్పర్యము: పూర్వము భూమియందున్న దేవతలు ఒకప్పుడు స్వర్గమునకు వెళ్లు చుండఁగా ఆ దేవతల సంబంధములైన భూమిగతదిక్కులు రక్షకులు లేకుండుటచే బాగుగ విశీర్ణము లైనవి. (అనఁగా ఆ దిక్కులయందలి ప్రాణులకు స్వాస్థ్యము లేకపోయెను. దిక్కులయందలి ప్రాణులకు స్వాస్థ్యము లేకుండుటయే దిక్కుల విశరణమని భావము.) అప్పు డా దేవతలు బాగుగ ఆలోచించి దిక్కులను దృఢముగఁ జేయుటకు సమర్థములైన ఈ దిశ్యము లనెడి ఇష్టకలను కమఁగొనిరి. వా రా యిష్టకల నుపధానము చేసిరి. తదుపధానముచే దిక్కులు దృఢము లైనవి. (దిక్కులయందలి ప్రాణులకు స్వాస్థ్యము ఏర్పడెనని భావము.) కావున దిశ్యేష్టకల నుపధానము చేసినచో ఆ దిక్కులయందలి ప్రాణులకు స్వాస్థ్యము కలుగును. దిక్ప్రబోధితము లయిన మంత్రములచే ఉపధేయములయిన ఇష్టకలు దిశ్యేష్టక లనఁబడును. "రాజ్ఞ్యసి ప్రాచీ దిగ్వీరాడసి దక్షిణా దిక్" ఇత్యాది మంత్రములు దిక్ప్రబోధిత మంత్రములు.

7. అర్థము: పురస్తాత్-అగ్నికి తూర్పుదిక్కునందు, దశ ప్రాణభృతః-ప్రాణభృత్తు లనెడి వది యిష్టకలను, ఉపదధాతి-ఉపధానము చేయవలెను. పురుషే-పురుషునియందు, ప్రాణాః-ప్రాణములు, నవ వై-తొమ్మిదే. నాభిః-నాభి (బొడ్డు) దశమీ-పదవ ఛిద్రరూప మైనది. (తతః-ఆ కారణమువలన) పురస్తాత్ ఏవ-తూర్పుదిక్కునందే, ప్రాణాన్-ప్రాణభృదిష్టకలను, ఉపధత్తే-ఉపధానము చేయవలెను. తస్మాత్-ఆ కారణమువలన, లోకేఽపి-లోకమునందుఁగూడ, పురుషస్య-పురుషునియొక్క, ప్రాణాః-ప్రాణములు, (శ్వాస దృష్టి ప్రసారాదులు) పురస్తాత్-తూర్పుదిక్కునందు, భవన్తి-అగుచున్నవి.

తాత్పర్యము: శిరస్సునందు ఏడు రంధ్రములు, అధోభాగమునందు రెండు రంధ్రములు ఉండును. ఆ తొమ్మిది రంధ్రములందు సంచరించు ప్రాణములు నవ సంఖ్యాకములు. నాభిగతమైన ఛిద్రము పదవది. ఉపధాన కాలమునందు ప్రాణశబ్దోపేతములైన మంత్రములను భరించునట్టి యిష్టకలకు ప్రాణభృత్తులని పేరు. ఆ పది ప్రాణభృత్తు లనెడి ఇష్టకలను అగ్నికి తూర్పుదిక్కునందు ఉపధానము చేయవలెను. పురుషునియందు ప్రాణములు తొమ్మిదే. నాభిగతమైన ఛిద్రమునందు సంచరించు ప్రాణము పదవది. ప్రాణభృత్తు లనెడి ఇష్టకలను తూర్పుదిక్కునందే ఉపధానము చేయవలెను. లోకమునందుఁ గూడ ప్రాబ్ముఖుఁడైయున్న పురుషుని యొక్క శ్వాస దృష్టి ప్రసారాదులు తూర్పుదిక్కునందే యగుచున్నవి.

8. అర్థము: ఉత్తమామ్-ఉత్తమమైన (చివరిదైన), జ్యోతిష్మతీమ్-జ్యోతిష్మతి యనెడి ఇష్టకను, ఉపదధాతి-ఉపధానము చేయవలెను. తస్మాత్-ఆ కారణమువలన, ప్రాణానామ్-ఇంద్రియములలో, జ్యోతిః వాక్-జ్యోతీరూప వాక్కు, ఉత్తమా-ఉత్తమ మైనది.

తాత్పర్యము: జ్యోతిశ్శబ్ద యుక్తమైన మంత్రముచే ఉపధేయమైన ఇష్టక జ్యోతిష్మతీష్టక యనఁబడును. ఈ ఉపధేయము లయిన ఇష్టకలలో అది ఉత్తమ (చివరిది) కావున లోకమునందుఁ గూడ జ్యోతీరూప వాక్కు స్వార్థప్రకాశక మగుటచే సర్వేంద్రియములలో ఉత్తమ మైనది. "జ్యోతిర్మే యచ్ఛ" అను మంత్రము జ్యోతిశ్శబ్ద యుక్త మైనది. ఈ మంత్రము "ఇన్ద్రాగ్నీ అవ్యథమానామ్" ఇత్యాదులైన ఉపధాన మంత్రములలో చివరిది. తన్మంత్రముచే ఉపధేయమైన 'జ్యోతిష్మతి' అను నిష్టక ఉత్తమమైనది (చివరిది).

9. అర్థము: దశ=పది యిష్టకలను, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. విరాట్=విరాట్ ఛందస్సు, దశాక్షరా=పది అక్షరములు కలది. ఛన్దసామ్=ఛందస్సులలో, విరాట్=విరాట్ ఛందస్సు, జ్యోతిః=జ్యోతిస్స్వరూప మైనది. జ్యోతిరేవ=జ్యోతియే, పురస్తాత్=తూర్పుదిక్కునందు, ధత్తే=ధారిత మగుచున్నది. తస్మాత్=ఆ కారణము వలన, -పురస్తాత్=తూర్పుదిక్కునందు, జ్యోతిః=జ్యోతిర్మండలమును, ఉపాస్మహే=ఉపాసించుచున్నాము (సేవించుచున్నాము).

తాత్పర్యము: విరాట్ శబ్దము దీప్తివాచకమైన "రాజృ=దీప్తౌ" అను ధాతువునుండి పుట్టుటచే ఈ విరాట్ఛందస్సు ఛందస్సులలో జ్యోతిస్స్వరూప మైనది. కావున అటువంటి పది యిష్టకలను తూర్పుదిక్కునందు ఉపధానము చేయుటచే అచట జ్యోతిస్సు స్థాపింపఁబడిన దగుచున్నది. తూర్పుదిక్కునందు జ్యోతిస్సు స్థాపింపఁబడిన దగుటవలననే మనము ప్రాతస్సంధ్యా కాలమునందు తూర్పుదిక్కునందుఁ గల జ్యోతిర్మండలమును ఉపాసించుచున్నాము (నమస్కరించుచున్నాము). ఉపధేయములయిన జ్యోతిష్మతీష్టకల సంఖ్య ఇచట ప్రశంసించఁబడినది.

10. అర్థము: ఛన్దాంసి=ఛందోదేవతలు, పశుషు=పశువులలో, ఆజిమ్=మర్యాదమ (ప్రతిజ్ఞను) ఆయుఃపొందిరి. బృహతీ=బృహతీనామక ఛందోదేవత, ఉత్=ఇతర దేవతల నతిక్రమించి, తాన్=ఆ పశువులను, అజయత్=జయించెను (పొందెను). తస్మాత్=ఆ కారణమువలన, పశవఃపశువులు, బార్హతాఃబృహతీ ఛ్ఛందస్సునకు సంబంధించినవిగా, ఉచ్యన్తే=చెప్పఁబడుచున్నవి.

తాత్పర్యము: పూర్వమొకప్పుడు గాయత్ర్యాది ఛ్ఛందోదేవతలు పరస్పరము మాత్సర్యముచే 'నేనే ప్రథమమున పశువులను స్వీకరించఁగలమ అనెడి ప్రతిజ్ఞను గైకొనిరి. అప్పుడు బృహతీ నామక ఛందోదేవత ఇతర ఛందోదేవతల నతిక్రమించి తానే పశువులను జయించెను (పొందెను). కావున పశువులు బృహతీ ఛ్ఛందస్సంబంధమైన బార్హతములను పేరుతో ప్రసిద్ధము లైనవి. ఇచట "మా ఛన్దఃప్ర మా ఛన్దః" ఇత్యాది మంత్రములచేఁ జేయఁదగిన ఇష్టకోపధానమును విధించుటకు ముందు తత్ప్రశంస చేయఁబడినది. ఈ ఉపధాన మంత్రములు చతుర్థకాండస్థ తృతీయ ప్రపాఠకగత సప్తమానువాకములోనివి. ఈ యిష్టకలకు 'బృహతి' అని పేరు. ఛందస్సులలో బృహతీ ఛ్ఛందస్సు ప్రశస్తమైన విధముగ బృహతి అనెడి ఇష్టకలు కూడ ప్రశస్తము లైనవని భావము.

11. అర్థము: "మా ఛన్దఃఇతి="మా ఛన్దః" అను మంత్రము మొదలు "జగతీ ఛ్ఛన్దః" అను మంత్రమువఱకుఁ గల ద్వాదశ మంత్రములచేతను, దక్షిణతఃఅగ్నికి దక్షిణ దిక్కునందు, ఉపదధాతి=బృహతీ నామకములయిన ఇష్టకలను ఉపధానము చేయవలెను. తస్మాత్=ఆ కారణమువలన, మాసాఃచైత్రాదిమాసములు, దక్షిణావృతఃదక్షిణావృతము లైనవి. "పృథివీ ఛన్దః" ఇతి="పృథివీ ఛన్దః" అను మంత్రము మొదలు "అశ్వశ్ఛన్దః" అను మంత్రమువఱకుఁ గల ద్వాదశ మంత్రములచే, పశ్చాత్=పశ్చిమ దిక్కునందు, ఉపదధాతి=బృహతీ నామకములైన యిష్టకలను ఉపధానము చేయవలెను. (ఏతత్=ఈ యుపధానము), ప్రతిష్ఠిత్యైప్రతిష్ఠకొఱకు, (భవతి=అగుచున్నది). "అగ్నిర్దేవతా" ఇతి="అగ్నిర్దేవతా" అను మంత్రము మొదలు "వరుణో దేవతా" అను మంత్రమువఱకుఁ గల ద్వాదశ మంత్రములచేతను, ఉత్తరతఃఉత్తర దిక్కునందు, ఉపదధాతి=బృహతీష్టకలను ఉపధానము చేయవలెను. అగ్నిఃఅగ్ని, ఓజఃవైదాహక

శక్తి కలిగియుండుటచే ఓజస్స్వరూపమే. తతః=అగ్నిర్దేవతేత్యాది మంత్రములచే ఇష్టకలను ఉత్తరదిక్కునందు ఉపధానము చేయుటవలన, ఉత్తరతః=ఉత్తరదిక్కునందు, ఓజః ఏవ=ఓజస్సునే, ధత్తే=స్థాపించినవాడగుచున్నాడు. తస్మాత్=ఉత్తరదిక్కునందు ఓజస్సు ఉపహిత మగుటవలన, ఉత్తరతః అభిప్రయాయీ=ఉత్తరదిగభిముఖముగ ప్రయాణము చేయునతడు, జయతి=తీర్థయాత్రాదిజన్య పుణ్యము కలిగియుండుటచే పరలోకమును జయించుచున్నాడు.

తాత్పర్యము: "మా ఛన్దః" ఇత్యాది ద్వాదశ మంత్రములచేత అధ్వర్యుడు బృహతీ నామకము లయిన ఇష్టకలను అగ్నికి దక్షిణ దిక్కునందు ఉపధానము చేయవలెను. సూర్యుడు గోళక ప్రదక్షిణావృత్తి చేయుటచే ఏర్పడిన చైత్రాది మాసములు దక్షిణావృతము అనబడుచున్నవి. ఇచట 'మా' శబ్దముచే మాసములు చెప్పబడుచున్నవి. "పృథివీ ఛన్దః" ఇత్యాది ద్వాదశ మంత్రములచే బృహతీష్టకలను పశ్చిమ దిక్కునందు ఉపధానము చేయవలెను. ఈ మంత్రముల ఆదియందు పృథివీ శబ్ద ముండుటచేతను, పృథివి సర్వజగత్తునకు ప్రతిష్ఠ (ఆధారము) అగుటచేతను, ఈ మంత్రములచేఁ జేయు నిష్టకోపధానము ప్రతిష్ఠకొఱ కగుచున్నది. "అగ్నిర్దేవతా" ఇత్యాది ద్వాదశ మంత్రములచే అగ్నికి ఉత్తరదిక్కునందు బృహతీష్టకల నుపధానము చేయవలెను. ఈ మంత్రముల ఆదియందు అగ్నిశబ్ద ముండుటచేతను, అగ్ని దాహకశక్తిమంతుఁ డగుటచేతను ఓజస్సుని చెప్పఁబడుచున్నాడు. కావున నుత్తరదిక్కునందు ఏతదుపధానముచే 'ఓజస్సే' ఉపహిత మగుచున్నది. ఈ విధముగ ఉత్తరదిక్కునందు అగ్న్యాది దేవతాశక్తి రూపమైన ఓజస్సు ఉండుటచే ఉత్తర దిగభిముఖముగ ప్రయాణము చేయునతఁడు తీర్థయాత్రాదిజన్య పుణ్యము కలిగియుండుటచే వరలోకమును (పొందుచున్నాడు) జయించుచున్నాడు. ఇచట దక్షిణాది దిక్కులందు బృహతీ నామకేష్టకల యుపధానము విధింపఁబడినది.

12. అర్థము: షట్త్రింశత్=ముప్పదియాఱు బృహతీనామకేష్టకలు, సంపద్యన్తే=సంపన్నము లగుచున్నవి. బృహతీ=బృహతీ చ్ఛందస్సు, షట్త్రింశదక్షరా=ముప్పదియాఱు అక్షరములు కలది, వశవః=పశువులు, వార్హతాః=బృహతీ చ్ఛందస్సునకు సంబంధించినవి. (అధ్వర్యుః=అధ్వర్యుఁడు,) అస్మై=ఈ యజమానునికొఱకు, బృహత్యైవ=బృహతీచ్ఛందస్సుచేతనే, పశూన్=పశువులను, అవరున్ధే=పొందుచున్నాడు. బృహతీ=బృహతీ చ్ఛందస్సు, ఛన్దసామ్=ఛందస్సులకు, స్వారాజ్యమ్=స్వర్గరాజ్యమువంటిది. యస్య=ఏ యజమానుని నిమిత్తము, ఏతాః=ఈబృహతీష్టకలు, ఉపధీయన్తే=ఉపధానము చేయఁబడుచున్నవో, సః=ఆ యజమానుఁడు, స్వారాజ్యమ్=స్వర్గ (రాజ్య)మును, యచ్ఛతి=పొందుచున్నాడు.

తాత్పర్యము: పూర్వమంత్రమునఁ జెప్పఁబడిన (ఉపధానము చేయఁబడిన) బృహతీ నామకములయిన ఇష్టకలు ముప్పదియాఱు. బృహతీ చ్ఛందస్సు ముప్పదియాఱు అక్షరములు కలిగియున్నది. పశువులు బృహతీ చ్ఛందస్సుచే పొందఁబడుచున్నవి. కావున అవి వార్హతము అనఁబడుచున్నవి. అధ్వర్యుఁడు ఈ యజమానునికొఱకు బృహతీ చ్ఛందస్సుచేతనే పశువులను పొందుచున్నాడు. బృహతీ చ్ఛందస్సు ఛందస్సులకు స్వారాజ్యము వంటిది. ఏ యజమానుని నిమిత్తము ఈ బృహతీ నామకములయిన ఇష్టకలు ఉపధానము చేయఁబడుచున్నవో, ఆ యజమానుఁడు స్వర్గ (రాజ్య) మును పొందును. ఇచట పూర్వమంత్రపాఠ ప్రాప్తమైన బృహతీష్టకల సంఖ్య ప్రశంసింపఁబడినది. పశుజేత అయినది కావున బృహతీఛందస్సు స్వారాజ్యముగా పరిణమింపఁబడినది.

13. అర్థము: సప్త వాలఖిల్యాః=ఏడు వాలఖిల్య నామకములయిన ఇష్టకలను, పురస్తాత్=అగ్నికి తూర్పుదిక్కునందు, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. సప్త=ఏడు వాలఖిల్యేష్టకలను, పశ్చాత్=అగ్నికి పశ్చిమ దిక్కునందును, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. శీర్షణ్యాః ప్రాణాః=శిరోగత రంధ్రములయం దుండునట్టి, ప్రాణాః=ప్రాణములు, సప్త వై=సప్త సంఖ్యాకములే. అవాఞ్చౌ=అధోగతములయిన రంధ్రములు, ద్వౌ=రెండు. (ఏతదుపధానమ్=ఈ వాలఖిల్యేష్టకోపధానము,) ప్రాణానామ్=ప్రాణములయొక్క, సవీర్యత్వాయ=మిక్కిలి పుష్టికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: ఈ యిష్టకలు ప్రథమమున వాలఖిల్య నామక మునులచే పొందఁబడినవి కావున ఇవి వాలఖిల్యములని వ్యవహరింపఁబడుచున్నవి. ఈ యిష్టకలు వదునాలుగు. వీనిలో ఏడు ఇష్టకలను అగ్నికి ప్రాగ్భాగమునందు, ఏడు ఇష్టకలను అగ్నికి పశ్చిమ భాగమునందును ఉపధానము చేయవలెను. శిరోగత చ్ఛిద్రములు సప్త సంఖ్యాకములు. ఆ ఏడు రంధ్రములందు ప్రాణవాయువు సంచరించుచుండును. శరీరార్ధో భాగమునందు రెండు రంధ్రములు కలవు. ఈ వాలఖిల్య నామకములయిన యిష్టకల యుపధానము సర్వప్రాణముల పుష్టికి కారణమగుచున్నది. ఈ యిష్టకలు రెండుపఙ్క్తకము లగుటచే శరీరార్ధోగత చ్ఛిద్రద్వయముతో సామ్యము చెప్పఁబడినది. "మూర్ధాఽసి రాట్" ఇత్యాది మంత్రములచే సాధ్యమయిన యుపధానము ఇచట విధించఁబడినది.

14. అర్థము: "మూర్ధాఽసి రాట్" ఇతి-'మూర్ధాఽసి రాట్' ఇత్యాది సప్త మంత్రములచే, పురస్తాత్-అగ్నికి తూర్పు దిక్కునందు, ఉపదధాతి=వాలఖిల్యేష్టకల ఉపధానము చేయవలెను. "యన్త్రీ రాట్" ఇతి-"యన్త్రీ రాట్" ఇత్యాది సప్త మంత్రములచే, పశ్చాత్-అగ్నికి పశ్చిమ దిక్కునందు, ఉపదధాతి-వాలఖిల్యేష్టకల నుపధానము చేయవలెను. (ఏవం కృతవాన్ అధ్వర్యుః-ఈ విధముగ నుపధానము చేసిన అధ్వర్యుఁడు,) అస్మై-ఈ యజమానునికొఱకు, ప్రాణానేవ-ప్రాణములనే, సమీచః-సమీచీనములుగా, దధాతి-స్థాపించినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: [1]'మూర్ధాఽసి రాట్', [2]'ధ్రువాఽసి ధరుణా', [3]'యన్త్ర్యసి యమిత్రీ', [4]'ఇషే త్వా', [5]'ఊర్జే త్వా', [6]'కృష్యై త్వా', [7]'క్షేమాయ త్వా' ఈ సప్త మంత్రముల నుచ్చరించుచు అధ్వర్యుఁడు అగ్నికి తూర్పు దిక్కునందు వాలఖిల్యేష్టకల నుపధానము చేయవలెను. 'యన్త్రీ రాట్' ఇత్యాది సప్తమంత్రముల నుచ్చరించుచు అగ్నికి పశ్చిమ దిక్కునందు వాలఖిల్యేష్టకల నుపధానము చేయవలెను. ఇట్లు చేసిన అధ్వర్యుఁడు ఈ యజమానుని ప్రాణములనే సమీచీనములుగాఁ జేసినవాఁడగుచున్నాఁడు. అనఁగా ప్రాణములను స్వ స్వ వ్యాపార క్షములుగాఁ జేసినవాఁడని భావము. ఇష్టకల సప్తక ద్వయమునకు మంత్రవిభాగ మిచట విధించఁబడినది.

ద్వితీయానువాకము సమాప్తము.

———

## అథ పఞ్చమకాణ్డే తృతీయ ప్రపాఠకే తృతీయోఽనువాకః।

మూలము: [1]దేవా వై యద్యజ్ఞేఽకుర్వత తదసురా అకుర్వత తే దేవా ఏతా అక్షయాస్తోమీయా అపశ్యన్తా అన్యథాఽనూచ్యాన్యథోపాదధత తదసురా నాన్వవాయన్తతో దేవా అభవ న్పరాఽసురా యదక్షయాస్తోమీయా అన్యథాఽనూచ్యాన్యథోపదధాతి భ్రాతృవ్యాభిభూత్యై భవత్యాత్మనా వరాఽన్య భ్రాతృవ్యో భవత్యా[2]శస్త్రివృదితి పురస్తాదుప దధాతి యజ్ఞముఖం వై త్రివృత్ (౧) యజ్ఞముఖమేవ పురస్తాద్వి యాతయతి [3]వ్యోమ సప్తదశ ఇతి దక్షిణతోఽన్నం వై వ్యోమాన్నగ్ం సప్తదశోఽన్నమేవ దక్షిణతో ధత్తే తస్మాద్దక్షిణేనాన్న మద్యతే [4]ధరుణ ఏకవిగ్ంశ ఇతి పశ్చాత్ప్రతిష్ఠా వా ఏకవిగ్ంశః ప్రతిష్ఠిత్యై [5]భ్రాన్తః పఞ్చదశ ఇత్యుత్తరత ఓజో వై భ్రాన్త ఓజః పఞ్చదశ ఓజ ఏవోత్తరతో ధత్తే తస్మాదుత్తరతోభిపయాయీ జయతి [6]ప్రతూర్తి రష్టాదశ ఇతి పురస్తాత్ (౨)ఉప దధాతి ద్వౌ త్రివృతౌ వభిపూర్వం యజ్ఞముఖే వి యాతయ[7]త్యభివర్తః సవిగ్ంశ ఇతి దక్షిణతోఽన్నం వా అభివర్తోఽన్నగ్ం సవిగ్ంశోఽన్నమేవ దక్షిణతో ధత్తే తస్మాద్దక్షిణేనాన్న మద్యతే [8]వర్చో ద్వావిగ్ంశ ఇతి పశ్చాద్యద్ద్విగ్ంశతిర్వ్యే తేన విరాజౌ యద్వ్యే ప్రతిష్ఠా తేన విరాజో రేవాభిపూర్వ మన్నాద్యే ప్రతి తిష్ఠతి [9]తపో నవదశ ఇత్యుత్తరత స్తస్మాత్సవ్యః (౩)హస్తయో స్తపస్వితరో [10]యోనిశ్చతుర్విగ్ంశ ఇతి పురస్తాదుప దధాతి చతుర్విగ్ంశత్యక్షరా గాయత్రీ గాయత్రీ యజ్ఞముఖం యజ్ఞముఖమేవ పురస్తాద్వి యాతయతి

[11]గర్భాఃపళ్చవిగ్ంశ ఇతి దక్షిణతోఒన్నం వై గర్భా అన్నం పళ్చవిగ్ంశోఒన్నమేవ దక్షిణతో
ధత్తే తస్మాద్దక్షిణేనాన్న మద్యత [12]ఓజస్త్రిణవ ఇతి పశ్చాదిమే వై లోకాస్త్రిణవ ఏష్వేవ లోకేషు
ప్రతి తిష్ఠతి [13]సంభరణ స్త్రయోవిగ్ంశ ఇతి (ళ)ఉత్తరత స్తస్మాత్సవ్యో హ స్తయోః సంభార్యతరః
[14]ప్రక్తు రేకత్రిగ్ంశ ఇతి పురస్తాదువ దధాతి వాగ్వై ప్రక్తుర్యజ్ఞముఖం వాగ్యజ్ఞముఖమేవ
పురస్తాద్వి యాతయతి [15]బ్రధ్నస్య విష్టవం చతుస్త్రిగ్ంశ ఇతి దక్షిణతోఒసౌ వా ఆదిత్యో
బ్రధ్నస్య విష్టవం బ్రహ్మవర్చసమేవ దక్షిణతో ధత్తే తస్మాద్దక్షిణోఒర్ధో బ్రహ్మవర్చసితరః
[16]ప్రతిష్ఠా త్రయస్త్రిగ్ంశ ఇతి పశ్చాత్ప్రతిష్ఠిత్యై [17]నాకః షట్త్రిగ్ంశ ఇత్యుత్తరతః సువర్గో
వై లోకో నాకః సువర్గస్య లోకస్య సమష్ట్యై ॥౫॥

(వై ప్రతివృదితి వురస్తాత్సవ్య స్త్రయోవిగ్ంశ ఇతి సువర్గో వై పళ్చ చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పళ్చమాష్టకే తృతీయ ప్రపాఠకే తృతీయోఒనువాకః ॥౩॥

## వేదార్థదీపిక

**అవతారికః** ద్వితీయానువాకమునందు స్వయమాతృణ్ణ, దిశ్య, ప్రాణభృత్, జ్యోతిష్మతీ, బృహతీ, వాలఖిల్య నామకము లయిన ఇష్టకల యొక్కప్రధానము సవిశేషముగ అభిహిత మైనది. ఈ తృతీయానువాకమునందు 'అక్ష్యయాస్తోమియా'దులైన ఇష్టకల యొక్క ప్రధానము చెప్పఁబడుచున్నది. ఇందలి ఉపధాన మంత్రములు చతుర్థకాండస్థ తృతీయ ప్రపాఠకమునందలి అష్టమానువాకమునందు "అశుస్త్రివృతి", "ధాంతవత్పార్శ్వతః", "వ్యోమన స్పతయే", "ప్రతూర్తిరస్తారః" ఈ క్రమమునఁ గలవు.

1. అర్థము: (పురా=పూర్వము,) దేవాఃదేవతలు, యజ్ఞే=యజ్ఞమునందు, యత్=ఏ అంగమును, అకుర్వత=చేసిరో (తనుష్ఠించిరో); అసురాఃఅసురులు, తత్ వై=దానినే, అకుర్వత=చేసిరి. తే దేవాఃఆ దేవతలు, ఏతాఃఅక్ష్యయాస్తోమీయాఃఈ అక్ష్యయాస్తోమీయము లనెడి ఇష్టకలను, అపశ్యన్=చూచిరి (కనుఁగొనిరి). తాఃఆ యిష్టకలను, అన్యథా=మఱియొకవిధముగ, అనూచ్య=మంత్రములను వఠించి, అన్యథా=మఱియొకవిధముగ, ఉపాదధత=ఉపధానము చేసిరి. అసురాఃఅసురులు, తత్=దానిని, నాన్వవాయన్=తెలిసికొనలేకపోయిరి.

తతః=అనంతరము, దేవాః=దేవతలు, అభవన్=విజయు లైరి. అసురాః=రాక్షసులు, పరాభవన్=పరాభూతు లైరి. అక్షయాస్తోమీయాః=అక్షయాస్తోమీయము లనెడి ఇష్టకలను, అన్యథా అనూచ్య=అన్యవిధముగ మంత్రములను పఠించి, అన్యథా=ఇంకొక విధముగ, ఉపదధాతి యత్=ఉపధానము చేయుచో, తత్=ఆ ఉపధానము, భ్రాతృవ్యాభిభూత్యై=శత్రుపరాభవముకొఱకు, భవతి=అగుచున్నది. అస్య=ఈ యజమానుని యొక్క, భ్రాతృవ్యః=శత్రువు, ఆత్మనా=స్వయముగ, పరాభవతి=తిరస్కృతుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వమొకప్పుడు దేవతలతో సామ్యమును పొందుటకై అసురులు దేవతల సమీపమునందు ఒక గూఢచారుని ఉంచి వానిమూలమున దేవతలు చేయు చయన మనెడి కర్మవిశేషమును తెలిసికొని, దేవతలు ఏ యజ్ఞాంగము ననుష్ఠించిరో, తాము కూడ ఆ యజ్ఞాంగమునే అనుష్ఠించిరి. అప్పుడు దేవతలు రాక్షసులను వంచించుటకై అక్షయాస్తోమీయము లనెడి ఇష్టకలను కనుఁగొనిరి. పిమ్మట ఆ దేవతలు మంత్రములను అన్యథా పఠించి, మఱియొక విధముగ వక్రపద్ధతిగ ఇష్టకల నుపధానము చేసిరి. వక్రపద్ధతి యనఁగా — మంత్రపాఠ క్రమము నతిక్రమించి మఱియొక విధముగ మంత్రములను పఠించి ఇష్టకోపధానము చేయుటయే వక్రపద్ధతి. ఎట్లనఁగా—"వ్యోమ సప్తదశాః", అను మంత్రము పాఠక్రమమున మూఁడవ మంత్రము. ఉపధానమునందు ద్వితీయ మంత్రము. ఈ విధముగ మంత్రముల నన్నింటిని వ్యతిక్రమముగ పఠించి ఇష్టకల నుపధానము చేసిరి. ఈ వక్రపద్ధతి గూఢచారికి అవగతము కాకపోవుటచే అసురులు ఆ గూఢచారివలన దేవతలు అనుష్ఠించిన విధమును తెలిసికొనలేకపోయిరి. అప్పుడు దేవతలు విజయమును సాధించిరి. అసురులు పరాభూతు లైరి. కావున శత్రుపరాభవమునకై అక్షయాస్తోమీయము లనెడి ఇష్టకల నుపధానము చేసినచో, అట్లు చేసిన యజమానునియొక్క శత్రువు స్వయముగనే పరాభూతుఁ డగును.

విశేషములు: స్తోమవాచి శబ్దములతోఁగూడిన మంత్రములచే ఉపధేయములయిన ఇష్టకలు స్తోమీయము లనఁబడును. పూర్వోక్త విధముగ మంత్రపాఠ క్రమము నతిక్రమించి వక్రపద్ధతిగ అనుష్ఠేయములైన ఇష్టకలు అక్షయాస్తోమీయము లనఁబడును. సామముయొక్క ఆవృత్తిచే స్తోమములు ఏర్పడును. త్రివృత్, పంచదశ, సప్తదశ త్యాదులు స్తోమములు. అష్టాదశ, నవదశత్యాది స్తోమములు ఉపస్తోమములు. ఇవి యన్నియు సామ బ్రాహ్మణమునందు వివరముగఁ జెప్పఁబడినవి.

2. అర్థము: "ఆయస్త్రివృత్" ఇతి–"ఆయస్త్రివృత్" అను ప్రథమ మంత్రముచేత, పురస్తాత్=చతుర్థ చిత్యగ్నికి తూర్పుభాగ మున, ఉపదధాతి=అక్షయాస్తోమీయేష్టకలను ఉపధానము చేయవలెను. త్రివృత్=త్రివృత్ అనెడి స్తోమము, యజ్ఞముఖం వై=యజ్ఞముఖమే. (ఏవం కృతవాన్=ఈ విధముగఁ జేసిన అధ్వర్యుఁడు,) పురస్తాత్=తూర్పు దిక్కునందు, యజ్ఞముఖమేవ=యజ్ఞముఖమునే, వియాతయతి=ప్రసారము చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు "ఆయస్త్రివృత్" అను మంత్రమును పఠించుచు అక్షయాస్తోమీయము లనెడి ఇష్టకలను చతుర్థ చిత్యగ్నికి తూర్పుదిక్కునందు ఉపధానము చేయవలెను. 'త్రివృత్' స్తోమము యజ్ఞముఖమువంటిది. అనఁగా స్తోమములలో త్రివృత్స్తోమము మొదటిది కావున యజ్ఞముఖముగా వర్ణింపఁబడినది. ఈ విధముగ ఉపధానము చేసిన అధ్వర్యుఁడు యజ్ఞముఖమునే ప్రసారము చేసినవాఁ డగుచున్నాఁడు. "ఆయస్త్రివృత్" ఇత్యాది మంత్రములచే సాధ్యమైన అక్షయాస్తోమీయేష్టకోపధానము పూర్వము చెప్పఁబడినది. ఇచట విశేషాకారముగ ప్రథమ మంత్ర వినియోగ మభిహిత మైనది.

3. అర్థము: "వ్యోమ సప్తదశాః" ఇతి–"వ్యోమ సప్తదశాః" అను తృతీయ మంత్రముచేత, దక్షిణతః=చతుర్థ చిత్యగ్నికి దక్షిణదిశయందు, ఉపదధాతి=అక్షయాస్తోమీయేష్టకలను ఉపధానము చేయవలెను. వ్యోమ=ఆకాశము, అన్నం వై=అన్నమువంటిదే. సప్తదశాః=సప్తదశస్తోమము, అన్నమ్=అన్నమువంటిది. (ఏవం కృతే సతి =ఇట్లు చేయఁబడఁగా, అధ్వర్యుః=అధ్వర్యుఁడు,) దక్షిణతః=దక్షిణ దిక్కునందు, అన్నమేవ=అన్నమునే, ధత్తే=స్థాపించినవాఁ డగుచున్నాఁడు. తస్మాత్=ఆ కారణమువలన, దక్షిణేన=దక్షిణహస్తముచే, అన్నమ్=అన్నము, అద్యతే=తినఁబడుచున్నది.

తాత్పర్యము: ఆకాశమువలె విశాలమైన క్షేత్రమునందు బహుధాన్య నిష్పత్తి కలుగుచున్నది కావున, ఆకాశము అన్నస్వరూపముగ వర్ణింపఁబడినది. సప్తదశ స్తోమము అన్నసంపాదకులైన వైశ్యులతోఁగూడ ప్రజాపతి యొక్క మధ్యప్రదేశమునుండి ఉత్పన్న మగుటచే ఈ సామ్యమువలన సప్తదశ స్తోమము అన్న స్వరూపముగ వర్ణింపఁబడినది. కావున "వ్యోమ సప్తదశః" అను మంత్రముచే దక్షిణ దిక్కునందు అక్షయాస్తోమీయేష్టకోపధానము చేయుటవలన ఈ ఉపధానము ధక్షిణదిక్కునందు అన్నమును స్థాపించుటతో తుల్య మైనది. కావున లోకమునందు మానవుఁడు దక్షిణ హస్తముతో అన్నమును భుజించుచున్నాఁడు. మంత్రపాఠ క్రమమునందు ఈ "వ్యోమన సప్తదశః" అను మంత్రము మూఁడవది. ఇష్టకోపధానమునందు రెండవదిగా వినియోగింపఁబడినది. పూర్వోక్తమైన వక్రత్వ మిదియే.

4. అర్థము: "ధరుణ ఏకవిగ్ంశః" ఇతి-"ధరుణ ఏకవిగ్ంశః" అను మంత్రముచే, వశ్చాత్-పశ్చిమ దిక్కునందు, ఉపదధాతి-అక్షయాస్తోమీయేష్టకలను ఉపధానము చేయవలెను. ఏకవింశః-ఏకవింశ నామక స్తోమము, ప్రతిష్ఠా వై-ప్రతిష్ఠాత్మకమే. (తతః-అందువలన, ఏతత్-ఈ ఉపధానము), ప్రతిష్ఠిత్యై-ప్రతిష్ఠకొఱకు, (భవతి-అగుచున్నది. ధరుణః-ధారకము. ప్రతిష్ఠా-స్థితి హేతువు).

తాత్పర్యము: "ధరుణ ఏకవిగ్ంశః" అను సప్తమ మంత్రమును పఠించుచు అధ్వర్యుఁడు అక్షయాస్తోమీయేష్టకలను చతుర్థ చిత్యగ్నికి పశ్చిమ దిక్కునందు ఉపధానము చేయవలెను. సామిధేనీ ప్రకరణమునందు "ఏకవింశ స్తోమానాం ప్రతిష్ఠా" అని చెప్పఁబడియుండుటచే ఏకవింశ స్తోమము ప్రతిష్ఠాత్మకము. ప్రతిష్ఠా హేతువనియర్థము కావున ఈ "ధరుణ ఏకవిగ్ంశః" అను మంత్రముచేఁజేయు అక్షయాస్తోమీయేష్టకోపధానము ప్రతిష్ఠకొఱ కగుచున్నది. మంత్రపాఠమునందు ఈ మంత్రము సప్తమము. ఇష్టకోపధానమునందు మూఁడవదిగా వినియోగింపఁబడినది.

5. అర్థము: "భ్రాన్తః వఞ్చదశః" ఇతి-"భ్రాన్తః వఞ్చదశః" అను మంత్రముచే, ఉత్తరతః-చతుర్థ చిత్యగ్నికి ఉత్తర దిశయందు, ఉపదధాతి-అక్షయాస్తోమీయేష్టకలను ఉపధానము చేయవలెను. భ్రాన్తః-భ్రాసనము, ఓజః వై-ఓజస్స్వరూపమే. పంచదశః-పంచదశ స్తోమము, ఓజః-ఓజస్స్వరూపము. (ఏవం కృతే సతి-ఇట్లు చేయఁబడఁగా, అధ్వర్యుః-అధ్వర్యుఁడు), ఉత్తరతః-ఉత్తర దిక్కునందు, ఓజః ఏవ-ఓజస్సునే, ధత్తే-స్థాపించివాఁడగుచున్నాఁడు. తస్మాత్-ఉత్తర దిశయందు ఓజస్థ్సాపనమువలన, ఉత్తరతః అభిప్రయాయీ-ఉత్తర దిగభిముఖముగ ప్రయాణముచేయు పతఁడు, జయతి-జయించుచున్నాఁడు. ఓజః-అష్టమధాతువు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు "భ్రాన్తః వఞ్చదశః" అమ (పాఠక్రమమునందలి) ద్వితీయ మంత్రము నుచ్చరించుచు అక్షయాస్తోమీయేష్టకలను అగ్నికి ఉత్తర దిక్కునందు ఉపధానము చేయవలెను. భ్రాసనము ఓజఃకార్యము కావున ఓజస్స్వరూపముగా వర్ణింపఁబడినది. "పఞ్చదశో వజ్రః" అని శ్రుత్యంతరము చెప్పుటచేతను గూడ పంచదశస్తోమము బలహేతు వగుటచే ఓజస్స్వరూపముగ వర్ణింపఁబడినది. ఈ మంత్రముచే ఉత్తరదిక్కు నందుఁ జేసిన ఇష్టకోపధానమువలన ఉత్తరదిక్కునందు ఓజస్సును స్థాపించిన ట్లగును. ఈ విధముగ ఉత్తరదిక్కునందు ఓజస్సు ఉండుటచే ఉత్తరదగభిముఖముగ ప్రయాణము చేయునతఁడు విజయము నొందును. "భ్రాన్తః వఞ్చదశః" అను మంత్రము మంత్రపాఠ క్రమమునందు రెండవది. ఇష్టకోపధానమునందు చతుర్థముగా వినియోగింపఁబడినది.

6. అర్థము: "వ్రతూర్తిరష్టాదశః" ఇతి="వ్రతూర్తిరష్టాదశః" అను మంత్రముచే, పురస్తాత్-అగ్నికి తూర్పుదిక్కునందు, ఉపదధాతి-అక్షయాస్తోమియము లనెడి ఇష్టకలను ఉపధానము చేయవలెను. (తథా సతి-అట్లు కాఁగా,) ద్వౌ త్రివృతౌ-రెండు త్రివృత్ స్తోమములను, అభిపూర్వమ్-అనుక్రమముగా, యజ్ఞముఖే-యజ్ఞముఖమునందు, వియాతయతి-ప్రసరింపఁజేసినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: "ప్రతూర్తిరష్టాదశః" అను మంత్రము నుచ్చరించుచు అధ్వర్యుడు అగ్నికి తూర్పుదిక్కునందు అక్షయాస్తోమీయము లనెడి ఇష్టకలను ఉపధానము చేయవలెను. అష్టాదశ స్తోమము యొక్క పూర్వోత్తర భాగములందు రెండు నవకము లుండుటచే అనుక్రమముగ రెండు త్రివృత్ స్తోమములను యజ్ఞముఖమునందు ప్రసరింపఁజేసినవాఁ డగుచున్నాఁడు. "ప్రతూర్తిరష్టాదశః" అనెడి మంత్రము పాఠక్రమమునందు నాల్గవది. ఇష్టకోపధానమునందు పంచమముగా వినియోగింపఁబడినది. ప్రతూర్తిః- ప్రకృష్టా త్వరా యస్యాసౌ ప్రతూర్తిః=శీఘ్రకారియని యర్థము.

7. అర్థము: "అభివర్తః సవిగ్ంశః" ఇతి-"అభివర్తః సవిగ్ంశః" అను మంత్రముచే, దక్షిణతః-చతుర్థ చిత్యగ్నికి దక్షిణ దిశయందు, ఉపదధాతి-అక్షయాస్తోమీయము లనెడి ఇష్టకలను ఉపధానము చేయవలెను. అభివర్తః-అభివర్తము అనెడి సామవిశేషము, అన్నం వై=(అన్నసాధన మగుటచే) అన్న స్వరూపమే. సవింశః-(సహ వింశత్యా సంఖ్యయా వర్తతే ఇతి సవింశః-వింశతి సంఖ్యతోఁ గూడినది.) వింశము అనెడి స్తోమ విశేషము, అన్నమ్-(అన్నసాధన మగుటచే) అన్నస్వరూపము. (అనేన-ఈ మంత్రముచే ఉపధానము చేయుటచే, అధ్వర్యుః-అధ్వర్యుఁడు,) దక్షిణతః-దక్షిణదిక్కునందు, అన్నమేవ=అన్నమునే, ధత్తే=స్థాపించినవాఁ డగుచున్నాఁడు. తస్మాత్=ఆ కారణమువలన, దక్షిణేన-దక్షిణ హస్తముచే, అన్నమ్=అన్నము, అద్యతే-తీసికొని తినఁబడుచున్నది.

తాత్పర్యము: మంత్రపాఠ క్రమమునందలి "అభివర్తః సవిగ్ంశః" అను షష్ఠ మంత్రము నుచ్చరించుచు అధ్వర్యుఁడు చతుర్థ చిత్యగ్నికి దక్షిణ దిక్కునందు అక్షయాస్తోమీయము లనెడి ఇష్టకలను ఉపధానము చేయవలెను. అభివర్తము అను సామవిశేషము అన్నసాధన మగుటచే అన్నముగా వర్ణింపఁబడినది. వింశస్తోమము దశ సంఖ్యా ద్వయము కలిగియుండుటచే విరాట్టుద్వారా అన్న సాధన మగుటచే అన్నముగా వర్ణింపఁబడినది. ఏతన్మంత్రముచే ఇష్టకోపధానము చేయుటవలన అధ్వర్యుఁడు దక్షిణ దిక్కునందు అన్నమును స్థాపించినవాఁ డగుచున్నాఁడు. కావున లోకమునందు మనుజుఁడు దక్షిణహస్తముతో అన్నమును తీసికొని భుజించుచున్నాఁడు. ఈ మంత్రము మంత్రపాఠ క్రమమునందు ఆఱవది. ఇష్టకోపధానమునందు ఆఱవదిగానే వినియోగింపఁబడినది.

8. అర్థము: "వర్షో ద్వావిగ్ంశః" ఇతి-మంత్రపాఠ క్రమమునందు అష్టను మంత్రమైన "వర్షో ద్వావిగ్ంశః" అను మంత్రముచే, పశ్చాత్-పశ్చిమదిశయందు, ఉపదధాతి-అక్షయాస్తోమీయము లనెడి ఇష్టకలను (అధ్వర్యుఁడు) ఉపధానము చేయవలెను. యత్ వింశతిః=ద్వావింశతి సంఖ్యలో వింశతిసంఖ్య యేది కలదో, తేన-ఆ వింశతి సంఖ్యా విశేషముచేత, ద్వే విరాజౌ-దశసంఖ్యోపేతములయిన రెండు విరాట్ఛందస్సులు, సంపద్యేతే-సంపన్నము లగుచున్నవి. యత్ ద్వే=ద్వావింశతిలోని వింశతి సంఖ్యకు పైని గల ద్విసంఖ్య ఏది కలదో, తేన-ఆ ద్విసంఖ్యా విశేషముచేత, ప్రతిష్ఠా-పాదములకువలె స్థితిహేతుత్వము, సంపద్యతే=సంపన్న మగుచున్నది. (తథా సతి-అట్లు కాఁగా,) విరాజోరేవ అన్నాద్యే-విరాట్ఛందస్సుల సంబంధియేయైన శ్రేష్ఠమైన అన్నమునందు, అభిపూర్వమ్-అనుక్రమముగ, ప్రతితిష్ఠతి-ప్రతిష్ఠావంతుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు "వర్షో ద్వావిగ్ంశః" అను మంత్రమును పఠించుచు చతుర్థ చిత్యగ్నికి పశ్చిమ దిక్కునందు అక్షయాస్తోమీయము లనెడి ఇష్టకలను ఉపధానము చేయవలెను. ద్వావింశవదము స్తోమవిశేష వాచకము. ఈ వదమునందలి వింశతిలో దశసంఖ్యోపేతములయిన రెండు విరాట్ ఛందస్సులమ, ద్వి సంఖ్యావిశేషముచే రెండు పాదములకువలె స్థితిహేతుత్వమును సంపన్నము లగుచున్నవి. ఇట్లగుటవలన అధ్వర్యుఁడు, లేక-యజమానుఁడు విరాట్ఛందస్సుల సంబంధియేయైన శ్రేష్ఠమైన అన్నమునందు అనుక్రమముగ ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు. వర్చః-బలహేతువు. 'వర్షో ద్వావిగ్ంశతిః" అను మంత్రము పాఠక్రమమునందు ఎనిమిదవది. ఇష్టకోపధానమునందు సప్తమముగ వినియోగింపఁబడినది.

9. అర్థము: "తపో నవదశః" ఇతి-"తపో నవదశః" అను మంత్రముచేత, ఉత్తరతః-చతుర్థ చిత్యగ్నికి ఉత్తర దిశయందు, ఉపదధాతి-అధ్వర్యుడు అక్షయాస్తోమీయము లనెడి ఇష్టకలను ఉపధానము చేయవలెను. తస్మాత్-ఆ ఉపధానమువలన, సవ్యః-(ఉత్తరదేశవర్తియైన) వామహస్తము, హస్తయోః-రెండు హస్తములలోను, తపస్వితరః-అతిశయముగ తపస్వియగుచున్నది.

తాత్పర్యము: అధ్వర్యుడు "తపో నవదశః" అను మంత్రమును పఠించుచు చతుర్థ చిత్యగ్నికి ఉత్తర దిక్కునందు అక్షయాస్తోమీయము లనెడి ఇష్టకలను ఉపధానము చేయవలెను. దక్షిణోత్తరహస్తముల రెండింటిలో దక్షిణహస్తమువలె వామహస్తము అన్నము తినుటలో సాధనమగుట లేదు. కనుక వామహస్తము అనశనరూప తపస్సును అతిశయముగ జేయుచున్నదివలెనున్నది. కావున వామహస్తము తపస్వితరమని చెప్పబడినది. పాఠక్రమమునందు "తపో నవదశః" అను మంత్రము పంచమము. ఇష్టకోపధానమునందు అష్టమముగ వినియోగింపబడినది.

10. అర్థము: "యోనిశ్చతుర్విగ్ంశః" ఇతి-"యోనిశ్చతుర్విగ్ంశః" అను మంత్రముచేత, పురస్తాత్-చతుర్థ చిత్యగ్నికితూర్పుదిక్కునందు, ఉపదధాతి-అక్షయాస్తోమీయము లనెడి ఇష్టకలను ఉపధానము చేయవలెను. గాయత్రీ-గాయత్రీ చ్ఛందస్సు, చతుర్వింశత్యక్షరా-ఇరువదినాలు గక్షరములు కలది. గాయత్రీ=గాయత్రి, యజ్ఞముఖమ్-ప్రాతస్సవనమునందు ప్రవృత్త మగుటచే యజ్ఞమునకు ముఖమువంటిది. (తస్మాత్-ఆ కారణమువలన, అధ్వర్యుః-అధ్వర్యుడు,) పురస్తాత్-తూర్పుదిక్కునందు, యజ్ఞముఖమేవ-యజ్ఞముఖమునే, వియాతయతి-ప్రసరింపఁజేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: అధ్వర్యుడు "యోనిశ్చతుర్విగ్ంశః" అను మంత్రము నుచ్చరించుచు చతుర్థ చిత్యగ్నికి తూర్పుదిక్కునందు అక్షయాస్తోమీయము లనెడి ఇష్టకలను ఉపధానము చేయవలెను. ఈ మంత్రమునందలి 'చతుర్వింశ' పదమువే చతుర్వింశాక్షరాత్మక గాయత్రీ చ్ఛందస్సు వ్యక్త మగుచున్నది. ఆ గాయత్రీచ్ఛందస్సు ప్రాతస్సవనమునందు ప్రవృత్త మగుటచే యజ్ఞముఖమువంటి దగుచున్నది. కావున చతుర్వింశ పద ఘటితమైన ఈ మంత్రముచే అధ్వర్యుడు అక్షయాస్తోమీయేష్టకల నుపధానము చేయుటచే చతుర్థ చిత్యగ్నికితూర్పుదిక్కునందు యజ్ఞముఖమునే ప్రసరింపఁజేసినవాఁ డగుచున్నాఁడు. మంత్రపాఠక్రమమునందు ఇది దశమ మంత్రము. ఇష్టకోపధానమునందు నవమముగా వినియోగింపఁబడినది.

11. అర్థము: "గర్భాఃవళ్చవిగ్ంశః" ఇతి-"గర్భాఃవళ్చవిగ్ంశః" అను మంత్రముచే, దక్షిణతః-చతుర్థ చిత్యగ్నికి దక్షిణదిగ్భాగమునందు, ఉపదధాతి-అక్షయాస్తోమియేష్టకల నుపధానము చేయవలెను. గర్భాఃగర్భములు, అన్నం వై-(అన్నకార్యము లగుటచే) అన్నస్వరూపములే. పంచవింశఃపంచవింశస్తోమము, అన్నమ్-(అన్న హేతు వగుటచే) అన్నస్వరూపము, (ఏవం సతి-ఇట్లు కాఁగా, అధ్వర్యుః-అధ్వర్యుడు,) దక్షిణతః-దక్షిణదిక్కునందు, అన్నమేవ-అన్నమునే, ధత్తే-స్థాపించినవాఁ డగుచున్నాఁడు. తస్మాత్-ఆ కారణము వలన, దక్షిణేన-దక్షిణ హస్తముచే, అన్నమ్-అన్నము, అద్యతే-భుజింపఁబడుచున్నది.

తాత్పర్యము: అధ్వర్యుడు "గర్భాఃవళ్చవిగ్ంశః" అను మంత్రముచే చతుర్థ చిత్యగ్నికి దక్షిణ దిక్కునందు అక్షయాస్తోమీయము లనెడి ఇష్టకలను ఉపధానము చేయవలెను. గర్భములు అన్నకార్యము లగుటచే అన్నము గాను, పంచవింశస్తోమము అన్న హేతు వగుటచే అన్నముగాను ఇచట వర్ణింపఁబడినవి. కావున ఈ ఉపధానముచే అధ్వర్యుడు దక్షిణ దిక్కునందు అన్నమునే స్థాపించినవాఁ డగుచున్నాఁడు. ఆ కారణమువలన దక్షిణహస్తముచే అన్నము తీసికొని తినఁబడుచున్నది. "గర్భాఃవళ్చవిగ్ంశః" అనునది మంత్రపాఠక్రమమునందు ఏకాదశ మంత్రము. ఇష్టకోపధానమునందు దశమ మంత్రముగా వినియోగింపఁబడినది.

12. అర్థము: "ఓజస్త్రిణవః" ఇతి–"ఓజస్త్రిణవః" అను మంత్రముచే, పశ్చాత్–పశ్చిమ దిక్కునందు, ఉపదధాతి–అక్షయాస్తోమీయేష్టకలను ఉపధానము చేయవలెను. ఇమే లోకాః–ఈ మూఁడు లోకములు, త్రిణవాః వై–(త్రిణవపద గత త్రిత్వ సంఖ్యా సామ్యముచే) త్రిణవస్తోమ స్వరూపములే (ఇరువదియేడు పర్యాయములు ఆవృత్తమైన సానుమంత్ర సనూహమునకు త్రిణవ స్తోమమని వ్యవహారము.) తస్మాత్–ఆ కారణమువలన ఏషు లోకేష్వేవ–ఈ మూఁడులోకములందే, ప్రతితిష్ఠతి–ప్రతిష్ఠావంతుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు "ఓజస్త్రిణవః" అను మంత్రము నుచ్చరించుచు చతుర్థ చిత్యగ్నికి పశ్చిమ దిక్కునందు అక్షయాస్తోమీయము లనెడి ఇష్టకలను ఉపధానము చేయువలెను. త్రిణవ పదమునందలి 'త్రి' శబ్దముచే మూఁడు లోకములు ఉపస్థితము లగుటచే ఆ ముల్లోకములు త్రిణవస్తోమముగా వర్ణింపఁబడినవి. అధ్వర్యుఁడు త్రిణవ పద ఘటితమైన ఈ మంత్రముచే ఇష్టకోపధానము చేయుటచే ఈ మూఁడు లోకములందే ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు. మంత్రపాఠ క్రమమునందు "ఓజస్త్రిణవః" అను మంత్రము ద్వాదశ మంత్రము. ఇష్టకోపధానమునందు ఈ మంత్రము ఏకాదశముగా వినియుక్త మైనది.

13. అర్థము: "సంభరణ త్ర్యయోవిగ్ంశః" ఇతి–"సంభరణ త్ర్యయోవిగ్ంశః" అను మంత్రముచే, ఉత్తరతః–చతుర్థ చిత్యగ్నికి ఉత్తర దిగ్భాగమునందు, ఉపదధాతి–అక్షయాస్తోమీయము లనెడి ఇష్టకలను ఉపధానము చేయవలెను. తస్మాత్–ఆ కారణమువలన, హస్తయోః–హస్తములు రెండింటిలో, సవ్యః–వామహస్తము, సంభార్యతరః–బాగుగ బరువును భరింపఁ జేయఁదగినది.

తాత్పర్యము: అధ్వర్యుఁడు "సంభరణ త్ర్యయోవిగ్ంశః" అను మంత్రము నుచ్చరించుచు చతుర్థ చిత్యగ్నికి ఉత్తర దిశయందు అక్షయాస్తోమీయము లనెడి ఇష్టకలను ఉపధానము చేయవలెను. ఇచట ఉత్తరతః అను పదముచే హస్తములలో ఉత్తరభాగమునమండు వామహస్తము ఉపస్థిత మైనది. అది సంభరణము. అనఁగా సమ్యక్పోషకము. రెండు హస్తములలో వామ హస్తము అతిశయముగ ధార్యమైన పదార్థమును ధరింపఁ జేయునది. మంత్రపాఠ క్రమమునందు "సంభరణ త్ర్యయోవిగ్ంశః" అను మంత్రము నవమ మంత్రము. ఇష్టకోపధానమునందు ద్వాదశముగా వినియుక్త మైనది.

14. అర్థము: "క్రతురేక త్రిగ్ంశః" ఇతి–"క్రతురేకత్రిగ్ంశః" అను మంత్రముచే పురస్తాత్–చతుర్థ చిత్యగ్నికి తూర్పు దిక్కునందు, ఉపదధాతి–అక్షయాస్తోమీ యేష్టకలను ఉపధానము చేయవలెను. క్రతుః–జ్యోతిష్టోమాదిక మైన యజ్ఞము, వాగ్వై–(మంత్ర నిష్పాద్య మగుటచే) వాక్కే. వాక్–మంత్రరూపమైన వాక్కు, యజ్ఞ ముఖమ్–యజ్ఞమునకు ముఖమువంటిది. (ప్రథమమున మంత్రము నుచ్చరించి పిమ్మట అనుష్ఠానము చేయఁబడును). ఏవం సతి–ఇట్లు కాఁగా, అధ్వర్యుః–అధ్వర్యుడు,) పురస్తాత్–అగ్నికి తూర్పుభాగమున, యజ్ఞముఖమేవ–యజ్ఞముఖమునే, వియాతయతి–ప్రసరింపఁజేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు "క్రతురేకత్రిగ్ంశః" అను మంత్రము చదువుచు చతుర్థ చిత్యగ్నికి తూర్పుదిక్కునందు అక్షయాస్తోమీయము లనెడి ఇష్టకలను ఉపధానము చేయువలెను. వాగ్రూప మంత్రములచే అనుష్ఠింపఁ బడిన దగుటచే యజ్ఞము వాగ్రూపముగ వర్ణింపఁబడినది. ప్రథమమున మంత్రము నుచ్చరించి యజ్ఞము అనుష్ఠింపఁబడును కావున యజ్ఞము కూడ వాగ్రూపముగ వర్ణింపఁబడినది. కావున "క్రతురేకవిగ్ంశః" అను మంత్రముచే ఇష్టకోపధానము చేసిన అధ్వర్యుఁడు చిత్యగ్నికి తూర్పుభాగమున యజ్ఞముఖమునే ప్రసరింపఁ జేసినవాఁ డగుచున్నాఁడు. ఈ "క్రతురేకత్రిగ్ంశః" అను మంత్రము మంత్రపాఠ క్రమమునందు త్రయోదశ మంత్రము. ఈ మంత్రము ఇష్టకోపధానమునందు కూడ త్రయోదశముగానే వినియుక్త మైనది.

15. అర్థము: "బ్రధ్నస్య విష్టపం చతుస్త్రిగ్ంశః" ఇతి-"బ్రధ్నస్య విష్టపం చతుస్త్రిగ్ంశః" అను మంత్రముచే, దక్షిణతః=చతుర్థ చిత్యగ్నికి దక్షిణ దిక్కునందు, ఉపదధాతి=అక్షయ్యా స్తోమీయము లనెడి ఇష్టకలను ఉపధానము చేయవలెను. అసౌ ఆదిత్యః=ఈ సూర్యుడు, బ్రధ్నస్య=బ్రహ్మవర్చసమునకు, విష్టపం వై=స్థానమైన వాడే. (తస్మాత్=ఆదిత్య సంబంధి మంత్రముచే దక్షిణ దిక్కునందు ఇష్టకోపధానము చేయుటవలన, అధ్వర్యుః=అధ్వర్యుడు,) దక్షిణతః=దక్షిణ దిక్కునందు, బ్రహ్మవర్చసమేవ=బ్రహ్మవర్చస్సునే, ధత్తే=స్థాపించినవాడగుచున్నాడు. తస్మాత్=ఆ కారణమువలన, దక్షిణః అర్ధః=దక్షిణ భాగము, బ్రహ్మ వర్చసితరః=అతిశయముగ బ్రహ్మవర్చస్సుతో గూడియున్నది.

తాత్పర్యము: అధ్వర్యుడు "బ్రధ్నస్య విష్టపం చతుస్త్రిగ్ంశః" అను మంత్రమును చదువుచు చతుర్థ చిత్యగ్నికి దక్షిణ దిక్కునందు అక్షయ్యా స్తోమియేష్టకలను ఉపధానము చేయవలెను. ఈ కనబడుచున్న సూర్యుడు బ్రహ్మ వర్చస్సునకు స్థానమే. అధ్వర్యుడు ఆదిత్య సంబంధి మంత్రముచే దక్షిణ దిక్కునందు ఇష్టకోపధానము చేయుటవలన దక్షిణ దిక్కునందు బ్రహ్మవర్చస్సునే స్థాపించినవాడగుచున్నాడు. బ్రహ్మవర్చసాభివృద్ధియైన వైదిక హోమ పూజాదికమును ధరించును కావున, దక్షిణ హస్తము అతిశయముగ బ్రహ్మవర్చసయుక్తమైనది. కనుకనే ఆశీర్వాదాదులయందు దక్షిణ హస్తము ప్రవర్తించుచున్నది. మంత్రపాఠ క్రమమునందు "బ్రధ్నస్య విష్టపం చతుస్త్రిగ్ంశః" అను మంత్రము పంచదశ మంత్రము. ఇష్టకోపధానమునందు చతుర్దశముగా వినియుక్తమైనది.

16. అర్థము: "ప్రతిష్ఠా త్రయస్త్రిగ్ంశః" ఇతి-"ప్రతిష్ఠా త్రయస్త్రిగ్ంశః" అను మంత్రముచే, పశ్చాత్=పశ్చిమ దిక్కునందు, ఉపదధాతి=అక్షయ్యా స్తోమీయము లనెడి ఇష్టకలను ఉపధానము చేయవలెను. (ఏతత్=ఈ ఉపధానము,) ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: అధ్వర్యుడు "ప్రతిష్ఠా త్రయస్త్రిగ్ంశః" అను మంత్రము నుచ్చరించుచు అగ్నికి పశ్చిమ భాగమునందు అక్షయ్యా స్తోమీయేష్టకల నుపధానము చేయవలెను ఈ ఉపధానము ప్రతిష్ఠా కారణమగుచున్నది. మంత్రమునందలి ప్రతిష్ఠా శబ్దమువలననే ప్రతిష్ఠ సూచితమైనది. "ప్రతిష్ఠా త్రయస్త్రిగ్ంశః" అను మంత్రము మంత్రపాఠ క్రమమునందు చతుర్దశ మంత్రము. ఇష్టకోపధానమునందు పంచదశముగా వినియోగింపబడినది.

17. అర్థము: "నాకః షట్త్రిగ్ంశః" ఇతి-"నాకః షట్త్రిగ్ంశః" అను మంత్రముచే, ఉత్తరతః=చతుర్థ చిత్యగ్నికి ఉత్తర భాగమున, ఉపదధాతి=అక్షయ్యాస్తోమీయము లనెడి ఇష్టకలను ఉపధానము చేయవలెను. నాకః=నాక శబ్దార్థము, సువర్గః లోకః వై=స్వర్గలోకమే, ఏతత్=నాక శబ్దఘటిత మంత్రముచే జేయబడిన ఈ యిష్టకోపధానము, సువర్గస్య లోకస్య=స్వర్గలోకమునొక్క, సమష్ట్యై=సంప్రాప్తికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: అధ్వర్యుడు "నాకః షట్త్రిగ్ంశః" అను మంత్రము నుచ్చరించుచు చతుర్థ చిత్యగ్నికి ఉత్తర దిశయందు అక్షయ్యా స్తోమీయము లనెడి ఇష్టకల నుపధానము చేయవలెను. స్వర్గలోకమే నాక శబ్దార్థము. నాక శబ్దయుక్తమైన మంత్రముచే జేయబడిన ఈ యిష్టకోపధానము స్వర్గప్రాప్తికి కారణమగుచున్నది. "నాకః షట్త్రిగ్ంశః" అను మంత్రము పాఠక్రమమునందు షోడశము. ఇష్టకోపధానమునందుఁ గూడ షోడశముగానే వినియోగింపబడినది.

తృతీయానువాకము సమాప్తము.

అథ పఞ్చమకాణ్డే తృతీయ ప్రపాఠకే చతుర్థోఽనువాకః।

మూలము: [1]అగ్నేర్భాగోఽసీతి పురస్తాదుప దధాతి యజ్ఞముఖం వా అగ్నిర్యజ్ఞముఖం దీక్షా యజ్ఞముఖం బ్రహ్మ యజ్ఞముఖం త్రివృద్యజ్ఞముఖమేవ పురస్తాద్వి యాతయతి [2]నృచక్షసాం భాగోఽసీతి దక్షిణతః శ్రువాగ్ంసో వై నృచక్షసోఽన్నం ధాతా జాతాయైవాస్మా అన్నమపి దధాతి తస్మాజ్జాతోఽన్నమత్తి జనిత్రగ్ం స్పృతగ్ం సప్తదశ స్తోమ ఇత్యాహాన్నం వై జనిత్రమ్ (౧) అన్నగ్ం సప్తదశోఽన్నమేవ దక్షిణతో ధత్తే తస్మాద్దక్షిణేనాన్నమద్యతే [3]మిత్రస్య భాగోఽసీతి వశ్చాత్ప్రిణో వై మిత్రోఽపానో వరుణః ప్రాణాపానావేవాస్మి న్దధాతి దివో వృష్టిర్వాతాః స్పృతా ఏకవిగ్ంశ స్తోమ ఇత్యాహ ప్రతిష్ఠా వా ఏకవిగ్ంశ ప్రతిష్ఠిత్యా [4]ఇన్ద్రస్య భాగోఽసి త్యుత్తరత ఓజో వా ఇన్ద్ర ఓజో విష్ణురోజః క్షత్రమోజః పఞ్చదశ (౨)ఓజ ఏవోత్తరతో ధత్తే తస్మాదుత్తరతోభిప్రయాయీ జయతి [5]వసూనాం భాగోఽసీతి పురస్తాదుప దధాతి యజ్ఞముఖం వై వసవో యజ్ఞముఖగ్ం రుద్రా యజ్ఞముఖం చతుర్విగ్ంశో యజ్ఞముఖమేవ పురస్తాద్వి యాతయత్యాదిత్యానాం భాగోఽసీతి దక్షిణతోఽన్నం వా ఆదిత్యా అన్నం మరుతోఽన్నం గర్భా అన్నం పఞ్చవిగ్ంశోఽన్నమేవ దక్షిణతో ధత్తే తస్మాద్దక్షిణేనాన్న మద్యతేఽదితై్య భాగః (౩)అసీతి వశ్చాత్ప్రతిష్ఠా వా అదితిః ప్రతిష్ఠా పూషా ప్రతిష్ఠా త్రిణవః ప్రతిష్ఠిత్యై [6]దేవస్య సవితు ర్భాగోఽసీత్యుత్తరతో బ్రహ్మ వై దేవః సవితా బ్రహ్మ బృహస్పతిర్బ్రహ్మ

చతుష్టోమో బ్రహ్మవర్చస మేవోత్తరతో ధత్తే తస్మాదుత్తరోఽర్ధో బ్రహ్మవర్చసితరః సావిత్రవతీ భవతి ప్రసూత్యై తస్మాద్బ్రాహ్మణా ముదీచీ సనిః ప్రసూతా ఽదర్శశ్చతుష్టోమ ఇతి పురస్తాదుప దధాతి యజ్ఞముఖం వై ధర్శ్రః (4)యజ్ఞముఖం చతుష్టోమో యజ్ఞముఖమేవ పురస్తాద్యి యాతయతి [10]యావాగ్ం భాగోఽసీతి దక్షిణతో మాసా వై యావా అర్ధమాసా అయావా స్తస్మాద్దక్షిణావృతో మాసా అన్నం వై యావా అన్నం ప్రజా అన్నమేవ దక్షిణతో ధత్తే తస్మాద్దక్షిణేనాన్న మద్యత[11]ఋభూణాం భాగోఽసీతి పశ్చాత్ప్రతిష్ఠిత్యై [12]వివర్తోఽష్టా చత్వారిగ్ంశ ఇత్యుత్తరతోఽనయో ర్లోకయోః సవీర్యత్వాయ తస్మాదిమౌ లోకౌ సమావద్వీర్యౌ (5)[13]యస్య ముఖ్యవతిః పురస్తాదుపధీయన్తే ముఖ్య ఏవ భవత్యాఽస్య ముఖ్యో జాయతే యస్యాన్నవతీ ర్దక్షిణతోఽత్యన్న మాఽస్యాన్నాదో జాయతే యస్య ప్రతిష్ఠావతీః పశ్చాత్ప్రత్యవ తిష్ఠతి యస్యోజస్వతి రుత్తరత ఓజస్వ్యేవ భవత్యాఽస్యోజస్వ జాయతే [14]ఽర్కో వా ఏష యదగ్నిస్తస్యైతదేవ స్తోత్రమేతచ్ఛస్త్రం యదేషా విధా (6)విధీయతేఽర్క ఏవ తదర్క్యమను విధీయతే [15]ఽత్యన్నమాఽస్యాన్నాదో జాయతే యస్యైషా విధా విధీయతే య ఉ చైనామేవం వేద [16]నృష్టీరుప దధాతి యథాసృష్టమేవావ రున్ధే [17]న వా ఇదం దివా న నక్త మాసీదవ్యా వృత్తం తే దేవా ఏతా వ్యుష్టీరపశ్యన్తా ఉపాదధత తతో వా ఇదం వ్యౌచ్ఛద్యన్తా ఉప ధీయన్తే వ్యేవాస్మా ఉచ్ఛత్యథో తమ ఏవావ హతే ॥ 2 ॥

(వై జనిత్రం పఞ్చదశోఽదిత్యై భాగో వై ధర్త్రః సమావద్వీర్యో విధాతతో వా ఇదం చతుర్దశ చ)।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే తృతీయ ప్రపాఠకే చతుర్థోఽనువాకః ॥ ४ ॥

## వేదార్థదీపిక

అవతారిక: తృతీయానువాకమునందు అష్టయాస్తోమీయము లనెడి ఇష్టకలకు కొన్నింటికి చతుర్థ చిత్యగ్నియందు ఉపధానము చెప్పఁబడినది. అవశిష్టములైన అష్టయాస్తోమియేష్టకలయొక్కయు, సృష్టినామకములు, వ్యుష్టినామకములునైన ఇష్టకలయొక్కయు ఉపధానము ఈ చతుర్థానువాకమునందు చెప్పఁబడుచున్నది. అవశిష్టములైన అష్టయాస్తోమీయేష్టకల ఉపధాన మంత్రములుగా చతుర్థకాండస్థ తృతీయ ప్రపాఠకగత నవమానువాకములోని మంత్రములు వినియోగింపఁబడుచున్నవి. సృష్టినామకేష్టకోపధానమునకు దశమానువాకగత మంత్రములు, వ్యుష్టినామకేష్టకోపధానమునకు ఏకాదశానువాకగత మంత్రములును వినియోగింపఁబడినవి. 'అష్టయాస్తోమీయ' పద నిర్వచనము గత తృతీయానువాకారంభమునందు చెప్పఁబడినది.

1. అర్థము: "అగ్నేర్భాగోఽసి" ఇతి-"అగ్నేర్భాగోఽసి" అను మంత్రముచే, పురస్తాత్-చతుర్థ చిత్యాగ్నికి తూర్పు దిక్కునందు, ఉపదధాతి-అష్టయాస్తోమీయము లనెడి ఇష్టకలను ఉపధానము చేయవలెను. అగ్నిః-అగ్ని, యజ్ఞముఖం వై-యజ్ఞముఖమే. దీక్షా-యజ్ఞదీక్ష, యజ్ఞముఖమ్-యజ్ఞముఖము. బ్రహ్మ-దేవతలకు ప్రీతికరమైన మంత్రసముదాయము, లేదా- బ్రాహ్మణజాతి, యజ్ఞముఖమ్-యజ్ఞముఖము. త్రివృత్-త్రివృత్ స్తోమము, యజ్ఞముఖమ్=యజ్ఞముఖము. (అనేన-"అగ్నేర్భాగోఽసి" అను మంత్రముచే ఇష్టకోపధానము చెయుటచేత, అధ్వర్యుః-అధ్వర్యుఁడు,) పురస్తాత్-చతుర్థ చిత్యాగ్నికి తూర్పు దిక్కునందు, యజ్ఞముఖమేవ-యజ్ఞముఖమునే, వియాతయతి-ప్రసరింపఁజేసినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు "అగ్నేర్భాగోఽసి" ఇత్యాది మంత్రమును పఠించుచు చతుర్థ చిత్యాగ్నికి తూర్పుదిక్కునందు అష్టయాస్తోమీయేష్టకల నుపధానము చేయవలెను. "ఓ యిష్టకా! నీవు హవిర్లక్షణమైన హవిర్భాగము, యజ్ఞదీక్షాధిపత్యము, దేవతలకు ప్రీతికరమైన మంత్రసముదాయము, లేదా, బ్రాహ్మణజాతి, త్రివృత్ స్తోమ విశేషము అగుచున్నావు అని ఈ ఉపధానమంత్రమున కర్థము. ప్రథమమున అగ్ని ఆహితమైన యనంతరమే యజ్ఞము ప్రవృత్తమగును కావున అగ్ని యజ్ఞముఖము. సోమయాగ ప్రారంభమున యజ్ఞదీక్ష యజమానునిచే స్వీకరించఁబడుము కావున దీక్ష యజ్ఞముఖము. ఋత్విగ్వరణమైన యనంతరమే యజ్ఞము ప్రారంభింపఁబడుము కావునను, ఆ ర్త్విజ్యము బ్రాహ్మణ ధర్మము కావునను, బ్రాహ్మణజాతి యజ్ఞముఖము. స్తోత్రములలో మొదటిదైన బహిష్పవమాన స్తోత్రము. త్రివృత్ స్తోమముచే నిష్పన్న మగుము కావున త్రివృత్ స్తోమము యజ్ఞముఖము అని యిచట వర్ణింపఁబడినది. కావున ఈ మంత్రముచే ఇష్టకోపధానము చేయుటచే అధ్వర్యుఁడు అగ్ని, దీక్షా, బ్రాహ్మణజాతి, త్రివృత్ స్తోమ రూప యజ్ఞముఖమునే చతుర్థ చిత్యాగ్నికి తూర్పు దిక్కునందు ప్రసరింపఁజేసినవాఁడగుచున్నాఁడు. అగ్ని దీక్షాదు లన్నియు యజ్ఞమునకు ముఖమువంటివని భావము. మంత్రపాఠ క్రమమునందు ఇది ప్రథమ మంత్రము. ఈ మంత్రము లన్నియు చతుర్థకాండస్థ తృతీయ ప్రపాఠక నవమానువాకమునందే వ్యాఖ్యాతము లైనవి.

2. అర్థము: "నృచక్షసాం భాగోఽసి ధాతురాధిపత్యం జనిత్రగ్ం స్పృతగ్ం సప్తదశ స్తోమః" అను మంత్రముచే, దక్షిణతః-చతుర్థ చిత్యాగ్నికి దక్షిణ దిక్కునందు, ఉపదధాతి-అష్టయాస్తోమీయములనెడి ఇష్టకలను ఉపధానము చేయవలెను. శ్రుతవాంసః వై-వేదశాస్త్రపారంగతులైన పండితులే, నృచక్షసః-నృచక్ష

శబ్దాభిధేయులు. అన్నమ్-అన్న స్వరూపుఁడైన, ధాతా-బ్రహ్మ, జాతాయ అస్మై ఏవ-పుట్టిన ఈ యజమానునికొఱకే, అన్నమ్-అన్నమును, అపిదధాతి-సంపాదించుచున్నాఁడు. తస్మాత్-ఆ కారణమువలన, జాతః-పుట్టిన యతఁడు, అన్నమ్-అన్నమును, అత్తి-తినుచున్నాఁడు. "జనిత్రగ్ం స్ప్రతగ్ం సప్తదశః స్తోమః" ఇతి ఆహ-"నృచక్షసాం భాగోఽసి" అను మంత్రమునందలి "జనిత్రగ్ం స్ప్రతగ్ం సప్తదశః" అను ఉత్తర భాగమును కూడ ఇష్టకోపధాన సమయమునందు ఉచ్చరించవలెను. అన్నం వై-అన్నమే, జనిత్రమ్-జనిత్ర శబ్దార్థము. సప్తదశః-సప్తదశ స్తోమము, అన్నమేవ-అన్నమే. (అనేన-ఈ మంత్రముచే ఉపధానముచేయుటచేత, అధ్వర్యుః-అధ్వర్యుఁడు,) దక్షిణతః-దక్షిణ దిక్కునందు, అన్నమేవ-అన్నమునే, ధత్తే-స్థాపించినవాఁ డగుచున్నాఁడు. తస్మాత్-ఆ కారణమువలన, దక్షిణేన-దక్షిణ హస్తముచే, అన్నమ్-అన్నము, అద్యతే-తీసికొని తినఁబడుచున్నది.

తాత్పర్యము: "నృచక్షసాం భాగోఽసి" అను మంత్రము నుచ్చరించుచు అధ్వర్యుఁడు అష్టయాస్తోమీయము అనెడి ఇష్టక అను చతుర్థ చిత్యగ్నికి దక్షిణ దిగ్భాగమున ఉపధానము చేయవలెను. నృచక్ష శబ్దముచే వేదశాస్త్ర పారంగతులు చెప్పఁబడుచున్నారు. ధాత అన్నోత్పాదకుఁ డగుటచే అన్న స్వరూపుఁడుగా వర్ణింపఁబడినాఁడు. అట్టి బ్రహ్మ పుట్టిన ప్రాణికి అన్నమును కల్పించుచున్నాఁడు. కావున పుట్టిన ప్రాణి అన్నమును తినుచున్నాఁడు. ఈ మంత్రమునందలి "జనిత్రగ్ం స్ప్రతగ్ం సప్తదశః స్తోమః" అను ఉత్తరభాగమును గూడ ఇష్టకోపధాన సమయమునందు పఠించవలెను. జనిత్ర శబ్దార్థము అన్నమే. సప్తదశ స్తోమము అన్నకారణ మగుటచే అన్న స్వరూపము. ఇట్లు కాఁగా అధ్వర్యుఁడు అన్నమును సమస్తమును దక్షిణ దిక్కునందు స్థాపించినవాఁ డగుచున్నాఁడు. దక్షిణ దిక్కు అన్నభాక్కు అగుటవలన దక్షిణ హస్తముచే అన్నము తీసికొని తినఁబడుచున్నది. చక్షతే-వ్యక్తం బ్రువతే ఇతి-చక్షనః. స్పష్టముగ నుచ్చరించువారు అని అర్థము. నరశ్చ తే చక్షనశ్చ, నృచక్షనః-స్పష్టముగ పలుకునట్టి మనుజులు అని వ్యుత్పత్త్యర్థము. వేదశాస్త్ర పారంగతులని భావము. లేదా నృమ-మనుష్యమ మధ్యే, చక్షనః-వ్యక్తం వక్తారః అనియు వ్యుత్పత్తి చెప్పవచ్చును. 'జాయతే' ఇతి జనిత్రమ్ అను వ్యుత్పత్తిచే జనిత్రశబ్దము అన్నవాచి యగుచున్నది. ఇది తృతీయ మంత్రము.

౩. అర్థము: "మిత్రస్య భాగోఽసి "ఇతి-"మిత్రస్య భాగోఽసి" అను మంత్రముచేత, పశ్చాత్-చతుర్థ చిత్యగ్నికి పశ్చిమ దిక్కునందు, ఉపదధాతి-అష్టయాస్తోమీయేష్టకలను ఉపధానము చేయవలెను. మిత్రః-మిత్రదేవుఁడు (సూర్యుఁడు), ప్రాణః వై-ప్రాణ స్వరూపుఁడు. వరుణః-వరుణ దేవుఁడు, అపానః-అపాన స్వరూపుఁడు. (అనేన-ఈ మంత్రముచే ఇష్టకోపధానము చేయుటచే, అధ్వర్యుః-అధ్వర్యుఁడు,) అస్మిన్-ఈ చతుర్థ చిత్యగ్నియందు, ప్రాణాపానావేవ-ప్రాణాపాన వాయువులనే, దధాతి-స్థాపించినవాఁ డగుచున్నాఁడు. "దివో వృష్టిర్వాతాః స్ప్రతా ఏకవిగ్ంశః స్తోమః" ఇతి ఆహ-"మిత్రస్యే"త్యాది మంత్రముయొక్క "స్ప్రతా ఏక విగ్ంశః స్తోమః" అనెడి ఉత్తర భాగమును పఠించవలెను. ఏకవిగ్ంశః-ఏకవింశ స్తోమము, ప్రతిష్ఠా వై-ప్రతిష్ఠాస్వరూపమే. (తత్-ఆ కారణమువలన, ఏతత్-ఈ ఏకవింశ స్తోమాభిధానము) ప్రతిష్ఠిత్యై-ప్రతిష్ఠకొఱకు, భవతి-అగుచున్నది.

తాత్పర్యము: "మిత్రస్య భాగోఽసి" అను మంత్రమును పఠించుచు అధ్వర్యుఁడు చతుర్థ చిత్యగ్నికి పశ్చిమ దిశయందు అష్టయాస్తోమీయేష్టకల నుపధానము చేయవలెను. మిత్రావరుణ దేవతలు వరుసఁగా ప్రాణాపాన స్వరూపులు. ఇట్లు ఉపధానము చేసిన యధ్వర్యుఁడు ఈ చిత్యగ్నియందు ప్రాణాపానములనే స్థాపించినవాఁ డగుచున్నాఁడు. "దివో వృష్టిర్వాతాః స్ప్రతా ఏకవిగ్ంశః స్తోమః" అనెడి ఉత్తర భాగమును గూడ ఇష్టకోపధాన సమయమునందు పఠించవలెను. సర్వస్తోమ ప్రతిష్ఠా రూపమైన ఏకవింశ స్తోమము ఈ ఉత్తర భాగమున అభిహిత మైనది. ఈ యేకవింశ స్తోమాభిధానము ప్రతిష్ఠకొఱ కగుచున్నది. మంత్రపాఠ క్రమమునందు ఇది చతుర్థ మంత్రము

4. అర్థము: "ఇన్ద్రస్య భాగోఽసి" ఇతి–"ఇన్ద్రస్య భాగోఽసి" అను మంత్రముచే, ఉత్తరతఃచతుర్థ చిత్యగ్నికి ఉత్తర భాగమునందు, ఉపదధాతి–అక్షయాస్తోమీయము లనెడి ఇష్టకల నుపధానము చేయవలెను. ఇన్ద్రఃఇంద్రుడు, ఓజఃవై–(బలవంతుడగుటచే) ఓజస్స్వరూపుడే. విష్ణుఃవిష్ణువు, ఓజఃఓజస్స్వరూపుడు. క్షత్త్రమ్–క్షత్త్రియజాతి, ఓజఃఓజస్స్వరూపము. పఞ్చదశఃపంచదశస్తోమము, ఓజఃఓజస్స్వరూపము. (ఈ ఉపధాన మంత్రముచే ఉపధేయములయిన ఇష్టకలు ఓజస్స్వరూపులయిన ఇంద్ర విష్ణు క్షత్త్రియజాతి పంచవింశస్తోమముల రూపములుగా వర్ణింపఁబడుటచే,) ఉత్తరతఃఉత్తర దిక్కునందు. ఓజఃఏవఓజస్సునే, ధత్తే–స్థాపించినవాఁ డగుచున్నాఁడు. తస్మాత్–ఉత్తరదిక్కు ఓజోయుక్త మగుటచే, ఉత్తరతఃఅభిప్రయాయీ–ఉత్తర దిగభిముఖముగ ప్రయాణము చేయు నతఁడు, జయతి–(తీర్థయాత్రాది జన్య పుణ్యముచే) స్వర్గమును (పొందుచున్నాఁడు) జయించుచున్నాఁడు.

తాత్పర్యము: "ఇన్ద్రస్య భాగోఽసి ఇత్యాది మంత్రములను పఠించుచు అధ్వర్యుఁడు చతుర్థ చిత్యగ్నికి ఉత్తర దిశయందు అక్షయాస్తోమీయము లనెడి ఇష్టకల నుపధానము చేయవలెను. ఇంద్రుఁడు బలవంతుఁ డగుటచే ఓజస్స్వరూపుఁడే. విష్ణువు ఓజస్స్వరూపుఁడు. క్షత్త్రియజాతి ఓజస్స్వరూపము. పంచదశ స్తోమము ఓజస్స్వరూపము. ఓజస్సనగా బలము, లేదా అష్టమ ధాతు విశేషము. ఓజస్స్వరూపులయిన ఇంద్రాదుల రూపములుగా వర్ణింపఁబడిన ఇష్టకలను ఈ ఉత్తరదిక్కునందు ఉపధానము చేసిన యధ్వర్యుఁడు ఉత్తరదిక్కునందు సమస్తమైన ఓజస్సును స్థాపించినవాఁ డగుచున్నాఁడు. ఓజోయుక్త మగుటచే ఉత్తరదిక్కునందు ప్రయాణము చేయునతఁడు స్వర్గమును పొందును. మంత్రపాఠ క్రమమునందు ఇది ద్వితీయ మంత్రము.

5. అర్థము: "వసూనాం భాగోఽసి" ఇతి–"వసూనాం భాగోఽసి" అను మంత్రముచే, పురస్తాత్–చతుర్థ చిత్యగ్నికి తూర్పుదిక్కునందు, ఉపదధాతి–అక్షయాస్తోమీయము లనెడి ఇష్టకలను ఉపధానము చేయవలెను. వసవఃవసుదేవతలు, యజ్ఞముఖం వై–యజ్ఞముఖులే. రుద్రాఃరుద్రు లనెడి దేవతలు, యజ్ఞముఖమ్–యజ్ఞముఖులు. చతుర్వింశఃచతుర్వింశ స్తోమము, యజ్ఞముఖమ్–యజ్ఞముఖ స్వరూపము. (అతఃఈ కారణమువలన, అయమ్–ఈ ఉపధానము చేసిన యధ్వర్యుఁడు,) పురస్తాత్–చతుర్థ చిత్యగ్నికి తూర్పు దిక్కునందు, యజ్ఞముఖమేవ–యజ్ఞముఖమునే, యాతయతి–ప్రసరింపఁజేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: "వసూనాం భాగోఽసి" ఇత్యాది మంత్రములనుచ్చరించుచు అధ్వర్యుఁడు చతుర్థ చిత్యగ్నికి తూర్పుదిక్కునందు అక్షయాస్తోమీయము లనెడి ఇష్టకల నుపధానము చేయవలెను. "బ్రహ్మవాదినో వదన్తి యద్వసూనాం ప్రాతఃసవనమ్" అను శ్రుతిచే వసువులు ప్రాతఃసవనాభిమానులుగాఁ జెప్పఁబడుటవలన, ప్రాతఃసవనము యజ్ఞప్రారంభమున అనుష్ఠింపఁబడును కావున వసువులు యజ్ఞముఖులుగా వర్ణింపఁబడిరి. రుతమ్–మంత్ర రూపం శబ్దమ్, ద్రావయన్తి–ప్రవర్తయన్తీతి, రుద్రాఃఈ వ్యుత్పత్తిచే మంత్ర ప్రవర్తకు లగుటచేతను, యజ్ఞము మంత్రపూర్వక మగుటచేతను, రుద్రులు యజ్ఞముఖులుగా వర్ణింపఁబడిరి. ఇది ఔపచారికము. చతుర్వింశ, చతుశ్చత్వారింశాష్టాచత్వారింశ స్తోమములందు చతుర్వింశ స్తోమము మొదటి దగుటచే దీనికి యజ్ఞముఖత్వము చెప్పఁబడినది. ఉపధానముచే అధ్వర్యుఁడు చతుర్థ చిత్యగ్నికి తూర్పుదిక్కునందు యజ్ఞముఖమునే ప్రవర్తింపఁజేసినవాఁ డగుచున్నాఁడు. మంత్రపాఠమునందు ఇది షష్ఠ మంత్రము.

6. అర్థము: "ఆదిత్యానాం భాగోఽసి" ఇతి–"ఆదిత్యానాం భాగోఽసి" అను మంత్రముచే, దక్షిణతఃచతుర్థ చిత్యగ్నికి దక్షిణదిక్కునందు, ఉపదధాతి–అక్షయాస్తోమీయము లనెడి ఇష్టకలను ఉపధానము చేయవలెను. ఆదిత్యాఃఆదిత్యు లనెడి దేవతలు, అన్నం వై–అన్న స్వరూపులే. మరుతఃమరుద్దేవతలు, అన్నమ్–అన్నస్వరూపులు. పఞ్చవింశఃపంచవింశ స్తోమము, అన్నమ్–అన్నస్వరూపము. (అనేన–ఈ మంత్రముచే ఇష్టకోపధానము చేయుటచే, అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) దక్షిణతఃదక్షిణదిక్కునందు, అన్నమేవ–అన్నమునే, ధత్తే–స్థాపించినవాఁ డగుచున్నాఁడు. తస్మాత్–ఆ కారణమువలన, దక్షిణేన–దక్షిణ హస్తముచే, అన్నమ్–అన్నము, అద్యతే–తీసికొని తినఁబడుచున్నది.

తాత్పర్యము: "ఆదిత్యానాల భాగోఽసి మరుతా మాధిపత్యం గర్భాఃస్పృతాఃపఞ్చవిగ్ంశఃస్తోమఃఈ మంత్రము నుచ్చరించుచు అధ్వర్యుఁడు చతుర్థ చిత్యగ్నికి దక్షిణ దిక్కునందు అక్షయాస్తోమీయము లనెడి ఇష్టకలను ఉపధానము చేయవలెను. 'ఆదిత్యాజ్జాయతే వృష్టిర్వృష్టేరన్నం తతఃప్రజాఃఁ ఆదిత్యునివలన వర్షము కురియును. వర్షమువలన అన్నము సంభవించును. అన్నమువలన సంతానము పుట్టుచున్నది. అని యుండుటవలన ఆదిత్యుఁడు అన్న హేతువు కావున ఆదిత్యులు అన్న స్వరూపులుగా వర్ణింపఁబడిరి. మరుత్తులు వైశ్యరూపులును, వైశ్యులు వ్యవసాయము ద్వారా అన్నోత్పాదకులు నగుటచే మరుద్దేవతలు అన్న స్వరూపులుగా వర్ణింపఁబడిరి. గర్భములు అన్నకార్యములు కావున అన్న స్వరూపములుగా వర్ణింపఁబడినవి. పంచవింశ స్తోమము అన్న హేతువుగా శాస్త్రసిద్ధమై యున్నది కావున అన్న స్వరూపము. ఏతత్స్వరూపముగా వర్ణింపఁబడిన ఇష్టకలను ఈ మంత్రముచే దక్షిణదిక్కునందు ఉపధానము చేయుటవలన దక్షిణ దిక్కునందు అన్నమును స్థాపించిన ట్లగుచున్నది. ఆ కారణమువలన దక్షిణ హస్తముచే అన్నము తీసికొని భుజింపఁబడుచున్నది. మంత్రపాఠ క్రమమునందు ఇది సప్తమ మంత్రము.

7. అర్థము: "అదిత్యై భాగోఽసి" ఇతి-"అదిత్యై భాగోఽసి" అను మంత్రముచే (అధ్వర్యుఁడు చతుర్థ చిత్యగ్నికి) పశ్చాత్=పశ్చిమ దిక్కునందు, ఉపదధాతి=అక్షయాస్తోమీయము లనెడి ఇష్టకలను ఉపధానము చేయవలెను. అదితిఃభూమి, ప్రతిష్ఠా వై-(సర్వ నివాస హేతు వగుటచే) ప్రతిష్ఠా స్వరూపమే (స్థితి హేతువే). పూషా-పూష దేవుఁడు, ప్రతిష్ఠా-(పోషకుఁడగుటచే) ప్రతిష్ఠా స్వరూపుఁడు. త్రిణవఃత్రిణవ స్తోత్రము, ప్రతిష్ఠా-(శాస్త్రసిద్ధ ప్రతిష్ఠాత్వము కలదగుటచే) ప్రతిష్ఠా స్వరూపము. (అతఃఈ కారణముచేత, ఏతత్=ఈ యిష్టకోపధానము,) ప్రతిష్ఠిత్యై-ప్రతిష్ఠకొఱకు, భవతి=అగుచున్నది. ఇది మంత్రపాఠ క్రమమునందు పంచమ మంత్రము.

8. అర్థము: "దేవస్య సవితుర్వాగోఽసి" ఇతి-"దేవస్య సవితుర్వాగోఽసి" అను మంత్రముచే, ఉత్తరతఃచతుర్థ చిత్యగ్నికి ఉత్తరభాగమున, ఉపదధాతి-అక్షయాస్తోమీయేష్టకలను ఉపధానము చేయవలెను. సవితాదేవఃసవితృ దేవుఁడు, బ్రహ్మ=బ్రహ్మ స్వరూపుఁడు. బృహస్పతిఃదేవతల గురువైన బృహస్పతి, బ్రహ్మ-బ్రహ్మ స్వరూపుఁడు. చతుష్టోమఃచతుష్టోమ స్తోమము, బ్రహ్మ-బ్రహ్మ స్వరూపము. (అనేన-ఈ మంత్రముచే ఇష్టకోపధానము చేయుటచే, అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) ఉత్తరతఃఉత్తర దిక్కునందు, బ్రహ్మవర్చసమేవ=బ్రహ్మతేజస్సునే, ధత్తే=స్థాపించినవాఁడగుచున్నాఁడు. తస్మాత్-ఉత్తర దిక్కునందు బ్రహ్మతేజోయుక్తమయిన ఇష్టకల నుపధానముచేయుట వలన, ఉత్తరఃఅర్ధఃఉత్తర దిక్కు, (వింధ్యపర్వతమునకు ఉత్తరభాగము) బ్రహ్మవర్చసితరఃమిక్కిలి బ్రహ్మవర్చస్సు కలది. సావిత్రీ-సవితృదేవ ప్రతిపాదక మంత్రముచే ఉపధానము చేయఁబడిన యిష్టక, ప్రసూత్యై-సవితృ దేవుని ప్రేరణకొఱకు, భవతి-అగుచున్నది. తస్మాత్-ఆ కారణమువలన, ఉదీచీఃఉత్తర దిక్కు, బ్రాహ్మణానామ్-బ్రాహ్మణులకు, సనిఃప్రసూతాఃచుజ్జ్వలిష్టాది రూప యాచ్ఞ శాస్త్రముచే అంగీకరింపఁబడినది, భవతి-అగుచున్నది.

తాత్పర్యము: "దేవస్య సవితుర్వాగోఽసి" అను మంత్రము నుచ్చరించుచు అధ్వర్యుఁడు చతుర్థ చిత్యగ్నికి ఉత్తర దిక్కునందు అక్షయాస్తోమీయము లనెడి ఇష్టకలను ఉపధానము చేయవలెను. సవితృ దేవుఁడు ప్రాతస్సంధ్యాదులయందు బ్రాహ్మణులచే ఉపాసింపఁబడుటవలన బ్రహ్మస్వరూపుఁడు. దేవతల గురువైన బృహస్పతి "బ్రహ్మ వై దేవానాం బృహస్పతిఃఁ అను శ్రుతియందు దేవతలకు బ్రహ్మగా చెప్పఁబడుట చేతను, బ్రాహ్మణ జాత్యభిమాని యగుటచేతను బ్రహ్మస్వరూపుఁడు. చతుష్టోమ స్తోమమునకు శాస్త్రసిద్ధమైన బ్రహ్మత్వ ముండుటచే చతుష్టోమము బ్రహ్మస్వరూపము. ఇట్టి బ్రహ్మస్వరూపముగా ఆరోపింపఁబడిన ఇష్టకలను బ్రహ్మత్వ ప్రతిపాదకమైన ఈ మంత్రముచే ఉపధానము చేయుటవలన, అధ్వర్యుఁడు ఉత్తర దిక్కునందు బ్రహ్మతేజస్సునే స్థాపించినవాఁడగుచున్నాఁడు. సవితృదేవ ప్రతిపాదకమైన "దేవస్య సవితుఃఁ ఇత్యాది మంత్రముచే ఉపధానము చేయఁబడిన యిష్టక అభ్యనుజ్ఞా దాయక మగుచున్నది. ఆ కారణమువలన

బ్రాహ్మణులకు ఉత్తరదిక్కు యజ్ఞభిక్షాది రూప యాచ్ఞకు అనుజ్ఞా దాయక మగుచున్నది. వింధ్యకు ఉత్తర భాగమైన పుణ్యభూమియందు శుద్ధ బ్రాహ్మణులు కలరనియు, కావున అచట ప్రతిగ్రహము (దానమును గ్రహించుట) ప్రశస్త మైనదనియు విద్యారణ్యము చెప్పుచున్నది.

8. అర్థము: "ధర్త్రీశ్చతుష్టోమః" ఇతి–"ధర్త్రీశ్చతుష్టోమః" అను మంత్రముచే, పురస్తాత్–చతుర్థ చిత్యగ్నికి తూర్పు దిక్కునందు, ఉపదధాతి–అక్షయాస్తోమీయేష్టకలను ఉపధానము చేయవలెను. ధర్త్రీ–అగ్నిష్టోమము, యజ్ఞముఖం వై –యజ్ఞముఖమే. చతుష్టోమః–తృతీయ షష్టిస్తోమము, (స్తోత్రములసంబంధియగు సమష్టి స్తోమము అనియు అర్థము చెప్పవచ్చును) యజ్ఞముఖమ్–యజ్ఞముఖము. (అనేన–ఈ ఉపధానముచేత, అధ్వర్యుః–అధ్వర్యుడు,) పురస్తాత్–తూర్పుదిక్కునందు, యజ్ఞముఖమేవ–యజ్ఞముఖమునే, వియాతయతి–ప్రవర్తింపఁజేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు "ధర్త్రీశ్చతుష్టోమః" అను మంత్రమును పఠించుచు చతుర్థ చిత్యగ్నికి తూర్పుదిక్కునందు అక్షయాస్తోమీయము లనెడి ఇష్టకలను ఉపధానము చేయవలెను. అగ్నిష్టోమము సోమయాగములలో ప్రథమ ప్రవృత్తను కావున, యజ్ఞముఖముగ వర్ణింపఁబడినది. చతుష్టోమ మనఁగా– తృతీయ షష్టిస్తోమము. లేదా స్తోత్రముల సంబంధియగు సమష్టి స్తోమము. ఈ చతుష్టోమము యజ్ఞముఖరూప ప్రవృత్త్యాత్మ స్వరూప మగుటచే యజ్ఞముఖముగా వర్ణింపఁబడినది. యజ్ఞముఖ రూపములైన అగ్నిష్టోమ చతుష్టోమము లను ప్రతిపాదించునట్టి "ధర్త్రీశ్చతుష్టోమః" అను మంత్రముచే ఇష్టకోపధానము చేయుటచే తూర్పుదిక్కునందు యజ్ఞముఖమునే ప్రవర్తింపఁజేసినవాఁ డగుచున్నాఁడు. ఈ మంత్రము చతుర్థకాండస్థ తృతీయ ప్రపాఠక గతమైన అష్టమానువాకమునందలి అష్టాదశ మంత్రము. ఈ మంత్ర మచట వినియుక్తము కాలేదు. ఇచట వినియోగింపఁబడినది.

10. అర్థము: "యావానాం భాగోఽసి" ఇతి–"యావానాం భాగోఽసి" అను మంత్రముచే, దక్షిణతః–చతుర్థ చిత్యగ్నికి దక్షిణ దిక్కునందు, ఉపదధాతి–అక్షయాస్తోమీయము లనెడి ఇష్టకలను ఉపధానము చేయవలెను. మాసాః వై –మాసములే, యావాః–యావ శబ్దాభిధేయములు. అర్ధమాసాః–అర్ధమాసములు, అయావాః–అయావ శబ్దాభిధేయములు. తస్మాత్–ఆ కారణమువలన, మాసాః–మాసములు, దక్షిణావృతః–సూర్యుఁడు గోళకమును ప్రదక్షిణము చేయుటచే ఏర్పడినవి. యావాః–మాసములు, అన్నం వై –అన్నస్వరూపములే. ప్రజాః–ప్రజలు, అన్నమ్–అన్న స్వరూపులు. (అతః–ఈ కారణమువలన, అధ్వర్యుః–అధ్వర్యుఁడు,) దక్షిణతః–దక్షిణ దిక్కునందు, అన్నమేవ–అన్నమునే, ధత్తే–స్థాపించినవాఁ డగుచున్నాఁడు. తస్మాత్–ఆ కారణమువలన, దక్షిణేన–దక్షిణ హస్తముచేత, అన్నమ్–అన్నము, అద్యతే–తీసికొని తినఁబడుచున్నది.

తాత్పర్యము: అధ్వర్యుఁడు "యావానాం భాగోఽసి" అను మంత్రమును పఠించుచు చతుర్థ చిత్యగ్నికి దక్షిణ దిక్కునందు అక్షయాస్తోమియము లనెడి ఇష్టకలను ఉపధానము చేయవలెను. యవః–మిశ్రశేషవతః శుక్ల కృష్ణవక్షా అత్రేతి, యావాః–మాసాః. శుక్ల కృష్ణ పక్షములు దీనియందు మిశ్రమము లగును కావున యావము లనఁగా మాసములని వ్యుత్పత్త్యర్థము. కనుకనే మాసములే యావశబ్దాభిధేయములని ఈ మంత్రమునఁ జెప్పఁబడినది. శుక్ల కృష్ణ పక్షములు అర్ధమాసములందు మిశ్రమములు కావు కనుక అవి అయావ శబ్దాభిధేయములుగా చెప్పఁబడినవి. సూర్యుఁడు గోళకమును దక్షిణముగా ఆవృత్తి (తిరుగుట) చేయుటచే మానములు ఏర్పడును కావున మాసములు దక్షిణావృతము లగుచున్నవి. యావశబ్దవాచ్యములైన మాసములు కాలరూపములు. అన్నపాక హేతువు లగుటచే అన్న రూపములుగా వర్ణింపఁబడినవి. ప్రజలు అన్నభోక్తలు కావున అన్నరూపులుగా వర్ణింపఁబడిరి. అన్నరూపములైన మాసముల రూపముగాను, ప్రజా రూపముగాను ఆరోపింపఁబడిన ఇష్టకలను దక్షిణ దిక్కునందు ఉపధానము చేయుటచే అధ్వర్యుఁడు దక్షిణదిక్కునందు అన్నమునే స్థాపించినవాఁ డగుచున్నాఁడు. ఆ కారణమువలన దక్షిణ హస్తముచే అన్నము తీసికొని భుజింపఁబడుచున్నది. నవమానువాకగత మంత్రపాఠ క్రమమునందు ఇది నవమ మంత్రము.

11. అర్థము: "ఋభూణాం భాగోఽసి" ఇతి-"ఋభూణాం భాగోఽసి" అను మంత్రముచే, పశ్చాత్-చతుర్థ చిత్యగ్నికి పశ్చిమ దిక్కునందు, ఉపదధాతి-ఉపధానము చేయవలెను. (ఏతత్=ఈ ఉపధానము,) ప్రతిష్ఠిత్యై-ప్రతిష్ఠకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: "ఋభూణాం భాగోఽసి" అను మంత్రమును పఠించుచు చతుర్థ చిత్యగ్నికి పశ్చిమ దిక్కునందు అక్షయాస్తోమీయము లనెడి ఇష్టకలను ఉపధానము చేయవలెను. ఓ యిష్టకా! నీవు దేవతల భాగమైన యజ్ఞహవిస్స్వరూప మగుచున్నావని యిష్టకయందు దేవభాగత్వము ఆరోపించఁబడినది. ఋభు శబ్దము దేవ సామాన్య వాచకము. దేవతలు అనుగ్రహించువారు కావున ఏతదిష్టకోపధానము ప్రతిష్ఠా దాయక మగుచున్నది. ఈ మంత్రము నవమామ్నాక గత మంత్రపాఠ క్రమమునందు దశమ మంత్రము.

12. అర్థము: "వివర్తోఽష్టాచత్వారిగ్ంశః" ఇతి-"వివర్తోఽష్టాచత్వారిగ్ంశః" అను మంత్రముచే, ఉత్తరతః-చతుర్థ చిత్యగ్నికి ఉత్తర దిక్కునందు, ఉపదధాతి-అక్షయాస్తోమీయేష్టకల నుపధానము చేయవలెను. ఏతత్=ఈ ఉపధానము, అనయోః లోకయోఃఈ భూలోక స్వర్గలోకములయొక్క, సవీర్యత్వాయ-సమాన బలవత్వము కొఱకు, భవతి=అగుచున్నది. తస్మాత్-ఆ కారణమువలన, ఇమౌ లోకౌ-ఈ భూలోక స్వర్గలోకములు, సమావద్వీర్యౌ-సమాన బలము కలవి.

తాత్పర్యము: అధ్వర్యుఁడు "వివర్తోఽష్టాచత్వారిగ్ంశః" అను మంత్రమును పఠించుచు చతుర్థ చిత్యగ్నికి ఉత్తర దిక్కునందు అక్షయాస్తోమీయము లనెడి ఇష్టకలను ఉపధానము చేయవలెను. వివర్తః=విపరీతముగ వర్తనము కలది. స్తోమములలో అష్టాచత్వారింశ స్తోమము పర్యోత్తమ మైనది. అంతకంటె ఉత్తమమైన స్తోమము లేదు. మనుష్యలోకమునందు దిక్కులలో వింధ్యపర్వతమునకు ఉత్తరపుదైన దిక్కు ఉత్తమ దిక్కు. ఉత్తమ స్తోమము, ఉత్తమ దిక్కు అనెడి ఉత్తమ ద్వయము కలిగియుండుటచే మనుష్యలోకము వీర్యవంతముగా సంపన్న మైనది. దేవలోకము దేవతలను కలిగియుండుటచే వీర్యవంతమను విషయము ప్రసిద్ధము. ఈ విధముగ ఈ రెండులోకములకు సమాన వీర్యవత్త్వము ఏర్పడినది. కావున ఈ దేవ మనుష్య లోకములు సమాన వీర్యవంతములు. ఈ ఉపధాన మంత్రము అష్టమామ్నాకగత మంత్రపాఠ క్రమమునందు సప్తదశ మంత్రము. అది యిచట వినియోగింపఁబడినది.

13. అర్థము: యస్య-ఏ యజమానుని నిమిత్తము, ముఖ్యవతీఃపూర్వోక్తములయిన అర్థవాద రూపములగు ఉపధాన మంత్రములందు స్తుతింపఁబడిన ఇష్టకలు, పురస్తాత్-చిత్యగ్నికి తూర్పు దిక్కునందు, ఉపధీయన్తే-ఉపధానము చేయఁబడినవో, (తేన-ఆ యుపధానముచేత, సఃఆ యజమానుఁడు.) ముఖ్యఃఏవ-ముఖ్యుఁడుగానే, భవతి-అగుచున్నాఁడు. అస్య-ఈ యజమానునకు, ముఖ్యఃపుత్రుఁడు ముఖ్యుఁడుగానే, ఆజాయతేఅంతటను పుట్టుచున్నాఁడు. యస్య=ఏ యజమానుని నిమిత్తము, అన్నవతీఃఅన్నముగా స్తుతింపఁబడిన ఇష్టకలు, దక్షిణతఃచిత్యగ్నికి దక్షిణ దిక్కునందు, ఉపధీయన్తేఉపధానము చేయఁబడుచున్నవో, సఃఆ యజమానుఁడు, అన్నమ్-అన్నమును, అత్తి-తినుచున్నాఁడు. అస్య-ఈ యజమానునకు, అన్నాదఃఅన్నమును భుజించునట్టి పుత్రుఁడు, ఆ జాయతేఅంతటను పుట్టుచున్నాఁడు. యస్య-ఏ యజమానుని నిమిత్తము, ప్రతిష్ఠావతీఃప్రతిష్ఠారూపముగ స్తుతింపఁబడిన యిష్టకలు, పశ్చాత్-చిత్యగ్నికి, పశ్చిమ దిక్కునందు, ఉపధీయన్తేఉపధానము చేయఁబడుచున్నవో, సఃఆ యజమానుఁడు, ప్రతితిష్ఠత్యేవ-నిశ్చయముగ ప్రతిష్ఠావంతుఁ డగుచున్నాఁడు. యస్య-ఏ యజమానుని నిమిత్తము, ఓజస్వతీఃఓజోరూపముగ స్తుతింపఁబడిన యిష్టకలు, ఉత్తరతఃచిత్యగ్నికి ఉత్తరదిక్కునందు, ఉపధీయన్తేఉపధానము చేయఁబడుచున్నవో, సఃఆ యజమానుఁడు, ఓజస్వ్యేవ-నిశ్చయముగ ఓజోవంతుఁడుగ, భవతి-అగుచున్నాఁడు. అస్య-ఈ యజమానునకు, ఓజస్వీ=ఓజోవంతుఁడైన కుమారుఁడు, ఆ జాయతేఅంతటను పుట్టుచున్నాఁడు.

తాత్పర్యము: వెనుకటి అనువాక ద్వయముచే వక్రపద్ధతిగా ఉపధానము చేయఁబడిన ఇష్టకలలో ఒక్కొక్క దిక్కునందు ఏ యే ఇష్టకలు ఉపధానము చేయఁబడినవో, అవి యన్నియు, తత్తద్దిగ్విశేషముతో గ్రహించి ఇచట ప్రశంసింపఁబడుచున్నవి. యజ్ఞముఖముగ వర్ణింపఁబడిన ఇష్టకలు ముఖ్యవతులను వ్యవహారము కల ఇష్టకలు. ఏ యజమానుని నిమిత్తను ఆ యిష్టకలు అధ్వర్యునిచే తూర్పు దిక్కునందు ఉపధానము చేయఁబడినవో, ఆ యజమానుఁడు స్వయముగ ముఖ్యుఁడగును. అతనికి కుమారుఁడు కూడ ముఖ్యుఁడుగా పుట్టును. అన్న రూపముగ స్తుతింపఁబడిన ఇష్టకలు అన్నవతు లనఁబడును. ఆ యిష్టకలు ఏ యజమానుని నిమిత్తము దక్షిణ దిక్కునందు ఉపధానము చేయఁబడుచున్నవో, ఆ యజమానుఁడు అన్నము తినువాఁడగును. అనఁగా సమృద్ధిగ అన్నము కలిగియుండును. అతనికి కుమారుఁడు కూడ అన్నము తినువాఁడుగానే పుట్టును. అన్న సమృద్ధి కలిగియుండునని భావము. ప్రతిష్ఠా రూపముగ స్తుతింపఁబడిన ఇష్టకలు ప్రతిష్ఠావతు లనఁబడును. ఏ యజమానుని నిమిత్తము ఆ ప్రతిష్ఠావతు లయిన యిష్టకలు పశ్చిమ దిక్కునందు ఉపధానము చేయఁబడుచున్నవో, ఆ యజమానుఁడు స్వయముగ ప్రతిష్ఠితుఁడగును. ఓజో రూపముగ స్తుతింపఁబడిన ఇష్టకలు ఓజస్వతు లనఁబడును. ఆ యిష్టకలు ఏ యజమానుని నిమిత్తము ఉత్తర దిక్కునందు ఉపధానము చేయఁబడుచున్నవో, ఆ యజమానుఁడు స్వయముగ ఓజస్వంతుఁడగును. అతనికి ఓజస్వంతుఁడైన పుత్రుఁడు పుట్టుము.

14. అర్థము: అగ్నిః యత్–అగ్ని యేది కలదో, ఏషః–ఈ యగ్ని, అర్కః వై–అర్చనీయుఁడే, తస్య=ఆ పూజింపఁదగిన యగ్నికి, ఏషా విధా–ఈ విధము, విధీయతే యత్–విధింపఁబడుచున్నది యేది కలదో, ఏతదేవ–ఒక అనువాకముచే చెప్పఁబడినట్టి ఇదియే. స్తోత్రమ్–స్తోత్రము. ఏతత్–ఇతరానువాకముచేఁ జెప్పఁబడినట్టి యిదియే, శస్త్రమ్–శస్త్రము, (ఏవం సతి–ఇట్లు కాఁగా:) అర్కే ఏవ–అర్చనీయుఁడైన అగ్నిదేవునియందే, తత్–ఆ, అర్క్యమ్–అర్చన యోగ్యమైన అనుష్ఠానము, అను విధీయతే–క్రమముగ సంపాదింపఁబడినదగుచున్నది.

తాత్పర్యము: అగ్ని యేది కలదో అది పూజింపఁదగినది (=అగ్నిదేవుఁడు పూజింపఁదగినవాఁడు). ఆ యగ్నికి అర్చనాంగములుగా స్తోత్ర శస్త్రములు అపేక్షితములై యున్నవి. ఏ యనువాక ద్వయముచే వక్రపద్ధతిగ ఉపధాన ప్రకారము చెప్పఁబడినదో, వానిలో ఒక అనువాకముచేఁ జెప్పఁబడినది స్తోత్రము. రెండవ అనువాకముచేఁ జెప్పఁబడినది శస్త్రము. కావున అర్చనీయుఁడైన అగ్నిదేవునియందు అర్చన యోగ్యమైన అనుష్ఠానము క్రమముగ సంపాదిత మగుచున్నది.

15. అర్థము: యస్య–ఏ యజమానుని నిమిత్తము, ఏషా విధా–ఈ విధానము (పూర్వోక్త కర్మానుష్ఠానము), విధీయతే–అనుష్ఠించఁబడుచున్నదో, చ–మఱియు, యః–ఏ మనుజుఁడు, ఏనామ్–ఈ విధమును, ఏవమ్–ఈ పూర్వోక్త విధముగ, వేద–తెలిసికొనెనో, అయమ్–ఇతఁడు (కర్మానుష్ఠానముచేసిన యతఁడు, ఈ విధమును తెలిసికొనిన యతఁడును), అన్నమ్=అన్నమును, అత్తి–తినుచున్నాఁడు. (అన్న సమృద్ధి కలవాఁడగునని భావము.) అస్య–ఇతనికి, అన్నాదః–అన్నము తినునట్టి (అన్నసమృద్ధి కల) పుత్త్రుఁడు, ఆ జాయతే–అంతటను పుట్టుచున్నాఁడు.

తాత్పర్యము: ఈ పూర్వోక్తవిధానమును అనుష్ఠించిన యజమానుఁడు, ఈ విధానమును పూర్వోక్తవిధముగ తెలిసికొనిన యతఁడును అన్నసమృద్ధి కలవా రగుదురు. వీరికి అన్నసమృద్ధి కలిగిన కుమారులు పుట్టుదురు. పూర్వోక్తమైన కర్మానుష్ఠానము, తత్కర్మానుష్ఠానమును తెలిసికొనుటయు ఇచట ప్రశంసింపఁబడినవి.

16. అర్థము: సృష్టిః–సృష్టి సంజ్ఞకములైన ఇష్టకలను, ఉపదధాతి–ఉపధానము చేయవలెను. (ఏవం సతి–ఇట్లు ఉపధానము చేయఁగా, యజమానః–యజమానుఁడు) యథాసృష్టమేవ–సృష్టించఁబడిన విధముగానే, అవరుద్ధే–ఆ యా వస్తువులను పొందుచున్నాఁడు.

తాత్పర్యము: చతుర్థకాండస్థ తృతీయ ప్రపాఠకగత దశమానువాకమునందలి "ఏకయాఽస్తువత ప్రజా అధీయన్త" ఇత్యాది మంత్రములచే సృష్టి నామకములైన యిష్టకలను ఉపధానము చేయవలెను. ఈ మంత్రములందు 'బ్రహ్మా సృజ్యత' అనుచోట సృజిధాతువు ఉండుటచే ఈ మంత్రములు సృజిధాతు యుక్తములైనవి. అట్టి సృజి ధాతు యుక్తమైన మంత్రములచే ఉపధేయములైన ఇష్టకలకు 'సృష్టి' అను పేరు ఏర్పడినది. ఈ యిష్టకోపధానము చేసిన యజమానుఁడు ఏ వస్తువు ఏ విధముగ సృజింపఁబడినదో, ఆ వస్తువును ఆ విధముగనే పొందును. "ఏకయాఽస్తువత" ఇత్యాది మంత్ర సాధ్యమైన ఇష్టకోపధానము ఇచట విధింపఁబడినది. ఈ యిష్టకలు సప్తదశ.

17. అర్థము: ఇదమ్-ఈ కాలస్వరూపము, అవ్యావృత్తమ్-దివారాత్రులకు వ్యావర్తకము కానిది, ఆసీత్-అయెను. తత్-ఆ కారణమువలన, దివావా-పగలుకాని, న-లేదు. నక్తం వా-రాత్రికాని, న-లేదు. తే దేవాః-ఆ దేవతలు, ఏతాః వ్యుష్టీః-ఈ వ్యుష్టి సంజ్ఞకములయిన యిష్టకలను, అపశ్యన్-చూచిరి (కనుఁగొనిరి). తాః-ఆ వ్యుష్టి సంజ్ఞకములైన ఇష్టకలను, ఉపాదధత-ఉపధానము చేసిరి. తతః వై-ఆ ఉపధానమువలననే, ఇదం వ్యావృత్-ఈ కాలస్వరూపము దివారాత్రులకు వ్యావర్తక మాయెను. (తస్మాత్-ఆ కారణమువలన, వ్యుష్టీః-వ్యుష్టినామకములైన ఇష్టకలను, ఉపదధ్యాత్-ఉపధానము చేయవలెను.) యస్య-ఏ యజమానుని నిమిత్తము, ఏతాఃఈ యిష్టకలు, ఉపధీయన్తే-ఉపధానము చేయఁబడుచున్నవో, అస్మై-ఈ యజమానుని కొఱకు, వ్యృచ్ఛత్యేవ-పరలోకావరలోక ప్రకాశమును నిశ్చయముగ చేయును. అథో-మఱియు, తమఃఏవ=బుద్ధిగత భ్రాంతిరూప తమస్సునే, అపహతే-నశింపఁజేయును.

తాత్పర్యము: పూర్వము ఈ కాల స్వరూపము దివారాత్రులకు వ్యావర్తకము కాకుండెను. దివారాత్రులకు భేదకమైన ఉషఃకాలము ఏర్పడకుండుటచే దివారాత్రి విభాగము లేక కాలమంతయు ఒకే మాదిరిగ నుండెను. అప్పుడు దివారాత్రి విభాగము ఏర్పడుటకు సాధనములుగా వ్యుష్టి నామకములైన ఇష్టకలను కనుఁగొనిరి. పిమ్మట వారు ఆ యిష్టకలను ఉపధానము చేసిరి. ఆ యుపధానమువలననే ఈ కాలస్వరూపము దివా నక్త భేదముచే వ్యావృత్త మయ్యెను. ఆ కారణమువలన వ్యుష్టి సంజ్ఞకములైన ఇష్టకలను ఉపధానము చేయవలెను. ఏ యజమానుని నిమిత్తము ఈ వ్యుష్టి నామకములయిన ఇష్టకలు ఉపధానము చేయఁబడునో, ఈ ఉపధానము ఆ యజమానునికొఱకు పరలోక ప్రకాశమును, అపరలోక ప్రకాశమును నిశ్చయముగఁ జేయును. మఱియు ఈ యజమానుని బుద్ధియందలి భ్రాంతి రూప తమస్సును గూడ నశింపఁజేయును. చతుర్థకాండస్థ తృతీయ ప్రపాఠకము నందలి ఏకాదశానువాకమునందుఁ గల "ఇయమేవ సా యా ప్రథమా" ఇత్యాది పంచదశ మంత్రములచే పైని చెప్పఁబడిన వ్యుష్టి నామకములైన ఇష్టకల నుపధానము చేయవలెను. విశేషేణ ఉచ్ఛతి-తమః వినాశయతీతి వ్యుష్టిః. విశేషముగ తమస్సును నశింపఁజేయునదని వ్యుష్టి శబ్దమునకు వ్యుత్పత్త్యర్థము. వ్యుష్టిః-ఉషఃకాలః. ఉషఃకాలమువలననే రాత్రి, పగలు, అను విభాగము ఏర్పడుచున్నది. ఉషఃకాల వాచక మంత్రములచే ఉపధేయములైన ఇష్టకలకు వ్యుష్టి అను పేరు వచ్చినది. "ఇయమేవ సా యా ప్రథమా" ఇత్యాది పంచదశ మంత్రములచే సాధ్యమైన ఇష్టకోపధానము ఇచట విహిత మైనది.

చతుర్థానువాకము సమాప్తము.

---

## అథ పఞ్చమకాణ్డే తృతీయ ప్రపాఠకే వఞ్చమోఽనువాకః।

మూలము: [1]అగ్నే ఙాతాన్వ్ఱి ఙుదా నః సపత్నానిఀ పురస్తాదుప దధాతి ఙాతానేవ భ్రాతృవ్యాన్వ్ఱి ఙుదతే [2]సహసా ఙాతానిఀ పశ్చాజ్జనిష్యమాణానేవ ప్రతి నుదతే [3]చతుశ్చత్వారిగ్ంశః స్తోమ ఇతి దక్షిణతో బ్రహ్మవర్చసం వై చతుశ్చత్వారిగ్ంశో బ్రహ్మవర్చసమేవ దక్షిణతో ధత్తే తస్మాద్దక్షిణోఽర్ధో బ్రహ్మవర్చసితరః [4]షోడశః స్తోమ ఇత్యుత్తరత ఓజో వై షోడశ ఓజ ఏవోత్తరతో ధత్తే తస్మాత్ (౧)ఉత్తరతోభిప్రయాయీ ఙయతి [5]వజ్రో వై చతుశ్చత్వారిగ్ంశో వజ్రః షోడశో యదేతే ఇష్టకే ఉపదధాతి ఙాతాగ్ంశ్చైవ ఙనిష్యమాణాగ్ంశ్చ భ్రాతృవ్యాన్వ్ఱిఙుద్య వజ్రమను ప్రహరతి స్తృత్యై [6]పురీషవతీం మధ్య ఉప దధాతి పురీషం వై మధ్యమాత్మనః సాత్మానమేవాగ్నిం చినుతే [7]సాత్మాఽముష్మింల్లోకే భవతి య ఏవం వేద్యై [8]కా వా అసపత్నా నామేష్టకా యస్యైతా ఉపధీయన్తే (౨)నాస్య సపత్నో భవతి [9]పశుర్వా ఏష యదగ్నిర్విరాడ్ ఉత్తమాయాం చిత్యాముప దధాతి విరాజమేవోత్తమాం పశుషు దధాతి తస్మాత్పశుమానుత్తమాం వాచం వదతి [10]దశదశోప దధాతి సవీర్యత్వాయా[11]క్షయోప దధాతి తస్మాదక్షయా వశవోఽజ్గాని ప్ర హరన్తి ప్రతిష్ఠిత్యై [12]యాని వై ఛన్దాగ్ంసి సువర్గ్యాణ్యాసన్తైర్దేవాః సువర్గం లోకమాయన్తైనర్షయః (౩)ఆశ్రామ్యన్తే తపోఽతప్యన్త తాని తపసాఽశ్రమ్యన్తేభ్య ఏతా ఇష్టకా నిరమిమతేవ శ్ఛన్దో వరివశ్ఛన్ద ఇతి తా ఉపాదధత తాభిర్వై తే సువర్గం లోకమాయన్యదీతా ఇష్టకా ఉప

దధాతి యాన్యేవ ఛన్దాగ్ంసి సువర్గ్యాణి తైరేవ యజమానః సువర్గం లోకమేతి [13]యజ్ఞేన వై ప్రజాపతిః ప్రజా అసృజత తాః స్తోమభాగైరేవాసృజత యత్ (4)స్తోమభాగా ఉపదధాతి ప్రజా ఏవ తద్యజమానః సృజతే [14]బృహస్పతిర్వా ఏతద్యజ్ఞస్య తేజః సమభర ద్యత్స్తోమభాగా యత్స్తోమభాగా ఉపదధాతి సతేజసమేవాగ్నిం చినుతే బృహస్పతిర్వా ఏతాం యజ్ఞస్య ప్రతిష్ఠా మపశ్య ద్యత్స్తోమభాగా యత్స్తోమభాగా ఉపదధాతి యజ్ఞస్య ప్రతిష్ఠిత్యై [15]సప్తసప్తోప దధాతి సవీర్యత్వాయ తిస్రో మధ్యే ప్రతిష్ఠిత్యై ॥౩॥

(ఉత్తరతో ధత్తే తస్మాదుపధీయన్త ఋషయోఽసృజత యత్త్రిచత్వారిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే తృతీయప్రపాఠకే పఞ్చమోఽనువాకః। ॥౫॥

## వేదార్థదీపిక

అవతారిక: చతుర్థానువాకమునందు చతుర్థ చితియందు ఉపధేయములయిన అవశిష్టములయిన అష్టయాస్తోమీయేష్టకలయొక్కయు, సృష్టి, వ్యుష్టి నామకములయిన ఇష్టకలయొక్కయు ఉపధానము చెప్పఁబడినది. అంతటితో చతుర్థచితి సమాప్తమైనది. ఈ పంచమానువాకమునందు పంచమ చితియందు ఉపధేయములైన అవపత్నాదీష్టకల ఉపధానము చెప్పఁబడుచున్నది. చతుర్థకాండమునందలి తృతీయ ప్రపాఠకగత ద్వాదశానువాకములోని "అగ్నే జాతాన్ప్రణుదానః" ఇత్యాది మంత్రములంచే అనవపత్న నామకములయిన ఇష్టకలను ఉపధానము చేయవలయును. ఆ మంత్రములు ఆ యనువాకమునందే వ్యాఖ్యానింపఁబడినని. కావున మంత్రములు మాత్రమే ఇచట పేర్కొనఁబడుచున్నవి. ఆ మంత్రముల యర్థము ఇచట వ్రాయఁబడలేదు.

1. అర్థము: "అగ్నే జాతాన్ప్రణుదా నః సపత్నాన్" ఇతి-"అగ్నే జాతాన్ప్రణుదా నః సపత్నాన్" అను మంత్రముచే, పురస్తాత్-పంచమ చిత్యగ్నికి తూర్పుదిక్కునందు, ఉపదధాతి-అనవపత్న నామకములైన యిష్టకలను ఉపధానము చేయవలెను. (అనేన-ఈ యిష్టకోపధానముచేత, అధ్వర్యుః=అధ్వర్యుఁడు,) జాతాన్-పుట్టియున్న, ప్రతృవ్యాన్=శత్రువులను, ప్రణుదతే=ప్రకర్షముగ నశింపఁజేయుచున్నాఁడు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు "అగ్నే జాతాన్ప్రణుదా నః సపత్నాన్" ఇత్యాది మంత్రమును పఠించుచు పంచమ చిత్యగ్నికి తూర్పుదిక్కునందు అనవపత్న నామకములైన యిష్టకలను ఉపధానము చేయవలెను. ఈ ఉపధానము చేసిన అధ్వర్యుఁడు యజమానునకు అప్పటికి పుట్టియున్న శత్రువులను నశింపఁజేయును. సపత్న అనఁగా

శత్రువులు. అట్టి సవత్నులను లేకుండఁజేయునవి కావున ఇవి అసపత్నానామకము లయినవి. "అగ్నే జాతాన్" ఇత్యాది మంత్రసాధ్యమైన ఇష్టకోపధానమును ఈ మంత్రము విధించినది.

2. అర్థము: "సహసా జాతాన్" ఇతి–"సహసా జాతాన్" ఇత్యాది మంత్రముచే, పశ్చాత్–పంచమ చిత్యగ్నికి పశ్చిమ దిక్కునందు, ఉపదధాతి–అసపత్నేష్టకలను ఉపధానము చేయవలెను. (అనేన–ఈ ఉపధానముచేత, అధ్వర్యుః–అధ్వర్యుఁడు,) జనిష్యమాణానేవ–యజమానునకు కలుగఁబోవు శత్రువులనే, ప్రతినుదతే–నశింపఁ జేయుచున్నాఁడు. ఉపదధాతి అను క్రియాపదము పూర్వమంత్రమునుండి అమవృత్త మైనది.

తాత్పర్యము: అధ్వర్యుఁడు "సహసా జాతాన్" ఇత్యాది మంత్రము నుచ్చరించుచు పంచమ చిత్యగ్నికి పశ్చిమ దిక్కునందు అసపత్న నామకములైన యిష్టకల నుపధానము చేయవలెను. ఈ మంత్రముచే చేసిన ఉపధానము చేత అధ్వర్యుఁడు యజమానునకు భవిష్యత్తులో కలుగఁబోవు శత్రువులను నశింపఁజేయును. శత్రువులు కలుగకుండునట్లు చేయునని భావము. పూర్వమంత్రమున ఉత్పన్న వినాశన ప్రాధాన్యమును తెలియఁ జేయుటకును, ఈ మంత్రమున ఉత్పత్స్యమాన ప్రతిబంధ ప్రాధాన్యమును సూచించుటకును రెండు మంత్ర ములయందు ఏవకారము ప్రయుక్త మైనది. "సహసా జాతాన్" అను మంత్రముచే సాధ్యమైన ఉపధాన ముము ఈ మంత్రము విధించినది.

3. అర్థము: "చతుశ్చత్వారింశ్ఁశ స్తోమః" ఇతి–"చతుశ్చత్వారింశ్ఁశ స్తోమః" అను మంత్రముచేత, దక్షిణతః–పంచమ చిత్యగ్నికి దక్షిణ దిక్కునందు, ఉపదధాతి–అసపత్నేష్టకలను ఉపధానము చేయవలెను. చతుశ్చత్వారింశః–చతుశ్చత్వారింశనామకస్తోమము, బ్రహ్మవర్చసం వై –బ్రహ్మవర్చస స్వరూపమే. (అనేన–ఈ ఉపధానము చేత, అధ్వర్యుః–అధ్వర్యుఁడు,) దక్షిణతః=దక్షిణదిక్కునందు, బ్రహ్మవర్చసమేవ–బ్రహ్మవర్చస్సునే, ధత్తే–స్థాపించినవాఁ డగుచున్నాఁడు. తస్మాత్–దక్షిణదిక్కునందు బ్రహ్మవర్చస స్థాపనమువలన, దక్షిణః అర్ధః–శరీరముయొక్క దక్షిణ భాగము, బ్రహ్మవర్చసితరః–మిక్కిలి బ్రహ్మవర్చస్సు కలిగినది.

తాత్పర్యము: అధ్వర్యుఁడు "చతుశ్చత్వారింశ్ఁశ స్తోమః" అను మంత్రము నుచ్చరించుచు పంచమ చిత్యగ్నికి దక్షిణ దిక్కునందు అసపత్నేష్టకలను ఉపధానము చేయవలెను. యజ్ఞాదికర్మలందు బ్రాహ్మణులే ఋత్విజులుగా నుందురు కావునను, ఈ చతుశ్చత్వారింశస్తోమము ఆ ఋత్విజులచే నిష్పన్నమగును కావునను ఈ చతుశ్చ త్వారింశస్తోమము బ్రహ్మవర్చస స్వరూప మగుచున్నది. కనుక ఈ ఉపధానముచే అధ్వర్యుఁడు దక్షిణ దిక్కునందు బ్రహ్మవర్చసమునే స్థాపించినవాఁ డగుచున్నాఁడు. ఆ కారణమువలన శరీరముయొక్క దక్షిణ భాగము అత్యంత బ్రహ్మవర్చో యుతమై యుండును. ఇచట ఉపధేయమైన ఇష్టక ఈ మంత్రముచే చతు శ్చత్వారింశ స్తోమ రూపముగా వర్ణింపఁబడినది. అట్టి యిష్టకను దక్షిణ దిక్కునందు ఉపధానము చేయుటచే దక్షిణ దిక్కు బ్రహ్మవర్చోయుక్త మైనది. ఈ మంత్రము ఇష్టకోపధాన విధాయకము. సామమును నలువది నాలుగు పర్యాయములు ఆవృత్తి చేయుటచే ఈ చతుశ్చత్వారింశ స్తోమము నిష్పన్న మగును. ఆయావృత్తి చేయువారు ఋత్విజులైన బ్రాహ్మణులు. అందువలన ఈ స్తోమము బ్రహ్మవర్చోరూప మైనది.

4. అర్థము: "షోడశః స్తోమః" ఇతి–"షోడశః స్తోమః" అను మంత్రముచే, ఉత్తరతః–పంచమ చిత్యగ్నికి ఉత్తరదిక్కు నందు, ఉపదధాతి–అసపత్నేష్టకలను ఉపధానము చేయవలెను. షోడశః–షోడశ స్తోమము, ఓజః వై –ఓజస్స్వరూపమే. (అనేన–ఈ ఉపధానముచేత, అధ్వర్యుః–అధ్వర్యుఁడు,) ఓజః ఏవ–ఓజస్సునే, ఉత్త రతః=ఉత్తరదిక్కునందు, ధత్తే–స్థాపించినవాఁ డగుచున్నాఁడు. తస్మాత్–ఆ కారణమువలన, ఉత్తరతః అభిప్రయాయీ–ఉత్తరది గభిముఖముగ ప్రయాణముచేయు నతఁడు, జయతి–విజయమును పొందు చున్నాఁడు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు "షోడశః స్తోమః" అమ మంత్రము నుచ్చరించుచు పంచమ చిత్యగ్నికి ఉత్తరదిక్కునందు అసపత్నేష్టకలను ఉపధానము చేయవలెను. షోడశస్తోమము ఓజోవృద్ధి హేతువగుటచే ఓజస్స్వరూపమే యగు

చున్నది. ఇచట ఉపధేయమైన ఇష్టక ఈ మంత్రమునందు షోడశస్తోమ రూపముగా వర్ణింపఁబడుటచేత అధ్వర్యుఁడు ఉత్తర దిక్కునందు ఓజస్సునే స్థాపించినవాఁ డగుచున్నాఁడు. అట్టి ఓజోయుక్తమైన ఉత్తరదిక్కువ కభిముఖముగ ప్రయాణము చేయునతఁడు విజయమును బొందును. "షోడశః స్తోమః" అను మంత్రము ఈ యుపధానమునందు వినియోగింపఁబడినది.

5. అర్థము: చతుశ్చత్వారిగ్ంశః=చతుశ్చత్వారింశ స్తోమము, వజ్రః వై=వజ్రస్వరూపమే. షోడశః=షోడశ స్తోమము, వజ్రః=వజ్రస్వరూపము. ఏతే ఇష్టకే=చతుశ్చత్వారింశస్తోమ రూపముగ వర్ణింపఁబడిన ఇష్టకయు, షోడశస్తోమ రూపముగ వర్ణింపఁబడిన ఇష్టకయు అనెడి ఈ రెండు ఇష్టకలను, ఉపదధాతి యత్=ఉపధానము చేయుచున్న చో, (అధ్వర్యుఃఁ=అధ్వర్యుఁడు,) జాతాన్ చ=ఇప్పటికి పుట్టియున్నవారును, జనిష్యమాణాన్ చ=ఇఁక ముందు పుట్టఁబోవు వారును అగు, భ్రాతృవ్యాన్=శత్రువులను, ప్రణుద్య=ఈ స్థానమునుండి తొలఁగించి, వజ్రమ్ అను ప్రహరతి=వెంటనే వజ్రముతో కొట్టినవాఁ డగుచున్నాఁడు. (అయమ్=ఈ అనుప్రహారము,) స్తృత్యై=హింసకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: చతుశ్చత్వారింశ స్తోమము వజ్రమే (వజ్రము వంటిదియే). షోడశ స్తోమము వజ్రమువంటిదే. ఈ రెండు స్తోమముల రూపముగ వర్ణింపఁబడిన ఇష్టకలు కూడ వజ్రతుల్యములే యగును. ఈ యిష్టకలను రెండింటిని ఉపధానము చేసిన యతఁడు అప్పటికి పుట్టియున్న శత్రువులను, ఇఁకముందు పుట్టఁబోవు శత్రువులను స్వస్థానమునుండి తొలఁగించివజ్రముతో కొట్టినవాఁ డగును. ఈ యనుప్రహారము హింసకొఱకు అగును. చతుశ్చత్వారింశస్తోమముగాను, షోడశస్తోమముగాను వర్ణింపఁబడిన యిష్టకాద్వయము ఇచట ప్రశంసింపఁబడినది.

6. అర్థము: మధ్యే=పంచమ చిత్యగ్ని మధ్యమందు, పురీషవతీమ్='పురీషవతి' అను పేరు గల ఇష్టకను, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. ఆత్మనఃఁ=గవాది శరీరముయొక్క, మధ్యమ్=మధ్యభాగము, పురీషం వై=పురీషమే. (అనేన=ఈ యుపధానముచేత, అధ్వర్యుఃఁ=అధ్వర్యుఁడు,) సాత్మానమ్=శరీరసహితమైన, అగ్నిమేవ=అగ్నినే, చినోతి=చయనము చేయుచున్న వాఁడ గుచున్నాఁడు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు "పృథివ్యాఃఁ పురీషమసి" అను మంత్రమును పఠించుచు పంచమ చిత్యగ్ని మధ్యమందు పురీషవతి నామకమైన యిష్టకను ఉపధానము చేయవలెను. గవాది శరీరముయొక్క మధ్యభాగము పురీషమే. ఈ ఉపధానముచే శరీర సహితముగనే అగ్నిని చయనము చేసిన ట్లగును. పృథివ్యాదులను పూరించునది పురీషము. అట్టి పురీషమును ఇష్టకయం దుంచుటచే ఆ యిష్టక పురీషవతి యనఁబడుచున్నది. "పృథివ్యాఃఁ పురీషమసి" అను మంత్రముచే సాధ్యమైన ఉపధానము ఇచట విహిత మైనది.

7. అర్థము: యఃఁ=ఏ మనుజుఁడు, ఏవమ్=ఈ పూర్వోక్తవిధముగ, వేద=తెలిసికొనునున్నాఁడో. సఃఁ=అతఁడు, సాత్మాశరీర సహితుఁడై, అముష్మిన్ లోకే=స్వర్గలోకమునందు, భవతి=ఉంటున్నాఁడు.

తాత్పర్యము: ఈ పూర్వోక్తవిధమును తెలిసిన యజమానుఁడు శరీర సహితముగ స్వర్గలోకమున వసించును. ఇచట వేదనము వేదనము=తెలిసికొనుట.

8. అర్థము: ఏతాఃఁ వై=ఇవియే, అసపత్నాఃఁ నామ ఇష్టకాఃఁ=అసపత్నము అనెడి పేరు గల ఇష్టకలు, యస్యఁ=ఏ యజమానుని నిమిత్తము, ఏతాఃఁ=ఈ అసపత్నేష్టకలు, ఉపధీయన్తే=ఉపధానము చేయఁబడుచున్నవో, అస్యఁ=ఈ యజమానునకు, సపత్నఃఁ=శత్రువు, న భవతి=ఉండుటలేదు.

తాత్పర్యము: ఈ యనువాకమందు ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ, షష్ఠ మంత్రములచే ఉపధేయములుగా విధింపఁబడిన ఈ యిష్టకలే అసపత్న నామకములైన ఇష్టకలు, ఏ యజమానుని నిమిత్తము ఈ యిష్టకలు ఉపధానము చేయఁబడునో, ఆ యజమానునకు శత్రువు ఉండఁడు. పూర్వోక్తమైన ఇష్టకాపంచకము నామకరణ పూర్వకముగ ఇచట ప్రశంసింపఁబడినది.

9. అర్థము: అగ్నిః విరాజః యత్–విరాట్ సంజ్ఞకమైన అగ్ని యేది కలదో, ఏషః–ఈ యగ్ని, పశుః వై –పశువే. ఉత్తమాయాం చిత్యామ్=చివరిదైన పంచమ చితియందు, ఉపదధాతి–ఇష్టకోపధానము చేయవలెను. (ఏవం కృతవాన్=ఇట్లు చేసిన అధ్వర్యుఁడు,) పశుషు–పశువులయందు, ఉత్తమాం విరాజమేవ–క్షీరదధ్యాదిరూపమైన అన్నమునే, ధత్తే–స్థాపించినవాఁడగుచున్నాఁడు. తస్మాత్–ఆ కారణమువలన, పశుమాన్–బహు పశువులు కలవాఁడు (పశుసమృద్ధికలవాఁడు), ఉత్తమాం వాచమ్=ఉత్తమమైన వాక్కును, వదతి–చెప్పుచున్నాఁడు.

తాత్పర్యము: పశుప్రాప్తి హేతువగుటచే విరాడగ్ని పశువువంటివాఁడే. అధ్వర్యుఁడు ఉత్తమమయిన పంచమ చితియందు "ఏవశ్ఛన్దో వరివశ్ఛన్దః" ఇత్యాది మంత్రముచే ఏవాది ఛందో రూపముగ వర్ణింపఁబడిన ఇష్టకను ఉపధానము చేయవలెను. ఇట్లు ఉపధానము చేసిన అధ్వర్యుఁడు పశువులయందు క్షీరదధ్యాది రూపమైన అన్నమునే స్థాపించినవాఁడగుచున్నాఁడు. అందునలన బహుపశువులు కలవాఁడు అనఁగా పశుసమృద్ధి కల పురుషుఁడు తన యింటికి వచ్చిన అతిథులను గూర్చి "మీరు అలసట చెందియున్నారు. మా యింటిలో భుజింపుఁడు. విశ్రాంతి తీసికొనుఁడు" అనెడి ఉత్తమ వాక్కులను పలుకును. "ఏవశ్ఛన్దో వరివశ్ఛన్దః" ఇత్యాది మంత్రముచే సౌధ్యమైన ఉపధాన మిచట విధించఁబడినది.

10. అర్థము: సవీర్యత్వాయ–దృఢత్వముకొఱకు, దశదశ–ఒక్కొక్క దిక్కునందు పదేసి ఇష్టకలను, ఉపదధాతి–ఉపధానము చేయవలెను.

తాత్పర్యము: పూర్వోక్తములయిన ఇష్టకలను ఒక్కొక్క దిక్కునందు దృఢముగ మండుటకై పదేసిచొప్పున ఇష్టకలను ఉపధానము చేయవలెను. ఈ మంత్రము ఇష్టకాసంఖ్యా విధాయకము.

11. అర్థము: అయక్ష్మయా=వ్రణరహితమగుటకై, ఉపదధాతి=పూర్వోక్తమైన ఇష్టకోపధానము చేయవలెను. తస్మాత్–ఆ కారణమువలన, పశవః–పశువులు, అక్ష్మయా–వంకరగా, అఙ్గాని–అవయవములను, ప్రహరన్తి–కొట్టుచున్నవి. ఏతత్=ఈ ఉపధానము, ప్రతిష్ఠిత్యై–ప్రతిష్ఠకొఱకు, భవతి–అగుచున్నది.

తాత్పర్యము: పూర్వోక్తమైన ఇష్టకోపధానము వ్రణరహితముగా చేయవలెను. (వ్రణరహితత్వము తృతీయానువాకమున వివరింపఁబడినది.) కావుననే పశువులు వ్రణరహితముగా అవయవములను కొట్టుచుండును. ఈ వ్రణరహితముగా ఇష్టకోపధానము చేయుట ప్రతిష్ఠాప్రదమగును. మంత్రపాఠక్రమము ననుసరించి ఇష్టకోపధానము చేయుట సమ్యక్ప్రతిపత్తి. ఆ సమ్యక్ప్రతిపత్తిని వారించుటకై ఇచట వ్రణరహితత్వము విధించఁబడినది.

12. అర్థము: సువర్గ్యాణి–స్వర్గమునకు అర్హమైన, యాని ఛన్దాంసి వై –ఏ ఛందస్సులైతే, ఆసన్–ఉండెనో, తైః–ఆ ఛందస్సులచేత, దేవాః=దేవతలు, సువర్గం లోకమ్–స్వర్గలోకమును, ఆయన్–పొందిరి. తేన–ఆ స్వర్గప్రాప్తి నిమిత్తముచేత, ఋషయః–ఋషులు, అశ్రామ్యన్–శ్రమపడిరి, తే–ఆ ఋషులు, తపః–తపస్సును, అతప్యన్త–అనుష్ఠించిరి. తాని–స్వర్గప్రాప్తి సాధనములైన ఆ ఛందస్సులను, తపసా–తపస్సుచేత, అపశ్యన్–చూచిరి (తెలిసికొనిరి). తేభ్యః–ఆ ఛందస్సులవలన, ఏతాః ఇష్టకాః=ఈ విరాట్ అను పేరు గల యిష్టకలను, నిరమిమత–నిర్మించిరి. తాః–ఆ యిష్టకలను, "ఏవశ్ఛన్దో వరివశ్ఛన్దః" ఇతి="ఏవశ్ఛన్దోవరివశ్ఛన్దః" అను మంత్రములచేత, ఉపాదధత–ఉపధానము చేసిరి. తాభిః వై –ఆ యిష్టకలచేతనే, తే–ఆ ఋషులు, సువర్గం లోకమ్–స్వర్గలోకమును, ఆయన్–పొందిరి. ఏతాః ఇష్టకాః–ఈ విరాట్ అను ఇష్టకలను, ఉపదధాతి యత్–ఉపధానము చేయుచున్నచో, సువర్గ్యాణి ఛన్దాంసి–స్వర్గప్రాప్తి సాధనములైన ఛందస్సులు, యాన్యేవ–ఏవియైతే కలవో, తైః ఏవ–అ ఛందస్సులచేతనే, యజమానః–యజమానుఁడు, సువర్గం లోకమ్–స్వర్గలోకమును, ఏతి–పొందుచున్నాఁడు.

తాత్పర్యము: స్వర్గలోకమును గూర్చి అర్థములైనవి సువర్ణములు. అట్టి సువర్ణములైన యే ఛందస్సులు స్వర్గలోకమునఁ గలవో, ఆ ఛందస్సులచే దేవతలు స్వర్గమును పొందిరి. ఆ ఛన్దఃపాఠము ఆ దేవతలకు స్వర్గసాధన మైనది. ఋషులు కూడ స్వర్గప్రాప్తి సాధనములను కనుఁగొనుటకై అన్వేషించి ఉపాయము తెలియక ఖిన్నులైరి. పిమ్మట వారు ఆ ఉపాయమును కనుఁగొనుటకు తపస్సుచేసి, ఆ తపస్సుచే స్వర్గసాధనములైన ఆ ఛందస్సులను తెలిసికొనిరి. ఆ ఛందస్సులవలన ఈ విరాట్ అను పేరు గల ఇష్టకలను నిర్మించి ఆ యిష్టకలను "ఏవ శ్ఛన్దో వరివశ్ఛన్దఃఁ" అను మంత్రములచే ఉపధానము చేసిరి. ఆ యిష్టకోపధానముచే ఆ ఋషులు స్వర్గమును పొందిరి. ఆ కారణమువలన యజమానుఁడు విరాడాఖ్యములైన ఇష్టకలను ఉపధానము చేసినచో ఆ స్వర్గప్రాప్తి సాధనములైన ఛందస్సులచేతనే అతఁడు స్వర్గమును పొందును. ఇచట విరాడాఖ్యములయిన ఇష్టకలు ప్రశంసింపఁబడినవి.

13. అర్థము: ప్రజాపతిఃప్రజాపతి (బ్రహ్మ), యజ్ఞేన=యజ్ఞముచేత, ప్రజాఃప్రజలను, అసృజతసృష్టించెనఁట. తాఃఆ ప్రజలను, స్తోమభాగైరేవస్తోమభాగాఖ్యములైన 'రశ్మి' రిత్యాది మంత్రములచేతనే, అసృజతసృష్టించెను. స్తోమభాగాఃస్తోమభాగాఖ్యలైన ఇష్టకలను, ఉపదధాతి యత్ఉపధానము చేయుచున్నచో, తత్అప్పుడు, యజమానఃయజమానుఁడు, ప్రజాఃప్రజలను, సృజతే ఏవనిశ్చయముగ సృష్టించువాఁడగును.

తాత్పర్యము: పూర్వము ప్రజాపతి యజ్ఞముచేత ప్రజలను సృష్టించినపుడు యజ్ఞమధ్యవర్తులైన స్తోమభాగ మంత్రములచేతనే సృష్టించెను. "రశ్మిరసి క్షయాయ త్వా క్షయం జిన్వ" ఇత్యాది మంత్రములు స్తోమభాగ మంత్రములు. (ఇవి చతుర్థ కాండస్థ చతుర్థానువాకగత ప్రథమానువాకమునఁ గలవు.) ఈ స్తోమభాగ మంత్రములచే ఉపధేయములైన ఇష్టకలు కూడ స్తోమభాగ మనఁబడును. స్తోమభాగేష్టకలను ఉపధానము చేసినచో, ఆ చేసిన యజమానుఁడు నిశ్చయముగ ప్రజలను సృష్టించును. "రశ్మిరసి" త్యాది మంత్రములచే సాధ్యమైన ఇష్టకోపధానము ఇచట విహిత మైనది.

14. అర్థము: స్తోమభాగాఃయత్స్తోమభాగేష్టకలు ఏవి కలవో, బృహస్పతిఃబృహస్పతి, ఏతత్ఈ స్తోమభాగేష్టకలను, యజ్ఞస్యయజ్ఞముయొక్క, తేజఃతేజస్సుగా, సమభరత్సంపాదించెను. (విధేయమైన తేజస్సునకు విశేషణ మగుటచే ఏతత్ అని నపుంసకము ప్రయుక్త మైనది.) స్తోమభాగాఃస్తోమభాగేష్టకలను, ఉపదధాతి యత్ఉపధానము చేయుచున్నచో, సతేజసమేవ అగ్నిమ్తేజస్సుతోఁ గూడిన అగ్నినే, చినుతేచయనము చేయుచున్నవాఁడగుచున్నాఁడు. స్తోమభాగాఃయత్స్తోమభాగేష్టకలు అనుట ఏది కలదో, బృహస్పతిఃబృహస్పతి, ఏతామ్దీనిని, యజ్ఞస్యయజ్ఞమునకు, ప్రతిష్ఠాం వైప్రతిష్ఠమగానే, అపశ్యత్చూచెను. స్తోమభాగాఃస్తోమభాగేష్టకలను, ఉపదధాతి యత్ఉపధానము చేయుచున్నచో, ఏతత్ఈ ఉపధానము, యజ్ఞస్యయజ్ఞముయొక్క, ప్రతిష్ఠిత్యైప్రతిష్ఠకొఱకు, భవతిఅగుచున్నది.

తాత్పర్యము: ప్రజాపతి స్తోమభాగేష్టకలను యజ్ఞముయొక్క తేజస్సుగా సంపాదించెను. కావున స్తోమభాగేష్టకల నుపధానము చేసిన యజమానుఁడు తేజోవంతమైన అగ్నినే చయనముచేసినవాఁడగును. ప్రజాపతి స్తోమభాగేష్టకలను యజ్ఞమునకు ప్రతిష్ఠగా కనుఁగొనెను. కావున స్తోమభాగేష్టకల యుపధానము యజ్ఞముయొక్క ప్రతిష్ఠకొఱకగును. ఇచట స్తోమభాగేష్టకలు యజ్ఞముయొక్క తేజస్సుగాను, యజ్ఞముయొక్క ప్రతిష్ఠగాను ప్రశంసింపఁబడినవి.

15. అర్థము: సవీర్యత్వాయదృఢత్వముకొఱకు, సప్త సప్తఏడేసి ఇష్టకలను, ఉపదధాతిఉపధానము చేయవలెను. ప్రతిష్ఠిత్యైస్థిరమైన స్థితికొఱకు, మధ్యే మధ్యేప్రతి మధ్యభాగమందు, త్రిఃమూఁడు ఇష్టకలను, ఉపదధాతిఉపధానము చేయవలెను.

తాత్పర్యము: మిక్కిలి దృఢత్వమునకై ఒక్కొక్క దిక్కునందు ఏడేసి ఇష్టకలను, ఇంకను స్థిరముగా నుండుటకై మధ్యభాగమున మూఁడు ఇష్టకలను ఉపధానము చేయవలెను. పూర్వము సామాన్యముగ విహితమైన ఉపధానము ఇచట విశేషాకారముగ విధింపఁబడినది.

పంచమానువాకము సమాప్తము.

అథ పఞ్చమకాణ్డే ద్వితీయ ప్రపాఠకే షష్ఠోఽనువాకః।

మూలము: [1]రశ్మిరిత్యేవాఽఽదిత్య మసృజత ప్రేతిరితి ధర్మమస్వితిరితి దివగ్ం సంధిరిత్యన్తరిక్షం ప్రతిధిరితి పృథివీం విష్టమ్భ ఇతి వృష్టిం ప్రవేత్యహరనువేతి రాత్రిముశిగితి వసూన్ప్రకేత ఇతి రుద్రాన్ప్ర దీతి రిత్యాదిత్యానోజ ఇతి పితౄగ్ం స్తన్తురితి ప్రజాః పృతనాషాడితి పశూన్వేవదిత్యోషధీ [2]రభిజిదసి యుక్తగ్రావా (ఁ)ఇన్ద్రాయ త్వేన్ద్రగ్ం జిన్వేత్యేవ దక్షిణతో వజ్రం పర్యూహదభిజిత్యై [3]తాః ప్రజా అప్రాణా అసృజత తాస్వధిపరతిసిత్యేవ ప్రాణమదధా ద్యన్తేత్యపానగ్ం సగ్ం సర్వ ఇతి చక్షుర్వయోధా ఇతి శ్రోత్రం [4]తాః ప్రజాః ప్రాణతీ రపానతీః వశ్యన్తీః శృద్ధ్యన్తీర్మ మిథునీ అభవన్తాసు త్రివృదసిత్యేవ మిథున మదధా [5]త్తాః ప్రజా మిథునీ (ఁ)భవన్తీర్మ ప్రాజాయన్త తాః సగ్ంరోహోఽసి నీరోహోఽసిత్యేవ ప్రాజనయ[6]త్తాః ప్రజాః ప్రజాతా న ప్రత్యతిష్ఠన్తా వసుకోఽసి వేష్ట్రిరసి వస్యష్టి రసిత్యైషు లోకేషు ప్రత్యస్థావయ ద్యదాహ వసుకోఽసి వేష్ట్రిరసి వస్యష్టిరసితి ప్రజా ఏవ ప్రజాతా ఏషు లోకేషు ప్రతి ష్ఠాపయతి [7]సాత్మాఽన్తరిక్షగ్ం రోహతి సప్రాణోఽముష్మింల్లోకే ప్రతి తిష్ఠత్యవ్యర్ధుకః ప్రాణాపానాభ్యాం భవతి య ఏవం వేద ॥3॥ (యుక్తగ్రావా ప్రజా మిథున్యన్తరిక్షం ద్వాదశ చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే తృతీయ ప్రపాఠకే షష్ఠోఽనువాకః। ॥ ఆ ॥

## వేదార్థదీపిక

అవతారిక: పంచమానువాకమువందు ఆసపశ్నేష్టకల ఉపధానము, విరాడిష్టకల ఉపధానము, స్తోమభాగేష్టకల ఉపధానము చెప్పఁబడినవి. సామాన్యముగ చెప్పఁబడిన స్తోమభాగేష్టకోపధానము ఈ షష్ఠానువాకమునందు విశేషముగ వివరించి చెప్పఁబడుచున్నది.

1. అర్థము: (ప్రజాపతిః=ప్రజాపతి,) "రశ్మిః" ఇతి="రశ్మిరసి క్షయాయ త్వా క్షయం జిన్వ" అను మంత్రముచేత, అదిత్యమ్ ఏవ=సూర్యునే, అసృజత=సృష్టించెను. "ప్రేతిః" ఇతి="ప్రేతిరసి ధర్మాయ త్వా ధర్మం జిన్వ" అను మంత్రముచే, ధర్మమ్=ధర్మమును, అసృజత=సృజించెను. "అన్వితిః" ఇతి="అన్వితిరసి దితే త్వా దివం జిన్వ" అను మంత్రముచే, దివమ్=స్వర్గమును, అసృజత=సృజించెను. "సన్ధిః" ఇతి=సంధిరస్యన్తరిక్షాయ త్వాఽన్తరిక్షం జిన్వ" అను మంత్రముచే, అన్తరిక్షమ్=అంతరిక్షమును, అసృజత=సృజించెను. "ప్రతిధిః" ఇతి="ప్రతిధిరసి పృథివ్యై త్వా పృథివీం జిన్వ" అను మంత్రముచే, పృథివీమ్=భూమిని, అసృజత=సృజించెను. "విష్టమ్భః" ఇతి=విష్టమ్భోఽసి వృష్ట్యై త్వా వృష్టిం జిన్వ" అను మంత్రముచే, వృష్టిమ్=వర్షమును, అసృజత=సృజించెను. ప్రవేతి="ప్రవాఽహ్యసి త్వాఽహర్జిన్వ" అను మంత్రముచేత, అహఃపగఁటిని, అసృజత=సృజించెను. అనువేతి=అనువాఽసి రాత్రియై త్వా రాత్రిం జిన్వ" అను మంత్రముచేత, రాత్రిమ్=రాత్రిని, అసృజత=సృజించెను. ఊశిగితి="ఊశిగసి వసుభ్యస్త్వా వసూన్జిన్వ" అను మంత్రముచేత, వసూన్=వసు దేవతలను, అసృజత=సృజించెను. ప్రకేత ఇతి="ప్రకేతోఽసి రుద్రేభ్యస్త్వా రుద్రాన్జిన్వ" అను మంత్రముచేత, రుద్రాన్=రుద్ర దేవతలను, అసృజత=సృజించెను. సుదీతిరితి="సుదీతి రస్యాదిత్యేభ్య స్త్వాఽఽదిత్యాన్జిన్వ" అను మంత్రముచే, ఆదిత్యాన్=ఆదిత్య దేవతలను, అసృజత=సృజించెను. ఓజ ఇతి="ఓజోఽసి పితృభ్యస్త్వా పితౄన్జిన్వ" అను మంత్రముచే పితౄన్=పితృదేవతలను, అసృజత=సృజించెను. తన్తురితి="తన్తురసి ప్రజాభ్యస్త్వా ప్రజా జిన్వ" అను మంత్రముచే, ప్రజాఃప్రజలను, అసృజత=సృజించెను. వృతనాషాడితి="వృతనాషాడసి పశుభ్యస్త్వా పశూన్జిన్వ" అను మంత్రముచే, పశూన్=పశువులను, అసృజత=సృజించెను. రేవదితి="రేవదస్యోషధీభ్య స్త్వోషధీర్జిన్వ" అను మంత్రముచే, ఓషధీఃఓషధులను, అసృజత=సృజించెను.

తాత్పర్యము: ప్రజాపతి రశ్మిరసీత్యాది మంత్రములలో ఒక్కొక్క మంత్రముచే ఒక్కొక్క పదార్థమును సృజించెను. అవి పంచదశ పదార్థములు. సూర్యుఁడు, ధర్మము, దివి, అంతరిక్షము, వృథివీత్యాదులు. రశ్మిరసీత్యాది మంత్రములు కూడ పంచదశ సంఖ్యాకములే. ఈ విధముగ పంచదశ మంత్రములచే సృష్టి అభిహిత మైనది. సృష్టి రసీత్యాది మంత్రము అన్నియు చతుర్థకాండస్థ చతుర్థ ప్రపాఠకగత ప్రథమానువాకమునందే వ్యాఖ్యానింపఁబడినవి.

2. అర్థము: "(హే వజ్రఃఓ వజ్రమాఃత్వమ్=నీవు, అభిజిత్=జయ హేతువవు, యుక్తగ్రావా=స్థాపించఁబడిన పాషాణము వలె దృఢమయిన దానవును, అసి=అగుచున్నావు. త్వా=నిన్ను, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, (పర్యూహామి=అంతటను త్రిప్పుచున్నాను). ఇన్ద్రమ్=ఇంద్రుని, జిన్వ=సంతోషఱచుము." ఇత్యేవ=ఈ మంత్రము చేతనే, (ప్రజాపతిఃప్రజాపతి,) దక్షిణతఃదక్షిణ హస్తముచేత, వజ్రమ్=వజ్రమును, అభిజిత్యై=జగత్తు యొక్క జయముకొఱకు, పర్యూహత్=ప్రేరణ చేసెను.

తాత్పర్యము: ఓ వజ్రమాఃనీవు జయహేతువవు, స్థాపించఁబడిన పాషాణమువలె దృఢమైన దానవును అగుచున్నావు. నిన్ను ఇంద్రునిప్రీతికై పర్యూహము చేయుచున్నాను. కావున ఇంద్రుని సంతోషఱచుము. ఈ యర్థము కల ఈ మంత్రము నుచ్చరించుచు ప్రజాపతి తాను సృష్టించిన జగత్తుయొక్క రక్షణముకొఱకు దక్షిణ హస్తముతో వజ్రమును ప్రేరణ చేసెను.

3. అర్థము: (ప్రజావతిః=ప్రజావతి,) తాః ప్రజాః=ఆ ప్రజలను, అపప్రాణాః=అపగతప్రాణులనుగా (ప్రాణములేనివారినిగా), అసృజత=సృజించెను. తాసు=ఆ ప్రజలయందు, "అధిపతిరసి" ఇత్యేవ="అధిపతిరసి ప్రాణాయ త్వా ప్రాణం జిన్వ" అను మంత్రముచేతనే, ప్రాణమ్=ప్రాణమును, అదధాత్=స్థాపించెను. "యన్తా" ఇతి="యన్తాఽస్యపానాయ త్వాఽపానం జిన్వ" అను మంత్రముచే, అపానమ్=అపానవాయువును, అదధాత్=స్థాపించెను. "సగ్ంసర్పః" ఇతి="సగ్ంసర్పోఽసి చక్షుషే త్వా చక్షుర్జిన్వ" అను మంత్రముచే, చక్షుః=చక్షురింద్రియమును, అదధాత్=స్థాపించెను. "వయోధాః" ఇతి="వయోధా అసి శ్రోత్రాయ త్వా శ్రోత్రం జిన్వ" అను మంత్రముచేత, శ్రోత్రమ్=శ్రోత్రేంద్రియమును, అదధాత్=స్థాపించెను.

తాత్పర్యము: ప్రజాపతి 'రశ్మిరసి'త్యాది మంత్రముల వదునైదింటిచేత జగత్తును సృష్టించెను. ఆ జగత్తులో "తస్తురసి" అను మంత్రముచే ప్రజలను సృష్టించెనని చెప్పఁబడినది కాని, ఆ ప్రజలను ప్రాణవిహీనులనుగానే సృష్టించెను. పిమ్మట "అభిజిదసి" అను షోడశ మంత్రమును చదువుచు వజ్రముచే ఆ జగత్తునకు రక్షణమును కల్పించెను. ప్రాణాదులు లేని (అనఁగా శరీరమాత్ర స్వరూపులుగానున్న) ఆ ప్రజలలో "అధిపతిరసి" ఇత్యాది మంత్రముల నాల్గిందిచేత వరుసఁగా ప్రాణాపాన చక్షుశ్శ్రోత్రేంద్రియములను స్థాపించెను.

4. అర్థము: ప్రాణతీః=ప్రాణము కలవారును, అపానతీః=అపానము కలవారును, పశ్యన్తీః=చూచుచున్నవారును, శృణ్వన్తీః=వినుచున్నవారును అగు, తాః ప్రజాః=ఆ ప్రజలు, మిథునీః=మిథునములుగా, నాభవన్=కాకుండిరి. తాసు=ఆ ప్రజలయందు, "త్రివృదసి" ఇతి ఏవ="త్రివృదసి ప్రవృదసి సంవృదసి వివృదసి" అను మంత్రచతుష్టయముచే, మిథునమ్=మిథునమును, అదధాత్=స్థాపించెను.

తాత్పర్యము: ప్రజాపతి తాను సృష్టించిన ప్రజలయందు ఇంద్రియ స్థాపనము చేయుటచే ఆ ప్రజలు ప్రాణాపాన వాయు సంచారము కలవారుగాను, చూచుచున్నవారుగాను, వినుచున్నవారుగాను ఉండిరి. కాని వారిలో మిథునీభావము కలుగలేదు, అప్పుడు ప్రజాపతి "త్రివృదసి ప్రవృదసి సంవృదసి వివృదసి" అను మంత్రచతుష్టయముచే వారిలో మిథునీభావసంపత్తిని కలుగఁజేసెను. ప్రాణతీః, అపానతీః, పశ్యన్తీః శృణ్వతీః అను పదములు ప్రథమా బహువచనాన్తములైన వైదికప్రయోగములు. లౌకిక సంస్కృతమునందు అవి ప్రాణత్యః, అపానత్యః, పశ్యన్త్యః, శృణ్వన్త్యః అని యుండును.

5. అర్థము: మిథునీభవన్తీః=మిథునీభావసంపన్నులైన, తాః ప్రజాః=ఆ ప్రజలు, న ప్రాజాయన్త=ప్రజోత్పాదన శక్తి కలవారు కాకుండిరి. (తదా=అప్పుడు, సః=ఆ ప్రజాపతి,) "సగ్ంరోహోఽసి నీరోహోఽసి" ఇత్యేవ= సగ్ంరోహోఽసి నీరోహోఽసి ప్రరోహోఽన్యనురోహోఽసి" అను మంత్ర చతుష్టయముచేత, తాః=ఆ ప్రజలను, ప్రాజనయత్=ప్రజోత్పాదన సమర్థులనుగాఁ జేసెను.

తాత్పర్యము: మిథునీభూతులయిన ఆ ప్రజలు ప్రజోత్పాదకులు కాకుండిరి. అప్పుడు ప్రజాపతి వారిని "సగ్ంరోహోఽసి" ఇత్యాది మంత్ర చతుష్టయముచే ప్రజోత్పాదన శక్తులనుగాఁ జేసెను.

6. అర్థము: ప్రజాతాః=పుట్టిన, తాః ప్రజాః=ఆ ప్రజలు, న ప్రత్యతిష్ఠన్=ప్రతిష్ఠావంతులు కాకుండిరి. (ప్రజావతిః= ప్రజావతి,) తాః=ఆ ప్రజలను, "వసుకోఽసి వేషశ్రిరసి వస్యష్టిరసి" ఇత్యేవ=వసుకోఽసిత్యాది మంత్ర త్రయముచేతనే, ఏషు లోకేషు=ఈ పృథివ్యాది లోకములందు, ప్రత్యస్థాపయత్=ప్రతిష్ఠావంతులనుగాఁ జేసెను. "వసుకోఽసి వేషశ్రిరసి వస్యష్టిరసి" ఇతి యత్ ఆహ="వసుకోఽసి" ఇత్యాది మంత్ర త్రయమును పఠించినచో, (సః=ఆ పఠించినయతఁడు,) ప్రజాతాః ప్రజాః=పుట్టిన ఆ ప్రజలను, ఏషు లోకేషు=ఈ లోకములందు, ప్రతిష్ఠాపయత్యేవ=నిశ్చయముగ ప్రతిష్ఠావంతులనుగాఁ జేయుచున్నాఁడు.

తాత్పర్యము: సంతానవంతులైన ఆ ప్రజలు ప్రతిష్ఠితులు కాకుండిరి. అప్పుడు ప్రజాపతి "వసుకోఽసి" ఇత్యాది మంత్ర త్రయముచే ఆ ప్రజలను ఈ లోకములందు ప్రతిష్ఠితులనుగాఁ జేసెను. "వసుకోఽసి" ఇత్యాది మంత్ర త్రయమును పఠించిన యజమానుఁడు పుట్టిన సంతానములను ఈ లోకమునందు నిశ్చయముగ ప్రతిష్ఠితులనుగాఁ జేయును.

7. అర్థము: యఃఏ పురుషుఁడు, ఏవమ్=ఈ పూర్వోక్త విధముగ, వేద=తెలిసికొనుచున్నాఁడో, (సఃఅత్తఁడు,) సాత్మా-శరీరసహితుఁడై, అన్తరిక్షమ్-అంతరిక్షలోకమును, రోహతి-అధిరోహించుచున్నాఁడు. అముష్మిన్ లోకే-స్వర్గలోకమునందు, సప్రాణఃప్రాణసహితుఁడై, ప్రతితిష్ఠతి-ప్రతిష్ఠావంతుఁ డగుచున్నాఁడు. ప్రాణాపానాభ్యామ్-ప్రాణాపానములచేత, అవ్యర్ధుకఃవియుక్తుఁడుకానివాఁడు; భవతి-అగుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వోక్త విధమును తెలిసికొనిన యతఁడు ప్రాణ శరీరములతోఁ గూడ అంతరిక్ష లోకమునకు వెళ్లి అచట భోగముల ననుభవించి పిమ్మట స్వర్గలోకమునకుఁ బోయి అచట సుస్థితుఁడగును. ఒకప్పుడును ప్రాణాపానములచే వియుక్తుఁడు కాఁడు. ఇచట పూర్వోక్త కర్మానుష్ఠానాది వేదనము ప్రశంసింపఁబడినది.

షష్ఠానువాకము సమాప్తము.

## అథ పఞ్చమకాణ్డే తృతీయ ప్రపాఠకే సప్తమోఽనువాకః।

మూలము: [1]నాకసద్ధ్వై దేవాః సువర్గం లోకమాయన్తన్నాకసదాం నాకసత్త్వం యన్నాకసద ఉపదధాతి నాకసద్ధ్యేవ తద్యజమానః సువర్గం లోకమేతి [2]సువర్గో వై లోకో నాకో యస్యైతా ఉపధీ యన్తే నాస్మా అకం భవతి [3]యజమానాయతనం వై నాకసదో యన్నాకసద ఉపదధాత్యా యతనమేవ తద్యజమానః కురుతే [4]పృష్టానాం వా ఏత త్తేజః సంభృతం యన్నాకసదో యన్నాకసదః (౧)ఉపదధాతి పృష్టానామేవ తేజోఽవ రున్ధే [5]పఞ్చచోడా ఉప దధాత్యప్సరస ఏవైన మేతా భూతా అముష్మింల్లోక ఉప శేరేఽథో తనూపానీరేవైతా యజమానస్య [6]యం ద్విష్యాత్త ముసదధ ద్ధ్యాయేదేతాభ్య ఏవైనం దేవతాభ్య ఆ వృశ్చతి తాజగార్తి మార్ఛ[7]త్యుత్తరా నాకసద్ధ్య ఉప దధాతి యథా జాయా మానీయ గృహేషు నిషాదయతి తాదృగేవ తత్ (౨) [8]పశ్చాత్ప్రాచీ ముత్తమాముప దధాతి తస్మాత్పశ్చాత్ప్రాచీ పత్న్యన్వాస్తే [9]స్వయమాతృణ్ణాం చ వికర్ణీం చోత్తమే ఉప దధాతి ప్రాణో వై స్వయమాతృణ్ణాఽఽయు ర్వికర్ణీ ప్రాణం చైవాఽఽయుశ్చ ప్రాణానాముత్తమో ధత్తే తస్మా త్ప్రాణాశ్చాఽఽయుశ్చ ప్రాణానా ముత్తమో [10]నాన్యాముత్తరా మిష్టకాముప దధ్యాద్యదన్యా ముత్తరా మిష్టకా ముపదధ్యా త్పశూనామ్ (౩)చ యజమానస్య చ ప్రాణం చాఽఽయుశ్చాపి దధ్యాత్తస్మా న్నాన్యోత్తరేష్టకోపధేయా [11]స్వయ మాతృణ్ణాముప దధాత్యసౌ వై స్వయమాతృణ్ణాఽమూ మేవోప ధత్తే [12]ఽశ్వముప ఘ్రాపయతి

ప్రాణమేవాస్యాం దధాత్యథో ప్రాజాపత్యో వా అశ్వః ప్రజాపతినైవాగ్నిం చినుతే [13]స్వయ
మాతృణ్ణా భవతి ప్రాణానా ముత్సృష్ట్యా అథో సువర్గస్య లోకస్యానుఖ్యాత్యా [14]ఏషా వై దేవానాం
విక్రాన్తి ర్యద్విక్రర్తీ యద్విక్రర్తీ ముపదధాతి దేవానామేవ విక్రాన్తిమను విక్రమత [15]ఉత్తరత ఉప
దధాతి తస్మాదుత్తరత ఉపచారోఽగ్నే ర్వాయుమతీ భవతి సమిద్ధ్యై ॥(౪)॥

(సంభృతం యన్నాకసదో యన్నాకసద స్తత్పశూనామేషా వై ద్వావిగ్ంశతిశ్చ)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే తృతీయప్రపాఠకే సప్తమోఽనువాకః ॥౭॥

## వేదార్థదీపిక

**అవతారిక:** షష్ఠానువాకమునందు స్తోమభాగాశ్వేష్టకలను గుఱించి వివరముగ చెప్పఁబడినది ఈ సప్తమానువాకమునందు నాకసదాదులయిన పంచవిధేష్టకలు చెప్పఁబడుచున్నవి.

1. **అర్థము:** దేవాః=దేవతలు, నాకసద్భిః=“నాకసత్ అను పేరు కల ఇష్టకలచేత, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, అయన్ వై=పొందిరఁటఃతత్=ఆ కారణమువలన, నాకసదామ్=నాకసదిష్టకలకు, నాకసత్వమ్=‘నాకసత్’ అను పేరు, సంపన్నం భవతి=సంపన్న మగుచున్నది. నాకసదఃనాకసదాఖ్యేష్టకలమ, ఉపదధాతి యత్=ఉపధానము చేయుచున్నచో, తత్=అప్పుడు, యజమానఃయజమానుఁడు, నాకసద్భిఃనాకసదిష్టకలచేత, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, ఏతి=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వము దేవతలు ‘నాకసత్’ అను పేరుగల ఇష్టకల నుపధానముచేసి స్వర్గమును పొందిరఁటఃనాకఃస్వర్గఃసద్యతే=ప్రాప్యతే, యైఃమంత్రైఃతాఃనాకసదఃఏ మంత్రములచే స్వర్గము పొందఁబడుచున్నదో ఆ మంత్రములు నాకసత్తులని చెప్పవలసియున్నది. కాని ఆ మంత్రముల నుచ్చరించి ఉపధానము చేయఁబడు నిష్టకలు నాకసత్తు లగుచున్నవి. ఇచట మంత్రములు ఇష్టకోపధానమున సాధనములేకాని స్వర్గమును పొందించునవి ఉపధేయములైన యిష్టకలే స్వర్గమును పొందించునవి కావున ఆ యిష్టకలకు ‘నాకసత్’ అను పేరు ఏర్పడినది. నాకసదిష్టకల నుపధానము చేసిన యజమానుఁడు నిశ్చయముగ స్వర్గమును పొందును. “రాజ్ఞ్యసి” ఇత్యాది మంత్రములచే సాధ్యమైన ఇష్టకోపధానము ఇచట విధించఁబడినది. ఈ “రాజ్ఞ్యసి ప్రాచీ” ఇత్యాది మంత్రములు చతుర్థకాండష్ఠ చతుర్థ ప్రపాఠకగత ద్వితీయానువాకమునందుఁ గలవు. ఈ మంత్రములు ఆ యనువాకమునందు వ్యాఖ్యానింపఁబడినవి. నాకలోకమునకు క్రిందిభాగమున స్వర్గమున్నట్లు “నాకస్య పృష్ఠే సువర్గే లోకే యజమానం సాదయన్తు” అను మంత్రలింగముచే నాకము వేఱు, స్వర్గము వేఱు అనియు, స్వర్గము నాకమువంటిదనియు తెలియుచున్నది.

2. అర్థము: సువర్గః లోకః వై -స్వర్గలోకమే, నాకః-నాకము, యస్య-ఏ యజమానుని నిమిత్తము, ఏతాః-ఈ నాక సదిష్టకలు, ఉపధీయన్తే-ఉపధానము చేయఁబడుచున్నవో, అస్మై-ఈ యజమానునికొఱకు, అకమ్-దుఃఖము, న భవతి-ఉండుటలేదు.

తాత్పర్యము: కమ్-సుఖమ్. న కమ్-అకమ్. అకం న విద్యతే యత్రేతి-నాకః. కమ్ అనఁగా సుఖము. కమ్ కానిది అనఁగా సుఖమునకు భిన్న మైనది అకమ్. అనఁగా దుఃఖము. ఎచట దుఃఖ ముండదో అది నాకమని వ్యుత్పత్త్యర్థము. నాకల్లోకమున దుఃఖ ముండదఁట. స్వర్గము కూడ నాక సదృశమైనదే కావున, నాకసదిష్ట కోపధానము చేసిన యజమానునకు దుఃఖ ముండదు. ఇచట నాకసదిష్టకోపధానము దుఃఖ నివారకముగా వర్ణింపఁబడినది.

3. అర్థము: నాకసదః=నాకసదిష్టకలు, యజమానాయతనం వై -యజమానునకు స్థానమే. నాకసదః-నాకసదిష్టకలను, ఉపదధాతి యత్-ఉపధానము చేయుచున్నచో, తత్=అప్పుడు, యజమానః-యజమానుఁడు, ఆయతనమ్-స్థానమును, కురుతే ఏవ-నిశ్చయముగ చేయుచున్నాఁడు.

తాత్పర్యము: నాకసదిష్టకలు యజమానునకు స్థానమే. కావున నాకసదిష్టకల నుపధానము చేసిన యజమానుఁడు స్థాన మును సంపాదించును. ఇచట నాకసదిష్టకలు స్థానసంపాదకములుగా ప్రశంసించఁబడినవి.

4. అర్థము: నాకసదః యత్-నాకసదిష్టకలు అనుట ఏది కలదో, ఏతత్-ఇది, పృష్ఠానామ్-పృష్ఠనామక స్తోత్రములయొక్క, తేజః సంభృతమ్-తేజస్సుగా సంభృత మైనది. నాకసదః-నాకస దిష్టకలను, ఉపదధాతి యత్-ఉపధానము చేయుచున్నచో, సః-ఆ యజమానుఁడు, పృష్ఠానామ్-పృష్ఠనామక స్తోత్రములయొక్క, తేజః-తేజస్సును, అవరున్ధే ఏవ-నిశ్చయముగ పొందుచున్నాఁడు.

తాత్పర్యము: నాకసదిష్టక లనుసవి పృష్ఠనామక స్తోత్రసంబంధి తేజో రూపములే. కావున నాకసదిష్టకోపధానము చేసిన యజమానుఁడు పృష్ఠనామక స్తోత్ర సంబంధి తేజస్సును నిశ్చయముగ పొందును.

5. అర్థము: పఞ్చ చోడాః-పంచసంఖ్యాకములైన చోడనామకేష్టకలను, ఉపదధాతి-ఉపధానము చేయవలెను. ఏతాః-ఈ ఉపధానము చేయఁబడిన ఇష్టకలు, అప్సరసః ఏవ-అప్సరసలుగానే, భూతాః-అయినవై, అముష్మిన్ లోకే-స్వర్గ లోకమునందు, ఏతమ్-ఈ ఉపధానము చేసిన యజమానుని, ఉపశేరే-సమీపమున శయ నించును. అథో-మఱియు, ఏతాః-అప్సరసలుగా అయిన ఈ యిష్టకలు, యజమానస్య-యజమాను నకు, తనూపానీః ఏవ-నిశ్చయముగ శరీర రక్షణ వరములు, భవేయుః-అగును.

తాత్పర్యము: చోడనామకములయిన అయిదు ఇష్టకలను ఉపధానము చేయవలెను. ఈ యుపధానము చేయఁబడిన ఇష్ట కలు అప్సరసలుగా అయి స్వర్గ లోకమునందు ఈ యజమానుని సమీపమున శయనించును. మఱియు అప్సరసలుగా అయిన ఈ యిష్టకలు యజమానుని శరీరపాలనలోనే ఆసక్తములై యుండును. "అయం పురో హరికేశః" ఇత్యాది మంత్రములను ఈ యిష్టకోపధానమునందు ఉపయోగించవలెను. ఈ మంత్రములు చతుర్థకాండస్థ చతుర్థ ప్రపాఠకగత తృతీయానువాకమునందుఁ గలవు. ఈ మంత్రము లన్నియు అచ్చటనే వ్యాఖ్యానింపఁబడినవి. ఈ "పఞ్చచోడా ఉపదధాతి" అను మంత్రము ఇష్టకోపధాన విధాయకము.

6. అర్థము: (యజమానః-యజమానుఁడు,) యమ్-ఏ పురుషుని, ద్విష్యాత్-ద్వేషించునో, (అధ్వర్యుః-అధ్వర్యుఁడు,) తమ్-ఆ ద్వేషింపఁబడిన పురుషుని, ఉపదధత్-ఇష్టకోపధానము చేయుచు, ధ్యాయేత్-ధ్యానము చేయ

వలెను. (తేన=ఆ ధ్యానముచేత,) ఏతాభ్యః ఏవ=అగ్ని సేనాన్యాదులయిన దేవతలవలననే, ఏనమ్=ఈ ద్వేషింపఁబడిన పురుషుని, ఆవృశ్చతి=అంతటను విచ్ఛిన్నునిగాఁ జేయుచున్నాఁడు. (అపిచ=మఱియు, సః=ఆ పురుషుఁడు) తాజగార్తిమ్=వెంటనే మరణమును, ఆర్ఛతి=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: యజమానుఁడు ద్వేషించిన పురుషుని ధ్యానించుచు అధ్వర్యుఁడు "అయం పురో హరికేశః" ఇత్యాది మంత్రములచే ఇష్టకోపధానము చేయవలెను. ఆ ధ్యానముచే అధ్వర్యుఁడు ఈ అగ్ని సేనాన్యాది దేవతలవలననే ఈ ద్వేష్యుఁడయిన పురుషుని విచ్ఛిన్నునిఁ జేయును. వెంటనే ఆ పురుషుఁడు మరణించును. ఇచట ఉపధాన కాలమునందు ధ్యానవిశేషము విధింపఁబడినది.

7. అర్థము: నాకసద్భ్యఃనాకసదిష్టకలకంటె, ఉత్తరాఃఉత్తరములుగా, ఉపదధాతి=పూర్వోక్తములయిన పంచచోడిష్టకలను ఉపధానము చేయవలెను. యథా=ఏ విధముగ, జాయామ్=భార్యను, ఆనీయ=తెచ్చి, గృహేషు=గృహములందు, విషాదయతి=ఉంచుచున్నాఁడో, తత్=ఆ పంచచోడిష్టకోపధానము నాకస దిష్టకలపైని చేయుట, తాదృగేవ=అటువంటిదే.

తాత్పర్యము: షష్ఠ మంత్రమునఁ జెప్పఁబడిన పంచచోడిష్టకోపధానము నాకసదిష్టకలపైని చేయవలెను. గృహస్థుఁడు భార్యను తీసికొని వచ్చి గృహమునందుంచుట వంటిదే నాకసదిష్టకలపైని పంచచోడిష్టకోపధానము. ఇచట నాకసదిష్టకలు గృహస్థానీయములు. పంచచోడిష్టకలు భార్యా స్థానీయములు అని భావము.

8. అర్థము: వశ్చాత్=పశ్చిమ దిక్కునందు, ప్రాచీనమ్=ప్రాగ్దిశ కభిముఖమైన దానినిగా, ఉత్తరామ్=చరమేష్టకను, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. తస్మాత్=ఆ కారణమువలన, పత్నీ=యజమానుని భార్య, పశ్చాత్=పశ్చిమ దిక్కునందు, ప్రాచీ=ప్రాఙ్ముఖియై, అన్వాస్తే=గార్హపత్యాగ్ని సమీపమున కూర్చొనుచున్నది.

తాత్పర్యము: "అయం పురో హరికేశః" ఇత్యాదులయిన ఇష్టకోపధానము లయిదింటిలో మూఁడవదైన "అయం వశ్చాద్విశ్వ వ్యచాః" అను మంత్రముచే, ఉపధేయమైన చరమేష్టకను పశ్చిమ దిక్కునందు ప్రాగ్దిగభిముఖమైన దానినిగా ఉపధానము చేయవలెను. ఆ కారణమువలన యజమానుని భార్య పశ్చిమ దిక్కునందు గార్హపత్యాగ్నికి సమీపమున తూర్పుదిక్కున కభిముఖముగా కూర్చొనుచున్నది.

9. అర్థము: స్వయమాతృణ్ణాం చ=స్వయమాతృణ్ణ అనెడి ఇష్టకను, వికర్ణిం చ=వికర్ణి యనెడి ఇష్టకను, ఉత్తమే=చివరివిగా, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. స్వయమాతృణ్ణా=స్వయమాతృణ్ణ అనెడి ఇష్టక, ప్రాణః వై=ప్రాణస్వరూపమే. వికర్ణి చ=వికర్ణీ నామకమైన ఇష్టకయు, ఆయుఃఆయుస్స్వరూపము. (లోకే=లోకమునందు, పురుషఃపురుషుఁడు,) ప్రాణం చ=శ్వాసరూప ప్రాణమును, ఆయుశ్చ=ఆయువును, ఉత్తమౌ ఏవ=ఉత్తమములైనవిగానే, ధత్తే=ధరించుచున్నాఁడు. తస్మాత్=ఆ కారణమువలన, ప్రాణశ్చ=ప్రాణమును, ఆయుః చ=ఆయువును, ప్రాణానామ్=ఇంద్రియములలో, ఉత్తమౌ=శ్రేష్ఠము లైనవి.

తాత్పర్యము: స్వతశ్ఛిద్రమైన ఇష్టక స్వయమాతృణ్ణేష్టక అని పూర్వము చెప్పఁబడినది. ఉత్తరపు టంచునందు విడిపోయి, యెడమ భాగమున కలసియుండిన కర్ణమువలె భాసించునట్టి ఇష్టక 'వికర్ణి' అను ఇష్టక. ఈ రెండు ఇష్టకలను "ఆయోస్త్వా పదనే సాదయామి" ఇత్యాది మంత్రముచే అన్ని యిష్టకలకు అవసానమునందు ఉపధానము చేయవలెను. స్వయమాతృణ్ణేష్టక ప్రాణ స్వరూప మైనది. వికర్ణిష్టక ఆయు స్స్వరూప మైనది. లోకము నందు మానవుఁడు ఇంద్రియములలో ప్రాణమును, ఆయువును ఉత్తమము లైనవానినిగా ధరించు చున్నాఁడుకదా! కావున శ్వాసరూపమైన ప్రాణము, ఆయువు సర్వేంద్రియములలో ప్రధానము లైనవి.

10. అర్థము: అన్యామ్=ఇతరమైన ఇష్టకను, ఉత్తరామ్=చివరిదిగా, నోపదధ్యాత్=ఉపధానము చేయరాదు. అన్యామిష్ట కామ్=ఇతరమైన ఇష్టకను, ఉత్తరామ్=చివరిదిగా, ఉపదధ్యాత్ యత్=ఉపధానము చేయునెడల, (సః=ఆ ఉపధానము చేసిన అధ్వర్యుడు,) పశూనాం చ=పశువులయొక్కయు, యజమానస్య చ=యజమానుని యొక్కయు, ప్రాణం చ=ప్రాణమును, ఆయుశ్చ=ఆయువును, అపి పధ్యాత్=ఆచ్ఛాదింపజేసినవాడగును. తస్మాత్=ఆ కారణమువలన, అన్యా ఇష్టకా=ఇతరేష్టక, ఉత్తరా=చివరిదిగా. నోపధేయా=ఉపధేయము కాదు.

తాత్పర్యము: పూర్వోక్తములయిన స్వయమాతృణ్ణేష్టకకు, వికర్ణిష్టకకును ఉపరి భాగమున మఱియొక ఇష్టకను ఉపధానము చేయరాదు. ఆ యిష్టకల కుపరిభాగమున మఱియొక ఇష్టకను ఉపధానము చేసినచో, స్వయమాతృణ్ణేష్టక ప్రాణస్వరూపము, వికర్ణిష్టక ఆయు స్స్వరూపము కనుక ఆ యుపధానము చేసిన యతడు పశువుల యొక్కయు, యజమానునియొక్కయు ప్రాణమును, ఆయువును ఆచ్ఛాదనము చేసినవాడగును. కావున ఇతరేష్టకను ఆ రెండు ఇష్టకల ఉపరిభాగమున ఉపధానము చేయరాదు. ఇతరేష్టకల ఉపరిభాగమున స్వయ మాతృణ్ణేష్టకను, వికర్ణిష్టకను కుపధానము చేసినవిధముగ ఈ యిష్టకాద్వయమున కుపరిభాగమున కూడ అన్యేష్టకోపధాన ప్రసక్తి రాదగా ఆ అన్యేష్టకోపధానము ఇచట నివారింపబడినది.

11. అర్థము: స్వయమాతృణ్ణామ్=స్వయమాతృణ్ణేష్టకను, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. స్వయమాతృణ్ణా=స్వయ మాతృణ్ణేష్టక, అసౌ వై=ద్యులోకస్వరూపమే, అయమ్=ఈ స్వయమాతృణ్ణేష్టకోపధానము చేసిన యజమా నుడు, అమూమేవ=ద్యులోకమునే, ఉపధత్తే=ఉపధానము చేసినవాడగుచున్నాడు.

తాత్పర్యము: స్వయమాతృణ్ణాఖ్యేష్టకను ఉపధానము చేయవలెను. స్వయమాతృణ్ణేష్టక దివిస్వరూపమే. కావున ద్యులోక స్వరూపమైన స్వయమాతృణ్ణేష్టకను ఉపధానము చేసిన యతడు దివినే ఉపధానము చేసినవాడగు చున్నాడు. స్వయమాతృణ్ణేష్టక యనగా స్వతశ్ఛిద్రము కల ఇష్టక యని పూర్వము చెప్పబడినది. అది ప్రథమ చితియందు భూమి రూపముగాను, మధ్యమ చితియందు అంతరిక్ష రూపముగాను స్తుతింపబడినది. ఆ స్వయమాతృణ్ణేష్టక ఇచట ద్యులోకరూపముగ స్తుతింపబడినది.

12. అర్థము: అశ్వమ్=గుఱ్ఱమును, ఉపఘ్రాపయతి=ఆఘ్రాణింపజేయవలెను. (ఏవం సతి=ఇట్లు కాగా,) ప్రాణమేవ=ప్రాణమునే, అస్యామ్=ఈ స్వయమాతృణ్ణేష్టకయందు, దధాతి=స్థాపించినవాడగుచున్నాడు. అథో=మఱియు, అశ్వః=గుఱ్ఱము, ప్రాజాపత్యః వై=ప్రజాపతి దేవతాకమే. (అతః=ఇందువలన,) ప్రజాపతినై వ=ప్రజాపతిచేతనే, అగ్నిం చినుతే=అగ్నిని చయనము చేసినవాడగుచున్నాడు.

తాత్పర్యము: అధ్వర్యుడు అశ్వముచేత స్వయమాతృణ్ణేష్టకను ఉపధానమునకుఁ బూర్వము ఆఘ్రాణింపజేయవలెను. అట్లు ఆఘ్రాణము చేయించి అనంతరము స్వయమాతృణ్ణేష్టకను ఉపధానము చేసిన యతడు స్వయమాతృ ణ్ణేష్టకయందు ప్రాణమును స్థాపించినవాడగును. (అశ్వము ప్రాణరూపముగ పూర్వము వర్ణింపబడినది.) మఱియు అశ్వము ప్రజాపతి దేవతాకమే కావున యజమానుడు ప్రజాపతిచేతనే అగ్నిని చయనము చేయిం చినవాడగును. అశ్వోపఘ్రాపణము ఇచట విధింపబడినది.

13. అర్థము: స్వయమాతృణ్ణా=స్వయమాతృణ్ణేష్టక, ప్రాణానామ్=ప్రాణములయొక్క, ఊర్ధ్వాయై=ఊర్ధ్వభాగమున విడు చుటకై (శ్వాసవాయువు పై భాగమున సంచరించుటకై), భవతి=అగుచున్నది. అథో=మఱియు, సువర్గస్య లోకస్య=స్వర్గలోకముయొక్క, అనుఖ్యాత్యై=అనుఖ్యాతికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: స్వయమాతృణ్ణేష్టక స్వతస్సిద్ధమైన ఛిద్రము (రంధ్రము) కలది కనుక ఆ యిష్టక నుపధానము చేయుట వలన శ్వాసరూప ప్రాణము లోపలినుండి పై భాగమునకువచ్చి సంచరించుటకు వీలగుచున్నది. మఱియు స్వర్గ లోకముయొక్క అనుఖ్యాతికొఱకుఁ గూడ సమర్థ మగుచున్నది. ఇచట స్వయమాతృణ్ణేష్టకయొక్క ఛిద్రము ప్రశంసించబడినది.

14. అర్థము: వికర్ణి యత్-వికర్ణి అను ఇష్టక యేది కలదో, ఏషా=ఇది, దేవానామ్-దేవతలయొక్క, విక్రాన్తిః వై-పరాక్రమరూపమే. వికర్ణిమ్-వికర్ణిష్టకను, ఉపదధాతి యత్-ఉపధానము చేయుచున్నచో, (సః=ఆ యజమానుడు,) దేవానామ్=దేవతలయొక్క, విక్రాన్తిమను=పరాక్రమము సమనరించి, విక్రమతే ఏవ=నిశ్చయముగ పరాక్రమించుచున్నాడు.

తాత్పర్యము: వికర్ణిష్టక యనునది దేవతల పరాక్రమ రూపమే. అట్టి దేవతల పరాక్రమరూపమైన వికర్ణిష్టక నుపధానము చేసిన యజమానుడు దేవతలవలె పరాక్రమవంతుడగును. ఇచట వికర్ణిష్టక ప్రశంసించబడినది.

15. అర్థము: ఉత్తరతః-అగ్నికి ఉత్తరభాగమున, (స్థిత్వా-ఉండి,) ఉపదధాతి=ఉపధానము చేయవలెను. తస్మాత్-ఆ కారణమువలన, ఉత్తరతః-ఉత్తర భాగమున, అగ్నేః ఉపచారః=అగ్ని సేవింపదగినవాడు.

తాత్పర్యము: ఉపచార మనగా సేవ. ఏ సేవలవిషయమై ప్రత్యేకముగ ప్రదేశవిశేషము విహితము కాలేదో, ఆ యుపచారములు నన్నిటిని, అనగా బ్రహ్మవరణాన్వాధాన జపాదులను యజమానుడు అగ్నికి ఉత్తరభాగముననుండి చేయవలెను. అటులనే ఏ యిష్టకల యుపధానమునకు దేశవిశేషము చెప్పబడలేదో, ఆ యిష్టకలను అగ్నికి ఉత్తరభాగముననుండి ఉపధానము చేయవలెను. ఇచట ఉత్తరాంవరూప దేశవిశేషము విధింపబడినది.

16. అర్థము: సమిద్ధ్యై-అగ్ని బాగుగ జ్వలించుటకై, వాయుమతీ=వాయుశబ్దోపేతమైన "ఆదస్య వాతో అనువాతి" అను ఋక్కు, భవతి-వినియోగింపదగిన దగుచున్నది.

తాత్పర్యము: అగ్ని బాగుగ జ్వలించుటకై పూర్వోక్తమైన ఇష్టకోపధానమునందు వాయుశబ్దోపేతమైన "ఆదస్య వాతో అనువాతి" అను ఋక్కును వినియోగించవలెను.

నప్తమానువాకము సమాప్తము.

## అథ పఞ్చమకాణ్డే తృతీయ ప్రపాఠకేఽష్టమోఽనువాకః ।

మూలము: [1]ఛన్దాగ్ంస్యుప దధాతి పశవో వై ఛన్దాగ్ంసి పశూనేవావ రున్ధే ఛన్దాగ్ంసి వై దేవానాం వామం పశవో వామమేవ పశూనవ రున్ధ ఏతాగ్ం హ వై యజ్ఞసేన శ్చైత్రియాయఁ శ్చితిం విదాం చకార తయా వై స పశూనవారున్ధ యదేతాముపదధాతి పశూనేవావ రున్ధే [2]గాయత్రీః పురస్తాదుప దధాతి తేజో వై గాయత్రీ తేజ ఏవ (౧)ముఖతో ధత్తే [3]మూర్ధన్వతీర్భవన్తి మూర్ధాన మేవైనగ్ం సమానానాం కరోతి [4]త్రిష్టుభ ఉప దధాతీన్ద్రియం వై త్రిష్టుగిన్ద్రియమేవ మధ్యతో ధత్తే [5]జగతీ రుప దధాతి జాగతా వై పశవః పశూనేవావ రున్ధే [6]ఒనుష్టుభ ఉప దధాతి ప్రాణా వా అనుష్టుప్ ప్రాణానాముత్పత్యై [7]బృహతీరుష్ణిహాః వక్ష్ణో రక్షరవక్ష్ణ ఇతి విషురూపాణి ఛన్దాగ్ంస్యుప దధాతి విషురూపా వై పశవః పశవః (౨)ఛన్దాగ్ంసి విషురూపానేవ పశూనవ రున్ధే [8]విషురూపమస్య గృహే దృశ్యతే యస్యైతా ఉపధీయన్తే య ఉ చైనా ఏవం వేదా[9]తిచ్ఛన్దసముప దధాత్యతి చ్ఛన్దా వై సర్వాణి ఛన్దాగ్ంసి సర్వేభిరేవైనం ఛన్దోభి శ్చినుతే వర్ష్మ వా ఏషా ఛన్దసాం యదతిచ్ఛన్దా యదతిచ్ఛన్దస ముపదధాతి వర్ష్మైవైనగ్ం సమానానాం కరోతి [10]ద్విపదా ఉప దధాతి ద్విపాద్యజమానః ప్రతిష్ఠిత్యై ॥ (౩) ॥

(తేజ ఏవ పశవః పశవో యజమాన ఏకం చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే తృతీయ ప్రపాఠకేఽష్టమోఽనువాకః ॥ ౮ ॥

## వేదార్థదీపిక

అవతారిక: సప్తమానువాకమువందు పంచచోడాదులయిన ఇష్టకలు చెప్పఁబడినవి. ఈ యష్టమానువాకమునందు ఛందోనామకములయిన ఇష్టకలు చెప్పఁబడుచున్నవి. ఏకదిష్టకోపధాన మంత్రములు "అగ్నిర్మూర్ధా దివః-కకుత్పతిః" ఇత్యాదికము చతుర్థకాండస్య చతుర్థ ప్రపాఠకగత చతుర్థానువాకమునఁ గలవు. ఆ మంత్రములు అచటనే వ్యాఖ్యాతములైనవి.

1. అర్థము: ఛన్దాగ్ంసి=ఛందోనామకములయిన ఇష్టకలను, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. పశవః=పశువులు, ఛన్దాంసి వై=ఛందోరూపములే. (అతః=ఈ కారణమువలన, అయమ్=ఈ ఉపధానము చేసిన యజమానుఁడు,) పశూన్=పశువులను, అవరున్ధే ఏవ=నిశ్చయముగ పొందుచున్నాఁడు. దేవానామ్=దేవతలకు, ఛన్దాంసి=ఛందస్సులు, వామమ్=పొందఁదగిన ధనరూపమైన, పశవః వై=పశువులే. (తత్=ఆ కారణము వలన,) వామం పశూనేవ=పొందఁదగిన ధనరూప పశువులనే, అవరున్ధే=పొందుచున్నాఁడు. చైత్రియాయణిః=చిత్రనామక పురుషుని వంశమునందు పుట్టినటువంటి, యజ్ఞసేనిః=యజ్ఞసేన నామక పురుషుఁడు, ఏతామ్=ఈ ఛందోనామకేష్టకలచే ప్రాప్తమైన, చితిమ్=చితిని, విదాంచకార హ వై=తెలిసికొనియుండెనఁట కదా: సః=ఆ యజ్ఞసేనుఁడు, తయా వై=ఆ చితిచేతనే, పశూన్=పశువులను, అవారున్ధ=పొందెను. ఏతామ్ ఈ ఛందోనామకేష్టకను, ఉపదధాతి యత్=ఉపధానము చేయుచున్నచో, పశూన్=పశువులను, అవరున్ధే ఏవ=నిశ్చయముగఁ పొందుచున్నాఁడు.

తాత్పర్యము: "అగ్నిర్మూర్ధా దివః" ఇత్యాది గాయత్ర్యాది ఛన్దోయుక్తములైన మంత్రములచే ఛందోనామకములయిన ఇష్టకలను ఉపధానము చేయవలెను. గాయత్ర్యాది ఛన్దోయుక్తములైన ఇష్టకలు కూడ ఛందోనామకములుగాఁ జెప్పఁబడుచున్నవి. ఛందస్సులు, పశుహేతువు లగుటచే ఛందోనామకేష్టకోపధానము చేసిన యజమానుఁడు నిశ్చయముగ పశువులను పొందును, మఱియు దేవతలకు ఛందస్సులే పొందఁదగిన ధనరూప పశువులు. కనుక ఇట్టి యజమానుఁడు పొందఁదగిన ధనరూప పశువులనే పొందును. మఱియు చిత్రనామక వంశీయుఁడైన యజ్ఞసేనుఁడను పురుషుడు ఈ ఛందోనామకేష్టకలచే పంపాదింపఁబడిన చితిని తెలిసికొనియుండెను, అతఁడు ఆ చితిచేతనే పశువులను పొందెను. ఈ విధముగఁ జేసిన యితర పురుషుఁడు కూడ పశువులను పొందును. "అగ్నిర్మూర్ధా" ఇత్యాది మంత్రములచే సాధ్యమైన ఉపధానము ఇచట విధింపఁబడినది.

2. అర్థము: గాయత్రీః=గాయత్రీచ్ఛన్దో నామకములయిన యిష్టకలను, పురస్తాత్=ప్రథమమున, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. గాయత్రీ=గాయత్రి, తేజః వై=తేజోరూపమే. (అతః=ఈ కారణమువలన, అయమ్=ఈ యజమానుఁడు,) ముఖతః=ముఖమునందు, తేజః ఏవ=తేజస్సునే, ధత్తే=ధరించుచున్నాఁడు.

తాత్పర్యము: "అగ్నిర్మూర్ధా" ఇత్యాదికములయిన మూఁడు మంత్రములు గాయత్రీచ్ఛన్దో యుక్తము లైనవి. ఈ గాయత్రీచ్ఛందో యుతములైన మూఁడు మంత్రములచే ఉపధేయములయిన ఇష్టకలు గాయత్రీష్టకలని చెప్పఁబడుచున్నవి. యజమానుఁడు ప్రథమమున ఈ గాయత్రీష్టకలను ఉపధానము చేయవలెను. గాయత్రి యనఁగా తేజస్సే. కావున ఇట్టి యజమానుఁడు ముఖమునందు తేజస్సునే ధరించును. [1]"అగ్నిర్మూర్ధా దివః.... జిన్వతి", [2]"త్వామగ్నే పుష్కరాత్....విశ్వస్య వాఘతః", [3]"అయమగ్నిః సహస్రిణః.... కవీ రయీణామ్" ఈ మూఁడు మంత్రములు గాయత్రీచ్ఛన్దో యుతములు. ఒకటవ మంత్రమున సామాన్యాకారముగఁ జెప్పఁబడిన ఛన్దోనామకేష్టకోపధానము ఈ మంత్రమున విశేషాకారముగ విహిత మైనది.

3. అర్థము: మూర్ధన్వతీః=ఈ పూర్వోక్త గాయత్రీష్టకలు మూర్ధన్వత్తులుగా, భవన్తి=అగుచున్నవి. (అతః=ఈ కారణము వలన, ఏతత్=ఈ గాయత్రీష్టకోపధానము,) ఏనమ్=ఈ యజమానుని, సమానానామ్=సోదరులలో, మూర్ధానమేవ=శిరస్సువలె ఉత్కృష్టునిగానే, కరోతి=చేయుచున్నది.

తాత్పర్యము: "అగ్నిర్మూర్ధా" అను గాయత్రీష్టకోపధాన మంత్రము 'మూర్ధన్' శబ్దమును కలిగియుండుటచే, ఈ మంత్ర ముచే ఉపధేయములయిన ఇష్టకలు మూర్ధన్యత్తు లనఁబడుచున్నవి. ఈ యిష్టకోపధానము యజమానుని శరీరావయవములలో శిరస్సువలె సాటివారిలో ఉత్కృష్టునిగాఁ జేయును. ఈ మంత్రములందలి 'మూర్ధన్' శబ్దముయొక్క తాత్పర్య మిచట చెప్పఁబడినది.

4. అర్థము: త్రిష్టుభఃఁ'త్రిష్టుప్' ఛన్దోనామకములైన యిష్టకలను, ఉపదధాతిఁఉపధానము చేయవలెను. త్రిష్టుక్ఁ త్రిష్టుప్ ఛన్దస్సు, ఇన్ద్రియం వై ఁఇంద్రియరూపమే. (అతఃఁఈ కారణమువలన, అయమ్ఁఈ యజమా నుఁడు,) మధ్యతఃఁశరీర మధ్యభాగమున, ఇన్ద్రియమేవఁఇంద్రియ సామర్థ్యమునే, ధత్తేఁధరించు చున్నాఁడు.

తాత్పర్యము: 'త్రిష్టుప్' ఛన్దో యుక్తములైన "భువో యజ్ఞస్య" ఇత్యాది మంత్రములచే ఉపధేయములైన ఇష్టకలు త్రిష్టుప్ నామకము లయిన ఇష్టక లనఁబడుచున్నవి. గాయత్రీష్టకోపధానానంతరము "భువో యజ్ఞస్య" ఇత్యాది మంత్ర త్రయమును వఠించుచు అధ్వర్యుఁడు త్రిష్టుభిష్టకలను ఉపధానముచేయవలెను. త్రిష్టుప్ ఛందస్సు ఇంద్రియ సామర్థ్య రూపమే కావున ఈ యిష్టకల నుపధానము చేసిన యజమానుఁడు శరీర మధ్యభాగమున నింద్రియసామర్థ్యమునే ధరించును. [1]భువోయజ్ఞస్య....చకృషే హవ్యవాహమ్", [2]"అబో ధ్యగ్నిఃసమిధా....నాకమచ్ఛ", [3]అవోచామ కవయే....రుక్మమురువ్యఞ్చమశ్రేత్"-ఈ మూఁడు మంత్రములు త్రిష్టుప్ ఛందోయుతములు. ఈ మంత్రత్రయముచే సాధ్యమయిన ఇష్టకోపధాన మిచట విహిత మైనది.

5. అర్థము: జగతీఃఁజగతీ నామకములయిన ఇష్టకలను, ఉపదధాతిఁఉపధానము చేయవలెను. పశవఃఁపశువులు, జాగతాఃవైఁజగతీచ్ఛందస్సుచే ప్రాప్యములే. (అతఃఁఈ కారణమువలన, అయమ్ఁఈ యజమానుఁడు,) పశూన్ఁపశువులను, అవరున్ధే ఏవఁనిశ్చయముగ పొందుచున్నాఁడు.

తాత్పర్యము: "జనస్య గోపాఃఁ" ఇత్యాది జగతీచ్ఛన్దో యుతములైన మంత్రములచే ఉపధేయములైన ఇష్టకలు జగతీష్టక లనఁబడుచున్నవి. పశువులు జగతీచ్ఛందస్సుచే పొందఁదగినవి. కావున జగతీష్టకోపధానము చేసిన యజమా నుఁడు నిశ్చయముగ పశువులను పొందును. [1]"జనస్య గోపాఃఁ....భరతేభ్యఃఁ శుచిఃఁ", [2]"త్వామగ్నే అఙ్గిరసఃఁ ....సహసస్పుత్రమఙ్గిరఃఁ", [3]"యజ్ఞస్య కేతుం ప్రథమం....యజథాయ సుక్రతుఃఁ"-ఈ మూఁడు మంత్రములు జగతీచ్ఛందో యుతములు. ఈ జగతీచ్ఛందో మంత్రములచే సాధ్యమయిన ఇష్టకోపధానము ఇచట విహిత మైనది.

6. అర్థము: అనుష్టుభఃఁ'అనుష్టుప్' నామకము లయిన యిష్టకలను, ఉపదధాతిఁఉపధానము చేయవలెను. అనుష్టుప్ఁ అనుష్టుప్ ఛన్దస్సు, ప్రాణాఃవైఁప్రాణములరూపమే. (అతఃఁఈ కారణమువలన,) యనుష్టుప్ఁఅనుష్టుప్ నామకేష్టకోపధానము, ప్రాణానామ్ఁప్రాణములయొక్క, ఊర్ధ్వాయైఁఊర్ధ్వసంచారముకొఱకు, భవతిఁ అగుచున్నది.

తాత్పర్యము: "త్వాం చిత్రశ్రవస్తమ హవన్తే" ఇత్యాదులయిన అనుష్టుప్ ఛన్దో యుతములైన మూఁడు మంత్రములచే ఉపధేయములయిన ఇష్టకలు అనుష్టుప్ ఇష్టక లనఁబడును. ఈ యనుష్టుప్ ఇష్టకలను "త్వాం చిత్రశ్రవస్తమ హవన్తే" ఇత్యాది మంత్ర త్రయముచే ఉపధానము చేయవలెను. అనుష్టుప్ ఛందస్సు ప్రాణరూపమే కావున, ఈ అనుష్టుభిష్టకోపధానము శరీరమునందలి ప్రాణ వాయువుల ఊర్ధ్వసంచారమునకు కారణ మగును. [1]"త్వాం చిత్రశ్రవస్తమహవన్తే....హవ్యాయ వోళవె", [2]"సఖాయఃసం వఃఁ....నప్త్రే సహస్వతే", [3]"సగ్ం సమిద్యవసే....వసూన్యాభరఁ"- ఈ మూఁడు మంత్రములు అనుష్టుప్ ఛన్దో యుతములు. ఈ మంత్రములచే సాధ్యమైన ఇష్టకోపధానము ఇచట విహిత మైనది.

7. అర్థము: బృహతీః=బృహతీనామకములు, ఉష్ణిహాః=ఉష్ణిక్ నామకములు, పఙ్క్తీః=పంక్తి నామకములు, అక్షరపఙ్క్తీః=అక్షరపంక్తి నామకములునైన, విషురూపాణి ఛన్దాంసి=విషురూప ఛందోనామకేష్టకలను, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. పశవః=గో మహిషాది పశువులు, విషురూపాః వై=పరస్పర విలక్షణరూపములు కలవియే. ఛన్దాంసి=బృహతీత్యాది ఛందస్సులు, పశవః=పశు హేతువు లగుటచే పశురూపములు. (అయమ్=బృహతీత్యాది నామకములయిన ఇష్టకలను ఉపధానము చేసిన ఈ యజమానుఁడు,) విషురూపాన్ పశూన్=పరస్పర విలక్షణ రూపములు కల బహు పశువులను, అవరున్ధే ఏవ=నిశ్చయముగ పొందుచున్నాఁడు.

తాత్పర్యము: బృహతీ, ఉష్ణిక్, పఙ్క్తి అక్షరపఙ్క్తి, అను ఛందస్సులలోని పాదములు విషమాక్షరములు కలిగియుండుటచే ఈ ఛందస్సులు విషురూపము అనఁబడుచున్నవి. పూర్వము చెప్పిన గాయత్ర్యాది చ్ఛందస్సులు సమానాక్షరపాదములు కలిగియుండుటచే అవి విషురూపములు కావు. బృహతీత్యాది ఛన్దో యుతములయిన మంత్రములచే ఉపధేయములైన ఇష్టకలు బృహతీష్టకలు, ఉష్ణిగిష్టకలు, పంక్తిష్టకలు, అక్షరపంక్తిష్టకలు అని వ్యవహరింపఁబడుచున్నవి. ఈ నాలుగు విధములైన బృహతీత్యాది నామకేష్టకలను ఉపధానము చేయవలెను. గో మహిషాది పశువులు పరస్పర విలక్షణ రూపములు కలవిగా నుండును కదా! పశు హేతువు లగుటచే ఛందస్సులు పశు రూపములు. కావున బృహతీత్యాది నామకేష్టకలను ఉపధానము చేసిన యజమానుఁడు విషురూపములైన బహువిధ పశువులను పొందును. "ఏనా వో అగ్నిమ్" ఇత్యాది మంత్రములు మూఁడు బృహతీ చ్ఛందో యుతములు. "అగ్నే వాజస్య" ఇత్యాది మంత్రములు మూఁడు ఉష్ణిక్ ఛన్దో యుతములు. "ఆ తే అగ్న ఇధీమహి" ఇత్యాది మంత్రములు మూఁడు 'పఙ్క్తి' చ్ఛందో యుతములు. "అగ్నే తమద్యాశ్వం న" ఇత్యాది మంత్రములు మూఁడు 'అక్షరపంక్తి చ్ఛందో యుతములు. ఈ నాలుగు విధములయిన ఛందస్సులతోఁ గూడిన మంత్రములచే సాధ్యమైన ఇష్టకోపధానము ఇచట విహిత మైనది.

8. అర్థము: యస్య=ఏ యజమానుని నిమిత్తము, ఏతాః=ఈ యిష్టకలు, ఉపధీయన్తే=ఉపధానము చేయఁబడుచున్నవో, చ=మఱియు, యః ఉ=ఏ యజమానుఁడైతే, ఏనాః=ఈ యిష్టకలను, ఏవమ్=ఈ పూర్వోక్తవిధముగ, వేద=తెలిసికొనుచున్నాఁడో, అస్య=ఈ యజమానునియొక్క, గృహే=గృహమునందు, విషురూపమ్=బహువిధ ధనము, దృశ్యతే=కనఁబడుచున్నది.

తాత్పర్యము: ఏ యజమానునికొఱకు ఈ యిష్టకలు ఉపధానము చేయఁబడుచున్నవో, ఏ యజమానుఁడు ఈ యిష్టకలను ఈ పూర్వోక్తవిధముగ తెలిసికొనునో, ఆ యుభయవిధ యజమానుల గృహములందు బహువిధ ధనము లభించును. ఇచట ఉపధానము, తద్వేదనము ప్రశంసింపఁబడినవి.

9. అర్థము: అతిచ్ఛన్దసమ్=అతిచ్ఛన్దో నామకమైన ఇష్టకము, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. సర్వాణి ఛన్దాంసి=గాయత్ర్యాది చ్ఛందస్సు లన్నియు, అతిచ్ఛన్దాః వై=అతిచ్ఛందో రూపములే. (అతః=ఈ కారణమువలన: అయమ్=అతిచ్ఛందో నామకేష్టకోపధానము చేసిన ఈ యజమానుఁడు,) సర్వేభిః ఏవ=అన్ని ఛందస్సుల చేతనే, ఏనమ్=ఈ యగ్నిని, చినుతే=చయనము చేసినవాఁడగుచున్నాఁడు. అతిచ్ఛన్దాః యత్=అతిచ్ఛందో నామకేష్టక యేది కలదో, ఏషా=ఇది, ఛన్దసామ్=గాయత్ర్యాది చ్ఛందోనామకేష్టకలకు, వర్ష్మ వై=శరీరము వంటిదే. అతిచ్ఛన్దసమ్=అతిచ్ఛందో నామకేష్టకను, ఉపదధాతి యత్=ఉపధానము చేయుచున్నచో, (ఏతత్=ఈ యుపధానము,) ఏనమ్=ఈ యజమానుని, సమానానామ్=యజమాన సమానులకు, వర్ష్మైవ=శరీర స్థానమునుగానే, కరోతి=చేయుచున్నది.

తాత్పర్యము: అధ్వర్యుఁడు అతిచ్ఛందో నామకమైన యిష్టకను "అగ్నిర్గ్ం హోతారమ్" ఇత్యాది మంత్రమును పఠించుచు ఉపధానము చేయవలెను. గాయత్ర్యాది సర్వచ్ఛందస్సులయొక్క అక్షరసంఖ్య అతిచ్ఛందస్సు అగుచుండుటచే సర్వచ్ఛందస్సులకు అతిచ్ఛందోరూపత్వ మేర్పడినది. మఱియు సర్వ చ్ఛందస్సులు అతిచ్ఛందస్సులో

అంతర్భూతము లగుటచే ఈ అతిచ్ఛందోనామకేష్టక గాయత్ర్యాది సర్వచ్ఛందోభిధేష్టకలకు శరీరమువంటిది. కావున అతిచ్ఛందో నామకేష్టకోపధానము చేసిన ఈ యజమానుని ఈ యుపధానము యజమాన సమానుల కందఱకు శరీర స్థానీయునిగాఁ జేయును.

10. అర్థము: ద్విపదాఃద్విపదా నామకము లయిన ఇష్టకలను, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. యజమానఃయజమానుఁడు, ద్విపాత్=రెండుపాదములు కలవాఁడు. ఏతత్=ఈ యుపధానము, ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: "అగ్నే త్వం నో అన్తమః" ఇత్యాది మంత్ర త్రయముచే ఉపధేయములయిన ఇష్టకలు ద్విపదేష్టక లనఁబడును. ఈ ద్విపదేష్టకలను "అగ్నే త్వం నో అన్తమః" ఇత్యాది మంత్రములను మూఁడింటిని పఠించుచు అధ్వర్యుఁడు ఉపధానము చేయవలెను. యజమానుఁడు రెండు పాదములు కలవాఁడు కావున, ఈ ద్విపదేష్టకోపధానము యజమానునియొక్క ప్రతిష్ఠ (దృఢమైనస్థితి) కొఱకు హేతు వగును. ఈ మంత్రము ద్విపదేష్టకోపధాన విధాయకము.

అష్టమానువాకము సమాప్తము.

## అథ వఞ్చమకాణ్డే తృతీయ ప్రపాఠకే నవమోఽనువాకః।

మూలము: [1]సర్వాభ్యో వై దేవతాభ్యోఽగ్ని శ్చీయతే యత్సయుజో నోపదధ్యాద్దేవతా అస్యాగ్నిం వృఞ్జీర న్యత్సయుజ ఉపదధాత్యాత్మనైవైనగ్ం సయుజం చినుతే నాగ్నినా వ్యృధ్యతేఽథో యథా పురుషః స్రావభిః సంతత ఏవ మేవైతాభిరగ్నిః సంతతో [2]ఽగ్నినా వై దేవాః సువర్గం లోకమాయన్తా అమూః కృత్తికా అభవన్యాసైతా ఉపధీయన్తే సువర్గమేవ (౧) లోకమేతి గచ్ఛతి ప్రకాశం చిత్రమేవ భవతి [3]మణ్డలేష్టకా ఉప దధాతీమే వై లోకా మణ్డలేష్టకా ఇమే ఖలు వై లోకా దేవపురా దేవపురా ఏవ ప్ర విశతి నాఽఽర్తిమార్ఛత్యగ్నిం చిక్యానో [4]విశ్వజ్యోతిష ఉప దధాతీమా నేవైతాభి ర్లోకాన్జ్యోతిష్మతః కురుతేఽథో ప్రాణానేవైతా యజమానస్య దాధ్రత్యేతా వై దేవతాః సువర్గ్యాస్తా ఏవాన్వారభ్య సువర్గం లోకమేతి ॥ (౨) ॥

(సువర్గమేవ తా ఏవ చత్వారి చ)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం వఞ్చమాష్టకే తృతీయ ప్రపాఠకే నవమోఽనువాకః ॥ ౯ ॥

## వేదార్థదీపిక

అవతారిక: అష్టమానువాకమువందు ఛందోనామకేష్టకోపధానము విహిత మైనది. ఈ నవమానువాకమునందు సయుజ్ఞామకేష్టకోపధానము చెప్పఁబడుచున్నది. ఏతదిష్టకోపధాన మంత్రము లన్నియు చతుర్థకాండస్థ చతుర్థ ప్రపాఠకగత పంచమానువాకము నందుఁ గలవు. ఆ మంత్రము లన్నియు ఆ యనువాకమువందే వ్యాఖ్యానింపఁబడినవి.

1. అర్థము: అగ్నిః=అగ్ని, సర్వాభ్యః దేవతాభ్యః=సర్వదేవతలకొఱకు, చీయతే వై=చయనము చేయఁబడుచున్నాఁడు కదా! సయుజః=సయుజ నామకేష్టకలను, నోపదధ్యాత్ యత్=ఉపధానము చేయనిచో, దేవతాః=ఇంద్రాగ్న్యాదిదేవతలు, అస్య=ఈ యజమానునియొక్క, అగ్నిమ్=అగ్నిని, వృఞ్జీరన్=పరిత్యజింతురు.

సయుజఃఁ=సయుజ నామకేష్టకలను, ఉపదధాతి యత్=ఉపధానము చేయుచున్నచో, (ఏషఃఁ=ఈ యజమానుఁడు,) ఆత్మనైవ=తనతోఁగూడనే, ఏనమ్=ఈ యగ్నిని, సయుజమ్=కూడినవానినిగా, చినుతే=చయనము చేయుచున్నవాఁ డగుచున్నాఁడు. (అయమ్=ఈ యజమానుఁడు,) అగ్నినా=అగ్నితో, న వ్యృధ్యతే=వియుక్తుఁ డగుటలేదు. అథో=మఱియు, యథా=ఏ విధముగ, పురుషఃఁ=పురుషుఁడు, స్రోవభిఃఁ=నన్ననినరములతో, సంతతఃఁ=శరీరమునం దంతటను వ్యాప్తుఁడై యుండునో, ఏవమ్=ఈ విధముగ, అగ్నిఃఁ=అగ్ని, ఏతాభిఃఁ=ఈ దేవతలతో, సంతతఃఁ=వ్యాప్తుఁడై యుండును.

తాత్పర్యము: అగ్ని సర్వదేవతలకొఱకు చయనము చేయఁబడుచున్నాఁడు కావున, సయుజ నామకము లయిన యిష్టకలను నుపధానము చేయనిచో ఇంద్రాగ్న్యాదేవతలు ఈ యగ్నిని త్యజింతురు. సయుజ నామకేష్టకల నుపధానము చేసినచో ఈ యుపధానము చేసిన యజమానుఁడు ఈ యగ్నిని తనతో కూడినవానినిగా చయనము చేసినవాఁ డగుచున్నాఁడు. అప్పు డీ యజమానుఁడు అగ్నితో వియుక్తుఁడు కాఁడు. మఱియు లోకమునందు పురుషుఁడు తన శరీరమునం దంతటను సన్ననినరములచే వ్యాప్తుఁడై యుండువిధమున ఈ యగ్ని సర్వదేవతలతోఁగూడియుండినవాఁ డగుచున్నాఁడు. సయుజ నామకేష్టకోపధాన విధికి ముందు తదుపధానావశ్యకత చెప్పఁబడినది.

2. అర్థము: పూర్వకాలే=పూర్వకాలమునందు, దేవాఃఁ=దేవతలు, అగ్నినా=ఈ యిష్టకలచే చితమైన అగ్నిచేత, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, ఆయన్ వై=పొందిరఁటఃఁ ఆఃఁ=ఆ యిష్టకలు, అమూఃఁ=ఈ (కనఁబడుచున్న), కృత్తికాఃఁ=కృత్తికలుగా, అభవన్=అయినవి. యస్య=ఏ యజమానుని నిమిత్తము, ఏతాఃఁ=ఈ యిష్టకలు, ఉపధీయన్తే=ఉపధానము చేయఁబడుచున్నవో, (సఃఁ=ఆ యజమానుఁడు,) ఇమమ్=ఈ, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, ఏతి=పొందుచున్నాఁడు. ప్రకాశమ్=ప్రకాశమును, గచ్ఛతి=పొందుచున్నాఁడు. (అస్య=ఇతనికి,) చిత్రమ్=విచిత్రమైన ఆభరణాదికము, భవత్యేవ=నిశ్చయముగ కలుగుచున్నది.

తాత్పర్యము: పూర్వము దేవతలు ఈ సుయజేష్టకలచే అగ్నిచయనము చేసి, ఆ యగ్నిచేత స్వర్గమును పొందిరఁటఃఁ ఆ యిష్టకలు ఆ దేవతలతోఁగూడ స్వర్గమునకు వెళ్ళి ఈ కనఁబడుచున్న కృత్తికలుగా అయినవి. కావున ఈ సుయజేష్టకోపధానముచేత ఈ యజమానుఁడు కూడ స్వర్గమును పొందును. ఈ యగ్నిచే ఈ యజమానుఁడు స్వర్గమునందు ప్రకాశమును పొందును. మఱియు నితనికి స్వర్గమునందు విచిత్రమయిన ఆభరణాదికము కూడ లభించును. అధ్వర్యుఁడు "అమ్బా దులా" ఇత్యాది సప్త మంత్రములచే సుయజేష్టకల నుపధానము చేయవలెనని ఈ మంత్రము ఇష్టకోపధానమును చెప్పుచున్నది.

3. అర్థము: మణ్డలేష్టకాఃఁ=మణ్డల నామకములయిన ఇష్టకలను (మూఁడింటిని), ఉపదధాతి=ఉపధానము చేయవలెను. మణ్డలేష్టకాఃఁ=మండలేష్టకలు, ఇమే లోకాఃఁ వై=ఈ మూఁడు లోకముల రూపములే. ఇమే లోకాఃఁ=ఈ మూఁడు లోకములు, దేవపురాఃఁ వై=దేవతల నగరములే. అగ్నిం చిక్యానఃఁ=అగ్నిచయనము చేయుచున్న యజమానుఁడు, దేవపురాఃఁ=దేవతల నగరములను, ప్రవిశతి=ప్రవేశించుచున్నాఁడు. ఆర్తిమ్=బాధను, నార్ఛతి=పొందుటలేదు.

తాత్పర్యము: మండల నామకములయిన ఇష్టకలను మూఁడింటిని ప్రథమ మధ్యమోత్తమ చితులయందు ఉపధానము చేయవలెను. మండలేష్టకలు ఈ ముల్లోకముల రూపములే. ఈ మూఁడు లోకములు దేవపురములే. కావున ఈ మండలేష్టకలచే అగ్నిచయనము చేసిన యజమానుఁడు దేవనగరములకే పోవును. అతఁడు దుఃఖమును పొందఁడు. ఈ మంత్రము మండలేష్టకోపధాన విధాయకము. [1]"పృథివ్యదపరమన్నేన విష్టా మనుష్యాస్తే", [2]"అధిద్యౌర న్తరిక్షమ్", [3]"ద్యౌరపరాజితాఽమృతేన" అను ఈ మూఁడు మంత్రములు మండలేష్టకోపధాన మంత్రములు.

4. అర్థము: విశ్వజ్యోతిషః-విశ్వజ్యోతిస్సు లనెడి ఇష్టకలను, ఉపదధాతి-ఉపధానము చేయవలెను. (అయమ్-ఈ యుపధానము చేసిన యజమానుఁడు) ఏతాభిరేవ-ఈ విశ్వజ్యోతిస్సు లనెడి ఇష్టకలచేతనే, ఇమాన్ లోకాన్-ఈ లోకములను, జ్యోతిష్మతః-ప్రకాశవంతములుగా, కురుతే-చేయుచున్నాఁడు. అథో-మఱియు, ఏతాః-ఈ యిష్టకలు, యజమానస్య-యజమానునియొక్క, ప్రాణాన్-ప్రాణములను, దాధృత్యేవ-నిశ్చయముగ దృఢముగఁజేయుచున్నవి. ఏతాః దేవతాః వై-ఈ మంత్రములందు ప్రతీయమాను లగుచున్న బృహస్పత్యాది దేవతలే, సువర్గ్యాః-స్వర్గయోగ్యులు. తాః అన్వారభ్యైవ-ఆ దేవతలనుపరించియే, (అయమ్-ఈ యజమానుఁడు,) సువర్గం లోకమ్-స్వర్గలోకమును, ఏతి-పొందుచున్నాఁడు.

తాత్పర్యము: చతుర్థకాండస్థ చతుర్థ ప్రపాఠకగత షష్ఠానువాకమునందలి "బృహస్పతిస్త్వా సాదయతు పృథివ్యాః పృష్ఠే జ్యోతిష్మతీం విశ్వసై్మ....పరమేష్ఠీ తేఽధిపతిః"- ఈ మంత్రములు విశ్వశబ్దోపేతము లయినవి. ఈ విశ్వశబ్దోపేతము లయిన మంత్రములచే ఉపధేయములైన ఇష్టకలకు విశ్వజ్యోతిస్సులని పేరు. అధ్వర్యుఁడు ఈ మంత్రములచే విశ్వజ్యోతిస్సు లనెడి ఇష్టకలను, ప్రథమ మధ్యమోత్తమ చితులందు ఉపధానము చేయవలెను. ఈ యుపధానమువలన యజమానుఁడు ఈ యిష్టకలచేతనే యీ లోకములను ప్రకాశవంతములుగాఁజేయును. మఱియు ఈ యిష్టకలు యజమానునియొక్క ప్రాణములను దృఢములుగాఁజేయును. ఈ మంత్రములయందు ప్రతీయమానులగుచున్న బృహస్పత్యాదిదేవతలు స్వర్గయోగ్యులు. ఆ దేవతల ననుసరించియే ఈ యజమానుఁడు స్వర్గమును పొందును. 'దాధృతి' అను క్రియాపదము వైదికము. "డుధాఞ్-ధారణ పోషణయోః" అను ధాతువునకు ప్రేరణార్థమునందు ధారయతి, ధారయన్తి అను ప్రథమైకవచన బహువచనాంత రూపము లుండును.

నవమానువాకము సమాప్తము.

---

## అథ పఞ్చమకాణ్డే తృతీయ ప్రపాఠకే దశమోఽనువాకః।

మూలము: [1]వృష్టిసనీరుప దధాతి వృష్టిమేవావ రున్ధే [2]యదేకధోప దధ్యాదేకమ్మృతుం [1]వర్షేదనుపరిహారగ్ం సాదయతి తస్మాత్పర్వా నృతూన్వర్షతి [3]పురోవాతసనీ రసిత్యాహైతద్వై వృష్ట్యై రూపగ్ం రూపేణైవ వృష్టిమవ రున్ధే [4]సంయానీభిర్వై దేవా ఇమాంల్లోకా న్త్సమయు స్తత్సంయానీనాగ్ం సంయానిత్వం యత్సంయానీరుప దధాతి యథాఽప్సు నావా సంయాత్యేవమ్ (౧) ఏవైతాభిర్యజమాన ఇమాంల్లోకాన్త్సం యాతి [5]ప్లవో వా ఏషోఽగ్నే ర్యత్సంయానీ ర్యత్సంయానీరువ దధాతి ప్లవమేవైత మగ్నయ ఉపదధాత్యుత యస్యైతా సూవహితాస్యాపోఽగ్నిగ్ం హరన్త్యహృత ఏవాస్యాగ్ని [7]రాదిత్యేష్టకా ఉప దధాత్యాదిత్యా వా ఏతం భూత్యై ప్రతి నుదన్తే యోఽలం భూత్యై సన్భృతిం న ప్రాప్నోత్యాదిత్యాః (౨) ఏవైనం భూతిం గమయన్త్యసౌ వా ఏత స్యాఽఽదిత్యో రుచమాదత్తే యోఽగ్నిం చిత్వా న రోచతే యదాదిత్యేష్టకా ఉపదధాత్యసావేవాస్మి న్నాదిత్యో రుచం దధాతి యథాఽసౌ దేవానాగ్ం రోచత ఏవమేవైష మనుష్యాణాగ్ం రోచతే [8]ఘృతేష్టకా ఉప దధాత్యేతద్వా అగ్నేః ప్రియం ధామ యద్ఘృతం ప్రియేణైవైనం ధామ్నా సమర్ధయతి (౩)అథో తేజసాఽ[9]ను పరిహారగ్ం సాదయత్యపరివర్గ మేవాస్మిన్తేజో దధాతి [10]ప్రజాపతి ర్గ్ని మచినుత స యశసా వ్యార్ధ్యత స ఏతా యశోదా అపశ్యత్తా ఉపాధత్త తాభిర్వై స యశ ఆత్మన్నధత్త యద్యశోదా ఉపదధాతి యశ ఏవ తాభిర్యజ

మాన ఆత్మన్ధత్తే [11]పళ్ళోప దధాతి పాఙ్క్తాఃపురుషో యావానేవ పురుష స్తస్మిన్యశో దధాతి ॥ (౪) ॥

(ఏవం ప్రాప్నోత్యాదిత్యా అర్ధయత్యేకాన్నపళ్ళాశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పళ్ళమాష్టకే తృతీయ ప్రపాఠకే దశమోఽనువాకః ॥ ౧౦ ॥

## వేదార్థదీపిక

అవతారికః నవమానువాకమునందు నయుజాదీష్టకోపధానము చెప్పఁబడినది. ఈ దశమానువాకమువందు వృష్టినన్యాదీష్టకోపధానము చెప్పఁబడుచున్నది. చతుర్థకాండస్థ చతుర్థ ప్రపాఠకగత షష్ఠానువాకమునందలి "పురోవాతవనిః" ఇత్యాది మంత్రము లందే ఈ వృష్టినవి నామకేష్టకోపధానము చేయవలెను. "పురోవాతసనిః" ఇత్యాది మంత్రములు ఆ యనువాకమునందే వ్యాఖ్యానింపఁబడినవి.

1. అర్థముః వృష్టినీనీఃవృష్టినని నామకములైన ఇష్టకలను, ఉపదధాతిఁఉపధానము చేయవలెను. (తేన=ఆ యుపధానముచేత, యజమానఃయజమానుఁడు,) వృష్టిమ్=వర్షమును, అవరున్ధే ఏవ=నిశ్చయముగ పొందుచున్నాఁడు.

తాత్పర్యముః వృష్టినినిశబ్ద యుక్తములైన మంత్రములచే ఉపధేయములయిన ఇష్టకలు వృష్టిసమ లనఁబడుచున్నవి. "పురోవాతసనిః" ఇత్యాదిమంత్రములచే వృషినని నామకములైన యిష్టకల నుపధానము చేయవలెను. ఈ యుపధానము చేసిన యజమానుఁడు వర్షమును పొందును. ఇది వృష్టినినీష్టకోపధాన విధాయక మంత్రము.

2. అర్థముః ఏకధాఁఒక ప్రయత్నముతో, ఉపదధ్యాత్ యత్=వృష్టినినీష్టకల నుపధానము చేయుచో, ఏకం ఋతుమ్=ఒక ఋతువును గూర్చి, వర్షేత్=వర్షించును. (అతఃఈ కారణమువలన,) అనుపరిహారమ్=అనుక్రమముగ అంతటను ఒక్కొక్క ఇష్టకను గ్రహించి, సాదయతిఁఉంచవలెను. తస్మాత్=ఏకైకేష్టకను గ్రహించి వరుసగా నుపధానము చేయుటవలన, సర్వాన్ ఋతూన్=అన్ని ఋతువులను గూర్చి, వర్షతిఁవర్షించును.

తాత్పర్యముః వృషినినీష్టకల నన్నిటిని ఒకే పర్యాయము ఉపధానము చేసినచో ఒక్క ఋతువునందు వర్షము కురియును. అట్లు కాకుండఁగ ఒక్కొక్క యిష్టకను హస్తమునందుంచుకొని చయన క్షేత్రమును ప్రదక్షిణము చేసి ఉపధానము చేయవలెను. ఈ విధముగ అనుక్రమముగ ఉపధానము చేసినచో అన్ని ఋతువులయందు వర్షము కురియును. ఏక ప్రయత్నోపధానమును వారించుటకు అనుక్రమముగ ఇష్టకను గ్రహించి ఉపధానము చేయవలెనని యీ మంత్రము చెప్పినది. 'పరిహారమ్'. పరి ఇత్యుపసర్గపూర్వక "హృఞ్" హరణే, అను ధాతువునకు 'ణముల్' ప్రత్యయము చేయఁగా పరిహారమ్ అను రూప మేర్పడినది. పరితఃహృత్వా హృత్వా పరిహారమ్. అంతటను గ్రహించి గ్రహించి అని యర్థము.

3. అర్థముః 'పురోవాతసనిరసి' ఇతి ఆహ='పురోవాతసనిః' అని మంత్రము చెప్పినది. వృష్ట్యై=వర్షమునకు, (షష్ఠ్యర్థే చతుర్థీ విభక్తిఃఁ) ఏతత్ వై=ఇదియే, రూపమ్=రూపము (యజమానఃయజమానుఁడు,) రూపేణైవ=వృష్టి రూపముచేతనే, వృష్టిమ్=వర్షమును, అవరున్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: ఈ యుపధాననుంత్రము పురోవాతసని అని చెప్పినది. పురోవాతం సనోతి–దదాతీతి, పురోవాతసనిః అను వ్యుత్పత్తిచే ముందు వాయువు నిచ్చునది అని యర్థము. వర్షము కురియుటకు ముందుగా గాలి వీచును. కమక వర్షమునకు పురోవాతము రూప మైనది. కావున మొదట గాలి వీచి పిమ్మట వర్షము కురియు ననునర్థము సిద్ధించినది. ఏతదుపధానముచే యజమానుఁ డట్టి వర్షమును పొందునని భావము. మంత్రము నందలి పురోవాత శబ్ద తాత్పర్య మిచట వివరింపఁబడినది.

4. అర్థము: సంయానీభిః–సంయానీ నామకములయిన యిష్టకలచేత, దేవాః–దేవతలు, ఇమాన్ లోకాన్–ఈ లోకములను, సమయుః–బాగుగ పొందిరి. తత్–ఆ కారణమువలన, సంయానీనామ్–సంయానీష్టకలకు, సంయానిత్వమ్–సంయాని అను పేరు, సిద్ధ్యతి–సిద్ధించుచున్నది. సంయానీః–సంయానీ నామకేష్టలను, ఉపదధాతి యత్–ఉపధానము చేయుచున్నచో, యథా–ఏ విధముగ, అప్సు–ఉదకములందు, నావా–నౌకచేత, సంయాతి–తీరమునకుఁ బోవుచున్నాఁడో, ఏవమేవ–ఈ విధముగనే, యజమానః–యజమానుఁడు, ఏతాభిః–ఈ సంయానీష్టకలచే, ఇమాన్ లోకాన్–ఈ లోకములను, సంయాతి–బాగుగ పొందుచున్నాఁడు.

తాత్పర్యము: యానీ శబ్దోపేతములయిన మంత్రములచే ఉపధేయములయిన యిష్టకలకు సంయానీ నామ మేర్పడినది. సమక్ష్య యాన్తి లోకాన్ అభిధితి సంయాన్యః అని సంయానీశబ్దవ్యుత్పత్తి. ఈ యిష్టకలచే లోకములను బాగుగ పొందుచున్నారని వ్యుత్పత్త్యర్థము. అందువలన ఈ యిష్టకలకు సంయాని అను పేరు ఏర్పడినది. మానవుఁడు నద్యాది జలములందు నావచే అవ్వలి ఒడ్డును పొందు విధముగ ఈ సంయానీష్టకల నుపధానము చేసిన యజమానుఁడు ఆ యిష్టకలచే ఈ లోకములను బాగుగ పొందుచున్నాఁడు. 'సమ్' ఇత్యుపసర్గ పూర్వక 'యా'–ప్రాపణే అను ధాతువునుండి సంయానీ శబ్ద మేర్పడినది. "అగ్నేర్వాన్యసి" ఇత్యాదులు ఏతదిష్టకోపధాన మంత్రములు. ఈ మంత్రములందు యానీ శబ్దము కలదు.

5. అర్థము: సంయానీః యత్–సంయానీ నామకేష్టక యేది కలదో, ఏషః–ఇది, అగ్నేః–అగ్నికి, ప్లవః వై–తెప్ప వంటిదే. సంయానీః–సంయానీష్టకలను, ఉపదధాతి యత్–ఉపధానము చేయుచున్నచో, ఏషః–ఈ యజమానుఁడు, అగ్నయే–అగ్నికొఱకు, ఏతం ప్లవమేవ–ఈ తెప్పనే, ఉపదధాతి–ఉపధానము చేయు చున్నవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: సంయాని నామకేష్టక అగ్నికి (తెప్పవంటిది కనుక,) తెప్పయే. కావున సంయానీష్టకోపధానము చేసిన యజ మానుఁడు అగ్నికి తెప్పనే ఉపధానము చేసినవాఁ డగును. చీయమానమైన అగ్ని సముద్రమునకు సంయా నీష్టకా సమూహము తెప్పవంటిదని సంయానీష్టక పూర్వ మంత్రమున నావరూపమున వర్ణింపఁబడఁగా ఈ మంత్రమున ప్లవ (తెప్ప) రూపమున ప్రశంసింపఁబడినది.

6. అర్థము: ఉత–మఱియు, ఏతాసు–ఈ సంయానీష్టకలు, ఉపహితాసు సత్సు–ఉపధానము చేయఁబడిన వగుచుండఁగా, ఆపః–ఉదకములు, అగ్నిమ్–అగ్నిని, హరన్తి చేత్–హరించుచున్నచో, అస్య–ఈ యుపధానము చేసిన యజమానునియొక్క, అగ్నిః–అగ్ని, అహృతః ఏవ–అపహరింపఁబడనిదియే, భవతి–అగుచున్నది.

తాత్పర్యము: సంయానీష్టకోపధానానంతరము బహుళవృష్టి సంపాదిత ప్రవాహముచేత చీయమానాగ్ని ఒకవేళ అపహృత మైనను (కొట్టుకొనిపోఁబడినను) ఈ యజమానునియొక్క అగ్ని అపహృతము కానిదియే యని యర్థము. సంయానీష్టకోపధానము ఇచట ప్రకారాంతరముగ ప్రశంసింపఁబడినది.

7. అర్థము: ఆదిత్యేష్టకాః–ఆదిత్యేష్టకలను, ఉపదధాతి–ఉపధానము చేయవలెను. ఆదిత్యాః వై–ఆదిత్యులే, ఏతమ్–ఈ ఆదిత్యేష్టకోపధానము చేసిన యజమానుని, భూత్యై–ఐశ్వర్యముకొఱకు, ప్రతినుదన్తే–ప్రేరణ చేయు చున్నారు. యః–ఏ యజమానుఁడు, భూత్యై–ఐశ్వర్యముకొఱకు, అలం సన్–సమర్థుఁడగుచు, భూతిమ్–

ఐశ్వర్యమును, న ప్రాప్నోతి=పొందుట లేదో, ఆదిత్యాః ఏవ=ఆదిత్య దేవతలే, ఏనమ్=ఈ యజమానుని, భూతిమ్=ఐశ్వర్యమును, గమయన్తి=పొందించుచున్నారు. యః=ఏ యజమానుఁడు, అగ్నిమ్=అగ్నిని, చిత్వా=చయనము చేసి, న రోచతే=మనుష్యుల కిష్టుఁ డగుట లేదో, ఏతస్య=ఈ యజమానునియొక్క, రుచమ్=ప్రీతిని, అసౌ ఆదిత్యః వై=ఈ ఆదిత్య దేవుఁడే, ఆదత్తే=తీసికొనుచున్నాఁడు. ఆదిత్యేష్టకాః=ఆదిత్యేష్టకలను, ఉపదధాతి యత్=ఉపధానము చేయుచున్నచో, అసౌ ఆదిత్యః ఏవ=ఈ యాదిత్యుఁడే, అస్మిన్=ఈ ఆదిత్యేష్టకల నుపధానము చేసిన యజమానునియందు, రుచమ్=ప్రీతిని, దధాతి=స్థాపించుచున్నాఁడు. అసౌ=ఈ యజమానుఁడు, యథా=ఏ విధముగ, దేవానామ్=దేవతలకు, రోచతే=ఇష్టుఁ డగుచున్నాఁడో, ఏవమేవ=ఈ విధముగనే, ఏషః=ఈ యజమానుఁడు, మనుష్యాణామ్=మనుష్యులకు, రోచతే=ఇష్టుఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు యజమానుని నిమిత్తము "సలిలాయ త్వా" ఇత్యాది మంత్రములచే ఆదిత్యేష్టకలను ఎనిమిదింటిని ఉపధానము చేయవలెను. ఆదిత్య దేవతలే ఈ యజమానుని ఐశ్వర్యముకొఱకు ప్రేరణ చేయుచున్నారు. ఏ యజమానుఁడు ఐశ్వర్యముకొఱకు రాజామాత్యాది పుత్రుఁడుగా సమర్థుఁడైనను ఐశ్వర్యము నొందుట లేదో, ఆదిత్యులే ఈ యజమానునకు ఐశ్వర్యమును కలుగఁజేయుదురు. అగ్నిచయనము చేసియు మనుష్యులకు ప్రీతిపాత్రుఁడు కాని యజమానునియొక్క ప్రీతిని ఈ యాదిత్యుఁడే తీసికొనుచున్నాఁడు. ఆదిత్యేష్టకలను ఉపధానము చేసినచో ఈ యాదిత్యుఁడే ఈ యజమానునియందు ప్రీతిని స్థాపించుచున్నాఁడు. అప్పుడు ఈ యజమానుఁడు దేవతలకు ప్రీతిపాత్రుఁడైన విధముగ మనుష్యులకుఁ గూడ ప్రీతిపాత్రుఁ డగును. ఈ మంత్రము ఆదిత్యేష్టకోపధాన విధాయకము. "సలిలాయ త్వేత్యష్టావాదిత్యేష్టకాః" అను కల్పసూత్రము ననుసరించి ఎనిమిది ఆదిత్యేష్టకల నుపధానము చేయవలెనని వ్రాయఁబడినది.

8. అర్థము: ఘృతేష్టకాః=ఘృతనామకేష్టకలను, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. యత్ ఘృతమ్=ఆజ్యమేదికలదో, ఏతత్=ఈ యాజ్యము, అగ్నేః=అగ్నికి, ప్రియం ధామ=ఇష్టమైన ద్రవ్యము. (అసౌ=ఈ ఘృతేష్టకోపధానము చేసిన యజమానుఁడు,) ఏనమ్=ఈ యగ్నిని, ప్రియేణ ధామ్నా=ప్రియమైన ద్రవ్యముచే, సమర్ధయతి=సమృద్ధునిగాఁ జేయుచున్నాఁడు. అథో=మఱియు, తేజసా=తేజస్సుతో, (యుక్తః భవతి=కూడినవాఁ డగుచున్నాఁడు).

తాత్పర్యము: నేతిముద్దలే ఘృతేష్టక లనఁబడును. అట్టి ఘృతేష్టకల నైదింటిని ఉపధానము చేయవలెను. నేయి అగ్నికి ఇష్టమైన స్థానము. అప్పుడు ఈ ఘృతేష్టకోపధానము చేసిన యజమానుఁడు ఈ యగ్నిని ప్రియమైన స్థానముచే సమృద్ధునిగాఁ జేసినవాఁ డగుచున్నాఁడు. మఱియు ఆ యగ్ని తేజోయుక్తుఁ డగును. ఋచే త్వా రుచే త్వా" ఇత్యాదులు ఘృతేష్టకోపధాన మంత్రములు. "పళ్భి ఘృతేష్టకాః" అని కల్పసూత్రము.

9. అర్థము: అనువరిహారమ్=అనుక్రమముగ అంతటను ఒక్కొక్క ఇష్టకను హస్తమునందు గ్రహించి, సాదయతి=ఘృతేష్టకలను ఉపధానము చేయవలెను. (తదా=అప్పుడు, అగ్నిః=అగ్ని) అస్మిన్=ఈ యజమానునియందు, తేజః=తేజస్సును, అపరిపర్వమేవ=ఎచ్చటను వర్జింపకయే, దధాతి=స్థాపించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: వృష్టిసనీష్టకల నుపధానము చేసిన విధముగనే ఒక్కొక్క యిష్టకను హస్తమునందు గ్రహించి చయనక్షేత్రమును ప్రదక్షిణము చేసి ఉపధానము చేయవలెను. ఇట్లు చేసిన యజమానునియందు అగ్ని ఎచ్చటను విడువకుండఁగనే తేజస్సును స్థాపించును.

10. అర్థము: ప్రజావతిః=ప్రజావతి, అగ్నిమ్ అచినుత=అగ్నిచయనము చేసెను. సః=ఆ ప్రజావతి, యశసా=కీర్తిచేత, వ్యార్ధ్యత=వియుక్తుఁ డయ్యెను. సః=ఆ ప్రజావతి, ఏతాః=ఈ, యశోదాః=యశోదనామకేష్టలను, అపశ్యత్=చూచెను. తాః=ఆ యశోదేష్టకలను, ఉపాధత్త=ఉపధానము చేసెను. తాభిః వై=ఆ యశోదేష్టకలచేతనే,

సః=ఆ ప్రజాపతి, ఆత్మన్=తనయందు, యశః=కీర్తిని, అధత్త=ధరించెను. యశోదాః=యశోదేష్టకలను, ఉపదధాతి యత్=ఉపధానము చేయుచున్నచో, యజమానః=యజమానుఁడు, ఆత్మన్=తనయందు, యశః=కీర్తిని, ధత్తేఏవ=నిశ్చయముగ ధరించుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వము ప్రజాపతి అగ్నిని చయనము చేసియు యశోదేష్టకోపధానము చేయకుండుటచే యశోవిహీనుఁ డయ్యెను. అప్పుడు ప్రజాపతి ఈ యశోదేష్టకలను కనుఁగొనెను. యశఃదదతీతి- యశోదాఃయశస్సు నిచ్చునట్టివి. అతఁ డిట్టి యశఃప్రదములైన అయిదు ఇష్టకల నుపధానము చేసెను. అప్పు డతఁడు కీర్తి మంతుఁ డయ్యెను. కావున యశోదేష్టకలను "యశోదాం త్వా" ఇత్యాది మంత్రములచే ఉపధానము చేసిన యజమానుఁడు కీర్తిమంతుఁ డగును.

11. అర్థము: వఞ్చ=అయిదు ఇష్టకలను, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. పురుషః=పురుషుఁడు పాఙ్క్తఃహస్త పాద శిరస్సు లనెడి పంచావయవములచే పంచత్వ సంఖ్య కలవాఁ డగుచున్నాఁడు. పురుషఃపురుషుఁడు, యావానేవ=ఎంత సంఖ్య కలవాఁడో, తస్మిన్=దానియందు, యశఃయశస్సును, దధాతి=స్థాపించు చున్నాఁడు.

తాత్పర్యము: అయిదు యశోదేష్టకల నుపధానము చేయవలెను. పురుషుఁడు హస్త పాద శిరస్సు లనెడి పంచావయవములు కలవాఁ డగుటచే పంచత్వ సంఖ్య కలవాఁడు (పాఙ్క్తుఁడు) అగుచున్నాఁడు. కావున యజమానుఁడు సంపూర్ణముగ యశోవంతుఁ డగును. ఈ మంత్రము ఇష్టకాగత సంఖ్యా విధాయకము.

దశమానువాకము సమాప్తము.

— — —

## అథ పఞ్చమకాణ్డే తృతీయ ప్రపాఠక ఏకాదశోఽనువాకః ।

మూలము: [1]దేవాసురాః సంయత్తా ఆసన్కనీయాగ్ంసో దేవా ఆస న్యూయాగ్ంసోఽసురాస్తే దేవా ఏతా ఇష్టకా అపశ్యన్తా ఉపాదధత భూయస్కృదసిత్యేవ భూయాగ్ంసోఽభవ న్యనస్పతిభి రోషధీభి ర్వరివస్కృదసితీమా మజయ న్ప్రాచ్యసితి ప్రాచీం దిశమజయ న్ప్రార్ధ్యాఽసిత్యమూ మజయ న్నన్తరిక్షసదస్యన్తరిక్షే సిదేత్యన్తరిక్ష మజయ న్తతో దేవా అభవన్ (౧)పరాఽసురా యస్మైతా ఉపధీయన్తే భూయానేవ భవత్యభీమాంల్లోకా న్జయతి భవత్యాత్మనా పరాఽస్య భ్రాతృవ్యో భవ[2]త్యప్సుషదసి శ్యేనసదసిత్యాహైతద్వా అగ్నే రూపగ్ం రూపేణైవాగ్నిమవ రున్ధే [3]పృథి వ్యాస్త్వా ద్రవిణే సాదయామీత్యాహేమా నేవైతాభి ర్లోకాన్ద్రవిణావతః కురుత [4]అయుష్యా ఉప దధాత్యాయురేవ (౨)అస్మిన్దధాత్యగ్నే యత్తే పరగ్ం హృన్నామేత్యాహైతద్వా అగ్నేః ప్రియం ధామ ప్రియమేవాస్య ధామోపాఽఽప్నోతి [5]తావేహి సగ్ంరభావహా ఇత్యాహ వ్యైవైనేన పరిధత్తే [6]పాఞ్చజన్యేష్వప్యేధ్యగ్న ఇత్యాహైష వా అగ్నిః పాఞ్చజన్యో యః పఞ్చచితిక స్తస్మాదేవ మాహ[7]ర్తవ్యా ఉప దధాత్యేతద్వా ఋతూనాం ప్రియం ధామ యదృతవ్యా ఋతూనామేవ ప్రియం ధామవ రున్ధే సుమేక ఇత్యాహ సంవత్సరో వై సుమేకః సంవత్సర స్యైవ ప్రియం ధామోపాఽఽప్నోతి ॥ (౩) ॥

(అభవ న్నాయురేవర్తవ్యా ఉప షడ్వింశతిశ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే తృతీయ ప్రపాఠక ఏకాదశోఽనువాకః ॥ ౧౧ ॥

## వేదార్థదీపిక

అవతారిక: దశమానువాకమునందు వృష్టినసీష్టకోపధానము, సంయాసీష్టకోపధానము, ఘృతేష్టకోపధానము, ఆదిత్యేష్టకోపధానము, యశోదేష్టకోపధానమును చెప్పఁబడినవి. ఈ యేకాదశానువాకమునందు భూయస్కృదాదీష్టకా షట్కముయొక్క యుపధానము చెప్పఁబడుచున్నది. ఏతదిష్టకోపధాన మంత్రములు "భూయస్కృదసి" ఇత్యాదులు చతుర్థకాండస్థ చతుర్థ ప్రపాఠకగత నప్తమానువాకమునందుఁ గలవు. ఆ మంత్రములు అచటనే వ్యాఖ్యానింపఁబడినవి.

1. అర్థము: (పురా-పూర్వము,) దేవాసురాఃదేవతలు, అసురులు, సంయత్తాఃయుద్ధమునకు సంసిద్ధులు, ఆసన్=అయిరి. దేవాఃదేవతలు. కనీయాంసఃపురుషసంఖ్యచేతను, ద్రవ్యసంఖ్యచేతను, అల్పులుగా, ఆసన్ఉండిరి. అసురాఃఆసురులు, భూయాంసఃఅధికులుగా, ఆసన్ఉండిరి. తే దేవాఃఆ దేవతలు, ఏతాఃఇష్టకాఃఈ భూయస్కృదిష్టకలను, "భూయస్కృదసి" తి ఏవ'భూయస్కృదసి' అను ప్రథమ మంత్రము చేతనే, ఉపాదధత-ఉపధానము చేసిరి. వనస్పతిభిఃవనస్పతులచేతను, ఓషధీభిఃఓషధులచేతను, భూయాంసఃఅధికులు, అభవన్=అయిరి. "వరివస్కృదసి" ఇతి"వరివస్కృదసి" అను మంత్రముచేత, (ఉపధాయ=ఇష్టకల నుపధానముచేసి,) ఇమామ్ఈ భూమిని, అజయన్జయించిరి. "ప్రాచ్యసి" ఇతి'ప్రాచ్యసి' అను మంత్రముచేత, (ఉపధాయ=ఇష్టకోపధానము చేసి,) ప్రాచీం దిశమ్తూర్పుదిక్కును అజయన్=జయించిరి. "ఊర్ధ్వాఽసి" ఇతి"ఊర్ధ్వాఽసి" అమ మంత్రముచేత, (ఉపధాయఇష్టకోపధానము చేసి,) అమూమ్దివిని, అజయన్జయించిరి. "అన్తరిక్షసదస్యన్తరిక్షే సీద" ఇతి"అన్తరిక్షసదస్యన్తరిక్షే సీద" అను మంత్రముచేత, (ఉపధాయఇష్టకోపధానము చేసి,) అన్తరిక్షమ్అంతరిక్షలోకమును, అజయన్జయించిరి. తతఃఅందువలన, దేవాఃదేవతలు, అభవన్=విజయవంతు లైరి. అసురాఃఅసురులు. పరాభవన్పరాజితు లైరి. యస్య-ఏ యజమానుని నిమిత్తము, ఏతాఃఈ యిష్టకలు, ఉపధీయన్తేఉపధానము చేయఁబడుచున్నవో, (సఃఆ యజమానుఁడు,) భూయాన్=అధికుఁడు, భవత్యేవనిశ్చయముగ నగుచున్నాఁడు. ఇమాన్ లోకాన్ఈ పృథివ్యాది లోకములను, అభిజయతిఅంతటను జయించుచున్నాఁడు. ఆత్మనాస్వయముగ, భవతివిజయవంతుఁ డగుచున్నాఁడు. అస్యఈ యజమానునియొక్క, భ్రాతృవ్యఃశత్రువు, పరాభవతిపరాభూతుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వము దేవతలు, అసురులును, యుద్ధమునకు సంసిద్ధులైరి. అప్పుడు దేవతలు పురుష సంఖ్యలోను. ద్రవ్యసంపద విషయమునను అసురులకంటె అల్పులుగా నుండిరి. అసురు లధికులుగా నుండిరి. అప్పుడు దేవతలు ఈ భూయస్కృత్తు లనెడి ఇష్టకలను కనుఁగొని 'భూయస్కృదసి' అను ప్రథమ మంత్రముచే ఏతదిష్టకోపధానము చేసి వనస్పతులచేతను, ఓషధులచేతను అధికులైరి. 'వరివస్కృదసి' అను మంత్రముచే ఇష్టకోపధానము చేసి యీ భూలోకమును జయించిరి. "ప్రాచ్యసి" అను మంత్రముచే ఇష్టకోపధానము చేసి, తూర్పుదిక్కును జయించిరి. "ఊర్ధ్వాఽసి" అను మంత్రముచే నిష్టకోపధానము చేసి, ద్యులోకమును జయించిరి. "అన్తరిక్షసదస్యన్తరిక్షే సీద" అను మంత్రముచే ఇష్టకోపధానము చేసి అంతరిక్షలోకమును జయించిరి. ఈ విధముగఁ జేయుటవలన దేవతలు విజయు లైరి. అసురులు పరాజితు లైరి. ఏ యజమానుని నిమిత్తము ఈ యిష్టకలు ఉపధానము చేయఁబడునో, ఆ యజమానుఁ డధికుఁడై ఈ లోకమును జయించి స్వయముగ విజయుఁ డగును. ఇతని శత్రువు పరాభూతుఁ డగును. భూయఃబాహుల్యమ్ కరోతీతి, భూయస్కృత్. బాహుల్యమును జేయునది యని వ్యుత్పత్త్యర్థము.

2: అర్థము: "అప్వుషదసి శ్యేనసదసి" ఇతి ఆహ-ఓ యిష్టకాఃనీవు నీటియం దుండునట్టి అగ్నిరూప మగుచున్నావు. శ్యేనాకారముగ నున్న అగ్నిరూప మగుచున్నావు- అని ఈ మంత్రములు చెప్పుచున్నవి. ఏతత్-ఇది,

అగ్నేః=అగ్నియొక్క, రూపం వై =రూపమే (తత్=ఆ కారణమువలన, అనేన=ఈ యుపధానముచేత, యజమానఃయజమానుఁడు,) రూపేణ (యుక్తమ్)=యోగ్యమైన రూపముతోఁ గూడియున్న, అగ్నేః రూపమ్=అగ్నియొక్క రూపమును, అపరుద్ధే=పొందుచున్నాఁడు. శ్యేనము=డేగ.

తాత్పర్యము: ఆరుణకేతుక చయనమునందు మోకాటి లోతుగల నీటితో ఉత్తరవేదిని ముంచి ఆ వేదియందు అగ్నిచయనము చేయఁబడును. అందువలన అగ్ని అప్పుషత్ అని చెప్పఁబడినాఁడు. అప్పు=ఉదకములందు, సీదతి=ఉంటున్నవాఁడు కనుక 'అప్పుషత్' అని వ్యుత్పత్త్యర్థము. ఈ మంత్రములందు ఉపధేయమైన ఇష్టక అగ్నిరూపముగను, శ్యేన రూపముగను వర్ణింపఁబడినది. ఇది అగ్నియొక్క రూపమే. కావున ఈ మంత్రములచే భూయస్కృదిష్టకోపధానము చేసిన యజమానుఁడు అగ్నియొక్క యోగ్యమైన రూపముతోఁ గూడియున్న రూపమునే పొందును. 'అప్పుషత్', 'శ్యేనసత్' ఇత్యాది పదములు అగ్న్యాకార వాచకము లనెడి విషయము ఇచట వివరింపఁబడినది.

3. అర్థము: "పృథివ్యాస్త్వా ద్రవిణే సాదయామి" ఇతి ఆహ=ఓ ఇష్టకాఃనిన్ను పృథివీ సంబంధమైన ధనమునందుంచుచున్నాను- అని యీ మంత్రము చెప్పినది. (ఈ మంత్రముచే ద్రవిణోదాఖ్యేష్టకల నుపధానము చేసిన యజమానుఁడు) ఏతాభిరేవ=ఈ ద్రవిణోదాఖ్యేష్టకలచేతనే, ఇమాన్ లోకాన్=ఈ లోకములను, ద్రవిణావతఃధనవంతములుగా, కురుతే=చేయుచున్నాఁడు.

తాత్పర్యము: "పృథివ్యాస్త్వా ద్రవిణే సాదయామి" అను మంత్రము 'ఓ యిష్టకాఃనిన్ను పృథివీ సంబంధమైన ధనమునందుంచుచున్నాను' అని చెప్పినది. కావున ఈ మంత్రముచే ద్రవిణోద నామకము లయిన ఇష్టకల నుపధానము చేసిన యజమానుఁడు, ఈ యిష్టకలచేతనే ఈ లోకములను ధనవంతములుగాఁ జేయును. పృథివ్యాస్త్వా ద్రవిణే సాదయామి" ఇత్యాది మంత్రముల తాత్పర్య మిచట వివరింపఁబడినది. ద్రవిణోదశబ్ద యుక్తము లయిన మంత్రములచే ఉపధేయము లయిన ఇష్టకలు ద్రవిణోదేష్టక లనఁబడుచున్నవి.

4. అర్థము: ఆయుష్యాఃఆయుష్యేష్టకలను, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. (అయమధ్వర్యుఃఈ యుపధానము చేసిన అధ్వర్యుఁడు.) అస్మిన్=ఈ యజమానునియందు, ఆయుఃఆయువును, దధాత్యేవ=నిశ్చయముగ స్థాపించుచున్నాఁడు.

తాత్పర్యము: ఆయుష్యేష్టకలను "ప్రాణం మే పాహి" ఇత్యాది మంత్రములచే ఉపధానము చేయవలెను. ఆయుశ్శబ్దోపేత మంత్రములచే ఉపధేయములైన ఇష్టకలకు ఆయుష్యేష్టకలని పేరు. ఈ యిష్టకల నుపధానము చేయుట వలన అధ్వర్యుఁడు ఈ యజమానునకు నిశ్చయముగ ఆయువును కలుగఁజేయును. "ప్రాణం మే పాహి" ఇత్యాది మంత్రములచే సాధ్యమైన ఇష్టకోపధానము ఇచట విహిత మైనది.

5. అర్థము: "అగ్నే యత్తే పరగ్ం హృన్నామ" ఇతి ఆహ-"ఓ యగ్నేః ఉత్కృష్టమైన హృత్ అను పేరు ఏది నీకుఁ గలదో, ఆ నామముతోఁ గూడిన నీవు నా సమీపమునకు రమ్ము" అని ఈ మంత్రముయొక్క ప్రథమ భాగము చెప్పినది. ఏతత్=ఇది, అగ్నేః=అగ్నికి, ప్రియం ధామ వై =ఇష్టమైన స్థానమే. (అయమ్=ఈ మంత్రముచే ఇష్టకోపధానము చేసిన యజమానుఁడు,) అగ్నేః=అగ్నియొక్క, ప్రియం ధామైవ=ప్రియమైన స్థానమునే, ఉపావ్నోతి=(సమీపమున) పొందుచున్నాఁడు.

తాత్పర్యము: "అగ్నే యత్తే పరగ్ం హృన్నామ" అను మంత్రము అగ్నికి 'హృత్' అను పేరు ఇష్టమైనదని చెప్పినది. హరతీతి, హృత్. పాపమును హరించువాఁడని యర్థము. ఈ మంత్రముచే ఇష్టకోపధానము చేసిన యజమానుఁడు అగ్నియొక్క ప్రియమైన స్థానమునే పొందును. హృచ్ఛబ్ద వాచ్యమును పాపహరియునగు స్వరూపము అగ్నికి ఇష్టమైన స్థానమని ఈ మంత్రము వివరించినది.

6. అర్థము: "తావేహి సగ్ంరభావహై" ఇతి ఆహ–ఓ యగ్నీ! నీవు నేమును మన ముభయులము కలసి చేయుచున్నాము అని ఈ మంత్రముయొక్క మధ్యభాగము సహానుష్ఠాన ప్రార్థనను చెప్పుటచే, ఏనేన–ఈ యగ్నిచేత, వివరిధత్తే ఏవ=స్వ ప్రావరణము విశేషముగఁ జేయఁబడిన దగుచున్నది.

తాత్పర్యము: ఓ యగ్నీ! మన ముభయులము కలసి చేయుచున్నాము అని పూర్వ మంత్రముయొక్క మధ్యభాగము చెప్పినది. ఇట్లు చెప్పుటవలన ఈ యగ్నిచేత యజమానుఁడు తనకు విశేషముగ ప్రావరణము చేసికొని నట్లగుచున్నది. అగ్నికి ప్రాధాన్య మిచ్చిన ట్లగుచున్నది.

7. అర్థము: "పాఞ్చజన్యేష్వప్యేధ్యగ్నే" ఇతి ఆహ–ఓ యగ్నీ! నీవు పంచచితి సంబంధములైన సర్వ స్థానములందు అవస్థితుఁడవు కమ్ము అని పూర్వోక్త మంత్రముయొక్క తృతీయభాగము చెప్పినది. పఞ్చచితీకః యః= పంచచితులకు సంబంధించిన అగ్ని యేది కలదో, ఏషః వై=ఇదియే, పాఞ్చజన్యః అగ్నిః=పాంచజన్యాగ్ని.

తాత్పర్యము: "పాఞ్చజన్యేష్వప్యేధ్యగ్నే" అను మంత్ర తృతీయ భాగము ఓ యగ్నీ! నీవు పంచచితులందు ఉండుము అని చెప్పుచున్నది. పంచచితులయందుఁ గల యగ్నియే పాంచజన్యాగ్ని. పఞ్చజన శబ్దము సంజ్ఞ యందు సమానము కావున చితిపంచక వాచక మగుచున్నది.

8. అర్థము: ఋతవ్యాః=ఋతవ్య నామకములైన యిష్టకలను, ఉపదధాతి=యావా అయావా ఇత్యాది మంత్రములచే ఉపధానము చేయవలెను. ఋతవ్యాః యత్=ఋతవ్యనామకములైన ఇష్టకలు ఏవి కలవో, ఏతత్=ఇది, (ధామ అను విధేయము నపుంసక లింగము కావున విధేయ ప్రాధాన్యము ననుసరించి ఏతత్ అని నపుంసక లింగము ప్రయుక్తమైనది.) ఋతూనామ్=ఋతువులకు, ప్రియమ్=ఇష్టమైన, ధామ వై=స్థానమే. (తత్=ఆ కారణమువలన, అనేన=ఈ యుపధానముచేత, యజమానః=యజమానుఁడు) ఋతూనామ్=ఋతువుల యొక్క, ప్రియం ధామైవ=ఇష్టమైన స్థానమునే, అవరున్ధే=పొందుచున్నాఁడు. "సుమేకః" ఇతి ఆహ=పై మంత్రమునందు సుమేకః అను పదము చెప్పఁబడినది. సంవత్సరః వై=సంవత్సరమే, సుమేకః=సుమేక పదార్థము. (అతః=ఈ కారణమువలన, యజమానః=యజమానుఁడు,) సంవత్సరస్య=సంవత్సరముయొక్క, ప్రియం ధామైవ=ప్రియమైన స్థానమునే, ఉపాప్నోతి=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: "యావా అయావా" ఇత్యాది మంత్రములచే ఋతవ్య నామకము లయిన ఇష్టకల నుపధానము చేయవలెను. ఋతవ్యేష్టకలు ఋతువులకు ప్రియమైన స్థానము కావున, ఈ ఋతవ్యేష్టకోపధానముచేత యజమానుఁడు ఋతువుల కిష్టమైన స్థానముచే పొందును. "యావా అయావా" ఇత్యాది మంత్రమునందు సుమేకః అను పదము కలదు. ఆ పదమునకు సంపత్సర మనియే అర్థము. కావున యజమానుఁడు సంవత్సరమున కిష్ట మైన స్థానమును నిశ్చయముగ పొందును. "యావా అయావా" ఇత్యాది మంత్ర సాధ్యమైన యిష్టకోప ధానము ఇచట విహిత మైనది.

ఏకాదశానువాకము సమాప్తము.

## అథ వఞ్చమకాణ్డే తృతీయ ప్రపాఠకే ద్వాదశోఽనువాకః। అశ్వమేధ విధి

మూలము: [1]ప్రజాపతే రక్ష్యశ్వయ త్తత్పరాఽవత త్తదశ్వోఽభవ ద్యదశ్వయ త్తదశ్వస్యాశ్వత్వం తద్దేవా అశ్వమేధేనైవ ప్రత్యదధురేష వై ప్రజాపతిగ్ం సర్వం కరోతి యోఽశ్వమేధేన యజతే సర్వ ఏవ భవతి [2]సర్వస్య వా ఏషా ప్రాయశ్చిత్తిః సర్వస్య భేషజగ్ం సర్వం వా ఏతేన పాప్మానం దేవా అతరన్నపి వా ఏతేన బ్రహ్మహత్యా మతరన్త్సర్వం పాప్మానమ్ (౧)తరతి తరతి బ్రహ్మహత్యాం యోఽశ్వమేధేన యజతే య ఉ చైనమేవం వేదోత్తరం వై తత్ప్రజాపతే రక్ష్యశ్వయ త్తస్మాదశ్వస్యోత్తరతోఽవ ద్యన్తి దక్షిణతోఽన్యేషాం పశూనాం [4]వై తసః కటో భవత్యప్యోనిర్వా అశ్వోఽప్యుతో వేతసః స్వ ఏవైనం యోనౌ ప్రతి ష్ఠాపయతి [5]చతుష్టోమః స్తోమో భవతి సరద్ధ వా అశ్వస్య సక్థ్యోఽపృహ త్తద్దేవా శ్చతుష్టోమేనైవ ప్రత్యదధు ర్యచ్చతుష్టోమః స్తోమో భవత్యశ్వస్య సర్వత్వాయ ॥(౨)॥

(సర్వం పాప్మాన మవృహ ద్ద్వాదశ చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం వఞ్చమాష్టకే తృతీయ ప్రపాఠకే ద్వాదశోఽనువాకః ॥౧౨॥

ఉత్పన్నయజ్ఞ ఇన్ద్రాగ్ని దేవా వా అక్షయాస్తోమియా అగ్నేర్భాగోఽస్యగ్నే జాతాన్రక్షేతి నాకసద్భి శ్చన్దాగ్ంసి సర్వాభ్యో వృష్టిసనీ ర్దేవాసురాః కనీయాగ్ంసః ప్రజాపతే రక్షి ద్వాదశ ॥౧౩॥

ఉత్పన్నయజ్ఞో దేవా వై యస్య ముఖ్యవతీ ర్నాకసద్భ్యో వైతాభి రష్టాచత్వారిగ్ంశత్ ॥ 40 ॥

హరిః ఓమ్ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే తృతీయఃప్రపాఠకః ఽ ॥ 3 ॥

## వేదార్థదీపిక

అవతారికః ఏకాదశానువాకమునందు భూయస్కృదాదులయిన ఇష్టకల యుపధానము చెప్పఁబడినది. ఈ ద్వాదశానువాకమునందు అశ్వమేధము విధింపఁబడుచున్నది.

1. అర్థముః పూర్వమ్=పూర్వకాలమునందు, ప్రజాపతేః=చతుర్ముఖుఁడైన బ్రహ్మయొక్క, అక్షి=నేత్రగోళము, అశ్వ యత్=అశ్వముగా అయినది. తత్=ఆ అక్షిగోళము, పరావతత్=భూమియందు పడిపోయెను. తత్=ఆ పడిన అక్షిగోళము, అశ్వఃఅశ్వము, అభవత్=అయినది. అశ్వయత్ యత్తత్=అక్షిగోళము అశ్వముగా అయినది కావున, అశ్వస్య=అశ్వమునకు, అశ్వత్వమ్=అశ్వ నామము సంపన్న మైనది. తత్=అనంతరము, దేవాఃదేవతలు, అశ్వమేధేనైవ=అశ్వమేధయాగముచేతనే, ప్రత్యదధుఃఆ యక్షిగోళమును సమకూర్చిరి. యఃఏ యజమానుఁడు, అశ్వమేధేన యజతే=అశ్వమేధ యాగము చేయుచున్నాఁడో, ఏషఃవై=ఈ యశ్వ మేధ యాగ కర్తయే, ప్రజాపతిమ్=ప్రజాపతిని, సర్వమ్=సంపూర్ణునిగా, కరోతి=చేయుచున్నాఁడు. (స్వయమ్=స్వయముగా,) సర్వఃఏవ=సంపూర్ణుఁడుగానే, భవతి=అగుచున్నాఁడు.

తాత్పర్యముః పూర్వమొకప్పుడు చతుర్ముఖ ప్రజాపతియొక్క అక్షిగోళము ఏదియో యొక వ్యాధిచే తెగిపోయెను. అది భూమియందు పడి అశ్వరూపముగ నావిర్భవించెను, కావున అశ్వమునకు అశ్వనామ మేర్పడినది. అప్పుడు దేవతలు అశ్వమేధ యాగము చేసి ఆ యశ్వమేధయాగ సామర్థ్యముచే చతుర్ముఖ ప్రజాపతియొక్క అక్షిగోళమును సమకూర్చిరి. ఈ విధముగ ప్రశస్తమై యుండుటచే అశ్వమేధయాగమును అనుష్ఠించవలెను. ఆ యశ్వమేధయాగము చేసిన యజ్ఞ ప్రజాపతిని సంపూర్ణునిగాఁ జేసినవాఁడగును. తాను కూడ స్వయముగ ప్రజాపతి ప్రాప్తిచే సర్వాత్మకుఁడగును.

2. అర్థముః ఏషాఈ యశ్వమేధయాగానుష్ఠితి, సర్వస్య=సమస్తమైన (ఉపపాతక రూపము, మహాపాతక రూపము నైన,) పాపమునకును, ప్రాయశ్చిత్తిఃవై=ప్రాయశ్చిత్తియే. సర్వస్య=సమస్త వ్యాధి సముదాయమునకు, భేషజమ్=ఔషధము, దేవాఃదేవతలు, ఏతేన=ఈ అశ్వమేధయాగముచేత, సర్వం పాప్మానం వై=సర్వవిధ మైన పాపమునే, అతరన్=పోఁగొట్టుకొనిరి. అపివా=మఱియు, ఏతేన=ఈ యశ్వమేధముచేత, బ్రహ్మ హత్యామ్=బ్రహ్మహత్యా పాపమును, అతరన్=పోఁగొట్టుకొనిరి. యఃఏ యజమానుఁడు, అశ్వమేధేన యజతే=అశ్వమేధయాగము చేయుచున్నాఁడో, చ=మఱియు, యఃఉ=ఏ పురుషుఁడైతే, ఏవమ్=ఈ పూర్వోక్తవిధముగ (శాస్త్రోక్త ప్రకారముగ), వేద=తెలిసికొనుచున్నాఁడో, సఃఅతఁడు, సర్వం పాప్మానమ్=సమస్త పాపమును, తరతి=పోఁగొట్టుకొనుచున్నాఁడు. బ్రహ్మహత్యామ్=బ్రహ్మహత్యా పాపమును, తరతి=పోఁగొట్టుకొనుచున్నాఁడు.

తాత్పర్యముః ఈ యశ్వమేధానుష్ఠానము సర్వవిధమైన పాపమునకు, అనఁగా గోవధాది రూపమైన ఉపపాపమునకు, బ్రహ్మ హత్యాది రూపమైన మహాపాపమునకును ప్రాయశ్చిత్తియగుచున్నది. మఱియు సర్వవిధమైన వ్యాధిజాతము నకు తద్వ్యాధి హేతుభూత పాపక్షయము మూలమున అశ్వమేధానుష్ఠానము ఔషధ రూప మైనది. కావుననే ఈ నాఁటి దేవతలు వెనుకటి మనుష్య జన్మమందుఁ జేసిన అశ్వమేధానుష్ఠానముచేత గోవధాది రూపమైన ఉపపాతకమును, బ్రహ్మహత్యాది రూపమైన మహాపాపమును పోఁగొట్టుకొనిరి. ఈ యశ్వమేధమును

జేసిన యతఁడు అశ్వమేధానుష్ఠానమును శాస్త్రోక్త విధముగఁ దెలిసికొనిన యతఁడును సర్వవిధమైన పాపమును బోఁగొట్టుకొందురు. మఱియు బ్రహ్మహత్యాది పాపమును గూడ బోఁగొట్టుకొందురు. పూర్వ మంత్రమున సర్వభావప్రాప్తికై అశ్వమేధ యాగము విధింపఁబడినది. పాపక్షయమునకై అశ్వమేధము, తదుపాసనము ఈ మంత్రమున విధింపఁబడినవి.

3. అర్థము: యత్-ఏ కారణమువలన, ప్రజాపతేః-చతుర్ముఖ ప్రజాపతియొక్క, తత్ ఉత్తరమ్ అక్షి వై=ఉత్తరభాగపుదియైన వామాక్షి యే, అశ్వయత్-వడి అశ్వమాయెనో, తస్మాత్-ఆ కారణమువలన, అశ్వస్య=అశ్వము యొక్క, ఉత్తరతః=ఉత్తరభాగమునుండి, అవద్యన్తి=వపారూపమైన హవిస్సును అవదానము చేయవలెను. అన్యేషాం పశూనామ్-అశ్వవ్యతిరిక్త పశువులకు, దక్షిణతః-దక్షిణభాగమునుండి, అవద్యన్తి=వపాది రూపమైన హవిస్సును అవదానము చేయవలెను.

తాత్పర్యము: చతుర్ముఖ ప్రజాపతియొక్క ఉత్తరభాగమునందలి వామాక్షి వడి అశ్వమైనది కావున ఈ యశ్వమేధమునందు అశ్వముయొక్క ఉత్తరభాగమునుండి వపాది రూపమైన హవిస్సును అవదానము చేయవలెను. (హవిస్సును గ్రహించవలెను.) అశ్వేతరములైన పశువుల కైనచో దక్షిణ భాగమునుండి హవిస్సు నవదానము చేయవలెను. చోదకప్రాప్తమైన దక్షిణావదానమును వారించుటకై ఉత్తరావదానము ఇచట విహితమైనది.

4. అర్థము: కటః-హవిస్స్వాదనాధారమైన పాత్రవిశేషము, వై తసః=ప్రబ్బలి తీఁగకు సంబంధించినదియై, భవతి-ఉండవలెను. అశ్వః-బడబ అను నశ్వము, అప్సుయోనిః వై-నీటియందు నివాసస్థానము కలదియే. వేతసః-వేతసము, అప్సుజః-నీటియందు పుట్టినది. ఏవం కృతే సతి-ఇట్లుచేయఁగా, స్వే యోనావేవ-స్వీయ స్థానమునందే, ఏనమ్-ఈ యశ్వమును, ప్రతిష్ఠాపయతి-ప్రతిష్ఠింపఁజేసినవాఁడగుచున్నాఁడు. వేతసము=నీటి ప్రబ్బలి. ఇది యొకానొక తీఁగ. కటము-హవిస్స్వాదనాధారము అని విద్యారణ్యము.

తాత్పర్యము: హవిస్సు నుంచుట కాధారము వేతసమునకు సంబంధించినదై యుండవలెను. బడబ నీటియందు నివాసస్థానము కలది. వేతసము నీటియందు పుట్టినది. కావున అశ్వముయొక్క ఉత్తరభాగమునుండి తీసిన వపారూప హవిస్సును వేతసపుతీఁగకు సంబంధించిన యాధారమునం దుంచుటచే అశ్వమును స్వస్థానమునందే ఉంచిన ట్లగును. ఇచట హవిస్స్వాదనాధారము విహితమైనది.

5. అర్థము: చతుష్టోమః-నాలుగు స్తోమములు కల, స్తోమః-అగ్నిష్టోమము, భవతి-(అశ్వమేధము చేయు దినములలో మొదటి అహస్సునందు) అనుష్ఠింపవలసినదై యుండవలెను. సరట్-తొండ, అశ్వస్య-అశ్వముయొక్క, సక్థి-తొడను, ఆవృహత్-హ వై-భక్షించెనఁట కదా! తత్-దానిని, దేవాః-దేవతలు, చతుష్టోమేనైవ-చతుష్టోమముచేతనే, ప్రత్యదధుః-సమకూర్చిరి. చతుష్టోమః స్తోమః భవతి యత్-చతుష్టోమములు కల అగ్నిష్టోమము అశ్వమేధముయొక్క ప్రథమాహస్సునందు అనుష్ఠింపఁబడిన దైనచో, తత్=ఆ యనుష్ఠానము, అశ్వస్య-అశ్వముయొక్క, సర్వత్వాయ-సంపూర్ణత్వముకొఱకు, భవతి-అగుచున్నది.

తాత్పర్యము: చత్వారః స్తోమాః యస్మిన్ అగ్నిష్టోమే, సః చతుష్టోమః. త్రివృత్, పంచదశ, సప్తదశ, ఏకవింశ స్తోమములు గల అగ్నిష్టోమమును మూఁడుదినములు చేయఁదగిన అశ్వమేధముయొక్క ప్రథమాహస్సునందు అనుష్ఠించవలెను. ఒకప్పుడు తొండ అశ్వముయొక్క తొడమీఁద కూర్చుండి అందలి మాంసమును భక్షింపఁగా అది వికలాంగమైన దఁట! అప్పుడు దేవతలు చతుష్టోమాత్మకమైన అగ్నిష్టోమమును అశ్వమేధముయొక్క ప్రథమాహస్సునం దనుష్ఠించి వికలాంగమైన యశ్వముయొక్క సక్థిని (తొడను) సరిచేసిరఁట! కావున చతుష్టోమాత్మకాగ్నిష్టోమానుష్ఠానము అశ్వముయొక్క సంపూర్ణత్వము సిద్ధించుటకు సమర్థ మగుచున్నది. ఏకస్తోమాత్మకమైన అగ్నిష్టోమము కూడ కలదు. తన్నివారణమునకై చతుష్టోమాత్మకాగ్నిష్టోమానుష్ఠానము ఇచట విహితమైనది. ఇచట చతుష్టోమః స్తోమః అని కలదు. రెండవ స్తోమ శబ్దమునకు విశేష్యమైన అగ్నిష్టోమము అని అర్థము చెప్పఁబడినది. భీమసేనః, భీమః; సత్యభామా, భామా అను విధముగనే ఇచట చతుష్టోమః, స్తోమః అని ప్రయుక్తమైనది.

వేదార్థదీపికయందు పంచమాష్టకమున ద్వాదశానువాకము ముగిసినది.

తృతీయ ప్రపాఠకము సమాప్తము.

## అథ పఞ్చమకాణ్డే చతుర్థః ప్రపాఠకః। తత్ర ప్రథమోఽనువాకః।

హరిః ఓమ్

మూలము: [1]దేవాసురాః సంయత్తా ఆసన్తే న వ్యజయన్త స ఏతా ఇన్ద్రస్తనూ రపశ్యత్తా ఉపాధత్త తాభిర్వై స తనువ మిన్ద్రియం వీర్యమాత్మన్నధత్త తతో దేవా అభవన్పరాఽసురా యదిన్ద్ర తనూ రుపదధాతి తనువమేవ తాభిరిన్ద్రియం వీర్యం యజమాన ఆత్మన్ధత్తేఽథో సేన్ద్రమేవాగ్నిగ్ం సతనుం చినుతే భవత్యాత్మనా పరాఽస్య భ్రాతృవ్యః (ఎ)భవతి [2]యజ్ఞో దేవేభ్యోఽపాక్రామ త్తమవరుధం నాశక్నువన్త ఏతా యజ్ఞతనూ రపశ్యన్తా ఉపాదధత తాభిర్వై తే యజ్ఞమవారున్ధత యదృజ్ఞతనూ రుపదధాతి యజ్ఞమేవ తాభి ర్యజమానోఽవ రున్ధే [3]త్రయస్త్రిగ్ంశతమువ దధాతి త్రయస్త్రిగ్ంశద్వై దేవతా దేవతా ఏవావ రున్ధేఽథో సాత్మానమేవాగ్నిగ్ం సతనుం చినుతే [4]సాత్మాఽముష్మింల్లోకే (అ) భవతి య ఏవం వేద [5]జ్యోతిష్మతీరువ దధాతి జ్యోతిరేవాస్మి న్దధాత్యేతాభిర్వా అగ్నిశ్చితో జ్వలతి తాభిరేవైనగ్ం సమిన్ధ ఉభయోరస్మై లోకయోర్జ్యోతి రృచతి [6]నక్షత్రేష్టకా ఉవ దధాత్యేతాని వై దివో జ్యోతీగ్ంషి తాన్యేవావ రున్ధే [7]సుకృతాం వా ఏతాని జ్యోతీగ్ంషి యన్నక్షత్రాణి తాన్యేవాఽఽప్నోత్యథో అనూకాశ మేవైతాని (౩) జ్యోతీగ్ంషి కురుతే సువర్గస్య లోకస్యానుఖ్యాత్యై [8]యత్సగ్ంస్పృష్టా ఉపదధ్యా ద్వృష్ట్యై లోకమపి దధ్యాదవర్షుకః పర్జన్యః స్యాదసగ్ంస్పృష్టా ఉవ దధాతి వృష్ట్యై ఏవ

లోకం కరోతి వర్షుకః పర్జన్యో భవతి పురస్తాదన్యాః ప్రతీచీరుప దధాతి పశ్చాదన్యాః ప్రాచీ స్తస్మా త్ప్రాచీనాని చ ప్రతీచీనాని చ నక్షత్రాణ్యా వర్తన్తే ॥ ౪॥

(భ్రాతృవ్యో లోక ఏవైతాన్యేక చత్వారిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే చతుర్థ ప్రపాఠకే ప్రథమోఽనువాకః। ॥ ౧ ॥

## వేదార్థదీపిక

అవతారిక: తృతీయ ప్రపాఠకమువందు చితులన్నియు వర్ణింపఁబడినవి. ఈ చతుర్థ ప్రపాఠకమునందు చితినంస్కారము చెప్పఁబడుచున్నది. ఈ ప్రపాఠకమునందు పంద్రెండనువాకములు కలవు. ఈ ప్రథమానువాకమునందు ఇంద్రతన్వాఖ్యములైన యిష్టకలు, యజ్ఞతన్వాఖ్యములైన యిష్టకలు, నక్షత్రేష్టకలు చెప్పఁబడుచున్నవి. ప్రథమమున విహితములగుచున్న ఇంద్రతన్వాభ్యేష్టకల యుపధానమునకు "అగ్నినావిష్ణాట్" ఇత్యాది మంత్రములు వినియోగింపఁబడుచున్నవి. ఈ మంత్రములు చతుర్థకాండస్థ చతుర్థ ప్రపాఠకమువందలి అష్టమానువాకమునందుఁ గలవు. ఆ మంత్రములు ఆ యనువాకమువందే వ్యాఖ్యానింపఁబడినవి.

1. అర్థము: (పూర్వమ్=పూర్వకాలమునందు,) దేవాసురాఃదేవతలు, అసురులు, సంయత్తాఃయుద్ధసన్నద్ధులు, ఆసన్=అయిరి. తే=ఆ దేవతలు, న వ్యజయన్త=విజయులు కాలేకపోయిరి. సఃఇన్ద్రఃఆ యింద్రుఁడు, ఏతాఃతనూఃఈ తన్వాఖ్యములైన యిష్టకలను, అపశ్యత్=కనుఁగొనెను. తాఃఆ యిష్టకలను, ఉపాధత్త=ఉపధానము చేసెను. సఃఆ యింద్రుఁడు, తాభిఃవైఆ యిష్టకలచేతనే, తనువమ్=శరీరపుష్టిని, ఇన్ద్రియమ్=ఇంద్రియ పాటవమును, ఆత్మన్=తనయందు, అధత్త=ధరించెను. తతఃదానివలన, దేవాఃదేవతలు, అభవన్=విజయులైరి. అసురాఃఅసురులు, పరాభవన్=పరాభూతులైరి. ఇన్ద్రతనూఃఇంద్రతనూనామకేష్టకలను, ఉపదధాతి యత్=ఉపధానము చేయునెడల, (యజమానఃఆ ఉపధానము చేసిన యజమానుఁడు) తాభిఃఆ యింద్రతనూనామకేష్టకలచేత, తనువమ్=శరీర పుష్టిని, ఇన్ద్రియం వీర్యమ్=ఇంద్రియ పాటవమును, ఆత్మన్=తనయందు, ధత్తే=ధరించును. అథో=మఱియు, సేన్ద్రామ్=ఇంద్రసహితుఁడును, సతనుమ్=శరీర సహితుఁడునగు, అగ్నిమేవ=అగ్నినే, చినుతే=చయనము చేసినవాఁడగును. ఆత్మనా=స్వయముగ, భవతి=విజయుఁడగును. అస్య=ఈ యుపధానము చేసిన యజమానునియొక్క, భ్రాతృవ్యఃశత్రువు, పరాభవతి=పరాభూతుఁడగును. (ఆత్మన్ అను పదము సప్తమ్యర్థమున వేదమునందు బహుళముగ ప్రయోగింపఁబడినది. లౌకిక సంస్కృతమున 'ఆత్మని' అని సప్తమ్యంతముండునని పూర్వము కూడ చెప్పఁబడినది.)

తాత్పర్యము: పూర్వము దేవతలు, అసురులు యుద్ధము చేయుటకు సంసిద్ధులైరి. దేవతలు దుర్బలులగుటచే యుద్ధమున విజయము పొందలేకపోయిరి. అప్పు డింద్రుఁడు విజయమునకై తనూనామకములైన యిష్టకలను కనుఁగొని, ఆ యిష్టకలను "అగ్నినా విష్ణాట్" ఇత్యాది మంత్రములచే ఉపధానము చేసెను. ఆ యుపధానముచే నతఁడు శరీరపుష్టిని, ఇంద్రియపాటవమును పొందెను. పిమ్మట దేవతలు విజయులైరి. అసురులు పరాభూతులైరి. కావున ఇంద్రతనూనామకములయిన యిష్టకల నుపధానము చేసినచో, ఆ యుపధానము చేసిన యజమానుఁడు శరీరపుష్టిని, ఇంద్రియపాటవమును పొందును. మఱియు నతఁడు స్వయముగ విజయవంతుఁడగును. అతని శత్రువు పరాజయము నొందును.

2. అర్థము: యజ్ఞః=యజ్ఞము, దేవేభ్యః=దేవతలనుండి, అపాక్రామత్=తొలఁగిపోయెను. తమ్=ఆ యజ్ఞమును, అవరుధమ్=నివారించుటకు, ('అవరోద్ధుమ్' అనుటకు బదులుగ 'అవరుధమ్' అని ప్రయుక్తమైనది. వైదిక ప్రయోగము.) దేవాః=దేవతలు, నాశక్నువన్=సమర్థులు కాలేకపోయిరి. తే=ఆ దేవతలు, ఏతాః యజ్ఞతనూః=ఈ యజ్ఞతనూనామకములయిన యిష్టకలను, అపశ్యన్=కనుఁగొనిరి. తాః=ఆ యిష్టకలను, ఉపాదధత=ఉపధానము చేసిరి. తే=ఆ దేవతలు, తాభిః వై=ఆ యజ్ఞతనూ నామకములయిన యిష్టకలచేతనే, యజ్ఞమ్=యజ్ఞమును, అవారున్ధత=నిరోధించిరి. యజ్ఞతనూః=యజ్ఞతనూనామకేష్టకలను, ఉపదధాతి యత్=ఉపధానము చేయుచున్నచో, యజమానః=యజమానుఁడు, తాభిః ఏవ=ఆ యిష్టకలచేతనే, యజ్ఞమ్=యజ్ఞమును, అవరున్ద్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: ఏదియో యొక కారణముచే యజ్ఞము దేవతల విషయమున విరక్తి కలిగి వారినుండి తొలఁగిపోయెను. వారు ఆ యజ్ఞమును నివారించలేకపోయిరి. అప్పుడు వారు యజ్ఞతనూ నామకము లయిన యిష్టకలను కనుఁగొని ఆ యిష్టకలను "ప్రజాపతిర్మనసా" ఇత్యాది మంత్రములచే ఉపధానము చేసిరి. వా రా యిష్టకలచే యజ్ఞమును తొలఁగిపోకుండ నిరోధించిరి. కావున యజ్ఞతనూ నామకేష్టకల నుపధానము చేసినచో ఆ యుపధానము చేసిన యజమానుఁడు యజ్ఞమును నిశ్చయముగ పొందును. ఈ యుపధాన మంత్రములు చతుర్థకాండస్థ చతుర్థ ప్రపాఠకగత నవమానువాకమునందుఁ గలవు. ఆ మంత్రములు ఆ యనువాకమునందే వ్యాఖ్యానింపఁబడినవి.

3. అర్థము: త్రయస్త్రింశతమ్=ముప్పదిమూఁడు ఇష్టకలను, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. దేవతాః=దేవతలు, త్రయస్త్రింశత్ వై=ముప్పదిముగ్గురే. (అనేన సంఖ్యాసామ్యేన=ఈ సంఖ్యా సామ్యముచే, యజమానః=యజమానుఁడు,) దేవతాః ఏవ=తావత్సంఖ్యక దేవతలనే, అవరున్ద్ధే=పొందుచున్నాఁడు. అథో=మఱియు, సాత్మానమ్=ఆత్మసహితుఁడును, సతనుమ్=శరీరసహితుఁడునునగు, అగ్నిమేవ=అగ్నినే, చినుతే=చయనము చేసినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: యజ్ఞతనూ నామకేష్టకలను ముప్పదిమూఁడింటిని ఉపధానము చేయవలెను. హవిర్భక్తలైన దేవతలు ముప్పది ముగ్గురే. కావున ఈ త్రయస్త్రింశత్వ సంఖ్యా సామ్యముచే యజమానుఁడు ముప్పది ముగ్గురు దేవతలను పొందును. మఱియు నతఁడు తనూపధానముచేత అగ్నిని సశరీరునిగానే చయనము చేసినవాఁడగును.

4. అర్థము: యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ పూర్వోక్త విధముగ, వేద=తెలిసికొనుచున్నాఁడో, సః=ఆ పురుషుఁడు, సాత్మా=సశరీరుఁడుగా, అముష్మిన్ లోకే=స్వర్గలోకమునందు, భవతి=ఉంటున్నాఁడు.

తాత్పర్యము: ఈ పూర్వోక్త విధముగఁ దెలిసికొనిన యతఁడు స్వర్గలోకమునందు సశరీరుఁడుగ నుండును. ఇచట వేదనము ప్రశంసింపఁబడినది.

5. అర్థము: జ్యోతిష్మతీః=జ్యోతిష్మతీ నామకములైన యిష్టకలను, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. (అయమ్=ఈ యుపధానము చేసిన యజమానుఁడు, అనేన=ఈ యుపధానముచేత,) అస్మిన్=ఈ యగ్నియందు, జ్యోతిః=జ్యోతిస్సును, దధాతి=స్థాపించుచున్నాఁడు. ఏతాభిః=ఈ జ్యోతిష్మతీష్టకలచేత, చితః=చయనము చేయఁబడిన, అగ్నిః=అగ్ని, జ్వలతి వై=నిశ్చయముగ ప్రజ్వలించును. తాభిరేవ=ఆ యిష్టకలచేతనే, ఏనమ్=ఈ యగ్నిని, సమిన్ద్ధే=ప్రజ్వలింపఁజేయుచున్నాఁడు. (తతః=ఆ కారణమువలన,) అస్మై=ఈ యజమానుని కొఱకు, ఉభయోః లోకయోః=రెండు లోకములందు, జ్యోతిః=జ్యోతిస్సు, భవతి=సంపన్న మగుచున్నది.

తాత్పర్యము: జ్యోతిష్మతీ శబ్ద యుతములైన మంత్రములచే ఉపధేయములైన ఇష్టకలు జ్యోతిష్మతీష్టకలనఁబడుచున్నవి. ఆ మంత్రములు అరణ్యకాండమునందుఁ గలవు. జ్యోతిష్మతీష్టకల నుపధానము చేయవలెను. యజమానుఁ

డి యుపధానముచేత, ఈ యగ్నియందు జ్యోతిస్సును స్థాపించుచున్నవాఁ డగుచున్నాఁడు. ఈ యిష్టకలచే చితమైన యగ్ని తప్పక ప్రజ్వలించును. ఆ యిష్టకలచేతనే యజమానుఁడు ఈ యగ్నిని ప్రజ్వలింపఁజేసిన వాఁడగును. అట్టి యీ యజమానునికొఱకు ఉభయ లోకములందు జ్యోతిస్సు సంపన్న మగును.

8. అర్థము: నక్షత్రేష్టకాఃనక్షత్ర నామకములైన ఇష్టకలను, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. ఏతాని వై=ఈ నక్షత్రములే, దివఃదివికి, జ్యోతీంషి=జ్యోతిస్సులు. (ప్రకాశకములు). తాన్యేవ=ఆ నక్షత్రములనే, (అయమ్=ఈ ఉపధానము చేసిన యజమానుఁడు,) అవరున్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: నక్షత్ర శబ్దోపేతములయిన మంత్రములచే ఉపధేయములైన యిష్టకలు నక్షత్రేష్టక లనఁబడును. అట్టి నక్షత్రేష్టకలను "కృత్తికా నక్షత్ర మగ్నిర్దేవతా" ఇత్యాది మంత్రములచే ఉపధానము చేయవలెను. (ఈ మంత్రములు చతుర్థకాండస్థ చతుర్థప్రపాఠకగత దశమానువాకమునందుఁ గలవు. ఇవి యచటనే వ్యాఖ్యానింపఁబడినవి.) ఈ నక్షత్రములు దివికి ప్రకాశకములు. కావున ఈ నక్షత్రేష్టకల నుపధానము చేసిన యజమానుఁడు ఆ నక్షత్రములనే పొందును. ఇది నక్షత్రేష్టకోపధాన విధాయక మంత్రము.

7. అర్థము: నక్షత్రాణి యత్=నక్షత్రములనునవి యేవి కలవో, ఏతాని=ఈ నక్షత్రములు, సుకృతాం వై=పుణ్యవంతులకే, జ్యోతీంషి=ప్రకాశరూపములు. (అయమ్=ఈ నక్షత్రేష్టకల నుపధానము చేసిన యజమానుఁడు,) తాన్యేవ=ఆ నక్షత్ర రూప జ్యోతిస్సులనే, ఆప్నోతి=పొందుచున్నాఁడు. అథో=మఱియు, ఏతాని నక్షత్రాణి అనూకాశమ్=ఈ నక్షత్ర జ్యోతిస్సుల ననుసరించి కొంచెము ప్రకాశమును, కురుతే=చేయుచున్నాఁడు. అయమ్=ఈ ప్రకాశము, సువర్గస్య లోకస్య=స్వర్గలోకమయొక్క, అభివ్యాత్యై=ఆవిర్భావముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: ఈ నక్షత్రములనునవి పుణ్యవంతులకే ప్రకాశరూపములు అనఁగా పుణ్యవంతులు స్వర్గలోకమువకు పోయి ప్రకాశించుచున్న ఆకారములు కలవారై యీ నక్షత్రములను పొందుచున్నారు. కనుకనే నక్షత్రేష్టకోపధానముచేతదీయ జ్యోతిస్సుఁమ పొందుచున్నారు. మఱియు యజమానుఁ డీ యుపధానముచేత నక్షత్ర జ్యోతిస్సుల ననుసరించి స్వర్గలోకమున కొంచెము ప్రకాశమును చేయుచున్నాఁడు. ఆ ప్రకాశము స్వర్గలోకావిర్భావమునకు సంపన్నమగుచున్నది. ఇచట నక్షత్రేష్టకోపధానము ప్రకారాంతరముగ ప్రశంసింపఁబడినది.

8. అర్థము: సంస్పృష్టాఃవరస్పరము స్పర్శము కలిగియున్న (కలసికొనియున్న) యిష్టకలను ఉపధానము చేయుచో, వృష్ట్యైవర్షమయొక్క, (షష్ఠ్యర్థే చతుర్థీ విభక్తిః) లోకమ్=స్థానమును, అపిదధ్యాత్=ఆచ్ఛాదించినవాఁడగును. (తదా=అప్పుడు,) పర్జన్యఃవర్షమ్యఁడు, అవర్షుకఃవర్షించనివాఁడు, స్యాత్=అగును. (అతఃఈ కారణమువలన,) అసంస్పృష్టాఃవరస్పరము కలసి యుండని యిష్టకలను, ఉపదధాతిఉపధానము చేయవలెను. (ఏవం చేత్=ఇట్లగుచో, అయమ్=ఈ యజమానుఁడు,) వృష్ట్యై ఏవ=వర్షముకొఱకే, లోకమ్=స్థానమును, కరోతి=చేయుచున్నవాఁ డగుచున్నాఁడు. పర్జన్యఃపర్జన్యుఁడు, వర్షుకఃవర్షించు స్వభావము కలవాఁడు, భవతి=అగుచున్నాఁడు.

తాత్పర్యము: నక్షత్రేష్టకలను పరస్పరము కలసికొనియున్నవానిని ఉపధానము చేయుచో, వర్షమయొక్క స్థానమునాచ్ఛాదించినవాఁ డగును. అవ్వాఁడు మేఘుఁడు వర్షరహితుఁ డగును. కావున పరస్పరము కలసికొనని యిష్టకల నుపధానము చేయవలెను, అట్లు చేసిన యజమానుఁడు వృష్టికి స్థానమైన ఆ యిష్టకాచ్ఛిద్రము అనాచ్ఛాదిత మగుటచే మేఘము వర్షణశీల మగును. నక్షత్రేష్టకోపధానమునఁ గల విశేషాంశ మిచట వివరింపఁబడినది.

9. అర్థము: పురస్తాత్–(స్వయమాతృణ్ణేష్టకయొక్క దక్షిణభాగమునందు) తూర్పుదిక్కు మొదలుకొని, అన్యాః–కృత్తికాది విశాఖాన్త నక్షత్రేష్టకలను, ప్రతీచీః–పశ్చిమ దిగవసానములుగా, ఉపదధాతి–ఉపధానము చేయవలెను. పశ్చాత్–(స్వయమాతృణ్ణేష్టకయొక్క ఉత్తరభాగమునందు) పశ్చిమ దిక్కు మొదలుకొని, ప్రాచీః–ప్రాగ్దిగవసానములుగా, అన్యాః–అనూరాధాది భరణ్యంత నక్షత్రేష్టకలను, ఉపదధాతి–ఉపధానము చేయవలెను. (స్వయమాతృణ్ణేష్టకయొక్క దక్షిణోత్తర పంక్తులలో పశ్చిమ దిక్కునందు సమరూపముగ అమావాస్యేష్టక నుపధానము చేయవలెను. అటులనే స్వయమాతృణ్ణేష్టకయొక్క దక్షిణోత్తరపంక్తుల మధ్యమందు తూర్పుభాగమున పౌర్ణమాస్యేష్టకను సమరూపముగ నుపధానము చేయవలెను.) తస్మాత్–ఆ కారణము వలనను, (లోకమునందుఁగూడ,) నక్షత్రాణి–నక్షత్రములు, ప్రాచీనాని చ–గోళముయొక్క ఉత్తర భాగము నందు ప్రాగభిముఖములుగాను, ప్రతీచీనాని చ–గోళముయొక్క దక్షిణభాగమునందు పశ్చిమ దిగభిముఖములుగాను, ఆవర్తన్తే–తిరుగుచున్నవి.

తాత్పర్యము: స్వయమాతృణ్ణేష్టకయొక్క దక్షిణ భాగమునందు తూర్పుదిక్కు మొదలుకొని పశ్చిమ దిగవసానములుగా కృత్తికాది విశాఖాన్త నక్షత్రేష్టకల నుపధానము చేయవలెను. స్వయమాతృణ్ణేష్టకయొక్క ఉత్తరభాగము నందు అనూరాధాది భరణ్యంత నక్షత్రేష్టకలను పశ్చిమ దిక్కు మొదలుకొని ప్రాగ్దివసానములుగా నుపధానము చేయవలెను. స్వయమాతృణ్ణేష్టకయొక్క దక్షిణోత్తర పంక్తులయందు పశ్చిమ భాగమున సమరూపముగ నమావాస్యేష్టక నుపధానము చేయవలెను, అటులనే స్వయమాతృణ్ణేష్టకయొక్క దక్షిణోత్తర పంక్తుల మధ్యమందు ప్రాగ్భాగమున సమరూపముగ పౌర్ణమాస్యేష్టక నుపధానము చేయవలెను. ఈ కారణమువలననే లోకమునందుఁ గూడ నక్షత్రములు గోళముయొక్క ఉత్తర భాగమునందు ప్రాగభిముఖములుగాను, గోళకముయొక్క దక్షిణ భాగమునందు పశ్చిమ దిగభిముఖములుగాను ఆవర్తించుచున్నవి. మొత్తము ఇరువదియేడు నక్షత్రేష్టకల యుపధానము విహితమైనది. అమావాస్యేష్టకోపధానము, పౌర్ణమాస్యేష్టకోపధానము మాత్రము ఈ మూలమంత్రముచే విహితములు కాకున్నను విద్యారణ్యభాష్యము ననుసరించి యిచట వ్రాయఁబడినవి.

ప్రథమానువాకము సమాప్తము.

## అథ వఇ్చమకాణ్డే చతుర్థ ప్రపాఠకే ద్వితీయోఽనువాకః।

మూలము: [1]ఋతవ్యా ఉవ దధాత్యృతూనాం క్లప్త్యై ద్వంద్వమువ దధాతి తస్మాద్ద్వంద్వ మృతవోఽధృతేవ వా ఏషా యన్మధ్యమా చితిరన్తరిక్షమివ వా ఏషా ద్వంద్వమన్వాస్తు చితీమూప దధాతి చతస్రో మధ్యే ధృత్యా [2]అన్తఃశ్లేషణం వా ఏతాశ్చితీనాం యదృతవ్యా యదృతవ్యా ఉవ దధాతి చితీనాం విధృత్యా [3]అవకామనూవ దధాత్యేషా వా అగ్నేర్యోనిః సయోనిమ్ (౧) ఏవాగ్నిం చినుత [4]ఉవాచ హ విశ్వామిత్రో ఽదదిత్వ బ్రహ్మాఽన్నం యన్నైతా ఉపధీయాన్నై య ఉ చైనా ఏవం వేదదితి [5]సంవత్సరో వా ఏతం ప్రతిష్ఠాయై నుదతే యోఽగ్నిం చిత్వా న ప్రతితిష్ఠతి వళ్చ పూర్వాశ్చతయో భవన్త్యథ షష్ఠీం చితిం చినుతే షడ్వా ఋతవః సంవత్సర ఋతుష్వేవ సంవత్సరే ప్రతితిష్ఠ[7]త్యేతా వై (౨) అధివపన్నా మేష్టకా యన్నైతా ఉపధీయన్తేఽధిపతిరేవ సమానానాం భవతి [8]యం ద్విష్యా త్తమువ దధద్ధ్యాయే దేతాభ్య ఏవైనం దేవతాభ్య ఆ వృశ్చతి తాజగార్తి మార్ఛ[9]త్యజ్గిరసః సువర్గం లోకం యన్తో యా యజ్ఞస్య నిష్కృతి రాసీత్తా మృషిభ్యః ప్రత్యాహ న్తద్ధిరణ్య మభవ ద్యద్ధిరణ్యశలై్కః ప్రోక్షతి యజ్ఞస్య నిష్కృత్యా అథో భేషజమేవాన్నై కరోతి (౩) అథో రూపేణైవైనగ్ం సమర్ధయత్యథో హిరణ్యజ్యోతిషైవ సువర్గం లోకమేతి [10]సాహస్రవతా ప్రోక్షతి సాహస్రః ప్రజావతీ ప్రజావతే రాప్త్యై [11]ఇమా మే అగ్న ఇష్టకా ధేనవః సన్త్విత్యాహ ధేనూరేవైనాః కురుతే తా

ఏనం కామదుఘా అముత్రాముష్మింల్లోక ఉపతిష్ఠన్తే ॥ ४ ॥

(సయోనిమేతా వై కరోత్యేకాన్నచత్వారిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం వఞ్చమాష్టకే చతుర్థ ప్రపాఠకే ద్వితీయోఽనువాకః ॥ ౨ ॥

## వేదార్థదీపిక

అవతారిక: ప్రథమానువాకమునందు ఇంద్రతవ్విష్టకోపధానము, యజ్ఞతవ్విష్టకోపధానము, నక్షత్రేష్టకోపధానము అను ఇష్టకాత్రయోపధానము విహిత మైనది. మధ్యమున ప్రసంగవశమున అరణ్యకమువందలి మంత్రములచే ఉపదేయములయిన త్రోతి స్మృతీష్టకల యుపధానము కూడ అభిహిత మైనది. ఈ ద్వితీయానువాకమునందు ఋతవ్యాదీష్టకోపధానము, తత్ప్రోక్షణ విధియుఁ జెప్పఁబడుచున్నవి. ఈ ఋతవ్యేష్టకోపధానమున వినియోగింపఁబడు మంత్రములు "మధుశ్చమాధవశ్చే" త్యాదులు చతుర్థకాండస్థ చతుర్థ ప్రపాఠక గతమైన యేకాదశానువాకమునందుఁ గలవు. ఆ మంత్రము లా యనువాకమునందే వ్యాఖ్యానింపఁబడినవి.

1. అర్థము: ఋతవ్యాఃఋతవ్య నామకేష్టలను, ఉపదధాతిఉపధానము చేయవలెను. ఋతూనామ్ఋతువులయొక్క, క్ష్త్రైత్యైస్వరూపసిద్ధికొఱకు, ద్వంద్వమ్ఇష్టకా ద్వయమును, ఉపదధాతిఉపధానము చేయవలెను. తస్మాత్ఆ కారణమువలన, ఋతవఃఋతువులు, ద్వంద్వమ్మాసద్వయ రూపములు, (భవన్తిఅగుచున్నవి).

తాత్పర్యము: ఋతవ్య నామకము లయిన యిష్టకలను "మధుశ్చ మాధవశ్చ" అను మంత్ర ద్వయము నుచ్చరించి ప్రథమ చితియందు ఉపధానము చేయవలెను. రెండేసి మాసములు ఒక్క ఋతువుగా ఏర్పడును కావున ఋతువుల స్వరూప సిద్ధికై రెండు ఇష్టకలను ప్రథమ చితియం దుపధానము చేయవలెను.

2. అర్థము: మధ్యమా చితిఃయత్మధ్యమ చితి యేది కలదో, ఏషాఈ మధ్యమ చితి, అధృతేవ వైఅధృతమే (భూమినిగాని, దివినిగాని స్పృశించకుండుటచే) ఆధారరహితమైనది వలెనే, భవతిఅగుచున్నది. (అతఃఈ కారణము వలన,) ఏషాఈ మధ్యమ చితి, అన్తరిక్షమివ వైఅంతరిక్ష సమాన మైనదివలెనే, (భవతిఅగుచున్నది). అన్యాసు చితిషుమధ్యమ చితి భిన్నములైన చితులయందు, ద్వంద్వమ్ఇష్టకాద్వయమును, ఉపదధాతిఉపధానము చేయవలెను. ధృత్యైదృఢత్వముకొఱకు, మధ్యేమధ్యమ చితియందు, చతస్రఃనాలుగు ఇష్టకలను, ఉపదధాతిఉపధానము చేయవలెను.

తాత్పర్యము: మధ్యమ చితి భూమిని గాని, దివిని గాని స్పృశించుటలేదు కావున ఆధారరహితమైనదివలె నున్నది. కను కనే ఇది యంతరిక్ష సమాన మైనది. ఆధారరహితమైన మధ్యమ చితియందు దృఢత్వముకొఱకు నాలు గిష్ట కలను, మధ్యమ భిన్నములైన చితులయందు రెండు ఇష్టకలను ఉపధానము చేయవలెను. ఈ మంత్రముచే మధ్యమ చితియందు ఇష్టకా చతుష్టయోపధానము విహిత మైనది.

3. అర్థము: ఋతవ్యాఃయత్ఋతవ్యేష్టక లేవి కలవో, ఏతాఃఈ ఋతవ్యేష్టకలు, చితీనామ్ప్రథమ మధ్యమాది వఞ్చ చితులకు, అన్తఃశ్లేషణం వైఅంతర్భాగదాయకములే (లోపల దృఢత్వమును కలుగఁజేయునవి). ఋతవ్యాఃఋతవ్యేష్టకలను, ఉపదధాతి యత్ఉపధానము చేయుచున్నచో, (ఏతత్ఈ యుపధానము) చితీనామ్చితులయొక్క, విధృత్యైవిశేషమైన దృఢత్వముకొఱకు, భవతిఅగుచున్నది.

తాత్పర్యము: ఋతవ్యేష్టకలు చితులకు లోపల బలమును కలుగఁజేయునవియే. గోడ మున్నగువాని దృఢత్వమునకై వాని లోపల పాషాణాదికమును కూర్చువిధముగనే యీ ఋతవ్యేష్టకోపధానము చితుల దార్ఢ్యమునకు హేతు వగుచున్నది. ఇచట ఋతవ్యేష్టక లన్నియు సామాన్యాకారముగ ప్రశంసింపఁబడినవి.

4. అర్థము: అవకామ్=శైవాలము (నాఁచు)ను, అను=ఋతవ్యేష్టకల ననువరించి, (పై భాగమునందు,) ఉపదధాతి=ఉపధానము చేయవలెను. ఏషా=ఈ అవక (శైవాలము), అగ్నేః=అగ్నికి, యోనిః వై=స్థానమే. (ఏవం కృతేసతి=ఇట్లు చేయఁగా,) అగ్నిమ్=అగ్నిని, సయోనిమేవ=స్థాననహితునిగానే, చిన్వతే=చయనము చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: శైవాలము, అవక పర్యాయ పదములు. ఈ పదములకు నీటియందు జన్మించునట్టి నాఁచు అని యర్థము. ఈ ఋతవ్యేష్టకల పైభాగమున ఈ యవక నుపధానము చేయవలెను. అవక జలకార్యము కావున, జలము వలె అవకయు నగ్నికి యోని యగుచున్నది. అవకను ఇష్టకల పైభాగమున నుంచుటవలన యజమానుఁడు అగ్నిని స్వస్థానమునందే చయనము చేసినవాఁ డగును. ఈ మంత్రముచే శైవాలోపధానము విహిత మైనది.

5. అర్థము: యస్య=ఏ యజమానుని నిమిత్తము, ఏతాఃఈ యిష్టకలు, ఉపధీయాన్తై=ఉపధానము చేయఁబడుచున్నవో, సఃఆ యుపధాత, బ్రహ్మణా=ముఖ్యమయిన బ్రాహ్మణ వృత్తిచేత, అన్నమ్=అన్నమును, అదత్ ఇత్=నిశ్చయముగ తినును. చ=మఱియు, యఃఉ=ఏ పురుషుఁడైతే, ఏనాఃఈ ఋతవ్యేష్టకలను, ఏవమ్=ఈ విధముగ, వేదత్=తెలిసికొనెనో, సఃచ=అతఁడు కూడ, అదత్ ఇత్=నిశ్చయముగ అన్నమును తినును, ఇతి=అని, విశ్వామిత్రఃవిశ్వామిత్రుఁడు, ఉవాచ హ=చెప్పెనఁట.

తాత్పర్యము: ఏ యజమానుని నిమిత్తము ఈ యిష్టకలు ఉపధానము చేయఁబడుచున్నవో, మఱియు ఏ పురుషుఁడు ఈ ఋతవ్యేష్టకలను ఈ పూర్వోక్తవిధముగఁ దెలిసికొనెనో, ఆ యుపధాతయు, ఆ వేత్తయు ముఖ్యమైన బ్రాహ్మణవృత్తిచే నిశ్చయముగ అన్న భక్షణము చేయుదురని విశ్వామిత్రుఁడు చెప్పెనఁట. కావున ఈ ఋతవ్యేష్టకలు స్తుత్యములు. ఇచట మఱియొక రీతిగ ఋతవ్యేష్టకలు, తద్వేదనము ప్రశంసింపఁబడినవి. 'ఉపధీయాన్తై', 'వేదత్' ఈ ప్రయోగములు వేదైక గోచరములు. లౌకిక సంస్కృతమునందు, 'ఉపధీయన్తే', 'వేద' అని యుండును.

6. అర్థము: యఃఏ యజమానుఁడు, అగ్నిమ్=పంచచితీకమైన యగ్నిని, చిత్వా=చయనము చేసి, న ప్రతితిష్ఠతి=ఉత్తర క్రత్వనుష్ఠానమునకై ద్రవ్యాది సంపత్తిరూప ప్రతిష్ఠను పొందుట లేదో, ఏతమ్=ఈ యజమానుని, సంవత్సరఃసంవత్సరాభిమాని దేవత, ప్రతిష్ఠాయైప్రతిష్ఠనుండి, (పంచమ్యర్థే చతుర్థీ విభక్తిః) నుదతే వై=నిశ్చయముగ తొలఁగించుచున్నది. పఞ్చ పూర్వాఃచితయఃఅయిదు పూర్వ చితులు, భవన్తి=ఉండున్నవి. అథఅనంతరము, షష్ఠీం చితిమ్=ఆఱవ చితిని, చినుతే=చయనము చేయవలెను. షట్ ఋతవఃఆఱు ఋతువులు, సంవత్సరఃసంవత్సర స్వరూపము. (అనేన=ఈ యాఱవ చితిని చయనము చేయుటచేత, యజమానఃయజమానుఁడు,) ఋతుషు సంవత్సరే=షడృతురూప సంవత్సరమునందు, ప్రతితిష్ఠత్యేవ=నిశ్చయముగ ప్రతితిష్ఠితుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వోక్తవిధముగ పంచచితులయందు అగ్నిచయనముచేసియు, ఉత్తరక్రత్వనుష్ఠానమునకై ద్రవ్యాది సంపత్తిరూప ప్రతిష్ఠను పొందని యజమానుని సంవత్సరాభిమాని దేవత ప్రతిష్ఠనుండి తొలఁగించును. అట్లు కాఁగా పూర్వములైన పంచచితులచే ప్రతిష్ఠను పొందకపోవుటచే, ఆ ప్రతిష్ఠను పొందుటకై ఆఱవ చితిని చయనము చేయవలెను. అప్పు డా యజమానుఁడు షడృతుస్వరూపమైన సంవత్సరమునందు ప్రతిష్ఠితుఁ డగును. షడృతురూప సంవత్సరాభిమాని దేవత యతనిని ప్రతిష్ఠావంతునిగాఁ జేయునని భావము. షష్ఠ చితి యందు ఋతవ్యేష్టకోపధానమును విధించుటకై ముందుగా ఇచట షష్ఠ చితి విహిత మైనది.

7. అర్థము: ఏతాఃఇవి, అధివేత్న్యోమేష్టకాఃవై–అధివేత్న్య యను పేరు గల యిష్టకలే. యస్య–ఏ యజమానుని నిమిత్తము, ఏతాఃఈ అధివేత్న్యిష్టకలు, ఉపధీయన్తే–ఉపధానము చేయఁబడుచున్నవో, ఏషఃఈ యజమానుఁడు, సమానానామ్–సాటి (యజమానులకు) వారికి, అధివేతిఃఅధివేతి, భవత్యేవ–నిశ్చయముగ అగుచున్నాఁడు.

తాత్పర్యము: అధివేతి శబ్ద యుక్తములైన మంత్రములచే ఉపధేయములైన యిష్టకలు అధివేత్న్య నామకములు. "సంయచ్ఛ ప్రచేతాశ్చాగ్నేః" ఇత్యాది మంత్రములచే ఈ యధివేత్న్య నామకేష్టకల నుపధానము చేయవలెను. ఏ యజమానుని నిమిత్తము ఈ యధివేత్న్యిష్టక లుపధానము చేయఁబడుచున్నవో, ఆ యజమానుఁడు సాటి వారి కధివేతి యగును. ఈ మంత్రము అధివేత్న్యిష్టకోపధాన విధాయకము.

8. అర్థము: యమ్–ఏ పురుషుని, ద్విష్యాత్–ద్వేషించునో, ఉపదధత్–ఉపధానము చేయుచు, తమ్–ఆ ద్వేష్యుఁడైన పురుషుని, ధ్యాయేత్–ధ్యానము చేయవలెను. ఏనమ్–ఈ ద్వేష్యుని, దేవతాభ్యఃదేవతలనుండి, ఆవృశ్చత్యేవ–నిశ్చయముగ తొలఁగించుచున్నాఁడు. (సఃఆ ద్వేష్యుఁడు,) తూజక్–శీఘ్రముగ, ఆర్తిమ్–దుఃఖమును, ఆర్ఛతి–పొందుచున్నాఁడు.

తాత్పర్యము: ఏ యజమానుఁ డే పురుషుని ద్వేషించునో, ఆ యజమానుఁ డీ యిష్టకల నుపధానము చేయుచు ఆ ద్వేష్యుని స్మరించవలెను. ఇట్లు చేసిన యజమానుఁ డా ద్వేష్యుని దేవతలనుండి తొలఁగించును. ఆ ద్వేష్యుఁడు దేవతానుగ్రహమునుండి తొలఁగుటచే శీఘ్రముగ దుఃఖము నొందును. ఉపధాన కాలిక ధ్యానవిశేష మిచట విధింపఁబడినది.

9. అర్థము: అఙ్గిరసఃమహర్షులు (కర్మానుష్ఠాతలు), సువర్గం లోకమ్–స్వర్గలోకమును గూర్చి, యన్తఃపోవుచున్న వారై, యజ్ఞస్య–యజ్ఞమునకు, యా నిష్కృతిఃఏ మూల్యము (స్వాధీనత్వ కారణ సాధన ద్రవ్యము), ఆసీత్–ఉండెనో, తామ్–ఆ నిష్కృతిని, ఋషిభ్యఃఋషులకొఱకు, ప్రత్యౌహన్–ఇచ్చిరి. తత్–ఆ సాధన ద్రవ్యము, హిరణ్యమ్–బంగారము, అభవత్–ఆయెను. హిరణ్యశలైఃహిరణ్య శకలములచేత, ప్రోక్షతి యత్–ప్రోక్షించుచున్నచో, ఏతత్–ఈ ప్రోక్షణము, యజ్ఞస్య–యజ్ఞముయొక్క, నిష్కృత్యై–నిష్కృతి కొఱకు (మూల్యముకొఱకు), భవతి–అగుచున్నది. అథో–మఱియు, అస్యై–ఈ యగ్నికొఱకు, భేషజమేవ–వైకల్య పరిహారరూప భేషజమునే (ఔషధమునే), కరోతి–చేయుచున్నాఁడు. అథో–మఱియు, ఏనమ్–ఈ యగ్నిని, రూపేణైవ–రూపముచేతనే, సమర్ధయతి–సమృద్ధునిగాఁ జేయుచున్నాఁడు. అథో–మఱియు, (అయమ్–ఈ యజమానుఁడు,) హిరణ్యజ్యోతిషైవ–హిరణ్యరూప జ్యోతిస్సుచేతనే, సువర్గం లోకమ్–స్వర్గ లోకమును, ఏతి–పొందుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వము మహర్షులు కర్మానుష్ఠానము చేసినవారై స్వర్గమునకుఁ బోవుసమయమున యజ్ఞమునకుఁ గల స్వాధీనత్వ కారణరూప సాధన ద్రవ్యమైన మూల్యమును ఋషులకిచ్చిరి. ఆ ద్రవ్యము హిరణ్య మైనది. ఆ హిరణ్య శకలములచే ప్రోక్షణము చేసినచో ఆ ప్రోక్షణము యజ్ఞ నిష్క్రయముకొఱ కగును. మఱియు ఈ యజమానుఁ డీ యగ్నికి వైకల్య పరిహార రూపమైన ఔషధమునే చేసినవాఁ డగును. మఱియు హిరణ్య సంబంధమువలన ఈ యగ్నిని రూపసమృద్ధునిగాఁ జేసినవాఁ డగుచున్నాఁడు. అంతియకాక ఈ యజమానుఁడు హిరణ్యరూపమైన జ్యోతిస్సుచేతనే మార్గమును జూచి స్వర్గమును పొందును. "సహస్రప్రధా అసి" అను మంత్రముచే ప్రోక్షణము చేయవలెను. ఈ మంత్రము ప్రోక్షణ విధాయకము.

10. అర్థము: "సాహస్రవతా"–"సాహస్రోఽసి" అని యున్న మంత్రసముదాయముచే, ప్రోక్షతి–ప్రోక్షణము చేయవలెను. ప్రజాపతిఃప్రజాపతి, సాహస్రఃసహస్ర సంఖ్యాక జగదుత్పాదకుఁ డగుటచే సాహస్రుఁడు, భవతి–అగు

చున్నాఁడు. అతఃఈ కారణమువలన, (అయం మంత్రఃఈ మంత్రము.) ప్రజాపతేఃప్రజాపతియొక్క, ఆప్త్యైఆప్తికొఱకు, భవతిఅగుచున్నది.

తాత్పర్యము: "సాహస్రోఽసి" అని యున్న మంత్ర సముదాయముచే ప్రోక్షణము చేయవలెను. ప్రజావతి సహస్రసంఖ్యాక జగదుత్పాదకుఁ డగుటచే సాహస్రుఁ డనఁబడుచున్నాఁడు. కావున ఈ మంత్రము ప్రజాపతిప్రాప్తికి సాధన మగుచున్నది. ప్రోక్షణమునందు "సహస్రప్రభా" ఇత్యాది మంత్ర వినియోగ మిచట చెప్పఁబడినది.

11. అర్థము: "ఇమా మే అగ్న ఇష్టకా ధేనవఃసన్తు" ఇతి ఆహ-"ఓ యగ్నీ! ఈ యిష్టకలు ధేనువులవలె నాకు ప్రీతిదాయకములగుఁ గాక" అని యీ మంత్రము చెప్పినది. (అయమ్ఈ యజమానుఁడు,) ఏనాఃఈ యిష్టకలను, ధేనవేవధేనువుగానే, కురుతేచేయుచున్నాఁడు. తాఃఆ ధేనువువంటి యిష్టకలు, ఏనమ్ఈ యజమానుని గూర్చి, అముత్రసాధారణ స్వర్గలోకమునందు, అముష్మిన్విశిష్టమైన యిన్ద్రాది లోకమునందును, కామదుఘాఃకోరికల నిచ్చునవియై, ఉపతిష్ఠన్తేఉంటున్నవి.

తాత్పర్యము: 'ఓ యగ్నీ! ఈ యిష్టకలు ధేనువులవలె నాకు ప్రీతిదాయకము అగుఁ గాక' అని "ఇమా మే అగ్న ఇష్టకా ధేనవఃసన్తు" అను మంత్రము చెప్పినది. యజమానుఁ డీ యిష్టకలను ధేనువుగానే చేయుచున్నాఁడు. ఆ యిష్టక లీ యజమానునకు సాధారణ స్వర్గలోకమునందు, విశిష్టమైన ఇంద్రాదిలోకమునందును కోరికల నిచ్చునవియై యుండును. ఇచట "ఇమా మే అగ్న ఇష్టకా ధేనవఃసన్తు" అను మంత్రముయొక్క తాత్పర్యము వివరింపఁబడినది.

ద్వితీయానువాకము సమాప్తము.

## అథ పఞ్చమకాణ్డే చతుర్థ ప్రపాఠకే తృతీయోఽనువాకః। శతరుద్రీయహోమవిధిః

మూలము: [1]రుద్రో వా ఏష యదగ్నిః స ఏతర్హి జాతో యర్హి సర్వశ్చితః స యథా వత్సో జాతః స్తనం ప్రేప్సత్యేవం వా ఏష ఏతర్హి భాగధేయం ప్రేప్సతి తస్మై యదాహుతిం న జుహుయా ద్ధ్వర్యుం చ యజమానం చ ధ్యాయే చ్ఛతరుద్రీయం జుహోతి భాగధేయేనైవైనగ్ం శమయతి నాఽఽర్తి మార్ఛత్యధ్వర్యుర్న యజమానో [2]యద్గార్ధ్యమ్యాడాం పశూనామ్ (౧) పయసా జుహుయా ద్గార్ధ్యమ్యన్పశూ ఇచ్ఛాఽర్పయే ద్యదారణ్యానా మారణ్యా న్నిర్హలయవాగ్వా వా జుహుయాద్గవీధుక యవాగ్వా వా న గ్రామ్యాన్పశూన్హినస్తి నాఽఽరణ్యా[3]నథో ఖల్వాహురనాహుతైవై జర్తిలాశ్చ గవీధుకాశ్చేత్యజక్షీరేణ జుహోత్యాగ్నేయీ వా ఏషా యదజాఽఽహుతైవ జుహోతి న గ్రామ్యాన్పశూన్హినస్తి నాఽఽరణ్యా [4]నగ్నీరసః సువర్గం లోకం యన్తః (౨) అజాయాం ఘర్మం ప్రాసిఞ్చన్త్సా శోచన్తీ పర్ణం పరాఽజిహీత సోఽఽర్కోఽభవ త్తదర్కస్యార్కత్వ మర్కపర్ణేన జుహోతి సయోనిత్వాయో[5]ద జ్జిహ్మన్నుహోత్యేషా వై రుద్రస్య దిక్స్వాయామేవ దిశి రుద్రం నిరవదయతే చరమాయా మిష్టకాయాం జుహోత్యన్తత ఏవ రుద్రం నిరవదయతే [6]త్రైధావిభర్తం జుహోతి త్రయ ఇమే లోకా ఇమానేవ లోకాన్త్సమావద్వీర్యా న్కరోతి [7]యత్యగ్నే జుహోతి (౩) అథేయత్యథేయతి త్రయ ఇమే లోకా ఏభ్య ఏవైనం లోకేభ్యః శమయతి [8]తిస్ర ఉత్తరా ఆహుతీ ర్జుహోతి షట్సం వత్సరస్తే షడ్వా ఋతవ ఋతుభి రేవై

నగ్ం శమయతి [9]యదనువరిక్రామం జుహుయా దన్తరవచారిణగ్ం రుద్రం కుర్యాదథో ఖల్వాహుః కస్యాం వాఽహ దిశి రుద్రః కస్యాం వేత్యనుపరిక్రామమేవ హోతవ్య మపరివర్గ మేవైనగ్ం శమయతి (౪) [10]ఏతా వై దేవతాః సువర్గ్యా యా ఉత్తమాస్తా యజమానం వాచ యతి తాభిరేవైనగ్ం సువర్గం లోకం గమయతి [11]యం ద్విష్యాత్తస్య సంచరే పశూనాం న్యస్యేద్యః ప్రథమః పశురభితిష్ఠతి స ఆర్తిమార్ఛతి ॥ ౫ ॥

(పశూనాం యన్తోఽగ్రే జుహోత్యపరివర్గ మేవైనగ్ం శమయతి త్రిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే చతుర్థ ప్రపాఠకే తృతీయోఽనువాకః ॥ ౩ ॥

## వేదార్థదీపిక

అవతారిక. ద్వితీయానువాకమునందు ఋతవ్యాది నామకేష్టకోపధానము, ప్రోక్షణము విధింపఁబడినవి. ఈ తృతీయానువాకమునందు శతరుద్రీయ హోమము చెప్పఁబడుచున్నది.

1. అర్థము: అగ్నిః యత్-ఏ యగ్ని కలఁడో, ఏషః-ఈ యగ్ని, రుద్రః వై-రుద్రుఁడే. యర్హి-ఏ కాలమునందైతే, సః సర్వః చితః-ఆ సర్వాగ్ని చయనము చేయఁబడెనో, సః-ఆ యగ్ని, ఏతర్హి-ఈ చయన కాలమునందు, జాతః-పుట్టినవాఁడు, వత్సః-బాలుఁడు, జాతః-పుట్టినవాఁడై, స్తనమ్-స్తనమును, యథా ప్రేప్సతి-పొందుట కెట్లు ఇచ్ఛయించుచున్నాఁడో, ఏషః-ఈ యగ్ని, ఏవం వై-ఈ విధముగనే, ఏతర్హి-ఈ పుట్టిన కాలమునందు, భాగధేయమ్-హవిర్భాగమును, ప్రేప్సతి-పొందుటకై భాగుగ నిష్టపడుచున్నాఁడు. తస్మై-ఆ యగ్ని కొఱకు, ఆహుతిమ్-హవిరాహుతిని, న జుహుయాత్. యత్-హోమము చేయునిచో, (సః-ఆ యగ్ని,) అధ్వర్యుం చ-అధ్వర్యుని, యజమానం చ=యజమానుని, ధ్యాయేత్-భక్షించుటకై, తలఁచును. (తత్పరిహారాయ-ఆ యాపదను పరిహరించుటకై,) శతరుద్రీయం జుహుయాత్-అపరిమిత రుద్ర దేవతాక హోమమును చేయవలెను. (తేన-ఆ శతరుద్రీయ హోమముచేత, యజమానః-యజమానుఁడు,) భాగధేయేనైవ-స్వీయ హవిర్భాగముచేతనే, ఏనమ్=ఈ యగ్నిని, శమయతి-శాంతింపఁజేయుచున్నాఁడు. అధ్వర్యుః-అధ్వర్యుఁడు, ఆర్తిమ్=వ్యథను, నార్ఛతి=పొందుట లేదు. యజమానః-యజమానుఁడు, నార్ఛతి-వ్యథను పొందుట లేదు.

తాత్పర్యము: చీయమానాగ్ని అశేష చితి నిష్పాదనముచేత సర్వము చితమైన సమయమునందే ఈ యగ్ని పుట్టెను. బాలుఁడు పుట్టఁగానే స్తనము (స్తన్యము)ము పొందవలెనని కోరువిధముగ ఈ యగ్నియు పుట్టఁగానే హవిర్భాగమును పొందవలెనని కోరును. కావున ఈ యగ్నికి హవిస్సు హోమము చేయఁబడనిచో, ఈ యగ్ని యధ్వ

ర్యుని, యజమానుని భక్షింపఁదలఁచును. కావున ఆ యాపదను పరిహరించుకొనుటకై శతరుద్రీయ నామక హవిస్సుమ హోమము చేయవలెను. శతరుద్రీయ మనఁగా అపరిమిత రుద్రులు దేవతలుగాఁ గలదని యర్థము. శతమ్-అపరిమితాఃరుద్రాఃయస్మిన్ అధ్యాయే సఃఅధ్యాయఃశతరుద్రీయఃఅని సమాసార్థము. శతపదము అనేకార్థకము. ఆ హోమము చేయఁగానే స్వకీయ భాగమును పొందుటచే రుద్రనామకుఁడైన యగ్ని సంతుష్టుఁడై యధ్వర్యునిఁ గాని, యజమానునిఁ గాని భక్షింపఁడు. అప్పు డధ్వర్యు, యజమానులు ఆ ర్తిని పొందరు. ఈ చయన సమయమున పుట్టిన అగ్ని రుద్రుఁడుగా వ్యవహరింపఁబడుచున్నాఁడు. అగ్ని స్వకీయ హవిర్భాగము హోమము చేయఁబడకపోవుటచే రోదనము చేయుటవలనఁ గాని, ప్రాణులకు రోదన హేతు దుఃఖమును ద్రవింపఁజేయుట (కలుగఁజేయుట) వలనఁ గాని అగ్నియే రుద్రుఁడని చెప్పఁబడు చున్నాఁడు. శతరుద్రీయ మనెడు రుద్రాధ్యాయము ఏకాదశానువాకాత్మకము, చతుర్థకాండస్థపంచమ ప్రపాఠకము. ఆ శతరుద్రీయము నిచట హోమమునందు వినియోగింపవలెను.

౭. అర్థము: గ్రామ్యాణాం పశూనామ్-గ్రామ్య పశువులయొక్క, వయసా-క్షీరముచే, జుహుయాత్ యత్-హోమము చేయుచో, (యజమానఃయజమానుఁడు,) గ్రామ్యాన్ పశూన్-గ్రామ్య పశువులను, శుచా-సంతాపాత్మక రోగముతో, అర్పయేత్-చేర్చినవాఁ డగును. ఆరణ్యానామ్-ఆరణ్య పశువులయొక్క, వయసా-క్షీరముచే, జుహుయాత్ యత్-హోమము చేయుచో, ఆరణ్యాన్-ఆరణ్య పశువులను, శుచా అర్పయేత్-రోగముతో చేర్చి నవాఁడగును. (అతఃఈ కారణమువలన,) జ ర్తిల యవాక్ వా-అరణ్య తిలల పిండిని గాని, గవీధుక యవాక్వా-అరణ్యమునందు పండిన గోధుమల పిండిని గాని, జుహుయాత్-హోమము చేయవలెను. ఏవం కృతవాన్-ఇట్లు చేసిన యజమానుఁడు, గ్రామ్యాన్ పశూన్-గ్రామ్య పశువులను, న హిన స్తి-హింసించుట లేదు. వా-లేదా, ఆరణ్యాన్-ఆరణ్య పశువులను, న హిన స్తి-హింసించుట లేదు.

తాత్పర్యము: పూర్వ మంత్రముచే ప్రతిపాదింపఁబడిన శతరుద్రీయ హోమము గ్రామమునందు సంచరించునట్టి పశువుల పాలిచేఁ గాని, అరణ్యమునందు సంచరించునట్టి పశువుల పాలిచేఁగాని చేసినచో ఆ యజమానుఁడు గ్రామ్య పశువులను, ఆరణ్య పశువులను రోగమునకు గురిచేసినవాఁ డగును. కావున అరణ్యమునందు పండునట్టి తిలల పిండిచేఁ గాని, అరణ్యమునందు పండునట్టి గోధుమల పిండిచేఁ గాని హోమము చేయవలెను. ఇట్లు చేసిన యజమానుఁడు గ్రామ్య పశువులను గాని, ఆరణ్య పశువులను గాని హింసించినవాఁడు కాఁడు. ఇచట హోమ ద్రవ్యము విధింపఁబడినది.

౮. అర్థము: జ ర్తిలాఃచ-ఆరణ్య తిలలును, గవీధుకాఃచ-ఆరణ్య గోధూమములును, అనాహుతీఃఖలు వై-ఆహుతి యోగ్యములు కానివే. ఇతి-అని, అథో-పూర్వపక్షోపన్యాసానంతరము, ఆహుఃచెప్పిరి. అతఃఇందువలన, అజాక్షీరేణ-మేఁకపాలతో, జుహోతి-హోమము చేయవలెను. అజా యత్-మేఁక యనునది యేది కలదో, ఏషాఈ మేఁక, ఆగ్నేయీ వై-అగ్నికి సజాతీయమైనదియే. ఏవం కృతే సతి-ఇట్లు చేయఁబడఁగా, ఆహు తైవ-ఆహుతి యోగ్యమైన హవిస్సుచేతనే, జుహోతి-హోమము చేయుచున్న వాఁ డగుచున్నాఁడు. (అస్మిన్ పక్షే-ఈ పక్షమునందు, యజమానఃయజమానుఁడు,) గ్రామ్యాన్ పశూన్-గ్రామ్య పశువులను, న హిన స్తి-హింసించుట లేదు. ఆరణ్యాన్-ఆరణ్య పశువులను, న హిన స్తి-హింసించుట లేదు.

తాత్పర్యము: అదనీయం యద్ద్రవ్యం తదేవ ఆహుతి యోగ్యమ్. 'యదన్నాఃపురుషో భవతి తదన్నా స్తస్య దేవతాఃఅను న్యాయము ననుసరించి మనుష్యులు తినుటకు యోగ్యమైన ద్రవ్యమే ఆహుతి యోగ్యమైనది. ఆరణ్య తిలల కాని, ఆరణ్య గోధూమములు కాని మనుష్యులు తినఁదగినవి కావు కనుక, ఆ ద్రవ్యము హోమ యోగ్యము కాదని అభిజ్ఞులు పూర్వపక్షోపన్యాసానంతరము చెప్పిరి. కావున అజాక్షీరముచే హోమము చేయవలెను. అజాగ్ను లుభయులు ప్రజావతిముఖమునుండి పుట్టుటచే మేఁక అగ్నికి సజాతీయ మైనది. కావున అజాక్షీరము ఆహుతి యోగ్య మైనది. ఇట్లు అజాక్షీరముచే హోమము చేసిన యజమానుఁడు గ్రామ్య పశువులను గాని, ఆరణ్య

పశువులను గాని హింసించినవాఁ డగుట లేదు. అజ గ్రామ్యము, ఆరణ్యము నగుటచే, గ్రామ్యారణ్య పశువుల క్షీరమే స్వీకరించిన ట్లగును. ఇచట హోమద్రవ్య విషయమున పక్షాంతరము చెప్పఁబడినది.

4. అర్థము: అఙ్గిరసఃఁ-మహర్షులు, సువర్గం లోకమ్-స్వర్గలోకమును గూర్చి, యన్తఃఁ-పోవుచున్న వారై, అజాయామ్-మేఁకయందు, ఘర్మమ్-ప్రవర్గ్య కాలమున సంతప్తమైన క్షీర సహితమైన ఘృతమును, ప్రాసిఞ్చన్-ప్రకర్షముగ సేచనము (తడుపుట) చేసిరి: స్వా-ఆ మేఁక, శోచన్తీ-తపించుచున్నదై, వర్ణమ్-వర్ణసదృశమైన రోమ సంఘమును. పరాజిహీత-భూమియందు వడవై చెను. సఃఁ-ఆ వర్ణ సదృశమైన రోమ సంఘము, అర్కఃఁ-అర్కము (జిల్లేడు ఆకు) అయినది. తత్-అర్చనీయమైన ప్రవర్గ్య ఘృతముచేతను, అటువంటి అజారోమ సంఘాతముచేతను ఉత్పన్న మగుటవలన, అర్కస్య-అర్కముగానైన అజా రోమ సంఘమునకు, అర్కత్వమ్-ప్రసిద్ధమైన అర్కనామము, (సంపద్యతే-సంపన్న మగుచున్నది. అతఃఁ-ఈ కారణమువలన,) అర్కపర్ణేన-అర్కపర్ణముతో, జుహోతి-హోమము చేయవలెను.

తాత్పర్యము: మహర్షులు స్వర్గమునకుఁ బోవుచు ప్రవర్గ్యకాలమునందు సంతప్తమైన క్షీరసహిత ఘృతమును ప్రమాదవశమున అజాశరీరమునందు అధికముగ సేచనము చేసిరి. అప్పు డా మేఁక సంతప్త ఘృతముచేత తపించుచున్నదియై వర్ణసదృశమైన తన రోమసముదాయమును భూమియందు వడవై చెను. ఆ వడిన రోమ సముదాయము అర్కము (జిల్లేడు)గా అయినది. అర్చనీయమైన ప్రవర్గ్య ఘృతముచేతను, అటువంటి రోమ సంఘాతముచేతను ఉత్పన్నమైన దానికి ప్రసిద్ధమైన అర్కనామ మేర్పడినది. కావున అర్కపర్ణముతో పూర్వోక్త హోమద్రవ్యమును హోమము చేయవలెను. ఇచట హోమసాధనమైన జుహువును అపవదించుటకై సాధనాంతరము విధింపఁబడినది. అర్కపర్ణముతో హోమము చేసినచో వర్ణ క్షీరములు రెండును అనన్య కార్యములు కనుక వానికి సమాన యోనిత్వము సంపన్న మగుచున్నది.

5. అర్థము: ఉదక్-ఉత్తరదిక్కునందు, తిష్ఠన్-నిలుచున్నవాఁడగుచు, జుహోతి-హోమము చేయవలెను. ఏషా వై-ఈ యుత్తరదిక్కే, రుద్రస్య-రుద్రునియొక్క, దిక్-దిక్కు. (ఏవం సతి-ఇట్లు కాఁగా,) స్వాయాం దిశ్యేవ-స్వీయ దిక్కునందే, రుద్రమ్-రుద్రుని, నిరవదయతే=పంపుచున్నవాఁ డగుచున్నాఁడు. చరమాయామ్-చివరిదైన. ఇష్టకాయామ్-ఇష్టకయందు, జుహోతి-పూర్వోక్త హవిస్సును హోమము చేయవలెను. (ఏవం సతి-ఇట్ల కాఁగా,) అన్తతఃఁ ఏవ-అన్త్యభాగమునందే, నిరవదయతే-పంపినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వోక్తమైన శతరుద్రీయ హోమమును ఉత్తరదిక్కునందు నిలుచున్నవాఁడై చేయవలెను. ఉత్తర దిక్కు రుద్రునకు సంబంధించినది కనుక, ఆ రుద్ర సంబంధమైన దిక్కునందే క్రూరుఁడైన ఈ రుద్రదేవుని పంపించిన (తొలఁగించిన) వాఁ డగును. చరమేష్టకయందు (స్వయమాతృణ్ణేష్టకయందు) హోమము చేయవలెను. అంత్యదేశగతమైన యీ హోమముచేత రుద్రు నంత్యభాగమునంచే పంపిన ట్లగును. హోమకాలమునందు ఆచరింపఁదగిన విశేషాంశ మిచట విహిత మైనది.

6. అర్థము: త్రేధా విభక్తమ్-రుద్రాధ్యాయమును మూఁడు విధములుగా విభాగము చేసి, జుహోతి=హోమము చేయవలెను. ఇమే లోకాఃఁ-ఈ లోకములు, త్రయఃఁ-త్రిసంఖ్యాకములు. (ఏవం కృతవాన్-ఇట్లు చేసిన యజమానుఁడు,) ఇమాన్ లోకాన్-ఈ మూఁడు లోకములను, సమావద్వీర్యానేవ-సమాన శక్తిమంతములుగానే, కరోతి-చేయుచున్నాఁడు.

తాత్పర్యము: హోమ మంత్రములు గల రుద్రాధ్యాయమును మూఁడు భాగములుగాఁ జేసి హోమము చేయవలెను. ఈ లోకములు త్రిసంఖ్యాకములు. ఇట్లు చేసిన యజమానుఁడు ఈ మూఁడు లోకములను సమాన శక్తిమంతముగానే చేసినవాఁ డగును. త్రేధా విభాగ విధానము:-

(1) "నమస్తేరుద్ర.....సభాపతిభ్యశ్చ వో నమః" - ఇది ప్రథమభాగము.
(2) "నమో అశ్వేభ్యః.....అవార్యాయ చ" - ఇది ద్వితీయ భాగము.
(3) "నమః ప్రతరణాయ చ.....య ఏతావన్తశ్చ" - ఇది తృతీయ భాగము. ఇచట హోమ మంత్ర ముల విభాగము విహిత మైనది.

7. అర్థము: ఇయతి=ఈ మాత్రము పరిమాణము గల, అగ్రే=అగ్రభాగమునందు, జుహోతి=హోమము చేయవలెను. అథ=అనంతరము, ఇయతి=ఈ మాత్రము పరిమాణము గల యగ్రభాగమునందు, జుహోతి=హోమము చేయవలెను. అథ=అనంతరము, ఇయతి=ఇంతమాత్రము పరిమాణము గల యగ్రభాగమందు, జుహోతి=హోమము చేయవలెను. ఇమే లోకాః=ఈ లోకములు, త్రయః=త్రిసంఖ్యాకములు. (ఏవం కృతవాన్=ఇట్లు చేసిన యజమానుఁడు,) ఏనమ్=ఈ రుద్రదేవుని, ఏభ్యః లోకేభ్యః ఏవ=ఈ లోకములకొఱకే, శమయతి=శాంతపఱచినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: ఈ మాత్రము పరిమాణము గల స్రుక్కుయొక్క అగ్రభాగమునందు మూఁడు మంత్రవిభాగములచేతను హోమము చేయవలెను. ఈ లోకములు మూఁడు. ఈ విధముగ హోమము చేసిన యజమానుఁడు మూఁడు లోకములకొఱకు క్రూరుఁడైన రుద్రదేవుని శాంతింపఁజేసినవాఁ డగును. 'ఇయతి' అను పదము హస్తాభినయ మును సూచించుచున్నది. మోఁకాలు లోతు గల ప్రదేశములందు అని హస్తాభినయముచేత స్రుగ్గారణము విధింపఁబడినది.

8. అర్థము: ఉత్తరాః ఆహుతీః=పూర్వోక్తములైన ఆహుతులకు అనంతరములైన ఆహుతులను. తిస్రః=మూఁడింటిని, జుహోతి=హోమము చేయవలెను. షట్=(పూర్వమంత్రోక్త త్రయము, ఈ ఆహుతి త్రయము కలసి) షట్సంఖ్యాకములు, సంవద్యన్తే=సంపన్నము లగుచున్నవి. ఋతవః=ఋతువులు, షట్ వై=ఆఱే. (ఏవం కృతవాన్=ఇట్లు చేసిన యజమానుఁడు,) ఏనమ్=ఈ రుద్రదేవుని, ఋతుభిః ఏవ=ఋతువులచేతనే, శమయతి=శమింపఁజేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: అనంతరములైన ఆహుతులను మూఁడింటిని "నమో రుద్రేభ్యో యే పృథివ్యామ్" ఇత్యాది మంత్ర త్రయ ముచేత హోమము చేయవలెను. పూర్వోక్తములయిన మూఁడు మంత్రవిభాగములచేఁ జేయఁదగిన మూఁడు ఆహుతులు, ఈ మూఁడు ఆహుతులును కలసి మొత్తము ఆఱు ఆహుతు లగుచున్నవి. ఋతువులు ఆఱు కావున ఈ విధముగ హోమము చేసిన యజమానుఁ డీ క్రూరరుద్రదేవుని ఋతువులచేతనే శమింపఁజేసినవాఁ డగును. "నమో రుద్రేభ్యో యే పృథివ్యామ్" ఇత్యాది యజుస్త్రయ సాధ్యమైన హోమము ఇచట విహిత మైనది.

9. అర్థము: అనుపరిక్రామమ్=అనుక్రమముగ పరిభ్రమణము చేసి, జుహుయాత్ యత్=హోమము చెయుచో, (తదానీమ్=అప్పుడు,) రుద్రమ్=రుద్రుని, అన్తరవచారిణమ్=అగ్నిక్షేత్ర మధ్యమందు ప్రవేశించి చరించుచున్న వానినిగా, కుర్యాత్=చేయువాఁ డగును. అథో=పూర్వవక్షానంతరము, ఆహుఃఖలు=అభిజ్ఞులు చెప్పిరి కదా! 'రుద్రః=రుద్రుఁడు, కస్యాం దిశి=ఏ దిక్కునందు, వర్తతే=ఉండుచున్నాఁడు? వా=లేదా, కస్యాం దిశి=ఏ దిక్కునందు, న వర్తతే=ఉండుట లేదు?' ఇతి=అని, ఆహ=చెప్పెను. (అతః=ఈ కారణమువలన,) అనుపరిక్రామమేవ=అనుక్రమముగ పరిభ్రమించియే, హోతవ్యమ్=హోమము చేయఁదగినది. ఏవం కృతే సతి=ఇట్లు చేయఁగా, అపరివర్గమేవ=అంతటను ఎచ్చటనో యున్న రుద్రుని నిరూపించకయే, ఏనమ్=ఈ రుద్రుని, (యజమానః=యజమానుఁడు.) శమయతి=శాంతింపఁజేయుచున్నాఁడు.

తాత్పర్యము: అనుక్రమముగ అగ్నిక్షేత్రమధ్యమందు పరిభ్రమణము చేసి యజమానుఁడు హోమము చేయుచో, అప్పుడు రుద్రుని అగ్నిక్షేత్ర మధ్యమందు ప్రవేశించి సంచరించుచున్న వానినిగాఁ జేసినవాఁ డగును. అప్పుడు ఆ యగ్నిక్షేత్రమధ్యమందు ప్రవేశించిన రుద్రుఁడు ఉపద్రవమును జేయును. కనుక ఇట్లు చేయరాదు. ఇది

పూర్వవక్షము. అభిజ్ఞ లీ విధముగఁ జెప్పుచున్నారు కదా! రుద్రుఁ డగ్నిక్షేత్ర మధ్యమందు ప్రవేశించి, యే దిక్కునం దుంటున్నాఁడు? ఏ దిక్కునందు లేఁడు? అని యెవరు చెప్పఁగలరు? కావున అనుక్రమముగ అగ్నిక్షేత్ర మధ్యమందు పరిభ్రమించియే హోమము చేయవలెను. ఇట్లు చేసినచో యజమానుఁడు అంత టను ఎచ్చటనో యున్న రుద్రుని నిరూపించకయే శాంతింపఁజేసినవాఁ డగును. ఇది సిద్ధాంతము. అథో శబ్దము సిద్ధాంతోపక్రమ సూచకము. పూర్వోత్తర వక్ష విధాన విధముగ అనుపరిక్రమణ పూర్వక హోమ మిచట విహిత మైనది.

10. అర్థము: యాఃఏ దేవతలు, ఉత్తమాఃఉత్కృష్టులో, ఏతాఃదేవతాఃవైఈ దేవతలే, సువర్గ్యాఃస్వర్గ హేతువులు. తాఃఆ స్వర్గహేతువు లయిన దేవతలను ప్రతిపాదించిన "నమో రుద్రేభ్యః" ఇత్యాది మంత్రములను, అధ్వర్యుఃఅధ్వర్యుఁడు, యజమానమ్యజమానుని, వాచయతిపఠింపఁజెయవలెను. (తదాఅప్పుడు,) తాభిరేవఆ దేవతలచేతనే, ఏనమ్ఈ యజమానుని, సువర్గం లోకమ్స్వర్గలోకమును, గమయతిపొందిం చుచున్నాఁడు.

తాత్పర్యము: ఈ "నమో రుద్రేభ్యః" ఇత్యాది యజుస్సులచే ప్రతిపాదింపఁబడిన దేవతలు, ఉత్కృష్టదేవతలు; స్వర్గ హేతువు లును. ఏతద్దేవతా ప్రతిపాదకము లయిన "నమో రుద్రేభ్యః" ఇత్యాది యజుస్సులను (మంత్రములను) అధ్వర్యుఁడు యజమానునిచే పఠింపఁజేయవలెను. ఇట్లు పఠింపఁజేసిన యధ్వర్యుఁడీ యజమానుని ఆ యుత్తమ దేవతలచే స్వర్గమును పొందించును. "నమో రుద్రేభ్యః" ఇత్యాది మంత్రములను యజమానునిచే పఠింపఁజేయవలెనను విషయ మిచట విహిత మైనది.

11. అర్థము: యమ్ఎవనిని, ద్విష్యాత్యజమానుఁడు ద్వేషించునో, తస్యఆ ద్వేష్యునియొక్క, పశూనామ్పశువుల యొక్క, సంచరేసంచార ప్రదేశమునందు, న్యస్యేత్పూర్వోక్తమైన అర్కవత్రము నుంచవలెను. యఃప్రథమఃపశుఃఆ ద్వేష్యునియొక్క పశువులలో ఏ మొదటి పశువు, అభితిష్ఠతిఅభిముఖముగ నుంటున్నదో, సఃఆ ప్రథమ పశువు, ఆర్తిమ్వ్యథను, ఆర్ఛతిపొందుచున్నది.

తాత్పర్యము: హోమద్రవ్యమున కాధారమైన అర్కవత్రము (జిల్లేడు ఆకు) ను హోమానంతర మెచట నుంచవలెను? అను ప్రశ్నమునకు సమాధానముగా అర్కవత్రమును పరిత్యజించుటకు తగిన ప్రదేశ మిచట విధింపఁబడినది.

యజమానుఁడే పురుషుని ద్వేషించునో, ఆ ద్వేష్యునియొక్క పశువులు సంచరించు ప్రదేశమునందు అర్కవత్రమును పడవేయవలెను. అప్పు డా పశువులలో అభిముఖముగనున్న మొదటి పశువు బాధ నొందును.

తృతీయానువాకము సమాప్తము.

## అథ పఞ్చమకాణ్డే చతుర్థ ప్రపాఠకే చతుర్థోఽనువాకః।

మూలము: [1]అశ్మన్వార్జమితి పరి షిఞ్చతి మార్జయత్యేవైనమథో తర్పయత్యేవ న ఏనం తృప్తోఽక్షుధ్య న్నశోచన్నముష్మింల్లోక ఉప తిష్ఠతే [2]తృప్యతి ప్రజయా పశుభిర్య ఏవం వేద [3]తాం న ఇష మూర్జం ధత్త మరుతః సగ్ంరరాణా ఇత్యాహాన్నం వా ఊర్గన్నం మరుతోఽన్నమేవావ రున్ధే [4]ఽశ్మగ్ంస్తే క్షుదముం తే శుక్ (౧) ఋచ్ఛతు యం ద్విష్మ ఇత్యాహ యమేవ ద్వేష్టి తమస్య క్షుధా చ శుచా చార్పయతి [5]త్రిః పరిషిఞ్చన్పర్యేతి త్రివృద్వా అగ్ని ర్యావానేవాగ్ని స్తస్య శుచగ్ం శమయతి [6]త్రిః పునః పర్యేతి షట్సం పద్యన్తే షడ్వా ఋతవ ఋతుభిరేవాస్య శుచగ్ం శమయ[7]త్యపాం వా ఏతత్పుష్పం యద్వేతసోఽపామ్ (౨)శరోఽపకా వేతసశాఖయా చావకాభిశ్చ వి కర్షత్యాపో వై శాన్తాः శాన్తాభిరేవాస్య శుచగ్ం శమయతి [8]యో వా అగ్నిం చితం ప్రథమः పశురధిక్రామతీశ్వరో వై తగ్ం శుచా ప్రదహో మణ్ణూకేన వి కర్షత్యేష వై పశూనా మనువజీవనీయో న వా ఏష గ్రామ్యేషు పశుషు హితో నాఽఽరణ్యేషు తమేవ శుచాఽర్పయ[9]త్యష్టాభిర్వి కర్షతి (౩)అష్టాక్షరా గాయత్రీ గాయత్రోఽగ్ని ర్యావానేవాగ్నిస్తస్య శుచగ్ం శమయతి [10]పావకవతీభిరన్నం వై పావకోఽన్నేనైవాస్య శుచగ్ం శమయతి [11]మృత్యు ర్వా ఏష యదగ్నిర్ప్రహ్మణ ఏతద్రూపం యత్కృష్ణాజినం కార్ష్ణీ ఉపానహావుప ముఞ్చతే బ్రహ్మణైవ మృత్యోరన్తర్ధత్తే [12]ఽన్తర్మృత్యో ర్ధత్తేఽన్తరన్నాద్యా దిత్యాహురన్యామువముఞ్చతేఽ

న్యాం నాన్తః (౪) ఏవ మృత్యోర్ధత్తేఽవాన్యాద్యగ్ం రున్ధే [13]నమస్తే హరసే శోచిష ఇత్యాహ నమస్కృత్య హి వసీయాగ్ంస మువచర [14]న్త్యన్యం తే అస్మత్తపన్తు హేతయ ఇత్యాహ యమేవ ద్వేష్టి తమస్య శుచార్పయతి [15]పావకో అస్మభ్యగ్ం శివో భవేత్యాహాన్నం వై పావకోఽన్న మేవావ రున్ధే [16]ద్వాభ్యామధి క్రామతి ప్రతిష్ఠిత్యా [17]అవస్యవతీభ్యాగ్ం శాన్త్యై ॥ ౫ ॥

(శుగ్వేతసోఽపామష్టాభిర్వి కర్షతి నాన్తరేకాన్నపఞ్చాశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే చతుర్థ ప్రపాఠకే చతుర్థోఽనువాకః ॥ ౪ ॥

## వేదార్థదీపిక

అవతారిక: తృతీయానువాకమువందు శతరుద్రీయ హోమ మభిహిత మైనది. ఈ చతుర్థానువాకమునందు అగ్నికి పరిషేచన విసర్జనాదులు చెప్పబడుచున్నవి. చతుర్థకాండస్య షష్ఠ ప్రపాఠకగత ప్రథమానువాక గతము లయిన "అశ్మన్మార్జం వర్షతే శ్రియాడామ" ఇత్యాది మంత్రము లీ పరిషేచనాదులందు వినియోగింపవలసినవి. ఈ మంత్రము లన్నియు ఆ యనువాకమువందే వ్యాఖ్యానింపబడినవి. ఆ మంత్రముల ప్రతీకములు మాత్ర మిచట నుదాహరింపబడుచున్నవి.

1. అర్థము: "అశ్మన్మార్జమ్" ఇతి-"అశ్మన్మార్జమ్". అను మంత్రముచేత, పరిషిఞ్చతి-అగ్నికి పరిషేచనము చేయవలెను. (అనేన-ఈ పరిషేచనముచేత, యజమానః-యజమానుడు,) ఏనమ్-ఈ యగ్నిని, మార్జయతి ఏవ-నిశ్చయముగ శుద్ధముగ జేయుచున్నవాడగుచున్నాడు; అథో-మఱియు, తర్పయతి ఏవ-నిశ్చయముగ తృప్తి పఱచుచున్నాడు. సః-ఆ తృప్తుడైన యగ్ని, అక్షుధ్యన్-క్షుత్పీడా రహితుడును, అశోచన్-సంతాప రహితుడు నగుచు, ఏనమ్-ఈ యజమానుని, అముష్మిన్ లోకే-స్వర్గలోకమునందు, ఉప తిష్ఠతే-సేవించుచున్నాడు.

తాత్పర్యము: అధ్వర్యుడు ఉదకుంభమును పట్టుకొని "అశ్మన్మార్జమ్" ఇత్యాది మంత్రమును పఠించుచు మూడు పర్యాయములు ప్రదక్షిణముగ అగ్నికి పరిషేచనము చేయవలెను. ఈ పరిషేచనముచేత యజమానుడు ఆ యగ్ని పరిశుద్ధునిగాను, తృప్తునిగాను చేసినవాడగుచున్నాడు. తృప్తుడైన ఆ యగ్ని స్వర్గలోకమునందు క్షుత్పీడా రహితుడును, సంతాప రహితుడు నగుచు ఈ యజమానుని సేవించును. ఇచట "అశ్మన్మార్జమ్" అను మంత్రము యొక్క వినియోగముతోడ గూడ అగ్నికి పరిషేచనము విధింపబడినది.

2. అర్థము: యః-ఏ పురుషుడు, ఏవమ్-ఈ పూర్వోక్త విధముగ, వేద-తెలిసికొనుచున్నాడో, సః-ఆ పురుషుడు, ప్రజయా-సంతానముతోడను, పశుభిః-పశువులతోడను, తృప్యతి-తృప్తుడగుచున్నాడు.

తాత్పర్యము: ఈ పూర్వోక్త విధముగ తెలిసికొనిన పురుషుఁడు సంతానముతోడను పశువులతోడను తృప్తుఁ డగును. ఇచట వేదనము ప్రశంసింపఁబడినది.

3. అర్థము: "తాం న ఇషమూర్జం ధత్త మరుతః సగ్ంరరాణాఃఁ" ఇతి ఆహ–'ఓ అగ్న్యాది దేవతలారా! బాగుగ దానశీలు రైన మీరు బలహేతువైన అన్నమును మాకు సంపాదింపుఁడు' అని "అశ్మన్మూర్జమ్" అను మంత్రముయొక్క చతుర్థపాదము చెప్పినది. ఊర్క్–బలహేతువైనది, అన్నం వై–అన్నమే. మరుతఃఁ=అగ్న్యాది దేవతలు, అన్నమ్–అన్నసంపాదకు లగుటచే అన్నస్వరూపులు. (అతఃఁ–ఈ కారణమువలన, యజమానఃఁ–యజమానుఁడు,) అన్నమ్–అన్నమును, అవరున్ధే ఏవ–నిశ్చయముగ పొందుచున్నాఁడు.

తాత్పర్యము: 'ఓ అగ్న్యాది దేవతలారా! దానశీలురైన మీరు బలహేతువైన ఆ యన్నమును మాకు సంపాదింపుఁడు' అని 'అశ్మన్మూర్జమ్' అను మంత్రముయొక్క చతుర్థపాదము చెప్పినది. బలహేతువైనది అన్నమే. అగ్న్యాది దేవతలు అన్నసంపాదకు లగుటచే అన్నస్వరూపులు కావున నిట్టి యర్థము గల మంత్రముచే పరిషేచనము చేసిన యజమానుఁడు నిశ్చయముగ అన్నమును పొందును. ఇచట 'ఊర్జమ్', 'మరుతఃఁ' అను పదముల తాత్పర్యము వివరింపఁబడినది.

4. అర్థము: "అశ్మగ్ంస్తే క్షుదముం తే శుగృచ్ఛతు యం ద్విష్మఃఁ" ఇతి ఆహ–'పాషాణ సదృశుఁడవైన ఓ యగ్ని! నీ యాఁకలిబాధయు, నీ సంతాపమును మేము ద్వేషించుచున్న శత్రువును పొందుఁగాక' అని యీ మంత్రము చెప్పినది. (యజమానఃఁ=యజమానుఁడు), యమ్–ఏ శత్రువును, ద్విష్టి–ద్వేషించుచున్నాఁడో, తమేవ–ఆ శత్రువునే, అస్య–ఈ యగ్నియొక్క, క్షుధా–ఆఁకలితోడను, శుచా చ–సంతాపముతోడను, అర్పయతి–అర్పించుచున్నాఁడు.

తాత్పర్యము: యజమానుఁడు ద్వేషించుచున్న శత్రువునకే ఈ యగ్నియొక్క యాఁకలిబాధను, సంతాపమును కలిగింపఁ జేయునని "అశ్మగ్ంస్తే క్షుదముం తే శుగృచ్ఛతు యం ద్విష్మఃఁ" అను మంత్రము చెప్పినది. "అశ్మగ్ంస్తే" ఇత్యాది మంత్రముయొక్క తాత్పర్యము నీ బ్రాహ్మణవాక్యము వివరించినది.

5. అర్థము: (యజమానఃఁ–యజమానుఁడు,) పరిషిఞ్చన్–అగ్నికి పరిషేచనము చేయుచు, త్రిఃఁ–మూఁడు పర్యాయములు, పర్యేతి=ప్రదక్షిణము చేయవలెను. అగ్నిఃఁ–అగ్ని, త్రివృత్ వై–ఆహవనీయాది భేదముచే త్రిగుణాత్మకుఁడు కదా! (ఏవం కృతవాన్–ఈ విధముగఁ జేసిన యజమానుఁడు,) అగ్నిఃఁ=అగ్ని, యావాన్–ఎంత పరిమాణము కలిగినవాఁడో, తస్యైవ–ఆ యాహవనీయాది త్రిగుణాత్మక సర్వ స్వరూపుఁడైన యగ్నియొక్క, శుచమ్–సంతాపమును, శమయతి–శమింపఁజేయుచున్నాఁడు.

తాత్పర్యము: యజమానుఁ డగ్నికి పరిషేచనము చేయుచు మూఁడు పర్యాయములు ప్రదక్షిణము చేయవలెను. ఆహవనీయ, గార్హపత్య, దాక్షిణాగ్ని భేదముచే అగ్ని త్రిగుణుఁడు. ఈ విధముగ పరిషేచనము చేయుచు మూఁడు పర్యాయములు ప్రదక్షిణము చేయుటచే యజమానుఁడు ఆహవనీయాదులచే త్రిగుణుఁడైన సమస్తాగ్నియొక్క సంతాపమును శమింపఁజేసినవాఁ డగును. పరిషేచన కాలమునందు ప్రదక్షిణావృత్తి యిచట విధింపఁబడినది.

6. అర్థము: (యజమానఃఁ–యజమానుఁడు,) పునఃఁ–మఱల, త్రిఃఁ–మూఁడు పర్యాయములు, పర్యేతి–(పరిషేచన రహితముగ) ప్రదక్షిణము చేయవలెను. షట్ సంపద్యన్తే=ఆఱు ప్రదక్షిణములు సంపన్నము లగుచున్నవి. ఋతవఃఁ–ఋతువులు, షట్ వై–ఆఱే. (అయమ్–ఈ యజమానుఁడు, అనేన–ఈ ప్రదక్షిణ షట్కముచే,) ఋతుభిరేవ–ఋతువులచేతనే, అస్య–ఈ యగ్నియొక్క, శుచమ్=సంతాపమును, శమయతి–శమింపఁ జేయుచున్నాఁడు.

తాత్పర్యము: యజమానుఁడు మఱల మూఁడు ప్రదక్షిణములు పరిషేచన రహితముగఁ జేయవలెను. పరిషేచన పూర్వక ప్రదక్షిణములు మూఁడు, పరిషేచన రహితముగ ప్రదక్షిణములు మూఁడును కలసి మొత్తము ఆఱు ప్రదక్షిణము లగుచున్నవి. ఋతువులు షట్సంఖ్యాకములే కనుక, సంఖ్యా సాదృశ్యముచే ఈ షట్ప్రదక్షిణములు చేసిన యజమానుఁడు ఆఱు ఋతువులచేతనే అగ్నియొక్క సంతాపమును శమింపఁజేయును. ఇచట పరిషేచన రహిత ప్రదక్షిణావృత్తి విహిత మైనది.

7. అర్థము: వేతసః యత్-వేతస మనెడి చెట్టు ఏది కలదో, ఏతత్-ఇది, ('పుష్పమ్' ఇతివిధేయప్రాధాన్యాత్ ఏతదితి నపుంసకలిఙ్గమ్.) అపామ్-ఉదకములకు, పుష్పం వై-పుష్ప స్థానీయమే. అవకాঃ-శైవాలములు (నాఁచు), శరঃ-ఉదకములయొక్క సారము. వేతసశాఖయా చ-వేతస మనెడి చెట్టుయొక్క కొమ్మ (కాడ) చేతమ, అవకాభిశ్చ-శైవాలముల (నాఁచు) చేతను, (అగ్నిమ్-అగ్నిని,) వికర్షతి-వికర్షణము చేయవలెను. ఆవঃ-ఉదకములు, శాన్తాঃ వై-(దాహనివారకము లగుటచే) శాంతములు కదాঃ (అయమ్-ఈ వికర్షణము చేసిన యజమానుఁడు,) శాన్తాభిঃ ఏవ=శాంతములైన ఋక్కులచేతనే, అస్య-ఈ యగ్ని యొక్క, శుచమ్=సంతాపమును, శమయతి-శమింపఁజేయుచున్నాఁడు. వేతసము-నీటిలో నుండెడి ప్రబ్బలి యనెడి చెట్టు. అవక శబ్దమునకు శైవాలము (నాఁచు) అని యర్థము.

తాత్పర్యము: వేతసపుఁజెట్టు ఉదకములకు పుష్పస్థానీయము. శైవాలములు ఉదకముల సారము. చితిపై భాగమున అటు నిటు చెదరివడిన అగ్నికణములను వేతసశాఖచేతను, శైవాలముచేతను అగ్నిలోనికి లాగవలెను. ఇదియే వికర్షణము. ఉదకములు దాహ నివారకము లగుటచే శాంతము లైనవి. అవ్సంబంధియగు వేతస శైవాల ద్వయముచే వికర్షణము చేయుటచే యజమానుఁడు శాంతములైన ఋక్కులచేతనే యీ యగ్నియొక్క సంతాపమును శమింపఁజేసినవాఁ డగును. "స నঃ పావక దీదివঃ" అను మంత్రమును వఠించుచు ఈ వికర్షణము చేయవలెను.

8. అర్థము: యঃ ప్రథమঃ వశঃ వై-గో మహిషాదులలో ఏ మొదటి పశువై తే, చితమగ్నిమ్-ఇష్టకలచే చితమైన యగ్నిని, అధిక్రామతి-అధిరోహించి యాక్రమించుచున్నదో, (అగ్నిঃ=అగ్ని,) తమ్-ఆ పశువును, శుచా=దాహము (మంట)చే, ప్రదహఃదగ్ధముచేయుటకు, ఈశ్వరঃ వై-సమర్థుఁడే. అతঃ-ఈ కారణమువలన, మణ్డూకేన-కప్పచేత, వికర్షతి-వికర్షణము చేయవలెను. ఏషঃ-ఈ మండూకము, పశూనామ్-పశువులలో, అనవజీవనీయঃ వై-ఉపజీవ్యము కానిది కదాঃ వా-లేదా, ఏషঃ-ఈ మండూకము, గ్రామ్యేషు పశుషు-గ్రామ్యపశువులయందు, న హితঃ-హిత మయినది కాదు. ఆరణ్యేషు-అరణ్య పశువులయందు, న హితঃ-హితమైనది కాదు. (అగ్నిঃ-అగ్ని,) తమేవ-ఆ మండూకమునే, శుచా-సంతాపముతో, అర్పయతి-కూర్చుచున్నది. (మండూకమునకు సంతాపమును గలుగఁజేయుచున్నది).

9. అర్థము: అష్టాభిঃ-"సముద్రస్య త్వా" ఇత్యాది మంత్రములెనిమిదింటిచేత, వికర్షతి-(పూర్వోక్తమైన) వికర్షణము చేయవలెను. గాయత్రీ=గాయత్రీ చ్ఛందస్సు, అష్టాక్షరా-ఎనిమి దక్షరములు కలది. అగ్నిঃ-అగ్ని, గాయత్రఃగాయత్రీ సంబంధి. అగ్నిঃ-అగ్ని, యావానేవ-ఆహవనీయాదులంచే ఎంత పరిమితి కలవాఁడో, (అయమ్-ఈ యజమానుఁడు,) తస్య-ఆ సర్వాగ్నియొక్క, శుచమ్-సంతాపమును, శమయతి=శమింపఁజేయుచున్నాఁడు.

తాత్పర్యము: యజమానుఁడు "సముద్రస్య త్వా" ఇత్యాది మంత్రము లెనిమిదింటిచేత, పూర్వమంత్రమున నభిహిత మైన వికర్షణము చేయవలెను. గాయత్రీ చ్ఛందస్సు ఎనిమి దక్షరములు కలది. గాయత్రియు, అగ్నియు ప్రజాపతినుండి పుట్టుటచే అగ్ని గాయత్రీ సంబంధి యగుచున్నాఁడు. కావున ఎనిమిది మంత్రములతో పఠించుచు నగ్ని వికర్షణము చేసిన యజమానుఁ డాహవనీయాది సర్వగుణ సంపన్నుఁడైన యగ్నియొక్క సంతాపమును శమింపఁజేసినవాఁ డగును. ఇచట వికర్షణమునందు "సముద్రస్య త్వా" ఇత్యాద్యష్ట మంత్ర వినియోగము విధింపఁబడినది.

10. అర్థము: పావకవతీభిఃపావక శబ్ద యుక్తములైన ఋక్కులచే, వికర్షతి=వికర్షణము చేయవలెను. పావకఃపావకుఁడైన యగ్ని, అన్నం వై=అన్నవచన హేతువగుటచేత అన్నమే. (అయమ్=పావక శబ్ద యుక్తములైన ఋక్కులచే వికర్షణము చేసిన యీ యజమానుఁడు,) అన్నేనైవ=అన్నముచేతనే, అస్య=ఈ యగ్నియొక్క, శుచమ్=సంతాపమును, శమయతి=శమింపఁజేయుచున్నాఁడు.

తాత్పర్యము: "పావకో అస్మభ్యగ్ం శివో భవ" ఇత్యాదులైన పావక శబ్ద యుక్తములైన ఋక్కులను పఠించుచు యజమానుఁడు వికర్షణము చేయవలెను. అగ్ని అన్నవచన హేతువగుటచే అన్న స్వరూపుఁడే కావున పావకశబ్ద యుతములైన ఋక్కులచే వికర్షణము చేసిన యజమానుఁ డీ యగ్నియొక్క సంతాపమును అన్నముచేతనే శమింపఁజేసినవాఁడగును. పూర్వము సామాన్యముగ విహితములైన మంత్రము లిచట 'పావకవతీభిః' అని విశేషముగ విహితము లైనవి.

11. అర్థము: అగ్నిఃయత్=అగ్ని యనుట యేది కలదో, ఏషఃఈ యగ్ని, మృత్యుఃవై=మృత్యువే. కృష్ణాజినంయత్=కృష్ణాజినము (జింకచర్మము) ఏది కలదో, ఏతత్=ఇది, బ్రహ్మణఃవేదముయొక్క, రూపమ్=రూపము. కార్ష్ణీ ఉపానహౌ=కృష్ణాజిన నిర్మిత పాదుకలను, ఉపముఞ్చతే=అగ్నిచితికి దగ్గఱ విడువవలెను. ఏవం సతి=ఇట్లు కాఁగా, బ్రహ్మణైవ=వేదముచేతనే, మృత్యోఃమృత్యువు, అన్తర్ధత్తే=అంతర్ధానమగుచున్నది.

తాత్పర్యము: అగ్ని దాహకుఁడగు మృత్యు స్వరూపుఁడే. కృష్ణాజినము వేదముయొక్క స్వరూపము. యజమానుఁడు కృష్ణాజిననిర్మిత పాదుకలను చితిదగ్గఱ విడువవలెను. అప్పుడు వేదముచేతనే మృత్యువు అంతర్ధానమగును.

12. అర్థము: మృత్యోఃమృత్యువు, అన్తర్ధత్తే=అంతర్ధాన మగుచున్నది. (ఏవమ్=ఈ విధముగ) అన్యాద్యాదపి=అన్యాద్యము కంటెను, (అన్తర్హితఃభవతి=అంతర్ధాన మగుచున్నది.) ఇతి=అని, ఆహుఃఅభిజ్ఞులు పలికిరి. (అతఃఈ కారణమువలన,) అన్యామ్=ఆ రెండుపాదుకలలో ఇతరమైన ఒకదానిని, ఉపముఞ్చతే=చిత్యగ్ని దగ్గఱ విడువవలెను. అన్యామ్=మఱియొకదానిని, న=విడువరాదు. (ఏవం సతి=ఇట్లు కాఁగా,) మృత్యోరేవ=మృత్యువే, అన్తర్ధత్తే=అంతర్ధాన మగుచున్నది. (యజమానఃయజమానుఁడు,) అన్యాద్యమ్=శ్రేష్ఠమైన యన్నమును, అవరున్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: 'పాదుకా ద్వయమును విడుచుటవలన మృత్యువు అంతర్ధాన మగును. శ్రేష్ఠమైన అన్నము కూడ అంతర్హిత మగును'. అని అభిజ్ఞులు పలికిరి కావున ఒక పాదుకను విడువవలెను. ఇంకొక పాదుకను విడువరాదు. ఈ విధముగఁ జేసిన యజమానుఁడు మృత్యువు నంతర్ధానము చేసినవాఁడగును. శ్రేష్ఠమైన అన్నమును పొందును. పాదుకాద్వయమును విడిచినచో దోష ముండుటచే ఒకదానికే వ్రతిమోక మిచట చెప్పఁబడినది.

13. అర్థము: "నమస్తే హరసే శోచిషే" ఇతి ఆహ='ఓ యగ్నీ! రసములను హరించునదియు, శోషణ హేతువైనదియు నగు నీ తేజస్సునకు నమస్కారము' అని "నమస్తే హరసే" ఇత్యాది మంత్రము చెప్పినది. వరీయాంసమ్=అధిక ధనవంతుని, నమస్కృత్య=నమస్కరించి, ఉపచరన్తి హి=సేవించుచున్నారు కదా!

తాత్పర్యము: 'ఓ యగ్నీ! రసములను హరించునదియు, శోషణ హేతువైనదియునగు నీ తేజస్సునకు నమస్కారము' అని "నమస్తే హరసే శోచిషే" అను మంత్రము చెప్పినది. లోకమునందు ధనవంతుని సేవించుటకై భృత్యుఁడు మొదట అతనికి నమస్కరించి, అనంతర మతనిని సేవించుచున్నాఁడు కదా! అట్లే ఇచటఁగూడ అధిక తేజస్వంతుఁడైన యగ్నియొక్క తేజస్సునకు నమస్కారమని యీ మంత్రము చెప్పినది.

14. అర్థము: "అన్వ్యం తే అన్న త్తవన్తు హేతయః" ఇతి ఆహ-'ఓ యగ్నీ! నీ జ్వాలలు మాకంటె నితరుఁడైన శత్రువును తపింపఁజేయుఁగాక' అని యీ మంత్రము చెప్పినది. (యజమానః=యజమానుఁడు,) యమ్-ఎవనిని, ద్వేష్టి-ద్వేషించుచున్నాఁడో, తమేవ-ఆ ద్వేష్యునే, అస్య-ఈ యగ్నియొక్క, తచా-సంతాపముతో, అర్పయతి-కలయఁజేయుచున్నాఁడు.

తాత్పర్యము: "అవ్యం తే అన్న త్తవన్తు హేతయః" అనెడి మంత్రభాగము 'ఓ యగ్నీ! నీ జ్వాలలు మాకంటె నితరుఁడైన శత్రువును తపింపఁజేయుఁగాక' అని చెప్పినది. కావున యజమానుఁడు ద్వేషించిన శత్రువునే ఈ యగ్నియొక్క జ్వాలలు తపింపఁజేయును.

15. అర్థము: "పావకో అన్నభ్యగ్ం శివో భవ" ఇతి ఆహ-'ఓ యగ్నీ! నీవు మాకొఱకు శుద్ధుఁడవు, శాంతుఁడవు కమ్ము' అని పూర్వోక్త మంత్రముయొక్క చతుర్థపాదము చెప్పినది. పావకః-అగ్ని, అన్నం వై-అన్నవచన హేతు వగుటచే అన్నరూపుఁడే. (అతః=ఈ కారణమువలన, యజమానః=యజమానుఁడు,) అన్నమ్-అన్నమును, అవరున్ధే ఏవ-నిశ్చయముగ పొందుచున్నాఁడు. ఇచట పూర్వ మంత్ర చతుర్థ పాద తాత్పర్యము చెప్పఁబడినది.

16. అర్థము: ద్వాభ్యామ్-రెండు ఋక్కులచేత, అధిక్రామతి-అధిరోహణము చేయవలెను. (ఇదమ్-ఈ అధిరోహణము,) ప్రతిష్ఠిత్యై-ప్రతిష్ఠకొఱకు, (భవతి-అగుచున్నది.)

తాత్పర్యము: "అపామిదం న్యయనమ్" ఇత్యాదులైన రెండు ఋక్కులను పఠించుచు యజమానుఁడు చితి నధిరోహణము చేయవలెను. ఇది ప్రతిష్ఠా దాయక మగును. "అపామిదం న్యయన" మిత్యాది మంత్ర సంఖ్యా విశిష్టమైన యధిరోహణ మిచట విధింపఁబడినది.

17. అర్థము: అవ్యవతీభ్యామ్-"అపామిదమ్" అను అవ్యవ్యయుక్త ఋక్కులు రెండింటిచేత, అధిక్రామతి-చితి నధిరోహించవలెను. (ఇదమ్-ఈ యధిరోహణము,) శాన్త్యై-శాంతికొఱకు, భవతి-అగుచున్నది.

తాత్పర్యము: "అపామిదం న్యయనగ్ం సముద్రస్య నివేశనమ్," ఈ ఋక్కునందు అవ్యవ్యయము కలదు. ఈ యవ్యవ్యయుక్తములైన రెండు ఋక్కులను పఠించుచు యజమానుఁడు చిత్యధిరోహణము చేయవలెను. ఈ యధిరోహణము శాంతికొఱకగును. పూర్వము సామాన్యాకారముగ వినియుక్తములైన మంత్రము లిచట విశేషాకారముగ వినియుక్తము లైనవి.

చతుర్థానువాకము సమాప్తము

---

## అథ వజ్రమకాణ్డే చతుర్థ ప్రపాఠకే వజ్రమోఽనువాకః।

మూలము: [1]నృషదే వడితి వ్యాహారయతి పఙ్క్త్యాఽఽహుత్యా యజ్ఞముఖమా రభతే [2]ఽక్షణ్వయా వ్యాహారయతి తస్మాదక్షణ్వయా వశవోఽఙ్గాని ప్ర హరన్తి ప్రతిష్ఠిత్యై [3]యద్వషట్కుర్యా ద్యాతయామాఽస్య వషట్కారః స్యాద్యన్న వషట్కుర్యా ద్రక్షాగ్ంసి యజ్ఞగ్ం హన్యుర్వడిత్యాహ పరోక్షమేవ వషట్కరోతి నాస్య యాతయామా వషట్కారో భవతి న యజ్ఞగ్ం రక్షాగ్ంసి ఘ్నన్తి [4]హుతాదో వా అన్యే దేవాః (౧)అహుతాదోఽన్యే తానగ్నిచిదేవోభయా న్ప్రీణాతి యే దేవా దేవానామితి దధ్నా మధుమిశ్రేణావోక్షతి హుతాదశ్చైవ దేవానహుతాదశ్చ యజమానః ప్రీణాతి శే యజమానం ప్రీణన్తి దధ్నైవ హుతాదః ప్రీణాతి మధుషాఽహుతాదో గ్రామ్యం వా ఏత దన్నం యద్దధ్యారణ్యం మధు యద్దధ్నా మధుమిశ్రేణావోక్షత్యుభయస్యావరుద్ధ్యై [5]గ్రుముష్టి నాఽవోక్షతి ప్రాజాపత్యః (౨)వై గ్రుముష్టిః సయోనిత్వాయ [6]ద్వాభ్యాం ప్రతిష్ఠిత్యా [7]అనుపరిచార మవోక్షత్యవరివర్గ మేవైనాన్ప్రీణాతి [8]వి వా ఏష ప్రాణైః ప్రజయా పశుభిర్ఋధ్యతే యోఽగ్నిం చిన్వన్నధిక్రామతి ప్రాణదా అపానదా ఇత్యాహ ప్రాణానేవాఽఽత్మన్ధత్తే వర్చోదా వరివోదా ఇత్యాహ ప్రజా వై వర్చః పశవో వరివః ప్రజామేవ పశూనాత్మన్ధత్త [9]ఇన్ద్రో వృత్రమహన్తం వృత్రః (౩)హతః షోడశభిర్ఋగ్భి రసినాత్వ ఏకామగ్నయేఽనీకవత ఆహుతి మవశ్యత్తా మజుహోత్తస్యాగ్ని రనీకవాన్త్వేన భాగధేయేన ప్రీతః షోడశధా వృత్రస్య భోగా

నవ్యదవ దైవ్యశ్వకర్మణేన పాప్మనో నిరముచ్యత [10]యదగ్నయేఽనీకవత ఆహుతిం జుహో
త్యగ్నిరేవాస్యానీకవాన్త్స్వేన భాగధేయేన ప్రీతః పాప్మానమపి దహతి వైశ్వకర్మణేన పాప్మనో
నిర్ముచ్యతే [11]యం కామయేత చిరం పాప్మనః (ళ)నిర్ముచ్యేతేత్యేకైకం తస్య జుహుయాచ్చి
రమేవ పాప్మనో నిర్ముచ్యతే యం కామయేత తాజక్పాప్మనో నిర్ముచ్యేతేతి సర్వాణి తస్యాను
ద్రుత్య జుహుయాత్తాజగేవ పాప్మనో నిర్ముచ్యతేఽథో ఖలు నాన్యైవ సూక్తాభ్యాం జుహోతి
నాన్యైవ సూక్తయోర్వీర్యం దధాత్యథో ప్రతిష్ఠిత్యై ॥ ౫ ॥
(దేవాః ప్రాజాపత్యో వృత్రశ్చరం పాప్మన శ్చత్వారిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే చతుర్థ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః ॥ ౫ ॥

## వేదార్థదీపిక

అవతారికః చతుర్థానువాకమునందు చిత్యగ్నికి పరిషేచనాదులు చెప్పఁబడినవి. ఈ పంచమానువాకమున వ్యాహారణాదులు చెప్పఁబడుచున్నవి. వ్యాహారణ మనఁగా విశిష్టమైన ఆహుతి హోమము. ఆహుతి విశేషమని భావము. వ్యాహారణాదులందు వినియోగింపఁబడు మంత్రములు చతుర్థకాండస్థ షష్ఠప్రపాఠకగత ప్రథమానువాకమువందుఁ గలవు. ఆ మంత్రము లా యనువాకమువందే వ్యాఖ్యానింపఁబడినవి.

1. అర్థము: "నృషదే వట్" ఇతి-"నృషదే వట్" ఇత్యాది మంత్రములచేత, వ్యాహారయతి-వ్యాహార హోమము చేయవలెను. వఙ్క్యాయ ఆహుత్యా-వంచత్వ సంఖ్యాకమైన ఆహుతిచే, యజ్ఞముఖమ్-యజ్ఞముఖమును, ఆరభతే=ఆరంభించుచున్నవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: "నృషదే వట్" ఇత్యాదు లయిన అయిదు మంత్రములచే యజమానుఁడు ఉత్తర వేదియందలి అగ్ని యందుఁ గాని, స్వయమాతృష్ణయందుఁ గాని హోమము చేయవలెను. ఈ పంచాహుతిచే యజ్ఞముఖము నారంభించినవాఁడగును. నృమ-మనుష్యమ, జఠరాగ్నిరూపేణ పీదతీతి-నృషత్. తస్మై-నృషదే. మనుష్యులందు జఠరాగ్ని రూపమున ఉన్న యగ్నికొఱకు, వట్=హవిస్సు దత్త మైనది అని యీ భాగ మున్న కర్థము. పంచత్వ సంఖ్యోపేతమైన యాహుతిచే యజ్ఞమునందు ముఖ్యమైన అంగము నారంభిం చిన ట్లగును.

2. అర్థము: అక్ష్ణయా=వక్రవద్ధతిగా, వ్యాఘారయతి=ఆఘార హోమము చేయవలెను. తస్మాత్=ఆ కారణమువలన, వశవః=వశువులు, అక్ష్ణయా=వంకరగా, అఙ్గాని=అవయవములను, ప్రహరన్తి=కొట్టుచున్నవి. అయమ్=ఈ వ్యాఘార హోమము, ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: పూర్వోక్తమైన వ్యాఘార హోమము వక్రరీతిగా జేయవలెను. దక్షిణపుటంచున ఆరంభించి ఉత్తరపు శ్రోణియందు ముగించునట్లుగా హవిస్సు నగ్నియం దుంచుట వక్రరీతి. వశువులు తమ యంగములను వంకరగానే తాడనము చేయుచుండును. ఈ విధముగ జేసిన వ్యాఘార హోమము ప్రతిష్ఠకొఱ కగును. ఇచట వ్యాఘారహోమమునకు వక్రత్వము విధింపబడినది.

3. అర్థము: వషట్ కుర్యాత్ యత్=వ్యాఘార హోమ సమయమున 'వషట్' అని చెప్పునెడల, అన్య=ఈ యగ్నియొక్క, వషట్కారః=వషట్కారము, యాతయామా=యాతయామము, స్యాత్=అగును. వషట్ న కుర్యాత్ యత్=వషట్కారము చేయనియెడల, రక్షాంసి=రాక్షసులు, యజ్ఞమ్=యజ్ఞమును, హన్యుః=హింసింతురు. (అతః=ఈ కారణమువలన,) వట్ ఇతి ఆహ='వట్' అని శ్రుతి చెప్పెను. ఏవం సతి=ఇట్లు కాగా, పరోక్షమేవ=పరోక్షముగానే, వషట్ కరోతి=వషట్కారము చేయుచున్నవాడగుచున్నాడు. అస్య=ఈ యగ్నియొక్క, వషట్కారః=వషట్కారము, యాతయామా=యాతయామము, న భవతి=అగుట లేదు. రక్షాంసి=రాక్షసులు, యజ్ఞమ్=యజ్ఞమును, న హన్తి=హింసించుట లేదు.

తాత్పర్యము: వ్యాఘార హోమము చేయునపుడు యజమానుడు 'వషట్' అని చెప్పినచో ఈ యగ్నికి చెప్పిన వషట్కారము యాతయామ మగును. 'వషట్' అని చెప్పనిచో రాక్షసులు ఇతని యజ్ఞమును నశింపజేయుదురు. అందువలన మంత్రమునందు 'వషట్' అనుటకు బదులుగా 'వట్' అని చెప్పబడినది. అనగా హోమము చేయుచు యజమానుడు 'వట్' అని యుచ్చరించవలెను. ఇప్పుడు వషట్కారము పరోక్షముగ వ్యక్త మగును. కాని ప్రత్యక్షముగ వ్యక్త మగుటలేదు. అందువలన ఈ యగ్నియొక్క వషట్కారము యాత యామము కాదు. రాక్షసులు యజ్ఞమును హింసింపరు కూడ. యాతయామము=సారవిహీనము.

4. అర్థము: అన్యే దేవాః=ఇతర దేవతలు (కొందఱు), హుతాదః వై=హుతమైన హవిస్సును భక్షించువారే. అన్యే=ఇతర దేవతలు (మఱికొందఱు), అహుతాదః=హుతముకాని హవిస్సును భక్షించువారు. అగ్నిచిదేవ=అగ్ని చయన కర్తయే, తాన్ ఉభయాన్=ఆ యుభయ దేవతలను, ప్రీణాతి=సంతోషపఱచుచున్నాడు. (అతః=ఇందువలన, యజమానః=యజమానుడు,) "యే దేవా దేవానామ్" ఇతి="యే దేవా దేవానాం యజ్ఞియా యజ్ఞియానామ్" ఇత్యాది మంత్ర ద్వయముచేత, మధుమిశ్రేణ దధ్నా=తేనెతో మిశ్రితమైన దధిచే, అవోక్షతి=అవోక్షణము (ప్రోక్షణము) చేయవలెను. (అనేన=ఈ ప్రోక్షణముచేత,) యజమానః=యజమానుడు, హుతాదః చ=హుతమైన హవిస్సును భక్షించువారుమునగు, దేవాన్=ఇంద్రాది దేవతలను, అహుతాదః చ=హుతముకాని హవిస్సును భక్షించు ప్రాణాది దేవతలను, ప్రీణాతి=సంతోషపఱచుచున్నాడు. (ప్రీతాః=సంతుష్టులైన ఆ యుభయ దేవతలు,) తం యజమానమ్=ఆ యుభయ దేవతలను సంతోషపఱచిన యజమానుని, ప్రీణన్తి=సంతోషపఱచుచున్నారు. (యజమానః=యజమానుడు,) హుతాదః=హుతాదులయిన ఇంద్రాది దేవతలను, దధ్నైవ=దధిచేతనే, ప్రీణాతి=సంతోషపెట్టుచున్నాడు. మధునా=తేనెచేత, అహుతాదః=అహుతాదులైన ప్రాణాది దేవతలను, ప్రీణాతి=సంతోషపెట్టుచున్నాడు. దధి యత్=దధి యేది కలదో, ఏతత్=ఇది, గ్రామ్యం వై=గ్రామమునందు లభ్యమగు అన్నమే. మధు=తేనె, ఆరణ్యమ్=అరణ్యమునందు లభ్యమగునది. మధుమిశ్రేణ దధ్నా=తేనెతో మిశ్రితమైన దధిచే, అవోక్షతి యత్=ప్రోక్షణము చేయుచున్నచో, ఏతత్=ఈ యవోక్షణము, ఉభయస్య=మధువు, దధి యనెడి ఉభయము యొక్క, అవరుద్ధ్యై=ప్రాప్తికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: ఇంద్రాది దేవతలు హుతమైన హవిస్సును భక్షించువారు. ప్రాణదేవతలు అహుతాదులు. ఆ యుభయ దేవతలను చయనకర్తయే సంతోషపఱచును కావున, యజమానుఁడు మధుమిశ్రితమైన దధిచే ప్రోక్షణము చేయవలెను. ఇట్లు చేసిన యజమానుఁడు హుతాదులు, అహుతాదులునైన దేవతలను సంతోషపఱచుచున్నాఁడు. సంతుష్టులైన ఆ యుభయ దేవత లా యజమానుని సంతోషపఱచుదురు. చయనకర్త దధిచేతనే హుతాదులైన యింద్రాది దేవతలను సంతోషపఱచును. అహుతాదులైన ప్రాణ దేవతలను మధువు చేత సంతోషపఱచును. దధి యనునది గ్రామమునందు లభించునట్టి అన్నము తేనె అరణ్యమునందు లభించునది. కావున మధుమిశ్రితమైన దధిచే అవోక్షణము చేసినచో ఆ యవోక్షణముచేత అగ్నిచిత్తు గ్రామ్యమైన దధిని, ఆరణ్యమైన మధువును పొందును. ఈ యవోక్షణ సమయమున [1]"యే దేవా దేవానామ్", [2]"యే దేవా దేవేషు" అనునట్టి ఈ ప్రతీకములు గల రెండు మంత్రములను వినియోగించవలెను.

1. అర్థము: గ్రుముష్టినా-స్థూలమైన దర్భముష్టిచే, అవోక్షతి-ప్రోక్షణము చేయవలెను. గ్రుముష్టిః-స్థూల దర్భముష్టి, ప్రాజావత్యః వై-(ప్రజావతివలె ప్రౌఢమైనది కనుక) ప్రాజాపత్యము. (ప్రజాపతి సంబంధమైనది.) ఏతత్-ఇది, సయోనిత్వాయ-సమాన స్థానత్వముకొఱకు, భవతి-అగుచున్నది.

తాత్పర్యము: గ్రుః-స్థూలః దర్భముష్టిః. గ్రుముష్టిః. స్థూలమైన దర్భముష్టిచే పూర్వోక్తమైన మధుమిశ్రిత దధిని ప్రోక్షణము చేయవలెను. అగ్నిపైని చల్లవలెనని యర్థము. దర్భముష్టి-దర్భలకట్ట. ఈ దర్భముష్టి ప్రజాపతివలె ప్రౌఢమైనది కావున ప్రాజాపత్య మైనది. అగ్ని ప్రజాపతినుండి పుట్టెను కావున అగ్నియు ప్రాజాపత్యమే. కనుక గ్రుముష్టిచే పూర్వోక్త మధుమిశ్రిత దధి నగ్నిపైని ప్రోక్షించినచో సయోనిత్వము (సమాన స్థానత్వము) ఏర్పడును.

6. అర్థము: ద్వాభ్యామ్-(పూర్వోక్తములయిన) రెండు మంత్రములచేత, అవోక్షతి-అవోక్షణము చేయవలెను. ఏతత్-రెండుమంత్రములచేఁ జేసిన ఈ యవోక్షణము, ప్రతిష్ఠిత్యై-ప్రతిష్ఠకొఱకు, భవతి-అగుచున్నది.

తాత్పర్యము: [1]"యే దేవా దేవానామ్", [2]"యే దేవా దేవేషు" అను రెండు మంత్రములను పఠించుచు పూర్వోక్తమైన ప్రోక్షణము చేయవలెను. ఏతన్మంత్రద్వయోచ్చారణ పూర్వక ప్రోక్షణము ప్రతిష్ఠా దాయక మగును. ఇచట మంత్రద్విత్వము ప్రశంసింపఁబడినది.

7. అర్థము: అను పరిచారమేవ-అనుక్రమముగ అంతటను తిరుగుచునే, అవోక్షతి-ప్రోక్షణము చేయవలెను. (ఏవం సతి-ఇట్లు కాఁగా,) అవరివర్గమేవ-ఏ యొకదానిని విడిచిపెట్టకయే, ఏనాన్-ఈ అగ్న్యవయవములను, ప్రీణాతి-సంతోషపఱచుచున్నవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: యజమానుఁడు పరుపగ నగ్నికి అంతటను తిరుగుచునే ప్రోక్షణము చేయవలెను. ఇట్లు చేసిన యజమానుఁడొక్క యంశమును గూడ విడిచిపెట్టకయే యీ యగ్నియొక్క యవయవముల నన్నిటిని సంతోషపఱచినవాఁ డగును. ఇచట ప్రోక్షణ సమయమునందు పరిభ్రమణము విహిత మైనది.

8. అర్థము: యః-ఏ యజమానుఁడు, అగ్నిమ్-అగ్నిని, చిన్వన్-చయనము చేయుచు, అధిక్రామతి-చితిని అధిరోహించుచున్నాఁడో, ఏషః-ఈ యజమానుఁడు, ప్రాణైః-ప్రాణములచేత, ప్రజయా-సంతానముచేత పశుభిః-పశువులచేతను, వ్యృధ్యతే వై-నిశ్చయముగ వియుక్తుఁ డగుచున్నాఁడు. "ప్రాణదా అపానదాః", ఇతి ఆహ-'అగ్ని ప్రాణమును సుస్థిరము చేయువాఁడు, అపానమును సుస్థిరము చేయువాఁడు' అని యీ మంత్రభాగము చెప్పుటచే, (ఈ మంత్రముచే అగ్నిని ప్రార్థించుటచే), ప్రాణానేవ-ప్రాణములనే, ఆత్మన్-తనయందు, (యజమానః-యజమానుఁడు) ధత్తే-ధరించుచున్నాఁడు. "వర్ష్మదా వరివోదాః" ఇతిఆహ-'అగ్ని బలమును, పశువులను ఇచ్చువాఁడు' అని యీ మంత్రభాగము చెప్పినది. ప్రజా వై-

ప్రజయే, వర్చః=బలము. పశవః=పశువులు, వరివః=వరివశ్శబ్దార్థములు. (కావున యజమానుఁ డీ మంత్ర భాగముచే నగ్నిని ప్రార్థించుటచే), ప్రజామ్=సంతానమును, పశూన్=పశువులను, ఆత్మన్=తనయందు, ధత్తే=స్థాపించుకొనుచున్నాఁడు.

తాత్పర్యము: అగ్ని చయనకాలమునందు అగ్ని నధిరోహించిన యజమానుఁడు ప్రాణములను, సంతానమును, పశువులను పోఁగొట్టుకొనును. కావున యజమానుఁడు అధిరోహణ కాలమునందు అగ్ని ప్రాణాది దానము చేయునని చెప్పునట్టి "ప్రాణదా అపానదాః" అను మంత్రముచే అగ్నిని ప్రార్థించినచో, ప్రాణములను తనయందు సుస్థిరములనుగాఁ జేసికొనును. "వర్చోదా వరివోదాః" అగ్ని బలమును పశువులను ఇచ్చునని చెప్పునట్టి యీ మంత్రముచే అగ్నిని ప్రార్థించినచో, ఆ యజమానుఁడు బలమును, పశువులను తనకు సుస్థిరము లగునట్లుగాఁ జేసికొనును. ఇచట ప్రాణాదిదాన ప్రశస్తి పూర్వక మంత్రము చెప్పఁబడినది.

9. అర్థము: ఇన్ద్రియ=ఇంద్రుఁడు, వృత్రమ్=వృత్రుని, అహన్=(వజ్రాయుధముచే,) కొట్టెను. హతః=కొట్టఁబడిన, వృత్రః=వృత్రుఁడు, షోడశభిః భోగైః=పదునాఱు సర్పాకార శరీరములచే, తమ్=ఆ యింద్రుని, అసినాత్=బంధించెను. సః=ఆ యింద్రుఁడు, అనీకవతే=సైన్యసహితుఁడైన, అగ్నయే=అగ్నికొఱకు, ఏతా మాహుతిమ్=[1]"అగ్నిస్తిగ్మేన జ్యోతిషా" అను మంత్రద్వయముచేత సాధ్యమైన ఆహుతిని, అపశ్యత్=కనుఁగొనెను. (తదా=అప్పుడు,) తామ్=ఆ యాహుతిని, అజుహోత్=హోమము చేసెను. తస్య=ఆ యింద్రునకు, అనీకవాన్=సైన్యసహితుఁడైన, అగ్నిః=అగ్ని, స్వేన భాగధేయేన=తనదియైన హవిర్భాగముచేత, ప్రీతః=సంతుష్టుఁడై, వృత్రస్య=వృత్రునియొక్క, షోడశధా భోగానపి=పదునాఱు విధములుగానున్న సర్పాకారములనుకూడ, అదహత్=దహించెను. (తతః=అనంతరము, సః=ఆ యింద్రుఁడు,) వైశ్వకర్మణేన="య ఇమా విశ్వా భూతాని" ఇత్యాది సూక్తద్వయ సాధ్యమైన వైశ్వకర్మణ హోమముచేత, పాప్మనః=వృత్రవధజన్య పాపమునుండి, నిరముచ్యత=నిర్ముక్తుఁడయ్యెను.

తాత్పర్యము: పూర్వమింద్రుఁడు వృత్రాసురుని తన వజ్రాయుధముచేత కొట్టెను. వజ్రాయుధముయొక్క ఘాతమునకు గురియైన వృత్రాసురుఁడు అసుర మాయచే పదునాఱు సర్పాకారశరీరములచే నా యింద్రుని హస్తపాదాద్యవయవములందు అనేక విధములుగ బంధించెను. అప్పు డింద్రుఁడు ప్రతీకారచర్యగా సైన్యసమేతుఁడైన యగ్నికొఱకు "అగ్నిస్తిగ్మేన" ఇత్యాది మంత్రద్వయ సాధ్యమైన యాహుతిని కమఁగొని, ఆ యాహుతిని హోమము చేసెను. సైన్యసహితుఁడైన యా యగ్ని తనదియైన హవిర్భాగముచే సంతుష్టుఁడై వృత్రాసురునియొక్క షోడశ సర్పశరీరములను దహించెను. అనంతర మింద్రుఁడు "య ఇమా విశ్వా భువనాని" ఇత్యాది సూక్త ద్వయముచే సాధ్యమైన వైశ్వకర్మణ హోమము చేసి వృత్రవధజన్య పాపమునుండి విముక్తుఁడయ్యెను. "అగ్నిస్తిగ్మేన" ఇత్యాది మంత్రద్వయము చతుర్థ కాండస్థ షష్ఠ ప్రపాఠకగత ప్రథమానువాకాంతమున నున్నది. "య ఇమా విశ్వా భూతాని" ఇత్యాది సూక్తద్వయము చతుర్థకాండస్థ షష్ఠ ప్రపాఠకగత ద్వితీయానువాకారంభమున నున్నది. ఈ హోమమును విధించుటకు ముఁదుగా ఇచట హోమప్రశంస చేయఁబడినది.

10. అర్థము: అనీకవతే=సైన్యసహితుఁడైన, అగ్నయే=అగ్నికొఱకు, ఆహుతిమ్=ఆహుతిని, జుహుయాత్ యత్=హోమము చేయుచో, అనీకవాన్=సైన్యవంతుఁడైన, అగ్నిరేవ=అగ్నియే, స్వేన భాగధేయేన=తన హవిర్భాగముచేత, ప్రీతః=సంతోషించినవాఁడై, అస్య=ఈ యజమానునియొక్క, పాప్మానమపి=పాపమును గూడ, దహతి=దగ్ధము చేయుచున్నాఁడు. (అయమ్=ఈ యజమానుఁడు,) వైశ్వకర్మణేన=వైశ్వకర్మణ హోమముచేత, పాప్మనః=పాపమునుండి, నిర్ముచ్యతే=నిశ్శేషముగ విడువఁబడుచున్నాఁడు.

తాత్పర్యము: సేనా సహితుఁడైన యగ్నికొఱకు పూర్వమంత్రోక్తమైన యాహుతిని హోమము చేయునెడల సేనాసహితుఁడయిన అగ్నియే తనకర్పించిన హవిర్భాగముచే తృప్తుఁడై యీ యజమానునియొక్క పాపమును గూడ

దహింపఁజేయును. ఇచట పాప మనఁగా రోగాదిరూప దృష్ట బాధా హేతువైన పాపము. అపి శబ్దమువలన శత్రునాశము కూడ వ్యక్త మగుచున్నది. పిమ్మట వైశ్వకర్మణ హోమముచేత ఈ యజమానుఁడు వరక హేతువైన పారలౌకిక పాపముమండి నిర్ముక్తుఁ డగును. పూర్వమంత్రమున ప్రశంసింపఁబడిన మంత్ర ద్వయ సాధ్యమును, సూక్తద్వయి సాధ్యమును అయిన హోమద్వయము ఇచట విహిత మైనది.

11. అర్థము: చిరమ్=చాలకొలము, పాప్మనః=పాపమునుండి, నిర్ముచ్యేత=నిర్ముక్తుఁడగుఁగాక అని, యమ్=ఏ పురుషుని ఉద్దేశించి, (అధ్వర్యుః=అధ్వర్యుఁడు,) కామయేత=కోరునో, తస్య=ఆ పురుషుని నిమిత్తము, ఏకైకమ్=ఒక్కొక్క మంత్రమును, (ఉచ్చార్య=ఉచ్చరించి,) జుహుయాత్=హోమము చేయవలెను. (తదా=అప్పుడు, సః=ఆ పురుషుఁడు,) చిరమేవ=చాలకాలమే, పాప్మనః=పాపమునుండి, నిర్ముచ్యతే=నిర్ముక్తుఁడగుచున్నాఁడు. తూజక్=శీఘ్రముగ, పాప్మనః=పాపమునుండి, నిర్ముచ్యేత ఇతి=నిర్ముక్తుఁడగుఁగాక యని, (అధ్వర్యుః=అధ్వర్యుడు,) యమ్=ఏ యజమాను నుద్దేశించి, కామయేత=కోరునో, తస్య=ఆ యజమానుని నిమిత్తము, పర్వాణి అనుద్రుత్య=సర్వసూక్తములను వెంటనే ఉచ్చరించి, జుహుయాత్=హోమము చేయవలెను. (తదా=అప్పుడు, అయమ్=ఈ యజమానుఁడు,) తూజగేవ=శీఘ్రముగానే (వెంటనే), పాప్మనః=పాపమునుండి, నిర్ముచ్యతే=నిశ్శేషముగ విడిపింపఁబడుచున్నాఁడు. అథో ఖలు=అందువలననే, సూక్తాభ్యామేవ=అన్నిసూక్తములచేతనే, నానైవ జుహోతి=అనేకములుగనే హోమము చేయవలెను. (తదా=అప్పుడు,) సూక్తయోః=అన్ని సూక్తములందును, వీర్యమ్=సామర్థ్యమును, దధాత్యేవ=నిశ్చయముగ స్థాపించుచున్నాఁడు. అథో=మఱియు, (అయం పక్షః=ఈ పక్షము,) ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠకొఱకు, భవతి=అగునున్నది.

తాత్పర్యము: వైశ్వకర్మణ హోమము ప్రతిమంత్రము ఒక్కొక్క హోమము చేయవలెనా? సూక్తద్వయమును ఒక్కసారిగా నుచ్చరించి యొక్కపర్యాయమే హోమ మంతయుఁ జేయవలెనా? లేక ఒక్కొక్క సూక్తము నుచ్చరించి హోమము చేయవలెనా? అని సమస్య కలుగఁగా, ఇందు ఆద్యపక్షద్వయము శాఖాంతరగతముగ నంగీకరించి చెప్పఁబడుచున్నది. పిమ్మట మూఁడవ పక్షము శ్రేయస్కరమని సిద్ధాంతము చేయఁబడినది.

[1]చాలకొలమునకు పాపమునుండి విముక్తుఁడు కావలెనని యే యజమాను నుద్దేశించి యధ్వర్యుఁడు సంకల్పించునో, ఆ యజమానుని నిమిత్తము ఒక్కొక్క మంత్రము నుచ్చరించుచు ఒక్కొక్క హోమము చేయవలెను. అప్పు డా యజమానుఁడు చాలకాలమునకు పాపమునుండి విముక్తుఁ డగును. అనఁగా క్రమక్రమముగా పాపవిముక్తుఁ డగునని భావము. [2]శీఘ్రముగా పాపమునుండి విముక్తుఁడు కావలెనని యే యజమాను నుద్దేశించి యధ్వర్యుఁడు కోరునో, అప్పు డధ్వర్యుఁ డా యజమానుని నిమిత్తము సర్వ సూక్తములను ఒక్కసారిగా నుచ్చరించి హోమము చేయవలయును. అప్పు డా యజమానుఁడు శీఘ్రముగ పాప నిర్ముక్తుఁడగును. మఱియు సూక్తద్వయమును వేఱువేఱుగా నుచ్చరించుచు వేఱువేఱుగా హోమము చేయుచో సూక్తద్వయమునందు సామర్థ్యమును స్థాపించినవాఁ డగుచున్నాఁడు. మఱియు నీ పక్షము ప్రతిష్ఠాహేతువగుచున్నది. అందువలన ఈ పక్షమే శ్రేయస్కర మైనది.

పంచమానువాకము సమాప్తము.

---

## అథ వజ్ఞమకాణ్డే చతుర్థ ప్రపాఠకే షష్ఠోఽనువాకః।

మూలము: [1]ఉదేనముత్తరాం నయేతి సమిధ ఆ దధాతి యథా జనం యతేఽవసం కరోతి తాదృగేవ త[2]త్తత్ర ఆ దధాతి త్రివృద్వా అగ్ని ర్యావానేవాగ్ని స్తస్మై భాగధేయం కరో[3]త్యాదుమ్బరీ ర్భవత్యూర్గ్వా ఉదుమ్బర ఊర్జమేవాస్మా అపి దధా[4]త్యుదు త్వా విశ్వే దేవా ఇత్యాహ ప్రాణా వై విశ్వే దేవాః ప్రాణైః (౧) ఏవైన ముద్యచ్ఛతే[5]గ్నే భరన్తు చిత్తిభిరిత్యాహ యస్మా ఏవైనం చిత్తాయోద్యచ్ఛతే తేనైవైనగ్ం సమర్ధయతి [6]వజ్ఞ దిశో దైవీర్యజ్ఞమవన్తు దేవీరి త్యాహ దిశో హ్యేషోఽను ప్రచ్యవతే[7]ఽపామతిం దుర్మతిం బాధమానా ఇత్యాహ రక్షసా మప హత్యై [8]రాయస్పోషే యజ్ఞపతి మాభజన్తీ రిత్యాహ పశవో వై రాయస్పోషాః (౨) పశూనే వావ రున్ధే [9]షడ్భిర్హరతి షడ్వా ఋతవ ఋతుభిరేవైనగ్ం హరతి [10]ద్వే పరిగృహ్యవతీ భవతో రక్షసా మపహత్యై [11]సూర్యరశ్మి ర్హరికేశః పురస్తాదిత్యాహ ప్రసూత్యై [12]తతః పావకా ఆశిషో నో జుషన్తామిత్యాహున్నం వై పావకోఽన్న మేవావ రున్ధే [13]దేవాసురాః సంయత్తా ఆసన్తే దేవా ఏతదప్రతిరథ మపశ్యన్తేన వై తేఽప్రతి (౩)అసురా నజయ న్తదప్రతిరథస్యాప్రతిర థత్వం యదప్రతిరథం ద్వితీయో హోతాఽన్వాహాప్రత్యేవ తేన యజమానో భ్రాతృవ్యాన్జయ త్యథో అనభిజితమేవాభి జయతి [14]దశర్చం భవతి దశాక్షరా విరాడ్విరాజైవాన్నాద్య ప్రతి ష్ఠ

[15]శ్యనదివ వా అన్తరిక్ష మన్తరిక్షమివాఽఽగ్నీధ్ర మాగ్నీధ్రే (4)అశ్మానం ని దధాతి నక్ష్వాయ
[16]ద్వార్ట్యాం ప్రతిష్ఠిత్యై [17]విమాన ఏష దివో మధ్య ఆస్త ఇత్యాహ ప్యేవైతయా మిమీతే
[18]మధ్యే దివో నిహితః పృశ్నిరశ్మేత్యాహాన్నం వై పృశ్న్యన్నమేవావ రున్ధే [19]చతస్రశ్చి రావృ
ద్ధ్వదితి చత్వారి ఛన్దాగ్ంసి ఛన్దోభిరేవ [20]ఇన్ద్రం విశ్వా అవీవృధన్నిత్యాహ వృద్ధిమేవోపావర్తతే
[21]వాతాగ్ం సప్తిం వరిమ్ (5)ఇత్యాహాన్నం వై వాజోఽన్నమేవావ రున్ధే [22]సుమ్నహూ
ర్యజ్ఞో దేవాగ్ం ఆ చ వక్షదిత్యాహ ప్రజా వై వశవ సుమ్నం ప్రజామేవ వశూనాత్మన్ధత్తే
[23]యక్షదగ్నిర్దివో దివాగ్ం ఆ చ వక్షదిత్యాహ స్వగాకృత్యై [24]వాతస్య మా ప్రనవేనోద్గ్రభీ
దోదగ్రభీదిత్యాహాసౌ వా ఆదిత్య ఉద్యన్నుద్గ్రభీత ఏష నిమ్రోచ న్నిగ్రాభో బ్రహ్మణై
వాఽఽత్మాన ముద్గృహ్ణాతి బ్రహ్మణా భ్రాతృవ్యం ని గృహ్ణాతి ॥ 3 ॥

(ప్రైషైర్ బోధోఽవ్రత్యాగ్నీధ్రే వరిమేష దశ చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే చతుర్థ ప్రపాఠకే షష్ఠోఽనువాకః ॥ ౬ ॥

## వేదార్థదీపిక

అవతారికః పంచమానువాకమునందు వ్యాహృత హోమము, ప్రోక్షణము, వైశ్వకర్మణహోమాదికము విహితములైనవి. ఈ షష్ఠానువాకమువందు సమిదాధానము చెప్పఁబడుచున్నది. అగ్నీధ్ర స్థానమునన్న యగ్నియందు మాఁడు రొదుంబరి సమిధలనుంచి పిమ్మట ఆ యగ్నిని తీసికొని పశుబంధప్రదేశమునకుఁ గొనిపోవుట యీ యనువాకమునఁ జెప్పఁబడు చున్నది. ఇచట వినియోగింపఁబడు మంత్రము లన్నియు చతుర్థకాండస్థ షష్ఠ ప్రపాఠకగత తృతీయానువాకమునందుఁ గలవు. ఆ మంత్రము లా యనువాకమునందే వ్యాఖ్యానింపఁబడినవి.

1. అర్థము: "ఊర్ధ్వనస్ముత్తరాం నయ" ఇతి-'ఓ యగ్నిః ఈ యజమానునకు ఉత్కృష్టమైన యైశ్వర్యము నొసఁగుము'. అనెడి ఈ మంత్రముచేత, సమిధఃసమిధలను, ఆదధాతి-ఆధానము చేయవలెను. యథా-ఏ విధముగా,

జనమ్=దూరదేశమందున్న జనమును గూర్చి, యతే=పోవుచున్న పురుషునికొఱకు, అవసమ్=మార్గరక్షకమైన పాథేయమును, కరోతి=చేయుచున్నాఁడో, తత్=ఆ సమిదాధానము, తాదృగేవ=అటువంటిదే.

తాత్పర్యము: "ఉదేనముత్తరాం నయ" ఇత్యాదులయిన మూఁడు ఋక్కులను పఠించుచు అధ్వర్యుఁడు మోదుగు సమిధలను మూఁడింటి నగ్న్యాయం దుంచవలెను. దూరదేశమందున్న జనము నుద్దేశించి పోవుచున్న పురుషున కొసఁగు పాథేయమువంటిదే ప్రాగ్దిశకుఁబోవుచున్న యగ్న్యాయందలి సమిదాధానము.

2. అర్థము: త్రిస్రః=మూఁడు సమిధలను, ఆదధాతి=(అగ్న్యాయందు) ఆధానము చేయవలెను. అగ్నిః=అగ్ని, త్రివృత్ వై=ఆహవనీయాది గుణత్రయము కలవాఁడు కదాఁ అగ్నిః=అగ్ని, యావానేవ=ఆహవనీయాది గుణములచే నెంత పరిమాణము కలవాఁడో, తస్మై=తావత్పరిమాణము గల యగ్న్యాకొఱకు, భాగధేయమ్=సమిద్రూప హవిర్భాగమును, కరోతి=చేయుచున్నాఁడు.

తాత్పర్యము: అగ్న్యాయందు మూఁడు (జౌదుంబరి) సమిధల నుంచవలెను. అగ్ని ఆహవనీయాది భేదముచే త్రివృత్తు (త్రిగుణాత్ముఁడు) కదాఁ ఈ విధముగ మూఁడు సమిధల నాధానము చేసిన యధ్వర్యుఁ డాహవనీయాదులచే సంపూర్ణుఁడయిన యా యగ్న్యాకొఱకు సమిద్రూపమైన భాగమును కల్పించినవాఁ డగును. ఇచట సమిధల సంఖ్య విధింపఁబడినది.

3. అర్థము: జౌదుమ్బరిః=పూర్వోక్తము లయిన సమిధలు మేడిచెట్టునకు సంబంధించినవి, భవన్తి=ఉండవలెను. ఊదుమ్బరః=మేడిచెట్టు, ఊర్క్ వై=బలరూప మైనదే. (అతః=ఈ కారణమువలన, అయమ్=ఈ జౌదుంబరి సమిత్తు నాధానము చేసిన యధ్వర్యుఁడు,) అస్య=ఈ యగ్న్యాకి, ఊర్జమేవ=బలమునే, అపిదధాతి=ఉంచినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వోక్త సమిధలు మేడిచెట్టునకు సంబంధించినవై యుండవలెను. మేడిచెట్టు బలస్వరూప మైనదే, కావున జౌదుంబరి సమిధల నాధానము చేసిన యధ్వర్యుఁ డీ యగ్న్యాకి బలమునే సమకూర్చినవాఁ డగుము. ఇచట సమిద్రూపమైన ద్రవ్యము విహిత మైనది.

4. అర్థము: "ఉదు త్వా విశ్వే దేవాఃఁ" ఇతి ఆహ='ఓ యగ్నీ! సర్వప్రాణరూప దేవతలు నిన్ను ఉద్యమన కుశలము లయిన యింద్రియ వృత్తులచేతనే నిన్ను ఊర్ధ్వమున భరించుచున్నారు' అని "ఉదు త్వా" అను మంత్రము చెప్పినది. విశ్వే దేవాఃఁ=సర్వ దేవతలు, ప్రాణాఃఁ వై=ప్రాణరూపులే. ప్రాణైరేవ=ప్రాణములచేతనే, ఏనమ్=ఈ యగ్న్యాని, ఉద్యచ్ఛతే=పైకి ఎత్తుచున్నవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: ఓ యగ్నీ! నిన్ను సర్వ ప్రాణరూప దేవతలు ఉద్యమన కుశలములైన యింద్రియ వృత్తులచే పై భాగమునే భరింతురుఁగాక. యని "ఉదు త్వా" అను మంత్రము చెప్పినది. విశ్వేదేవ శబ్దము ప్రాణవాచకమే కావున, అధ్వర్యుఁ డగ్న్యాని ప్రాణములచేతనే ఊర్ధ్వమున కెత్తినవాఁ డగును. "ఉదుత్వా" అను మంత్రమునందలి 'విశ్వేదేవ' శబ్దముయొక్క అర్థ మిచట వివరింపఁబడినది. ఈ మంత్రమును పఠించుచు అధ్వర్యుఁ డగ్న్యాని పై భాగమున కెత్తవలెను. దీవ్యన్తి=స్వ స్వ కార్యేషు వ్యవహరన్తీతి దేవాఃఁ=ప్రాణాఃఁ. స్వ స్వ కార్యములందు వ్యవహరించుచున్నవి కావున దేవ శబ్దమునకు ప్రాణములని వ్యుత్పత్త్యర్థము.

5. అర్థము: "అగ్నే భరన్తు చిత్తిభిః" ఇతి ఆహ='ఓ యగ్నీ! ప్రాణదేవతలు నిన్ను ఇంద్రియ వృత్తులచే భరింతురుగాక అని 'అగ్నే భరన్తు' అను రెండవ పాదము చెప్పినది. యస్మై చిత్తాయ=ఏ కార్యముకొఱకు, (అధ్వర్యుఃఁ అధ్వర్యుఁడు) ఏనమ్=ఈ యగ్న్యాని, ఉద్యచ్ఛతే=ఊర్ధ్వమున కెత్తుచున్నాఁడో, తేనైవ=ఆ కార్యముచేతనే, ఏనమ్=ఈ యగ్న్యాని, సమర్ధయతి=సమృద్ధునిగాఁ జేయుచున్నాఁడు.

తాత్పర్యము: "ఉదు త్వా" అను మంత్రమునొక్క ద్వితీయ పాదమునందలి చిత్తి శబ్దమునకు అభిమత కార్యమని యర్థము. అధ్వర్యుఁడే కార్యముకొఱకీయగ్ని నూర్ధ్వమున కెత్తుచున్నాఁడో, ఆ కార్యముచేతనే యీ యగ్నిని సమృద్ధునిగాఁ జేయుచున్నాఁడు. మంత్రద్వితీయ పాదమునందలి చిత్తి శబ్దముచేత చిత్తము సూచింపఁబడుచున్నది. చిత్త మనఁగా అభిమత కార్యమని భావము. ఈ యర్థమే యిచట వివరింపఁబడినది.

6. అర్థము: "వశ్చ దిశో దైవీర్యజ్ఞ మవన్తు దేవీః" ఇతి అహ-'ఈ యైదు దిక్కులు ఇంద్ర యమాది దేవతలకు సంబంధించినవి. స్వయముగ దేవతారూపములు. అట్టి యీ దిక్కులు యజ్ఞమును రక్షించుఁగాక' అని వశ్చ దిశో దైవీః" ఇత్యాది మంత్రభాగము చెప్పుటచే, ఏషః-ఈ యజమానుఁడు, దిశః-వంచ దిక్కులను, అమ్రవ్యవతే హి-యజ్ఞరక్షణమునకై యనుక్రమముగ ప్రేరణ చేయుచున్నవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: "వశ్చ దిశో దైవీర్యజ్ఞ మవన్తు దేవీః" 'ఇంద్ర యమాది దేవతలకు సంబంధించినవియు, స్వయముగ దేవతాస్వరూపములు నగు ప్రాచ్యాది పంచదిక్కులు యజ్ఞమును రక్షించుఁగాక' యని "వశ్చ దిశో దైవీః" ఇత్యాది మంత్రములలో మొదటి మంత్రమునొక్క ప్రథమపాదము చెప్పుటచే ఈ యజమానుఁడు ప్రాచ్యాది పంచదిక్కులను వరునగా యజ్ఞరక్షణమునకై ప్రేరణ చేయుచున్నాఁడని భావము.

7. అర్థము: "అపామతిం దుర్మతిం బాధమానాः" ఇతి అహ-'పూర్వోక్తములయిన ప్రాచ్యాది పంచదిక్కులు మా ప్రజ్ఞా మాంద్యమును, పాపవిషయమైన దుర్బుద్ధిని పోఁగొట్టుచున్నవియై యజ్ఞమును రక్షించుఁ గాక' యని పూర్వోక్త మంత్రమునొక్క ద్వితీయ పాదము చెప్పినది. (ఇయముక్తిः-ఈ చెప్పుట,) రక్షసామ్-రాక్షసులయొక్క, అపహత్యै-నాశముకొఱకు, భవతి-అగుచున్నది.

తాత్పర్యము: ప్రజ్ఞా మాంద్యము, పాపవిషయక దుర్బుద్ధియు రాక్షస కల్పితములు కావున, ఆ రెండింటికి బాధ కలుగఁ గానే రాక్షస నాశము జరుగునని యీ బ్రాహ్మణవాక్యము చెప్పుచున్నది. రెండవ పాదమునొక్క తాత్పర్య మిచట వివరింపఁబడినది.

8. అర్థము: "రాయస్పోషే యజ్ఞపతిమాభజన్తీः" ఇతి అహ-'పూర్వోక్త ప్రాచ్యాది దిక్కులు ధన సమృద్ధియందు యజ్ఞ పతియగు యజమానుని అంతటను సేవించుచున్నవై యజ్ఞమును రక్షించుఁగాక' యని తృతీయ పాదము చెప్పినది. వశవः వై-పశువులే, రాయస్పోషः-ధనసమృద్ధి. (తతः-అందువలన, ఏషः-ఈ యజమానుఁడు,) పశూన్-పశువులను, అవరున్ధే ఏవ-నిశ్చయముగ బొందుచున్నాఁడు.

తాత్పర్యము: ధన సమృద్ధియందు యజ్ఞపతిని దిక్కు లంతటను సేవించుచున్నవై యజ్ఞమును రక్షించుఁగాక, అని తృతీయ పాదము చెప్పుటచే, పశువులే ధనసమృద్ధి కావున, ఈ యజమానుఁడు పశువులను నిశ్చయముగ బొందును. ఇచట తృతీయ పాదమునొక్క యర్థము వివరింపఁబడినది.

9. అర్థము: షడ్భిः-ఆఱు మంత్రములచేత, హరతి-అగ్నిని తీసికొనవలెను. ఋతవः-ఋతువులు, షట్ వై-ఆఱు కదా: ఋతుభిరేవ-ఋతువులచేతనే, ఏనమ్-ఈ యగ్నిని, హరతి-తీసికొనుచున్నవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: అగ్నిని తీసికొనిపోవుటకై యగ్నిని పైకెత్తునప్పుడు "ఉదు త్వా విశ్వే దేవాः" అను మంత్రము వినియోగించఁబడును కావున అది ఉత్తరణ మంత్రము. "వశ్చ దిశో దైవీర్యజ్ఞ మవన్తు" ఇత్యాది మంత్రము లగ్నిని తీసికొనిపోవునపుడు వినియోగింపఁబడును. కావున ఈ మంత్రము లైదును హరణ మంత్రములు. ఉత్తరణ మంత్రముతోఁ గూడ ఈ అయిదు హరణ మంత్రములను చేర్చినచో మొత్తము ఆఱు మంత్రము

లగుచున్నవి. ఉత్తరణము కూడ తీసికొనిపోవుటలో అంతర్భాగమే కావున, యజమానుఁడు మొత్తమీ యాఱు మంత్రములను వఠించుచు నగ్నిని తీసికొనిపోవలెనని సారాంశము. అగ్నిహరణమునందు వినియోగింపఁబడు మంత్రము లాఱు. ఋతువులును ఆఱే కదా! కావున షట్సంఖ్యా సామ్యముచే యజమానుఁడు ఆఱు ఋతువులచేతనే అగ్నిని తీసికొనిపోవుచున్నాఁడని భావము.

10. అర్థము: పరిగృహ్యవతీ=‘పరిగృహ్య’ పద ఘటితములైన, ద్వే=రెండు ఋక్కులు, రక్షసామ్=రాక్షసులయొక్క, అపహత్యై=నాశముకొఱకు, భవతః=అగుచున్నవి.

తాత్పర్యము: పూర్వోక్తము అయిన అగ్నిప్రణయన మంత్రములైదింటిలో, ‘పరిగృహ్య’ పద ఘటితము అయిన ఋక్కులు రెండు కలవు. (1)“రాయస్పోషే అధియజ్ఞో అస్థాత్.....పరిగృహ్యేయజన్త”, (2)“ఊర్జా యద్యజ్ఞమ్.....పరిగృహ్య దేవా యజ్ఞమాయన్”–ఈ రెండు ఋక్కులలోను ‘పరిగృహ్య’ అను పదము కలదు కావున ఈ ఋక్కులు పరిగృహ్యవత్తు లైనవి. ‘ఋత్విగ్యజమానులు ప్రజ్వలించుచున్న యగ్నిని పృథక్కుగ స్వీకరించి సేవించుచున్నారు’ అని ఇందలి మొదటి ఋక్కుయొక్క తాత్పర్యార్థము. ఋత్విగ్యజమానులు ‘దేవశ్రీః’ ఇత్యాది విశేషణ విశిష్టుఁడైన యగ్నిని స్వీకరించి యీ యజ్ఞమును పొందుచున్నారని రెండవ ఋక్కుయొక్క తాత్పర్యార్థము. ఈ యగ్నిపరిగ్రహము రాక్షసనాశముకొఱకగుచున్నది. అగ్నిపరిగ్రహముచేత, యజ్ఞమును నశింపఁజేయుట కసమర్థులై రాక్షసులు స్వయముగనే అపహన్య లగుచున్నారని యీ బ్రాహ్మణముయొక్క తాత్పర్యము.

11. అర్థము: “సూర్యరశ్మిర్హరికేశః పురస్తాత్” ఇతి ఆహ–“బంగారు రంగు గల శిఖలు గల ఆ యగ్ని సూర్యరశ్మియై తూర్పుదిక్కున ఉదయించుచుండఁగా పోషకుఁడైన దేవుఁడు జగత్తుయొక్క ప్రేరణమును పొందుచున్నాఁడు’ అని అగ్నిప్రణయన మంత్రము లాఱింటిలో నైదవదైన “సూర్యరశ్మిః” ఇత్యాది మంత్రము చెప్పుటచే ప్రసూత్యై భవతి ఈ మంత్రము ప్రేరణకొఱకగుచున్నది.

తాత్పర్యము: స్పష్టము.

12. అర్థము: “తతః పావకా ఆశిషో నో జుషన్తామ్” ఇతి ఆహ–‘ఉపాకరణ, స్థితి, సంస్కార, హవిఃప్రదానాత్మక భాగచతుష్టయోపేత యజ్ఞమువలన ఆహవనీయాద్యగ్నులు అస్మదపేక్షితములయిన ఫలములను సంపాదించుఁగాక’ అని షష్ఠ మంత్రమునందలి చతుర్థపాదము చెప్పినది. పావకః=పావక శబ్దార్థము, అన్నం వై=అన్నమే. (తతః=అందువలన, యజమానః=యజమానుఁడు) అన్నమ్=అన్నమును, అవరున్ధే ఏవ=నిశ్చయముగ పొందుచున్నాఁడు.

తాత్పర్యము: ఆహవనీయాద్యగ్నులు పూర్వోక్త యజ్ఞమువలన మే మపేక్షించిన ఫలములను సంపాదించుఁగాక యని షష్ఠ మంత్ర చతుర్థపాదము చెప్పినది. ఇందు పావక శబ్దము కలదు. అగ్ని వాచకమైన యీ పావకశబ్దము చేత, అగ్నిచే వచ్యమానమగు అన్నము ఉపలక్షింపఁబడుచున్నది. కనుక పావక శబ్దార్థము అన్నమే. యజమానుఁడా యన్నమును నిశ్చయముగ పొందునని యీ బ్రాహ్మణము పావక శబ్దార్థమును వివరించినది.

13. అర్థము: దేవాసురాః=దేవతలు, అసురులు, సంయత్తాః=యుద్ధసన్నద్ధులు, ఆసన్=అయిరి. తే దేవాః=ఆ దేవతలు, ఏతత్=ఈ, అప్రతిరథమ్=అప్రతిరథ నామక సూక్తమును, అపశ్యన్=(విజయప్రదమని) కనుఁగొనిరి. తే=ఆ దేవతలు, తేన వై=ఆ యప్రతిరథ సూక్తముచేతనే, అసురాన్=అసురులను, అప్రతి=ఎదురులేని విధముగ, అజయన్=జయించిరి. తత్=ఆ విధముగ జయించుటవలన, అప్రతిరథస్య=అప్రతిరథ సూక్తమునకు, అప్రతిరథత్వమ్=ఎదురులేని విధముగ (విజయమును కలుగఁజేయునది) అను నర్థము యొక్క సార్థక్యము, అభవత్=అయినది. ద్వితీయః హోతా=రెండవ హోత, అప్రతిరథమ్=అప్రతిరథ సూక్తమును, అన్వావ

యత్=అనువచనము చేసినచో, తేన=ఆ యఁవ్రతిరథ సూక్తము నఁనువచనము చేయుటచేత, యజమానఃయజమానుఁడు, భ్రాతృవ్యాన్=శత్రువులను, జయతి=జయించుచున్నాఁడు. అథో=మఱియు, అనభిజిత మేవ=పూర్వము సంపాదింపఁబడని దానిని గూడ (ధనమును గాని, దేశమును గాని), అభిజయతి=అంతటను జయించుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వము దేవతలు, అసురులును పరస్పరము యుద్ధసన్నద్ధులైరి. అప్పుడు దేవతలు అఁవ్రతిరథ సూక్తముమ విజయసాధనముగాఁ దెలిసికొని, యా సూక్తమును ప్రవచనము చేసి ఎదురు లేనివిధముగ అసురులను జయించిరి. ఎదురులేని విధముగ విజయప్రదమగునను నర్థముచే ఆ యఁవ్రతిరథ సూక్తము సార్థక మైనది. రెండవ హోత అఁవ్రతిరథ సూక్తముమ అఁవ్రవచనము చేసినచో యజమానుఁడు శత్రువులను జయించును. మఱియు నింతకు పూర్వము జయించని ధనము గాని, దేశము కాని యేది కలదో, దానినిఁ గూడ జయించును.

14. అర్థము: దశర్చమ్=అఁవ్రతిరథ సూక్తము పది ఋక్కులు కలది, భవతి=అగుచున్నది. విరాట్=విరాట్ఛందస్సు, దశాక్షరా=పది యక్షరములు కలది. విరాజా=విరాట్ఛందస్సు (సామర్థ్యము) చేత, ఇమౌ లోకౌ=ఈ పృథివ్యంతరిక్షలోకములు, విధృతౌ=విశేషముగ ధరింపఁబడినవి. అనయోఃలోకయోఃఈ పృథివ్యంతరిక్ష లోకములయొక్క, విధృత్యై=విశేషధారణము కొఱకు, (ఇదమ్=ఈ దశర్చసూక్తము, సంవద్యతే=సంపన్న మగుచున్నది.) అథో=మఱియు, విరాట్=విరాట్ఛందస్సు, దశాక్షరా=పది యక్షరములు కలది. విరాట్=విరాట్ఛందస్సు, అన్నమ్=(అన్న హేతు వగుటచే) అన్న స్వరూపము. (అతఃఈ కారణము వలన, అయమ్=ఈ యజమానుఁడు,) విరాజ్యేవ=దశసంఖ్యామూలమున విరాట్టే అయిన, అన్నాద్యే=శ్రేష్ఠమైన అన్నము నందు, ప్రతితిష్ఠతి=ప్రతిష్ఠితుఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: చతుర్థకాండస్థ షష్ఠ ప్రపాఠకగత చతుర్థానువాకమునందలి ఋక్కులు మొత్తము పదునైదు కలవు. వీనిలో "ఆయుఃశిశానో వృషభో న ఇధ్మః" అను ఋక్కు నుండి "అస్మాకమిన్ద్రాఃసమృతేషు ధ్వజేష్వస్మాకమ్" అను ఋక్కువఱకుఁ గల ఋక్కులు పది. అటుపిమ్మట "ఉద్ధర్షయ మఘవన్" ఇత్యాది ఋక్కులు అయిదు కలవు. ఈ యైదు ఋక్కులు వికల్పార్థము లగుటచే ఈ యైదిండిని పరిత్యజించి మిగిలిన పది ఋక్కులు పరిగణింపఁబడుటచే ఈ సూక్తము దశర్చ మైనది. ఇదియే అఁవ్రతిరథ సూక్తము. కావున ఈ దశర్చసూక్తము వినియోగింపఁదగినది. విరాట్ ఛందస్సు పది యక్షరములు కలది. ఈ విరాట్ ఛందస్సుయొక్క సామర్థ్యముచేత ఈ పృథివ్యంతరిక్షలోకములు విశేషముగ ధరింపఁబడినవి. అనఁగా ఈ లోకములు విరాట్ ఛందస్సు వలన స్థిరములై యున్నవి. ఆ లోకముల కాధార మగుటకై యీ దశర్చసూక్తము సంపన్న మగుచున్నది. మఱియు దశాక్షరమైన విరాట్ ఛందస్సు అన్న హేతు వగుటచే అన్నస్వరూప మగుచున్నది. కావున యజమానుఁడు విరాట్ ఛన్దోగత దశసంఖ్యామూలమున శ్రేష్ఠమైన యన్నమునందు ప్రతిష్ఠితుఁడగును. అన్నసమృద్ధి కలవాఁడగునని భావము. సూక్తమంత్రగత సంఖ్య యిచట విధింపఁబడినది.

15. అర్థము: అన్తరిక్షమ్=అంతరిక్షము, అసదివ వై=మూర్త స్వరూపము లేనిది కావున అవిద్యమాన సదృశమే. అగ్నీధ్రమ్=ఆగ్నీధ్ర స్థానము, అన్తరిక్షమివ=(హవిర్దాన శకల గ్రహ సాదనాదులు లేకుండుటచే శూన్యముగా భాసించుటచే,) అంతరిక్షమువంటిది. (అతఃఈ కారణమువలన,) పత్త్వాయ=(శూన్యత్వ నివారణము ద్వారా) సుస్థితికై, అశ్మానమ్=ఒకానొక జాతిని, నిదధాతి=ఆగ్నీధ్రమునం దుంచవలెను.

తాత్పర్యము: అంతరిక్షము భూమివలె మూర్తస్వరూపము లేనిది కావున అది అవిద్యమానము వంటిదే. ఆగ్నీధ్రము హవిర్దానశకల గ్రహ సాదనాదులు లేనిదగుటచే శూన్యముగా భాసించుటవలన అంతరిక్షమువంటిది. కావున శూన్యత్వ నివారణము మూలమున సద్భావముకొఱకు ఒక జాతిని ఆగ్నీధ్రమునం దుంచవలెను, ఆగ్నీధ్రము నుండి అగ్ని తీసికొని పోఁబడుచున్నది. కావున ఆ స్థానమునందు జాతి నుంచవలెనని భావము. ఇచట అశ్మ నిధానము విధింపఁబడినది.

16. అర్థము: ప్రతిష్ఠితై=ప్రతిష్ఠకొఱకు, ద్వాభ్యామ్=(1)"విమాన ఏష దివఃు", (2)"మధ్యేదివో నిహితః పృశ్నిఃు" అను ఋక్కులచేత, నిదధాతి=పూర్వోక్తమైన ఊతిని ఉంచవలెను.

తాత్పర్యము: దృఢస్థితి యేర్పడుటకై "విమాన ఏష దివఃు" ఇత్యాదులైన రెండు ఋక్కులను పఠించుచు ఆగ్నీధ్రమందు ఊతి నుంచవలెను. ఇచట అశ్మనిధానమున మంత్రద్విత్వము విధింపఁబడినది.

17. అర్థము: "విమాన ఏష దివో మధ్య ఆస్తే" ఇతి అహ='ఈ ఊయి వివిధమైన జగత్తును నిర్మించుచున్న దగుచు ఆగ్నీధ్ర స్థానీయమైన యంతరిక్షముయొక్క మధ్యమందు ఉంటున్నది" అని విమాన ఇత్యాది మంత్రము చెప్పుటచే, (అయమ్=ఆగ్నీధ్రమువందు ఊతినుంచిన యీ యజమానుఁడు,) ఏతయా="విమాన ఏష దివఃు" అనెడి ఈ ఋక్కుచే, వి ఏవ=పూర్వము శూన్యమైన ఆగ్నీధ్రమును వస్తువిశిష్ట మైనదిగానే, మిమీతే=నిర్మాణము చేయుచున్నవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: అశ్మస్థాపనమున వినియోగింపఁబడు ఋక్కులలో మొదటిదైన "విమాన ఏషఃు" ఇత్యాది ఋక్కు. ఈ ఊయి వివిధమైన జగత్తును వివిధముగ నిర్మించుచున్న దగుచు ఆగ్నీధ్రస్థానీయమైన అంతరిక్ష మధ్యమం దుంటున్నది' అని చెప్పుటచే ఈ ఋక్కును పఠించుచు ఊతిని ఆగ్నీధ్రమునం దుంచిన యజమానుఁ డీ ఋక్కుచే పూర్వము శూన్యమైన ఆగ్నీధ్రమును వస్తువిశిష్టమైనదిగా చేయుచున్నవాఁ డగును. వినియోగ మంత్రములలో మొదటి మంత్రమునందలి విమాన శబ్దముయొక్క తాత్పర్య మిచట వివరింపఁబడివది.

18. అర్థము: "మధ్యే దివో నిహితః పృశ్నిరశ్మా" ఇతి అహ='శ్వేతవర్ణమైన యీ ఊయి దివియొక్క మధ్యమం దుంచఁబడిన దగుచు రంజనీయమైన జగత్తుయొక్క ఉత్పత్తి ప్రళయ రూపమైన కోటిద్వయమును వరమేశ్వర రూపముతో పాలించుచున్నది అని అశ్మస్థాపన వినియోగ ఋక్కులలో "మధ్యే దివో నిహితఃు" అను ఋక్కు చెప్పినది. అన్నమ్=అన్నము, పృశ్నిఃు వై=శ్వేతవర్ణమైనదే. అతఃు=ఈ కారణమువలన, అయమ్=ఈ యజమానుఁడు, అన్న మేవ=శ్వేతాన్నమునే, అవరున్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: అశ్మ నిధానమున వినియోగించు ఋక్కులలో "మధ్యే దివో నిహితఃు పృశ్నిరశ్మా" అను భాగము గల ఋక్కు రెండవది. 'శ్వేతవర్ణమైన యీ ఊయి దివి మధ్యమందు ఉంచఁబడిన దగుచు రంజనీయమైన జగత్తుయొక్క ఉత్పత్తి ప్రళయ రూపమైన కోటిద్వయమును పరమేశ్వరరూపముతో పాలించుచున్నదని యీ ద్వితీయ ఋక్కు చెప్పినది. పక్వమైన పరియన్నము తెల్లనిదగును. కావున శ్వేతాశ్మము మంచిన యజమానుఁడు అటువంటి శ్వేతాన్నమునే పొందును. ద్వితీయ మంత్రమునందలి 'పృశ్ని' శబ్దార్థ మిచట వివరింపఁబడినది.

19. అర్థము: చతస్రభిఃు=నాలుగు ఋక్కులచేత, ఆపుచ్ఛాత్=పుచ్ఛ పర్యంతము, ఏతి=పోవఁయును. ఛన్దాంసి=ఛందస్సులు, చత్వారి=నాలుగు. ఏవం గతే సతి=ఇట్లు వెళ్లుచుండఁగా, ఛన్దోభిఃు ఏవ=ఛందస్సులతోడనే కూడి వెళ్లినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: యజమానుఁడు "ఇన్ద్రం విశ్వా అవీవృధన్" ఇత్యాది ఋక్కుల నాల్గింటిని పఠించుచు ఆగ్నీధ్రమునుండి, పక్ష్యాకారముగనున్న అగ్నియొక్క పుచ్ఛమువఱకు వెళ్ళవలెను. గాయత్ర్యాది ముఖ్య ఛందస్సులు నాలుగు కావున, ఈ విధముగ వెళ్ళిన యజమానుఁడు ఛందోయుక్తుఁడేయై వెళ్ళినవాఁ డగును. ఇచట మంత్ర చతుష్టయ సౌధ్య గమనము విధింపఁబడినది.

20. అర్థము: "ఇన్ద్రం విశ్వా అవీవృధన్" ఇతి అహ='స్తుతి రూపములైన సర్వవాక్కులు ఐశ్వర్యోపేతుఁడైన యగ్నిని వృద్ధిపఱచినవి' అని పూర్వమంత్ర చతుష్టయములోని ప్రథమ మంత్రముయొక్క ప్రథమపాదము చెప్పినది. (తతఃు=అందువలన, అయమ్=ఈ యజమానుఁడు,) వృద్ధిమ్=వృద్ధిని, ఉపావర్తతే ఏవ=నిశ్చయముగ పొందుచున్నాఁడు.

తాత్పర్యము: 'స్తుతి రూపములయిన వాక్కు లన్నియు నైశ్వర్య యుక్తుఁడైన యింద్రుని వృద్ధి నొందించినవి' అను నర్థమును 'ఇన్ద్రం విశ్వా అవీవృధన్' అను మంత్రభాగము చెప్పినది. కావున ఈ మంత్రములను పఠించుచు అగ్నియొక్క పుచ్ఛమువఱకు వెళ్ళిన యజమానుఁడు నిశ్చయముగ వృద్ధి నొందును. పూర్వోక్త మంత్ర చతుష్టయములోని ప్రథమ మంత్రమునందలి 'అవీవృధన్' అను పదముయొక్క తాత్పర్య మిచట వివరింపఁబడినది.

21. అర్థము: "వాజానాగ్ం పత్పతిం పతిమ్" ఇతి ఆహ-'అగ్ని అన్నములకు పాలకుఁడు, సన్మార్గవర్తులయిన యజమానులకు పాలకుఁడు' అని పూర్వ మంత్రముయొక్క చతుర్థ పాదము చెప్పినది. వాజఃవాజ శబ్దార్థము, అన్నం వై-అన్నమే. (అతఃఇందువలన, అయమ్-ఈ యజమానుఁడు,) అన్నమ్-అన్నమును, అవరున్ధే ఏవ-నిశ్చయముగ పొందుచున్నాఁడు.

తాత్పర్యము: "వాజానాం పత్పతిం పతిమ్"అను పూర్వోక్తమంత్రముయొక్క చతుర్థపాదము 'అగ్ని అన్నములకు పాలకుఁడు, సన్మార్గ వర్తులయిన యజమానులకు పాలకుఁడు' అని చెప్పినది. వాజ శబ్దార్థము అన్నము కనుక, ఈ మంత్రములను పఠించుచు పుచ్ఛవర్యంతము వెళ్లిన యజమానుఁడు నిశ్చయముగ అన్నమును పొందుము.

22. అర్థము: "సుమ్నహూర్యజ్ఞో దేవాగ్ం ఆ చ వక్షత్" ఇతి, ఆహ-ప్రజా పశు రూపమైన సుఖమును సంపాదించునట్టి యజ్ఞము కూడ దేవతలను ఆహ్వానించుఁగాక' అని ద్వితీయ మంత్రభాగము చెప్పినది. ప్రజాఃప్రజలు, పశవఃపశువులు, సుమ్నం వై-సుమ్నశబ్దార్థమే. (అతఃఈ కారణమువలన, అయమ్-ఈ యజమానుఁడు) ప్రజామ్-సంతానమును, పశూన్-పశువులను, అత్మన్-తనయందు, ధత్తే ఏవ-నిశ్చయముగ స్థాపించుకొనుచున్నాఁడు.

తాత్పర్యము: "సుమ్నహూర్యజ్ఞః ఇత్యాది ద్వితీయ మంత్రభాగము 'ప్రజా పశు రూపమైన సుఖమును సంపాదించునట్టి యజ్ఞము కూడ దేవతల నాహ్వానించుఁగాక' యని చెప్పినది. ప్రజలు పశువులు సుమ్న శబ్దార్థమే. కావున ఈ మంత్రమును పఠించుచు పుచ్ఛవర్యంతము పోవుచున్న యజమానుఁడు నిశ్చయముగ సంతానమును, పశువులను పొందును. ద్వితీయ మంత్రగతమైన సుమ్నశబ్దార్థము ఇచట వివరింపఁబడినది.

23. అర్థము: "యక్షదగ్నిర్దేవో దేవాగ్ం ఆ చ వక్షదిత్" ఇతి ఆహ-'పూర్వోక్తుఁడైన అగ్ని దేవుఁడును దేవతల నాహ్వానించుగాక' యని పూర్వోక్త మంత్రముయొక్క ఉత్తర భాగము చెప్పినది. ఏతత్-ఇది, స్వాకృత్యై-దేవతల స్వాధీనత్వముకొఱకు, భవతి-అగుచున్నది.

తాత్పర్యము: 'పూర్వోక్తుడైన యగ్ని దేవుఁడును దేవతల నాహ్వానించుఁ గాక" అని పూర్వ మంత్రముయొక్క ఉత్తర భాగము చెప్పినది. 'దేవాగ్ం ఆ చ వక్షత్' అని చెప్పుటచే యజమానుఁడు ఆ దేవతలను స్వాధీనులనుగాఁ జేసికొనుచున్నాఁడు. పూర్వోక్త మంత్రముయొక్క ఉత్తర భాగతాత్పర్య మిచట వివరింపఁబడినది.

షష్ఠానువాకము సమాప్తము.

---

## అథ పఞ్చమకాణ్డే చతుర్థ ప్రపాఠకే సప్తమోఽనువాకః।

మూలము: [1]ప్రాచీమను ప్రదిశం ప్రేహి విద్వానిత్యాహ దేవలోక మేవైతయోపావర్తతే [2]క్రమధ్వ మగ్నినా నాకమిత్యాహేమా నేవైతయా లోకాన్క్రమతే [3]పృథివ్యా అహముదన్తరిక్ష మారుహ మిత్యాహేమానేవైతయా లోకాన్త్సమారోహతి [4]సువర్యన్తో నాపేక్షన్త ఇత్యాహ సువర్గమే వైతయా లోకమేత్యగ్నే ప్రేహి (౧)ప్రథమో దేవయతా మిత్యాహాభయేష్వేవైతయా దేవ మనుష్యేషు చక్షుర్దధాతి [5]పళ్భిరధి క్రామతి పాజ్యో యజ్ఞో యావానేవ యజ్ఞస్తేన సహ సువర్గం లోకమేతి [7]నక్తోషసేతి పురోనువాక్యా మన్వాహ ప్రజ్ఞ్యా [8]అగ్నే సహస్రాక్షేత్యాహ సాహస్రః ప్రజాపతిః ప్రజాపతేరాప్త్యై [9]తస్మై తే విధేమ వాజాయ స్వాహేత్యాహాన్నం వై వాజోఽన్నమేవావ (౨)రున్ధే [10]దధ్నః పూర్ణామౌదుమ్బరీగ్ం స్వయమాతృణ్ణాయాం జుహో త్యూర్గ్వై దధ్యూర్గుదుమ్బరోఽసౌ స్వయమాతృణ్ణాఽముష్మా మేవోర్జం దధాతి తస్మాదముతోఽ ర్వాచీ మూర్జముప జీవామ [11]స్తిసృభిః సాదయతి త్రివృద్వా అగ్నిర్యావానేవాగ్నిస్తం ప్రతిష్ఠాం గమయతి [12]ప్రేద్ధో అగ్నే దీదిహి పురో న ఇత్యాదుమ్బరీ మాదధాత్యేషా వై సూర్మీ కర్కావత్యేతయా హ స్మ (౩)వై దేవా అసురాణాగ్ం శతతర్హాగ్ం స్నగ్ంహన్తి యదేతయా సమిధమాదధాతి వజ్రమేవైతచ్ఛతఘ్నిం యజమానో భ్రాతృవ్యాయ ప్ర హరతి స్నక్త్యా అథ మృణ్మ్యాకారం [13]విధేమ తే పరమే జన్మన్నగ్న ఇతి వైకఙ్కతీమా దధాతి భ్రా ఏవావ రున్ధే

[14]తాగ్ం సవితుర్వరేణ్యస్య చిత్రామితి శమీమయీగ్ం శాన్త్యా [15]అగ్నిర్వా హ వా అగ్నిచితం
దుహేఽగ్నిచిద్వాఽగ్నిం దుహే తామ్ (౪)సవితుర్వరేణ్యస్య చిత్రామిత్యాహైష వా అగ్నే
ర్దోహ [16]స్తమస్య కణ్వ ఏవ శ్రాయసోఽవేత్తేన హ స్మైనగ్ం స దుహే [17]యదేతయా సమిధ
మాదధాత్యగ్నిచిదేవ తదగ్నిం దుహే [18]సప్త తే అగ్నే సమిధః సప్తజిహ్వా ఇత్యాహ సప్తై
వాస్య సాప్తాని ప్రీణాతి [19]పూర్ణయా జుహోతి పూర్ణ ఇవ హి ప్రజాపతిః ప్రజాపతేః (౫)ఆప్త్యై
న్యూనయా జుహోతి న్యూనాద్ధి ప్రజాపతిః ప్రజా అసృజత ప్రజానాగ్ం సృష్ట్యా [20]అగ్నిర్దై
వేభ్యో నిలాయత స దిశోఽను ప్రావిశ జ్జుహ్వన్నసా దిశో ధ్యాయేద్దిగ్భ్య ఏవైనమవ రున్ధే
[21]దధ్నా పురస్తా జ్జుహోత్యాజ్యేనోపరిష్టా త్తేజసైవాస్మా ఇన్ద్రియం చ సమీచీ దధాతి [22]ద్వాదశ
కపాలో వైశ్వానరో భవతి ద్వాదశ మాసాః సంవత్సరః సంవత్సరోఽగ్ని ర్వైశ్వానరః సాక్షాత్(౬)ఏవ
వైశ్వానరమవ రున్ధే [23]యత్ర్పయాజానూయాజా న్కుర్యాద్వికస్తిః సా యజ్ఞస్య దర్విహోమం
కరోతి యజ్ఞస్య ప్రతిష్ఠిత్యై [24]రాష్ట్రం వై వైశ్వానరో విఙ్మరుతో వైశ్వానరగ్ం హుత్వా మారు
తాన్జుహోతి రాష్ట్ర ఏవ విశమను బధ్నా [25]త్యుచ్చైర్వైశ్వానరస్యాఽఽశ్రావయత్యుపాగ్ంశు మారుతా
న్జుహోతి తస్మాద్రాష్ట్రం విశమతి వదతి [26]మారుతా భవన్తి మరుతో వై దేవానాం విశో దేవవిశ
మైవాస్మై మనుష్యవశమవ రున్ధే[27]సప్త భవన్తి సప్తగణా వై మరుతో గణశ ఏవ విశమవ

రున్ధే [28]గణేవ గణమనుద్రుత్య జుహోతి విశమేవాస్మా అనువర్త్మానం కరోతి ॥ 2 ॥

(అగ్నే ప్రేహ్యవ స్మ దుహే తాం ప్రజాపతేః సాక్షాన్మనుష్యవిశ మేకవిగ్ంశతిశ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే చతుర్థ ప్రపాఠకే సప్తమోఽనువాకః ॥ 2 ॥

## వేదార్థదీపిక

అవతారిక: షష్ఠానువాకమునందు సమిదాధానము అగ్నిప్రణయనము చెప్పఁబడినవి. ఈ సప్తమానువాకమునందు చితియందు పహ్నిప్రక్షేపము చెప్పఁబడుచున్నది. చతుర్థకాండస్థ పంచమానువాక మంత్రముల కీ యనువాక బ్రాహ్మణ మంత్రములు వ్యాఖ్యాన రూపములు. "ప్రాచీమను ప్రాదిశం ప్రేహి" ఇత్యాది మంత్రములు చతుర్థకాండమునందలివి.

1. అర్థము: "ప్రాచీమను ప్రాదిశం ప్రేహి విద్వాన్" ఇతి ఆహ–ఇప్పుడిచటకు తీసికొనిరాఁబడిన ఓ యగ్నీ! ప్రకృష్టమైన ప్రాగ్దిక్కును తెలిసికొనిన నీవు క్రమముగ ప్రకర్షముగ పొమ్ము" అని "ప్రాచీ" మిత్యాది మంత్రము చెప్పినది. ఏతయా–ఈ ఱుక్కుచేత, దేవలోకమేవ–దేవలోకము నుద్దేశించియే, ఉపావర్తతే–ప్రవృత్తుఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: 'ఇప్పుడిచటకు తీసికొనిరాఁబడిన ఓ యగ్నీ! ప్రకృష్టమైన తూర్పుదిక్కును తెలిసికొనిన నీవు క్రమముగ ప్రకర్షముగ పొమ్ము' అని ప్రాచీమన్విత్యాది ఱుక్కు చెప్పినది. ఈ ఱుక్కుచే దేవలోకము నుద్దేశించియే అగ్ని ప్రవృత్తుఁడగుచున్నాఁడు. "ప్రాచీమను ప్రాదిశమ్" ఇత్యాది మంత్రము లైదిందిచేత యజమానుఁడగ్నిని ఇష్టకా నిష్పాదితమైన చితియందు ఉంచుటకై అగ్నిచే అచటకు తీసికొనిపోవలెను. ఆ యైదు మంత్రములలో మొదటి మంత్రముయొక్క తాత్పర్యము నీ బ్రాహ్మణవాక్యము వివరించినది.

2. అర్థము: "క్రమధ్వమగ్నినా నాకమ్", ఇతి ఆహ–'ఓ ఋత్విగ్యజమానులారా! స్వర్గసాధనమైనదియు, పూర్వము ఉఖ యందు సంపాదింపఁబడినదియునగు అగ్నిని హస్తములందు ధరించినవారై ఆ యగ్నితోఁగూడ అగ్నికి పైభాగమున పాదముల నుంచుఁడు' అని క్రమధ్వ మిత్యాది ద్వితీయ మంత్రము చెప్పినది. ఏతయా–ఈ ఱుక్కుచేత, ఇమాన్ లోకానేవ–ఈ లోకములనే, క్రమతే–పాద విన్యాసమును చేయుచున్నాఁడు.

తాత్పర్యము: 'ఓ ఋత్విగ్యజమానులారా! మీరు స్వర్గసాధనమైన ఉఖ్యాగ్నిని హస్తములందు ధరించి ఆ యగ్నితోఁ గూడ నగ్నికి పైభాగమున పాదముల నుంచుఁడు' అని ద్వితీయ మంత్రము చెప్పినది. అనఁగా యజమానుఁడీ లోకముల నుద్దేశించియే యీ ఱుక్కుచేత పాదవిన్యాసమును జేయుచున్నాఁడని యీ బ్రాహ్మణవాక్యము "క్రమధ్వమగ్నినా నాక" మిత్యాది ద్వితీయ మంత్ర తాత్పర్యమును వివరించినది.

3. అర్థము: "పృథివ్యా అహముదన్తరిక్ష మారుహమ్" ఇతి ఆహ–యజమానుఁడనైన నేను పృథివికి పైభాగమునన్న అంతరిక్షమును అధిరోహించితిని" అని తృతీయ మంత్రము చెప్పినది. ఏతయా–ఈ ఱుక్కుచేత, ఇమాన్ లోకానేవ–ఈ లోకములనే, సమారోహతి–బాగుగ నధిరోహించుచున్నాఁడు.

తాత్పర్యము: 'యజమానుఁడనైన నేను పృథివికి పైభాగమునన్నున్న అంతరిక్షలోకము నధిరోహించితిని' అని "పృథివ్యా ఆహమ్" ఇత్యాది తృతీయ మంత్రము చెప్పినది. అనఁగా యజమానుఁడీ ఋక్కుచే ఈ లోకములనే అధిరోహించుచున్నాఁడని యీ బ్రాహ్మణవాక్యము తృతీయమంత్ర తాత్పర్యమును వివరించినది.

4. అర్థము: "సువర్యన్తో నాపేక్షన్తే" ఇతి ఆహ-ఏ యజమానులు కర్మానుష్ఠానమును బాగుగఁదెలిసికొనుచున్నవారై సర్వ జగద్ధారణహేతువైన ఏ యగ్ని నెక్కువగా అనుష్ఠించుచున్నారో, ఆ యజమానులు అంతరిక్షము నధిరోహించుచున్నారు. ఆ విధముగ ద్యావాపృథివుల నధిరోహించుచున్నారు. పిమ్మట స్వర్గనివాసమైన ఆదిత్య మండలమును పొందుచున్నారు. అటుపిమ్మట వారు ఇతరమైన యే స్థానమును అపేక్షించుట లేదు" అని చతుర్థ మంత్రము చెప్పినది. ఏతయా-ఈ ఋక్కుచేత, (యజమానఃయజమానుఁడు) సువర్గం లోకమేవ-స్వర్గలోకమునే, ఏతి-పొందుచున్నాఁడు.

తాత్పర్యము: యజమానులు సర్వ జగద్ధారణ హేతువైన అగ్నిని బాగుగ అనుష్ఠించినవారై అంతరిక్షమును, ద్యావాపృథివులను అధిరోహించి పిమ్మట స్వర్గనివాసమైన ఆదిత్య మండలమును పొందుచున్నవారై ఇతరమైన యే స్థానమును అపేక్షించుట లేదని, చతుర్థ మంత్రము చెప్పుటచే యజమానుఁడీ ఋక్కుచే స్వర్గమునే పొందుచున్నాఁడని చతుర్థ మంత్రార్థమును ఈ బ్రాహ్మణవాక్యము వివరించినది.

5. అర్థము: "అగ్నే ప్రేహి ప్రథమో దేవయతామ్" ఇతి ఆహ-'ఓ యగ్నీ! తమ్ము దేవతలనుగా కోరునట్టి యజమానులయొక్క ఉపకారమునకై నీవు ముందుగా పొమ్ము' అని "అగ్నే ప్రేహి" ఇత్యాది పంచమ మంత్రము చెప్పినది. (అగ్నిఃఅగ్నిఁ,) ఏతయా-ఈ ఋక్కుచే, ఉభయేషు దేవమనుష్యేష్వవ-దేవమనుష్యుల ఉభయుల యందే, చక్షుఃచక్షుస్సును, దధాతి=స్థాపించుచున్నాఁడు.

తాత్పర్యము: "యజమానులయొక్క ఉపకారమునకై ఓ యగ్నీ! నీవు ముందుగా పొమ్ము" అని పంచమ ఋక్కు చెప్పినది. అగ్ని దేవతలకు, మనుష్యులకు చక్షుస్థానీయుఁడు. లోకమునందు నడచుచున్న పురుషునియొక్క దృష్టి ముందు ప్రసరించుచుండును. కావున చక్షుస్థానీయమైన అగ్ని యజమానులకు ముందుగా పోవలెనని యీ బ్రాహ్మణవాక్యము పంచమమంత్రముయొక్క తాత్పర్యమును వివరించినది.

6. అర్థము: పళ్చభిఃఅయిదు మంత్రములచేత, అధిక్రామతి-అధిక్రమణము (పాదవిన్యాసమును) చేయవలెను. యజ్ఞఃయజ్ఞము, పాఙ్క్తఃపంచత్వ సంఖ్యా యుక్తమైనది. యజ్ఞఃయజ్ఞము, యావానేవ-ఏ మాత్రము అంగములతో కూడియున్నదో, తేన సహ-ఆ యజ్ఞముతోఁగూడ, (యజమానఃయజమానుఁడు,) సువర్గం లోకమ్-స్వర్గలోకమును, ఏతి-పొందుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వోక్తములైన పంచమంత్రములచేత యజమానుఁడు అగ్నిని తీసికొని ఇష్టకా నిష్పాదితమైన చితిపై భాగము నధిరోహించవలెను. ఇవట వినియుక్తములైన మంత్రము లైదు. యజ్ఞము పంచాంగ యుక్తమైనది. కావున పంచత్వ సంఖ్యోపేతమైనది. కావున ఈ యజమానుఁడు సర్వాంగ సమృద్ధమైన యజ్ఞముతోఁగూడ స్వర్గలోకమును పొందును.

7. అర్థము: ప్రతైత్యా-హవిష్ప్రదానమునకై, 'నక్తోషాసా' ఇతి-"నక్తోషాసా సమనసా విరూపే" అను పురోనువాక్య మంత్రమును, అను ఆహ-ప్రథమమున ఉచ్చరించవలెను.

తాత్పర్యము: ఉత్తరమంత్రముచే హవిష్ప్రదానము చేయుటకై యజమానుఁడు ప్రథమమున "నక్తోషాసా" ఇత్యాది పురోనువాక్య మంత్రమును పఠించవలెను. (పురోభవాన్ ప్రదానమంత్రాన్ పూర్వమనుక్రమేణ ఉచ్యత ఇతి పురోనువాక్యా. "నక్తోషాసా సమనసా" అను మంత్రము మొదటిది.

8. అర్థము: "అగ్నే సహస్రాక్ష" ఇతి ఆహ–'సహస్ర సంఖ్యాక చక్షురాది సంబంధము కల ఓ యగ్నీ! అని పురోనువాక్య యందలి ద్వితీయ మంత్రము చెప్పినది. ప్రజావతిః–ప్రజావతి, సాహస్రః–సహస్ర సంఖ్యాక చక్షురాది సంబంధము కలవాఁడు. (అతః–ఈ కారణమువలన, అయం మంత్రః–ఈ మంత్రము, ప్రజావతేః–ప్రజావతి యొక్క, ఆప్త్యై–ప్రాప్తికొఱకు, భవతి–అగుచున్నది.

తాత్పర్యము: 'అగ్నే సహస్రాక్ష' అని పురోనువాక్యలోని ద్వితీయ మంత్రము చెప్పినది. సహస్రసంఖ్యాక చక్షురాది సంబంధము విశ్వరూపధరుఁడైన విరాణ్మూర్తికే కలదు. కనుక ఈ మంత్రము ప్రజావతిప్రాప్తి కగుచున్నది.

9. అర్థము: "తస్మై తే విధేమ వాజాయ స్వాహా" ఇతి ఆహ–'ఓ యగ్నీ! (నీకు అక్షి మూర్ధ ప్రాణాపానములు బహు సంఖ్యాకములు కలవు. నీవు బహుసహస్ర సమూహ పరిమితమైన ధనమునకు ప్రభువవు.) అటువంటి నీకు అన్నసిద్ధికై పరిచర్య చేయుదుము. ఈ హవిస్సు బాగుగ హుత మగుఁగాక.' అని ద్వితీయ మంత్ర చతుర్థ పాదము చెప్పినది. వాజః=వాజశబ్దార్థము, అన్నం వై=అన్నమే. (అతః–ఈ కారణమువలన, ఆయమ్–ఈ యజమానుఁడు), అన్నమ్–అన్నమును, అవరున్ధే ఏవ–నిశ్చయముగ బొందుచున్నాఁడు.

తాత్పర్యము: 'ఓ యగ్నీ! అన్నము నిమిత్తము అటువంటి నీకు పరిచర్య చేయుదుము' అని ద్వితీయ మంత్ర చతుర్థ పాదము చెప్పినది. వాజశబ్దార్థము అన్నమే కావున ఈ యజమానుఁడు నిశ్చయముగ అన్నమును బొందును. ఇచట వాజశబ్దార్థము వివరింపఁబడినది.

10. అర్థము: దధ్నాః–దధితో, (తృతీయార్థే షష్ఠీ.) పూర్ణామ్–నిండిన, ఔదుమ్బరీమ్–మేడిచెట్టుకు సంబంధించిన జుహూ సదృశమైన స్రుక్కుమ, స్వయమాతృణ్ణాయామ్–స్వయమాతృణ్ణ యనెడి ఇష్టకయందు, జుహోతి–"తస్మై తే" అను మంత్రమ్ము చెప్పుచు హోమము చేయవలెను. దధి=పెరుగు, ఊర్క్ వై=అన్నరూపమైనదే. ఉదుమ్బరః–మేడిచెట్టు, ఊర్క్–అన్నరూపమైనది. స్వయమాతృణ్ణా–స్వయమాతృణ్ణేష్టక, అసౌ–స్వర్గ రూపమైనది. (ఏవం కృతవాన్–ఈ విధముగ హోమము చేసిన యజమానుఁడు,) అముష్యామేవ–స్వర్గమునందే, ఊర్జమ్–అన్నమును, దధాతి–స్థాపించినవాఁ డగుచున్నాఁడు. తస్మాత్–ఆ కారణమువలన, అముతః–ద్యులోకమునుండి, అర్వాచీమ్–వృష్టిరూపమున క్రింద పడుచున్న, ఊర్జమ్–అన్నమును, ఉపజీవామః–ఆశ్రయించి జీవించుచున్నాము.

తాత్పర్యము: దధితో నిండిన ఔదుంబరి స్రుక్కుమ "తస్మై తే విధేమ" అను మంత్రమును పఠించుచు స్వయమాతృణ్ణ యనెడి ఇష్టకయందు హోమము చేయవలెను. దధి అన్నరూప మైనదే. ఉదుంబరము అన్నరూప మైనది. స్వయమాతృణ్ణేష్టక స్వర్గరూప మైనది. కావున స్వయమాతృణ్ణయందు అన్నరూప మైన పెరుగుతో నిండిన అన్నరూపమైన స్రుక్కును హోమము చేసిన యజమానుఁడు స్వర్గమునందు అన్నమునందు స్థాపించినవాఁ డగును. కావున మనము ద్యులోకమునుండి వృష్టిరూపమున క్రింద పడుచున్న అన్నము నాశ్రయించి జీవించుచున్నాము. "తస్మై తే విధేమ వాజాయ" అనెడి మంత్రసాధ్యమైన హోమ మిచట విధింపఁబడినది.

11. అర్థము: త్రిస్వభిః–మూఁడు ఋక్కులచే, సాదయతి=(అగ్నిని స్వయమాతృణ్ణయందు) ఉంచవలెను. అగ్నిః–అగ్ని, త్రివృత్ వై–ఆహవనీయాదిరూపమున త్రిగుణాత్మకుఁడే. అగ్నిః–అగ్ని, యావానేవ–ఏ మాత్రము పరిమితి కలవాఁడో, తమ్–ఆ సర్వాగ్నిని, ప్రతిష్ఠాం గమయతి–ప్రతిష్ఠను బొందించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: యజమానుఁడు "సువర్దోఽసి" ఇత్యాది ఋక్త్రయమును పఠించుచు అగ్నిని స్వయమాతృణ్ణేష్టకయందు ఉంచవలెను. అగ్ని ఆహవనీయ దాక్షిణాత్య గార్హపత్య రూపముచే త్రిగుణాత్మకుఁడు. ఈ విధముగ అగ్ని ప్రతిష్ఠాపనము చేసిన యజమానుఁడు తత్సర్వాగ్నిని ప్రతిష్ఠితునిగాఁ జేసినవాఁ డగును. "సువర్దోఽసి" ఇత్యాది మంత్రముల వినియోగ మిచట విధింపఁబడినది.

12. అర్థము: "ప్రేద్ధో అగ్నే దీదిహి పురో నః" ఇతి-"ప్రేద్ధో అగ్నే" అను ఋక్కుచేత, ఔదుమ్బరీమ్-ఉదుంబర సంబంధినియగు సమిధను, ఆదధాతి-పూర్వము స్వయమాతృణ్ణయందు ప్రతిష్ఠింపఁజేయఁబడిన యగ్నియందు ఉంచవలెను. ఏషా-ఈ ఋక్కు, కర్కరావతీ-రంధ్రము కలిగియున్న, సూర్మి వై-జ్వలించుచున్న యిమవ కడ్డీ (వంటిది)యే. దేవాః-దేవతలు, ఏతయా వై-ఈ ఋక్కుచేతనే, అసురాణామ్-అసురులలో, శతవర్ష్ణాస్-ఒకదెబ్బచే నూఱుగురిని సంహరించునట్టి శూరులను, తృంహన్తి స్మ హ-సంహరించిరఁటః ఏతయా-ఈ ఋక్కుచే, సమిధమ్-సమిధను, ఆదధాతి యత్-అగ్న్యాధానము చేసినచో, యజమానః-ఈ సమిధానము చేసిన యజమానుఁడు, ఏతచ్ఛతఘ్నీమ్-శతఘ్నియైన యీ ఋక్కును, వజ్రమేవ (కృత్వా) -వజ్రముగానే చేసి, భ్రాతృవ్యాయ స్తృత్యై-శత్రువుయొక్క నాశముకొఱకు, అభమ్బుకారమ్-స్వ వినాశము కలుగకుండునట్లు, ప్రహరతి-ప్రహరణము (కొట్టుట) చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: యజమానుఁడు "ప్రేద్ధో అగ్నే దీదిహి పురో నః" అను ఋక్కుమ పఠించుచు మేడిచెట్టుకు సంబంధించిన సమిధమ స్వయమాతృణ్ణయందు ప్రతిష్ఠింపఁబడియున్న యగ్నియందా ధానము (ఉంచుట) చేయవలెను. ఈ ఋక్కు రంధ్రము కలిగి జ్వలించుచున్న యిమవ కడ్డివంటిది. పూర్వము దేవత లీ ఋక్కును పఠించుచునే ఒక్క దెబ్బచే నూఱుగురిని సంహరించునట్టి శూరులైన అసురులను సంహరించిరఁటః కావున పూర్వోక్తాగ్న్యందు ఈ ఋక్కును పఠించుచు సమిధ నాధానము చేసినచో, ఆ యజమానుఁడు శతఘ్నియైన యీ ఋక్కుమ వజ్రముగాఁజేసి తనకు నాశము కలుగకుండునట్లు శత్రునాశమునకై ప్రయోగించినవాఁ డగుమ. (శత్రునాశనముచేయును.) సమిదాధానమునందు "ప్రేద్ధో అగ్నే" అను ఋక్కుయొక్క వినియోగ మిచటఁ జెప్పఁబడినది.

13. అర్థము: "విధేమ తే పరమే జన్మన్నగ్నే" ఇతి-"విధేమ తే" అను మంత్రముచే, వైకఙ్కతీమ్-వైకంకతి సమిధను, ఆదధాతి-ఆధానము చేయవలెను. (అయమ్-ఈ వైకంకతీ సమిదాధానము చేసిన యజమానుఁడు,) ఖాఃఏవ-అగ్నియొక్క ప్రకాశమునే, అవరున్ద్దే-పొందుచున్నాఁడు. వికంకతము-పుల్ల వెలఁగచెట్టు.

తాత్పర్యము: "విధేమ తే పరమే జన్మన్నగ్నే" అను మంత్రము నుచ్చరించుచు వైకంకతి సమిధ నగ్న్యాయం దుంచవలెను. ఈ విధముగ సమిదాధానము చేసిన యజమానుఁడు అగ్నియొక్క ప్రకాశమునే పొందును. అగ్నియొక్క ప్రకాశము వికంకతమునందు ప్రవేశించును కనుక ఆ సమిధ నాధానము చేసిన యజమానుఁ డా ప్రకాశమును పొందునని భావము.

14. అర్థము: తాగ్ం సవితుర్వరేణ్యస్య చిత్రామ్" ఇతి-"తాగ్ం సవితుర్వరేణ్యస్య చిత్రామ్" అను మంత్రముచే, శాన్త్యై-శాంతికొఱకు, శమీమయీమ్-శమీసంబంధినియగు సమిధను, ఆదధాతి=ఆదధానము చేయవలెను.

తాత్పర్యము: యజమానుఁడు "తాగ్ం సవితుః" ఇత్యాది మంత్రమును పఠించుచు శాంతికై శమీ సంబంధినియగు సమిధ నగ్న్యాయం దాధానము చేయవలెను. (శమీ-జమ్మి.) సమిదాధానమునందు "తాగ్ం సవితుః" ఇత్యాది మంత్రవినియోగ మిచట చెప్పఁబడినది.

15. అర్థము: అగ్నిఃవా=అగ్నియైనను, అగ్నిచితమ్-అగ్నిచయన కర్తను, దుహే-దోహము చేయుచున్నాఁడు. అగ్నిచిత్ వా - అగ్నిచయనకర్తయైనను, అగ్నిమ్-అగ్నిని, దుహే - దోహము చేయుచున్నాఁడు. ఇతి-అని, "తాగ్ం సవితుర్వరేణ్యస్య చిత్రామ్" ఇతి-"తాగ్ం సవితుః" అను మంత్రము, ఆహ-చెప్పినది. ఏషఃఇది, అగ్నేః దోహఃవై-అగ్నికర్మక దోహమే. దోహము-పిదుకుట. ఫలముమ పొందుట యని యర్థము.

తాత్పర్యము: మంత్రదోహము రెండు విధములుగ నున్నది. అగ్నికర్తృక యజమానకర్మక దోహము ఒకటి. ఇచట అగ్ని యజమానుని నుండి స్తుత్యాదిరూప హవిస్సును పిదుకుచున్నాఁడు (పొందుచున్నాఁడు). యజ

మాన కర్తృకము, అగ్నికర్మకమునైన దోహము రెండవది. ఇచట యజమానుఁడు అగ్నినుండి స్వాపేక్షితమైన ఫలమును పిదుకుచున్నాఁడు (పొందుచున్నాఁడు). "తాగ్ం సవితుర్వరేణ్యస్య చిత్రామాఽహం వృణే సుమతిం విశ్వజన్యామ్" అను మంత్రమునందలి 'సవితుస్తాం సుమతిమావృణే" అను భాగముయొక్క తాత్పర్య మిచట వివరింపఁబడినది. అనఁగా అగ్నికర్మక యజమానకర్తృక దోహమునే యీ మంత్రము యొక్క పూర్వార్ధము చెప్పినదని భావము. ఈ మంత్రముయొక్క తాత్పర్యము :– బహుసంఖ్యాక క్షీరధారలు గల (ఘనమైన పాలపొదుగు గల) ధేనువునుండి లౌకికులు పాలు పిదుకువిధముగ కణ్వుఁడను పేరు గల ఒక మహర్షి యీ యగ్నియొక్క అనుగ్రహ కాంక్షియగు బుద్ధిని పిదికెను. అనఁగా ఈ కణ్వమహర్షి సుమతియగు నగ్నినుండి స్వాభీష్టఫలమును పొందెను. అందఱిచేత వరణీయుఁడును ప్రేరకుఁడునైన యీ యగ్నికి సంబంధించినదియు, కణ్వునిచే దుగ్ధమైనదియునగు ఆ సుమతిని అంతటమ నేను ప్రార్థించుచున్నాఁను. ఈ సుమతి స్వాపేక్షిత బహువిధ ఫలప్రదాన సమర్థ మైనది.

16. అర్థము: అస్య–ఈ యగ్ని సంబంధమైన, తమ్–ఆ ఫలస్వీకార రూప దోహమును, శ్రాయసః–శ్రయోఽవత్యమైన, కణ్వః ఏవ–కణ్వమహర్షియే, అవేత్–(పూర్వము) తెలిసికొనెను. తేన–పూర్వోక్త మంత్రముయొక్క ఉత్తరార్ధ పఠనముచేత, సః–ఆ యజమానుఁడు, (కణ్వః ఇవ–కణ్వమహర్షివలె), ఏనమ్–ఈ యగ్నిని, దుహే హ–స్వాభీష్ట ఫలమును పిదుకుచున్నాఁడు కదా!

తాత్పర్యము: ఈ యగ్నిసంబంధమైన ఫల స్వీకారరూప దోహమును పూర్వము శ్రయసుకుమారుఁడైన కణ్వమహర్షి తెలిసికొనెను. కనుక ఏతదర్థ ప్రతిపాదకమైన మంత్రముయొక్క ఉత్తరార్ధమును పఠించుటచే ఆ యజమానుఁడు కణ్వమహర్షివలె ఈ యగ్నిని పిదికినవాఁడగును. స్వాభీష్టఫలమును పొందునని భావము.

17. అర్థము: ఏతయా–"తాగ్ం సవితుర్వరేణ్యస్య" అనెడి ఈ ఋక్కుచేత, సమిధమ్–సమిధను, ఆదధాతి యత్–ఆధానము చేయుచున్నచో, అగ్నిచిత్–అగ్నిచయనకర్త, తదగ్నిమ్–ఆ యగ్నిని, దుహే ఏవ–నిశ్చయముగ దోహము చేసినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: "తాగ్ం సవితుర్వరేణ్యస్య" అనెడి ఈ ఋక్కును పఠించుచు అగ్న్యాయందు సమిదాధానము చేసినచో ఆ యగ్నిచయనకర్త తప్పక దోహము చేసినవాఁడగును. ఏతన్మంత్ర విశిష్ట సమిదాధాన మిచట ప్రశంసింపఁబడినది.

18. అర్థము: "సప్త తే అగ్నే సమిధః సప్త జిహ్వాః" ఇతి ఆహ–'ఓ యగ్నీ! నీకు సప్త సమిధలు, సప్త జిహ్వలు' అని 'సప్త తే' ఇత్యాది మంత్రము చెప్పుటచే, (అయమ్–ఈ యజమానుఁడు,) అస్య–ఈ యగ్నియొక్క, సప్త–సప్త సంఖ్యాకములైన, సాప్తాని–ద్రవ్యస్వరూపసప్తకములను, ప్రీణాత్యేవ–నిశ్చయముగ సంతృప్తి పఱచుచున్నాఁడు.

తాత్పర్యము: సమిత్సప్తకము, జిహ్వాసప్తకము, ఋషిసప్తకము, ధామ (స్థాన) సప్తకము, హోతృసప్తకము, యజమాన ప్రకారభేద సప్తకము, పూరణీయ యోని సప్తకము అను అగ్నియొక్క యీ యేడు సాప్తములను అగ్నిచయనకర్త సంతృప్తిపఱచుచున్నాఁడని "సప్త తే అగ్నే సమిధః" అను మంత్రము చెప్పినది.

సమిత్సప్తకము: అశ్వత్థోదుమ్బరవలాశ శమీ వికఙ్కతాశనిహతవృక్ష పుష్కరవర్ధరూపము.

జిహ్వాసప్తకము: కాలీ కరాలీ చ మనోజవా చ సులోహితా యా చ సుధూమ్రవర్ణా।
స్ఫులిఙ్గినీ విశ్వరుచీ చ దేవీ లేలాయమానా ఇతి సప్త జిహ్వాः ॥

ఋషి సప్తకము: ఋషులు అనఁగా మంత్రములు. సమిత్సంపాదనార్థములైన యా మంత్రములు "అశ్వో రూపం కృత్వా యదశ్వత్థేఽతిష్ఠః" ఇత్యాదులు సప్తసంఖ్యాకములు.

ధామ సప్తకము: ఆహవనీయ గార్హపత్య దక్షిణాగ్ని సభ్యావసథ్య ప్రాజహితాగ్నీధ్రాఖ్యములు సప్తప్రియధామములు (స్థానములు). ఇవి సోమయాగమునందు పహ్నిధారకములుగా ఉండును.

హోత్ర సప్తకము: హోతా, ప్రశాస్తా, బ్రాహ్మణాచ్ఛంసీ, పోతా, నేష్టా, ఆగ్నీధ్రో,ఽచ్ఛావాకశ్చేతి.

యజమాన ప్రకారభేద సప్తకము: అగ్నిష్టోమో, ఽత్యగ్నిష్టోమ, ఉక్థ్యః, షోడ శ్యతిరాత్రో, ఽప్తోర్యామో, వాజపేయశ్చేతి సప్తప్రకారాః.

పూరణీయ యోని సప్తకము: ఆహవనీయాది సప్తస్థానములు. ఈ సప్తసాప్తములు అగ్నికి సంబంధించినవి.

19. అర్థము: పూర్ణయా-నేతితో నిండిన జుహువుతో, జుహోతి-హోమము చేయవలెను. ప్రజాపతిః-ప్రజాపతి, పూర్ణఃఇవ హి-సర్వకామములు లభించియుండినవాఁ డగుటచే పూర్ణునివలె నున్నవాఁడు కదా: (అతః-ఇందువలన, తత్పూర్తిః-ఆ యాజ్యముతో నిండియుండుట,) ప్రజాపతేః-ప్రజాపతియొక్క, ఆప్త్యై-ప్రాప్తికొఱకు, భవతి-అగుచున్నది. న్యూనయా-ఆజ్యముతో సంపూర్ణముగా నిండని జుహువుతో, జుహోతి-హోమము చేయవలెను. ప్రజాపతిః-ప్రజాపతి, న్యూనాత్-అల్పముమండి (అల్పబీజమునుండి), ప్రజాఃప్రజలను, అసృజత హి-సృష్టించెను కదా: (అయమ్-ఈ న్యూన జుహూ హోమము), ప్రజానామ్-ప్రజల (సంతానము) యొక్క, సృష్ట్యై-సృష్టికొఱకు, భవతి-అగుచున్నది.

తాత్పర్యము: వండ్రెండు వర్యాయములు ఆజ్యమును జుహువులోనికి తీసికొని ఆ యాజ్యముచే పూర్ణమైన యా జుహువుతో "సప్త తే అగ్నే" అను పూర్వోక్త మంత్రమును వఠించుచు యజమానుఁడు హోమము చేయవలెను. ప్రజాపతి ప్రాప్తసర్వకాముఁడు కావున, ఈ పూర్తి ప్రజాపతిప్రాప్తికి కారణ మగును. ఆజ్యముతో పూర్ణము కాని జుహువుతోను హోమము చేయవలెను. ప్రజాపతి అల్ప బీజమునుండి ప్రౌఢ శరీరములు కల ప్రజలను సృష్టించెను. కావున ఇది ప్రజాసృష్టికి కారణ మగును. "సప్త తే అగ్నే" ఇత్యాది మంత్ర సాధ్య హోమ మిచట విధింపఁబడినది.

20. అర్థము: అగ్నిఃఅగ్ని, దేవేభ్యఃదేవతలనుండి, పలాయత-పారిపోయెను. సఃఆ యగ్ని, దిశఃఆను-దిక్కులఁ ననుసరించి, ప్రావిశత్-ప్రవేశించెను. (తస్మై-ఆ యగ్నికొఱకు, అయమ్-ఈ హోమము చేయుచున్న యజమానుఁడు,) దిగ్భ్యఃఏవ-దిక్కులనుండియే, ఏనమ్-దిక్కులయందు ప్రవేశించిన యా యగ్నిని, అవరున్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: ఒకప్పుడు అగ్ని దేవతలనుండి తొలఁగిపోయి దిక్కులలో ప్రవేశించెను. అఁదువలన హోమము చేయుచున్న యజమానుఁడు హోమము చేయుచు ఆ యగ్నికొఱకు దిక్కులను ప్రార్థించవలెను. అప్పు డా యజమానుఁడు దిక్కులనుండియే దిక్కులయందు ప్రవేశించిన యా యగ్నిని పొందును. ఇచట హోమకాలమునందు ధ్యానము విధింపఁబడినది.

21. అర్థము: పురస్తాత్-ప్రథమమున, దధ్నా-దధితో, జుహోతి-హోమము చేయవలెను. ఉపరిష్టాత్-పిమ్మట, ఆజ్యేన-నేతితో, జుహోతి-హోమము చేయవలెను. (ఏవం కృతవాన్-ఈ విధముగ హోమము చేసిన యధ్వర్యుఁడు,) అస్మై=ఈ యజమానునికొఱకు, తేజశ్చ-తేజస్సును, ఇన్ద్రియం చ-వీర్యమును, సమీచీ-బాగుగా, దధాతి-సంపాదించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: అగ్నిస్థాపనమునకు పూర్వము దధితో హోమము చేయవలెను. అగ్నిస్థాపనానంతరము ఆజ్యముతో హోమము చేయవలెను. "తేజో వా ఆజ్యమ్", "ఇన్ద్రియం వై దధి" అను శ్రుతివాక్యములు ఆజ్యము తేజోరూప మనియు, దధి ఇంద్రియరూప మనియు చెప్పుటచే ఈ విధముగ హోమము చేసిన యధ్వర్యుఁడు యజమానునికొఱకు తేజస్సును, ఇంద్రియమును బాగుగ సంపాదించినవాఁ డగును. పూర్వ మనుష్ఠితమైన దధ్యాహుతి, ఇప్పుడనుష్ఠింపఁబడుచున్న ఆజ్యాహుతియు ఇచట ప్రశంసింపఁబడినవి.

22. అర్థము: వైశ్వానరఃవైశ్వానర దేవతాకమైన పురోడాశము, ద్వాదశకపాలఃద్వాదశకపాల సంస్కృతము, భవతిఁ ఉండవలెను. ద్వాదశ మాసాఃవండ్రెండు మాసములు, సంవత్సరఃసంవత్సర స్వరూపము. వైశ్వానరఃఅగ్నిఃవైశ్వానరాగ్ని, సంవత్సరఃవైసంవత్సర రూపుఁడే. (అతఃఈ కారణమువలన, అయమ్ఈ యజమానుఁడు,) సాక్షాత్సాక్షాత్తుగా, వైశ్వానరమ్వైశ్వానరాగ్నిని, అవరున్ధేపొందుచున్నాఁడు.

తాత్పర్యము: వైశ్వానర దేవతాకము, ద్వాదశకపాల సంస్కృతమునైన పురోడాశమును నిర్వపము చేయవలెను (ఉంచవలెను). వండ్రెండు మాసములు ఒక సంవత్సరము. (ఉఖ్యాగ్నిని సంవత్సరకాలము ధరించియుండుటచే) వైశ్వానరాగ్ని సంవత్సర రూపునిగా శ్రుతి వర్ణించుటవలన, వైశ్వానరదేవతాకము, ద్వాదశ కపాల సంస్కృతమునైన పురోడాశమును నిర్వపము చేసిన యజమానుఁడు సాక్షాత్తుగ వైశ్వానరాగ్నినే పొందును. మారుత పురోడాశ నిర్వపమునకు పూర్వము వైశ్వానర పురోడాశ నిర్వప మిచట విధింపఁబడినది.

23. అర్థము: ప్రయాజానూయాజాన్ప్రయాజానూయాజ హోమములను, కుర్యాత్ యత్చేయునెడల, సాఅది, యజ్ఞస్యయజ్ఞమునకు, విక స్తిఃవిశేషనాశకము. (అతఃఈ కారణమువలన,) యజ్ఞస్యయజ్ఞము యొక్క, ప్రతిష్ఠిత్యైప్రతిష్ఠకొఱకు, దర్విహోమమ్దర్విహోమమును, కరోతిచేయవలెను.

తాత్పర్యము: దర్విహోమమునకు పూర్వము ప్రయాజానూయాజ హోమము చేయుచో, ఆ హోమము యజ్ఞమునకు విశేషము నాశక మగును. కావున ప్రయాజానూయాజ హోమ రహితముగ దర్విహోమము చేయవలెను. ఇట్లు చేసినచో వికస్తి లేదు కావున యజ్ఞము ప్రతిష్ఠిత మగును. చోదక ప్రాప్తము లయిన ప్రయాజానూయాజల హోమమునకు అపవాదముగా నిచట దర్విహోమము విహిత మైనది.

24. అర్థము: వైశ్వానరఃవైశ్వానరాగ్ని, రాష్ట్రిం వైరాష్ట్రి రూపమే. మరుతఃమరుద్దేవతలు, విట్ప్రజా స్వరూపులు. వైశ్వానరం హుత్వావైశ్వానర పురోడాశమును హోమము చేసి, మారుతాన్మరుద్దేవతాకములయిన పురోడాశములను, జుహోతిహోమము చేయవలెను. (తదాఅప్పుడు, యజమానఃయజమానుఁడు,) రాష్ట్రీ ఏవరాష్ట్రినువండే, విశమ్ప్రజను, అనుబధ్నాతియోజన చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: వైశ్వానరాగ్ని రాష్ట్రి స్వరూపము. మరుద్దేవతలు ప్రజా స్వరూపులు. కావున ప్రథమమున వైశ్వానర పురోడాశమును హోమము చేసి, యనంతరము మారుత పురోడాశమును హోమము చేయవలెను. రాష్ట్రిస్థానీయ వైశ్వానరహోమము పూర్వభావి యగుటచేతను, పశ్చాద్భావీయ ప్రజాస్థానీయ మారుతహోమముచేత యజమానుఁడు రాష్ట్రిమునందు ప్రజను ఉంచినవాఁ డగును. వైశ్వానర పురోడాశ హోమ సమనంతరమే మారుత పురోడాశ హోమ మిచట విహిత మైనది.

25. అర్థము: వైశ్వానరస్యవైశ్వానర పురోడాశహోమమునకు, ఉచ్చైఃఉచ్చైస్స్వరముతో, శ్రావయతిమంత్రములను వినిపించపలయును. (మంత్రవపనము ఉచ్చైర్ధ్వనితో చేయవలెను.) ఉపాంశు మందస్వరముతో, మారుతాన్మారుత పురోడాశములను, జుహోతిహోమము చేయవలెను, తస్మాత్ఆ కారణమువలన, రాష్ట్రిమ్రాష్ట్రిమును, విశమ్ప్రజను, అతిఅతిక్రమించి, వదతిసర్వజనము చెప్పుచున్నది.

తాత్పర్యము: వైశ్వానర పురోడాశ హోమము మంత్రముల నుచ్చైర్ధ్వనితో నుచ్చరించుచుఁ జేయవలెను. మారుత పురోడాశ హోమము మంత్రములను మందధ్వనితో నుచ్చరించుచుఁ జేయవలెను. అందువలన లోకమునందుఁ గూడ ప్రజ నతిక్రమించి రాష్ట్రమే అధికమని సర్వ జనులు చెప్పుచున్నారు. రాష్ట్రమున్నప్పుడే కదా ప్రజాన్వేషణము! ఆశ్రావణమున ఉచ్చైర్ధ్వనిత్వము చోదకప్రాప్తము. "ఈదృఙ్చాన్యాదృఙ్చాదృఙ్చ" ఇత్యాదికములు మారుత హోమ మంత్రములు.

11. అర్థము: మారుతాఃమరుద్దేవతాక పురోడాశ హోమములు, భవన్తి=చేయఁదగినవై యున్నవి. మరుతఃవై=మరుత్తులే, దేవానామ్=దేవతలయొక్క, విశఃప్రజలు. అతఃఈ కారణమువలన, అధ్వర్యుఃఅధ్వర్యుఁడు, అస్మై=ఈ యజమానునికొఱకు, దేవవిశేవై=దేవసంబంధి ప్రజా సమూహముచేతనే, మనుష్యవిశమ్=మానుష ప్రజా సమూహమును, అవరున్ధే=సంపాదించుచున్నాఁడు.

తాత్పర్యము: మరుద్దేవతాక పురోడాశహోమము చేయవలెను. మరుత్తులే దేవతలకు ప్రజలు. కావున అధ్వర్యుఁడు దేవప్రజా సమూహముచేతనే యీ యజమానునకు మానుష ప్రజా సమూహమును సంపాదించినవాఁ డగును. ఇచట మారుత పురోడాశ ప్రశంస చేయఁబడినది.

27. అర్థము: సప్త=సప్త సంఖ్యాకములైన పురోడాశములు, భవన్తి=అనుష్ఠేయములు కావలెను. మరుతఃమరుత్తులు, సప్తగణాఃవై=సప్తగణములు కదా! (అతఃఈ సప్తత్వ సంఖ్యా సాదృశ్యమువలన, అయమ్=సప్త సంఖ్యాక పురోడాశములను హోమము చేసిన యీ యజమానుఁడు), గణశఃవిభ=గణములుగానే, విశమ్=ప్రజను, అవరున్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: సప్త సంఖ్యాక పురోడాశము లనుష్ఠేయములై యుండవలెను. మరుద్గణములు సప్తసంఖ్యాకములు గదా! కావున సప్తత్వ సంఖ్యా సాదృశ్యము ననుసరించి సప్తసంఖ్యాక పురోడాశములను హోమము చేసిన యజమానుఁడు గణములుగానే ప్రజను (బహువిధ గణ రూప ప్రజను) పొందును. ఇచట పురోడాశ సంఖ్య విధింపఁబడినది.

28. అర్థము: గణేన=ఒక మరుద్గణముచేత, గణమ్=మరియొక గణమును, అనుద్రుత్య=అనుసరించి యుచ్చరించి, జుహోతి=హోమము చేయవలెను. (తదా=అప్పుడు, అధ్వర్యుఃఅధ్వర్యుఁడు) అస్మై=ఈ యజమానుని కొఱకు, విశమ్=ప్రజను, అనువర్త్మానమేవ=అనుకూలముగ నుండునట్లుగానే, కరోతి=చేయుచున్నాఁడు.

తాత్పర్యము: అధ్వర్యుఁడు యజమానుని నిమిత్తము ప్రథమ మరుద్గణముచే హోమముచేసి, ద్వితీయగణముచే హోమము చేయునపుడు ప్రథమ మరుద్గణము మచ్చరించి ద్వితీయగణముచే హోమము చేయవలెను. ఆ విధముగనే ద్వితీయ గణము నుచ్చరించి తృతీయ గణముచే హోమము చేయవలెను. మిగిలిన గణముల విషయమునఁ గూడ ఈ విధముగనే చేయవలెను. హోమకాలమున మంత్రోచ్చారణ విషయమునఁ గల విశేషాంశము ఇచట విధించఁబడినది. ఈ విధముగ హోమము చేసిన యధ్వర్యుఁడు సర్వ ప్రజను ఈ యజమానున కనుకూలముగ నుండునట్లు చేసినవాఁ డగును.

సప్తమానువాకము సమాప్తము.

———

## అథ పఞ్చమకాణ్డే చతుర్థ ప్రపాఠకేఽష్టమోఽనువాకః। (వసుధారాభిధానము)

మూలము: [1]వసోర్ధారాం జుహోతి వసోర్మే ధారాఽసదితి వా ఏషా హూయతే ఘృతస్య వా ఏనమేషా ధారాఽముష్మింల్లోకే పిన్వమానోపతిష్ఠత [2]ఆజ్యేన జుహోతి తేజో వా ఆజ్యం తేజో వసోర్ధారా తేజ సైవాస్మై తేజోఽవ రున్ధే[3]ఽథో కామా వై వసోర్ధారా కామానేవావ రున్ధే[4]యం కామయేత ప్రాణా నస్యాన్నాద్యం వి (ఁ) చిన్ద్యామితి విగ్రాహం తస్య జుహుయా త్ప్రాణానేవాస్యాన్నాద్యం వి చ్ఛినత్తి యం కామయేత ప్రాణానస్యాన్నాద్యగ్ం సం తనుయామితి సంతతాం తస్య జుహుయా త్ప్రాణానేవాస్యాన్నాద్యగ్ం సం తనోతి [5]ద్వాదశ ద్వాదశాని జుహోతి ద్వాదశ మాసాః సంవత్సరః సంవత్సరేణైవాస్మా అన్నమవ రున్ధే[6]ఽన్నం చ మేఽక్షుచ్చ మ ఇత్యాహైతద్వై (ఁ) అన్నస్య రూపగ్ం రూపేణైవాన్నమవ రున్ధే[7]ఽగ్నిశ్చ మ ఆపశ్చ మ ఇత్యాహైషా వా అన్నస్య యోనిః సయోన్యేవాన్నమవ రున్ధే[8]ఽర్ధేన్ధీతి జుహోతి దేవతా ఏవావ రున్ధే యత్పర్వేషామర్ధమిన్ధ్రియం వ్రతి తస్మాదిన్ద్రో దేవతానాం భూయిష్ఠాత్తమ ఇన్ధ్రియముత్తర మాహేన్ద్రియ మేవాస్మి న్నుపరిష్టా ద్ధధాతి [9]యజ్ఞాయుధాని జుహోతి యజ్ఞః (ఁ) వై యజ్ఞా యుధాని యజ్ఞమేవావ రున్ధే[10]ఽథో ఏతద్వై యజ్ఞస్య రూపగ్ం రూపేణైవ యజ్ఞమవ రున్ధే[11] ఽవభృథశ్చ మే స్వగాకారశ్చ మ ఇత్యాహ స్వగాకృత్యా [12]అగ్నిశ్చ మే ఘర్మశ్చ మ ఇత్యాహైతద్వై బ్రహ్మవర్చసస్య రూపగ్ం రూపేణైవ బ్రహ్మవర్చసమవ రున్ధ [13]ఋక్చ మే

సామ చ మ ఇత్యాహ (౪) ఏతద్వై ఛన్దసాగ్ం రూపగ్ం రూపేణైవ ఛన్దాగ్ంస్యవ రున్ధే
[13]గర్భాశ్చ మే వత్సాశ్చ మ ఇత్యాహైతద్వై వశూనాగ్ం రూపగ్ం రూపేణైవ వశూనవ
రున్ధే [14]కల్పన్తుహోత్యక్షన్యా ఋక్షన్యై [15]యుగ్మదయుజే జుహోతి మిథునత్వాయో[16]త్తరావతీ
భవతోఽతిక్రాన్త్యా [17]ఏకా చ మే తిస్రశ్చ మ ఇత్యాహ దేవశ్ఛన్దసం వా ఏకా చ తిస్రశ్చ
(౫) మనుష్యఛన్దసం చతస్రశ్చాష్టౌ చ దేవఛన్దసం చైవ మనుష్యఛన్దసం చావ రున్ధ [18]ఆ
త్రయస్త్రిగ్ంశతో జుహోతి త్రయస్త్రిగ్ంశద్వై దేవతా దేవతా ఏవావ రున్ధ ఆఽష్టాచత్వారిగ్ంశతో
జుహోత్యష్టాచత్వారిగ్ంశదక్షరా జగతీ జాగతాః పశవో జగత్యైవాస్మై వశూనవ రున్ధే [19]వాజశ్చ
ప్రసవశ్చేతి ద్వాదశం జుహోతి ద్వాదశ మాసాః సంవత్సరః సంవత్సర ఏవ ప్రతి తిష్ఠతి (౬)॥

(ఏ వై యజ్ఞః సామ చ మ ఇత్యాహ చ తిస్రశ్చాన్నపఞ్చాశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే చతుర్థ ప్రపాఠకేఽష్టమోఽనువాకః ॥ ౮ ॥

## వేదార్థదీపిక

అవతారిక: ఏ ప్తమానువాకమునందు ఇష్టకోపచితమైన చితిసందు అగ్నిప్రక్షేపము (అగ్నిస్థాపనము) విధింపఁబడినది. ఈ యష్ట మానువాకమునందు వసుధారాహోమము విధింపఁబడుచున్నది, ఈ యష్టమానువాకమునందలి బ్రాహ్మణవాక్యములు చతుర్థకాండస్థ నప్తమ ప్రపాఠకమునందలి మంత్రములకు వివరణాత్మకములు.

1. అర్థము: వసోఃధారామ్=ధనముయొక్క సాంతత్యమునకు సాధనమైన అహుతిని, జుహోతి=హోమము చేయవలెను. 'మే=నాకు, వసోఃధనముయొక్క, ధారా=సాంతత్యము (అవిచ్ఛిత్తి), అసదితి=ఉండుఁగాక' యని, ఏషా వై=ఈ వసుధారాహుతియే, హూయతే వై=హోమము చేయఁబడుచున్నదికదా: ఘృతస్య=ఆజ్యముయొక్క, ఏషా ధారా వై=ఈ యాహుతియే, ఏనమ్=ఈ యజమానుని, పిన్వమానా=తృప్తిపఱుచుచున్నదై, అముష్మిన్ లోకే=స్వర్గలోకమునందు, ఉపతిష్ఠతే=సేవించుచున్నది.

తాత్పర్యము: ధనముయొక్క సాంతత్యమునకు సాధనమైన (అవిచ్ఛిన్నముగ ధన ముండుటకు సాధనమైన) ఆహుతిని హోమము చేయవలెను. 'నాకు నిరంతరము ధనముండుఁగాక' అని కదా ఆహుతి హోమము చేయఁబడుచున్నది: అట్టి యీ యాజ్యాహుతియే వరలోకమునందు ఈ యజమానుని తృప్తిపఱచుచున్నదై సేవించును. "అగ్నావిష్ణూ సజోషసేమా వర్ధన్తు వాం గిరః" ఇత్యాది ఏకాదశానువాక రూప మంత్ర సాధ్యమైన హోమ మిచట విధింపఁబడినది.

2. అర్థము: ఆజ్యేన=నేతితో, జుహోతి=హోమము చేయవలెను. ఆజ్యమ్=నేయి, తేజః వై=తేజస్స్వరూపమే. వసోః ధారా=సంతత ధనసమృద్ధికి సాధనమైన యాహుతి, తేజః=తేజస్స్వరూపము. అతః=ఈ కారణమువలన, (అయమ్=ఈ హోమము చేసిన అధ్వర్యుఁడు,) అస్మై=ఈ యజమానునికొఱకు, తేజసై వ=తేజస్స్వరూపమైన ఆజ్యాహుతి చేతనే, తేజః=తేజస్సును, అవరున్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: ఆజ్యముతో హోమము చేయవలెను. ఆజ్యము తేజస్స్వరూపమే. నిరంతర ధనసమృద్ధికి సాధనమైన ఆజ్యాహుతి తేజస్స్వరూపము. కావున ఈ యాజ్యాహుతిని హోమము చేసిన అధ్వర్యుఁడు తేజోరూపమైన ఆజ్యాహుతిచేతనే యీ యజమానునకు తేజస్సును సంపాదించును. ఇచట పూర్వోక్తమైన ఆహుతియందు ద్రవ్యము విధింపఁబడినది.

3. అర్థము: అథో=మఱియు, వసోః ధారా=వసుధార, కామా వై=కోరికరూపమే. (అతః=ఇందువలన, అయమ్=ఈ యజమానుఁడు) కామానేవ=కోరికలనే, అవరున్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: నిరంతర ధనసమృద్ధి సాధనమైన ఆజ్యాహుతి కోరికల రూపమే కావున అట్టి కోరికల రూపమైన యాహుతిని హోమము చేసిన యజమానుఁడు కోరికలనే పొందును. కామప్రాప్తి హేతువుగా ఈ యాజ్యాహుతి యిచట ప్రశంసింపఁబడినది.

4. అర్థము: అస్య యజమానస్య=ఈ యజమానునియొక్క, ప్రాణాన్=ప్రాణములను, చ=మఱియు, అన్నాద్యమ్=శ్రేష్ఠమైన అన్నమును, విచ్ఛిన్ద్యామ్=విచ్ఛిన్నము చేయుదును గాక, ఇతి=అని, (అధ్వర్యుః=అధ్వర్యుఁడు) యమ్=ఏ యజమాను నుద్దేశించి, కామయేత=కోరునో, తస్య=ఆ యజమానుని నిమిత్తము, విగ్రహమ్=మంత్రమును మధ్యమందు విగ్రహించి, జుహుయాత్=హోమము చేయవలెను. (తదా=అప్పుడు, సః=ఆ యధ్వర్యుఁడు) అస్య=ఈ ద్వేషింపఁబడిన యజమానునియొక్క, ప్రాణాన్=ప్రాణములను, అన్నాద్యమ్=శ్రేష్ఠమైన అన్నమును, విచ్ఛిన్న త్యేవ=నిశ్చయముగ విచ్ఛిన్నము చేయుచున్నాఁడు. అస్య=ఈ యజమానునియొక్క, ప్రాణాన్=ప్రాణములను, అన్నాద్యమ్=శ్రేష్ఠమైన అన్నమును, సంతమయామ్ ఇతి=బాగుగ విస్తరింపఁజేయుదుననని, యమ్=ఏ యజమాను నుద్దేశించి, కామయేత=కోరునో, తస్య=ఆ యజమానుని నిమిత్తము, సంతతామ్=అవిచ్ఛిన్నమైన ఆహుతిని, జుహుయాత్=హోమము చేయవలెను. (తదా=అప్పుడు, సః=ఆ యధ్వర్యుఁడు, అస్య=ఈ యజమానునియొక్క, ప్రాణాన్=ప్రాణములను, అన్నాద్యమ్=శ్రేష్ఠమైన అన్నమును, సంతనోతి=బాగుగ విస్తరింపఁజేయుచున్నాఁడు.

తాత్పర్యము: ఈ యజమానునియొక్క ప్రాణములను, అన్నమును విచ్ఛిన్నము చేయుదును గాక యని యే యజమానుని ద్వేషించుచు అధ్వర్యుఁడు కోరునో, ఆ యధ్వర్యుఁడు మంత్రమును మధ్యమందు విగ్రహించి (వేఱుచేసి) హోమము చేయవలెను. అప్పు డా యధ్వర్యుఁడు ఆ ద్వేష్యుఁడైన యజమానునియొక్క ప్రాణములను, అన్నమును నిశ్చయముగ విచ్ఛిన్నములుగాఁ జేయును. ఈ యజమానునియొక్క ప్రాణములను, అన్నమును బాగుగ విస్తరింపఁ జేయుదును గాక యని యే యజమాను నుద్దేశించి అనుకొనునో, ఆ యధ్వరుఁ డా యజమానుని నిమిత్తము అవిచ్ఛిన్నమైన వసుధారాహుతిని హోమము చేయవలెను.

అప్పు డతఁ డా యజమానునియొక్క ప్రాణములను, అన్నమును నిశ్చయముగ బాగుగ విస్తరింపఁజేయును. ఇచట అన్వయ వ్యతిరేకములచే సాంతత్యము విధింపఁబడినది. (సాంతత్యము=సంతతత్వము, విచ్ఛిత్తి లేకుండుట.)

5. అర్థము: ద్వాదశ=వండ్రెండు అయిన, ద్వాదశాని=వండ్రెండు మంత్ర సంఘములను, (వషట్=వఱించుచు,) జుహోతి =హోమము చేయవలెను. ద్వాదశ మాసాఃవండ్రెండు మాసములు, సంవత్సరఃసంవత్సర స్వరూపము. (అతఃఈ సంఖ్యా సాదృశ్యమువలన, అయమ్=వండ్రెండేసి మంత్ర సంఘముల నుచ్చరించుచు హోమము చేయుచున్న యీ యధ్వర్యుఁడు) అస్మై=ఈ యజమానునికొఱకు, సంవత్సరేణై వ=సంవత్సరముచేతనే, అన్నమ్=అన్నమును, అవరున్ధే=పొందుచున్నాఁడు (సంపాదించుచున్నాఁడు).

తాత్పర్యము: "అగ్నావిష్ణూ సజోషసేమా వర్ధన్తు వాం గిరః" అను అనువాకమునందలి "వాజశ్చ మే ప్రసవశ్చ మే" అను మంత్రభాగమునుండి "అన్నం చ మేఽక్షుచ్చ మే" అను మంత్రభాగము వఱకుఁ గల వాక్యములు నూటనలువదినాలుగు. ఈ నూటనలువదినాలుగు వాక్యములను వండ్రెండేసి మంత్రసంఘములుగా విభజించినచో మొత్తము పండ్రెండు మంత్రసంఘము లగును. అధ్వర్యుఁడీ పండ్రెండు మంత్రభాగముల నుచ్చరించుచు పూర్వోక్తహోమము చేయవలెను. వండ్రెండు మాసములు ఒక సంవత్సరము. కావున ఈ విధముగ హోమము చేసిన యధ్వర్యుఁడు ద్వాదశమాసాత్మక సంవత్సరగత సంఖ్యా సాదృశ్యము నమసరించి ఈ యజమానునకు సంవత్సర సాధ్యమైన యన్నమును సంపాదించును.

6. అర్థము: "అన్నం చ మేఽక్షుచ్చ మే" ఇతి ఆహ-'ఓ అగ్నావిష్ణు దేవతలారా! నాకు అన్నము, క్షుత్పరిహారము (ఆఁకలి లేకుండుట) సంపన్నమగుఁగాక' అని యీ మంత్రభాగము చెప్పినది. ఏతత్ వై=అన్నమిత్యాది వాక్యములచే ప్రతిపాద్యమైన యిదియే, అన్నస్య=అన్నముయొక్క, రూపమ్=రూపము. (అతఃఈ కారణమువలన, అయమ్=ఈ యజమానుఁడు,) అన్నమ్=అన్నమును, రూపేణై వ=అన్నరూపముచేతనే, అవరున్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: ఓ అగ్నివిష్ణు దేవతలారా! 'నాకు అన్నము, క్షుత్తు లేకుండుట సంపన్నమగుఁగాక' యని యీ మంత్రభాగము చెప్పినది. అన్న మిత్యాది వాక్యములచేఁ జెప్పఁబడినది యేది కలదో, అది యంతయు అన్నముయొక్క రూపమే. కావున ఈ యజమానుఁడు అన్నరూపముచేతనే అన్నమును పొందును. చతుర్థానువాకగత వాక్యములు ఇచట ప్రశంసింపఁబడినవి. "అగ్నావిష్ణూ సజోషసా" ఇత్యాది ప్రపాఠకమునందు ఏకాదశానువాకములు కలవు. "అన్నం చ మేఽక్షుచ్చ మె" ఇత్యాది వాక్యములు ఆ ప్రపాఠకమునందలి చతుర్థానువాకమునం దున్నవి.

7. అర్థము: "అగ్నిశ్చ మ ఆపశ్చ మే" ఇతి ఆహ-'నాకు పాకహేతువైన యగ్నియు, అన్నకారణములయిన ఉదకములును సంపన్నము లగుఁగాక.' అని యీ మంత్రభాగము చెప్పినది. ఏషా=ఇది, అన్నస్య=అన్నమునకు, యోనిఃకారణము. (అతఃఈ కారణమువలన, అయమ్=ఈ యజమానుఁడు,) స్వయోని అన్నమ్=అనేక ప్రకార కారణ సహితమైన యన్నమును, అవరున్ధే ఏవ=నిశ్చయముగ పొందుచున్నాఁడు.

తాత్పర్యము: అగ్ని పాకహేతువు. ఉదకములు ఓషధి జనకము లగుటచే అన్నకారణములు. ఈ విధముగ ఈ వాక్యములందుఁ జెప్పఁబడిన అన్నకారణములు అనేక ప్రకారములుగ నున్నవి. కావున ఏతన్మంత్ర పఠనము చేయుచు హోమము చేసిన యజమానుఁడు అనేక ప్రకార కారణ సహితమైన అన్నమును పొందును. పంచమామవాకగత వాక్యము లిచట ప్రశంసింపఁబడినవి.

8. అర్థము: అర్ధర్చాభి=వాక్యార్ధభాగమున ఇన్ద్రియపదములు గల వాక్యములను, (వషట్=వఱించుచు,) జుహోతి=హోమము చేయవలెను. (అయమ్=ఈ విధముగ హోమము చేసిన యజమానుఁడు,) దేవతాఃదేవతలను, అవరున్ధే

ఏవ=నిశ్చయముగ పొందుచున్నాఁడు. యత్=ఏ కారణమువలన, సర్వేషామ్=సర్వ వాక్యములయొక్క, అర్ధం ప్రతి=అర్ధభాగమునందు, ఇన్ద్రియః=ఇంద్రుఁడు, (వర్ష్యతే=వర్షింపఁబడుచున్నాఁడో,) తస్మాత్=ఆ కారణము వలన, ఇన్ద్రియః=ఇంద్రుఁడు, దేవతానామ్=దేవతలలో, భూయిష్ఠాక్తమః=అత్యధిక హవిర్భాగమును పొందువాఁడు. ఇన్ద్రియమ్=ఇంద్రవదమును, ఉత్తరమ్=వాక్యముయొక్క ఉత్తరార్ధముగా, (వేదః=వేదము) అహ=చెప్పినది. తత్=ఆ కారణమువలన, అస్మిన్=ఈ యజమానునియందు, ఉపరిష్టాత్=ఉపరిభాగమైన శిరోభాగమునందు, ఇన్ద్రియమ్=చక్షురాదీంద్రియమును, దధాత్యేవ=నిశ్చయముగ స్థాపించుచున్నాఁడు.

తాత్పర్యము: వాక్యముయొక్క అర్ధభాగమునందు ఇంద్రవదము కల వాక్యములు అర్ధేంద్రము లనఁబడును. అధ్వర్యుఁడు అర్ధేంద్రవాక్యములను వర్షించుచు పూర్వోక్త వసుధారా హోమము చేయవలెను. అట్లు చేసినచో ఆ వాక్యముల పూర్వార్ధములందు అగ్నీషోమాదిదేవత లభిహితు లగుటచే యజమానుఁడు నిశ్చయముగ దేవతలను పొందును. సర్వ వాక్యములలోను అర్ధభాగములందు ఇన్ద్రియవదము వర్షింపఁబడుటచే సర్వ దేవతఁలో ఇంద్రుఁడు అత్యధికమైన హవిర్భాగము కలవాఁడు. వేదము వాక్యముల ఉత్తరభాగమున ఇంద్రుని చెప్పుటచే ఈ యజమానునియందుఁ గూడ ఉపరిష్టభాగమైన శిరోభాగమునందు చక్షురాదీంద్రియమును స్థాపించును. ఇచట షష్ఠానువాకగత వాక్యములు ప్రశంసింపఁబడినవి.

9. అర్థము: యజ్ఞాయుధాని=అశ్వదాఖ్యాదిగ్రహ రూపములైన యజ్ఞసాధనములను, ఇధ్మబర్హిరాది యజ్ఞసాధనములను, (వినియుఞ్జానః=వినియోగించుచున్నవాఁడై,) జుహోతి=హోమము చేయవలెను. యజ్ఞాయుధాని=సాక్షాత్తుగ యజ్ఞ నిష్పాదకములైన అశ్వదాఖ్యాది గ్రహములు, పరంపరయా యజ్ఞనిరూపకములైన ఇధ్మ బర్హిరాదులైన యజ్ఞాయుధములను, యజ్ఞః వై=యజ్ఞరూపమే. (అతః=ఈ కారణమువలన, అయమ్=ఈ యజమానుఁడు,) యజ్ఞమ్=యజ్ఞమును, అవరున్ధే ఏవ=నిశ్చయముగ పొందుచున్నాఁడు. ఏతత్=ఇది, యజ్ఞస్య=యజ్ఞముయొక్క, రూపం వై=రూపమే. (తత్=ఆ కారణమువలన, యజమానః=యజమానుఁడు,) రూపేణైవ=యజ్ఞరూపములైన యజ్ఞాయుధములచేతనే, యజ్ఞమ్=యజ్ఞమును, అవరున్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: అశ్వదాఖ్యాది గ్రహ రూపములైన యజ్ఞసాధనములు సాక్షాత్తుగ యజ్ఞనిష్పాదకము లగుటచే యజ్ఞస్వరూపములే. ఇధ్మ బర్హిరాదులు పరంపరయా యజ్ఞనిష్పాదకము లగుటచే యజ్ఞస్వరూపములు. కావున ఇట్టి యజ్ఞాయుధములను వినియోగించుచు హోమము చేయవలెను. ఇట్లు హోమము చేసిన యజమానుఁడు అంతరంగములు, బహిరంగములునైన యజ్ఞాయుధములచేతనే యజ్ఞమును పొందును. సప్తమాష్టమానువాక గతములైన వాక్యము లిచట ప్రశంసింపఁబడినవి.

10. అర్థము: "అవభృథశ్చ మే స్వగాకారశ్చ మే" ఇతి అహ=అవభృథ మనఁగా యజ్ఞావసానమున చేయు కర్మ విశేషము. స్వగాకార మనఁగా=స్వాధీనత్వ కరణము. 'నాకు యజ్ఞముయొక్క అవభృథము, స్వగాకారము సంపన్న మగుఁగాక' యని వై మంత్రభాగము చెప్పినది. ఏతత్=ఇది, స్వగాకృత్యై=స్వాధీనత్వకరణమునకై, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: హోమ సమయమున ఏతన్మంత్ర పఠనము చేయు యజమానునకు అవభృథ కర్మవిశేషముతోఁ గూడిన యజ్ఞము స్వాధీన మగును. (యజ్ఞఫలము లభించును.)

11. అర్థము: "అగ్నిశ్చ మే ఘర్మశ్చ మే", ఇతి అహ=నా యజ్ఞముచేత, చీయమానాగ్ని, ప్రవర్గ్యము స్వ స్వ వ్యాపార సమర్థము లగుఁగాక యని యీ మంత్రభాగము చెప్పినది. ఏతత్ వై=ఇదియే, బ్రహ్మవర్చసస్య=బ్రహ్మవర్చస్సుయొక్క, రూపమ్=రూపము. రూపేణైవ=రూపముచేతనే, యజమానః=యజమానుఁడు, బ్రహ్మవర్చసమ్=బ్రహ్మవర్చస్సును, అవరున్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: నా యజ్ఞముచే చీయమానాగ్ని, ప్రవర్గ్యము స్వ స్వ వ్యాపార సమర్థము అగుఁగాక యని "అగ్నిశ్చ మే ఘర్మశ్చ మే" అను మంత్రభాగము చెప్పినది. అగ్న్యాదులచేత బ్రహ్మవర్చస్సు నిష్పన్న మగుటచే అగ్న్యాదికమే బ్రహ్మవర్చస్సుయొక్క రూపము. కావున ఈ మంత్రముచే హోమము చేయు యజమానుఁడు అగ్న్యాది బ్రహ్మవర్చోరూపముచేతనే బ్రహ్మవర్చస్సును పొందును. నవమానువాకగత పూర్వార్ధ వాక్యము లిచట ప్రశంసింపఁబడినవి. ప్రవర్గ్యము=కర్మవిశేషము.

12. అర్థము: "ఋక్చ మే సామ చ మే", ఇతి ఆహ='నా యజ్ఞముచే ఋక్కు, సామము ఇత్యాదులు స్వ స్వ వ్యాపార సమర్థము అగుఁగాక' అని యీ మంత్రభాగము చెప్పినది. ఋక్కు అనఁగా– మంత్రవిశేషము. ఏతత్ వై=ఇదియే, ఛన్దసామ్=ఛందస్సులయొక్క, రూపమ్=రూపము. (అనేన=దీనిచేత, యజమానః=యజమానుఁడు,) ఛన్దాంసి=ఛందస్సులను, అవరున్ద్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: నా యజ్ఞముచే ఋగాదులు స్వ స్వ వ్యాపార సమర్థము అగుఁగాక. ఈ ఋగాదికమే ఛందస్సులయొక్క రూపము. తద్రూపముచేతనే యజమానుఁడు ఛందస్సులను పొందును. నవమానువాకమునందలి ఉత్తరార్ధగత వాక్యము లిచట ప్రశంసింపఁబడినవి. ఇచట ఛందస్సు లనఁగా వేదములు. ఋగాదికము వేదముల రూపమని భావము.

13. అర్థము: "గర్భాశ్చ మే వత్సాశ్చ మే" ఇతి ఆహ–నా యజ్ఞముచే గర్భములు, వత్సములు స్వ స్వ వ్యాపార సమర్థము అగుఁగాక. ఏతత్ వై–ఈ గర్భాదికమే, పశూనామ్–పశువులయొక్క, రూపమ్–రూపము. రూపేణై వ–ఈ రూపముచేతనే, (యజమానః–యజమానుఁడు,) పశూన్–పశువులను, అవరున్ద్ధే–పొందును.

తాత్పర్యము: నేను అనుష్ఠించుచున్న యీ యజ్ఞముచే గర్భ వత్సాదులు స్వ స్వ వ్యాపార సమర్థము అగుఁగాక యని "గర్భాశ్చ మే వత్సాశ్చ మే" అను మంత్రభాగము చెప్పినది. గర్భము, వత్సము ప్రసిద్ధార్థకములు. గర్భాదులే పశువులయొక్క రూపము. కావున ఏతన్మంత్ర పఠనము చేయుచు పసుధారా హోమము చేయుచున్న యజమానుఁడు గర్భాది పశురూపముచేతనే పశువులను పొందుము. దశమానువాకగత పూర్వార్ధ వాక్యము లిచట ప్రశంసింపఁబడినవి.

14. అర్థము: కల్పాన్–"ఆయుర్యజ్ఞేన కల్పతామ్" ఇత్యాది మంత్రములను, (పఠన్–పఠించుచు,) జుహోతి–హోమము చేయవలెను. (ఆయమ్–ఈ హోమము,) అక్లృప్తస్య–పూర్వము స్వ స్వ వ్యాపార సమర్థము కాని వస్తువు యొక్క, క్లృప్త్యై=సామర్థ్యముకొఱకు, (భవతి–అగుచున్నది).

తాత్పర్యము: "ఆయుర్యజ్ఞేన కల్పతామ్" ఇత్యాది మంత్రములు కల్పములు. ఆ మంత్రములను పఠించుచు యజమానుఁడు హోమము చేయవలెను. ఈ విధముగ యజమానుఁడు హోమము చేయుటచే, పూర్వము స్వ స్వ వ్యాపార సమర్థము కాని వస్తుజాతము స్వ స్వ వ్యాపార సమర్థ మగుము. దశమానువాకముయొక్క ఉత్తరార్ధ మంత్రము లిచట ప్రశంసింపఁబడినవి.

15. అర్థము: యుగ్మదయుజే="చతస్రశ్చ మేఽష్టౌ చ మే" ఇత్యాది సమసంఖ్యాక రూప యుగ్మమును, అయుగ్మరూపములైన 'ఏకా చ మే తిస్రశ్చ మే' ఇత్యాది విషమ సంఖ్యా ఘటితములైన మంత్రములను, (పఠన్–పఠించుచు,) జుహోతి=హోమము చేయవలెను. ఏతత్–ఇది, మిథునత్వాయ=మిథునత్వముకొఱకు, భవతి–అగుచున్నది.

తాత్పర్యము: యజమానుఁడు "చతస్రశ్చ మేఽష్టౌ చ మే" ఇత్యాది సమసంఖ్యా రూప యుగ్మమును, "ఏకా చ మే తిస్రశ్చ మే" ఇత్యాది విషమ సంఖ్యా రూపములైన అయుగ్మ మంత్రములను పఠించుచు పసుధారా హోమము చేయవలెను. ఈ యుగ్మాయుగ్మరూప రాశిద్వయము స్త్రీ పురుషులవలె పరస్పర విలక్షణములు

కావున ఈ యుగ్మాయుగ్మ రూప మంత్రములమ వఠించుచు చేయుచున్న హోమము మిథునత్వ సిద్ధికి హేతు వగును. ఇచట ఏకాదశామవాక పూర్వభాగ గత వాక్యములు ప్రశంసింపఁబడినవి.

16. అర్థము: ఉత్తరావతీ–ఒకదానికంటె మఱియొకటి అధికముగానున్న, "ఏకా చ మే తిస్రశ్చ మే" "చతస్రశ్చ మేఽష్టౌ చ మే" ఈ రెండు రకములైన మంత్రములు, అభిక్రాన్త్యై–అంతటను వ్యాప్తికొఱకు, భవతః–అగుచున్నవి.

తాత్పర్యము: ఏకత్వముకంటె త్రిత్వ మధిక (ఉత్తర) మైనది. త్రిత్వముకంటె పంచత్వ మధికమైనది. ఇట్లే చతుష్ట్వము కంటె అష్టత్వ మధిక (ఉత్తర) మైనది. అష్టత్వముకంటె ద్వాదశత్వ మధిక మయినది. ఈ విధముగ రాశి ద్వయమునందును ఉత్తరోత్తరత్వ మున్నది కావున ఇది అంతటను వ్యాప్తికొఱ కగుచున్నది.

17. అర్థము: "ఏకా చ మే తిస్రశ్చ మే" ఇతి ఆహ–'దేవ ప్రియము లయిన ఛందస్సులు, మనుష్య ప్రియము లయిన ఛందస్సులు నాకు కలుగుఁగాక' యని యీ మంత్రభాగము చెప్పినది. ఏకా చ తిస్రశ్చ–ఈ విషమ పంఖ్యలు, దేవఛన్దసం వై–దేవతా ప్రియము లయిన ఛందస్సులే. చతస్రశ్చాష్టౌ చ–ఈ సమసంఖ్యలు, మనుష్య ఛన్దసమ్–మనుష్య ప్రియములైన ఛన్దస్సులు. (అనేన–ఏతన్మంత్ర పఠన పూర్వక హోమముచేత, యజమానః–యజమానుఁడు,) దేవ ఛన్దసమ్–దేవతా ప్రియమైన ఛందస్సును, మనుష్యఛన్దసం చ–మనుష్య ప్రియమైన ఛందస్సును, అవరున్ధే–పొందుచున్నాఁడు.

తాత్పర్యము: 'దేవ ప్రియము లయిన ఛందస్సులు, మనుష్య ప్రియములైన ఛందస్సులు నాకు కలుగుఁగాక' యని "ఏకా చ మే తిస్రశ్చ" అను మంత్రభాగము చెప్పినది. విషమసంఖ్యచే దేవతలకు ప్రియములైన ఛంద స్సులు నిష్పన్నము లగుచున్నవి. సమసంఖ్యచే మనుష్యులకు ప్రియములైన ఛందస్సులు నిష్పన్నము లగుచున్నవి. కావున ఏతదుభయరూప మంత్ర పఠనము చేయుచు హోమము చేయునట్టి యజమానుఁడు ఏతదుభయమును పొందును. ఇచట యుగ్మాయుగ్మ సంఖ్యావాచి శబ్దములయొక్క తాత్పర్యము చెప్పఁ బడినది.

18. అర్థము: త్రయస్త్రింశతః–'ఏకా చ మే' అను భాగమునుండి 'త్రయస్త్రింశత్' అను భాగము వఱకుఁగల సంఖ్యా వాచకములు అయుగ్మములు. ఇందులో త్రయస్త్రింశత్సంఖ్యా వృద్ధికొఱకు, అనఁగా ఈ రాశిలో 'త్రయ స్త్రింశత్' అను పదమువఱకుఁ గల మంత్రభాగమును, (పఠన్–పఠించుచు,) జుహోతి–హోమము చేయ వలెను. దేవతాః–దేవతలు, త్రయస్త్రింశత్ వై–ముప్పదిముగ్గురే. (అతః–ఈ కారణమువలన, అనేన–ఈ 'త్రయస్త్రింశత్' అను పదము వఱకుఁ గల మంత్రభాగమును పఠించుచు హోమము చేయుటచే, యజ మానః=యజమానుఁడు,) దేవతాః ఏవ–ఈ త్రయస్త్రింశద్దేవతలనే, అవరున్ధే–పొందుచున్నాఁడు. అష్టౌ చత్వారింశతః–"చతస్రశ్చ మేఽష్టౌ చ" అను భాగమునుండి 'అష్టాచత్వారింశత్' అను పదమువఱకుఁ గల యుగ్మసంఖ్యా ఘటితమైన మంత్రభాగమును, (పఠన్–పఠించుచు,) జుహోతి–హోమము చేయవలెను. జగతీ–జగతీ ఛ్ఛందస్సు, అష్టాచత్వారింశ దక్షరా–నలువదియెనిమి దక్షరములు కలది. పశవః=పశువులు, జాగతాః–జగతీ ఛ్ఛందస్సంబంధము లైనవి. (అతః–ఈ కారణమువలన, అయమ్–'అష్టాచత్వారింశత్' పదము వఱకుఁగల "చతస్రశ్చ మే" ఇత్యాది మంత్రభాగము నుచ్చరించుచు హోమము చేయు నధ్వర్యుఁడు, జగత్యైవ=జగతీ ఛ్ఛందస్సుచేతనే, అస్మై–ఈ యజమానునికొఱకు, పశూన్=పశువులను, అవరున్ధే–సంపా దించుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వోక్తము లయిన రెండు రాశులలో 'ఏకా చ మే' అను భాగమునుండి 'త్రయస్త్రింశత్' వఱకుఁగల మంత్రభాగమును వఠించుచు వసుధారా హోమము చేయవలెను. దేవతలు ముప్పదిముగ్గురు కావున, ఈ హోమకర్త ముప్పదిముగ్గురు దేవతలనే పొందును. రెండవరాశిలో "చతస్రశ్చ మే" అను పదమునుండి, 'అష్టాచత్వారింశత్' అను పదము వఱకుఁ గల మంత్రభాగము నుచ్చరించుచు హోమము చేయవలెను

జగతీ చ్ఛందస్సు వలువదియెనిమి దక్షరములు కలది. పశువులు జగతీ చ్ఛందస్సునకు సంబంధించినవి. కావున ఈ మంత్రభాగమును పఠించుచు వసుధారా హోమము చేయునట్టి యధ్వర్యుఁడు జగతీ చ్ఛందస్సు చేతనే యజమానునకై పశువులను సంపాదించుచున్నాఁడు. ఇచట పూర్వోక్త రాశిద్వయమునందుఁ గల అవధి ప్రశంసించఁబడినది.

19. అర్థము: "వాజశ్చ ప్రసవశ్చ" ఇతి-"వాజశ్చ ప్రసవశ్చ" ఇత్యాది మంత్రమునందుఁ గల, ద్వాదశమ్-'వాజః', 'ప్రసవః' ఇత్యాది ద్వాదశ వద ఘటిత మంత్రభాగమును, (పఠన్=పఠించుచు,) జుహోతి-హోమము చేయ వలెను. ద్వాదశ మాసాఃవండ్రెండు మాసములు, సంవత్సరఃసంవత్సరూపము. (అనేన-ఈ హోమ ముచే, యజమానఃయజమానుఁడు,) సంవత్సరే ఏవసంవత్సరకాలమంతయు, ప్రతితిష్ఠతి-ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: ఏకాదశానువాకమునందలి ఉత్తరభాగమునందు 'వాజః' ఇత్యాది శబ్దములు వండ్రెండు కలవు. ఆ ద్వాదశ పదాత్మకమైన "వాజశ్చ ప్రసవశ్చ" ఇత్యాది మంత్రభాగమును పఠించుచు యజమానుఁడు హోమము చేయవలెను. వండ్రెండు మాసములు ఒక సంవత్సరము కావున, ద్వాదశామాసాత్మక సంవత్సర సంఖ్యా సామ్య ముచే ద్వాదశవద ఘటిత మంత్రభాగము నుచ్చరించుచు వసుధారా హోమము చేసిన యజమానుఁడు సంవత్సరకాల మంతయు ప్రతిష్ఠావంతుఁ డగును. ఈ యేకాదశానువాకమునందలి ఉత్తరభాగగత వాక్యము లిచట ప్రశంసించఁబడినవి.

అష్టామానువాకము సమాప్తము.

---

## అథ పఞ్చమకాణ్డే చతుర్థ ప్రపాఠకే నవమోఽనువాకః।

మూలము: [1]అగ్నిర్దేవేభ్యోఽపాక్రామ ద్భాగధేయ మిచ్ఛమానస్తం దేవా అబ్రువన్నువ న ఆ వర్తస్వ హవ్యం నో వహేతి సోఽబ్రవీద్వరం వృణై మహ్యమేవ వాజప్రసవీయం జుహవన్నితి తస్మాద గ్నయే వాజప్రసవీయం జుహ్వతి యద్వాజప్రసవీయం జుహోత్యగ్నిమేవ తద్భాగధేయేన సమర్ద యత్యథో అభిషేక ఏవాస్య స [2]చతుర్దశభిర్జుహోతి సప్త గ్రామ్యా ఓషధయః సప్త (౧) ఆరణ్యా ఉభయీషా మవరుద్ధ్యా [3]అన్నస్యాన్నస్య జుహోత్యన్నస్యాన్నస్యావరుద్ధ్యా [4]ఔదుమ్బరేణ స్రువేణ జుహోత్యూర్గ్వా ఉదుమ్బర ఊర్గన్నమూర్జైవాస్మా ఊర్జమన్నమవ రున్ధే [5]ఽగ్నిర్వై దేవానా మభిషిక్తోఽగ్నిచి న్మనుష్యాణాం తస్మాదగ్నిచిద్వర్షతి న ధావే [6]దవరుద్ధగ్ం హ్యస్యాన్నమన్నమివ ఖలు వై వర్షం యద్ధావేదన్నాద్యా ద్ధావేదుపావర్తేతాన్నాద్యస్యై వాభి (౨) ఉపావర్తతే [7]నక్తోషాసేతి కృష్ణాయై శ్వేతవత్సాయై పయసా జుహోత్యహ్నైవాస్మై రాత్రిం ప్ర దాపయతి రాత్రియాఽహర హోరాత్రే ఏవాస్మై ప్రత్తే కామమన్నాద్యం దుహతే [8]రాష్ట్రభృతో జుహోతి రాష్ట్రమేవావ రున్ధే [9]షడ్భిర్జుహోతి షడ్వా ఋతవ ఋతుష్వేవ ప్రతి తిష్ఠతి [10]భువనస్య వత ఇతి రథముఖే పఞ్చాఽఽహుతీర్జుహోతి వజ్రో వై రథో వజ్రేణైవ దిశః (౩) అభి జయ[11]త్యగ్నిచితగ్ం హ వా అముష్మిం ల్లోకే వాతోఽభి పవతే వాతనామాని జుహోత్యభ్యేవైన మముష్మింల్లోకే వాతః పవతే [12]త్రీణి జుహోతి త్రయ ఇమే లోకా ఏభ్య ఏవ లోకేభ్యో వాతమవ రున్ధే [13]సముద్రోఽసి నభస్వాని

త్యాహైతద్వై వాతస్య రూపగ్ం రూపేణైవ వాతమవ రున్ధే [14]ఽఞ్జలినా జుహోతి న హ్యేతేషా మన్యథాఽఽహుతి రవకల్పతే (౪)॥

(ఓషధయః సప్తాభి దిశోఽన్యథా ద్వే చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే చతుర్థ ప్రపాఠకే నవమోఽనువాకః॥ ౯॥

## వేదార్థదీపిక

అవతారికః ఆష్టమానువాకమునందు పయధారా హోమము విహితమైనది. ఈ నవమానువాకమునందు వాజప్రసవీయ నామక హోమము చెప్పఁబడుచున్నది. ప్రథమకాండ గతములైన "వాజస్యేమం ప్రసవ" ఇత్యాది మంత్రములును, చతుర్థ కాండన పప్తమ ప్రపాఠక గత ద్వాదశానువాకమునందలి "వాజో నః నప్త ప్రదిశః" ఇత్యాది మంత్రములును ఈ వాజప్రసవీయ హోమమునందు వినియోగింపఁబడును.

1. అర్థము: అగ్నిఃఅగ్ని, భాగధేయమ్=హోమమునందలి భాగమును, ఇచ్ఛమానఃకోరుచున్నవాఁడై, దేవేభ్యఃదేవతలనుండి, అపాక్రామత్-తొలఁగిపోయెను. దేవాఃదేవతలు, నఃఉప-మాయొక్క సమీపమున, ఆవర్తస్వ=వచ్చియుండుము. నఃమా కొఱకు, హవ్యమ్-హవిస్సును, వహ-వహించుము, ఇతి-అని, తమ్-ఆ యగ్నిని గూర్చి, అబ్రువన్-పలికిరి. 'మహ్యమేవ-నాకొలకే, వాజప్రసవీయమ్-వాజప్రసవీయ హవిస్సును, జుహవన్-హోమము చేయవలెను. వరమ్-వరమును, వృణై-కోరుదును, ఇతి-అని, సఃఆ యగ్ని, అబ్రవీత్-పలికెను. తస్మాత్-ఆ కారణమువలన, అగ్నయే-అగ్నికొఱకు, వాజప్రసవీయమ్-వాజప్రసవీయ హవిస్సును, జుహ్వతి-హోమము చేయుచున్నారు. వాజప్రసవీయమ్-వాజప్రసవీయ హవిస్సును, జుహోతి యత్-హోమము చేయుచున్నచో, తత్-అప్పుడు, అగ్నిమేవ-అగ్నినే, భాగధేయేన-హవిర్భాగము చేత, సమర్ధయతి-సమృద్ధుని చేయుచున్నాఁడు. అథో=మఱియు, సఃఆ హోమము, అస్య-ఈ యగ్నికి, అభిషేకఃఏవ-అభిషేక స్థానీయమే.

తాత్పర్యము: పూర్వము భాగరహితుఁడైన అగ్ని హవిర్భాగము నపేక్షించుచున్నవాఁడై విరక్తినొంది దేవతలనుండి తొలఁగిపోయెను. ఆ యగ్ని మఱల హవిస్సును వహించుటకై దేవతలచే నాహ్వానింపఁబడి వాజప్రసవీయ హవిస్సును తనకు భాగమునుగా వరము కోరుకొనెను. అందువలన లోకమున యజమాను లందఱు అగ్నికై వాజప్రసవీయ హోమమును చేయుచున్నారు. కావున వాజప్రసవీయ హోమము చేసిన యజమానుఁడు ఆ హోమభాగముచే అగ్నినే సమృద్ధుని చేసినవాఁడగును. మఱియు ఆ హోమమీ యగ్నికి అభిషేక స్థానీయమైనది. కావున వాజప్రసవీయ హోమము చేయవలెను. "వాజో నః నప్త ప్రదిశః," "వాజస్యేమం ప్రసవ" ఇత్యాది మంత్రసాధ్య హోమమిచట విహితమైనది.

2. అర్థము: చతుర్దశభిః=పదునాలుగు మంత్రములచేత, జుహోతి=హోమము చేయవలెను. గ్రామ్యాః ఓషధయః=గ్రామమునకు సంబంధించిన ఓషధులు, సప్త=సప్తసంఖ్యాకములు. ఆరణ్యాః=అరణ్యమునకు సంబంధించిన ఓషధులు, సప్త=సప్తసంఖ్యాకములు. అయం హోమః=పదునాలుగు మంత్రములచేఁ జేయునట్టి యీ హోమము, ఉభయాషామ్=ఈ రెండువిధములయిన ఓషధులయొక్క, అవరుద్ధ్యై=ప్రాప్తికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: పదునాలుగు మంత్రములచే ఈ వాజప్రసవీయ హోమము చేయవలెను. గ్రామమునందు లభించు 'తిల, మాష, వ్రీహి, యవ, గోధూమాదులు సప్తసంఖ్యాకములు. అరణ్యమునందు లభించు వేణు, శ్యామాక, నీవార, జర్తిల గవీధుకాదులు సప్తసంఖ్యాకములు. ఈ చతుర్దశ మంత్రములచేఁ జేయఁబడు హోమము వలన ఈ ఉభయ విధములయిన యోషధులు లభించును. ప్రథమకాండస్థ మంత్రములు సప్తసంఖ్యాకములు. చతుర్థకాండస్థ మంత్రములు సప్త సంఖ్యాకములు. మొత్తము హోమమంత్రముల సంఖ్య ఇచట విధింపఁబడినది.

3. అర్థము: అన్నస్య అన్నస్య=ఒక్కొక్క అన్నముయొక్క, అవరుద్ధ్యై=ప్రాప్తికొఱకు, అన్నస్య అన్నస్య జుహోతి=ఒక్కొక్క అన్నమునకు సంబంధించిన మంత్రముచే హోమము చేయవలెను.

తాత్పర్యము: ఒక్కొక్క అన్నము లభించుటకై ఒక్కొక్క మంత్రము నుచ్చరించుచు ఒక్కొక్క అన్నమును హోమము చేయవలెను. సాంకర్యము లేకుండ ఆ యా యన్నము ప్రాప్తించుటకై యీ విధమైన హోమము చెప్పఁబడినది.

4. అర్థము: ఔదుమ్బరేణ స్రువేణ=మేడికఱ్ఱతోఁ జేయఁబడిన స్రువము (హోమసాధనము)చే, జుహోతి=హోమము చేయవలెను. ఉదుమ్బరః=ఉదుంబరము (మేడి), ఊర్క్ వై=స్వాదురస స్వరూపమే. అన్నమ్=అన్నము, ఊర్క్=స్వాదురస స్వరూపము. (అతః=ఈ కారణమువలన, అధ్వర్యుః=ఔదుంబర స్రువముచే హోమము చేసిన ఈ యధ్వర్యుఁడు), ఆస్మై=ఈ యజమానునికొఱకు, ఊర్జైవ=స్వాదురసవంతమైన సాధనముచేతనే, ఊర్జమన్నమ్=స్వాదురసోపేతమైన అన్నమును, అవరున్ధే=సంపాదించుచున్నాఁడు.

తాత్పర్యము: మేడికఱ్ఱతోఁ జేయఁబడిన స్రువముచే పూర్వోక్త హోమము చేయవలెను. ఎందువలన ననఁగా–ఉదుంబరము స్వాదురసము కలది. హోమద్రవ్యమైన అన్నము స్వాదురసోపేతము. కావున స్వాదురసము కలిగిన ఔదుంబర స్రువముచే స్వాదురసోపేతాన్నమును హోమము చేసిన యధ్వర్యుఁడు యజమానునకు స్వాదురసోపేతమైన హోమసాధనముచేతనే స్వాదురసాన్నమును సంపాదించువాఁ డగును: చోదకప్రాప్తమైన జుహువును వారించుటకై యిచట ఔదుంబర స్రువ మనెడి హోమసాధనాంతరము విధింపఁబడినది.

5. అర్థము: దేవానామ్=దేవతలలో, అగ్నిః=అగ్ని, అభిషిక్తఃవై=అభిషిక్తుఁడే. మనుష్యాణామ్=మమమ్యులలో, అగ్నిచిత్=అగ్నిచయనము చేసిన యతఁడు, అభిషిక్తఃవై=అభిషిక్తుఁడు. తస్మాత్=ఆ కారణమువలన, వర్షతి సతి=వర్షించుచుండఁగా, అగ్నిచిత్=అగ్నిచయనకర్త, న ధావేత్=పరుగెత్తరాదు.

తాత్పర్యము: దేవతలలో చీయమానాగ్ని అభిషిక్తమైన విధముగ, యజమానులలో అగ్నిచిత్తు అభిషిక్తుఁడు. వృష్టి అభిషేకరూపము. కావున వర్షసమయమున అగ్నిచిత్తు పరుగెత్తరాదు. ఇచట క్రత్వంగముగా ధావనము నిషేధింపఁబడినది.

6. అర్థము: అస్య=ఈ యగ్నిచిత్తునకు, అన్నమ్=అన్నము, అవరుద్ధం హి=సంపాదిత మైనది కదా: వర్షమ్=వర్షము, అన్నమివ ఖలు వై=(అన్న హేతుపగుటచే) అన్నము వంటిదియే కదా: ధావేత్ యత్=వర్షసమయమున ధావనము చేయుచో, అన్నాద్యాత్=శ్రేష్ఠమైన అన్నమునుండి, ధావేత్=పరుగెత్తువాఁ డగును. (తత్పరిహారాయ=ఆ దోషము పోవుటకై, అగ్నిచిత్=అగ్నిచిత్తు,) ఉపావర్తేత=తిరిగి వెనుకకు రావలెను. అన్నాద్యమేవ=శ్రేష్ఠమైన అన్నమును గూర్చియే, అభ్యుపావర్తతే=అభిముఖముగ వచ్చినవాఁ డగును.

తాత్పర్యము: అగ్నిచిత్తు అయిన ఈ యజమానునకై సర్వము సంపాదిత మైనది. అన్నమునకు వర్షము హేతువగుటచే వర్షము అన్నరూపమే. ప్రమాదవశమున వర్షసమయమున వర్షవిముక్తికై వరుగెత్తినచో తిరిగి వెనుకకు రావలెను. ఆవ్యుడతఁడు శ్రేష్ఠమైన అన్నమును గూర్చియే అభిముఖముగ వచ్చినవాఁ డగును. అనఁగా అన్నప్రాప్తికై అతఁడు తిరిగి వెనుకకు రావలెనని భావము. అట్టి యజమానునకు అన్నము లభించును.

7. అర్థము: "నక్తోషాసా" ఇతి-"నక్తోషాసా సమనసా విరూపే" ఇత్యాది మంత్రముచేత, కృష్ణాయై-నల్లనిదియు, శ్వేతవత్సాయై-తెల్లనిదూడ గలదియునగు ధేనువుయొక్క, పయసా-పాలచేత, జుహోతి-హోమము చేయవలెను. (అయమ్-ఈ హోమము చేసిన యధ్వర్యుఁడు, తదా-అప్పుడు) అస్మై-ఈ యజమానునికొఱకు, అహ్నైవ-పత్సరూపమైన అహస్సుచేతనే, రాత్రిమ్-ధేనుసమమైన రాత్రిని, ప్రదాపయతి=ప్రదాపనము చేసినవాఁ డగుచున్నాఁడు. (పయస్సమమైన ఫలమును రాత్రిచే ఇప్పించినవాఁ డగుచున్నాఁడని భావము.) రాత్రియా-పత్సరూప రాత్రిచేత, అహ:-ధేనుసమమైన అహస్సును, ప్రదాపయతి=ప్రదాపనము చేసినవాఁ డగుచున్నాఁడు. ప్రత్తే-అన్యోన్యము దానము చేసికొనఁబడిన, అహోరాత్రే ఏవ-అహోరాత్రములే, అస్మై-ఈ యజమానునికొఱకు, అన్నాద్యం కామమ్-అన్నాద్యరూప కామమును, దుహాతే-దోహనము చేసిన (సంపాదించిన) వగుచున్నవి.

తాత్పర్యము: అధ్వర్యుఁడు "నక్తోషాసా సమనసా విరూపే" అను మంత్రమును పఠించుచు నల్లనిదియు, తెల్లని దూడ కలదియునగు ధేనువుయొక్క పాలతో హోమము చేయవలెను. ఈ విధముగఁ జేసిన యధ్వర్యుఁతు వత్స రూపమైన అహస్సుచేత ధేనుసమానమైన రాత్రిని ఇప్పించినవాఁ డగును. వయస్సమమైన ఫలమును రాత్రిచే ఇప్పించినవాఁ డగునని యర్థము. అట్లే వత్సరూపరాత్రిచేత ధేను సమమైన అహస్సును ప్రదాపనము చేసినవాఁ డగును. (అన్యోన్యదానముకొఱకే యీ మంత్రమునందు రాత్ర్యహశ్శబ్దములు పఠనిర్దిష్టము లైనవి.) ఆ విధముగ అన్యోన్యము ప్రదత్తములైన అహోరాత్రములు ఈ యజమానునకు శ్రేష్ఠాన్న రూపమైన కోరికను సంపాదించును. (కృష్ణాయై, శ్వేతవత్సాయై అను రెండు పదములు షష్ఠ్యర్థమున చతుర్థ్యంతములుగా ఉపాత్తము లైనవి. నక్తం చ ఉషాశ్చ-నక్తోషాసా. రాత్రియు, వగలును. ఇవి సమనసా-సమానమైన మనస్సు కలవి. అనఁగా ఐకమత్యము కలవి. మఱియు విరూపే-విభిన్నరూపము కలవి. అహస్సు తెల్లగాను, రాత్రి నల్లగాను ఉండుము కదా! కమకనే కృష్ణాయై శ్వేతవత్సాయై-నల్లని దియు, తెల్లని దూడ కలదియునగు ధేనువుయొక్క పాలతో హోమము చేయవలెనని చెప్పఁబడినది. ఏతన్మంత్ర సాధ్య హోమ మిచట విహిత మైనది.

8. అర్థము: రాష్ట్రీభృతః=రాష్ట్రీభృత్సంజ్ఞకములైన మంత్రములను, (పఠన్-పఠించుచు,) జుహోతి-హోమము చేయవలెను. (అయమ్-ఈ హోమము చేసిన యజమానుఁడు, అనేన=ఈ హోమముచేత,) రాష్ట్రీమేవ-రాష్ట్రీమునే, అవరున్ధే-పొందుచున్నాఁడు.

తాత్పర్యము: రాష్ట్రీభృత్సంజ్ఞకములైన "ఋతాషాట్" ఇత్యాది మంత్రములు తృతీయ కాండస్థ చతుర్థ ప్రపాఠకగత సప్తమానువాకమునందుఁ గలవు. యజమానుఁ డా రాష్ట్రీభృత్సంజ్ఞక మంత్రములను పఠించుచు హోమము చేయవలెను. అప్పు డా యజమానుఁడు రాష్ట్రీమునే పొందును. "ఋతాషాడి"త్యాది మంత్ర సాధ్యమైన హోమ మిచట విహిత మైనది.

9. అర్థము: షడ్భిః-ఆఱు పర్యాయములచే, జుహోతి-హోమము చేయవలెను. ఋతవః=ఋతువులు, షట్ వై-ఆఱే. (ఏవం కృతవాన్-ఈ విధముగఁ జేసిన యజమానుఁడు,) ఋతుష్వేవ-ఋతువులయందే, ప్రతితిష్ఠతి-ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: యజమానుఁడు రాష్ట్రీభృత్సంజ్ఞక మంత్రములచేత ఆఱు పర్యాయములు హోమము చేయవలెను. ఋతువులు ఆఱు కనుక, ఈ విధముగ హోమము చేసిన యజమానుఁడు ఋతువులయందే ప్రతిష్ఠితుఁ డగును. ఇచట పర్యాయసంఖ్య విహిత మైనది.

10. అర్థము: "భువనస్య పతే" ఇతి–"భువనస్య పతే" అను మంత్రముచేత, రథముఖే–నాఁగటిచాలు యొక్క అగ్రభాగము నందు, వహ్ని ఆహుతీః–అయిదు ఆహుతులను, జుహోతి–హోమము చేయవలెను. రథః–నాఁగటిచాలు, వజ్రః వై –వజ్ర స్వరూపమే. (అనేన–ఈ హోమముచేత, యజమానః–యజమానుఁడు,) వజ్రేణైవ–వజ్రము చేతనే, దిశః–దిక్కులను, అభిజయతి–అంతటను జయించుచున్నాఁడు.

తాత్పర్యము: యజమానుఁడు రాష్ట్రీభృత్సంజ్ఞక మంత్రములలోనిదైన "భువనస్య పతే" అను మంత్రముచే నాఁగటిచాలు యొక్క అగ్రభాగమునందు అయిదు ఆహుతులను హోమము చేయవలెను. నాఁగటిచాలు వజ్ర స్వరూపమే కావున ఈ హోమముచేత యజమానుఁడు వజ్రముచేతనే దిక్కుల నంతటను జయించును. రాష్ట్రీభృత్సంజ్ఞక మంత్రములలోనే ఉపరితనములైన ఆహుతులయందు పంచసంఖ్యా పక్ష మిచట విహిత మైనది.

11. అర్థము: వాతః–వాయువు, అముష్మిన్ లోకే–స్వర్గలోకమునందు, అగ్నిచితమ్–అగ్నిచయనము చేసిన అగ్నిచిత్తును గూర్చి, అభిపవతే హ వై –అభిముఖముగనే వీచుచున్నదఁటఃకావున (అతః–ఈ కారణమువలన,) వాతనామాని–వాయునామములను, జుహోతి–హోమము చేయవలెను. తదా–అప్పుడు, ఏనమ్–ఈ హోమము చేసిన యగ్నిచిత్తును గూర్చి, అముష్మిన్ లోకే–స్వర్గలోకమునందు, వాతః–వాయువు, అభిపవతే ఏవ–నిశ్చయముగ అభిముఖముగ వీచును.

తాత్పర్యము: అగ్నిచయనము చేసిన అగ్నిచిత్తున కభిముఖముగ స్వర్గలోకమునందు వాయువు వీచునఁటఃకావున అగ్నిచిత్తు "సముద్రోఽసి" ఇత్యాదులయిన వాయునామములు గల మంత్రముల నుచ్చరించుచు హోమము చేయవలెను. ఈ మంత్రములచే హోమము చేసిన యీ యగ్నిచిత్తున కభిముఖముగ స్వర్గలోకమునందు శైత్య మాంద్య సౌగంధ్య యుక్తమైన వాయువు వీచును. "సముద్రోఽసి", "మారుతోఽసి", "అవస్యురసి" ఈ మూఁడు ప్రతీకములు కల మంత్రములు చతుర్థకాండము సప్తమ ప్రపాఠకమునందలి ద్వాదశానువాకము నందుఁ గలవు. ఏతన్మంత్ర సాధ్య హోమ మిచట విహిత మైనది.

12. అర్థము: త్రీణి–"సముద్రోఽసి" ఇత్యాది మంత్రత్రయ ప్రతిపాద్యములైన వాత నామములను, జుహోతి–హోమము చేయవలెను. ఇమే లోకాః–ఈ భూరాది లోకములు, త్రయఃమూఁడు. (ఏభిఃఈ హోమములచేత, యజమానఃయజమానుఁడు,) ఏభ్యః లోకేభ్యః ఏవ–ఈ లోకములనుండియే, వాతమ్–వాయువును, అవరున్ధే–పొందుచున్నాఁడు.

తాత్పర్యము: యజమానుఁడు మూఁడు హోమములు చేయవలెను. ఈ లోకములు మూఁడు. కనుక ఈ హోమములచేత యజమానుఁడీ లోకములనుండియే పూర్వోక్తమైన వాయువును పొందును. మంత్రపాఠ ప్రాప్తమైన త్రిత్వ మిచట ప్రశంసింపఁబడినది.

13. అర్థము: "సముద్రోఽసి నభస్వాన్" ఇతి ఆహ–'ఓ వాయూ! నీవు దేవతలలో సముద్రమువలె విశాలుఁడవు. స్వప్రచారమునకై విస్తీర్ణాకాశము కలవాఁడవు నగుచున్నావు' అని యీ "సముద్రోఽసి" అను మంత్రభాగము చెప్పినది. ఏతత్–ఏతన్మంత్రోక్తమే, వాతస్య–వాయువుయొక్క, రూపమ్–రూపము. (అతఃఈ కారణము వలన, యజమానఃయజమానుఁడు,) రూపేణైవ–వాయు రూపముచేతనే, వాతమ్–వాయువును, అవరున్ధే–పొందుచున్నాఁడు.

తాత్పర్యము: 'ఓ వాయూ! నీవు దేవతలలో సముద్రమువలె విశాలుడవు, స్వప్రచారమునకై విస్తీర్ణాకాశము కలవాడవు నగుచున్నావు' అని 'సముద్రోఽసి నభస్వాన్' అను మంత్రము చెప్పినది. ఇందు చెప్పబడినదియే వాయువుయొక్క రూపము. కనుక ఏతన్మంత్ర సాధ్య హోమము చేసిన యజమానుడు వాయురూపము చేతనే వాయువును పొందును. "సముద్రోఽసి" అను మంత్రమునందలి సముద్ర శబ్దముచే బాహుల్య సామ్యము నాధారముగ జేసికొని వాయువు గమ్యమానుడగుచున్నాడను విషయ మిచట తెలియజేయబడినది.

14. అర్థము: అఞ్జలినా-దోసిలిచేత, జుహోతి-హోమము చేయవలెను. ఏతేషామ్-ఈ వాయునామములకు, అన్యథా-మఱియొక విధముగ, ఆహుతిః-హోమము, న హి అవకల్పతే-సంభవించుటలేదు కదా!

తాత్పర్యము: వాయు నామములను దోసిలిచేత హోమము చేయవలెను. హస్తద్వయ సమ్మేళనరూపమైన అంజలిచేత అగ్నియందు వాయువుమ ప్రవేశింపజేయుటయే యిచట హోమము. కావున ఈ వాయురూపములైన హోమద్రవ్యములను అంజలికంటె భిన్నములయిన జుహ్వాదులవంటి సాధనములచే హోమము చేయుట సాధ్యము కాదు కదా! వాయువును జుహ్వాదులలోనికి అవదానము చేయ సాధ్యము కాదు. కనుకనే "నహ్యేతస్యావదానమస్తీతి విజ్ఞాయతే" అని బ్రాహ్మణాంతరమును సూత్రకారుడుదాహరించెను. కావున విపనకఞ్జలిచేతవలె అంజలిచేత వాయువు నగ్నియందు సంచరింపజేయవలెను. ఇచట వాతహోమమునకు యోగ్యమైన సాధనము విధించబడినది.

నవమానువాకము సమాప్తము.

———

అథ పఞ్చమకాణ్డే చతుర్థ ప్రపాఠకే దశమోఽనువాకః।

మూలము: [1]సువర్గాయ వై లోకాయ దేవరథో యుజ్యతే యత్రాకూతాయ మనుష్యరథ ఏష ఖలు వై దేవరథో యదగ్ని [2]రగ్నిం యునజ్మి శవసా ఘృతేనేత్యాహ యున క్త్యేవైనగ్ం స ఏనం యుక్తః సువర్గం లోకమభి వహతి [3]యత్పర్వాభిః పఞ్చభిర్వ్యఖ్యాద్యుక్తోఽస్యాగ్నిః ప్రచ్యుతః స్యాదప్రతిష్ఠితా ఆహుతయః స్యురప్రతిష్ఠితాః స్తోమా అప్రతిష్ఠితాన్యుక్థాని తిసృభిః ప్రాతఃసవనేఽభి మృశతి త్రివృత్ (౧) వా అగ్నిర్యావానేవాగ్నిస్తం యునక్తి యథాఽనసి యుక్త ఆధీయత ఏవమేవ తత్ప్రతిష్ఠాయాహుతయస్తిష్ఠన్తి ప్రతి స్తోమాః ప్రత్యుక్థాని [4]యజ్ఞా యజ్ఞియస్య స్తోత్రే ధ్యాభ్యామభి మృశత్యేతావాన్వై యజ్ఞో యావానగ్నిష్టోమో భూమా త్వా అస్యత ఊర్ధ్వః క్రియతే యావానేవ యజ్ఞస్తమన్తతోఽన్వారోహతి [5]ద్వాభ్యాం ప్రతిష్ఠిత్యా [6]ఏకయాఽప్రస్తుతం భవత్యథ (౨) అభి మృశత్యుపైనముత్తరో యజ్ఞో నమత్యథో సంతత్యై [7]ప్ర వా ఏషోఽస్మాల్లోకాచ్యవతే యోఽగ్నిం చినుతే న వా ఏతస్యానిష్టక ఆహుతిరవ కల్పతే యాం వా ఏషోఽనిష్టక ఆహుతిం జుహోతి ప్రవతి వై సా తాగ్ం ప్రవన్తీం యజ్ఞోఽను పరా భవతి యజ్ఞం యజమానో యత్పునశ్చితిం చినుత ఆహుతీనాం ప్రతిష్ఠిత్యై ప్రత్యాహుతయ స్తిష్ఠన్తి (౩) న యజ్ఞః పరాభవతి న యజమానో [8]ఽష్టాపువ దధాత్యష్టాక్షరా గాయత్రీ గాయత్రేణైవైనం ఛన్దసా చినుతే [9]యదేకాదశ త్రైష్టుభేన యద్ద్వాదశ జాగతేన ఛన్దోభిరేవైనం

చినుతే [10]నప్తాఽగ్నే వై నామైషోఽగ్నిర్యత్పునశ్చితిర్య ఏవం విద్వాన్పునశ్చితిం చినుత ఆ తృతీయాత్పురుషాదన్నమత్తి [11]యథా వై పునరాధేయ ఏవం పునశ్చితిర్యోఽగ్న్యాధేయేన న (ళ) ఋధ్నోతి స పునరాధేయమా ధత్తే యోఽగ్నిం చిత్వా నర్ధ్నోతి స పునశ్చితిం చినుతే యత్పునశ్చితిం చినుత ఋద్ధ్యా [12]అథో ఖల్వాహుర్న చేతవ్యేతి రుద్రో వా ఏష యదగ్నిర్యథా వ్యాఘ్రగ్ం సుప్తం బోధయతి తాదృగేవ త[13]దథో ఖల్వాహుశ్చేతవ్యేతి యథా వసీయాగ్ంసం భాగధేయేన బోధయతి తాదృగేవ త[14]న్మనురగ్ని మచినుత తేన నాఽఋధ్నోత్ప ఏతాం పునశ్చితి మపశ్యత్తామచినుత తయా వై స ఆర్ధ్నోద్యత్పునశ్చితిం చినుత ఋద్ధ్యై(౫)॥

త్రివృదథ తిష్ఠన్త్యగ్న్యాధేయేన నాచినుత సప్తదశ చ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం వళ్ళమాష్టకే చతుర్థ ప్రపాఠకే దశమోఽనువాకః ॥ ౧౦॥

## వేదార్థదీపిక

**అవతారిక:** నవమానువాకమునందు వాజప్రసవీయ హోమము చెప్పఁబడినది. ఈ దశమానువాకమునందు అగ్ని సంయోజనము చెప్పఁబడుచున్నది. ఈ యనువాకమువందలి బ్రాహ్మణవాక్యములు చతుర్థకాండస్థ నప్తమ ప్రపాఠకగత త్రయోదశానువాకమందలి మంత్రములకు వ్యాఖ్యాన రూపములు. అగ్ని సంయోజన మనఁగా చియమానాగ్నిని హ్యాదిద్రవ్యయుక్త కర్మవిశేషముతో మంత్రవిశేషములచే సంధానము చేయుట. రథముతో అశ్వమును సంధానము చేయువిధముగ సని యర్థము.

**1. అర్థము:** సువర్గాయ లోకాయ వై=స్వర్గలోకము కొఱకే, దేవరథఃదేవతారథము, యుజ్యతే=సంధానము చేయఁబడుచున్నది. యత్ర=ఏదియేని ఒక గ్రామమునకు పోవుటకై, అకూతాయ=మనుష్యుని అభిప్రాయముకొఱకు, మనుష్యరథఃమనుష్యులు ప్రయాణము చేయుటకు సాధనమైన రథవిశేషము, (యుజ్యతే=సన్నద్ధము చేయఁబడుచున్నది.) అగ్నిఃయత్=అగ్ని యేది కలదో, ఏషఃవై=ఈ యగ్నియే, దేవరథఃఖలు=దేవ రథముకదా:.

తాత్పర్యము: మనుష్యుఁడు ఏదేని ఒక గ్రామమునకుఁ బోవుటకై యా మనుష్యుని అభిప్రాయానుసారముగ ప్రయాణ సాధనమైన శకటవిశేషము సిద్ధము చేయఁబడువిధముగ స్వర్గలోకమునకు పోవుటకై దేవరథము సిద్ధము చేయఁబడుచున్నది. ఇచట అగ్నియే దేవరథము. అగ్నియోగ మంత్రమును వ్యాఖ్యానించుటకు ముందు ఆ విషయ మిచట ప్రస్తుతింపఁబడినది.

2. అర్థము: "అగ్నిం యునజ్మి శవసా ఘృతేన" ఇతి ఆహ–బలమైన ఆజ్యముతో (ఆజ్యయుక్త కర్మతో) అగ్నిని సంధానము చేయుచున్నాను' అను మంత్రముచే, ఏనమ్–ఈ చీయమానాగ్నిని, యునక్త్యేవ–నిశ్చయముగ సంధానము చేయవలెను. యుక్తః సః–సంధానము చేయఁబడిన ఆ యగ్ని, ఏనమ్–ఈ యజమానుని, సువర్గం లోకమ్–స్వర్గలోకమును, అభివహతి–పొందించుచున్నాఁడు.

తాత్పర్యము: 'అగ్నిం యునజ్మి శవసా ఘృతేన' అను మంత్రముచే యజమానుఁడు ఘృతాది ద్రవ్య యుక్తమైన కర్మతో ఈ చీయమానాగ్నిని రథమునకు అశ్వమును పూన్చినవిధముగ నిశ్చయముగ సంయోజనము చేయవలెను. సంయోజితుఁడైన ఆ యగ్ని యా యజమానుని స్వర్గలోకమునకుఁ గొనిపోవును. ఇచట అగ్నియోగ మంత్రముయొక్క తాత్పర్యము చెప్పఁబడినది.

3. అర్థము: సర్వాభిః పఞ్చభిః–సమస్తమైన అయిదు ఋక్కులచేతను, యాభ్యాత్ యత్–అగ్నిని సంయోజనము చేయుచో, అస్య–ఈ సంయోజనము చేసిన యజమానునియొక్క, అగ్నిః–అగ్ని, ప్రచ్యుతః స్యాత్–ప్రచ్యుతుఁ డగును. (ప్రచ్యుతుఁడు–ఎక్కువగా జారినవాఁడు.) ఆహుతయః–ఆహుతులు, అప్రతిష్ఠితాః–ప్రతిష్ఠితములు కానివి, స్యుః–అగును. స్తోమాః–స్తోమములు, అప్రతిష్ఠితాః–అప్రతిష్ఠితములు, స్యుః–అగుమ, ఉక్థాని–శస్త్రములు, అప్రతిష్ఠితాని–అప్రతిష్ఠితములు, స్యుః–అగును. తిసృభిః–మూఁడు ఋక్కుల చేత, ప్రాతఃసవనే–ప్రాతఃసవన కర్మయందు, అభిమృశతి–అభిమర్శము చేయవలెను. అగ్నిః–అగ్ని, త్రివృత్ వై –ఆహవనీయాదులచే త్రిగుణుఁడే. అగ్నిః–అగ్ని, యావానేవ–ఎంత పరిమితి కలవాఁడే అయి యుండెనో, తమ్–ఆ యగ్నిని, యునక్తి–సంయోజనము చేసినవాఁ డగును. యథా–ఏ విధముగ, యుక్తే అనసి–ఎద్దులచే పూన్పఁబడిన శకటమునందు, ఆధీయతే–గ్రామాంతరమునకు తీసికొనిపోఁదగిన వస్తు జాతము ఉంచఁబడుచున్నదో, ఏవమేవ–ఈ విధముగనే, తదాహుతయః–ఆ యాహుతులు, ప్రతితిష్ఠన్తి–ప్రతిష్ఠితము అగుచున్నవి. స్తోమాః–స్తోమములు, ప్రతితిష్ఠన్తి–ప్రతిష్ఠితము అగుచున్నవి. ఉక్థాని–శస్త్రములు (స్తోత్రవిశేషయలు), ప్రతితిష్ఠన్తి–ప్రతిష్ఠితము అగుచున్నవి.

తాత్పర్యము: అగ్నియోగ మంత్రములు అయిదు కలవు. ఆ అయిదు మంత్రములచేతను అగ్నిని ఘృతద్రవ్య యుక్త మైన కర్మవిశేషముతో సంయోజనము చేసినచో, కాలాంతరమునందు సంయోజనము చేయుటకు మంత్ర ముండదు కావున, ఆ యగ్ని ప్రచ్యుతుఁ డగును. అగ్ని ప్రచ్యుతుఁడు కాఁగా అగ్నియందలి ఆహుతులు, అగ్నికి చేసిన స్తోమములు, శస్త్రములుమ అప్రతిష్ఠితము అగును. కావున యజమానుఁడు అనంతర కాల మున సంయోజనము చేయుటకై రెండు మంత్రముల మించి, మిగిలిన మూఁడు మంత్రములచేతను ప్రాతఃసవన కర్మయందు అభిమర్శించవలెను. (అభిమర్శము–అంటటను చెతితో తాఁకుట. అనఁగా అగ్నికి నలు వైపులందు చెతితో తాఁకుట అని యర్థము) ఆహవనీయ గార్హపత్య దక్షిణాగ్ని రూపమున అగ్ని త్రిగుణుఁడు కావున, అగ్ని యావత్పరిమితి కలవాఁడో, త్రావత్పరిమితుఁ డయిన అగ్నిని పూర్వోక్త కర్మతో సంయోజ నము చేసినవాఁ డగును. ఎద్దులను కట్టిన బండియందు గ్రామాంతరమునకు తీసికొనిపోఁదగిన వస్తుజాతము నుంచినవిధముగనే మంత్రత్రయముచే ఘృతద్రవ్య యుక్తకర్మతో సంయోజనము చేసిన చీయమానాగ్ని యందు ఆహుతులు, స్తోమములు, శస్త్రములు ప్రతిష్ఠితములై యుండును. ఇచట మంత్రత్రయము విభ జించి వినియోగింపబడినది. స్తోమములు, శస్త్రములు పూర్వము వివరింపఁబడినవి.

4. అర్థము: యజ్ఞాయజ్ఞియస్య=యజ్ఞాయజ్ఞియ సామ సంబంధియైన, స్తోత్రే=స్తోత్రమునందు, ద్వ్యాభ్యామపి=(మిగిలిన) రెండు మంత్రములచేతను, అభిమృశతి=(అగ్నిని) అభిమర్శించవలెను. యజ్ఞః=యజ్ఞము, ఏతావాన్ వై=ఈ యజ్ఞాయజ్ఞియ స్తోత్రాంత పరిమితి కలదియే. అగ్నిష్టోమః=ప్రకృతి భూతమైన అగ్నిష్టోమము, యావాన్ భూమా=ఏ మాత్రము బాహుళ్యము కలదియో, (ఉక్థ్యాతిరాత్రాదిః=ఉక్థ్యము, అతిరాత్రము మొదలగు సర్వయజ్ఞము, తావానేవ=అంతమాత్రమైన యజ్ఞాయజ్ఞియ స్తోత్రాంత పరిమితి కలదియే). అస్య=ఈ ఉక్థ్యాది క్రతువునకు, అతః ఊర్ధ్వః తు=యజ్ఞాయజ్ఞియస్తోత్రముకంటె ఊర్ధ్వమైన స్తోత్రసమూహమైతే, క్రియతే వై=చేయఁబడుచునే యున్నది. యజ్ఞః=అగ్నిష్టోమము, ఉక్థ్యము, అతిరాత్రము ఇత్యాదికమైన యజ్ఞము, యావాన్=ఎంత, (అస్తి=కలదో,) తమ్=ఆ సర్వమును, అన్తతః=అంతకాలమునందు, అన్వారోహతి=పొందుచున్నది.

తాత్పర్యము: "యజ్ఞాయజ్ఞా వో అగ్నయే" అను ఋక్కునందు ఉత్పన్నమైన సామము యజ్ఞాయజ్ఞియ మనఁబడుము. ఆ సామమునకు సంబంధించిన స్తోత్రము తృతీయ సవనమునందు ప్రవృత్త మగుచున్నది. ఆ స్తోత్రము తృతీయ సవనమునందు ప్రవృత్త మగుచుండఁగా పూర్వోక్త మంత్రత్రయముకంటె మిగిలిన రెండు మంత్రములచే అగ్నిని అభిమర్శించవలెను. ప్రకృతి భూతమైన అగ్నిష్టోమము యజ్ఞాయజ్ఞియస్తోత్రాంతమే. ఉక్థ్యము, అతిరాత్రము మొదలగు సమస్త యజ్ఞము కూడ యజ్ఞాయజ్ఞియ స్తోత్రాంతమే. ఈ ఉక్థ్యాది క్రతువుయొక్క యజ్ఞాయజ్ఞియ స్తోత్రమున కూర్ధ్వమైన స్తోత్ర సమూహము చేయఁబడ నవసరము లేదు. ఆ యతిరిక్త స్తోత్రవిశేషముచే పూర్వమున్నటువంటి యజ్ఞశరీరమునకు బాహుళ్యమే యేర్పడుచున్నది. అంతకంటె నూతన శరీరము యజ్ఞమునకు లేదు. ఇట్లు కాఁగా, యజ్ఞాయజ్ఞియ స్తోత్ర కాలీనమైన అతిరిక్తాభిమర్శనముచేత అగ్నిష్టోమోక్థ్యతిరాత్రాది రూప యజ్ఞము ఎంత కలదో ఆ సమస్త యజ్ఞజాతమును పొందును. ఇచట అవశిష్ట మంత్రద్వయముయొక్క వినియోగము చెప్పఁబడినది.

5. అర్థము: ద్వ్యాభ్యామ్=రెండు మంత్రములచేత, (అభిమర్శనమ్=అగ్నినభిమర్శించుట,) ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: అవశిష్టములైన రెండు మంత్రములచే అగ్ని నభిమర్శించుట ప్రతిష్ఠావహ మగును. ఇచట మంత్రద్విత్వము ప్రశంసించఁబడినది.

6. అర్థము: ఏకయా=ఒక ఋక్కుచేత, అప్రస్తుతమ్=ఉపక్రమింపఁబడనిది, భవతి=కావలెను. అథ=అనంతరము, అభిమృశతి=రెండుమంత్రములచేత అగ్నిని అభిమర్శించవలెను. ఉత్తరః యజ్ఞః=ఉత్తరకాలభావియగు యజ్ఞము, ఏనమ్=ఈ యజమానుని, ఉపనమతి=పొందుచున్నది. అథో=మఱియు, (తత్=ఆ యభిమర్శనము,) నంతత్యై=యజ్ఞనైరంతర్యముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: యజ్ఞాయజ్ఞియ స్తోత్రమునందు ఏకవింశస్తోమము విహిత మైనది. ఏకవింశతి సంఖ్యా పూరణమునకై మూఁడు ఋక్కులు ఏడు పర్యాయము లావృత్తము లయినచో ఏకవింశతి స్తోమ మేర్పడును. అందు వింశతిస్తోత్రీయము లయిన ఋక్కు లావృత్తములయిన పిమ్మట ఏకవింశతి స్తోత్రీయము నుపక్రమింపకుండ పూర్వోక్తములయిన రెండు మంత్రములచేతను అగ్ని నభిమర్శించవలెను. ఈ విధముగ అభిమర్శనము చేయఁగా ఉత్తరకాల భావియగు యజ్ఞ మంతయు ఈ యజమానుని పొందును. మఱియు ఈ విధమైన యభిమర్శనము నిరంతరము యజ్ఞము ప్రవృత్త మగుటకు కారణ మగును.

7. అర్థము: యః=ఏ పురుషుఁడు, అగ్నిం చినుతే=అగ్నిచయనము చేయుచున్నాఁడో, ఏషః=ఈ పురుషుఁడు, అస్మాత్=లోకాత్=ఈ లోకమునుండి, ప్రచ్యవతే వై=తప్పక ప్రచ్యుతుఁడగును. ఏతస్య=ఈ పురుషునకు, అనిష్టకే=ఇష్టకా రహిత ప్రదేశమునందు, ఆహుతిః=ఆహుతి, నావకల్పతే వై=సంభవించుటయే లేదు. ఏషఃహ=ఈ

పురుషుఁడు, అనిష్టకే=ఇష్టకా రహిత ప్రదేశమునందు, యామాహుతిం వై =ఏ యాహుతినై తే, జుహోతి=హోమము చేయుచున్నాఁడో, సా=ఆ యాహుతి, ప్రవతి వై =తప్పక ప్రవించును. తాం ప్రవన్తీమమ=ఆ ప్రవించుచున్న యాహుతి నమసరించి, యజ్ఞః=యజ్ఞము, పరాభవతి=నశించుచువ్వది. యజ్ఞమను=యజ్ఞము ననుసరించి, యజమానః=యజమానుఁడు, పరాభవతి=నశించుచున్నాఁడు. పునశ్చితిమ్=పునశ్చితిని, చినుతే యత్=చయనము చేయుచున్నచో, (ఏతత్=ఇది,) ఆహుతీనామ్=ఆహుతులయొక్క, ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠకొఱకు, భవతి=ఆగుచున్నది. ఆహుతయః=ఆహుతులు, ప్రతితిష్ఠన్తి=ప్రతిష్ఠితము లగుచున్నవి. యజ్ఞః=యజ్ఞము, న పరాభవతి=నశించుట లేదు. యజమానః=యజమానుఁడు, న పరాభవతి=నశించుట లేదు.

తాత్పర్యము: అగ్నిచయనము చేయుచున్న పురుషుఁడు స్వర్గమున కభిముఖుఁడై యుండుటవలన ఈ లోకమునుండి విడిబోవుము. అట్టి యీ పురుషునకు భూ ప్రదేశము స్వకీయము కాదు కనుక ఇష్టకా రహిత ప్రదేశమునందు ఆహుతిని హోమము చేయుచో, ఆ యాహుతి వగిలిన భాండమునందలి జలమువలె ప్రవించును. ప్రవించిన యాహుతి ననుసరించి యజ్ఞము నశించును. నశించిన యజ్ఞము ననుసరించి యజమానుఁడు నశించును. కావున ఆహుతులయొక్క ప్రతిష్ఠ (స్థితి) కొఱకు పునశ్చితిని చయనము చేయుచో, ఆహుతులు ప్రతిష్ఠితము లగును. అప్పుడు యజ్ఞము, యజమానుఁడు నశించరు. "యేనర్వయ స్తవసా" అను మంత్రము మండి యెనిమిది మంత్రములచే సాధ్యమైన పునశ్చితి యిచట విధింపఁబడినది.

8. అర్థము: అష్టా=ఎనిమిది యిష్టకలను, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. గాయత్రీ=గాయత్రీ చ్ఛందస్సు, అష్టాక్షరా=(ఒక్కొక్క పాదమునందు) ఎనిమి దక్షరములు కలది. (అనేన=ఈ యెనిమిది యిష్టకల యుపధానముచేత, అయమ్=ఈ యజమానుఁడు,) గాయత్రేణ ఛన్దసైవ=గాయత్రీ చ్ఛందస్సుచేతనే, ఏనం చినుతే=ఈ యగ్నిని చయనము చేయుచున్నవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: పునశ్చితియందు ఎనిమిది యిష్టకల నుపధానము చేయవలెను. గాయత్రీ చ్ఛందస్సు ఎనిమి దక్షరములు కలది. ఈ అష్టత్వ-సంఖ్యా సాదృశ్యముచే ఈ యజమానుఁ డీ యుపధానముచేత గాయత్రీ చ్ఛందస్సు చేతనే ఈ యగ్నిని చయనము చేసినవాఁ డగును. ఈ పూర్వోక్త చితియందు ఇష్టకాసంఖ్య యిచట విధింపఁబడినది.

9. అర్థము: ఏకాదశ=వదునొకండు ఇష్టకలను, ఉపదధాతి యత్=ఉపధానము చేయుచో, త్రైష్టుభేన=త్రిష్టుప్ ఛన్దస్సు తోడను, ద్వాదశ=పండ్రెండు ఇష్టకలను, ఉపదధాతి యత్=ఉపధానము చేయుచో, జాగతేన=జగతీ చ్ఛందస్సుతోడను, (ఇయమ్=ఈ చితి, సమానా భవతి=సమాన మగుచున్నది. తదా=అప్పుడు, అయమ్=ఈ యజమానుఁడు,) ఛన్దోభిరేవ=ఛందస్సులచేతనే, ఏనమ్=ఈ యగ్నిని, చినుతే=చయనము చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: వదునొకండు ఇష్టకల నుపధానము చేసినచో ఆ చితి త్రిష్టుప్ఛందస్సునకు సాటి యగును. పండ్రెండు ఇష్టకల నుపధానము చేసినచో అది జగతీ చ్ఛందస్సుతో సమాన మగును. ఈ విధముగ ఇష్టకోపధానము చేసిన యజమానుఁడు ఛందస్సులచేతనే యగ్నిని చయనము చేసిన వాఁ డగును. శాఖాంతరగత వక్షద్వయము నమసరించి ఇష్టకాసంఖ్య యిచట విధింపఁబడినది.

10. అర్థము: పునశ్చితిః యత్=పునశ్చితి రూపమైన అగ్ని యేది కలదో, ఏషః అగ్నిః=ఈ యగ్ని, నపాత్కః వై =నపాత్క నామధేయము కలదియే యగును. యఃఏ యజమానుఁడు, ఏవమ్=ఈ విధముగ, విద్వాన్=తెలిసికొనినవాఁడై, పునశ్చితిం చినుతే=పునశ్చిత్యగ్నిని చయనము చేయుచున్నాఁడో, సఃఅతఁడు, ఆ తృతీయాత్ పురుషాత్=మూఁడవ పురుషాంతరమువఱకు, అన్నమ్=అన్నమును, అత్తి=తినుచున్నాఁడు.

తాత్పర్యము: పునశ్చితిరూపాగ్ని నపాత్క నామధేయము కలది. న పాతయతి=న వినాశయతి, ఆహుతిం న స్రావయతీతి నపాత్కఃఆహుతిని నశింపఁజేయనిది. లేదా స్రవింపఁజేయని దని వ్యుత్పత్త్యర్థము. ఈ విధముగ తెలిసికొనినవాఁడై యజమానుఁడు పునశ్చితిరూపాగ్నిని చయనము చేసినచో, అతని వంశములోనివారు మూఁడు పురుషాంతరములవఱకు అన్నసమృద్ధి కలిగియుందురు.

11. అర్థము: యథా=ఏ విధముగ, పునరాధేయఃవై=పునరాధేయాగ్నియో, ఏవమ్=ఈ విధముగ, పునశ్చితిఃపునశ్చిత్యగ్ని. యఃఏ పురుషుఁడు, అగ్న్యాధేయేన=ప్రథమాగ్న్యాధేయముచే, న ఋధ్నోతి=సమృద్ధుఁడగుట లేదో, సఃఆ పురుషుఁడు, పునరాధేయమ్=పునరాధేయాగ్నిని, ఆధత్తే=ఆధానము చేయుచున్నాఁడు. యఃఏ పురుషుఁడు, అగ్నించిత్వా=ప్రథమమున అగ్నిచయనము చేసి, న ఋధ్నోతి=సమృద్ధుఁడగుట లేదో, సఃఆ పురుషుఁడు, ఋద్ధ్యై=సమృద్ధికొఱకు, పునశ్చితిం చినుతే=పునశ్చిత్యగ్నిని చయనము చేయుచున్నాఁడు.

తాత్పర్యము: పునరాధేయమువంటిదియే పునశ్చితి కూడ. ప్రథమమున అగ్న్యాధానము చేసి సమృద్ధినొందని యజమానుఁడు పునరాధేయాగ్నిని ఆధానముచేసి సమృద్ధుఁడగుచున్నాఁడు. ఈ విధముగనే ప్రథమమున అగ్నిని చయనము చేసి సమృద్ధి నొందని పురుషుఁడు సమృద్ధికొఱకు పునశ్చిత్యగ్నిని చయనము చేయుచున్నాఁడు. పునరాధేయ పునశ్చితులకు పూర్వము సమృధ్యభావము, అనంతరము సమృద్ధి సంపత్తి అను విషయము లందు సాదృశ్యము కనఁబడుచున్నది. ఇచట పునశ్శబ్ద తాత్పర్యము దృష్టాంతముతో చూపఁబడినది.

12. అర్థము: న చేతవ్యా ఇతి=పునశ్చితి చయనము చేయరాదని, ఆహుఃఖలు అథో=కొందఱు పూర్వపక్షముగా చెప్పుచున్నారు కదా. అగ్నిఃయత్=అగ్ని యనునది యేది కలదో, ఏషఃఈ యగ్ని, రుద్రఃవై=క్రూరమైనదే. సుప్తం వ్యాఘ్రమ్=నిద్రించుచున్న పెద్దపులిని, యథా బోధయతి=ఏ విధముగ మేల్కొలుపుచున్నాఁడో, తత్=ఆ పునశ్చిత్యగ్ని చయనము, తాదృగేవ=అటువంటిదే.

తాత్పర్యము: పునశ్చిత్యగ్ని చయనము చేయరాదు. ఎందువలన ననఁగా ఈ యగ్ని క్రూరమైనది. మార్గమునఁ బోపుచున్న పురుషుఁడు నిద్రించుచున్న పెద్దపులిని మేల్కొలిపినచో, అది యతనిని చంపువిధముగ ఈ క్రూరాగ్ని పూర్వము చితమై పుణ్యవశమున నిద్రించినదివలె శాంతమై యున్నను, పునశ్చయనము చేసినచో ఆ పురుషుని మరణింపఁజేయు నని కొందఱు శాఖాంతర వక్షముగా (పూర్వపక్షముగా) చెప్పిరి. ఇచట పూర్వపక్షముగ శాఖాంతర మతము చెప్పఁబడినది.

13. అర్థము: చేతవ్యేతి=పునశ్చితి చేతవ్యమే యని, ఆహుఃఖలు అథో=సిద్ధాంతీకరించినారు కదాఃవసీయాంసమ్=ధనాఢ్యుఁడైన ప్రభువును, భాగధేయేన=కానుకచేత, యథా బోధయతి=ఎట్లు బోధింపఁజేయుచున్నాఁడో, తత్=ఆ పునశ్చితి చయనము, తాదృగేవ=అటువంటిదే.

తాత్పర్యము: లోకమునందు ధనాఢ్యుఁడైన ప్రభువు చిరకాల వ్యవధానముచే విస్మృతి చెందినప్పుడు భృత్యుఁడు విదియేని ఒక కానుకము తెచ్చి యిచ్చి ఆ ప్రభువును ప్రసన్నుని చేసికొనినచో, ఆ ప్రభువు వెంటనే యా భృత్యుని యభీష్టమును నెఱవేర్చును. ఈ విధముగనే ప్రభువైన యీ యగ్ని పునశ్చితుఁడగుచు యజమానుని యభీష్టమును సిద్ధింపఁజేయును. కావున పునశ్చితి చేతవ్యమే యని కొందఱు సిద్ధాంతీకరించిరి. ఇచట పూర్వపక్ష నిరాకరణ పూర్వకముగ స్వపక్షము సిద్ధాంతీకరింపఁబడినది.

14. అర్థము: మనుఃమనువు, అగ్నిమ్=అగ్నిని, అచినుత=చయనము చేసెను. తేన=ఆ చయనముచేత, సఃఆ మనువు, న ఆర్ధ్నోత్=సమృద్ధిని పొందలేదు. సఃఆ మనువు, ఏతాం పునశ్చితిమ్=ఈ పునశ్చితిని, అవశ్యత్=చూచెను. తామ్=ఆ పునశ్చితిని, అచినుత=చయనము చేసెను. తయా వై=ఆ పునశ్చితిచేతనే,

పః=ఆ మనువు, ఆర్ధ్నోత్=సమృద్ధి నొందెను. (అతః=ఈ కారణమువలన,) ఋద్ధ్యై=సమృద్ధికొఱకు, పునశ్చితిం చినుతే=పునశ్చితిని చయనము చేయవలెను.

తాత్పర్యము: మనువు అగ్నిని చయనము చేసెను. ఆ చయనముచే నా మనువు సమృద్ధిని పొందలేదు. అప్పు డతఁడు పునశ్చితిని సమృద్ధిసాధనముగా కనుఁగొని పునశ్చితిని చయనము చేసి యా పునశ్చితిచే సమృద్ధి నొందెను. కావున సమృద్ధికొఱకు పునశ్చితిని చయనము చేయవలెను. ఇచట పునశ్చితి సమృద్ధి హేతువుగా నుదాహరణపూర్వకముగఁ జూపఁబడినది.

దశమానువాకము సమాప్తము.

## అథ వష్ఠమకాణ్డే చతుర్థ ప్రపాఠక ఏకాదశోఽనువాకః।

మూలము: [1]ఛన్దశ్చితం చిన్వీత పశుకామః పశవో వై ఛన్దాగ్ంసి పశుమానేవ భవతి [2]శ్యేనచితం చిన్వీత సువర్గకామః శ్యేనో వై వయసాం పతిష్ఠః శ్యేన ఏవ భూత్వా సువర్గం లోకం పతతి [3]ఉభ్ల చితం చిన్వీత యః కామయేత శీర్షన్వానముష్మింల్లోకే స్యామితి శీర్షన్వానేవాముష్మింల్లోకె భవత్యలజచితం చిన్వీత చతుఃసితం ప్రతిష్ఠాకామ శ్చతస్రో దిశో దిక్ష్వేవ ప్రతి తిష్ఠతి [4]ప్రఉగ చితం చిన్వీత భ్రాతృవ్యవాన్వా (౧) ఏష భ్రాతృవ్యాన్నుదత [5]ఉభయతః ప్రఉగం చిన్వీత యః కామయేత ప్రజాతా వాగ్భాతృవ్యాన్నుదేయ ప్రతి జనిష్యమాణానితి వైవ భ్రాతాగ్భాతృవ్యాన్నుదతే ప్రతి జనిష్యమాణా [6]న్రథచక్రచితం చిన్వీత భ్రాతృవ్యవాన్వ్రశ్చో వై రథో వజ్రమేవ భ్రాతృవ్యేభ్యః ప్ర హరతి [7]ద్రోణచితం చిన్వీతాన్నకామో ద్రోణే వా అన్నం భ్రియతే సయోన్యేవాన్నమవ రున్ధేసమూహ్యం చిన్వీత పశుకామః పశుమానేవ భవతి (౨) [8]పరిచాయ్యం చిన్వీత గ్రామకామో గ్రామ్యేవ భవతి [10]శ్మశానచితం చిన్వీత యః కామయేత పితృలోక ఋధ్నుయామితి పితృలోక ఏవర్ధ్నోతి [11]విశ్వామిత్రజమదగ్నీ వసిష్ఠినాస్పర్ధేతాగ్ం స ఏతా జమదగ్నిర్విహవ్యా అపశ్యత్తా ఉపాధత్త తాభిర్వై స వసిష్ఠస్యేన్ద్రియం వీర్య మవృఙ్క్త యద్విహవ్యా ఉపదధాతీన్ద్రియమేవ తాభిర్వీర్యం యజమానో భ్రాతృవ్యస్య వృఙ్క్తే [12]హోతుర్ధిష్ణియ ఉపదధాతి యజమానాయతనం వై (౩) హోతా స్వ ఏవాస్మా

ఆయతన ఇన్ద్రియం వీర్యమవ రున్ధే [13]ద్వాదశోవ దధాతి ద్వాదశాక్షరా జగతీ జాగతాః పశవో జగత్యైవాస్మై పశూనవ రున్ధే [14]ఒష్టావష్టావన్యేషు ధిష్ణియేషూవ దధాత్యష్టాశఫాః పశవః పశూనేవావ రున్ధే [15]షడ్భార్జాలీయే షడ్వా ఋతవ ఋతవః ఖలు వై దేవాః పితర ఋతూనేవ దేవాన్పిత్రా న్ప్రీణాతి (౪) ॥

(ప్ర భవతి యజమానాయతనం వా అష్టాచత్వారిగ్ంశచ్చ)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం వఙ్చమాష్టకే చతుర్థ ప్రపాఠక ఏకాదశోఽనువాకః ॥ ౧౧ ॥

## వేదార్థదీపిక

అవతారిక: దశమానువాకమునందు అగ్నిసంయోజనము చెప్పఁబడినది. ఈ యేకాదశానువాకమునందు కొన్ని కామ్య చయనములు చెప్పినయనంతరము, "మమాగ్నే వర్చో విహవేష్వస్తు" ఇత్యాది మంత్రసాధ్యమైన విహవాభ్యేష్టకోపదానము చెప్పఁ బడుచున్నది. 'విహవేషు' అను పదముతోఁ గూడిన మంత్రములచే ఉపదేయములైన యిష్టకలు విహవ్యేష్టక లనఁ బడును. "మమాగ్నే వర్చో విహవేష్వస్తు' ఇత్యాది మంత్రములు చతుర్థకాండస్థ సప్తమ ప్రపాఠకగత చతుర్దశానువాకమునందుఁ గలవు. ఆ మంత్రము లచటనే వ్యాఖ్యాతము లైనవి.

1. అర్థము: వశుకామః=వశువులను కోరునట్టి యజమానుఁడు, ఛన్దశ్చితం చిన్వీత="అగ్నిర్మూర్ధా దివః కకుత్" ఇత్యాదు లైన నానాచ్ఛన్దోయుక్త మంత్రములచేతనే చితమైన యగ్నిని చయనము చేయవలెను. ఛన్దాంసి=ఛంద స్సులు, వశవః వై =(వశువులు ఛందో దేవతాకములు కనుక) వశురూపములే. (అనేన=ఈ చయనముచేత, అయమ్=ఈ యజమానుఁడు,) వశుమాన్=వశువులు కలవాఁడు, భవత్యేవ=నిశ్చయముగ నగుచున్నాఁడు.

తాత్పర్యము: వశువులను కోరునట్టి యజమానుఁడు నానాచ్ఛందోయుక్తములైన "అగ్నిర్మూర్ధా దివః కకుత్" ఇత్యాది మంత్రములచేతనే చితమైన యగ్నిని చయనము చేయవలెను. వశువులు ఛందోదేవతాకములు కనుక ఛందస్సులు వశురూపములే. కావున ఈ చయనముచేత యజమానుఁడు నిశ్చయముగ వశువులు కలవాఁ డగును.

2. అర్థము: సువర్గకామః=స్వర్గమును కోరునట్టి యజమానుఁడు, శ్యేనచితం చిన్వీత=శ్యేనాకారముగ చితమైన యగ్నిని చయనము చేయవలెను. వయసామ్=పక్షులలో, శ్యేనః=డేగ, పతిష్ఠః వై =శీఘ్రగామి కదాఁ (అతః=ఈ కారణమువలన, అనేన=ఈ చయనముచేత, అయమ్=ఈ యజమానుఁడు,) శ్యేనః ఏవ భూత్వా=డేగవలె శీఘ్రగామియే అయి, సువర్గం లోకమ్=స్వర్గలోకమును గూర్చి, పతతి=పోవుచున్నాఁడు.

తాత్పర్యము: స్వర్గమును కోరునట్టి యజమానుఁడు శ్యేనాకారముగ చితమైన యగ్నిని చయనము చేయవలెను. వట్టు లలో డేగ శీఘ్రగామి కదా: కావున ఈ చయనముచేత యజమానుఁడు డేగవలె శీఘ్రగామియే అయి స్వర్గమునకుఁ బోవును.

1. అర్థము: యః=ఏ పురుషుఁడు, అముష్మిన్ లోకే=స్వర్గలోకమునందు, శీర్షన్వాన్=అందఱిలో ఉన్నత శిరస్కుఁడైన ప్రభువుగా, స్యామ్=అగుదును గాక, ఇతి=అని, కామయేత=కోరునో, (సః=అతఁడు) కఙ్కచితం చిన్వీత=కంకవక్ష్యాకారముగనున్న యగ్నిని చయనము చేయవలెను. సః=ఆ చయనము చేసిన పురుషుఁడు, అముష్మిన్ లోకే=స్వర్గలోకమునందు, శీర్షన్వాన్=ఉన్నత శిరస్కుఁడైన ప్రభువుగా, భవత్యేవ=నిశ్చయముగ నగుచున్నాఁడు. ప్రతిష్ఠాకామః=ప్రతిష్ఠను కోరునట్టి పురుషుఁడు, చతుఃసీతమ్=నాలుగు పాదములలో గీతలు కలిగిన, అలజచితం చిన్వీత=అలజ పక్ష్యాకారముగనున్న యగ్నిని చయనము చేయవలెను. దిశః=దిక్కులు, చతస్రః=నాలుగు. (అతః=ఈ కారణమువలన, అయమ్=ఈ చయనము చేసిన యజమానుఁడు,) దిక్షు=దిక్కులందు, ప్రతితిష్ఠత్యేవ=నిశ్చయముగ ప్రతిష్ఠావంతుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: కంకవక్షియు అలజపక్షియు శ్యేనజాతిలోని అవాంతర జాతికి చెందినవి. వానిలో కంకవక్షియొక్క శిరస్సు మండలాకారముగ నుండును. అలజ పక్షికి పాదములలో విశేష ముండును. స్వర్గలోకమునందు అందఱిలోమ ఉన్నత శిరస్కుఁడైన ప్రభువుగా నుందుమ గాక యని యే పురుషుఁడు కోరునో, అతఁడు కంక పక్ష్యాకారముగనున్న చిత్యగ్నిని చయనము చేయవలెను. ఇట్లు చేసిన పురుషుఁడు నిశ్చయముగ స్వర్గ లోకమునందు ఉన్నత శిరస్కుఁడైన ప్రభు వగును. ప్రతిష్ఠను కోరునట్టి పురుషుఁడు పాదస్థానములందు నాలుగు గీతలు కలిగి అలజపక్ష్యాకారముగ చితమైన అగ్నిని చయనము చేయవలెను. దిక్కులు నాలుగు కావున, ఈ సాదృశ్యముచే ఈ చయనము చేసిన పురుషుఁడు నిశ్చయముగ నాలుగు దిక్కులందు ప్రతిష్ఠా వంతుఁ డగును.

4. అర్థము: భ్రాతృవ్యవాన్=శత్రువులు కలవాఁడు, ప్రఉగచితమ్=శకటాకారముగ చితమైయున్న యగ్నిని, చిన్వీత=చయనము చేయవలెను. (అనేన=ఈ చయనముచేత, అయమ్=ఈ చయనము చేసిన పురుషుఁడు,) భ్రాతృవ్యాన్=శత్రువులను, ప్రణుదతే ఏవ=నిశ్చయముగ బాగుగ పాఱఁదోలును.

తాత్పర్యము: శత్రువులు గల పురుషుఁడు శకటాకారముగ చితమైయున్న యగ్నిని చయనము చేయవలెను. ఈ చయ నము చేసిన పురుషుఁడు నిశ్చయముగ శత్రువులను పాఱఁదోలును. శకటము వెనుకభాగమున విస్తృతము గాను, ముందుభాగమున సంకుచితముగాను ఉండును. చిత్యగ్ని ఆ విధముగ నుండవలెను.

5. అర్థము: యః=ఏ యజమానుఁడు, జాతాన్ భ్రాతృవ్యాన్=పుట్టియున్న శత్రువులను, ప్రణుదేయ=బాగుగ నశింపఁ జేయుదును గాక, ఇతి=అని, జనిష్యమాణాన్=పుట్టఁబోవు శత్రువులను, ప్రణుదేయ ఇతి=నశింపఁజేయుదును గాక యని, యః=ఏ పురుషుఁడు, కామయేత=కోరునో, సః=ఆ పురుషుఁడు, ఉభయతః ప్రఉగమ్=ప్రాక్పశ్చిమభాగముల రెండింటియందు శకటాకారముగ చితమైయున్న యగ్నిని, చిన్వీత=చయనము చేయవలెను. (సః=ఆ పురుషుఁడు, అనేన=ఈ చయనముచేత,) జాతాన్ భ్రాతృవ్యాన్=పుట్టిన శత్రువులను, జనిష్యమాణాన్=పుట్టఁబోవు శత్రువులను, ప్రణుదతే ఏవ=నిశ్చయముగ నశింపఁజేయుచున్నాఁడు.

తాత్పర్యము: పుట్టిన శత్రువులను, పుట్టఁబోవు శత్రువులను కూడ నశింపఁజేయవలెనని కోరుకొనిన పురుషుఁడు ప్రాక్పశ్చిమ భాగముల రెండింటియందును శకటాకారముగ చితమైయున్న యగ్నిని చయనము చేయవలెను. ఈ చయ నము చేసిన పురుషుఁడు పుట్టిన శత్రువులను, పుట్టఁబోవు శత్రువులను గూడ నిశ్చయముగ నశింపఁజేయును. ఇఁకముందు శత్రువులు కలుగకుండ చేసికొనుటయే జనిష్యమాణ శత్రునాశమని యర్థము.

6. అర్థము: శాత్రవ్యవాన్-శత్రువులు గల పురుషుఁడు, రథచక్ర చితమ్-రథచక్రమువలె వర్తులాకారముగ చితమైన యగ్నిని, చిన్వీత-చయనము చేయవలెను. రథఃరథము, వజ్రః వై-వజ్రము వంటిదే. (అతఃఈ కారణమువలన, ఏతత్-ఈ చయనము,) వజ్రమేవ-వజ్రమే అయి, శాత్రవేభ్యఃశత్రువులకొఱకు, ప్రహరతి-బాగుగ కొట్టుమ (శత్రువులను సంహరించును).

తాత్పర్యము: శత్రువులు కల పురుషుఁడు రథచక్రమువలె వర్తులాకారముగ చితమైన యగ్నిని చయనము చేయవలెను. రథము వజ్రమువంటిదే కావున ఈ చయనము శత్రువులను వజ్రమే అయి సంహరించును.

7. అర్థము: అన్నకామఃఅన్నమును కోరునట్టి పురుషుఁడు, ద్రోణచితమ్=ద్రోణాకారముగ చితమైన యగ్నిని, చిన్వీత-చయనము చేయవలెను. ద్రోణే=ద్రోణ మనెడు ధాన్యపు కొలపాత్రయందు, అన్నమ్-అన్నకారణమైన ధాన్యము, భ్రియతే వై-నిశ్చయముగ నింపఁబడుచున్నది. (అతఃఈ కారణమువలన, అయమ్-ఈ చయనము చేసిన పురుషుఁడు,) పయోని అన్నమేవ-ధాన్యస్థాన సహితమైన అన్నమునే, అవరుద్ధే-పొందుచున్నాఁడు.

తాత్పర్యము: అన్నమును కోరు పురుషుఁడు ద్రోణాకారముగ చితమైన యగ్నిని చయనము చేయవలెను. ద్రోణపాత్రము నందు అన్నకారణమైన ధాన్యము నింపఁబడుచున్నది. కావున ఈ విధముగ చయనము చేసిన పురుషుఁడు ధాన్యస్థాన సహితమైన యన్నమునే పొందును. ద్రోణము-ధాన్యమును కొలుచుటకు సాధనమైన తూము అను పాత్రవిశేషము.

8. అర్థము: పశుకామఃపశువులను కోరు పురుషుఁడు, సమూహ్యచితమ్=సమూహాకారముగ చితమైన యగ్నిని, చిన్వీత-చయనము చేయవలెను. (అయమ్-ఈ చయనము చేసిన పురుషుఁడు,) పశుమాన్-పశువులు కలవాఁడు, భవత్యేవ-నిశ్చయముగ నగును.

తాత్పర్యము: ఇష్టకలను ప్రోగుగా (రాశిగా) పేర్చిన చితిరూపమైన యగ్నిని పశువులను కోరు పురుషుఁడు చయనము చేయవలెను. ఈ యజమానుఁడు నిశ్చయముగ పశుమంతుఁడగును. సమూహమర్హతీతి సమూహ్యఃఁ.

9. అర్థము: గ్రామకామఃగ్రామమును కోరు పురుషుఁడు, పరిచాయ్యమ్-పరిచాయ్య చిత్యగ్నిని, చిన్వీత-చయనము చేయవలెను. (తదా-అప్పుడు, అయమ్-ఈ చయనము చేసిన యజమానుఁడు,) గ్రామీ-గ్రామము కలవాఁడు, భవత్యేవ-నిశ్చయముగ నగుచున్నాఁడు.

తాత్పర్యము: గ్రామమును కోరు పురుషుఁడు పరిచాయ్యాకారముగనున్న చిత్యగ్నిని చయనము చేయవలెను. ఇట్టి యజమానుఁడు నిశ్చయముగ గ్రామము కలవాఁడగును. (మధ్యమ స్వయమాతృణ్ణేష్టకకు ప్రదక్షిణముగ ఇష్టకలను పేర్చినచో, అది పరిచాయ్య మనఁబడును.

10. అర్థము: యఃఏ పురుషుఁడు, పితృలోకేపితృలోకమునందు, ఋధ్నుయామ్-వృద్ధి నొందుదుమ, ఇతి-అని, యఃఏ పురుషుఁడు, కామయేత-కోరునో, సఃఆ పురుషుఁడు, శ్మశానచితమ్=శ్మశానచితమైన యగ్నిని, చిన్వీత-చయనము చేయవలెను. (సఃఆ పురుషుఁడు,) పితృలోకేపితృలోకమునందు, ఋధ్నోత్యేవ-నిశ్చయముగ వృద్ధినొందును.

తాత్పర్యము: పితృలోకమునందు వృద్ధిపొందుదునుగాక యని కోరుకొనిన పురుషుఁడు శ్మశానచితాగ్నిని చయనము చేయవలెను. ఇట్టి పురుషుఁడు నిశ్చయముగ పితృలోకమునందు వృద్ధి నొందును. దీనితో కామ్యచయన ములు సమాప్తము లైనవి. ఇఁక ప్రకృతములైన "మమాగ్నే వర్చో విహవేష్వస్తు" ఇత్యాది మంత్రములచే సాధ్యమైన విహవ్యాఖ్యేష్టకోపధానము విధింపబడుచున్నది.

11. అర్థము: విశ్వామిత్ర జమదగ్నీ=విశ్వామిత్ర జమదగ్ని మహర్షులు, వసిష్ఠేన=వసిష్ఠునితో, అప్స్పర్ధేతామ్=స్పర్ధ వహించిరి. సః జమదగ్నిః=ఆ జమదగ్ని మహర్షి, ఏతాః విహవ్యాః=ఈ విహవ్య నామకేష్టకలను, అవ శ్యత్=కనుఁగొనెను. తాః=ఆ యిష్టకలను, ఉపాధత్త=ఉపధానము చేసెను. సః=ఆ జమదగ్ని మహర్షి, తాభిః వై=ఆ యిష్టకలచేతనే, వసిష్ఠస్య=వసిష్ఠ మహర్షియొక్క, ఇన్ద్రియం వీర్యమ్=ఇంద్రియ సామర్థ్య మును, అవృఙ్క్త=నశింపఁజేసెను. విహవ్యాః=విహవ్యేష్టకలను, ఉపదధాతి యత్=ఉపధానము చేయు చున్నచో, యజమానః=విహవ్యేష్టకోపధానము చేసిన యజమానుఁడు, తాభిః=ఆ యిష్టకలచేత, భ్రాతృవ్యస్య=శత్రువుయొక్క, ఇన్ద్రియం వీర్యమ్=ఇంద్రియ సామర్థ్యమును, వృఙ్క్తే ఏవ=నిశ్చయముగ నశింపఁజేయు చున్నాఁడు.

తాత్పర్యము: పూర్వము విశ్వామిత్రుఁడు, జమదగ్ని యను మహర్షియు వసిష్ఠ మహర్షితో స్పర్ధ వహించిరి. వారిలో జమ దగ్ని విహవ్య నామకేష్టకలను శత్రు పరాజయ సాధనములుగా కనుఁగొని యా విహవ్యేష్టకల నుపధానము చేసెను. ఆ జమదగ్ని ఆ యిష్టకోపధానముచే వసిష్ఠునియొక్క ఇంద్రియ సామర్థ్యమును నశింపఁజేసెను. కావున విహవ్యేష్టకోపధానము చేసిన యజమానుఁ డా యిష్టకోపధానముచేత శత్రువుయొక్క ఇంద్రియ సామర్థ్యమును నశింపఁజేయును.

12. అర్థము: హోతుః=హోతయొక్క, ధిష్ణియే=అగ్నిస్థానమునందు, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. హోతా=హోత, యజమానాయతనం వై=యజమాన స్థానమే. (తదా=అప్పుడు, అధ్వర్యుః=అధ్వర్యుఁడు,) అస్మై=ఈ యజమానునికొఱకు, స్వే ఆయతనే ఏవ=స్వ స్థానమునందే, ఇన్ద్రియం వీర్యమ్=ఇంద్రియ సామర్థ్య మును, అవరున్ద్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వోక్త విహవ్యేష్టకలను హోతయొక్క ధిష్ణియము (అగ్నిస్థానము) నందు ఉపధానము చేయవలెను. యజమానుఁడు చేయవలసిన దేవతాహ్వాన కార్యమును హోత చేయును కావున హోత యజమాన స్థానమైన వాఁడు. ఈ విధముగ యజమానుని నిమిత్తము హోతయొక్క ధిష్ణియమునందు విహవ్యేష్టకోపధానము చేసిన యధ్వర్యుఁడు స్వీయస్థానమునందే యీ యజమానికొఱకు ఇంద్రియ సామర్థ్యమును సంపాదించును. ఇచట ఇష్టకోపధాన దేశము చెప్పఁబడినది.

13. అర్థము: ద్వాదశ=వండ్రెండు విహవ్యేష్టకలను, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. జగతీ=జగతీ చ్ఛందస్సు, ద్వాదశాక్షరా=వండ్రెండు అక్షరములు కలది. పశవః=పశువులు, జాగతాః=జగతీ చ్ఛందో దేవతాకములు. (అతః=ఈ కారణమువలన, అధ్వర్యుః=అధ్వర్యుఁడు,) అస్మై=ఈ యజమానునికొఱకు, జగత్యైవ=జగతీ చ్ఛందోదేవతచేతనే, పశూన్=పశువులను, అవరున్ద్ధే=సంపాదించుచున్నాఁడు.

తాత్పర్యము: వండ్రెండు విహవ్యేష్టకల నుపధానము చేయవలెను. జగతీచ్ఛందస్సు వండ్రెండక్షరములు కలది. పశువులు జగతీ చ్ఛందో దేవతాకములు. కావున ఈ విధముగ వండ్రెండు విహవ్యేష్టకల నుపధానము చేసిన యధ్వర్యుఁడు ఈ యజమానునకై జగతీ చ్ఛందో దేవతచేతనే పశువులను సంపాదించును. వండ్రెండు డిష్ట కల నుపధానము చేయునప్పుడు ఉపధాన మంత్రములు కూడ వండ్రెండు ఉండవలెను. కాని ఇచట "మమాగ్నే వరోధి విహవేష్వస్తు" ఇత్యాది మంత్రములు పదిమాత్రమే యున్నవి. మంత్ర కర్మలకు సమాన సంఖ్య లేదు. కావున ఇది అసంగతము కాదా అన్నచో, ఈ విధముగ సమన్వయము చేయవలెను. పది మంత్రములలో మొదటి పంచకములోని చివరి మంత్రము (అయిదవ మంత్రము)ను, ఉత్తర పంచకములోని చివరి మంత్రము (పదవ మంత్రము)ను ఆవృత్తి చేసినచో మంత్రముల సంఖ్య ద్వాదశ అగును. అప్పుడిట్టి వండ్రెండు మంత్రములచే ద్వాదశేష్టకల నుపధానము చేసినచో దోష ముండదు.

14. అర్థము: అన్యేషు ధిష్ణియేషు=ఇతరములైన ప్రశాస్తృ, పోతృ, నేష్టృచ్ఛావాకాదుల ధిష్ణియములందు, అస్థా అస్థా= ఎనిమి దెనిమిది చొప్పున ఇష్టకలను, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. పశవః=పశువులు, అస్థాశఫాః= ఎనిమిది గిట్టలు కలవి. (అయమ్=ఈ విధముగా నుపధానము చేసిన యజమానుఁడు,) పశూన్=పశువు లను, అవరున్ధే ఏవ=నిశ్చయముగ పొందుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వమంత్రమున హోతృస్థానము చెప్పఁబడినది. ఇచట ఇతర ఋత్విజుల స్థానములు చెప్పఁబడుచున్నవి. ఇతరములైన ప్రశాస్తృ, పోత, నేష్ట, అచ్ఛావాకుఁడు మున్నగు ఎనమండుగురి స్థానములందు ఎనిమి దెని మిది చొప్పున ఇష్టకల నుపధానము చేయవలెను. (ఎనిమిది యిష్టకలకు ఎనిమిది మంత్రములు సరిపోగా, రెండు మంత్రములు లుప్తము లగును.) పశువులు ఎనిమిది గిట్టలు కలవి కావున, ఈ విధముగ నుపధానము చేసిన యజమానుఁడు నిశ్చయముగ పశువుల నొందును.

15. అర్థము: మార్జాలీయే=మార్జాలీయ స్థానమునందు, షట్=ఆఱు ఇష్టకలను, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. ఋతవః=ఋతువులు, షట్ వై=ఆఱే. ఋతవః=ఋతువులు, దేవాః పితరః చ=దేవతా స్వరూపములు, పితృ దేవతాస్వరూపములును కదా! (అతః=ఈ కారణమువలన, అయమ్=ఈ యజమానుఁడు,) దేవాన్ పితౄన్= దేవతాస్వరూపములు, పితృదేవతా స్వరూపములునైన, ఋతూనేవ=ఋతువులనే, ప్రీణాతి=సంతోషపఱచు చున్నాడు.

తాత్పర్యము: మార్జాలీయ స్థానమునందు ఆఱు ఇష్టకల నుపధానము చేయవలెను. ఋతువులు ఆఱే. (దైవికము పైత్ర కమునైన కర్మలు ఒకానొక ఋతువునందు చేయవలసియుండును కావున, ఋతువులు దేవతా స్వరూపము లుగా వర్ణింపఁబడినవి.) కనుక ఈ విధముగ నుపధానము చేసిన యజమానుఁడు దేవతారూపములు, పితృ దేవతారూపములునైన ఋతువులను నిశ్చయముగ సంతోషపఱచుము.

ఏకాదశానువాకము సమాప్తము.

## అథ పఞ్చమకాణ్డే చతుర్థ ప్రపాఠకే ద్వాదశోఽనువాకః।

మూలము: [1]పవస్వ వాజసాతయ ఇత్యనుష్టు క్ప్రతిపదృచవతి త్రిష్టోఽనుష్టుభ శ్చతస్రో గాయత్రియో యత్తిస్రోఽనుష్టుభ స్తస్మాదశ్వ స్త్రిభిస్తిష్ఠగ్ం స్తిష్ఠతి యచ్చతస్రో గాయత్రియ స్తస్మా త్పర్వాగ్ం శ్చతురః పదః ప్రతిదధత్పలాయతే [2]పరమా వా ఏషా ఛన్దసాం యదనుష్టుక్పరమ శ్చతుష్టోమః స్తోమానాం పరమస్త్రిరాత్రో యజ్ఞానాం పరమోఽశ్వః పశూనాం వరమేజ్జైవైనం పరమతాం గమయ[3]త్యేతవిగ్ంశ మహర్భవతి (౧) యస్మిన్నశ్వ ఆలభ్యతే ద్వాదశ మాసాః పఞ్చర్తవస్త్రయ ఇమే లోకా అసావాదిత్య ఏకవిగ్ంశ ఏష ప్రజాపతిః ప్రాజాపత్యోఽశ్వ స్తమేవ సాక్షాదృధ్నోతి [4]శక్వరయః పృష్ఠం భవన్త్యన్న మన్యచ్ఛన్దోఽన్యే వా ఏతే పశవ ఆలభ్యన్త ఉతేవ గ్రామ్యా ఉతేవారణ్యా యచ్ఛక్వరయః పృష్ఠం భవన్త్యశ్వస్య సర్వత్వాయ [5]పార్థురశ్మం బ్రహ్మసామం భవతి రశ్మినా వా అశ్వః (౨) యత ఈశ్వరో వా అశ్వో ఽయతోఽప్రతిష్ఠితః పరాం పరావతం గన్తోర్యత్పార్థురశ్మం బ్రహ్మసామం భవత్యశ్వస్య యత్యై ధృత్యై [6]సంకృత్యచ్ఛావాకసామం భవత్యుత్పన్నయజ్ఞో వా ఏష యదశ్వమేధః కస్తద్వేదేత్యాహుర్యది సర్వో వా క్రియతే న వా సర్వ ఇతి యత్సంకృత్యచ్ఛావాకసామం భవత్యశ్వస్య సర్వత్వాయ పర్యాప్త్యా అనన్తరాయాయ [7]సర్వస్తోమోఽతిరాత్ర ఉత్తమమహ ర్భవతి సర్వస్యాఽఽప్త్యై సర్వస్య జిత్యై సర్వమేవ తేనాఽఽప్నోతి సర్వం జయతి (౩)॥

(అహర్భవతి వా అశ్వోఽహర్భవతి దశ చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం వళ్చమాష్టకే చతుర్థ ప్రపాఠకే ద్వాదశోఽనువాకః । ॥ ౧౨ ॥

దేవాసురా స్తేనర్తవ్యా రుద్రోఽశ్మన్వషదే వడుదేనం ప్రాచీమితి వసోర్ధారామగ్ని ర్దేవేభ్యః

సువర్గాయ యత్రాకూతాయ ఛన్దశ్చితం వవస్వ ద్వాదశ ॥ ౧౩ ॥

దేవాసురా అజాయాం వై గ్రుముష్టిః ప్రథమో దేవయతామేతద్వై ఛన్దసాగ్ం రూపమృధ్నో

త్యష్టౌ వళ్చాశత్ ॥ ౧౪ ॥

హరిః ఓమ్ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం వళ్చమాష్టకే చతుర్థః ప్రపాఠకః ॥ ౪ ॥

## వేదార్థదీపిక

అవతారిక: ఏకాదశానువాకమునందు కామ్యచయనములు, విహవ్యేష్టకోపధానము చెప్పఁబడినవి. ఈ ద్వాదశానువాకమువందు అశ్వమేధీయ స్తోత్రమువకు సంబంధించిన ముక్త్రోమ సామములు చెప్పఁబడుచున్నవి.

1. అర్థము: "పవస్వ వాజసాతయే" ఇతి అనుష్టుక్-'పవస్వ వాజసాతయే అను అనుష్టుక్ఛందో బద్ధమైన ఋక్కు, ప్రతిపత్-ప్రథమ కర్తవ్యము, భవతి-అగుచున్నది. తిస్రః అనుష్టుభః-మూఁడు అనుష్టుప్పులు, చతస్రః గాయత్రియః-నాలుగు గాయత్రీ ఛందస్సులు, భవన్తి-అనుష్టేయములు కావలెను. యత్-ఏ కారణమువలన, తిస్రః అనుష్టుభః-సహజముగ మూఁడు అనుష్టుప్పులో, తస్మాత్-ఆ కారణమువలన, అశ్వః-గుఱ్ఱము, త్రిభిః-మూఁడు పాదములచేత, తిష్ఠన్-నిలుచుచు, తిష్ఠతి-ఉంటున్నది. యత్-ఏ కారణమువలన, చతస్రః గాయత్రియః-నాలుగు గాయత్రీ ఛందస్సులో, తస్మాత్-ఆ కారణమువలన, సర్వాః చతురః పదః-నాలుగు పాదముల నన్నిటిని, ప్రతిదధత్-భూమియందు ఆనించుచు, వలాయతే-పరుగిడుచున్నది.

తాత్పర్యము: బహిష్పవమాన స్తోత్రమునందు చోదక ప్రాప్తమైన గాయత్రీ ఛందోయుతమైన ఋక్కును అపవదించి అనుష్టుక్ఛందో యుతమైన ఋక్కు విధించఁబడుచున్నది. ప్రకృతిసంబంధియగు బహిష్పవమాన స్తోత్రము నందు గాయత్రీ ఛందోయుతములైన మూఁడు ఋక్కులు చోదక ప్రాప్తములై యున్నవి. ఆ ఋక్కులను వరిత్యజించి "పవస్వ వాజసాతయే" అను అనుష్టుక్ఛందో యుతమైన ఋక్కు ప్రథమమున కర్తవ్యమై

యున్నది. ఈ ఋక్కునందు నాలుగేసి పాదములు గల మూఁడు అనుష్టుప్పులు కలవు. ఆ మూఁడింటిని మూఁడేసి పాదములుగా విభజించినచో నాలుగు గాయత్రీచ్ఛందస్సు లగును. ఇచట సహజముగ మూఁడు అనుష్టుప్పులు కలవు. ఆ విధముగనే అశ్వము పరుగిడుచు మధ్యేమార్గమున ఒకానొక ప్రదేశమున ఆగినప్పుడు ఒకపాదమును విడిచి మిగిలిన మూఁడు కాళ్లపైని భారమును వహించును. ఈ మూఁడు అనుష్టుప్పులు విభజింపఁబడినప్పుడు నాలుగు గాయత్రీ చ్ఛందస్సు లగుచున్నవి. కావున అశ్వము కూడ పరుగిడు సమయమున నాలుగు పాదములను భూమిమీఁద ఆనించి పరుగిడుచుండును.

2. అర్థము: అనుష్టుక్ యత్-అనుష్టుప్ ఛందస్సు ఏది కలదో, ఏషా=ఈ యనుష్టుక్ఛందస్సు, ఛన్దసామ్=ఛందస్సు లలో, పరమా వై=శ్రేష్ఠ మైనదే. స్తోమానామ్=త్రివృదగ్నిష్టోమాదులలో, చతుష్టోమఃచతుష్టోమ మను స్తోమము, పరమఃశ్రేష్ఠ మైనది. యజ్ఞానామ్=యజ్ఞములలో, త్రిరాత్రఃత్రిరాత్రమైన అశ్వమేధము, పరమఃశ్రేష్ఠమైనది. పశూనామ్=పశువులలో, అశ్వఃగుఱ్ఱము, పరమఃశ్రేష్ఠ మైనది. పరమేష్ఠై వశ్రేష్ఠ మైన సాధన సమూహముచేతనే, ఏనమ్=ఈ యశ్వమేధమును, (ఏషా=ఈ యనుష్టుక్ఛందో యుతమైన ఋక్కు,) పరమతామ్=శ్రేష్ఠత్వమును, గమయతి=పొందించుచున్నది.

తాత్పర్యము: "వాగ్వా అనుష్టుక్" అను శ్రుతివలన అనుష్టుక్ఛందస్సు వాక్స్వరూప మగుటచే అన్ని ఛందస్సులలోను శ్రేష్ఠ మైనది. త్రివృదాదిస్తోమములలో చతుష్టోమము ప్రకృత మగుటచే శ్రేష్ఠ మైనది. యజ్ఞములలో త్రిరాత్రమైన యశ్వమేధము మహాపాతక ప్రాయశ్చిత్తరూప మగుటచే శ్రేష్ఠ మైనది. అశ్వ మట్టిత్రిరాత్ర యజ్ఞమైన యశ్వమేధమునకు సాధన మగుటచేతను, సంగ్రామములందు జయహేతు వగుటచేతను, పశువులలో శ్రేష్ఠ మైనది. కనుక శ్రేష్ఠమైన త్రిరాత్ర యజ్ఞమైన యశ్వమేధముయొక్క శ్రేష్ఠ మైన చతుష్టోమమునందు శ్రేష్ఠమైన యశ్వమునకు సంబంధించినదిగా అనుష్టుక్ఛందస్సు శ్రేష్ఠ మైనదిగాశ్రేష్ఠప్రయోగించఁబడుచుండఁగా శ్రేష్ఠ మైన సాధన సమూహముచేతనే యీ యనుష్టుప్పు ఈ యశ్వమేధయాగమునకు శ్రేష్ఠత్వ ముమ కల్పించుచున్నది. ఇచట అనుష్టుక్ఛందస్సు ప్రకారాంతరముగ ప్రశంసింపఁబడినది.

3. అర్థము: యస్మిన్-ఏ యహస్సునందు, అశ్వఃఅశ్వము, ఆలభ్యతే-ఆలంభనము చేయఁబడుచున్నదో, తత్ అహఃఆ యహస్సు, ఏకవింశమ్=ఏకవింశావృత్యాత్మకమైన స్తోమము ప్రయోగింపఁదగినది, భవతి=అగుచున్నది. ద్వాదశ మాసాఃపండ్రెండు మాసములు, పఞ్చ ఋతవఃఅయిదు ఋతువులు, త్రయఃఇమే లోకాఃఈ మూఁడు లోకములు, అసౌ ఆదిత్యఃఈ సూర్యుఁడును అయిన, ఏకవింశఃఏకవింశాత్మకము, ఏషఃప్రజాపతిఃఈ ప్రజాపతి రూపము. అశ్వఃఅశ్వము, ప్రాజాపత్యఃప్రజాపతి జన్యము. (అతఃఈ కారణము వలన, అయమ్-ఈ ఏకవింశస్తోమము,) తమేవఆ యశ్వమునే, సాక్షాత్-సాక్షాత్తుగా, ఋధ్నోతిసమృద్ధముగఁ జేయుచున్నది.

తాత్పర్యము: అశ్వమేధయాగము మూఁడు దినములందు చేయఁదగినది. ఆ మూఁడు దినములలో ఊర్ధ్వ సంజ్ఞకమైన రెండవ యహస్సునందు అశ్వ మాలంభనము చేయఁబడును. ఆ యహస్సునందే ఏకవింశావృత్యాత్మకమైన స్తోమమును వినియోగించవలెను. పండ్రెండు మాసములు, అయిదు ఋతువులు, (హేమంత శిశిర ఋతువులు రెండును ఒకటియే యను పక్షమున అయిదు ఋతువు లగును.) ఈ మూఁడులోకములు, ఈ సూర్యుఁడును మొత్తము ఏకవింశసంఖ్య యేర్పడుచున్నది. ఈ యేకవింశము ప్రజాపతి శరీర స్వరూపము. అశ్వము ప్రజాపతి జన్యము కావున ఈ యేకవింశ స్తోమము అట్టి యశ్వమునే సమృద్ధమునుగాఁ జేయుచున్నది. ప్రకృతి ప్రాప్తములైన త్రివృదాది స్తోమముల నవవదించుటకై స్తోమాంతర మిచట విధించఁబడినది.

4. అర్థము: శక్వరయఃపృష్ఠమ్=శక్వరీ చ్ఛందోపేత ఋక్కులలోఁ గూడిన పృష్ఠస్తోత్రము, భవతి=అనుష్ఠింపవలసినదై యున్నది. (అస్మిన్-సప్తపాదాత్మకమైన యీ శక్వరీ ఛందస్సునందు,) అన్యత్ అన్యత్ ఛన్దఃఇతరేతర

మైన గాయత్ర్యాదికమైన ఛందస్సు, అన్తర్భవతి=అంతర్భూత మగుచున్నది. (అశ్వమేధేపి=అశ్వ ప్రధానకమైన అశ్వమేధ యాగమునందుఁగూడ) ఏతే అన్యే అన్యే వశవః వై=ఈ నానాజాతీయము లయిన పశువులే, ఆలభ్యన్తే=ఆలంభనము చేయఁబడుచున్నవి. (తేషు=వానిలో,) ఉతేవ గ్రామ్యాః=కొన్ని గ్రామ్య పశువులు. ఉతేవ ఆరణ్యాః=కొన్ని అరణ్య పశువులు. శక్వరయః వృష్ఠం భవతి యత్=శక్వరీ ఛందోయుతము లైన ఋక్కులతోఁగూడిన పృష్ఠస్తోత్రము అనుష్ఠించఁబడినచో, ఏతత్=ఈ శక్వరీ ఋగ్యుత పృష్ఠస్తోత్రామ స్థానము, అశ్వస్య=ముఖ్యమైన యీ యశ్వమేధీయాశ్వముయొక్క, సర్వత్వాయ=సర్వవశ్యాత్మకత్వము కొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: శక్వరీ ఛందోపేత ఋక్కులతోఁగూడిన వృష్ఠస్తోత్రము అనుష్ఠేయము కావలెను. సప్తపదాత్మకమైన శక్వరీ ఛందస్సునందు పాదత్రయాత్మక గాయత్రీ ఛందస్సు, పాద చతుష్టయాత్మక త్రిష్టుప్ఛందస్సు, పాద పంచకాత్మక పంక్తి ఛందస్సు అని యీ విధముగ నానావిధములైన ఛందస్సులు అంతర్భూతములై యున్నవి. అశ్వము ప్రధానముగఁ గల యశ్వమేధమునందుఁ గూడ నానా జాతీయములైన పశువులు ఆలంభనము చేయఁబడుచున్నవి. వానిలో కొన్ని గ్రామ్యములు, కొన్ని ఆరణ్యకములు కలవు. అందుఁ గూడ అవాంతర భేదము లనేకములు కలవు. ఈ విధముగ అశ్వమేధ సంబంధియైన సర్వపృష్ఠ స్తోత్రము నందు నానా ఛందోగర్భిత శక్వరిని స్వీకరించఁగా ముఖ్యాశ్వమునకు సర్వవశ్యాత్మకత్వము సంపాదిత మగుచున్నది. పృష్ఠస్తోత్ర గతములైన ఋక్కులకు ఛందోంతరమును వారించుటకై శక్వరీ ఛందస్సు ఇచట విధింపఁబడినది.

5. అర్థము: పార్థురశ్మమ్=(పృథురశ్మి మహర్షిచే దృష్టమైన సామము) పార్థురశ్మ సామము, బ్రహ్మసామమ్=బ్రహ్మసామ ముగా, భవతి=అగుచున్నది. రశ్మినా=త్రాటిచే, యతః=నియమితమైన, అశ్వః వై=గుఱ్ఱమే, ఈశ్వరః= అపేక్షిత ప్రదేశమునకు పురుషుని తీసికొనిపోవుటకు సమర్థ మైనది. అయతః=రశ్మిచే నియమితము కాని, అశ్వః వై=అశ్వమే, అప్రతిష్ఠితః=ఎక్కడను ఆగని దగుచు, పరాం పరావతమ్=అత్యంత దూరమునుఁ గన్తోః=పోవుటకు, ఈశ్వరః=సమర్థ మైనది. పార్థురశ్మమ్=పృథురశ్మి మహర్షిచే దృష్టమైన సామము, బ్రహ్మసామమ్=బ్రహ్మసామముగా, భవతి యత్=చేయబడిన దగుచున్నచో, ఏతత్=ఈ యాచరణము, యత్యై=నియమిత దూరదేశ గమనముకొఱకు, ధృత్యై=ఉపరితన పురుషుని ధారణము కొఱకును, భవతి= అగుచున్నది.

తాత్పర్యము: ఇచట చోదకప్రాప్తమైన సామాంతరము నవపదించుటకై పార్థురశ్మి సామము విధింపఁబడుచున్నది. పృథు రశ్మి మహర్షిచే కనుఁగొనఁబడిన సామము బ్రహ్మ యను ఋత్విజు నభిలక్షించి గానము చేయఁదగియున్నది. (మఱియొక సామమును గానము చేయరాదు.) కళ్లెముచే నియమితమైన అశ్వమే తనపైని ఉన్న పురు షుని అపేక్షిత ప్రదేశమునకు గొనిపోవుటకు సమర్థ మగును. కళ్లెముచే నియమితము గాని యశ్వము ఉపరితన పురుషుని అపేక్షిత ప్రదేశమునకు గాక, అత్యంత దూరమునకుఁ దీసికొనిపోవుటకు సమర్థమై యుండును. కావున అశ్వమేధ యాగమునందు పార్థుసామమును గానము చేసినచో అది యతికి, ధృతికి హేతు వగును. ఈ పార్థురశ్మి సామము బ్రహ్మ యను ఋత్విజు నభిలక్షించి గానము చేయవలెను.

6. అర్థము: సంకృతి=సంకృతి నామక సామము, అచ్ఛావాకసామమ్=అచ్ఛావాక నామక ఋత్విజుని సామముగా, భవతి= కావలెను. అశ్వమేధః యత్=అశ్వమేధ యజ్ఞమేది కలదో, ఏషః=ఇది, ఉత్సన్నయజ్ఞః వై=వినష్ట యజ్ఞావయములు కలదే. యది సర్వః క్రియతే=సర్వావయవ సంఘాతము చేయఁబడుచున్నదియాఁ, సర్వః న క్రియతే వా=సర్వావయవ సంఘాతము చేయఁబడుట లేదాఁ, తత్=దానిని, కః=ఎవఁడు, వేద=తెలిసి కొనుచున్నాఁడుఁ. సంకృతి=సంకృతి నామక సామము, అచ్ఛావాకసామం భవతి యత్=అచ్ఛావాకుఁడను ఋత్విజుని గూర్చి గానము చేయఁబడుచున్న దైనచో, తత్=ఆ సామము, అశ్వస్య=అశ్వమేధాశ్వ సంబంధి

యైన క్రతువుయొక్క, సర్వత్వాయ=సర్వావయవ సాకల్యముకొఱకు, వర్యాప్త్యై=దేవతల సంపూర్తికొఱకు అనన్తరాయాయ=యజమానునకు స్వర్గప్రాప్తి విఘ్న పరిహారముకొఱకును, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: సమీచీనా ఆకృతిః యస్య సామ్నః తత్, సంకృతి. సమీచీనమైన ఆకృతి కలదని వ్యుత్పత్త్యర్థము. ఈ సంకృతి నామక సామమును అచ్ఛావాకుఁడను ఋత్విజు నభిలక్షించి గానము చేయవలెను. అశ్వమేధ క్రతువు అనేకావయవములతోఁ గూడియుండుటచే వినష్టావయవములు కలదిగా నుండును కదాఃసర్వావయవములు సక్రమముగ ననుష్ఠింపఁబడినవాఃలేదాఃఅని ఎవఁడు తెలిసికొనగలఁడుఃవికలమైన అంగమును బాగుగఁ జేయునట్టి యీ సంకృతి నామక సామమును అచ్ఛావాకు నభిలక్షించి గానము చేయవలెను. ఈ సామగానమువలన అశ్వమునకు సంబంధించిన క్రతువుయొక్క సర్వావయవ సాకల్యము, దేవతల సంపూర్తి, యజమానునకు స్వర్గప్రాప్తి విఘ్న పరిహారమును కలుగును. ఇచ్చట అచ్ఛావాకు నభిలక్షించి గానము చేయవలసిన సామవిశేషము విధింపఁబడినది.

7. అర్థము: సర్వస్తోమఃత్రివృదాది త్రయస్త్రింశదంతములైన సర్వస్తోమములు గల, అతిరాత్రఃఅతిరాత్రమను కర్మ విశేషము, ఉత్తమ మహఃత్రిరాత్రమైన అశ్వమేధముయొక్క మూఁడవ అహస్సును గూర్చి, భవతిఆచరణీయము కావలెను. తత్ఆ స్తోమగత సర్వత్వము, సర్వస్య=పూర్వము ప్రాప్తము కాని సర్వము యొక్క, ఆప్త్యై=ప్రాప్తికొఱకు, సర్వస్య=పూర్వము జయింపఁబడని సర్వముయొక్క, జిత్యై=జయము కొఱకు, భవతి=అగుచున్నది. తేన=ఆ సర్వస్తోమముచేత, అయమ్=ఈ యజమానుఁడు, సర్వమ్=పొందఁదగిన ధనాదికమును సర్వమును, ప్రాప్నోతి=పొందుచున్నాఁడు. సర్వమ్=జయింపఁదగిన పైరివర్గమును సర్వమును, జయతి=జయించుచున్నాఁడు.

తాత్పర్యము: అశ్వమేధ యాగము త్రిరాత్రము చేయఁదగినది. అందు ద్వితీయాహస్సును చెప్పిన పిమ్మట, తృతీయాహస్సు ఇచట విధింపఁబడుచున్నది. త్రివృత్ స్తోమమునుండి త్రయస్త్రింశత్ స్తోమమువఱకుఁ గల సర్వస్తోమములు అతిరాత్రమను కర్మయందు ఆచరింపవలసినవి. అట్టి యతిరాత్రము నశ్వమేధముయొక్క తృతీయాహస్సునం దాచరింపవలెను. దానివలన పూర్వ మప్రాప్తమైన సర్వము ప్రాప్త మగుము. పూర్వము జయింపఁబడనిది సర్వము జయింపఁ బడును. ఆ కారణమువలన ఈ యశ్వమేధకర్త ఆ సర్వ స్తోమముచేత ప్రాప్తవ్యమైన ధనాదికమును సర్వమును పొందును. జయింపఁదగిన పైరివర్గమును సర్వమును జయించును.

ద్వాదశానువాకము సమాప్తము.

చతుర్థప్రపాఠకము సమాప్తము.

———

అథ పఞ్చమకాణ్డే పఞ్చమః ప్రపాఠకః । తత్ర ప్రథమోఽనువాకః ।

హరిః ఓమ్

మూలము: [1]యదేకేన సగ్ంస్థాపయతి యజ్ఞస్య సంతత్యా అవిచ్ఛేదాయై[2]న్ద్రాగ్నిః పశవో యే ముష్కరా యదైన్ద్రాగ్నిః సన్తోఽగ్నిభ్య ఆ లభ్యన్తే దేవతాభ్యః సమదం దధాత్యాగ్నేయీ త్రిష్టుభో యాజ్యానువాక్యాః కుర్యాద్యదాగ్నేయీ స్తేసాఽఽగ్నేయా యత్త్రిష్టుభస్తేనైన్ద్రాగ్నిః సమ్ృద్ధ్యై న దేవతాభ్యః సమదం దధాతి [3]వాయవే నియుత్వతే తూపరమా లభతే తేజోఽగ్నేర్వాయు స్తేజస ఏష ఆ లభ్యతే తస్మాద్వ్రీయజ్ఞాయుః (౧) వాతి తద్రీయజ్ఞగ్ని ర్దహతి స్వమేవ తత్తేజో ఽన్వేతి [1]యన్న నియుత్వతే స్యాదున్మాద్యే ద్యజమానో నియుత్వతే భవతి యజమాన స్యానున్మాదాయ [3]వాయుమతీ శ్వేతవతీ యాజ్యానువాక్యే భవతః సతేజస్త్వాయ [4]హిరణ్య గర్భః సమవర్తతాగ్ర ఇత్యాహారమా హారయతి ప్రజాపతిర్వై హిరణ్యగర్భః ప్రజావతే రను రూపత్వాయ [1]సర్వాతి వా ఏష రూపాణి పశూనాం ప్రత్యా లభ్యతే యచ్ఛ్మశ్రుణస్తత్ (౨) పురుషాణాగ్ం రూపం యత్తూపర స్తదశ్వానాం యదనయతోదన్తద్గవాం యదవ్యా ఇవ శఫా స్తదవీనాం యదజస్తదజానాం [3]వాయుర్వై వశూనాం ప్రియం ధామ యద్వాయవ్యో భవ త్యేత మేవైనమభి సంజానానాః వశవ ఉప తిష్ఠన్తే [3]వాయవ్యాః కార్యాః ప్రాజాపత్యా ఇత్యాహుర్యద్వాయవ్యం కుర్యాత్ప్రజాపతే రియాద్యత్ప్రాజావత్యం కుర్యాద్వాయోః (౩) ఇయాద్యద్వాయవ్యః పశుర్భవతి తేన వాయోర్నాతి యత్ప్రాజావత్యః పురోడాశో భవతి తేన

ప్రజాపతేర్నాతి యద్ద్వాదశకపాలస్తేన వైశ్వానరాన్నై[10]త్యాగ్నావైష్ణవ మేకాదశకపాలం నిర్వ
పతి దీక్షిష్యమాణోఽగ్నిః సర్వా దేవతా విష్ణుర్యజ్ఞో దేవతాశ్చైవ యజ్ఞం చాఽఽరభతే [11]ఽగ్ని
రవమో దేవతానాం విష్ణుః పరమో యదాగ్నావైష్ణవ మేకాదశకపాలం నిర్వపతి దేవతాః (౪)
ఏవోభయతః పరిగృహ్య యజమానోఽవ రున్ధే [12]పురోడాశేన వై దేవా అముష్మింల్లోక ఊర్ధ్నువ
న్పరుడాఽస్మిన్యః కామయేతాముష్మింల్లోక ఋధ్నుయామితి న పురోడాశం కుర్వీతాముష్మిన్నేవ
లోక ఋధ్నోతి [13]యదష్టాకపాల స్తేనాఽఽగ్నేయో యత్త్రికపాలస్తేన వైష్ణవః సమృద్ధ్యై
[14]యః కామయేతాస్మింల్లోక ఋధ్నుయామితి న చరుం కుర్వీతాగ్నేర్ఘృతం విష్ణోస్తణ్డులా
స్తస్మాత్ (౫) చరుః కార్యోఽస్మిన్నేవ లోక ఋధ్నోత్యా[15]దిత్యో భవతీ యం వా అదితిరస్యా
మేవ ప్రతి తిష్ఠత్యథో అస్యామేవాధి యజ్ఞం తనుతే [16]యో వై సంవత్సర ముఖ్యమభృత్వా
ఽగ్నిం చినుతే యథా సామి గర్భోఽవపద్యతే తాదృగేవ తదార్తిమార్ఛే ద్వైశ్వానరం ద్వాదశ
కపాలం పురస్తా న్నిర్వపేత్సంవత్సరో వా అగ్నిర్వైశ్వానరో యథా సంవత్సరమాప్త్వా (౬) కాల
ఆగతే విజాయత ఏవమేవ సంవత్సరమాప్త్వా కాల ఆగతేఽగ్నిం చినుతే నాఽఽర్తి మార్ఛ
[17]త్యేషా వా అగ్నేః ప్రియా తనూర్యద్వైశ్వానరః ప్రియామేవాస్య తనువమవ రున్ధే [18]త్రీణ్యే
తాని హవీగ్ంషి భవన్తి త్రయ ఇమే లోకా ఏషాం లోకానాగ్ం రోహాయ (౭)॥

(యద్రియడ్వాయుః శ్యేనశ్చిస్తద్వాయో ర్నిర్వపతి దేవతా స్తస్మాదాప్త్వాఽష్టా త్రిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే పఞ్చమ ప్రపాఠకే ప్రథమోఽనువాకః। ॥౧॥

## వేదార్థదీపిక

అవతారిక: గత ప్రపాఠక చతుష్టయమువందు చతుర్థకాండము (అగ్నికాండము) లోని కొన్నిమంత్రములకు బ్రాహ్మణము చెప్పఁబడినది. ఇఁక మిగిలిన మూఁడు ప్రపాఠకములందును శేషించిన యగ్నిచయన కర్మాంగము వివరించి చెప్పఁబడుచున్నది.

1. అర్థము: ఏకేన=ప్రజాపతి దేవతాకమైన ఒక పశువుతో, సంస్థాపయతి యత్=సమాపనము చేయునెడల, తత్=ఆ సమాపనము, యజ్ఞస్య=యజ్ఞముయొక్క, సంతత్యై=సాంతత్యముకొఱకు, అవిచ్ఛేదాయ=విచ్ఛిత్తి లేకుండుట కొఱకును, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: పంచమకాండ ప్రథమ ప్రపాఠకమునందలి "ఏకవింశత్యా మాప్నైః" అను నష్టమానువాకమునందు "అగ్నిభ్యః పశూనాలభతే" 'అగ్నులకొఱకు పశువుల నాలంభనము చేయవలె' నని వశ్యాలంభనమును విధించి, వర్యగ్ని కృతములైన యితర పశువులను పరిత్యజించి ప్రజాపతి దేవతాకమైన పశువుతో సమాపనము చేయవలెనని చెప్పఁబడినది. ఆ విషయమును గుర్తు చేయుట కదియే యిచట అనువదింపఁబడుచున్నది.

ప్రజాపతి దేవతాకమైన ఒక పశువుతో సమాపనము చేయునెడల ఆ సమాపనము ప్రారంభింపఁబడిన పశుకర్మ అనుస్యూతముగ జరుగుటకును, విచ్ఛిత్తి లేకుండుటకును కారణ మగును.

2. అర్థము: యే పశవః=ఏ పశువులు, ముష్కరాః=అండసహితములో, (తే=ఆ పశువులు,) ఐన్ద్రాః=పుంస్త్వ లక్షణమైన ఇంద్రియవృద్ధితోఁ గూడియుండుటచే ఇంద్రదేవతాకములు. ఐన్ద్రాః సన్తః=పశువు లింద్రదేవతాకములగును, అగ్నిభ్యః=అగ్నులకొఱకు, ఆలభ్యన్తే యత్=ఆలంభనము చేయఁబడుచున్నచో, (సః=ఆ యాలంభనము చేసిన యజమానుఁడు,) దేవతాభ్యః=దేవతలకొఱకు, సమదమ్=కలహమును, దధాతి=కలుగఁజేయుచున్నవాఁడగుచున్నాఁడు. (అతః=ఈ కారణమువలన, కలహపరిహారాయ=కలహ పరిహారమునకై,) ఆగ్నేయాః=అగ్నిదేవతాకములును, త్రిష్టుభః=త్రిష్టుప్ ఛందస్కములునగు, యాజ్యానువాక్యాః=యాజ్యానువాక్య ఋక్కులను, కుర్యాత్=చేయవలెను (అమష్టించవలెమ). ఆగ్నేయాః యత్=ఋక్కు లగ్నిసంబంధము లయిన పశుట యేది కలదో, తేన=దానిచే, ఆగ్నేయాః=పశువు లగ్నిసంబంధులు, భవన్తి=అగుచున్నవి. త్రిష్టుభః యత్=త్రిష్టుప్ఛందస్సు ఏది కలదో, తేన=త్రిష్టుప్ఛందస్సుచే, ఐన్ద్రాః=పశువులు ఇంద్రదేవతాకములు కూడ నగుచున్నవి. (తదుభయమ్=ఆ యుభయము,) సమృద్ధ్యై=సమృద్ధికొఱకు, (సంపద్యతే=సంపన్న మగుచున్నది.) దేవతాభ్యః=దేవతల కొఱకు, సమదమ్=కలహమును, న దధాతి=కలుగఁజేయుట లేదు.

తాత్పర్యము: అండసహితములైన పశువులు ఇంద్రియ వృద్ధితో కూడియుండుటచే ఇంద్రదేవతాకములు. అట్టి యింద్ర దేవతాకము లయిన పశువుల నాలంభనము చేసిన యజమానుఁడు దేవతలలో పరస్పరము కలహమును కలుగఁ జేసినవాఁడగును. కావున కలహ పరిహారమునకై యగ్నిదేవతాకములు, త్రిష్టుప్ఛందస్కములునగు ఋక్కులను యాజ్యానువాక్యలుగాఁ జేయవలెను. అట్లు చేయఁగా ఋక్కు లగ్నిదేవతాకము లగుటచేత పశువులు కూడ నగ్నిసంబంధు లగును. త్రిష్టుప్ఛందస్సు ఇంద్రునితోఁ గూడ పుట్టిన దగుటచే ఆ త్రిష్టుప్ఛందస్సుచే పశువులు ఇంద్రదేవతాకములు కూడ నగుచున్నవి. ఆ యుభయము కలసి కలహమును పరిహరించి సమృద్ధి దాయక మగును. ఇచట పూర్వోక్త పశుకర్మయందు మంత్రవిశేషము విధింపఁబడినది.

3. అర్థము: నియుత్వతే=నియుత్సంజ్ఞకమైన యశ్వము కల, వాయవే=వాయుదేవతకొఱకు, తూపరమ్=శృంగ రహిత మైన పశువును, (తెల్లని మేఁకను) ఆలభతే=ఆలంభనము చేయవలెను. వాయుః=వాయువు, అగ్నేః=

అగ్నియొక్క, తేజః=తేజస్సు. (తథా సతి=అట్లు కాఁగా,) ఏషః=ఈ పశువు, తేజసే=అగ్నియొక్క తేజస్సుకొఱకు, ఆలభ్యతే=ఆలంభనము చేయఁబడుచున్నది. తస్మాత్=ఆ కారణము వలన, వాయుః=వాయువు, యత్ రియఙ్=ఏ దిక్కును గూర్చి, వాతి=వీచుచున్నదో, తత్ రియఙ్=ఆ దిక్కును గూర్చి, అగ్నిః=అగ్ని, దహతి=జ్వలించుచున్నది. తత్=ఆ దహనముచే, స్వమేవ తేజః=తనదియేయైన తేజస్సును, అన్వేతి=అనుసరించుచున్నవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: నియుత్సంజ్ఞకమైన యశ్వము కల వాయువుకొఱకు శృంగ రహితమైన తెల్లని మేఁక నాలంభనము చేయవలెను. వాయు వగ్నియొక్క తేజస్సు కావున, అగ్నియొక్క తేజస్సుకొఱకే యీ పశువు ఆలంభనము చేయఁబడిన దగుచున్నది. ఆ కారణమువలన ఏ దిక్కున కభిముఖముగ వాయువు వీచుచుండునో, అగ్ని యా దిక్కున-కభిముఖముగ దహించుచున్నది. ఆ దహనముచే అగ్ని హోత్రుఁడు తన తేజస్సునే అనుసరించుచున్నవాఁడగుచున్నాఁడు.

4. అర్థము: నియుత్వతే న స్యాత్ యత్=వాయువునకు 'నియుత్వతే' అను విశేషణము లేనిచో (వాయునియామకమైన యశ్వము లేనిచో), యజమానః=యజమానుఁడు, ఊన్మాద్యేత్=నియామక బుద్ధి రహితుఁడగుచు ఉన్మత్తుఁడగును. (అతః=ఈ కారణమువలన,) యజమానస్య=యజమానునకు, అనున్మాదాయ=ఉన్మాదము లేకుండుటకై, నియుత్వతే='నియుత్వతే' అను విశేషణము, భవతి=అపేక్షిత మగుచున్నది.

తాత్పర్యము: వాయువునకు నియామకమైన నియుత్సంజ్ఞకమైన యశ్వము లేనిచో యజమానుఁడు కూడ నియామక బుద్ధి రహితుఁడగుచు ఉన్మత్తుఁడగును. ఎచ్చటనో తిరుగుట, ఏదియో మాటలాడుట ఉన్మాద లక్షణములు కావున తద్దోష పరిహారమువకై, అనఁగా యజమానునకు ఉన్మాదము కలుగకుండుటకై వాయువునకు 'నియుత్వతే' అను విశేషణ మపేక్షిత మైనది. ఇచట అన్వయ వ్యతిరేకములచే 'నియుత్వతే' అను విశేషణము ప్రశంసింపఁబడినది.

5. అర్థము: తతేజస్త్వాయ=తేజస్విత్వముకొఱకు, 'వాయుమతీ'=వాయుశబ్ద ఘటితము, శ్వేతవతీ=శ్వేతశబ్ద ఘటితము నైన, యాజ్యానువాక్యే=యాజ్యానువాక్య మంత్రములు, భవతః=ప్రయోక్తవ్యము అగుచున్నవి.

తాత్పర్యము: "పీవోన్నాగ్ం రయివృధ" ఇత్యాది ఋక్కులు రెండును "తే వాయవే సుమనసే," "శ్వేతః సిషక్తి" అని వాయుశబ్దమును, శ్వేతశబ్దమును కలిగియున్నవి. వాయు వగ్నితేజో రూప మగుటవలనను, పశుశ్చ్వేత్యము కూడ తేజోరూప మగుటవలనను, ఇట్టి వాయుశబ్ద శ్వేతశబ్ద ఘటితము అయిన యాజ్యానువాక్య మంత్రము లను ప్రయోగించినచో యజమానునకు తేజస్విత్వము కలుగును. కావున ఈ యాజ్యానువాక్య మంత్రము లను ప్రయోగించవలెను. ఇచట మంత్రవిశేషము విహిత మైనది.

6. అర్థము: "హిరణ్యగర్భః సమవర్తతాగ్రే" ఇతి="హిరణ్యగర్భః సమవర్తతాగ్రే" అను మంత్రముచేత, ఆఘారమ్ ఆఘారయతి=ఆఘారహోమము చేయవలెను. ప్రజాపతిః వై=ప్రజాపతియే (బ్రహ్మ), హిరణ్యగర్భః=హిరణ్యగర్భుఁడు. (అతః=ఈ కారణమువలన, అయమ్=ఈ మంత్రముచేఁ జేసిన యాఘార హోమము,) ప్రజాపతేః=ప్రజాపతియొక్క, అనురూపత్వాయ=అనురూపత్వముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: హిరణ్యం బ్రహ్మాండరూపం యస్య ఈశ్వరస్య ప్రజాపతేః గర్భే వర్తతే, సః హిరణ్యగర్భః. బ్రహ్మాండ రూపమైన హిరణ్యము గర్భమునందుఁ గల ప్రజాపతి హిరణ్యగర్భుఁడు. లేదా – హిరణ్యస్య బ్రహ్మాండస్య మధ్యే సత్యలోకే గర్భరూపత్వేన అవస్థితః చతుర్ముఖః హిరణ్యగర్భః హిరణ్య మనఁగా బ్రహ్మాండము. ఆ బ్రహ్మాండ మధ్యమందు సత్యలోకమున గర్భరూపముగ ఉన్న చతుర్ముఖబ్రహ్మ హిరణ్యగర్భుఁడు. 'అట్టి హిరణ్యగర్భుఁడు ఆదియం దుండెను' అను అర్థము గల "హిరణ్యగర్భః సమవర్తతాగ్రే" అను మంత్రము

చేత ఆఘారహోమమును చేయవలెను: ప్రజాపతియే హిరణ్యగర్భుఁడు. ఈ మంత్రము ప్రజాపతి కనురూప మైనది కావున ఇట్టి యమరూపత్వముకొఱ కీ మంత్రముచే ఆఘారహోమము చేయవలెను. ద్వితీయాఘార మునందు ప్రాకృతమంత్రము ప్రాప్తమగుచుండఁగా, దానిని వారించుటకై యీ మంత్రము విధింపఁ బడినది.

7. అర్థము: పశూనామ్-ద్విపా చ్చతుష్పా త్పశువులలో, సర్వాణి రూపాణి ప్రతి వై -అన్ని రూపములను గూర్చి, ఏషః వై -ఈ పూర్వోక్త పశువే, (శృంగరహితమైన మేఁకపోతు,) ఆలభ్యతే-ఆలంభనము చేయఁబడుచున్నది. శ్మశ్రుణిః యత్-మీసములు సంబంధి యేది కలదో, తత్-అది, పురుషాణామ్-పురుషులయొక్క, రూపమ్-రూపము. తూవరః యత్-శృంగరహితమైన దేది కలదో, తత్-అది, అశ్వానాం రూపమ్-అశ్వములయొక్క రూపము. అన్యతోదన్ యత్-అధస్తన పంక్తియందే దంతములు కలిగియుండుట యేది కలదో, తత్-అది, గవామ్-గోవులయొక్క, రూపమ్-రూపము. అవ్యాః ఇవ శఫాః యత్-గొఱ్ఱెకువలె గిట్టలుండుట యేది కలదో, తత్-అది, అవీనాం రూపమ్-గొఱ్ఱెల రూపము. అజః యత్-మేఁక యనునది యేది కలదో, తత్-అది, అజానాం రూపమ్-మేఁకలయొక్క రూపము.

తాత్పర్యము: మూఁడవ మంత్రముచే ఆలభ్యమానముగా విధింపఁబడిన శృంగ రహితమైన మేఁక అను పశువునకు ద్విపాత్పశువుల (మనుష్యుల) రూపముతోను, చతుష్పాత్పశువులతోను సామ్యము కలదను విషయ మిచట నిరూపింపఁబడుచున్నది. మీసములు కలిగియుండుట మనుష్యులలో పురుష లక్షణము. ఆ మీసములు ఈ మేఁకపోతునకుఁ గూడ కలవు. శృంగ రాహిత్యము అశ్వ సామ్యమును తెలియఁజేయుచున్నది. గొఱ్ఱెలకుఁ గల రెండు గిట్టలవలె దీనికిని రెండు గిట్టలు కలవు. మేఁకల కన్నిటికిఁ గల అజత్వము దీనికినిఁ గలదు. కనుక ఈ ఆలభ్యమానముగా విహితమైన పశువు సర్వపశు సామ్యము కలదిగా ప్రశంసింపఁబడినది.

8. అర్థము: పశూనామ్-పశువులకు, వాయుః వై -వాయువే, ప్రియమ్-ఇష్టమైన, ధామ-స్థానము. వాగువ్యః-ఈ పశువు వాయుదేవతాకముగా, భవతి యత్-అగుచున్నచో, ఏనమభి-ఈ వాయువు నభిలక్షించి, ఏతమేవ-స్వకీయస్థానమునే, సంజానానాః-బాగుగఁ దెలిసికొనుచున్నవై, పశవః-పశువులు, ఉపతిష్ఠన్తే -ఉంటున్నవి (-పొందఁబడుచున్నవి).

తాత్పర్యము: ఆవరణము లేకుండ సంచరించుటవలన పశువులకు వాయువు ప్రియమైన స్థానము. ఆలభ్యమాన పశువు వాయుదేవతాకమైనచో ఈ వాయువు నభిలక్షించి పశువులు స్వకీయ స్థానమును తెలిసికొనుచున్నవై ఉంటున్నవి (పొందఁబడుచున్నవి). ఇచట వాయుదేవత ప్రశంసింపఁబడినది.

9. అర్థము: వాయవ్యాః కార్యాఃవై-పశువు వాయుదేవతాకముగ ననుష్ఠింపఁదగినదాఁ ప్రాజాపత్యాఃవై-ప్రజాపతి దేవతాకముగ ననుష్ఠేయమాఁ ఇతి-అని, ఆహుఃవండితులు ప్రశ్నించుకొనుచున్నారు. వాయవ్యమ్-వాయుదేవతాక పశువును, కుర్యాత్ యత్-చేయునెడల, ప్రజాపతేఃప్రజాపతినుండి, ఇయాత్-తొలఁగిపోవును. ప్రాజాపత్యమ్-ప్రజాపతి దేవతాక పశువును, కుర్యాత్ యత్-చేయునెడల, వాయోఃవాయువునుండి, ఇయాత్-తొలఁగిపోవుము. అస్మిన్ పక్షద్వయేఽపి-ఈ రెండుపక్షములందుఁ గూడ, వై శ్వానరాత్-వైశ్వానరాగ్నినుండి, అపేయాత్-తొలఁగిపోవును. వైశ్వానర సంబంధిత్వేతుఁవైశ్వానర దేవతాక పశు విషయమున అయినచో, తాభ్యామ్-ఆ యిద్దఱు దేవతలనుండి, అపేయాత్-తొలఁగిపోవును. (ఈ వైశ్వానరపక్ష మధ్యాహారము చేయఁబడినది. అతఃఈ కారణమువలన,) పశుఃపశువు, వాయవ్యఃవాయుదేవతాకము, భవతి యత్-అగుచున్నచో, తేన-దానిచేత, వాయోఃవాయువునుండి, నైతి-తొలఁగిపోవుట లేదు. పురోడాశఃపురోడాశము, ప్రాజాపత్యఃప్రజాపత దేవతాకము, భవతి యత్-అగుచున్నచో, తేన=దానిచే, ప్రజాపతేఃప్రజాపతినుండి, నైతి-తొలఁగిపోవుట లేదు. ద్వాదశకపాలఃయత్-పురోడాశము ద్వాదశ కపాల సంస్కృతమైనచో, తేన-దానిచే, వైశ్వానరాత్-వైశ్వానరాగ్నినుండి, నైతి-తొలఁగిపోవుటలేదు.

తాత్పర్యము: మీమాంసచే విషయ నిర్ణయము చేయుటకై యిచట అనుష్ఠేయమైన యర్థవిశేషము విధించఁబడుచున్నది. పూర్వోక్తమైన యాలభ్యమాన పశువు వాయుదేవతాకమాఁ ప్రజాపతిదేవతాకమాఁ యను రెండు పక్షములు చర్చనీయములుగా నుపపాదింపఁబడినవి. ఈ మంత్రము చివర "వైశ్వానరాన్నైతి" అని యుండుటచే

వైశ్వానర వక్ష మధ్యాహారము చేయఁబడినది. ఈ మూఁడు వక్షములలో మొదటిది పశువు వాయుదేవతాకమాఁ అయినచో ప్రజాపతినుండి తొలఁగిపోవును అనునది. పశువు ప్రజాపతిదేవతాకమాఁ, అయినచో వాయుదేవత నుండి తొలఁగిపోవును. ఇది రెండవ వక్షము. పశువు వైశ్వానర దేవతాకముగ సమష్టియమాఁ అయినచో వాయు ప్రజాపతి దేవతలనుండి తొలఁగిపోవును. ఇదిమూఁడవపక్షము. ఈ మూఁడుపక్షములను సమన్వయము చేసి యీ విధముగ సమాధానము చెప్పఁబడినది. పశువు వాయుదేవతాకము, పురోడాశము ప్రజాపతి దేవతాకమునైనచో వాయు ప్రజాపతులనుండి తొలఁగిపోవుట లేదు. ఆ పురోడాశమును ద్వాదశ కపాల సంస్కృత మునుగాఁ జేసినచో వైశ్వానర సంబంధము కూడ నేర్పడుము కావున వైశ్వానరాగ్నినుండియుఁ దొలఁగిపోవుట లేదు. ఈ విధముగ సిద్ధాంతము చేయుటవలన వాయు, ప్రజాపతి, వైశ్వానర దేవతలు ముగ్గురి సంబంధ ముండును, కావున పైని చెప్పఁబడిన దోషములు నిరస్తము లగును.

10. అర్థము: అగ్నావైష్ణవమ్=అగ్ని, విష్ణువు దేవతలుగాఁ గల, ఏకాదశకపాలమ్=పదునొకండు కపాలములందు సంస్కృతమైన పురోడాశమును, నిర్వపతి=దీక్షణీయేష్టియందు నిర్వాపము చేయవలెను. దీక్షిష్యమాణాఃదీక్షణీయేష్టియందు ఆరాధించఁబడఁబోవుపట్టి, అగ్నిఃఅగ్ని, సర్వాఃదేవతాఃసర్వదేవతా స్వరూపుఁడు. యజ్ఞఃయజ్ఞము, విష్ణుఃసర్వాంగవ్యాపి యగుటచే విష్ణు స్వరూపము (అతఃఈ కారణమువలన, అయమ్=ఈ యజమానుఁడు,) దేవతాశ్చసర్వదేవతలను, యజ్ఞం చయజ్ఞమును, ఆరభతే ఏవనిశ్చయముగ నారంభించుచున్నవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: యజమానుఁడు దీక్షణీయేష్టియందు అగ్ని, విష్ణువు దేవతలుగాఁగల యేకాదశకపాల సంస్కృత పురోడాశమును నిర్వాపము చేయవలెను. ఈ దీక్షణీయేష్టియందు ఆరాధించఁబడఁబోవునట్టి యగ్ని సర్వదేవతా స్వరూపుఁడు. అగ్నికి సర్వదేవతా స్వరూపత్వము సోమ ప్రకరణమునందు "తే దేవా బిభ్యతోఽగ్నిం ప్రావిశన్తస్మాదాహురగ్నిఃసర్వా దేవతాఃఁ- 'ఆ దేవతలు భయపడి యగ్నిని ప్రవేశించిరి కావున అగ్ని సర్వదేవతా స్వరూపుఁడని చెప్పిరి' అని స్పష్టముగ చెప్పఁబడినది. యజ్ఞము సర్వాంగవ్యాపి యగుటచే విష్ణుస్వరూపము. కావున ఈ యజమానుఁడీ యాగ్నావైష్ణవ హవిస్సుచేత సర్వదేవతలను, యజ్ఞమును ఉపక్రమించినవాఁడగుచున్నాఁడు. త్రిహవిష్కమైన యీ దీక్షణీయేష్టియందు ప్రథమ హవిస్సు ఇచట విధించఁబడినది.

11. అర్థము: దేవతానామ్=దేవతలలో, అగ్నిఃఅగ్ని, అవమఃచివరివాఁడు. విష్ణుఃవిష్ణువు, పరమఃప్రథముఁడు. అగ్నావైష్ణవమ్=అగ్ని, విష్ణువు దేవతలుగాఁ గల, ఏకాదశకపాలమ్=పదునొకండు కపాలములందు సంస్కృతమైన పురోడాశమును, నిర్వపతి యత్=నిర్వాపము చేయుచున్నచో, యజమానఃయజమానుఁడు, దేవతాఃఏవసర్వ దేవతలనే, ఉభయతఃవిష్వగ్వు లుభయులనుండి, పరిగృహ్యస్వీకరించి, అవరున్ధేపొందుచున్నాఁడు. (స్వాధీనులనుగాఁ జేసికొనుచున్నాఁడు).

తాత్పర్యము: శస్త్రములలో ప్రథమ శస్త్రమునందు "భూరగ్నిర్జ్యోతిఃఁ" అని అగ్నికి అవమత్వము, చరమ శస్త్రమునందు "విష్ణోర్నుకమ్" అని విష్ణువునకు పరమత్వము చెప్పఁబడినవి. కావున దేవతలలో అగ్ని చివరివాఁడు. విష్ణువు ప్రథమఁడు. అట్టి అగ్నివిష్ణువులు దేవతలుగాఁ గల యేకాదశ కపాల సంస్కృత పురోడాశమును నిర్వాపము చేసినచో యజమానుఁడీ యాగ్నావైష్ణవ హవిర్నిర్వాపముచేత మధ్యవర్తులగు సర్వదేవతలను విష్వగ్వు లుభయులనుండి, లేదా, ఉభయ పార్శ్వములనుండి, గ్రహించి పొందును (స్వాధీనపఱచుకొనును). ఇచట ప్రకారాంతరముగ నగ్ని విష్ణు దేవతా ద్వయము ప్రశంసించఁబడినది.

12. అర్థము: దేవాఃదేవతలు, అముష్మిన్ లోకేస్వర్గలోకమునందు, పురోడాశేన వైపురోడాశముచేతనే, ఆర్ధ్నువన్=వృద్ధి నొందిరి. అస్మిన్ఈ యజ్ఞమునందు, చరుణాచరువు (హవిర్విశేషము) చేత, యఃఏ యజమానుఁడు, అముష్మిన్ లోకేస్వర్గ లోకమునందు, ఋధ్నుయామ్ ఇతివృద్ధినొందెదను గాక యని, కాను

యేత=కోరునో, సః=ఆ యజమానుఁడు, పురోడాశమ్=పురోడాశమును, కుర్వీత=చేయవలెను. (తదా=అప్పుడు, సః=ఆ యజమానుఁడు,) అముష్మిన్ లోకే=స్వర్గ లోకమునందు, ఋధ్నోత్యేవ=నిశ్చయముగ వృద్ధినొందుచున్నాఁడు.

తాత్పర్యము: దేవతలు స్వర్గ లోకమునందు పురోడాశముచేతనే వృద్ధినొందిరి. ఏ యజమానుఁడీ యజ్ఞమునందలి చరువు (హవిర్విశేషము) చే స్వర్గలోకమునందు వృద్ధినొందెదనని కోరునో, ఆ యజమానుఁడు పురోడాశమును నిర్వాపము చేయవలెను. అప్పు డా యజమానుఁడు నిశ్చయముగ స్వర్గలోకమునందు వృద్ధినొందును. ఇచట కామనావిశేషము ననుసరించి పురోడాశము విధింపఁబడినది.

13. అర్థము: అష్టాకపాలః యత్=ఎనిమిది కపాలములందు సంస్కృతమైన పురోడాశ మమనది యేది కలదో, తేన=ఆ యష్టాకపాల పురోడాశముచేత, అగ్నేయః=అగ్ని ప్రీతి, భవతి=అగుచున్నది. త్రికపాలః యత్=మూఁడు కపాలములందు సంస్కృతమైన పురోడాశ మేది కలదో, తేన=ఆ త్రికపాల పురోడాశముచే, వైష్ణవః=విష్ణు ప్రీతి, భవతి=అగుచున్నది. అయమ్=ఇది, సమృద్ధ్యై=సమృద్ధికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: అగ్ని విష్ణువులు దేవతలుగాఁ గల యేకాదశ కపాల సంస్కృత పురోడాశము నిర్వాపము చేయవలెనని పూర్వము చెప్పఁబడినది. కపాలగతమైన యేకాదశసంఖ్య విభజించి యిచట ప్రశంసింపఁబడుచున్నది. ఏకాదశ కపాల పురోడాశములో, అగ్నికి ఎంతః విష్ణువునకు ఎంతః అను ప్రశ్న యేర్పడును. దానికి సమాధాన మీ విధముగ జెప్పఁబడినది. అష్టాకపాల సంస్కృత పురోడాశ మగ్నికి ప్రియ మైనది. కనుకనే "అగ్నేయ మష్టాకపాలం నిర్వపతి" అని వేఱొక స్థలమున శ్రుతి చెప్పుచున్నది. త్రికపాల సంస్కృత పురోడాశము విష్ణువున కిష్ట మైనది. కనుకనే "వైష్ణవం త్రికపాలమ్" అని శ్రుతి చెప్పినది. అగ్నికి అష్టసంఖ్య విష్ణువునకు త్రిసంఖ్య ప్రియము లైనవి. దీనివలన సమృద్ధి కలుగును.

14. అర్థము: యః=ఏ యజమానుఁడు, అస్మిన్ లోకే=ఈ లోకమునందు, ఋధ్నుయామ్=వృద్ధి నొందెదను గాక, ఇతి=అని, కామయేత=కోరునో, సః=ఆ యజమానుఁడు, చరుమ్=చరువుమ, కుర్వీత=నిర్వాపము చేయవలెను. అగ్నేః=అగ్ని దేవునకు, ఘృతమ్=ఆజ్యము, ప్రియమ్=ఇష్టమైనది. విష్ణోః=విష్ణువునకు, తణ్డులాః=తండులములు (బియ్యము), ప్రియాః=ఇష్టములైనవి. తస్మాత్=ఆ కారణమువలన, చరుః=చరువు (హవిస్సు), కార్యః=నిర్వాపము చేయఁదగినది. (తదా=అప్పుడు, సః=ఆ చరు నిర్వాపము చేసిన యజమానుఁడు,) అస్మిన్ లోకే ఏవ=ఈ లోకమునందే, ఋధ్నోతి=వృద్ధి నొందుచున్నాఁడు.

తాత్పర్యము: ఈ లోకమునందు సమృద్ధి నొందవలెనని కోరునట్టి యజమానుఁడు చరు హవిస్సుమ నిర్వాపము చేయవలెను. అగ్నికి నేయి యిష్ట మైనది. "ఘృతమస్య యోనిర్వృతే శ్రితః" ఇత్యాది మంత్రవర్ణము నమసరించియు నగ్నికి నేయి యిష్ట మైనదని తెలియుచున్నది. విష్ణువునకు తండులము లిష్టము లైనవి. కనుకనే, "యేఽతిష్టాస్తా న్విష్ణవే శిపివిష్టవే" అను శ్రుతి విష్ణువునకు తండులప్రియత్వమును సృష్టికరించినది. ఆ కారణమువలన చరు హవిస్సుమ నిర్వాపము చేయవలెను. ఈ చరునిర్వాపము చేసిన యజమానుఁ డీ లోకమునందే సమృద్ధిమంతుఁ డగును. ఇచట ఫలవిశేషమునకై చరువు విధించబడినది. బియ్యమును వర్ష్యముచేసి యందు నేయి పోసినచో అది చరు వగును. ఇచట దేవత లిద్దఱు. చరువులో రెండు పదార్థము లున్నవి. అందు అగ్ని దేవతకు ఘృత మిష్ట మైనది. విష్ణుదేవతకు తండులము లిష్టము లైనవి.

15. అర్థము: అదిత్యాః=అదితి దేవతాకమైన చరువు, భవతి=నిర్వాపము చేయవలసినదై యుండుచున్నది. ఇయం వై=ఈ భూమియే, అదితిః=అదితి దేవత. అస్యామేవ=ఈ భూమియందే, ప్రతితిష్ఠతి=ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు. అథో=మఱియు, అస్యామేవ అధి=ఈ భూమి ఉపరిభాగమునందే, యజ్ఞమ్=యజ్ఞమును, తనుతే=చేసినవాఁ డగుచున్నాఁడు (విస్తరింపఁజేసినవాఁ డగుచున్నాఁడు).

తాత్పర్యము: దీక్షణీయేష్టియందు యజమానుఁడు ప్రథమమున ఆగ్నావైష్ణవ పురోడాశ హవిస్సును నిర్వాపముచేసి యసంతరము ద్వితీయ హవిస్సుగా నదితి దేవతాకమైన చరు హవిస్సును నిర్వానము చేయవలెను. ఈ భూమియే యదితి దేవత. యజమానుఁ డీ భూమియందే ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు. మఱియు నీ భూమి తుపరి భాగమునందే యజ్ఞమును విస్తరింపఁజేసినవాఁ డగును. ఇచట రెండవ హవిస్సు విధింపఁబడినది.

16. అర్థము: యః వై=ఏ పురుషుఁడైతే, ఊఖ్యమ్=ఊఖ్యాగ్నిని, సంవత్సరమ్=సంవత్సరకాలము, అభృత్వా=ధరించక, అగ్నిం చినుతే=అగ్నిచయనము చేయుచున్నాఁడో, సామిగర్భ:=సంపూర్ణము కాని గర్భము, అవపద్యతే యథా=ఏ విధముగ పతన మగుచున్నదో, తత్=ఆ యుఖ్యాగ్నిని సంవత్సరకాలము ధరింపక యగ్నిచయనము చేయుట, తాదృగేవ=అటువంటిదే. అతః=ఈ కారణమువలన, యజమానః=యజమానుఁడు, ఆర్తిమ్=మరణమును, ఆర్ఛేత్=పొందును. పురస్తాత్=ముందుగా, వైశ్వానరమ్=వైశ్వానరాగ్ని దేవతాకమైన, ద్వాదశకపాలమ్=వండ్రెండు కపాలములందు సంస్కృతమైన పురోడాశమును, నిర్వపేత్=నిర్వపము చేయవలెను. వైశ్వానరః అగ్నిః=వైశ్వానరాగ్ని, సంవత్సరః వై=సంవత్సర రూపుఁడే. యథా=ఏ విధముగ, సంవత్సరమ్=సంవత్సరకాలమును, ఆప్త్వా=పొంది, కాలే ఆగతే=సరియైన కాలము రాఁగా, విజాయతే=గర్భము (సంతానము) పుట్టుచున్నదో, ఏవమేవ=ఈ విధముగనే, సంవత్సరమ్=సంవత్సరకాలమును, ఆప్త్వా=పొంది, కాలే ఆగతే=సరియైన కాలము రాఁగా, యజమానః=యజమానుఁడు, అగ్నిం చినుతే=అగ్నిచయనము చేసినవాఁ డగుచున్నాఁడు. (తదా=అప్పుడు), ఆర్తిమ్=మరణమును, నార్ఛతి=పొందుటలేదు.

తాత్పర్యము: "సంవత్సరముఖ్యం భృత్వా" అని సంవత్సరకాలము ఊఖ్యాగ్ని ధారణము చేయవలెనని మున్ముందు చెప్పఁబడును. అనఁగా సంవత్సరకాలము ఊఖ్యాగ్ని ధారణము చేసి యనంతరము యజమానుఁ డగ్నిచయనము చేయవలెను. సంవత్సరకాలము ఊఖ్యాగ్ని ధారణము చేయక యగ్నిచయనము చేయుచో, ఆ యగ్నిచయనము గర్భము సంపూర్ణము కాకయే వడిపోవుటవంటి దగును. కావున సంవత్సరకాలము ఊఖ్యాగ్నిని ధరించుటకు అశక్తుఁడైన పురుషుఁడు సంవత్సరకాలము సంపూర్ణము కాకముందే వైశ్వానరాగ్ని దేవతాకముగ, ద్వాదశకపాల సంస్కృతమునునగు చరువును నిర్వాపము చేయవలెను. వైశ్వానరాగ్ని సంవత్సర రూపుఁడే. ఈ విధముగఁ జేసినచో, గర్భము సంవత్సరముండి సరియైన కాలము రాఁగానే గర్భస్థ శిశువు జన్మించు విధముగ నీ యజమానుఁడు కూడ సంవత్సరముండి అగ్నిచయన కాలము రాఁగానే యగ్నిచయనము చేసినవాఁ డగును. అప్పుఁడతఁడు మరణించఁడు. ఈ మంత్రము తృతీయ హవిర్విధాయకము.

17. అర్థము: వైశ్వానరఃయత్=వైశ్వానరాగ్ని యేది కలదో, ఏషః వై=ఈ వైశ్వానరాగ్నియే, అగ్నేః=అగ్నికి, ప్రియా=ఇష్టమైన, తనూ:=శరీరము (మూర్తి). అయమ్=ఈ యజమానుఁడు, అస్య=ఈ యగ్నియొక్క, ప్రియామ్=ఇష్టమైన, తనువమేవ=శరీరమునే, అవరున్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: సర్వపురుషుల కుపకారకమైన యొకానొక యగ్నిమూర్తి విశేషము వైశ్వానరాగ్ని. ఆ వైశ్వానరమూర్తి యగ్నికి ప్రియమైన శరీరము కావున వైశ్వానరాగ్ని దేవతాకమైన చరువును నిర్వాపము చేసిన యజమానుఁడగ్ని కిష్టమైన శరీరమునే పొందుము. ఇచట వైశ్వానరాగ్ని ప్రశంస చేయఁబడినది.

18. అర్థము: ఏతాని హవీంషి=ఈ పూర్వోక్తములైన హవిస్సులు, త్రీణి=త్రి సంఖ్యాకములు, భవన్తి=అగుచున్నవి ఇమే లోకాః=ఈ లోకములు, త్రయః=త్రి సంఖ్యాకములు. ఏతత్=ఈ హవిస్సుల త్రిత్వము, ఏషాం లోకానామ్=ఈ మూఁడు లోకములయొక్క, రోహాయ=ప్రాప్తికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: ఈ దీక్షణీయేష్టియందు, మూఁడు హవిస్సులు నిర్వాపము చేయవలసినవై యున్నవి. ఈ లోకములు మూఁడు. కావున ఈ హవిస్సుల త్రిత్వ మీ మూఁడు లోకముల ప్రాప్తికి కారణ మగును. విహితములయిన హవిస్సుల త్రిత్వ మిచట ప్రశంసింపఁబడినది.

ప్రథమానువాకము సమాప్తము.

అథ పఞ్చమకాణ్డే పఞ్చమ ప్రపాఠకే ద్వితీయోఽనువాకః ।

మూలము: ¹ప్రజాపతిః ప్రజాః సృష్ట్వా ప్రేతాఽను ప్రావిశత్తాభ్యః పునః సంభవితుం నాశక్నోత్సోఽబ్రవీ
ద్ధృధ్నవదిత్వ యో మేతః పునః సంచినవదితి తం దేవాః సమచిన్వన్తతో వై త ఆర్ధ్నువన్య
త్సమచిన్వన్తచ్చిత్యస్య చిత్యత్వం ²య ఏవం విద్వానగ్నిం చినుత ఋధ్నోత్యేవ ³కస్మై
కమగ్నిశ్చీయత ఇత్యాహురగ్నివాన్ (౧) అసానీతి వా అగ్నిశ్చీయతేఽగ్నివానేవ భవతి⁴కస్మై
కమగ్నిశ్చీయత ఇత్యాహుర్దేవా మా వేదన్నితి వా అగ్నిశ్చీయతే విదురేనం దేవాః⁵కస్మై కమ
గ్నిశ్చీయత ఇత్యాహుర్గృహ్యసానీతి వా అగ్నిశ్చీయతే గృహ్యేవ భవతి ⁶కస్మై కమగ్ని
శ్చీయత ఇత్యాహుః పశుమానసానీతి వా అగ్నిః (౨) చీయతే పశుమానేవ భవతి ⁷కస్మై
కమగ్నిశ్చీయత ఇత్యాహుః సప్త మా పురుషా ఉప జీవానితి వా అగ్నిశ్చీయతే త్రయః
ప్రాఞ్చస్త్రయః ప్రత్యఞ్చ ఆత్మా సప్తమ ఏతావన్త ఏవైన మముష్మిల్లోక ఉప జీవన్తి ⁸ప్రజా
పతి రగ్నిమచికీషత తం పృథివ్యబ్రవీన్న మయ్యగ్నిం చేష్యసేఽతి మా ధక్ష్యతి సా త్వాఽతి
దహ్యమానా వి ధవిష్యే (౩) స పాపీయా నృవిష్యసీతి సోఽబ్రవీత్తథా వా అహం కరిష్యామి
యథా త్వా నాతిధక్ష్యతీతి స ఇమామభ్యమృశ త్స్రిజాపతిస్త్వా సాదయతు తయా దేవతయా
ఽఙ్గిరస్వద్ధ్రువా సిదేతీమామేవేష్టకాం కృత్వోపాధత్తా నతిదాహాయ ⁹యత్స్రిత్యగ్నిం చిన్వీత
తదభి మృశేత్స్రిజాపతిస్త్వా సాదయతు తయా దేవతయాఽఙ్గిరస్వద్ధ్రువా సీద (౪) ఇతీమామే

ష్టకాం కృత్వావ ధత్తేఽనతిదాహాయ [10]ప్రజాపతి రకామయత ప్ర జాయేయేతి స ఏతముఖ్య
మపశ్యత్తగ్ం సంవత్సర మబిభస్తతో వై స ప్రాజాయత తస్మాత్సంవత్సరం భార్యః పైవ
జాయతే [11]తం వసవోఽబ్రువన్వ్ త్వమజనిష్థా వయం ప్ర జాయామహా ఇతి తం వసుభ్యః
ప్రాయచ్ఛత్తం త్రీణ్యహాన్యబిభరుస్తేన (౩) త్రీణి చ శతాన్యసృజన్త త్రయస్త్రిగ్ంశతం చ
తస్మాత్త్రయ్యహం భార్యః పైవ జాయతే తాన్రుద్రా అబ్రువన్వ్ యూయమజనిధ్వం వయం
ప్ర జాయామహా ఇతి తగ్ం రుద్రేభ్యః ప్రాయచ్ఛన్తగ్ం షడహాన్యబిభరుస్తేన త్రీణి చ
శతాన్యసృజన్త త్రయస్త్రిగ్ంశతం చ తస్మాత్షడహం భార్యః పైవ జాయతే తానాదిత్యా
అబ్రువన్వ్ యూయమజనిధ్వం వయమ్ (౬) ప్ర జాయామహా ఇతి తమాదిత్యేభ్యః
ప్రాయచ్ఛన్తం ద్వాదశాహాన్యబిభరుస్తేన త్రీణి చ శతాన్యసృజన్త త్రయస్త్రిగ్ంశతం చ తస్మా
ద్ద్వాదశాహం భార్యః పైవ జాయతే [12]తేన వై తే సహస్రం మసృజన్తోఖగ్ం సహస్రతమీం
[13]య ఏవముఖ్యగ్ం సాహస్రం వేద ప్ర సహస్రం పశూనాప్నోతి(౭) ॥

(అగ్నివానశ్వమానసానీతి వా అగ్నిర్ద్విష్యే మృశేత్పవ్జాపతిస్త్వా సాదయతు తయా దేవ
తయాఽఙ్గిరస్వద్ధ్రువా సీద తేన తానాదిత్యా అబ్రువన్వ్ యూయమజనిధ్వం వయం చత్వా
రిగ్ంశచ్చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాషకే పఞ్చమ ప్రపాఠకే ద్వితీయోఽనువాకః ॥ ౨ ॥

## వేదార్థదీపిక

అవతారిక: ప్రథమానువాకమునందు త్రిహావిష్కమైన దీక్షణీయేష్టి అభిహిత మైనది. ఈ ద్వితీయానువాకమునందు చయనము, చయనఫలము చెప్పఁబడుచున్నవి.

1. అర్థము: (పురా=పూర్వము,) ప్రజాపతిః=ప్రజాపతి, ప్రజాః=ప్రజలను; సృష్ట్వా=సృష్టించి, ప్రేణా=ప్రేమచేత, అను ప్రావిశత్=ఆ ప్రజల ననుసరించి (ఆ ప్రజలలో) ప్రవేశించెను. తాభ్యః=ఆ ప్రజలనుండి, పునః=మఱల, సంభవితుమ్=సంభవించుటకు, నాశక్నోత్=సమర్థుఁడు కాకపోయెను. యః=ఏ పురుషుఁడు, మా=నన్ను, ఇతః=ఈ ప్రజలనుండి; సంచినవత్=సంభవింపఁజేయునో, సః=అతఁడు, ఋధ్నువత్ ఇత్=నిశ్చయముగ వృద్ధి నొందును, ఇతి=అని, సః=ఆ ప్రజాపతి, అబ్రవీత్=పలికెను. దేవాః=దేవతలు, తమ్=ఆ ప్రజాపతి రూపాగ్నిని, సమచిన్వన్=ఇష్టకలచే చయనము చేసిరి. తతః వై=ఆ చయనమువలననే, తే=ఆ దేవతలు, ఆర్ధ్నువన్=సమృద్ధి నొందిరి. సమచిన్వన్ యత్తత్=బాగుగ చయనము చేయుటవలన, చిత్యస్య=చిత్యాగ్నికి, చిత్యత్వమ్=చిత్యమను పేరు, సంపన్నమ్=సంపన్న మైనది.

తాత్పర్యము: పూర్వము ప్రజాపతి ప్రజలను సృజించి ఆ ప్రజలయందలి ప్రేమచే తాను వారిలో ప్రవేశించెను. కాని వారి నుండి వెలువలకు రాలేకపోయెను. అప్పు డా ప్రజాపతి 'తాను మఱల సంభవించుటకు (వెలువలకు వచ్చుటకు) వీలగునట్లుగా చయనముచేయు నతఁడు నిశ్చయముగ సమృద్ధి నొందును' అని పలికెను. దేవత లా ప్రజాపతిరూపాగ్నిని ఇష్టకలచే బాగుగ చయనము చేసిరి. ఆ చయనమువలననే యా దేవతలు సమృద్ధి కలవారైరి. బాగుగ చయనము చేయుటవలన చిత్యాగ్నికి చిత్యమను పేరు ఏర్పడినది. ప్రేణా=ప్రేర్ణా. మకార లోపము ఛాందసము.

2. అర్థము: యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ పూర్వోక్తవిధముగ, విద్వాన్=తెలిసికొనినవాఁడై, అగ్నిం చినుతే=అగ్నిని చయనము చేయునో, (సః=అతఁడు,) ఋధ్నోత్యేవ=నిశ్చయముగ సమృద్ధి కలవాఁ డగును.

తాత్పర్యము: ఈ పూర్వోక్తవిధముగ తెలిసికొని యగ్నిచయనము చేసిన పురుషుఁడు నిశ్చయముగ సమృద్ధిమంతుఁ డగును.

3. అర్థము: కస్మై కమ్ (కామాయ)=ఏ ఫలముకొఱకు, అగ్నిః=అగ్ని, చీయతే=చయనము చేయఁబడుచున్నాఁడు: ఇతి=అని, ఆహుః=(బ్రహ్మవిదులలో కొందఱు) అడిగిరి. 'అగ్నివాన్=శాస్త్రీయాగ్నియుక్తుఁడను, అసాని ఇతి=అగుదుముగాక యని, అగ్నిః=అగ్ని, చీయతే=చయనము చేయఁబడుచున్నాఁడు, ఇతి=అని, ఆహుః=సమాధానము చెప్పిరి. తతః=అందువలన, అగ్నివానేవ=చయనము చేసి ఉత్తరక్రతుయోగ్య శాస్త్రీయాగ్ని యుక్తుఁడే, భవతి=అగుచున్నాఁడు. కమ్ అను పదము అవ్యయము. దీనికి కామాయ (కోరికకొఱకు) అని యర్థము.

తాత్పర్యము: ఏ కోరిక (ఫలము) కొఱకు అగ్ని చయనము చేయఁబడుచున్నాఁడు: అని బ్రహ్మవాదులలో కొందఱు ప్రశ్నించిరి. శాస్త్రీయాగ్నియుక్తుఁడను కావలెనను కోరికతో అగ్ని చయనము చేయఁబడుచున్నాఁడని బ్రహ్మవాదులలో మఱికొందఱు సమాధానము చెప్పిరి. కావున అగ్నిచయనము చేసిన పురుషుఁడు నిశ్చయముగ నుత్తర క్రతు యోగ్య శాస్త్రీయాగ్ని యుక్తుఁ డగును. అగ్నిచయనమున కిది యొక ఫలము.

4. అర్థము: కస్మై కమ్=ఏ ఫలముకొఱకు, అగ్నిః=అగ్ని, చీయతే=చయనము చేయఁబడుచున్నాఁడు: ఇతి=అని, ఆహుః=(కొందఱు బ్రహ్మవిదులు) ప్రశ్నించిరి. దేవాః=దేవతలు, మా=(యజమానుఁడనై న నన్ను, వేదన్=ఈ యజమానుఁడు బాగుగ ననుష్ఠానము చేసినవాఁడని తెలిసికొందురు గాక, ఇతి=అని, అగ్నిః

చీయతే-అగ్నిచయనము చేయఁబడుచున్నాఁడు, ఇతి-అని, ఆహుఃసమాధానము చెప్పిరి. (అతఃఈ కారణమువలన,) దేవాఃదేవతలు, ఏనమ్-అగ్నిచయనము చేసిన యీ యజమానుని, విదుఃవై-(బాగుగ అనుష్ఠానము చేసినవాఁడని) నిశ్చయముగ తెలిసికొందురు.

తాత్పర్యము: ఇంక ఏ ఫలముకొఱకు అగ్ని చయనము చేయఁబడుచున్నాఁడుఁ అని బ్రహ్మవాదులలో కొంద ఱడిగిరి. యజమానుఁడైన తనను బాగుగ అనుష్ఠానము చేసిన వానినిగా స్వర్గలోకమునందలి దేవతలు నిశ్చయముగ తెలిసికొందురు గాక యను ఫలము నపేక్షించి అగ్నిచయనము చేయుచున్నాఁడని మఱికొందఱు బ్రహ్మవాదులు సమాధానము చెప్పిరి. కనుక ఈ ఫలము నపేక్షించి యగ్నిచయనము చేసిన యజమానుని యోగ్యకర్మానుష్ఠానవంతునిగా స్వర్గలోకములో దేవతలు నిశ్చయముగ తెలిసికొందురు. 'వేదన్' ఇది లోడర్థమున ప్రయుక్తమైన వైదిక ప్రయోగము. 'విదన్తు'-తెలిసికొందురుగాక యని యర్థము. ఇది అగ్నిచయనమునకు ద్వితీయ ఫలము.

5. అర్థము: కస్మైకమ్-ఏ ఫలముకొఱకు, అగ్నిఃఅగ్ని, చీయతే-చయనము చేయఁబడుచున్నాఁడుఁ ఇతి-అని, ఆహుఃకొందఱు మంత్రవాదులు) ప్రశ్నించిరి. గృహీ-గృహస్థుఁడను, అసాని-అగుదుము గాక, ఇతి వై-అనియే, అగ్నిఃఅగ్ని, చీయతే-చయనము చేయఁబడుచున్నాఁడు, ఇతి-అని, ఆహుఃమఱి కొందఱు మంత్రవాదులు సమాధానము చెప్పిరి. అయమ్-ఈ చయనము చేసిన యజమానుఁడు, గృహీ-గృహస్థుఁడు, భవత్యేవ-నిశ్చయముగ నగుచున్నాఁడు.

తాత్పర్యము: ఇంక ఏ ఫలముకొఱకు అగ్ని చయనము చేయఁబడుచున్నాఁడుఁ అని కొందఱు మంత్రవాదు లడిగిరి. గృహస్థుఁడు కావలెనను కోరికతో అగ్ని చయనము చేయఁబడుచున్నాఁడని మఱికొందఱు మంత్రవాదులు సమాధానము చెప్పిరి. ఈ విధముగ నగ్నిచయనము చేసిన యజమానుఁడు నిశ్చయముగ గృహస్థుఁ డగును. ఇది అగ్నిచయనమునకు మూఁడవ ఫలము.

6. అర్థము: కస్మైకమ్-ఏ ఫలముకొఱకు, అగ్నిఃఅగ్ని, చీయతే-చయనము చేయఁబడుచున్నాఁడుఁ ఇతి-అని, ఆహుఃబ్రహ్మవాదులలో కొందఱు,) అడిగిరి. పశుమాన్-పశుసమృద్ధి కలవాఁడను, అసాని-అగుదును గాక, ఇతి-అని, అగ్నిఃఅగ్ని, చీయతే-చయనము చేయఁబడుచున్నాఁడు, ఇతి-అని, సమాదధుఃసమాధానము చెప్పిరి. అయమ్-ఈ చయనముచేసిన యజమానుఁడు, పశుమాన్-పశు సమృద్ధి కలవాఁడు, భవత్యేవ-నిశ్చయముగ నగుచున్నాఁడు.

తాత్పర్యము: ఇంక ఏ ఫలము నపేక్షించి యగ్ని చయనము చేయఁబడుచున్నాఁడుఁ అని కొందఱు బ్రహ్మవాదు లడిగిరి. పశుసమృద్ధి కలవాఁడు కావలె నని యజమానుఁ డగ్నిచయనము చేయుచున్నాఁడని మఱికొందఱు బ్రహ్మవాదులు సమాధానము చెప్పిరి. కావున ఈ విధముగ అగ్నిచయనము చేసిన యజమానుఁడు నిశ్చయముగ పశుసమృద్ధి కలవాఁ డగును. అగ్నిచయనమున కిది నాల్గవ ఫలము.

7. అర్థము: కస్మైకమ్-ఏ ఫలముకొఱకు, అగ్నిఃఅగ్ని, చీయతే-చయనము చేయఁబడుచున్నాఁడుఁ, ఇతి-అని, ఆహుఃకొందఱు బ్రహ్మవాదులు ప్రశ్నించిరి. సప్త పురుషాఃపితృ పితామహ ప్రపితామహులు ముగ్గురు ప్రాచీనులును, పుత్ర పౌత్ర ప్రపౌత్రులు ముగ్గురు అర్వాచీనులును, ఈ రెండు వర్గములకు మధ్యవర్తియగు తాను, ఏడుగురు పురుషులు, మా వై-నన్నే, ఉపజీవాన్ ఇతి-అనుసరించి జీవింతురు గాక యని, అగ్నిఃఅగ్ని, చీయతే-చయనము చేయఁబడుచున్నాఁడు. త్రయఃఆ ఏడుగురిలో) ముగ్గురు, ప్రాఞ్చఃప్రాచీనులైన పితృ పితామహ ప్రపితామహులు. త్రయఃముగ్గురు, ప్రత్యఞ్చఃఅర్వాచీనులైన పుత్ర పౌత్ర ప్రపౌత్రులు. ఆత్మాతాను, సప్తమఃఏడవవాఁడు. ఏతావన్తఃఏవఈ ఏడుగురే, ఏనమ్-ఈ పురుషుని, అముష్మిన్ లోకే-స్వర్గలోకమునందు, ఉపజీవన్తి-అనుసరించి జీవించుచున్నారు.

తాత్పర్యము: ఇంక ఏ కోరికతో అగ్నిచయనము చేయఁబడుచున్నదిఁ అని బ్రహ్మవాదులు కొందఱు ప్రశ్నించిరి. సప్త పురుషులు తన్నాశ్రయించి జీవించవలెనను కోరికతో యజమానుఁ డగ్నిచయనము చేయుచున్నాఁడని మఱికొందఱు సమాధానము చెప్పుచున్నారు. ఆ యేడుగురిలో పూర్వులైన పితృ పితామహ ప్రపితామహులు ముగ్గురు, అర్వాచీనులైన పుత్ర పౌత్ర ప్రపౌత్రులు ముగ్గురు, తాము ఏడవ వ్యక్తి. తానే ఈ యేడుగురికి రక్షకుఁడను కావలెనని కోరుచున్నవాఁడై యజమానుఁ డగ్నిచయనము చేసి అట్లే స్వర్గలోకమునందు రక్షకుఁ డగుచున్నాఁడు. ఇది వంచమ ఫలము.

8. అర్థము: ప్రజావతిఃప్రజావతి, అగ్నిమ్=అగ్నిని, అచికీషత=చయనము చేయవలెనని తలఁచెను. తమ్=ఆ విధముగ తలఁచిన ప్రజావతిని గూర్చి, పృథివీ=భూదేవి, "హే ప్రజావతేఃఓ ప్రజావతీ!, త్వమ్=నీవు, మయి=నాయందు (భూమిమీఁద), అగ్నిమ్=అగ్నిని, న చేష్యసి=చయనము చేయకుము (చేయలేవని ధాత్వర్థము. లోడర్థమున లృట్ ప్రయుక్త మైనది.) మా=నన్ను, అగ్నిఃచీయమానాగ్ని, అతిధక్ష్యతి=అతిశయముగ దహింపఁగలఁడు. దహ్యమానా=అగ్నిచే దహింపఁబడుచున్న, సా (అహమ్)=ఆ నేను, త్వా=నా పైని ఉన్న నిన్ను (కూడ), విధవిష్యే=కంపింపఁ జేయఁగలను. (తతఃఆ కారణమువలన,) సఃఆ నీవు, పాపీయాన్=దరిద్రుఁడవు, భవిష్యసీతి=కాఁగలవని", అబ్రవీత్=పలికెను. యథా=ఏ విధముగ, త్వా=నిన్ను, (అగ్నిఃఅగ్ని,) నాతిధక్ష్యతి=అతిశయముగ దహింపఁడో, తథా వై =ఆ విధముగనే, అహమ్=నేను, కరిష్యామి=చేయఁగలను, ఇతి=అని, సఃఆ ప్రజావతి, ఆబ్రవీత్=పలికెను. సఃఆ ప్రజావతి, ఇమామ్=ఈ భూమిని, "హే భూమే=ఓ భూమీ!, త్వామ్=ఆద్యకారణమైన నిన్ను, ప్రజావతిఃఆద్య ప్రజావతి, సాదయతు=స్థాపించుఁగాక, తయా దేవతయా=నిన్ను రక్షించునట్టి యా ప్రజావతిరూప దేవతచేత, అఙ్గిరస్వత్=అంగిరసులచే స్థాపింపఁబడి స్థిరముగ నున్నవిధముగ, ధ్రువా=స్థిరమైన దానవై, సీద=కూర్చుండుము" ఇతి=అను మంత్రమును పఠించుచు, అభ్యమృశత్=భూమి నంతటను స్పృశించెను. అనతిదాహాయ=భూమి నత్యంతము దహింపకుండుటకై, ఇమామ్=ఈ భూమిని, ఇష్టకామేవ=ఇష్టకనుగానే, కృత్వా=చేసి, ఉపాధత్త=ఉపధానము చేసెను.

తాత్పర్యము: పూర్వ మొకప్పుడు ప్రజావతి యగ్నిని చయనము చేయవలెనని తలఁచెను. చయనార్థియైన ప్రజావతితో పృథివి 'ఓ ప్రజావతీ! నా పైని నీ వగ్నిచయనము చేయవలదు. చేసినచో నాపైని చీయమానమైన యగ్ని నన్ను ఎక్కువగ దహింపఁగలదు. అప్పుడు అత్యంతము దహింపఁబడుచున్న నే నంతటను దొర్లుచున్న దానవై నాపైని ఉన్న నిన్నుఁ గూడ కంపింపఁజేయఁగలను. అందువలన నీవు దరిద్రుఁడ వగుదువు" అని పలికెను. ప్రజావతి అది విని "ఓ భూదేవీ! చీయమానాగ్ని నిన్ను ఎక్కువగ దహింపకుండునట్లు నే నగ్నిచయనము చేయుదును" అని భూదేవికిఁ జెప్పి 'ఓ భూదేవీ! ఆద్య కారణమైన నిన్ను ఆద్య ప్రజావతి స్థాపించుఁగాక. నిన్ను రక్షించునట్టి ప్రజావతిరూప దేవతచేత స్థాపించఁబడిన నీవు మహర్షులచే స్థాపింపఁబడి స్థిరముగ నున్న విధముగ స్థిరముగ నుండుము'–ఈ యర్థము గల "ప్రజావతిస్త్వా సాదయతు" ఇత్యాది మంత్రముచే ఆ ప్రజావతి యా భూమిని స్పృశించెను. ఈ సమంత్రక స్పర్శచే ఈ భూమి నంతటిని ఇష్టకనుగానే చేసి ప్రజావతి అగ్ని యత్యంతము దహింపకుండుటకై యా యిష్టకము అగ్నిశరీరమునందు పడునట్లుగా నుపధానము చేసెను.

9. అర్థము: యత్=ఏ చయనస్థానమును గూర్చి, (ఏ చయన స్థానమునందు,) అగ్నిమ్=అగ్నిని, చిన్వీత=చయనము చేయునో, (చేయుట కిచ్ఛయించునో,) తత్=ఆ చయనస్థానమును, "ప్రజావతిస్త్వా సాదయతు....అనతిదాహాయ" = "ప్రజావతిస్త్వా" ఇత్యాది మంత్రముచే, అభిమృశేత్=స్పృశించవలెను. ఈ యభిమర్శన మంత్రము ఎనిమిదవ మంత్ర వ్యాఖ్యానమునందు వ్యాఖ్యాత మైనది.

తాత్పర్యము: యజమానుఁ డే చయనస్థానమునం దగ్నిని చయనము చేయవలెనని తలఁచునో, ఆ చయనస్థానమును "ప్రజావతిస్త్వా" ఇత్యాది మంత్రమును పఠించుచు స్పృశించవలెను. దీనిచే అతిదాహము కలుగదు.

10. అర్థము: ప్రజావతిః=ప్రజాపతి, ప్రజాయేయ=ప్రజలను పుట్టించెదను, ఇతి=అని, అకామయత=కోరెను (సంకల్పించెను). సః=ఆ ప్రజాపతి, ఏతమ్=ఈ, ఊళ్యమ్=ఊళ్యాగ్నిని, అపశ్యత్=(ప్రజోత్పాదన సాధనముగా) చూచెను. తమ్=ఆ ఊళ్యాగ్నిని, సంవత్సరమ్=సంవత్సరకాలము, అబిభరుః=భరించెను. తతః వై=ఆ ఊళ్యాగ్ని ధారణమువలననే, సః=ఆ ప్రజాపతి, ప్రాజాయత=ప్రజల నుత్పత్తి చేసెను. తస్మాత్=ఆ కారణమువలన, సంవత్సరమ్=సంవత్సరకాలము, భార్యః=ఊళ్యాగ్ని భరింపదగియున్నది. తదా=అప్పుడు, ప్రజాయతే ఏవ=నిశ్చయముగ ప్రజలను పుట్టించును.

తాత్పర్యము: ప్రజాపతి ప్రజలను సృష్టింపవలెనని అనుకొని, ఊళ్యాగ్నిని ప్రజోత్పాదన సాధనముగా దెలిసికొనెను. అప్పు డతడు ఊళ్యాగ్నిని సంవత్సరకాలము భరించెను. దానివలన నతడు ప్రజల నుత్పత్తి చేసెను. కావున ఊళ్యాగ్నిని శిక్షాపాఠముచే బంధించి యజమానుడు సంవత్సరకాలము తన కంఠమునందు ప్రతి దినము ఉపస్థాన కాలమునందు ధరించవలెను. ఆ ఊళ్యాగ్ని ధారణమువలన యజమానుడు ప్రజోత్పాదకుడగును.

11. అర్థము: "(హే ప్రజావతేః=ఓ ప్రజాపతీ!), త్వమ్=నీవు, అజనిష్ఠాః=ప్రజలను పుట్టించితివి. వయమ్=మేము, ప్రజాయామహై=ప్రజలను పుట్టించుదుము", ఇతి=అని, వసవః=వసుదేవతలు, తమ్=ఆ ప్రజాపతిని గూర్చి, ప్రాబ్రువన్=స్పష్టముగ పలికిరి. (తదా=అప్పుడు, సః=ఆ ప్రజాపతి), తమ్=ఆ ఊళ్యాగ్నిని, వసుభ్యుః=వసువులకొఱకు, ప్రాయచ్ఛత్=ఇచ్చెను. తమ్=ఆ ఊళ్యాగ్నిని, త్రీణి అహాని=మూఁడు దినములు, అబిభరుః=వసువులు భరించిరి. తేన=ఆ ఊళ్యాగ్ని ధారణముచేత, త్రీణి శతాని త్రయస్త్రింశతం చ=మూఁడువందల ముప్పది ముగ్గురు ప్రజలను, అసృజన్త=పుట్టించిరి. తస్మాత్=ఆ కారణమువలన, (సః=ఆ ఊళ్యాగ్ని) త్ర్యహమ్=మూఁడు దినములు, భార్యుః=భరించఁదగినవాఁడు. ప్రజాయతే ఏవ=మూఁడు దినములు ఊళ్యాగ్నిని ధరించిన యజమానుఁడు నిశ్చయముగ ప్రజలను పుట్టించుచున్నాఁడు.

తాన్=ఆ వసువులను గూర్చి, రుద్రాః=రుద్రులు, ప్రాబ్రువన్=గట్టిగ పలికిరి. "యూయమ్=మీరు, అజనిధ్వమ్=ప్రజలను పుట్టించితిరి. వయమ్=మేము, ప్రజాయామహై=ప్రజలను పుట్టింతుము, ఇతి=అని. వసవుః=వసువులు, తమ్=ఆ ఊళ్యాగ్నిని, రుద్రేభ్యుః=రుద్రులకొఱకు, ప్రాయచ్ఛన్=ఇచ్చిరి. తమ్=ఆ ఊళ్యాగ్నిని, షట్ అహాని=ఆఱు దినములు, అబిభరుః=భరించిరి. తేన=ఆ ధారణముచేత, త్రీణి శతాని త్రయస్త్రింశతం చ=మూఁడు వందల ముప్పదిముగ్గురు ప్రజలను, అసృజన్త=పుట్టించిరి. తస్మాత్=ఆ కారణమువలన, షడహమ్=ఆఱు దినములు, (సుః=ఆ ఊళ్యాగ్ని) భార్యుః=భరించఁదగినవాఁడు. ప్రజాయతే=ఆఱు దినములు ఊళ్యాగ్నిని ధరించిన యజమానుఁడు నిశ్చయముగ ప్రజలను పుట్టించుచున్నాఁడు.

తాన్=ఆ రుద్రులను గూర్చి, ఆదిత్యాః=ఆదిత్యులు, ప్రాబ్రువన్=గట్టిగ పలికిరి. "యూయమ్=మీరు, అజనిధ్వమ్=ప్రజలను పుట్టించితిరి. వయమ్=మేము, ప్రజాయామహై=ప్రజలను పుట్టించుదుము, ఇతి=అని" రుద్రాః=రుద్రులు, తమ్=ఆ ఊళ్యాగ్నిని, ఆదిత్యేభ్యుః=ఆదిత్యులకొఱకు, ప్రాయచ్ఛన్=ఇచ్చిరి. తమ్=ఆ ఊళ్యాగ్నిని, ద్వాదశ అహాని=పండ్రెండు దినములు, అబిభరుః=భరించిరి. తేన=ఆ ధారణముచేత, త్రీణి శతాని త్రయస్త్రింశతం చ=మూఁడు వందల ముప్పదిముగ్గురు ప్రజలను, అసృజన్త=పుట్టించిరి. తస్మాత్=ఆ కారణమువలన, ద్వాదశాహమ్=పండ్రెండు దినములు, భార్యుః=ఊళ్యాగ్ని భరించఁదగినవాఁడు. ప్రజాయతే ఏవ=పండ్రెండు దినములు ఊళ్యాగ్నిని భరించిన యజమానుఁడు నిశ్చయముగ ప్రజలను పుట్టించుచున్నాఁడు.

తాత్పర్యము: చయనకర్త ఊళ్యాగ్నిని మూఁడు దినములు భరించవలెననియు, ఆఱు దినములు భరించవలెననియు, పండ్రెండు దినములు భరించవలెననియు మూఁడు పక్షములు కలవు. ఆ మూఁడుపక్షములు సోదాహరణముగ నిచట చెప్పఁబడుచున్నవి. 1"ఓ ప్రజాపతీ! నీవు ప్రజలను పుట్టించితివి. మేము కూడ ప్రజలను

పుట్టించుదుము", అని వసువులు ప్రజాపతితో వల్లికిరి. ప్రజాపతి యా వసువులకు ఉఖ్యాగ్ని నొసఁగెను. వసువు లా యుఖ్యాగ్నిని మూఁడు దినములు భరించి మూఁడువందల ముప్పది ముగ్గురు ప్రజలను పుట్టించిరి. కావున మూఁడు దినములు ఉఖ్యాగ్నిని భరించిన చయనకర్త నిశ్చయముగ ప్రజోత్పాదకుఁ డగును. ఇది యొకపక్షము. [2]అప్పుడు రుద్రులు "ఓ వసువులారా! మీరు ప్రజలను పుట్టించితిరి. మేము కూడ ప్రజలను పుట్టించెదము" అని వసువులతో పలికిరి. అప్పుడు వసువులు ఉఖ్యాగ్నిని రుద్రుల కొసఁగిరి. రుద్రు లా యుఖ్యాగ్నిని ఆఱు దినములు భరించి మూఁడు వందల ముప్పదిముగ్గురు ప్రజలను పుట్టించిరి. కావున ఉఖ్యా గ్నిని ఆఱు దినములు భరించవలెను. ఆ విధముగ ఆఱు దినములు ఉఖ్యాగ్నిని భరించిన చయనకర్త నిశ్చ యముగ ప్రజోత్పాదకుఁ డగును. ఇది యింకొక పక్షము. [3]ఆదిత్యులు రుద్రులతో "మీరు ప్రజలను పుట్టించి తిరి. మేము కూడ పుట్టించెదము" అని పలికిరి. అప్పుడు రుద్రు లాదిత్యులకు ఉఖ్యాగ్ని నిచ్చిరి. ఆదిత్యు లా యుఖ్యాగ్నిని పండ్రెండు దినములు భరించి మూఁడు వందల ముప్పది ముగ్గురు ప్రజలను పుట్టించిరి. కావున ఉఖ్యాగ్నిని చయనకర్త పండ్రెండు దినములు భరించవలెను. అతఁడు నిశ్చయముగ ప్రజోత్పాదకుఁ డగును. ఇది మఱియొక పక్షము. చయనకర్త ఉఖ్యాగ్నిని భరించు విషయమున ఇచట మూఁడు పక్షములు సోదాహరణముగ చెప్పఁబడినవి. దేవతలలో అష్ట వసువులు ఏకాదశ రుద్రులు ద్వాదశాదిత్యులు అని మూఁడు తెగలు కలవు.

12. అర్థము: తే–ఆ వసు రుద్రాదిత్య దేవతలు, తేన వై –ఆ యుఖ్యాగ్ని ధారణముచేతనే, ఉఖాం సహస్రతమీమ్–ఉఖ్యాగ్ని కాధారమైన ఉఖాపాత్రమును సహస్ర ప్రజోత్పాదక మగునట్లు, సహస్రమ్=వేయిమంది ప్రజలను, అసృ జన్త–పుట్టించిరి.

తాత్పర్యము: పూర్వోక్త మయిన పక్షత్రయార్థవాదములను సమూహాకారముగ నిచట శ్రుతి ముగించుచున్నది. ఆ వసు రుద్రాదిత్య దేవత లందఱు కలసి సామూహికముగ ఒక్కఁడు తక్కువగ వేయిమంది ప్రజలను పుట్టించిరి. దాని చేతనే ఉఖ్యాగ్ని కాధారమైన ఉఖాపాత్రము సహస్రతమి యైనది. అనఁగా సహస్ర ప్రజోత్పాదన హేతు వైనది.

13. అర్థము: యః–ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ పూర్వోక్తవిధముగ, ఉఖ్యమ్–ఉఖ్యాగ్నిని, సాహస్రమ్–సహస్రప్రజో త్పాదన హేతువుగ, వేద–తెలిసికొనుచున్నాఁడో, సః–ఆ పురుషుఁడు, సహస్రం వశాన్–వేయి వశువులను, ప్రాపోన్తి–పొందుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వము చెప్పఁబడిన విధముగ ఉఖ్యాగ్నిని సహస్ర ప్రజోత్పాదన హేతువుగ తెలిసికొనిన పురుషుఁడు సహస్ర వశువులను పొందును. ఇచట వేదనము ప్రశంసింపఁబడినది.

ద్వితీయానువాకము సమాప్తము.

———

## అథ పఞ్చమకాణ్డే పఞ్చమ ప్రపాఠకే తృతీయోఽనువాకః।

మూలము: [1]యజుషా వా ఏషా క్రియతే యజుషా పచ్యతే యజుషా వి ముచ్యతే యదుఖా సా వా ఏషైతర్హి యాతయామ్ని సా న పునః ప్రయుజ్యేత్యాహురగ్నే యుక్ష్వా హి యే తవ యుక్ష్వా హి దేవహూతమాగ్ం ఇత్యుఖాయాం జుహోతి తేనైవైనాం పునః ప్ర యుఙ్క్తే తేనా యాతయామ్ని [2]యో వా అగ్నిం యోగ అగతే యునక్తి యుఙ్క్తే యుఞ్జానేష్వగ్నే (౧) యుక్ష్వా హి యే తవ యుక్ష్వా హి దేవహూతమాగ్ం ఇత్యాహైష వా అగ్నేర్యోగస్తేనైవైనం యునక్తి యుఙ్క్తే యుఞ్జానేషు [3]బ్రహ్మవాదినో వదన్తి న్యఞ్జగ్నిశ్చేతవ్యాఽ ఉత్తానాఽ ఇతి వయసాం వా ఏష ప్రతిమయా చీయతే యదగ్నిర్న్యఞ్చం చినుయా త్ప్రస్థిత ఏన మాహుతయ ఋచ్ఛేయు ర్యదుత్తానం న పతితుగ్ం శక్నుయా దసువర్గ్యోఽస్య స్యాత్ప్రాచీన ముత్తానమ్ (౨) పురుషశీర్షముప దధాతి ముఖత ఏవైన మాహుతయ ఋచ్ఛన్తి నోత్తానం చినుతే సువర్గ్యోఽస్య భవతి [4]సౌర్యా జుహోతి చక్షురేవాస్మిన్ప్రతి దధాతి [5]ద్విర్జుహోతి ద్వే హి చక్షుషీ [6]సమాన్యా జుహోతి సమానగ్ం హి చక్షుః సమృద్ధ్యై [7]దేవాసురాః సంయత్తా ఆసన్తే వామం వసు సం న్యదధత తద్దేవా వామభృతాఽవృఞ్జత తద్వామభృతో వామభృత్త్వం యద్వామభృతం ముపదధాతి వామమేవ తయా వసు యజమానో భ్రాతృవ్యస్య వృఙ్క్తే [8]హిరణ్మూర్ధ్నీ భవతి జ్యోతిరైవ హిరణ్యం జ్యోతిర్వామం జ్యోతిషైవాస్య జ్యోతిర్వామం

వ్యత్యే॑ద్వ్యయజుర్భవతి ప్రతిష్ఠిత్యై (3)॥

(యుఙ్జానేష్వగ్నే ప్రాచీన ముత్తానం వామభృతం చతుర్విగ్ంశతిశ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం వళ్చమాష్టకే వళ్చమ ప్రపాఠకే తృతీయోఽనువాకః॥3॥

## వేదార్థదీపిక

అవతారిక: చయననిధి, తత్పంము, ఉఖ్యాగ్నిధారణము అను మూఁడంశములు ద్వితీయానువాకమునందు చెప్పఁబడినవి. ఈ తృతీయానువాకమునందు ఉఖా హోమాధికము చెప్పఁబడుచున్నది.

1. అర్థము: ఉఖా యత్=ఉఖ యనునది యేది కలదో, ఏషా=ఇది, యజుషా వై=మంత్రము చేతనే, క్రియతే=చేయఁబడుచున్నది. యజుషా=మంత్రముచే, పచ్యతే=పక్వము చేయఁబడుచున్నది. (కాల్చఁబడుచున్నదని భావము.) యజుషా=మంత్రముచేత, విముచ్యతే=(శిక్యపాశమునుండి) విడువఁబడుచున్నది. సా ఏషా=ఆ యీ ఉఖ, ఏతర్హి=ఈ సమయమునందు, యాతయామ్ని వై=సారము పోయినదియే. సా=ఆ ఉఖ, పునః=మఱల, న ప్రయుజ్యా=ప్రయోగింప నర్హము కాదు, ఇతి=అని, అహుః=అభిజ్ఞులు చెప్పుచున్నారు. "అగ్నే యుక్ష్వా హి యే తవ యుక్ష్వా హి దేవహూతమాన్" ఇతి=అగ్నే యుక్ష్వా హి" ఇత్యాది మంత్ర ద్వయముచేత, ఉఖాయామ్=ఉఖయందు, జుహోతి=హోమము చేయవలెను. తేనైవ=ఆ హోమముచేతనే. ఏనామ్=ఈ యుఖను, పునః=మఱల, ప్రయుజ్యై=ప్రయోగయోగ్యముగాఁ జేయుచున్నాఁడు. తేన=ఆ హోమముచేత, అయాతయామ్ని=సారము పోయినది కాదు.

తాత్పర్యము: ఉఖ యనఁగా మట్టితోఁ జేయఁబడి కాల్చఁబడిన పాత్ర విశేషము. ఈ ఉఖాపాత్రము అగ్ని నుంచుట కాధార మైనది. ఈ పాత్రమును "వసవస్త్వా కృణ్వన్తు" అను మంత్రము పఠించుచు చేయఁబడినది. "ధిష ణాస్త్వా" అను మంత్రమును పఠించుచు కాల్చఁబడినది. "మాతేవ పుత్రమ్" ఇత్యాది మంత్రముమ పఠించుచు శిక్యపాశమునుండి విడువఁబడినది. ఇట్టి యుఖాపాత్ర మనేక పర్యాయములు మంత్రములచే అనుష్ఠింపఁబడియుండుటచే సారము పోయినదగుటవలన ప్రయోగించుట కర్హము కాదని యభిజ్ఞులు చెప్పుచున్నారు. కావున మఱల సారము కలదిగాఁ జేయుటకై ఉఖయందు "అగ్నే యుక్ష్వా హి యే తవ యుక్ష్వా హి దేవ హూతమాన్" అను రెండు ఋక్కులను పఠించుచు హోమము చేయవలెను. ఆ హోమముచేతనే హోమకర్త యీ ఉఖను మఱల ప్రయోగ యోగ్యముగాఁ జేసినవాఁడగుచున్నాఁడు. ఆ హోమముచే ఉఖ సారము పోయినది కాదు. "అగ్నే యుక్ష్వా హి" ఇత్యాదికములైన రెండు ఋక్కులు "ధ్రువాఽసి" త్యాద్యను వాకమునందు ఆమ్నాతము లైనవి. అవి యచటనే వ్యాఖ్యాతము లైనవి.

2. అర్థము: యఃఏ యజమానుఁడు, యోగే యోగేతే=యోగకాలము సంప్రాప్తము కాఁగా, (అప్రమత్తఃజాగరూకుఁడై,) అగ్నిమ్=అగ్నిని, యునక్తి=యోజన చేయుచున్నాఁడో, (సఃఆ యజమానుఁడు) యుఙ్జానేషు=అగ్ని యోగానుష్ఠాతలయిన యజమానులయందు, యుజ్యే=అగ్నియోగానుష్ఠాత (అను వ్యవదేశమున కర్తుఁడు) అగుచున్నాఁడు. "అగ్నే యుక్ష్వా హి యే తవ యుక్ష్వా హి దేవహూతమాన్" ఇతి ఆహ=అగ్నే యుక్ష్వా హి యే తవ యుక్ష్వా హి దేవహూతమాన్" అని శ్రుతి చెప్పినది. హే అగ్నేః=ఓ యగ్నీ!,

త్వమ్=నీవు, యుక్ష్వా=యుక్తుఁడ వగుమని 'యుక్ష్వా' అను పదమున కర్థము. ఏషః వై=ఇదియే, అగ్నేః=అగ్నియొక్క, యోగః=యోగము. తేనైవ=తదుచ్చారణముచేతనే, (యజమానః=యజమానుఁడు,) ఏనమ్=ఈ యగ్నిని, యునక్తి=యోగము చేయుచున్నాఁడు. యుఞ్జానేషు=అగ్నియోగానుష్ఠాతలయిన యజమానులయందు, యుక్ష్వేత్యాహ=అగ్నియోగానుష్ఠాత యగుచున్నాఁడు.

తాత్పర్యము: యోగకాలము సంప్రాప్త మైనప్పుడు అప్రమత్తుఁడై యగ్నిని యోజన చేయు యజమానుఁడు అగ్ని యోగానుష్ఠాతలైన యజమానులలో అగ్నియోగానుష్ఠాతయని వ్యవహరింపఁబడుట కర్హుఁ డగును. "అగ్నే యుక్ష్వా హి యే తవ యుక్ష్వా హి దేవహూతమాన్" అని శ్రుతి చెప్పినది. ఇందలి 'యుక్ష్వా' అను పదమునకు 'ఓ యగ్నీ! నీవు యుక్తుఁడ వగుము' అని యర్థము. ఇదియే అగ్నియోగము. ఆ మంత్రోచ్చారణముచేతనే యజమానుఁ డీ యగ్నిని యోజన చేసినవాఁ డగును. అగ్నియోగానుష్ఠాతలైన యజమానులలో అగ్నియోగానుష్ఠాత యగును. "అగ్నే యుక్ష్వా హి" ఇత్యాది మంత్రమునందలి యుక్ష్వా అను పదముయొక్క తాత్పర్య మిచట చెప్పఁబడినది.

2. అర్థము: అగ్నిః=అగ్ని, న్యఙ్=అధోముఖుఁడుగ, చేతవ్యైఃచయనము చేయఁదగినవాఁడాఁ, ఊత్తానైఃఊర్ధ్వ ముఖుఁడుగ చయనము చేయఁదగివాఁడాఁ ఇతిఅని, బ్రహ్మవాదినఃమంత్రవేత్తలు, వదన్తి=ప్రశ్నించుచున్నారు. ఏషఃఈ యగ్ని, వయసామ్=పక్షులయొక్క, ప్రతిమయా=ఆకారముచేత, చీయతే వై=చయనము చేయఁబడుచున్నాఁడు కదాఁ! అగ్నిఃఅగ్ని, న్యక్చామ్=అధోముఖునిగ, చినుయాత్ యత్=చయనము చేయుచో, ఆహుతయఃఆహుతులు, ఏనమ్=ఈ యగ్నిని, పృష్టితఃపృష్ఠభాగమునందు, ఋచ్ఛేయుఃపొందును. ఊత్తానం యత్=ఊర్ధ్వముఖునిగ చయినము చేయుచో, (సఃవక్ష్యాకారముగనున్న యా యగ్ని, వక్షాభ్యామ్=తొక్కలచేత,) పతితుమ్=ఎగురుటకై, న శక్నుయాత్=సమర్థుఁడు కాక పోవును. (గమనాభావే=గమనము లేనిచో,) అస్య=ఈ యగ్నికి, అసువర్గ్యఃస్వర్గప్రాప్తి లేకుండుట, స్యాత్=అగును. (ఏతద్దోషద్వయ పరిహారాయ=ఈ రెండు దోషములు లేకుండుటకై,) పురుష శీర్షమ్=పురుష శిరస్సును, ప్రాచీనమ్=కేశభాగము తూర్పుదిక్కున నుండునట్లుగ, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. (తదా=అప్పుడు), ఏనమ్=ఈ యగ్నిని, ఆహుతయఃఆహుతులు, ముఖతఃఏవ=ముఖప్రదేశమునందే, ఋచ్ఛన్తి=పొందుచున్నవి. ఊత్తానమ్=ఊర్ధ్వముఖునిగ, న చినుతే=చయనము చేయుట లేదు. (కావున) అస్య=ఈ యగ్నికి, సువర్గ్యఃస్వర్గప్రాప్తి, భవతి=అగుచున్నది. ఇచట 'ఋ' అను ప్లుతము ప్రశ్నార్థకము.

తాత్పర్యము: అగ్ని నధోముఖునిగా చయనము చేయవలెనాఁ, ఊర్ధ్వముఖునిగా చయనము చేయవలెనాఁ, అని మంత్రవేత్తలు ప్రశ్నించుచున్నారు. ఈ యగ్ని పక్షులయొక్క యాకారముతో చయనము చేయఁబడుచున్నాఁడు. కావున అధోముఖునిగా చయనము చేయుచో వేల్చఁబడు నాహుతు అగ్నియొక్క వృష్ఠభాగమునందు పడును. ఊర్ధ్వముఖునిగా చయనము చేయుచో వక్ష్యాకారముగనున్న యగ్ని తొక్కలచే ఎగురుటకు సమర్థుఁడు కానేరఁడు. అప్పు డతనికి స్వర్గమును పొందుట కర్హత యుండదు. కావున ఈ దోషద్వయము లేకుండుటకై పురుష శిరస్సును కేశభాగము తూర్పుదిక్కునందును, భిన్నమైన కంఠభాగము పశ్చిమదిక్కునందును ఉండునట్లు ఊర్ధ్వముఖముగా ఉపధానము చేయవలెను. అప్పు డాహుతు అగ్నియొక్క ముఖభాగమునే పొందును. ఈ పక్షమున అగ్నిని ఊర్ధ్వముఖునిగా చయనము చేసిన ట్లగుట లేదు. కావున ఈ యగ్నికి స్వర్గప్రాప్త్యర్హత కలుగును. ఇచట పురుష శీర్షోపధానము విధింపఁబడినది. "ఆదిత్యం గర్భమ్" ఇత్యాదికము ఉపధాన మంత్రము. "మధ్యే పురుషశీర్ష ముపదధాతి" అనునది ఉపధానవిధి. అది "ఏషాం వా ఏతల్లోకానామ్" అనెడి అనువాకమునందు కలదు. ఆ విధి ననుసరించి యిచట ప్రాచీనోత్తానత్వ గుణములు విధింపఁబడినవి.

4. అర్థము: సౌర్యా=సూర్యసంబంధినియగు "చిత్రం దేవానామ్" అను ఋక్కుచేత, జుహోతి=హోమము చేయవలెను. (తేన=తన్మంత్రహోమముచేత, అయమ్=ఈ యజమానుఁడు) అస్మిన్=ఈ యుపధానము చేయఁబడిన పురుష శీర్షమునందు, చక్షురేవ=చక్షురింద్రియమునే, ప్రతిదధాతి=సంపాదింపఁజేయుచున్నాఁడు.

తాత్పర్యము: "చిత్రం దేవానా ముదగా దనీకమ్" అను ఋక్కు సూర్యదేవతాక మైనది. ఆ ఋక్కుచే హోమము చేయవలెను. సూర్యుఁడు చక్షురభిమాని దేవత కావున ఆ మంత్రమును వఠించుచు హోమము చేయుటవలన హోమకర్త ఉపధానము చేయఁబడిన పురుషశిరస్సునందు చక్షురింద్రియమునే స్థాపించినవాఁ డగును. "ఆదిత్య శ్చక్షుర్భూత్వాఽక్షిణీ ప్రావిశత్" ఆదిత్యుఁడు చక్షువై నేత్రములందు ప్రవేశించెనని ఐతరేయులు చెప్పుచున్నారు.

5. అర్థము: ద్విఃరెండు పర్యాయములు, జుహోతి=హోమము చేయవలెను. చక్షుషీ=చక్షురింద్రియగోళములు, ద్వే హి=రెండు కదా:

తాత్పర్యము: చక్షురింద్రియము ఒకటియే యైనను చక్షురింద్రియ గోళములు రెండు కావున రెండు పర్యాయములు హోమము చేయవలెను.

6. అర్థము: సమాన్యా=సమాన(ఒక) ఋక్కుచేత, జుహోతి=హోమము చేయవలెను. చక్షుఃచక్షురింద్రియము, సమానం హి=ఒకటియే కదా: సమృద్ధ్యై=ఇది సమృద్ధికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: ఋగ్వేదశంకను వారించుటకై యిచట ఏకత్వము విధింపఁబడుచున్నది. గోళభేద మున్నను చక్షురింద్రియ మొక్కటియే కావున ఒక్క ఋక్కుచేత హోమము చేయవలెను. ఇది సమృద్ధికి కారణ మగును.

7. అర్థము: దేవాసురాఃదేవతలు, అసురులు, సంయత్తాఃయుద్ధసన్నద్ధులు, ఆసన్=అయిరి. తే=ఆ దేవతలు, అసురులు, వామమ్=యోగ్యమైన, వసు=ధనమును, సంన్యదధత=ఒకానొకచోట గూఢముగ నుంచిరి. దేవాఃదేవతలు, వామభృతా=వామభృత్సంజ్ఞకమైన యిష్టక (ఉపధానము)చే, తత్=ఆ యసుర నంబంధియగు ధనమును, అవృఞ్జత=నాశనము చేసిరి. తతఃఆ కారణమువలన, వామభృతఃఃవామభృత్' అను నిష్టకకు, వామభృత్వమ్=(వామం హరతి=నాశయతి అనయా, అను వ్యుత్పత్తిచే హకారస్థానమున భకారాదేశము రాఁగా) 'వామభృత్' అను సార్థకనామము, సిధ్యతి=సిద్ధించుచున్నది. వామభృతమ్=వామభృత్సంజ్ఞకమైన యిష్టకను, ఉపదధాతి యత్=ఉపధానము చేయుచున్నచో, యజమానఃయజమానుఁడు, భ్రాతృవ్యస్య=శత్రువుయొక్క, వామం వసు=శ్రేష్ఠమైన ధనమును, తయా=ఆ యిష్టకచేత, వృఙ్క్తే ఏవ=నిశ్చయముగ నశింపఁజేయుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వము దేవతలు, అసురులు యుద్ధసన్నద్ధు లైరి. ఆ దేవతలు, అసురులు తమ శ్రేష్ఠమైన ధనమును ఒకచోట గూఢముగా నిక్షిప్తము చేసిరి. దేవతలు 'వామభృత్' అను నిష్టక నుపధానము చేసి దానిచే ఆ యసురుల ధనముమ నశింపఁజేసిరి. వామం హరతి అనయా అను వ్యుత్పత్తిచే ఆ యిష్టకకు 'వామభృత్' సంజ్ఞ సార్థకమైనది. శ్రేష్ఠమైన ధనమును నశింపఁజేయునదని వ్యుత్పత్త్యర్థము. హకారమునకు భకారాదేశము వచ్చుటచే 'వామహృత్' అనుటకు బదులుగా 'వామభృత్' అను రూప మేర్పడినది. కావున వామభృదిష్టక నుపధానము చేయుచో ఆ యజమానుఁ డా యిష్టకోపధానముచే తన శత్రువుయొక్క శ్రేష్ఠమైన ధనమును నిశ్చయముగ నశింపఁజేయుము. ఈ మంత్రము వామభృదిష్టకోపధాన విధాయకము.

8. అర్థము: హిరణ్యమూర్ధ్నఃవామభృదిష్టక హిరణ్యశకల ద్వయము శిరోభాగమున మున్నదిగా, భవతి=కావలయును. హిరణ్యమ్=బంగారము, జ్యోతిఃవై=ప్రకాశరూపము కదా: వామమ్=మణిముక్తాది ధనము, జ్యోతిఃప్రకాశరూపము. (తత్=ఆ కారణమువలన, అయమ్=ఈ యజమానుఁడు,) అస్య=ఈ శత్రువుయొక్క, జ్యోతిఃప్రకాశరూపమైన, వామమ్=మణిముక్తాది ధనమును, జ్యోతిషైవ=ప్రకాశరూపమైన వామభృదిష్టక చేతనే, వృఙ్క్తే=నశింపఁజేయుచున్నాఁడు.

తాత్పర్యము: ఉపధానము చేయఁబడునట్టి వామభృదిష్టకయొక్క మూర్ధభాగమున బంగారపు ముక్కలను రెండింటి నుంచి యా యిష్టక నుపధానము చేయవలెను. హిరణ్యము ప్రకాశరూపము కదా! మణిముక్తాది ధనము ప్రకాశ రూపము. కావున ఇష్టక హిరణ్యశకల ద్వయమును శిరోభాగమున కలిగియుండుటచే, యజమానుఁడు శత్రువులయొక్క ప్రకాశరూపమైన మణిముక్తాదికమును ప్రకాశరూపమైన యిష్టకచేతనే సశింవఁజేసినవాఁడగు చున్నాఁడు. ఇచట వామభృదిష్టకయందు హిరణ్యశకల ద్వయస్థాపనము విధింపఁబడినది.

8. అర్థము: ద్వియజుఃవామభృదిష్టక రెండు మంత్రములు కలదిగా, భవతి=కావలయును. ఇయమ్=ఇట్టి యీ యిష్టక, ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: పూర్వోక్తమైన వామభృదిష్టకను "యాస్తే అగ్నే సూర్యే రుచఃఁ" ఇత్యాదులైన రెండు మంత్రములచే నుప ధానము చేయవలెను. మంత్రద్వయముచే నుపధానము చేయుట ప్రతిష్ఠా కారణ మగును. ఇచట మంత్ర ద్వయ వినియోగము చెప్పఁబడినది.

తృతీయానువాకము సమాప్తము.

---

## అథ పఞ్చమకాణ్డే పఞ్చమ ప్రపాఠకే చతుర్థోఽనువాకః।

మూలము: [1]ఆపో వరుణస్య పత్నయ ఆసన్తా అగ్నిరభ్యధ్యాయత్తాః సమభవత్తస్య రేతః పరాపత త్తదియ మభవ ద్యద్ద్వితీయం పరావత త్తదసావభవ దియం వై విరాడసౌ స్వరాడ్యద్విరాజా వువదధాతీమే ఏవోప ధత్తే [2]యద్వా అసౌ రేతః సిఞ్చతి తదస్యాం ప్రతి తిష్ఠతి తత్ప్ర జాయతే తా ఓషధయః (౧) వీరుధో భవన్తి తా అగ్నిర్భక్షి [3]య ఏవం వేద వై ప్రవ జాయతే ఽన్నాదో భవతి [4]యో రేతస్వి స్యాత్ప్రథమాయాం తస్య చిత్యాముభే ఉప దధ్యాదిమే ఏవాస్మై సమీచీ రేతః సిఞ్చతో యః సిక్తరేతాః స్యాత్ప్రథమాయాం తస్య చిత్యామన్యాముప దధ్యాదుత్తమాయా మన్యాగ్ం రేత ఏవాస్య సిక్తమాభ్యా ముభయతః పరి గృహ్ణాతి [5]సంవత్సరం న కమ్ (౨) చన ప్రత్యవరోహేన్న హిమే కం చన ప్రత్యవరోహత స్తదేనయోర్ప్రతం [6]యో వా అపశీర్షాణమగ్నిం చినుతేఽపశీర్షాఽముష్మింల్లోకే భవతి యః సశీర్షాణం చినుతే సశీర్షాఽముష్మింల్లోకే భవతి [7]చిత్తిం జుహోమి మనసా ఘృతేన యథా దేవా ఇహాఽఽగమ న్వీతిహోత్రా ఋతావృధః సముద్రస్య వయునస్య పత్మన్జుహోమి విశ్వకర్మణే విశ్వాఽహా ఽమర్త్యగ్ం హవిరితి స్వయమాతృణ్ణా ముపధాయ జుహోతి (౩) ఏతద్వా అగ్నేః శిరః సశీర్షాణమేవాగ్నిం చినుతే [8]సశీర్షాఽముష్మింల్లోకే భవతి య ఏవం వేద [10]సువర్గాయ వా ఏష లోకాయ చీయతే యదగ్నిస్తస్య యదయథాపూర్వం క్రియతేఽసువర్గ్యమస్య తత్పువర్గ్యోఽగ్ని

[11]శృతి ముపధాయాభి మృశే[12]చ్చిత్తిమచిత్తిం చినవద్వి విద్వాన్పృష్ఠేవ వీతా వృజినా చ మర్తాన్రాయే చ నః స్వపత్యాయ దేవ దితిం చ రాస్వాదితి మురుష్యేతి [13]యథాపూర్వ మేవైనాముప ధత్తే ప్రాళ్చమేనం చినుతే సువర్గ్యోఽస్య భవతి (౪) ॥

(ఓషధయః కం జుహోతి స్వపత్యాయాష్టాదశ చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే పఞ్చమ ప్రపాఠకే చతుర్థోఽనువాకః ॥ ౪ ॥

## వేదార్థదీపిక

ఆవతాదిక: తృతీయామవాకమునందు ఉభావోమము, పురుషశీర్షోపధానము, వామదేవ్యదిష్టకోపధానము చెప్పఁబడినవి. ఈ చతుర్థానువాకమునందు రేతఃసిగాదికము (రేతస్సేచనాదికము) చెప్పఁబడుచున్నది.

1. అర్థము: ఆపః=అబ్దేవతలు, వరుణస్య=వరుణునకు, పత్నయః=భార్యలుగా, ఆసన్=ఉండిరి. తాః=ఆ యబ్దేవతలను, అగ్నిః=అగ్నిదేవుఁడు, అభ్యధ్యాయత్=ధ్యానించెను. సమభవత్=(ఆ ధ్యానమునందే) ఉండెను. తస్య=ఆ యగ్నియొక్క, రేతః=రేతస్సు, పరావతత్=క్రింద వడెను. తత్=ఆ వడిన రేతస్సు, ఇయమ్=ఈ భూమిగా, అభవత్=ఆయెను. ద్వితీయమ్=రెండవ పర్యాయము, తత్=ఆ రేతస్సు, పరావతత్=క్రింద వడెను. తత్=రెండవ పర్యాయము వడిన యా రేతస్సు, అసౌ=ద్యులోకముగా, అభవత్=ఆయెను. ఇయం వై=ఈ భూమియే, విరాట్=(వివిధ ప్రాణుల కాధారముగ ప్రకాశించునది కావున) విరాట్టు. అసౌ=ద్యులోకము, స్వరాట్=(స్వతంత్రముగ ప్రకాశించునది కావున) స్వరాట్టు. విరాజౌ=విరాజ నామకము లయిన రెండు ఇష్టకలను, ఉపదధాతి యత్=ఉపధానము చేయుచున్నచో, ఇమే ఏవ=ఈ భూలోక ద్యులోకములనే, ఉపధత్తే=ఉపధానము చేయుచున్నవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: ఉదక దేవతలు వరుణదేవునకు భార్యలుగా నుండఁగా కాముకుఁడయిన యగ్ని యా వరుణపత్నులను మనస్సుచే ధ్యానించియుండెను. ఆ ధ్యానసమయమున నతని రేతస్సు (వీర్యము) మొదటి పర్యాయము స్థలితమై క్రింద వడెను. వడిన యా రేతస్సు ఈ భూమి యయ్యెను. రెండవ పర్యాయము స్థలితమైన యా రేతస్సు ద్యులోకముగ అయినది. ఈ భూమి వివిధ ప్రాణుల కాధారముగ ప్రకాశించుటచే విరాట్టు అయినది. ద్యులోకము స్వతంత్రముగ ప్రకాశించుటచే స్వరాట్టు అయినది. విరాజ నామకము లయిన రెండు ఇష్టకల నుపధానము చేయవలెను. విరాట్శబ్దోపేతము లయిన మంత్రములచే నుపధేయములయిన యిష్టకలు విరాజ నామకము లైనవి. అట్టి విరాజేష్టకలను రెండింటి నుపధానము చేసిన యజమానుఁ డీ భూలోక ద్యులోకములనే ఉపధానము చేసినవాఁడగును. ఇచట రేతస్సేచనము, విరాజేష్టకోపధానము చెప్పఁబడినవి.

2. అర్థము: అసౌ=ద్యులోకము, యత్ రేతః వై=ఏ వృష్టిరూప రేతస్సునైతే, సిఞ్చతి=సేచనము చేయుచున్నదో, తత్=అది, అస్యామ్=ఈ భూమియందు, ప్రతిష్ఠితి=ప్రతిష్ఠిత మగుచున్నది. తత్=అది, ప్రజాయతే=ప్రకర్షముగ పుట్టుచున్నది. తాః=ఆ పుట్టినవి, ఓషధయః=ఓషధులుగాను, వీరుధః=తీఁగలుగాను, భవన్తి=అగుచున్నవి. అగ్నిః=జఠరాగ్ని, తాః=ఆ ఓషధ్యాదులను, అత్తి=తినుచున్నాఁడు.

తాత్పర్యము: ద్యులోకము సేచనము చేయుచున్న వృష్టి రూప రేతస్సు ఈ భూమియందు ప్రతిష్ఠిత మగుచు, ఓషధులు, తీఁగలు మొదలైన యనేకాకారములుగా పుట్టుచున్నది. పుట్టిన యా యోషధ్యాదులను జఠరాగ్ని రూపమున నున్న యగ్నిదేవుఁడు భక్షించుచున్నాఁడు. విరాడిష్టకోపధాన మిచట ప్రశంసింపఁబడినది.

3. అర్థము: యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ, వేద=తెలిసికొనుచున్నాఁడో, సః=అతఁడు, ప్రజాయతే ఏవ=నిశ్చయముగ ప్రకర్షముగ పుట్టుచున్నాఁడు. అన్నాదః అన్నము తినువాఁడు (అన్నసమృద్ధి కలవాఁడు), భవతి=అగుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వోక్తవిధముగ తెలిసికొనిన పురుషుఁడు ప్రకర్షముగ పుట్టి యన్నసమృద్ధి కలవాఁ డగును. ఇచట వేదనము ప్రశంసింపఁబడినది.

4. అర్థము: యః=ఏ పురుషుఁడు, రేతస్వీ=రేతస్వంతుఁడు (యువకుఁడు), స్యాత్=అగునో (సః=ఆ పురుషుఁడు,) తస్య=అతనియొక్క, ప్రథమాయామ్=మొదటిదైన, చిత్యామ్=చితియందు, ఉభే=(ద్యు భూమిరూప) విరాజేష్ట కలను రెండింటిని, ఉపదధ్యాత్=ఉపధానము చేయవలెను. ఇమే ఏవ=ఈ ద్యు భూమిరూపములైన యిష్ట కలే, అస్మై=ఈ యజమానునకై, సమీచీ=అనుకూలములై, రేతః=వర్షరూప రేతస్సును, సిఞ్చతః=సేచనము చేయుచున్నవి. యః=ఏ పురుషుఁడు, సిక్తరేతాః=సేచనము చేయఁబడిన రేతస్సు కలవాఁడు (స్థవిరుఁడు), స్యాత్=అగునో, (సః=ఆ స్థవిరుఁడు), తస్య=అతనియొక్క, ప్రథమాయాం చిత్యామ్=మొదటి చితియందు, అన్యామ్=ద్యు భూమి రూపములైన యిష్టకలలో నొకదానిని, ఉపదధ్యాత్=ఉపధానము చేయవలెను. ఉత్తమాయామ్=చివరిదైన చితియందు, అన్యామ్=ఉపధానము చేయఁబడినదానికంటె నితరమైన యిష్టకను, ఉపదధ్యాత్=ఉపధానము చేయవలెను. తదా=అప్పుడు, అస్య=ఇతనియొక్క, సిక్తం రేతః ఏవ=సేచనము చేయఁబడిన రేతస్సునే, ఆభ్యామ్=ఈ ద్యావాభూముల రూపములయిన యిష్ట కలచేత, ఉభయతః=రెండు చితులనుండి, పరిగృహ్ణాతి=పరిగ్రహించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: ఇచట అధికారి భేదముచే ఇష్టకోపధానము చెప్పఁబడుచున్నది. రేతస్వంతుఁడైన యువకుఁ డా యగ్ని యొక్క ప్రథమ చితియందు ద్యు భూమిరూపములైన రెండు ఇష్టకల నుపధానము చేయవలెను. అట్టి యా యువయజమానున కీ ద్యావాభూములు రెండును అనుకూలములై వర్షరూప రేతస్సును సేచనము చేయును. సిక్తరేతస్సు గల స్థవిర పురుషుఁ డా యగ్ని యొక్క ప్రథమ చితియందు విరాజేష్టకలలో నొకదానిని చివరి చితియందు ఇతరమైన విరాజేష్టక నుపధానము చేయవలెను. ప్రథమోత్తమ చితులయందు రెండు ఇష్టకల నుపధానము చేయఁగా నితనియొక్క స్వీయ సిక్తరేతస్సునే యీ యిష్టకలచే, రెండు చితులనుండి పరిగ్రహించిన ట్లగును.

5. అర్థము: (అగ్నిచిత్=అగ్నిచయనము చేసిన యజమానుఁడు,) సంవత్సరమ్=సంవత్సరకాలము, కం చన=ఏ యొక పురుషుని గూర్చియు, న ప్రత్యవరోహేత్=ఎదురుగా ప్రత్యుత్థానము చేయరాదు. ఇమే=ఈ ద్యు భూమి రూపములైన యిష్టకలు, కం చన=ఏ యొక పురుషుని గుఱించియు, న ప్రత్యవరోహతః=ప్రత్యుత్థానము చేయుట లేదు. తత్=ఆ యభ్యుత్థానము చేయకుండుట, ఏనయోః=ఈ యిష్టకలయొక్క, వ్రతమ్=నియమము.

తాత్పర్యము: అగ్నిచయనము చేసిన యగ్నిచిత్తు వయోవృద్ధులు గాని, విద్యావృద్ధులు గాని, యెవరు తన యొద్దకు వచ్చినను, తాను వారి కభిముఖుఁడై లేచి యుండరాదు. ఈ ద్యు భూమి రూపములైన రెండు ఇష్టకలు ఉత్కృష్ట

పురుషునిఁ గుఱించియు అభ్యుత్థానము చేయవు. ఆ యనభ్యుత్థాన మీ యిష్టకయొక్క నియమము. (అభ్యుత్థానము=అతిథి వచ్చినపుడు అతని కెదురుగాఁ దానున్నచోటుమండి లేచుట.)

6. అర్థము: యః వై=ఏ యజమానుఁడైతే, అవశీర్షాణమ్=శిరస్సుపోయిన (శిరోరహితుఁడైన), అగ్నిమ్=అగ్నిని, చినుతే=చయనము చేయుచున్నాఁడో, (సః=ఆ యజమానుఁడు,) అముష్మిన్ లోకే=స్వర్గలోకమునందు, అశీర్షా=శిరస్సులేనివాఁడుగా, భవతి=అగుచున్నాఁడు. యః=ఏ యజమానుఁడు, సశీర్షాణమ్=శిరస్సహితుఁడైన యగ్నిని, చినుతే=చయనము చేయుచున్నాఁడో, (సః=ఆ యజమానుఁడు,) అముష్మిన్ లోకే=స్వర్గలోకమునందు, సశీర్షా=శిరస్సహితుఁడు, భవతి=అగుచున్నాఁడు.

తాత్పర్యము: అగ్నిని శిరోరహితునిగా చయనము చేసిన యజమానుఁడు స్వర్గలోకమునందు శిరోరహితుఁడగును. అగ్నిని శిరస్సహితునిగా చయనము చేసిన యజమానుఁడు స్వర్గలోకమునందు శిరస్సహితుఁడుగా నుండును. ఒకానొక హోమము చేయుటకు ముందుగా నిచట తత్ప్రశంస చేయఁబడినది.

7. అర్థము: వీతిహోత్రాః=కమనీయమైన హవిస్సు కలవారును, ఋతావృధః=యజ్ఞమును వృద్ధినొందించువారునగు, దేవాః=దేవతలు, యథా=ఏ విధముగ, ఇహ=ఇచటకు, ఆగమన్=వచ్చిరో, (తథా=ఆ విధముగ, అహమ్=నేను,) మనసా=మానసికమైన భక్తిచేతను, ఘృతేన=ఆజ్యరూప ద్రవ్యముచేతను, చిత్తిం జుహోమి=దేవతలయొక్క మనస్సును అనుగ్రహించఁజేసికొమచున్నాను. (తతః=పిమ్మట), విశ్వకర్మణే=ప్రజాపతికొఱకు, విశ్వాహా=అన్ని యహస్సులందును, (విశ్వాహా=విశ్వాహేమ, ఉప్తవిభక్త్యంతము ఛాందసము.) వయునస్య=కమనీయమైన, సముద్రస్య=సముద్రమువలె మత్కృష్టమైన స్వయమాతృణ్ణ స్వరూపము యొక్క, పత్మన్=ఆహుతి యోగ్యమైన యువరిభాగమునందు, అమర్త్యమ్=వినాశరహితమైన, హవిః=హవిస్సును, జుహోమి=హోమము చేయుచున్నాను.

తాత్పర్యము: కమనీయ హవిస్సు కలవారును, యజ్ఞమును వృద్ధిచేయువారుమనగు హవిర్భాక్కులైన దేవత లీ కర్మయందు వచ్చిన విధముగ నేను మానసికమైన భక్తిచేతను, ఆజ్యరూపమైన ద్రవ్యముచేతను దేవతల యనుగ్రహమును సంపాదించుచున్నాను. పిమ్మట ప్రజాపతికొఱకు సర్వాహస్సులందును కమనీయమును, సముద్రమువలె మత్కృష్ట మైనదియునగు స్వయమాతృణ్ణ స్వరూపముయొక్క ఆహుతి యోగ్యమైన యువరిభాగమునందు వినాశ రహిత హవిస్సును హోమము చేయుచున్నాను. విధింపఁబడఁబోవు హోమమునకు మంత్ర మిచట చెప్పఁబడినది.

8. అర్థము: ఇతి="చిత్తం జుహోమి" అను పూర్వ మంత్రముచేత, స్వయమాతృణ్ణామ్=స్వయమాతృణ్ణేష్టకను, ఉపధాయ=ఉపధానము చేసి, జుహోతి=హోమము చేయవలెను. ఏతత్ వై=ఈ యాహుతి స్వరూపమే, అగ్నేః=అగ్నికి, శిరః=శిరస్థానీయము. (ఏవం కృతవాన్=ఈ విధముగ చేసిన యజమానుఁడు,) సశీర్షాణమేవ అగ్నిమ్=శిరస్సహితుఁడైన యగ్నినే, చినుతే=చయనము చేసినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: "చిత్తిం జుహోమి" అనెడి పూర్వోక్త మంత్రముచే స్వయమాతృణ్ణేష్టకోపధానము చేసిన పిమ్మట దాని యువరిభాగమునందు హోమము చేయవలెను. ఈ విధముగ హోమము చేసిన యజమానుఁడు శిరస్సహితుఁడైన యగ్నినే చయనము చేసినవాఁడగును. ఈ యాహుతియే యగ్నికి శిరస్థానీయ మైనది,

9. అర్థము: యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ పూర్వోక్త విధముగ, వేద=తెలిసికొనునో, (సః=ఆ పురుషుఁడు, సశీర్షా=శిరస్సహితుఁడు, అముష్మిన్ లోకే=స్వర్గలోకమునందు, భవతి=అగుచున్నాఁడు.

తాత్పర్యము: ఈ పూర్వోక్త విధముగ తెలిసికొనిన పురుషుఁడు స్వర్గలోకమునందు శిరస్పహితుఁడై యుండును. ఇచట వేదనము ప్రశంసింపఁబడినది.

10. అర్థము: అగ్నిః యత్–ఏ యగ్ని దేవుఁడు కలఁడో, ఏషః–ఈ యగ్ని దేవుఁడు, సువర్గాయ లోకాయ వై–స్వర్గలోకము కొఱకే, చీయతే–చయనము చేయఁబడుచున్నాఁడు. తస్య–ఆ యగ్నియొక్క, యత్–ఏ యంగము, అయథాపూర్వమ్–క్రమము ననుసరింపక, క్రియతే–అనుష్ఠింపఁబడుచున్నదో, అస్య–ఈ యగ్నియొక్క, తత్–ఆ యంగము, అసువర్గ్యమ్–స్వర్గమునకు హితము కానిది, (భవతి–అగుచున్నది). అగ్నిః–అగ్ని, సువర్గ్యః–స్వర్గమునకు హితుఁడు.

తాత్పర్యము: అగ్ని స్వర్గలోకమునకై చయనము చేయఁబడుచున్నాఁడు. అట్టి యగ్నియొక్క అంగజాతము (చీయమానాగ్ని కంగమైన కర్మసముదాయము) క్రమము నుల్లంఘించి యనుష్ఠించఁబడినచో, అగ్నియొక్క యా యంగము స్వర్గమునకు హితము కానేరదు. (స్వర్గప్రాప్తికి సాధనము కాదు). అగ్ని మాత్రము స్వర్గలోక ప్రాప్తికి హేతువు. కావున అగ్నియొక్క యంగకలాపము క్రమము నతిక్రమింపక యనుష్ఠింపవలసినది. అభిమర్శనమును విధించుటకు ముందు తత్ప్రశంస చేయఁబడినది.

11. అర్థము: ఉపధాయ–ఉపధానము చేసి, (తతః–అనంతరము,) చితిమ్–చితిని, అభిమృశేత్–అంతటను స్పృశించ వలెను.

తాత్పర్యము: ఉపధానానంతరము ఉపహితమైన యా చితిని చేతితో తాఁకవలెను.

12. అర్థము: అయమగ్నిః–ఈ యగ్ని, వృష్ణేవ–వృష్ణవదోవలక్షితములైన సర్వావయవ సదృశములైన కర్మాంగములను, ఏతా–బాగుగానున్నవానిని, వృజినా చ–స్థలితములైన వానిని, మర్తాన్–మనుష్యరూపులైన ప్రమాద బాహుళ్యము కల మమ్మును, విద్వాన్–తెలిసికొనినవాఁడై, చిత్తిమ్–మా మానసిక భక్తిని, అచిత్తిం చ–భక్తిరాహిత్యమును, వినవత్–వేఱుచేసి నిశ్చయించుఁగాక. హే దేవ!–ఓ దేవా!, నః–మాయొక్క, రాయే–ధనమునకొఱకు, స్వవత్యాయ చ–శోభన పుత్రునికొఱకును, దితిం చ–ఈయఁదగినదానిని, రాస్వ–ఇమ్ము. అదితిమురుష్య–ఇఁకముందు ఈయఁదగినది లేనిదైనను పూర్వ మిచ్చినదానిని కూడ అధికముగఁ జేయుము, ఇతి–ఈ మంత్రముచే, (చితి మభిమృశేత్–చితిని తాఁకవలెను).

తాత్పర్యము: ఈ యగ్ని సర్వావయవ సదృశములైన కర్మాంగములను బాగుగనున్నవానిని, స్థలితములైనవానిని, అనేక ప్రమాదములతోఁ గూడియుండునట్టి మనుష్యరూపులైన మమ్ముఁ గూడఁ దెలిసికొనినవాఁడై మా మానసిక భక్తిని, భక్తిరాహిత్యమును గూడ వేఱుచేసి నిశ్చయించుఁగాక. ఓ దేవా! ధనమునిమిత్తము, మంచి పుత్రునినిమిత్తమును ఈయఁదగినదాని నొసఁగుము. ఇఁకముందు ఈయఁదగినది లేకున్నను పూర్వ మిచ్చిన దానినిఁగూడ బహుళముగఁ జేయుము. ఈ మంత్రముచే పూర్వోక్తమైన యభిమర్శనము చేయవలెను.

13. అర్థము: యథాపూర్వమేవ–క్రమము నతిక్రమింపకయే, ఏనామ్–ఈ చితిని, ఉపధత్తే–ఉపధానము చేయవలెను. ఏనమ్–ఈ యగ్నిని, ప్రోఞ్ఛామ్–ప్రోజ్ఝనిగా, చినుతే–చయనము చేయవలెను. (సః–ఆ యగ్ని), అస్య–ఈ యజమానునకు, సువర్గ్యః–స్వర్గముకొఱకు హితుఁడు, భవతి–అగుచున్నాఁడు.

తాత్పర్యము: ఇచట భక్తిని, భక్తిలేకుండుటను, కర్మాంగముల సుస్థితిని స్థలనాస్థలనములను విశ్లేషించి నిశ్చయించినట్టి యగ్నిచేత వైకల్యము సరిచేయఁబడినది కావున, క్రమము నతిక్రమింపకుండ ఈ చితి నుపధానము చేయ వలెను. అగ్నిని ప్రోజ్ఝనిగా చయనము చేయవలెను. ఆ యగ్ని ఈ యజమానునియొక్క స్వర్గప్రాప్తికి హితుఁడగును. అనుష్ఠితమైన యభిమర్శన మీ మంత్రముచే ప్రశంసింపఁబడినది.

చతుర్థానువాకము సమాప్తము.

## అథ పఞ్చమకాణ్డే పఞ్చమ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః।

మూలము: [1]విశ్వకర్మా దిశాం పతిః న నః పశూన్పాతు సోఽస్మాన్పాతు తస్మై నమః ప్రజాపతీ రుద్రో వరుణోఽగ్నిర్దిశాం పతిః న నః పశూన్పాతు సోఽస్మాన్పాతు తస్మై నమ [2]ఏతా వై దేవతా ఏతేషాం పశూనా మధిపతయ స్తాభ్యో వా ఏష ఆ వృశ్చ్యతే యః పశుశీర్షాణ్యుపదధాతి హిర ణ్యేష్టకా ఉప దధాత్యేతాభ్య ఏవ దేవతాభ్యో నమస్కరోతి [3]బ్రహ్మవాదినః (౧) వదన్త్యగ్నౌ గ్రామ్యాన్పశూన్పి దధాతి శుచాఽఽరదాన్య నర్పయతి కిం తత ఉచ్ఛిగ్ంషతీతి యద్ధిరణ్యేష్టకా ఉపదధాత్యమృతం వై హిరణ్య మమృతేనైవ గ్రామ్యేభ్యః పశుభ్యో భేషజం కరోతి నైనా న్హినస్తి [4]ప్రాణో వై ప్రథమా స్వయమాతృణ్ణా వ్యానో ద్వితీయాఽపాన స్తృతీయాఽను ప్రాణ్యాత్పి థమాగ్ం స్వయమాతృణ్ణా ముపధాయ ప్రాణేనైవ ప్రాణగ్ం సమర్ధయతి వ్యానాత్ (౨) ద్వితీయాముపధాయ వ్యానేనైవ వ్యానగ్ం సమర్ధయత్యపాన్యా త్తృతీయా ముపధాయా పానేనైవాపానగ్ం సమర్ధయత్యథో ప్రాణై రేవైనగ్ం సమిన్ధే [5]భూర్భువః సువరితి స్వయమా తృణ్ణా ఉప దధాతీమే వై లోకాః స్వయమాతృణ్ణా ఏతాభిః ఖలు వై వ్యాహృతీభిః ప్రజాపతిః ప్రాజాయత యదేతాభి ర్వ్యాహృతిభిః స్వయమాతృణ్ణా ఉపదధాతీమానేవ లోకానుపధాయైషు (౩) లోకేష్వధి ప్ర జాయతే [6]ప్రాణాయ వ్యానాయాపానాయ వాచే త్వా చక్షుషే త్వా తయా దేవతయాఽఙ్గిరస్వద్ధ్రువా సీదా[7]గ్నినా వై దేవాః సువర్గం లోకమజిగాగ్ంస న్తేన

పతీతుం నాశక్నువన్త ఏతాశ్చతస్రః స్వయమాతృణ్ణా అవశ్యన్తా దిక్షూపాదధత తేన సర్వత శ్చక్షుషా సువర్గం లోకమాయన్యశ్చతస్రః స్వయమాతృణ్ణా దిక్షువదధాతి సర్వతశ్చక్షుషైవ తదగ్నినా యజమానః సువర్గం లోకమేతి (4) ॥

(బ్రహ్మవాదినో వ్యన్యాదేషు యజమానస్త్రిదీ చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే పఞ్చమ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః ॥ ౫ ॥

## వేదార్థదీపిక

అవతారికః చతుర్థానువాకమునందు రేకస్పీచమము, హోమము, అభిమర్శము చెప్పఁబడినవి. ఈ పంచమానువాకమునందు హిరణ్యేష్టకాదులు చెప్పఁబడుచున్నవి.

1. అర్థము: దిశాంపతిః=దిక్కులకు పాలకుఁడగు, యః=ఏ, విశ్వకర్మా=విశ్వకర్మ, (అస్తి=కలడో,) నః=ఆ విశ్వకర్మ నః=మాయొక్క, పశూన్=పశువులను, పాతు=రక్షించుఁగాక. సః=ఆ విశ్వకర్మ, అస్మాన్=మమ్ము, పాతు=రక్షించుఁగాక. తస్మై=ఆ విశ్వకర్మ కొఱకు, నమః=నమస్కారము. దిశాంపతిః=దిక్కులకు పాలకుఁడగు, ప్రజాపతిః=ప్రజాపతి, నః=మాయొక్క, పశూన్=పశువులను, పాతు=రక్షించుఁగాక. సః=ఆ ప్రజాపతి, అస్మాన్=మమ్ము, పాతు=రక్షించుఁగాక. తస్మై=ఆ ప్రజాపతికొఱకు, నమః=నమస్కారము. దిశాంపతిః, రుద్రః=రుద్రదేవుఁడు, నః, పశూన్, పాతు. సః=ఆ రుద్రుఁడు, అస్మాన్, పాతు. తస్మై=ఆ రుద్రుని కొఱకు, నమః, దిశాంపతిః, వరుణః నః, పశూన్, పాతు సః, అస్మాన్, పాతు. తస్మై, నమః. దిశాంపతిః, అగ్నిః=అగ్నిదేవుఁడు, నః, పశూన్, పాతు, సః, అస్మాన్, పాతు. తస్మై=ఆ యగ్నికొఱకు, నమః.

తాత్పర్యము: దిక్పాలకుఁడైన విశ్వకర్మ మా పశువులను, మమ్ము పాలించుఁగాక. ఆ విశ్వకర్మకు నమస్కారము. దిక్పాలకుఁడైన ప్రజాపతి మా పశువులను మమ్ము పాలించుఁగాక. ఆ ప్రజాపతికి నమస్కారము. దిక్పాలకుఁడైన రుద్రుఁడు మా పశువులను, మమ్ము పాలించుఁగాక. ఆ రుద్రునకు నమస్కారము. దిక్పాలకుఁడైన వరుణ దేవుఁడు మా పశువులను, మమ్ము పాలించుఁగాక. ఆ వరుణునకు నమస్కారము. దిక్పాలకుఁడైన యగ్ని మా పశువులను, మమ్ము పాలించుఁగాక. ఆ యగ్నికి నమస్కారము. ప్రజాపతిః, రుద్రః, వరుణః, అగ్నిః అను నాలుగు పదములచే నాలుగు మంత్రములు ఉత్పన్నము లైనవి. విశ్వకర్మ పద ఘటితమైన మంత్రముతో కలసి మొత్తము అయిదు మంత్రము లేర్పడినవి. ఈ యైదు మంత్రములచేత నైదు హిరణ్య నామకము లయిన యిష్టకల నుపధానము చేయవలెను. అనఁగా మొదటి నాలుగు మంత్ర ములలో ఒక్కొక్క మంత్రముచేత ఒక్కొక్క హిరణ్యేష్టకను ప్రాచ్యాదిదిక్కులు నాలుగింటి యందుమ, అయి దవ మంత్రముచే అయిదవ యిష్టకను మధ్యమందును ఉపధానము చేయవలెనని "విశ్వకర్మా దిశాంపతిరితి పఞ్చ హిరణ్యేష్టకాः ప్రతిదిశ మేకాం మధ్యే" అను శ్రౌత సూత్రము చెప్పుచున్నది. 'ప్రజాపతిః' ఇత్యాది

పదములు నాలుగింటి కనుషంగను చేయుటకై దిశాంపతిః అను పదము పునరుక్త మైనది. ఆ విధముగనే యిచట సమన్వయము చేయఁబడినది.

2. అర్థము: ఏతాః దేవతాః వై=ఈ విశ్వకర్మ ప్రజాపత్యాది దేవతలే, ఏతేషాం పశూనామ్=పురుష, అశ్వ, వృషభ, వృష్టి, బస్తము లనెడి పశువులకు, అధిపతయఃఅధిపతులు. (స్వామిభూత దేవతలు). యఃఏ యజమానుఁడు, పశుశీర్షాణి=పశుశిరస్సులను, ఉపదధాతి=ఉపధానము చేయుచున్నాఁడో, ఏషఃఈ పశుశీర్షోపధానము చేసిన యజమానుఁడు, తాభ్యఃఆవృశ్చ్యతే=ఆ విశ్వకర్మాది దేవతల కొఱకు ద్రోహము చేసినవాఁ డగుచున్నాఁడు. (తత్పరిహారాయ=ఆ దోషము పోవుటకై,) హిరణ్యేష్టకాఃహిరణ్యేష్టకలను, ఉపదధాతిఉపధానము చేయవలెను. (తేన=ఆ యుపధానముచే,) తాభ్యఃదేవతాభ్యఃఏవ=ఆ విశ్వకర్మాది దేవతలకొఱకే, నమస్కరోతి=నమస్కారము చేయవలెను.

తాత్పర్యము: "విశ్వకర్మా దిశాంపతిః" ఇత్యాది మంత్రముచే సాధ్యమైన యుపధాన మిచట విధింపఁబడుచున్నది. ఈ విశ్వకర్మాదులే యీ పురుషాశ్వర్షభవృష్టిబస్త పశువులకు స్వామిభూత దేవతలు. పశుశిరస్సుల నుపధానము చేసిన యజమానుఁడు ఆదేవతలకు ద్రోహము చేసినవాఁ డగును. కావున ఆ దోషము పోవుటకై యైదు హిరణ్యేష్టకలను "విశ్వకర్మా దిశాంపతిః" ఇత్యాది మంత్రములను పఠించుచు దిక్కులయం దుపధానము చేయవలెను. హిరణ్య శకలములే హిరణ్యేష్టకలు. ఈ హిరణ్యేష్టకోపధానముచేత యజమానుఁ డీ విశ్వకర్మాది దేవతలకే నమస్కారము చేయవలెను. కనుకనే యా మంత్రములందు "తస్మై నమఃఅని యున్నది.

3. అర్థము: (యజమానఃయజమానుఁడు,) గ్రామ్యాన్=గ్రామ్యములైన, పశూన్=పశువులను, అగ్నౌ=అగ్నియందు, ప్రదధాతి=ఉంచుచున్నాఁడు. అరణ్యాన్=ఆరణ్య పశువులను, శుచా=శోకముతో, అర్పయతి=అర్పించుచున్నాఁడు. (శోకముకలవానినిగాఁ జేయుచున్నాఁడు). తతఃఅంతకంటె, కిమ్=ఇతరమైన పశు స్వరూపమేది, ఉచ్ఛిష్టతి=మిగులుచున్నది ఇతి=అని, బ్రహ్మవాదినఃమంత్రజ్ఞులు, వదన్తి=పరస్పరము చెప్పుకొనుచున్నారు. హిరణ్యేష్టకాఃహిరణ్యేష్టకలను, ఉపదధాతి యత్=ఉపధానము చేయుచున్నచో, హిరణ్యమ్=బంగారము, అమృతంవై=అమృతస్వరూపము కదాఃతదాఅప్పుడు, అయమ్=హిరణ్యేష్ట కోపధానము చేసిన యీ యజమానుఁడు) అమృతేనైవ=అమృతముచేతనే, గ్రామ్యేభ్యఃపశుభ్యఃగ్రామ్య పశువులకొఱకు, (ఆరణ్యపశువులకు కూడ ఇది యుపలక్షణము.) భేషజమ్=వైద్యము (చికిత్స) ను, కరోతిచేయుచున్నవాఁ డగుచున్నాఁడు. ఏనాన్=ఈ పశువులను, న హినస్తి=హింసించుచున్నవాఁ డగుటలేదు.

తాత్పర్యము: యజమానుఁడు, గ్రామ్యపశువుల నగ్నియందు సమర్పించుచున్నాఁడు. ఆరణ్య పశువులను "మయుమారణ్యమను తే దిశామి" ఇత్యాది మంత్రములచే శోకమునకు గురిచేయుచున్నాఁడు. కనుక ఈ రెండువిధములయిన పశువులకంటె నితరమైన పశువు మఱియొకటి ఏమి మిగిలియున్నది? ఈ యజమాన వ్యాపారము పర్వకర్మోపద్రవకరమని బ్రహ్మవాదులు పరస్పర మనుకొనుచున్నారు. సమాధానము:-ఇది కష్టమైన వ్యాపారము కాదు. ఈ యజమానుఁడు హిరణ్యేష్టకల నుపధానము చేయుచున్నాఁడు. కావున హిరణ్య మమృత స్వరూప మగుటచే, ఆ యమృతముచేతనే గ్రామ్య పశువులకు, ఆరణ్యపశువులకుఁ గూడ చికిత్స చేసినవాఁ డగును. అందువలన ఈ యజమానుఁడు హింసాదోషమును పొందఁడు. "గ్రామ్యేభ్య" అను పదము "ఆరణ్యేభ్యఃఅను పదమున కుపలక్షణము. ఇచట మఱియొక విధముగ హిరణ్యేష్టక ప్రశంసింపఁబడినది.

4. అర్థము: ప్రథమా స్వయమాతృణ్ణా=ప్రథమ చితియం దుపధానము చేయఁబడిన స్వయమాతృణ్ణ, ప్రాణఃవై=ప్రాణ స్వరూపమే. ద్వితీయా=మధ్యమ చితియం దుపధానము చేయఁబడిన స్వయమాతృణ్ణ, వ్యానఃవ్యాన స్వరూపము. తృతీయా=తృతీయ చితియం దుపధానము చేయఁబడిన స్వయమాతృణ్ణ, అపానఃఅపాన స్వరూపము. (యజమానఃయజమానుఁడు,) ప్రథమాం స్వయమాతృణ్ణామ్=మొదటి స్వయమాతృణేష్టకను,

ఉపధాయ–(ప్రథమ చితియందు) ఉపధానము చేసి, అను ప్రాణ్యాత్–ఉచ్ఛ్వాసమును చేయవలెను. (తదా–అప్పుడు) ప్రాణేనైవ–స్వీయ ప్రాణముచేతనే, ప్రాణమ్–ప్రాణ స్వరూప స్వయమాతృణ్ణను, సమర్ధయతి–సమృద్ధముగాఁ జేసిన వాఁడగుచున్నాఁడు. ద్వితీయామ్–రెండవ స్వయమాతృణ్ణము, ఉపధాయ–(మధ్యమ చితియందు) ఉపధానము చేసి, వ్యన్యాత్–ప్రాణాపాన స్తంభనము చేయవలెను. (తదా–అప్పుడు,) వ్యానేనైవ–స్వీయ వ్యానవాయువుచేతనే, వ్యానమ్–వ్యానస్వరూప స్వయమాతృణ్ణను, సమర్ధయతి–సమృద్ధముగఁజేసినవాఁ డగుచున్నాఁడు. తృతీయామ్–మూఁడవ స్వయమాతృణ్ణను, ఉపధాయ–ఉపధానము చేసి, అపాన్యాత్–నిశ్వాసమును చేయవలెను. (తదా–అప్పుడు,) అపానేనైవ–స్వీయాపానము చేతనే, అపానమ్–అపానరూప స్వయమాతృణ్ణను, సమర్ధయతి–సమృద్ధముగఁజేసిన వాఁడగుచున్నాఁడు. అథో–మఱియు, ప్రాణైరేవ–ప్రాణవాయువులచేతనే, ఏనమ్–ఈ యగ్నిని, సమిన్ధే–ప్రదీపింపఁజేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: ప్రథమ మధ్యమ తృతీయ చితులందలి మూఁడు స్వయమాతృణ్ణిష్టకలు ప్రాగ్వృత్తి మధ్యవృత్తి వశ్చాద్వృత్తిత్వ సామ్యమువలన వరుసగా ప్రాణ వ్యానాపాన స్వరూపములు కావున, యజమానుఁడు ప్రథమచితియందు స్వయమాతృణ్ణ నుపధానము చేసి ఉచ్ఛ్వాసమును చేయవలెను. మధ్యమ చితియందు స్వయమాతృణ్ణ నుపధానము చేసి ప్రాణాపాన స్తంభనము చేయవలెను. ఉత్తమ (మూఁడవ) చితియందు స్వయమాతృణ్ణ నుపధానము చేసి నిశ్వసించవలెను. ఇట్లు చేయఁగా యజమానుఁడు స్వీయ ప్రాణాదులచేతనే ప్రాణాది స్వరూప స్వయమాతృణ్ణలను సమృద్ధములుగఁజేసినవాఁ డగుము. మఱియు ప్రాణవాయువులచేతనే యీ యగ్నిని ప్రదీపింపఁ జేసినవాఁ డగును. ఇచట మూఁడు స్వయమాతృణ్ణలకు ఉపధానానంతరము ప్రాణనాదికము (ఉచ్ఛ్వాస, ప్రాణాపాన స్తంభన, నిశ్వాస రూపము) విధింపఁబడినది.

శ్రీ. అర్థము: భూః భువః సువః ఇతి–"భూః భువః, సువః" అను వ్యాహృతులతో, స్వయమాతృణ్ణాఃస్వయమాతృణ్ణలను, ఉపదధాతి–ఉపధానము చేయవలెను. స్వయమాతృణ్ణాఃస్వయమాతృణ్ణలు, ఇమే లోకాః వై–ఈ భూరాది లోక స్వరూపములే, ప్రజాపతిఃప్రజాపతి, ఏతాభిఃవ్యాహృతీభిః వై–ఈ భూరాది వ్యాహృతులచేతనే, ప్రాజాయత ఖలు–ప్రజోత్పత్తిని చేసెనఁట ఏతాభిః వ్యాహృతీభిఃఈ భూరాది వ్యాహృతులచే, (యజమానఃయజమానుఁడు,) ఉపదధాతి యత్–ఉపధానము చేయుచున్నచో, ఇమాన్ లోకానేవఈ లోకములనే, ఉపధాయ–ఉపధానము చేసి, ఏషు లోకేషు అధిఈ లోకములందు ఆశ్రయించి, ప్రజాయతే–పుట్టుచున్నాఁడు.

తాత్పర్యము: "భూః భువః సువః" అను వ్యాహృతుల నుచ్చరించుచు పూర్వ మంత్రోక్తములైన స్వయమాతృణ్ణల నుపధానము చేయవలెను. స్వయమాతృణ్ణలీ భూరాదిలోక స్వరూపములే. పూర్వము ప్రజాపతి యీ వ్యాహృతుల చేతనే ప్రజోత్పత్తిని చేసినాడఁట! కావున ఈ వ్యాహృతుల నుచ్చరించుచు యజమానుఁడు స్వయమాతృణ్ణల నుపధానము చేయుచో నతఁ డీలోకములనే యుపధానము చేసి యీ లోకములఁదు పుట్టుము. ఇచట స్వయమాతృణ్ణాత్రయముయొక్క యుపధానమునందు "భూర్భువః సువః" అను వ్యాహృతులను క్రమముగా వినియోగము చేయవలెనని చెప్పఁబడినది.

శ్రీ. అర్థము: (హే పూర్వదిగ్వృత్తి స్వయమాతృణ్ణేఃతూర్పుదిక్కునందున్నట్టి ఓ స్వయమాతృణ్ణాఃస్వయమాతృణ్ణలారా!) ప్రాణాయ–ప్రాణవృత్తి సిద్ధించుటకై, త్వా–నిన్ను, ఉపదధామి–ఉపధానము చేయుచున్నాను. చక్షుషేదృష్టి(సిద్ధించుట) కొఱకు, త్వా–నిన్ను ఉపదధామి–ఉపధానము చేయుచున్నాను. తయా దేవతయా–నీకు స్వామినియైన యా దేవతచే, అనుగృహీతా–అనుగ్రహింపఁబడినదానవై, అఙ్గిరస్వత్–మహర్షులచే ఉపహితమై స్థిరముగనున్న విధముగ, ధ్రువా సతీస్థిరమైనదాన వగుచు, సీద–(ఇచట) కూర్చుండుము. వ్యానాయ–వ్యానవృత్తి సిద్ధించుటకై, అపానాయ–అపానవృత్తి సిద్ధించుటకై, వాచే–వాగ్వృత్తి సిద్ధించుటకై–అని వ్యానాది

పదముల కర్థము. ఇచట ప్రాణాది పదములు నాలుగు నాలుగు మంత్రములకు ప్రతీకములు. ప్రతిమంత్ర ములోను 'చక్షుషే, త్వా' అను పదములను సమన్వయము చేయవలెను. అనఁగా-'వ్యానాయ, త్వా, ఉప దధామి, చక్షుషే, త్వా, ఉపదధామి. తయా, దేవతయా, అనుగృహీతా, అఙ్గిరస్వత్, ధ్రువా పతీ, సీద' అని అపానాయ, వాచే, అను మంత్రములకు కూడ సమన్వయము చేయవలెను. అర్థమును 'ప్రాణాయ' అను మంత్రమునకు చెప్పిన విధముగనే గ్రహించవలెను.

తాత్పర్యము: పూర్వాది దిక్కులం దున్నట్టి స్వయమాతృణ్ణేష్టకలారాఁ ప్రాణాదివృత్తి సిద్ధించుటకును, దృష్టి సిద్ధించుటకును మిమ్ము ఉపధానము చేయుచున్నాము. మీకు స్వామిభూత దేవత యేది కలదో, యా దేవతనే అమగ్రహిం పఁబడినవారై అంగిరసుల (మహర్షుల)చే ఉపహితలై స్థిరముగ నున్నవిధముగ మీరు సుస్థిరులై యిచట కూర్చుండుఁడు. నాలుగు స్వయమాతృణ్ణలను సమష్టిగ సంబోధించి తాత్పర్యము వ్రాయఁబడినది. ఇచట "ప్రాణాయే"త్యాది మంత్రములకు నాల్గింటికి ఉత్పాదనము చేయఁబడినది.

7. అర్థము: దేవాఃఁదేవతలు, అగ్నినా-అగ్నిచేత, సువర్గంలోకమ్-స్వర్గలోకమును, అజిగాంసన్ వై-పొందనివ్ళ యించిరఁటఁ, తేన-ఆ యగ్నిచేత, పతితుమ్-స్వర్గమును పొందుటకు, నాశక్నువన్-సమర్థులు కాలేక పోయిరి. తే-ఆ దేవతలు, చతస్రఃఁ స్వయమాతృణ్ణాఃఁనాలుగు స్వయమాతృణ్ణలను, అవశ్యన్=(స్వర్గ ప్రాప్తి సాధనములుగా) చూచిరి. తాఃఁఆ నాలుగు స్వయమాతృణ్ణలను, దిక్షు-దిక్కులందు, ఉపాదధత-ఉపధానము చేసిరి. తేన-ఆ, పర్వతఃఁ చక్షుషా-పర్వ దిగవగతమైన చక్షుస్సుచేత, సువర్గం లోకమ్-స్వర్గ లోకమును, ఆయన్-పొందిరి. చతస్రఃఁ స్వయమాతృణ్ణాఃఁనాలుగు స్వయమాతృణ్ణలను, దిక్షు-దిక్కులందు ఉపదధాతి యత్-ఉపధానము చేయుచున్నచో, పర్వతఃఁ చక్షుషా-సర్వదిగవగతమైన చక్షుర్యుక్తమైన, తద గ్నినైవ-ఆ యగ్నిచేతనే, యజమానఃఁయజమానుఁడు, సువర్గం లోకమ్-స్వర్గలోకమును, ఏతి-పొందు చున్నాఁడు.

తాత్పర్యము: పూర్వ మొకప్పుడు దేవతలు చీయమానాగ్నిని సాధనముగాఁ జేసికొని స్వర్గలోకమును పొందవలెనని తలఁచిరి. కాని ఆ యగ్నిసాధనముచే స్వర్గమును పొందలేకపోయిరి. కావున శక్తిసాధనముగా స్వయమాతృణ్ణలను నిశ్చయించి నాలుగు స్వయమాతృణ్ణలను నాలుగు దిక్కులం దుపధానము చేసి అక్కడ ఉన్నటువంటి సర్వదిగవగతమైన చక్షుస్సుచే స్వర్గమును పొందిరి. (అందుకనియే ఉపధాన మంత్రములందు 'ప్రాణాయ' 'వ్యానాయ' ఇత్యాది వాక్యము లన్నిటియందును 'చక్షుషే త్వా' అను పదము సమషంజనము చేయఁబడినవి. నాలుగు స్వయమాతృణ్ణలను దిక్కులం దుపధానము చేయవలెను. ఆ యుపధానము చేసిన యజమానుఁడు సర్వ దిగవగత చక్షుర్యుక్తమైన యా యగ్నిచేతనే స్వర్గలోకమును పొందును. పూర్వోక్త మంత్ర సాధ్యమైన యుపధాన మిచట విధింపఁబడినది.

పంచమానువాకము సమాప్తము.

అథ పఞ్చమకాణ్డే పఞ్చమ ప్రపాఠకే షష్ఠోఽనువాకః।

మూలము: [1]అగ్న ఆ యాహి వీతయ ఇత్యాహాహ్వత్తైవైనమగ్నిం దూతం వృణీమహ ఇత్యాహ హూత్వైవైనం వృణీతేఽగ్నినాఽగ్నిః సమిధ్యత ఇత్యాహ సమిద్ధ ఏవైనమగ్న ర్వ్యథ్సాదీ జజ్ఞన దిత్యాహ సమిద్ధ ఏవాస్మిన్నిన్ద్రియం దధాత్యగ్నేః స్తోమం మనామహ ఇత్యాహ మనుత ఏవైన [2]మేతాని వా అహ్నాగ్ం రూపాణి (౧) అన్వహమేవైవం చినుతేఽవాహ్నాగ్ం రూపాణి రున్ధే [3]బ్రహ్మవాదినో వదన్తి కస్మాత్సత్యాద్యాతయామ్నీరన్యా ఇష్టకా అయాతయామ్నీ లోకం పృణతైత్యన్దగ్నీ హి బార్హస్పత్యేతి బ్రూయాదిన్ద్రాగ్నీ చ హి దేవానాం బృహస్పతిశ్చాయాతయామానోఽనుచరవతీ భవత్యజామిత్వాయా[4]నుష్టుభాఽనుచరత్యాత్మా వై లోకంపృణా ప్రాణో ఽనుష్టుప్తస్మాత్ప్రాణిః సర్వాణ్యఙ్గాన్యనుచరతి [5]తా అస్య సూదదోహసః (౨) ఇత్యాహ తస్మాత్పరుషిపరుషి రసః [6]సోమగ్ం శ్రీణన్తి పృశ్నయ ఇత్యాహాన్నం వై పృశ్నయోన్నమేవావరున్ధేఽర్కో వా అగ్నిరర్కోఽన్న మన్నమేవావరున్ధే [7]జన్మన్దేవానాం విశస్త్రిష్వా రోచనే దివ ఇత్యాహేమానేవాస్మై లోకాన్త్సోతిష్మతః కరోతి [8]యో వా ఇష్టకానాం ప్రతిష్ఠాం వేద ప్రత్యేవ తిష్ఠతి తయా దేవతయాఽఙ్గిరస్వద్ధ్రువా సీదేత్యాహైషా వా ఇష్టకానాం ప్రతిష్ఠా య ఏవం వేద ప్రత్యేవ తిష్ఠతి (౩)॥ ం

(రూపాణి సూదదోహసస్తయా షోడశ చ)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే పఞ్చమ ప్రపాఠకే షష్ఠోఽనువాకః॥౬॥

## వేదార్థదీపిక

**అవతారిక:** పంచమానువాకమునందు హిరణ్య స్వయమాతృణ్ణేష్టక లభిహితము లైనవి. ఈ షష్ఠానువాకమునందు పంచాహస్సుల రూపాదులు చెప్పఁబడుచున్నవి.

1. **అర్థము:** "అగ్న ఆయాహి వీతయే" ఇతి ఆహ-హోతృకాండమునందలి "ప్ర వో వాజా" అనెడి అనువాకమునందు "అగ్న ఆయాహి వీతయే" అని శ్రుతి చెప్పినది. ('ఆయాహి' అను పదముచే) ఏనమ్=ఈ యగ్నిని గూర్చి, ఆహ్వాలైన-ఆహ్వానమే, ప్రతీయతే=ప్రతీయమాన మగుచున్నది. "అగ్నిం దూతం వృణీమహే" ఇతి ఆహ-"ప్ర వో వాజా" అను అనువాకమునందే "అగ్నిం దూతం వృణీమహే" అని శ్రుతి చెప్పినది. (ఈ మంత్రమునందు 'వృణీమహే' అను పదమువలన) ఏనమ్-ఈ యగ్నిని, హూత్వైవ-ఆహ్వానించియే, వృణీతే-వరించుచున్నాము అని ప్రతీయమాన మగుచున్నది. "అగ్నినాఽగ్నిః సమిధ్యతే" ఇతి, ఆహ-"యస్త్వా హృదా" అనెడి అనువాకమునందు, "అగ్నినాఽగ్నిః సమిధ్యతే" అని శ్రుతి చెప్పినది. (ఈ మంత్రమునందు సమిధ్యతే అని యుండుటవలన,) ఏనమ్-ఈ యగ్నిని, సమిద్ధే ఏవ-ప్రజ్వలింపఁజేయుచున్నానియే అర్థము ప్రతీయమాన మగుచున్నది. "అగ్నిర్వృత్రాణి జఙ్ఘనత్" ఇతి, ఆహ-" అగ్నిర్వృత్రాణి జఙ్ఘనత్" అని శ్రుతి (చతుర్థకాండస్థ తృతీయ ప్రపాఠకాంత్యానువాకమునందు) చెప్పెను. సమిద్ధః ఏవ-ప్రజ్వలింపఁజేయఁబడినవాఁడగుచునే యగ్ని, అస్మిన్-ఈ యజమానునియందు, ఇన్ద్రియం దధాతి-సామర్థ్యము నుంచుచున్నాఁడు అను నర్థము శత్రువధోక్తివలన ప్రతీయమాన మగుచున్నది. "అగ్నేః స్తోమం మనామహే" ఇతి ఆహ-'అగ్నియొక్క స్తోమమును (ప్రార్థనను) మననము చేయుచున్నాము అని వేదము (శాఖాంతరము) చెప్పినది. (దీనివలన) ఏనమ్-ఈ యగ్నిని (యజమానఃయజమానుఁడు,) మనుతే ఏవ-'నిశ్చయముగ మననము చేయుచున్నాఁడు' అను నర్థము ప్రతీయమాన మగుచున్నది.

**తాత్పర్యము:** [1]"అగ్న ఆయాహి వీతయే", [2]"అగ్నిం దూతం వృణీమహే", [3]"అగ్నినాఽగ్నిః సమిధ్యతే", [4]"అగ్నిర్వృత్రాణి జఙ్ఘనత్", [5]"అగ్నేః స్తోమం మనామహే" ఈ యైదు మంత్రములు అయిదు అహస్సులయొక్క రూపములుగా వర్ణింపఁబడినవి. ఇందు మొదటి మంత్రమునకు 'ఓ యగ్నీ! అశనము (హవిస్సు) కొఱకు రావలయుము' అని యర్థము. ఇచట ఆయాహి అని యుండుటచే ఆహ్వానము ప్రతీయమాన మగుచున్నది. రెండవ మంత్రమునకు 'అగ్నిని దూతముగా వరించుచున్నాము' అని యర్థము. ఇచట 'వృణీమహే' అని యుండుట వలన ఆహ్వానము చేసిన పిమ్మట వరణమని ప్రతీయమాన మగుచున్నది. ఈ రెండు మంత్రములు హోతృకాండమునందు "ప్ర వో వాజాః" అను అనువాకమునందుఁ గలవు. ఈ రెండు మంత్రములు ద్వితీయకాండస్థ పంచమ ప్రపాఠకమునందు వ్యాఖ్యానింపఁబడినవి. తృతీయ మంత్రమున 'సమిధ్యతే' అని యుండుటవలన అగ్నిని ప్రజ్వలింపఁజేయుట ప్రతీయమాన మగుచున్నది. ఈ మంత్రము "యస్త్వా హృదా" అను ననువాకమునందుఁ గలదు. అది యచటనే వ్యాఖ్యానింపఁబడినది. "అగ్నిర్వృత్రాణి జఙ్ఘనత్" 'అగ్ని కర్మప్రవృత్తి ప్రతిబంధకములైన పాపములను పోఁగొట్టెను' అను నీ మంత్రమున శత్రువధోక్తి చెప్పఁబడుటవలన అగ్నియొక్క సామర్థ్యము ప్రతీయమాన మగుచున్నది. "అగ్నేః స్తోమం మనామహే" 'అగ్నియొక్క స్తోమమును మననము చేయుచున్నాము' అను నీ మంత్రమున మనామహే' అని యుండుటవలన మననము ప్రతీయమాన మగుచున్నది. నాల్గవ మంత్రము చతుర్థకాండస్థ తృతీయ ప్రపాఠకమునందలి యంత్యానువాకమునందు వ్యాఖ్యానింపఁబడినది. పంచమ మంత్రము శాఖాంతరములోనిది.

2. **అర్థము:** ఏతాని వై-ఇవియే, అహ్నామ్=అహస్సులయొక్క, రూపాణి-రూపములు. "అగ్న ఆయాహి వీతయే" ఇత్యాది మంత్ర సాధ్యములైన ఇష్టకాస్వరూపము లైదు అహస్సులందు అ యా చితులయ్యం దుపధేయము లగుటవలన పంచాహస్సుల రూపములుగాఁ జెప్పఁబడినవి. 'ఆ యిష్టకల నుపధానము చేయవలెను' అను విధి ఇచట ఉన్నేయ మగుచున్నది. ఈ యుపధానముచేత యజమానుఁడు, అన్వహమ్=ప్రతిదినము, ఏనమ్=ఈయగ్నిని, చినుతే ఏవ-నిశ్చయముగ చయనము చేసినవాఁడగుచున్నాఁడు. అహ్నామ్=కాలవిశేషములైన యహస్సులయొక్క, రూపాణి-రూపములను, అవరున్ధే-పొందుచున్నాఁడు.

తాత్పర్యము: "అగ్న ఆయాహి వితయే" ఇత్యాది పూర్వోక్త మంత్రము లైదింటిచేతను వఖ్ఖాహస్సులందు "తాని ఉప దధ్యాత్" ఆ యిష్టకల నుపధానము చేయవలెను అను విధి ఈ యర్థవాదముచే ఊహింపఁబడుచున్నది. ఈ యుపధానముచే యజమానుఁడు ప్రతిదినము అగ్నిని చయనముచేసినవాఁ డగును. మఱియు కాలవిశేషము లైన అహస్సు స్వరూపమును గూడ పొందును.

3. అర్థము: కస్మాత్ సత్యాత్=ఏ కారణమువలన, అన్యాః ఇష్టకాః='లోకంపృణ' నామకములైన యిష్టకలకంటె నితరము లైన యిష్టకలు, యాతయామ్నీః=గతసారములు (సారవిహీనములు) భవన్తి=అగుచున్నవిః లోకంపృణా=లోకంపృణ నామకమైన యిష్టక, అయాతయామ్నీ=సారవిహీనము కానిదిః, ఇతి=అని, బ్రహ్మవాదినఃమంత్రజ్ఞులు, వదన్తి=(పరస్పరము) సంభాషించుకొనుచున్నారు. (లోకంపృణా=లోకంపృణ నామకేష్టక,) ఐన్ద్రాగ్నీ=ఇంద్రాగ్నుల సంబంధిని, బార్హస్పత్యా హి=బృహస్పతి సంబంధినియు గదాఃఇతి=అని, బ్రూయాత్=(బుద్ధిమంతుఁడు మంత్రజ్ఞుల ప్రశ్నలకు) సమాధానము చెప్పవలెను. ఇన్ద్రాగ్నీ చ=ఇంద్రాగ్ని దేవతలును, బృహస్పతిశ్చ=బృహస్పతియు, అయాతయామానఃహి=(సామర్థ్యాతిశయము కలవారగుటచే) అగతసారులు కదాఃతాత్పర్యము: 'లోకంపృణేష్టక' కంటె భిన్నమైన యిష్టకలు సారహీనములై యుండుటయు 'లోకం పృణేష్టక' సారవంతమై యుండుటయు ఎందువలనఃఅని మంత్రజ్ఞులు పరస్పరము ప్రశ్నించుకొనుచున్నారు. లోకంపృణేష్టక "ఇన్ద్రాగ్నీ త్వా బృహస్పతిఃఅను మంత్రమునందు చెప్పఁబడియుండుటచే, ఆ లోకంపృణేష్టక యింద్రాగ్నుల సంబంధినియు, బృహస్పతి సంబంధినియు నగుచున్నది. ఇంద్రాగ్నులు, బృహస్పతియు సామర్థ్యాతిశయము కలవారగుటచే ఓకానొకప్పుడును సారహీనులు కారు కదాఃఅట్టి యింద్రాగ్నులయొక్కయు, బృహస్పతియొక్కయు సంబంధము కలదగుటచే 'లోకం పృణ' నామకేష్టక సారహీనము కాదని బుద్ధిమంతుఁడు మంత్రజ్ఞుల ప్రశ్నమునకు సమాధానము చెప్పవలెను. ఈ యర్థవాదముచేత "తాదృశీమయాతయామ్నీం లోకపృణాఖ్యా మిష్టకా ముపదధ్యాత్" 'అటువంటి గత సారము కాని లోకంపృణనామకేష్టక నుపధానము చేయవలె ననెడి విధి ఉన్నేయ మగుచున్నది.

4. అర్థము: (లోకంపృణా=లోకంపృణ నామకేష్టక,) అజామిత్వాయ=ఆలస్యము లేకుండుటకై, అనుచరవతీ=“లోకం పృణ ఛిద్రం పృణ” అను నుపధాన మంత్రమునకు పిమ్మట మఱియొక ఉపధాన మంత్రము కలది, భవతిఅగుచున్నది.

తాత్పర్యము: ఒక మంత్రముచేతనే పఱుల మఱుల ఉపధానము చేసినచో నాలస్య మగును. అట్టి ఆలస్యము లేకుండుటకై "లోకం పృణ ఛిద్రం పృణ" అను నుపధానమంత్రానంతరము మఱియొక యుపధానమంత్రమును కూడ పఠించుచు 'లోకం పృణ' నామకేష్టక నుపధానము చేయవలెనని తాత్పర్యము. "లోకం పృణ" అను మంత్రమున మంత్రాంతరోపేతత్వము ఇచ్ఛట విధింపఁబడినది.

5. అర్థము: అనుష్టుభా=అనుష్టుప్ఛందస్కమైన మంత్రముతో, అనుచరతి=లోకంపృణ నామకేష్టకోపధాన మంత్ర మమసరించుచున్నది. లోకంపృణా='లోకంపృణ' నామకేష్టకోపధాన మంత్రము, ఆత్మా వై=శరీర రూపమే. అనుష్టుప్=అనుష్టుప్ఛందస్కమైన రెండవ మంత్రము, ప్రాణఃప్రాణ రూపము. తస్మాత్=ఆ కారణము వలన, ప్రాణఃప్రాణము, సర్వాణి అఙ్గాని=సర్వావయవములను, అనుచరతి=అనుసరించి సంచరించుచున్నది.

తాత్పర్యము: 'లోకంపృణ' అను మంత్రము శరీర రూపము. అనుచర రూపమైన రెండవ యనుష్టుప్ఛందస్క మంత్రము ప్రాణ రూపము అనఁగా ఈ యనుచరరూపమైన రెండవ మంత్రము మొదటిదైన 'లోకంపృణ' ఇత్యాది మంత్రము నమసరించి యుండును. కావుననే లోకమునందు ప్రాణవాయువు సర్వ శరీరావయవముల ననుసరించి సంచరించుచుండుము.

8. అర్థము: "తా అస్య సూదదోహసః" ఇతి ఆహ=అనుచర మంత్రముయొక్క ప్రథమ పాదము "తా అస్య సూదదోహసః" అని చెప్పినది. (సూదం దుహ న్తీతి సూదదోహసః తాః సూదదోహసః=ఆ యిష్టకలు క్షీరాదిరసమును పితుకుచున్నవి. (కలుగఁజేయుచున్నవి.) తస్మాత్=ఆ కారణమువలన, పరుషి వరుషి=(సోమవల్లియందుఁగూడ ప్రతికనుపునందును, రసః=రసము, (అవతిష్ఠతే=ఉంటున్నది.)

తాత్పర్యము: "తా అస్య సూదదోహసః సోమగ్ం శ్రీణన్తి పృశ్నయః। జన్మన్దేవానాం విశ స్త్రిష్వారోచనే దివః॥"—ఇది అనుష్టుప్ ఛందస్కమైన అనుచర మంత్రము. ఇది స్వయమాతృణ్ణోపధాన బ్రాహ్మణమునందుఁ గలదు. దీని మొదటి పాదమునొక్క తాత్పర్య మిచటఁ జెప్పఁబడినది. సూదశబ్దముచేత క్షీరాది రస ముపలక్షింపఁబడుచున్నది. దోహనము (పితుకుట) చేయునవని 'దోహసః' పదమున కర్థము. అనఁగా ఆ యిష్టకలు క్షీరాదిరసమును కలుగఁజేయుచున్నవని యర్థము. కావున సోమవల్లియందుఁ గూడ ప్రతికనుపునందు రస ముండును. ఈ మంత్రము స్వయమాతృణ్ణోపధాన బ్రాహ్మణమునందు వ్యాఖ్యానము చేయఁబడును.

7. అర్థము: "సోమగ్ం శ్రీణన్తి పృశ్నయః" ఇతి ఆహ=అనుచరమంత్రము "సోమగ్ం శ్రీణన్తి పృశ్నయః" అని చెప్పినది. శ్వేత గోరూపములైన యిష్టకలు సోమమును కలుగఁజేయుచున్నవని పూర్వోక్తమంత్ర ద్వితీయపాదమున కర్థము. పృశ్నిః=శ్వేతగోరూపమైన యిష్టక, అన్నం వై=అన్న స్వరూపమే. (అతః=ఈ కారణము వలన, అయమ్=ఏతదిష్టకోపధానము చేసిన యీ యజమానుఁడు,) అన్నమ్=అన్నమును, అవరున్ధే ఏవ=నిశ్చయముగ పొందుచున్నాఁడు. అగ్నిః=ఇష్టక చితుఁడైన యగ్ని, అర్కః వై=పూజనీయుఁడే. అన్నమ్=అన్నము, అర్కః=పూజనీయ మైనది. (ఇచట అర్కమ్ అని ఉండవలసినది. 'అర్కః' అని యుండుట ఛాందసము.) అన్నమ్=అన్నమును, అవరున్ధే ఏవ=నిశ్చయముగ పొందుచున్నాఁడు.

తాత్పర్యము: అనుచర మంత్రముయొక్క ద్వితీయపాదము "సోమగ్ం శ్రీణన్తి పృశ్నయః" 'శ్వేత గో రూపములైన యిష్టకలు సోమమును కలుగఁజేయుచువ్నవి' అని చెప్పినది. శ్వేత గోరూపేష్టక అన్నరూపమే. (అన్నము కూడ శ్వేతవర్ణము కలదియే.) కావున ఈ యిష్టక నుపధానము చేసిన యజమానుఁడు నిశ్చయముగ అన్నమును పొందును. ఇష్టకచితుఁడైన యగ్ని పూజనీయుఁడే. అన్నము పూజనీయ మైనది. కావున యజమానుఁడు నిశ్చయముగ అన్నమును పొందును. అన్నసమృద్ధి కలవాఁ డగునని భావము. ఇచట అనుచరమంత్ర ద్వితీయపాదముయొక్క తాత్పర్యము చెప్పఁబడినది.

8. అర్థము: "జన్మన్దేవానాం విశస్త్రిష్వా రోచనే దివః" ఇతి ఆహ=పూర్వోక్తమైన అనుచర మంత్రముయొక్క ద్వితీయార్ధము. "జన్మన్దేవానాం విశస్త్రిష్వా రోచనే దివః" అని చెప్పినది. (అధ్వర్యుః=అధ్వర్యుఁడు,) అస్మై=ఈ యజమానునికొఱకు, ఇమాన్ లోకాన్=ఈ మూఁడులోకములను, జ్యోతిష్మతః=ప్రకాశవంతములుగా, కరోత్యేవ=నిశ్చయముగఁజేయును.

తాత్పర్యము: పూర్వోక్తమైన యిష్టకల నుపధానము చేసిన యధ్వర్యుఁ డీ యజమానునికొఱకు ఈ మూఁడు లోకములను నిశ్చయముగ ప్రకాశవంతములనుగాఁ జేయునని పూర్వోక్తమైన అనుచర మంత్రముయొక్క ద్వితీయార్ధ భాగము చెప్పినది. ఇచట త్రి శబ్దము లోకత్రయ వాచకము రోచన శబ్దము జ్యోతిరర్థకము.

9. అర్థము: యః వై=ఏ యజమానుఁడైతే, ఇష్టకానామ్=ఇష్టకలయొక్క, ప్రతిష్ఠామ్=ప్రతిష్ఠను, వేద=తెలిసికొనుచున్నాఁడో, సః=అతఁడు, ప్రతితిష్ఠత్యేవ=నిశ్చయముగ ప్రతిష్ఠావంతుఁ డగుచున్నాఁడు. "తయా దేవతయాఽఙ్గిరస్వద్ధ్రువా సీద" ఇతి, ఆహ='ఓ స్వయమాతృణ్ణేష్టకాః నీవు మహర్షులచే ఉపహితమై స్థిరముగనున్నవిధముగ నీకు స్వామినియైన యా దేవతచే అనుగ్రహింపఁబడినదాన వగుచు స్థిరముగ నుండుము' అని "తయా దేవతయా" ఇత్యాది మంత్రము చెప్పినది. ఏషా వై=ఇదియే, ఇష్టకానామ్=సర్వేష్టకలకు,

ప్రతిష్ఠా=ప్రతిష్ఠ. యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ పూర్వోక్త విధముగ, వేద=తెలిసికొనుచున్నాఁడో, సః=అతఁడు, ప్రతితిష్ఠత్యేవ=నిశ్చయముగ ప్రతిష్ఠావంతుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: ఇష్టకలయొక్క ప్రతిష్ఠను తెలిసికొనిన యతఁడు ప్రతిష్ఠావంతుఁ డగును. "తయా దేవతయాఽఙ్గిరస్వద్ధ్రువా సీద" అని శ్రుతి చెప్పినది. ఓ స్వయమాతృణ్ణేష్టకా! నీకు స్వామినియైన దేవతచే నమ్రగహింపఁబడినదాన వగుచు మహర్షులచే ఉపహితమై స్థిరముగమన్న విధముగ స్థిరముగ మండుము. ప్రతిష్ఠ యనఁగా స్థిర ముగ నుండుట యని యిచట అర్థము. ఈ మంత్రము ఇష్టకలయొక్క ప్రతిష్ఠను చెప్పినది. ఇదియే యిష్టకలయొక్క ప్రతిష్ఠ. ఈ విధమును తెలిసికొనిన యతఁడు కూడ ప్రతిష్ఠావంతుఁ డగును. ఈ మంత్రము నందు 'ధ్రువా' అని యుండుటవలన అన్ని యిష్టకలు ప్రతిష్ఠితము లగుచున్నవి. కావున అన్ని యిష్ట కలకు ఈ మంత్రమును పఠించవలెనని భావము.

షష్ఠోఽనువాకము సమాప్తము.

## అథ పఞ్చమకాణ్డే పఞ్చమ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః।

మూలము: [1]సువర్గాయ వా ఏష లోకాయ చీయతే యదగ్నిర్వ్రజ ఏకాదశినీ యదగ్నావేకాదశినీం మినుయా
ద్వ్రజేద్వైనగ్ం. సువర్గాల్లోకా దన్తర్దధ్యాద్యన్న మినుయాత్స్వరుభిః పశూన్వ్యర్ధయే దేకయూపం
మినోతి నైనం వ్రజేణ సువర్గాల్లోకా దన్తర్దధాతి న స్వరుభిః పశూన్వ్యర్ధయతి [2]వి వా ఏష
ఇన్ద్రియేణ వీర్యేణర్ధ్యతే యోఽగ్నిం చిన్వన్నధిక్రామత్యైన్ద్రియా (౧) ఋచాఽఽక్రమణం
ప్రతిష్ఠా ముపదధ్యాన్నైన్ద్రియేణ వీర్యేణ వ్యృధ్యతే [3]రుద్రో వా ఏష యదగ్నిస్తస్య తిస్రః
శరవ్యాః ప్రతీచీ తిరశ్చ్యనూచీ తాభ్యో వా ఏష ఆ వృశ్చ్యతే యోఽగ్నిం చినుతేఽగ్నిం
చిత్వా తిసృధన్వ మయాచితం బ్రాహ్మణాయ దద్యాత్తాభ్య ఏవ నమస్కరోత్యథో తాభ్య ఏవా
త్మానం నిష్క్రీణీతే [4]యత్తే రుద్ర పురః (౨) ధనుస్తద్వాతో అను వాతు తే తస్యై తే
రుద్ర సంవత్సరేణ నమస్కరోమి యత్తే రుద్ర దక్షిణా ధనుస్తద్వాతో అను వాతు తే తస్యై
తే రుద్ర పరివత్సరేణ నమస్కరోమి యత్తే రుద్ర పశ్చాద్ధనుస్తద్వాతో అను వాతు తే తస్యై
తే రుద్రేదావత్సరేణ నమస్కరోమి యత్తే రుద్రోత్తరా ద్ధనుస్తత్ (౩) వాతో అను వాతు తే
తస్యై తే రుద్రేదువత్సరేణ నమస్కరోమి యత్తే రుద్రోపరి ధనుస్తద్వాతో అను వాతు తే
తస్యై తే రుద్ర వత్సరేణ నమస్కరోమి [5]రుద్రో వా ఏష యదగ్నిః న యథా వ్యాఘ్రః
క్రుద్ధస్తిష్ఠత్యేవం వా ఏష ఏతర్హి సంచితమేతైరుప తిష్ఠతే నమస్కారైరేవైనగ్ం శమయతి

°యేఽగ్నయః (4) పురీష్యాః ప్రవిష్టాః పృథివీమను। తేషాం త్వమస్యుత్తమః ప్ర णో జీవాతవే సువ। ఆపం త్వాఽగ్నే మనసాఽఽపం త్వాఽగ్నే తపసాఽపం త్వాఽగ్నే దీక్ష యాఽఽపం త్వాఽగ్న ఉపసద్భిరాపం త్వాఽగ్నే సుత్యయాఽఽపం త్వాఽగ్నే దక్షిణాభి రాపం త్వాఽగ్నేఽవభృథేనాఽఽపం త్వాఽగ్నే వశయాఽఽపం త్వాఽగ్నే స్వగాకారేణే'త్యా హైషా వా అగ్నేరాప్తిస్తయైవైన మాప్నోతి (5)॥

(ఐన్ద్ర్యా పుర ఉత్తరార్ధను స్తదగ్నయ ఆహుష్టా చ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే పఞ్చమ ప్రపాఠకే సప్తమోఽనువాకః। ॥8॥

## వేదార్థదీపిక

అవతారిక: షష్ఠానువాకమునందు అహస్సుల రూపములు, లోకంపృణేష్టకోపధానము చెప్పఁబడినవి. ఈ సప్తమానువాకమునందు యూపైకత్వాదులు చెప్పఁబడుచున్నవి. అగ్నిచయనమునందు పశువునకై ఒక యూపము నుంచవలెనా? ఏకాదశ యూపము లుంచవలెనా? అను మీమాంస కలుగఁగా ఏకాదశ యూప ప్రక్షేపమునకుఁ గల అక్షేపణమును నిరూపించి తత్పరిహార పూర్వకముగ యూపైకత్వము విధింపఁబడుచున్నది.

1. అర్థము: అగ్నిః యత్- ఏ యగ్ని దేవుఁడు కలఁడో, ఏషః-ఈ యగ్ని, సువర్గాయ లోకాయ-స్వర్గలోకముకొఱకు, చీయతే వై -చయనము చేయఁబడుచున్నాఁడు కదా। ఏకాదశినీ-యూపైకాదశిని, వజ్రః=వజ్రసమానము, అగ్నౌ=అగ్నియందు, ఏకాదశినీమ్=ఏకాదశ యూపముల సమష్టిని, మినుయాత్ యత్-ఉంచునెడల, ఏనమ్-ఈ యగ్నిని, సువర్గాత్ లోకాత్=స్వర్గలోకమునుండి, అన్తర్ధ్యాత్-అంతర్హితుని చేసినవాఁ డగుము. (తామేకాదశినీమ్-ఆ యేకాదశ యూప సమష్టిని, న మినుయాత్ యది-ప్రక్షేపము చేయనిచో,) స్వరుభిః-యూపసంబంధములైన శకలములచే, వశూన్-వశువులను, వ్యర్ధయేత్-వియుక్తములనుగాఁ జేసినవాఁ డగును. (ఏతద్దోషద్వయ పరిహారాయ-ఈ రెండుదోషములు పోవుటకై, యజమానః-యజమానుఁడు) ఏక యూపమ్=ఒక యూపమును, మినోతి-ప్రక్షేపము చేయవలెను. (ఏవం కృతే సతి-ఇట్లు చేయఁబడగా,) ఏనమ్-ఈ యగ్నిని, వజ్రేణ-వజ్రముతో, సువర్గాత్ లోకాత్-స్వర్గలోకము నుండి, న అన్తర్ధాతి-అంతర్హితుని చేయుట లేదు. స్వరుభిః-యూపసంబంధములైన శకలములతో, వశూన్=వశువులను, న వ్యర్ధయతి-అగ్నిని వియుక్తునిగాఁ జేసినవాఁ డగుట లేదు.

తాత్పర్యము: స్వర్గలోకమునకై అగ్ని చయనము చేయఁబడుచున్నాఁడు కదా। ఈ యగ్నిచయనమునందు పశువు నిమిత్తము వదునొకండు యూపస్తంభముల నుంచినచో, ఆ యేకాదశ యూపముల సమష్టి వజ్రమువంటి

దగును. అట్టి వజ్రరూపమైన యేకాదశ యూప సమష్టిచే ఈ యగ్నిని స్వర్గలోకమునుండి అంతర్హితుని చేసిన ట్లగును. బహుయూప వ్యవధానమువలన స్వర్గము కనఁబడకపోవును. యూపములనే ఉంచనిచో స్వరువులతో పశువును వియుక్తముగా చేసిన ట్లగును. యూపమును చెక్కినపుడు పడిన శకలములు స్వరువు లనఁబడును. అప్పుడు "స్వరుర్వా ఏష మనక్తి" అను విధివాక్యము సిద్ధించకపోవును. యూపమే లేనప్పు డా యూపశకలములే (స్వరువులే) ఉండవు కదా! కనుక ఈ దోషములు రెండును పోవుటకై ఒకయూపము నుంచవలెను. అప్పుడు వజ్రాత్మక బహుయూప వ్యవధాన ముండదు కావున అగ్నిని స్వర్గమునుండి అంతర్హితుని చేసిన ట్లగుట లేదు. యూప ముండుటచే స్వరువు లుండును. కావున పశువునకు తద్వియోగము సంభవించదు. ఇచట యూపైకత్వము విధింపఁబడినది.

౭. అర్థము: యః=ఏ యువధానకర్త, అగ్నిం చిన్వన్=అగ్నిచయనము చేయుచు, అధిక్రామతి=(పుచ్ఛావ్యయమును) అతిక్రమించుచున్నాఁడో, (సః=అతఁడు,) ఇన్ద్రియేణ=ఇంద్రియముచేతను, వీర్యేణ=సామర్థ్యముచేతను, వ్యృధ్యతే వై=నిశ్చయముగ వియుక్తుఁ డగుచున్నాఁడు. (అతః=ఈ కారణమువలన, తత్పరిహారాయ=ఆ దోషము పోవుటకై) ఆక్రమణం ప్రతి=ఆక్రమణమును గూర్చి, ఇన్ద్రియచ్ఛా="ఇన్ద్రం విశ్వా అవీవృధన్" అను ఋక్కుచేత, ఇష్టకామ్=ఇష్టకను, ఉపదధ్యాత్=ఉపధానము చేయవలెను. (తదా=అప్పుడు, సః=ఆ యువధానకర్త) ఇన్ద్రియేణ=ఇంద్రియముచేతను, వీర్యేణ=సామర్థ్యముచేతను, న వ్యృధ్యతే=వియుక్తుఁ డగుట లేదు.

తాత్పర్యము: అగ్నిచయనకాలమునందు ఉపధానకర్త అగ్నియొక్క పుచ్ఛావ్యయమును (పుచ్ఛ పక్షముల సంధిని) అతిక్రమించుచో అతఁడు ఇంద్రియ రహితుఁడు, సామర్థ్య రహితుఁడు నగును. ఆ దోషము పోవుటకై ఆ యువధానకర్త ఆక్రమణమును గూర్చి పాదప్రక్షేప స్థానమునందు ఒక యిష్టకను "ఇన్ద్రం విశ్వా అవీవృధన్" అను ఇంద్రపద ఘటితమైన ఐన్ద్రియ ఋక్కును పఠించుచు నుపధానము చేయవలెను. అప్పు డాతఁ డింద్రియ వియుక్తుఁడు కాని, సామర్థ్య వియుక్తుఁడు కాని కానేరడు. అగ్నిచయనమునందు చీయ మానాగ్ని వక్ష్యాకారముగ నుండును. అట్టి వక్ష్యాకారముగనున్న అగ్నియొక్క పుచ్ఛ పక్షముల సంధి నతిక్ర మించవలసివచ్చును. ఆ యతిక్రమణమువలన సంభవించెడి దోషము పోవుటకై యిచట ఇష్టకోపధానము విహిత మైనది.

౮. అర్థము: అగ్నిః యత్=ఏ యగ్నికలఁడో, ఏషః=ఈ యగ్ని, రుద్రః వై=క్రూరదేవుఁడే. అస్య=ఈ యగ్నికి, ప్రతీచీ=సమ్ముఖముగ వచ్చునదియు, తిరశ్చీ=పార్శ్వభాగములందు పోవునదియు, అనూచీ=వెనుకనుండి వచ్చునదియునగు, తిస్రః శరవ్యాః=మూఁడు శరసాధ్యములైన శక్తులు, లేదా ఇషువులు, (సన్తి=కలవు), యః=ఏ యజమానుఁడు, అగ్నిమ్=అగ్నిని, చినుతే=చయనము చేయుచున్నాఁడో, ఏషః=ఈ చయన కర్త, తాభ్యః=ఆ మూఁడు శరవ్యములచేత, ఆవృశ్చ్యతే వై=నిశ్చయముగ అంతటను ఛేదింపఁబడు చున్నాఁడు. (అతః=ఈ కారణమువలన, తత్పరిహారాయ=ఆ దోషము పోవుటకై,) అగ్నిం చిత్వా=అగ్నిని చయనము చేసి, తిసృధన్వమ్=మూఁడు ఇషువులతోఁ గూడిన యొక ధనువును, అయాచితమ్=యాచింపఁ బడనిదానిని, బ్రాహ్మణాయ=బ్రాహ్మణునికొఱకు, దద్యాత్=ఈయవలెను, (తథా సతి=అట్లు కాఁగా) తాభ్యః ఏవ=ఆ యిషువులకొఱకే, నమస్కరోతి=నమస్కారము చేసినవాఁ డగుచున్నాఁడు. అథో=మఱియు, తాభ్యః ఏవ=ఆ యిషువులనుండియే, ఆత్మానమ్=తనశరీరమును, నిష్క్రీణీతే=నిష్క్రయణము చేసికొనినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: అగ్నిదేవుఁడు క్రూరదేవుఁడు. ఆ యగ్నికి ప్రతీచి, తిరశ్చి, అనూచి యను మూఁడు శరసాధ్యములైన శక్తులు కలవు. లేదా మూఁడు ఇషువులు కలవు. ప్రతీచి యనఁగా సమ్ముఖముగ వచ్చునది. తిరశ్చి యనఁగా పార్శ్వభాగములందు పోవునది. అనూచి యనఁగా పృష్ఠభాగమునుండి వచ్చునది. అగ్నిచయనము చేయుచున్న యజమానుఁడు ఆ మూఁడు ఇషువులచేత అంతటను ఛేదింపఁబడినవాఁ డగును. (ఆ యిషువు

లచే కొట్టఁబడును). అ యనర్థరూప దోషము కలుగకుండుటకై యజమానుఁడు అగ్నిచయనము చేసి మూఁడు ఇషువులతోఁ గూడిన ఒక ధనువును యాచింపకున్నను బ్రాహ్మణునకు దానము చేయవలెను. అట్లు చేసినచో ఆ యిషువులకే నమస్కారము చేసిన ట్లగుము. మఱియు ఆ యిషువులమండియే తన శరీరమును నిష్క్రయణము చేసికొనినవాఁ డగుము. ఇచట ధనుర్దానము విధింపఁబడినది. నిష్క్రయణము=నిశ్శేషముగ కొనుట.

4. అర్థము: హే రుద్ర!=ఓ రుద్రదేవా!, పురః=తూర్పుదిక్కునందు, తే=నీకు, (యత్) ధనుః=ఏ ధనువు, (అస్తి=కలదో,) తత్ అను=ఆ ధనువు ననుసరించి, వాతః=వాయువు, తే=నీ (సహాయము) కొఱకు, వాతు=వీచుఁగాక. హే రుద్ర!=ఓ రుద్రదేవా!, తే=నీయొక్క (నీదియైన), తస్యై=ఆ ధనువుకొఱకు, సంవత్సరేణ=సంవత్సరకాలముచేత, (=సంవత్సరకాలము నిరంతరము) నమస్కరోమి=నమస్కరించుచున్నాను. హే రుద్ర!=ఓ రుద్రదేవా!, దక్షిణా=దక్షిణ దిక్కునందు, (ఇది ల్యుప్తసప్తమ్యంతము.) తే=నీకు, (యత్) ధనుః=ఏ ధనువు, (అస్తి=కలదో,) తత్ అను=ఆ ధనువు ననుసరించి, వాతః=వాయువు, తే=నీ (సహాయము) కొఱకు, వాతు=వీచుఁగాక (ప్రసరించుఁగాక). హే రుద్ర!=ఓ రుద్రదేవా!, తే=నియొక్క, తస్యై=ఆ ధనువుకొఱకు, పరివత్సరేణ=పరివత్సరకాలముచేత, (పరివత్సరకాలము నిరంతరము) నమస్కరోమి=నమస్కారము చేయుచున్నాను. హే రుద్ర!=ఓ రుద్రదేవా!, పశ్చాత్=పశ్చిమ దిక్కునందు, తే=నీకు, (యత్) ధనుః=ఏ ధనువు, (అస్తి=కలదో,) తత్ అను=ఆ ధనువు ననుసరించి, వాతః=వాయువు, తే=నీ (సహాయము) కొఱకు, వాతు=వీచుఁగాక. తే=నీయొక్క, తస్యై=ఆ ధనువుకొఱకు, ఇదావత్సరేణ=ఇదావత్సర కాలముచేత, (ఇదావత్సరకాలము నిరంతరము) నమస్కరోమి=నమస్కరించుచున్నాను. హే రుద్ర!=ఓ రుద్రదేవా! ఉత్తరాత్=ఉత్తర దిక్కునందు, (ఇది సప్తమ్యర్థకమైన అవ్యయము.) తే=నీకు, (యత్) ధనుః=ఏ ధనువు, అస్తి=కలదో, తదను=ఆ ధనువు ననుసరించి, వాతః=వాయువు, తే=నీ (సహాయము) కొఱకు, వాతు=వీచుఁగాక. తే=నీయొక్క, తస్యై=ఆ ధనువుకొఱకు, ఇదువత్సరేణ=ఇదువత్సర కాలముచేత (ఇదువత్సరకాలము నిరంతరము) నమస్కరోమి=నమస్కరించుచున్నాను. హే రుద్ర!=ఓ రుద్రదేవా!, ఊపరి=ఊర్ధ్వ దిక్కునందు, తే=నీకు, (యత్) ధనుః=ఏ ధనువు, అస్తి=కలదో, తదను=ఆ ధనువు ననుసరించి, వాతః=వాయువు, తే=నీ (సహాయము) కొఱకు, వాతు=వీచుఁగాక. హే రుద్ర!=ఓ రుద్రదేవా!, తే=నీయొక్క, తస్యై ఆ ధనువుకొఱకు, వత్సరేణ=వత్సర కాలముచేత, (వత్సర కాలము నిరంతరము) నమస్కరోమి=నమస్కరించుచున్నాను.

తాత్పర్యము: ఓ రుద్రదేవా! ప్రాచ్యాది చతుర్దిక్కులందు, ఊర్ధ్వదిక్కునందునుఁ గల నీ ధనువుల ననుసరించి నీ సహాయము నకై వాయువు వీచుఁగాక. నీవు ధనువునుండి విడిచిన బాణము శీఘ్రముగ పైకి పోవుట కనుకూలముగ వాయువు వీచుటయే ఇచట సాహాయ్యమని భావము. ఓ రుద్రదేవా! ఆ నీ ధనువులచే సంవత్సర, పరివత్సర, ఇదావత్సర, ఇదువత్సర, వత్సర కాలములు నిరంతరము నమస్కరించుదును. ప్రభవ విభవాది షష్టి సంవత్సరములలోని ఒక్కొక్క పంచకమునందుఁ గల సంవత్సరములు వరుసగా, సంవత్సర, పరివత్సర, ఇదావత్సర, ఇదువత్సర, వత్సరములుగా వివక్ష చేయఁబడినవి. వీనిలో మొదటిది సంవత్సరము, రెండవది పరివత్సరము, మూఁడవది ఇదావత్సరము, నాల్గవది ఇదువత్సరము, ఐదవది వత్సరము అని యర్థము. ఇట్లు చేయఁగా ఒక్కొక్క దిక్కునందుఁ గల ధనువునకు ఒక సంవత్సరకాలము నిరంతరము నమస్కారము చేయఁబడిన ట్లగుచున్నది. "అగ్నిం చిత్వా తిస్రుధన్వ మయాచితం యజమానో బ్రాహ్మణాయ దత్వా యత్తే రుద్ర పురో ధనురిత్యేతైర్వ్యాహృతిభిర్జ్యమవతిష్ఠతే" అని సూత్రకారులు చెప్పిన విధముగ యజమానుఁడు కోరఁబడకయే మూఁడు బాణములతోఁగూడిన ధనువును బ్రాహ్మణున కిచ్చి "యత్తే రుద్ర" ఇత్యాదికమైన యీ మంత్రమును పఠించుచు ఆ ధనువునకు నమస్కారము చేయవలెను.

5. అర్థము: అగ్నిః యత్=ఏ యగ్ని కలఁడో, ఏషః=ఈ యగ్ని, రుద్రః వై=ఉగ్రస్వరూపుఁడే. వ్యాఘ్రః=పెద్ద పులి, క్రుద్ధః=కోపించినదై, యథా తిష్ఠతి=ఏ విధముగ ఉంటున్నదో, సః ఏషః=ఆ యీ యగ్ని, ఏవం

వై=ఈ విధముగనే, తిష్ఠతి=ఉంటున్నాఁడు. ఏతర్హి=ఈ కారణమువలన, సంచితమ్=బాగుగ చితమైన యగ్నిని ఏతైః=ఈ ఏతన్మంత్రగత నమస్కారములచే, ఉపతిష్ఠతే=సేవించవలెను (ప్రార్థించవలెను). నమస్కారైః ఏవ=మంత్రగత నమస్కారములచేతనే, (అయమ్=ఈ యజమానుఁడు,) ఏనమ్=ఈ యగ్నిని, శమయతి=శాంతింపఁజేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: బాగుగ చయనము చేయఁబడిన యగ్ని క్రుద్ధమైయున్న వ్యాఘ్రము భక్షణోద్యతమై భయంకరముగ నుండువిధముగ ఉగ్రుఁడై యుండును. ఈ కారణమువలన బాగుగ చితుఁడై యున్న ఈయగ్నిని పూర్వోక్త మంత్రగత నమస్కారములచే ప్రార్థించవలెను. నమస్కారములచేతనే యజమానుఁ డీ యగ్నిని శాంతింపఁ జేసినవాఁ డగును. "యత్తే రుద్ర" ఇత్యాది పూర్వోక్త మంత్రసాధ్యమైన ఉపస్థాన మిచట విధింపఁబడినది.

6. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ!, యే అగ్నయః=నాచేతను, ఇతరులచేతను చీయమానములైన యే యగ్నులు, పురీష్యాః=మృత్తుచే నిష్పాద్యములై, పృథివీమను=భూమి ననుసరించి, ప్రవిష్టాః=ప్రవేశించినవో, తేషామ్=ఆ యగ్నులలో, త్వమ్=నీవు, ఉత్తమః=ఉత్తముఁడవు, అసి=అగుచున్నావు. (తాదృశః) త్వమ్=అటువంటి నీవు, నః=మాయొక్క, జీవాతవే=జీవనౌషధము (చిరకాలము జీవించుట) కొఱకు, ప్రసువ=అతిశయముగ ప్రేరణ చేయుము. హే అగ్నే!=ఓ యగ్నీ!, త్వా=నిన్ను, ఆపమ్=పొందితిని. హే అగ్నే!=ఓ యగ్నీ!, త్వా=నిన్ను, మనసా=సంకల్పముచేతను, (వచసా=మంత్రోచ్చారణముచేతను,) ఆపమ్=పొందితిని. హే అగ్నే!, ఓ యగ్నీ!, త్వా=నిన్ను, తపసా=అనశనముచేతను, దానముచేతను, ఆపమ్=పొందితిని. హే అగ్నే!, త్వా, దీక్షయా=మౌనాది నియమముచే, ఆపమ్. హే అగ్నే!, త్వా, ఉపసద్భిః=దినత్రయమునం దనుష్ఠేయములైన హోమములచేత, ఆపమ్. హే అగ్నే! త్వా, సత్యయా=నోమగ్రహహోమముచేత, ఆపమ్. హే అగ్నే!, త్వా, దక్షిణాభిః=ద్వాదశశత గవాది దక్షిణలచే, ఆపమ్. హే అగ్నే!, త్వా, అవభృథేన=జలమునందు హోమముచే, ఆపమ్. హే అగ్నే!, త్వా, వశయా=వంధ్యపశువుచే, ఆపమ్. హే అగ్నే!, త్వా, స్వగాకారేణ=అవశిష్టావయవ సంపూర్తిచే స్వాధీనము చేసికొమటచే, ఆపమ్.

తాత్పర్యము: ఓ యగ్నీ!, నేను చయనము చేసినవియు, ఇతరులు చయనము చేసినవియునగు, ఏ యగ్నులు మృత్తుచే నిష్పాద్యములైనవి కలవో, ఆ యగ్నులలో నీవు ఉత్తముఁడ వగుచున్నావు. అటువంటి నీవు మేము చిరకాలము జీవించుటకై ప్రేరణ చేయుము. ఓ యగ్నీ! నేను నిన్ను మనస్తపో దీక్షాదులచే పొందితిని. 'మన' ఆదిపదములు అర్థమునందు వివరింపఁబడినవి. యజమానుఁడు పోఁబోవుచు ఈ మంత్రమును పఠించుచు నగ్నిని ప్రార్థించవలెను.

7. అర్థము: ఇతి, ఆహ=ఈ పూర్వోక్తమంత్రమును (ప్రయాణకాలమునందు) పలుకవలెను. ఏషైవ=ఈ మంత్రపాఠానుష్ఠితియే, అగ్నేః=అగ్నికి, ఆప్తిః=ప్రాపిక. (తత్=ఆ కారణమువలన, అయమ్=ఈ మంత్రపఠనము చేసిన యజమానుఁడు,) తయైవ=ఆ మంత్రపాఠానుష్ఠితిచేతనే, ఏనమ్=ఈ యగ్నిని, ఆప్నోతి=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: యజమానుఁడు ప్రయాణకాలమునందు పూర్వోక్తమైన "యేఽగ్నయః పురీష్యాః" అను మంత్రమును పఠించవలెను. ఈ మంత్రపాఠానుష్ఠానమే యగ్నిని లభింపఁజేయునది. ఆ మంత్రపాఠానుష్ఠానముచేతనే యజమానుఁ డీ యగ్నిని పొందును. "యేఽగ్నయః పురీష్యాః" అను మంత్రముచే ప్రయాణకాలమునందు చేయవలసిన ఉపస్థాన విధిని పూర్వమంత్ర వ్యాఖ్యా రూపమైన యీ యర్థవాదము గుర్తింపఁజేసినది.

సప్తమానువాకము సమాప్తము.

అథ పఞ్చమకాణ్డే పఞ్చమ ప్రపాఠకేఽష్టమోఽనువాకః।

మూలము: [1]గాయత్రేణ పురస్తాదుప తిష్ఠతే ప్రాణమేవాస్మిన్ధత్తే బృహద్రథన్తరాభ్యాం పక్షావోజ ఏవాస్మిన్ధత్తే వృష్ణ్యేతుస్థాయజ్ఞాయజ్ఞియేన పుచ్ఛమృతుష్వేవ ప్రతి తిష్ఠతి పృష్ఠైరుప తిష్ఠతే తేజో వై వృష్ణిని తేజ ఏవాస్మిన్ధత్తే [2]ప్రజాపతి రగ్నిమసృజత సోఽస్మాత్సృష్టః పరాజైత్తం వారవన్తీయేనావారయత తద్వారవన్తీయస్య వారవన్తీయత్వగ్ం శ్యైతేన శ్యేతీ అకురుత తచ్ఛ్యైతస్య శ్యైతత్వమ్ (౧) యద్వారవన్తీయేనోపతిష్ఠతే వారయత ఏవైనగ్ం శ్యైతేన శ్యేతీ కురుతే [3]ప్రజాపతే ర్హృదయేనాపవక్తం ప్రత్యుప తిష్ఠతే ప్రేమాణమేవాస్య గచ్ఛతి [4]ప్రాచ్యా త్వా దిశా సాదయామి గాయత్రేణ ఛన్దసాఽగ్నేర్దేవతయాఽగ్నేః శిష్ణాఽగ్నేః శిర ఉప దధామి దక్షిణయా త్వా దిశా సాదయామి త్రైష్టుభేన ఛన్దసేన్ద్రస్య దేవతయాఽగ్నేః పక్షిణాగ్నేః పక్షముప దధామి ప్రతీచ్యా త్వా దిశా సాదయామి (౨) జాగతేన ఛన్దసా సవిత్రా దేవతయాఽగ్నేః పుచ్ఛేనాగ్నేః పుచ్ఛముప దధామ్యుదీచ్యా త్వా దిశా సాదయామ్యానుష్టుభేన ఛన్దసా మిత్రావరుణాభ్యాం దేవతయాఽగ్నేః పక్షిణాగ్నేః పక్షముప దధామ్యూర్ధ్వయా త్వా దిశా సాదయామి పాఙ్క్తేన ఛన్దసా బృహస్పతినా దేవతయాఽగ్నేః వృష్ణినాగ్నేః వృష్ణముప దధామి [5]యో వా అపాత్మానమగ్నిం చినుతేఽపాత్మాఽముష్మింల్లోకే భవతి యః సాత్మానం చినుతే సాత్మాఽముష్మింల్లోకే భవత్యాత్మేష్టకా ఉప దధాత్యేష వా అగ్నేరాత్మా

సాత్మానమేవాగ్నిం చినుతే ᵗసాత్మాఽముష్మింల్లోకే భవతి య ఏవం వేద (౩) ॥

(శ్లేతత్వం ప్రతీచ్యా త్వా దిశా సాదయామి యః సాత్మానం చినుతే ద్వావింగ్శతిశ్చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే పఞ్చమ ప్రపాఠకేఽష్టమోఽనువాకః ॥ ౮ ॥

## వేదార్థదీపిక

**అవతారిక:** సప్తమానువాకమువందు ఏకయూపాది విధులు చెప్పఁబడినవి. ఈ యష్టమానువాకమునందు ఉపస్థానాదికము చెప్పఁబడు చున్నది.

**1. అర్థము:** గాయత్రేణ=గాయత్ర నామక సామవిశేషముచేత, పురస్తాత్=పురోభాగమున (అగ్నియొక్క శిరోభాగమున), ఉపతిష్ఠతే=ఉపస్థానము (ప్రార్థన) చేయవలెను. (ఏవం కృతవాన్=ఇట్లు చేసిన యజమానుఁడు,) అస్మిన్=ఈ యగ్నియందు, ప్రాణమేవ=ప్రాణమునే. దధాతి=స్థాపించినవాఁ డగుచున్నాఁడు. బృహద్రథంతరాభ్యామ్=బృహత్సామ రథంతర సామములచేత, పక్షౌ=(పక్ష్యాకారముగ చితమైయున్న అగ్నియొక్క) ఱెక్కలను, ఉపతిష్ఠతే=ప్రార్థించవలెను. (సః=ఆ ప్రార్థన చేసిన యజమానుఁడు,) అస్మిన్=ఈ యగ్నియందు, ఓజ ఏవ=ఓజస్సునే (బలమునే), దధాతి=స్థాపించినవాఁ డగుచున్నాఁడు. ఋతుస్థాయజ్ఞియాయజ్ఞియేన=ʻఋతుస్థాయజ్ఞియాయజ్ఞియʼ నామకమైన సామవిశేషముచేత, పుచ్ఛమ్=పక్ష్యాకారముగనున్న యగ్నియొక్క పుచ్ఛమును (తోఁకను), ఉపతిష్ఠతే=ఉపస్థానము చేయవలెను. (తేన=ఆ యుపస్థానముచేత, సః=ఆయగ్ని) ఋతుష్వేవ=ఋతువులందే, ప్రతితిష్ఠతి=ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు. పృష్ఠైః=పృష్ఠస్తోత్ర గతములైన సామములచేత, ఉపతిష్ఠతే=సర్వాగ్నిని ఉపస్థానము చేయవలెను. పృష్ఠాని=పృష్ఠస్తోత్ర గతములైన సామములు, తేజః వై=తేజోరూపములే. (అతః=ఈ కారణమువలన, సః=వృష్ఠస్తోత్రగత సామములచే ప్రార్థించిన యా యజమానుఁడు) అస్మిన్=ఈ యగ్నియందు, తేజ ఏవ=తేజస్సునే (శరీరకాంతినే), దధాతి=స్థాపించినవాఁ డగుచున్నాఁడు.

**తాత్పర్యము:** గాయత్రాదిపదములు సామవిశేష వాచకములు. చయనకర్తయగు యజమానుఁడు పక్ష్యాకారముగ చితమైయున్న యగ్నియొక్క శిరోభాగమును గాయత్ర నామక సామముచే ప్రార్థించవలెను. గాయత్ర సామము "తత్సవితుర్వరేణ్యమ్" అను ఋక్కునందు పుట్టినది. గాయత్ర సామముచే ప్రార్థించిన యజమానుఁడీ ప్రార్థింపఁబడిన యగ్నియందు ప్రాణమునే స్థాపించినవాఁ డగును. బృహద్రథంతర సామములచే అగ్నియొక్క పక్షములను (ఱెక్కలను) ప్రార్థించవలెను. "త్వామిద్ధి హవామహే" అను ఋక్కునందు బృహత్సామముత్పన్నమైనది. "అభి త్వా శూర నోనుమ" ఇత్యాది ఋక్కునందు రథంతర సామము పుట్టినది. ఈ సామములచే అగ్నిపక్షములను ప్రార్థించఁగా యజమానుఁడీ యగ్నియందు బలమును స్థాపించినవాఁ డగును. ఋతుస్థాయజ్ఞాయజ్ఞియ నామక సామముచే అగ్నియొక్క పుచ్ఛమును ఉపస్థానము చేయవలెను. "వసన్త" మిత్యాది ఋక్కునందు ఋతుస్థాయజ్ఞాయజ్ఞియ నామక సామము పుట్టినది. ఈ సామముచే పుచ్ఛోపస్థానము చేయఁగా నగ్ని ఋతువులందే ప్రతిష్ఠితుఁ డగును. వృష్ఠస్తోత్ర గతములయిన సామములచే సర్వాగ్నిని ఉపస్థానము చేయవలెను. ఈ యుపస్థానముచే శరీరకాంతి ప్రాప్తించును. ఇచట పక్ష్యాకారమున చితమైయున్న యగ్నియొక్క తత్తదవయవములను ప్రార్థన చేయుట విధింపఁబడినది. సామములచే ప్రార్థన చేయుట అనఁగా సామగానముచే ప్రార్థించుట యని భావము.

2. అర్థము: ప్రజాపతిః=ప్రజాపతి, ఆగ్నిమ్=అగ్నిని, అసృజత=సృజించెను. సః=ఆ యగ్ని, సృష్టః=సృష్టింపఁబడిన వాఁడై, అస్మాత్=ఈ ప్రజాపతినుండి, పరాజైత్=పరాచీనుఁ డయ్యెను. (సః=ఆ ప్రజాపతి), తమ్=ఆ యగ్నిని, వారవన్తీయేన=వారవన్తీయ నామక సామముచేత, అవారయత=వారించెను. తత్=ఆ కారణము వలన, వారవన్తీయస్య=వారవన్తీయ సామమునకు, వారవన్తీయత్వమ్=నివారింపఁట అను నర్థము కల వారవన్తీయమను పేరు, సిద్ధ్యతి=సిద్ధించుచున్నది. శ్వైత్యేన=శ్వైత్య నామక సామవిశేషముచే, శ్వేతీ=అగ్నిని స్వ వశునిగా, అకురుత=చేసెను. తత్=ఆ కారణమువలన, శ్వైత్యస్య=శ్వైత్య నామక సామమునకు, శ్వైత్యత్వమ్=స్వాధీనపఱచుట అను అర్థము కల 'శ్వేతి' అను పేరు, సిద్ధ్యతి=సిద్ధించుచున్నది. వారవన్తీయేన=వారవంతీయ సామముచే, ఉపతిష్ఠతే యత్=ఉపస్థానము చేయుచున్నచో, (సః=ఆ యుపస్థానము చేసిన యజమానుఁడు,) ఏనమ్=ఈ పరాచీనుఁ డగుచున్న యగ్నిని, వారయతే ఏవ=నిశ్చయముగ వారించుచున్న వాఁ డగుచున్నాఁడు. శ్వైత్యేన=శ్వైత్య నామక సామముచేత, శ్వేతీ కురుతే=అగ్నిని స్వాధీనునిగాఁ చేసికొనుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వము ప్రజాపతి అగ్నిని సృజించెను. సృజింపఁబడిన యా యగ్ని ప్రజాపతినుండి వెడలిపోయెను. అప్పుడు ప్రజాపతి 'వారవన్తీయ' మనెడి సామమును గానము చేసి, యీ యగ్నిని నివారించెను. నివారణ సాధన మగుటచే ఈ సామమునకు 'వారవన్తీయ' మను పేరు సార్థక మైనది. "అశ్వం న త్వా వారవన్తమ్" అను ఋక్కునం దీ వారవన్తీయ సామ ముత్పన్న మైనది. నివారింపఁబడిన యీ యగ్నిని ప్రజాపతి శ్వేత మను సామమును గానము చేసి, స్వాధీనుని చేసికొనెను. శ్వైతీ (స్వాధీన) కరణ సాధన మగుటచే ఈ సామమునకు శ్వైత్య మను పేరు సార్థక మైనది. "అభిప్రవః సురాధసమ్" అను ఋక్కునందు ఈ శ్వైత్య సామము పుట్టినది. కావున చయనకర్త 'వారవన్తీయ' సామముచే చీయమానాగ్ని నుపస్థానము చేయవలెను. అప్పు డా యజమానుఁ డగ్నిని నివారించును. మఱియు ఆ యజమానుఁడు 'శ్వైత్య' నామక సామముచే ఈ యగ్నిని ఉపస్థానము చేయవలెను. ఈ యుపస్థానము చేసిన యజమానుఁ డగ్నిని స్వాధీనుని చేసికొనును. చయనకర్త చిత్యాగ్నికి రెండు శ్రోణులందు ఉపస్థానము చేయవలెను. ఈ యుపస్థానము చేసిన యజమానుఁ డగ్నిని నిశ్చయముగ స్వాధీనునిఁ జేసికొనును. ఉపస్థానమునకై యిచట సామద్వయము విధించఁబడినది.

3. అర్థము: ప్రజాపతేర్హృదయేన=ప్రజాపతేర్హృదయమ్ అనెడి సామముచే, అపివక్షం ప్రతి=చిత్యాగ్నియొక్క వక్షసంధి స్థానమును గూర్చి, ఉపతిష్ఠతే=ఉపస్థానము చేయవలెను. (అయమ్=ఈ యుపస్థానము చేసిన యజమానుఁడు,) అస్య=ఈ యగ్నియొక్క, ప్రేమాణమ్=ప్రీతిని, గచ్ఛత్యేవ=నిశ్చయముగ పొందుచున్నాఁడు.

తాత్పర్యము: చయనకర్త ప్రజాపతేర్హృదయ మనెడి సామముచే చిత్యాగ్నియొక్క వక్షసంధి స్థానము నుపస్థానము చేయవలెను. ఉపస్థానముచేత యజమానుఁ డగ్నియొక్క ప్రేమను నిశ్చయముగ పొందును. ఋగ్రహిత స్తోమములందు పుట్టిన సామము ప్రజాపతేర్హృదయ మను పేరు కలది. ఆ స్తోమములందు ప్రజాపతేర్హృదయ మను శబ్ద ముంఱుటవలన ఈ సామమున కీ పేరు వచ్చినది. ప్రేమన్ శబ్దమునకు పుంలింగమునందు ద్వితీయైక వచనాంతము ప్రేమాణ మని యుండును. ఈ ప్రయోగము అరుదుగా నుండును. వక్షసంధ్యవ స్థానమునకై యిచట సామాంతరము విహిత మైనది.

4. అర్థము: (హే ఇష్టకేః=ఓ యిష్టకా!,) ప్రాచ్యా దిశా=తూర్పుదిక్కుతోడను, గాయత్రేణ ఛన్దసా=గాయత్ర నామక ఛందస్సుతోడను, అగ్నినా దేవతయా=అగ్నిరూప దేవతతోడను, అగ్నేః శీర్ష్ణా=అగ్నియొక్క శిరస్సు తోడను, (సహితః=కూడినవాఁడనై, అహమ్=నేను,) త్వా=నిన్ను, అగ్నేః=అగ్నియొక్క, శిరః=శిరస్థానమునందు, సాదయామి=ఉంచుచున్నాను. (హే ఇష్టకేః=ఓ యిష్టకా!) దక్షిణయా దిశా=దక్షిణదిక్కుతోడను, త్రైష్టుభేన ఛన్దసా=త్రిష్టుప్ ఛన్దస్సుతోడను, ఇన్ద్రేణ దేవతయా=ఇంద్రరూప దేవతతోడను, అగ్నేః పక్షిణా=అగ్నియొక్క పక్షము (ఱెక్క) తోడను, (సహితః=కూడినట్టి, అహమ్=నేను), అగ్నేః పక్షమ్=అగ్నియొక్క పక్షస్థానమునందు, త్వా=నిన్ను, సాదయామి=ఉంచుచున్నాను. (హే ఇష్టకేః=ఓ యిష్టకా!), ప్రతీచ్యా

దిశా=పశ్చిమ దిక్కుతోడను, జాగతేన ఛన్దసా=జాగతమను ఛందస్సుతోడను, సవిత్రా దేవతయా=సవిత్ర రూప దేవతతోడను, అగ్నేః పుచ్ఛేన=అగ్నియొక్క పుచ్ఛము (తోక) తోడను, (సహితః=కూడిన, అహమ్=నేను), త్వా=నిన్ను, అగ్నేః=అగ్నియొక్క, పుచ్ఛమ్=పుచ్ఛస్థానమునందు, ఉపదధామి=ఉపధానము చేయుచున్నాను. (హే ఇష్టకే!=ఓ యిష్టకా!), ఉదీచ్యా దిశా=ఉత్తర దిక్కుతోడను, ఆనుష్టుభేన ఛన్దసా=అనుష్టుప్ ఛందస్సుతోడను, మిత్రావరుణాభ్యాం దేవతయా=మిత్రావరుణ దేవతల రూపమైన దేవతతోడను, అగ్నేః పక్షేణ=అగ్నియొక్క పక్షముతోడను, (సహితః=కూడిన, అహమ్=నేను), అగ్నేః పక్షమ్=అగ్ని యొక్క పక్షస్థానమునందు, ఉపదధామి=ఉపధానము చేయుచున్నాము. ఊర్ధ్వయా దిశా=ఊర్ధ్వదిక్కు తోడను, పాఙ్క్తేన ఛన్దసా=పంక్తిచ్ఛందస్సుతోడను, బృహస్పతినా దేవతయా=బృహస్పతిరూప దేవత తోడను, అగ్నేః పృష్ఠేన=అగ్నియొక్క పృష్ఠముతోడను, (సహితః=కూడిన, అహమ్=నేను), త్వా=నిన్ను అగ్నేః=అగ్నియొక్క, పృష్ఠమ్=పృష్ఠస్థానమునందు, ఉపదధామి=ఉపధానము చేయుచున్నాను.

తాత్పర్యము: అయిదు ఆత్మేష్టకల యుపధానమును విధించుటకు ముందుగా తదుపధాన సాధనములైన అయిదు మంత్రము లిచట చెప్పఁబడుచున్నవి. ఓ యిష్టకా: ప్రాచీదిశతోడను, గాయత్ర చ్ఛందస్సుతోడను, అగ్ని రూప దేవతతోడను, అగ్నియొక్క శిరస్సుతోడను కూడినవాఁడనై నేను నిమ్ను అగ్నియొక్క శిరస్థానము నం దుంచుచున్నాను. ఇది యొక మంత్రము. ఇట్లే మిగిలిన నాలుగు మంత్రములకు తాత్పర్యమును గ్రహించ వలయును. శిరః, పక్షమ్, పుచ్ఛమ్, పక్షమ్, పృష్ఠమ్ - అను పదములు సప్తమ్యర్థమున ద్వితీయాం తములుగా ప్రయుక్తము లైనవి.

5. అర్థము: యః వై=ఏ యజమానుఁడైతే, అపాత్మానమ్=శరీర రహితమైన, అగ్నిమ్=అగ్నిని, చినుతే=చయనము చేయుచున్నాఁడో, సః=ఆ యజమానుఁడు, అముష్మిన్ లోకే=స్వర్గలోకమునందు, అపాత్మా=శరీరరహితుఁడు, భవతి=అగుచున్నాఁడు. యః=ఏ యజమానుఁడు, సాత్మానమ్=శరీరసహితునిగా, చినుతే=చయనము చేయుచున్నాఁడో, సః=ఆ యజమానుఁడు, అముష్మిన్ లోకే=స్వర్గలోకమునందు, సాత్మా=శరీర సహితుఁడుగా, భవతి=అగుచున్నాఁడు. (అతః=ఈ కారణమువలన,) ఆత్మేష్టకాః=ఆత్మేష్టకలను, ఉప దధాతి=ఉపధానము చేయవలెను. ఏషః వై=శిరః పక్ష పుచ్ఛ రూప శరీరమే, అగ్నేః=అగ్నియొక్క, ఆత్మా=శరీరము. (తస్మాత్=ఆ కారణమువలన, ఏతదుపధానేన=ఈ ఆత్మేష్టకోపధానముచేత,) అగ్నిమ్=అగ్నిని, సాత్మానమేవ=శరీరముతో కూడిన వానినిగానే, చినుతే=చయనము చేసినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము: అగ్నిని శరీరరహితునిగ చయనము చేసిన యజమానుఁడు స్వర్గమునందు శరీరరహితుఁడుగా మండును. శరీరసహితునిగ చయనము చేసిన యజమానుఁడు స్వర్గమునందు సశరీరుఁడుగ నుండును. శిరః పక్ష పుచ్ఛ రూప శరీరము అగ్నియొక్క ఆత్మ. తన్నిష్పాదకము లగుటచేత ఈ యాత్మేష్టకల నుపధానము చేయవలెను. శిరః ప్రభృత్యవయవ సంఘమే అగ్నియొక్క శరీరము. ఈ యిష్టకోపధానముచేత యజమానుఁడగ్నిని శరీరసహితునిగానే చయనము చేసినవాఁడగును. ఇచట ఆత్మేష్టకోపధానము విహితమైనది.

6. అర్థము: యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ పూర్వోక్తవిధముగ, వేద=తెలిసికొనుచున్నాఁడో, సః=ఆ యజమానుఁడు, అముష్మిన్ లోకే=స్వర్గలోకమునందు, సాత్మా=శరీరసహితుఁడు, భవతి=అగుచున్నాఁడు.

తాత్పర్యము: ఈ పూర్వోక్తవిధమును తెలిసికొనిన పురుషుఁడు స్వర్గలోకమునందు శరీరసహితుఁడుగ మండును. ఇచట వేదనము ప్రశంసింపఁబడినది.

అష్టమానువాకము సమాప్తము.

అథ పఞ్చమకాణ్డే పఞ్చమ ప్రపాఠకే నవమోఽనువాకః ।

మూలము: [1]అగ్న ఉదధే యా త ఇషుర్యవా నామ తయా నో మృడ తస్యాస్తే నమస్తస్యాస్త ఉప జీవన్తో భూయాస్మాగ్నే ద్రుద్ర గహ్య కిగ్ంశిల వన్య యా త ఇషుర్యవా నామ తయా నో మృడ తస్యాస్తే నమస్తస్యాస్త ఉపజీవన్తో భూయాస్మ [2]పఞ్చ వా ఏతేఽగ్నయో యచ్ఛితయ ఉదధిరేవ నామ ప్రథమో ద్రుద్రః (౧) ద్వితీయో గహ్యస్తృతీయః కిగ్ంశిలశ్చతుర్థో వన్యః పఞ్చమస్తేభ్యో యదాహుతీర్న జుహుయాదధ్వర్యుం చ యజమానం చ ప్ర దహేయు ర్యదేతా ఆహుతీ ర్జుహోతి భాగధేయేనైవైనాఞ్ఛమయతి నాఽఽర్తిమార్ఛత్యధ్వర్యుర్న యజ మానో [3]వాఙ్మ ఆసన్నసోః ప్రాణోఽక్ష్యోశ్చక్షుః కర్ణయోఃశ్రోత్రం బాహువో ర్బలమూరువో రోజోఽరిష్టా విశ్వాన్యఙ్గాని తనూః (౨) తనువా మే సహ నమస్తే అస్తు మా మా హిగ్ంసీ [4]రవ వా ఏతస్మాత్పాప్మాఽఽక్రామన్తి యోఽగ్నిం చిన్వన్నధిక్రామతి వాఙ్మ ఆసన్నసోఃప్రాణ ఇత్యాహ ప్రాణానేవాఽత్మన్ధత్తే [5]యో రుద్రో అగ్నౌ యో అప్సు య ఓషధీషు యో రుద్రో విశ్వా భువనాఽఽవివేశ తస్మై రుద్రాయ నమో అస్త్వ్[6]హుతిభాగా వా అన్యే రుద్రా హవి ర్భాగాః (౩) అన్యే శతరుద్రీయగ్ం హుత్వా గావీధుకం చరుమేతేన యజుషా చరమాయా మిష్టకాయాం ని దధ్యాద్భాగధేయేనైవైనగ్ం శమయతి తస్య వై శతరుద్రీయగ్ం హుత మిత్యాహు ర్యస్యైతదగ్నౌ క్రియత ఇతి [7]వసవస్త్వా రుద్రైఃపురస్తాత్పాన్తు పితరస్త్వా యమ

రాజానః పితృభిర్దక్షిణతః పాన్త్వాదిత్యాస్త్వా విశ్వైర్దేవైః పశ్చాత్పాన్తు ద్యుతానస్త్వా మారుతో మరుద్భిరుత్తరతః పాతు (౪) దేవాస్త్వేన్ద్రజ్యేష్ఠా వరుణరాజానోఽధస్తాచ్చోపరిష్టాచ్చ పాన్తు సేన వా ఏతేన పూతో న మేధ్యో న ప్రోక్షితో యదేనమతః ప్రాచీనం ప్రోక్షతి యత్పంచిత మాజ్యేన ప్రోక్షతి తేన పూతస్తేన మేధ్యస్తేన ప్రోక్షితః (౫)॥ (దుద్రస్తనూ ర్హవిర్భాగాః పాతు ద్వాత్రిగ్ంశచ్చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే పఞ్చమ ప్రపాఠకే నవమోఽనువాకః ॥ ౯ ॥

## వేదార్థదీపిక

**అవతారిక:** అష్టమానువాకమునందు ఉపస్థానము ఆశ్లేష్టకోపధానము చెప్పఁబడినవి. ఈ నవమానువాకమునందు ఆహుత్యాదులు చెప్పఁబడుచున్నవి.

1. **అర్థము:** హే ఉదధే అగ్నే!-ఉదధి నామకుఁడవైన ఓ యగ్నీ!, తే-నీకు, యువా నామ ఇషుః-యువా నామక మైన బాణము, (యా అస్తి-ఏది కలదో,) తయా-దానిచేత, నః-మమ్ము, మృడ-సుఖపెట్టుము. తే-నీయొక్క, తస్యాః-ఆ యిషువునకు, నమః-నమస్కారము, (అస్తు-అగుఁగాక). తే-నీయొక్క, తస్యాః-ఆ యిషువుయొక్క, (ప్రసాదాత్-అనుగ్రహమువలన,) ఉపజీవన్తః-యోగ్యజీవనముతోఁ గూడినవారము, భూయాస్మ-అగుదుము గాక. 2హే దుద్ర అగ్నే!-'దుద్ర' నామకుఁడవైన ఓ యగ్నీ!, తే, యువానామ, ఇషుః, (యా, అస్తి) తయా, నః మృడ. తే, తస్యాః, నమః. తే, తస్యాః, (ప్రసాదాత్,) ఉపజీవన్తః, భూయాస్మ. 3హే గహ్య అగ్నే!-గహ్య నామకుఁడవైన ఓ యగ్నీ!, తే, యువా, నామ, ఇషుః, (యా, అస్తి), తయా, నః, మృడ. తే, తస్యాః, నమః. తే, తస్యాః, (ప్రసాదాత్,) ఉపజీవన్తః, భూయాస్మ, 4హే కింశిల అగ్నే!-కింశిల నామకుఁడవైన ఓ యగ్నీ!, తే, యువా నామ, ఇషుః, (యా, అస్తి,) తయా, నః, మృడ. తే, తస్యాః, నమః. తే, తస్యాః, (ప్రసాదాత్,) ఉపజీవన్తః, భూయాస్మ. హే వన్య అగ్నే!, తే, యువా నామ, ఇషుః. (యా అస్తి.) తయా, నః, మృడ. తే, తస్యాః, నమః. తే, తస్యాః, (ప్రసాదాత్,) ఉపజీవన్తః, భూయాస్మ. నమశ్శబ్ద సాన్నిధ్యమువలన 'తస్యై' అని ఉండవల యుము. 'తస్యాః' అని యున్నది. ఛాందసము.

**తాత్పర్యము:** ఉదధి అను పేరు గల ఓ యగ్నీ! యువా అను పేరు గల నీ బాణముచే మమ్ము సుఖపెట్టుము. ఆ నీ బాణమునకు నమస్కారము. ఆ నీ బాణముయొక్క అనుగ్రహమువలన మేము యోగ్యజీవనము కలవార మగుదుము గాక. 'దుద్ర', 'గహ్య', కింశిల, 'వన్య' - అను పదములు అగ్ని పదమునకు విశేషణములు, అనఁగా ఉదధీత్యాది పదము లయిదు అగ్నినామధేయములు. లేదా ఒక్కొక్క అగ్నికి ఒక్కొక్క నామ

ధేయమని గ్రహింపవచ్చును. "యా, తే, ఇషుః "ఇత్యాది పదములకు ఒకమారు అర్థము వ్రాయఁబడినది. కావున మిగిలిన నాలుగువాక్యములలోని యా పదములకు మఱల అర్థము వ్రాయలేదు. 'యువా' అనునది ఇషువునకు పేరు. పరశరీరమునందు శీఘ్రముగ గ్రుచ్చుకొనును కావున ఆ యిషువునకు యువా అను పేరు ఏర్పడినది. ఇవి ఆహుతి మంత్రములు.

2. అర్థము: చితయః యత్-చితు లేవి కలవో, ఏతే వై-ఇవియే, పఞ్చ అగ్నయః-ఐదు అగ్నులు. (తత్ర-ఆ యగ్ను లలో,) ఉదధిః నామైవ-ఉదధి యనునదియే, ప్రథమః-మొదటి యగ్ని. దుగ్ధః-దుగ్ధ నామకాగ్ని, ద్వితీయః-రెండవది. గహ్యః-గహ్య నామకాగ్ని, తృతీయః=మూఁడవది. కింశిలః-కింశిల నామకాగ్ని, చతుర్థః-నాల్గవది. వన్యః-వన్య నామకాగ్ని, పఞ్చమః-ఐదవది. తేభ్యః-ఆ యగ్నులకొఱకు, ఆహుతీః=ఆహుతులను, న జుహుయాత్ యత్-హోమము చేయనిచో, (తే-ఆ యగ్నులు,) అధ్వర్యుం చ-అధ్వర్యుని, యజమానం చ-యజమానుని కూడ, ప్రదహేయుః-మిక్కిలి దహింపఁజేయును. ఏతాః ఆహుతీః-ఈ యాహుతులను, జుహోతి యత్-హోమము చేయుచున్నచో, (అయమ్=ఈ హోమము చేసిన యజమానుఁడు,) భాగధేయైవ-అగ్నులయొక్క ఆహుతి రూపమైన భాగముచేతనే, ఏనాన్-ఈ ఉదధ్యాది వంచాగ్నులను, శమయతి=శాంతింపఁజేయుచున్నాఁడు. (తదా-అప్పుడు,) అధ్వర్యుః-అధ్వర్యుఁడు, ఆర్తిమ్=దుఃఖమును, నార్ఛతి=పొందుట లేదు. యజమానః-యజమానుఁడు, ఆర్తిమ్-బాధను, నార్ఛతి-పొందుట లేదు.

తాత్పర్యము: ఉపరితలమునందు క్రిందుగా నిష్పాదితములైన చితులే యీ ఉదధ్యాది వంచాగ్నులు. ఆ యగ్నులలో 'ఉదధి' మొదటి యగ్ని. దుగ్ధ నామకాగ్ని రెండవది. గహ్య నామకాగ్ని మూఁడవది. కింశిల నామకాగ్ని నాల్గవది. వన్య నామకాగ్ని అయిదవది. ఈ యగ్నులకు ఆహుతులను హోమము చేయనిచో అధ్వర్యుని యజమానుని ఈ యగ్నులు అధికముగ దహించును. కావున 'ఈ వంచాగ్నులకు అయిదు ఆహుతులను హోమము చేయవలెను' అను ఆహుతివిధి ఊహింపఁబడుచున్నది. ఈ యాహుతులను హోమము చేయుచో ఈ యగ్ని లధ్వర్యునిఁ గాని, యజమానునిఁ గాని దహింపవు. కావున అధ్వర్యు యజమానులు బాధను పొందరు.

3. అర్థము: మే-నాయొక్క, వాక్-వాగింద్రియము, ఆసన్-ముఖమునందు, (సుస్థితా భవతు-మంచిస్థితి కలదగుఁగాక), ననోః-నాసికారంధ్రములందు, ప్రాణః-ఉచ్ఛ్వాస నిశ్వాసాత్మక ప్రాణవాయువు, సుస్థితః భవతు-మంచిస్థితి కలదగుఁగాక. అక్ష్యోః-అక్షిగోళములందు, చక్షుః-చక్షురింద్రియము, సుస్థితం భవతు-మంచిస్థితి కలదగుఁగాక. కర్ణయోః-కర్ణగోళములందు, శ్రోత్రమ్-శ్రోత్రేంద్రియము, సుస్థితం భవతు-మంచిస్థితి కలదగుఁగాక. బాహుహోః-బాహువులందు, బలమ్-నానావిధ వ్యాపార సామర్థ్యము. అస్తు-ఉండుఁగాక. ఊరువోః-తొడలయందు, ఓజః-గమన సామర్థ్యము, అస్తు-ఉండుఁగాక. విశ్వాని అఙ్గాని-సర్వావయవములు, అరిష్టా(ని)=హింసా రహితములు, భవన్తు-అగుఁగాక. తనూః-అవయవియైన శరీరము, (అరిష్టా=హింసారహితము, భవతు-అగుఁగాక). మే-నాయొక్క, తనువా సహ-శరీరముతోఁ గూడ, తే-నీ కొఱకు, నమః-నమస్కారము, అస్తు-అగుఁగాక. మా=నన్ను, మా హింసీః-హింసింపకుము.

తాత్పర్యము: ఓ యగ్నీ! నా వాగింద్రియము ముఖమునందు, ఉచ్ఛ్వసనిశ్వాసాత్మక ప్రాణవాయువు నాసికారంధ్రమునందు, నేత్రగోళములందు చక్షురింద్రియము, కర్ణగోళములందు శ్రోత్రేంద్రియము సుస్థితము లగుఁగాక. నా బాహువులందు నానావిధ వ్యాపార సామర్థ్యము, ఊరువులందు గమన సామర్థ్యము బాగుగ నుండుఁగాక. సర్వావయవములు అవయవియైన శరీరము హింసారహితము లగుఁగాక. ఓ యగ్నీ! నీకు సాష్టాంగ నమస్కారము. నన్ను హింసింపకుము. యజమానుఁడు ఉపరితలమునన్న చితులదగ్గఱ ఎక్కుచు, క్రిందమన్న చితులదగ్గఱ దిగుచు జపము చేయుటకై యీ మంత్రము చెప్పఁబడినది.

4. అర్థము: యః=ఏ యజమానుఁడు, అగ్నిమ్=అగ్నిని, చిన్వన్=చయనము చేయుచు, అధిక్రామతి=అధిరోహించి పాదముచే నతిక్రమించుచున్నాఁడో, ఏతస్మాత్=ఈ యతిక్రమించిన యజమానునినుండి కాని, అధ్వర్యుని నుండి కాని, ప్రాణాః=ప్రాణములు, అపక్రామన్తి వై=నిశ్చయముగ తొలఁగిపోవును. (తస్మాత్=ఆ కారణ ముపలన, ఇమం మంత్రమ్=ఈ పూర్వోక్త మంత్రమును, జపేత్=జపించవలెను.) "వాఙ్మ ఆసన్నసోఃప్రాణః" ఇతి ఆహ="వాఙ్మ ఆసన్నసోఃప్రాణః" అని యీ మంత్రము చెప్పుటవలన, (అయమ్=ఈ యజమానుఁడు,) ఆత్మన్=శరీరమునందు, ప్రాణాన్=ప్రాణములను, ధత్తే ఏవ=నిశ్చయముగ ధరించును.

తాత్పర్యము: అగ్నిచయనము చేయుచు యజమానుఁడు కాని, అధ్వర్యుఁడు కాని యగ్ని నధిరోహించి పాదముచే నతిక్రమించినచో ఇతనినుండి ప్రాణము లన్నియు తొలఁగిపోవును. ఈ దోషము పోవుటకై యజమానుఁడు 'వాఙ్మ ఆసన్నసోఃప్రాణః" ఇత్యాది మంత్రమును ఉపరితలమునమున్న చితులదగ్గఱ అధిరోహించుచు, క్రింద నున్న చితులదగ్గఱ దిగుచు జపించవలెను. ఈ జపవిధి యిచట ఉన్నేయ మైనది. "వాఙ్మ ఆసన్నసోఃప్రాణ ఇత్యాహ" అనుచోట 'ఆహ' అనుటకు బదులుగ 'బ్రూయాత్' అని యున్నచో "వాఙ్మ ఆసన్నసోఃప్రాణః" అను మంత్రమును వలుకవలయునని (జపించవలెనని) యర్థము సిద్ధించునుకావున అప్పుడు జపవిధి వాచ్యమే యగును. "వాఙ్మ ఆసన్నసోఃప్రాణః" అని మంత్రము చెప్పియుండుటచే ఈ మంత్రమును జపించుచున్న యజమానుఁడు తనయందు సర్వ ప్రాణములను ధరించును. ఇది జపవిధి.

5. అర్థము: యః రుద్రః=ఏ రుద్రదేవతారూపాగ్ని, అగ్నౌ=లౌకికమైన అంగార రూపాగ్నియందు, (ప్రవిశ్య=ప్రవేశించి, గూఢః వర్తతే=గూఢముగ నుంటున్నాఁడో), యః=ఏ యగ్ని, అప్సు=ఉదకములందు, ప్రవిశ్య=ప్రవేశించి, గూఢః వర్తతే=గూఢముగ నుంటున్నాఁడో,) యః=ఏ యగ్ని, ఓషధీషు=ఓషధులందు, (ప్రవిశ్య, గూఢః వర్తతే=గూఢముగ నుంటున్నాఁడో,) యః=ఏ యగ్ని, ఓషధీషు=ఓషధులందు, (ప్రవిశ్య, గూఢః వర్తతే;) యః రుద్రః=ఏ రుద్రదేవరూపాగ్ని, విశ్వా భువనాని=సర్వలోకములను, ఆవివేశ=వ్యాపించియుండెనో, తస్మై రుద్రాయ=ఆ రుద్రదేవరూపాగ్నికొఱకు, నమః=నమస్కారము.

తాత్పర్యము: లౌకికమైన యంగార రూపాగ్నియందు, ఉదకాదులందును ప్రవేశించి గూఢముగనున్న రుద్రరూపాగ్నికి నమస్కారము. చరుహోమమును విధించుటకు ముందుగ ఆ హోమమంత్ర మిచ్చట చెప్పఁబడినది.

6. అర్థము: అన్యే రుద్రాః=ఇతర రుద్రులు, ఆహుతిభాగాః వై=ఆహుతిని పొందువారే. అన్యే=మఱికొందఱు రుద్రులు, హవిర్భాగాః=హవిస్సును పొందువారు. శతరుద్రీయం హుత్వా=శతరుద్రీయ హోమమును చేసి, గావీధుకం చరుమ్=గావీధుకమైన చరువును, ఏతేన యజుషా="యో రుద్రో అగ్నౌ" ఇత్యాదికమైన యీ పూర్వోక్త మంత్రముచేత, చరమాయామ్=చివరిదియైన, ఇష్టకాయామ్=ఇష్టకయందు, నిదధ్యాత్=ఉంచవలెను. (అనేన=ఈ ఉపధానముచేత, అయమ్=ఈ యజమానుఁడు,) భాగధేయేనైవ=అగ్నియొక్క భాగముచేతనే, ఏనమ్=ఈ యగ్నిని, శమయతి=శాంతింపఁజేయుచున్నాఁడు, యస్య=ఏ యజమానునియొక్క, అగ్నౌ=అగ్నియందు, ఏతత్=ఈ చరూపధానము, క్రియతే=చెయుఁబడుచున్నదో, తస్య తైవ=ఆ యజమానునియొక్కయే, శతరుద్రీయమ్=శతరుద్రీయ హోమము, హుతమితి=హుత మయినపని, ఆహుః=అభిజ్ఞులు చెప్పిరి.

తాత్పర్యము: "సహస్రాణి సహస్రశో యే రుద్రాః" అను శ్రుతి ననుసరించి యనేక రుద్రులు కలరని తెలియుచున్నది. వారిలో కొందఱు ఆహుతిని పొందువారే కలరు. వారి నిమిత్తము శతరుద్రీయహోమము చెప్పఁబడినది. మఱికొందఱు హవిస్సును పొందువారు కలరు. వారికై "యో రుద్రో అగ్నౌ" అనెడి పూర్వోక్త మంత్రముచేత చరమేష్టకయందు గవీధుక ధాన్యము నుండి నిష్పన్నమైన చరువు నుపధానము చేయవలెను. ఈ యజమానుఁడీ హవిర్భాగముచేత ఈ యగ్నిని శాంతింపఁజేయుచున్నాఁడు. చయనమునందు చరూప

ధానము చేసిన యజమానునియొక్క శతరుద్రీయ హోమమే సఫల మగునని, చరూవధానము లేకుండ చేసిన శతరుద్రీయ హోమము నిష్ఫల మగుననియు నభిజ్ఞులు చెప్పుచున్నారు.

7. అర్థము: (హే అగ్నే!=ఓ యగ్నీ!) త్వా=నిన్ను, వసవః=అష్ట వసువులు, రుద్రైః=ఏకాదశ రుద్రులతోఁ గూడ, పుర స్తాత్=తూర్పుదిక్కునందు, పాన్తు=రక్షింతురు గాక. యమరాజానః=యముఁడు రాజుగాఁ గల, పితరః= పితృదేవతలు, పితృభిః=ఇతర పితృదేవతలతోఁ గూడ, త్వా=నిన్ను, దక్షిణతః=దక్షిణ దిక్కునందు, పాన్తు= రక్షింతురు గాక. ఆదిత్యాః=ద్వాదశాదిత్యులు, విశ్వే దేవైః=విశ్వేదేవతలతోఁ గూడ, పశ్చాత్=పశ్చిమ దిక్కునందు, త్వా=నిన్ను, పాన్తు=రక్షింతురు గాక. ద్యుతానః=ద్యుతాన నామకుఁడైన, మారుతః=మరున్నాయ కుఁడు, మరుద్భిః=మరుద్గణములతోఁ గూడ, ఉత్తరతః=ఉత్తర దిక్కునందు, త్వా=నిన్ను, పాతు=రక్షించుఁ గాక. ఇన్ద్రజ్యేష్ఠాః=వయో గుణములచే నింద్రుఁడు అధికుఁడుగాఁ గల, దేవాః=దేవతలు, వరుణరాజానః= వరుణుఁడు రాజుగాఁ గల, దేవాః=దేవతలును, త్వా=నిన్ను, అధస్తాత్=అధోదిక్కునందు, ఉపరిష్టాచ్చ= ఊర్ధ్వదిక్కునందును, పాన్తు=రక్షింతురు గాక.

తాత్పర్యము: ఓ యగ్నీ!, నిన్ను అష్ట వసువులు, ఏకాదశ రుద్రులతోఁ గూడ తూర్పుదిక్కునందు రక్షింతురు గాక. యముఁడు రాజుగాఁ గల పితృదేవతలు ఇతర పితృదేవతలతోఁ గూడ నిన్ను దక్షిణ దిక్కునందు రక్షింతురు గాక. ద్వాదశాదిత్యులు విశ్వేదేవతలతోఁ గూడ నిన్ను పశ్చిమ దిక్కునందు రక్షింతురు గాక. అధిక ప్రకాశ వంతుఁడును, మరుత్తులకు స్వామియునగు ద్యుతాన నామక మరుత్తు మరుద్గణములతోఁ గూడ నిన్ను, ఉత్తర దిక్కునందు రక్షించుఁ గాక. వయో గుణములచే నింద్రుఁడు అధికుఁడుగాఁ గల దేవతలును, వరు ణుఁడు రాజుగాఁ గల దేవతలును, (ఉభయవిధ దేవతలు) నిన్ను అధోదిక్కునందు, ఊర్ధ్వ దిక్కునందును రక్షింతురు గాక. అగ్నిని ఆజ్యముతో ప్రోక్షించుటకై యీ మంత్రము చెప్పఁబడినది.

8. అర్థము: అతః=ఈ యాజ్యప్రోక్షణముకంటె, ప్రాచీనమ్=పూర్వము, ఏనమ్=ఈ యగ్నిని, ప్రోక్షతి యత్=("సహ స్రస్య ప్రమా అసి" అను మంత్రముచేత హిరణ్య శకలములతో) ప్రోక్షించినచో, (తదానీమ్=అప్పుడు,) ఏతేన=ఈ ప్రోక్షణముచేత, (అయమ్=ఈ యగ్ని) పూతః న భవతి=పవిత్రుఁ డగుట లేదు. వా=లేదా, మేధ్యః=యజ్ఞయోగ్యుఁడు, న భవతి=అగుట లేదు. ప్రోక్షితః=ప్రోక్షింపఁబడినవాఁడును, న భవతి=అగుట లేదు. సంచితమ్=బాగుగ చిక్కుఁడైన యగ్నిని, ఆజ్యేన=నేతితో, ప్రోక్షతి యత్="వసవస్త్వా రుద్రైః" ఇత్యాది మంత్రముచే ప్రోక్షించినచో, తేన=ఆ ప్రోక్షణముచేత, (అగ్నిః=అగ్ని,) పూతః=పవిత్రుఁడు, భవతి=అగుచున్నాఁడు. తేన=ఆ ప్రోక్షణముచేత, మేధ్యః=యజ్ఞయోగ్యుఁడు, భవతి=అగుచున్నాఁడు, తేన=ఆ ప్రోక్షణముచేత, ప్రోక్షితః=ప్రోక్షింపఁబడినవాఁడు, భవతి=అగుచున్నాఁడు.

తాత్పర్యము: చిత్యాగ్నిని ఆజ్యముచే ప్రోక్షణము చేయక పూర్వము "సహస్ర ప్రమా అసి" అను మంత్రముచే హిరణ్యశక లములచే ప్రోక్షించినచో ఆ యగ్ని హిరణ్యశకల ప్రోక్షణముచేత పవిత్రుఁడు కాఁడు. యజ్ఞయోగ్యుఁడును కాఁడు. ప్రోక్షితుఁడే కాఁడు. బాగుగ చయనము చేయఁబడిన యగ్నిని "వసవస్త్వా రుద్రైః" అను మంత్రముచే ఆజ్యముతో ప్రోక్షించినచో ఆ యాజ్యప్రోక్షణముచేతనే ఈ యగ్ని పవిత్రుఁడు, యజ్ఞ యోగ్యుఁడు నగును. మఱియు ప్రోక్షణముచేతనే ప్రోక్షితుఁ డగును. కావున హిరణ్యశకల ప్రోక్షణముకంటె పూర్వము "వసవస్త్వా రుద్రైః" ఇత్యాది మంత్రమును పఠించుచు చిత్యాగ్ని నాజ్యముచే ప్రోక్షించవలెను. ఇచట అగ్ని కాజ్య ప్రోక్షణము విధింపఁబడినది.

నవమానువాకము సమాప్తము.

## అథ పఞ్చమకాణ్డే పఞ్చమ ప్రపాఠకే దశమోఽనువాకః।

మూలము: [1]సమీచీ నామాసి ప్రాచీ దిక్తస్యాస్తేఽగ్ని రధిపతి రసితో రక్షితా యశ్చాధిపతి ర్యశ్చ గోప్తా తాభ్యాం నమస్తౌ నో మృడయతాం తే యం ద్విష్మో యశ్చ నో ద్వేష్టి తం వాం జమ్భే దధామ్యోజస్వినీ నామాసి దక్షిణా దిక్తస్యాస్త ఇన్ద్రోఽధిపతిః పృదాకుః ప్రాచీ నామాసి ప్రతీచీ దిక్తస్యాస్తే (౧) సోమోఽధిపతిః స్వజోఽవస్థావా నామాస్యుదీచీ దిక్తస్యాస్తే వరుణో ఽధిపతి స్తిరశ్చరాజి రధిపత్నిః నామాసి బృహతీ దిక్తస్యాస్తే బృహస్పతిరధిపతిః శ్విత్రో వశినీ నామాసీయం దిక్తస్యాస్తే యమోఽధిపతిః కల్మాషగ్రీవో రక్షితా యశ్చాధిపతి ర్యశ్చ గోప్తా తాభ్యాం నమస్తౌ నో మృడయతాం తే యం ద్విష్మో యశ్చ (౨) నో ద్వేష్టి తం వాం జమ్భే దధామ్యేతా వై దేవతా అగ్నిం చితగ్ం రక్షన్తి తాభ్యో యదాహుతీర్న జుహుయా దధ్వర్యుం చ యజమానం చ ధ్యాయేయు ర్యదేతా ఆహుతీ ర్జుహోతి భాగధేయే నైవైనా ఞ్ఛమయతి నార్తిమార్ఛత్యధ్వర్యుర్న యజమానో [2]హేతయో నామ స్థ తేషాం వః పురో గృహా అగ్నిర్వ ఇషవః సలిలో నీలిమ్నా నామ (౩) స్థ తేషాం వో దక్షిణా గృహాః పితరో వ ఇషవః సగరో వ్రజినో నామ స్థ తేషాం వః సశ్చాద్గృహాః స్వప్నో వ ఇషవో గహ్వరోఽవస్థావానో నామ స్థ తేషాం వ ఉత్తరాద్గృహా ఆపో వ ఇషవః సముద్రోఽధిపతయో నామ స్థ తేషాం వ ఉపరి గృహా వర్షం వ ఇషవోఽవస్వాన్న్యవ్యా నామ స్థ పార్థివాస్తేషాం

వ ఇహ గృహాః (౪) అన్నం వ ఇషవో నిమిషో వాతనామం తేభ్యో వో నమస్తే నో మృడయత తే యం ద్విష్మో యశ్చ నో ద్వేష్టి తం వో జమ్భే దధామి [4]హుతాదో వా అన్యే దేవా అహుతాదోఽన్యే తానగ్నిచిదేవోభయా న్ప్రీణాతి దధ్నా మధుమిశ్రేణేతా ఆహుతీ ర్జుహోతి భాగధేయేనైవైనా న్ప్రీణాత్యథో ఖల్వాహు రిష్టకా వై దేవా అహుతాద ఇతి (౫) అనువరిక్రామం జుహోత్యపరివర్గ మేవైనా న్ప్రీణాతి[5]మగ్నం స్తనమూర్జస్వన్తం ధయాపాం ప్రపీతమగ్నే సరిరస్య మధ్యే। ఉత్సం జుషస్వ మధుమన్తమూర్వ సముద్రియగ్ం వదనమా విశన్వ। [6]యో వా అగ్నిం ప్రయుజ్య న విముఞ్చతి యథాఽశ్వో యుక్తోఽవిముచ్యమానః క్షుధ్యన్పరాభవత్యేవ మస్యాగ్నిః పరా భవతి తం పరాభవన్తం యజమానోఽను పరా భవతి సోఽగ్నిం చిత్వా లూక్షః (౬) భవతీమగ్నం స్తనమూర్జస్వన్తం ధయాపామిత్యాజ్యస్య పూర్ణాగ్ం స్రుచం జుహోత్యేష వా అగ్నేర్వైశ్వానరో విముక్తైవాస్మా అన్నమపి దధాతి [7]తస్మాదాహుర్యశ్చైవం వేద యశ్చ న సుధాయగ్ం హ వై వాజీ సుహితో దధాత్యగ్నిర్వావ వాజీ తమేవ తత్ప్రీణాతి న ఏనం ప్రీతః ప్రీణాతి వసీయాన్భవతి ౭॥ (ప్రతీచీ దిక్తస్యాస్తే ద్విష్మో యశ్చ నిలిమ్పా నామేహ గృహా ఇతి లూక్షో వసీయాన్భవతి।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం వల్భమాష్టకే దశమోఽనువాకః ॥ ౧౦ ॥

## వేదార్థదీపిక

అవతారిక: పవమానువాకమునందు ఆహ్వాహూతులు, ప్రోక్షణము చెప్పఁబడినవి. ఈ దశమానువాకమునందు సర్పాహుత్యాదికము చెప్పఁబడుచున్నది.

1. అర్థము: హే ప్రాచీ దిక్!=ఓ తూర్పుదిక్కూ!, (త్వమ్=నీవు,) సమీచీ నామా='సమీచి' యను పేరు కలదానవు, అసి=అగుచున్నావు. తస్యాఃతే=అటువంటి నీకు, అగ్నిఃఅగ్నిదేవుఁడు, అధిపతిఃస్వామి. అసితఃకృష్ణసర్పము, రక్షితా=(నిన్ను) రక్షించునది. యఃఅధిపతిఃచ=ఏ అధిపతియు, యఃగోపాచ=ఏ రక్షకుఁడును, (స్తఃకలరో,) తాభ్యామ్=ఆ యుభయులకొఱకు, నమఃనమస్కారము. తౌ=ఆ యుభయులు, నఃనమ్ము, మృడయతామ్=సుఖపెట్టుదురు గాక. తే (వయమ్)=ఆ సుఖవంతులమైన మేము, యమ్=ఏ శత్రువును, ద్విష్మఃద్వేషించుచున్నామో, చ=మఱియు, యఃఎవఁడు, నఃమమ్ము, ద్వేష్టిద్వేషించుచున్నాఁడో, తమ్=ఆ ద్విధ శత్రువును, వామ్=మీ యుభయులయొక్క, జమ్భే=తెఱవఁబడిన ముఖమునందు, దధామి=స్థాపించుచున్నాను.

హే దక్షిణా దిక్!=ఓ దక్షిణ దిక్కూ!, (త్వమ్=నీవు,) ఓజస్వినీ=ఓజస్విని యను పేరు కలదానవు, అసి=అగుచున్నావు. తస్యాఃతే=అటువంటి నీకు, ఇన్ద్రఃఇంద్రుఁడు, అధిపతిఃస్వామి. వృదాకుఃఅజగర సర్పము, రక్షితా=(నిన్ను) రక్షించునది. యఃఅధిపతిఃచ, చ, యఃగోప్తా, తాభ్యామ్, నమఃతౌ, నఃమృడయతామ్. తే, (వయమ్), యమ్, ద్విష్మఃచ, యఃనఃద్వేష్టి, తమ్, వఃజమ్భే, దధామి.

హే ప్రతీచీ దిక్!=ఓ వశ్చిమ దిక్కూ!, (త్వమ్=నీవు,) ప్రాచీనామా, ప్రాచి అను పేరు గలదానవు, అసి=అగుచున్నావు. తస్యాఃతే=అటువంటి నీకు, సోమఃచంద్రుఁడు, అధిపతిఃస్వామి. స్వజఃస్వాధీన బల సర్పము, రక్షితా=(నిన్ను) రక్షించునది. యఃఅధిపతిశ్చ, చ, యఃగోప్తా, తాభ్యామ్, నమఃతౌ, నఃమృడయతామ్. తే (వయమ్) యమ్, ద్విష్మఃచ, యఃనఃద్వేష్టి, తమ్, వామ్, జమ్భే, దధామి. హే ఉదీచీ దిక్!=ఓ ఉత్తర దిక్కూ!, (త్వమ్=నీవు,) అవస్థావా='అవస్థావ' అను పేరు గలదానవు. అసి=అగుచున్నావు. తస్యాఃతే=అటువంటి నీకు, వరుణఃవరుణదేవుఁడు, అధిపతిఃస్వామి. తిరశ్చరాజిఃతిరశ్చరాజియైన సర్పము, రక్షితా=(నిన్ను) రక్షించునది. యఃఅధిపతిశ్చ, చ, యఃగోప్తా, తాభ్యామ్, నమఃతౌ, నఃమృడయతామ్. తే, (వయమ్,) యమ్, ద్విష్మఃచ, యఃనఃద్వేష్టి తమ్, వామ్, జమ్భే, దధామి.

హే బృహతీ దిక్!=ఓ ఊర్ధ్వదిక్కూ!, (త్వమ్=నీవు,) అధిపత్నీ నామా=అధిపత్ని అను పేరు కలదానవు, అసి=అగుచున్నావు. తస్యాఃతే=అటువంటి నీకు, బృహస్పతిఃబృహస్పతి, (దేవగురువు,) అధిపతిఃస్వామి. శ్వితఃశ్వితమైన సర్పము, రక్షితా=(నిన్ను) రక్షించునది. యఃఅధిపతిశ్చ, చ, యఃగోప్తా, తాభ్యామ్, నమఃతౌ, నఃమృడయతామ్. తే, వయమ్,) యమ్, ద్విష్మఃచ, యఃనఃద్వేష్టి, తమ్, వఃజమ్భే, దధామి, హే ఇయం దిక్!, ఓ భూమిరూపమైన అధోదిక్కూ!, (త్వమ్=నీవు,) వశినీ నామా=వశిని యను పేరుగలదానవు, అసి=అగుచున్నావు. తస్యాఃతే=అటువంటి నీకు, యమఃయమదేవుఁడు, అధిపతిఃస్వామి. కల్మాషగ్రీవఃకల్మాషగ్రీవమైన సర్పము, రక్షితా=(నిన్ను) రక్షించునది. యఃఅధిపతిశ్చ=ఏ యధిపతియు, చ=మఱియు, యఃగోప్తా=ఏ రక్షకుఁడును, (స్తఃకలరో,) తాభ్యామ్=ఆ యుభయులకొఱకు, నమఃనమస్కారము. తౌ=ఆ యుభయులు, నఃమమ్ము, మృడయతామ=సుఖపెట్టుదురుగాక. తే=ఆ సుఖవంతులమైన, (వయమ్=మేము,) యమ్=ఏ శత్రువును, ద్విష్మఃద్వేషించుచున్నామో, చ=మఱియు, యఃఏ శత్రువు, నఃమమ్ము, ద్వేష్టి=ద్వేషించు

చున్నాఁడో, తమ్=ఆ యుభయవిధ శత్రువును, వామ్=మీయొక్క, జమ్భ్యే=తెఱవఁబడిన నోటియందు, దధామి=స్థాపించుచున్నాను.

తాత్పర్యము: తేనెతోకలిపిన దధితో అఱు సర్పాహుతులు చేయుటకై ఆ యాహుతిమంత్రము లిచట చెప్పఁబడుచున్నవి "సమీచీనామాసి....తం వాం జమ్భ్యే దధామి." ఇది యొక మంత్రము. ఇట్లే దక్షిణాది దిగ్వాచక పద ఘటిత మంత్రము లయిదింటితో కలసి ఱఱు మంత్రములు. ఓ తూర్పుదిక్కూ! నీవు 'సమీచి' యను పేరు గల దానవు. సమ్యక్ అఞ్చతీతి సమీచీ=ప్రాతఃకాలానుష్ఠానమునకై బాగుగ ప్రవర్తించునదని సమీచీ పదము నకు వ్యుత్పత్త్యర్థము. అటువంటి నీకు అగ్నిదేవుఁడు స్వామి. కృష్ణసర్పము నిన్ను రక్షించునది. ఆ యధిపతికి, రక్షించునట్టి కృష్ణసర్పమునకును నమస్కారము. ఆ యుభయులు మమ్ము సుఖపెట్టుదురు గాక సుఖవంతులమైన మేము ద్వేష్టించు శత్రువును, మమ్ము ద్వేషించు శత్రువును తెఱవఁబడిన ఆ యుభయుల ముఖములం దుంచెదను. ఈ విధముగనే మిగిలిన దక్షిణాది దిక్పద ఘటిత మంత్రములకు తాత్పర్యమును గ్రహించవలెను. 2, 3, 4, 5 మంత్రములలోనికి "యశ్చ అధిపతిః యశ్చ గోప్తా తాభ్యాం నమస్తౌ నో మృడయతామ్, తే యం ద్విష్మో యశ్చ నో ద్వేష్టి తం వాం జమ్భ్యే దధామి" అను మంత్రభాగము అను వృత్తమగును. ఈ పదముల యనువృత్తిని సూచించుటకై యాఱవమంత్రములో ఈ పదములు పున రుక్తము లైనవి. ప్రథమ మంత్ర వ్యాఖ్యానమున ఈ పదములు వ్యాఖ్యానము చేయఁబడినవి, కావున ఈ పదములకు మఱల అర్థతాత్పర్యములను వ్రాయలేదు.

ఓ దక్షిణదిక్కూ! నీవు ఓజస్విని యను పేరు గల దానవు. ఓజస్విని యనఁగా బలవతి అని యర్థము. అట్టి నీకు ఇంద్రుఁడు స్వామి. అజగర సర్పము (పెనుఁబాము) నీకు రక్షకము. శేషము పూర్వము వలెనే గ్రాహ్యము. ఓ పశ్చిమ దిక్కూ! నీవు ప్రాచి అను పేరు గలదానవు. సాయంసంధ్యాద్యనుష్ఠానము నకై బాగుగ ప్రవర్తించునదని ప్రాచీపద వ్యుత్పత్త్యర్థము. సోమ దేవుఁడు నీకు స్వామి. 'స్వాధీన బలము కలది' అను నర్థము గల స్వజమను సర్పము నీకు రక్షకము. శేషము పూర్వవత్తు. ఓ ఉత్తర దిక్కూ! నీవు 'అవస్థావ' అను పేరు గలదానవు. మనుష్యాన్ అవస్థాపయతీతి అవస్థావా. మనుష్యులను అవస్థాపించున దని వ్యుత్పత్త్యర్థము. నీకు వరుణుఁడు స్వామి. 'తిరశ్చరాజి' యైన సర్పము రక్షకము. తిరశ్చీనాః కటకవల యాకారాః రాజయః=రేఖాః యస్య సః='తిరశ్చరాజిః' అని సమాసార్థము. అడ్డముగా కటకవలయాకార రేఖలు కలదని యర్థము. శేషము పూర్వవత్తు. ఓ ఊర్ధ్వ దిక్కూ! నీవు 'అధివక్త్రి' యను పేరు కలదానవు. అధి పాలయతీతి అధివక్త్రీ అని వ్యుత్పత్తి. ప్రౌఢమగుటచే బృహతి యని చెప్పఁబడినది. నీకు బృహస్పతి స్వామి. శ్విత్రమైన సర్పము నీకు రక్షకము. శేషము పూర్వవత్తు. ఇయం దిక్ అనఁగా ఈ భూమి రూపమైన అధో దిక్కు అని యర్థము. ఓ అధోదిక్కూ! నీకు యమదేవుఁడు స్వామి. కల్మాషగ్రీవమను సర్పము రక్షకము. నల్లని బిందువులు కంఠమునందుకలదని ఈ సమాసమున కర్థము. శేషము పూర్వవత్తు. శ్విత్రము=శ్వాస ధారణముచే పొంగునట్టి శరీరము కలది. కఱుచుటచే మనుష్య శరీరమును గూడ పొంగునట్లు చేయునదియు నైన సర్పము. తెల్లని పొడలు గల సర్ప విశేషము.

2. అర్థము: ఏతాః దేవతాః=అగ్నీంద్రాద్యధిపతిరూప దేవతలు, అసితాది సర్పరూప దేవతలును, చితమ్=ఇష్టకలచే చితమైన అగ్నిమ్=అగ్నిని, రక్షన్తి వై=నిశ్చయముగ రక్షించుచున్నారు. తాభ్యః=ఆ దేవతలకొఱకు, ఆహుతీః=ఆహుతులను, న జుహుయాత్ యత్=హోమము చేయనిచో, (తాః=ఆ దేవతలు,) అధ్వర్యుం చ=అధ్వర్యుని, యజమానం చ=చయనకర్తయగు యజమానుని, ధ్యాయేయుః=ధ్యానించుదురు. (ఆలోచించుదురు) ఏతాః ఆహుతీః=ఈ యాహుతులను, జుహోతి యత్=హోమము చేయుచో, భాగధేయేనైవ=ఆ దేవతల. హోమభాగముచేతనే, శమయతి=శాంతింపఁజేయుచున్నాఁడు. అధ్వర్యుః=అధ్వర్యుఁడు, ఆర్తిమ్=దుఃఖమును, నార్ఛతి=పొందుటలేదు. యజమానః=యజమానుఁడు, ఆర్తిమ్=దుఃఖమును, నార్ఛతి=పొందుట లేదు.

తాత్పర్యము: ఈ యగ్నీంద్రాద్యధివతిరూప దేవతలు, అసితాది సర్పరూప దేవతలును, ఇష్టకలచే చితమైన అగ్నిని రక్షించుదురు. ఆ దేవతలకు హోమము చేయనిచో వారు అధ్వర్యుని గూర్చియు, శయనకర్తయైన యజమానుని గూర్చియు నాలోచించుదురు. ఆ దేవతలకై యీ యాహుతులను హోమము చేయుచో, ఆ దేవతల హవిర్భాగముచేతనే యజమానుఁ డా దేవతలను శాంతింపఁజేయును. అప్పు డా దేవత లధ్వర్యుని గాని, యజమానుని గాని బాధింపరు. ఈ మంత్రము ఆహుతి విధాయకము. ఈ యాహుతులకు సర్పాహుతులని పేరు. ఈ దేవతల శాంతికై ఆహుతులను హోమము చేయవలెనని భావము.

౫. అర్థము: (i) (హే గన్ధర్వవిశేషాఃఓ గంధర్వవిశేషములారా!, యూయమ్=మీరు,) హేతయః నామస్థ=హేతి నామకులై యుంటున్నారు. తేషాం వఃఅటువంటి మీకు, పురఃతూర్పుదిక్కునందు, గృహాఃగృహములు, (వర్తన్తే=ఉంటున్నవి.) వఃమీయొక్క, ఇషవఃబాణములు, అగ్నిఃఅగ్నిసమానములు. సలిలఃసలిలమనునది, వాతనామమ్తూర్పుదిక్కునందు సంచరించునట్టి వాయువుయొక్క పేరు. తేభ్యఃవఃఅటువంటి మీకొఱకు, నమఃనమస్కారము. తే(యూయమ్)అటువంటి మీరు, నఃమమ్ము, మృడయతసుఖపెట్టుఁడు. తే(వయమ్)ఆ సుఖపెట్టఁబడిన మేము. యమ్ఏ శత్రువును, ద్విష్మఃద్వేషించుచున్నామో, చమఱియు, యఃఏ శత్రువు, నఃమమ్ము, ద్వేష్టిద్వేషించుచున్నాఁడో, తమ్ఆ యుభయవిధ శత్రువును, వఃమీయొక్క, జమ్భేతెఱవఁబడిన ముఖమునందు, దధామి(ఉంచుచున్నాను) స్థాపించుచున్నాము.

(ii) (హే గంధర్వాఃఓ గంధర్వులారా!, యూయమ్మీరు,) నిలిమ్పాఃనామనిలిమ్పనామకులుగా, స్థఉంటున్నారు. తేషాం వఃఅటువంటి మీకు, దక్షిణా (దక్షిణాయామ్),దక్షిణదిక్కునందు, గృహాఃగృహములు, (వర్తన్తేఉంటున్నవి). వఃమీయొక్క, ఇషవఃబాణములు, పితరఃపితృసమానములు. నగరఃనగరమని, వాతనామమ్=ఆ దక్షిణదిక్కునందు సంచరించుచున్న వాయువుయొక్క నామధేయము. తేభ్యఃవఃఅటువంటి మీకొఱకు, నమఃనమస్కారము. తే=అటువంటి, (యూయమ్=మీరు,) నఃమమ్ము, మృదయతసుఖపెట్టుఁడు. తేఅటువంటి సుఖపెట్టఁబడిన, (వయమ్మేము,) యమ్ఏ శత్రువును, ద్విష్మఃద్వేషించుచున్నామో, యఃఏ శత్రువు, నఃమమ్ము, ద్వేష్టిద్వేషించుచున్నాఁడో, తమ్ఆ ఉభయవిధ శత్రువును, వఃమీయొక్క, జమ్భేతెఱవఁబడిన నోటియందు, దధామిఉంచుచున్నాము.

(iii) (హే గన్ధర్వాఃఓ గంధర్వులారా!, యూయమ్మీరు,) వఱ్జినఃనామస్థ=వఱ్జినామధేయము కలవారుగా ఉంటున్నారు. తేషాం వఃఅటువంటి మీకు, పశ్చాత్పశ్చిమ దిక్కునందు, గృహాఃగృహములు, (వర్తన్తేఉంటున్నవి). వఃమీయొక్క, ఇషవఃబాణములు, స్వప్నఃస్వప్నసదృశములు. గహ్వరఃగహ్వరమని, వాతనామమ్పశ్చిమ దిక్కునందు సంచరించుచున్న వాయువుయొక్క నామధేయము. తేభ్యఃవఃనమఃతే, (యూయమ్,) నఃమృడయత, తే, (వయమ్,) యమ్ద్విష్మఃయఃనఃద్వేష్టి. తమ్వఃజమ్భే, దధామి.

(iv) (హే గన్ధర్వాఃఓ గంధర్వులారా!, యూయమ్మీరు,) అవస్థావానఃనామ='అవస్థావన్నామధేయము కలవారుగా, స్థఉంటున్నారు. తేషాం వఃఅటువంటి మీకు, ఉత్తరాత్ఉత్తరదిక్కునందుగృహాఃగృహములు, (వర్తన్తేఉంటున్నవి.) వఃమీయొక్క, ఇషవఃబాణములు. ఆపఃఉదక సదృశములు. సముద్రఃసముద్రుఁడని, వాతనామమ్ఉత్తర దిక్కునందు సంచరించుచున్న వాయువుయొక్క నామధేయము, తేభ్యఃవఃనమఃతే. (యూయమ్,) నఃమృడయత. తే, (వయమ్,) యమ్ద్విష్మఃయఃనఃద్వేష్టి. తమ్వఃజమ్భే, దధామి.

(v) (హే గన్ధర్వాఃఓ గంధర్వులారా, యూయమ్=మీరు,) అధివపతయఃనామ=అధిపతి యను నామధేయము కలవారుగా, స్థ=ఉంటున్నారు. తేషాం వఃఅటువంటి మీకు, ఉపరి=ఉపరితలమునందు (ఊర్ధ్వ దిక్కునందు), గృహాఃగృహములు, వర్తన్తే=ఉంటున్నవి. వఃమీయొక్క, ఇషవఃబాణములు, వర్షమ్=సృష్టి సమానములు. అవస్తాన్=అవస్తాన్ అని, వాతనామమ్=ఊర్ధ్వదిక్కునందు సంచరించుచున్న వాయువుయొక్క నామధేయము. తేభ్యఃవఃనమఃతే, (యూయమ్), నఃమృడయత. తే, (వయమ్) యమ్, ద్విష్మఃచ, యఃనఃద్వేష్టి, తమ్, వఃజమ్భే, దధామి.

(vi) (హే గన్ధర్వాఃఓ గంధర్వులారా, యూయమ్=మీరు,) క్రవ్యాఃనామ=క్రవ్యనామకులుగా, స్థ=ఉంటున్నారు. పార్థివాఃవృథివియందుంటున్నవారు. తేషాం వఃఅటువంటి మీకు, ఇహ=భూమియందు, గృహాఃగృహములు, వర్తన్తే=ఉంటున్నవి. వఃమీయొక్క, ఇషవఃబాణములు, అన్నమ్=అన్నహేతువులు. నిమిషఃనిమిష మని, వాతనామమ్=భూమియందు సంచరించుచున్న వాయువుయొక్క నామధేయము. తేభ్యఃవఃనమఃతే, (యూయమ్,) నఃమృడయత. తే, (వయమ్,) యమ్, ద్విష్మఃచ, యఃనఃద్వేష్టి, తమ్, వఃజమ్భే, దధామి.

తాత్పర్యము: పూర్వోక్తము లయిన సర్వాహుతులవలె ఆఱు మహాహుతులను విధించుటకు ముందుగా ఆ యాహుతి మంత్రములాఱు ఇచట చెప్పఁబడినవి. ఈ యాఱు మంత్రములందు 'హే గన్ధర్వాఃఃయూయమ్' 'వయమ్' అను పదములను అధ్యాహారము చేయవలయును. ప్రతిమంత్రమునందును చివరిమంత్రమునందలి 'వాత నామమ్', 'తేభ్యఃవఃనమఃఇత్యాది పదముల నమషంజనము చేయవలయును.

(i) ఓ గంధర్వులారా! మీరు 'హేతి' అను పేరు కలవారు. (శత్రువులను హింసించువారని యీ పదమున కర్థము.) మీకు తూర్పుదిక్కునందు గృహములు కలవు. మీ బాణము లగ్నిసమానములు. (అగ్ని వలె దహించునవని యర్థము.) తూర్పుదిక్కునందు సంచరించుచున్న వాయువు సలిల నామకము. అటువంటి మీకు నమస్కారము. అటువంటి మీరు మమ్ము సుఖపెట్టుఁడు. సుఖపెట్టఁబడిన మేము ద్వేషించుచున్న శత్రువును, మమ్ము ద్వేషించుచున్న శత్రువును తెలువఁబడిన మీ నోటియం దుంచుదును.

(ii) ఓ గంధర్వులారా! మీరు నిలిమ్ప నామధేయులు. (నితరాం చన్దనేన అనులిప్తాఃనిలిమ్పాఃఎక్కువగా చందనము పూసికొనువారని వ్యుత్పత్త్యర్థము.) మీకు దక్షిణదిక్కునందు గృహములు కలవు. మీ బాణములు పితృసమానములు. దక్షిణదిక్కునందు సంచరించు వాయువు నగర నామకము. అటువంటి మీకు నమస్కారము. అటువంటి మీరు మమ్ము సుఖపెట్టుఁడు. సుఖపెట్టఁబడిన మేను ద్వేషించుచున్న శత్రువును, మమ్ము ద్వేషించుచున్న శత్రువును, తెలువఁబడిన మీ నోటియం దుంచుదును.

(iii) ఓ గంధర్వులారా! మీరు 'వజ్రి' నామధేయము కలవారు. (వజ్రము కలవారని యర్థము.) అటువంటి మీకు వశ్చిమ దిక్కునందు గృహములు కలవు. మీ బాణములు స్వప్న సదృశములు. (స్వప్న మునం దసాధ్యమైన దేదియు లేనివిధముగ, ఈ బాణములకు సాధ్యము కాని దేదియు లేదని భావము.) వశ్చిమ దిక్కునందు సంచరించు వాయువు గహ్వర నామకము. అటువంటి మీకు నమస్కారము. అటువంటి మీరు మమ్ము సుఖపెట్టుఁడు. సుఖపెట్టఁబడిన మేము ద్వేషించుచున్న శత్రువును, మమ్ము ద్వేషించుచున్న శత్రువును, తెలువఁబడిన మీ నోటియం దుంచుదును.

(iv) ఓ గంధర్వులారా! మీరు అవస్థావనామకులు. (అవస్థా=స్థితిఃఅవస్థానమ్ ఏషామస్తీతి=అవస్థావానఃస్థితికలవారని వ్యుత్పత్త్యర్థము.) మీకు ఉత్తర దిక్కునందు గృహములు కలవు. మీ బాణములు ఉదక సమానములు. ఉదకమువలె నెల్లప్పుడు ప్రసరించునవని యర్థము. ఉత్తర దిక్కునందు సంచరించు వాయువు సముద్ర నామకము. అటువంటి మీకు నమస్కారము. అటువంటి మీరు మమ్ము సుఖపెట్టుఁడు.

సుఖపెట్టబడిన మేము ద్వేషించుచున్న శత్రువును, మమ్ము ద్వేషించుచున్న శత్రువును, తెఱవఁబడిన మీ నోటియం దుంచుదును.

(v) ఓ గంధర్వులారా! మీరు అధిపతి నామకులు. (అధికముగ పాలించువారని యర్థము.) అటువంటి మిమ్ము ఊర్ధ్వదిక్కునందు గృహములు కలవు. మీ బాణములు వర్ష సమానములు. (నిరంతరము వదుచుండునని యర్థము.) ఊర్ధ్వ దిక్కునందు సంచరించు వాయువు అవస్వన్నామకము. అటువంటి మీకు నమస్కారము. అటువంటి మీరు మమ్ము సుఖపెట్టుఁడు. సుఖపెట్టఁబడిన మేము ద్వేషించుచున్న శత్రువును, మమ్ము ద్వేషించుచున్న శత్రువును తెఱవఁబడిన మీ నోటియం దుంచుదును.

(vi) ఓ గంధర్వులారా! మీరు క్రవ్యనామకులు. (మాంసప్రియులని యర్థము.) మీరు పార్థివులు (పృథివియం దుండువారు). మీ బాణములు భూమియందు (అధోదిక్కునందు) కలవు. భూమియందు సంచరించు వాయువు 'నిమిష' నామకము. అటువంటి మీకు నమస్కారము. అటువంటి మీరు మమ్ము సుఖపెట్టుఁడు. సుఖపెట్టఁబడిన మేము ద్వేషించుచున్న శత్రువును, మమ్ము ద్వేషించుచున్న శత్రువును తెఱవఁబడిన మీ నోటియం దుంచుదుము.

4. అర్థము: అన్యే దేవాః=ఇతరులైన (కొందఱు) దేవతలు, హుతాదాః వై=హుతమైన హవిస్సును భక్షించువారే. అన్యే=ఇతర దేవతలు (మఱికొందఱు), అహుతాదః=హుతముకాని హవిస్సును భక్షించువారు. తాన్ ఉభయాన్=ఆ యుభయవిధ దేవతలను, అగ్నిచిత్ ఏవ=అగ్నిచయనకర్తయే, ప్రీణాతి=సంతోషపఱచుచున్నాఁడు. మధుమిశ్రేణ=తేనెతో కలసిన, దధ్నా=పెరుఁగుచే, ఏతాః ఆహుతీః=ఈ యాహుతులను, జుహోతి=హోమము చేయవలెను. (అయమ్=ఈ యజమానుఁడు,) భాగధేయేనైవ=స్వీయ హవిర్భాగముచేతనే, ఏనాన్=ఈ దేవతలను, ప్రీణాతి=సంతోషపఱచుచున్నాఁడు. అథో=మఱియు, (ఏకే అభిజ్ఞాః=కొంద ఱభిజ్ఞులు, ఏవమ్=ఈ విధముగ) ఆహుః ఖలు=చెప్పుచున్నారు కదా! ఇష్టకాః వై=ఇష్టకలే, అహుతాదః దేవాః=హుతము కాని హవిస్సును భక్షించు దేవతలు, ఇతి=అని, అనుపరిక్రామమ్=అనుక్రమముగ నంతటను సంచరించుచు, జుహోతి=హోమము చేయవలెను. (తేన=ఆ యనుపరిక్రమణ హోమముచేత, అయమ్=ఈ యజమానుఁడు,) పరివర్గమేవ=ఒక దేవతను కూడ విడువకయే, ఏనాన్=ఈ దేవతలను, ప్రీణాతి=సంతోషపఱచుచున్నాఁడు.

తాత్పర్యము: కొందఱు దేవతలు హుతమైన హవిస్సును భక్షించువారు. మఱికొందఱు దేవతలు హుతము కాని హవిస్సును భక్షించువారు. చయనకర్త ఈ యుభయవిధదేవతలను సంతోషపఱచుచున్నాఁడు. కావున చయనకర్త మధుమిశ్రితమైన దధితో ఈ యాహుతులను హోమము చేయవలెను. ఆ విధముగ హోమము చేసిన చయనకర్త వారి హవిర్భాగముచేతనే ఈ యుభయవిధ దేవతలను సంతోషపఱచును. మఱియు కొందఱు అభిజ్ఞులీ విధముగ చెప్పుచున్నారు. ఇష్టకలే అహుత హవిస్సును భక్షించునట్టి దేవతలు. అచట హోమముచే హుతాదులకు ప్రీతి కలిగినను ఈ యిష్టకల ప్రీతికై అని, హోమకాలమందు అనుక్రమముగ నంతటను తిరుగుచు హోమముచేయవలయునని, ఇట్లు హోమము చేసిన యజమానుఁడి పరిక్రమణముచే ఒక్క దేవతను కూడ విడువకయే యీ దేవతలను సంతోషపఱచినవాఁడగును. పూర్వము 'స్యోనదేవట్' అను అనువాకమునందు అహుత భక్షక దేవతల ప్రీతికై మధుమిశ్రిత దధిచే అవోక్షణము (ప్రోక్షించుట) చెప్పఁబడినది. ఇచట హుత భక్షక దేవతల ప్రీతికై మధుమిశ్రిత దధిచే హోమము విధింపఁబడినది.

5. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ!, అపామ్=మాతృ స్థానీయములైన యుదకములకు, స్తనమ్=స్తనస్థానీయమును, ఊర్జస్వన్తమ్=రసవంతమునైన, ఇమమ్=ఈ స్రుక్కునందున్న ద్రవ్యవిశేషమును (ఆజ్యమును), ధయ=త్రాగుము. సరిరస్య=జలమయొక్క, మధ్యే=మధ్యమందలి, ఉత్సమ్=ప్రవాహశక్తివలె, ప్రపీతమ్=అతిప్రవృద్ధమైన, మధుమన్తమ్=మాధుర్యోపేతమైన ఘృతమును, జుషస్వ=సేవించుము. హే ఊర్జ్వ!=

విస్రస్తుండవైన ఓ యగ్నీ!, సముద్రియమ్=సముద్రసంబంధియగు, సదనమ్=ఆ యుదకముల స్థానమును, ఆ విశస్వ=ప్రవేశించుము. (ఘృతము గోవుద్వారా ఉదకకార్య మగుటచే తదీయ స్తనముగా ఆరోపించఁ బడినది.)

తాత్పర్యము: ఓ యగ్నీ! మాతృస్థానీయములైన యుదకములకు స్తన స్థానీయమును, రసవంతమునగు ప్రుక్కునందలి యీ ద్రవ్యవిశేషము (ఘృతము) ను త్రాగుము. జలముల మధ్యమందలి ప్రవాహశక్తివలె ప్రభూతమును, మాధుర్యోపేతమునగు ఘృతమును సేవించుము. ఓ విస్రస్తాగ్నీ! సముద్రసంబంధియగు నా యుదకముల స్థానమును ప్రవేశించుము. ఔదుంబరిప్రుక్కును ఘృతముచే పూరించి యీ ఘృతమును హోమము చేయ వలయునని యీఱువ మంత్రమునఁ జెప్పఁబడును. ఆ ఘృతహోమమునకు సాధనమైన మంత్ర మిచట విహిత మైనది.

6. అర్థము: యః వై=ఏ యజమానుఁడైతే, అగ్నిం ప్రయుజ్య=‘అగ్నిం యునజ్మి’త్యాది మంత్రములచేత అగ్నిని కర్మయందు ప్రయోగించి, న విముఞ్చతి=విమోకము చేయుట లేదో, యథా=ఏ విధముగ, అశ్వః=గుఱ్ఱము, యుక్తః=రథమునందు కట్టఁబడినదియై, అవిముచ్యమానః=ఆ బంధనమునుండి విడిపింపఁబడని దగుచు, క్షుధ్యన్=ఆఁకలిగొన్నదగుచు, పరాభవతి=బాధిత మగుచున్నదో, ఏవమ్=ఈ విధముగ, అస్య=ఈ యజమానునియొక్క, అగ్నిః=అగ్ని, పరాభవతి=నశించుచున్నది. పరాభవన్తం=నశించుచున్న, తమ్ అను=ఆ యగ్ని ననుసరించి, యజమానః=యజమానుఁడు, పరాభవతి=నశించుచున్నాఁడు. సః=ఆ యజమానుఁడు, అగ్నిం చిత్వా=అగ్నిని చయనము చేసి, లూక్షః=(రూక్షః, రలయోరభేదః.) దాహము కలవాఁడు, భవతి=అగుచున్నాఁడు. (అతః=ఈ కారణమువలన, అయమ్=ఈ చయనకర్త,) “ఇమగ్ం స్తన మూర్జస్వన్తం ధయాపామ్” ఇతి=“ఇమగ్ం స్తనమూర్జస్వన్తం ధయాపామ్” అను మంత్రముచే, ఆజ్యస్య పూర్ణాం ప్రుచమ్=ఆజ్యముతో నిండిన ప్రుక్కును, జుహోతి=హోమము చేయవలెను. ఏషః వై=ఈ హోమమే, అగ్నేః=అగ్నియొక్క, విమోకః=విమోకము. (విడిచిపెట్టట.) విముచ్యైవ=విడిచియే, అస్మై=ఈ యగ్ని కొఱకు, (అయమ్=ఈ హోమకర్త,) అన్నమపి=అన్నమును గూడ, దధాతి=సమర్పించుచున్నవాఁడగు చున్నాఁడు.

తాత్పర్యము: ఒక కర్మయం దగ్నిని ప్రయోగించి, ఆ యగ్నిని విముక్తుని చేయని యజమానునియొక్క యగ్ని రథమునందు పూన్చఁబడి మఱల విడిపింపఁబడని యశ్వము ఆఁకలిగొన్నదై బాధనొందు విధముగ నశించును. నశించునట్టి ఆ యగ్ని ననుసరించి యజమానుఁడు కూడ పీడితుఁడగును. మఱియు నతఁడు సర్వదా దాహోపేతుఁడగును. కావున చయనకర్త “ఇమగ్ం స్తనమూర్జస్వన్తం ధయాపామ్” ఇత్యాది మంత్రముచే ఆజ్యముతో నిండిన ప్రుక్కును హోమము చేయవలెను. (ఈ మంత్రమునకు వ్యాఖ్యానము 5వ మంత్రమున చేయఁబడినది.) ఈ హోమమే అగ్నియొక్క విమోచనము. మఱియు విమోచనము చేసి యజమానుఁ డీ యగ్నికి అన్నమును గూడ సమర్పించినవాఁడగును.

7. అర్థము: తస్మాత్=అగ్నిని విముక్తునిఁ జేసి అన్నమును సమర్పించుటవలన, యః చ=ఏ పురుషుఁడైతే, ఏవమ్=ఈ పూర్వోక్తవిధముగ, వేద=అగ్నివృత్తాంతమును తెలిసికొనుచున్నాఁడో, యశ్చ=ఏ పురుషుఁడైతే, న వేద=తెలిసికొనుట లేదో, (తాదృశాః సర్వే=అటువంటివా రందఱు,) ఆహుః=ఈ విధముగ చెప్పుచున్నారు. సుహితః=బాగుగ ఖాద్యాదికముచే తృప్తిచెందిన, వాజీ=అశ్వము, సుధాయమ్=(తనపై భాగమున) మోయ వలసిన పురుషుని, (పునఃపునఃధారయిత్వా=మఱల మఱల ధరింపఁజేసి,) దధాతి హ వై=గంతవ్యస్థలము నకుఁ గొనిపోయి యచట నుంచుచున్నది కదా! అగ్నిః=అగ్ని, వాజీవ వై=అశ్వమువంటివాఁడే. తమేవ=ఆ యగ్నినే, తత్=ఆ విమోక హోమముచే, ప్రీణాతి=సంతోషపఱచుచున్నాఁడు. సః=ఆ యగ్ని, ప్రీతః=సంతుష్టుఁడై, ఏనమ్=ఈ యజమానుని, ప్రీణాతి=(‘ప్రీణయతి’ అని యర్థము.) సంతోషపఱచుచున్నాఁడు. (సః=ఆ యజమానుఁడు,) వసీయాన్=ధనవంతుఁడు, భవతి=అగుచున్నాఁడు.

తాత్పర్యము: అగ్నిని విముక్తునిఁ జేసి అన్నమును సమర్పించుటవలన, ఈ యగ్నివృత్తాంతమును తెలిసినవారును, ఈ వృత్తాంతము తెలియనివారును ఈ విధముగ చెప్పుచున్నారు. 'ఖాద్యాదికముచే బాగుగ తృప్తిచెందిన యశ్వము తన వీఁపుపై మోయవలసియున్న పురుషుని బాగుగ మోయుచు గమ్యస్థానమునకుఁ గొనిపోయి యచట నుంచును. ఈ లౌకికోక్తి ఉండుటవలన ఈ యగ్నియే వాజిస్థానీయము. యజమానుఁ డా యగ్నినే ఆ విమోకహోమముచే సంతోష పఱచును. అగ్ని సంతుష్టుఁడై యీ యజమానుని సంతోషపఱచును. అప్పు డా యజమానుఁడు ధనవంతుఁ డగును. ప్రకారాంతముగ ఇచట ప్రశంస చేయఁబడినది.

దశమానువాకము సమాప్తము.

---

## అథ పఞ్చమకాణ్డే పఞ్చమ ప్రపాఠక ఏకాదశాఽనువాకః।

మూలము: [1]ఇన్ద్రా[1]య రాజ్ఞే సూకరో వరు[1]ణాయ రాజ్ఞే కృష్ణో యమాయ రాజ్ఞ ఋశ్య ఋషభాయ రాజ్ఞే గవయః శార్దూలాయ రాజ్ఞే గౌరః పురుషరాజా[1]య మర్కటః క్షిప్రశ్యేనస్య పర్తికా నీల[1]గ్లోః క్రిమిః సోమ[1]స్య రాజ్ఞః కులుఙ్గః సిన్ధో[1]ః శిగ్ంశుమారో హిమవ[1]తో హస్తి (ఁ) ॥

(ఇన్ద్రా[1]యాష్టావిగ్ంశతిః।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే పఞ్చమ ప్రపాఠక ఏకాదశాఽనువాకః ॥౧౧॥

## వేదార్థదీపిక

అవతారిక: పఞ్చమానువాకమునందు సర్పాహుతి, మహాహోమము, అగ్నివిమోకము చెప్పఁబడినవి. ఈ యేకాదశానువాకమునందు అశ్వమేధమునకు శేషము లయిన వషట్సంఘములు విధింపఁబడుచున్నవి. ఒక్కొక్క యనువాకమునందు ఒక్కొక్క వషట్సంఘము విధింపఁబడుచున్నది, ఒక్కొక్క వషట్సంఘమునందు పదునొకండు వషట్పులు పేర్కొనఁబడినవి.

1. అర్థము: రాజ్ఞే=దేవతలకు రాజగు, ఇన్ద్రా[1]య=ఇంద్రునికొఱకు, సూకరః=వరాహము, (ఆలభ్యతే=ఆలంభనముచేయఁ బడవలెను). రాజ్ఞే=ఉదకములకు రాజగు, వరు[1]ణాయ=వరుణునికొఱకు, కృష్ణః=కృష్ణమృగము (జింక), ఆలభ్యతే=ఆలంభింపఁబడవలెను. రాజ్ఞే=ధర్మమూర్తకు రాజగు, యమాయ=యమునికొఱకు, ఋశ్యః=ఋశ్యమను మృగవిశేషము, (ఆలభ్యతే). రాజ్ఞే=గోవులకు రాజగు, ఋషభాయ=వృషభముకొఱకు, గవయః=గవయ మృగము, (సాస్నారహితమైన గోసదృశ మృగమునకు 'గవయ'మనిపేరు.) ఆలభ్యతే. రాజ్ఞే=ఆరణ్యక మృగములకు రాజైన, శార్దూలాయ=వ్యాఘ్రముకొఱకు, గౌరః=గౌరమృగము, (రక్తమృగమని కొందఱు, శుక్లమృగమని మఱికొందఱు చెప్పుచున్నారు.) ఆలభ్యతే. పురుషరాజా[1]య=పురుషులలోప్రధానుఁ డయినవానికొఱకు, మర్కటః=వానరము, ఆలభ్యతే. క్షిప్రశ్యేనస్య=శీఘ్రగతి గల డేగకు, పర్తికా=చటకా సదృశమైన ప్రాణివిశేషము, ఆలభ్యతే. నీల[1]గ్లోః=నీలమైన కాంతి గల పర్వవిశేషమునకు, క్రిమిః=పేడ పురుగు, ఆలభ్యతే. సోమ[1]స్య రాజ్ఞః=ఓషధులకు రాజయిన సోమునకు, కులుఙ్గః=కటుకస్వరము కల చిత్రకమను ప్రాణివిశేషము, ఆలభ్యతే. సిన్ధో[1]ః=సముద్రునకు, శిగ్ంశుమారః=మొసలి, ఆలభ్యతే. హిమవ[1]తః=పర్వతరాజైన హిమవంతునకు, హస్తి=ఏనుఁగు, ఆలభ్యతే.

తాత్పర్యము: ఇంద్ర వరుణాదులకు సూకర కృష్ణమృగాదులను అశ్వమేధమువ కంగములుగా నాలంభవము చేయవలెను. శేషము సుగమము.

ఏకాదశానువాకము సమాప్తము.

## అథ పఞ్చమకాణ్డే పఞ్చమ ప్రపాఠకే ద్వాదశోఽనువాకః ।

మూలము: మయుఃప్రాజాపత్య ఊలో వాలీక్షో వృషదగ్ంశస్తే ధాతుః సరస్వత్యై శారిఃశ్యేతా పురుష వాక్సరస్వతే శుకఃశ్యేతఃపురుషవాగ్గారణ్యోఽజో నకులఃశకా తే పౌష్ణా వాచే క్రౌఞ్చాః (౧) ॥

(మయుస్త్రయోవిగ్ంశతిః ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే పఞ్చమ ప్రపాఠకే ద్వాదశోఽనువాకః ॥ ౧౨ ॥

## వేదార్థదీపిక

అవతారిక: ఏకాదశానువాకమునందు అశ్వమేధమున కంగములైన ఆలంభనీయ పశు నంఘములలో ఒక్క పశునంఘము విహిత మైనది. ఆ నంఘమునందు పదునొకండు పశువులు కలవు, ఈ ద్వాదశానువాకమునందు ద్వితీయ పశు నంఘము విధిం పఁబడుచున్నది. ఈ ద్వితీయ పశునంఘమునందు పది పశువులు చేర్కొనఁబడినవి.

1. అర్థము: మయుఃకింపురుషుఁడు, ప్రాజాపత్యఃప్రజాపతిదేవతాకుఁడుగా, (ప్రజాపతికొఱకు) ఆలభ్యతే=ఆలభ్యుఁడు కావలెను. ఊలఃకాకి, (గుడ్లగూబ అని కొందఱు, దివ్యకర్దమని మఱికొందఱు చెప్పుచున్నారు.) వృషదంశఃమార్జారము. (పిల్లి, మార్జారమువంటిదియని కొందఱు చెప్పుచున్నారు.) తే=ఆ మూఁడు, ధాతుఃబ్రహ్మకు, (ఆలభ్యన్తే=ఆలంభనము చేయఁబడవలెను.) సరస్వత్యై=సరస్వతీ దేవతకొఱకు, శ్యేతాఅంతటను రక్తవర్ణము కలదియు, పురుషవాక్పురుషునివలె మాటలాడుటకు సమర్థ మైనదియునగు, శారిఃగోరువంకపిట్ట, ఆలభ్యతే. సరస్వతేసరస్వద్దేవతకొఱకు, శ్యేతఃఅంతటను రక్తవర్ణము కలదియు, పురుషవాక్పురుషునివలె మాటలాడుటకు సమర్థ మైనదియునగు, శుకఃచిలుక, ఆలభ్యతే. ఆరణ్యఃఅజఃశరభమృగము, నకులఃముంగిస, శకామక్షిక (ఈఁగ) తే=ఆ మూఁడు, పౌష్ణాఃపూషదేవతాకములు. (పూషదేవతకు ఆలంభనీయములు.) వాచేవాగ్దేవతకొఱకు, క్రౌఞ్చఃదారుణధ్వని గల క్రౌంచమను పక్షివిశేషము, ఆలభ్యతే.

తాత్పర్యము: ప్రజాపతి, బ్రహ్మ ప్రభృతి దేవతలకు కింపురుషాదులను అశ్వమేధ యాగమునందు అంగములుగా నాలంభనము చేయవలెను. శేషము సుగమము.

ద్వాదశానువాకము సమాప్తము.

## అథ వళ్చమకాణ్డే వళ్చమ ప్రపాఠకే త్రయోదశోఽనువాకః।

మూలము: అపాం నప్త్రే జుషో నావ్రో మకరః కుళీకయస్తేఽకూపారస్య వాచే పైఙ్గరాజో భగాయ కుషీతక ఆతీ వాహసో దర్వ్యదా తే వాయవ్యా దిగ్భ్య శ్చక్రవాకః (౧)॥

(అపామేకాన్నవింశతిః।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం వళ్చమాష్టకే వళ్చమ ప్రపాఠకే త్రయోదశోఽనువాకః। ॥ ౧౩ ॥

## వేదార్థదీపిక

అవతారిక: ద్వాదశానువాకమునందు అశ్వమేధమునకు శేషమైన పది పశువులు గల ద్వితీయ పశు సంస్థము విధింపఁబడినది. ఈ త్రయోదశానువాకమునందు పది పశువులు గల తృతీయ పశు సంస్థము విధింపఁబడుచున్నది.

1. అర్థము: అపాంనప్త్రి=ఉదకములను నశింపఁజేయునట్టి యొకానొక దేవతకొఱకు, జుషః=చేఁపపువలె తుండము కల మొసలి. ఆలభ్యతే. నావ్రః=దీర్ఘతుండముగల మొసలి. మకరః=వర్యస్త తుండము గల మొసలి. కుళీకయః=బహుపాదములు గల మత్స్యవిశేషము. తే=ఆ మూఁడు, అకూపారస్య=సముద్రమునకు, ఆలభ్యన్తే. వాచే=వాగ్దేవతకొఱకు, పైఙ్గరాజః=ఎఱ్ఱని కన్నులు గల భరద్వాజ పక్షి, (సముద్రపుటలయందు సంచరించు మహాపక్షివిశేషమని కొందఱి వాదము.) ఆలభ్యతే. భగాయ=భగదేవతకొఱకు, కుషీతకః=సముద్రపుఁగాకి, ఆలభ్యతే. ఆతీ=తురంగి, (ఆఁడుకోతి, పాలపిట్ట అని కొందఱి వాదము.) వాహసః=వీఁపున నక్షత్రగుల్లవంటి శంఖము గల జంతువిశేషము. దర్వ్యదా=జలపక్షి. తే=ఆ మూఁడు, వాయవ్యాః=వాయు దేవతాకములు. (ఆ మూఁడింటిని వాయుదేవతకు ఆలంభనము చేయవలెను.) దిగ్భ్యః=దిగ్దేవతలకొఱకు, చక్రవాకః=చక్రవాకపక్షి, ఆలభ్యతే.

తాత్పర్యము: అశ్వమేధమున కంగములుగా అపాంనప్త్రాది దేవతలకు జుషాది జంతువుల నాలంభనము చేయవలెను. శేషము సుగమము.

త్రయోదశానువాకము సమాప్తము.

## అథ పఞ్చమకాణ్డే పఞ్చమ ప్రపాఠకే చతుర్థోఽనువాకః।

మూలము: [1]బలాయాజగర అఖుః సృజయా శయణ్డకస్తే మైత్రా మృత్యవేఽసితో మన్యవే స్వజః కుమ్భీ నసః వుష్కరసాదో లోహితాహిస్తే త్వాష్ట్రాః ప్రతిశ్రుత్కాయై వాహసః (బలాయాష్టాదశ) (౧)॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే పఞ్చమప్రపాఠకే చతుర్థోఽనువాకః ॥ ౧౪ ॥

## వేదార్థదీపిక

అవతారిక: త్రయోదశానువాకమునందు అశ్వమేధ శేషభూత తృతీయ పశు సంపు మభిహిత మైనది. ఈ చతుర్థానువాకమునందు చతుర్థ పశునంజ్ఞము విధింపఁబడుచున్నది.

1. అర్థము: బలాయ=బలనామక దేవతకొఱకు, అజగరః=అజగరమను మహోరగము (పెద్దసర్పము), ఆలభ్యతే. ఆఖుః=ఎలుక. సృజయా=నల్లని ఈఁగ. (నీలమక్షిక, శుక్లపర్వమని కొందఱు చెప్పుచున్నారు. నీల మహిషమని మఱికొందఱి భావము.) శయణ్డకః=ఊసరవెల్లి. తే=ఆ మూఁడు, మైత్రాః=మిత్రదేవతాకములు. మృత్యవే=మృత్యుదేవతకొఱకు అసితః=కృష్ణసర్పము, ఆలభ్యతే. మన్యవే=మన్యు దేవతకొఱకు, స్వజః=బిలాదులందు స్వయముగా జనించునట్టి సర్పవిశేషము, ఆలభ్యతే.

తాత్పర్యము: అశ్వమేధమునకు అంగములుగా బలాదిదేవతలకు అజగరాది జంతువులను ఆలంభనము చేయవలెను. శేషము సుగమము.

చతుర్థానువాకము సమాప్తము.

———

## అథ పఞ్చమకాణ్డే పఞ్చమప్రపాఠకే పఞ్చదశోఽనువాకః ।

మూలము: [1]పురుషమృగశ్చన్ద్రమసే గోధా కాలకా దార్వాఘాటస్తే వనస్పతీనామేణ్యోఽహ్నే కృష్ణో రాత్రియై పికః క్ష్వఙ్కా నీలశీర్ష్ణీ తేఽర్యమ్ణే ధాతుః కర్కటః (౧) ॥ (పురుషమృగోఽష్టాదశ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే పఞ్చమప్రపాఠకే పఞ్చదశోఽనువాకః ॥ ౧౫ ॥

### వేదార్థదీపిక

అవతారిక: చతుర్దశానువాకమునందు అశ్వమేధ శేషభూత చతుర్థ పశుసంజ్ఞ విధి యభిహితమైనది. ఈ పంచదశానువాకమునందు పంచమ పశుసంజ్ఞ విధి చెప్పఁబడుచున్నది.

1. అర్థము: చన్ద్రమసే=చంద్రునికొఱకు, పురుషమృగః=నరముఖమువంటి ముఖము కల మృగవిశేషము, ఆలభ్యతే. గోధా=ఉడుము. కాలకా=తొండ. దార్వాఘాటః=వడ్రంగిపిట్ట. తే=ఆ మూఁడు జంతువులు, వనస్పతీనామ్=వనస్పతిదేవతలకు, ఆలంభనీయాః=ఆలంభనము చేయఁదగినవి. అహ్నే=అహర్దేవతకొఱకు, ఏణీ=పెద్దకమ్ములు గల నల్లని రేడి, ఆలభ్యతే. రాత్రియై=రాత్రిదేవతకొఱకు, కృష్ణః=కృష్ణమృగము, ఆలభ్యతే. పికః=కోకిలము. క్ష్వఙ్కా=ఎఱ్ఱని ముఖము కల ఱాడు కోతి. నీలశీర్ష్ణీ=నల్లని శిరస్సు కల జంతువు. తే=ఆ మూఁడు, అర్యమ్ణే=సూర్యునికొఱకు, ఆలభ్యన్తే. ధాతుః=బ్రహ్మకు, కర్కటః=ఎండ్రి, ఆలభ్యతే.

తాత్పర్యము: అశ్వమేధమువకు అంగములుగా చంద్రాది దేవతలకు పురుషమృగాది జంతువులను ఆలంభనము చేయవలెను. శేషము సుగమము.

పంచదశానువాకము సమాప్తము.

---

## అథ పఞ్చమకాణ్డే పఞ్చమప్రపాఠకే షోడశోఽనువాకః

**మూలము:** [1]సౌరీ బలాకర్మ్యై మయూరః శ్యేనస్తే గన్ధర్వాణాం వసూనాం కపిఞ్జలో రుద్రాణాం తిత్తిరీ రోహితకుక్కుణ్డుభాచీ గోలత్తికా తా అప్సరసా మరణ్యాయ స్యమరః (౧)। (సౌర్యష్టాదశ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే పఞ్చమ ప్రపాఠకే షోడశోఽనువాకః।

## వేదార్థదీపిక

**అవతారిక:** పంచదశానువాకమునందు అశ్వమేధ శేషభూత పంచమ పశునంపు విధి యభిహిత మైనది. ఈ షోడశానువాకమునందు షష్ఠ పశునంపము విధింపఁబడుచున్నది.

**1. అర్థము:** బలాకా=పెద్ద పెంటికొక్కెరపక్షి (ఆఁడు బలాకపక్షి), సౌరీ=సూర్య దేవతాకము. ఋశ్యః=తెల్లని పాదములు గల జింక. (మనుఁబోతు అని పక్షాంతరము.) మయూరః=నెమిలి. శ్యేనః=డేగ. తే=ఆ మూఁడు జంతువులు, గన్ధర్వాణామ్=గంధర్వులకు, ఆలభ్యన్తే. వసూనామ్=వసుదేవతలకు, కపిఞ్జలః=కముఁజుపిట్ట, ఆలభ్యతే. రుద్రాణామ్=రుద్రులకు, తిత్తిరిః=తీతువుపిట్ట, ఆలభ్యతే. రోహిత్=ఆఁడుజింక. కుక్కుణ్డుభాచీ=తెల్లని బల్లి. గోలత్తికా=ఆఁడు మంద పిచ్చుక. తాః=ఆ మూఁడు, అప్సరసామ్=అప్సరసలకు, ఆలభ్యన్తే. అరణ్యాయ=అరణ్యనామక దేవతకొఱకు, స్యమరః=నవరపు మెకము (చమరమృగము), ఆలభ్యతే.

**తాత్పర్యము:** అశ్వమేధమున కంగములుగా సూర్య గంధర్వాది దేవతలకై బలాకర్మ్య మయూరాదుల నాలంభనము చేయవలెను. శేషము సుగమము.

షోడశానువాకము సమాప్తము.

———

అథ పఞ్చమకాణ్డే పఞ్చమప్రపాఠకే పఞ్చదశోఽనువాకః ।

మూలము: ¹పృషతో వైశ్వదేవః పిత్వో న్యఙ్కుః కశస్తేఽనుమత్యా అన్వావాపోఽర్ధమాసానాం మాసాం కశ్యపః క్వయిః కుటరుర్దాత్యాహస్తే సినీవాల్యై బృహస్పతయే శిత్పుటః (౧) ॥

(పృషతోఽష్టాదశ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే పఞ్చమప్రపాఠకే పఞ్చదశోఽనువాకః ।

## వేదార్థదీపిక

అవతారిక: షోడశానువాకమునందు అశ్వమేధశేషభూత షష్ఠ పశునంధ విధి చెప్పఁబడినది. ఈ పఞ్చదశానువాకమునందు పఞ్చమ పశునంధము విధింపఁబడుచున్నది.

1. అర్థము: పృషతః=దుప్పి (శ్వేతబిన్దు శబలాంగ మృగవిశేషము), వైశ్వదేవః=విశ్వేదేవ దేవతాకము. పిత్వః=వ్యాఘ్రము. న్యఙ్కుః=జింక. కశః=కశనామక మృగవిశేషము. తే=ఆ మూఁడు మృగములు, అనుమత్యై=ఒక కళ తక్కువైన చంద్రుఁడు గల పూర్ణిమ దేవతకై, ఆలభ్యన్తే. అన్వావాపః=అన్వావాపనామక పశు విశేషము, అర్ధమాసానామ్=అర్ధమాసాభిమాని దేవతలకు, ఆలభ్యతే. మాసామ్=మాసాభిమాని దేవతలకు, కశ్యపః=కశ్యప నామక మృగవిశేషము, ఆలభ్యతే. క్వయిః=క్వయి నామక మృగవిశేషము, కుటరుః=కుటరు నామక మృగవిశేషము, దాత్యాహః=కాటుకపిట్ట. (నల్లని కంఠము కలది. నెమిలి యనియుఁ జెప్పవచ్చును.) తే=ఆ మూఁడు జంతువులు, సినీవాల్యై=చంద్రకళ కానవచ్చెడి అమావాస్య దేవతకొఱకు, ఆలభ్యన్తే. బృహస్పతయే=బృహస్పతికొఱకు, శిత్పుటః=మార్జార సదృశ జాతివిశేషమునకు చెందిన జంతువిశేషము, ఆలభ్యతే.

తాత్పర్యము: అశ్వమేధమున కంగములుగా విశ్వేదేవాది దేవతలకు దుప్పి మొదలగు జంతువుల నాలంభనము చేయవలెను శేషము సుగమము.

పఞ్చదశానువాకము సమాప్తము.

## అథ పఞ్చమకాణ్డే పఞ్చమ ప్రపాఠకే ఽష్టాదశోఽనువాకః ।

మూలము: [1]శకా భౌమీ పాన్త్స్రీః కశో మాన్థీలవస్తే పిత్సృణా మృతూనాం జహకా సంవత్సరాయ లోపా కపోత ఉలూకః శశస్తే నైర్ఋతాః కృకవాకుః సావిత్రః (౧) ॥ (శకాఽష్టాదశ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే పఞ్చమ ప్రపాఠకే ఽష్టాదశోఽనువాకః ॥ ౧౮ ॥

## వేదార్థదీపిక

అవతారిక: వప్రదానువాకమునందు అశ్వమేధమున కంగములుగా విశ్వేదేవాది దేవతలకు పృషదాది మృగము లాలంభనీయములని చెప్పఁబడినది. ఈ యష్టాదశానువాకమునం దశ్వమేధ శేషభూతాశ్వము పశునంఘ విధి చెప్పఁబడుచున్నది.

1. అర్థము: శకా=మక్షిక (ఈఁగ), భౌమీ=భూ దేవతాకము. పాన్త్స్రీ:=పాన్త్స్రీ మనెడి పక్షివిశేషము. కశ:=కశ మనెడి పక్షివిశేషము. మాన్థీలవ:=నీటికోడి. తే=ఆ మూఁడు జంతువులు, పిత్సృణామ్=పితృదేవతలకు, ఆలభ్యన్తే. ఋతూనామ్=ఋతుదేవతలకు, జహకా=బిలమునందుండు నక్క, ఆలభ్యతే. సంవత్సరాయ=సంవత్సరాభిమాని దేవతకొఱకు, లోపా=శ్మశానమునం దుండెడి నల్లపిచ్చుక, ఆలభ్యతే. కపోత:=పావురము. ఉలూక:=గ్రుడ్లగూబ. శశ:=కుందేలు. తే=ఆ మూఁడు, నైర్ఋతా:=నిర్ఋతి దేవతాకములు. కృకవాకు:=అడవికోడి, సావిత్ర:=సవితృ దేవతాకము.

తాత్పర్యము: అశ్వమేధమున కంగములుగా భూ దేవతాదులకు మక్షికాదుల నాలంభనము చేయవలెను. శేషము సుగమము.

అష్టాదశానువాకము సమాప్తము.

———

## అథ వఞ్చమకాణ్డే పఞ్చమప్రపాఠక ఏకోనవింశోఽనువాకః।

మూలము: 1రురూ రౌద్రః కృకలాసః శకునిః పిప్పకా తే శరవ్యాయై హరిణో మారుతో బ్రహ్మణే శార్ఙ్గస్తరక్షుః కృష్ణః శ్వా చతురక్షో గర్దభస్త ఇతరజనానా మగ్నయే ధూమ్రా (౧)॥

(రురుర్విగ్ంశతిః।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం వఞ్చమాష్టకే పఞ్చమప్రపాఠకే ఏకోనవింశోఽనువాకః॥ ౧౯॥

## వేదార్థదీపిక

అవతారిక: అష్టాదశానువాకమువందు అశ్వమేధ శేషభూతాష్టమ పశునంధ విధి చెప్పఁబడినది. ఈ యేకోనవింశానువాకమువందు నవమ పశునంధము విధింపఁబడుచున్నది.

1. అర్థము: రురుః=రురు నామక మృగవిశేషము, రౌద్రః=రుద్ర దేవతాకము. కృకలాసః=ఊసరవెల్లి. శకునిః=కాకి. పిప్పకా=పిప్పక యనెడి పక్షివిశేషము. తే=ఆ మూఁడు, శరవ్యాయై=బాణములు ధరించియుండు దేవత కొఱకు, ఆలభ్యన్తే. హరిణః=జింక, మారుతః=మరుద్దేవతాకము. బ్రహ్మణే=బ్రహ్మకొఱకు, శార్ఙ్గః=అడవి పిచ్చుక, ఆలభ్యతే. తరక్షుః=నివంగి. కృష్ణః=నల్లనిదియు, చతురక్షః=కన్నులపై భాగమున రెండు బిందువులు కలదియునగు, శ్వా=కుక్క. గర్దభః=గాడిద. తే=ఆ మూఁడు, ఇతరజనానామ్=ఇతరజనులకు, ఆలభ్యన్తే. అగ్నయే=అగ్నికొఱకు, ధూమ్రా=తెల్లకాకి, ఆలభ్యతే.

తాత్పర్యము: అశ్వమేధమున కంగములుగా రుద్రాదిదేవతలకు రురుకృకలాసాది జంతువుల నాలంభనము చేయవలెను. శేషము సుగమము. తరక్షు వనఁగా గార్దభాకారము కలిగిన వ్యాఘ్ర విశేషము. దీనికి నివంగి యని పేరు.

ఏకోనవింశానువాకము సమాప్తము.

## అథ పఞ్చమకాణ్డే పఞ్చమ ప్రపాఠకే వింశోఽనువాకః।

మూలము: అలజ ఆన్తరిక్ష ఉద్రో మద్గుః ప్లవస్తేఽపామదిత్యై హగ్ంసస్సాచి రిన్ద్రాగ్న్యై కిర్మా గృధ్రః శితికక్షో వార్ధ్రాణసస్తే దివ్యా ద్యావాపృథివ్యా శ్వావిత్ (౧)॥ (అలజోఽష్టాదశ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే పఞ్చమ ప్రపాఠకే వింశోఽనువాకః॥ ౨౦॥

## వేదార్థదీపిక

అవతారిక: ఏకోనవింశానువాకమునం దగ్నమేధ శేషభూత నవను వకునంపు విధి చెప్పఁబడినది. ఈ వింశానువాకమునందు దగ్ను పశువనంమము విధింపఁబడుచున్నది.

1. అర్థము: అలజః-కోడి, (గ్రద్ద యనియు జెప్పవచ్చును.) ఆన్తరిక్షః-అంతరిక్ష దేవతాకము. ఉద్రః=నీటిపిల్లి (జలబిడాలము); మద్గుః-నీటికాకి. ప్లవః-నీటికాకి జాతికి చెందిన పక్షివిశేషము. తే-ఆ మూఁడు, అపామ్-అబ్దేవతలకు, ఆలభ్యన్తే. అదిత్యై=అదితి దేవతకొఱకు, హంససాచిః-శరీరమంతయు తెల్లగా నుండెడి శ్వేతహంస, ఆలభ్యతే. ఇన్ద్రాగ్న్యై-ఇంద్రుని పత్న్యగు ఇంద్రాణీ దేవతకొఱకు, కిర్మా-తులాలి యనెడి పక్షివిశేషము, ఆలభ్యతే. గృధ్రః-గద్ద. శితికక్షో-తెల్లని ఉదరము కల గద్ద. వార్ధ్రాణసః-ఖడ్గమృగము. తే-ఆ మూఁడు, దివ్యాః-ద్యులోకాభిమాని దేవతాకములు. శ్వావిత్=సాలెపురుగు, ద్యావాపృథివ్యా-ద్యావాపృథివీ దేవతాకము.

తాత్పర్యము: అశ్వమేధమున శంగములుగా అంతరిక్ష దేవతాదులకు అలజాది జంతువుల నాలంభనము చేయవలెను. శేషము సుగమము.

వింశానువాకము సమాప్తము.

## అథ పఞ్చమకాణ్డే పఞ్చమ ప్రపాఠక ఏకవింశోఽనువాకః।

మూలము: సుపర్ణః పార్జన్యో హంసో వృకో వృషదంశస్తే ఐన్ద్రా అపాముద్రోఽర్యమ్ణే లోపాశః సింహో నకులో వ్యాఘ్రస్తే మహేన్ద్రాయ కామాయ వరస్వాన్ (౧) (సుపర్ణోఽష్టాదశ)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే పఞ్చమ ప్రపాఠక ఏకవింశోఽనువాకః ॥ ౨౧ ॥

## వేదార్థదీపిక

అవతారిక: వింశానువాకమువందు అశ్వమేధ శేషభూత దశమ పశుసంజ్ఞ విధి చెప్పఁబడినది. ఈ యేకవింశానువాకమునం దేకాదశ పశుసంజ్ఞ విధి చెప్పఁబడుచున్నది.

1. అర్థము: సువర్ణ:=గరుడపక్షి, పార్జన్య:=వర్జన్య దేవతాకము. హంస:=అంవ. వృక:=తోఁడేలు. వృషదంశ:=మార్జార సదృశ జంతువిశేషము. తే=ఆ మూఁడు, ఐన్ద్రా:=ఇంద్ర దేవతాకములు. అపామ్=ఉదకదేవతలకు, ఉద్ర: నీటిపిల్లి (జలబిడాలము). ఆలభ్యతే. అర్యమ్ణే=సూర్యునికొఱకు, లోపాశ:=నక్క, ఆలభ్యతే. సింహ:=సింహము. నకుల:=ముంగిస. వ్యాఘ్ర:=పెద్దపులి. తే=ఆ మూఁడు, మహేన్ద్రాయ=మహేంద్రునికొఱకు ఆలభ్యన్తే. కామాయ=మన్మథునికొఱకు, వరస్వాన్=మహిషము, ఆలభ్యతే.

తాత్పర్యము: అశ్వమేధమున కంగములుగా వర్జన్యాది దేవతలకు సుపర్ణాది జంతువుల నాలంభనము చేయవలెను. శేషము సుగమము.

ఏకవింశానువాకము సమాప్తము.

———

## అథ పఞ్చమకాణ్డే పఞ్చమ ప్రపాఠకే ద్వావింశోఽనువాకః ।

మూలము: ¹ఆగ్నేయః కృష్ణగ్రీవः సారస్వతీ మేషీ బభ్రుः సౌమ్యः పౌష్ణः శ్యామः శితివృష్ణో బార్హస్పత్యः శిల్పో వైశ్వదేవ ఐన్ద్రోఽరుణో మారుతः కల్మాష ఐన్ద్రాగ్నः సగ్ంహితోఽధోరామः సావిత్రో వారుణः పేత్వः (౧) ॥ (ఆగ్నేయో ద్వావిగ్ంశతిः ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే పఞ్చమ ప్రపాఠకే ద్వావింశోఽనువాకः ॥ ౨౨ ॥

## వేదార్థదీపిక

అవతారిక: ఇంతవఱకు చెప్పఁబడిన పశువులు ఆరణ్యములు. ఇఁకముందు మూఁడు గ్రామ్య పశుసంఘములు చెప్పఁబడుచున్నవి. ఈ ద్వావింశానువాకమునందు ప్రథమ గ్రామ్య పశువంఘము విధింపఁబడుచున్నది.

1. అర్థము: కృష్ణగ్రీవः=నల్లని వర్ణము కంఠమునందుఁగల మేఁకపోతు, ఆగ్నేయः=అగ్నిదేవతాకము. మేషీ=ఆఁడు గొఱ్ఱె, సారస్వతీ=సరస్వతీ దేవతాకము. బభ్రుः=పింగళ వర్ణము గల జంతువు (గొఱ్ఱె), సౌమ్యः=సోమ దేవతాకము. శ్యామः=నల్లని గొఱ్ఱె, పౌష్ణः=పూష దేవతాకము. శితివృష్ణः=తెల్లని పృష్ఠభాగము గల గొఱ్ఱె, బార్హస్పత్యः=బృహస్పతి దేవతాకము. శిల్పः=బహురూపమైన జంతువు (గొఱ్ఱె). వైశ్వదేవः=విశ్వేదేవ దేవతాకము. అరుణः=అరుణ వర్ణము గల గొఱ్ఱె, ఐన్ద్రీः=ఇంద్ర దేవతాకము. కల్మాషः=నల్లని చుక్కలు గల గొఱ్ఱె, మారుతः=వాయు దేవతాకము. సంహితः=నల్లని గొఱ్ఱె, ఐన్ద్రాగ్నः=ఇంద్రుఁడు, అగ్నియ దేవతలుగాఁ గలది. అధోరామः=శ్వేత కృష్ణోదరము గల జంతువు, సావిత్రः=సవితృ దేవతాకము. పేత్వः=గలిత రేతస్కమైన పొట్టేలు, వారుణः=వరుణ దేవతాకము.

తాత్పర్యము: అశ్వమేధమున కంగములుగా అగ్న్యాది దేవతలకు కృష్ణగ్రీవాది జంతువుల నాలంభనము చేయవలెను. శేషము సుగమము.

ద్వావింశానువాకము సమాప్తము.

## అథ పఞ్చమకాణ్డే పఞ్చమ ప్రపాఠకే త్రయోవింశోఽనువాకః।

మూ ల ము : 1అశ్వస్తూవరో గోమృగస్తే ప్రాజాపత్యా ఆగ్నేయా కృష్ణగ్రీవా త్వాష్ట్రా లోమశనక్థా శితిపృష్ఠా బార్హస్పత్యా ధాత్రే పృషోదరః సౌర్యో బలక్షః పేత్వః (౧) ॥ (అశ్వః షోడశ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమకాణ్డే పఞ్చమ ప్రపాఠకే త్రయోవింశోఽనువాకః। ॥ ౨౩ ॥

## వేదార్థదీపిక

అవతారిక : ద్వావింశానువాకమువం దశ్వమేధ శేషభూత ప్రథమ గ్రామ్యపశు సంఘము విధించబడినది, ఈ త్రయోవింశానువాకము నందు ద్వితీయ గ్రామ్య పశువంఘము విధింపబడుచున్నది.

1. అర్థము: అశ్వః–గుఱ్ఱము తూపరః–శృంగవిహీన మృగము. గోమృగః–గోవువలన ఆఁడులేడియందు పుట్టిన మృగము. తే–ఆ మూఁడు, ప్రాజాపత్యాః–ప్రజాపతి దేవతాకములు. కృష్ణగ్రీవా–నలుపు కంఠమునందు మృగములు, ఆగ్నేయా–అగ్ని దేవతాకములు. లోమశనక్థా–తొడలయందు లోమములు గల జంతువులు, త్వాష్ట్రా–తృష్ణ దేవతాకములు. శితిపృష్ఠా–తెల్లని పృష్ఠభాగములు గల జంతువులు, బార్హస్పత్యా–బృహస్పతి దేవతాకములు. పృషోదరః–తెల్లని బిందువు (మచ్చ) ఉదరమునందు కల జంతువు, ధాత్రే–బ్రహ్మకొఱకు, ఆలభ్యతే, బలక్షః–తెల్లనిదైన, పేత్వః–గళితరేతస్కమైన మేషము, సౌర్యః–సూర్య దేవతాకము.

తాత్పర్యము: అశ్వమేధమున కంగములుగా అశ్వాదులను ప్రజాపత్యాది దేవతలకొఱకు కాలంభనము చేయవలెను. శేషము సుగమము.

త్రయోవింశానువాకము సమాప్తము.

## అథ పఞ్చమకాణ్డే పఞ్చమ ప్రపాఠకే చతుర్వింశోఽనువాకః

మూలము: [1]అగ్నయేఽనీకవతే రోహితాజ్జి రనడ్వానధోరామౌ సావిత్రౌ పౌష్ణౌ రజతనాభీ వైశ్వదేవౌ పిశఙ్గౌ తూపరౌ మారుతః కల్మాష ఆగ్నేయః కృష్ణోఽజః సారస్వతీ మేషీ వారుణః కృష్ణ ఏకశితిపాత్పేత్వ్యః (౧) ॥ (అగ్నయేఽనీకవతే ద్వావిగ్ంశతిః ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే పఞ్చమ ప్రపాఠకే చతుర్వింశోఽనువాకః ॥ ౨౪ ॥

యదేకేన ప్రజాపతిః ప్రేణాఽను యజుషాఽఽపో విశ్వకర్మాగ్న ఆ యాహి సువర్గాయ వజ్రో గాయత్రేణాగ్న ఉదధే సమీచీన్దా౧య మయురపాం బలాయ పురుషమృగః సారీ పృషతః శకా రురురలజః సువర్ద ఆగ్నేయోఽశ్వోఽగ్నయేఽనీకవతే చతుర్విగ్ంశతిః ॥ ౨౫ ॥

యదేకేన స పాపీయానేతద్వా అగ్నేః శిరో ధనుస్తద్వా స్త్వేన్ద్రా౧జ్యేష్ఠా అపాం నప్త్రే౧ఽశ్వస్తూపరో ద్విషష్టిః ॥ ౬౨ ॥

హరిః ఓమ్

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే పఞ్చమః ప్రపాఠకః ॥ ౫ ॥

## వేదార్థదీపిక

**అవతారిక:** త్రయోవింశానువాకమునం దశ్వమేధ శేషభూత ద్వితీయ గ్రామ్యపశు సంజ్ఞము విహిత మైనది. ఈ చతుర్వింశానువాకమునందు తృతీయ గ్రామ్య పశునంజ్ఞము విధించబడుచున్నది.

1. అర్థము: అనీకవతే=సైన్యము కలిగియున్న, అగ్నయే=అగ్నిదేవునికొఱకు, రోహితాజ్జిః=ఎఱుపు గుఱుతు గల, అనడ్వాన్=ఎద్దు, ఆలభ్యతే=ఆలంభనము చేయుఁబడవలెను. అధోరామౌ=శ్వేతకృష్ణోదరము గల జంతువులు, సావిత్రౌ=సవితృ దేవతాకములు. రజతనాభీ=శ్వేతనాభి గల జంతువులు, పౌష్ణౌ=పూష దేవతాకములు. పిశఙ్గౌ=గోరోచన వర్ణము కలవియు, తూపరౌ=శృంగవిహీనములునగు జంతువులు, వైశ్వదేవౌ=విశ్వేదేవ దేవతాకములు. కల్మాషః=నల్లని చుక్కలు గల గొఱ్ఱె, మారుతః=మరుద్దేవతాకము. కృష్ణఃఅజః=నల్లమేఁక, ఆగ్నేయః=అగ్నిదేవతాకము. మేషీ=ఆఁడుగొఱ్ఱె, సారస్వతీ=సరస్వతీ దేవతాకము. కృష్ణః=నల్లనిదియు, ఏకశితిపాత్=తెల్లని యొక పాదము కలదియు, పేత్వ్యః=గణితముష్కమైన పొట్టేలు, వారుణః=వరుణ దేవతాకము.

**తాత్పర్యము:** అశ్వమేధమున కంగములుగా నగ్న్యాది దేవతలకు అనడుహాదుల నాలంభనము చేయవలెను. శేషము సుగమము.

చతుర్వింశానువాకము సమాప్తము.
పంచమ ప్రపాఠకము సమాప్తము.

అథ పఞ్చమకాణ్డే షష్ఠః ప్రపాఠకః। తత్ర ప్రథమోఽనువాకః।

హరిః ఓమ్

మూలము: [1]హిరణ్యవర్ణాः శుచయः పావకా యాసు జాతः కశ్యపో యాస్వింద్రిः। అగ్నిం యా గర్భం దధిరే విరూపాస్తా న ఆపः శగ్ం స్యోనా భవన్తు। [2]యాసాగ్ం రాజా వరుణో యాతి మధ్యే సత్యానృతే అవపశ్యఞ్జనానామ్। మధుశ్చుతः శుచయో యాः। పావకాస్తా న ఆపः శగ్ం స్యోనా భవన్తు। [3]యాసాం దేవా దివి కృణ్వన్తి భక్షం యా అన్తరిక్షే బహుధా భవన్తి। యాः పృథివీం పయసోన్దన్తి (౧) శుక్రాస్తా న ఆపः శగ్ం స్యోనా భవన్తు। [4]శివేన మా చక్షుషా పశ్యతాఽఽపः శివయా తనువోప స్పృశత త్వచం మే। సర్వాగ్ం అగ్నిగ్ం రప్సు షదో హువే వో మయి వర్చో బలమోజో ని ధత్త। [5]యదదः సంప్రయతీరహావనదతా హతే। తస్మాదా నద్యో నామ స్థ తా వో నామాని సిన్ధవः। [6]యత్రైషితా వరుణేన తాः శిభగ్ం నమ వల్గత (౨)। తదాప్రోదిన్ద్రో వో యతీస్తస్మాదాపో అను స్థన। [7]అపకామగ్ం స్యన్దమానా అవీవరత వో హితమ్। ఇన్ద్రో వः శక్తిభిర్దేవీస్తస్మాద్వార్నామ వో హితమ్। [8]ఏకో దేవో అప్యతిష్ఠత్స్యన్దమానా యథావశమ్। ఉదానిషుర్మహిరితి తస్మాదుదక ముచ్యతే। [9]ఆపో భద్రా ఘృతమిదాప ఆసురగ్నీషోమౌ బిభ్రత్యాప ఇత్తాः। తీవ్రో రసో మధువృచామ్ (౩) అరంగమ ఆ మా ప్రాణేన సహ వర్చసా గన్। [10]ఆదిత్పశ్యామ్యుత వా శృణోమ్యా మా

ఘోషో గచ్ఛతి వాఙ్న ఆసామ్। మన్యే భేజానో అమృతస్య తర్హి హిరణ్యవర్ణా అతృపం
యదా వః। [11]ఆపో హి ష్ఠా మయోభువస్తా న ఊర్జే దధాతన। మహే రణాయ చక్షసే।
[12]యో వః శివతమో రసస్తస్య భాజయతేహ నః। ఉశతీరివ మాతరః। [13]తస్మా అరం గ
మామ వో యస్య క్షయాయ జిన్వథ। ఆపో జనయథా చ నః। [14] దివి శ్రయస్వాన్తరిక్షే
యతస్వ పృథివ్యా నం భవ బ్రహ్మవర్చసమసి బ్రహ్మవర్చసాయ త్వా (౪)॥

(ఉన్దన్తి సమవర్గత మధుపృచాం మాతరో ద్వావిగ్ంశతిశ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం వశ్చమాష్టకే షష్ఠ ప్రపాఠకే ప్రథమోఽనువాకః॥ ౧॥

## వేదార్థదీపిక

ఆవతారిక: పంచమ ప్రపాఠకమునందు వాయవ్య షట్కాదులు చెప్పఁబడినవి. ఈ షష్ఠానువాకమునందు ధుమ్రోష్టకామంత్రజపాదికము చెప్పఁబడుచున్నది. ధుమ్రోష్టకామంత్రజపార్థము లయిన త్రయోదశ ఋక్కు లీ ప్రథమానువాకమునం దభిహితము లయినవి.

1. అర్థము: ఆపః=ఉదకములు, హిరణ్యవర్ణాః=బంగారపు రంగు కలవి. శుచయః=స్వయముగ శుద్ధము లయినవి. పావకాః=(స్నానాదికముచే శరీరాది) శుద్ధిహేతువులు. యాసు=ఏ యుదకములయందు, కశ్యపః=కశ్యప ప్రజాపతి, జాతః=పుట్టెనో, యాసు=ఏ యుదకములయందు, ఇన్ద్రః=ఇంద్రుఁడు, జాతః=పుట్టెనో, యాః=ఏ యుదకములు, అగ్నిమ్=అగ్నిని, గర్భమ్=గర్భముగా, దధిరే=ధరించెనో, విరూపాః=విరూపము లయిన, తాః ఆపః=ఆ యుదకములు, స్యోనాః=సుఖమును కలుగఁజేయునవియై, నః=మమ్ము, శం భవన్తు=సుఖమును బొందించుఁగాక.

తాత్పర్యము: ఉదకములు నిర్మలములు, తాస్వరములు నగుటచే బంగారమువంటి రంగు కలవి. స్వయముగ శుద్ధములు. స్నానాదికముచే శరీరాది శుద్ధి హేతువులును. అట్టి యుదకములయందు కశ్యప ప్రజాపతి, యింద్రుఁడును పుట్టిరి. ఆ యుదకము లగ్నిని గర్భముగా ధరించినవి. అట్టి యుదకములు సుఖకారిణులై మాకు సుఖమును కలుగఁజేయుఁగాక. ధుంధేష్టకలకు అభిమంత్రజపార్థము లయిన పదుమూఁడు ఋక్కులలో ఈ ఋక్కు మొదటిది.

2. అర్థము: వరుణః రాజా=వరుణుఁడనెడి జలాధిపతి, జనానామ్=జనులయొక్క, సత్యానృతే=సత్యాసత్యములను, అవపశ్యన్=చూచుచు, యాసామ్=ఏ యుదకములయొక్క, మధ్యే=మధ్యమందు, యాతి=(గూఢముగ) సంచ

రించుచున్నాఁడో, మధుశ్చుతఃమధుర రసమును స్రవింపఁజేయునవియు, శుచయఃస్వయముగ శుద్ధము లును, పావకాఃస్నానాదికముచే శరీరాది శుద్ధి హేతువులునగు, తాఃఆవఃఆ యుదకములు, స్యోనాఃసుఖకరులై, నఃమమ్ము, శం భవన్తుసుఖమును పొందించుఁగాక.

తాత్పర్యము: ఉదకముల కధివతియైన వరుణుఁడు జనులు స్నాన పానాదులయందు శాస్త్రోక్తవిధముగ ప్రవర్తించు చున్నారాఁ లేదాఁ ఇత్యాది విషయమును సర్వముము పరిశీలించుచు మదకముల మధ్యమందు గూఢముగ సంచరించుచున్నాఁడు. మఱియు ఉదకములు మధుర రసమును స్రవింపఁజేయుచుండును. అవి స్వయ ముగ శుద్ధములు. స్నానాదికముచే శుద్ధి హేతువులు. అట్టి యుదకములు సుఖకరులై మాకు సుఖమును కలుగఁజేయుఁగాక. ఇది ద్వితీయ ఋక్కు.

3. అర్థము: దివిద్యులోకమునందు, దేవాఃదేవతలు, యాసామ్ఏ యుదకములయొక్క సారమును, భక్షమ్తమకు భోజ్యముగా, కృణ్వన్తిచేయుచున్నారో, యాఃఏ యుదకములు. అన్తరిక్షేఆకాశమునందు, బహుధా భవన్తివృష్టిధారా రూపమున బహుప్రకారములుగా అగుచున్నవో, యాఃఏ యుదకములు, పృథివీమ్భూమిని, పయసాస్వీయ ద్రవముచేత, ఉన్దన్తితడుపుచున్నవో, శుక్రాఃనిర్మలము అయిన, తాఃఆవఃఆ యుదకములు, స్యోనాఃసుఖకరులై, నఃమమ్ము, శం భవన్తుసుఖమును పొందించుఁగాక.

తాత్పర్యము: దేవతలు ద్యులోకమునందు ఉదకముల సారమును (అమృతమును) తమకు భోజ్యముగా చేసికొనుచున్నారు. ఉదకము లంతరిక్షమునందు వర్షధారా రూపమున అనేక విధము లగుచున్నవి. ఉదకములు తమ ద్రవ ముచే భూమిని తడుపుచున్నవి. నిర్మలము అయిన యట్టి యుదకములు సుఖకరులై మాకు సుఖమును కలుగఁజేయుఁగాక. ఇది తృతీయ ఋక్కు.

4. అర్థము: హే ఆవఃఓ యుదకములారాఁ, (యూయమ్మీరు) శివేనశాంతమైన, చక్షుషాదృష్టిచే, మాఁనన్ను పశ్యతచూడుఁడు. శివయాశాంతమైన, తనువాఁ(మీ) శరీరముచే, మేనాయొక్క, త్వచమ్శరీర ముమ, ఉపస్పృశతస్పృశించుఁడు. (అహమపినేనుఁ గూడ), అప్పుషదఃఉదకములం దున్నటు వంటి, సర్వాన్ అగ్నీన్సర్వాగ్నులను, జుహోమిహోమము చేయుచున్నాను. (హోమముచే తృప్తివఱచు చున్నాను.) వఃమీయొక్క, వర్చఃకాంతిని, బలమ్బలమును, ఓజఃబలహేతువైన అష్టమ ధాతువును, మయినాయందు, నిధత్తస్థాపించుఁడు.

తాత్పర్యము ఓ యుదకములారాఁ మీరు శాంతమైన దృష్టితో నన్ను చూడుఁడు. శాంతమైన మీ శరీరముతో నా శరీర మును స్పృశించుఁడు. నీదియం దున్నటువంటి సర్వాగ్నులను హోమముచే తృప్తి వఱచుచున్నాను. మీ కాంతిని, మీ బలమును, బలహేతువైన మీయొక్క అష్టమ ధాతువును నా యందు స్థాపించుఁడు. ఇది చతుర్థ ఋక్కు.

5. అర్థము: యత్ఏ కారణమువలన, అవఃద్యులోకమునుండి, సంప్రయతీఃమిక్కిలి ప్రకర్షముతోఁ బోవుచున్నటు వంటి, హే ఆవఃఓ యుదకములారాఁ (యూయమ్మీరు,) అహౌఅహినామక మేఘము, హతే సతి(మీచే) కొట్టఁబడిన దగుచుండఁగా, అనదతాధ్వని చేసితిరో, తస్మాత్ఆ కారణమువలన, ఆ (సమన్తాత్)ఆ యన్ని స్థానములందు, నద్యఃనామ స్థ–'నది' యను పేరు కలవా రగుచున్నారు. హే సిన్ధవఃస్యందన శీలములైన ఓ యుదకములారాఁ, వఃమీకు, తా(ని) నామాని–అటువంటి నామములు, (విద్యన్తే=ఉంటు న్నవి).

తాత్పర్యము: ఓ యుదకములారాఁ మీరు ద్యులోకమునుండి బాగుగ ప్రకర్షముగఁ బోవుచున్నవారై 'అహి' అను పేరు కల మేఘము కొట్టఁబడఁగా నాదము చేసినారు కావున అన్ని స్థానములందును మీరు నది అను పేరును పొందితిరి.

స్యందన శీలము లయిన యుదకములారా! నిర్వచించుటకు సాధ్యము లయిన యటువంటి నామధేయములు మీ కుంటున్నవి. ఇది పంచమ ఋక్కు.

6. అర్థము: (హే ఆపః!=ఓ యుదకములారా!,) యత్=ఏ కారణమువలన, వరుణేన=వరుణునిచే, ప్రేషితాః=పంపఁబడిన, స్థ (యూయమ్)=ఆ మీరు, శివమ్=శుభమగునట్లుగా, సమవల్గత=వల్గనమువలె బాగుగ (సంతోషముతో) నృత్తము చేసితిరి. తత్=అప్పుడు, యతీః=ప్రసరించుచున్న, వః=మిమ్ము, ఇన్ద్రః=ఇంద్రుఁడు, (ఉత్సుకః సన్=ఆసక్తికలవాఁడగుచు, ద్రష్టుమ్=చూచుటకై) ఆబ్భోత్=పొందెనో, తస్మాత్=ఆ కారణము వలన, ఆపః='ఆపః' అను పేరును, (ప్రాప్య=పొంది,) అనుష్ఠన=అందఱు కమకూలు రగుచున్నారు.

తాత్పర్యము: ఓ యుదకములారా! వరుణునిచేత పంపఁబడినయటువంటి మీరు శుభము కలుగునట్లు వల్గనమువలె బాగుగ సంతోషముతో నృత్తము చేసితిరి. అప్పు డింద్రుఁడు ఉత్సుకుఁడై ప్రవహించుచున్న మిమ్ము చూచుటకై పొందెను. కావున (ఆప్యన్తే ఇతి ఆపః=పొందఁబడుచున్నవి అను వ్యుత్పత్తిచే) 'ఆపః' అను పేరును పొంది యందఱు కనుకూలు రగుచున్నారు. ఇది షష్ఠ ఋక్కు. వల్గనము=అశ్వధారావిశేషము, లేదా-గుఱ్ఱపు పరుగు, లేదా గుఱ్ఱపు నాట్యము.

7. అర్థము: హే దేవీః ఆపః!=ఓ యుదక దేవతలారా!, అవకామమ్=ప్రయోజనము నపేక్షించక, వః శక్తిభిః హితమ్=మీ యొక్క శక్తుల చేతను కదా! స్యన్దమానాః=ప్రవహించుచున్న, వః=మిమ్ము, ఇన్ద్రః=ఇంద్రుఁడు, అవీవరత=పరితోషమువలన వరించెను. తస్మాత్=ఆ కారణమువలన, వః=మీకు, వార్ణామ='వారి' అను పేరు, హితమ్=సంపన్న మైనది. (వార్ నామ=వార్ణామ. ఈ సమాసములోని వార్ అనునది వార్ శబ్ద ప్రాతిపదికము.)

తాత్పర్యము: ఓ యుదక దేవతలారా! ప్రయోజన విశేషము నపేక్షించక స్వశక్తిచేతనే కదా! ప్రవహించుచున్న మిమ్ము ఇంద్రుఁడు సంతోషముతో వరించెను. కావున మీకు వారి అను పేరు సంపన్న మైనది. ఇది సప్తమ ఋక్కు.

8. అర్థము: యథావశమ్=స్వేచ్ఛగా, స్యన్దమానాః=ప్రవహించుచున్న యుదకములను, ఏకః దేవః అపి=ముఖ్య దేవత యగు ఇంద్రుఁడు కూడ, అతిష్ఠత్=అధిష్ఠించెను (స్వాధీనము చేసికొనెను). తదా=అప్పుడు, తాః=ఆ యుదకములు, మహీః=(మహత్యః) గొప్ప వగుచు, ఉదానిషుః=ఉత్కర్షముగా చేష్టలు కలవై నవి. తస్మాత్=ఆ యుత్కర్షముతోఁ గూడిన చేష్టలవలన, ఉదకమితి='ఉదక'మని, ఉచ్యతే=చెప్పఁబడుచున్నది.

తాత్పర్యము: స్వేచ్ఛగానే ప్రవహించుచున్న యుదకములను ముఖ్యదేవతయైన యింద్రుఁడు కూడ స్వాధీనము చేసి కొనెను. అప్పు డా యుదకములు గొప్పవగుచు, ఉత్కర్షముతోఁ గూడిన చేష్టలు కలవయ్యెను. ఆ ఉదా నమువలన ఉదకమని చెప్పఁబడుచున్నది. ఇది అష్టమ ఋక్కు.

9. అర్థము: (ఏతాః) ఆపః=ఈ యుదకములు, భద్రాః=మంగళరూపము లయినవి. (తాదృశ్యః) అపః ఇత్=అటువంటి యుదకములే, ఘృతమ్=ఆజ్యముగా, ఆసుః=అయినవి. తాః ఆపః ఇత్=ఆ యుదకములే, అగ్నిషోమౌ=అగ్నిదేవుని, సోమదేవుని, బిభ్రతి=భరించుచున్నవి. మధుపృచామ్=మాధుర్య యుక్తము లయిన యుదకములయొక్క, రసః=సారము, తీవ్రః=అత్యంత స్వాదువై నదై, అరంగమః=సంపూర్ణత్వమును పొందుచున్నది (సర్వజన పుష్టికారి యగుచున్నది). తాదృశః రసః=అటువంటి ఉదకరసము, ప్రాణేన సహ=శ్వాసవాయువుతోడను, వర్చసా సహ=బలముతో కూడను, మా=నన్నుఁ గూర్చి, ఆగన్=వచ్చుఁగాక.

తాత్పర్యము: ఈ యుదకములు మంగళరూపములు. అట్టి యీ యుదకములే గోశరీరముద్వారా ఘృతముగ పరిణమించి నవి. ఆ యుదకములే అగ్నిదేవతను, సోమదేవతను ధరించినవి. "అగ్నిం యా గర్భం దధిరే" అను శ్రుతి అగ్నిధారణమునకు ప్రమాణము. అమృత కారణము మూలమున సోమధారణము స్పష్టమగుచున్నది. మాధుర్య

యుక్తములైన యుదకములయొక్క సారము అత్యంతస్వాదువు, సర్వజన పుష్టికారియు నగుచున్నది. అటువంటి యుదక రసము ప్రాణవాయువుతోడను, బలముతోడను నాయొద్దకు వచ్చుఁగాక (నాకు లభించుఁగాక). ఇది నవమ ఋక్కు.

10. అర్థము: అదిత్–ఉదకరసము నా శరీరమున ప్రవేశించిన యనంతరమే, వక్ష్యామి–చూచుచున్నాము (చక్షున్నుతో చూచుటకు సమర్థుఁడ నగుచున్నాను). ఉతవా=మఱియు, శృణోమి–వినుచున్నాము (వినుటకు శక్తుఁడ నగుచున్నాము). ఆసామ్–ఈ యుదకములయొక్క, ఘోషః–నాదము, మా–నన్నుఁ గూర్చి, ఆగచ్ఛతి–వచ్చుచున్నది (నా శరీరమునం దుంటున్నది). నః–ఏవ నః వాక్–ఆ నాదమే మాయొక్క వాక్కు. హే హిరణ్యవర్ణాః = ఓ తేజస్వంతము లయిన యుదకములారా, యదా – ఎప్పుడు, వః–మీయొక్క, (సేవయా–సేవచేత,) అతృపమ్–తృప్తుఁడ నైతినో, తర్హి–ఆ సమయమున, అమృతస్య భేజానాః–అమృతమును సేవించినవాఁడముగా, మన్యే–తలఁచుచున్నాను.

తాత్పర్యము: ఉదకముల సారము నా శరీరమున ప్రవేశించిన యనంతరమే నేను చూచుటకు, వినుటకును సమర్థుఁడ నగుచున్నాను. ఈ యుదకముల నాదము నా శరీరమునఁ గలదు. ఆ వాదమే మాయొక్క వాక్కు. తేజస్వంతము లయిన ఓ యుదకములారా! ఎప్పుడు మీ సేవచే తృప్తుఁడ నైతినో, అప్పు డమృతమును సేవించినవాఁడనుగా నూహించుచున్నాను. ఇది దశమ ఋక్కు.

11. అర్థము: హే ఆపః=ఓ యుదకములారా, (యూయం) హి–మీరే, మయోభువః–సుఖమును కలుగఁజేయువారు, స్థ–కండు. తాః–అటువంటి మీరు, వః–మమ్ము, ఊర్జే=రసముకొఱకు (రసానుభవముకొఱకు), దధాతన–స్థాపించుఁడు. (కించ–మఱియు,) మహే–గొప్పదియగు, రణాయ–రమణీయమైన, చక్షసే–దర్శనము కొఱకు, దధాతన–స్థాపించుఁడు.

తాత్పర్యము: ఓ యుదకములారా! మీరే సుఖమును కలుగఁజేయుఁడు. (స్నానపానాది హేతువు లగుటచే నుదకములు సుఖోత్పాదకము లగుట ప్రసిద్ధము.) అటువంటి మీరు మమ్ము భవదీయ రసానుభవమునకై స్థాపించుడు. మఱియు గొప్పదియు, రమణీయమునగు దర్శనముకొఱకు స్థాపించుఁడు. మమ్ము వరతత్త్వ సాక్షాత్కార యోగ్యులముగాఁ జేయుఁడని భావము. ఇది యేకాదశ ఋక్కు.

12. అర్థము: వః–మీకు, శివతమః=సుఖహేతువైన, యః రసః–ఏ రసము, (అస్తి–కలదో,) ఇహ–ఈ కర్మయందు, నః–మమ్ము. ఉశతీః–ప్రీతియుక్తులైన, మాతరః ఇవ–తల్లులవలె, తస్య భాజయత–ఆ రసమును పొందించుఁడు.

తాత్పర్యము: సుఖైకహేతువైన యే రసము మీకు కలదో, ప్రేమ కలిగిన తల్లులు శిశువుచే తమ స్తన్యమును త్రాగించువిధముగ మాకు ఆ రసము నొసంగుఁడు. ఇది ద్వాదశ ఋక్కు.

13. అర్థము: యస్య–ఏ రసముయొక్క, క్షయాయ–నివాసముచేత, జిన్వథ–(మీరు) సంతుష్ట లగుచున్నారో, తస్మై= ఆ రసముకొఱకు, వః–మిమ్ము, అరంగమామ–మిక్కిలి పొందుదుము. చ–మఱియు, హే ఆపః!–ఓ యుదకములారా, (యూయమ్–మీరు,) నః–మమ్ము, జనయథ–ప్రజోత్పాదకులనుగాఁ జేయుఁడు.

తాత్పర్యము: ఏ రస ముండుటచే మీరు సంతుష్ట లగుచున్నారో, ఆ రసముకొఱకు మిమ్ము ఎక్కువగా పొందుదుము. మఱియు, ఓ యుదకములారా! మీరు మమ్ము ప్రజోత్పాదకులనుగాఁ జేయుఁడు. ఇది త్రయోదశ ఋక్కు.

14. అర్థము: (హే నైవారచరోః–ఓ నివ్వరిధాన్య సంబంధియైన చరూ! త్వమ్–నీవు,) దివి=ద్యులోకమునందు, శ్రయస్వ–ఆశ్రయించివదాన వగుము. అన్తరిక్షే–అంతరిక్షమునందు, యతస్వ–ప్రయత్నించుము. వృధివ్యై–వృధి

విత్రో, పంభవ=వంయుక్త మగుము. బ్రహ్మవర్చసమ్=బ్రహ్మవర్చస రూపము, అసి=అగుచున్నావు. (అతః=ఈ కారణమువలన,) త్వా=నిమ్ను, బ్రహ్మవర్చసాయ=బ్రహ్మవర్చసముకొఱకు, (అత్ర=ఇచట, ఉపదధామి=ఉపధానము చేయుచున్నాను (ఉంచుచున్నాను).

తాత్పర్యము: ఓ నివ్వరి బియ్యపు చరూ! నీవు ద్యులోకము నాశ్రయించుము. అంతరిక్షలోకమునందు ప్రయతిన్చుము. వృథివితో కలసికొనుము. నీవు బ్రహ్మవర్చస సాధన మగుటచే బ్రహ్మవర్చస స్వరూప మగుచున్నావు. కావున నిచట నుపధానము చేయుచున్నాను. బృహస్పతి దేవతాకమును, వయస్సుచే పక్వమైనదియునగు నివ్వరి బియ్యపు చరువును "దివి శ్రయస్వ" ఇత్యాది మంత్రమును పఠించుచు కుంభేష్టకల మధ్యమం దుపధానము చేయవలెను.

ప్రథమానువాకము సమాప్తము.

## అథ వజ్రచమకాద్దే షష్ఠ ప్రపాఠకే ద్వితీయోఽనువాకః।

మూలము: [1]అపాం గ్రహాన్గృహ్ణాత్యేతద్వావ రాజసూయం యదేతే గ్రహాః సవోఽగ్నిర్వరుణసవో రాజ
సూయమగ్నినవ శ్చిత్యస్తాభ్యామేవ సూయతేఽథో ఉభావేవ లోకావభిజయతి యశ్చ రాజ
సూయేనేజానస్య యశ్చాగ్నిచి[2]ఆపో భవన్త్యాపో వా అగ్నేర్భ్రాతృవ్యా యదపోఽగ్నే
రధస్తాదుపదధాతి భ్రాతృవ్యాభిభూత్యై భవత్యాత్మనా పరాఽస్య భ్రాతృవ్యో భవత్యమృతమ్
(౧) వా ఆపస్తస్మాదద్భి రవకాన్తమభి షిఞ్చన్తి [3]నాఽఽర్తిమార్ఛతి సర్వమాయురేతి
యస్యైకా ఉపధీయన్తే య ఉ చైనా ఏవం వేదాన్నం వా ఆపః పశవ ఆపోఽన్నం వశ
వోఽన్నాదః వశుమాన్భవతి యస్యైకా ఉపధీయన్తే య ఉ చైనా ఏవం వేద [5]ద్వాదశ
భవన్తి ద్వాదశ మాసాః సంవత్సరః సంవత్సరేణైవాస్మై (౨) అన్నమవ రున్ధే [6]పాత్రాణి
భవన్తి పాత్రే వా అన్నమద్యతే సయోన్యేవాన్నమవ రున్ధ ఆ ద్వాదశాత్పురుషా దన్నమ
త్త్యథో పాత్రాన్న ఛిద్యతే యస్యైకా ఉపధీయన్తే య ఉ చైనా ఏవం వేద [7]కుమ్భ్యశ్చ
కుమ్భ్యశ్చ మిథునాని భవన్తి మిథునస్య ప్రజాత్యై ప్ర ప్రజయా పశుభి ర్మిథునై ర్జాయతే
యస్యైకా ఉపధీయన్తే య ఉ (౩) చైనా ఏవం వేద [8]శుగ్వా అగ్నిః సోఽధ్వర్యుం యజ
మానం ప్రజాః శుచాఽర్పయతి యదవ ఉపదధాతి శుచమేవాస్య శమయతి నాఽఽర్తిమార్ఛత్య
ధ్వర్యుర్న యజమానః శామ్యన్తి ప్రజా యస్యైకా ఉపధీయన్తే [9]ఽపాం వా ఏతాని హృద

యాని యదీకా అపో యదీకా అప ఉవదధాతి దివ్యాభిరేవైనాగ్ సగ్ంస్పృజతి వర్షుకః పర్జన్యః (4) భవతి [10]యో వా ఏతాసా మాయతనం క్షత్తిం వేదాఽఽయతనవాన్భవతి కల్పతేఽస్మై అనుసీతమువ దధాత్యేతద్వా ఆసా మాయతనమేషా క్షత్తి[11]ర్య ఏవం వేదాఽఽయతనవాన్భవతి కల్పతేఽస్మై [12]దంద్వమన్యా ఉప దధాతి చతస్రో మధ్యే దృత్యా [13]అన్నం వా ఇష్టకా ఏతత్ఖలు వై సాక్షాదన్నం యదేష చరుర్యదేతం చరుముప దధాతి సాక్షాత్ (5) ఏవాస్మా అన్నమవ రున్ధే [14]మధ్యత ఉప దధాతి మధ్యత ఏవాస్మా అన్నం దధాతి తస్మాన్మధ్యతో ఽన్నమద్యతే [15]బార్హస్పత్యో భవతి బ్రహ్మ వై దేవానాం బృహస్పతి ర్బ్రహ్మణైవాస్మా అన్నమవ రున్ధే [16]బ్రహ్మవర్చసమసి బ్రహ్మవర్చసాయ త్వేత్యాహ తేజస్వి బ్రహ్మవర్చసీ భవతి యస్యైష ఉపధీయతే య ఉ చైనమేవం వేద (6)

(అమృతమస్మై డాయతే యస్యైతా ఉపధీయన్తే య ఉ వర్షన్య ఉపదధాతి సాక్షా త్పఞ్చ చత్వారిగ్ంశచ్చ 1)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే షష్ఠ ప్రపాఠకే ద్వితీయోఽనువాకః ॥ 2 ॥

## వేదార్థదీపిక

అవతారిక: కుంభేష్టకల నామంత్రణము చేయుటకై మంత్రములు ప్రథమానువాకమునం దామ్నాతము లైనవి. ఈ ద్వితీయానువాకమువందు కుంభేష్టకలయొక్క ఉపధానము విధించఁబడుచున్నది.

1. అర్థము: అపాం గ్రహాన్-ఉదక పాత్రములను, గృహ్ణాతి-గ్రహించవలెను. (ఉపధానము చేయవలెనని యర్థము) ఏతే గ్రహాః యత్-ఈ గ్రహము లనుట యేది కలదో, ఏతద్వావ-ఇదియే, రాజసూయమ్-రాజసూయ స్వరూపము. అగ్నిః-చిత్యమానాగ్ని, సవః-అభిషేక యుక్తమైన యజ్ఞము: రాజసూయమ్-రాజసూ

యము, వరుణసవः=వరుణసవము. చిత్యः=చిత్యాగ్ని, అగ్నిసవः=అగ్నిసవము. (అతः=ఈ కారణము వలన,) తాభ్యామేవ=ఆ యగ్నిసవ వరుణసవములచేతనే, సూయతే=ఈ యజమానుఁడు అనుష్ఠానము చేసిన వాఁ డగుచున్నాఁడు. అథో=మఱియు, రాజసూయేన ఈజానస్య=రాజసూయ యాగము చేసినవానికి, యశ్చ=ఏ లోకమైతే, (అ స్తి=కలదో,) అగ్నిచితः=అగ్నిచయనము చేసినవానికి, యశ్చ=ఏ లోకమైతే, అ స్తి=కలదో, అయమ్=ఈ కుమ్భీష్టకోపధానము చేసిన యజమానుఁడు, ఉభౌ లోకౌ=ఆ యుభయ లోకము లను, అభిజయత్యేవ=నిశ్చయముగ పొందుచున్నాఁడు.

తాత్పర్యము: ఉదకములచే పూరింపఁబడిన కుంభ కుంభీ రూప పాత్రములను గ్రహించవలెను. అనఁగా మవధానము చేయవలెను. కుంభ కుంభీ రూపములైన పాత్రములను గ్రహించుటయే రాజసూయకర్మ స్వరూపము. రాజసూయ యాగ ఫలముతో ఈ కుంభకుంభీగ్రహోపధాన ఫలము సమాన మగుటవలన ఈ విధముగఁ జెప్పఁబడినది. చీయమానాగ్ని అవభృథ మనెడి అభిషేక యుక్తమైన యజ్ఞముతో సమాన మైనది. రాజ సూయకర్మ వరుణసవమని వ్యవహరింపఁబడుచున్నది. వరుణ దేవుఁడొకానొకప్పుడు రాజసూయమును చేసి యచట అభిషిక్తుఁడై యుండుట ఇందుకు కారణము. చిత్య మనునది యగ్నిసవ మనఁబడుచున్నది. ఈ చిత్యాగ్నియందు కూడ అభిషేకము కలదు. కావున కుంభీష్టకోపధానము చేసిన యజమానుఁ డా యగ్ని సవ వరుణసవముల నమష్ఠించినవాఁ డగుచున్నాఁడు. మఱియు నా యజమానుఁడు రాజసూయకర్త పొందు లోకమును, అగ్నిచిత్తు పొందు లోకమును పొందును. కుంభకుంభీరూప పాత్రము లుదకములచే పూరింపఁ బడుటవలన అపాంగ్రహము అనఁబడుచున్నవి. ఉపనంహారమువందు "యస్యైతా ఉపధీయన్తే" అని చెప్పఁ బడియుండుటవలన గృహ్ణాతి అనుక్రియకు ఉపదధాతి అని యర్థము చెప్పవలెను. రాజసూయ యాగము నందు గ్రహము లుండుటవలన తత్సామ్యమును సంపాదించుటకై యిచట కుంభ కుంభీ పాత్రములు గ్రహ ధాతువుచే గ్రహింపఁబడినవి. ఇచట కుంభేష్టకోపధానము విహిత మైనది.

2. అర్థము: ఆపः=ఉదకములు, భవన్తి=ఉపధేయము లయిన కుంభ కుంభీ పాత్రములందు ఉదకముల నుంచవలెను. ఆపः=ఉదకములు, అగ్నేः=అగ్నికి, భ్రాతృవ్యాः వై=శత్రువులు కదా! అగ్నేः=అగ్నికి, అధస్తాత్=క్రిందిభాగమున, అవः=ఉదకములను, ఉపదధాతి యత్=ఉపధానము చేయుచున్నచో, ఏతత్=ఈ యుపధానము, భ్రాతృవ్యస్య=శత్రువుయొక్క, అభిభూత్యై=తిరస్కారమునకై, భవతి=అగుచున్నది. అస్య=ఈ యజమానునియొక్క, భ్రాతృవ్యः=శత్రువు, త్మనా=స్వయముగా, పరాభవతి=పరాభూతుఁ డగుచున్నాఁడు. అవः=ఉదకములు, అమృతం వై=అమృత స్వరూపములు కదా!. తస్మాత్=ఆ కారణమువలన, అద్భిः=ఉదకములచే, అవతాన్తమ్=అత్యంత గ్లానిని పొందియున్న (మూర్ఛితుఁడై యున్న) మనుజుని, అభిషిఞ్చన్తి=(స్నానముచేయించుచున్నారు.) తడుపుచున్నారు.

తాత్పర్యము: ఉపధానము చేయవలసిన కుంభ కుంభీ పాత్రముల నుదకములతో నింపవలెను. ఉదకము అగ్నికి శత్రు వులు కదా! ఉదక పాత్రముల నగ్నికి క్రిందిభాగమున ఉపధానము చేసినచో, ఈ యుపధానము శత్రు పరాభవమునకు కారణ మగును. అప్పుడు శత్రువు స్వయముగనే పరాభూతుఁ డగును. ఉదకము అమృత స్వరూపములు కదా! అందువలననే మూర్ఛారోగ గ్రస్తుఁడైన వాని నుదకములతో తడుపుచున్నారు. మూర్ఛచే పడిపోయిన వానిపైని నీరు పోయుట లోకప్రసిద్ధము. ఆ నీరు అమృతస్వరూప మగుటచే ఆ యుదకము రోగిని పునరుజ్జీవితుని చేయునని భావము. ఇచట కుంభ కుంభీ పాత్రములందు జల స్థాపనము విహిత మైనది.

3. అర్థము: యస్య=ఏ యజమానుని నిమిత్తము, ఏతాः=ఈ కుంభేష్టకలు, ఉపధీయన్తే=ఉపధానము చేయఁబడు చున్నవో, చ=మఱియు, యः ఉ=ఏ పురుషుఁడైతే, ఏనాः=ఈ యిష్టకలను, ఏవమ్=ఈ పూర్వోక్త విధ ముగ, వేద=తెలిసికొనుచున్నాఁడో, సः=అతఁడు, ఆర్తిమ్=బాధను, నార్ఛతి=పొందుట లేదు. సర్వమ్ ఆయుः=సంపూర్ణమైన ఆయువును, ఏతి=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: ఏ యజమానుని నిమిత్తము ఈ కుంభేష్టక అవధానము చేయఁబడునో, మఱియు ఈ యిష్టకలను పూర్వోక్త విధముగ ఏ పురుషుఁడు తెలిసికొనునో, అతఁడు బాధనొందఁడు. మఱియు సంపూర్ణాయువును పొందును. ఇచట కుంభేష్టకోపధానము, తద్వేదనము ప్రశంసింపఁబడినవి.

4. అర్థము: ఆపః=ఉదకములు, అన్నం వై=అన్నస్వరూపములే. పశవః=పశువులు, ఆపః=ఉదక స్వరూపములు. పశవః=పశువులు, అన్నమ్=అన్నస్వరూపములు. యస్య=ఏ యజమానుని నిమిత్తము, ఏతాః=ఈ యిష్టకలు, ఉపధీయన్తే=ఉపధానము చేయఁబడుచున్నవో, చ=మఱియు, యః=ఏ పురుషుఁడు, ఏనాః=ఈ యిష్టకలను, ఏవమ్=ఈ పూర్వోక్తవిధముగ, వేద=తెలిసికొనుచున్నాఁడో, సః=అతఁడు, అన్నాదః=అన్న భక్షకుఁడు) అన్నసమృద్ధి కలవాఁడు), పశుమాన్=పశుమంతుఁడును, భవతి=అగుచున్నాఁడు.

తాత్పర్యము: అన్నమునకు ఉదకములు హేతువు అగుటచే, ఉదకము అన్నస్వరూపములుగా వర్ణింపఁబడినవి. పశువులు ఉదకములచే పోషింపఁబడుచున్నవి, కావున పశువులు ఉదక స్వరూపములుగా వర్ణింపఁబడినవి. మఱియు పశువులవలన క్షీరాది రూపమైన యన్నము సంభవించుటచే పశువు అన్నస్వరూపములుగా వర్ణింపఁబడినవి. కావున ఏ యజమానుని నిమిత్త మీ యిష్టక అవధానము చేయఁబడుచున్నవో, ఆ యిష్టకోపధాతయు, ఈ యిష్టకలను పూర్వోక్తవిధముగ తెలిసికొనిన పురుషుఁడును అన్నసమృద్ధి కలవారు, పశుసమృద్ధి కలవారు నగుదురు. ఇచట ఇష్టకోపధానము, తద్వేదనము ప్రకారాంతరముగ ప్రశంసింపఁబడినవి.

5. అర్థము: ద్వాదశ=(ఉదకములచే నింపవలసిన పాత్రములు) పండ్రెండు, భవన్తి=ఉండవలెను. ద్వాదశ మాసాః=పండ్రెండు మాసములు, సంవత్సరః=ఒక సంవత్సరము. (తత్=ఆ కారణమువలన,) సంవత్సరేణ=సంవత్సరకాలముచే, అస్మై=ఈ యజమానునికొఱకు, అన్నమ్=అన్నమును, అవరున్ధే=అధ్వర్యుఁడు పొందుచున్నాఁడు.

తాత్పర్యము: ఉదకముచే పూరింపవలసిన పాత్రములు పండ్రెండు ఉండవలెను. పండ్రెండు మాసము లొక సంవత్సరము. ఈ ద్వాదశ సంఖ్యా సామ్యముచే పండ్రెండు జలపాత్రముల నుంచిన యధ్వర్యుఁడు యజమానునికొఱకు సంవత్సర కాలము అన్నమును పొందును. ఇచట జలపాత్రముల సంఖ్య విధించఁబడినది.

6. అర్థము: పాత్రాణి భవన్తి=(ఉపధేయములైన యుదకముల కాధారములుగా) పాత్రము లుండవలెను. పాత్రేణ=కాంస్యాది పాత్రమునందు, (జనైః=జనులచేత,) అన్నమ్=అన్నము, అద్యతే వై=తినఁబడుచున్నది కదా! (అతః=ఈ కారణమువలన, ఉపధాతా=ఉదకపూర్ణ పాత్రముల నుపధానము చేసిన యజమానుఁడు,) నయోన్యేవ=(అన్నమునకు పాత్రము యోని యైనది. అనఁగా నాధారమైనది కావున,) యోని సహితమేయైన, అన్నమ్=అన్నమును, అవరున్ధే=పొందుచున్నాఁడు. యస్య=ఏ యజమానుని నిమిత్తము, ఏతాః=ఈ కుంభేష్టకలు, ఉపధీయన్తే=ఉపధానము చేయఁబడుచున్నవో, చ=మఱియు, యః=ఏ పురుషుఁడు, ఏనాః=ఈ యిష్టకలను, ఏవమ్=ఈ పూర్వోక్తవిధముగ, వేద=తెలిసికొనుచున్నాఁడో, (సః=అతఁడు,) ఆ ద్వాదశాత్=పుత్ర పౌత్రాది ద్వాదశ పురుషాంతరములవఱకు, అన్నమ్=అన్నమును, అత్తి=తినుచున్నాఁడు (పొందుచున్నాఁడు). అథో=మఱియు, పాత్రాత్=గృహోపకరణ సంఘాతమునుండి, న భిద్యతే=విచ్ఛిన్నఁ డగుట లేదు.

తాత్పర్యము: ఆధేయములైన యుదకముల కాధారములుగా కుంభ కుంభీ రూపములైన పాత్రము లుండవలెను. లోకమునందు జనులు కాంస్యాది పాత్రములం దన్నమును తినుచున్నారు కదా! (కాంస్యాది పాత్రములందు అన్నమును వండుచున్నారు కూడ. కనుక అన్నమునకు పాత్ర మాధార మగుచున్నది. అనఁగా అన్నమునకు పాత్రము యోని యగుచున్నది.) కావున కుంభేష్టకోపధాతయగు యజమానుఁడు యోని సహితమయిన అన్నమును పొందును. ఏ యజమానుని నిమిత్తము కుంభేష్టక అవధానము చేయఁబడుచున్నవో, ఆ యుప

ధాతయగు యజమానుఁడు పుత్రపౌత్రాది పంద్రెండు పురుషాంతరములవఱకు అన్నసమృద్ధి కలవాఁడగును. మఱియు గృహోపకరణ సముదాయమునుండి విచ్ఛిన్నుఁడును కాఁడు. ఈ యిష్టకోపధానమును పూర్వోక్త విధముగ తెలిసికొనిన యతఁడు కూడ పంద్రెండు పురుషాంతరములవఱకు అన్నసమృద్ధి కలవాఁడగును. మఱియు గృహోపకరణ సముదాయమునుండి విచ్ఛిన్నుఁడును కాఁడు. ఉపధేయములయిన యుదకముల కాధారము లయిన పాత్రము లిచట విహితము లయినవి.

7. అర్థము: కుమ్భాశ్చ-కుంభరూప పాత్రములును, కుమ్భ్యశ్చ-కుంభీరూప పాత్రములును, మిథునాని-మిథునములు, భవన్తి-అగుచున్నవి. (ఏతత్-ఈ మిథునరూప పాత్రోపధానము,) ప్రజాత్యై-ప్రజోత్పాదనముకొఱకు, (భవతి-అగుచున్నది). యస్య-ఏ యజమానుని నిమిత్తము, ఏతాఃఈ కుంభేష్టకలు, ఉపధీయన్తే-ఉపధానము చేయఁబడుచున్నవో, చ-మఱియు, యఃఏ పురుషుఁడు, ఏనాఃఈ కుంభేష్టకలను, ఏవమ్-ఈ పూర్వోక్తవిధముగ, వేద-తెలిసికొనెనో, (సఃఅతఁడు), ప్రజయా-సంతానముతోడను, పశుభిఃపశువుల తోడను, మిథునైఃమిథునములతోడను, ప్రజాయతే-పుట్టుచున్నాఁడు.

తాత్పర్యము: ఉదకాధారములుగా నుపధేయము లయిన కుంభ కుంభీ రూప పాత్రములు మిథునములుగా నుండవలెను. అనఁగా ఇచట పుంలింగ కుంభ శబ్దముచేత పురుషుఁడును, స్త్రీలింగ కుంభీ శబ్దముచేత స్త్రీయు ధ్వనించుటచే పురుషుఁడు ప్రౌఢుఁడుగాను, స్త్రీ అంతకంటె అల్పురాలుగాను ఉండుట సహజము కదా! దీనినిబట్టి ఇచట పురుష సదృశ కుంభరూప పాత్రములు ప్రౌఢములుగాను, స్త్రీ సదృశ కుంభీరూప ఘటములు అల్పములు గాను ఉండవలయునని వ్యక్తమగుచున్నది. ఏ యజమానుని నిమిత్తము ఈ కుంభ కుంభీష్టక లుపధానము చేయఁబడుచున్నవో, ఏ పురుషుఁడీ యిష్టకల నీ పూర్వోక్తవిధముగ తెలిసికొనెనో, ఆ యుపధాతయు, వేత్తయు, (ఉభయులును) మిథునరూప ప్రజలను, పశువులను ఉత్పాదనము చేయుదురు. ఇచట పాత్రముల పరిమాణ విశేషము విహితమైనది.

8. అర్థము: అగ్నిఃఅగ్ని, శుక్ వై=సంతాప హేతువే. సఃఆ యగ్ని, అధ్వర్యుమ్-అధ్వర్యుని, యజమానమ్-యజమానుని, ప్రజాఃప్రజలను, శుచా-సంతాపముతో, అర్పయతి-కూర్చుచున్నాఁడు. అపఃఉదకపూర్ణము లయిన కుంభేష్టకలను, ఉపదధాతి యత్-ఉపధానము చేయుచున్నచో, (సఃఆ యుపధాత,) అస్య-ఈ యగ్నికి, శుచమ్-సంతాపహేతుత్వమును, శమయత్యేవ-నిశ్చయముగ నశింపఁజేయుచున్నాఁడు. యత్ర-ఏ కర్మయందు, ఏతాఃఈ యిష్టకలు, ఉపధీయన్తే=ఉపధానము చేయఁబడుచున్నవో, తత్ర-ఆ కర్మయందు, అధ్వర్యుఃఅధ్వర్యుఁడు, ఆర్తిమ్-మరణమును,నార్ఛతి=పొందుట లేదు. యజమానఃయజమానుఁడు, ఆర్తిం నార్ఛతి-మరణమును పొందుట లేదు. యజమానఃయజమానుఁడు, ఆర్తిం నార్ఛతి=మరణమును పొందుట లేదు. ప్రజాఃప్రజలు, శామ్యన్తి-సర్వబాధోపశమముకలవా రగుచున్నారు.

తాత్పర్యము: అగ్ని సంతాపహేతువే. అట్టి యగ్ని అధ్వర్యుని, యజమానుని, ప్రజలను సంతాపయుక్తులనుగాఁజేయును. ఉదకపూర్ణము లయిన కుంభేష్టకల నుపధానము చేసినచో, ఆ యుపధాత అగ్నికిఁ గల సంతాపహేతుత్వమును నశింపఁజేయును. ఈ యిష్టకల నుపధానము చేసిన కర్మయందు అధ్వర్యుఁడు, యజమానుఁడును మరణము పొందరు. ప్రజలు సర్వబాధోపశాన్తి కలవా రగుదురు. ఇచట ప్రకారాంతరమున ఉపధానము ప్రశంసింపఁబడినది.

9. అర్థము: ఏతాఃఆపఃయత్-పాత్రగతము లయిన యీ యుదకము లేవి కలవో, ఏతాని-ఇవి, (విధేయ ప్రాధాన్యముచే 'ఏతాని అని నపుంసకలింగము వ్యక్తమైనది.) అపామ్-అబ్దేవతలకు, హృదయాని వై-హృదయస్థానములే. ఏతాఃఅపఃపాత్రగతము లయిన ఈ యుదకములను, ఉపదధాతి యత్-ఉపధానము చేయుచున్నచో, (అయమ్-ఈ ఉపధాత,) ఏనాఃఇష్టకారూపములతోఁ గూడియున్న యీ యుదకము

అను, దివ్యాభిరేవ-దివ్యము లయిన యుదకములతోడనే, సంసృజతి-కలిపినవాఁడగుచున్నాఁడు. (తతఃఅందువలన,) పర్జన్యఃపర్జన్య (వర్ష) దేవుఁడు, వర్షుకఃవర్షించు స్వభావము కలవాఁడు, భవతి-అగుచున్నాఁడు.

తాత్పర్యము: పాత్రములందలి యీ యుదకము లబ్దేవతలకు హృదయ స్థానములే. కనుక ఈ యుదకములతో నిండియున్న పాత్రరూపేష్టకల నుపధానము చేసినచో ఆ యుపధాత ఈ యుదకములను దివ్యోదకములతోడనే కలిపినవాఁడగును. అప్పుడు పర్జన్య దేవుఁడు వర్షించు స్వభావము కలవాఁడగును. ఇచట ఉపధానము ఇంకొకరీతిగ ప్రశంసింపఁబడినది.

10. అర్థము: యఃవై-ఏ యజమానుఁడైతే, ఏతాసామ్-ఈ కుంభేష్టకలయొక్క, ఆయతనమ్-ఉపధానస్థానమును, కృప్తిమ్-సామర్థ్యమును, వేద-తెలిసికొనుచున్నాఁడో, సఃఆ యజమానుఁడు, ఆయతనవాన్=ప్రౌఢ గృహాది స్థానము కలవాఁడు, భవతి-అగుచున్నాఁడు. అస్మై-ఈ యజమానునికొఱకు, కల్పతే-సమస్త భోగ్య సముదాయము సమృద్ధ మగుచున్నది. (అతఃఇందువలన, అభిజ్ఞఃఅభిజ్ఞుఁడు,) అనుసీతమ్-నాఁగటిచాలు ననుసరించి, ఉపదధాతి-పూర్వోక్త కుంభేష్టకల నుపధానము చేయవలెను. ఏతత్ వై-ఈ నాఁగటిచాలు యొక్క పమీపమే, అసామ్-ఈ యిష్టకలకు, ఆయతనమ్-స్థానము. ఏషాఃఈ యవస్థితి, కృప్తిఃఈ యిష్టకల సామర్థ్యము.

తాత్పర్యము: ఈ యిష్టకలయొక్క యుపధాన స్థానమును, ఈ యిష్టకల సామర్థ్యమును తెలిసికొనిన యజమానుఁడు ప్రౌఢగృహాది స్థానము కలవాఁడగును. ఇతనికి సమస్త భోగ్య సముదాయము సమృద్ధముగా మండును. కనుక అభిజ్ఞుఁడు ఒక్కొక్క దిక్కునందు ఏ నాఁగటిచాలు లుండునో, ఆ నాఁగటిచాళ్ళ ననుసరించి యీ యిష్టకల నుపధానము చేయవలెను. ఈ సీతా సమీపమే యీ కుంభేష్టకలకు స్థానము. అచ్చట నుండుటయే ఈ యిష్టకల సామర్థ్యము. ఇచట ఇష్టకోపధాన స్థానము విహిత మైనది. అనుసీతమ్-సీతామ్ అను (నృత్య) అను సీతమ్, 'సీతా లాఙ్గలవద్ధతిఃʼ అని అమరకోశము. నాఁగటి చాలు అని యర్థము.

11. అర్థము: యఃఏ పురుషుఁడు, ఏవమ్-ఈ పూర్వోక్తవిధముగ, వేద-తెలిసికొనుచున్నాఁడో, (సఃఅతఁడు,) ఆయతనవాన్-ప్రౌఢ గృహాది స్థానము కలవాఁడు, భవతి-అగుచున్నాఁడు. అస్మై-ఈ తెలిసికొనిన పురుషుని కొఱకు, కల్పతే-సమస్త భోగ్యజాతము సమృద్ధ మగుచున్నది.

తాత్పర్యము: పూర్వోక్తమైన యిష్టకోపధాన స్థానమును యథోక్తముగ తెలిసికొనిన పురుషుఁడు ప్రౌఢ గృహాది స్థానము కలవాఁడగును. అతనికి సమస్త భోగ్యజాతము సమృద్ధ మగును. ఇచట వేదన ఫలము ముగింపు చెప్పఁబడినది.

12. అర్థము: ద్వంద్వమ్-కుంభము, కుంభి అను ఇష్టకల ద్వంద్వమును, ఉపదధాతి-ప్రాచ్యాది దిక్చతుష్టయమునందు ప్రతిదిక్కునందును గల మూఁడేసి నాఁగటి చాలులయందు ఉపధానము చేయవలెను. అన్యాఃచతస్రఃనాలుగు దిక్కులందు ఎనిమిది యిష్టకల నుపధానము చేయఁగా) మిగిలిన నాలుగు ఇష్టకలను, మధ్యే-ఆ నాలుగు దిక్కుల మధ్యమందు, ఉపదధాతి-ఉపధానము చేయవలెను (ఏతత్-ఈ యుపధానము, ధృత్యై-ధార్ఢ్యముకొఱకు, భవతి-అగుచున్నది.

తాత్పర్యము: మొత్తము వంద్రెండు ఇష్టకలలో ప్రతి ఒక దిక్కునందు మూఁడేసి నాఁగటి చాలులయందు కుంభము, కుంభి అను నిష్టకల ద్వంద్వము నుపధానము చేయవలెను. మిగిలిన నాలుగిష్టకలను నాలుగు దిక్కుల మధ్యమం దుపధానము చేయవలెను. ఈ విధముగ నుపధానము చేయుటవలన దృఢత్వ మేర్పడును. ఇచట ఉపధానమునందు ప్రకార విశేషము విధింపఁబడినది.

13. అర్థము: ఇష్టకాఃఇష్టకలు, అన్నం వై -(అన్న హేతువు లగుటచే) అన్న స్వరూపమే. చరుఃయత్-హోమద్రవ్యమైన చరువు ఏది కలదో, ఏషఃఈ చరువు, సాక్షాత్ అన్నం ఖలు వై-సాక్షాత్తుగ అన్నమే. చరుమ్-చరు ద్రవ్యమును, ఉపదధాతి యత్-ఉపధానము చేయుచో, అస్మై-ఈ యజమానునికొఱకు, (అధ్వర్యుఃఅధ్వర్యుడు,) సాక్షాదేవ-వ్యవధానము లేకుండగనే, అన్నమ్-అన్నమును, అవరున్ధే-పొందుచున్నాడు.

తాత్పర్యము: ఇష్టక లన్న హేతువు లగుటచే అన్న స్వరూపములు. హోమము చేయబడునట్టి చరువు సాక్షాత్తుగ అన్నమే. కనుక చరువు నుపధానము చేసినచో, ఉపధాతయైన యజమానుడు వ్యవధానము లేకుండగనే అన్నసమృద్ధి కలవాడగును. "దివి శ్రయస్వ" అను మంత్రముచే చరువు నుపధానము చేయవలెను. ఈ మంత్రము చరూపధాన విధాయకము. ఈ చరూపధానము "దివి శ్రయస్వ" ఇత్యాది మంత్రసాధ్యము. ఆ మంత్రము ప్రథమానువాకాంతమునగలదు.)

14. అర్థము: మధ్యతఃఇష్టకల మధ్యమందు, ఉపదధాతి-చరువు నుపధానము చేయవలెను. (ఏవం సతి-ఇట్లు కాగా,) అస్మై-ఈ యజమానునియొక్క, (షష్ఠ్యర్థే చతుర్థీ.) మధ్యతఃఏవ-ఉదర మధ్యమందే, దధాతి-స్థాపిత మగుచున్నది. తస్మాత్-ఇష్టకల మధ్యమందు చరువు నుపధానము చేయుటవలన, మధ్యతఃమధ్యమ వయస్సునందు, అన్నమ్-అధికముగ అన్నము, అద్యతే-తినబడుచున్నది. (ఇచట మధ్యతః అను మధ్య శబ్దమునకు తసిల్ ప్రత్యయము సప్తమ్యర్థమున ప్రయుక్త మైనది.)

తాత్పర్యము: ఇష్టకల మధ్యమందు చరువు నుపధానము చేయవలెను. అట్లు చేయుటవలన యజమానునియొక్క ఉదర మధ్యమం దన్నము స్థాపిత మగును. ఇష్టకల మధ్యమందు చరువు నుపధానము చేయుటవలన మానవుడు మధ్యమ వయస్సునందు (యౌవనమునందు) అధికముగ అన్నమును తినుచున్నాడు. (ఇచట చరూప ధాన స్థానము విధించబడినది.)

15. అర్థము: బార్హస్పత్యఃఉపధేయమైన చరువు బృహస్పతి దేవతాకము, భవతి=కావలెను. బృహస్పతిఃబృహస్పతి, దేవానామ్=దేవతలకు, బ్రహ్మ వై-బ్రహ్మయే. (తతఃఅందువలన,) అస్మై-ఈ యజమానునికొఱకు, బ్రహ్మణైవ-బ్రాహ్మణవృత్తి (యాజనాదికము) చేతనే, అన్నమ్-అన్నమును, అవరున్ధే-అధ్వర్యుడు పొందింపజేయుచున్నాడు.

తాత్పర్యము: ఉపధేయమైన చరువు బృహస్పతిదేవతాకముగా నుండవలెను. అనగా బృహస్పతి దేవత నుద్దేశించి చరువు నుపధానము చేయవలెను. బృహస్పతి దేవతలకు బ్రహ్మయే. కావున ఈ యజమానుడు సేవావృత్తిచేగాక, బ్రాహ్మణవృత్తియైన యాజనాదికముచేతనే అన్నమును పొందును. యాజనము-యజ్ఞము చెయించుట. ఇచట ఉపధేయ చరువునకు దేవత విధించబడినది.

16. అర్థము: హే చరోఃఓ చరుద్రవ్యమా, త్వమ్-నీవు, బ్రహ్మవర్చసమ్=అధ్యయనాది సంపత్తి రూపము, అసి=అగుచున్నావు. బ్రహ్మవర్చసాయ=అట్టి బ్రహ్మవర్చసముకొఱకు, త్వా=నిన్ను, ఉపదధామి-ఉపధానము చేయుచున్నాను. ఇతి-అని, ఆహ-ఈ షష్ఠప్రపాఠక ప్రథమానువాకాంత్య మంత్రము చెప్పినది. యస్య-ఏ యజమానుని నిమిత్తము, ఏషఃఈ చరువు, ఉపధీయతే-ఉపధానము చేయబడుచున్నదో, చ-మఱియు, యఃఏ పురుషుడు, ఏవమ్-ఈ పూర్వోక్తవిధముగ, వేద-తెలిసికొనెనో, (సఃఅతడు,) తేజస్వీ-కాంతిమంతుడు, బ్రహ్మవర్చసీ=అధ్యయనాది సంపత్తి కలవాడును, భవతి-అగుచున్నాడు.

తాత్పర్యము: "బ్రహ్మవర్చసమసి-బ్రహ్మవర్చసాయ త్వా" 'ఓ చరుద్రవ్యమా నీవు బ్రహ్మవర్చస స్వరూప మగుచున్నావు. నిన్ను బ్రహ్మవర్చసముకొఱకు ఈ యిష్టకల మధ్యమం దుంచుచున్నాను' అని యీ షష్ఠ ప్రపా

ఈక ప్రథమానువాక మంత్రము చెప్పినది. కావున ఏ యజమానుని నిమిత్త మీ చరువు ఉపధానము చేయఁ బడుచున్నదో, ఏ పురుషుఁ డీ చరూపధాన విషయమును యథోక్తముగ తెలిసికొనునో, ఆ యుభయు లును తేజస్వంతులు, బ్రహ్మవర్చసవంతులు నగుదురు. ఈ మంత్రమునందలి ప్రథమ బ్రహ్మవర్చస పదము నకు తేజస్వన్నియు, ద్వితీయ బ్రహ్మవర్చస శబ్దమునకు అధ్యయనాది సంపత్తి యనియు ఈ బ్రాహ్మణ వాక్యము వివరించినది.

ద్వితీయానువాకము సమాప్తము.

## అథ పఞ్చమకాణ్డే షష్ఠ ప్రపాఠకే తృతీయోఽనువాకః।

మూలము: [1]భూతేష్టకా ఉప దధాత్యేతా వై మృత్యుర్జాయతే యత్రయత్రైవ మృత్యుర్జాయతే తత ఏవైనమవ యజతే తస్మాదగ్నిచిత్పర్వ మాయురేతి సర్వే హ్యస్య మృత్యవోఽవేష్టా స్తస్మా దగ్నిచి న్నాభిచరితవై ప్రత్యగేన మభిచారః స్పృణుతే [2]సూయతే వా ఏష యోఽగ్నిం చినుతే దేవసువామేతాని హవీగ్ంషి భవన్త్యేతావన్తో వై దేవానాగ్ం సవా స్త ఏవ (౧)అస్మై సవాన్ప్ర యచ్ఛన్తి త ఏనగ్ం సువన్తే [3] సవోఽగ్ని ర్వరుణసవో రాజసూయం బ్రహ్మసవ శ్చిత్యో [4]దేవస్య త్వా సవితుః ప్రసవ ఇత్యాహ సవితృప్రసూత ఏవైనం బ్రహ్మణా దేవతాభి రభి షిఞ్చత్యన్నస్యాన్నస్యాభిషిఞ్చత్యన్నస్యాన్నస్యావరుద్ధ్యై [5]పురస్తా త్ప్రత్యఞ్చ మభి షిఞ్చతి పురస్తాద్ధి ప్రతీచీన మన్నమద్యతే శీర్షతోఽభి షిఞ్చతి శీర్షతో హ్యన్నమద్యత [7]ఆ ముఖాదన్వవస్రావయతి (౨) ముఖత ఏవాస్మా అన్నాద్యం దధాత్య[8]గ్నేస్త్వా సామ్రాజ్యేనాభి షిఞ్చామీత్యాహైష వా అగ్నేః సవస్తేనైవైనమభి షిఞ్చతి బృహస్పతేస్త్వా సామ్రాజ్యేనాభి షిఞ్చామీత్యాహ బ్రహ్మ వై దేవానాం బృహస్పతి ర్బ్రహ్మణైవైనమభి షిఞ్చతీన్ద్రస్య త్వా సామ్రాజ్యేనాభి షిఞ్చామీత్యాహేన్ద్రియ మేవాస్మి న్నుపరిష్టాద్ధధా[9]త్యేతత్ (౩) వై రాజసూ యస్య రూపం య ఏవం విద్వానగ్నిం చినుత ఉభావేవ లోకావభి జయతి యశ్చ రాజసూ యేనేజానస్య యశ్చాగ్నిచిత [10]ఇన్ద్రస్య సుషువాణస్య దశధేన్ద్రియం వీర్యం పరావత స్తద్దేవాః

సౌత్రామణ్యా సమభరన్త్స్రూయతే వా ఏష యోఽగ్నిం చినుతేఽగ్నిం చిత్వా సౌత్రామణ్యా యజేతేన్ద్రియమేవ వీర్యగ్ం సంభృత్యాఽఽత్మన్ధత్తే (౪) ॥ (త ఏవాన్వవస్రావయత్యేత దష్టౌచత్వారిగ్ంశచ్చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే షష్ఠ ప్రపాఠకే తృతీయోఽనువాకః ॥ 3 ॥

## వేదార్థదీపిక

అవతారిక : ద్వితీయానువాకమునందు కుంభేష్టకోపధానము, చరూపధానము విహితము లైనవి. ఈ తృతీయానువాకమునందు భూతేష్టకాద్యుపధానము చెప్పఁబడుచున్నది. ఏతదుపధాన మంత్రములు శాఖాంతర గతములు, తన్మంత్ర సాధ్యమైన భూతేష్ట కోపధాన మిచ్చట విధింపఁబడుచున్నది. 'ప్రసవాయ త్వోపయామాయ త్వా కాటాయ....ద్వాదశ భూతేష్టకాః' అను సూత్రముచేత సూత్రకారుఁడు, ద్వాదశ భూతేష్టకలను 'ప్రసవాయ త్వా' ఇత్యాది మంత్రముచే ఉపధానము చేయవలెనని చెప్పియుండెను.

1. అర్థము: అత్ర అత్ర వై=ఈ యీ ప్రదేశమునందే, మృత్యుః=మృత్యువు, జాయతే=ఉత్పన్న మగుచున్నదని, భూతేష్టకాః=భూతేష్టకలను, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. యత్ర యత్ర వై=ఎచ్చటెచ్చటై తే, మృత్యుః=మృత్యువు, జాయతే=ఉత్పన్న మగుచున్నదో, తతః ఏవ=ఆ ప్రదేశమునందలి మృత్యువు నుండియే, ఏనమ్=ఈ యగ్నిచయనకర్తను, (చిత్యాగ్నిః=చిత్యాగ్ని,) అవయజతే=తొలఁగించుచున్నాఁడు. తస్మాత్=ఆ కారణమువలన, అగ్నిచిత్=అగ్నిచయనకర్త, సర్వమ్=సంపూర్ణమైన, ఆయుః=ఆయువును, ఏతి=పొందుచున్నాఁడు. అస్య=ఈ యగ్నిచయనకర్తకు, సర్వే మృత్యవః=అన్ని యపమృత్యువులు, అపేష్టాః=వినాశితము లైనవి. తస్మాత్=ఆ కారణమువలన, అగ్నిచిత్=అగ్నిచయనకర్త, నాభిచరితవై=అభిచారము చేయఁబడువాఁడు కాఁడు. (ఏవం సతి=ఇట్లు కాఁగా, యః=ఏ మూర్ఖుడు, అభిచరతి=అభిచారము చేయుచున్నాఁడో,) ఏనమ్=ఈ మూర్ఖుని, అభిచారః=అభిచార హోమము, ప్రత్యక్=ప్రత్యఙ్ముఖమై, హన్తి=అభిచార కర్తను హింసించుచున్నది.

తాత్పర్యము: (దేశ కాల నిమిత్తవిశేషముల నపేక్షించి యిచట 'అత్ర అత్ర' 'యత్ర యత్ర', అని వీప్స చేయఁబడినది. సర్ప వ్యాఘ్ర చోరాదుల దేశములు మృత్యు హేతువులు. సంధ్యా మధ్యరాత్రాది కాలములు యక్ష రాక్షసాది ప్రయుక్త మృత్యుకాలములు. దురాహార భోజనాదులు మృత్యు నిమిత్తములు.) భూతేష్టకల నుపధానము చేయవలెను. ఈ భూతేష్టకోపధానముచేత చిత్యాగ్ని యీ యజమానుని, దేశ ప్రయుక్తము, కాల ప్రయుక్తము, నిమిత్త ప్రయుక్తమునైన సమస్త మృత్యువునుండి తొలఁగించును. ఈ యజమానునకు భూతేష్టకోపధానమున మస్తములైనఅపమృత్యువులు నశించును. కావున ఇతఁడు పొందఁదగిననసంపూర్ణాయువును పొందును. ఈ భూతేష్టకోపధానముచే ఈ యజమానుఁడు ఆభిచారికకర్మచే మృత్యువును పొందఁడు. (అభిచార మనఁగాఇతరుని నశింపఁజేయవలెనని చేయు కర్మ. మఱియు నీ యగ్నిచయన కర్త యగు యజమానుఁడు ప్రయుక్తమైన యభిచార హోమమందు విషయుఁడు. ఈ యగ్నిచయనకర్త ముద్దేశించి యితరుఁడు చేయు నాభిచారిక హోమము వక్రించి యా యభిచార హోమకర్తనే నశింపఁ జేయును.

2. అర్థము: యఃఏ యజమానుఁడు, అగ్నిమ్‌-అగ్నిని, చినుతే=చయనము చేయుచున్నాఁడో, ఏషఃఈ యజమానుఁడు, సూయతే-దేవతలచే ప్రేరణ చేయఁబడుచున్నాఁడు. అతఃఇందువలన, ప్రేరణాయ=ప్రేరణకై, హవీంషి-హవిస్సులను, నిర్వపేత్‌-నిర్వాపము చేయవలెను. ఏతాని-"అగ్నయే గృహపతయే పురోడాశమ్‌" ఇత్యాది రాజసూయామ్నాతములైన హవిస్సులు, దేవసువామ్‌-దేవతలలోని ప్రేరకులయొక్క, హవీంషి-హవిస్సులు. దేవానామ్‌-దేవతలలో, సవాఃప్రేరకులయిన అగ్న్యాదులు, ఏతావన్తఃవై-ఈ మాత్రము పరిమితి కలవారే. తే ఏవ-ఆ దేవతలే, అస్మై-ఈ యజమానునికొఱకు, సవాన్‌-అజ్ఞలను, ప్రయచ్ఛన్తి-ఇచ్చుచున్నారు. తే-ఆ దేవతలు, ఏనమ్‌-ఈ యజమానుని, సువన్తే-ప్రేరణ చేయుచున్నారు.

తాత్పర్యము: అగ్నిచయనకర్తను దేవతలు ప్రేరణచేయుదురు. కావున ప్రేరణకై హవిస్సులను నిర్వాపము చేయవలెను. "అగ్నయే గృహపతయే పురోడాశమ్‌" ఇత్యాది రాజసూయామ్నాతములైన హవిస్సులు దేవతలలో ప్రేరకులయిన అగ్న్యాది దేవతల హవిస్సులు. "అగ్నయే గృహపతయే" ఇత్యాది శ్రుతులయందు వినఁబడుచున్న అగ్న్యాది దేవతలే దేవతలలోని ప్రేరక దేవతలు. ఆ దేవతలే యీ యజమానునకు స్వకీయములైన సర్వానుజ్ఞల నిచ్చుచున్నారు. ఆ యనుజ్ఞాప్రదానముచేత ఈ యజమానుని ప్రేరణ చేయుచున్నారు. "అగ్నీషోమీయస్య వశుపురోడాశమష్టౌ దేవసువాం హవీంష్యమ నిర్వపతి సమానం తు స్విష్టకృదిదమ్‌" అను సూత్రము చెప్పిన విధముగ నగ్న్యాది దేవతలకు హవిస్సుల నిర్వాప మిచట విహిత మైనది.

3. అర్థము: సవఃఅభిషేకయుక్తమైన యాగము సవము. రాజసూయమ్‌-రాజసూయకర్మ, వరుణసవఃవరుణసవము. చిత్యఃఅగ్నిఃచిత్యాగ్ని, బ్రహ్మసవఃబ్రహ్మసవము.

తాత్పర్యము: అభిషేకయుక్తమైన యాగము సవమనఁబడును. అభిషేకమనఁగా యాగాంత్య దినమునందు చేయఁబడు అవభృథకర్మ. ఆ సవము వరుణసవమనియు, బ్రహ్మసవమనియు రెండు విధములుగా నున్నది. రాజసూయయాగము రాజులు చేయఁదగినది. వరుణ దేవుఁడు రాజాభిమాని. అందువలన రాజసూయము వరుణసవమని చెప్పఁబడుచున్నది. చిత్యాగ్ని (అగ్నిచయనము) బ్రాహ్మణులచేఁ జేయఁదగినది. కనుక అది బ్రహ్మసవమని చెప్పఁబడుచున్నది. (అగ్నిచయనము సవము కావున, అగ్నిచయనకర్త అభిషేకయోగ్యుఁడు.)

4. అర్థము: సవితుఃప్రసూతే ఏవ-సవితృ దేవునియొక్క ప్రేరణము కలుగుచుండఁగనే, బ్రహ్మణా-మంత్రముచే, (ప్రతిపాద్యాభిఃప్రతిపాదింపఁబడిన) దేవతాభిఃదేవతలచే, ఏనమ్‌-ఈ యజమానుని, అభిషిఞ్చతి-అభిషేకము చేయవలెను. "దేవస్య త్వా సవితుఃప్రసవే" ఇతి ఆహ=ప్రేరకుఁడైన దేవునియొక్క ప్రేరణము కలుగుచుండఁగా నిన్ను (యజమానుని) అభిషేకము చేయుచున్నాను అని వేదము చెప్పినది.

తాత్పర్యము: సవితృ దేవుని ప్రేరణము కలుగుచుండఁగా మంత్ర ప్రతిపాద్య దేవతలచే ఈ యజమానుని అభిషేకము చేయవలెను. ఇచట మంత్ర పూర్వకముగ అభిషేకము విహిత మైనది.

5. అర్థము: అన్నస్య అన్నస్య-వివిధమైన యన్నముయొక్క, అవరుద్ధ్యై=ప్రాప్తికై, అన్నస్య అన్నస్య-వివిధమైన యోషధిజాతముయొక్క, (రసేన-సారముచేత), అభిషిఞ్చతి-అభిషేకము చేయవలెను.

తాత్పర్యము: పలురకము లయిన యన్నములను పొందుటకై సర్వౌషధిరసముచేత అగ్నిచయనకర్త నభిషేకము చేయవలెను. ఇచట అభిషేక ద్రవ్యముగా సర్వౌషధిరసము విధింపఁబడినది.

6. అర్థము: పురస్తాత్‌-తూర్పుదిక్కునందు, (పశ్చిమాభిముఖముగ నుండి) ప్రత్యఞ్చమ్‌-పశ్చిమాభిముఖుఁడైయున్న యజమానుని, అభిషిఞ్చతి-అభిషేకము చేయవలెను. పురస్తాత్‌-ఎదుట (ఉన్న పాత్రమునందలి), అన్నమ్‌-

అన్నము, ప్రతీచీనమ్=తన కభిముఖముగా, అద్యతే హి=తినఁబడుచున్నది కదా! శీర్షతఃశిరస్సునుండి (శిరస్సు నారంభించి,) అభిషిఞ్చతి=అభిషేచనము చేయవలెను. అన్నమ్=అన్నము, శీర్షతఃశిరోదేశ మందలి ముఖమునందు, అద్యతే హి=తినఁబడుచున్నది కదా!

తాత్పర్యము: అభిషేచనకర్త (అధ్వర్యుఁడు) తూర్పుదిక్కునందు వశ్చిమ దిగభిముఖముగ నుండి తన కభిముఖముగనున్న యజమానుని శిరోభాగము నారంభించి యభిషేకము చేయవలెను. లోకమునందు మానవుఁడు తనయెదుట నున్న పాత్రమునందలి యన్నమును తన కభిముఖముగాఁ జేసికొని తినుచున్నాఁడు కదా! అట్లే అన్నము కూడ శిరోదేశమునందున్న ముఖమునందు తినఁబడుచున్నది కదా! (నోటితో తినుచున్నాఁడు.) ఇచట అభిషేక ప్రకారము విహిత మైనది. ఈ యభిషేక పద్ధతికి లోకానుభవము ఉదాహరణముగాఁ జెప్పఁబడినది.

7. అర్థము: ఆముఖాత్=(శిరస్సు నారంభించి) ముఖ పర్యంతము, అను=అనులోమప్రకారముగ, అవస్రావయతి=(అధ్వర్యుఁడు) అభిషేక ద్రవ్యమును స్రవింపఁజేయవలెను. అస్మై=ఈ యజమానునికొఱకు, ముఖతఃఏవ=ముఖమునందే, అన్నాద్యమ్=శ్రేష్ఠమైన యన్నమును, దధాతి=అధ్వర్యుఁడు స్థాపించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: శిరస్సు నారంభించి ముఖమువఱకు అభిషేక ద్రవ్యమైన ఓషధి రసమును అధ్వర్యుఁ డనులోమవర్తిగ స్రవింపఁజేయవలెను. ఆ విధముగఁ జేసిన యధ్వర్యుఁ డీ యజమానునికొఱకు శ్రేష్ఠమైన యన్నమును ముఖమునందే (నోటియందే) స్థాపించినవాఁ డగుచున్నాఁడు. ఇచట అభిషేచనమున గుణాంతరము విధింపఁ బడినది.

8. అర్థము: "అగ్నేస్త్వా సామ్రాజ్యేనాభిషిఞ్చామి", ఇతి ఆహ=‘ఓ యజమానుఁడా! నిన్ను అగ్నిప్రేరితమైన యోషధి రసముచేత సామ్రాజ్య లాభమునకై అభిషేచనము చేయుచున్నాను అని వేదము చెప్పినది. ఏషఃవై=ఈ యోషధిరసమే, అగ్నేఃసవఃఅగ్నిచే ప్రేరణ చేయఁబడినది. తేనైవఆ రసముచేతనే, ఏనమ్=ఈ యజమానుని, అభిషిఞ్చతి=అభిషేచనము చేయవలెను. "బృహస్పతేస్త్వా సామ్రాజ్యేనాభిషిఞ్చామి" ఇతి ఆహ=‘ఓ యజమానుఁడా! నిన్ను బృహస్పతి ప్రేరితమైన యోషధిరసముచేత సామ్రాజ్యప్రాప్తికై యభిషేచనము చేయుచున్నాను’ అని వేదము చెప్పినది. బృహస్పతిఃబృహస్పతి, దేవానామ్=దేవతలకు, బ్రహ్మవై=బ్రహ్మ కదా! బ్రహ్మణైవబ్రహ్మయైన బృహస్పతిచేతనే ప్రేరితమైన యోషధిరసముచేత, ఏనమ్=ఈ యజమానుని, అభిషిఞ్చతి=అభిషేచనము చేయవలెను. "ఇన్ద్రాయ త్వా సామ్రాజ్యేనాభిషిఞ్చామి", ఇతి ఆహ=‘ఓ యజమానుఁడా! నిన్ను ఇంద్రప్రేరితమైన యోషధిరసముచేత సామ్రాజ్య లాభమునకై యభిషేచనము చేయుచున్నాను’ అని వేదము చెప్పుటచే, (అభిషేచనకర్తా=అభిషేచనము చేయు నధ్వర్యుఁడు,) అస్మిన్=ఈ యజమానునియందు, ఇన్ద్రియమేవఇంద్రియ సామర్థ్యమునే, ఉపరిష్టాత్=పై భాగమునందు, దధాతి=స్థాపించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: ("అగ్నేస్త్వా సామ్రాజ్యేనాభిషిఞ్చామి" ఇత్యాది మంత్రములు శాఖాంతరములోనివి. శాఖాంతరీయము లైన యీ యభిషేచన మంత్రము లిచట బ్రాహ్మణముచేత వ్యాఖ్యానింపఁబడినవి.) అభిషేచనకర్త అగ్ని, బృహస్పతీన్ద్రి వదమంల నుచ్చరించుచు ఓషధిరసముచేత యజమాను నభిషేచనము చేయవలెను. సామ్రాజ్యేన అను పదము చతుర్థ్యర్థమున తృతీయాంతముగ ప్రయుక్త మైనది. ఓ యజమానుఁడా! నిన్ను అగ్ని ప్రేరితమైన యోషధిరసముచేత సామ్రాజ్యప్రాప్తికై యభిషేకించుచున్నాను. మిగిలిన రెండు అభిషేక మంత్రములలోని బృహస్పతి, ఇంద్ర పదములకు బృహస్పతి ప్రేరితము, ఇంద్రప్రేరితము అని యర్థము చెప్పవలెను. ఇది అగ్నిప్రేరితమైన ఓషధిరసము. ఆ రసముచేతనే ఈ యజమాను నభిషేచనము చేయవలెను. ఇట్లే ఇది బృహస్పతిప్రేరితమైన యోషధిరసము. ఇంద్రప్రేరిత మైన యోషధిరసము. ఆ రసములచేతనే యీ యజమాను నభిషేచనము చేయవలెనని తాత్పర్యము.

9. అర్థము: ఏతత్ వై=ఈ యభిషేకమే, రాజసూయస్య=రాజసూయముయొక్క, రూపమ్=స్వరూపము. యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ పూర్వోక్త విధముగ, విద్వాన్=తెలిసికొనినవాఁడై, అగ్నిం చినుతే=అగ్నిచయనము చేయుచున్నాఁడో, రాజసూయేన ఈజానస్య=రాజసూయ యాగము చేయువానికి, యః చ=ఏ లోకము, అస్తి=కలదో, అగ్నిచితః=అగ్నిచయనకర్తకు, యః చ=ఏ లోకమైతే, అస్తి=కలదో, సః=పూర్వోక్తవిధమును తెలిసికొని అగ్నిచయనముచేయు యజమానుఁడు, ఉభౌ లోకౌ=రాజసూయకర్తయొక్కయు, అగ్నిచయనకర్తయొక్కయు రెండు లోకములను, అభిజయతి=అంతటను జయించుచున్నాఁడు.

తాత్పర్యము: ఈ యభిషేకమే అగ్నిచయనముయొక్కయు రాజసూయముయొక్కయు, స్వరూపము. ఈ విధముగ తెలిసికొని యగ్నిచయనము చేసిన యజమానుఁడు, రాజసూయయాగకర్తకు, అగ్నిచిత్తునకుఁ గల రెండు లోకములను పొందును. ఇచట రాజసూయ సామ్యముచే నభిషేకము ప్రశంసింపఁబడినది.

10. అర్థము: సుషవాణస్య=సోమము నభిషవము చేసిన, ఇన్ద్రియస్య=ఇంద్రునియొక్క, ఇన్ద్రియం వీర్యమ్=ఇంద్రియగత వీర్యము, దశధా=పదివిధములుగ, పరాపతత్=అంతటను పడెను. దేవాః=దేవతలు, తత్=ఆ వీర్యమును, సౌత్రామణ్యా=సౌత్రామణి నామక యాగముచేత, సమభరన్=బాగుగ సంపాదించిరి. యః=ఏ యజమానుఁడు, అగ్నిం చినుతే=అగ్నిచయనము చేయుచున్నాఁడో, ఏషః=ఈ అగ్నిచయనకర్త, సూయతే వై=నిశ్చయముగ సోమాభిషవమునందు ప్రేరణ చేయఁబడుచున్నాఁడు. (తస్మాత్=ఆ కారణమువలన, అయమపి=ఈ యజమానుఁడు కూడ,) అగ్నిం చిత్వా=అగ్నిచయనము చేసి, సౌత్రామణ్యా యజేత్=సౌత్రామణి నామక యాగమును చేయవలెను. (తదా=అప్పుడు, సః=సౌత్రామణియాగము చేసిన ఆ యగ్నిచిత్తు,) ఇన్ద్రియం వీర్యమేవ=ఇంద్రియగత వీర్యమునే, సంభృత్య=బాగుగ సంపాదించి, ఆత్మన్=తనయందు, ధత్తే=ధరించుచున్నాఁడు.

తాత్పర్యము: సోమాభిషవముచేసిన యింద్రునియొక్క ఇంద్రియగత వీర్యము పది విధములుగ అయి అంతటను పడెను. దేవతలు 'సౌత్రామణి' అను పేరు గల యాగవిశేషమును చేసి ఆ పడిన వీర్యమును బాగుగ సంపాదించిరి. అగ్నిచయనము చేయు యజమానుఁడు సోమాభిషవము చేయవలసియున్నది. కనుక ఇతఁడు కూడ ఇంద్రియ సామర్థ్యమును సంపాదించుటకై సౌత్రామణి నామక యాగమును చేయవలెను. అప్పు డా సౌత్రామణి యాగమును చేసిన యజమానుఁ డింద్రియ సామర్థ్యమునే బాగుగ సంపాదించి తనయందే ధరించును. ఈ సౌత్రామణి నామక యాగము చయనమునకు అంగము కాదు. చయనానంతరము చేయవలసిన యాగ మగుటచే ఇది కాలవిధి.

తృతీయానువాకము సమాప్తము.

## అథ పఞ్చమకాణ్డే షష్ఠ ప్రపాఠకే చతుర్థోఽనువాకః ।

మూలము: [1]సజూరబ్దోఽయావభిః సజూరుషా అరుణీభిః సజూ॥ ర్నూర్య ఏతశేన సజోషావశ్వినా దగ్ంసోభిః సజూరగ్నిర్వైశ్వానర ఇడాభిర్ఘృతేన స్వాహా [2]సంవత్సరో వా అబ్దో మాసా అయావా ఉషా అరుణీ॥ సూర్య ఏతశ ఇమే అశ్వినా సంవత్సరోఽగ్నిర్వైశ్వానరః పశవ ఇడా పశవో ఘృతగ్ం సంవత్సరం పశవోఽను ప్ర జాయన్తే సంవత్సరేణైవాస్మై పశూన్ప్ర॥ జనయతి [3]దర్భస్తమ్బే జుహోతి యత్ (౧)వా అస్యా అమృతం యద్వీర్యం తద్దర్భస్తస్మిన్జుహోతి వైర్వ జాయతే ఽన్నాదో భవతి యస్యైవం జుహ్వత్యేతా వై దేవతా అగ్నేః పురస్తాద్భాగాస్తా ఏవ ప్రీణాత్యథో చక్షురేవాగ్నేః పురస్తాత్ప్ర॥ దధాత్యన్నాద్యో భవతి య ఏవం వేదాఽఽపో వా ఇద మగ్రే సలిలమాసీత్ప్ర ప్రజాపతిః పుష్కరపర్ణే వాతో భూతోఽలేలాయత్పః (౨) ప్రతిష్ఠాం నావిన్దత స ఏతదపాం కులాయ మపశ్యత్తస్మిన్నగ్ని మచినుత తదియ మభవత్తతో వై స ప్రత్యతిష్ఠద్యాం పురస్తా దుపాదధా త్తచ్ఛిరోఽభవద్యా ప్రాచీదిగ్యాం దక్షిణత ఉపాదధాత్స దక్షిణః పక్షోఽభవద్యా దక్షిణా దిగ్యాం పశ్చాదుపాదధా త్తత్పుచ్ఛ మభవద్యా ప్రతీచీ దిగ్యా ముత్తరత ఉపాదధాత్ (౩) స ఉత్తరః పక్షోఽభవత్సోదీచీ దిగ్యాముపరిష్టా దుపాదధా త్తత్పృష్ఠ మభవత్సోర్ధ్వా దిగియం వా అగ్నిః పక్షేష్టకస్తస్మా ద్యదస్యాం ఖనన్త్యభిష్టకాం తృన్దన్త్యభి శర్కరాగ్ం సర్వా వా ఇయం వయోభ్యో నక్తం దృశే దీప్యతే తస్మాదిమాం వయాగ్ంసి నక్తం

నాధ్యాసతే ఽయ ఏవం విద్వానగ్నిం చినుతే ప్రత్యేవ (౪) తిష్ఠత్యభి దిశో జయత్యాగ్నేయో వై బ్రాహ్మణస్తస్మా ద్బ్రాహ్మణాయ సర్వాసు దిక్ష్వర్తుకగ్ం స్వామేవ తద్దిశ మన్వేత్యపాం వా అగ్నిః కులాయం తస్మాదాపోఽగ్నిగ్ం హరంతీ స్వామేవ తద్యోనిం ప్ర విశన్తి (౫)॥

(యదలేలాయత్వ ఉత్తరత ఉపాదధాదేవ ద్వాత్రిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే షష్ఠ ప్రపాఠకే చతుర్థోఽనువాకః ॥ ౪ ॥

## వేదార్థదీపిక

అవతారికః కృతీయానువాకమునందు ఖాతేష్టకలు, అభిషేకము, సౌత్రామణీయాగము విహితము లయినవి. ఈ చతుర్థానువాకము వందు హోమము విధింపఁబడుచున్నది. అందు ప్రథమమున హోమమంత్రము లిచట చెప్పఁబడుచున్నవి.

1. అర్థముఃసంవత్సరము, అయావభిఃమాసములతో, సజూఃసమానప్రీతి కలది. తస్మైఆ మాససహిత సంవత్సరదేవతకొఱకు, ఘృతేనఆజ్యముతో, స్వాహాహోమము చేయుచున్నాము. ఉషాఉషఃకాల దేవత, అరుణీభిఃఎఱ్ఱని కాంతులతో, సజూఃసమానప్రీతి కలది. తస్యైఆ ఉషోదేవతకొఱకు, ఘృతేనఆజ్యముతో, స్వాహాహోమము చేయుచున్నాను. సూర్యఃసూర్య దేవుఁడు, ఏతశేనఏతశనామక స్వీయాశ్వముతో, సజూఃసమానప్రీతి కలవాఁడు. తస్మైఆ సూర్య దేవునికొఱకు, ఘృతేనఆజ్యముతో, స్వాహాహోమము చేయుచున్నాను. అశ్వినాఅశ్వినీదేవతలు, దంసోభిఃదంశనైఃవ్యాధి నిరాకరణ వ్యాపారములతో, సజోషాసమానప్రీతి కలవారు. తాభ్యామ్ఆ యిశ్వినీ దేవతల కొఱకు, ఘృతేనఆజ్యముతో, స్వాహాహోమము చేయుచున్నాము. వైశ్వానరఃఅగ్నిఃసర్వమానవ ప్రియుఁడైన యగ్నిదేవుఁడు, ఇడాభిఃపశువులతో, సజూఃసమానప్రీతి కలవాఁడు. తముద్దిశ్యఆ వైశ్వానరాగ్ని నుద్దేశించి, ఘృతేనఆజ్యముతో, స్వాహాహోమము చేయుచున్నాను.

తాత్పర్యముఃసంవత్సరము మాసములతో సమానప్రీతి కలది. అట్టి మాససహిత సంవత్సరము కొఱకు ఆజ్యముతో హోమము చేయుచున్నాను. ఉషఃకాలదేవత ఎఱ్ఱని కాంతులతో సమానప్రీతి కలది. అట్టి అరుణకాంతులతోఁ గూడిన ఉషఃకాల దేవతకొఱకు ఆజ్యముతో హోమము చేయుచున్నాను. సూర్యుఁడు తన ఏతశ నామకమైన యశ్వముతో సమానప్రీతి కలవాఁడు. అట్టి సూర్యు నుద్దేశించి ఘృతముతో హోమము చేయుచున్నాను. అశ్వినీ దేవతలు వ్యాధినివారణ వ్యాపారములలో సమానప్రీతి కలవారు. అట్టి యశ్వినీ దేవతలకొఱకు ఆజ్యముతో హోమము చేయుచున్నాను. (అశ్వినీ దేవతలు దేవవైద్యులు. కనుక వారికి వ్యాధినివారణ వ్యాపారమునం దభిమాన మధికముగా నుండును.) విశ్వమానవ ప్రియుఁడైన యగ్ని పశువులతో సమాన ప్రీతి కలవాఁడు. అట్టి వైశ్వానరాగ్ని నుద్దేశించి ఘృతముతో హోమము చేయుచున్నాను. ఇచట అయిదు మంత్రములు కలవు. ప్రతి మంత్రముతోడను 'ఘృతేన', 'స్వాహా' అను పదములకు సమన్వయము చేయఁబడినది. ఈ యైదు మంత్రములచేత అయిదు ఆహుతులను హోమము చేయవలెనని ముమ్మందు చెప్పఁబడును. కావున ఇది హోమసాధన మంత్ర విధాయకమే కాని, హోమ విధాయకము కాదు.

౭. అర్థము: అబ్దః=అబ్ద శబ్దము, సంవత్సరః వై=సంవత్సరార్థకమే. అయావాః=అయావ శబ్దార్థము, మాసాః=మాస ములే. ఉషాః, అరుణీః, సూర్యః, ఏతశః, ఏతే శబ్దాః=ఈ శబ్దములు, ప్రసిద్ధాః=ప్రసిద్ధార్థకములు. ఇమే= ఈ ద్యావాపృథువులు, అశ్వినా=అశ్వి శబ్దముచే వివక్షితములు. అగ్నిః వైశ్వానరః=వైశ్వానరాగ్ని, సంవ త్సరః=సంవత్సరముగా వివక్ష చేయఁబడినవాఁడు. పశవః=పశువులు, ఇడా=ఇడా శబ్ద వాచ్యములు. పశవః=పశువులు, ఘృతమ్=ఘృత కారణము లగుటచే ఘృత స్వరూపములుగా వివక్షితములు. పశవః= గర్భస్థ పశువులు, సంవత్సరమను=సంవత్సరము ననుసరించి (తల్లిగర్భమునందు సంవత్సరకాలముండి,) ప్రజాయన్తే=ప్రకర్షముగ పుట్టుచున్నవి. (అతః=ఈ మంత్రపాఠమువలన, అధ్వర్యుః=అధ్వర్యుఁడు,) అస్మై=ఈ యజమానునికొఱకు, సంవత్సరేణ=సంవత్సరకాల వ్యవధానముతో, పశూన్=పశువులను, ప్రజన యతి=పుట్టించుమన్నాఁడు.

తాత్పర్యము: పైని చెప్పఁబడిన మంత్రమొ లిచట వివరింపఁబడినవి. అబ్ద మనఁగా సంవత్సరమే. అయావాః అనఁగా మాసములు. ఉషాః, అరుణీః, సూర్యః, ఏతశః, ఈ శబ్దములు ప్రసిద్ధార్థకములు. ఈ ద్యావాపృథువు లశ్వి శబ్దముచే వివక్ష చేయఁబడినవి. వైశ్వానరాగ్ని సంవత్సరముగా వివక్ష చేయఁబడెను. ఇడా శబ్దార్థము పశువులు. ఘృత కారణ మగుటచే పశువులు ఘృతముగా వివక్షింపఁబడినవి. గర్భస్థ పశువులు సంవత్సరకాలము తల్లిగర్భమునందుండి అనంతరము ఉద్భవించును. కనుక ఈ మంత్రపాఠముచే నధ్వర్యుఁ డీ యజమాను నకై సంవత్సరకాలములో పశువులను పుట్టించును.

౮. అర్థము: దర్భ స్తమ్బే=స్తంబాకారముగ కూర్చఁబడిన-దర్భలయందు, జుహోతి=హోమము చేయవలెను. అస్యాః=ఈ భూమికి సంబంధించిన, యత్ అమృతమ్=ఏ యమృతము, (అస్తి=కలదో,) వీర్యం యత్=సామర్థ్య మేది, (అస్తి=కలదో,) తత్=ఆ యుభయము, దర్భాః=దర్భలు. (అతః=ఈ కారణమువలన,) తస్మిన్=దర్భల రూపమైన ఆ యమృతమునందు, వీర్యమునందును, జుహోతి=హోమము చేసినవాఁ డగుచున్నాఁడు. (తేన=ఆ హోమముచేత,) ప్రజాయతే ఏవ=నిశ్చయముగ ప్రజలను పుట్టించుచున్నాఁడు. యస్య=ఏ యజమానునియొక్క, (కర్మణి=కర్మయందు,) ఏవమ్=ఈ పూర్వోక్త విధముగ, జుహ్వతి=హోమము చేయు చున్నారో, (సః=ఆ యజమానుఁడు,) అన్నాదః=అన్నభక్షకుఁడు (అన్నసమృద్ధి కలవాఁడు), భవతి= అగుచున్నాఁడు. ఏతాః దేవతాః వై=ఈ సంవత్సర మాసాది దేవతలే, అగ్నేః=అగ్నికంటె, పురస్తాత్ భాగాః= పూర్వభాగినులు. తాః=ఆ సంవత్సర మాసాది దేవతలను, ప్రీణయత్యేవ=నిశ్చయముగ తృప్తిపఱచినవాఁ డగుచున్నాఁడు. అథో=మఱియు, పురస్తాత్=పూర్వకాలీన హోమముచేత, అగ్నేః=అగ్నికి, చక్షుః=చక్షు స్సునే, ప్రతిదధాతి=సంపాదించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: దర్భలతో నిర్మితమైన స్తంబమునందు హోమము చేయవలెను. పృథివికి సంబంధించిన స్వాదుద్రవ్యము, సామర్థ్యము ఏవి కలవో, ఆ యుభయమే యీ దర్భలు. కావున దర్భలరూపమైన యమృతమునందు, వీర్యమునందును హోమము చేసినవాఁ డగును. ఆ హోమముచేత ప్రజలను పుట్టించును. ఏ యజమానుని యొక్క అగ్నిచయనకర్మయందు ఈ విధముగ హోమము చేయుదురో, ఆ యజమానుఁడు కేవలము ప్రజోత్పాదకుఁడే గాక, అన్నసమృద్ధి కలవాఁడు కూడ నగును. ఈ సంవత్సర మాసాది దేవత లగ్నికంటెను పూర్వము భాగస్వామ్యము కలవారు. కావున హోమముచేత ఈ సంవత్సర మాసాది దేవతలను నిశ్చయముగ తృప్తిపఱచినవాఁ డగును. మఱియు ఈ పూర్వకాలీన హోమముచేత అగ్నికి చక్షుస్సునే సంపాదించినవాఁ డగును. ఈ విధముగ నిచట దర్భస్తంబహోమము, దేవతలు, కాలము కూడ ప్రశస్తములు.

4. అర్థము: యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ, వేద=తెలిసికొనునో, సః=అతఁడు, అనన్ధః=అంధత్వ రహి తుఁడు, భవతి=అగుచున్నాఁడు.

తాత్పర్యము: ఈ విధముగ తెలిసికొనిన యతఁడు అంధత్వరహితుఁ డగును. అంధుఁడు కాఁడని యర్థము. ఇచట వేదనము ప్రశంసింపఁబడినది.

5. అర్థము: అగ్రే=ప్రథమమున, (సృష్టికి పూర్వము,) ఇదమ్=ఈ జగత్తు, ఆపః సలిలమ్=శుద్ధమైన జలముగా, ఆసీత్=ఉండెను. సః ప్రజాపతిః=ప్రసిద్ధుఁ డయిన ప్రజాపతి, పుష్కరపర్ణే=తామరాకునందు, వాతః=వాయురూపుఁడుగా, భూతః=అయినవాఁడై, అలేలాయత్=డోలాయమానుఁ డయ్యెను. (తదా=అప్పుడు,) సః=ఆ ప్రజాపతి, ప్రతిష్ఠామ్=ప్రతిష్ఠను, నావిన్దత=పొందలేదు. సః=అతఁడు, అపామ్=ఉదకములలో, ఏతత్ కులాయమ్=ఈ ప్రసిద్ధమైన నాఁచును, అపశ్యత్=చూచెను. తస్మిన్=ఆ కులాయమునందు, అగ్నిమ్=అగ్నిని, అచిమత=చయనము చేసెను. తత్=(సః,) ఆ చితాగ్ని, ఇయమ్=ఈ భూమిగా, అభవత్=ఆయెను. తతః వై=అటుపిమ్మటనే, సః=ఆ ప్రజాపతి, ప్రత్యతిష్ఠత్=భూమియందు ప్రతిష్ఠితుఁ డాయెను.

తాత్పర్యము: ఈ కనఁబడుచున్న జగత్తు సృష్టికి పూర్వము పృథివ్యాది భూతాంతర మిళితము కాని శుద్ధ జలరూపముగ నుండెను. అప్పుడు ప్రజాపతి తన శరీరము నుంచుటకు మూర్తమైన యాధార మేదియు లేకుండుటచే స్వయముగ వాయురూపుఁడై యుదక మధ్యవర్తియగు నొకానొక తామరాకు నాశ్రయించి యుండెను. ఆ తామరాకు చలించుటవలన, స్వయముగా తాను కూడ వాయురూపుఁడుగ నుండుటవలనను ఇటునటు డోలాయమానుఁ డయ్యెను. అట్టి స్థితిలో నతఁ డెచ్చటను స్థిరమైన స్థితిని పొందలేదు. అతఁ డాధారమునకై పర్యాలోచన చేయుచు నీటిలో శైవాలమును (నాఁచును) చూచెను. అతఁ డా శైవాలమునందు ఇష్టకలచే అగ్ని చయనము చేసెను. ఆ యిష్టకాచితాగ్ని యీ కనఁబడుచున్న భూమి యయ్యెను. అటు పిమ్మట నతఁ డా భూమియందు ప్రతిష్ఠితుఁ డయ్యెను. ఇచట భూమినిష్పత్తి విధము చెప్పఁబడినది.

6. అర్థము: (సః ప్రజాపతిః=ఆ ప్రజాపతి,) యామ్=ఏ ప్రౌఢమైన యిష్టకను, పురస్తాత్=తన యెదుట, ఉపాదధాత్=ఉపధానము చేసెనో, తత్=అది, శిరఃపక్ష్యాకారముగ చీయమానమైన యగ్నికి శిరస్సుగా, అభవత్=ఆయెను. సా=అది, ప్రాచీ దిక్=తూర్పుదిక్కు. యామ్=ఏ యిష్టకను, దక్షిణతః=తనకు దక్షిణ భాగమున, ఉపాదధత్=ఉపధానము చేసెనో, సః=అది, దక్షిణః పక్షః=దక్షిణపు (కుడి) ఱెక్క, అభవత్=ఆయెను. సా=అది, దక్షిణా దిక్=దక్షిణదిక్కు. యామ్=ఏ యిష్టకను, పశ్చాత్=తనకు వెనుకవైపున, ఉపాదధత్=ఉపధానము చేసెనో, తత్=అది, పుచ్ఛమ్=తోఁకగా, అభవత్=ఆయెను. సా=అది, ప్రతీచీ=పశ్చిమ దిక్కు. యామ్=ఏ యిష్టకను, ఉత్తరతః=తనకు ఉత్తరభాగమున, ఉపాదధత్=ఉపధానము చేసెనో, సః=అది, ఉత్తరః పక్షః=ఉత్తరపు (ఎడమ) ఱెక్కగా, అభవత్=ఆయెను. సా=అది, ఉదీచీ దిక్=ఉత్తర దిక్కు. యామ్=ఏ యిష్టకను, ఉపరిష్టాత్=ఉపరి భాగమున, ఉపాదధత్=ఉపధానము చేసెనో, తత్=అది, పృష్ఠమభవత్=పృష్ఠ మాయెను. సా=అది, ఊర్ధ్వా దిక్=ఊర్ధ్వదిక్కు.

తాత్పర్యము: ప్రజాపతి యిష్టకలచే నగ్నిచయనము చేయునపుడు తనకెదుట నుపధానము చేయఁబడిన యిష్టక పక్ష్యాకారమైన చితాగ్నికి శిరస్సు అయినది. అది తూర్పు దిక్కు. తనకు దక్షిణ భాగమున నుపధానము చేయఁబడిన యిష్టక కుడిఱెక్క అయినది. అది దక్షిణ దిక్కు. తనకు వెనుకవైపున నుపధానము చేయఁబడిన యిష్టక పుచ్ఛ మైనది. అది పశ్చిమ దిక్కు. తనకు ఉత్తర భాగమున నుపధానము చేయఁబడిన యిష్టక ఉత్తర పక్షము (ఎడమఱెక్క), అయినది. అది ఉత్తర దిక్కు. ఉపరిభాగమున నుపధానము చేయఁబడిన యిష్టక పృష్ఠభాగ మైనది. అది ఊర్ధ్వదిక్కు. ఇచట భూమియొక్క యుత్పత్తి విధము వివరింపఁబడినది.

7. అర్థము: ఇయం వై=ఈ భూమియే, పక్ష్యేష్టకః అగ్నిః=అయిదు యిష్టకలచే చికమైన అగ్ని. తస్మాత్=ఆ కారణమువలన, (అనభిజ్ఞాః=తెలియని మూర్ఖులు,) అస్యామ్=ఈ భూమియందు, ఖనన్తి యత్=త్రవ్వుచున్నచో (తదానీమ్=అప్పుడు,) ఇష్టకామ్=ప్రజాపతిచే ఉపహితమైన యిష్టకను, అభి=అంతటను, తృన్దన్తి=చూర్ణము చేయుచున్నారు. (తథా=ఆ విధముగా, ఉపహితామ్=ప్రజాపతిచే ఉపధానము చేయఁబడిన,) శర్కరామ్=శర్కరను, (శర్కరా=గులకఱాయి) సర్వా (సర్వామ్)=సమస్తమును, అభి=అంతటను, తృన్దన్తి=చూర్ణము చేయుచున్నారు. (వారి కటువంటి ప్రత్యవాయము కలుగుచున్నదని యర్థము.) ఇయమ్=ఈ భూమి,

వయోభ్యః - దృశే=పక్షులయొక్క దృష్టియందు, నక్తమ్=రాత్రియందు, దీవ్యతే=(అగ్నివలె) దీపించుచున్నది. తస్మాత్=ఆ కారణమువలన, వయాంసి=పక్షులు, ఇమామ్=ఈ భూమిని, నక్తమ్=రాత్రియందు, నాధ్యాసతే=ఆశ్రయించుట లేదు. (వయోభ్యః=పక్షులయొక్క. షష్ఠ్యర్థే పంచమీ.)

తాత్పర్యము: (ఇచట భూమికిఁ గల చిత్యాగ్ని రూపత్వము శాస్త్రీయ లౌకిక దృష్టులచే దృఢము చేయఁబడినది.) ఈ భూమియే, ప్రజాపతి పంచేష్టకలచే చయనము చేయఁబడిన యగ్ని. ఎందువలన ననఁగా– ఈ విషయమును తెలియని మూర్ఖు లీ భూమియందు కొన్ని ప్రదేశములందు త్రవ్వుచున్నారు. ఆ భాగమున ప్రజాపతిచే ఉపహితమైన యిష్టకను చూర్ణము చేయుచున్నారని భావము. కొన్ని ప్రదేశములందు గులకఱాలను త్రవ్వుచున్నారు. అచటను ప్రజాపతిచే ఉపహితమైన కర్కరా రూపమైన యిష్టకము చూర్ణము చేయుచున్నారని భావము. అది వారికి ప్రత్యవాయముగా నగుచున్నది. ఇది శాస్త్రీయ దృష్టి. భూమి పక్షుల దృష్టిలో రాత్రియందు అగ్నివలె మండుచున్నట్లు కనఁబడుచున్నది. ఆ కారణమువలననే పక్షులు రాత్రియందు భూమి నాశ్రయించవు. అందువలననే వృక్షాగ్రముల నాశ్రయించుచున్నవి. ఇది లౌకికదృష్టి. ఈ విధముగ భూమి చిత్యాగ్ని రూపమని శాస్త్రీయముగను, లౌకికముగను సమర్థింపఁబడినది.

8. అర్థము: యఃఏ యజమానుఁడు, ఏవమ్=ఈ పూర్వోక్తవిధముగ, విద్వాన్=తెలిసికొనినవాఁడై, అగ్నిం చినుతే=అగ్నిచయనము చేయుచున్నాఁడో, సఃఆ యజమానుఁడు, ప్రతితిష్ఠత్యేవ=నిశ్చయముగ ప్రతిష్ఠితుఁడగుచున్నాఁడు. దిశఃదిక్కులను, అభిజయతి=అంతటను జయించుచున్నాఁడు.

తాత్పర్యము: ఈ పూర్వోక్తవిధముగ తెలిసికొని అగ్నిచయనము చేసిన యజమానుఁడు ప్రతిష్ఠావంతుఁడగును. మఱియు సర్వదిక్కులందును విజయవంతుఁడగును. ఇచట వేదనము ప్రశంసింపఁబడినది.

9. అర్థము: బ్రాహ్మణఃబ్రాహ్మణుఁడు, అగ్నేయఃవై=అగ్నిసంబంధియే. తస్మాత్=ఆ కారణమువలన, బ్రాహ్మణాయ=బ్రాహ్మణునకు, (షష్ఠ్యర్థే చతుర్థీ.) సర్వాసు దిక్షు=సర్వదిక్కులందు, అర్ధుకమ్=సమృద్ధిశీలమైన జీవనము, భవతి=అగుచున్నది. (తత్=అందువలన, అయమ్=ఈ బ్రాహ్మణుఁడు,) స్వాం దిశమేవ=తన దిక్కునే, అన్వేతి=అనుసరించి వెళ్లుచున్నాఁడు.

తాత్పర్యము: అగ్ని, బ్రాహ్మణుఁడు ప్రజాపతి ముఖమునుండి పుట్టుటవలన బ్రాహ్మణుఁడగ్నిసంబంధియే. బ్రాహ్మణుఁడగ్నిసంబంధియగుటవలన అగ్నిరూప భూమ్యవయవరూప సర్వదిక్కులందు బ్రాహ్మణునకు జీవనము సమృద్ధముగ జరుగుచున్నది. శాస్త్రజ్ఞుఁడైన విద్వాంసుఁడు స్వదేశమునందువలె పరదేశములందుఁ గూడ పూజింపఁబడుచున్నాఁడని భావము. ఏను నే యితఁడే దిక్కునకు వెళ్ళినను, తనదిక్కునకు వెళ్ళుచున్నాఁడనియే భావము. బ్రాహ్మణరూపమున సర్వదిక్స్వమేతమైన భూమికి అగ్నిత్వమిచట దృఢము చేయఁబడినది.

10. అర్థము: అగ్నిఃభూమిరూపాగ్ని, అపామ్=నదీకూపాములందలి జలములకు, కులాయం వై=స్థానమే. తస్మాత్=ఆ కారణమువలన, ఆపఃఅగ్నికార్యములైన యుదకములు. అగ్నిమ్=అగ్నిని, హరుకాఃహరించుచున్నవై, స్వామ్=స్వకీయమైన, తద్యోనిమేవ=ఆ యగ్నిరూప యోనినే, ప్రవిశన్తి=ప్రవేశించుచున్నవి.

తాత్పర్యము: భూమిరూపాగ్ని నదీకూపాదులలయందలి జలములకు స్థానమే. ఆ కారణమువలన గృహాదులను కాల్చుచున్న యగ్నిని చల్లార్చుటకై మనుష్య లా యుదకములను తమస్థానమైన ఆ యగ్నియందే చల్లుచున్నారు. అనఁగా ఉదకములు స్వకారణమైన యగ్నినే ప్రవేశించుచున్నవి. ఇచట లౌకిక జలముల మూలమున భూమికి అగ్నిత్వము దృఢము చేయఁబడినది.

చతుర్థానువాకము సమాప్తము.

## అథ పఞ్చమకాణ్డే షష్ఠ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః ।

మూలము: 1సంవత్సరముఖ్యం భృత్వా ద్వితీయే సంవత్సర ఆగ్నేయ మష్టాకపాలం నిర్వపేద్వైన్ద్ర్యా మేకాదశకపాలం వైశ్వదేవం ద్వాదశకపాలం బార్హస్పత్యం చరుం వైష్ణవం త్రికపాలం 2 తృతీయే సంవత్సరేఽభిజితా యజేత 3 యదష్టాకపాలో భవత్యష్టాక్షరా గాయత్ర్యాగ్నేయం గాయత్రం ప్రాతఃసవనం ప్రాతఃసవనమేవ తేన దాధార గాయత్రీం ఛన్దో 4యదేకాదశకపాలో భవత్యేకాదశాక్షరా త్రిష్టుగైన్ద్ర్యం త్రైష్టుభం మాధ్యందినగ్ం సవనం మాధ్యందినమేవ సవనం తేన దాధార త్రిష్టుభమ్ (౧) ఛన్దో యద్ద్వాదశకపాలో భవతి ద్వాదశాక్షరా జగతీ వైశ్వదేవం జాగతం తృతీయసవనం తృతీయసవనమేవ తేన దాధార జాగతీం ఛన్దో యద్బార్హస్పత్య శ్చరుర్భవతి బ్రహ్మ వై దేవానాం బృహస్పతిర్బ్రహ్మైవ తేన దాధార యద్వైష్ణవ స్త్రికపాలో భవతి యజ్ఞో వై విష్ణుర్యజ్ఞమేవ తేన దాధార యత్తృతీయే సంవత్సరేఽభిజితా యజతేఽభిజిత్యై 5యత్సంవత్సరముఖ్యం బిభర్తిమమేవ (అ) తేన లోకగ్ం స్పృణోతి యద్ద్వితీయే సంవత్సరేఽగ్నిం చినుతేఽన్తరిక్షమేవ తేన స్పృణోతి యత్తృతీయే సంవత్సరే యజతేఽముమేవ తేన లోకగ్ం స్పృణోత్యేతం వై పర ఆట్దారః కక్షీవాగ్ం ఔశిజో బీతహవ్యః శ్రాయసత్రసదస్యః పౌరుకుత్స్యః ప్రజాకామా అచిన్వత తతో వై తే సహస్రగ్ం సహస్రం పుత్రానవిన్దన్త 6ప్రథతే ప్రజయా పశుభిస్తాం మాత్రామాప్నోతి యాం తేఽగచ్ఛన్య ఏవం విద్వానేతమగ్నిం

చినుతే (౩)॥ (దాధార త్రిష్టుభమిమమేవైవం చత్వారి చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే షష్ఠ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః।

## వేదార్థదీపిక

అవతారిక: చతుర్థానువాకమువందు క్షేత్రమును కొలుచుటకు పూర్వము చేయవలసిన హోమము చెప్పఁబడినది. ఈ పంచమానువాకమునందు మఱికొన్ని హోమములు చెప్పఁబడుచున్నవి. పూర్వ ప్రపాఠకమువందు సంవత్సర త్రయ్యహ షడహ ద్వాదశాహాగ్నిధారణ పక్షములు నాలుగు చెప్పఁబడినవి. అచట దాపశ్చిత్తులకు అయన మను పేరు గల సంవత్సర సత్ర మున కంగమైన వయనమునందు సంవత్సరకాలము ఉఖ్యమును ధరించుట వియత మైనది.

1. అర్థము: సంవత్సరమ్-సంవత్సరకాలము, ఉఖ్యమ్-ఉఖ్యాగ్నిని (ఉఖాపాత్రమందలి యగ్నిని), భృత్వా=భరించి, ద్వితీయే సంవత్సరే-రెండవ సంవత్సరమునందు, ఆగ్నేయమ్-అగ్ని దేవతాకమును, అష్టాకపాలమ్-ఎనిమిది పాత్రములందు సంస్కృతమైనదియునైన పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను. (తథైవ-ఆ విధముగనే,) ఐన్ద్రమ్-ఇంద్ర దేవతాకమును, ఏకాదశకపాలమ్-పదునొకండు-పాత్రములందు సంస్కృతమునైన పురోడాశమును, వైశ్వదేవమ్-విశ్వేదేవ దేవతాకమును, ద్వాదశకపాలమ్-పండ్రెండు పాత్రములందు సంస్కృతమునునైన పురోడాశమును, బార్హస్పత్యమ్-బృహస్పతి దేవతాకమైన, చరుమ్-చరువును; వైష్ణవమ్-విష్ణువు దేవతగాఁ గలదియు, త్రికపాలమ్-మూఁడు పాత్రములందు సంస్కృతమును నైన పురోడాశమును, నిర్వపేత్=నిర్వాపము చేయవలెను.

తాత్పర్యము: అగ్నిచయనకర్త సంవత్సరకాలము ఉఖ్యాగ్నిని భరించి రెండవ సంవత్సరమునందు అయిదు ఆహుతులను హోమము చేయవలెను. ఆ యాహుతు లివి-అగ్ని దేవతగాఁ గలదియు, ఎనిమిది పాత్రములందు సంస్కృతమునైనదియునగు పురోడాశము ఒకటి. ఇంద్రుఁడు దేవతగాఁ గలదియు, పదునొకండు పాత్రములందు సంస్కృతమైనదియునగు పురోడాశము రెండవది. విశ్వేదేవ దేవతలు దేవతలుగాఁ గలదియు, పండ్రెండు పాత్రములందు సంస్కరింపఁబడినదియునగు పురోడాశము మూఁడవది. బృహస్పతి దేవతాకమైన చరు ద్రవ్యము నాల్గవది. విష్ణువు దేవతగాఁ గలదియు, మూఁడు పాత్రములందు సంస్కరింపఁబడినదియునగు పురోడాశము ఐదవది. ఈ అయిదు హోమద్రవ్యములను హోమము చెయుటకై ఉంచవలయును. ఇచట హవిఃపంచకము విధించఁబడినది.

2. అర్థము: తృతీయే సంవత్సరే-మూఁడవ సంవత్సరమునందు, అభిజితా యజేత-అభిజిత్ అను పేరు గల సోమయాగ విశేషమును చేయవలెను.

తాత్పర్యము: పూర్వోక్త చయనకర్త మూఁడవ సంవత్సరమునందు అభిజిత్ అనెడి సోమయాగమును చేయవలెను. మూఁడవ సంవత్సరమున అభిజిత్ అను సోమయాగము చేయవలెనని యొక పక్షము, విశ్వజిత్ అను యాగ మును చేయవలెనని యింకొక పక్షమును కలదు. అందు ఆద్య పక్ష మిచట విధించఁబడినది.

3. అర్థము: అష్టాకపాలః భవతి యత్-ఆగ్నేయమైన అష్టాకపాల సంస్కృత పురోడాశము అయినచో, గాయత్రీ అష్టాక్షరా-గాయత్రీచ్ఛందస్సుయొక్క పాద మెనిమి అక్షరములు కలది కావున, ప్రాతస్సవనమ్=ప్రాతస్సవన మనెడి కర్మవిశేషము, గాయత్రమ్=గాయత్రీ చ్ఛందస్సుచే నిష్పాద్యమగుటవలన గాయత్రీ చ్ఛందస్సంబం

ధియు, అగ్నేయమ్–(గాయత్రితోఁగూడ అగ్ని పుట్టుటచే) ఆగ్నేయము కూడ నగుచున్నది. (అతఃఈ కారణమువలన,) తేన–ఆ యష్టాకపాల సంస్కృత పురోడాశరూప హవిస్సుచే, (యజమానఃయజమానుఁడు,) ప్రాత స్సవనమ్–ప్రాతస్సవన ఫలమును, గాయత్రీం ఛన్దఃగాయత్రీ చ్ఛందోదేవతను, దాధార–నిశ్చయముగ పొందుచున్నాఁడు. వర్తమానార్థమున భూతకాలిక లిడంతము ప్రయుక్తమైనది. దాధార–అనఁగా ధరించెనని యర్థము. ప్రాబ్భోతి అని భాష్యకారుల వ్యాఖ్యానము. ధాతూనా మనేకార్థత్వాత్ అని ఉన్నది కదా!

తాత్పర్యము: అయిదు హవిస్సులలో ప్రథమ హవిస్సు ఇచట ప్రశంసింపఁబడుచున్నది. ఈ ప్రథమ హవిస్సు అష్టాకపాల సంస్కృత పురోడాశము. ఇందు అష్టత్వ సంఖ్య కలదు. గాయత్రీ చ్ఛందస్సుయొక్క ప్రతిపాదము అష్టాక్షరములు కలిగి యున్నది. ఆ గాయత్రి అగ్నితోఁ గూడ ప్రజావతినుండి పుట్టుటచేతను, ప్రాతస్సవనాఖ్యకర్మ గాయత్రీచ్ఛందస్సుచే నిష్పాద్యమాన మగుటచేతను, ప్రాతస్సవనము ఆగ్నేయము, గాయత్రము నగుచున్నది. కమున అష్టాకపాల సంస్కృత పురోడాశ రూప హవిస్సుచే యజమానుఁడు ప్రాతస్సవన ఫలమును, గాయత్రీచ్ఛందో దేవతను పొందును.

4. అర్థము: ఏకాదశకపాలఃభవతి యత్–ఇంద్రదేవతాకమైన పురోడాశము ఏకాదశకపాల సంస్కృతమై నిర్వాపము చేయఁబడిన దగుచున్నచో, త్రిష్టుప్–త్రిష్టుప్ ఛందస్సు, ఏకాదశాక్షరా–పదునొకం డక్షరములు కలది. మాధ్యందినం సవనమ్–మాధ్యందిన సవనకర్మ, త్రైష్టుభమ్–త్రిష్టుప్ ఛందస్సుచే నిష్పాద్య మైనది, ఐన్ద్రీమ్–ఇంద్రసంబంధి కూడ. (అతఃఈ కారణమువలన,) తేన–ఆ యేకాదశ కపాల సంస్కృత పురోడాశ రూప హవిస్సుచేత, మాధ్యందినం సవనమ్–మాధ్యందినసవన ఫలమును, త్రిష్టుభం ఛన్దఃత్రిష్టుప్ ఛందో దేవతను, దాధార–పొందుచున్నాఁడు. దాధార వర్తమానార్థమున భూతకాలిక ప్రయోగము వైదికము.

ద్వాదశకపాలఃభవతి యత్–విశ్వేదేవ దేవతాకమయిన పురోడాశరూప హవిస్సు ద్వాదశకపాల సంస్కృతమై యున్నచో, జగతీ–జగతీ చ్ఛందస్సు, ద్వాదశాక్షరా–పండ్రెండు డక్షరములు కలది. తృతీయ సవనమ్–తృతీయ సవనకర్మ, జాగతమ్–జగతీ చ్ఛందస్సుచే నిష్పాద్య మైనది. వైశ్వదేవమ్–విశ్వేదేవ దేవతా సంబంధి. (అతఃఈ కారణమువలన,) తేన–ఆ ద్వాదశకపాల సంస్కృత పురోడాశరూప హవిస్సుచే, తత్తృతీయసవనమ్–తృతీయసవన ఫలమును, జగతీం ఛన్దఃజగతీ చ్ఛందో దేవతను, దాధార–పొందుచున్నాఁడు. చరుఃచరురూప హవిస్సు, బార్హస్పత్యఃభవతి యత్–బృహస్పతి దేవతాకముగా నిర్వాపమైనచో, బృహస్పతిఃబృహస్పతి, దేవానామ్=దేవతలకు, బ్రహ్మ వై–బ్రహ్మ యగుటవలన, (యజమానఃయజమానుఁడు,) తేన=ఆ బృహస్పతి దేవతాక చరురూప హవిస్సుచేత, బ్రహ్మ–బ్రహ్మను, దాధారైవ–నిశ్చయముగ పొందుచున్నాఁడు.

వైష్ణవఃవిష్ణుదేవతాకమైన పురోడాశరూప హవిస్సు, త్రికపాలఃభవతి యత్–త్రికపాల సంస్కృతమైనదో, విష్ణుఃవిష్ణువు, యజ్ఞఃవై–యజ్ఞ స్వరూపుఁడే. తేన–ఆ త్రికపాల సంస్కృత పురోడాశ హవిస్సుచే, (యజమానఃయజమానుఁడు,) యజ్ఞమ్=యజ్ఞ ఫలమును, దాధారైవ–నిశ్చయముగ పొందుచున్నాఁడు. అభిజిత్యై–అంతటను జయమునకై, తృతీయే సంవత్సరే–మూఁడవ సంవత్సరమునందు, అభిజితా యజతే–అభిజిత్ అను ఏకాహ్నికమైన సోమయాగమును చేయవలెను.

తాత్పర్యము: పూర్వమంత్రమునందు పంచ హవిస్సులలో ప్రథమ హవిస్సు ప్రశంసింపఁబడినది. ఈ మంత్రమునందు మిగిలిన నాలుగు హవిస్సులు, అభిజిత్ యాగము ప్రశంసింపఁబడినవి, చయనకర్త ఏకాదశ కపాల సంస్కృత పురోడాశరూప ద్వితీయ హవిస్సును నిర్వాపము చేయుటచే మాధ్యందిన సవనఫలమును, త్రిష్టుప్ ఛందో దేవతను పొందును. ద్వాదశకపాల సంస్కృత పురోడాశరూప తృతీయ హవిస్సును నిర్వాపము చేయుటచే జగతీ చ్ఛందో దేవతను, తృతీయసవన ఫలమును పొందును. బృహస్పతి దేవతాకమైన చరు

రూప చతుర్థ హవిస్సును నిర్వాపము చేయుటచే బ్రహ్మను పొందును. విష్ణుదేవతాక త్రికపాల సంస్కృత పురోడాశరూప పంచమ హవిస్సు నుంచుటచే యజ్ఞఫలమును పొందును. అభిజిన్నామక సోమయాగమును చేయుటచే యజమానుఁ డంతటను విజయమును పొందును.

6. అర్థము: సంవత్సరమ్=సంవత్సరకాలము, ఊఖ్యమ్=ఊఖ్యాగ్నిని, బిభర్తి యత్=భరించినచో, (సః=ఆ ఊఖ్యధారణ కర్తయగు యజమానుఁడు,) తేన=ఆ ఊఖ్యధారణముచేత, ఇమం లోకమ్=ఈ భూలోకమును, స్పృణోత్యేవ=నిశ్చయముగ పాలించును. ద్వితీయే సంవత్సరే=ద్వితీయ సంవత్సరమునందు, అగ్నిం చినుతే యత్=పంచహవిర్యుక్తమైన అగ్నిచయనము చేసినచో, తేన=ఆ పంచహవిర్యుక్త చయనముచే, అన్తరిక్షమ్=అంతరిక్షలోకమును, స్పృణోత్యేవ=నిశ్చయముగ పాలించును. తృతీయే సంవత్సరే=మూఁడవ సంవత్సరమునందు, యజతే యత్=అభిజిన్నామకమైన యేకాహ్నిక సోమయాగమును చేసినచో, తేన=ఆ యాగానుష్ఠానముచేత, అముం లోకమ్=ద్యులోకమును, స్పృణోత్యేవ=నిశ్చయముగ పాలించును. 'స్పృ'=ప్రీతిపాలనయోః=అను ధాతువున కిచట పాలనార్థము చెప్పఁబడినది.

తాత్పర్యము: ఇచట ఊఖ్యధారణము, పంచహవిర్యుక్త చయనము, అభిజిదాఖ్య సోమయాగము క్రమముగ ప్రశంసింపఁబడినవి. సంవత్సరకాలము ఊఖ్యాగ్నిని భరించిన యాగకర్త యీ భూలోకమును పాలించును. రెండవ సంవత్సరమునందు పంచహవిర్యుక్త చయనమును చేయుటచే అంతరిక్ష లోకమును పాలించును. మూఁడవ సంవత్సరమునందు అభిజిన్నామక సోమయాగమును చేయుటచే ద్యులోకమును పాలించును.

8. అర్థము: అట్టికారః=అట్టికార పుత్రుఁడైన, వరః=వర నామకుఁడైన ఋషి, ఔశిజః=ఉశిజుని కుమారుఁడైన, కక్షీవాన్=కక్షీవంతుఁ డనెడి ఋషి, త్రాయసః=త్రయసుని కుమారుఁడైన, వీతహవ్యః=వీతహవ్య నామక ఋషి, పౌరుకుత్స్యః=పురుకుత్సుని కుమారుఁడైన, త్రసదస్యుః=త్రసదస్యు నామక ఋషియు, ప్రజాకామాః=సంతానకాంక్ష కలవారై, ఏతమ్ అచిన్వత వై=ఈ అగ్నిచయనమునే చేసిరి. తతః వై=ఆ యగ్నిచయనానుష్ఠానమువలననే, తే=ఆ వరాది ఋషులు, సహస్రం సహస్రం పుత్రాన్=ప్రత్యేకముగ సహస్ర సంఖ్యక పుత్రులను, అవిన్దన్త=పొందిరి.

తాత్పర్యము: ఈ పంచహవిరుపేత మయిన చయనము ప్రకారాంతరముగ నిచట ప్రశంసింపఁబడినది. వరుఁడను ఋషి, అట్టికారుని కుమారుఁడు. కక్షీవంతుఁడను ఋషి ఉశిజుని పుత్రుఁడు. వీతహవ్యుఁడను ఋషి త్రయసుని కుమారుఁడు, త్రసదస్యుఁడు పురుకుత్సుని కుమారుఁడు. ఈ ఋషు లందఱు సంతాన కాంక్ష కలవారై సంవత్సర కాలము ఊఖ్యాగ్నిని ధరించి పంచహవిరుపేత చయనము ననుష్ఠించి ప్రత్యేకముగ ఒక్కొక్కరు సహస్రసంఖ్యక పుత్రులను పొందిరి.

7. అర్థము: యః=ఏ యజమానుఁడు, ఏవమ్=ఈ పూర్వోక్తవిధముగ, విద్వాన్=తెలిసికొనినవాఁడై, ఏతమ్ అగ్నిం చినుతే=సంవత్సరకాలము ఊఖ్యాగ్ని ధారణము చేసి పంచ హవిరుపేతమైన చయనము చేయునో, సః=ఆ యజమానుఁడు, ప్రజయా=సంతానముచేతను, పశుభిః=పశువులచేతను, ప్రథతే=ప్రసిద్ధుఁ డగుచున్నాఁడు. (కించ=మఱియు,) తే=పూర్వము చెప్పఁబడిన ఆ వరాది ఋషులు, యాం మాత్రామ్=ఏ సహస్ర పుత్రరూపమైన ఐశ్వర్య ప్రమాణమును, అగచ్ఛన్=పొందిరో, తాం మాత్రామ్=ఆ సహస్ర పుత్ర రూపమైన ఐశ్వర్య ప్రమాణమును ఆప్నోతి=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: ఈ పూర్వోక్త విధముగ తెలిసికొని యీ యగ్నిచయనము చేసిన యజమానుఁడు సంతానముచేతను, పశువులచేతను, విస్తృతుఁ డగుచున్నాఁడు. మఱియు పూర్వోక్తులయిన వరాది ఋషులు పొందిన సహస్ర పుత్ర రూపమైన ఐశ్వర్యప్రమాణమును పొందును. ఇచట చయన ఫలము చెప్పఁబడినది.

పంచమానువాకము సమాప్తము.

## అథ వఞ్చమకాణ్డే షష్ఠ ప్రపాఠకే షష్ఠోఽనువాకః ।

మూలము: [1]ప్రజాపతిరగ్ని మచినుత స క్షురవవి ర్మూత్వాఽతిష్ఠత్తం దేవా బిభ్యతో నోపాఽఽయన్తే ఛన్దోభిరాత్మానం ఛాదయిత్వోపాఽఽయన్తచ్ఛన్దసాం ఛన్దస్త్వం బ్రహ్మ వై ఛన్దాగ్ంసి బ్రహ్మణ ఏతద్రూపం యత్కృష్ణాజినం కార్ష్ణి ఉపానహావుపముఞ్చతే ఛన్దోభిరేవాఽఽత్మానం ఛాదయిత్వా ఽగ్నిముప చరత్యాత్మనోఽహిగ్ంసాయై [2]దేవనిధిర్వా ఏష ని ధీయతే యదగ్నిః (౧) అన్యే వా వై నిధిమగుప్తం విన్దన్తి న వా ప్రతి ప్ర ణానాత్యుఖామా క్రామత్యాత్మాన మేవాధిపాం కురుతే గుప్త్యా [3]అథో ఖల్వాహుర్నాఽఽక్రమ్యేతి నైర్ఋత్యుఖా యదాక్రామేన్నిర్ఋత్యా ఆత్మానమపి దధ్యాత్తస్మాన్నాఽఽక్రమ్యా పురుషశీర్ష ముపదధాతి గుప్త్యా అథో యథా బ్రూయాదేతన్మే గోపాయేతి తాదృగేవ తత్ (౨) [4]ప్రజాపతిర్వా అథర్వాఽగ్నిరేవ దధ్యఙ్ఙా థర్వణ స్తస్యేష్టకా అస్థాన్యేతగ్ం హ వావ తదృషిరభ్యనూవాచేన్ద్రో దధీచో అస్థభిరితి యదిష్ట కాభిరగ్నిం చినోతి సాత్మానమేవాగ్నిం చినుతే [5]సాత్మాఽముష్మింల్లోకే భవతి య ఏవం వేద [6]శరీరం వా ఏతదగ్నేర్యచ్చిత్యా ఆత్మా వైశ్వానరో యచ్చితే వైశ్వానరం జుహోతి శరీరమేవ సగ్ంస్కృత్య (౩) అభ్యారోహతి [7]శరీరం వా ఏతద్యజమానః సగ్ం స్కురుతే యదగ్నిం చినుతే యచ్చితే వైశ్వానరం జుహోతి శరీరమేవ సగ్ంస్కృత్యాఽఽత్మనాఽఽభ్యారోహతి తస్మా త్తస్య నావ ద్యన్తి జీవన్నేవ దేవానప్యేతి [8]వైశ్వానర్యర్చా వరీషముప దధాతీయం వా

అగ్నిర్వైశ్వానరస్తస్యైషా చితిర్యత్పురీష మగ్నిమేవ వైశ్వానరం చినుత ఏషా వా అగ్నేః ప్రియా తనూర్యద్వైశ్వానరః ప్రియామేవాస్య తనువమవ రున్ధే (౪)॥

(అగ్నిస్తత్పగ్ంస్కృత్యాగ్నేర్దశ చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే షష్ఠ ప్రపాఠకే షష్ఠోఽనువాకః॥ ౬॥

## వేదార్థదీపిక

ఉపోద్ఘాతిక: పంచమానువాకమునందు కొన్ని హోమములు, ఉత్కారణము, అభిధ్యాగము చెప్పఁబడినవి, పూర్వానువాకమునందు చెప్పఁబడిన కొన్ని విధులు లిచట అనువదించి ప్రశంసింపఁబడుచున్నవి.

1. అర్థము: ప్రజాపతిః=ప్రజాపతి, అగ్నిమ్ అచినుత=అగ్నిచయనము చేసెను. సః=ఆ యగ్ని, క్రురవిః=కత్తిఅంచు వంటి అంచు గల వజ్రముగా, భూత్వా=అయి, అతిష్ఠత్=ఉండెను. దేవాః=దేవతలు, బిభ్యతః=భయపడిన వారై, తం నోపాయన్=ఆ యగ్నిని సమీపించలేకపోయిరి. తే=ఆ దేవతలు, ఛన్దోభిః=ఛందస్సులచే, ఆత్మానమ్=స్వ శరీరమును, ఛాదయిత్వా=ఆచ్ఛాదించుకొని, ఉపాయన్=సమీపించిరి. తత్=ఆ కారణము వలన, ఛన్దసామ్=ఛందస్సులకు, ఛన్దస్త్వమ్=ఛందస్సులు అను పేరు (ఏర్పడినది). ఛన్దాంసి=ఛందస్సులు, బ్రహ్మ వై=బ్రహ్మయే. కృష్ణాజినం యత్=కృష్ణాజిన మేది కలదో, ఏతత్=ఇది, బ్రహ్మణః=బ్రహ్మయొక్క, రూపమ్=రూపము. (తస్మాత్=ఆ కారణమువలన,) కార్ష్ణీ=కృష్ణాజిన నిర్మితము అయిన, ఉపానహౌ=పాదుకలను, ఉపముఞ్చేత=అగ్నిసమీపమున విడువవలెను. (తదా=అప్పుడు, యజమానః=యజమానుఁడు,) ఛన్దోభిరేవ=ఛందస్సులచేతనే, ఆత్మానమ్=తనను, ఛాదయిత్వా=ఆచ్ఛాదింపఁజేసికొని, అగ్నిమ్=అగ్నిని, ఉపచరతి=ఉపచారము చేసినవాఁడగుచున్నాఁడు. (ఏతత్=ఇది,) ఆత్మనః=తనకు, అహింసాయై=అహింసకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: పూర్వము ప్రజాపతి అగ్నిచయనము చేసెను. ఆ యగ్ని క్రురవియై యుండెను. అప్పుడు దేవతలు భయపడినవారై ఆ యగ్నిని సమీపించలేకపోయిరి. పిమ్మట వారు ఛందస్సులచే తమ శరీరముల నాచ్ఛాదించుకొని అగ్నిని సమీపించిరి. (కనుక చితాగ్ని క్రురవివలె తీక్ష్ణముగానుండునని తెలియుచున్నది.) ఛాదయన్తీతి ఛన్దాంసి=ఆచ్ఛాదించునవి అను నర్థము కలవగుటచే ఛందస్సులకు ఛందస్సులను పేరు ఏర్పడినది. ఛందస్సులు బ్రహ్మస్వరూపములే. కృష్ణాజిన మనునది బ్రహ్మస్వరూపము. కావున అగ్ని చయనకర్త యగ్నిసమీపమున తనకు హింస కలుగకుండుటకై కృష్ణాజిన నిర్మితములైన పాదుకల నుంచవలెను. అప్పుడా చయనకర్త అగ్నిని సుఖచరింపఁగలఁడు. ఛందస్సులచేతనే స్వ శరీరము నాచ్ఛాదించుకొని యగ్ని సుఖచరించుటవలన తనకు హింస కలుగదు. "అశ్మన్మ్నూర్జమితి వరిష్ఠాతి" అను అనువాకమునందలి "కార్ష్ణీ ఉపానహావుప ముఞ్చతే" అను పాదుకల ఉపముంచన విధి ఇచట ప్రశంసింపఁబడినది.

2. అర్థము: అగ్నిః యత్=చీయమానాగ్ని యేది కలదో, ఏషః=ఈ యగ్ని, దేవనిధిః వై=దేవతలనిధిగానే, నిధీయతే=స్థాపింపఁబడుచున్నది. అన్యే వై=ఇతరులైనను, అగుప్తమ్=రక్షింపఁబడనిదైన, నిధిమ్=నిధిని, విన్దన్తి=తెలిసికొనుచున్నారు. వా=లేదా, న ప్రతిజానాతి=(తదీయ స్థాన విస్మరణముచే) తెలిసి

కొనలేకపోవుచున్నాఁడు. (అతః=ఈ కారణమువలన,) ఊఖామ్=అగ్నినుంచిన ఊఖా పాత్రమును, ఆక్రామతి=స్వపాదముచే నాక్రమించవలెను. (ఏవం కృతే సతి=ఇట్లు చేయఁబడగా, సః=ఆ యజమానుఁడు,) ఆత్మానమేవ=తననే, అధిపామ్=(అధిపమ్.) అధిక పాలకునిగా, కురుతే=చేయుచున్నాఁడు. ఏతత్=ఇది, గుప్త్యై=(నిధియొక్క) రక్షణముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: చీయమానాగ్ని దేవతలకు నిధిగా మంచఁబడుచున్నది. లోకమునందు రక్షణములేని నిధిని ఇతరులు లేదా-శత్రువులు తెలిసికొని పొందుదురు (తీసికొందురు). లేదా ఆ నిధిని ఒకప్పుడు స్థాపించియుండుటచే ఆ స్థానమును మఱచియుండుటవలన తానే యా నిధిని తెలిసికొనలేకపోవుచున్నాఁడు. కావున ఈ దోషద్వయ పరిహారమునకై అగ్నిచయనకర్త పూర్వము ఉపధానము చేయఁబడిన ఊఖను తన పాదముచే నాక్రమించవలెను. (దాఁటవలెను). అట్లు చేయుటచే యజమానుఁడు తననే నిధికి అధిక పాలకునిగాఁ జేసిన ఈ యాక్రమణము నిధిరక్షణముకొఱ కగును. "ఏషాం వా ఏతల్లోకానామ్" అనెడి అనువాకమునందు "మధ్యే పురుషశీర్ష ముపదధాతి సవీర్యత్వాయోఖాయామపిదధాతి" అను ఉభయందలి పురుషశీర్షవిధి పూర్వోత్తరపక్షములచే ప్రశంసించుటకు ముందు ఇచట పూర్వపక్షము చూపఁబడినది.

పూ. అర్థము: అథో=సిద్ధాంతపక్షమున, నాక్రమ్యా=ఊఖ ఆక్రమింపఁదగనిది, ఇతి=అని, ఆహుః ఖలు=(అభిజ్ఞులు కొందఱు) చెప్పిరి కదా!. ఊఖా=ఊఖ, నైర్ఋతీ=రాక్షస దేవతయైన నిర్ఋతికి సంబంధించినది. ఆక్రమేత్ యత్=ఆక్రమించినచో, నిర్ఋత్యై=నిర్ఋతిదేవతకై, ఆత్మానమ్=స్వ శరీరమును, అపిదధ్యాత్=సమర్పింప వలెను. తస్మాత్=ఆ కారణమువలన, న ఆక్రమ్యా=ఆక్రమింపఁ దగనిది. (యది నిధేః గుప్తిః అపేక్షితా=నిధి రక్షణ మపేక్షిత మైనచో,) గుప్త్యై=రక్షణముకొఱకు, పురుషశీర్షమ్=పురుష శిరస్సును, ఊపదధాతి=ఊఖకు పైభాగమున స్థాపించవలెను. అథో=అందువలన, మే=నాయొక్క, ఏతత్=ఈ ద్రవ్యము, గోపాయ=రక్షణముకొఱకు, ఇతి=అని, (స్వామీ=ద్రవ్యాధిపతి,) యథా బ్రూయాత్=ఏ విధముగ వలుకునో, తత్=ఆ పురుషశీర్షోపధానము, తాదృగేవ=అటువంటిదే.

సమాధానము: కొంద ఱభిజ్ఞు లీ విధముగ సిద్ధాంత పక్షమును చెప్పిరి. ఊఖ అతిక్రమింపఁదగనిది. అది రాక్షస దేవతయైన నిర్ఋతికి సంబంధించినది. అట్టి ఊఖను అతిక్రమించినచో స్వ శరీరమును ఆ నిర్ఋతికి సమర్పించవలసి యుండును. ఆ కారణమువలన ఊఖ అతిక్రమింపరానిది. నిధిరక్షణము అవసరమనినచో, రక్షణమునకై ఊఖకు పైభాగమున పురుష శీర్షమును స్థాపించవలెను. ఇట్లు స్థాపించినచో 'లోకమునందు ఒక నిధి యొక్క యజమానుఁడు ఒక పురుషుని తన నిధి సమీపమున రక్షకునిగా నియమించి, 'ఈ నిధి నాది, రక్షణము చేయుము' అని చెప్పుట ఎటువంటిదో, ఊఖపైని పురుష శిరమును స్థాపించుట యట్టిదే. ఇది సిద్ధాంత పక్షము.

4. అర్థము: ప్రజావతిః వై=ప్రజాపతియే, అథర్వా=అథర్వుఁడను ఋషి. అగ్నిః ఏవ=అగ్నియే, అథర్వణః=అథర్వుని కుమారుఁడైన, దధ్యఙ్=దధ్యఙ్ అను నతఁడు. తస్య=ఆ అగ్నియొక్క, ఇష్టకాః=ఇష్టకలు, అస్థాని=(దధీచి అస్థికలవంటి) అస్థికలు. ఏతం హ వావ=ఈ సర్వవిషయము నుద్దేశించియే, కశ్చిత్ ఋషిః=ఒకానొక మంత్రము, "ఇన్ద్రో దధీచో అస్థభిః" ఇతి="ఇంద్రో దధీచో అస్థభిః" అని, అభి అను ఉవాచ=అనువదించెను. ఇష్టకాభిః=ఇష్టకలచే, అగ్నిమ్=అగ్నిని, చినోతి యత్=చయనము చేయుచున్నచో, అగ్నిమ్=అగ్నిని, సాత్మానమేవ=శరీర సహితునిగానే, చినుతే=చయనము చేయుచున్నవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: దధీచి యమవానియొక్క యెముకలు ఒకానొక శత్రువును సంహరించుటకై ఆయుధములుగా నుపయోగింపఁబడినవి. ఆ విషయ మిచట ఒక రూపకముగా పరికల్పన చేయఁబడినది. ప్రజావతి అథర్వుఁడు. ఆ అథర్వుని కుమారుఁడైన దధ్యఙ్ అను నతఁడు అగ్ని. అగ్ని దగ్గఱ ఉపధానము చేయఁబడిన యిష్టకలు దధీచి అస్థికలవంటివి. ఈ విషయమును "ఇన్ద్రో దధీచో అస్థభిః" అను మంత్రము చెప్పినది. ఇది మంత్రము యొక్క ప్రతీకము మాత్రమే. "ఇన్ద్రో దధీచో అస్థభిః। వృత్రాణ్యప్రతిష్కృతః। జఘాన నవతీర్నవ" ఇది

సంపూర్ణ మంత్రము. దధీచియొక్క యెముకలచే నింద్రుఁడు వృత్రాసురుని సంహరించెనని యీ మంత్రము యొక్క యర్థము. కావున ఇష్టకలచే అగ్నిని చయనము చేసినచో అతఁడగ్నిని సశరీరునిగానే చయనము చేసినవాఁడగును.

5. అర్థము: యఃఁ=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ పూర్వోక్తవిధముగ, వేద=తెలిసికొనెనో, సఃఁ=అతఁడు, సాత్మా=సశరీరుఁడుగా, అముష్మిన్ లోకే=స్వర్గలోకమునందు, భవతి=ఉంటున్నాఁడు.

తాత్పర్యము: ఈ పూర్వోక్త విధమును తెలిసికొనిన పురుషుఁడు శరీర సహితుఁడుగా స్వర్గలోకమునం దుండును. ఇచట వేదనము ప్రశంసింపఁబడినది.

6. అర్థము: చిత్యఃఁ యత్=చితినిష్పాద్యమైన అగ్ని యేది కలదో, ఏతత్=ఇది, అగ్నేఃఁ=అగ్నిదేవునియొక్క, శరీరం వై=శరీర మే. వైశ్వానరఃఁ=వైశ్వానరాగ్ని, ఆత్మా=ఆ శరీరమునందలి జీవాత్మ. చితే=చితాగ్నియందు, వైశ్వానరమ్=వైశ్వానరాగ్ని దేవతాక పురోడాశమును, జుహోతి యత్=హోమము చేయుచో, (సఃఁ=ఆ హోమము చేసిన యజమానుఁడు,) శరీరమేవ=శరీరమునే, సంస్కృత్య=సంస్కరించి, (పశ్చాత్=పిమ్మట,) అభ్యారోహతి=జీవాత్మగా ప్రవేశించినవాఁడు (ఆరూఢుఁడు) అగుచున్నాఁడు.

తాత్పర్యము: చితినిష్పాద్యమైన యగ్ని అగ్నిదేవునియొక్క శరీరము. వైశ్వానరాగ్ని ఆ యగ్నిదేవునియొక్క జీవాత్మ. చితాగ్నియందు వైశ్వానర దేవతాకమైన పురోడాశమును హోమము చేసినచో, ఆ హోమము చేసిన యజమానుఁడు స్వ శరీరమునే సంస్కరించుకొని, అగ్నిదేవునియందు జీవాత్మగా వారూఢుఁడగును (జీవాత్మగా ప్రవేశించును). "ప్రాచీమను ప్రదిశం ప్రేహి విద్వానిత్యాహ" అను నమువాకమునందు "ద్వాదశకపాలో వైశ్వానరో భవతి"-వైశ్వానరదేవతాకము, ద్వాదశకపాల సంస్కృతమునైన పురోడాశము ఉండవలెను అను వైశ్వానర పురోడాశవిధి యిచట ప్రశంసింపఁబడినది.

7. అర్థము: యజమానఃఁ=యజమానుఁడు, అగ్నిం చినుతే యత్=అగ్నిని చయనము చేయుచుండుట యేది కలదో, (తేన=దానిచేత,) ఏతత్ శరీరం వై=తన శరీరమునే, సంస్కురుతే=సంస్కరించుకొనుచున్నాఁడు. చితే=చితమైన యగ్నియందు, వైశ్వానరం జుహోతి యత్=వైశ్వానర దేవతాకమైన పురోడాశమును హోమము చేయుచుండుట యేది కలదో, (తేన=దానిచేత,) శరీరమేవ సంస్కృత్య=స్వశరీరమునే సంస్కరించి, (తస్మిన్=ఆ శరీరమునందు,) ఆత్మనా=జీవాత్మ రూపముతో, అభ్యారోహతి=ఆరూఢుఁడగుచున్నాఁడు. తస్మాత్=ఆ కారణమువలన, తస్య నావద్యతి=ఆ జీవాత్మ స్థానీయమైన పురోడాశముయొక్క అవదానము చేయరాదు. (తదకరణే=ఆ అవదానము చేయఁబడని దగుచుండఁగా,) జీవన్నేవ=స్వయముగ జీవించుచునే (ప్రాణముతోడనే), దేవాన్ అప్యేతి=దేవతలను పొందుచున్నాఁడు.

తాత్పర్యము: యజమానుఁడగ్నిచయనము చేయుటచే స్వ శరీరమును సంస్కరించుకొనినవాఁడగును. చితాగ్నియందు వైశ్వానర దేవతాక పురోడాశమును హోమము చేయుటచే స్వ శరీరమునే సంస్కరించుకొని జీవాత్మరూపమున ఆ శరీరమునందు ప్రవేశించినవాఁడగును. అందువలన ఆ జీవాత్మ స్థానీయమైన పురోడాశముయొక్క అవదానము చేయరాదు. అవదానము చేయనిచో ఆ యజమానుఁడు ప్రాణసహితుఁడుగానే దేవతలను పొందును. చోదక ప్రాప్తమైన వైశ్వానర పురోడాశముయొక్క యవదానము సహేతుకముగ నిచట నిషేధింపఁబడినది.

8. అర్థము: వైశ్వానర్యా=వైశ్వానరాగ్ని సంబంధినియైన, ఋచా=ఋక్కుచేత, పురీషమ్=భూమి స్వరూప వైశ్వానరాగ్నిని, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. ఇయం వై=ఈ భూమియే, వైశ్వానరఃఁ అగ్నిఃఁ=వైశ్వానరాగ్ని. పురీషం యత్=పురీష మనునది యేది కలదో, తస్య=దానికి, ఏషా=ఈ భూమి, చితిఃఁ=చితిస్వరూపము.

(పురీషోపధానేన=పురీషమును ఉపధానము చేయుటచే, వైశ్వానరమ్ అగ్నిమేవ=వైశ్వానరాగ్నినే, చిమతే= చయనము చేసినవాఁ డగుచున్నాఁడు, వైశ్వానరః యత్=వైశ్వానరాగ్ని యేది కదో, ఏషా వై= ఇదియే, అగ్నేః=అగ్నిదేవునకు, ప్రియా తనూః=ఇష్టమైన శరీరము. (వైశ్వానర మంత్రేణ=వైశ్వానర మంత్రముచే, ఉపధానే నతి=ఉపధానము చేయఁబడిన దగుచుండఁగా,) అస్య=ఈ యగ్నియొక్క, ప్రియాం తనువమేవ=ప్రియమైన శరీరమునే, అవరున్ధే=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: "పృష్టో దివీ"త్యాది మంత్ర ప్రతిపాద్యమైన వైశ్వానరాగ్ని భూమి స్వరూపమే. పురీషము చితిస్వరూపము. కనుక పురీషోపధానముచేత యజమానుఁడు భూమిరూప వైశ్వానరాగ్నినే చయనము చేసినవాఁ డగును. మఱియు వైశ్వానరశబ్ద ప్రతిపాద్యము, సర్వపురుష హితకారియునగు విగ్రహమే అగ్నికి ప్రియమైన శరీరము. కనుక యజమానుఁడు వైశ్వానర మంత్రముచే నుపధానము చేయఁగా, అగ్నియొక్క ప్రియ మైన శరీరమునే పొందును. "యావతీ వై పృథివీ' అను ననువాకమునందలి "పురీషేణాభ్యూ హతి" అను మంత్రముచే విహితమైనదాని విషయమున "పృష్టో దివి" అనెడి అన్యస్థలమున విహితమైన ఋక్కు ఇచట వినియోగింపఁబడినది.

షష్ఠానువాకము సమాప్తము.

## అథ వఙ్చమకాణ్డే షష్ఠ ప్రపాఠకే సప్తమోఽనువాకః।

మూలము: [1]అగ్నేర్వై దీక్షయా దేవా విరాజమాప్నువ [2]న్త్రిరో రాత్రీర్దీక్షితః స్యాత్త్రిపదా విరాడ్విరాజ మాప్నోతి షడ్రాత్రీర్దీక్షితః స్యాత్షడ్వా ఋతవః సంవత్సరః సంవత్సరో విరాడ్విరాజ మాప్నోతి దశ రాత్రీర్దీక్షితః స్యాద్దశాక్షరా విరాడ్విరాజ మాప్నోతి ద్వాదశ రాత్రీర్దీక్షితః స్యాద్ద్వాదశ మాసాః సంవత్సరః సంవత్సరో విరాడ్విరాజ మాప్నోతి త్రయోదశ రాత్రీర్దీక్షితః స్యాత్త్రయోదశ (౧) మాసాః సంవత్సరః సంవత్సరో విరాడ్విరాజ మాప్నోతి పఞ్చదశ రాత్రీర్దీక్షితః స్యాత్పఞ్చదశ వా అర్ధమాసస్య రాత్రయోఽర్ధమాసశః సంవత్సర ఆప్యతే సంవత్సరో విరాడ్విరాజ మాప్నోతి సప్తదశ రాత్రీర్దీక్షితః స్యాద్ద్వాదశ మాసాః పఞ్చర్తవః స సంవత్సరః సంవత్సరో విరాడ్విరాజ మాప్నోతి చతుర్వింశతిగ్ం రాత్రీర్దీక్షితః స్యాచ్చతుర్వింశతి రర్ధ మాసాః సంవత్సరః సంపత్సరో విరాడ్విరాజ మాప్నోతి త్రింశతగ్ం రాత్రీర్దీక్షితః స్యాత్ (౨) త్రింశదక్షరా విరాడ్విరాజ మాప్నోతి మాసం దీక్షితః స్యాద్యో మాసః స సంవత్సరః సంవత్సరో విరాడ్విరాజ మాప్నోతి చతురో మాసో దీక్షితః స్యాచ్చతురో వా ఏతం మాసో వసవోఽబిభరుస్తే పృథివీమాజయ న్గాయత్రీం ఛన్దోఽష్టా రుద్రాస్తేఽన్తరిక్షమాజయన్త్రిష్టుభం ఛన్దో ద్వాదశాఽదిత్యాస్తే దివమాజయన్జగతీం ఛన్దస్తతో వై తే వ్యావృత మగచ్ఛన్భైశ్చిష్ఠ్యం దేవానాం [3]తస్మాద్ద్వాదశ మాసో భృత్వాఽగ్నిం చినీ్వత ద్వాదశ మాసాః సంవత్సరః సంవత్స

రోఽగ్నిశ్చిత్య స్తస్యాహోరాత్రాణిష్టకా ఆప్తేష్టకమేనం చినుతేఽథో వ్యావృతమేవ గచ్ఛతి

శై9ష్ణ్యగ్ం సమానానామ్ (౭) ॥

(స్యాత్త్రయోదశ త్రిగ్ంశతగ్ం రాత్రీర్దీక్షితః స్యాద్వై తేఽష్టావిగ్ంశతిశ్చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం వళ్చమాష్టకే షష్ఠ ప్రపాఠకే సప్తమోఽనువాకః ॥ ౭ ॥

## వేదార్థదీపిక

**అవతారిక:** షష్ఠానువాకమువందు తత్తద్విధ్యమవాద పూర్వకముగ ప్రశంసలు చేయఁబడినవి. ఈ నప్తమానువాకమునందు దీక్ష నపలంబింతుటలోఁగల వికల్ప పక్షములు చెప్పఁబడుచున్నవి.

1. **అర్థము:** దేవాఃఁదేవతలు, అగ్నేఃఁచీయమానాగ్నియొక్క, దీక్షయా వైఁదీక్షచేతనే, విరాజమ్ఁవిశిష్టమైన రాజ్యమును, ఆప్నువన్ఁపొందిరి.

**తాత్పర్యము:** ముండనము, మౌనము మున్నగు నియమములను స్వీకరించుట దీక్ష యనఁబడును. పూర్వము దేవతలు చీయమానాగ్ని సంబంధమైన దీక్షను వహించి, ఆ దీక్షచేత స్వారాజ్యమును పొందిరి. ఇచట 'విరాట్' అను శబ్దమునకు ప్రశస్తమైన ఛందోవిశేష మర్థము. దానివలన ఉపలక్షణచేత 'విశిష్ట రాజ్యము' అను నర్థము చెప్పఁబడివది. అనఁగా విరాట్శబ్దమునకు వాచ్యార్థము ప్రశస్త ఛందోవిశేష మైనను, ఉపలక్షణచే 'విశిష్ట రాజ్యము' అను నర్థము చెప్పఁబడినది. దీక్షావికల్పములను విధించుటకు ముందు ఇచట దీక్షా ప్రశంస చేయఁబడినది.

2. **అర్థము:** (అగ్నిచిత్ఁఅగ్నిచయనకర్త,) త్రిస్రఃరాత్రీఃఁమూఁడు రాత్రులను, దీక్షితఃఁదీక్షను వహించినవాఁడు, స్యాత్ఁకావలెను. విరాట్ఁవిరాట్ఛందస్సు, త్రివదాఁమూఁడు పాదములు కలది. (అతఃఁఈ కారణము వలన, అయమ్ఁఈ దీక్షితుఁడు,) విరాజమ్ఁఁవిశిష్టమయిన రాజ్యమును, ఆప్నోతిఁపొందుచున్నాఁడు. (అథవాఁలేదా,) షట్ రాత్రీఃఁఆఱు రాత్రులను, దీక్షితఃస్యాత్ఁదీక్షను వహించివవాడు కావలెను. ఋతవఃఁఋతువులు, షట్ వైఁఆఱే, సంవత్సరఃఁసంవత్సరము. సంవత్సరఃఁసంవత్సరము, విరాట్ఁవిరాట్స్వరూపము. (తత్ఁఆ కారణమువలన, అయమ్ఁఈ దీక్షితుఁడు,) విరాజమ్ఁవిశిష్ట రాజ్యమును, ఆప్నోతిఁపొందుచున్నాఁడు. దశ రాత్రీఃఁపది రాత్రులను, దీక్షితఃస్యాత్ఁదీక్షను వహించినవాడు కావలెను. విరాట్ఁవిరాట్ఛందస్సు, దశాక్షరాఁ(ఒక్కొక్క పాదమునందు) వదేసి యక్షరములు కలది. (తత్ఁఆ కారణమువలన, అయమ్ఁఈ దీక్షితుఁడు,) విరాజమ్ఁవిశిష్ట రాజ్యమును, ఆప్నోతిఁపొందుచున్నాఁడు. అథవాఁలేదా,) ద్వాదశ రాత్రీఃఁపండ్రెండు రాత్రులను, దీక్షితఃస్యాత్ఁదీక్షితుఁడు కావలెను. ద్వాదశ మాసాఃఁపండ్రెండు మాసములు, సంవత్సరఃఁసంవత్సరము. సంవత్సరఃఁసంవత్సరము, విరాట్ఁవిరాట్స్వరూపము. (అతఃఁఈ కారణమువలన, అయమ్ఁఈ దీక్షితుఁడు,) విరాజమ్ఁవిశిష్ట రాజ్యమును, ఆప్నోతిఁపొందుచున్నాఁడు. (అథవాఁలేదా,) త్రయోదశ రాత్రీఃఁపదుమూఁడు రాత్రులను, దీక్షితఃస్యాత్ఁదీక్షితుఁడు కావలెను. త్రయోదశ మాసాఃఁపదుమూఁడు మాసములు, సంవత్సరఃఁసంవత్సరము. సంవత్సరఃఁ

సంవత్సరము, విరాట్=విరాట్స్వరూపము. (అతఃఇందువలన, అయమ్=ఈ దీక్షితుఁడు,) విరాజమ్=విశిష్ట రాజ్యమును, ఆప్నోతి=పొందుచున్నాఁడు.

(అథవా=లేదా,) పఞ్చదశ రాత్రీఃపదునైదు రాత్రులను, దీక్షితఃస్యాత్=దీక్షితుఁడు కావలెను. అర్ధ మాసస్య=అర్ధమాసముయొక్క. రాత్రయఃరాత్రులు, పఞ్చదశ వై=పదునైదే. అర్ధమాసఃఅర్ధమాస ముల క్రమమున, సంవత్సరఃసంవత్సరము, ఆప్యతే=పొందఁబడుచున్నది. సంవత్సరఃసంవత్సరము, విరాట్=విరాట్స్వరూపము. (అతఃఈ కారణమువలన, అయమ్=ఈ దీక్షితుఁడు,) విరాజమ్=విశిష్ట రాజ్య మును, ఆప్నోతి=పొందుచున్నాఁడు. సప్తదశ రాత్రీఃపదునేడు రాత్రులను, దీక్షితఃస్యాత్=దీక్షితుఁడు కావలెను. ద్వాదశ మాస్యాఃపఞ్చ ఋతవఃవండ్రెండు మాసములు, అయిదు ఋతువులు, సంవత్సరఃఒక సంవత్సరము, సంవత్సరఃసంవత్సరము, విరాట్=విరాట్స్వరూపము. (అతఃఇందువలన, అయమ్=ఈ దీక్షితుఁడు.) విరాజమ్=విశిష్ట రాజ్యమును, ఆప్నోతి=పొందుచున్నాఁడు. చతుర్వింశతిఃరాత్రీఃఇరువది నాలుగు రాత్రులను, దీక్షితఃస్యాత్=దీక్షితుఁడు కావలెను. చతుర్వింశతిఃఅర్ధమాసాఃఇరువదినాలుగు అర్ధ మాసములు, సంవత్సరఃసంవత్సరము. సంవత్సరఃసంవత్సరము, విరాట్=విరాట్స్వరూపము (అతఃఈ కారణమువలన, అయమ్=ఈ దీక్షితుఁడు) విరాజమ్=విశిష్ట రాజ్యమును, ఆప్నోతి=పొందుచున్నాఁడు. త్రింశతం రాత్రీఃముప్పది రాత్రులను, దీక్షితఃస్యాత్=దీక్షితుఁడు కావలెను. విరాట్=విరాట్ఛందస్సు, త్రింశదక్షరా=ముప్పది అక్షరములు కలది. (అతఃఈ కారణమువలన, అయమ్=ఈ దీక్షితుఁడు,) విరాజమ్=విశిష్ట రాజ్యమును, ఆప్నోతి=పొందుచున్నాఁడు.

(అథవా=లేదా,) మాసమ్=మాసము కాలము, దీక్షితఃస్యాత్=దీక్షితుఁడు కావలెను. యఃమాసఃఏది మాసమో, సఃఅది, సంవత్సరఃసంవత్సరము. సంవత్సరఃసంవత్సరము, విరాట్=విరాట్స్వరూపము. (అతఃఇందువలన, అయమ్=ఈ దీక్షితుఁడు,) విరాజమ్=విశిష్ట రాజ్యమును, ఆప్నోతి=పొందుచున్నాఁడు. అథవా=లేదా, చతురఃమాసఃనాలుగు మాసములను, దీక్షితఃస్యాత్=దీక్షితుఁడు కావలెను. వసవఃవసుదేవతలు, ఏతమ్=ఈ ఉఖ్యాగ్నిని, చతురఃమాసాఃవై=నాలుగు మాసములే, అబిభరుఃభరించిరి. తే=ఆ వసువులు, పృథివీమ్=భూ(మిని)లోకమును, గాయత్రీం ఛన్దఃగాయత్రి చ్ఛందోదేవతను, ఆజయన్=స్వాధీనపఱచుకొనిరి. రుద్రాఃరుద్ర దేవతలు, అష్టౌ=ఎనిమిది మాసములు, ఏతమ్=ఈ ఉఖ్యా గ్నిని, అబిభరుఃభరించిరి. తే=ఆ రుద్రులు, అన్తరిక్షమ్=అంతరిక్ష లోకమును, త్రిష్టుభం ఛన్దఃత్రిష్టుప్ ఛందోదేవతను, ఆజయన్=స్వాధీనపఱచుకొనిరి. ఆదిత్యాఃఆదిత్యులు, ద్వాదశ=వండ్రెండు మాస ములు, ఏతమ్=ఈ యుఖ్యాగ్నిని, అబిభరుఃభరించిరి. తే=ఆ యాదిత్యులు, దివమ్=ద్యులోకమును, జగతీం ఛన్దఃజగతీ చ్ఛందోదేవతను, ఆజయన్=స్వాధీనపఱచుకొనిరి. తతఃవై=అందువలననే, (సంవ త్సర షడ్ఢము శ్రేష్ఠ మగుటవలననే) తే=ఆ యాదిత్యులు, వ్యావృతమ్=ఇతరులకంటె వ్యావృత్తిని, దేవా నామ్=దేవతలలో, శ్రైష్ఠ్యమ్=శ్రేష్ఠత్వమును, అగచ్ఛన్=పొందిరి.

తాత్పర్యము: త్రిరాత్ర, షడ్రాత్ర, దశరాత్ర, ద్వాదశరాత్ర, త్రయోదశరాత్ర, పఞ్చదశరాత్ర, సప్తదశరాత్ర, చతుర్వింశతిరాత్ర, త్రింశద్రాత్ర, మాస, చతుర్మాసాష్టమాస, ద్వాదశమాస రూపము అయిన వదుమూఁడు పక్ష ములు దీక్షా పూర్వకముగ ఉఖ్యాగ్నిధారణ విషయమున వికల్పింపఁబడినవి. ఏ పక్షము ననుసరించి యుఖ్యాగ్నిధారణము చేసినను యజమానుఁడు విశిష్ట రాజ్యమును పొందునని చెప్పఁబడినది. త్రిరాత్ర దీక్షా యందు త్రిరాత్ర వదములో త్రిశబ్ద మున్నది. విరాట్ ఛందస్సునకు మూఁడు పాదములు కలవు. ఈ రెండింటియందు త్రిత్వ సంఖ్య కలదు. విరాట్ శబ్దము ఉపలక్షణచే విశిష్ట రాజ్య మను నర్థమును చెప్పుచున్నది. కనుక త్రిరాత్ర దీక్షోపేతుఁడై న యగ్నిచయనకర్త త్రిత్వసంఖ్యా సామ్యముచే విశిష్ట రాజ్య మును పొందునని భావము. షడ్రాత్ర దీక్ష వహించి ఉఖ్యాగ్నిని ధరించిన యజమానుఁడు విశిష్ట రాజ్య ముమ పొందునని చెప్పఁబడినది.

ఎట్లనఁగా— ఋతువు లాఱు. అవి సంవత్సరావయవము లగుటచే ఒక సంవత్సర మగును. అనఁగా ముప్పదియాఱు పదుల దినములచే సంవత్సర మేర్పడుచున్నది. ఈ ముప్పదియాఱు పదులలో దశసంఖ్య ఉన్నది. విరాట్ఛందస్సులోని ఒక్కొక్క పాదమునకు పదేసి యక్షరము లున్నవి. ఈ విధముగ సంవత్సరములోను, విరాట్ఛందస్సులోను దశసంఖ్య ఉండుటవలన దశసంఖ్యా సామ్యముచే సంవత్సరము మూలమున విశిష్టరాజ్యప్రాప్తి కలుగుచున్నదని భావము.

ద్వాదశరాత్ర దీక్షా విషయమున ద్వాదశ రాత్రులలో ద్వాదశ పదము కలదు. ద్వాదశ మాసములు ఒక సంవత్సరము కనుక, సంవత్సరావయవములైన ద్వాదశ మాసములలో ద్వాదశ పదము కలదు. ఈ ద్వాదశ సంఖ్యా సామ్యముచే విరాడాత్మక సంవత్సరము ద్వారా విశిష్ట రాజ్యప్రాప్తి కలుగుచున్నది. త్రయోదశరాత్రి పదములో త్రయోదశ పద మున్నది. అధికమాసముతో కలసి త్రయోదశమాసములు ఒక సంవత్సర మగును. కావున, సంవత్సరావయవములైన త్రయోదశ మాసములలో త్రయోదశ పద మున్నది. సంవత్సరము విరాట్స్వరూపము కావున విశిష్ట రాజ్యప్రాప్తి చెప్పఁబడినది. సౌరమానమున ద్వాదశమాసములే సంవత్సరమైనను చాంద్రమానమున అధికమాసముతో కలిసి త్రయోదశమాసములు సంవత్సరము.

పంచదశరాత్ర దీక్షా విషయమున, పంచదశ పదములో దశ పదము కలదు. సంవత్సరము ముప్పదియాఱు దశకములు దినములు కలదగుటచే అందును దశపదము కలదు. దశపద సాదృశ్యముచే సంవత్సరము మూలమున విశిష్ట రాజ్యప్రాప్తి కలుగుచున్నది. 'సప్తదశరాత్ర' దీక్షా విషయమున ద్వాదశ మాసములు ఒక సంవత్సరము. హేమంత శిశిరర్తువు లొకటి యను పక్షమున అయిదు ఋతువులు ఒక సంవత్సరము. పండ్రెండును అయిదుతో కలిపినచో సప్తదశ యగును. ఈ విధముగా సంవత్సరము ద్వారా విశిష్ట రాజ్యప్రాప్తి కలుగుచున్నది. చతుర్వింశతి రాత్ర దీక్షా విషయమున ఇరువదినాలుగు అర్ధమాసము లొక సంవత్సరము. కావున సంవత్సరము ద్వారా విశిష్ట రాజ్యప్రాప్తి కలుగుచున్నది. ముప్పది రాత్రుల దీక్షా విషయమున— విరాట్ ఛందస్సునకు ముప్పది యక్షరములు కలవు. దీక్షారాత్రులు ముప్పదియే. త్రింశత్వ సామ్యముచే విరాట్ ఛందస్సు మూలమున విశిష్ట రాజ్యప్రాప్తి కలుగుచున్నది.

మాస దీక్షా విషయమున ద్వాదశ మాసము లొక సంవత్సరము. మాసపద సామ్యముచే సంవత్సరము ద్వారా విశిష్ట రాజ్యప్రాప్తి కలుగుచున్నది. వసుదేవతలు నాలుగు మాసములు దీక్ష వహించి ఉఖ్యాగ్నిని భరించి పృథివిని, గాయత్రీ ఛందోదేవతను వశపఱచుకొనిరి. రుద్రు లెనిమిది మాసములు దీక్ష వహించి ఉఖ్యాగ్నిని భరించి అంతరిక్ష లోకమును, త్రిష్టుప్ ఛందోదేవతను వశపఱచుకొనిరి. ఆదిత్య దేవతలు ద్వాదశ మాసములు దీక్ష వహించి ఉఖ్యాగ్నిని భరించి ద్యులోకమును, జగతీ ఛందోదేవతను వశపఱచుకొనిరి. ఈ త్రయోదశ పక్షములలో సంవత్సర దీక్షా పక్షము ప్రశస్త మగుటచే ఆదిత్య లితరులకంటె వ్యాప్తులై దేవతలలో శ్రేష్ఠులుగా పరిగణింపఁబడిరి. (దీక్ష వహించినది పండ్రెండు మాసములు. అనఁగా నొక సంవత్సరము. ఆదిత్యులు ద్వాదశ సంఖ్యాకులు. ఈ సంవత్సర దీక్షచే ముల్లోకములలో శ్రేష్ఠమైన ద్యులోకమును పొందుటచేత వారు శ్రేష్ఠు లైరి.

3. అర్థము: తస్మాత్=ఆ కారణమువలన, ద్వాదశ మాసాఃసంవత్సరః=పండ్రెండు మాసములు, అగ్నిమ్=ఉఖ్యాగ్నిని, భృత్వా=భరించి, అగ్నిం చిన్వీత=అగ్నిచయనము చేయవలెను. ద్వాదశమాసాఃసంవత్సరః=పండ్రెండు మాసములు, సంవత్సరఃఒక సంవత్సరము. చిత్యఃఅగ్నిఃచిత్యాగ్ని, సంవత్సరఃసంవత్సరము భరింపఁబడుటచే, సంవత్సరాత్మకము. తస్యఆ సంవత్సరాత్మకమైన యగ్నికి, ఇష్టకాఃఇష్టకలు, అహోరాత్రాణిఅహోరాత్రములు. ఆప్తేష్టకమ్ ఏనమ్=సంవత్సర ధారణముచే సంపూర్ణముగ ప్రాప్తములైన యిష్టకలు కల ఈ యగ్నిని, చినుతేచయనము చేసినవాఁడగుచున్నాఁడు. అథోమఱియు, (అయమ్=సంవత్సరకాలము ఉఖ్యాగ్నిని భరించి యగ్నిని చయనము చేసిన ఈ యజమానుఁడు,) వ్యావృతమేవఇతరులయిన అగ్ని చిత్తులకంటె భిన్నముగనే, సమానానామ్=సాటివారిలో, శ్రైష్ఠ్యమ్=శ్రేష్ఠత్వమును, గచ్ఛతిపొందుచున్నాఁడు.

తాత్పర్యము: సంవత్సర పక్షము శ్రేష్ఠమగుటవలన అగ్నిని ఉపాసన చేయునప్పుడు యజమానుఁడు పండ్రెండు మాసములు నిరంతరము ఉఖ్యాగ్నిని భరించి అగ్నిని చయనము చేయవలెను. పండ్రెండు మాసము లొక సంవత్సరము కనుకను, ఉఖ్యాగ్ని సంవత్సర కాలము భరింపఁబడిన దగుటచేతను, అగ్ని సంవత్సరాత్మక మగుచున్నాఁడు. సంవత్సరాత్మకాగ్నియొక్క యిష్టకలే అహోరాత్రములు. అప్పు డీ యజమానుఁడు సంవత్సర ధారణముచే సంపూర్ణముగ ప్రాప్తములైన యిష్టకలు గల అగ్నిని చయనము చేసినవాఁ డగుచున్నాఁడు. మఱియు నీ యజమానుఁడు ఇతరులయిన అగ్నిచిత్తులకంటె వ్యావృత్తు డగుచు సాటివారిలో శ్రేష్ఠుఁ డగుచున్నాఁడు.

సప్తమానువాకము సమాప్తము

అథ పఞ్చమకాణ్డే షష్ఠ ప్రపాఠకేఽష్టమోఽనువాకః ।

మూలము: [1]సువర్గాయ వా ఏష లోకాయ చీయతే యదగ్నిస్తం యన్నాన్వారోహే త్సువర్గాల్లోకా ద్యజ్ఞో మానో హిసీత వృథివీమాఽక్రమిషం ప్రాణో మా మా హాసీదన్తరిక్ష మాఽక్రమిషం ప్రజా మా మా హాసీద్దివ మాఽక్రమిషగ్ం సువరగన్మేత్యాహైష వా అగ్నేరన్వారోహ స్తేనైవైన మన్వారోహతి సువర్గస్య లోకస్య సమష్ట్యై [2]యత్పక్షసంమితాం మినుయాత్ (౧) కనీయాగ్ం సం యజ్ఞక్రతు ముపేయా త్పాపీయస్యస్యాఽఽత్మనః ప్రజా స్యాద్వేదిసంమితాం మినోతి జ్యాయాగ్ంసమేవ యజ్ఞక్రతు ముపైతి నాస్యాఽఽత్మనః పాపీయసీ ప్రజా భవతి [3]సాహస్రం చినీ్వత ప్రథమం చిన్వానః సహస్రసమ్మితో వా అయం లోక ఇమమేవ లోకమభి జయతి ద్విసాహస్రం చినీ్వత ద్వితీయం చిన్వానో ద్విసాహస్రం వా అన్తరిక్ష మన్తరిక్ష మేవాభి జయతి త్రిసాహస్రం చినీ్వత తృతీయం చిన్వానః (౨)త్రిసాహస్రో వా అసౌ లోకోఽముమేవ లోకమభి జయతి [4]జానుదఘ్నం చినీ్వత ప్రథమం చిన్వానో గాయత్రియైవేమం లోకమభ్యా రోహతి నాభిదఘ్నం చినీ్వత ద్వితీయం చిన్వాన స్త్రిష్టుభైవాన్తరిక్ష మభ్యారోహతి గ్రీవదఘ్నం చినీ్వత తృతీయం చిన్వానో జగత్యైవాముం లోక మభ్యారోహతి [5]నాగ్నిం చిత్వా రామా ముపేయా దయోనా రేతో ధాస్యామితి న ద్వితీయం చిత్వాఽన్యస్య స్త్రియమ్ (౩) ఉపే యాన్న తృతీయం చిత్వా కాం చనోపేయాద్రేతో వా ఏతన్ని ధత్తే యదగ్నిం చినుతే

యదుపేయా ద్రేతసా వ్యృద్ధ్యేతాథో ఖల్వాహు రవ్రజస్యం తదన్నోపేయాదితి యద్రేతః సిచా వుపదధాతి తే ఏవ యజమానస్య రేతో బిభృతస్తస్మా దుపేయా ద్రేతసోఽస్కన్దాయ త్రీణి వావ రేతాగ్ంసి పితా పుత్రః పౌత్రః (౪)యద్ద్వే రేతఃసిచా వుపదధ్యాద్రేతోఽస్య విచ్ఛిన్ద్యాత్త్రిన ఉప దధాతి రేతసః సంతత్యా ఇయం వావ ప్రథమా రేతఃసిగ్వాగ్వా ఇయం తస్మాత్పశ్యన్తీమాం పశ్యన్తి వాచం వదన్తి మన్తరిక్షం ద్వితీయా ప్రాణో వా అన్తరిక్షం తస్మా న్నాన్తరిక్షం పశ్యన్తి న ప్రాణమసౌ తృతీయా చక్షుర్వా అసౌ తస్మాత్పశ్యన్త్యముాం పశ్యన్తి చక్షు ర్యజుషేమాం చ (౫)అముాం చోప దధాతి మనసా మధ్యమామేషాం లోకానాం క్లుప్త్యా అథో ప్రాణానా మిష్టో యజ్ఞో భృగుభిరాశీర్దా వసుభిస్తస్య త ఇష్టస్య వీతస్య ద్రవిణేహ భక్షియే త్యాహ స్తుతశస్త్రే ఏవైతేన దుహే పితా మాతరిశ్వాఽచ్ఛిద్రా పదా ధా అచ్ఛిద్రా ఉశిజః వదాఽను తక్షుః నోమో విశ్వవిన్మేతా నేషద్బృహస్పతి రుకామదాని శగ్ంసిష దిత్యాహై తద్వా అగ్నేరుర్థం తేనైవైనమను శగ్ంసతి (౬) ॥

(మినుయా త్తృతీయం చిన్వానః స్త్రియం పౌత్రశ్చ వై సప్త చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం వచ్చమాష్టకే షష్ఠ ప్రపాఠకేఽష్టమోఽనువాకః ॥ ౮ ॥

## వేదార్థదీపిక

అవతారికః నవమానువాకమునందు దీక్షాకాల వికల్పములు చెప్పఁబడినవి. ఈ యష్టమానువాకమునందు ఆన్వారోహణాదికము చెప్పఁబడుచున్నది.

1. అర్థము: అగ్నిః యత్–ఏ చీయమానాగ్ని కలఁడో, ఏషః–ఈ యగ్ని, సువర్గాయ లోకాయ–స్వర్గలోకముకొఱకు చీయతే వై–చయనము చేయఁబడుచున్నాఁడు కదా: తమ్–ఆ యగ్నిని, న అన్వారోహేత్ యత్–అన్వారోహము చెయనిచో, యజమానః–యజమానుఁడు, సువర్గాత్ లోకాత్–స్వర్గలోకము నుండి, హీయేత–పరిత్యజింపఁబడును. (తత్–ఆ కారణమువలన,) పృథివీమ్–భూమిని, ఆక్రమిషమ్–(పాదముచే) ఆక్రమించితిని. (అతః–ఈ కారణమువలన,) ప్రాణః–ప్రాణము, మా–నన్ను, మా హాసీత్–పరిత్యజింపకుండుఁగాక. అన్తరిక్షమ్–అంతరిక్ష లోకమును, ఆక్రమిషమ్–ఆక్రమించితిని, (తత్–ఆ కారణమువలన,) ప్రజా–పుత్రాది సంతానము, మా–నన్ను మా హాసీత్–పరిత్యజింపకుండుఁ గాక. దివమ్–ద్యులోకమును, ఆక్రమిషమ్–ఆక్రమించితిని. (తత్–ఆ కారణమువలన,) సువః–స్వర్గమును, ఆగన్మ–పొందుదుము గాక. (ప్రార్థనార్థమున భూతకాలిక ప్రయోగము ఛాందసము.) ఇతి ఆహ–అని వేదము చెప్పినది. ఏషః వై–ఈ మంత్ర పాఠమే, అగ్నేః–అగ్నికి, అన్వారోహః–అన్వారోహ హేతువు. అతః–ఈ కారణమువలన,) తేనైవ–"పృథివీ మా–క్రమిషం.....సువ రగన్మ" అను మంత్రపాఠముచేతనే, (యజమానః–చయనకర్తయగు యజమానుఁడు.) ఏనమ్–ఈ చీయమానాగ్నిని, అన్వారోహతి–అన్వారోహము చేయవలెను. (ఏషః–ఈ యన్వారోహము,) సువర్గస్య లోకస్య–స్వర్గలోకముయొక్క, సమష్ట్యై–ప్రాప్తికొఱకు, భవతి–అగుచున్నది. అన్వారోహము–క్రమముగ నధిష్ఠించుట.

తాత్పర్యము: స్వర్గలోకమును పొందుటకై యగ్నిచయనము చేయఁబడుచున్నది. ఆ యగ్ని సన్వారోహము చేయనిచో యజమానుఁడు స్వర్గమును పొందఁజాలఁడు. ఆ యన్వారోహము చేయునపుడు "పృథివీ మా క్రమిషం ప్రాణో మా మా హాసీత్" ఇత్యాది మంత్రమును పఠించవలెను. "యజమానుఁడనై న నేను భూమిని పాదముచే నాక్రమించితిని. ఆ కారణమువలన ప్రాణము నన్ను విడువకుండుఁగాక. అంతరిక్షము నాక్రమించితిని. ఆ కారణమువలన పుత్రాదిసంతానము నన్ను విడువకుండుఁ గాఁక. ద్యులోకము నాక్రమించితిని. కావున స్వర్గమును పొందుదును" అని యా మంత్రమున కర్థము. ఇదియే అగ్నియొక్క యన్వారోహము. ఈ యన్వారోహము స్వర్గప్రాప్తికి కారణ మగుచున్నది.

2. అర్థము: పక్షసమ్మితామ్–పక్షద్వైర్ఘ్య పరిమితమైన ప్రదేశమును, మినుయాత్ యత్–యూపైకాదశినీ స్థాపనము నకై కొలిచినచో, కనీయాంసమ్–అల్పమైన, యజ్ఞక్రతుమ్–యజ్ఞకర్మను, ఉపెయాత్–పొందును. అస్య ఆత్మనః ప్రజా–ఇతని స్వీయసంతానము, ఫాపీయసీ–అల్పము, స్యాత్–అగును. అతః–ఈ కారణమువలన, వేదిసమ్మితామ్–వేదితో సమానమైన పరిమితి కల ప్రదేశమును మినోతి–యూపైకాదశినీ స్థాపనమునకు నిర్దేశించవలెను. (తదా–అప్పుడు, అయమ్–ఈ యజమానుఁడు,) జ్యాయాంసమేవ–ప్రభూతమేయైన, యజ్ఞక్రతుమ్–యజ్ఞకర్మను ఉపైతి–పొందును. అస్య ఆత్మనః–ఈ యజమానునియొక్క, ప్రజా–సంతానము, పాపీయసీ–అల్పము, న భవతి–కాదు.

తాత్పర్యము: పూర్వము చయనమునందు వదునొకండు యూపములను స్థాపించవలెనని ఒక పూర్వపక్షము చెప్పఁబడినది. ఆ యూపైకాదశినీ స్థాపనమునకు పక్షద్వైర్ఘ్య పరిమితి కల ప్రదేశమును నిర్దేశించినచో, యజమానుఁడు అల్పమైన యజ్ఞకర్మనే పొందును. ఇతని సంతానము అల్పమగును. కావున వేదిపరిమితి కల ప్రదేశమును నియమించవలెను. అప్పు డీ యజమానుఁడు భూయిష్ఠమైన యజ్ఞకర్మనే పొందఁగలఁడు. ఇతని సంతానము అల్పము కాదు. (పూర్వ ప్రపాఠకమునందు 'వజ్ర ఏకదశినీ' అను స్థలమున ప్రకృతియైన చయనము నందు ఉపాలంభనము చేయవలసియున్న వదునొకండు పశువులకు యూప మొక్కటియే యని చెప్పఁబడినది. చయన వికృతులందు వదునొకండు యూపము లుండవలయునను భావముతో ఆ యూపైకాదశినీ పక్షమునఁ గల విశేషాంశ మిచట చెప్పఁబడినది. అనఁగా వదునొకండు యూపముల స్థాపనమున కవసరమైన ప్రదేశ పరిమితి యిచట చెప్పఁబడినది.)

3. అర్థము: ప్రథమం చిన్వానః–మొదటి పర్యాయము చయనము చేయుచున్న యజమానుఁడు, సాహస్రమ్–సహస్ర సంఖ్యాకము లయిన యిష్టకల సముదాయమును, లేదా సహస్ర సంఖ్యాకము లయిన యిష్టకలచే నిష్పాద్య

మానమైన యగ్నిని, చిన్వీత=చయనము చేయవలెను. అయం లోకఃఈ లోకము, సహస్ర సమ్మితఃవై=సహస్ర సంఖ్యాకులలోఁ గూడియున్నది కదాఃఅనేన=ఈ చయనముచేత, అయమ్=ఈ చయనకర్త,) ఇమం లోకమేవ=ఈ లోకమునే, అభిజయతి=అంతటను జయించుచున్నాఁడు. ద్వితీయమ్=రెండవ పర్యాయము, చిన్వానఃచయనము చేయుచున్న యజమానుఁడు, ద్విసాహస్రమ్=ద్విసహస్ర సంఖ్యాకము లయిన యిష్టకలచే నిష్పాద్యమానమైన యగ్నిని, చిన్వీత=చయనము చేయవలెను. అన్తరిక్షమ్=అన్తరిక్షము, ద్విసాహస్రం వై=ద్విసహస్ర సంఖ్యాక పరిమితము కదాఃఅయమ్=ఈ యజమానుఁడు, అన్తరిక్షమేవ=అంతరిక్షలోకమునే, అభిజయతి=అంతటను జయించుచున్నాఁడు. తృతీయమ్=మూఁడవ పర్యాయము, చిన్వానఃచయనము చేయుచున్న యజమానుఁడు, త్రిసాహస్రమ్=త్రి సహస్ర సంఖ్యాకములయిన యిష్టకలచే నిష్పాద్యమైన యగ్నిని, చిన్వీత=చయనము చేయవలెను. అసౌ లోకఃద్యులోకము, త్రిసాహస్రఃవై=త్రిసహస్ర సంఖ్యాక పరిమితమైనది కదాఃఅతఃఈ కారణముచే, అయమ్=ఈ చయనకర్త,) అముం లోకమేవ=ద్యులోకమునే, అభిజయతి=అంతటను జయించుచున్నాఁడు.

తాత్పర్యము: ప్రథమ పర్యాయము అగ్నిచయనము చేయు యజమానుఁడు సహస్రేష్టకలచే నిష్పాద్యమానమైన యగ్నిని చయనము చేయవలెను. (సహస్రేష్టకల మవధానము చేయవలెననియు చెప్పవచ్చును.) ఈ భూలోకము సహస్ర చితి పరిమితమై యున్నది కదాఃఅందువలన ఈ చయనకర్త యీ భూలోకమునే జయించును. రెండవ పర్యాయము చయనము చేయు యజమానుఁడు రెండువేల యిష్టకలచే నిష్పాద్యమైన యగ్నిని చయనము చేయవలెను. అంతరిక్షలోకము ద్విసహస్ర చితి పరిమితమై యున్నది. కావున ఈ చయనకర్త అంతరిక్షలోకమును జయించును. మూఁడవ పర్యాయము చయనము చేయు యజమానుఁడు మూఁడు వేల యిష్టకలచే నిష్పాద్యమైన యగ్నిని చయనము చేయవలెను. ద్యులోకము త్రిసహస్ర చితి పరిమితమైనది. కావున ఈ చయనకర్త ద్యులోకమును జయించును. పృథివ్యన్తరిక్ష ద్యులోకములు ఉత్తరోత్తర భూయస్త్వము కలవి కావున తత్తచ్చితి సమ్మితములు. కావున ఆ చయనములచే తత్తత్పృథివ్యాది లోకముల ప్రాప్తి కలుగును. సహస్ర సంఖ్యాకానామ్ ఇష్టకానాం సమూహఃసాహస్రమ్. లేదా సహస్ర సంఖ్యాకాభిఃఇష్టకాభిఃనిష్పాద్యఃఅగ్నిఃసాహస్రఃతమ్ సాహస్రమ్ అని సాహస్ర పద వ్యుత్పత్తి. అయిదు చితులందు మొత్తము అపసరమైన ఇష్టకల సంఖ్య యిచట విహితమైనది.

4. అర్థము: ప్రథమం చిన్వానఃప్రథమ పర్యాయము చయనము చేయుచున్న యజమానుఁడు, జానుదఘ్నమ్=మోఁకాటి లోఁతున ఇష్టకలు పేర్చఁబడిన అగ్నిని, చిన్వీత=చయనము చేయవలెను. (సఃఆ చయనకర్త,) గాయత్రియైవ=గాయత్రీ ఛందో దేవతచేతనే, ఇమం లోకమ్=ఈ పృథివీలోకమును, అభ్యారోహతి=పొందుచున్నాఁడు. ద్వితీయం చిన్వానఃరెండవ పర్యాయము చయనము చేయు యజమానుఁడు, నాభిదఘ్నమ్=బొడ్డులోఁతున ఇష్టకల చితి గల యగ్నిని, చిన్వీత=చయనము చేయవలెను. (సఃఆ చయనకర్త,) త్రిష్టుభైవ=త్రిష్టుప్ ఛందోదేవతచేతనే, అన్తరిక్షమ్=అంతరిక్షలోకమును, అభ్యారోహతి=పొందుచున్నాఁడు. తృతీయం చిన్వానఃమూఁడవ పర్యాయము చయనము చేయుచున్న యజమానుఁడు, గ్రీవదఘ్నమ్=కంఠపు లోఁతున ఇష్టకలచితి గల యగ్నిని, చిన్వీత=చయనము చేయవలెను. (సఃఆ చయనకర్త, జగత్యైవ=జగతీ ఛందోదేవతచేతనే, అముం లోకమ్=ద్యులోకమును, అభ్యారోహతి=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: చితుల ఊర్ధ్వపరిమాణ మిచట విధించఁబడుచున్నది. మొదటి పర్యాయము చయనము చేయు యజమానుఁడు మోకాటి యెత్తున పేర్చఁబడిన ఇష్టకల చితి గల యగ్నిని చయనము చేయవలెను. ఈ చయనకర్త గాయత్రీ ఛందో దేవత ద్వారా భూలోకమును పొందును. రెండవ పర్యాయము చయనము చేయు యజమానుఁడు నాభి యెత్తున పేర్చబడిన యిష్టకల చితి కల యగ్నిని చయనము చేయవలయును.

ఆ యజమానుఁడు త్రిష్టుప్ ఛందోదేవత మూలమున అంతరిక్షమును పొందును. మూఁడవ పర్యాయము చయనము చేయు యజమానుఁడు కంఠపుటెత్తున పేర్చఁబడిన యిష్టకల చితి గల యగ్నిని చయనము చేయవలెను. ఈ చయనకర్త జగతీ ఛ్ఛందో దేవత మూలమున ద్యులోకమును పొందును. ప్రథమ ద్వితీయ తృతీయ చితులు ఉత్తరోత్తరౌన్నత్యము కలవి. కమకనే గాయత్రీ త్రిష్టుప్ జగతీ ఛ్ఛందస్సులు ఉత్తరోత్తరాక్షరాధిక్యము కలవి. కావున ఈ చయనకర్తలు క్రమముగ గాయత్ర్యాదుల ద్వారా లోకత్రయమును పొందుదురు. 'జానుదఘ్నమ్', 'నాభిదఘ్నమ్', 'కంఠదఘ్నమ్', అను పదములలోని 'దఘ్నచ్' ప్రత్యయము 'లోఁతు' అను నర్థమున జాన్వాదిపదములకు చేరినది.

5. అర్థము: (యజమానఃయజమానుఁడు,) అగ్నిం చిత్వా=ప్రథమమున అగ్నిచయనము చేసి, అయోనౌ=పుత్రోత్పత్తికి అనర్హురాలయిన స్త్రీయందు, రేతఃరేతస్సును, ధాస్యామి=(వ్యర్థముగనే) స్థాపింపఁబోవుచున్నాను, ఇతి=అని, రామామ్=తన భార్యలలో రమణీయయైన భార్యను, నోపేయాత్=కాముకుఁడై పొందరాదు. ద్వితీయం చిత్వా=రెండవ పర్యాయము చయనము చేసి, అన్యస్య=(సార్వవర్ణికవివాహోపేతుఁడైన తాను) వర్ణాంతరునియొక్క, స్త్రియమ్=స్త్రీని (దుహితను,) నోపేయాత్=పొందరాదు. తృతీయం చిత్వా=మూఁడవ పర్యాయ మగ్నిచయనము చేసి, కాంచన=నవర్ణను కాని, అసవర్ణను కాని, పుత్రార్థినియైన యే యొక రమణీయ స్త్రీని కూడ, నోపేయాత్=పొందరాదు. అగ్నిం చినుతే యత్=అగ్నిచయనము చేయుట యేది కలదో, ఏతత్=ఇది, రేతఃరేతస్సును. నిధత్తే వై=గుప్తముగ స్థాపించుటయే. ఉపేయాత్ యత్=పూర్వోక్తస్త్రీని పొందినచో, రేతసౌ=రేతస్సుచే, వ్యృధ్యతే=వియుక్తుఁడగును.

తాత్పర్యము: ప్రథమ పర్యాయ మగ్నిచయనము చేసి చయనకర్త పుత్రోత్పత్తికువయుక్తురాలు కాని భార్యయందు వ్యర్థముగ వీర్యమును స్థాపించఁబోవుచున్నానని కాముకుఁడై రమణీయయైన భార్యను పొందరాదు. రెండవ పర్యాయ మగ్నిచయనము చేసి సర్వవర్ణముల స్త్రీలను వివాహము చేసికొనిన యతఁడు వర్ణాంతరుని యొక్క దుహితను పొందరాదు. మూఁడవ పర్యాయ మగ్నిచయనము చేసిన అగ్నిచిత్తు సవర్ణను కాని, అసవర్ణను కాని, పుత్రార్థినియైన యే యొక స్త్రీని కూడ పొందరాదు. ఎందువలన ననఁగాఃఁ అగ్నిచయనము చేయుట యనునది గుప్తముగ రేతస్సును స్థాపించుటయే. పూర్వోక్తయైన స్త్రీని పొందినచో అతఁడు రేతో విహీనుఁడగును. ఇచట త్రివిధ చయనమునందు క్రమముగ నియమ విశేషములు విహితము లయినవి. ఇది పూర్వపక్షము.

6. అర్థము: నోపేయాత్ ఇతి యత్=స్త్రీని పొందరాదనుట యేది కలదో, తత్=ఆ యనుపగమనము, అప్రజస్యమ్=ప్రజోత్పాదన హేతువు కాదు. రేతస్సిచౌ=రేతస్సిక్కు లనెడి ఇష్టకలను, ఉపదధాతి యత్=ఉపధానము చేయుచున్నచో, తే ఏవ=ఆ యిష్టకలే, యజమానస్య=యజమానునియొక్క, రేతఃరేతస్సును, బిభృతఃపాలించుచున్నవి. తస్మాత్=ఆ కారణమువలన, రేతసఃవీర్యముయొక్క, అక్షయ్యాయ=వినాశము లేకుండుటకై, (ప్రజోత్పత్తికొఱకు,) ఉపేయాత్=స్త్రీని పొందవలెను. ఇతి=అని, అహుఃఖలు అథోసిద్ధాంతముగా చెప్పిరి కదాఃఁ

తాత్పర్యము: అగ్నిచయనము చేసి యజమానుఁడు స్త్రీని పొందరాదనుట అఁఁగా అనుపగమనము ప్రజోత్పాదన హేతువు కాదు. రేతస్సిక్కు లనెడి ఇష్టకలను "విరాట్ జ్యోతి" అను మంత్రములచే ఉపధానము చేసినచో, ఆ యిష్టకలే యజమానుని రేతస్సును కాపాడును. కావున రేతస్సు నష్టము కాకుండుటకై ప్రజోత్పత్తి నిమిత్తమగ్నిచయనకర్త అగ్నిచయనము చేసి యనంతరము స్త్రీని పొందవలె నని యభిజ్ఞులు సిద్ధాంతీకరించిరి.

7. అర్థము: పితా=తండ్రి, పుత్రఃకుమారుఁడు, పౌత్రఃమనుమఁడు, (ఇతి=అని,) రేతాంసిరేతస్సులు, త్రీణి వావమూఁడు కదాఃఁ ద్వే రేతస్సిచౌరెండు రేతస్సిక్కు లనెడి ఇష్టకలను, ఉపదధ్యాత్ యత్=ఉపధానము చేయుచో, అస్య=ఈ అగ్నిచిత్తుయొక్క రేతఃరేతస్సు, విచ్ఛిన్ద్యాత్=విచ్ఛిన్నమగును. (తత్=ఆ

కారణమువలన,) తిస్రః=మూఁడు ఇష్టకలను, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. (తత్=ఆ యుపధానము,) రేతసః=రేతస్సుయొక్క, సంతత్యై=సంతతికొఱకు (అవిచ్ఛిత్తి కొఱకు) భవతి=అగుచున్నది.

తాత్పర్యము: ఇప్పటి తండ్రి పూర్వమున్న మఱియొక పురుషునియొక్క రేతస్సు. కుమారుఁడు ఇప్పటి తండ్రియొక్క రేతస్సు. మఱమఁడు ఆ కుమారునియొక్క రేతస్సు. ఈ విధముగ రేతస్సులు మూఁడు ఉండఁగా, రెండు రేతస్సిక్కు లనెడి ఇష్టకలను ఉపధానము చేసినచో, అవశిష్టమైన యీ యజమానునియొక్క రేతస్సు విచ్ఛిన్న మగును. కావున రేతస్సు విచ్ఛిన్నము కాకుండుటకై మూఁడు రేతస్సిక్కు లనెడి ఇష్టకల నుపధానము చేయవలెను.

8. అర్థము: (యా=ఏది,) ప్రథమా=మొదటిదైన, రేతస్సిక్=రేతస్సిక్ అను నిష్టక, (అస్తి=కలదో, సా=అది,) ఇయం వావ=ఈ భూమియే. ఇయమ్=ఈ భూమి, వాక్ వై=వాగ్రూపిణియే. తస్మాత్=ఆ కారణమువలన, ఇమామ్=ఈ భూమిని, పశ్యన్తి=మాతృరూపమున చూచుచున్నారు. వదన్తీమ్=బాగుగ వలుకుచున్నట్టి, వాచమ్=వాక్కును, పశ్యన్తి=చూచుచున్నారు (ఆదరించుచున్నారు). ద్వితీయా=రెండవ రేతస్సిక్ అను నిష్టక, అంతరిక్షమ్=అంతరిక్ష స్వరూపము. అన్తరిక్షమ్=అంతరిక్షము, ప్రాణః వై=ప్రాణస్వరూపమే. తస్మాత్=ఆ కారణమువలన, అన్తరిక్షమ్=అమూర్తమైన అంతరిక్షమును, న పశ్యన్తి=చక్షుస్సుచే చూచుటలేదు. (చూడలేకపోవుచున్నారు.) ప్రాణమ్=(నాసికయందు సంచరించునట్టి) ప్రాణమును, న పశ్యన్తి=చక్షుస్సుచే చూచుటలేదు. తృతీయా=మూఁడవ యిష్టక, అసౌ=ద్యులోక స్వరూపిణి. అసౌ=ద్యులోకము, చక్షుః వై=చక్షుస్స్వరూపమే. తస్మాత్=ఆ కారణమువలన, (జనాః=జనులు,) అమూమ్=చంద్ర నక్షత్రాది యుక్తమైన దివిని, పశ్యన్తి=ప్రత్యక్షముగఁ జూచుచున్నారు. చక్షుః=శుక్ల కృష్ణ కనీనికోపేతమైన పరకీయ ముఖస్థ చక్షువును, పశ్యన్తి=చూచుచున్నారు.

తాత్పర్యము: భూమ్యన్తరిక్ష ద్యులోకములలో మొదటిది భూమి. ఉపధానము చేయఁబడిన మూఁడు ఇష్టకలలో మొదటి రేతస్సిక్ అను నిష్టక ప్రాథమ్య సామ్యముచే భూమిస్వరూప మైనది. ఆస్యమునందు వాక్కు ఉండును. దానిపైని నాసికయందు ప్రాణ ముండును. అపైని చక్షుస్సు ఉండును. ఈ వరుసలో వాక్కు మొదటిది. ప్రాథమ్య సామ్యముచే భూమి వాగ్రూపిణిగా వర్ణింపఁబడినది. అంతరిక్ష ద్యులోకములకు అధోభాగమున భూమి యున్నది. ప్రాణచక్షుస్సుల కధోభాగమున వాక్కు ఉన్నది. భూమి వాక్కులు అధోవృత్తిత్వ సామ్యముచే సమాన రూపములు కావున లోకమునందు జనులు నానావిధ సస్యాదులచే పూర్ణమైన భూమిని మాతృరూపమునఁ జూచుచున్నారు. ఆ విధముగనే విద్వత్సభయందు బాగుగ మాటలాడుచున్న వాక్కును సభ్యులాదరించుచున్నారు.

రెండవ యిష్టక, మధ్యమత్వ సామ్యముచే నంతరిక్ష రూపము. ప్రాణము వాక్చక్షువుల మధ్యమున సంచరించుము కావున అంతరిక్షము ప్రాణ స్వరూపముగ వర్ణింపఁబడినది. ఈ విధముగ అంతరిక్ష ప్రాణములకు సామ్య ముండుటవలన, అమూర్తమైన (స్థూలాకారము లేని) యంతరిక్షమును జనులు చక్షువుచే చూడలేక పోవుచున్నారు. నాసికా సంచారియగు ప్రాణమును గూడ చక్షువుచే చూడలేకపోవుచున్నారు.

మూఁడవ రేతస్సిగిష్టక ఉపరితనవర్తిత్వ సామ్యముచే ద్యులోక స్వరూపము. చక్షువు వాక్ప్రాణముల కుపరిభాగమున నుండుటచే ఉపరితనవర్తిత్వ సామ్యమువలన ద్యులోకము చక్షుస్స్వరూప మైనది. ద్యులోక చక్షువుల కీ విధముగ సామ్య ముండుటవలన, లోకమునందు జనులు సూర్య చంద్ర నక్షత్రాద్యంకితమైన దివిని ప్రత్యక్షముగ చూచుచున్నారు. శుక్ల కృష్ణ కనీనికోపేతమైన చక్షువును గూడ ఇతరుని ముఖమునందు ప్రత్యక్షముగఁ జూచుచున్నారు. ఇచట మూఁడు రేతస్సిగిష్టకలు ప్రశంసింపఁబడినవి.

9. అర్థము: యజుషా=“విరాడ్జ్యోతి రధారయత్” అను మంత్రముచేత, ఇమామ్=ఈ ప్రథమ రేతస్సిగిష్టకను, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. చ=మఱియు, యజుషా=“సమ్రాడ్జ్యోతి రధారయత్” అను మంత్రము

చేత, అమూమ్–తృతీయ రేతస్సిగిష్టకను, ఉపదధాతి–ఉపధానము చేయవలెను. మధ్యమామ్–ద్వితీయ రేతస్సిగిష్టకను, మనసా–("స్వరాడ్జ్యోతిరధారయత్" అను మంత్రము నుచ్చరించక,) మనస్సుచే స్మరించి, ఉపదధాతి–ఉపధానము చేయవలెను. (అయమ్–ఈ విధము,) లోకానామ్–పృథివ్యాది లోకములయొక్క, అథో–మఱియు, ప్రాణానామ్–వాక్ప్రాణ చక్షురాఖ్యము లయిన ప్రాణములయొక్క, కృప్త్యై–స్వ స్వ వ్యాపార సామర్థ్యముకొఱకు భవతి–అగుచున్నది.

తాత్పర్యము: ఇష్టకత్రయోపధానము పూర్వమంత్రమున ప్రశంసింపఁబడినది. అందు విశేషాంశ మొకటి యిచట చెప్పఁబడుచున్నది. "విరాడ్జ్యోతి రధారయత్" అను మంత్రము నుచ్చరించి ప్రథమ రేతస్సిగిష్టక నుపధానము చేయవలెను. "స్వరాడ్జ్యోతి రధారయత్" అను మంత్రము నుచ్చరించి తృతీయ రేతస్సిగిష్టక నుపధానము చేయవలెను. "స్వరాడ్జ్యోతి రధారయత్" అను మంత్రము నుచ్చరించక, మనస్సుచే ఆ మంత్రమును స్మరించి మధ్యమ (ద్వితీయ) రేతస్సిగిష్టక నుపధానము చేయవలెను. ఈ విధము పృథివ్యాది లోకముల యొక్క స్వ స్వ వ్యాపార సామర్థ్యముకొఱకు, వాక్ప్రాణ చక్షురాఖ్య ప్రాణములయొక్క స్వ స్వ వ్యాపార సామర్థ్యము కొఱకును అగును.

10. అర్థము: భృగుభిః–భృగుమహర్షి సమానులయిన ఋత్విజులచేత, వసుభిః=నివాసహేతువు లయిన దేవతలచేతను, ఇష్టః యజ్ఞః–అనుష్ఠింపఁబడిన యజ్ఞము, ఆశీర్దాః–(యజమానునకు) ఫలప్రదము, భవతు–అగుఁగాక. (హే యజ్ఞ!–ఓ యజ్ఞమా!,) తస్య–అటువంటి, ఇష్టస్య=భృగు సమాను లయిన ఋత్విజులచే నమష్ఠింపఁబడిన, తే–నీ యొక్క, ద్రవిణా–ఫలభూత ధనములను, ఇహ–ఈ కర్మయందు, భక్షీయ–పొందుదును.

తాత్పర్యము: "ఇష్టో యజ్ఞో భృగుభి రాశీర్దా వసుభిః" ఇది యొక మంత్రము. "తస్య త ఇష్టస్య వీతస్య ద్రవిణేహ భక్షీయ" - ఇది రెండవ మంత్రము. భృగు సమాన ఋత్విజులచేతను, నివాస హేతువు లయిన దేవతలచే తము అనుష్ఠింపఁబడిన యీ యజ్ఞము యజమానునకు ఫలప్రద మగుఁగాక. ఇది మొదటి మంత్రము యొక్క భావము. ఓ యజ్ఞమా! భృగు తుల్యులచే ననుష్ఠింపఁబడిన అటువంటి నీయొక్క (ఫలభూత) ధనములను ఈ కర్మయందు పొందెదను. ఇది రెండవ మంత్రముయొక్క భావము.

11. అర్థము: ఇతి ఆహ=ఈ పూర్వోక్త మంత్ర ద్వయమును (హోమకాలమునందు) పఠింపవలెను. ఏతేన–ఈ మంత్ర పఠనముచేత, స్తుతశస్త్రే ఏవ–స్తుత శస్త్రము లనెడి రెండింటిని కూడ, దుహే–దోహనము చేయుచున్నాము.

తాత్పర్యము: పూర్వోక్త మంత్ర ద్వయమును యజమానుఁడు హోమకాలమునందు పఠించవలెను. ఈ మంత్ర పఠనముచే యజమానుఁడు స్తుత శస్త్రములను రెండింటిని కూడ దోహనము చేసినవాఁ డగును. (ఆ శస్త్రముల నుండి ఫలమును పొందినవాఁ డగును).

12. అర్థము: "పితా–పాలకుఁడైన మాతరిశ్వా–వాయువు, అచ్ఛిద్రా పదా–వినాశ రహితము లయిన స్థానములను, ధాః–సంపాదించుఁగాక. ఉశిజః–కమనీయులైన మహర్షులు, అచ్ఛిద్రాః–(స్వయముగ) వినాశరహితులై, పదా–స్థానములను, అనుతక్షుః–బాగుగ సంపాదింతురు గాక. విశ్వవిత్–సర్వజ్ఞుఁడును, నేతా–జగత్ప్రవర్తకుఁడునగు, సోమః–సోమదేవుఁడు, నేషత్–ఆ స్థానములను పొందించుఁగాక. బృహస్పతిః–బృహస్పతి, ఉక్థామదాని–హర్షకారణములైన శస్త్రములమ, శంసిషత్–ప్రశంసించుఁగాక." ఇతి, ఆహ–అను మంత్రమును పఠించవలెను. ఏతదేవ–ఈ మంత్ర స్వరూపమే, అగ్నేః–అగ్నికి, ఉక్థమ్–ప్రియమైన శస్త్రము. తేనైవ–ఆ మంత్రపఠనముచేతనే, ఏనమ్–ఈ యగ్నిని, అనుశంసతి–క్రమముగ ప్రశంసించు వాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: "పాలకుఁడగు వాయువు వినాశ రహిత స్థానములను సంపాదించుఁగాక. కమనీయులైన మహర్షులు స్వయముగ వినాశరహితులై స్థానములమ బాగుగ సంపాదింతురు గాక. సర్వజ్ఞుఁడును, జగత్ప్రవర్తకుఁడునగు

సోమదేవుఁడు ఆ స్థానములను పొందించుఁగాక. బృహస్పతి హర్ష కారణములయిన శస్త్రములను ప్రశంసించుఁ గాక" అను నర్థముగల ఈ మంత్రమును యజమానుఁడు పఠించవలెను. ఈ మంత్ర స్వరూపమే యగ్నికి ప్రియమైన శస్త్రము. ఆ మంత్ర పఠనముచేతనే యజమానుఁడు ఈ యగ్నిని క్రమముగ ప్రశం సించినవాఁడగును. ఈ మంత్రముచే హోత అనుశంసనము చేయవలెను. అనుశంసనము=మొదటి ప్రశంస ననుసరించి ప్రశంసించుట.

అష్టమానువాకము సమాప్తము.

———

## అథ వఞ్చమకాణ్డే షష్ఠ ప్రపాఠకే నవమోఽనువాకః।

మూలము: [1]సూయతే వా ఏషోఽగ్నినాం య ఉఖాయాం బ్రియతే యదధ: సాదయేద్గర్భా: ప్రపాదుకా: స్యురథో యథా సవాత్పర్త్యవరోహతి తాదృగేవ తదాసన్ది సాదయతి గర్భాణాం ధృత్యా అప్రపాదాయాథో సవమేవైనం కరోతి [2]గర్భో వా ఏష యదుఖ్యో యోనిః శిక్యం యచ్ఛిక్యాదుఖాం నిరూహేద్యోనేర్గర్భం నిర్హన్యా ష్ఠడుద్యామగ్ం శిక్యం భవతి షోఢావిహితో వై (౧) పురుష ఆత్మా చ శిరశ్చ చత్వార్యఙ్గాన్యాత్మన్నేవైనం బిభర్తి [3]ప్రజావతిర్వా ఏష యదగ్ని స్తస్యోఖా చోలూఖలం చ స్తనౌ తావస్య ప్రజా ఉప జీవన్తి యదుఖాం చోలూఖలం చోపదధాతి తాభ్యామేవ యజమానోఽముష్మింల్లోకేఽగ్నిం దుహే [4]సంవత్సరో వా ఏష యదగ్నిస్తస్య త్రేధా విహితా ఇష్టకాః ప్రాజాపత్యా వైష్ణవీః (౨) వైశ్వకర్మణీ రహోరాత్రా జ్యేవాస్య ప్రాజాపత్యా యదుఖ్యం బిభర్తి ప్రాజాపత్యా ఏవ తదుప ధత్తే యత్పమిధ ఆదధాతి వైష్ణవా వై వనస్పతయో వైష్ణవీరేవ తదుప ధత్తే యదిష్టకాభిరగ్నిం చినోతీయం వై విశ్వకర్మా వైశ్వకర్మణీరేవ తదుప ధత్తే తస్మాదాహు స్త్రివృదగ్నిరితి [5]తం వా ఏతం యజమాన ఏవ చిన్వీత యదస్యాన్య శ్చినుయాదాత్తం దక్షిణాభిర్న రాధయే దగ్నిమస్య వృఞ్జీత యోఽస్యాగ్నిం చినుయాత్తం దక్షిణాభీ రాధయే దగ్నిమేవ తత్ప్రీణాతి (౩)॥

(షోఢావిహితో వై వైష్ణవీరన్యో విగ్ంశతిశ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం వఞ్చమాష్టకే షష్ఠ ప్రపాఠకే నవమోఽనువాకః॥ ౯॥

## వేదార్థదీపిక

**అవతారిక:** అష్టమానువాకమునందు అన్వారోహాది విధులు చెప్పఁబడినవి. ఈ నవమానువాకమునందు ఆనన్వ్యాదికము చెప్పఁబడు చున్నది.

**1. అర్థము:** యః=ఏ యగ్ని, ఉఖాయామ్=ఉఖాపాత్రమునందు, భ్రియతే=భరింపఁబడుచున్నాఁడో, ఏషః=ఈ యగ్ని, అగ్నీనామ్=అగ్నులలో, సూయతే=అభిషేకింపఁబడుచున్నాఁడు. (ఈశ్వరత్వమును పొందుచున్నాఁడు). అధః=భూమియందు, సాదయేత్ యత్=ఉంచునెడల, గర్భాః=ప్రాణుల గర్భములు, ప్రపాదుకాః స్యుః=పడిన వగును. అథో=మఱియు, (లోకే=లోకమునందు,) యథా=ఏ విధముగ, (మానవః=మానవుఁడు,) సవాత్=ఐశ్వర్యపదవినుండి, ప్రత్యవరోహతి=భ్రష్టుఁ డగుచున్నాఁడో, తత్=ఆ యధస్పాదనము, తాదృగేవ=అటువంటిదే. తత్=ఆ కారణమువలన, ఆపన్దీ=ఆసందియందు (సప్తమ్యర్థే ప్రథమా). సాదయేత్=(ఉఖ్యాగ్నిని) స్థాపించవలెను. (తత్=ఆ స్థాపనము,) గర్భాణామ్=ప్రాణుల గర్భములయొక్క, ధృత్యై=ధారణము కొఱకు, అప్రపాదాయ=అగ్నియొక్క పతన రాహిత్యముకొఱకును భవతి=అగుచున్నది. అథో=మఱియు, (అయమ్=ఉఖ్యాగ్ని నాసందియందు స్థాపించిన యీ యజమానుఁడు,) ఏనమ్=ఈ యుఖ్యాగ్నిని, సవ మేవ=అగ్నులలో ఈశ్వరునిగానే, కరోతి=చేసినవాఁ డగుచున్నాఁడు.

**తాత్పర్యము:** ఉఖాపాత్రమునందలి యగ్ని ఇతరాగ్నులలో ఈశ్వరత్వమును పొందుచున్నాఁడు. ఈ ఉఖ్యాగ్నిని నేలయం దుంచినచో ప్రాణుల గర్భములు పతనము లగును. లోకమునందు ఐశ్వర్యపదవియం దున్న వాఁడు ఆ పదవినుండి భ్రష్టుఁడైన విధ మెట్టిదియో, ఉఖ్యాగ్నిని నేలయం దుంచుట కూడ నటువంటిదే. అందు వలన యజమానుఁడు ఉఖ్యాగ్ని నాసందియం దుంచవలయును. ఈ యాసందియం దగ్నినుంచుట వలన ప్రాణుల గర్భములు పతితములు కావు. అగ్ని పతన రాహిత్యము కూడ నేర్పడును. మఱియు ముఖ్యాగ్ని నాసందియం దాసాదనము చేసిన యజమానుఁడు ఉఖ్యాగ్నిని అగ్నులలో ఈశ్వరునిగానే చేసిన వాఁ డగుచున్నాఁడు. "విష్ణుముఖా వై దేవాః" అను అనువాకమునందు "చతసృభిః సాదయతి" అను విధి ననుపరించి యిచట ఉఖ్యాగ్నికి సాదనాధారము విహిత మైనది.

**2. అర్థము:** ఉఖ్యః యత్=ఉఖ్యాగ్ని యేది కలదో, ఏషః=ఈ ఉఖ్యాగ్ని, గర్భాః వై=గర్భస్థానీయమే. శిక్యమ్=శిక్యము, యోనిః=యోని స్థానీయము. శిక్యాత్=శిక్యముమండి, ఉఖామ్=ఉఖాపాత్రమును, నిరూహేత్ యత్=తొలఁగింపఁజేయుచో, (తదా=అప్పుడు,) యోనేః=యోనిసమీపము నుండి, గర్భమ్=గర్భమును, నిర్హ్యాత్=నిశ్శేషముగ హననము చేసినవాఁ డగును. (తత్పరిహారాయ=ఆ దోషము పరిహరించు టకై.) శిక్యమ్=శిక్యము, షడుద్యామమ్=ఊర్ధ్వముగ వేలాడునట్టి ఆఱు త్రాళ్లతోఁ గూడినదిగ, భవతి=ఉండవలెను. పురుషః=పురుషుఁడు, షోడా హితః వై=ఆఱు అవయవములతో కూడినవాఁడు కదా: ఆత్మా చ=మధ్యశరీరమును, శిరః చ=శిరస్సును, చత్వారి అఙ్గాని=నాలుగు అంగములు (రెండు హస్త ములు, రెండుపాదములు) (ఏవం కృతవాన్=ఇట్లు చేసిన యజమానుఁడు,) ఏనమ్=ఈ యుఖ్యాగ్నిని, ఆత్మన్నేవ=షడవయవయుక్త శరీరమునందే, బిభర్తి=స్థాపించినవాఁ డగుచున్నాఁడు.

**తాత్పర్యము:** ఉఖ్యాగ్ని గర్భస్థానీయము. శిక్యము యోని స్థానీయము. శిక్యమునుండి ఉఖాపాత్రమును తొలఁగించి నచో యోని సమీపమునుండి గర్భమును హననము చేసిన ట్లగును. ఆ దోషము పోవుటకై శిక్యము పొడవైన ఆఱు త్రాళ్లతోఁ గూడినదిగ నుండవలెను. పురుషుఁడు మధ్యశరీరము, శిరస్సు, రెండు హస్త ములు, రెండు పాదములు అను ఆఱు అవయవములతోఁ గూడినవాఁడు. ఈ విధముగఁ జేసిన యజ మానుఁడు ఉఖ్యాగ్ని షడవయవోపేత శరీరమునందే స్థాపించినవాఁ డగును. "న హ వా స్మ వై పురాఽగ్నిః"

అనెడి అనువాకమునంచలి "షడుద్యామం శిక్యం భవతి" అను విధి ననువదించి, తత్ప్రశంస ఇచట చేయఁ బడినది.

3. అర్థము: అగ్నిః యత్-ఈ చీయమానాగ్ని యేది కలదో, ఏషః-ఈ యగ్ని, ప్రజాపతిః వై-ప్రజాపతిస్వరూపమే. తస్య-ఆ యగ్నికి, ఉఖా చ-ఉఖాపాత్రమును, ఉలూఖలం చ-రోకలియు, స్తనౌ-స్తనములవంటివి. అస్య-ఈ చీయమానాగ్నియొక్క, తౌ-ఫల సాధనములును, స్తన సదృశములునైన ఉఖోలూఖలములను, ప్రజాః-ప్రజలు, ఉపజీవన్తి-ఆధారముగాఁ జేసికొని జీవించుచున్నారు. ఉఖాం చ-ఉఖా పాత్రమును, ఉలూఖలం చ-ఉలూఖలమును, ఉపదధాతి యత్-ఉపధానము చేయుచున్నచో, యజమానః-యజమానుఁడు, తాభ్యామేవ-ఆ ఉపహితములయిన ఉఖోలూఖలములచేతనే, అముష్మిన్ లోకే-స్వర్గలోకమునందు, అగ్నిమ్-అగ్నిని, దుహే-దోహనము చేసినవాఁ డగును.

తాత్పర్యము: చీయమానాగ్ని ప్రజాపతి స్వరూపము. ఉఖయు, ఉలూఖలమును ఆ యగ్నికి (ఫలసాధనములు కనుక) స్తనములవంటివి. ప్రజ లా యగ్నియొక్క ఫలసాధనము లయిన స్తనములవంటి ఉఖోలూఖలముల నాధారముగఁ జేసికొని జీవించుచున్నారు. అనఁగా ఏతదనుష్ఠాన జన్యఫలము నాధారముగఁ జేసికొని జీవించుచున్నారని భావము. కావున ఉఖోలూఖలముల నుపధానముచేసినచో, ఆ యుపధానము చేసిన యజమానుఁడు ఫలసాధనము లయిన ఆ ఉఖోలూఖలములచేతనే స్వర్గలోకమునందు అగ్నినుండి ఫలమును బొందును. "ఏషాం వా ఏతల్లోకానామ్" అను ననువాకమునందు "యదుఖా ముపదధాతి" అని ఉఖోపధానము విహిత మైనది. "స్వయమాతృణ్ణామ్" అను ననువాకమునందు "ఉలూఖల ముపదధాతి" అని ఉలూఖలోపధానము విహిత మైనది. తదుభయోపధాన మిచట ప్రశంసింపఁబడినది.

4. అర్థము: అగ్నిః యత్-చీయమానాగ్ని యేది కలదో, ఏషః-ఈ యగ్ని, సంవత్సరః వై-(సంవత్సరకాలము ధరింపఁ బడియుండుటచే) సంవత్సరాత్మకమే. తస్య-ఆ సంవత్సర రూపాగ్నికి, ఇష్టకాః=ఇష్టకలు, ప్రాజాపత్యాః-ప్రాజాపత్యములు (ప్రజాపతి దేవతాకములు), వైష్ణవీః-వైష్ణవములు (విష్ణుదేవతాకములు), వైశ్వకర్మణీః-వైశ్వకర్మములు (విశ్వకర్మదేవతాకములు), ఇతి-అని, త్రేధా-మూఁడు విధములుగ, విహితాః-సంపాదితము లయినవి. అహోరాత్రాణి ఏవ-అహోరాత్రములే, అస్య-ఈ యగ్నియొక్క, ప్రాజాపత్యాః-ప్రాజాపత్యేష్టకలు. ఉఖ్యమ్-ఉఖ్యాగ్నిని, బిభర్తి యత్-భరించినచో, తత్-అప్పుడు, (యజమానః-యజమానుఁడు,) ప్రాజాపత్యాః ఏవ-ప్రాజాపత్యేష్టకలనే, ఉపధత్తే-ఉపధానము చేసినవాఁ డగుచున్నాఁడు. సమిధః ఆ దధాతి యత్-సమిదాధానము చేయుచున్నచో, వనస్పతయః-వనస్పతులు, వైష్ణవాః వై-విష్ణుదేవతాకములేకనుక, తత్-అప్పుడు, వైష్ణవీః ఏవ-వైష్ణవము లయిన యిష్టకలనే, ఉపధత్తే=ఉపధానము చేయుచున్నవాఁ డగుచున్నాఁడు. ఇష్టకాభిః-ఇష్టకలచే, అగ్నిమ్-అగ్నిని, చినోతి యత్-చయనము చేయుచున్నచో, ఇయమ్-ఈ యిష్టక, విశ్వకర్మా వై=విశ్వకర్మ స్వరూపమె కనుక, తత్-అప్పుడు, వైశ్వకర్మణీరేవ-వైశ్వకర్మణీష్టకలనే (విశ్వకర్మదేవతాకము లయిన యిష్టకలనే), ఉపధత్తే-ఉపధానము చేయుచున్నవాఁ డగుచున్నాఁడు. తస్మాత్-ఆ కారణమువలన, అగ్నిః-అగ్ని, త్రివృత్-త్రిగుణుఁడు, ఇతి=అని, ఆహుః-అభిజ్ఞులు చెప్పుచున్నారు.

తాత్పర్యము: ఉఖ్యాగ్ని సంవత్సరకాలము ధార్యమాణ మగుటచే ఈ చీయమానాగ్ని సంవత్సర స్వరూపమే. అట్టి యీ యగ్నికి ప్రాజాపత్యములు, వైష్ణవములు, వైశ్వకర్మములు అను మూఁడు విధము లయిన యిష్టకలు సంపాదితము లయినవి. సంవత్సరాగ్ని ప్రజాపతి నిర్మిత మగుటచే, అహోరాత్రములే సంవత్సర రూపాగ్నికి సంబంధించిన ప్రాజాపత్యేష్టక లగుచున్నవి. ఉఖ్యాగ్నిని సంవత్సరకాలము ధరించిన యజమానుఁడు ప్రాజాపత్యేష్టకల నుపధానము చేసినవాఁ డగుచున్నాఁడు. వనస్పతులు విష్ణుదేవతాకములు, కనుక సమిదా

ధానము చేసిన యజమానుఁడు వైష్ణవీష్టకల నుపధానముచేసినవాఁ డగును. ఈ యిష్టక విశ్వకర్మ స్వరూపిణి కనుక ఇష్టకలచే అగ్నిచయనము చేసిన యజమానుఁడు విశ్వకర్మ దేవతాకము లయిన యిష్టకలనే ఉప ధానము చేసినవాఁ డగును. ఈ విధముగ అగ్ని త్రిగుణాత్మకమని అభిజ్ఞులు చెప్పుచున్నారు. ఇచట ఊర్ధ్వధారణ సమిదాధానేష్టకోపధానములు ప్రశంసింపఁబడినవి.

5. అర్థము: యజమానః వీవ-యజమానుఁడే, తమ్ ఏతమ్-ఆ యీ అగ్నిని, చిన్వీత వై-చయనము చేయవలయును కదా! అస్య-ఈ యజమానుని నిమిత్తము, అన్యః=ఇతరుఁడు, (అధ్వర్యుఁడు,) చినుయాత్ యత్-చయ నము చేయుచో, తమ్-ఆ యధ్వర్యుని, దక్షిణాభిః-హిరణ్యాది దక్షిణలచే, న రాధయేత్ యత్-సంతోష పఱచనిచో, అస్య-ఈ యజమానునియొక్క, అగ్నిమ్=అగ్నిని. వృజ్జేత=నశింపఁజేసినవాఁ డగును. యః-ఏ యధ్వర్యుఁడు, అస్య-ఈ యజమాని నిమిత్తము, అగ్నిం చినుయాత్-అగ్నిని చయనము చేయునో, తమ్-ఆ యధ్వర్యుని, దక్షిణాభిః=హిరణ్యాది దక్షిణలచే, రాధయేత్-సంతోషపఱచవలెను. తత్-అప్పుడు, అగ్నిమేవ-అగ్నినే, ప్రీణాతి-సంతోషపెట్టినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: యజమానుఁడే అగ్నిని చయనము చేయవలెను. అధ్వర్యుఁడు చయనకర్త కాఁడు. ఈ యజమానుని నిమిత్తము అధ్వర్యుఁ డగ్నిచయనము చేసినచో, ఆ యధ్వర్యుని హిరణ్యాది దక్షిణలచే సంతోషపఱచని చో అగ్నిని నశింపఁజేసినవాఁ డగును. యజమానుఁ డగ్నిచయనము స్వయముగఁ జేయుట కశక్తుఁడై యధ్వర్యునిచేత చేయించినచో అప్పుడు యజమానుఁ డధ్వర్యుని హిరణ్యాది దక్షిణలచే సంతోషపఱచవలెను. అట్లు చేసిన యజమానుఁ డగ్నినే సంతోషపఱచినవాఁ డగును. ఇచట ఉపధానకర్త విధింపఁబడినాఁడు.

నవమానువాకము సమాప్తము.

———

అథ పఞ్చమకాణ్డే షష్ఠ ప్రపాఠకే దశమోఽనువాకః।

మూలము: ¹ప్రజాపతి ర్గ్నిమచినుతర్తుభిః సంవత్సరం వసన్తేనైవాస్య పూర్వార్ధ మచినుత గ్రీష్మేణ దక్షిణం పక్షం వర్షాభిః పుచ్ఛగ్ం శరదోత్తరం వక్షగ్ం హేమన్తేన మధ్యం ²బ్రహ్మణా వా అస్య తత్పూర్వార్ధ మచినుత క్షత్త్రేణ దక్షిణం వక్షం పశుభిః పుచ్ఛం విశోత్తరం పక్షమాశయా మధ్యం ³య ఏవం విద్వానగ్నిం చినుత ఋతుభి రేవైనం చినుతేఽథో ఏతదేవ సర్వమవ (౧) రున్ధే శ్యేనాయ్యేనమగ్నిం చిక్యానమత్యన్నగ్ం రోచత ⁴ఇయం వావ ప్రథమా చితి రోషధయో వనస్పతయః పురీష మన్తరిక్షం ద్వితీయా వయాగ్ంసి పురీషమసౌ తృతీయా నక్షత్రాణి పురీషం యజ్ఞశ్చతుర్థీ దక్షిణా పురీషం యజమానః పఞ్చమీ ప్రజా పురీషం ⁵యత్త్రిచితీకం చిన్వీత యజ్ఞం దక్షిణా మాత్మానం ప్రజా మన్తరీయా త్తస్మా త్పఞ్చచితీకశ్చేతవ్య ఏతదేవ సర్వగ్ం స్పృణోతి ⁶యత్త్రిసశ్చితయః (౨) త్రివృద్వ్యగ్నిర్యద్వై ద్విపాద్యజమానః ప్రతిష్ఠిత్యై ⁷పఞ్చ చితయో భవన్తి పాఙ్క్తాః పురుష ఆత్మానమేవ స్పృణోతి పఞ్చ చితయో భవన్తి పఞ్చభిః పురీషై రభ్యూహతి దశ సం పద్యన్తే దశాక్షరో వై పురుషో యావానేవ పురుష స్తగ్ం స్పృణోత్యథో దశాక్షరా విరాడన్నం విరాడ్విరాజ్యేవాన్నాద్యే ప్రతితిష్ఠతి ⁸సంవ త్సరో వై షష్ఠీ చితిర్ఋతవః పురీషగ్ం షట్చితయో భవన్తి షట్పురీషాణి ద్వాదశ సం పద్యన్తే ద్వాదశ మాసాః సంవత్సరః సంవత్సర ఏవ ప్రతి తిష్ఠతి (౩)॥

(అవ చితయః పురీషం వళ్భదశ చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం వళ్భమాష్టకే షష్ఠ ప్రపాఠకే దశమోఽనువాకః ॥౧౦॥

## వేదార్థదీపిక

అవతారిక: పవమానవాకమునందు ఆనంద్యాదులు వర్ణింపఁబడినవి. ఈ దశమానువాకమునందు చయనము బహువిధములుగ ప్రశంసింపఁబడుచున్నది.

1. అర్థము: ప్రజావతిః-ప్రజావతి, సంవత్సరం (యథా)-సంవత్సరమునువలె, ఋతుభిః-ఋతువులచేత, అగ్నిమ్-అగ్నిని, అచినుత-చయనము చేసెను. అస్య-ఈ యగ్నియొక్క, పూర్వార్ధమ్-పూర్వార్ధమును, వసన్తేన వ-వసంత ర్తువుచేతనే, అచినుత-చయనము చేసెను. గ్రీష్మేణ-గ్రీష్మర్తువుచేత, దక్షిణం పక్షమ్-దక్షిణ పక్షమును, వర్షాభిః-వర్షర్తువుచేత, పుచ్ఛమ్-పుచ్ఛభాగమును, శరదా-శరదృతువుచేత, ఉత్తరం పక్షమ్-ఉత్తర పక్షమును, హేమన్తేన-హేమంత ర్తువుచేత, మధ్యమ్-అగ్నియొక్క మధ్యభాగమును, అచినుత-చయనము చేసెను.

తాత్పర్యము: చయనకర్మయందు చీయమానాగ్ని వక్ష్యాకారముగ నుండునని పూర్వము చెప్పఁబడినది. ఋతువులచే సంవత్సర మేర్పడు విధముగ ప్రజావతి ఋతువులచే అగ్నిచయనము చేసెను. "ఋతుమయోఽయం యజ్ఞః ఇతి" 'యజ్ఞము ఋతుమయము' అనెడి సంకల్పమే చయనము. వక్ష్యాకారమునమన్న చీయమానాగ్నికి వసంత ర్తువును శిరోభాగముగాను, గ్రీష్మర్తువుమ దక్షిణపక్షము (ఎడమఱెక్క) గాను, వర్షర్తువును పుచ్ఛముగాను, శరదృతువుమ ఉత్తర పక్షము (కుడి ఱెక్క) గాను, హేమంతర్తువును మధ్యభాగముగాను, భావన చేసి చయనము చేసెను. హేమంత శిశిర ఋతువులు ఒక్కటే యను సిద్ధాంతము ననుసరించి యిచట శిశిర ర్తువు ప్రత్యేకముగ పేర్కొనఁబడలేదు.

2. అర్థము: ప్రజావతిః-ప్రజావతి, బ్రహ్మణా-బ్రాహ్మణునిచేత, అస్య-ఈ చీయమానాగ్నియొక్క, తత్ పూర్వార్ధమ్-ఆ పూర్వభాగమును, అచినుత-చయనము చేసెను. క్షత్త్రేణ-క్షత్త్రియునిచేత, దక్షిణం పక్షమ్-దక్షిణ పక్షమును, పశుభిః-పశువులచేత, పుచ్ఛమ్-పుచ్ఛమును, విశా-వైశ్యునిచేత, ఉత్తరం పక్షమ్-ఉత్తర పక్షమును, ఆశయా-మానసికమైన తృష్ణచేత, మధ్యమ్-అగ్నియొక్క మధ్యభాగమును, అచినుత-చయనము చేసెను.

తాత్పర్యము: ప్రజావతి సంకల్పముచేత చయన కర్మయందలి చీయమానాగ్నిని బ్రాహ్మణాది రూపముగ భావనచేసి చయనము చేసెను. అనఁగా చీయమానాగ్నియొక్క పూర్వార్ధ భాగమును బ్రాహ్మణునిగాను, దక్షిణ పక్షమును (ఎడమఱెక్కను) క్షత్త్రియ రూపముగను, పుచ్ఛభాగమున పశు రూపముగను, ఉత్తర పక్షమును వైశ్యునిగను, అగ్నియొక్క మధ్యభాగమును మానసమైన తృష్ణగాను భావన చేసి ప్రజావతి యగ్నిచయనము చేసెను.

3. అర్థము: యః-ఏ యజమానుఁడు, ఏవమ్-వనంతాద్యాత్మకత్వమును బ్రాహ్మణాద్యాత్మకత్వమును పూర్వోక్తవిధముగ, విద్వాన్-తెలిసినవాఁడై, చినుతే-చయనము చేయుచున్నాఁడో, (ఆ విధముగనే భావన చేయుచునగ్నిచయనము చేయుచున్నాఁడో, సః-ఆ యజమానుఁడు,) ఋతుభిః ఏవ-ఋతు బ్రాహ్మణాదులచేతనే,

(ఇచట ఋతువదము బ్రాహ్మణాదుల కువలక్షణము), ఏనమ్–ఈ యగ్నిని, చినుతే–చయనము చేసినవాఁడగుచున్నాఁడు. అథో–మఱియు, ఏతత్ సర్వమేవ–ఈ ఋతువులయొక్కయు, బ్రాహ్మణాదులయొక్కయు సర్వ స్వరూపమును, అవరున్ధే–పొందుచున్నాఁడు (స్వాధీనము చేసికొనుచున్నాఁడు). అగ్నిం చిక్యానమ్=అగ్నిని చయనము చేయుచున్న, ఏనమ్–ఈ యజమానుని, స్తువన్తి–(సర్వజనులు 'అగ్నిచిత్తు', 'సత్రీ' యని) కీర్తించుచున్నారు. అన్నమ్–అన్నమును (సమృద్ధముగాను, స్వాదువుగాను), అత్తి–భుజించును. రోచతే–(అందఱకు ప్రేమాస్పదుఁడు) ఇష్టుఁడగును.

తాత్పర్యము: చీయమానాగ్నిని వసంతాది ఋతు స్వరూపముగాను, బ్రాహ్మణాది రూపముగాను, పూర్వోక్తవిధముగ తెలిసికొని ఆ విధముగనే భావనచేయుచు అగ్నిచయనము చేసిన యజమానుఁడు ప్రజాపతివలె ఋతువుల చేతను బ్రాహ్మణాదులచేతను అగ్నిని చయనము చేసినవాఁడగును. మఱియు ఈ యజమానుఁడు ఋతువులయొక్కయు, బ్రాహ్మణాదులయొక్కయు సర్వ స్వరూపమును స్వాధీనము చేసికొనును. అగ్నిని చయనము చేయుచున్న యజమానునిఁ గూర్చి జనులందఱు 'ఈ యజమానుఁడు 'అగ్నిచిత్తు', 'సత్రి' అని శ్లాఘింతురు. ఇతఁడు స్వాదువును, సమృద్ధమునైన యన్నమును భుజించును. అందఱకు ప్రీతిపాత్రుఁడగును. ఇచట వేదనము ప్రశంసింపఁబడినది.

4. అర్థము: ఇయం వావ–ఈ భూమియే, ప్రథమా చితిః–మొదటి చితి. ఓషధయః–ఓషధులు, వనస్పతయః–వృక్షములు. పురీషమ్–ఆ చితిపైని ప్రసారితమైన పురీషము (మృత్తు), అన్తరిక్షమ్–అంతరిక్షము. ద్వితీయా–రెండవ చితి, వయాంసి–పక్షులు. పురీషమ్–చితిపైని ప్రసారితమగు పురీషము, అసౌ=దివి. తృతీయా–మూఁడవ చితి, నక్షత్రాణి–నక్షత్రములు, పురీషమ్–పైని ప్రసారితమగు పురీషము, యజ్ఞః=యజ్ఞము. చతుర్థీ–నాల్గవ చితి, దక్షిణా=యజ్ఞమునందు ఋత్విజుల కీయఁబడు హిరణ్యాది రూపమైన దక్షిణ. పురీషమ్–చితిపైని ప్రసారితమగు పురీషము; యజమానః=యజ్ఞకర్త, పఞ్చమీ–ఐదవ చితి. ప్రజా–ప్రజ, పురీషమ్–చితిపైని ప్రసారితమగు పురీషము.

తాత్పర్యము: అగ్నిచయనమునం దుపయోగింపఁబడు చితిపంచకము, పురీషపంచకము, భూమ్యాదిరూపమున ఇచట ప్రశంసించఁబడినవి. అగ్నిచయనమునందలి ప్రథమ చితి యీ భూమియే. (భూమివంటిదని భావము.) ఓషధులు, వృక్షములు చితిపైని ప్రసారిత మగునట్టి పురీషము. అంతరిక్షము, దివి, యజ్ఞము, యజ్ఞకర్త వరుసగా ద్వితీయ తృతీయ చతుర్థ పంచమ చితులు. పక్షులు, నక్షత్రములు, దక్షిణ, ప్రజ వరుసగా ఆ చితులయందు ప్రసారితమగునట్టి పురీషము.

5. అర్థము: త్రిచితీకమ్–మూఁడు చితులు గల యగ్నిని, చిన్వీత యత్–చయనము చేయుచో యజ్ఞమ్–యజ్ఞమును, దక్షిణామ్–యజ్ఞ దక్షిణను, ఆత్మానమ్–యజమానుని, ప్రజామ్–ప్రజను, అన్తరియాత్–నశింపఁజేసినవాఁడగుము. తస్మాత్–ఆ కారణమువలన, పఞ్చచితీకః–పంచచితి యుక్తమైన అగ్ని, చేతవ్యః–చయనము చేయవలసినది. ఏతదేవ–ఈ భూమ్యాదికమునే, సర్వమ్–సమస్తమును, స్పృణోతి–తృప్తిపఱచుచున్నాఁడు.

తాత్పర్యము: శాఖాంతరమునందు మూఁడు చితులుగల యగ్నిని చయనముచేయవలెనను సిద్ధాంతము కలదు. ఇచట ఆ సిద్ధాంతము అపవదింపఁబడి పంచ చితీకమైన యగ్నినే చయనము చేయవలెనను సిద్ధాంతము ప్రతిపాదింపఁబడినది. పూర్వ మంత్రమునందు చతుర్థ చితి తత్పురీషములకు యజ్ఞ దక్షిణా రూపత్వము, పంచమచితి తత్పురీషములకు, యజమాన, ప్రజారూపత్వము నిరూపింపఁబడినవి. త్రిచితీకాగ్నిని చయనము చేసినచో, ఆ చయనకర్త యజ్ఞ దక్షిణలకు, యజమాన ప్రజలకు అంతరాయమును కల్పించినవాఁడగును. కావున పంచచితీకాగ్నినే చయనము చేయవలెను. అప్పు డా యజమానుఁడీ భూమ్యాదికమును, యజ్ఞాదికమును పర్యమును పంతృప్తిపఱచినవాఁడగును.

6. అర్థము: తిస్రః చితయః యత్=మొదటి మూఁడు చితులు ఏవి కలవో, (తాభిః=ఆ మూఁడించితేత,) అగ్నిః=అగ్ని, త్రివృత్=త్రిగుణుఁడు, భవతి=అగుచున్నాఁడు. ద్వే యత్=చివరిపై న రెండు చితులు ఏవి కలవో, (తాభ్యామ్=ఆ రెండుచితులచేత), ద్విపాత్=రెండు పాదములు గల, యజమానః=యజమానుఁడు, ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠ కొఱకు, భవతి=అగుచున్నాఁడు.

తాత్పర్యము: పంచచితీకాగ్నిని చయనము చేయవలెనని సిద్ధాంతము చేయఁబడినది. అందు మొదటి మూఁడు చితులచే అగ్నికి త్రైగుణ్యము సంపాదింపఁబడుచున్నది. ఈ త్రైగుణ్యము ప్రాజాపత్యాదు లయిన యిష్టకలచే పూర్వము చెప్పఁబడినది. అయిదింటిలో చివరి రెండు చితులచే ద్విపాత్తు అయిన యజమానుఁడు ప్రతిష్ఠితుఁ డగును.

7. అర్థము: చితయః=చితులు, (చయనమునందు.) పళ్చ=అయిదు, భవన్తి=అగుచున్నవి. పాఙ్క్తః=పంచత్వ సంఖ్యోపేతుఁడైన (రెండు హస్తములు, రెండు పాదములు, శిరస్సు=మొత్తము అయిదు.) పురుషః=పురుషుఁడు, ఆత్మానమేవ=తన్నే, స్పృణోతి=సంతోషపఱచుచున్నాఁడు. చితయః=చితులు, పళ్చ=పంచ సంఖ్యాకములు, భవన్తి=అగుచున్నవి. పళ్చభిః=అయిదు పురీషములచే, అభ్యూహతి=చితులపైని కప్పుచున్నాఁడు (తదా=అప్పుడు,). దశ=దశ సంఖ్యాకములు (చితులు అయిదు, పురీషములు ఐదు.), సంపద్యన్తే=సంపన్నము లగుచున్నవి. పురుషః=పురుషుఁడు, దశాక్షరః వై=అనశ్వరము అయిన దశ ఛిద్రములు (శిరస్సునందు సప్త ఛిద్రములు, అధోభాగమున రెండు ఛిద్రములు, నాభియందు ఒక ఛిద్రము మొత్తము పది,) కలవాఁడు కదా: పురుషః=పురుషుఁడు, యావానేవ=ఎంత పరిమితి కలవాఁడో, తమ్=ఆ సర్వమును, స్పృణోతి=సంతోషపఱచినవాఁ డగుచున్నాఁడు. అథో=మఱియు, విరాట్=విరాట్ఛందస్సు, దశాక్షరా=పది యక్షరములు కలది. అన్నమ్=అన్నము, విరాట్=విరాట్స్వరూపము. విరాజ్యేవ=విరాట్ మూలమున, అన్నాద్యే=శ్రేష్ఠమైన అన్నమువందు, ప్రతితిష్ఠతి=ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: అగ్నిచయనమునందు పంచ చితులు కలవు. పురుషుఁడు పంచత్వ సంఖ్యోపేతుఁడు. దానిచే అతఁడు తమ్ము సంతృప్తి పఱచుకొనుచున్నాఁడు. చితులు అయిదు. ఆ చితులపైని పఱచఁబడు పురీషములు అయిదు. మొత్తము దశసంఖ్య యేర్పడుచున్నది. ఇట్లే పురుషుఁడు దశ ఛిద్రములు కలిగియుండుటచే దశసంఖ్యోపేతుఁడు. అట్టి పురుషుఁడు తన సర్వస్వమును సంతృప్తిపఱచుకొనును. మఱియు విరాట్ ఛందస్సు పది యక్షరములు కలది. అన్నము విరాట్స్వరూపము. కావున అగ్నిచయనకర్త విరాట్ మూలమున శ్రేష్ఠమైన యన్నమును పొందును.

8. అర్థము: షష్ఠీ చితిః=ఆఱవ చితి, సంవత్సరః వై=సంవత్సర స్వరూపమే. ఋతవః=ఋతువులు, పురీషమ్=సంవత్సరాత్మక చితిపైని ఉండునట్టి పురీషము.

తాత్పర్యము: ఆఱవ చితి సంవత్సరాత్మకము. ఆ చితికి ఋతువులు పురీషము. ఇచట షష్ఠ చితి, తత్పురీషము ప్రశంసింపఁబడినవి.

9. అర్థము: షట్ చితయః=(చయనమునందు) ఆఱు చితులు, భవన్తి=ఉంటున్నవి. షట్ పురీషాణి=ఆఱు పురీషములు, (సన్తి=కలవు.) ద్వాదశ=పండ్రెండు (చితులు ఆఱు, పురీషములు ఆఱు) సంవద్యన్తే=సంపన్నము లగుచున్నవి. ద్వాదశ మాసాః=పండ్రెండు మాసములు, సంవత్సరః=ఒక సంవత్సరము. (తత్=ఆ కారణము వలన, అయమ్=ఈ అగ్నిచయనకర్త) సంవత్సరే ఏవ=సంవత్సరమునందే, ప్రతితిష్ఠతి=ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: అగ్నిచయనమునందు ఆఱు చితులు ఉండవలయు ననెడి సిద్ధాంతము ననుసరించి మొత్త మంతయు ఇచట ప్రశంసింపఁబడినది. అగ్నిచయనమునందు ఆఱు చితులు, పురీషములు కలసి మొత్తము వండ్రెండు అగుచున్నవి. మాసములు వండ్రెండు ఒక సంవత్సర మగుచున్నది. ద్వాదశసంఖ్యా సాదృశ్యముచే ఆఱుచితులందు ఆఱు పురీషములనుంచి యగ్నిని చయనము చేసిన యజమానుఁడు సంవత్సరకాల మంతయు ప్రతిష్ఠావంతుఁ డగును.

దశమానువాకము సమాప్తము.

———

## అథ వఞ్చమకాణ్డే షష్ఠ ప్రపాఠకే ఏకాదశోఽనువాకః।

మూలము: [1]రోహితో ధూమ్రరోహితః కర్కన్ధురోహితస్తే ప్రాజాపత్యా బభ్రురరుణబభ్రుః శుకబభ్రుస్తే రౌద్రాః శ్వేతః శ్వేతాక్షః శ్వేతగ్రీవస్తే పితృదేవత్యాస్తిస్రః కృష్ణా వశా వారుణ్యస్తిస్రః శ్వేతా వశాః సౌర్యో మైత్రా బార్హస్పత్యా ధూమ్రలలామాస్తూపరాః (౧)॥ (రోహితః షడ్వింశతిః।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం వఞ్చమాష్టకే షష్ఠ ప్రపాఠకే ఏకాదశోఽనువాకః॥ ౧౧॥

## వేదార్థదీపిక

అవతారిక: - దశమానువాకమునందు బహువిధములుగ చయన ప్రకరణ చేయఁబడినది. అశ్వమేధయాగమునందు అలంభన యోగ్యములయిన పశువులు కొన్ని కలవు. అవి కొన్ని సంఘములుగా పేర్కొనఁబడినవి. ఒక్కొక్క సంఘమునందు పదునెనిమిది పశువు లుండును. ఆ సంఘములలోని ప్రథమ సంఘము ఈ యేకాదశానువాకమునందు చెప్పఁబడుచున్నది.

1. అర్థము: రోహితః=ఎఱ్ఱని వర్ణము గల పశువు, ధూమ్ర రోహితః=అస్పష్ట రక్తవర్ణము కల పశువు, కర్కన్ధురోహితః=(రేగుఁబండువంటివర్ణము) నొవీరవర్ణము కల పశువు, తే=ఆ పశువులు, ప్రాజాపత్యాః=ప్రజాపతి దేవతాకములు. బభ్రుః=పాండుర కపిల వర్ణములు కల పశువు, (గోరోజన వర్ణము, తెలుపురంగును కలది.) అరుణ బభ్రుః=రక్త కపిల వర్ణములు కల పశువు. శుకబభ్రుః=హరిత శుక సమాన వర్ణము కల పశువు. (హరితము=ఆకుపచ్చ లేక పచ్చని వర్ణము.) తే=ఆ పశువులు, రౌద్రాః=రుద్ర దేవతాకములు. శ్వేతః=తెల్లని పశువు, శ్వేతాక్షః=తెల్లని కన్నులు కల పశువు. శ్వేతగ్రీవః=తెల్లని కంఠము కల పశువు. తే=ఆ పశువులు, పితృ దేవత్యాః=పితృదేవ దేవతాకములు, కృష్ణాః=నల్లని, వశాః=వంధ్య పశువులు (గొడ్డుబావులు) తిస్రః=మూఁడు, వారుణ్యః=వరుణ దేవతాకములు. శ్వేతాః=తెల్లని, వశాః=వంధ్య పశువులు, తిస్రః=మూఁడు, సౌర్యః=సూర్య దేవతాకములు. ధూమ్రలలామాః=ఎక్కువ నలుపు తక్కువ యెఱుపు రంగు గల నుదుట చుక్కలతో కూడిన, తూపరాః=కొమ్ములు లేని పశువులు, మైత్రాబార్హస్పత్యాః=మిత్రదేవతాకములు, బృహస్పతి దేవతాకములుమ. ఇచట ఒక్కొక్క దేవతకు మూఁడేసి పశువుల చొప్పున, పదునెనిమిది పశువులు వివిధ వర్ణములు కలవి చెప్పఁబడినవి. పూర్వ ప్రపాఠకమునందు "ఇన్ద్రాగ్నీ రాజ్ఞే సూకరః" ఇత్యాది స్థలములందు ఆలంభనీయ పశువులలోని జాతిభేదములు చెప్పఁబడినవి. ఇచట వర్ణభేదములు చెప్పఁబడినవి. తాత్పర్యము సులభము.

ఏకాదశానువాకము సమాప్తము.

## అథ వచ్చమకాణ్డే షష్ఠ ప్రపాఠకే ద్వాదశోఽనువాకః ।

మూలము: [1]పృశ్ని స్తిరశ్చీనపృశ్ని ర్ూర్ధ్వపృశ్నిస్తే మారుతాః ఫల్గూర్లోహితోర్ణి బలక్షి కాః సారస్వత్యః పృషతీ స్థూలపృషతీ క్షుద్రపృషతీ కా వైశ్వదేవ్యస్తిస్రిః శ్యామా వశాః పౌష్ణియస్తిస్రో రోహిణి ర్వశా మైత్రియ ఐన్ద్రాబార్హస్పత్యా అరుణలలామా స్తూపరాః (౧)॥ (పృశ్నిః షడ్వింశతిః।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం వచ్చమాష్టకే షష్ఠ ప్రపాఠకే ద్వాదశోఽనువాకః ॥ ౧౨ ॥

## వేదార్థదీపిక

అవతారిక: ఏకాదశానువాకమునందు అశ్వమేధమునందు ఆలంభనీయము లయిన అష్టాదశ వపువులు కల వంమములలో ప్రథమ వపునంఘము చెప్పఁబడినది. ఈ ద్వాదశానువాకమువందు ద్వితీయ వపునంమము చెప్పఁబడుచున్నది.

1. అర్థము: పృశ్నిః=తెల్లని చుక్కలతో కూడిన చిత్రవర్ణ వపువు, తిరశ్చీనవృశ్నిః=అడ్డముగా ప్రవృత్తమైన పృశ్ని వర్ణము కల వపువు, ఊర్ధ్వవృశ్నిః=ఊర్ధ్వభాగమున పృశ్నివర్ణము గల వపువు, తే=ఆ వపువులు, మారుతాః=మరుద్దేవతాకములు, ఫల్గూః=లవణవర్ణము కల వపువు, లోహితోర్ణి=ఎఱ్ఱని లోమములు గల వపువు, బలక్షి=తెల్లని అవయవములు కల వపువు, కాః=అవి, సారస్వత్యః=సరస్వతీ దేవతాకములు. పృషతీ=తెల్లని చుక్కలతో కూడిన వపువు, స్థూలపృషతీ=తెల్లని పెద్ద చుక్కలు కల వపువు, క్షుద్రపృషతీ=సూక్ష్మము లయిన తెల్లని చుక్కలు కల వపువు, కాః=అవి, వైశ్వదేవ్యః=విశ్వేదేవ దేవతాకములు. శ్యామాః=నల్లనివైవ, వశాః=గొడ్డుబావులు, తిస్రః=మూఁడు, పౌష్ణియాః=పూష దేవతాకములు. రోహిణీః=ఎఱ్ఱని వర్ణములు కల, వశాః=గొడ్డుబావులు, త్రిసః=మూఁడు, మైత్రియాః=మిత్ర దేవతాకములు (సూర్య దేవతాకములు.), అరుణ లలామాః=అరుణ వర్ణము గల మదుట చుక్కలు గల (సంధ్యావర్ణముతో కూడిన మదుట చుక్కలు కల), తూపరాః=శృంగ విహీన వపువులు, ఐన్ద్రా బార్హస్పత్యాః=ఇంద్ర బృహస్పతులు దేవతలుగాఁ గలవి. ఈ వపువులు అశ్వమేధ యాగమువందు ఆలంభనీయములు. కాత్పర్యము స్పష్టము.

ద్వాదశానువాకము వమాప్తము.

## అథ పఞ్చమకాణ్డే షష్ఠప్రపాఠకే త్రయోదశోఽనువాకః ।

మూలము: [1]శితిబాహు రన్యతఃశితిబాహుః సమన్తశితిబాహుస్త ఐన్ద్రివాయవాः శితిరన్ధ్రోఽన్యతఃశితిరన్ధ్రిः సమన్తశితిరన్ధ్రిస్తే మైత్రావరుణాः శుద్ధవాలः సర్వశుద్ధవాలో మణివాలస్త ఆశ్వినాస్త్రిర శిల్పా పశా వైశ్వదేవ్యస్త్రిరసः శ్యేనీः వరమేష్ఠినే సోమాపౌష్ణాः శ్యామలలామాస్తూపరాः (౧) ॥

(శితిబాహుः పఞ్చవిగ్ంశతిः ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే షష్ఠ ప్రపాఠకే త్రయోదశోఽనువాకः ॥ ౧౩ ॥

## వేదార్థదీపిక

అవతారిక: ద్వాదశానువాకమువందు అశ్వమేధమునం దాలంభనీయము లయిన పశు పంథములలో ద్వితీయ పశునంథము చెప్పఁబడినది. ఈ త్రయోదశానువాకమువందు తృతీయ పశుపంథము చెప్పఁబడుచున్నది.

1. అర్థము: శితిబాహుः=తెల్లనిబాహ్వేకదేశముకలది. అన్యతः శితిబాహుः=బాహువుయొక్క అన్యప్రదేశమునందు తెల్లఁదనము కలది. సమన్తశితిబాహుः=సర్వము శుక్లమైన బాహువు కలది. తే=ఆ మూఁడు, ఐన్ద్రివాయవాः=ఇంద్ర వాయు దేవతాకములు. శితిరన్ధ్రిः=తెల్లని ఛిద్రములు కలది, అన్యతःశితిరన్ధ్రిः=అన్యభాగమున తెల్లని బెజ్జములు కలది. సమన్తశితిరన్ధ్రిः=సర్వ ప్రదేశమునందు తెల్లని బెజ్జములు కలది, తే=ఆ మూఁడు పశువులు, మైత్రావరుణాः=మిత్ర వరుణులు దేవతలుగాఁ గలవి. శుద్ధవాలः=తెల్లని పుచ్ఛావయవము కలది, సర్వశుద్ధవాలः=శుక్లమైన సర్వ పుచ్ఛావయవము కలది, మణివాలः=శుక్లాశుక్లవర్ణ యుత పుచ్ఛావయవము కలది, తే=ఆ మూఁడు పశువులు, అశ్వినాः=అశ్వినీదేవ దేవతాకములు. శిల్పాः=నానావర్ణములు కల, పశాः=గొడ్డుటావులు, త్రిరసः=మూఁడు, వైశ్వదేవ్యः=విశ్వేదేవ దేవతాకములు. శ్యేనీः=తెల్లని వర్ణము గల డేగలు, త్రిరసः=మూఁడు, వరమేష్ఠినే=బ్రహ్మకొఱకు (=బ్రహ్మదేవతాకములు.) శ్యామలలామాः=నల్లని పుండ్రము కల, తూపరాः=శృంగ విహీన పశువులు, సోమాపౌష్ణాः=సోమ పూష దేవతాకములు – ఈ అష్టాదశ పశువులు మూఁడవ పశునంథమునందలివి. తాత్పర్యము స్పష్టము.

త్రయోదశానువాకము సమాప్తము.

## అథ వఙ్చమకాణ్డే షష్ఠ ప్రపాఠకే చతుర్దశోఽనువాకః।

మూలము: ఉన్నత ఋషభో వామనస్త ఐన్ద్రావరుణాః శితికకుచ్ఛితిపృష్ఠః శితిభసత్త ఐన్ద్రాబార్హస్పత్యాః శితిపాచ్ఛోష్ఠః శితిభ్రుస్త ఐన్ద్రావైష్ణవాస్త్రిసః సిధ్మా వశా వైశ్వకర్మణ్యస్త్రిరో ధాత్రే వృషోదరా ఐన్ద్రాపౌష్ణాః శ్యేతలలామాస్తూపరాః (౧)॥ (ఉన్నతః వఙ్చవిగ్ంశతిః।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం వఙ్చమాష్టకే షష్ఠ ప్రపాఠకే చతుర్దశోఽనువాకః॥ ౧౪॥

## వేదార్థదీపిక

అవతారిక: మూఁడవదైన పశు సంఘము త్రయోదశానువాకమునం దభిహిత మైనది. ఈ చతుర్దశానువాకమునందు నాల్గవదైన పశు సంఘము చెప్పఁబడుచున్నది.

అర్థము: ఉన్నతః=ఉన్నత పృష్ఠము కలది. ఋషభః=యౌవనవంతము, వామనః=హ్రస్వాంగములు కలది. తే=ఆ మూఁడు పశువులు, ఐన్ద్రావరుణాః=ఇంద్రుఁడు, వరుణుఁడు దేవతలుగాఁ గలవి. శితికకుత్=తెల్లని మూఁపు కలది. శితిపృష్ఠః=తెల్లని పృష్ఠభాగము కలది. శితిభసత్=తెల్లని జఘన భాగము కలది. తే=ఆ మూఁడు పశువులు, ఐన్ద్రాబార్హస్పత్యాః=ఇంద్రుఁడు, బృహస్పతియు దేవతలుగాఁ గలవి. శితిపాత్=తెల్లని పాదములు కలది. శితోష్ఠః=తెల్లని ఓష్ఠము కలది. శితిభ్రుఃతెల్లని కనుబొమ్మలు కలది. తే=ఆ మూఁడు పశువులు, ఐన్ద్రావైష్ణవాః=ఇంద్ర విష్ణువులు దేవతలుగాఁ గలవి. త్రిసః=మూఁడు, సిధ్మాః=ఒకదినుసు పొడగల శరీరములకల, వశాః=గొడ్డుటావులు, వైశ్వకర్మణ్యాః=విశ్వకర్మదేవతాకములు. వృషోదరాః=ఉదరమువందు ఉదకబిందువులు గల, త్రిసః=మూఁడు గొడ్డుటావులు, ధాత్రే=బ్రహ్మకొఱకు, శ్వేతలలామాః=తెల్లని పుండ్రము కల, తూపరాః=శృంగవిహీన పశువులు, ఐన్ద్రాపౌష్ణాః=ఇంద్ర పూష దేవతలు దేవతలుగాఁ గలవి. ఈ పదునెనిమిది పశువులు అశ్వమేధమునం దాలంభనీయములు. తాత్పర్యము స్పష్టము.

చతుర్దశానువాకము సమాప్తము.

———

## అథ పఞ్చమకాణ్డే షష్ఠ ప్రపాఠకే పఞ్చదశోఽనువాకః।

మూలము: కర్ణాస్త్రయో యామాః సౌమ్యాస్త్రయః శ్వితిఙ్గా అగ్నయే యవిష్ఠాయ త్రయో నకులాస్త్రిరో రోహిణీస్త్ర్యవ్యస్తా వసూనాం త్రిరోఽరుణా దిత్యాహ్యస్తా రుద్రాణాగ్ం సోమైన్ద్రాస్త్రి బభ్రులలామాస్తూపరాః (౧)। (కర్ణాస్త్రయోవిగ్ంశతిః।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే షష్ఠ ప్రపాఠకే పఞ్చదశోఽనువాకః॥ ౧౫॥

## వేదార్థదీపిక

అవతారిక: చతుర్దశానువాకమువందు నాల్గవదైన పశుసంఘము చెప్పఁబడినది. ఈ పంచదశానువాకమువందు పంచమ పశుసంఘము చెప్పఁబడుచున్నది.

1. అర్థము: కర్ణాః=చెవులు తెగివనై న, త్రయః=మూఁడు పశువులు, యామాః=యమ దేవతాకములు. త్రయః=మూఁడు, శ్వితిఙ్గాః=తెల్లని పాదములు కల పశువులు, సౌమ్యాః=సోమ దేవతాకములు. నకులాః=నకుల వర్ణములు కల, త్రయః=మూఁడు పశువులు, యవిష్ఠాయ=యువతముఁడైన, అగ్నయే=అగ్నికొఱకు, రోహిణీః=లోహిత వర్ణము కల, త్ర్యవ్యాః=సార్ధసంవత్సరము వయస్సు కల పశువులు, త్రిరః=మూఁడు, వసూనామ్=వసు దేవతలకు. అరుణాః=అరుణ వర్ణము కలవియు, దిత్యాహ్యాః=రెండుసంవత్సరముల వయస్సు కలవియునగు, తాః త్రిరః=ఆ మూడు పశువులు, రుద్రాణామ్=రుద్రులకు. బభ్రులలామాః=పింగళ వర్ణము (గోరోజనపు రంగు) కల పుండ్రము కలవియగు, తూపరాః=శృంగవిహీన పశువులు, సోమైన్ద్రాః=సోముఁడు ఇంద్రుఁడు దేవతలుగాఁ గలవి. ఈ పదునెనిమిది పశువులతోఁగూడిన పంచమ పశుసంఘము అశ్వమేధమునం దాలంభనీయమని భావము. తాత్పర్యము స్పష్టము.

పంచదశానువాకము సమాప్తము.

## అథ పఞ్చమకాణ్డే షష్ఠ ప్రపాఠకే షోడశోఽనువాకః ।

మూలము: [1]శుఙ్ఘాస్త్రయో వైష్ణవా అధీలోధకర్ణాస్త్రయో విష్ణవ ఉరుక్రమాయ అప్యుదినస్త్రయో విష్ణవ ఉరుగాయాయ పఞ్చావీస్త్రిస్ర ఆదిత్యానాం త్రివత్సాస్త్రిస్రోఽఙ్గిరసాం మైనాగ్వైష్ణవా గౌరలలామాస్తూపరాః (౧) ॥ (శుఙ్ఘా విగ్ంశతిః ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే షష్ఠ ప్రపాఠకే షోడశోఽనువాకః ॥ ౧౬ ॥

## వేదార్థదీపిక

అవతారిక: అశ్వమేధయాగమునం దాలంభనీయములయిన వదునెనిమిది పశువులు కల పంచమ వంఘము వంచదశానువాకమునం దభిహిత మైనది. షష్ఠసంఘ మీ షోడశానువాకమునందు చెప్పఁబడుచున్నది.

1. అర్థము: శుఙ్ఘాః=చుట్టుకొనఁబడని చెవులుకల, త్రయః=మూఁడు పశువులు, వైష్ణవాః=విష్ణు దేవతాకములు. అధీలోధ కర్ణాః=చెవిపైని మొలచిన చెవి గల, త్రయః=మూఁడు పశువులు, ఉరుక్రమాయ=ఉ త్తీర్ణ పాదము కల, (త్రివిక్రముఁడైన,) విష్ణవే=విష్ణువుకొఱకు. అప్యుదినః=వ్రేలాడుచున్న పుచ్ఛము కల, త్రయః=మూఁడు పశువులు, ఉరుగాయాయ=మహర్షులచే కీర్తింపఁబడిన, విష్ణవే=విష్ణువుకొఱకు. పఞ్చావ్యః=మూఁడున్నర సంవత్సరముల వయస్సు కల, త్రిస్రః=మూఁడు పశువులు, ఆదిత్యానామ్=ఆదిత్యులకు. త్రివత్సాః=మూఁడు సంవత్సరముల వయస్సు కల, త్రిస్రః=మూఁడు పశువులు, అఙ్గిరసామ్=మహర్షులకు. గౌరలలామాః=గౌరవర్ణయుతము లయిన పుంద్రములు కల, తూపరాః=శృంగవిహీన పశువులు, ఐన్ద్రాగ్వైష్ణవాః=ఇంద్రుఁడు విష్ణువు దేవతలుగా కలవి. ఈ వదునెనిమిది పశువులు కల షష్ఠ సంఘము అశ్వమేధయాగము నందు ఆలంభనీయము. తాత్పర్యము స్పష్టము.

షోడశానువాకము సమాప్తము.

## అథ వఞ్చమకాణ్డే షష్ఠ ప్రపాఠకే సప్తదశోఽనువాకః।

మూలము: ఇన్ద్రాయ రాజ్ఞే త్రయః శితివృష్ఠా ఇన్ద్రాయాధిరాజాయ త్రయః శితికకుద ఇన్ద్రాయ స్వరాజ్ఞే త్రయః శితిభసద స్తిస్రస్తుర్యాహ్యాః సాధ్యానాం తిస్రః పష్ఠాహ్యా విశ్వేషాం దేవానా మాగ్నేన్ద్రాః కృష్ణలలామాస్తూపరాః (౧)। (ఇన్ద్రాయ రాజ్ఞే ద్వావిగ్ంశతిః)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం వఞ్చమాషకే షష్ఠ ప్రపాఠకే సప్తదశోఽనువాకః ॥ ౧౭ ॥

### వేదార్థదీపిక

అవతారికః: షష్ఠ వళునంఘము షోడశానువాకమునం దభిహిత మైనది. వప్తమ వళువంఘ మీ వప్తదశానువాకమునందు చెప్పఁబడు చున్నది.

1. అర్థము: త్రయః శితివృష్ఠాః=తెల్లని వృష్ఠభాగములు గల మూఁడు వళువులు, ఇన్ద్రాయ రాజ్ఞే=దేవరాజైన యింద్రుని కొఱకు (ఆలంభనీయములని భావము.). త్రయః శితికకుదః=తెల్లని మూఁపు గల మూఁడు వళువులు, అధిరాజాయ ఇంద్రాయ=అధిదేవతగా ఆవాహనము చేయఁబడిన యింద్రునికొఱకు. త్రయః శితిభసదః=తెల్లని జఘనభాగము (మొల) కల మూఁడు వళువులు, స్వరాజ్ఞే ఇన్ద్రాయ=స్వరాజుగా ఆవాహితుఁడైన యింద్రుని కొఱకు. తిస్రః తుర్యాహ్యాః=నాలుగున్నర సంవత్సరముల వయస్సు కల మూఁడు వళువులు, సాధ్యానామ్=సాధ్యు లనెడి దేవతలకు. తిస్రః పష్ఠాహ్యాః=నాలుగు సంవత్సరముల వయస్సు కల మూఁడు వళువులు, విశ్వేషాం దేవానామ్=విశ్వేదేవతలకు, కృష్ణలలామాః=నల్లని పుంద్రములు కల, తూపరాః=శృంగవిహీన వళువులు, ఆగ్నేన్ద్రాః=అగ్ని, ఇంద్రుఁడు దేవతలుగాఁ గలవి. తాత్పర్యము స్పష్టము.

సప్తదశానువాకము సమాప్తము.

———

## అథ పఞ్చమకాణ్డే షష్ఠ ప్రపాఠకేఽష్టాదశోఽనువాకః।

మూలము: అదిత్యై త్రయో రోహితైతా ఇన్ద్రాగ్న్యై త్రయః కృష్ణైతాః కుహ్వై త్రయోఽరుణైతా స్తిస్రో ధేనవో రాకాయై త్రయోఽనడ్వాహః సినీవాల్యా ఆగ్నావైష్ణవా రోహితలలామా స్తూపరాః (౧) ॥ (అదిత్యా అష్టాదశ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే షష్ఠ ప్రపాఠకేఽష్టాదశోఽనువాకః ॥ ౧౮ ॥

## వేదార్థదీపిక

అవతారిక: సప్తదశానువాకమువందు సప్తమపశునంఘ మభిహిత మైనది. ఈ యష్టాదశానువాకమునందు అష్టమ పశుసంఘము చెప్పఁబడుచున్నవి.

1. అర్థము: రోహితైతాఃఅత్యంత రక్తవర్ణయుతము లయిన, త్రయఃమూఁడు పశువులు, అదిత్యైఅదితి దేవత కొఱకు. కృష్ణైతాఃకృష్ణవర్ణయుక్తము లయిన, త్రయఃమూఁడు పశువులు, ఇన్ద్రాగ్న్యైఇంద్రాణీ (శచీ) దేవతకొఱకు. అరుణైతాఃకొంచెము అరుణ వర్ణము కల, త్రయఃమూఁడు పశువులు, కుహ్వైకుహూ దేవతకొఱకు (చంద్రకళ కానరాని అమావాస్య కుహువు అనఁబడును. తదభిమాన దేవత కుహూదేవత.) తిస్రఃధేనవఃమూఁడు ఆవులు, రాకాయైరాకా దేవతకొఱకు. (రాక=సంపూర్ణ కళలు గల చంద్రునితోఁ గూడిన పూర్ణిమ. తదభిమానిదేవత రాకాదేవత.) త్రయఃఅనడ్వాహఃమూఁడు ఎద్దులు, సినీవాల్యైసినీవాలి దేవతకొఱకు, (సినీవాలిచంద్రకళ కానవచ్చెడి అమావాస్య. తదభిమాన దేవత సినీవాలి దేవత.) రోహిత లలామాఃఎఱ్ఱని పుంద్రములు కల, తూపరాఃశృంగవిహీన పశువులు, ఆగ్నావైష్ణవాఃఅగ్నివిష్ణువులు దేవతలుగాఁ గలవి. తాత్పర్యము స్పష్టము.

అష్టాదశానువాకము సమాప్తము.

———

## అథ పఞ్చమకాణ్డే షష్ఠ ప్రపాఠకే ఏకోనవింశోఽనువాకః।

మూలము : [1]సౌమ్యాస్త్రయః పిశఙ్గాః సోమాయ రాజ్ఞే త్రయః సారఙ్గాః పార్జన్యా నభోరూపా స్త్రిస్రోఽజా మల్లా ఇన్ద్రాగ్నిభ్యా త్రిస్రో మేష్య ఆదిత్యా ద్యావాపృథివ్యా మాలఙ్గా స్తూపరాః (౧)।

(సౌమ్యా ఏకాన్నవిగ్ంశతిః।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే షష్ఠ ప్రపాఠక ఏకోనవింశోఽనువాకః। ॥ ౧౯ ॥

## వేదార్థదీపిక

**అవతారిక:** అష్టాదశానువాకమువందు అశ్వమవభువంపుము చెప్పఁబడినది. ఈ యేకోనవింశానువాకమునందు నవము సంఘము చెప్పఁబడుచున్నది.

1. అర్థము: పిశఙ్గాఃగోరోచన వర్ణము గల, త్రయఃమూఁడు వభువులు, సౌమ్యాఃసోమ దేవతాకములు. సారఙ్గాఃసారంగ వర్ణము కల, త్రయఃమూఁడు వభువులు, సోమాయ రాజ్ఞేసోమరాజు కొఱకు. నభోరూపాఃకాటుక రంగు కల, త్రిస్రఃమూఁడు, అజాఃమేఁకలు, పార్జన్యాఃవర్జన్య దేవతాకములు. మల్లాఃగళ స్తనము లయిన వభువులు, ఇన్ద్రాగ్నిభ్యాఇంద్రాగ్నిదేవతలకొఱకు. త్రిస్రఃమేష్యఃమూఁడు గొఱ్ఱెలు, ఆదిత్యాఃఆదిత్య దేవతాకములు. మాలఙ్గాఃమహాకాయములైన, తూపరాఃశృంగవిహీన వభువులు, ద్యావాపృథివ్యాఃద్యావాపృథివీ దేవతాకములు. తాత్పర్యము స్పష్టము.

ఏకోనవింశానువాకము సమాప్తము.

———

## అథ వఞ్చమకాణ్డే షష్ఠ ప్రపాఠకే వింశోఽనువాకః ।

మూలము : ¹వారుణాస్త్రయఃˌ కృష్ణలలామాˌ వరుణాయ రాజ్ఞే త్రయో రోహితలలామాˌ వరుణాయ రిశాదసే
త్రయోఽరుణలలామాˌ శిల్పాస్త్రయో వైశ్వదేవాస్త్రయఃˌ పృశ్నయఃˌ సర్వదేవత్యా ఐన్ద్రిసూరాˌ
శ్వేతలలామా స్తూపరాˌ (౧) ॥ వారుణా వింశతిˌ)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే షష్ఠ ప్రపాఠకే వింశోఽనువాకః ॥ ౨౦ ॥

## వేదార్థదీపిక

అవతారిక : ఏకోనవింశానువాకమునందు నవమపఱుసంఘ మభిహిత మైనది. ఈ వింశానువాకమునందు దశమపఱుసంఘము చెప్పఁబడుచున్నది.

1. అర్థము : కృష్ణలలామాఃˌనల్లని పుండ్రములు కల, త్రయఃˌమూఁడు వఱువులు, వారుణాఃˌవరుణ దేవతాకములు, రోహిత లలామాఃˌఎఱ్ఱని రంగు గల పుండ్రములు కల, త్రయఃˌమూఁడు వఱువులు, వరుణాయ రాజ్ఞేˌవరుణ రాజుకొఱకు. అరుణ లలామాఃˌఅరుణ వర్ణము కల పుండ్రములు కల, త్రయఃˌమూఁడు వఱువులు, రిశాదసేˌలోకహింసకులను నశింపఁజేయునట్టి, వరుణాయˌవరుణునికొఱకు. త్రయఃˌమూఁడు, శిల్పాఃˌశిల్పులు, వైశ్వ దేవాఃˌవిశ్వేదేవతాకులు. పృశ్నయఃˌశ్వేతవర్ణము గల మృగములు, త్రయఃˌమూఁడు, సర్వదేవత్యాఃˌసర్వ దేవతాకములు. శ్వేతలలామాఃˌతెల్లని పుండ్రములు గల, తూపరాఃˌశృంగవిహీన మృగములు, ఐన్ద్రిసూరాఃˌఇంద్రుఁడు, సూర్యుఁడు దేవతలుగాఁ గలవి.
తాత్పర్యము స్పష్టము.

వింశానువాకము సమాప్తము.

## అథ వళ్చమకాణ్డే షష్ఠ ప్రపాఠకే ఏకవింశోఽనువాకః।

మూలము : 1సోమాయ స్వరాజ్ఞేఽనోవాహా వనడ్వాహా విన్ద్రాగ్నిభ్యా మోజోదాభ్యా ముష్టారా విన్ద్రాగ్నిభ్యాం బలదాభ్యాగ్ం సీరవాహావవీ ద్వే ధేనూ భౌమీ దిగ్భ్యో వడబే ద్వే ధేనూ భౌమీ వైరాజీ పురుషీ ద్వే ధేనూ భౌమీ వాయవ ఆరోహణవాహా వనడ్వాహా వారుణీ కృష్ణీ వశే అరాడ్యా దివ్యావృషభా పరిమరౌ (౧) ॥ (సోమాయ స్వరాజ్ఞే చతుస్త్రిగ్ంశత్ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ సంహితాయాం వళ్చమాష్టకే షష్ఠ ప్రపాఠక ఏకవింశోఽనువాకః ॥ ౨౧ ॥

## వెదార్థదీపిక

అవతారిక : వింశానువాకమునందు దశమపశునంఘము చెప్పఁబడినది. ఈ యేకవింశానువాకమునందు ద్వంద్వపశువులు ఆలంభనీయములుగా చెప్పఁబడుచున్నవి. అనఁగా ఒక్కొక్క దేవతకు రెండేసి పశువులు చొప్పున ఆలంభనీయ పశువులు లిప్పట చెప్పఁబడుచున్నవి.

1. అర్థము : స్వరాజ్ఞే=స్వరాట్ అగు, సోమాయ=సోమదేవునకై, అనోవాహౌ=శకట వహన సమర్థము లయిన, అనడ్వాహౌ=రెండు ఎద్దులు. (ఇచట శకట మనఁగా ధాన్యాదులను వహించుటకు నిర్మితము లయిన శకటములని భావము.) ఓజోదాభ్యామ్=అష్టమధాతు ప్రదాతలయిన, ఇన్ద్రాగ్నిభ్యామ్=ఇంద్రాగ్నులకొఱకు, ఉష్టారౌ=శకటమును మోయునట్టి యెద్దులకు సహకారము నిమిత్తము ముందు పోవు యుగమును వహించునవి. బలదాభ్యామ్=బలము నిచ్చునట్టి, ఇన్ద్రాగ్నిభ్యామ్=ఇంద్రాగ్నులకొఱకు, సీరవాహౌ=నాఁగలిని మోయునట్టి, అవీ=అవివలె పొట్టివియైన రెండు ఎద్దులు. ద్వే ధేనూ=రెండు ఆవులు, భౌమీ=భూ దేవతాకములు. దిగ్భ్యః=దిగ్దేవతలకొఱకు, వడబే=రెండు ఆఁడు గుఱ్ఱములు. (పునఃమఱల,) ద్వే ధేనూ=రెండు ఆవులు, భౌమీ=భూ దేవతాకములు. పురుషీ=మనుష్యస్త్రీలు ఇద్దఱు, వైరాజీ=విరాట్ దేవత దేవతగా కలవారు. (పునఃమఱల,) ద్వే ధేనూ=రెండు ఆవులు, భౌమీ=భూ దేవతాకములు. వాయవే=వాయుదేవునకై, ఆరోహణవాహౌ=మనుష్య లెక్కుటకై నిర్మితమైన శకటమును మోయునట్టి, అనడ్వాహౌ=రెండు ఎద్దులు. కృష్ణీ=కృష్ణమృగ జాతీయము లయిన, వశే=వంధ్య స్త్రీపశువులు, వారుణీ=వరుణ దేవతాకములు. అరాడ్యా=ఎత్తైన కొమ్ములు కలవియు, వరిమరౌ=పూర్వోత్తరములందు పశువులు చనిపోయినవియగు, ఋషభౌ=యౌవనవంతములయిన రెండు ఎద్దులు, దివ్యౌ=ద్యు దేవతాకములు. (వరిమరౌ=ఏ పశువునకు ముందు పుట్టినదియు తరువాత పుట్టినదియు చనిపోయియుండునో, అది పరిమర మనఁబడును. అట్టి రెండు ఎద్దులు పరిమరము లనఁబడును. తాత్పర్యము సులభము.

ఏకవింశానువాకము సమాప్తము.

## అథ పఞ్చమకాణ్డే షష్ఠ ప్రపాఠకే ద్వావింశోఽనువాకః ।

మూలము: ¹ఏకాదశ ప్రాతర్గవ్యాః పశవ ఆలభ్యన్తే ఛగలః కల్మాషః కికిదివి ర్వీదీగయస్తే త్వాష్ట్రాఃసౌరీర్నవ శ్వేతా వశా అనూబన్ధ్యా భవన్త్యాగ్నేయ ఐన్ద్రాగ్న ఆశ్వినస్తే విశాలయూప ఆలభ్యన్తే (౧) ॥ (ఏకాదశ పఞ్చవిగ్ంశతిః ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే షష్ఠ ప్రపాఠకే ద్వావింశోఽనువాకః ॥ ౨౨ ॥

## వేదార్థదీపిక

అవతారిక: ఏకవింశానువాకమువందు జంటపశువులు తత్తద్దేవతాకములు అలంభనీయములుగా చెప్పఁబడినవి. అతిరాత్ర మనెడి కర్మయొక్క తృతీయాహస్సువందు ఆలంభనీయ పశువు లీ ద్వాదశానువాకమునందు చెప్పఁబడినవి.

తాత్పర్యము: ప్రాతఃకాలమునందు, గవ్యాఃగోజాతీయములైన, ఏకాదశ పశవఃపదునొకండు పశువులు, (ఇచట దేవతా విశేషము పేర్కొనఁబడలేదు, కనుక ప్రజాపతి దేవతాకము లని చెప్పవలెను.) ఆలభ్యన్తేఆలంభనము చేయవలసినవి. కల్మాషఃకృష్ణపర్ణ మిశ్రమమైన, ఛగలఃఅర్భకమైన ఛాగము. కికిదివిఃతి త్తిరిపక్షి. విదీగయఃతుక్కుట విశేషము. తేఆ మూఁడు, త్వాష్ట్రాఃత్వష్టృ దేవతాకములు. (ఇవియు ఆ దినమునందే యాలంభనీయములు.) నవనవ సంఖ్యాకము లయిన, శ్వేతాఃశ్వేత వర్ణము లయిన, వన్ధ్యాఃవన్ధ్య పశువులు, సౌరీఃసూర్యదేవతాకములు, భవన్తిఅగుచున్నవి. ఆగ్నేయఃఅగ్ని దేవతాకము. ఐన్ద్రాగ్నఃఇంద్రాగ్నులు దేవతలుగాఁ గలది. ఆశ్వినఃఅశ్వినీదేవ దేవతాకము. తేఆ మూఁడు, విశాలయూపేఅతి విస్తృతమైన అగ్నిష్ఠ నామక యూపమునందు, ఆలభ్యన్తేఆలంభనము చేయవలసినవి. తాత్పర్యము స్పష్టము.

ద్వావింశానువాకము సమాప్తము.

## అథ పఞ్చమకాణ్డే షష్ఠ ప్రపాఠకే త్రయోవింశోఽనువాకః ।

మూలము: పిశఙ్గాస్త్రయో వాసన్తాః సారఙ్గాస్త్రయో గ్రైష్మాః పృషన్తస్త్రయో వార్షికాః వృశ్నయస్త్రయః శారదాః పృశ్నిసక్థాస్త్రయో హైమన్తికా అవలిప్తాస్త్రయః శైశిరాః సంవత్సరాయ నివక్షసః(౧)॥ (పిశఙ్గా విగ్ంశతిః ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే షష్ఠ ప్రపాఠకే త్రయోవింశోఽనువాకః ॥ ౨౩ ॥

హిరణ్యవర్ణా అపాం గ్రహాన్ఘృతేష్టకాః సజూః సంవత్సరముభ్యం ప్రజాపతిః సక్షురపవి రగ్నైర్వై దీక్షయా సువర్గాయ తం యన్న సూయతే ప్రజావతిర్ఋతుభీ రోహితః వృశ్నిః శితిబాహు రున్నతః కర్ణాః శుద్ధా ఇన్ద్రాగ్నియాదిత్యై సౌమ్యా వారుణాః సోమాయైకాదశ పిశఙ్గా స్త్రయో విగ్ంశతిః ॥ ౨౩ ॥

హిరణ్యవర్ణా భూతేష్టకాశ్చన్ద్రో యత్కనీయాగ్ంసం త్రివృద్బ్రహ్మణ్యద్వై వారుణా శ్చతుః పఞ్చాశత్ ॥ ౨౪ ॥

హరిః ఓమ్ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే షష్ఠః ప్రపాఠకః ॥ ౬ ॥

## వేదార్థదీపిక

అవతారిక: అతిరాత్రమయొక్క తృతీయ దినమువందు అనుష్ఠేయము లయిన పశువులు ద్వావింశానువాకమునం దభిహితము లైనవి. ఈ త్రయోవింశానువాకమునందు ఋతుపశువులు చెప్పఁబడుచున్నవి.

1. అర్థము: పిశఙ్గాః-గోరోచన వర్ణము గల, త్రయః-మూఁడు పశువులు, వాసన్తాః-వసంత ఋతువునకు సంబంధించినవి. సారఙ్గాః-సారంగ వర్ణము గల, త్రయః-మూఁడు పశువులు, గ్రైష్మాః-గ్రీష్మ ఋతువునకు సంబంధించినవి. పృషన్తః-విజాతీయము లయిన చుక్కలతో కూడినవియగు, త్రయః-మూఁడు పశువులు, వార్షికాః-వర్ష ఋతువునకు సంబంధించినవి. వృశ్నయః-శ్వేత వర్ణములయిన, త్రయః-మూఁడు పశువులు, శారదాః-శరత్కాల

మునకు సంబంధించినవి. వృశ్నిసక్థాః–కటిభాగమునందు శ్వేతవర్ణము గల, త్రయః–మూఁడు పశువులు, హైమన్తికాః–హేమంత ఋతువునకు సంబంధించినవి. అవలిప్తాః–సంకీర్ణ వర్ణము గల, త్రయః–మూఁడు పశువులు, శైశిరాః–శిశిర ఋతువులకు సంబంధించినవి. నివక్షసః–నిమ్నోన్నతోదరములు గాడియున్న పశువులు, సంవత్సరాయ–సంవత్సర దేవతకొఱకు, (ఆలమ్భనీయాః–ఆలంభనము చేయఁదగినవి.)

తాత్పర్యము: పిశంగాది పశువులను వసంతాది ఋతుదేవతలకై యాలంభనము చేయవలయును.

త్రయోవింశానువాకము సమాప్తము.

షష్ఠప్రపాఠకము సమాప్తము.

---

అథ పఞ్చమకాణ్డే సప్తమ ప్రపాఠకః। తత్ర ప్రథమోఽనువాకః।

మూలము: యో వా అయథాదేవతమగ్నిం చినుత ఆ దేవతాభ్యో వృశ్చ్యతే పాపీయాన్భవతి యో యథా దేవతం న దేవతాభ్య ఆ వృశ్చ్యతే వసీయాన్భవత్యాగ్నేయ్యా గాయత్రియా ప్రథమాం చితిమభి మృశేత్త్రిష్టుభా ద్వితీయాం జగత్యా తృతీయా మనుష్టుభా చతుర్థీం పఙ్క్త్యా పఞ్చమీం యథాదేవతమేవాగ్నిం చినుతే న దేవతాభ్య ఆ వృశ్చ్యతే వసీయా న్భవతీడాయై వా ఏషా విభక్తిః పశవ ఇడా పశుభిరేనమ్ (౧) చినుతే (౨) యో వై ప్రజాపతయే ప్రతిప్రోచ్యాగ్నిం చినోతి నాఽఽర్తి మార్ఛత్యశ్వా వభితస్తిష్ఠేతాం కృష్ణ ఉత్తరతః శ్వేతో దక్షిణస్తావాలభ్యేష్టకా ఉపదధ్యాదేతద్వై ప్రజాపతే రూపం ప్రాజాపత్యోఽశ్వః సాక్షాదేవ ప్రజాపతయే ప్రతిప్రోచ్యాగ్నిం చినోతి నాఽఽర్తి మార్ఛత్యేతద్వా అహ్నో రూపం యచ్ఛ్వేతోఽశ్వో రాత్రియై కృష్ణ ఏతదహ్నః (౩) రూపం యదిష్టకా రాత్రియై పురీషమిష్టకా ఉపధాస్యచ్ఛ్వేత మశ్వ మభిమృశే త్పురీష ముపధాస్యన్కృష్ణ మహోరాత్రాభ్యా మేవైనం చినుతే హిరణ్యపాత్రం మధోః పూర్ణం దదాతి మధవ్యోఽసానీతి సౌర్యా చిత్రవత్యాఽవేక్షతే చిత్తమేవ భవతి మధ్యం దినేఽశ్వమవ గ్రాపయత్యసౌ వా ఆదిత్య ఇన్ద్రో ఏష ప్రజాపతిః ప్రాజాపత్యోఽశ్వస్తమేవ సాక్షాదృధ్నోతి (౪)॥ (ఏనమేత దహ్నోఽష్టాచత్వారిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే సప్తమ ప్రపాఠకే ప్రథమోఽనువాకః॥ ॥ ౧ ॥

## వేదార్థదీపిక

ఆవతారిక: ఈ నవమ ప్రపాఠకమువందు చితిస్పర్శాదులు చెప్పఁబడుచున్నవి. పంచమ షష్ఠ ప్రపాఠకములలో చెప్పఁగా మిగిలినదియే చితిస్పర్శాధికము.

1. అర్థము: యః వై=ఏ యజమానుఁడైతే, అయథాదేవతమ్=ఆ యా చితికి సంబంధించిన దేవత నతిక్రమించి, అగ్నిం చినుతే=అగ్నిచయనము చేయుచున్నాఁడో, (సః=ఆ యజమానుఁడు,) దేవతాభ్యః=దేవతలనుండి, ఆ వృశ్చ్యతే=తొలగింపఁబడుచున్నాఁడు. (చ=మఱియు,) పాపీయాన్=దరిద్రుఁడు, భవతి=అగుచున్నాఁడు. యః=ఏ యజమానుఁడు, యథాదేవతమ్=ఆ యా చితికి సంబంధించిన దేవత ననుసరించి, అగ్నిం చినుతే=అగ్నిచయనము చేయుచున్నాఁడో, (సః=ఆ యజమానుఁడు,) దేవతాభ్యః=దేవతలనుండి న ఆ వృశ్చ్యతే=తొలఁగింపఁబడుట లేదు. (అపి చ=మఱియు,) వసీయాన్=ధనవంతుఁడు, భవతి=అగుచున్నాఁడు. ఆగ్నేయ్యా=అగ్నిదేవతాకమైన, గాయత్రియా=గాయత్రీచ్ఛందో ఋక్కుచేత, ప్రథమాం చితిమ్=మొదటి చితిని, అభిమృశేత్=అభిమర్శనము చేయవలెను. త్రిష్టుభా=త్రిష్టుప్ ఛందో ఋక్కుచేత, ద్వితీయామ్=రెండవ చితిని, అభిమృశేత్=అభిమర్శనము చేయవలెను. జగత్యా=జగతీ చ్ఛందో ఋక్కుచేత, తృతీయామ్=మూఁడవ చితిని, అనుష్టుభా=అనుష్టుప్ ఛందో ఋక్కుచేత, చతుర్థీమ్=నాల్గవ చితిని, వఙ్క్త్యా=వంక్తి చ్ఛందో ఋక్కుచేత, పఞ్చమీమ్=పంచమ చితిని, అభిమృశేత్=అభిమర్శనము చేయవలెను. (ఏవం కృతవాన్=ఈ విధముగఁ జేసిన యజమానుఁడు,) యథాదేవతమేవ=త త్తద్దేవతకు సంబంధించినదియే అయిన, అగ్నిమ్=అగ్నిని, చినుతే=చయనముచేసినవాఁ డగుచున్నాఁడు. (ఏషః=ఈ యజమానుఁడు,) దేవతాభ్యః=దేవతలనుండి, న ఆ వృశ్చ్యతే=తొలఁగించఁబడుట లేదు. (అపి చ=మఱియు,) వసీయాన్=ధనవంతుఁడు, భవతి=అగుచున్నాఁడు.

తాత్పర్యము: ఏ యే చితికి ఏ యే దేవత ఉండునో, త త్తద్దేవత ననుసరించి ఆ యా ఛందస్సులతోఁ గూడిన ఋక్కులతో అగ్నిచయనమునందలి ఆ యా చితుల నభిమర్శించి (స్పృశించి,) అగ్నిచయనము చేయవలయును. అట్లుగాక త త్తద్దేవతల నతిక్రమించి అగ్నిచయనము చేసిన యజమానుఁడా యా దేవతలకు దూరమగును. అనఁగా ఆ యా దేవతల యనుగ్రహమును పొందఁజాలఁడు, మఱియు దరిద్రుఁడగును. ఆ యా చితులకు సంబంధించిన దేవతల ననుసరించి, త త్తత్సంబంధము లయిన ఛందస్సులతోఁ గూడిన ఋక్కులచే నా యా చితుల నభిమర్శించిన యజమానుఁడు త త్తద్దేవతానుగ్రహమును పొందుటయే గాక, ధనవంతుఁడు కూడ నగును. కావున అగ్నిచయనకర్త యథాదేవతముగ అనుష్ఠానమునకై ఆగ్నేయమును గాయత్రీ ఛందోయుతము నగు "అగ్నే దేవాగ్ం ఇహావహ" అను ఋక్కును పఠించుచు అగ్నిచయనమునందలి మొదటి చితిని స్పృశించవలెను. "అగన్న మహో మనసా యదిష్టమ్" అను త్రిష్టుప్ ఛందోయుత ఋక్కుచేత ద్వితీయ చితిని స్పృశించవలెను. "మేధాకారమ్" అను జగతీ ఛందోయుత ఋక్కుచే తృతీయ చితిని స్పృశించవలెను. "మనుష్వత్త్వా నిధీమహి" అనెడి అనుష్టుప్ ఛందోఋక్కుచే చతుర్థచితిని స్పృశించవలెను. "అగ్నిర్హి వాజినమ్" అను వంక్తి చ్ఛందో ఋక్కుచే పంచమ చితిని స్పృశించవలెను. ఇట్లు చేసిన అగ్నిచయనకర్త దేవతానుగ్రహమును పొందిన ధనవంతుఁడగును. ఈ ఋక్కులు నాచికేత చయన ప్రకరణమునందు "యత్తే చితమ్" అనెడి అనువాకమునం దామ్నాతము లయినవి. అవి అచటనే వ్యాఖ్యానించఁ బడును.

2. అర్థము: ఏషా విభక్తిః=ఈ గాయత్ర్యాది మంత్ర విభాగము. ఇడాయై వై=ఇడకొఱకే. పశవః=పశువులు, ఇడా=ఇడా పదార్థములు (అతః=ఈ కారణమువలన, ఏషః=యథాదేవతము అగ్నిచయనము చేసిన యజమానుఁడు,) పశుభిః=పశువులచే, ఏనం చినుతే=ఈ యగ్నిని చయనము చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: ఈ మొదటి మంత్రమునందు చెప్పఁబడిన గాయత్ర్యాది మంత్ర విభాగము పశువులకొఱకే. "పశవో వా ఇడా" అను శ్రుత్యంతరము ననుసరించి, పశువులు ఇడా స్వరూపమునగాఁ జెప్పఁబడినవి. కావున గాయత్ర్యాది మంత్ర విభాగము ననుసరించి అగ్ని చయనము చేసిన యజమానుఁడు పశువులచేతనే ఈ యగ్నిని చయనము చేసినవాఁ డగుచున్నాఁడు. ఇచట పూర్వమంత్రమున చెప్పఁబడిన మంత్ర విభాగము ప్రశంసింపఁబడినది.

3. అర్థము: యః వై-ఏ యజమానుఁడైతే, ప్రజావతయే-ప్రజావతికొఱకు, ప్రతిప్రోచ్య-ప్రత్యేకముగఁ జెప్పి, అగ్నిం చినుతే-అగ్ని చయనము చేయుచున్నాఁడో, (సః-ఆ యజమానుఁడు,) ఆ_ర్తిమ్-బాధను, నార్ఛతి-పొందుట లేదు. అతితః-అగ్నికి అంతటను (ఇరువైపులను,) అశ్వౌ-రెండు గుఱ్ఱములు, తిష్ఠతామ్-ఉండవలెను. ఉ_త్తరతః-అగ్నికి ఉ_త్తర దిశయందు, కృష్ణః-నల్లని అశ్వము. దక్షిణతః-(దక్షిణతః) దక్షిణ దిశయందు శ్వేతః-తెల్లని అశ్వము. తౌ-ఆ రెండు అశ్వములను, ఆలభ్య-స్పృశించి, ఇష్టకాః-ఇష్టకలను, ఉపదధ్యాత్-ఉపధానము చేయవలెను. ఏతత్-ఈ యశ్వ శరీరము, ప్రజావతేః-ప్రజాపతియొక్క, రూపం వై-స్వరూపము కదా! అశ్వః-అశ్వము, ప్రాజాపత్యః-ప్రజాపతి జన్యము. (అతః-ఈ కారణమువలన అయమ్-ఈ చయనకర్త,) సాక్షాదేవ-ప్రత్యక్షముగానే, ప్రజావతయే-ప్రజాపతికొఱకు, ప్రతిప్రోచ్య-ప్రత్యేకముగఁ జెప్పి, అగ్నిమ్-అగ్నిని, చినుతే-చయనము చేసినవాఁ డగుచున్నాఁడు. ఆ_ర్తిమ్-బాధను, నార్ఛతి-పొందుట లేదు.

తాత్పర్యము: ఇచట అశ్వ స్పర్శనము విధింపఁబడుచున్నది. ప్రజావతి మొట్టమొదట, అగ్నిని సృష్టించి అగ్నిచయనము చేసినవాఁడు, కావున అతఁడు అగ్నికి స్వామి. అందువలన అగ్నిచయనము చేయఁబోవు యజమానుఁడు ప్రథమమున ప్రజాపతికిఁ జెప్పి పిమ్మట అగ్నిచయనము చేయవలెను. ప్రజాపతికిఁ జెప్పుట యెట్లనఁగా:— చేతవ్యమయిన యగ్నికి ఇరువైపుల రెండు అశ్వముల నుంచవలెను. అందొకటి నల్లనిది. మఱియొకటి తెల్లనిది. వానిలో కృష్ణాశ్వము నగ్నికి ఉ_త్తర దిశయందు, శ్వేతాశ్వమును దక్షిణ దిశయందు నుంచవలెను. యజమానుఁడా యశ్వములను చేతితో తాఁకి పిమ్మట ఇష్టకోపధానము చేయవలెను. అశ్వము ప్రజావతియొక్క అక్షినుండి పుట్టుటచే ప్రాజాపత్య మనఁబడుచున్నది. ఈ యశ్వరూపమైన శరీరము ప్రజావతి స్వరూపము. కావున అశ్వమును తాఁకుటయే ప్రజాపతికిఁ జెప్పుట. ఈ విధముగఁ జేసిన యగ్నిచయనకర్త ప్రజాపతికి ప్రత్యక్షముగఁ జెప్పియే అగ్నిచయనము నేసినవాఁ డగును. అవ్వ డితఁడు ఆ_ర్తిని పొందఁడు.

4. అర్థము: శ్వేతః అశ్వః యత్-తెల్లని గుఱ్ఱము ఏది కలదో, ఏతత్-ఇది, అహ్నాః-అహస్సుయొక్క, రూపం వై-రూపమే. కృష్ణః-నల్లని యశ్వము, రాత్రియై-రాత్రియొక్క స్వరూపము. (రాత్రియై-షష్ఠ్యర్థమున చతుర్థి.) ఇష్టకాః యత్-ఇష్టక లనుట యేది కలదో, ఏతత్-ఇది, అహ్నాః రూపమ్=అహస్సుయొక్క రూపము. పురీషమ్-పురీషము, (మృత్తు.) రాత్రియై=రాత్రియొక్క రూపము. ఇష్టకాః=ఇష్టకలను, ఉపధాస్యన్-ఉపధానము చేయఁబోవుచు, శ్వేతమ్ అశ్వమ్-తెల్లని గుఱ్ఱమును, అభిమృశేత్-అంతటను స్పృశించవలెను. పురీషమ్=పురీషమును, ఉపధాస్యన్-ఉపధానము చేయఁబోవుచు, కృష్ణమ్-కృష్ణాశ్వమును, అభిమృశేత్-అంతటను స్పృశించవలెను. (ఏవం సతి-ఇట్లు కాఁగా, అయమ్-ఈ చయనకర్త,) అహోరాత్రాభ్యామేవ-అహోరాత్రములచేతనే, ఏనమ్-ఈ యగ్నిని, చినుతే-చయనము చేయుచున్నవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: శ్వేతాశ్వము, ఇష్టకలు ఈ యుభయము అహస్సుయొక్క రూపము. కృష్ణాశ్వము, పురీషము — ఈ యుభయము రాత్రియొక్క రూపము. ఇచట తత్త్వరూపమునందు వర్ణసామ్యము హేతువు. పురీషమునుపధానము చేయునపుడు కృష్ణాశ్వమును స్పృశించవలెను. ఇష్టకల నుపధానము చేయునపుడు కృష్ణాశ్వ

మును స్పృశించవలెను. ఈ విధముగఁ జేసిన చయనకర్త అహోరాత్రములచేతనే ఈ యగ్నిని చయనము చేసినవాఁ డగును.విషయ ఇచట వ్యవస్థ విధించఁబడినది.

5. అర్థము: 'మధవ్యః=(నేను) మధు భోగ్యద్రవ్య యుక్తుఁడను, అస్తాని=అగుదును గాక'. ఇతి=అని, మధోః పూర్ణమ్=మధువుతో నిండిన, హిరణ్యపాత్రమ్=బంగారపు పాత్రమును, దధాతి=బ్రహ్మ యను ఋత్విజునకు దానము చేయవలెను.

తాత్పర్యము: ఋత్విజులకు దక్షిణ నిచ్చుసమయమునందు చయనకర్త 'నేను మధు భోగ్యద్రవ్య యుక్తుఁడ నగుదును గాక' యని భావించి మధుపూర్ణమైన హిరణ్య పాత్రమును బ్రహ్మ అను ఋత్విజునకు దానము చేయవలెను ఇచట దానము విహిత మైనది.

6. అర్థము: మధ్యందినే=మధ్యాహ్నకాలమునందు, సౌర్యా చిత్రవత్యా=సూర్యశబ్దఘటితమును, చిత్రశబ్ద ఘటితమునైన "చిత్రం దేవానామ్" అను ఋక్కుచేత, అపేక్షతే=మధుపూర్ణమైన హిరణ్య పాత్రమును చూడవలెను. (తథా అపేక్షణే సతి=ఆ విధముగ అపేక్షణము జరుగఁగా,) చిత్రమేవ=చిత్రమైన ఐశ్వర్యమే, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: చయనకర్త దానము చేయుటకు పూర్వము సూర్యదేవతాకము, చిత్రశబ్ద ఘటితములైన "చిత్రం దేవానామ్" అను ఋక్కును వఠించుచు మధ్యాహ్న కాలమునందు మధుపూర్ణమైన సువర్ణ పాత్రమును చూడవలెను. అప్పుడు చిత్రమైన ఐశ్వర్యమే సంభవించును. ఇచట దాన పూర్వకాలీనమైన అపేక్షణము విహిత మైనది.

7. అర్థము: అశ్వమ్=అశ్వమును, అవఘ్రాపయతి=మధుపూర్ణ స్వర్ణ పాత్రమును వాసన చూపించవలెను. అసౌ ఆదిత్యః="ఈ చిత్రం దేవానామ్" అను ఋక్కుచే ప్రతిపాదింపఁబడిన యాదిత్యుఁడు, ఇన్ద్రః=వరమైశ్వర్యయుక్తుఁడగుటచే ఇంద్రుఁడు. ఏషః=ఈ యాదిత్యుఁడు, ప్రజాపతిః=ప్రజాపాలకుఁడగుటచే ప్రజాపతి. అశ్వః=అశ్వము, ప్రాజాపత్యః=ప్రజాపతియొక్క అక్షిజన్య మగుటచే ప్రాజాపత్యము. (అతః=ఈ అశ్వ ఘ్రాపణమువలన,) తమేవ=ప్రజాపతియు, ఇంద్రుఁడునైన ఆ యాదిత్యునే, సాక్షాత్=ప్రత్యక్షముగా, ఋధ్నోతి=సమృద్ధునిగాఁ జేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: అపేక్షణమునకు పూర్వము చయనకర్త మధుపూర్ణ స్వర్ణపాత్రము నశ్వముచే నాఘ్రాణింపఁజేయవలెను, "చిత్రం దేవానామ్" అను ఋక్కుచే ప్రతిపాద్యుఁడైన, యాదిత్యుఁడే వరమైశ్వర్యయుక్తుఁడగుటచే ఇంద్రుఁడు, ప్రజాపాలకుఁడగుటచే ప్రజాపతియు నగుచున్నాఁడు. చయనకర్త మధుపూర్ణ స్వర్ణపాత్రము నశ్వముచే నాఘ్రాణింపఁజేయుటచే ఆ యాదిత్యునే సాక్షాత్తుగ సమృద్ధునిగాఁ జేసినవాఁ డగును. ఇచట ఆఘ్రాపణము విహిత మైనది.

ప్రథమానువాకము సమాప్తము.

## అథ వఞ్చమకాణ్డే పఞ్చమ ప్రపాఠకే ద్వితీయోఽనువాకః।

మూలము: [1]త్వామగ్నే వృషభం చేకితానం పునర్యువానం జనయన్నుపాగామ్। అస్థూరిణో గార్హపత్యాని సన్తు తిగ్మేన నో బ్రహ్మణా సగ్ం శిశాధి। [2]పశవో వా ఏతే యదిష్టకా శ్చిత్యాం చిత్యా మృషభ ముప దధాతి మిథునమేవాస్య తద్యజ్ఞే కరోతి ప్రజననాయ తస్మాద్యూథేయూథ ఋషభః [3]సంవత్సరస్య ప్రతిమాం యాం త్వా రాత్ర్యుపాసతే। ప్రజాగ్ం సువీరాం కృత్వా విశ్వ మాయు ర్వ్యశ్నవత్। ప్రాజాపత్యామ్ (౧) ఏతాముప దధాతీయం వావ ప్రైకాష్టకా యదేవై కాష్టకాయామన్నం క్రియతే తదేవైతయాఽవ రున్ధ ఏషా వై ప్రజాపతేః కామదుఘా తయైవ యజమానోఽముష్మింల్లోకేఽగ్నిం దుహే [5]యేన దేవా జ్యోతిషోర్ధ్వా ఉదాయన్యేనాఽఽదిత్యా వసవో యేన రుద్రాః। యేనాఙ్గిరసో మహిమాన మానశు స్తేనైతు యజమానః స్వస్తి। [6] సువర్గాయ వా ఏష లోకాయ (౨) చీయతే యదగ్నిర్యేన దేవా జ్యోతిషోర్ధ్వా ఉదాయన్ని త్యుఖ్యగ్ం సమిన్ద ఇష్టకా ఏవైతా ఉప ధత్తే వానస్పత్యాః సువర్గస్య లోకస్య సమష్ట్యై [7]శతాయుధాయ శతవీర్యాయ శతోతయేఽభిమాతిషాహే। శతం యో నః శరదో అజీతాన్ది్వ్ర్ నేషదతి దురితాని విశ్వా। [8]యే చత్వారః పథయో దేవయానా అన్తరా ద్యావాపృథివీ వియన్తి తేషాం యో అజ్యాని మజీతి మావహాత్తస్మై నో దేవాః (౩) వరం దత్తేహ సర్వే [9]గ్రీష్మో హేమన్త ఉత నో వసన్తః శరద్వర్షాః సువితం నో అస్తు। తేషామృతూనాగ్ం శత

శారదానాం నివాత ఏషామభయే స్యామ [10]ఇదువత్సరాయ పరివత్సరాయ సంవత్సరాయ కృణుతా బృహన్నమః। తేషాం వయగ్ం సుమతౌ యజ్ఞియానాం జ్యోగజీతా అహతాః స్యామ। [11]భద్రాన్నః శ్రేయః సమనైష్ట దేవాస్త్వయాఽవసేన సమశీమహి త్వా। స నో మయోభూః పితో (4) ఆ విశస్వ శం తోకాయ తనువే స్యోనః। [12]అజ్యానీరేతా ఉప దధాత్యేతా వై దేవతా అపరాజితాస్తా ఏవ ప్ర వీశతి నైవ జీయతే [13]బ్రహ్మవాదినో వదన్తి యదర్ధమాసా మాసా ఋతవః సంవత్సర ఓషధీః పచన్త్యథ కస్మాదన్యాభ్యో దేవతాభ్య ఆగ్రయణం నిరుప్యత ఇత్యేతా హి తద్దేవతా ఉదజయ న్యదృతుభ్యో నిర్వపేద్దేవతాభ్యః సమదం దధ్యాదాగ్రయణం నిరుప్యైతా అహుతీర్జుహోత్యర్ధమాసానేవ మాసానృతూ న్త్సంవత్సరం ప్రీణాతి న దేవతాభ్యః సమదం దధాతి [14]భద్రాన్నః శ్రేయః సమనైష్ట దేవా ఇత్యాహ హుతాద్యాయ యజమానస్యాపరాభావాయ (5)॥

(ప్రాజాపత్యా లోకాయ దేవాః పితో దధ్యాదాగ్రయణం పళ్చవిగ్ంశతిశ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పళ్చమాష్టకే నవమప్రపాఠకే ద్వితీయోఽనువాకః॥ ఒ॥

## వేదార్థదీపిక

అవతారిక: ప్రథమానువాకమువందు చితిస్సర్వాదు లభిహితము లయినవి. ఈ ద్వితీయానువాకమువందు ఋషభేష్టకాదికమూ చెప్పఁ బడుచున్నది.

1. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ!, వృషభమ్=కోరికలను వర్షించువాఁడవును, చేకితానమ్=నిత్యతరుణుఁడవు నగు, త్వామ్=నిన్ను, జనయన్=ప్రజోత్పాదకునిగాఁ జేయుచు, (అహమ్=నేను,) పునఃమాటిమాటికి, ఉపాగామ్=పొందుచున్నాను. (వర్తమానార్థే భూతకాలిక ప్రయోగః. వర్తమానార్థమున 'ఉపగచ్ఛామి' అని

యుండవలెను. ప్రాపోస్మి అని భాష్యకారుల వ్యాఖ్యానము.) నః=మాయొక్క, గార్హపత్యాని=గృహపతి కర్మలు, అస్తూరి=సారరహితములుగా, సన్తు=ఉండుఁగాక. తిగ్మేన=ఉజ్జ్వలమైన, బ్రహ్మణా=బ్రహ్మవర్చస్సుతో, నః=మమ్ము, సంశితాధి=బాగుగ కూడియుండువారినిగా జేయుము.

తాత్పర్యము: ఓ యగ్నీ! నీవు కోరికల నిచ్చువాఁడవు. నిత్యయౌవనవంతుఁడవు. అట్టి నిన్ను ప్రజోత్పాదకునిగాఁజేయుచు మాటిమాటకి పొందుచున్నాను. మా గృహపతికర్మలు సారరహితములుగా నుండుఁగాక. మమ్ము ఉజ్జ్వలమైన బ్రహ్మవర్చస్సుతోఁ గూడియుండువారినిగాఁ జేయుము. ఋషభేష్టకోపధానమును విధింపఁబోవుచు ముందుగా నిచట తదుపధాన మంత్రము చెప్పఁబడినది.

2. అర్థము: ఇష్టకాः యత్=ఇష్టక లేవి కలవో, ఏతే=ఇవి, వశవः వై=గో రూపములే. చిత్యాంచిత్యామ్=ప్రతి చితియందును, ఋషభమ్=ఒక్కొక్క ఋషభేష్టకను, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. తత్=ఆ యుపధానము వలన, యజమానः=యజమానుఁడు,) అస్య=ఈ గోరూప పశువునకు, మిథునమేవ=మిథునమునే, కరోతి=చేయుచున్న వాఁ డగుచున్నాఁడు. తస్మాత్=ఆ కారణమువలన, ప్రజననాయ=సంతానోత్పాదనమునకై, యూథేయూథే=ప్రతి గో యూథమునందు, ఋషభः=వృషభము, అస్తి=ఉండున్నది.

తాత్పర్యము: ఇష్టక లనునవి గోరూపములే. ప్రతి చితియందుము ఒక్కొక్క ఋషభాఖ్యమైన యిష్టక నుపధానము చేయవలెను. యజ్ఞమునందలి యీ ఋషభేష్టకోపధానమువలన యజమానుఁడు గోమిథునమును చేసినవాఁ డగుచున్నాఁడు. ఆ కారణమువలన లోకమునందు ప్రతి గోయూథమునందును సంతానోత్పత్తికై ఒక్కొక్క ఋషభ ముండున్నది. పూర్వమంత్ర సాధ్యమైన ఋషభేష్టకోపధాన మీ మంత్రమునందు విహిత మైనది.

3. అర్థము: హే రాత్రి!=ఓ యేకాష్టకారూప రాత్రీ!, యామ్=ఏ, త్వామ్=నిన్ను, ప్రతిమామ్=ప్రతినిధి రూపమునుగా, ఉపాసతే=అందఱు ఉపాసించుచున్నారో, (తామ్=అటువంటి నిన్ను) కృత్వా=ఇచట నుపధానము చేసి, సువీరామ్=శోభన భృత్యోపేతమైన, ప్రజామ్=ప్రజను, విశ్వమ్ ఆయుः=సమస్తమైన ఆయువు, వ్యశ్నవత్=విశేషముగ పొందుచున్నది.

తాత్పర్యము: ఓ ఏకాష్టకారూపరాత్రీ! యజమాను లందఱు నిన్ను ప్రతినిధి రూపమునుగా నుపాసించుచున్నారు. అటువంటి యేకాష్టకారూపేష్టకయైన నిన్ను ఇచట ఉపధానము చేసి శోభన భృత్యోపేతమైన పుత్రాది రూప ప్రజను సమస్తమైన ఆయువు విశేషముగ పొందుచున్నది. "ఏషా వై సంవత్సరస్య వత్నీ యదేకాష్టకై తస్యాం వా ఏష ఏతాగ్ం రాత్రిం వసతి" ఏకాష్టక సంవత్సరవత్ని. ఈ యేకాష్టకయందు ఈ సంవత్సరము ఈ రాత్రి వసించుచున్నది.' అని ఈ శ్రుత్యంతరము చెప్పుచున్నది. ఏకాష్టకోపధానమును విధించుటకు ముందు ఇచట తదుపధాన మభిహిత మైనది.

4. అర్థము: ప్రాజాపత్యామ్=సంవత్సరరూప ప్రజావతి సంబంధినియగు, ఏతామ్=ఈ యేకాష్టకేష్టకను, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. ఇయం వావ=ఈ భూమియే, ఏషా ఏకాష్టకా=ఈ యేకాష్టక. ఏకాష్టకాయామ్=భూమి స్వరూపమైన యేకాష్టకయందు, యదేవ అన్నం క్రియతే=ఏ యన్నమైతే చేయఁబడుచున్నదో, (సంపాదించఁబడుచున్నదో,) తదేవ=అదియే, ఏతయా=ఈ యేకాష్టకచేత, (యజమానः=యజమానుఁడు) అవరున్ధే=పొందుచున్నాఁడు. ఏషా వై=ఈ యేకాష్టకయే, ప్రజాపతేः=సంవత్సరరూప ప్రజావతికి, కామదుఘా=కామధేనువు. అతः=ఈ కారణమువలన, తయైవ=ఆ యేకాష్టకచేతనే, యజమానः=యజమానుఁడు, అముష్మిన్ లోకే=స్వర్గలోకమునందు, అగ్నిమ్=అగ్నిని (అగ్నినుండి), కామాన్ దుహే=కోరికలను పితుకుచున్నాఁడు.

తాత్పర్యము: ఏకాష్టక సంవత్సరరూప ప్రజాపతియొక్క వహ్ని యగుటచే తద్రూపమైన ఈ యేకాష్టక ప్రాజాపత్య మనఁ బడుచున్నది. అట్టి ప్రాజాపత్యయైన యేకాష్టక నుపధానము చేయువలెను. ఈ యేకాష్టక యీ భూమి స్వరూప మైనది. ఈ భూమిరూపమైన యేకాష్టకయందు ఏ అన్నమైతే సంపాదింపఁబడుచున్నదో, అది యంతయు ఈ యేకాష్టకచేత (ఇష్టకోపధానముచేత), యజమానుఁడు పొందును. ఈ యేకాష్టక సంవత్సర రూప ప్రజాపతికి కామధేనువు. కావున యజమానుఁ డా యేకాష్టకచేతనే, స్వర్గలోకమునందు అగ్నినుండి కోరికలను సంపాదించును. "సంవత్సరస్య ప్రతిమామ్" అను పూర్వోక్త మంత్ర సాధ్యమైన యిష్టకోప ధాన మిచట విహిత మైనది.

5. అర్థము: దేవాఃదేవతలు, యేన జ్యోతిషా=ఏ యగ్నిచేత, ఊర్ధ్వాఃఉపరితన లోకమునందు ఉన్నవారై, ఉదా యన్=ఉత్కర్షమును పొందిరో, (తథా=ఆ విధముగ) ఆదిత్యాఃఆదిత్యులు, వసవఃవసువులు, రుద్రాఃరుద్రులు, యేన=ఏ యగ్నిచేత, ఉదాయన్=ఉత్కర్షమును పొందిరో, అఙ్గిరసఃమహర్షులు, యేన=ఏ యగ్నిచేత, మహిమానమ్=స్వకీయ సామర్థ్యమును, ఆనశుఃపొందిరో, తేన=ఆ యగ్నిచేత, యజమానఃయజమానుఁడు, స్వస్తి=క్షేమమును, ఏతు=పొందుఁగాక.

తాత్పర్యము: దేవత లందఱు ఉపరితన లోకమునందున్నవారై ఏ యగ్నిచేత ఉత్కర్షమును పొందిరో, ఆ విధముగ ద్వాదిశాదిత్యులు, అష్ట వసువులు, ఏకాదశ రుద్రులు ఏ యగ్నిచేత ఉత్కర్షమును పొందిరో, మహర్షులు ఏ యగ్నిచేత స్వీయ సామర్థ్యమును పొందిరో, ఆ యగ్నిచేత యజమానుఁడు క్షేమమును పొందుఁగాక. ఉఖ్యాగ్ని సమింధనమును విధించుటకు ముందు తన్మంత్ర మిచట చెప్పఁబడినది.

6. అర్థము: అగ్నిఃయత్=ఏ యగ్ని కలఁడో, ఏషఃఈ యగ్ని, సువర్గాయ లోకాయ వై=స్వర్గలోకముకొఱకే, చీయతే=చయనము చేయఁబడుచున్నాఁడు. "యేన దేవా జ్యోతిషోర్ధ్వా ఉదాయన్" ఇతి=యేన దేవాఃఇత్యాది సర్వదేవ ప్రతిపాదకమైన మంత్రముచేత, ఉఖ్యమ్=ఉఖ్యాగ్నిని, సమిన్ధే=ప్రజ్వలింపఁజేయ వలెను. స్వర్గస్య లోకస్య=స్వర్గలోకముయొక్క, సమష్ట్యై=సంప్రాప్తికొఱకు, ఏతాఃఈ, వానస్పత్యాఃవనస్పతి సంబంధము లయిన (ప్రాదేశమాత్ర సమిధల రూపము లయిన), ఇష్టకాఃఏవ=ఇష్టకలనే, ఉప ధత్తే=ఉపధానము చేయవలెను.

తాత్పర్యము: అగ్ని స్వర్గలోక ప్రాప్తికొఱకే చయనము చేయఁబడుచున్నాఁడు కావున "యేన దేవా జ్యోతిషోర్ధ్వా ఉదా యన్" అను సర్వదేవ ప్రతిపాదకమైన మంత్రముచేత ఉఖ్యాగ్నిని ప్రజ్వలింపఁజేయవలెను. స్వర్గలోక ప్రాప్తికై వనస్పతి సంబంధము లయిన ప్రాదేశమాత్ర సమిధ లనెడి ఇష్టకల నుపధానము చేయువలెను. ఇచట ఉఖ్యాగ్ని సమింధనము విధింపఁబడియది.

7. అర్థము: యఃఇన్ద్రఃఏ యింద్రుఁడు, శతం శరదఃశత సంఖ్యాక సంవత్సరములు, నఃమమ్ము విశ్వాదురితాని అతి=మేము చేసిన సర్వపాపముల నతిక్రమించి, (నశింపఁజేసి,) అతీకాన్ నేషత్=ఏదేని వ్యాధి తస్కరా దులచే పీడింపఁబడనివారినిగాఁ జేయుటకు సమర్థుఁడో, శతాయుధాయ=వజ్ర ధనురాది శతసంఖ్యాకము లయిన ఆయుధములు కలవాఁడును, శతవీర్యాయ=యుద్ధములందు శతసంఖ్యాకము లయిన విజయరూప వరాక్రమములు కలవాఁడును, శతోతయే=శతసంఖ్యాక రక్షణములు కలవాఁడును, అభిమాతిషాహే=పాప మును పరిభవించినవాఁడునగు, తస్మై=ఆ యింద్రునికొఱకు, నమఃఅస్తు=నమస్కార మగుఁగాక.

తాత్పర్యము: శతసంఖ్యాక సంవత్సరములు మేము చేసిన సర్వపాపములను నశింపఁజేసి, మమ్ము వ్యాధి తస్కరాదులచే బాధింపఁబడనివారినిగా రక్షించిన యింద్రునకు నమస్కారము. ఆ యింద్రుఁడు వజ్ర ధనురాద్యాయుధ ములు కలవాఁడు. యుద్ధములందు శతసంఖ్యాకము లయిన విజయరూప వరాక్రమములు కలవాఁడు. (అనేక యుద్ధములందు తన వరాక్రమముచే విజయము సాధించినవాఁడు). అనేక సంవత్సరములు మమ్ము రక్షించిన

వాఁడు. మఱియు మా పానములను పరిభవించినవాఁడు. అభిమాతిమ్=పాప్మానమ్ సహతే=అభిభవతీతి=అభిమాతిషాట్. తస్మై=అభిమాతిషాహే. అజ్యానీ నామకము లయిన అయిదు ఇష్టకల యుపధానమును విధించుటకు ముందు ప్రథమేష్టకోపధాన మిచట విహిత మైనది.

8. అర్థము: ద్యావాపృథివీ అన్తరా=ద్యావాభూముల మధ్యమందు, దేవయానాఃదేవతల యానము (గమనము) కల, యే చత్వారః పథయఃఏ నాలుగు మార్గములు, వియన్తివివిధముగాఁ బోవుచున్నవో, తేషామ్=ఆ మార్గములకు, యఃఏ యింద్రుఁడు, అజ్యానిమ్=హానిరహితమైన, అజీతిమ్=రక్షఃప్రభృతులచే అనుపద్రవమును, ఆవహాత్=సంపాదించెనో, హే సర్వే దేవాఃఓ సర్వ దేవతలారా, (యూయమ్=మీరు,) ఇహ=ఈ కర్మ యందు, తస్మై=ఆ యింద్రునికొఱకు, నఃమమ్ము, పరిదత్తాత్=ఈ యజమానుఁడు సర్వమార్గములందు రక్షణీయుఁడని నమర్పింపుఁడు.

తాత్పర్యము: ద్యావాభూముల మధ్యమందు దేవలోక పితృలోక బ్రహ్మలోక మనుష్యలోక విషయము అయిన మార్గము లందు స్వేచ్ఛగా దేవతల సంచారము గల ఏనాలుగు మార్గములు వివిధముగాఁ బోవుచున్నవో, ఏ యింద్రుఁ డా దిక్కులకు హానిరహితమైన, (రాక్షసప్రభృతులనుండి) అనుపద్రవమును ఆ మార్గములకు కల్పించెనో, ఓ సర్వ దేవతలారా మీ రందఱు ఈ యజమానుఁడు సర్వమార్గములందు రక్షణీయుఁడని చెప్పి మమ్ము ఆ యింద్రున కర్పించుఁడు. ఇది తృతీయేష్టక.

9. అర్థము: గ్రీష్మఃగ్రీష్మఋతువు, నఃమమ్ముఁ గూర్చి, సుపితమ్=శోభనగతిని, అస్తుపొందుఁగాక. (స్వకాలోచిత భోగ్యద్రవ్య ప్రదమగుఁగాక). ఊతమఱియు, హేమన్తఃహేమంతర్తువు, నఃమమ్ముఁ గూర్చి, సుపితమ్ అస్తుశోభనగతిని పొందుఁగాక. (స్వకాలోచిత భోగ్యద్రవ్యప్రద మగుఁగాక). వసన్తఃవసంతర్తువు, సుపితమ్, అస్తు. శరత్శరదృతువు, నఃనుపితమ్, అస్తు. వర్షాఃవర్షర్తువు, నఃనుపితమ్, అస్తు. శతశారదానామ్(మా అయువుపందు) శతసంవత్సర సంబంధము కల, తేషామేషామ్ఆ యీ, ఋతూనామ్గ్రీష్మాది ఋతువులయొక్క అనుగ్రహమువలన, (వయమ్=మేము,) నివాతేవాతాద్యుపద్రవ రహితమైన, అభయేభయరహిత స్థానమునందు, స్యామసుఖముగ నుందుము గాక.

తాత్పర్యము: గ్రీష్మ హేమన్త వసన్త శర ద్వర్ష ఋతువులు మమ్ముఁ గూర్చి శోభన గతిని పొందుఁగాక. అనఁగా ఆ ఋతువులు తమ తమ కాలములకు తగిన భోగ్య ద్రవ్యములను మా కొనఁగుఁగాక యని ప్రార్థన. (శిశిర ఋతువు హేమంతమునం దంతర్భూత మనెడి షడ్ఋతు నమసరించి యిచట పంచర్తువులే ఉపాత్తము లయినవి). మా జీవితములం దనేక సంవత్సరములు సంబంధము గల ఆ యీ ఋతువుల యనుగ్రహమువలన మేము వాతాద్యుపద్రవ రహితమును, భయ రహితమునైన స్థానమునందు సుఖముగ నుందుము గాక. ఇది తృతీయేష్టక.

10. అర్థము: (హే ఋత్విగ్యజమానాఃఓ ఋత్విగ్యజమానులారా, యూయమ్=మీరు,) ఇదువత్సరాయ=ఇదువత్స రాత్మకమును, పరివత్సరాయ=పరివత్సరాత్మకమును, సంవత్సరాయ=సంవత్సరాత్మకమునగు కాలముకొఱకు బృహత్ నమఃఅత్యంత భక్తి పురస్సరముగ నమస్కారమును, కృణుతాచెయుఁడు. యజ్ఞియానామ్=యజ్ఞనిష్పాదకము లయిన, తేషామ్=ఆ సంవత్సర విశేషములయొక్క, సుమతౌ (సత్యామ్)=అనుగ్రహ బుద్ధి యుండఁగా, వయమ్=మేము, (అందఱము,) శోక్=చిరకాలము, అజీతాఃఎవ్వరిచేతను వశీకరింపఁ బడనివారమును, అహతాఃసంహరింపఁబడనివారమును, స్యామ=అగుదుము గాక.

తాత్పర్యము: ప్రభవాది సంవత్సరముల పంచకములందు చతుర్థము ఇదువత్సరమనియు, ద్వితీయము పరివత్సరమనియు, ప్రథమము సంవత్సర మనియు వ్యవహరింపఁబడుచున్నవి. ఓ ఋత్విగ్యజమానులారా మీరు ఇదువత్సరాది రూపకాలమునకు అత్యంత భక్తిపురస్సరముగ నమస్కారము చెయుఁడు. యజ్ఞనిష్పాదకము లయిన యా

సంవత్సర విశేషములయొక్క యనుగ్రహము కలుగుచుండఁగా మే మందఱము చాలాకాలము ఎవ్వరిచేతను వశీకరింపఁబడనివారమును, ఎవ్వరిచేతను నిహతులము కానివారము నగుదుము గాక. ఇది చతుర్థేష్టక.

11. అర్థము: హే దేవాఃఁ=ఓ దేవతలారా!, భద్రాత్=కర్మసాధనభూత మంగళముకంటె, శ్రేయఃఁ=ప్రశస్తమైన ఫలమును, నఃఁ=మమ్ముఁ గూర్చి, సమనైష్ట=బాగుగ పొందించుఁడు. (చిత్యాగ్నౌ హూయమాన హే సోమఃఁ=చిత్యాగ్ని యం దాహ్వానింపఁబడుచున్న యో సోమమా!,) త్వయా అవసేన=నీ రక్షణముచేత, (వయమ్=మేము,) త్వా=నిన్ను, సమశీమహి=బాగుగ వ్యాపించుదుము. హే పితోఃఁ=ఓ అన్నభూత సోమమా!, సఃఁ=అటువంటి నీవు, సుయోభూఃఁ=సుఖమును కలుగఁజేయుచున్నదాన వగుచు, నఃఁ=మమ్ము, ఆవిశస్వ=ప్రవేశించుము. తోకాయ=మా సంతానమునకొఱకు, శమ్=సుఖమును, (కురు=చేయుము). తనువే=శరీరమునకొఱకు, స్యోనఃఁ=సుఖప్రదము, భవ=కమ్ము.

తాత్పర్యము: ఓ దేవతలారా!, కర్మసాధనభూత భద్రముకంటె ప్రశస్తమైన ఫలమును మాకు కలుగఁజేయుఁడు. ఆ విధముగ చిత్యాగ్నియందు ఆహ్వానింపఁబడుచున్న సోమమా! నీ రక్షణముచేత మేము నిన్ను వ్యాపించి యుండుము. ఓ అన్నమైన సోమమా! అటువంటి నీవు సుఖమును కలుగఁజేయుచు మమ్ము ప్రవేశించుము. మా సంతానమునకు సుఖమును చేయుము. శరీరమునకు సుఖప్రదము కమ్ము. ఇది పంచమేష్టక.

12. అర్థము: అజ్యానీఃఁ=అజ్యానీ శబ్దోపేత మంత్రములచే ఉపధేయము లయిన, ఏతాఃఁ=ఈ యిష్టకలను, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. ఏతాఃఁ దేవతాఃఁ=ఈ మంత్రములచే ప్రతిపాదింపఁబడిన ఇంద్రాది దేవత లందఱు, అపరాజితాఃఁ=ఎచ్చటను జయింపఁబడనివారు. (అయమ్=ఈ యజమానుఁడు,) తాఃఁ ఏవ=ఆ దేవతలనే, ప్రవిశతి=ప్రవేశించుచువచ్చుఁడు. నైవ జీయతే=ఏ శత్రువుచేతను జయింపఁబడుట లేదు.

తాత్పర్యము: అజ్యానీ శబ్ద ఘటిత మంత్రములచే ఉపధేయము లయిన యిష్టకలు అజ్యానీష్టక లనఁబడును. అట్టి యీ అజ్యానీష్టకల నుపధానము చేయవలెను. ఈ అజ్యానీ శబ్ద ఘటిత మంత్ర ప్రతిపాద్యులయిన యింద్రాది దేవత లందఱు ఎవ్వరిచేతను పరాజితులు కాలేదు. ఈ యజమానుఁడు ఆ దేవతలను ప్రవేశించుచున్నాఁడు. ఇతఁడు ఏ శత్రువుచేతను జయింపఁబడలేదు. ఈ మంత్రములచే సాధ్య మయిన ఉపధాన మిచట విహిత మైనది.

13. అర్థము: బ్రహ్మవాదినఃఁ=మంత్రజ్ఞులు, వదన్తి=పరస్పర మీ విధముగ చెప్పికొనుచున్నారు. (విచారణచేయుచున్నారు.) "అర్ధమాసాఃఁ=అర్ధమాసరూప దేవతలు, మాసాఃఁ=మాసరూప దేవతలు, ఋతవఃఁ=ఋతురూప దేవతలు, సంవత్సరఃఁ=సంవత్సరరూప దేవతయు, ఓషధీఃఁ=ఓషధులను, పచన్తి యత్=ఫలవంతములఁగాఁ చేయుచున్నారు కదా! అథ=అయినచో, కస్మాత్=ఏ కారణమువలన, అన్యాభ్యఃఁ దేవతాభ్యఃఁ=అర్ధమాసాది రూప దేవతలకంటె ఇతరు లయిన ఇంద్రాగ్న్యాది దేవతలకొఱకు, ఆగ్రయణమ్='ఆగ్రయణ' మనెడి నూతన ధాన్యరూప హవిస్సు, నిరుప్యతే=నిర్వాపము చేయఁబడుచున్నది." ఇతి=అని. ఏతాఃఁ దేవతాఃఁ=ఈ యింద్రాగ్న్యాది దేవతలు, ఉదజయన్ హి=ఉత్కర్షముగా జయమును పొందిరి కదా! తత్=ఆ కారణమువలన, ఋతుభ్యఃఁ=ఋతు దేవతలకొఱకు, నిరుప్యేత్ యత్=ఆగ్రయణ హవిస్సును నిర్వాపము చేయునెడల, దేవతాభ్యఃఁ=ఉభయ దేవతలకొఱకు, సమదమ్=కలహమును, దధ్యాత్=ఇచ్చిన (కల్పించిన) వాఁ డగును. (తత్పరిహారాయ=ఆ కలహము రాకుండుటకై, యజమానఃఁ=యజమానుఁడు,) ఆగ్రయణమ్=ఆగ్రయణ హవిస్సును, (ఇన్ద్రాగ్న్యాదిభ్యఃఁ=ఇంద్రాగ్న్యాది దేవతలకొఱకు,) నిరుప్య=నిర్వాపము చేసి, ఏతా ఆహుతీఃఁ=ఈ యజ్యాన్యాహుతులను, జుహోతి=(అర్ధమాసాది దేవతలకొఱకు) హోమము చేయవలెను. (తదా=అప్పుడు అయమ్=ఈ యజమానుఁడు.) అర్ధమాసాన్=అర్ధమాసరూప దేవతలను, మాసాన్=మాసాత్మక దేవతలను, ఋతూన్=ఋతురూప దేవతలను, సంవత్సరమ్=సంవత్సరాత్మక దేవతను, ప్రీతాత్యేవ=నిశ్చయముగ సంతోషపఱచుచున్నాఁడు. దేవతాభ్యఃఁ=దేవతలకొఱకు, సమదమ్=కలహమును, న దధాతి=కల్పించినవాఁ డగుటలేదు.

తాత్పర్యము: అర్ధమాస మాస ఋతు సంవత్సరరూప దేవతలు ఓషధులు పరిపక్వ మగునట్లుగా చేయుచున్నారు కదా: ఆ అర్ధమాసాది దేవతలను పరిత్యజించి ఇన్ద్రాగ్న్యాది దేవతలకొఱకు ఆగ్రయణ మనెడి నూతన ధాన్యరూప హవిస్సును ఎందుకు నిర్వాపము చేయవలెను: అని మంత్రజ్ఞులు పరస్పరము విచారణ చేయుచున్నారు. ధాన్యమును పండించువారు అర్ధమాసాది దేవతలు. తద్ధాన్యరూపమైన ఆగ్రయణ హవిస్సుము, దానిని పండించని యితర దేవతలకొఱకు నిర్వాపము చేయవచ్చునా: అనునది ప్రశ్న. ఇంద్రాగ్న్యాది దేవత లితర దేవతలతోఁ గూడ యుద్ధము చేసి అచ్చటచ్చట ఓషధుల విషయమై ఉత్కర్షముగ జయము నొందిరి. అందువలన ఇంద్రాగ్న్యాది దేవతలకు ఆగ్రయణ హవిస్సును నిర్వాపము చేయుట యుక్తమని తదభిజ్ఞులు సమాధానము చెప్పుచున్నారు. ఈ వరిస్థితి యేర్పడినప్పుడు జేతలయిన యింద్రాగ్న్యాది దేవతల నుపేక్షించి ఋతు మాసాది దేవతలకు ఆగ్రయణ హవిస్సును నిర్వాపము చేసినచో, ఆ యజమానుఁడు తదుభయ దేవతలకు కలహమును సంపాదించినవాఁ డగును. ఇట్లైనచో ఉభయవిధ దేవతలకు సంతృప్తి యెట్లు కలుగును: అనినచో సమాధానము.

యజమానుఁ డింద్రాగ్న్యాది దేవతలకు ఆగ్రయణ హవిస్సును నిర్వాపము చేసి ఋతు మాసాది దేవతలకు 'శతాయుధాయ' ఇత్యాది శ్రుతి చెప్పిన అజ్యాన్యాహుతులను హోమము చేయవలెను. ఆ హోమము చే యజమానుఁడు అర్ధమాసాది దేవతలను సంతోషపఱచినవాఁ డగును. అప్పుడు దేవతలకు కలహము కల్పించినవాఁడు కానేరఁడు.

14. అర్థము: "భద్రాన్నః శ్రేయః సమనైష్ట దేవా" ఇతి ఆహ-"భద్రాన్నః" ఇత్యాది మంత్రము, యజమానస్య-యజమానునకు, హుతాద్యాయ-హుతశేషమును భక్షించుటకొఱకు, పమర్థః-సమర్థమైనది. అపరాభవాయ-పరాభవము కలుగకుండుటకొఱకు, భవతి-అగుచున్నది.

తాత్పర్యము: "భద్రాన్నః శ్రేయః సమనైష్ట దేవాః" అను మంత్రము అశీమహి అను మంత్రలింగమువలన, యజమానుఁడు హుతశేషమును భక్షించుటకు, పరాభవము పొందకుండుటకొఱకును పమర్థ మగుచున్నది. యజమానుఁడీ మంత్రమును పఠించుచు హుతశేషమును భక్షించవలెను.

ద్వితీయామువాకము సమాప్తము.

## అథ పఞ్చమకాణ్డే పఞ్చమ ప్రపాఠకే తృతీయోఽనువాకః।

మూలము: [1]ఇన్ద్రస్య వజ్రోఽసి వార్త్రఘ్నస్తనూపా నః ప్రతిస్పశః। యో నః పురస్తాద్దక్షిణతః పశ్చాదుత్తరతోఽధూయు రబిదాసత్యేతగ్ం సోఽశ్మన మృచ్ఛతు। [2]దేవాసురాః సంయత్తా ఆసన్తే ఽసురా దిగ్భ్య ఆబాధన్త తాన్దేవా ఇష్వా చ వజ్రేణ చాపానుదన్త యద్వ్రజీ రుపదధాతీష్వా చైవ తద్వ్రజేణ చ యజమానో భ్రాతృవ్యానప నుదతే [3]దిక్షూప (౧) దధాతి దేవపురా ఏవైతా స్తనూపానీః పరూంష్యేవతేఽగ్నావిష్ణూ సజోషసే మా వర్దన్తు వాం గిరః। ద్యుమ్నై ర్వాజేభిరా గతమ్। [4]బ్రహ్మవాదినో వదన్తి యన్న దేవతాయై జుహ్వత్యథ కిందేవత్యా వసోర్ధారేత్యగ్ని ర్వసుస్తస్యైషా ధారా విష్ణుర్వసుస్తస్యైషా ధారాఽఽగ్నావైష్ణవ్యర్చా వసోర్ధారాం జుహోతి భాగధేయేనైవైనౌ సమర్ధయత్యథో ఏతామ్ (౨) ఏవాఽఽహుతి మాయతనవతీం కరోతి యత్కామ ఏనాం జుహోతి తదేవావ రున్ధే [5]రుద్రో వా ఏష యదగ్నిస్తస్యైతే తనువౌ ఘోరాఽన్యా శివాఽన్యా యచ్ఛతరుద్రీయం జుహోతి యైవాస్య ఘోరా తనూస్తాం తేన శమయతి యద్వసోర్ధారాం జుహోతి యైవాస్య శివా తనూస్తాం తేన ప్రీణాతి [6]యో వై వసోర్ధారాయై (౩) ప్రతిష్ఠాం వేద ప్రత్యేవ తిష్ఠతి యదాజ్యమున్ఛిష్యేత తస్మిన్నగ్నౌదనం పచేత్తం బ్రాహ్మణాశ్చత్వారః ప్రాశ్నీయురేష వా అగ్నిర్వైశ్వానరో యదగ్నౌ ఏషా ఖలు వా అగ్నేః ప్రియా తనూర్యద్వైశ్వానరః ప్రియాయా మేవైనాం తనువాం ప్రతిష్ఠాపయతి

శ్చత్ప్రో ధేనూర్ద్యా త్తాభిరేవ యజమానోఽముష్మింల్లోకేఽగ్నిం దుహే (4)

(ఉపైతాం ధారాయై షట్చత్వారింశచ్చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే సప్తమ ప్రపాఠకే తృతీయోఽనువాకః ॥ 3 ॥

## వేదార్థదీపిక

**అవతారిక:** ద్వితీయానువాకమునందు ఇషభేష్టకాదుల యుపధానము చెప్పఁబడినది. ఈ తృతీయానువాకమున పఞ్చమేష్టకోపధానమును విధించుటకై ఆ యుపధాన మంత్రములు చెప్పఁబడుచున్నవి

1. **అర్థము:** ఇష్టకాస్థానీయ హే అశ్మన్=ఇష్టకా స్థానీయమైన యో పాషాణమా:, వార్త్రఘ్నుఃవైరులను సంహరించునట్టియు, నఃమాయొక్క, తనూపాఃశరీరమును పాలించునట్టియు, ప్రతిష్పశఃరోగాద్యనిష్టమును నశింపఁజేయునట్టియు, (త్వమ్=నీవు,) ఇన్ద్రస్య=ఇంద్రునకు, వజ్రఃవజ్రాయుధ: సమానము, అసి=అగుచున్నావు. యఃఏ శత్రువు, అఘాయుఃమా కువద్రవమును కోరుచున్నవాఁడై, పురస్తాత్=తూర్పుదిక్కునందు, దక్షిణతఃదక్షిణ దిక్కునందు, పశ్చాత్=పశ్చిమ దిక్కునందు, ఉత్తరతఃఉత్తర దిక్కునందును, నఃమమ్ము, అభిదాసతి=హింసించుచున్నాఁడో, సఃఆ శత్రువు, ఏతమ్=ఈ, అశ్మానమ్=ఉపధీయమాన మైన పాషాణమును, ఋచ్ఛతు=పొందుఁగాక.

**తాత్పర్యము:** ఓ యిష్టకా స్థానీయ పాషాణమా! నీవు ఇంద్రునకు వజ్రాయుధమువంటిదాన వగుచున్నావు. శత్రువులను హింసించుదానవు. మా శరీరమును పాలించుదానవు. రోగాద్యనిష్టమును నశింపఁజేయుదానవు. ప్రాగ్దక్షిణ పశ్చిమోత్తర దిక్కులందు మా కువద్రవమును కోరునట్టి శత్రువు ఉపధానము చేయఁబడునట్టి యీ పాషాణమును పొందుఁగాక. ఈ పాషాణమును పొంది న్యాయముగనే వ్యాధితుఁడగుఁ గాక అని భావము. ఈ మంత్రమునందు పురస్తాత్, దక్షిణతఃపశ్చాత్, ఉత్తరతఃఅని నాలుగు పదము లున్నవి. "యో నఃఅఘాయుఃఇత్యాది పదములు 'పురస్తాత్' ఇత్యాది పదములతో ప్రత్యేకముగ అన్వయించును కావున ఈ మంత్రము నాలుగు మంత్రములుగా విభక్తమై యున్నదని గ్రహించవలెను. అనఁగా—"ఇన్ద్రస్య వజ్రోఽసి వార్త్రఘ్న స్తనూపా నఃప్రతిష్పశఃయో నఃపురస్తాదఘాయు రభిదాసత్యేతగ్ం సోఽశ్మాన మృచ్ఛతు" ఇది యొక ఇష్టకోపధాన మంత్రము. ఇట్లే 'పురస్తాత్' అను పదమునొక్క స్థానమున 'దక్షిణతఃఅను పదమును చేర్చి చెప్పినచో మఱియొక యిష్టకోపధానమంత్ర మగును. ఈ విధముగనే పశ్చాత్, ఉత్తరతఃఅను పదములతో కూడినచో వేర్వేఱు మంత్రము లగును. మొత్తము ఇవి నాలుగు ఇష్టకోపధాన మంత్రములు.

2. **అర్థము:** దేవాసురాఃదేవతలు, అసురులు, సంయత్తాఃయుద్ధసన్నద్ధులు, ఆసన్=అయిరి. తే అసురాఃఆ యసురులు, దిగ్భ్యఃనాలుగు దిక్కులనుండి, (ఆగత్య=వచ్చి) ఆబాధన్త=అంతటను బాధించిరి. దేవాఃదేవతలు, తాన్ఆ యసురులను, వజ్రేణవజ్రసదృశమైన, ఇష్వా చపాషాణముచేతను కూడ, అపానుదన్త=పోఁదోలిరి. వజ్రిణీఃవజ్రిణీష్టకలను, యజమానఃయజమానుఁడు, ఉపదధాతి యత్=ఉపధానము చేయుచున్నచో, తత్అప్పుడు, వజ్రేణవజ్రసదృశమైన, ఇష్వా చపాషాణముచేతను, భ్రాతృవ్యాన్శత్రువులను, అపనుదతే=పోఁగొట్టుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వము దేవాసురులు యుద్ధసన్నద్ధులైరి. ఆ యసురులు నాలుగు దిక్కులనుండి వచ్చి యంతటను బాధించిరి. దేవత లా యసురులను వజ్రసదృశమైన పాషాణముచేత పాఱదోలిరి. కావున యజమానుడు వజ్రజీష్టకోపధానము చేసినచో, అతడు వజ్రసదృశమైన పాషాణముచేతనే శత్రువులను బోఁగొట్టును. పూర్వోక్త మంత్రములచే సాధ్యమైన యిష్టకోపధాన మిచట విహిత మైనది.

3. అర్థము: దిక్షు=దిక్కులందు, ఉపదధాతి=వజ్రజీష్టకల నుపధానము చేయవలెను. ఏతాఃఈ యిష్టకలు, దేవపురాఃఏవ=ఇంద్రాది దేవతలకు పుర స్థానీయములే. తనుపానీఃఅస్మచ్ఛరీరపాలకములైన, (ఏతాదృశీఃఇటు వంటి వజ్రజీష్టకలను,) వర్యూహతేఅంతటను స్థాపించవలెను.

తాత్పర్యము: వజ్రజీష్టకలను దిక్కులం దుపధానము చేయవలెను. ఈ వజ్రజీష్టకలు దేవతలకు పురస్థానీయములే. మా శరీరములను పాలించునట్టి యిటువంటి యీ వజ్రజీష్టకల నంతటను స్థాపించవలెను. చితియొక్క బహిఃప్రదేశము ఉపధానప్రదేశముగా విధింపఁబడినది.

4. అర్థము: హే అగ్నావిష్ణూఃఓ అగ్ని విష్ణు దేవతలారాఃఇమాఃగిరఃమాచే ప్రయుక్తములైన యీ స్తుతిరూప వాక్కులు, సజోషసాసమానప్రీతి కలవై, వామ్మిమ్ము, వర్ధన్తుఅంతటను సంతోషపఱచుఁగాక. యువాంమీరు, ద్యుమ్నైఃధనములతోడను, వాజేభిఃఅన్నములతోడను, ఆగతమ్రండు.

తాత్పర్యము: ఓ అగ్నావిష్ణు దేవతలారాఃమేము ప్రయోగించిన యీ స్తుతిరూప వాక్కులు సమానప్రీతి యుక్తములై మిమ్ము అంతటను సంతోషపఱచుఁగాక. మీరు ధనములతోడను, అన్నములతోడను రండు.

5. అర్థము: యత్ఏ కారణమువలన, దేవతాయైదేవతకొఱకు, న జుహ్వాతిహోమము చేయుట లేదో, అథఅప్పుడు, వసోఃధారాఅగ్నియొక్క ఆజ్యధార కిందేవత్యాఃఏ దేవత కలదిఃఇతిఅని, బ్రహ్మవాదినఃమంత్రజ్ఞులు, వదన్తివిచారణ చేయుచున్నారు. అగ్నిఃఅగ్ని, వసుఃవసు శబ్దార్థము. తస్యఆ యగ్నికి, ఏషాధారాఈ యాజ్యధార, (ద్రవ్యమ్ద్రవ్యము.) విష్ణుఃవిష్ణువు, వసుఃవసు శబ్దార్థము. తస్యఆ విష్ణువునకు, ఏషా ధారాఈ యాజ్యధార, (ద్రవ్యమ్ద్రవ్యము.) అగ్నావైష్ణవ్యాఅగ్ని విష్ణు శబ్దములు కలిగియున్న, ఋచాఋక్కుచేత, వసోఃధారామ్అగ్నివిష్ణు దేవతల కాజ్యధారను, జుహోతిహోమము చేయవలెను. (అయమ్ఈ హోమము చేసిన యజమానుఁడు,) భాగధేయేనైవఉచిత భాగముచేతనే, ఏనౌఈ యగ్నివిష్ణు దేవతలను, సమర్ధయతిసంతోష పఱచుచున్నాఁడు. అథోమఱియు, ఏతామ్ఈ, ఆహుతిమ్ఆహుతిని, ఆయతనవతీమ్దేవతారూపమైన యాధారము కలదానినిగా, కరోతిచేయుచున్నాఁడు. యత్కామఃఏ ఫలమును కోరినవాఁడై, ఏనామ్ఈ యాహుతిని, జుహోతిహోమము చేయుచున్నాఁడో, తదేవఆ ఫలమునే అవరున్ధేపొందుచున్నాఁడు.

తాత్పర్యము: "వసోర్ధారామ్" అను మంత్రమునందు దేవత నుద్దేశించి హోమము చేయుట లేదు. కావున ఆ వసువుయొక్క ఆజ్యధార ఏ దేవత కలదిఃఅని మంత్రజ్ఞులు విచారణ చేయుచున్నారు. అనఁగా–'వాజశ్చ మే' అమ వసు ధారామంత్రమునందు ఏ దేవతయు ప్రతిపాదింపఁబడలేదు. విధివాక్యమునందు కూడ ద్రవ్యమే ప్రతీయమాన మగుచున్నది. కాని యే దేవతయు ప్రతీయమాన మగుటలేదు. అందువలన ఏ దేవతకొఱకు ఆజ్యధారారూపమైన యాహుతిని హోమము చేయవలెనుఃఅని యీ ప్రశ్న. అధ్వర్యులు దీని కివిధముగ సమాధానము చెప్పుచున్నారు.

విధివాక్య గతమైన వసుధారా శబ్దముచేతనే ద్రవ్యదేవతా సంబంధము ప్రతీయమాన మగుచున్నది. ఎట్లనఁగా– 'వసోర్ధారామ్'–అను స్థలమున, వసు వనఁగా అగ్ని విష్ణువు, అని యర్థము. ధారా అనఁగా ఆజ్యధార. అనఁగా అగ్ని, విష్ణువు. దేవత లనియు, ఆజ్యధార ద్రవ్య మనియు స్పష్ట మగు

చున్నది. కావున యజమానుఁడు అగ్నావైష్ణవి ఋక్కును పఠించుచు నాజ్యాహుతిని హోమము చేయవలెను. అప్పుడు యజమానుఁడు అగ్నివిష్ణు దేవతల కుచితమైన భాగముచేతనే ఆ యగ్నావిష్ణువులను సంతోష పఱచినవాఁ డగును. ఆ యాహుతిని దేవతారూపమైన యాధారము కలదానినిగా చేసినవాఁడును నగును. మఱియు ఆ యజమానుఁ డే ఫలము నపేక్షించి యీ యాహుతిని హోమము చేయునో అతఁ డా ఫలమునే పొందును. ఇచట 'వసోర్ధారామ్' అను మంత్రముయొక్క వినియోగము చెప్పఁబడినది.

6. అర్థము: అగ్నిః యత్-ఏ యగ్ని కలఁడో, ఏషః=ఈ యగ్ని, రుద్రః వై=రుద్రరూపుఁడే. తస్య-ఆ రుద్రరూపాగ్నికి, ఏతే-ఇవి, తనువౌ-శరీరములు. ఘోరా-ఉగ్ర శరీరము, అన్యా=ఇతర మైనది. శివా=శివ తమవు అన్యా-మఱియొకటి. శతరుద్రీయం జుహోతి యత్-శతరుద్రీయ హోమము చేయుచున్నచో, అస్య=ఈ రుద్రాగ్నికి, యా ఘోరా తనూః ఏవ-ఏ ఉగ్రశరీరమే కలదో, తామ్=ఆ యుగ్రశరీరమును, తేన-ఆ శతరుద్రీయ హోమముచేత, శమయతి-శాంతింపఁజేయుచున్నాఁడు. వసోర్ధారామ్-వసుధారను, (అగ్నావిష్ణు దేవతాకమైన ఆజ్యాహుతిని,) జుహోతి యత్-హోమము చేయుచున్నచో, అస్య-ఈ రుద్రాగ్నికి, యైవ శివా తనూ-ఏది యైతే శివతనువు కలదో, తామ్-ఆ శివతనువును, తేన=ఆ వసుధారా హోమము చేత, ప్రీణాతి-సంతోషపఱచుచున్నాఁడు. శివతనువు-శాంతమైన శరీరము.

తాత్పర్యము: అగ్ని రుద్రరూపుఁడే. ఆ యగ్నికి ఉగ్రతనువు, శివతనువు అనెడి రెండు శరీరములు కలవు. యజమానుఁడు శతరుద్రీయ హోమముచే రుద్రాగ్నియొక్క, యుగ్రతనువును శాంతింపఁజేయును. వసుధారా హోమముచేత శివతనువును సంతోషింపఁజేయును. రుద్రరూపాగ్నియొక్క శివతను ప్రీతి నిమిత్తము ఈ వసుధారాహోమమని వసుధారాహోమ మిచట ప్రకారాంతరముగ ప్రశంసింపఁబడినది.

7. అర్థము: యః వై-ఏ యజమానుఁడై తే, వసోః ధారాయై-వసుధారయొక్క, (షష్ఠ్యర్థే చతుర్థీ విభక్తిః.) ప్రతిష్ఠామ్-ప్రతిష్ఠా ప్రకారమును, వేద-తెలిసికొనుచున్నాఁడో, (సః-అతఁడు,) ప్రతితిష్ఠత్యేవ-నిశ్చయముగ ప్రతిష్ఠావంతుఁ డగుచున్నాఁడు. యత్ ఆజ్యమ్-ఏ యాజ్యము, ఉచ్ఛిష్యేత-హోమము చేయఁగా మిగులునో, తస్మిన్-ఆ యాజ్యమునందు, బ్రహ్మౌదనమ్-బ్రాహ్మణుల నిమిత్తమైన యన్నమును, వచేత్-పక్వము చేయవలెను. తమ్-అ యన్నమును, బ్రాహ్మణాః-బ్రాహ్మణులు, చత్వారః-నలుగురు, ప్రాశ్నీయుః-భుజించవలెను. బ్రాహ్మణః యత్-ఏ బ్రాహ్మణుఁడు కలఁడో, ఏషః-ఇతఁడు, వైశ్వానరః అగ్నిః వై-వైశ్వానరాగ్నియే. వైశ్వానరః యత్-ఏ వైశ్వానరాగ్ని కలఁడో, అగ్నేః-అగ్నికి, ఏషా ప్రియా తనూః ఖలు వై-ఇది ప్రియమైన శరీరమే కదాఁ (ఏవం సతి=ఇట్లు కాఁగా, అయమ్=ఈ యజమానుఁడు,) ప్రియాయామ్-అగ్నికి ప్రియమైన, తనువామేవ-శరీరమునందే, ఏనామ్=ఈ యాహుతిని, ప్రతిష్ఠాపయతి-ప్రతిష్ఠింపఁజేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: వసుధారయొక్క ప్రతిష్ఠా ప్రకారమును తెలిసికొనిన యజమానుఁడు నిశ్చయముగ ప్రతిష్ఠావంతుఁ డగును. హోమము చేయఁగా మిగిలిన ఆజ్యమునందు బ్రాహ్మణుల నిమిత్తము అన్నమును వండవలెను. ఆ యన్నమును నలుగురు బ్రాహ్మణులు భుజించవలెను. బ్రాహ్మణుఁడు వైశ్వానరాగ్ని స్వరూపుఁడే. వైశ్వానరాగ్ని ఈ యగ్నికి ప్రియమైన శరీరమఁట కదాఁ, కావున ఈ చయనకర్త అగ్నికి ప్రియమైన శరీరమునందే యీ యాహుతిని ప్రతిష్ఠింపఁజేసినవాఁ డగును. ఈ విశేషము నిచ్చట చెప్పుటకే పూర్వప్రసంగ మంతయుఁ జేయఁబడినది.

8. అర్థము: చతస్రః ధేనూ=నాలుగు ఆవులను, దద్యాత్-ఈయవలెను. తాభిరేవ-ఆ యావులచేతనే, యజమానః-యజమానుఁడు, అముష్మిన్ లోకే-స్వర్గలోకమునందు, అగ్నిమ్-అగ్నిని, దుహే=కోరికలను పితుకుచున్నాఁడు. (అగ్నినుండి తనకోరికలను సంపాదించుచున్నాఁడు.)

తాత్పర్యము: హోమశేషాజ్యముతో వండిన యన్నమును భుజించిన నలుగురు బ్రాహ్మణులకు యజమానుఁడు పాలిచ్చు నట్టి నాలుగు గోవులను దానము చేయవలెను. యజమానుఁడు ఆ గోవులచేతనే స్వర్గలోకమునందు ఆగ్ని నుండి తానుకోరిన ఫలములను పొందును. ఇచట ధేనుదానము విహిత మైనది.

తృతీయానువాకము సమాప్తము.

---

అథ వఞ్చమకాణ్డే సప్తమ ప్రపాఠకే చతుర్థోఽనువాకః।

మూలము: [1]చిత్తిం జుహోమి మనసా ఘృతేనేత్యాహాదాభ్యా వై నామైషాఽఽహుతి ర్వైశ్వకర్మణీ నైనం చిక్యానం భ్రాతృవ్యో దభ్నోత్యథో దేవతా ఏవావ రున్ధేఽ[2]అగ్నే తమద్యేతి పఞ్చాక్ష్య జుహోతి పఞ్చాక్ష్యాఽఽహుత్యా యజ్ఞముఖమా రభతే [3]సప్త తే అగ్నే సమిధ్ధ సప్త జిహ్వా ఇత్యాహ హోత్రా ఏవావ రున్ధేఽగ్నా ర్దేవేభ్యోఽపాక్రమ ద్భాగధేయమ్(౧)ఇచ్ఛమాన స్తస్మా ఏతద్భాగ ధేయం ప్రాయచ్ఛన్నేతద్వా అగ్నేరగ్నిహోత్ర మేతర్హి ఖలు వా ఏష జాతో యర్హి సర్వ శ్చితో జాతాయైవాస్మా అన్నమపి దధాతి స ఏనం ప్రీతః ప్రీణాతి వసీయాన్భవతి [4]బ్రహ్మ వాదినో వదన్తి యదిష గార్హపత్య శ్చీయతేఽథ క్వాస్యాఽఽహవనీయ ఇత్యసావాదిత్య ఇతి బ్రూయాదేతస్మిన్హి సర్వాభ్యో దేవతాభ్యో జుహ్వతి (౨) య ఏవం విద్వానగ్నిం చినుతే సాక్షాదేవ దేవతా బుధ్నో[5]త్యగ్నే యశస్వి న్యశసేమ మర్వయేన్ద్రా[6]వతీ మవచితీ మిహాఽఽవహ। అయం మూర్ధా వరమేష్ఠి సువర్చాః సమానానా ముత్తమశ్లోకో అస్తు [7]భద్రం పశ్యన్త ఉప సేదురగ్రే తపో దీక్షామృషయ సువర్విదః। తతః క్షత్త్రం బలమోజశ్చ జాతం తదస్మై దేవా అభి సం నమన్తు। [8]ధాతా విధాతా వరమా (౩) ఉత సందృక్ప్రా[9]జాపతిః వరమేష్ఠీ విరాడ్। స్తోమాశ్ఛన్దాగ్ంసి నివిదో మ ఆహురేతస్మై రాష్ట్రమభి సం నమామ। [10]అభ్యావర్తధ్వముప మేత సాకమయగ్ం శాస్తాఽధివదిర్వో అస్తు। అస్య విజ్ఞానమను సగ్ం

ర॑భధ్వమిమం వ॒శ్చాద॑ను జీవాథ॒ సర్వే॑। ³ రా॒ష్ట్రభృ॑త॒ ఏతా ఉ॑వ॒ దధా॑త్యేషా వా అగ్నే॒శ్చితే॑ రాష్ట్రభృ॒త్తయై॒వాస్మా॒ రాష్ట్రం॑ దధాతి॒ రాష్ట్రమే॒వ భ॑వతి॒ నాస్మా॒ద్రాష్ట్రం॑ భ్రగ్ంశతే (౪)॥

(భాగధేయం జు॑హ్వతి పరమా॒ రాష్ట్రం॑ దధాతి స॒ప్త చ॑।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం వళ్చమాష్టకే సప్తమ ప్రపాఠకే చతుర్థోఽనువాకః ॥ ౪॥

## వేదార్థదీపిక

**అవతారిక:** ఈ చతుర్థానువాకమునందు హోమవిశేషములు, రాష్ట్రభృదిష్టకలు చెప్పఁబడుచున్నవి.

1. **అర్థము:** "చిత్తిం జుహోతి మనసా ఘృతేన యథా దేవా ఇహాగమన్" ఇతి ఆహ–అని వేదము చెప్పినది. స్వయమాతృణ్ణేష్టకయొక్క ఉపరిభాగమునందు హోమము చేయునప్పుడు పఠించవలసిన యీ మంత్రము పంచమ కాండము పంచమ ప్రపాఠకము తృతీయ పంచాశత్తులోనిది. ఇది అచటనే వ్యాఖ్యాత మైనది. దేవతలచట త్రివిధముగ వచ్చిరో ఆ విధముగ నేను మానసిక భక్తిచేతను, ఆజ్యరూప ద్రవ్యముచేతను దేవతలయనుగ్రహమును సంపాదించుచున్నాను. ఈ మంత్రమును పఠించుచు స్వయమాతృణ్ణేష్టకయొక్క ఉపరిభాగమునం దనశ్వరమైన హవిస్సును హోమము చేయుచున్నామ. అని యీ మంత్రము యొక్క సారాంశము. అదాభ్యా నామ–అదాభ్య అను పేరు గల, ఏషా ఆహుతిః–ఈ యాహుతి, వైశ్వకర్మణీ–విశ్వకర్మ దేవతాకము. చిక్యానమ్–చయనము చేయుచున్న, ఏనమ్–ఈ యజమానుని, క్రాతృవ్యః–శత్రువు, న దభ్నోతి–హింసించుట లేదు. అథో–మఱియు, దేవతాః ఏవ–దేవతలనే, అవరున్ధే వై–నిశ్చయముగ పొందుచున్నాఁడు.

**తాత్పర్యము:** "చిత్తిం జుహోమి మనసా ఘృతేన", అను మంత్రము "ఆయో వరుణస్య వత్సయః" అను అనువాకమునందు సమామ్నాతమైనది. అచట వ్యాఖ్యానింపఁబడినది కూడ. ఈ మంత్రమును హోమసాధనముగా పఠించవలెను. ఏ రాక్షసులచేతను నశింపఁజేయ సాధ్యము కానిదగుటచే దీనికి 'అదాభ్య' అను పేరు. ఈ యాహుతి విశ్వకర్మదేవతాకము. ఈ యాహుతి హోమము చేయఁబడుచుండఁగా చయనము చేయుచున్న యజమానుని శత్రువు హింసింపఁడు. మఱియు ఈ యజమానుఁడు నిశ్చయముగ దేవతలనే పొందును. "చిత్తిం జుహోమి", "అగ్నే తమద్య" అను మంత్రములను పఠించుచు హోమము చేయవలసిన రెండు ఆహుతులలో మొదటి యాహుతి యిచట విహిత మైనది.

2. **అర్థము:** "అగ్నే తమద్యాశ్వం న స్తోమ॑ క్రతుం న భ॒ద్రగ్ం హృ॑ది స్పృ॒శమ్। ఋ॒ధ్యామా॑త ఓ॒హైః" 'ఓ యగ్నే!, అశ్వమును ఘాసాది ప్రదానముచే సమర్థముగఁ జేసినవిధముగను, జ్యోతిష్టోమాది క్రతువును సర్వయాగానుష్ఠానముచే సమర్థముగఁ జేసినవిధముగను, హృద్యమైన అటువంటి నిన్ను ఈ కర్మయందు సమూహరూపము అయిన నీ స్తోత్రములచే సమృద్ధముగఁ జేయుదుము.' ఇతి–అనెడి, వక్ష్యమాణ–అగ్నే తమద్యాశ్వం న" ఇత్యాది వంక్తి ఛందోయుక్తమైన మంత్రముచేత, జుహోతి–హోమము చేయవలెను. (అయమ్–ఈ హోమము చేసిన యజమానుఁడు) వక్ష్యమాణ ఆహుత్యా–వంక్తిచ్ఛందస్సుచే హూయమానమైన యాహుతిచే, యజ్ఞముఖమ్–యజ్ఞప్రారంభమును, అరభతే–పొందుచున్నాఁడు.

తాత్పర్యము: అగ్ని చయనకర్త "అగ్నే తమద్య" ఇత్యాది వంక్తిచ్ఛందో యుక్తమైన మంత్రముచేత హోమము చేయవలెను. వంక్తిచ్ఛందోయుక్త మంత్రముచే హోమము చేయఁబడుచున్న యీ యాహుతిచే యజ్ఞప్రారంభమును పొందుము. ఇది రెండవ యాహుతి.

2. అర్థము: "సప్త తే అగ్నే సమిధః సప్త జిహ్వాః" ఇతి ఆహ-"సప్త తే అగ్నే" ఇత్యాది మంత్రమును వేదము చెప్పినది. (ఈ మంత్రమునందు 'సప్త హోత్రాః' అని యుండుటవలన, ఈ యాహుతిచేత,) హోతాఃప్రవాస్త' మొదలగు ఋత్విజులను, అవరున్ధే ఏవ-(ఈ యజమానుఁడు,) నిశ్చయముగ అధీనులనుగా చేసికొనుచున్నాఁడు. అగ్నిఃఅగ్ని, భాగధేయమ్ - హవిర్భాగమును, ఇచ్ఛమానఃకోరుచున్నవాఁడై, దేవేభ్యఃదేవతలనుండి, అపాక్రామత్=తొలఁగిపోయెను. (దేవాఃదేవతలు,) ఏతత్ భాగధేయమ్=ఈ హవిర్భాగమును, తస్మైఆ యగ్నికొఱకు, ప్రాయచ్ఛన్=ఇచ్చిరి. ఏతద్వై=ఈ హవిర్భాగధేయమే, అగ్నేఃఅగ్నికి, అగ్నిహోత్రమ్=అగ్నిహోత్రము, (ఇతి=అని, ఉచ్యతే=చెప్పఁబడుచున్నది.) యర్హి=ఏ కాలమునందు, సర్వఃచితఃఅగ్ని సాకల్యముగా చయనము చేయఁబడెనో, ఏతర్హ్యేవ=ఈ కాలమునందే ఏషఃఈ యగ్ని, జాతఃఖలు=పుట్టినవాఁడు కదా!. జాతాయైవ అస్మైఉత్పన్నుఁడైన ఈ యగ్నికొఱకు, అన్నమపిఆహుతిరూపాన్నము, దధాతి-(యజమానుఁడు,) సంపాదించుచున్నాఁడు. సఃఆ యగ్ని, ప్రీతఃసంతోషించినవాఁడై, ఏనమ్-ఈ యజమానుని, ప్రీణాతి-సంతోషపఱచుచున్నాఁడు. (సఃఆ యజమానుఁడు,) వసీయాన్-ధనవంతుడు, భవతి=అగుచున్నాఁడు.

తాత్పర్యము: "సప్త తే అగ్నే సమిధః సప్త జిహ్వా సప్తర్షయః సప్త ధామ ప్రియాణి. సప్త హోత్రాః సప్తధా త్వా యజన్తి." ఇది హోమ సాధన మంత్రము. ఈ మంత్రమునందు 'సప్త హోత్రాః' అను పదము కలదు. 'హోత్రాః' అనఁగా హోమము చేయునట్టి హోత మున్నగువారు. అందువలన యజమానుఁడు ఈ మంత్రముచే హోమముచేసి ప్రవాస్త మున్నగు ఋత్విజులను స్వాధీనులను చేసికొనినవాఁడగును. మఱియు ఈ యాహుతి దేవత అగ్నికిచ్చిన హవిర్భాగ స్వరూపము కావున చీయమానాగ్ని అగ్నిహోత్రమని వ్యవహరింపఁబడుచున్నాఁడు. పూర్వము అగ్ని తనకు యజ్ఞమునందు హవిర్భాగము కావలెనని దేవతలనుండి విడిపోయి నప్పుడు హవిర్భాగ మిత్తుమని ఆ యగ్నిని తీసికొనివచ్చిరి. వారు చెప్పిన విధముగ నిచ్చిన హవిర్భాగమే యిప్పుడు యజమానుఁడు హోత్రపద ఘటితమైన "సప్త తే అగ్నే" అను మంత్రముచే హోమము చేయునట్టి ఆహుతి.

అగ్ని సాకల్యముగ చితుఁడగు సమయమునందే ఈ యగ్ని ఉత్పన్నుఁడయ్యెనని యర్థము. ఉత్పన్నుఁడు కాఁగానే అతనికి ఈ ఆహుతి అన్నముగా నీయఁబడుచున్నది. ఈ హవీరూపమైన అన్నముచే తృప్తుఁడైన యగ్ని యజమానుని తృప్తిపఱచును. యజమానుఁడును ధనవంతుఁ యగును. "ప్రాచీమమ ప్రదిశమ్" అనెడి అనువాకమునందు "పూర్ణయా జుహోతి" అని చెప్పఁబడిన హవిస్సు నిచట అనువదించి తత్ప్రశంస చేయఁబడినది. "సప్త తే అగ్నే" అను మంత్రము "ప్రాచీమను ప్రదిశమ్" అనెడి అనువాకములోనిదియే. ఈ యనువాకము చతుర్థకాండస్థ షష్ఠప్రపాఠకములో ఐదవది.

4. అర్థము: ఏషఃగార్హపత్యఃఈ యగ్ని గార్హపత్యముగా చీయతే యత్-చయనము చేయఁబడుచున్నచో, అథఅప్పుడు, అస్యఈ యజమానునకు, ఆహవనీయఃఆహవనీయ ప్రదేశము, క్వఎచటఃఇతి=అని, బ్రహ్మవాదినఃమంత్రజ్ఞులు, వదన్తి=చెప్పుచున్నారు (ప్రశ్నించుచున్నారు). అసౌ ఆదిత్యఃఈ యాదిత్యుఁడు, ఇతి=అని, బ్రూయాత్-సమాధానము చెప్పవలెను. ఏతస్మిన్-ఈ యాదిత్యునియందు, సర్వాభ్యఃదేవతాభ్యఃసర్వదేవతలకొఱకు, జుహ్వతి హి-హోమము చేయుచున్నారు కదా! యఃఏ యజమానుఁడు, ఏవమ్=ఈ విధముగ, విద్వాన్-తెలిసికొనినవాఁడై, అగ్నిమ్-అగ్నిని, చినుతే=చయనము చేయుచున్నాఁడో, (సఃఆ యజమానుఁడు,) సాక్షాదేవ-ప్రత్యక్షముగానే, దేవతాఃదేవతలను, ప్రీణాతి=సంతోషపఱచుచున్నాఁడు.

తాత్పర్యము: "అగ్నిర్హోతా గృహపతిః" ఇత్యాది మంత్రములందు దేవతల నాహ్వానించునట్టి యగ్ని గృహపతి యని అగ్నికి గృహపతిత్వము ప్రతిపాదింపఁబడినది. గృహపతి స్వామికమైన ఒకానొక ప్రదేశము గార్హపత్యము• ఈ విధముగ వైదిక ప్రక్రియ జరుగుచుండఁగా పూర్వ మంత్రమునందు "ఏతద్వా అగ్నేరగ్నిహోత్రమ్" అని చితాగ్నియందు హూయమానమైన పూర్ణాహుతిని అగ్నిస్వామికముగా చెప్పుటవలన చీయమానమైన సర్వాగ్నియు గార్హపత్యముగా సంపన్న మగుచున్నది. ఆ కారణమువలన ఆహవనీయము లభ్య మగుట లేదు. సమస్తమైన చితప్రదేశము అగ్న్యర్థ హోమాధారముగా గార్హపత్యత్వము సిద్ధించుచుండగా; దీవాం తర హోమమునకై ఈ యజమానునకు ఎచ్చట సంభవించుమఁ అని కొందఱు మంత్రజ్ఞులు ప్రశ్నించు చున్నారు.

ఈ విషయమున అభిజ్ఞఁ డీ విధముగ సమాధానము చెప్పవలెను. ఈ యజమానునకు ఈ యాది త్యుఁడే ఆహవనీయము. ఆ సమన్తాత్ సర్వే దేవాఃయత్ర హూయన్తే, నఃఆహవనీయఃఅంతటను సర్వ దేవతలు ఎచ్చట ఆహ్వానింపఁబడుచున్నారో, ఆ ప్రదేశము ఆహవనీయమని ఆహవనీయ పదమునకు వ్యుత్ పత్త్యర్థము. ఆదిత్యునియందే సర్వదేవతలకొఱకు చేయఁబడుచున్నది. "అగ్నౌ ప్రాస్తాఽఽహుతిఃసమ్యగా దిత్య ముపతిష్ఠతే" అను స్మృతి 'అగ్నియందు బాగుగా ఊంచఁబడిన ఆహుతి ఆదిత్యుని పొందుచున్నది' అని చెప్పుచున్నది. కావున చీయమానాగ్నికిఁ గల ఆదిత్య రూపత్వమును తెలిసికొని చయనము చేసిన యజమానుఁడు అవ్యవధానముగానే దేవతలను సంతోషపఱచినవాఁ డగును. ఇచట చీయమానాగ్ని ప్రశ్నో త్తరముల రూపమున ఆదిత్య రూపముగ ప్రశంసింపఁబడెను.

1. అర్థము: యశస్విన్=ప్రభూతమైన కీర్తికల, హే అగ్నేః=ఓ అగ్నిఃఇయమ్=ఈ యజమానిని, యశసా=కీర్తితో, అర్పయ=కలుపుము. ఇన్ద్రాయతీమ్=ఇంద్రునకు యోగ్యమైన, అవచితీమ్=పూజను, ఇహ=ఈ కర్మయందు, ఆవహ=కలుగఁజేయుము. అయమ్=ఈ యజమానుఁడు, (త్వత్ప్రసాదాత్=నీ యనుగ్రహమువలన), సమానానామ్=సాటి యజమానులలో, మూర్ధా=శిరస్థానీయుఁడు, పరమేష్ఠి=ఉత్తమస్థాన నివాసి, సువర్చాఃశోభన కాంతి కలవాఁడును, ఉత్తమశ్లోకఃసత్కీర్తియుక్తుఁడును, అస్తు=అగుఁగాక.

తాత్పర్యముఃమహాకీర్తిమంతుఁడవైన ఓ యగ్నిఃనీవు ఈ యజమానుని కీర్తిమంతునిఁ జేయుము. ఇంద్రునకు యోగ్య మైన పూజను ఈ కర్మయందు కల్పించుము. ఈ యజమానుఁడు సాటి యజమానులలో, శిరస్థానీయుఁడు, ఉత్తమస్థాన నివాసి, శోభన కాంతిమంతుఁడు, సత్కీర్తియుక్తుఁడునగుఁ గాక. "అగ్నే యశస్విన్" ఇత్యాది ఋక్కులతో నాలుగు రాష్ట్రభృదిష్టకల నుపధానము చేయవలయును. అందు ప్రథమఋక్కు ఇచట అభి హిత మైనది.

2. అర్థము: అగ్రే=పూర్వకాలమునందు, ఋషయఃకొందఱు) మహాత్ములు, భద్రమ్=మంగళకరమైన కర్మఫలమును, పశ్యన్తఃశాస్త్రదృష్టితో) నిశ్చయించుచున్నవారై, సువర్విదఃస్వర్గమును పొందుట కిచ్ఛయించినవా రగుచు, తపఃకర్మాంగమైన అనశనాదిరూప తపస్సును, దీక్షామ్=మౌండ్యాది నియమ విశేషరూప దీక్షను, ఉపసేదుఃఅనుష్ఠించిరి. తతఃఆ యనుష్ఠానమువలన, (తేషామ్=ఆ మహాత్ములకు), క్షత్త్రియమ్=క్షతము (అనిష్టము) నుండి రక్షణము, బలమ్=శరీర సామర్థ్యము, ఓజఃచ=ధాతుపుష్టియు అయిన ఈ (సమ స్తము), జాతమ్=సంపన్నమైనది. తత్=ఆ ఫలమును సర్వమును, అస్మై=ఈ యజమానునికొఱకు, దేవాఃదేవతలు, అభిసంనమన్తు=అంతటను సంపాదింతురు గాక.

తాత్పర్యముఃపూర్వకాలమున కొందఱు మహాత్ములు మంగళకరమైన కర్మఫలమును శాస్త్రదృష్టితో నిశ్చయించి స్వర్గ కాములై కర్మాంగమైన అనశనాది రూప తపస్సును, మౌండ్యాది నియమ విశేషరూప దీక్షను అనుష్ఠించిరి. ఆ యనుష్ఠానమువలన ఆ మహాత్ములకు రక్షణము, ధాతుపుష్టి, శరీర సామర్థ్యము—ఈ సర్వము సంపన్న

మైనది. దేవత లీ యజమానునికొఱకు ఆ ఫలమును సర్వముమ సంపాదింతురు గాక. రాష్ట్రీభృదిష్టకోప ధానమునందు ఇది రెండవ ఱుక్కు.

7. అర్థము: పరమా-ఉత్తముఁడును, ధాతా-పోషకుఁడును, విధాతా-సృష్టయు, ఉత-మఱియు, సందృక్-మంచి అభిజ్ఞుఁడును, ప్రజాపతిః-ప్రజలకు పాలకుఁడును, పరమే-ఉత్కృష్టమైన సత్యలోకాదికమునం దున్నవాఁడును, విరాజా-బ్రహ్మాండరూప విరాణ్మూర్తితో కూడినవాఁడునగు దేవుఁడు, స్తోమాః-త్రివృదాది స్తోమములును, ఛన్దాంసి-గాయత్ర్యాది చ్ఛందస్సులుమ, నివిదః-'దేవేద్ధో మన్విద్ధ' ఇత్యాది నివిత్పదములుమ, మే=నాకొఱకు, "ఏతస్మై-ఈయజమానునికొఱకు, రాష్ట్రమ్-దేశాధిపత్యమును, అభిసంనమామ-అంతటను సంపాదించెదము", ఇతి-అని, ఆహుః-చెప్పుదురుగాక.

తాత్పర్యము: "ఈ యజమానునికొఱకు దేశాధిపత్యమును సంపాదించెదము," అని దేవాదులు నన్ను గురించి చెప్పుదురు గాక. 'పరమః' అని యుండుటకు ఱదులు 'పరమా' అని ఉపాత్తమైనది. ఛాందసము. ధాతా=పోషకః. 'ధాఞ్'-ధారణ పోషణయోః, 'ధాతా' అను పద మిచట పోషణార్థకము.) ఇది మూఁడవ ఱుక్కు.

8. అర్థము: హే మనుష్యాః-ఓ మనుష్యులారా!, సర్వే (యూయమ్)-మీ రందఱు, అభ్యావర్తధ్వమ్-అంతటను రండు. స్వాకమ్-వరస్పరము కలసికొని, ఉప-మా యజమానుని దగ్గఱకు, ఏత-రండు. అయమ్-ఈ యజమానుఁడు, వః=మీకు, శాస్తా-అనుశాసకుఁడు, అధిపతిః=అధికముగ పాలకుఁడును, అస్తు-అగుఁగాక. అస్య-ఈ యజమానునియొక్క, విజ్ఞానమను=చిత్తవృత్తి ననుసరించి, సంరభధ్వమ్-బాగుగ ప్రవర్తించుఁడు. ఇమమ్ అను-ఈ యజమాను ననుసరించి, వశ్చాత్-పిమ్మట, జీవాథ=జీవించుఁడు.

తాత్పర్యము: ఓ మనుష్యులారా! మీ రందఱు అంతటను రండు. పరస్పరము కలసికొని మా యజమానుని సమీపమునకు రండు. ఈ యజమానుఁడు మిమ్ము శాసించువాఁడును, అధికముగ పాలించువాఁడును అగుఁగాక. ఈ యజమాని చిత్తవృత్తి ననుసరించి బాగుగ ప్రవర్తించుఁడు. ఈ యజమాను ననుసరించి జీవించుఁడు. అనఁగా ఈ యజమానుఁడు సంవిజ్ఞానముచే నొసఁగిన జీవితమును గ్రహించుఁడు. ఇది నాల్గవ ఱుక్కు. ఇంతవఱకు నాలుగు రాష్ట్రీభృదిష్టకల యుపధానమునకు నాలుగు ఱుక్కులు చెప్పఁబడినవి.

9. అర్థము: ఏతాః రాష్ట్రీభృతః-ఈ రాష్ట్రీభృదిష్టకలను, ఉపదధాతి-ఉపధానము చేయవలెను, ఏషా చితిః వై=ఈ యుపధానముచే నిష్పన్నమైన చితియే, అగ్నేః-అగ్నిసంబంధమైన, రాష్ట్రీభృత్-రాష్ట్రీభృత్తు, (ఇతి-అని, ఉచ్యతే-చెప్పఁబడుచున్నది.) తయైవ-ఆ రాష్ట్రీభృచ్చితిచేతనే, అస్మిన్-ఈ యజమానునియందు, రాష్ట్రమ్=రాష్ట్రమును, దధాతి-స్థాపించుచున్నాఁడు. రాష్ట్రమ్-(ఆ) రాష్ట్రము, ఏవ-స్వాధీనమే, భవతి=అగుచున్నది. అస్మాత్=ఈ యజమానునినుండి, రాష్ట్రమ్-రాష్ట్రము న భ్రంశతే-భ్రష్టము కాదు.

తాత్పర్యము: రాష్ట్రీశబ్దోపేత మంత్రములచే ఉపధేయము లయిన యిష్టకలు రాష్ట్రీభృత్తు లనఁబడును. ఈ రాష్ట్రీభృదిష్టకలచే నిష్పన్నమైన చితి అగ్నికి సంబంధించిన రాష్ట్రీభృత్తని చెప్పఁబడును. ఈ రాష్ట్రీభృదిష్టకల నుపధానము చేయవలెను.

ఆ రాష్ట్రీభృత్తుచేతనే యీ యజమానునియందు రాష్ట్రము స్థాపించఁబడుచున్నది. ఆ రాష్ట్రము ఈ యజమానకు స్వాధీనమే యగును. ఇతనినుండి రాష్ట్రము భ్రష్టము కాదు. పూర్వోక్తములైన మంత్రములచే సాధ్యమైన యిష్టకోపధాన మిచట విహిత మైనది.

చతుర్థానువాకము సమాప్తము.

## అథ వఇ్చమకాణ్డే పఞ్చమ ప్రపాఠకే వఇ్చమోఽనువాకః।

మూలము: [1]యథా వై వ్రీతో జాతో మ్రియత ఏవం వా ఏష మ్రియతే యస్యాగ్నిరుఖ్య ఉద్యాయతి యన్నిర్మన్థ్యం కుర్యాద్వి చ్ఛిన్ద్యా ద్భ్రాతృవ్యమస్మై జనయేత్స ఏవ పునః పరీధ్యః స్యాదే వైనం యోనేర్జనయతి నాస్మై భ్రాతృవ్యం జనయతి [2]తమో వా ఏతం గృహ్ణాతి యస్యాగ్నిరుఖ్య ఉద్యాయతి మృత్యుస్తమః కృష్ణం వాసః కృష్ణా ధేనుర్దక్షిణా తమసా (౧) ఏవ తమో మృత్యుమవ హతే [3]హిరణ్యం దదాతి జ్యోతిర్వై హిరణ్యం జ్యోతిషైవ తమోఽవ హతేఽథో తేజో వై హిరణ్యం తేజ ఏవాత్మన్ధత్తే [4] సువర్న ఘర్మః స్వాహా సువర్భానుర్కః స్వాహా సువర్న శుక్రః స్వాహా సువర్న జ్యోతిః స్వాహా సువర్న సూర్యః స్వాహోరుర్కో వా ఏష యదగ్నిరసావాదిత్యః (౨) అశ్వమేధో యదేతా అహుతీర్జుహోత్యర్కాశ్వమేధయోరేవ జ్యోతీగ్ంషి సం దధాత్యేష హ వా అర్కాశ్వమేధీయస్యైతదగ్నౌ క్రియత [5]ఆపో వా ఇదమగ్రే సలిలమాసీత్స ఏతాం ప్రజాపతిః ప్రథమాం చితిమపశ్యత్తా ముపాధత్త తదియ మభవత్తం విశ్వకర్మాఽబ్రవీదుప త్వాఽయానీతి నేహ లోకోఽస్తీతి (౩) అబ్రవీత్స ఏతాం ద్వితీయాం చితిమపశ్యత్తా ముపాధత్త తదన్తరక్ష మభవ[7]త్స యజ్ఞః ప్రజాపతి మబ్రవీదుప త్వాఽయానీతి నేహ లోకోఽస్తీత్యబ్రవీత్స విశ్వ కర్మాణ మబ్రవీదుప త్వాఽయానీతి కేన నోపైష్యసీతి దిశ్యభి రిత్యబ్రవీత్తం దిశ్యభిరుపైత్తా ఉపాధత్త తా దిశః (౪) అభవ[8]న్స పరమేష్ఠీ ప్రజాపతి మబ్రవీదుప త్వాఽయానీతి నేహ

లోకోఽస్తిత్యబ్రవీత్స విశ్వకర్మాణం చ యజ్ఞం చాబ్రవీదుప వామాఽయానీతి నేహ లోకో ఽస్తిత్యబ్రూతాగ్ం స ఏతాం తృతీయాం చితిమపశ్యత్తా ముపాధత్త తదసావభవత్స ఆదిత్యః ప్రజాపతి మబ్రవీదుప త్వా (౫) ఆఽయానీతి నేహ లోకోఽస్తిత్యబ్రవీత్స విశ్వకర్మాణం చ యజ్ఞం చాబ్రవీదుప వామాఽయానీతి నేహ లోకోఽస్తిత్యబ్రూతాగ్ం స పరమేష్ఠిన మబ్రవీ దుప త్వాఽయానీతి కేన మాపైష్యసితి లోకంపృణయేత్యబ్రవీత్తం లోకంపృణయాపై త్తస్మాద యాతయామ్ని లోకంపృణాఽయాతయామా హ్యసౌ (౬) ఆదిత్య [10]స్తానృషయోఽబ్రువన్నుప వ ఆఽయామేతి కేన న ఉపైష్యథేతి భూమ్నేత్యబ్రువన్తాన్వాభ్యాం చితిభ్యాముపాయన్త్స పళ్చచితీకః సమపద్యత [11]య ఏవం విద్వానగ్నిం చినుతే భూయానేవ భవత్యభీమాంల్లోకా ఞ్జయతి విదురేనం దేవా అథో ఏతాసామేవ దేవతానాగ్ం సాయుజ్యం గచ్ఛతి (౭) ॥

(తమసాఽఽదిత్యోఽస్తితి దిశ ఆదిత్యః ప్రజాపతి మబ్రవీదుప త్వాఽసౌ పళ్చచత్వారిగ్ంశచ్చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పళ్చమాష్టకే సప్తమ ప్రపాఠకే పళ్చమోఽనువాకః ॥ ౫ ॥

## వేదార్థదీపిక

**అవతారిక:** చతుర్థానువాకమునందు మూఁడు ఆహుతులు, నాలుగు రాష్ట్రీకృదిష్టకం యుపహనము చెప్పఁబడినవి. ఈ పంచమానువాకమునందు పునఃపరీష్టనాదులు చెప్పఁబడుచున్నవి. పునఃపరీష్టనము=అగ్నివి ఎఱుఁగ సంతదమ ప్రజ్వలింపఁజేయుట.

1. **అర్థము:** యస్య=ఏ యజమానునియొక్క, ఉభ్యాః అగ్నిః=ఉభ్యాగ్ని, ఉద్వాయతి=శమించుచున్నాఁడో (చల్లారుచున్నాఁడో), యథా వై=ఏ విధముగనైతే, పుత్రః=కుమారుఁడు, జాతః=పుట్టినవాఁడై, మ్రియతే=చనిపోవుచున్నాఁడో, ఏవం వై=ఈ విధముగనే, ఏషః=ఈ యుభ్యాగ్ని, మ్రియతే=మరణించుచున్నాఁడు. నిర్మన్థ్యమ్=అరణి మథనమువలన పుట్టుకను, కుర్యాత్ యత్=చేయునెడల, విచ్ఛిన్ద్యాత్=పూర్వాగ్నిని విచ్ఛిన్నము చేసినవాఁ డగును. (సః చ=ఆ విచ్ఛిన్నమైన యగ్ని యు,) అస్మై=ఈ యజమానునికొఱకు, భ్రాతృవ్యమ్=శత్రువును, జనయేత్=పుట్టించును. (అతః=ఈ కారణమువలన, తత్పరిహారాయ=ఆ దోషము

పోవుటకై,) సః ఏవ=ఆ యగ్నియే, పునః=మఱల, పరిధ్యః=అంతటమువ్వలింపఁ జేయఁదగినవాఁడు. స్వాత్ యోనేః ఏవ=ఈ యుఖ్యాగ్నికి కారణమైన గార్హపత్యాగ్నిమండియే, ఏనమ్=ఈ యుఖ్యాగ్నిని, జ్ఞ యతి=పుట్టించవలెను. (తథా సతి=అట్లు కాఁగా, అయమ్=పునరుద్దీపింపఁజేయఁబడిన యీ యగ్ని,) అస్మై=ఈ యజమానునికొఱకు, భ్రాతృవ్యమ్=శత్రువును, న జనయతి=పుట్టించుట లేదు.

తాత్పర్యము: ఏ యజమానునియొక్క ఉఖ్యాగ్ని నశించి పోవునో, అతనికి పుత్రమరణమువలె అగ్ని నాశముచేత దుఃఖము సంభవించును. అందుకై ఆ యజమానునకు అరణి మథనము వలన మఱియొక యగ్నిని పుట్టించినచో అతఁడు పూర్వాగ్నిని విచ్ఛిన్నము చేసినవాఁ డగును. ఆ విచ్ఛిన్నాగ్ని యీ యజమానునకు వైరిని కల్పించును. అందువలన ఆ విషమ పరిస్థితి యేర్పడకుండుటకై యజమానుఁడు గార్హపత్యము నందలి యగ్నిని తీసికొనివచ్చి అంతటను కాష్ఠములనుంచి ఆ యగ్నిని జ్వలింపఁజేయవలెను. ఈ యగ్ని స్వకారణమైన గార్హపత్యాగ్నిమండి పుట్టుటచే యజమానునకు వైరిని పుట్టించఁడు. ఇచట అగ్నికి పునరిన్ధనము విధింపఁబడినది.

2. అర్థము: యస్య=ఏ యజమానునియొక్క, ఉఖ్యః అగ్నిః=ఉఖ్యాగ్ని, ఉద్యాయతి=నశించుచున్నాఁడో, ఏతమ్=ఈ యజమానుని, తమః వై=తమస్సే, గృహ్ణాతి=గ్రహించుచున్నది, తమః=తమస్సు, మృత్యుః=మృత్యు స్వరూపము. (తత్పరిహారాయ=ఆ దోషముయొక్క పరిహారమునకై,) కృష్ణమ్=నల్లని, వాసః=వస్త్రము, కృష్ణా=నల్లని, ధేనుః=ఆవు, దక్షిణా=దక్షిణగా, దాతవ్యా=ఈయఁదగినది. తమసైవ=తమోరూప దక్షిణచేతనే, మృత్యుం తమః=మృత్యురూప తమస్సును, (అయమ్=ఈ యజమానుఁడు,) అపహతే=నశింపఁజేయుచున్నాఁడు.

తాత్పర్యము: ఏ యజమానుని ఉఖ్యాగ్ని నశించునో, అతనిని తమస్సు ఆవరించును. ఆ తమస్సు మృత్యురూప మైనది. ఆ దోషము పోవుటకై యజమానుఁడు నల్లని వస్త్రమును, నల్లని ఆవును దక్షిణగా నీయవలెను. అప్పు డా యజమానుఁడు (దక్షిణ తమోరూపమగుటవలననే) తమోరూప దక్షిణచేతనే మృత్యురూప తమస్సును నశింపఁ జేయును. ఇచట ప్రాయశ్చిత్తరూప దక్షిణ విహిత మైనది.

3. అర్థము: హిరణ్యమ్=బంగారమును, దదాతి=దక్షిణగా నీయవలెను. హిరణ్యమ్=బంగారము, జ్యోతిర్వై=జ్యోతిస్స్వరూపమే, (తదా=అప్పుడు, సః=ఆ యజమానుఁడు,) జ్యోతిషైవ=జ్యోతిస్సుచేతనే, తమః=తమస్సును అపహతే=నశింపఁజేయుచున్నాఁడు. అపి చ=మఱియు, హిరణ్యమ్=బంగారము, తేజః వై=తేజోరూపమే, (అతః=ఈ కారణమువలన, అయమ్=ఈ యజమానుఁడు,) ఆత్మన్=తనయందు, తేజః ఏవ=తేజస్సునే. ధత్తే=ధరించుచున్నాఁడు.

తాత్పర్యము: ఉఖ్యాగ్ని తోల్పోయి. పునరింధనముచే ఉఖ్యాగ్ని సంపాదించుకొనిన యజమానుఁడు ప్రాయశ్చిత్తముగా బంగారమును దానము చేయవలెను. బంగారము జ్యోతిస్స్వరూపమే. అప్పు డా యజమానుఁడు జ్యోతిస్సు చేతనే తమస్సును నశింపఁజేయును. మఱియు హిరణ్యము తేజోరూపమే. కావున యజమానుఁడు తేజస్సునే తనయందు ధరించును. పూర్వోక్త విషయమునందే దానానంతర మిచట విహిత మైనది.

4. అర్థము: సువః న=స్వర్గస్థ దేవతలవలె, ఘర్మః=దీప్యమానాగ్ని, (వర్తతే=ఉండున్నాఁడు. తస్మై=ఆ యగ్ని కొఱకు,) స్వాహా=హుత మగుఁగాక. అర్కః=అర్చనీయుఁ డయిన యగ్ని, సువః న=స్వర్గస్థ దేవతలవంటి వాఁడు. (తస్మై=ఆ యగ్నికొఱకు,) స్వాహా=హుత మగుఁగాక. సువః న=స్వర్గస్థ దేవతలవలె, శుక్రః=అతినిర్మలుఁడు. (తస్మై=ఆ యగ్నికొఱకు,) స్వాహా=హుత మగుఁగాక. సువః న, జ్యోతిః=ప్రకాశ రూపుఁడు. తస్మై, స్వాహా. సువః న, సూర్యః=సూర్యవర్ణము కల ఆదిత్య రూపుఁడు. తస్మై స్వాహా.

తాత్పర్యము: ఈ యగ్ని స్వర్గస్థ దేవతలు దీపించుచున్న విధముగ దీవ్యమానుఁడు. అతనికొఱకు ఈ హవిస్సు హుత మగుఁగాక. ఈ యగ్ని స్వర్గస్థ దేవతలవలె అతినిర్మలుఁడు. అతని కీ హవిస్సు హుత మగుఁగాక. ఈ యగ్ని స్వర్గస్థ దేవతలవలె ప్రకాశరూపుఁడు. ఆ యగ్ని కీ హవిస్సు హుత మగుఁగాక. ఈ యగ్ని సూర్యవర్ణము కల ఆదిత్య రూపుఁడు. ఆ యగ్ని కొఱ కీ హవిస్సు హుతమగుఁగాక. పంచార్కాహుతులను విధించుటకు ముందు తత్సాధనము లయిన మంత్రము లిచట విహితము లయినవి. 'స్వాహా' శబ్దము అయిదు వర్యాయము లుపాత్తము లగుటచే ఇది పంచమంత్రాత్మకముగా వ్యక్త మగుచున్నది.

6. అర్థము: అగ్నిఃయత్=ఏ చీయమానాగ్ని కలఁడో, ఏషఃఈ క్రతుసాధనభూతాగ్ని, అర్కఃవై=అర్చనీయుఁడగుటచే అర్కశబ్దవాచ్యుఁడే, భవతి=అగుచున్నాఁడు. అసౌ ఆదిత్యఃఈ యాదిత్యుఁడు, అశ్వమేధఃక్రతుఫలరూపుఁ డగుటచే, అశ్వమేధ శబ్ద వాచ్యుఁడు, భవతి=అగుచున్నాఁడు. ఏతాఃఆహుతీఃఈ పంచార్కాహుతులను, జుహోతి యత్=హోమము చేయుచున్నచో, (అయమ్=ఈ యజమానుఁడు,) అర్కాశ్వమేధయోఃఅగ్న్యాదిత్యులయొక్క, జ్యోతీంష్యేవ=జ్యోతిస్సులనే, సందధాతి=బాగుగ సంపాదించువాఁడగుచున్నాఁడు. యస్య=ఏ యజమానునియొక్క, అగ్నౌ=అగ్నిచయనమునందు, ఏతత్=ఈ యాహుతి పంచకము, క్రియతే=చేయఁబడుచున్నదో, ఏషఃహ తు వై=ఈ యజమానుఁడే, అర్కాశ్వమేధీ=క్రతుసాధన, తత్ఫలములతో కూడినవాఁడు, భవతి=అగుచున్నాఁడు.

తాత్పర్యము: ఈ క్రతుసాధనభూత చీయమానాగ్ని పూజనీయుఁ డగుటచే అర్కుఁ డనఁబడుము. ఈ యాదిత్యుఁడు క్రతుఫలరూపుఁ డగుటచే అశ్వమేధ శబ్ద వాచ్యుఁ డగును. "సువర్న" ఇత్యాది మంత్ర పంచకముచే సాధ్యము లయిన పంచార్కాహుతులను హోమము చేసినచో, ఆ యజమానుఁడగ్న్యాదిత్యులయొక్క జ్యోతిస్సులనే సంపాదించును. ఏ యజమానునియొక్క అగ్నిచయనమునందు ఈ యాహుతిపంచకము హోమము చేయఁబడునో, ఆ యజమానుఁడే క్రతుసాధన, తత్ఫల సహితుఁ డగును. "సువర్న" ఇత్యాది మంత్రములచే సాధ్యమైన యాహుతిపంచక హోమ మిచట విహిత మైనది.

8. అర్థము: అగ్రే=సృష్టికి పూర్వము, అపఃవై=ఉదకములే, (ఆసన్=ఉన్నవి. తదా=అప్పుడు,) ఇదం సలిలమ్=ఈ ఉదకము, ఆసీత్=ఉండెను. సఃప్రజాపతిఃఆ ప్రజాపతి, ఏతాం ప్రథమాం చితిమ్=ఈ ప్రథమ చితిని, అపశ్యత్=చూచెను. తామ్=దానిని, ఉపాధత్త=ఉపధానము చేసెను. తత్=అప్పుడు, (సా=ఆ చితి,) ఇయమ్=ఈ భూమిగా, అభవత్=ఆయెను.

తాత్పర్యము: భూమ్యంతరిక్షాది రూప జగత్తుయొక్క సృష్టికి పూర్వము ఉదకములే యుండెను. ఆ యుదకములందు భూతాంతరము మిలిత మై లేదు. నిరంతరముగా సలిలమే యుండెను. అప్పుడు ప్రజాపతి తాను ఉండుట కాధార మేమి యుండఁగలదుఃఅని యాలోచించి యా ప్రథమ చితిని చూచి, దానిని ఉపధానము చేసెను. అప్పు డా చితి యా భూమిరూపముగా అయెను. అయిదు చితులలో మొదటి చితి యిచట ప్రశంసింపఁబడినది. ఆ భూమియందు ఈ ప్రజాపతి యుండెను.

7. అర్థము: తమ్=ఆ ప్రజాపతిని గూర్చి, విశ్వకర్మా=విశ్వకర్మ, అబ్రవీత్=పలికెను. 'త్వా ఉప=నీ సమీపమునకు, (అహమపి=నేను గూడ,) అయానీ=వచ్చెదను', ఇతి=అని. 'ఇహ=ఈ భూమియందు, లోకఃఅవకాశము, న=లేదు', ఇతి=అని, సఃఅ ప్రజాపతి, అబ్రవీత్=పలికెను. సఃఆ విశ్వకర్మ, ఏతాం ద్వితీయాం చితిమ్=ఈ రెండవ చితిని, అపశ్యత్=చూచెను. తామ్=ఆ రెండవ చితిని, ఉపాధత్త=ఉపధానము చేసెను. తత్=అప్పుడు, (సా=ఆ రెండవ చితి,) అన్తరిక్షమ్=అంతరిక్షముగా, అభవత్=ఆయెను.

తాత్పర్యము: భూమియందు ఉపవసించిన ప్రజాపతితో విశ్వకర్మయను మఱియొకఁడు, 'నేను కూడ నీ సమీపమున ఉపవసించెదను', అని పలికెను. 'నీ కీ భూమియందు అవకాశము లేదు' అని ప్రజాపతి విశ్వకర్మకు సమాధా

నము చెప్పెను. అప్పుడు విశ్వకర్మ తాను నివసించుటకై ఆధారమేదిః అని ఆలోచించి రెండవ చితిని చూచెను. అప్పు డా రెండవ చితి నుపధానము చేసెను. ఆ రెండవ చితి యంతరిక్షముగా ఆయెను. అచట ఈ విశ్వకర్మ యుండెను. ఇచట ద్వితీయ చితి ప్రశంస చేయఁబడినది.

8. అర్థము: సః యజ్ఞఃఆ యజ్ఞపురుషుఁడు, 'త్వా ఉప–నీ సమీపమునకు, అయాని=వచ్చెదను,' ఇతి–అని, ప్రజాపతిమ్–ప్రజాపతినిఁ గూర్చి, అబ్రవీత్–పలికెను, 'ఇహ–ఈ భూమియందు, లోకః న–అవకాశము లేదు', ఇతి–అని, అబ్రవీత్=ప్రజాపతి పలికెను. సః–ఆ యజ్ఞపురుషుఁడు, విశ్వకర్మాణమ్–విశ్వకర్మను గూర్చి, 'త్వా ఉప–నీ సమీపమునకు, అయాని–వచ్చెదను', ఇతి–అని, అబ్రవీత్=పలికెను. 'కేన–ఏ సాధనము చేత, మా–నన్ను, ఉపైష్యసి–పొందఁగలవుఃఇతి–అని. (విశ్వకర్మా–విశ్వకర్మ, అపృచ్ఛత్=అడిగెను.) 'దిశ్యాభిఃదిశ్యము లనెడి ఇష్టకలచేత', ఇతి–అని, సఃఆ యజ్ఞపురుషుఁడు, అబ్రవీత్–పలికెను. (తతఃఅనంతరము, సఃఆ యజ్ఞపురుషుఁడు,) దిశ్యాభిఃదిశ్యేష్టకలచేత, తమ్–ఆ విశ్వకర్మను. ఉపైత్–పొందెను. తాఃఆ దిశ్యేష్టకలను, ఉపాధత్త–ఉపధానము చేసెను. తాఃఆ దిశ్యేష్టకలు, దిశఃదిక్కులుగా, అభవన్=అయినవి.

తాత్పర్యము: యజ్ఞపురుషుఁడు ప్రజాపతి సమీపమున తనకు స్థానము కావలెనని కోరఁగా ప్రజాపతి నిరాకరించెను. పిమ్మట విశ్వకర్మను అడుగఁగా 'ఏ సాధనముచే నా దగ్గఱకు వచ్చెద"వని విశ్వకర్మ యజ్ఞపురుషుని ప్రశ్నించెను. యజ్ఞపురుషుఁడు దిశ్యేష్టకలచేత వచ్చెదనని చెప్పి దిశ్యేష్టకల నుపధానము చేసెను. అప్పు డా యజ్ఞపురుషుఁడు విశ్వకర్మ సమీపమును పొందెను. ఆ దిశ్యేష్టకలు దిక్కులుగా అయినవి. ఇచట దిశ్యేష్టకలు ప్రశంసింపఁబడినవి. "రాజ్ఞ్యసి ప్రాచీ దిక్" ఇత్యాది మంత్రములచే దిక్కులయందు ఉపధేయములైనవి. కావున ఆ యిష్టకలకు దిశ్యేష్టక అను పేరు వచ్చినది.

9. అర్థము: సః పరమేష్ఠి–ఆ పరమేష్ఠి, ప్రజాపతిమ్–ప్రజాపతిని గూర్చి, 'త్వా' ఉప=నీ సమీపమునకు, అయాని–వత్తును, ఇతి–అని, అబ్రవీత్–పలికెను. 'ఇహ=ఈ భూమియందు, లోకఃఅవకాశము, న–లేదు', ఇతి–అని, అబ్రవీత్–ప్రజాపతి పలికెను. సఃఆ పరమేష్ఠి, విశ్వకర్మాణం చ–విశ్వకర్మను గూర్చియు, యజ్ఞం చ–యజ్ఞపురుషుని గూర్చియు, 'వామ్ ఉప–మీ సమీపమునకు, అయాని=వచ్చెదను' ఇతి–అని, అబ్రవీత్–పలికెను. 'ఇహ–ఇచట, లోకఃఅవకాశము, న–లేదు,' ఇతి=అని, అబ్రూతామ్=ఆ యుభయులు చెప్పిరి. సఃఆ పరమేష్ఠి, వితాం తృతీయామ్–ఈ మూఁడవదైన, చితిమ్–చితిని, అవశ్యత్–చూచెను, తామ్–ఆ మూఁడవ చితిని, ఉపాధత్త=ఉపధానము చేసెను. తత్–అప్పుడు, సాఆ చితి, అసౌ–ఈ దివి, అభవత్–ఆయెను.

తాత్పర్యము: ప్రజాపతి, విశ్వకర్మ, పరమేష్ఠి, అను నీ మువ్వురు ఒక్కనియొక్క మూర్తిభేదములతో ఒప్పుచున్నవారే. వారిలో పరమేష్ఠి ప్రజాపతిదగ్గఱ తనకు చోటు నిమ్మని ప్రజాపతి నడుగఁగా, నతఁడు నిరాకరించెను. పిమ్మట ఆ పరమేష్ఠి విశ్వకర్మను, యజ్ఞపురుషునిఁ గూడ తన కవకాశము నిమ్మని యడిగెను. ఆ యుభయులు నిరాకరించిరి. అంతట పరమేష్ఠి మూఁడవ చితిని కనుఁగొని యా చితి నుపధానము చేసెను. ఆ మూఁడవ చితి దివిగా ఆయెను. అచట ఈ పరమేష్ఠి స్వయముగా నుండెను. ఇది తృతీయ చితి ప్రశంస.

10. అర్థము: సః ఆదిత్యఃఆ యాదిత్యుఁడు, ప్రజాపతిమ్–ప్రజాపతినిఁ గూర్చి, 'త్వా ఉప–నీ సమీపమునకు, అయాని–వచ్చెదను' ఇతి–అని, అబ్రవీత్=పలికెను. 'ఇహ–ఈ భూమియందు, లోకఃఅవకాశము, న–లేదు', ఇతి–అని, అబవీత్–ప్రజాపతి సమాధానముగా పలికెను. సఃఆ యాదిత్యుఁడు, విశ్వకర్మాణం చ–విశ్వకర్మను గూర్చియు, యజ్ఞం చ–యజ్ఞపురుషుని గూర్చియు, 'వామ్ ఉప–మీ సమీపమునకు, అయాని=వచ్చెదము', ఇతి–అని, సఃఅబ్రవీత్–ఆ యాదిత్యుఁడు పలికెను. 'ఇహ–ఇచట, లోకఃఅవకాశము, న–

లేదు', ఇతి, అబ్రూతామ్=విశ్వకర్మయు, యజ్ఞపురుషుఁడును సమాధానముగా పలికిరి. సః=ఆ యాదిత్యుఁడు, వరమేష్ఠినమ్=వరమేష్ఠిని, 'త్వా ఉప=నీ దగ్గఱకు, అయాని=వచ్చెదను', ఇతి=అని, అబ్రవీత్=పలికెను. 'కేన=ఏ సాధనముచేత, మా=నన్ను, ఉపైష్యసి=పొందఁగలవు:', ఇతి=అని, (అపృచ్ఛత్=ప్రశ్నించెను.) 'లోకంపృణయా=లోకంపృణ నామకేష్టకచేత', ఇతి=అని, అబ్రవీత్=పలికెను. (సః=ఆ యాదిత్యుఁడు,) తమ్=ఆ పరమేష్ఠిని, లోకంపృణయా=లోకంపృణేష్టకచేత, ఉపైత్=పొందెను. తస్మాత్=ఆ కారణమువలన, లోకంపృణా=లోకంపృణేష్టక, అయాతయామ్నీ=అగతసార (సారవిహీనము కానిది). అసౌ ఆదిత్యః=ఈ యాదిత్యుఁడు, అయాతయామా=సారహీనుఁడు కానివాఁడు.

తాత్పర్యము: ఆదిత్యుఁడు తనకు స్థానము నిమ్మని ప్రజాపతిని, విశ్వకర్మను, యజ్ఞపురుషుని అడుగఁగా ఆ ముప్పురును నిరాకరించిరి. పిమ్మట పరమేష్ఠి దగ్గఱకు వెళ్ళి తనకు స్థానము నిమ్మని యడుగఁగా, ఏ సాధనముచే నన్ను పొందెదవని పరమేష్ఠి ప్రశ్నించెను. లోకంపృణేష్టకతో పొందెదనని చెప్పి యాదిత్యుఁ డా లోకంపృణేష్టక నుపధానము చేసి దానిచే పరమేష్ఠి సమీపమును పొందెను. ఆ కారణమువలన లోకంపృణ అగతసార. ఈ సూర్యుఁడుకూడ మాటిమాటికి తిరుగుచున్నను జగదుపకారకమైన ప్రకాశరూప సారము క్షీణించదు కనుక అగత సారుఁడు. లోకంపృణ కూడ మాటిమాటికి ప్రయుజ్యమాన మైనను అగతసారము. ఏ యే చితియందు ఛిద్ర ముండునో అచ్చటచ్చట లోకంపృణ ప్రయోగింపబడుచున్నది.

11. అర్థము: ఋషయః=(కొందఱు) ఋషులు, తాన్=ఆ ప్రజాపతి విశ్వకర్మ యజ్ఞపురుష పరమేష్ఠ్యాదిత్యులను గూర్చి, 'వః ఉప=మీ సమీపమునకు, అయామ=వచ్చెదము', ఇతి=అని, అబ్రువన్=పలికిరి. 'కేన=ఏ సాధనము చేత, నః=మమ్ము, ఉపైష్యథ=పొందెదరు:' ఇతి=అని, (తే=ఆ ప్రజాపత్యాదులు, అపృచ్ఛన్=ప్రశ్నించిరి.) 'భూమ్నా=సాధన (ఉత్కృ) బాహుల్యముచేత', ఇతి=అని, అబ్రువన్=(ఆ ఋషులు) పలికిరి. తాన్=ఆ ప్రజాపత్యాదులను, ద్వాభ్యాం చితీభ్యామ్=రెండు చితులచేత, ఉపాయన్=పొందిరి. సః=ఆ యగ్ని, పఞ్చచితీకః=అయిదు చితులు కలవాఁడు, సమపద్యత=ఆయెను.

తాత్పర్యము: కొందఱు ఋషులు తమకు వారి సమీపమున నుండుట కపేక్ష మీయవలెనని ప్రజాపతి విశ్వకర్మ యజ్ఞపురుష పరమేష్ఠ్యాదిత్యుల నడిగిరి. 'ఏ సాధనముచే మమ్ము పొందెద'రని ఆ ప్రజాపత్యాదులు ప్రశ్నించిరి. సాధన బాహుళ్యముచే పొందెదమని యా ఋషులు చెప్పి రెండు చితులచే నా ప్రజాపత్యాదులను పొందిరి. ఈ విధముగ ఈ యగ్ని ప్రశస్తము లయిన అయిదు చితులచే పఞ్చచితీకుఁ డయ్యెను. ఇచట చతుర్థ పఞ్చమ చితులు ప్రశంసించఁబడినవి.

12. అర్థము: యః=ఏ యజమానుఁడు, ఏవమ్=ఈ పూర్వోక్తవిధముగ, విద్వాన్=తెలిసికొనినవాఁడై, అగ్నిం చినుతే=అగ్నిచయనము చేయునో, (సః=ఆ యజమానుఁడు,) భూయానేవ=భూయస్త్వము కలవాఁడే, భవతి=అగుచున్నాఁడు. ఇమాన్ లోకాన్=ఈ లోకములను, అభిజయతి=అంతటను జయించుచున్నాఁడు. దేవాః=దేవతలు, ఏనమ్=ఈ యజమానుని, విదుః=గుర్తించుచున్నారు. అథో=మఱియు, ఏతాసాం దేవతానామ్=ఈ దేవతలయొక్క, సాయుజ్యమ్=సహభావమును, గచ్ఛతి=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: ఈ పూర్వోక్తవిధముగ తెలిసికొని అగ్నిచయనము చేసిన యజమానుఁడు విద్యాది గుణసమృద్ధి (భూయస్త్వము) కలవాఁ డగును. లోకత్రయమును స్వాధీనము చేసికొనును (జయించును). ఇతనిని దేవతలు తెలిసికొందురు. అనఁగా కీర్తింతురు. మఱియు నీ యజమానుఁడు దేవతలయొక్క సహభావమును పొందును. ఏతద్వేదన పూర్వకమైన యనుష్ఠాన మిచట ప్రశంసించఁబడినది.

పంచమానువాకము సమాప్తము.

అథ పఞ్చమకాణ్డే సప్తమ ప్రపాఠకే షష్ఠోఽనువాకః।

మూలము: [1]వయో వా అగ్ని ర్యదగ్నిచి త్పక్షిణోఽశ్నీయా త్తమేవాగ్ని మద్యాదార్తి మార్చ్ఛత్పంవ
త్సరం వ్రతం చరేత్పంవత్సరగ్ం హి వ్రతం నాతి [2]వశుర్వా ఏష యదగ్నిర్హినస్తి ఖలు వై
తం వశుర్య ఏనం పురస్తా త్పర్యత్యళ్ళ ముపచరతి తస్మాత్పశ్చాత్పర్యఞ్జుపచర్య ఆత్మనో
ఽహిగ్ంసాయై [3]తేజోఽసి తేజో మే యచ్ఛ పృథివీం యచ్ఛ (౧) పృథివ్యై మా పాహి
జ్యోతిరసి జ్యోతిర్మే యచ్ఛాన్తరిక్షం యచ్ఛాన్తరిక్షాన్మా పాహి సువరసి సువర్మే యచ్ఛ
దివం యచ్ఛ దివో మా పాహి[4]త్యాహైతాభిర్వా ఇమే లోకా విధృతా యదేతా ఉపదధాత్యేషాం
లోకానాం విధృత్యై [5]స్వయమాతృణ్ణా ఉపధాయ హిరణ్యేష్టకా ఉపదధాతీమే వై లోకాః
స్వయమాతృణ్ణా జ్యోతిర్హిరణ్యం యత్స్వయమాతృణ్ణా ఉపధాయ (౨) హిరణ్యేష్టకా ఉపదధా
తీమా నేవైతాభి ర్లోకాఞ్జ్యోతిష్మతః కురుతేఽథో ఏతాభిరేవాస్మా ఇమే లోకాః ప్ర ఖ్యాన్తి
[6]యా స్తే అగ్నే సూర్యే రుచ ఉద్యతో దివమాతన్వన్తి రశ్మిభిః। తాభిః సర్వాభీ రుచే జనాయ
నస్కృధి। [7]యా వో దేవాః సూర్యే రుచో గోష్వశ్వేషు యా రుచః। ఇన్ద్రాగ్నీ తాభిః
సర్వాభీ రుచం నో ధత్త బృహస్పతే। [8]రుచం నో ధేహి (౩) బ్రాహ్మణేషు రుచగ్ం రాజసు
నస్కృధి। రుచం విశ్యేషు శూద్రేషు మయి ధేహి రుచా రుచమ్। [9]ద్వేధా వా అగ్నిం
చిక్యానస్య యశ ఇన్ద్రియం గచ్ఛత్యగ్నిం వా చితమ్మిజానం వా యదేతా అహుతీ ర్జుహోత్యా

త్మన్నేవ యశ ఇన్ద్రియం ధత్త [10] ఈశ్వరో వా ఏష ఆర్తి మార్తోర్యోఽగ్నిం చిన్వన్నధి క్రామతి తత్త్వా యామి బ్రహ్మణా వన్దమాన ఇతి వారుణ్యర్చా (౪) జుహుయాచ్ఛన్తి రేవై షోఽగ్నేర్గుప్తి రాత్మనో [11] హవిష్కృతో వా ఏష యోఽగ్నిం చినుతే యథా వై హవిః స్కన్దత్యేవం వా ఏష స్కన్దతి యోఽగ్నిం చిత్వా స్త్రియ ముపైతి మైత్రావరుణ్యాఽఽమిక్షయా యజేత మైత్రావరుణతా మేవోపైత్యాత్మనోఽస్కన్దాయ [12] యో వా అగ్నిమృతుస్థాం వేదర్తు ర్ఋతురస్మై కల్పమాన ఏతి ప్రత్యేవ తిష్ఠతి సంవత్సరో వా అగ్నిః (౫) ఋతుస్థాస్తస్య వసన్తః శిరో గ్రీష్మో దక్షిణః పక్షో వర్షాః పుచ్ఛగ్ం శరదుత్తరః పక్షో హేమన్తో మధ్యం పూర్వపక్షా శ్చితయోఽపరపక్షాః పురీష మహోరాత్రాదీష్టకా ఏష వా అగ్నిర్ఋతుస్థా య ఏవం వేదర్తుర్ఋతురస్మై కల్పమాన ఏతి ప్రత్యేవ తిష్ఠతి [13] ప్రజాపతిర్వా ఏతం జ్యైష్ఠ్యకామో న్యధత్త తతో వై స జ్యైష్ఠ్య మగచ్ఛద్య ఏవం విద్వానగ్నిం చినుతే జ్యైష్ఠ్యమేవ గచ్ఛతి (౬) ॥

(పృథివీం యచ్చ యత్పాయమాతృణ్ణా ఉపధాయ ధేహ్యృచాఽగ్నిశ్చినుతే త్రీణి చ ॥)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే సప్తమ ప్రపాఠకే షష్ఠోఽనువాకః ॥ ౬ ॥

## వేదార్థదీపిక

**అవతారిక:** పంచమానువాకమువందు పునఃపరిన్యాసాదిక నభిహిత మైనది. వ్రతచరణాదిక మీ షష్ఠానువాకమునందు చెప్పఁబడు చున్నది.

1. **అర్థము:** అగ్నిః-అగ్ని, వయః వై-పక్షిస్వరూపుఁడే. అగ్నిచిత్-అగ్ని చయనకర్త, పక్షిణః-పక్షులను, అశ్నీయాత్ యత్-భక్షించుచో, తమ్ అగ్నిమేవ-ఆ యగ్నినే, అద్యాత్-భక్షించువాఁడగును. ఆర్తిమ్-మరణమును,

ఆర్ఛేత్–పొందును. సంవత్సరమ్–సంవత్సర కాలము, వ్రతమ్=వ్రతమును, చరేత్–ఆచరించవలెను. వ్రతమ్–వ్రతమును, సంవత్సరమతి–సంవత్సరకాలము నతిక్రమించి, న చరేత్ హి=ఆచరించకూడదు కదా!

తాత్పర్యము: అగ్నిచయనకర్త చయనానంతరము వత్స్యనశనరూప సంవత్సర వ్రతము నాచరించవలెను. "వయసాం వా ఏష వ్రతిమయా చీయతే"–'ఈ యగ్ని వక్షులయొక్క ఆకారముచేతనే చయనము చేయఁబడు చున్నాఁడు' అను శ్రుతి ననుసరించి అగ్నిచయన కర్మయందు అగ్ని వక్ష్యాకారముగా చయనము చేయఁ బడుచున్నాఁడు. కావున అగ్ని వక్షిస్వరూపుఁడే. అగ్నిచయనకర్త వక్షిని భక్షించినచో అగ్నినే భక్షించినవాఁ డగును. అప్పు డా యగ్నిచిత్తు మరఱించును. కావున ఆ దోషము లేకుండుటకై, అగ్నిచిత్తు సంవత్సర కాలము వక్షిభక్షణ నిషేధరూప వ్రతము నాచరించవలెను. సంవత్సరకాల మతిక్రమించి యెచ్చటను వ్రత మాచరింపఁబడుట లేదు కదా! ఇచట వత్స్యనశనరూప సంవత్సర వ్రతము విహిత మైనది.

2. అర్థము: అగ్నిః యత్–ఏ యగ్ని కలఁడో, ఏషః–ఈ యగ్ని, వశుర్వై–వశు స్వరూపుఁడే. యః–ఏ యజమానుఁడు, ఏనమ్–ఈ యగ్నిని, పురస్తాత్–పురోభాగమున వ్రత్యఞ్చమ్–వశ్చిమముగ, ఉపచరతి–ఆరోహించు చున్నాఁడో, తమ్=ఆ యజమానుని, వశుః–వశురూపాగ్ని హినస్తి ఖలు వై =తప్పక హింసించుచున్నాఁడు కదా! తస్మాత్–ఆ కారణమువలన, పశ్చాత్–వశ్చిమమున, ప్రౌక్–ప్రాగ్దిక్కుగా, ఆత్మనః–తనకు, అహింసాయై–హింస లేకుండుటకై, ఉపచర్యః–ఆరోహించఁదగినవాఁడు.

తాత్పర్యము: అగ్ని వశుస్వరూపుఁడు కావున ప్రాఙ్ముఖముగా చితి నారోహించిన యజమానుని వశురూపాగ్ని హింసించును. ఎదురుగా వెళ్లిన పురుషుని వశువు కొమ్ములతో హింసించును కదా! కావున తనకు హింస కలుగకుండుటకై యజమానుఁడు చితిని వశ్చిమదిక్కునందు ప్రాఙ్ముఖుడుగా ఆరోహణము చేయవలెను. ఇచట చిత్యారోహణమునకు వశ్చిమదిఙ్ముఖము విహిత మైనది.

3. అర్థము: (హే ప్రథమ హిరణ్యేష్టకే!–ప్రథమ చితియందు ఉపధేయమైన ఓ హిరణ్యేష్టకా! త్వమ్–నీవు,) తేజః=తేజస్స్వరూపము, అసి–అగుచున్నావు. మే–నాకొఱకు, తేజః–తేజస్సును, యచ్ఛ–ఇమ్ము. పృథివీమ్–పృథివిని, యచ్ఛ–ఇమ్ము. (పృథివిని నాకు ఉపకారిణిగాఁ జేయుము.) పృథివ్యై–పృథివినుండి, మా–నన్ను, పాహి–రక్షింపుము. (హే తృతీయ హిరణ్యేష్టకే!–తృతీయ చితియందు ఉపధేయమైన ఓ హిరణ్యేష్టకా! త్వమ్=నీవు,) జ్యోతిః–జ్యోతిస్స్వరూపము, అసి–అగుచున్నావు. మే–నాకొఱకు, జ్యోతిః–జ్యోతిస్సును, యచ్ఛ–ఇమ్ము. అన్తరిక్షమ్–అంతరిక్షమును, యచ్ఛ–ఇమ్ము. అన్తరిక్షాత్–అంతరిక్షమునుండి, మా–నన్ను, పాహి–రక్షించుము. (హే వఞ్చమ హిరణ్యేష్టకే!–వంచమ చితియందు ఉపధేయమైన ఓ హిరణ్యేష్టకా!, త్వమ్–నీవు.) సువః–స్వర్గసుఖ స్వరూపము, అసి=అగుచున్నావు. మే–నాకొఱకు, సువః–స్వర్గసుఖమును, యచ్ఛ–ఇమ్ము. దివమ్–దివిని, యచ్ఛ–ఇమ్ము. దివః–ద్యులోకమునుండి, మా–నన్ను, పాహి–రక్షించుము.

తాత్పర్యము: ప్రథమ తృతీయ వంచమ చితులయందు ఉపధేయము లయిన హిరణ్యేష్టక లిచట సంబోధించఁబడుచున్నవి. ప్రథమ చితియం దుపధేయమైన ఓ హిరణ్యేష్టకా!, నీవు తేజస్స్వరూప మగుచున్నావు. కావున నాకు తేజస్సు నొసఁగుము. పృథివి నొసఁగుము. అనఁగా పృథివిని నాకు ఉపకారిణిగాఁజేయుము. పృథివినుండి ఏ యువద్రవము జరుగకుండునట్లు నన్ను కాపాడుము. తృతీయ చితియందు ఉపధేయమైన ఓ హిరణ్యేష్టకా! నీవు జ్యోతిస్స్వరూప మగుచున్నావు. నాకు జ్యోతిస్సు నొసఁగుము. అన్తరిక్షము నిమ్ము. అంతరిక్షమును నా కుపకారియగునట్లుగాఁ జేయుమని భావము. అంతరిక్షముండి ఉపద్రవము కలుగ కుండునట్లు నన్ను రక్షించుము. వంచమ చితియం దుపధేయమైన ఓ హిరణ్యేష్టకా! నీవు స్వర్గసుఖ స్వరూప మగుచున్నావు. నాకు స్వర్గసుఖము నిమ్ము. ద్యులోకము నిమ్ము. ద్యులోకమునుండి ఉపద్రవము

కలుగకుండునట్లు నన్నుఁ గాపాడుము. హిరణ్యేష్టకోపధానమును విధించుటకు ముందు తత్సాధనము లయిన మంత్రము లిచట ప్రతిపాదితము లయినవి.

4. అర్థము: ఇతి=ఈ పూర్వోక్తము లయిన మంత్రములను, ఆహ=ఉపధాన కాలమునందు పఠించవలెను. ఏతాభిః వై=ఈ యిష్టకలచేతనే, ఇమే లోకాః=ఈ లోకములు, విధృతాః=విశేషముగ ధరింపఁబడినవి. ఏతాః=ఈ యిష్టకలను, ఉపదధాతి యత్=ఉపధానము చేయుచున్నచో, (ఏతత్=ఈ యుపధానము,) లోకానామ్=లోకములయొక్క, విధృత్యై=విశేష ధారణముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: "తేజోఽసి తేజో మే యచ్ఛ", "జ్యోతిరసి జ్యోతిర్మే యచ్ఛ", "సువరసి సువర్మే యచ్ఛ" అనెడి ఈ పూర్వోక్త మంత్రములను హిరణ్యేష్టకల నుపధానము చేయుకాలమునందు పఠించవలెను. ఈ హిరణ్యేష్టకల చేతనే యీ పృథివ్యంతరిక్ష ద్యులోకములు ధరింపఁబడియున్నవి. ఈ హిరణ్యేష్టకల నుపధానముచేయ వలెను. ఈ యుపధానమువలన ఈ మూఁడు లోకముల ధారణము కలుగును. పూర్వోక్త మంత్రములచే సౌధ్య మయిన యుపధాన మిచట విహిత మైనది.

5. అర్థము: స్వయమాతృణ్ణాః=స్వయమాతృణ్ణేష్టకలను, ఉపధాయ=ఉపధానము చేసి, హిరణ్యేష్టకాః=హిరణ్యేష్టకలను, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. ఇమే లోకాః=ఈ పృథివ్యంతరిక్ష ద్యులోకములు, స్వయమాతృణ్ణాః వై=స్వయమాతృణ్ణా స్వరూపములే. జ్యోతిః=జ్యోతిస్సు, హిరణ్యమ్=హిరణ్య స్వరూపము. స్వయమాతృణ్ణాః = స్వయమాతృణ్ణేష్టకలను, ఉపధాయ=ఉపధానము చేసి, హిరణ్యేష్టకాః=హిరణ్యేష్టకలను, ఉపదధాతి యత్=ఉపధానము చేయుచున్నచో, (అయమ్=ఈ యజమానుఁడు,) ఇమాన్=ఈ లోకములను, ఏతాభిః=ఈ యిష్టకలచే, జ్యోతిష్మతః=జ్యోతిస్సు కలవానినిగా, కరోతి=చేయువాఁ డగుచున్నాఁడు. అథో=మఱియు, ఏతాభిః ఏవ=ఈ యిష్టకలచేతనే, అస్మై=ఈ యజమానునికొఱకు, ఇమే లోకాః=ఈ లోకములు, ప్రభాన్తి=ఎక్కువగా భాసించుచున్నవి.

తాత్పర్యము: స్వయమాతృణ్ణేష్టకల నుపధానము చేసి పిమ్మట హిరణ్యేష్టకల నుపధానము చేయవలెను. ఈ లోకములు స్వయమాతృణ్ణ స్వరూపములు. హిరణ్యము జ్యోతిరూపము. స్వయమాతృణ్ణేష్టకల నుపధానము చేసి పిమ్మట హిరణ్యేష్టకల నుపధానము చేసినచో, ఈ యుపధానము చేసిన యజమానుఁడీ లోకములను జ్యోతిష్మంతము లనుగాఁ జేసినవాఁ డగును. మఱియు ఈ లోకములు ఈ యిష్టకలచేతనే యీ యజమానునికొఱకు, భాసించును. తత్తచ్చితిగత స్వయమాతృణ్ణేష్టకల యుపధానానంతరము హిరణ్యేష్టకల నుపధానము చేయవలెనని కాలవిశేష మిచట విహిత మైనది.

6. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ!, సూర్యే=సూర్యమండలమునందు, (స్థితస్య=ఉన్నటువంటి,) తే=నీయొక్క, ఉద్యతః=ఉదయించుచున్న, యాః రుచః=ఏ దీప్తులు, దివమ్=ద్యులోకమును, ఆతన్వన్తి=అంతటను వ్యాపించుచున్నవో, తాభిః=ఆ, సర్వాభిః రశ్మిభిః=సమస్త కిరణములచేత, నః జనాయ=మాయొక్క జనముకొఱకు, రుచే=దీప్తిని, (ద్వితీయార్థే చతుర్థీ.) కృధి=చేయుము.

తాత్పర్యము: ఓ యగ్నీ! సూర్యమండలమునందు ఉదయించి ద్యులోకమునం దంతటను వ్యాపించుచున్న నీయొక్క సర్వ దీప్తులచేత మా జనులకొఱకు కాంతినిఁ జేయుము. రుగాఖ్యము లయిన మూఁడు ఆహుతుల హోమమును విధించుటకు ముందు తత్సాధనము లయిన మూఁడు ఋక్కులలో ఇచట ప్రథమ ఋక్కు ప్రతిపాదిత మైనది.

7. అర్థము: హే దేవాః!=ఓ దేవతలారా!, వః=యుష్మత్సంబంధములైన, యాః రుచః=ఏ దీప్తులు, సూర్యే=సూర్యమండలమునందు, వర్తన్తే=ఉంటున్నవో, తథా=ఆ విధముగ,) గోషు=గోవులయందు, అశ్వేషు=అశ్వ

ములయందు, యాః రుచః=ఏ దీప్తులు, (వర్తన్తే=ఉంటున్నవో,) హే ఇన్ద్రాగ్నీ!=ఓ యింద్రాగ్నులారా!, హే బృహస్పతే!=ఓ బృహస్పతీ!, తాభిః సర్వాభిః=ఆ సర్వ దీప్తులచేత, నః=మాకొఱకు, రుచమ్=కాంతిని ధత్త=సంపాదించుఁడు (చేయుఁడు).

తాత్పర్యము: ఓ దేవతలారా! సూర్యమండలమునందు, గోవులయందు, అశ్వములందును యుష్మత్సంబంధము లయిన దీప్తులేవి కలవో, ఓ యింద్రాగ్ని బృహస్పతులారా! ఆ సర్వదీప్తులచేతను మాకొఱకు దీప్తిని కలుగఁ జేయుఁడు. ఇది ద్వితీయ ఋక్కు.

8. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ!, నః=మాయొక్క, బ్రాహ్మణేషు=బ్రాహ్మణులయందు, రుచమ్=ప్రకాశమును ధేహి=ఉంచుము. నః=మాయొక్క, రాజసు=క్షత్త్రియులయందు, రుచమ్=ప్రకాశమును, కృధి=చేయుము. (తథా=ఆ విధముగ, విశ్యేషు=వైశ్యులయందు, శూద్రేషు=శూద్రులయందు, రుచమ్=ప్రకాశమును, కృధి=చేయుము. మయి=నాయందు, రుచా=(నీ) దీప్తిచే, రుచమ్=ప్రకాశమును, ధేహి=ఉంచుము (చేయుము).

తాత్పర్యము: ఓ యగ్నీ! మా బ్రాహ్మణులయందు, క్షత్త్రియులయందు, వైశ్యులయందు, శూద్రులయందును, ప్రకాశము కలుగఁజేయుము. నీ దీప్తిచేత నాయందు ప్రకాశమును చేయుము. ఇది తృతీయఋక్కు.

9. అర్థము: అగ్నిం చిక్యానస్య=అగ్నిని చయనముచేయుచున్న యజమానునియొక్క, యశః=కీర్తి, ఇన్ద్రియమ్=సామర్థ్యము కాని, చితమ్ అగ్నిం వా=అప్పుడు చితమైన అగ్నిని కాని, ఈజానం వా=పూర్వము చితమైన యగ్నియందు యాగము చేసిన యజ్ఞకర్తను కాని, ద్వేధా వా=రెండు విధములుగా కాని, గచ్ఛతి=పొందుచున్నది. ఏతాః ఆహుతీః=ఈ యాహుతులను, జుహోతి యత్=హోమము చేయుచున్నచో, యశః=కీర్తిని ఇన్ద్రియమ్=సామర్థ్యమును, ధత్తే=ధరించుచున్నాఁడు.

తాత్పర్యము: అగ్నిచయనము చేసిన యజమానునియొక్క కీర్తికాని, సామర్థ్యము కాని, అప్పుడు చితమైన యగ్నిని కాని, పూర్వము చితమైన యగ్నియందు యాగము చేసిన యజమానుని కాని, రెండు విధములుగా కాని పొందుచున్నది. ఈ యజమానునినుండి కీర్తి సామర్థ్యములు తొలఁగిపోవును. ఆ దోషము పోవుటకై రుగాఖ్యము లయిన యీ యాహుతులను హోమము చేయవలెను. ఈ హోమముచే యజమానుఁడు కీర్తిని, సామర్థ్యమును తనయందే స్థాపించుకొనును. పూర్వోక్త మంత్రములచే సాధ్య మయిన హోమమిచట విహితమైనది.

10. అర్థము యః=ఏ యజమానుఁడు, అగ్నిమ్=అగ్నిని, చిక్యన్=చయనము చేయుచు, అగ్నిమ్=అగ్నిని, అధిక్రామతి=అధిరోహించి పాదముచే నాక్రమించుచున్నాఁడో, ఏషః=ఈ యజమానుఁడు, ఆర్తిమ్=వినాశమును, ఆతోః=పొందుటకు, ఈశ్వరః వై=సమర్థుఁడే. (అతః=ఇందుఁజేసి,) "తత్త్వా యామి బ్రహ్మణా వన్దమానః" ఇతి="తత్త్వా యామి బ్రహ్మణా వన్దమానః" అనెడి, వారుణ్యా ఋచా=వరుణ దేవతాకమైన ఋక్కుచేత, జుహుయాత్=హోమము చేయవలెను. ఏషా=ఈ ఆహుతి, అగ్నేః=అగ్నికి, శాన్తిః ఏవ=శమన హేతువే. ఆత్మనః=తనకు, గుప్తిః=రక్షణ హేతువు.

తాత్పర్యము: అగ్నిచయనము చేయుచు అగ్నిచితి నధిరోహించి పాదముచే నాక్రమించిన యజమానుఁడు వినాశమునే పొందును. తద్దోష పరిహారమునకై "తత్త్వా యామి బ్రహ్మణా వన్దమానః" అనెడి వరుణ దేవతాకమైన ఋక్కుచేత హోమము చేయవలయును. ఈ యాహుతి అగ్నికి శమన హేతువు, తనకు రక్షణ హేతువు నగును. "తత్త్వా యామి బ్రహ్మణా వన్దమానః ఇతి శాలాముఖీయే హుత్వా" అను కల్పసూత్రముచే చెప్పఁబడిన హోమ మిచ్చట విహిత మైనది. ఆతోః=ఇది ఛాందసము. 'ఆప్తుమ్' అని యర్థము.

11. అర్థము: యః=ఏ యజమానుఁడు, అగ్నిం చినుతే=అగ్నిచయనము చేయుచున్నాఁడో, ఏషః=ఈ యజమానుఁడు, హవిష్కృతః వై=హవిస్స్వరూపుఁడే. యః=ఏ యజమానుఁడు, అగ్నిం చిత్వా=అగ్నిచయనము చేసి, స్త్రియమ్=స్త్రీని, ఉపైతి=పొందుచున్నాఁడో, యథా వై=ఏ విధముగనైతే, హవిః=హవిస్సు, స్కన్దతి=జాఱుచున్నదో, ఏవం వై=ఈ విధముగానే, ఏషః=ఈ యజమానుఁడు, స్కన్దతి=నశించుచున్నాడు. (అతః=ఈ కారణమువలన,) మైత్రావరుణ్యా=మిత్రావరుణ దేవతాకమైన, ఆమిక్షయా=ఆమిక్షచేత, యజేత=యాగము చేయవలెను. (అయమ్=ఈ యాగము చేసిన యజమానుఁడు,) మైత్రావరుణతామేవ=మిత్రావరుణ దేవతల సంబంధమునే, ఉపైతి=పొందుచున్నాఁడు. (అయమ్=ఈ యాగము,) ఆత్మనః=తనకు, అస్కన్దాయ=నాశములేకుండుటకై, భవతి=అగుచున్నది.

తాత్పర్యము: అగ్నిచయనము చేసిన అగ్నిచిత్తు హవిస్స్వరూపుఁడు. అగ్నిచయనము చేసి స్త్రీని పొందిన యజమానుఁడు హవిస్సు నశించిన విధముగనే నశించును. ఈ దోషము లేకుండుటకై మైత్రావరుణ దేవతాకమయిన ఆమిక్షచే యాగము చేయవలెను. అప్పు డా యజమానుఁడు మిత్ర వరుణ దేవతల సంబంధమును పొందును. ఈ యాగము వలన తనకు నాశము లేదు. అగ్నిచయనానంతరము చేయవలసిన మిత్ర వరుణ దేవతాకమైన యాగ మిచట విహిత మైనది. ఆమిక్ష=పాలవిఱుగుడు.

12. అర్థము: యః=ఏ యజమానుఁడు, అగ్నిమ్=అగ్నిని, ఋతుస్థాం వై=ఋతువులందుండునట్టి సంవత్సరరూపముగానే, వేద=మనస్సుచే భావనచేయునో, అస్మై=ఈ యజమానునికొఱకు, ఋతుః ఋతుః=ఆ యా ఋతువు, కల్పమానః=స్వ స్వోచిత భాగప్రదాన సమర్థ మగుచు, ఏతి=ఈ యజమానుని, పొందుచున్నది. (అయమ్=ఈ యజమానుఁడు,) ప్రతిష్ఠత్యేవ=నిశ్చయముగ ప్రతిష్ఠావంతుఁ డగుచున్నాఁడు ఆగ్నిః=అగ్ని, ఋతుస్థాః=ఋతువులందుండునట్టి, సంవత్సరః వై=సంవత్సర స్వరూపుఁడే. తస్య=సంవత్సరాత్మకముగ భావితమైన అగ్నికి, వసన్తః=వసంత ర్తువు, శిరః=శిరస్సు. గ్రీష్మః=గ్రీష్మర్తువు, దక్షిణః పక్షః=దక్షిణపు ఱెక్క. వర్షాః=వర్షర్తువు, పుచ్ఛమ్=పుచ్ఛము. శరత్=శరదృతువు, ఉత్తరః పక్షః=ఉత్తరపు ఱెక్క. హేమన్తః=హేమంత ర్తువు, మధ్యమ్=శరీర మధ్యభాగము. చితయః=(అగ్నియొక్క) చితులు, పూర్వపక్షాః=పూర్వ పక్షములు. పురీషమ్=చితులపైనున్న మృత్తు, అపరపక్షాః=అపర పక్షములు. ఇష్టకాః=ఉపధానము చేయఁబడిన యిష్టకలు, అహోరాత్రాణి=అహోరాత్రములు. ఏషః=ఈ యగ్ని, ఋతుస్థాః వై=ఋతువులందుండునట్టి సంవత్సర స్వరూపుఁడే. యః=ఏ యజమానుఁడు, ఏవమ్=ఈ విధముగ, వేద=భావన చేయునో, ఋతుః ఋతుః=ఆ యా ఋతువు, అస్మై=ఈ యజమానునికొఱకు, కల్పమానః=స్వస్వోచితభోగ ప్రదాన సమర్థ మగుచు, ఏతి=ఈ యజమానుని పొందుచున్నది. ప్రతిష్ఠత్యేవ=యజమానుఁడు నిశ్చయముగ ప్రతిష్ఠావంతుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: అగ్నిని ఋతువులందున్నట్టి సంవత్సరరూపముగాఁ భావన చేయు యజమానునికొఱకు ఆ యా ఋతువులు తమకు తగిన భోగ పదార్థముల నొసఁగుటకు సమర్థములగుచు ఈ యజమానుని పొందును. అగ్ని సంవత్సర స్వరూపుఁడే. ఇది భావనా ప్రకారము. అట్టి యగ్నికి వసంతర్తువు శిరస్సు. గ్రీష్మ ఋతువు దక్షిణపు ఱెక్క. వర్షర్తువు పుచ్ఛము. శరదృతువు ఉత్తర పక్షము. హేమంత ఋతువు శరీర మధ్యభాగము. అగ్నియొక్క చితులు పూర్వపక్షములు. పురీషము (మృత్తు) ఉత్తర పక్షములు. ఇష్టక లహోరాత్రములు. ఈ యగ్ని ఋతుస్థ సంవత్సర స్వరూపుఁడే. ఈ విధముగ అగ్ని ఋతుస్థ సంవత్సర స్వరూపుఁడే యని భావన చేసిన యజమానునికొఱకు ప్రతి ఋతువు స్వస్వోచిత భోగ పదార్థముల నిచ్చుటకు సమర్థ మగుచు ఈ యజమానుని పొందును. ఆ యాఋతువులు ఈ యజమానుని నిమిత్తము తమ తమ ధర్మములను నిర్వర్తించునని భావము. ఈ యజమానుఁడు ప్రతిష్ఠావంతుఁ డగును. "య ఏవం వేద" ఇత్యాదికము పూర్వోక్త ఫలోపసంహారము. ఈ చయనకర్మయందు అగ్ని పక్ష్యాకారముగ చీయమానమగును. కావున, సంవత్సరరూప కల్పన చేయఁబడిన యా పక్ష్యాకారాగ్నికి, వసంతాది ఋతువులు శిరః పక్ష పుచ్ఛాద్యాత్మకములుగా వర్ణింపఁబడినవి. సంవత్సర రూప కల్పన ఇచట ప్రశంసింపఁబడినది.

13. అర్థము: ప్రజాపతిః వై=ప్రజాపతియే, జ్యైష్ఠ్యకామః=ఆధిక్యమును కోరువాఁడై, ఏతమ్=ఈ యగ్నిని, న్యధత్త=చయనము చేసెను. తతః వై=ఆచయనమువలననే, సః=ఆ ప్రజాపతి, జ్యైష్ఠ్యమ్=వయో గుణములచే నాధిక్యమును, అగచ్ఛత్=పొందెను. యః=ఏ యజమానుఁడు, ఏవమ్=ఈ విధముగ, విద్వాన్=తెలిసినవాఁడై, అగ్నిం చినుతే=అగ్నిచయనము చేయుచున్నాఁడో, (సః=ఆ యజమానుఁడు,) జ్యైష్ఠ్యమ్=ఆధిక్యమును, గచ్ఛత్యేవ=నిశ్చయముగ పొందుచున్నాఁడు.

తాత్పర్యము: ప్రజాపతి వయో గుణములచే నాధిక్యమును కోరినవాఁడై అగ్నిచయనము చేసి యాధిక్యమును పొందెను ఈ విధముగ తెలిసికొని అగ్నిచయనము చేసిన యజమానుఁడు వయో గుణములచే ఆధిక్యమును నిశ్చయముగ పొందును. అగ్నిచయనమునకు ఫలాంతరమును చూపించుటద్వారా యిచట ప్రశంస చేయఁబడినది.

షష్ఠానువాకము సమాప్తము.

## అథ పఞ్చమకాణ్డే పఞ్చమ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః ।

మూలము: [1]యదాకూతా త్సమసుస్రోద్భ్రదో వా మనసో వా సంభృతం చక్షుషో వా । తమను ప్రేహి సుకృతస్య లోకం యత్రర్షయః ప్రథమజా యే పురాణాః । [2]పితగ్ం సధస్థ పరి తే దదామి యమావహాచ్ఛేవధిం జాతవేదాః । అన్వాగన్తా యజ్ఞపతిర్వో అత్ర తగ్ం స్మ జానీత పరమే వ్యోమన్ । [3]జానీతాదినం వరమే వ్యోమన్దేవాః సధస్థా విద రూపమస్య । యదాగచ్ఛాత్ (౧) పథిభి ర్దేవయానై రిష్టాపూర్తే కృణుతాదావిరస్మై । [4]సం ప్ర చ్యవధ్వమను సం ప్ర యాతాగ్నే పథో దేవయానా న్కృణుధ్వమ్ । అస్మిన్నన్తరిక్షే అధ్యుత్తరస్మిన్విశ్వే దేవా యజమానశ్చ సీదత । [5]ప్రస్తరేణ పరిధినా స్రుచా వేద్యా చ బర్హిషా । ఋచేమం యజ్ఞం నో వహ సువర్దేవేషు గన్తవే । [6]యదిష్టం యత్పురాదానం యద్దత్తం యా చ దక్షిణా । తత్ (౨) అగ్నిర్వైశ్వకర్మణః సువర్దేవేషు నో దధత్ । [7]యేనా సహస్రం వహసి యేనాగ్నే సర్వవేదసమ్ । తేనేమం యజ్ఞం నో వహ సువర్దేవేషు గన్తవే । [8]యేనాగ్నే దక్షిణా యుక్తా యజ్ఞం వహన్త్యృత్విజః । తేనేమం యజ్ఞం నో వహ సువర్దేవేషు గన్తవే । [9]యేనాగ్నే సుకృతః పథా మధోర్ధారా వ్యానశుః । తేనేమం యజ్ఞం నో వహ సువర్దేవేషు గన్తవే । [10]యత్ర ధారా అనపేతా మధోర్ఘృతస్య చ యాః । తదగ్నిర్వైశ్వకర్మణః సువర్దేవేషు నో దధత్ (౩) ॥

(ఆగచ్ఛా త్తద్వ్యానశుస్తేనేమం యజ్ఞం నో వహ సువర్దేవేషు గన్తవే చతుర్దశ చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే పఞ్చమ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః ॥ ౫ ॥

## వేదార్థదీపిక

అవతారిక: షష్ఠానువాకమునందు వ్రతచరణము, ఇష్టకల వ్రతంవ చెప్పఁబడినవి. ఈ నప్తమానువాకమునందు ఆకూతిమంత్రములు చెప్పఁబడుచున్నవి.

1. అర్థము: ఆకూతాత్-సంకల్పమువలన, హృదః వా=హృదయమువలన కాని, మనసః వా=మనస్సువలన కాని, చక్షుషః వా-చక్షురాదీంద్రియములవలన కాని, సంపాదితమ్-సంపాదింపఁబడిన, యత్=ఏ ఫలమును, (పూర్వః-పూర్వ యజమాన సంఘము) సమసుస్రోత్-బాగుగ పొందెనో, యత్ర-ఏ సుకృత లోకమునందు, వ్రథమజాః-స్వయంభూ వ్రభృతులు, ఋషయః=సర్వజ్ఞులు, యే-ఏ, పురాణాః-పూర్వ యజమానులు, (ఆసతే-ఉంటున్నారో, హే యజమానః=ఓ యజమానుఁడా!, త్వమ్-నీవు,) తమ్-ఆ, సుకృతస్య-సుకృతము యొక్క, లోకమ-లోకమును, అనుప్రేహి-అనుక్రమముగ పొందుము. ఆకూతమ్-'అక్షయమైన సుఖమును పొందుచున్నాను' అనెడి సంకల్పము. హృదయమ్-చిత్తము. అనఁగా-వ్రతి స్మృత్యుదిత సాధనోపాయ చింతనము. మనః-అంతఃకరణము (అనుకూల వ్రతికూల వ్రవృత్తి నివృత్త్యాత్మకము). ఇచట చక్షుశ్శబ్దముచే దశేంద్రియములు వివక్షితములు.

తాత్పర్యము: ఆకూతాదులవలవ సంపాదింపఁబడిన యే ఫలమును పూర్వ యజమాన సంఘము బాగుగ పొందెనో, ఏ సుకృతలోకమునందు స్వయంభూ వ్రభృతులు, సర్వజ్ఞులు, పూర్వపు యజమానులను ఉండిరో, ఓ యజమానుఁడా! నీవు నీ కర్మకు ఫలితమైన యా భోగమును క్రమముగ పొందుము. వది ఆకూతిహోమ మంత్రములలో నిది వ్రథమ మంత్రము.

2. అర్థము: హే సధస్థః-ఋత్విగ్యజమానులమైన మాతోఁగూడ ఈ యజ్ఞభూమియందు ఉంటున్న ఓ యగ్నీ!, జాతవేదాః-ఉత్పన్న ప్రాణుల యోగక్షేమాధికమును తెలిసికొనిన నీవు, శేవధిమ్-నిధివలె రక్షణీయుఁడైన, యమ్=ఏ యజమానుని, ఆవహాత్-'ఇతఁడు నావాఁడు' అని స్వీకరించుచున్నావో, ఏతమ్-ఈ యజమానుని తే-నీ కొఱకు, వరిదదామి=(రక్షణము నిమిత్తము నీ హస్తమునందు) ఉంచుచున్నాము. (హే దేవాః-ఓ దేవతలారా!,) యజ్ఞపతిః-(ఈ) యజమానుఁడు, వః అను ఆగన్తా-మీ వెనుక రాఁగలఁడు. అత్ర-ఈ, పరమే వ్యోమన్-ఉత్కృష్ట విశిష్ట రక్షణ యోగ్యస్థానమైన మీ లోకమునందు, తమ్-ఆ యజమానుని, జానీత స్మ-'ఇతఁడు సర్వథా రక్షణీయుఁడు' అని స్మరించుఁడు.

తాత్పర్యము: మా ఋత్విగ్యజమానులతోఁ గూడ ఉంటున్నటువంటి ఓ యగ్నీ! పుట్టిన ప్రాణుల యోగక్షేమాదికమును తెలిసికొనినవాఁడవగు నీవు 'ఇతఁడు నావాఁడు' అని స్వీకరించిన ఈ యజమానుని రక్షణము నిమిత్తము నీ హస్తమునందు ఉంచుచున్నాము. ఈ యజమానుఁడు నిధివలె రక్షణీయుఁడు. ఓ దేవతలారా! ఈ యజమానుఁడు మిమ్మమసరించి రాఁగలఁడు. ఉత్కృష్టమును, విశిష్టరక్షణ యోగ్యస్థానమునైన మీ లోకమునందు ఈ యజమానుని రక్షణీయుఁడని స్మరింపుఁడు. ఇది రెండవ మంత్రము.

3. అర్థము: హే దేవాః-ఓ దేవతలారా!, వరమే వ్యోమన్-ఉత్కృష్టస్థానమైన మీ లోకమువందు, ఏనమ్-ఈ యజమానుని, జానీతాత్-సర్వదా రక్షించుటకై స్మరించుఁడు. హే సధస్థాః-(యజమానునితోఁగూడ) ఆ పుణ్య లోకమునందున్నట్టి ఓ దేవతలారా!, అస్య-ఈ యజమానునియొక్క, రూపమ్-అగ్నిచయనాద్యమష్ఠాన యుక్తమైన స్వరూపమును, విద-తెలిసికొనుఁడు. (ఆ లోకమునందు మాటిమాటికి స్మరించుఁడు). దేవయానైః-దేవతల గమనమునకు యోగ్యము లయిన, వథీభిః=మార్గములచేత, యత్ ఆగచ్ఛాత్-ఏ యజమానుఁడు వచ్చుచున్నాఁడో, అస్మై-ఈ యజమానునికొఱకు, ఇష్టాపూర్తే-శ్రౌత స్మార్త కర్మ ఫలములను, ఆవిష్కృణుత-ప్రకటించుఁడు.

తాత్పర్యము: ఓ దేవతలారా! ఉత్కృష్ట స్థానమైన మీ లోకమునందు ఈ యజమానుని సర్వదా రక్షించుటకై స్మరించుఁడు. యజమానునితోఁ గూడ ఆ లోకమునందున్నట్టి యో దేవతలారా! ఈ యజమానునియొక్క అగ్నిచయనాద్యనుష్ఠాన యుక్తమైన స్వరూపమును ఆ లోకమునందు మాటిమాటికి స్మరించుఁడు. మీ దేవతల గమనమునకు యోగ్యము లయిన మార్గముల ద్వారా వచ్చుచున్న యీ యజమానునికొఱకు శ్రౌత స్మార్త కర్మఫలములను ప్రకటించుఁడు. ఇది మూఁడవ మంత్రము.

4. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ!, (త్వమ్=నీవు,) విశ్వే దేవాః=సర్వ దేవతలు, యజమానః చ=యజమానుఁడును, సంప్రవ్యవధ్వమ్=(ఈ భూలోకస్థానమునుండి) బాగుగ కదలుఁడు. అనుసంప్రయాత=అనంతరము యజమానునితోఁ గూడినవారై వెళ్లుఁడు. పథః=మార్గములను, దేవయానాన్=దేవయానములనుగా, కృణుధ్వమ్=చేయుఁడు. సధస్థే=యజమానునితోఁ గూడ నుండుటకు యోగ్యమైన, అస్మిన్=ఈ యజ్ఞభూమిరూప భూలోకమునందు, అధ్యుత్తరస్మిన్=ఫలభోగ స్థానమైన స్వర్గలోకమునందును, సీదత=యజమానుఁడు, మీరును ఉండుఁడు.

తాత్పర్యము: ఓ యగ్నీ! నీవు, సర్వ దేవతలు, యజమానుఁడును-ఈ మీ రందఱు ఈ భూలోక స్థానమునుండి కదలుఁడు. కదిలిన యనంతరము యజమానునితో కలసియే వెళ్లుఁడు. గమన కాలమున దేవయాన మార్గములనుగాఁ జేయుఁడు. (కాని, వరకలోక మనుష్యలోక మార్గము చేయవలదు.) యజమానునితోఁ గూడ నుండుటకు యోగ్యమైన యీ యజ్ఞభూమిరూప భూలోకమునందు, ఫలభోగ స్థానమైన స్వర్గలోకమునందును, యజమానుఁడు, మీరును కలసియుండుఁడు. ఇది చతుర్థ మంత్రము.

5. అర్థము: (హే అగ్నే!=ఓ యగ్నీ!, త్వమ్=నీవు.) ప్రస్తరేణ=ప్రస్తరఖుతోఁడను, పరిధినా=పరిధితోడను, స్రుచా=స్రుక్కుతోను, వేద్యా=వేదితోను, బర్హిషా=బర్హిస్సుతోను, ఋచా చ=ఋక్కుతోఁడను, నః=మాయొక్క ఇమం యజ్ఞమ్=ఈ యజ్ఞమును, దేవేషు=దేవతలయందు, గన్తవే=వెళ్లుటకొఱకు, సువః=స్వర్గలోకమును గూర్చి, వహ=పొందించుము.

తాత్పర్యము: ఓ యగ్నీ! నీవు ప్రస్తరాదులతోఁ గూడ మా యీ యజ్ఞమును దేవతలలోనికి పోవుటకై స్వర్గమునకు కొని పొమ్ము. (ఇది పంచమ మంత్రము. ప్రస్తరాది పదముల కర్థము పూర్వము వివరించఁబడినది. 'గన్తవే=గన్తుమ్. ఛాందసము).

6. అర్థము: యత్=ధర్మపూర్తమాసాది రూపమైన యే కర్మ, ఇష్టమ్=అనుష్ఠించఁబడినదో, యత్ వరదానమ్=దీనాంధ, కృపణాదులకు ఏ స్వల్ప దానము చేయఁబడినదో, యత్ దత్తమ్=బహిర్వేదియందు అర్హులయిన సాంగవేదాధ్యయన సంపన్న బ్రాహ్మణులకు బహుద్రవ్యము సమర్పిత మైనదో, యా చ దక్షిణా=యజ్ఞమధ్యమున ఏ గవాది రూప దక్షిణ యీయఁబడినదో, నః=మాయొక్క, అత్=అదియంతయు, వైశ్వకర్మణః=కృత్స్నకర్మకు స్వామియైన, అగ్నిః=అగ్ని, సువర్దేవేషు=స్వర్గలోక నివాసులైన దేవతలయందు, దధత్=స్థాపించుఁగాక.

తాత్పర్యము: మేము చేసిన ధర్మపూర్తమాసాదికమును సర్వమును సర్వకర్మకు స్వామియైన అగ్ని స్వర్గలోక నివాసులయిన దేవతల మధ్యమున స్థాపించుఁగాక. (వరదానము=దీనులకు, అంధులకు, కృపణాదులకు జేసిన స్వల్పదానము. దత్తము=బహిర్వేదియందు అర్హులయిన సాంగవేదాధ్యయన సంపన్నులయిన బ్రాహ్మణులకు బహుద్రవ్య సమర్పణము. ఇది షష్ఠ మంత్రము).

7. అర్థము: (హే అగ్నే!=ఓ యగ్నీ!, త్వమ్=నీవు,) యేనా=ఏ మార్గముచేత, సహస్రమ్=సహస్ర దక్షిణాక యజ్ఞమును, వహసి=పొందించుచున్నావో, (చ=మఱియు,) యేన=ఏ మార్గముచేత, సర్వవేదసమ్=సర్వస్వ దక్షిణాక యజ్ఞమును, వహసి=పొందించుచున్నావో, సువర్దేవేషు=స్వర్గలోక నివాసు లయిన దేవతలయందు

గన్తవే=వెళ్ళుటకొఱకు, తేన-ఆ మార్గముచేత, నః-మాయొక్క, ఇమం యజ్ఞమ్-ఈ యజ్ఞమును, వహ=పొందించుము.

తాత్పర్యము: ఓ యగ్నీ! నీవు నహప్ర దక్షిణాకము, సర్వస్వ దక్షిణాకమునైన యజ్ఞమును పంపించిన మార్గముచేతనే స్వర్గలోక నివాసులగు దేవతల లోనికి పోవుటకై మా యీ యజ్ఞముమ కూడ పొందించుము. ఇది వత్తమ మంత్రము).

8. అర్థము: హే అగ్నే!-ఓ యగ్నీ!, ఋత్విజః-ఋత్విజులు, యుక్తాః-యోగ్యములైన, దక్షిణాః-దక్షిణలను, ఇమం యజ్ఞమ్-ఈ యజ్ఞమును, యేన-ఏ శాస్త్రీయమార్గముచేత, వహన్తి-నిర్వహించుచున్నారో, సువర్దేవేషు-స్వర్గలోక నివాసు అయిన దేవతలందు, గన్తవే-వెళ్ళుటకొఱకు, తేన-ఆ శాస్త్రీయమార్గముచేత, నః-మాయొక్క, ఇమం యజ్ఞమ్=ఈ యజ్ఞమును, వహ-నిర్వహించుము.

తాత్పర్యము: ఓ యగ్నీ! ఋత్విజు లందఱు, యోగ్యము అయిన దక్షిణలను, ఈ యజ్ఞమును ఏ శాస్త్రీయ మార్గముచేత నిర్వహించుచున్నారో, స్వర్గలోక నివాసులగు దేవతల లోనికి వెళ్ళుటకై ఆ శాస్త్రీయ మార్గముచేత మా యీ యజ్ఞమును నిర్వహించుము. ఇది అష్టమ మంత్రము.

9. అర్థము: హే అగ్నే!-ఓ యగ్నీ!, సుకృతః-పుణ్యకృత్తులయిన పూర్వయజమానులు, మధోః-మధురమైన అమృతము యొక్క, ధారాః-ధారలు, యేన పథా-ఏ మార్గముచేత, వ్యానశుః-వ్యాప్తము అయినవో, సువర్దేవేమ, గన్తవే, తేన-ఆ మార్గముచేత, నః-మాయొక్క, ఇమం యజ్ఞమ్-ఈ యజ్ఞమును, వహ=నిర్వహించుము.

తాత్పర్యము: ఓ యగ్నీ! పుణ్యవంతు లయిన పూర్వ యజమానులు, మధురామృతముయొక్క ధారలు వ్యాపించిన ఆ మార్గముచేతనే, స్వర్గలోక నివాసులగు దేవతలయొక్క మధ్యమునకు పోవుటకై మా యీ యజ్ఞమును నిర్వహించుము. ఇది నవమ మంత్రము.

10. అర్థము: యత్ర-ఏ లోకమునందు, మధోః-తేనెయొక్క, ఘృతస్య చ-నేతియొక్కయు, యాః ధారాః-ఏ ధారలు, అనపేతాః-అవిచ్ఛిన్నము లైనవో, వః-మాయొక్క, తత్-ఆ సర్వస్వమును, తత్ర-ఆ లోకమునందు, వైశ్వకర్మణః-సర్వకర్మకు స్వామియైన, అగ్నిః-అగ్ని, సువర్దేవేమ-స్వర్గలోక నివాసులైన దేవతలయందు, దధత్=స్థాపించుఁగాక.

తాత్పర్యము: తేనెయొక్కయు, ఆజ్యముయొక్కయు ధారలు ఏ లోకమునందు అవిచ్ఛిన్నము లైనవో, మాయొక్క ఆ సర్వస్వమును సర్వకర్మకు స్వామియైన అగ్ని స్వర్గలోక నివాసులయిన దేవతలయందు స్థాపించుఁగాక. ఇది దశమ మంత్రము.

సత్తమానువాకము సమాప్తము.

---

## అథ పఞ్చమకాణ్డే సప్తమ ప్రపాఠకేఽష్టమోఽనువాకః।

మూలము: [1]యా స్తే అగ్నే సమిధో యాని ధామ యా జిహ్వా జాతవేదో యో అర్చిః। యా తే అగ్నే మేడయో య ఇన్ధవ స్తేభిరాత్మానం చినుహి ప్రజానన్। [2]ఉత్పన్నయజ్ఞో వా ఏష యదగ్నిః కిం వాఽహైతస్య క్రియతే కిం వా న యద్వా అధ్వర్యు రగ్నిశ్చిన్వ న్నన్తరేత్యాత్మనో వై తదన్తరేతి యా స్తే అగ్నే సమిధో యాని (౧) ధామేత్యాహైషా వా అగ్నేః స్వయంచితిరగ్నిరేవ తదగ్నిం చినోతి నాఽధ్వర్యు రాత్మనోఽన్తరేతి [3]చతస్ర ఆశాః ప్ర చరన్త్వగ్నయ ఇమం నో యజ్ఞం నయతు ప్రజానన్। ఘృతం పిన్వన్నజరగ్ం సువీరం బ్రహ్మ సమిద్ధవ త్యాహుతీనామ్। [4]సువర్గాయ వా ఏష లోకాయోవ ధీయతే యత్ప్రాఞ్చశ్చతస్ర ఆశాః ప్ర చరన్త్వగ్నయ ఇత్యాహ (౨) దిశ ఏవైతేన ప్ర జానాతీమం నో యజ్ఞ నయతు ప్రజా నన్నిత్యాహ సువర్గస్య లోకస్యాభినీత్యై [5]బ్రహ్మ సమిద్ధవత్యాహుతీనా మిత్యాహ బ్రహ్మణా వై దేవాః సువర్గం లోకమాయ న్యద్బ్రహ్మణ్వత్యోపదధాతి బ్రహ్మణైవ తద్యజమానః సువర్గం లోకమేతి [6]ప్రజాపతిర్వా ఏష యదగ్నిస్తస్య ప్రజాః పశవశ్చన్దాగ్ంసి రూపగ్ం సర్వాన్వర్షా నిష్టకానాం కుర్యాద్రూపేణైవ ప్రజాం పశూన్ఛన్దాగ్ంస్యవరున్ధేఽథో ప్రజాభ్య ఏవైనం పశుభ్య శ్ఛన్దోభ్యోఽవరుధ్య చినుతే (౩)॥

(ఏతి యా స్తే అగ్నే సమిధో యాన్యగ్నయ ఇత్యాహేష్టకానాగ్ం షోడశ చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే సప్తమ ప్రపాఠకేఽష్టమోఽనువాకః॥ ౮॥

## వేదార్థదీపిక

**అవతారిక:** సప్తమానువాకమునందు ఆకూత్యాహుతి మంత్రము లభిహితము లయినవి. ఈ యష్టమానువాకమునందు స్వయంచిత్యాదికము చెప్పఁబడుచున్నది.

1. **అర్థము:** హే జాతవేదఃఁ=ఓ జాతవేదాగ్నీ!, తే=నీకు, సమిధఃసమింధనక్రియలు, యాఃఁ=ఏవి, (సన్తి=కలవో), ధామ (దామాని)=గార్హపత్యాది స్థానములు, యాని=ఏవి, (సన్తి=కలవో,) జిహ్వాఃకాలీ, కరాలీత్యాది జిహ్వ, యా=ఏది, అస్తి=కలదో, యఃఁ అర్చిఃఁ=ఏ ప్రకాశన సామర్థ్యము, అస్తి=కలదో, హే అగ్నేఃఁ=ఓ యగ్నీ!, తే=నీకు, యే మేడయఃఁ=ఏ శబ్దవిశేషములు, యే ఇన్దవఃఁ=ఇందు సదృశము అయిన యే విస్ఫులింగములు, సన్తి=కలవో, తేభిఃఁ=ఆ యన్నింటిచేతమ, ప్రజానన్=చయన ప్రకారమును తెలిసికొనినవాఁడవై, (త్వమ్=నీవు,) ఆత్మానమ్=స్వకీయ స్వరూపమును, చినుహి=ఉపచితముగాఁ జేయుము. 'తేభిఃఁ' ఇది ఛాందసము. తైఃఁ అనునది లౌకిక సంస్కృత ప్రయోగము. ఉపచితి=వృద్ధి.

**తాత్పర్యము:** ఓ యగ్నీ! నీ సమిన్ధన క్రియలు, గార్హపత్యాది స్థానములు, కాలీ, కరాలీత్యాది జిహ్వాలు, ప్రకాశన సామర్థ్యము, శబ్దవిశేషములు, ఇందు సదృశములైన విస్ఫులింగములును ఏవి కలవో, ఆ యన్నింటిచేత చయన ప్రకారమును తెలిసికొనిన నీవు స్వకీయ స్వరూపమును వృద్ధి చేసికొనుము. సమిన్ధనము=బాగుగా ప్రజ్వలించు క్రియ. స్వయంచితి=స్వ స్వరూపమును స్వయముగా వృద్ధిచేసికొనుట. క్షేత్రాభిమర్శనముమ విధించుటకు ముందు తత్సాధన మంత్ర మిచట చెప్పఁబడినది.

2. **అర్థము:** అగ్నిఃఁ యత్=ఏ చీయమానాగ్ని కలఁడో, ఏషఃఁ=ఈ యగ్ని, ఉత్సన్నయజ్ఞఃఁ వై=వినష్ట యజ్ఞాంగము కలవాఁడే. ఏతస్య=ఈ యజ్ఞముయొక్క, కిమ్=ఏ యంగము, క్రియతే వా=చేయఁబడుచున్నదో, కిమ్=ఏ యంగము, న వా=చేయఁబడుట లేదో, న అహ=తెలిసికొనుటకు సాధ్యము కాదు. యద్వా=లేదా, అధ్వర్యుఃఁ=అధ్వర్యుఁడు, చిన్వన్=చయనము చేయుచు, అగ్నేఃఁ=అగ్ని సంబంధియగు నే యంగమును, అన్తరేతి=లోపింపఁజేయుచున్నాఁడో, (తదా=అప్పుడు,) ఆత్మనఃఁ వై తత్=తనయొక్క ఆ యంగమునే, అన్తరేతి=లోపింపఁజేయుచున్నాఁడు. (అతఃఁ=ఈ కారణమువలన, తత్పరిహారాయ=ఆ దోషము పోవుటకై,) "యా స్తే అగ్నే సమిధో యాని ధామ" ఇతి ఆహ=(క్షేత్రాభిమర్శన కాలమునందు) "యా స్తే అగ్నే" ఇత్యాది ఋక్కును పఠించవలెను. ఏషా వై=ఈ ఋక్కే, అగ్నేఃఁ=అగ్నికి, స్వయంచితిఃఁ=స్వయంచితి. తత్=ఆ మంత్ర పాఠముచేత, అగ్నిరేవ=అగ్నియే, అగ్నిమ్=అగ్నిని, చినోతి=చయనము చేసికొనుచున్నాఁడు. అధ్వర్యుఃఁ=అధ్వర్యుఁడు, ఆత్మనఃఁ=తనయొక్క (అంగమును,) న అన్తరేతి=లోపింపఁజేసికొనుట లేదు.

**తాత్పర్యము:** చీయమానాగ్ని వినష్ట యజ్ఞాంగము కలవాఁడే యగును. కారణ మేమనఁగా – బహ్వంగములు కల యజ్ఞము చేయఁబడుచుండఁగా అధ్వర్యుఁడు ఏ యంగము చేయుచున్నాఁడో, ఏ యంగమును చేయుట లేదో తెలిసికొనుటకు సాధ్యము కాదు. అధ్వర్యుఁడే యంగమును లోపింపఁజేయునో, అప్పుడతని కా యంగమే లోపించును. కావున క్షేత్రాభిమర్శనము చేయు సమయమున "యా స్తే అగ్నే సమిధో యాని ధామ" అను ఋక్కును పఠించవలెను. ఈ ఋక్కు 'స్వయంచితి' అని చెప్పఁబడుచున్నది. తనమ తానే చయనము చేసికొనవలెనని యా ఋక్కునం దుండుటచే ఈ దోషము పరిహరింపఁబడును. అప్పుడధ్వర్యుఁడు స్వసంబంధమైన ఏ యంగమును లోపింపఁజేసినవాఁడు కాఁడు.

3. **అర్థము:** అగ్నయఃఁ=ఆహవనీయాదు లయిన అగ్నులు, చతస్రఃఁ ఆశాఃఁ=ప్రాచ్యాదు లయిన నాలుగు దిక్కులను, ప్రచరన్=ప్రకాశమును చేయుఁగాక. (అయమ్=ఈ కూర్మము,) అజరమ్=వినాశ రహితము, సువీరమ్=శోభన వీర్య ప్రదమునైన దియునగు, ఘృతమ్=ఆజ్యమును, పిన్వన్=త్రాగుచు, ప్రజానన్=మా యీ కర్మను తెలిసికొనుచు, నఃఁ=మాయొక్క, ఇమం యజ్ఞమ్=ఈ యజ్ఞమును, నయతు=స్వర్గమును పొందించుఁ

గాక. ఆహుతీనామ్-ఆహుతిప్రదు లయిన యజమానులకు, బ్రహ్మ సమిత్-మంత్రమే స్వర్గప్రకాశకము, భవతి-అగుచున్నది.

తాత్పర్యము: ఆహవనీయాద్యగ్నులు ప్రాచ్యాది దిక్చతుష్టయమునందు కూర్మమునకు స్వర్గమార్గమును తెలిసికొనుటకై ప్రకాశమును చేయుటగాక. ఈ యుపధానము చేయబడుచున్న కూర్మము వినాశ రహితము, శోభనవీర్య ప్రదమునైన అజ్యమును భాగుచు మా కర్మము బాగుగ తెలిసికొనుచు మా యజ్ఞమును స్వర్గమునకు పొందించుటగాక. ఆహుతుల నిచ్చునట్టి యజమానులకు మంత్రమే స్వర్గమార్గ ప్రకాశక మగుటగాక. (ఇచట కూర్మోపధానమువందు వికల్పితమైన మంత్రము చెప్పబడినది.)

4. అర్థము: కూర్మః యత్-ఉపధేయమైన కూర్మమేది కలదో, ఏషః-ఈ కూర్మము, సువర్గాయ లోకాయ వై-స్వర్గలోకము కొఱకే, ఉపధీయతే-ఉపధానము చేయబడుచున్నది. "చతస్రః ఆశాః ప్రచరన్త్వగ్నయః" ఇతి ఆహ-"చతస్రః ఆశాః ప్రచరన్త్వగ్నయః" అని కూర్మోపధాన విధాయక మంత్రమును వేదము చెప్పినది. ఏతేన-ఈ మంత్రపాదముచేత, దిశః ఏవ-దిక్కులనే, ప్రజానాతి-తెలిసికొనుచున్నాడు.

తాత్పర్యము: కూర్మము స్వర్గలోకముకొఱకే ఉపధానము చేయబడుచున్నది. "చతస్రః ఆశాః" ఇత్యాది మంత్రమును కూర్మోపధానసాధనమునుగా వేదము చెప్పినది. యజమానుడీ మంత్రపాదముచే దిక్ప్రకాశనమును ప్రార్థించుచున్నాడు. "చతస్రః ఆశాః" ఇత్యాది మంత్ర సాధ్యమైన కూర్మోపధానము "యజ్ఞోవై కూర్మ ముపదధాతి" అను మంత్రముచే పూర్వమే విహిత మైనది. "చతస్రః ఆశాః" అను మంత్రమును వినియోగించుటకు ముందు ఇచట ఆ మంత్రముయొక్క అర్థము చెప్పబడినది.

5. అర్థము: సువర్గస్య లోకస్య-స్వర్గలోకమునకు, అభినీత్యై-అభిముఖముగ పొందించుటకై, "ఇమం నో యజ్ఞం నయతు ప్రజానన్" ఇతి ఆహ-"ఇమం నో యజ్ఞమ్" ఇత్యాది మంత్రమును వేదము చెప్పినది.

తాత్పర్యము: "ఇమం నో యజ్ఞం నయతు" అను మంత్రభాగమునందు 'నయతు' అని మాత్రమే యున్నది కాని, స్వర్గం నయతు' అని లేదు. 'నయతు' అనగా స్వర్గమును పొందించుటగాక, అని యర్థమని ఇచట వివక్ష చేయబడినది. 'చతస్రః ఆశాః' అను మంత్రముయొక్క ద్వితీయ పాదముయొక్క తాత్పర్య మిచట చెప్పబడినది.

6. అర్థము: "బ్రహ్మ సమిద్భవత్యాహుతీనామ్", ఇతి-"బ్రహ్మసమిద్భవత్యాహుతీనామ్" అను మంత్రము, బ్రహ్మణా వై-మంత్ర (సామర్థ్య) ముచేతనే, దేవాః-ఆహుతి ప్రదు లయిన పూర్వ దేవతలు, సువర్గం లోకమ్-స్వర్గలోకమును, ఆయన్-పొందిరి." అని, ఆహ-చెప్పినది.

తాత్పర్యము: 'ఆహుతి ప్రదు లయిన పూర్వ దేవతలు మంత్ర సామర్థ్యముచేతనే స్వర్గమును పొందిరి' అను నర్థముగ "బ్రహ్మసమిద్భవత్యాహుతీనామ్" అను మంత్రభాగము చెప్పినది. ఇచట నాల్గవ పాదముయొక్క తాత్పర్యము చూపబడివది.

7. అర్థము: బ్రహ్మణ్వత్యా-బ్రహ్మశబ్దము గల ఋక్కుచేత, ఉపదధాతి-కూర్మము నుపధానము చేయవలెను. తత్-ఆ యుపధానముచేత, యజమానః-యజమానుడు, సువర్గం లోకమ్ - స్వర్గలోకమును, ఏతి - పొందుచున్నాడు.

తాత్పర్యము: బ్రహ్మశబ్ద ఘటితమైన "చతస్రః ఆశాః.....బ్రహ్మ సమిద్భవతి" ఇత్యాది ఋక్కుచేత కూర్మము నుపధానము చేయవలెను. ఆ యుపధానముచేత యజమానుడు స్వర్గలోకమును పొందును. ఇచట "చతస్రః" ఇత్యాది మంత్రముయొక్క వినియోగము చెప్పబడినది.

8. అర్థము: అగ్నిః యత్–ఏ అగ్ని కలఁడో, ఏషః–ఈ యగ్ని, ప్రజాపతిః వై –ప్రజాపతియే. తస్య–ఆ ప్రజాపతికి, ప్రజాఃప్రజలు, పశవఃపశువులు, ఛన్దాంసి–ఛందస్సులు, రూపమ్–రూపము. ఇష్టకానామ్–ఇష్టకలకు, సర్వాన్ వర్ణాన్–వివిధ రేఖా విశేషములను, కుర్యాత్–చేయవలెను. (తదా–అప్పుడు, యజమానఃయజమానుఁడు,) రూపేణైవ=ప్రజాపతి రూపముచేతనే. ప్రజామ్–ప్రజను, పశూన్–పశువులను, ఛన్దాంసి–ఛందస్సులను, అవరున్ధే–పొందుచున్నాఁడు.

తాత్పర్యము: అగ్ని ప్రజాపతి జన్యఁ డగుటచే ప్రజాపతియే. పరస్పర విలక్షణములైన ప్రజా పశుచ్ఛందస్సులు ప్రజాపతి యొక్క రూపము. కావున తద్రూప ప్రత్యభిజ్ఞానముకొఱకు ఇష్టకలకు వివిధ రేఖలను వేయవలెను. ఇట్లు చేయఁగా యజమానుఁడు ప్రజాపతిరూపముచేతనే ప్రజా పశు చ్ఛందస్సులను పొందును.

9. అర్థము: అథో–మఱియు, ప్రజాభ్యఃప్రజలవలన, పశుభ్యఃపశువులవలన, ఛన్దోభ్యఃఏవ–ఛందస్సులవలననే, ఏనమ్ –ఈ యగ్నిని, అవరుధ్య–స్వాధీనము చేసికొని, చినుతే–చయనము చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: మఱియు ఈ యజమానుఁ డీ ప్రజాదులచేతనే అగ్నిని స్వాధీనుని చేసికొని, చయనము చేసినవాఁ డగుచున్నాఁడు.

అష్టమానువాకము సమాప్తము.

## అథ పఞ్చమకాణ్డే సప్తమ ప్రపాఠకే నవమోఽనువాకః।

మూలము: [1]మయి గృహ్ణామ్యగ్రే అగ్నిగ్ం రాయస్పోషాయ సుప్రజాస్త్వాయ సువీర్యాయ। మయి ప్రజాం మయి వర్చో దధామ్యరిష్టాః స్యామ తనువా సువీరాః। [2]యో నో అగ్నిః పితరో హృత్స్వన్తరమర్త్యో మర్త్యాగ్ం ఆవివేశ। తమాత్మన్పరి గృహ్ణీమహే వయం మా నో అస్తోగ్ం అవహాయ పరా గాత్। [3]యదధ్వర్యు రాత్మన్నగ్ని మగృహీత్వాఽగ్నిం చినుయాద్యోఽస్య స్వోఽగ్ని స్తమపి (గ) యజమానాయ చినుయాదగ్నిం ఖలు వై పశవోఽనూప తిష్ఠన్తేఽవక్రా ముకా అస్మాత్పశవః స్యుర్మయి గృహ్ణామ్యగ్రే అగ్నిమిత్యాహాఽఽత్మన్నేవ స్వమగ్నిం దాధార నాస్మాత్పశవోఽప క్రామన్తి [4]బ్రహ్మవాదినో వదన్తి యన్నృచ్చాఽఽపశ్చాగ్నే రనాద్యమథ కస్మాన్నృదా చాదిశ్చాగ్ని శ్చీయత ఇతి యదద్భిః సంయౌతి (ఆ) ఆపో వై సర్వా దేవతా దేవతాభి రేవైనగ్ం సగ్ం సృజతి యన్మృదా చినోతీయం వా అగ్నిర్వైశ్వానరోఽగ్నైన తదగ్నిం చినోతి [5]బ్రహ్మవాదినో వదన్తి యన్మృదా చాదిశ్చాగ్నిశ్చీయతేఽథ కస్మాదగ్ని రుచ్యత ఇతి యచ్ఛన్దోభి శ్చినోత్యగ్నయో వై ఛన్దాగ్ంసి తస్మాదగ్ని రుచ్యతేఽథో ఇయం వా అగ్నిర్వైశ్వానరో యత్ (ఇ) మృదా చినోతి తస్మాదగ్నిరుచ్యతే [6]హిరణ్యేష్టకా ఉప దధాతి జ్యోతిర్వై హిరణ్యం జ్యోతిరేవాస్మి న్దధాత్యథో తేజో వై హిరణ్యం తేజ ఏవాఽఽత్మన్ధత్తే [7]యో వా అగ్నిగ్ం సర్వతోముఖం చినుతే సర్వాసు ప్రజాస్వన్నమత్తి సర్వా దిశోఽభి

జయతి గాయత్రీం పురస్తా దుప దధాతి త్రిష్టుభం దక్షిణతో జగతీం పశ్చాదనుష్టుభ ముత్త రతః పఙ్క్తిం మధ్య ఏష వా అగ్నిః సర్వతోముఖస్తం య ఏవం విద్వాంశ్చినుతే సర్వాసు ప్రజాస్వన్నమత్తి సర్వా దిశోఽభి జయత్యథో దిశ్యేవ దిశం ప్ర పయతి తస్మాద్దిశి దిక్ప్రీతా (4) ॥

(అపి సంయౌతి వైశ్వానరో యదేష వై పశ్చివిగ్ంశతిశ్చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం వళ్చమాష్టకే సప్తమ ప్రపాఠకే నవమోఽనువాకః ॥ ౯ ॥

## వేదార్థదీపిక

అవతారిక: స్వయంచితి, కూర్మోపధానాదికము అష్టమానువాకమునందు చెప్పఁబడినవి. ఈ నవమానువాకమునందు అగ్నిగ్రహణాదికము చెప్పఁబడుచున్నది.

1. అర్థము: అగ్రే=చయనమునకు పూర్వమునఁ గల, అగ్నిమ్=(స్వకీయము, పూర్వసిద్ధమై యున్నట్టియు) అగ్నిని, రాయస్పోషాయ=ధనపుష్టికొఱకు, సుప్రజాస్త్వాయ=శోభన సంతానముకొఱకు, సువీర్యాయ=మంచి వీర్యము కొఱకుమ, మయి=నాయందు, గృహ్ణామి=స్వీకరించుచున్నాము. ప్రజామి=పుట్టఁబోవుసంతానమును, మయి=నాయందు, దధామి=స్థాపించుచున్నాను. వర్చః=శరీరబలముమ, మయి=నాయందు, దధామి=స్థాపించుచున్నాను. సువీరాః=శోభన పుత్రభృత్యోపేతులమైన, (వయమ్=మేము,) తనువా=మా శరీరముతోఁ గూడ, అరిష్టాః=హింసా రహితులము, స్యామ=అగుదుము.

తాత్పర్యము: వరకీయాగ్నిచయనముకంటె పూర్వము పూర్వసిద్ధమైయున్న స్వకీయాగ్నిని ధనపుష్టికొఱకు, మంచి అపత్య భృత్యాదికముకొఱకును నాయందు స్థిరముగ నుండుటకై స్వీకరించుచున్నాను. ఈ యగ్నియొక్క యను గ్రహమువలన పుట్టఁబోవు పుత్రాదికమును, శరీర బలమును నాయందు ధరించుచున్నాను. మంచి పుత్రుల తోను భృత్యులతోను కూడియున్న మేము మా శరీరముతోఁ గూడ హింసా రహితుల మగుదుము.

2. అర్థము: హే పితరః=పాలకులును, మా శరీరమునందున్నవియునగు ఓ భూతేంద్రియ విశేషములారా, అమర్త్యః=మరణరహితుఁడైన, యః అగ్నిః=ఏ యగ్ని, హృత్సు అన్తఃహృదయాద్యవయవముల మధ్యమున, మర్త్యాన్=మరణయోగ్యులైన మమ్ము, ఆవివేశ=అంతటను ప్రవేశించెనో, తమ్=ఆ యగ్నిని, ఆత్మన్=స్వ శరీరమునందు, వయమ్=మేము, పరిగృహ్ణీమహే=స్థిరముగ ధరించుచున్నాము. సః అగ్నిః=ఆ యగ్ని, అస్మాన్=మమ్ము, అవహాయ=పరిత్యజించి, మా పరాగాత్=మఱియొక చోటుకు పోకుండుఁగాక.

తాత్పర్యము: మా శరీరములందున్నట్టి పాలకులయిన ఓ భూతేంద్రియ విశేషములారా! మరణయోగ్యులమైన మా హృదయాద్యవయవముల మధ్యమున అంతటను ప్రవేశించియున్న అమర్త్యుఁడగు అగ్నిని మేము మా శరీరము

నందే స్థిరముగా ధరింపుచున్నాము. ఆ యగ్ని మమ్ము పరిత్యజించి మఱియొకచోటకు పోకుండుఁగాక ఈ రెండు మంత్రములను పఠించుచు యజమానుఁడు అగ్నిని తనశరీరములోనికి ఆవాహనము చేసికొనవలెను.

3. అర్థము: అధ్వర్యుఃఅధ్వర్యుఁడు, అగ్నిమ్అగ్నిని, ఆత్మన్తనయందు, అగృహీత్వా("మయిగృహ్ణామ్యగ్రే" ఇత్యాది మంత్రద్వయముచే) గ్రహింపక. అగ్నిమ్అగ్నిని, చిమయాత్ యత్చయనము చేయుచో, అస్యఈ యధ్వర్యునియొక్క, యఃఏ, స్వఃఅగ్నిఃస్వీయాగ్ని (అస్తికలఁడో.) తమపిఆ అగ్నిని గూడ, యజమానాయయజమానునికొఱకు, చిమయాత్చయనముచేసినవాఁ డగును. పశవఃపశువులు, అగ్నిమ్అగ్నిని, అను ఉపతిష్ఠన్తే ఖలు వైఅనుసరించి సేవించుచున్నవి కదాఃి. (అతఃఈ కారణము వలన,) పశవఃపశువులు, అస్మాత్ఈ యధ్వర్యునినుండి, అపక్రాముకాఃస్యఃతొలఁగిపోవునవి యగును. (తత్ఆ కారణమువలన, తత్పరిహారాయఆ దోషము పోవుటకై,) "మయి గృహ్ణామ్యగ్రే అగ్నిమ్" ఇతి "మయి గృహ్ణామ్యగ్రే అగ్నిమ్" అను మంత్రద్వయమును, ఆహపలుకవలెను. (తదాఅప్పుడు అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) ఆత్మన్నేవతనయందే, స్వమగ్నిమ్స్వీయాగ్నిని, దాధారధరించినవాఁ డగును. అస్మాత్ఈ యధ్వర్యునినుండి, పశవఃపశువులు, న అపక్రామన్తితొలఁగిపోవు.

తాత్పర్యము: అధ్వర్యుఁడితర యజమానుని నిమిత్తము చయనము చేయుటకు పూర్వము ఉన్న తన యగ్నిని "మయి గృహ్ణామ్యగ్రే అగ్నిమ్" ఇత్యాది మంత్ర ద్వయముచే తనయందు స్వీకరింపక, పరునికొఱకు అగ్నిచయనము చేయుచో, స్వకీయాగ్నిని గూడ ఇతర యజమానునికొఱకు చయనము చేసినవాఁ డగును. ఆ యగ్ని ననుసరించి పశువులు సేవించును. అవి ఈ యధ్వర్యునినుండి తొలఁగిపోవును. కావున "మయి గృహ్ణామి" ఇత్యాది మంత్ర ద్వయముచేత స్వకీయాగ్నిని తనయందు గ్రహించవలెను. అప్పుడు పశువు లీ యధ్వర్యుని నుండి తొలఁగిపోవు.

4. అర్థము: మృచ్చమృత్తికయు, ఆపశ్చఉదకములును, యత్ఏవి కలవో, తత్ఆ ఉభయము, అగ్నేఃఅగ్నికి, అనాచ్యమ్భక్ష్యము కానిది. అథోఅందువలన, (భక్ష్యమైన ఆజ్య పురోడాశాదికమును పరిత్యజించి,) కస్మాత్ఏ కారణము వలన, మృదా చ, అద్భిశ్చఇష్టకరూపము లయిన మృజ్జలములచే, అగ్నిఃఅగ్ని, చీయతేచయనము చేయఁబడుచున్నాఁడుఃి ఇతిఅని, బ్రహ్మవాదినఃమంత్రజ్ఞులు, వదన్తిచెప్పు (ప్రశ్నించు) చున్నారు. అద్భిఃి మృత్తికాం సంయౌతి యత్జలములతో మృత్తికము కలుపుట యేది కలదో, తేనదానిచే, ఆపఃఉదకములు, సర్వాఃి దేవతాఃి వైసర్వ దేవతా స్వరూపములే కనుక, దేవతాభిరేవదేవతలతోనే, ఏనమ్ఈ యగ్నిని, సంసృజతికలుపుచున్నవాఁ డగుచున్నాఁడు. మృదామృత్తికచే, చినోతి యత్చయనము చేయుచున్నాఁ డనుట యేది కలదో, వైశ్వానరఃి అగ్నిఃివైశ్వానరాగ్ని, ఇయం వైఈ భూమియే. (అతఃిఇందువలన, (ఆయమ్ఈ యజమానుఁడు,) అగ్నినైవమృద్రూపాగ్నిచేతనే, తదగ్నిమ్ఆ యగ్నిని, చినుతేచయనము చేయుచున్నాఁడు.

తాత్పర్యము: మృత్తిక ఉదకములు అగ్నికి భక్ష్యములు కావు కదాఃి భక్ష్యము అయిన ఆజ్య పురోడాశాదికమును పరిత్యజించి, ఎందువలన ఇష్టకారూపము లయిన మృజ్జలములచే అగ్నిచయనము చేయఁబడుచున్నదిఃి అని కొందఱు మంత్రజ్ఞులు ప్రశ్నించుచున్నారు. అభిజ్ఞ లీ విధముగ సమాధానము చెప్పుచున్నారు. ఉదకములు అగ్నికి భక్ష్యములు కాకపోయినను, ఉదకములతో మృత్తికము మిశ్రమము చేయుట యేది కలదో, ఉదకములు సర్వదేవతా స్వరూపము లగుటవలన, దానిచే అధ్వర్యుఁడు దేవతలతోనే అగ్నిని కలిపినవాఁ డగును. వ్రతవధాదికమునందు ఉదకములు ఇంద్రునకు సహకారు లగుటవలన ఆ యుదకములకు సర్వదేవతాత్మకత్వము ఏర్పడినది, కావున సర్వదేవతా సంయోజనమునకై యుదకములచే అగ్నిచయనము యుక్తమైనది.

భూమి వైశ్వానరాగ్నిరూప మగుటవలన, మృత్తికచే అగ్నిచయనము చేయుటవలన యజమానుఁడు మృద్రూపాగ్నిచేతనే అగ్నిని చయనము చేసిన వాఁడగును. "తస్మాదిమాం వయాగ్ంసి నక్తం నాధ్యానశే" అను స్థలమున భూమికి వైశ్వానర రూపత్వము ఉపపాదిత మైనది.

5. అర్థము: మృదా చ=మృత్తికచేతను, అద్భిశ్చ=ఉదకములచేతను, అగ్నిః చీయతే యత్=అగ్ని చయనము చేయఁ బడుచున్నచో, కస్మాత్=ఏ కారణమువలన, (చితేఃచితికి,) అగ్నిఃఅగ్ని, అనుపేరు, ఉచ్యతే=చెప్పఁ బడుచున్నదిః ఇతి=అని, బ్రహ్మవాదినఃమంత్రజ్ఞులు, వదన్తి=చెప్పు (ప్రశ్నించు) చున్నారు. ఛన్దోభిఃఛందోయుక్త మంత్రములచేత, చినోతి=అగ్నిచయనము చేయుచున్నాఁడు. ఛన్దాంసి=ఛన్దోయుక్త మంత్రములు, అగ్నయఃవై=అగ్నిరూపములే. తస్మాత్=ఆ కారణమువలన, అగ్నిఃఇతి=అగ్ని యని, ఉచ్యతే=చెప్పఁబడుచున్నాఁడు. అథో=మఱియు, వైశ్వానరఃఅగ్నిఃవైశ్వానరాగ్ని, ఇయం వై=ఈ భూమిరూపమే. మృదా చినోతి యత్=మృత్తికచే చయనము చేయుచున్నా డమట యేది కలదో, తస్మాత్=దానివలన, అగ్నిఃచితి అగ్ని యని, ఉచ్యతే=చెప్పఁబడుచున్నది.

తాత్పర్యము: ఈ అగ్ని యను పేరు గల చితి మృజ్జలములచేతనే నిష్పన్న మగుచున్నది. అంగారములచేఁగాని, క్వాలలచేఁ గాని ఏర్పడుట లేదు. కావున ఏ కారణమువలన చితికి అగ్ని నామ మేర్పడినదిః అభిజ్ఞు లీ విధముగ సమాధానము చెప్పుచున్నారు.

కేవలము మృజ్జలములచేతనే చయనము సిద్ధించుట లేదు. ఛందోయుక్తము లయిన మంత్రముల చేతను కూడ చయనము నిష్పన్న మగుచున్నది. "అభి త్వా దేవ సవితఃఇత్యాది ఛందోయుక్త మంత్రముల పఠనముచే మంథనమువలన అగ్ని పుట్టుటవలన ఛందస్సు లగ్నిరూపము లగుచున్నవి. కావున ఛందస్సులద్వారా చితికి అగ్నిత్వము సిద్ధించినది. మఱియు వైశ్వానరాగ్ని భూమి స్వరూపమని పూర్వ మంత్రమున ఉదాహరింపబడినది. కావున మృత్కార్యమగుటచే అగ్నిత్వము యుక్తము.

6. అర్థము: హిరణ్యేష్టకాఃహిరణ్యేష్టకలను, ఉపదధాతిఉపధానము చేయవలెను. హిరణ్యమ్=హిరణ్యము, జ్యోతిఃవై=జ్యోతిస్స్వరూపమే. (అనేన=ఈ యుపధానముచేత, అయమ్=ఈ యధ్వర్యుఁడు,) అస్మిన్=ఈ యజమానునియందు, జ్యోతిరేవ=జ్యోతిస్సునే, దధాతి=స్థాపించుచున్నాఁడు. అథో=మఱియు, హిరణ్యమ్=హిరణ్యము, తేజఃవై=తేజస్స్వరూపమే. (అనేన=ఈ యుపధానముచేత, అయమ్=ఈ యజమానుఁడు,) ఆత్మన్=తనయందు, తేజఃఏవ=తేజస్సునే, ధత్తే=ధరించుచున్నాఁడు.

తాత్పర్యము: హిరణ్యేష్టకలను సర్వతోముఖాగ్నియందు ఉపధానము చేయవలెను. హిరణ్యము జ్యోతిస్స్వరూపమే. కావున ఈ యుపధానముచే అధ్వర్యుఁడు యజమానునియందు జ్యోతిస్సునే స్థాపించుచున్నాఁడు. మఱియు హిరణ్యము తేజస్స్వరూపమే. కావున యజమానుఁడు తేజస్సునే శరీరమునందు ధరించుచున్నాఁడు. జ్యోతిష్ట్వము=ఇతర ప్రకాశకత్వము. తేజస్సు=కాంతి.

7. అర్థము: యఃఏ యజమానుఁడు, సర్వతోముఖమ్ అగ్నిం వై=సర్వతోముఖనామకాగ్నినే, చినుతే=చయనము చేయుచున్నాఁడో, సఃఆ యజమానుఁడు, సర్వాను ప్రజాసుసర్వ దిక్కులలోని ప్రజలయందు, అన్నమ్=అన్నమును, అత్తితినుచున్నాఁడు. సర్వాఃదిశఃఅన్ని దిక్కులను, అభిజయతిఅంతటను జయించుచున్నాఁడు. పురస్తాత్=అగ్నికి తూర్పుదిక్కునందు, గాయత్రీమ్=గాయత్రీ ఛందోయుత మంత్రముచే ఉపధేయమైన యిష్టకమ, ఉపదధాతిఉపధానము చేయవలెను. దక్షిణతఃదక్షిణ దిక్కునందు, త్రిష్టుభమ్=త్రిష్టుప్ ఛందోయుత మంత్రముచే ఉపధేయమైన ఇష్టకమ, ఉపదధాతిఉపధానము చేయవలెను. పశ్చాత్=పశ్చిమ దిక్కునందు, జగతీమ్=జగతీ ఛందోయుత మంత్రముచే ఉపధేయమైన యిష్టకను, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. ఉత్తరతఃఉత్తర దిక్కునందు, అనుష్టుభమ్=అనుష్టుప్ ఛందో

యుత మంత్రముచే ఉపధేయమైన యిష్టకను, ఉపదధాతి-ఉపధానముచేయవలెను. మధ్యే-మధ్యమున, పక్ష్మిమ్-పక్షిచ్ఛందో యుత మంత్రముచే ఉపధేయమైన యిష్టకను, ఉపదధాతి=ఉపధానము చేయవలెను. వీషు వై -ఇదియే, సర్వతోముఖః అగ్నిః-సర్వతోముఖ నామకమైన యగ్ని. యః-ఏ యజమానుడు, తమ్-ఆ యగ్నిని, విద్వాన్-తెలిసికొనినవాడై, చినుతే=చయనము చేయుచున్నాడో, (సః-ఆ యజమానుడు,) సర్వాసు ప్రజాసు-సర్వదిక్కులలోని ప్రజలయందు, అన్నమ్-అన్నమును, అత్తి-తినుచున్నాడు. అథో-మఱియు, దిశి-ఒక దిక్కునందు, దిశమేవ=మఱియొక దిక్కునే, ప్రవయతి-శ్లిష్టముగా జేయుచున్నాడు. తస్మాత్-ఆ కారణమువలన, దిశి-ఒక దిక్కునందు, దిక్=మఱియొక దిక్కు, ప్రోతా-కలసిన దైనది.

తాత్పర్యము: హిరణ్యేష్టక అగ్నికి ముఖము. ఆ హిరణ్యేష్టకలు అగ్నికి అన్నిదిక్కులయందు ఉండుటవలన అగ్నికి సర్వతోముఖనాను పేరొందినది. ఇట్టి సర్వతోముఖాగ్నిని చయనము చేసిన యజమానుడు స్వగృహమునందలి ప్రజలయందువలె సర్వ దిక్కులయందలి ప్రజలకు ప్రీతిపాత్రుడై సర్వప్రజలయందు అన్నమును తినును. గాయత్ర్యాది ఛ్ఛందోయుత మంత్రములచే ఉపధేయము లయిన హిరణ్యేష్టకలను వరుసగా అగ్నికి ప్రాగ్దక్షిణ పశ్చిమోత్తర మధ్య దిక్కులందు ఉపధానము చేయవలెను. ఈ విధముగ ఆ సర్వతోముఖాగ్నిని తెలిసికొని చయనము చేసిన యజమానుడు సర్వదిక్కుల ప్రజల యభిమానమును చూరగొని అంతటను అన్న లబ్ధికలవాడగును. ఉపసంహార సూచనకై మఱల ఈ ఫలాభిధానము చేయబడినది. మఱియు ఈ యజమానుడు నూదిచే వస్త్రమునువలె ఒక దిక్కును మఱియొకదిక్కుతో కలిపినవాడగును. కావుననే లోకమునందు కూడ ఆగ్నేయాది విదిశలయందు రెండు దిగంతములు కలయుచున్నవి. ఇచట హిరణ్యేష్టకోపధానమునందు గాయత్ర్యాది ఛ్ఛందోయుత మంత్రముల వినియోగము చెప్పబడినది.

నవమానువాకము సమాప్తము.

## అథ వఇచ్ఛమకాణ్డే సప్తమ ప్రపాఠకే దశమోఽనువాకః।

మూలము: [1]ప్రజాపతిరగ్నిమసృజత సోఽస్మాత్సృష్టః ప్రాఙ్ప్రాద్రవత్తస్మా అశ్వం ప్రత్యస్యత్స దక్షిణా ఽవర్తత తస్మై వృష్టిం ప్రత్యస్యత్స ప్రత్యఙ్ఙవర్తత తస్మా ఔషధం ప్రత్యస్యత్స ఉదఙ్ఙవర్తత తస్మై బస్తం ప్రత్యస్యత్స ఊర్ధ్వోఽద్రవత్తస్మై పురుషం ప్రత్యస్యద్య త్పశు శీర్షాణ్యుపదధాతి సర్వత ఏవైనమ్ (౧)అవరుధ్య చినుత [2]ఏతా వై ప్రాణభృత శ్చక్షుష్మతీ ర్ఇష్టకా యత్పశుశీర్షాణి యత్పశుశీర్షాణ్యుపదధాతి తాభిరేవ యజమానోఽముష్మింల్లోకే ప్రాణి త్యథో తాభిరేవాస్మా ఇమే లోకాః ప్ర ఖ్యాన్తి (౨) మృదాఽభిలిప్యోప దధాతి మేధ్యత్వాయ [4]వశురా ఏష యదగ్నిరన్నం పశవ ఏష ఖలువా అగ్నిర్యత్పశుశీర్షాణి యం కామయేత కనీ యోఽస్యాన్నమ్ (౩) స్యాదితి సంతరాం తస్య పశుశీర్షాణ్యుప దధ్యాత్కనీయ ఏవాస్యాన్నం భవతి యం కామయేత సమావదస్యాన్నగ్ం స్యాదితి మధ్యత స్తస్యోప దధ్యాత్సమావదేవా స్యాన్నం భవతి యం కామయేత భూయోఽస్యాన్నగ్ం స్యాదిత్యన్తేషు తస్య వ్యూహ్యోప దధ్యాదన్తత ఏవాస్మా అన్నమవ రున్ధే భూయోఽస్యాన్నం భవతి (౩) ॥

(ఏనమస్యాన్నం భూయోఽస్యాన్నం భవతి।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం వఇచ్ఛమాష్టకే సప్తమ ప్రపాఠకే దశమోఽనువాకః। ॥ ౧౦ ॥

### వేదార్థదీపిక

అవతారికః వపమామవాకమునందు అగ్నిగ్రహణాదికము చెప్పఁబడినది. ఈ దశమానువాకమువందు పశుశీర్షములు చెప్పఁబడు చున్నవి.

1. అర్థము: ప్రజాపతిః=ప్రజాపతి, అగ్నిమ్=అగ్నిని, అసృజత=సృజించెను. సృష్టః=సృజింపఁబడిన, సః=ఆ యగ్ని, ఆస్మాత్=ఈ ప్రజాపతినుండి, ప్రాఙ్=తూర్పుదిక్కునందు, ప్రాద్రవత్=పారిపోయెను. తస్మై=ఆ యగ్ని కొఱకు, (ప్రజాపతిః=ప్రజాపతి,) అశ్వమ్=అశ్వమును, ప్రత్యస్యత్=ప్రతికూలముగనుంచెను. సః=ఆ యగ్ని, దక్షిణా=దక్షిణ దిక్కునందు, ఆవర్తత=మఱలెను. తస్మై=ఆ యగ్ని కొఱకు, వృష్టిమ్=వృష్టిని, ప్రత్యస్యత్=ప్రతికూలముగ నుంచెను. సః=ఆ యగ్ని, ప్రత్యఙ్=పశ్చిమదిక్కునందు, ఆవర్తత=మఱలెను. తస్మై=ఆ యగ్ని కొఱకు, ఋషభమ్=వృషభమును, ప్రత్యస్యత్=ప్రతికూలముగ నుంచెను. సః=ఆ యగ్ని, ఉదఙ్=ఉత్తర దిక్కునందు, ఆవర్తత=మఱలెను. తస్మై=ఆ యగ్ని కొఱకు, బస్తమ్=మేఁక పోతును, ప్రత్యస్యత్=ప్రతికూలముగ నుంచెను. సః=ఆ యగ్ని, ఊర్ధ్వః=ఊర్ధ్వముఖుఁడై, ఆవర్తత=మఱలెను. తస్మై=ఆ యగ్ని కొఱకు, పురుషమ్=పురుషుని, ప్రత్యస్యత్=ప్రతికూలముగ నుంచెను. పశుశీర్షాణి=పశు శిరస్సులను, ఉపదధాతి యత్=ఉపధానము చేయుచున్నచో, సర్వతః ఏవ=అన్ని దిక్కుల నుండియే, ఏనమ్=ఈ యగ్నిని, అవరుధ్య=పలాయనమునుండి నిరోధించి, చినుతే=చయనము చేయు చున్నవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము: (పూర్వము ద్వితీయ ప్రపాఠకమునందు "పశు శీర్షాణ్యుప దధాతి" అని విహితమైన పశుశీర్షోపధానము నుప దించి యిచట తత్ప్రశంస చేయఁబడుచున్నది). ప్రజాపతి అగ్నిని సృజించెను. సృజింపఁబడిన ఆ యగ్ని తూర్పుదిక్కునందు పరుగెత్తెను. ఆ యగ్నిని నిరోధించుటకై ప్రజాపతి యశ్వమును ప్రతికూల ముగ నుంచెను. ఆ యగ్ని దక్షిణ దిక్కునకు మఱలెను. అచట ప్రతికూలముగ వృష్టిని ఉంచెను. అవ్వా డా యగ్ని పశ్చిమ దిక్కునకు మఱలెను. తన్నివారణమునకై వృషభమును ప్రతికూలముగ నుంచెను. అగ్ని యవ్వడు ఉత్తర దిక్కునకుఁ బోయెను. ప్రజాపతి యచట మేఁకపోతు నుంచెను. అగ్ని యూర్ధ్వ దిక్కునకు మఱలఁగా నచట పురుషుని ప్రతికూలమున నుంచెను. కావున పశు శీర్షముల నుపధానము చేయుచో ఆ యజమానుఁడు సర్వ దిక్కులనుండి అగ్నిని నివారించి ఆ యగ్నిని చయనము చేసినవాఁ డగును.

2. అర్థము: పశుశీర్షాణి యత్=పశుశీర్షము లేవి కలవో, ఏతాః=ఇవి, ప్రాణభృతః=ప్రాణమును ధరించినవియు, చక్షుష్మతీః=చక్షుస్సు కలవియునగు, ఇష్టకాః ఏవ=ఇష్టకలే. పశుశీర్షాణి=పశుశిరస్సులను, ఉపదధాతి యత్=ఉపధానము చేయుచున్నచో, తాభిరేవ=ఆ యిష్టకలచేతనే, యజమానః=యజమానుఁడు, అముష్మిన్ లోకే=స్వర్గలోకమునందు, ప్రాణితి=చిరకాలము జీవించును. అథో=మఱియు, తాభిరేవ=ఆ యిష్టకలచేతనే, అస్మై=ఈ యజమానునికొఱకు, ఇమే లోకాః=ఈ సర్వ లోకములు, ప్రఖ్యాన్తి=ప్రకర్షముతో ప్రకాశించును.

తాత్పర్యము: పశుశిరస్సులు భూతపూర్వగతిచే ప్రాణము కలవి, చక్షుస్సు కలవియునైన యిష్టకలే. పశుశిరస్సుల నుప ధానము చేసినచో, ఆ పశుశీర్షేష్టకలచేతనే యజమానుఁడు స్వర్గలోకమునందు చిరకాలము జీవించును. మఱియు ఆ యిష్టకలచేతనే యీ లోకము లన్నియు ఈ యజమానునికొఱకు ప్రకర్షముగ భాసించును. ఇచట మఱియొకరీతిగ పశుశీర్ష ప్రశంస చేయఁబడినది.

3. అర్థము: మేధ్యత్వాయ=పవిత్రతకొఱకు, మృదా=మట్టిచేత, అభిలిప్య=అంతటను లేపనము చేసి, ఉపదధాతి=పశుశీర్ష ములఁ నుపధానము చేయవలెను.

తాత్పర్యము: మరణించిన పశువుల శిరస్సులలో మట్టి యుండదు, కావున యజ్ఞయోగ్యత సిద్ధించుటకై ఆ పశుశీర్షములను మృత్తికచే అంతటను లేపనము చేసి ఉపధానము చేయవలెను. పశుశీర్షోపధానమునందలి ఒక విశేష మిచట చెప్పఁబడినది.

4. అర్థము: అగ్నిః యత్=అగ్ని యేది కలదో, ఏషః=ఈ యగ్ని, పశుః వై=పశురూపమే. పశవః=పశువులు, అన్నమ్=అన్నరూపము. పశుశీర్షాణి యత్=పశుశిరస్సు లనుట యేది కలదో, ఏషః=ఇది, అగ్నిః ఖలు వై=ఆగ్నియే

కదా:. (అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) అస్య–ఈ యజమానునకు, కనీయఃఅన్నమ్–అల్పమైన అన్నము, స్యాత్ ఇతి=కలుగుఁగాక యని, యమ్–ఏ యజమానుని ఉద్దేశించి, కామయేత–కోరునో, తస్య–ఆ యజమానుని నిమిత్తము, పశుశీర్షాణి–పశుశిరస్సులను. సంతరామ్=అగ్నికి అత్యంత సన్నికృష్టముగా, ఉపదధ్యాత్–ఉపధానము చేయవలెను. (తదా–అప్పుడు,) అస్య–ఈ యజమానునకు, అన్నమ్–అన్నము, కనీయఃఏవ=అల్పమైనదియే, భవతి–అగుచున్నది.

అస్య–ఈ యజమానునకు, అన్నమ్–అన్నము, సమావదేవ–జీవనయాత్ర పర్యాప్తమైనదిగానే, స్యాత్ ఇతి=ఉండవలెనని, యమ్–ఏ యజమానుని గూర్చి, (అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) కామయేత=కోరున్నో, తస్య–ఆ యజమానుని నిమిత్తము, మధ్యతఃఅగ్నికి (అత్యంత దూరమునకు–అత్యంత సమీపమునకు) మధ్యభాగమునందు, ఉపదధ్యాత్–ఉపధానము చేయవలెను. (తథా సతి–అట్లు కాఁగా,) అస్య–ఈ యజమానునకు, అన్నమ్–అన్నము, సమావదేవ–జీవన మాత్రపర్యాప్తమైనదియే, భవతి–అగుచున్నది.

అస్య–ఈ యజమానునకు, అన్నమ్=అన్నము, భూయఃబహుళముగా, స్యాత్ ఇతి–కావలయునని, యమ్–ఏ యజమానుఁనుద్దేశించి, కామయేత–కోరునో, తస్య–ఆ యజమానుని నిమిత్తము, అన్తేషు–చితికి అంతములయందు, వ్యుదూహ్య–వ్యుదూహనమగునట్లు చేసి, ఉపదధ్యాత్–ఉపధానము చేయవలెను. తథా సతి–అట్లు కాఁగా, అన్తతఃఏవ–సర్వదిగంతములనుండియే, అస్మై=ఈ యజమానునికొఱకు, (అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) అన్నమ్–అన్నమును, ఆవరున్ధే–పొందుమన్నాఁడు. అస్య–ఈ యజమానునకు, అన్నమ్–అన్నము, భూయఃఅతిబహుళము, భవతి–అగుచున్నది.

తాత్పర్యము: అగ్ని పశుసాధన మగుటచే పశురూపము. పశువులు అన్న సాధనము లగుటవే అన్న రూపములు. పశుశీర్షము లగ్ని నిష్పాదకము లగుటచే అగ్నిరూపములు. అధ్వర్యుఁడు ఏ యజమానునకు అన్నము అల్పముగానే యుండవలెనని కోరుకొనునో ఆ యజమానుని నిమిత్తము పశుశీర్షకలను అగ్నికి అత్యంత సమీపమున నుపధానము చేయవలెను. అప్పు డా యజమానునకు అల్పముగనే అన్నము లభ్య మగును.

అధ్వర్యుఁడు ఏ యజమానునకు జీవనమునకు మాత్రము సరిపోవునంతటి అన్నము కలుగవలెనని కోరునో, ఆ యజమానుని నిమిత్తము అగ్నికి అతిదూరము కాని విధముగను, అతి సమీపమును కాని విధముగను ఆ రెండింటికి మధ్యమున పశుశీర్షములనుపధానము చేయవలెను. అప్పు డా యజమానునకు తన జీవనమునకు మాత్రము సరిపోవునంతటి యన్నమే లభించును.

అధ్వర్యుఁడు ఏ యజమానునకు అన్నము అధికముగ లభించవలెనని కోరునో, చితికి నాలుగంచులందు అవసరణము చేసి పశుశీర్షములనుపధానము చేయవలెను. అట్లు చేయఁగా సర్వదిగంతములనుండియు ఆ యజమానునకు అన్నము లభించి స్వాధీన మగును. అందువలన ఆ యజమానునకు అన్నము అతిబహుళముగ లభ్య మగును. (వ్యుదూహనము=అవసరణము. ఇచట అన్వయవ్యతిరేకములచే విశేషాంతరము చెప్పఁబడినది).

దశమానువాకము సమాప్తము.

## అథ పఞ్చమకాణ్డే సప్తమ ప్రపాఠక ఏకాదశోఽనువాకః।

మూలము: స్తేగాన్దగ్ంష్ట్రాభ్యాం మణ్డూకా న్జమ్భ్యాభి రాదకాం ఖాదేనోర్జగ్ం సగ్ంసూదేనారణ్యం జామ్యా లేన మృదం బర్స్వ్యాభిఃశర్కరాభి రవకామవకాభిః శర్కరాముష్ట్రాదేన జిహ్వామవక్రన్దేవ కాలుగ్ం సరస్వతీం జిహ్వాగ్రేణ (౧)।

(స్తేగాన్ద్వావిగ్ంశతిః ౧)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే సప్తమ ప్రపాఠక ఏకాదశోఽనువాకః ॥ ౧౧ ॥

## వేదార్థదీపిక

అవతారిక: దశమానువాకమువందు వషట్కోవచనమువందలి విశేషము లభిహితమైనవి. ఈ ఏకాదశానువాకమువందు అశ్వమేధ మున కంగము లయిన మంత్రములు చెప్పఁబడుచున్నవి. ఇంతటితో అగ్నిబ్రాహ్మణము సమాప్తమైనది.

1. అర్థము: స్తేగాన్-గోకర్ణగము లనెడి క్షుద్రజంతువులయొక్క అధిష్ఠానదేవతను, దంష్ట్రాభ్యామ్-అశ్వముయొక్క ఎత్తైన దంతములచే, ప్రీణయామి-సంతోషపఱచుచున్నాము. (స్తేగాభిమానినియైన దేవతనుద్దేశించి అశ్వ దంష్ట్రలచే యాగము చేయుచున్నామని యర్థము. ఇది యొక మంత్రము.) మణ్డూకాన్-మండూకాధిష్ఠాన దేవతను, జమ్భ్యాభిఃఅశ్వముయొక్క పార్శ్వదంతములచేత, ప్రీణయామి-సంతోషపఱచుచున్నాము. (మణ్డూకాభిమాని దేవత నుద్దేశించి, అశ్వపార్శ్వ దంతముచే యాగము చేయుచున్నానని భావము. ఇది రెండవ మంత్రము. ఇట్లే మిగిలిన మంత్రములు కూడ.) ఆదకామ్-భక్షించునట్టి ప్రాణాభిమాని దేవతను, ఖాదేన-భక్షణ హేతువైన దంతవిశేషముచే, ప్రీణయామి-సంతోషపఱచున్నాను. ఊర్జమ్-రసాభిమాని దేవతను, సంసూదేన-సంతతము క్షరణము కల అశ్వ నాసికాదికముచేత, ప్రీణయామి. అరణ్యామ్-అరణ్యాభిమాని దేవతను, జామ్యాలేన-అశ్వముయొక్క ఆమాశయముచేత, (=భక్షించిన తృణము నుంచు ప్రదేశము.) ప్రీణయామి. మృదమ్-మృత్తికాభిమాని దేవతను, బర్స్వ్యాభిఃఅశ్వముయొక్క దంతమూల మాంసాదులచేత, ప్రీణయామి. అవకామ్-శైవాల సదృశ మాంసాభిమాని దేవతను, శర్కరాభిఃఱాలవలె కఠినములైన ఎముకలచే, ప్రీణయామి. శర్కరామ్-శర్కరాభిమాని దేవతను, అవకాభిఃశైవాల సదృశ మాంసములచేత, ప్రీణయామి. జిహ్వామ్-జిహ్వా (నాలుక) భిమాని దేవతను, ఉష్ట్రాదేన-ఉచ్చప్రదేశము చేత, ప్రీణయామి. కాలుమ్-జిహ్వా మూలాభిమాని దేవతను, అవక్రన్దేన-అశ్వముయొక్క శబ్దాభివ్యక్తి స్థానముచేత, ప్రీణయామి. సరస్వతీమ్-సరస్వతీ దేవతను, జిహ్వాగ్రేణ-అశ్వముయొక్క నాలుకకొనచేత, ప్రీణయామిఃసంతోషపఱచుచున్నాము. ఇచట ద్వితీయాంత పదములచే ఆ యా దేవతలు చెప్పఁబడినారు. తృతీయాంత పదములచే అశ్వాంగము లభిహితము లయినవి. పూర్వోక్తములయిన అశ్వాంగములచే స్తేగాభిమాని దేవతాదులను సంతోషపఱచుచున్నానని భావము. తాత్పర్యము స్పష్టము. ఇందలి ప్రతి మంత్రము నుచ్చరించుచు నిందు చెప్పఁబడిన అశ్వాంగములను హోమము చేయవలెను.

ఏకాదశానువాకము సమాప్తము.

## అథ పఞ్చమకాణ్డే సప్తమ ప్రపాఠకే ద్వాదశోఽనువాకః ।

మూలము: 'వాజగ్ం హనూభ్యామవ ఆస్యేనాఽఽదిత్యా శ్మశ్రుభి రుపయామ మధరేణోష్ఠేన సదుత్త రేణోత్తరేణానూకాశం ప్రకాశేన బాహ్యగ్ం స్తనయిత్నుం నిర్బాధేన నూర్యాగ్ని చక్షుర్భ్యాం విద్యుతౌ కనానకాభ్యా మశనిం మస్తిష్కేణ బలం మజ్జభిః (౧) ॥ (వాజం పఞ్చవిగ్ంశతిః ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే సప్తమ ప్రపాఠకే ద్వాదశోఽనువాకః ॥ ౧౨ ॥

### వేదార్థదీపిక

అవతారిక: ఏకాదశానువాకమునుండి పదునాలుగు అనువాకములలో అశ్వమేధాంగమంత్రము లభిహితము లయినవి. ఆ పదునాలుగు మంత్రములలో ఇది రెండవ యనువాకము.

1. అర్థము: వాజమ్=అన్నాభిమానిదేవతమ, హనూభ్యామ్=అశ్వముయొక్క దవడలచేత, ప్రీణయామి=సంతోషపఱచుచున్నాను.) అపః=ఉదక దేవతలను, ఆస్యేన=అశ్వముయొక్క ముఖముచేత, ప్రీణయామి. ఆదిత్యాన్=దేవతలను, శ్మశ్రుభిః=అశ్వముయొక్క మీసములచేత, ప్రీణయామి. ఉపయామమ్=పృథివీ దేవతను, అధరేణ ఓష్ఠేన=అశ్వముయొక్క క్రిందిపెదవిచేత, ప్రీణయామి. సత్=ద్యులోకాభిమాని దేవతను, ఉత్తరేణ ఓష్ఠేన=అశ్వముయొక్క పైపెదవిచేత, ప్రీణయామి. అనూకాశమ్=ద్యావాభూముల మధ్యభాగాభిమాని దేవతమ, అన్తరేణ=అశ్వముయొక్క ఓష్ఠముల మధ్యభాగముచేత, ప్రీణయామి. బాహ్యమ్=బ్రహ్మాండ బాహ్య ప్రదేశాభిమానిదేవతను, ప్రకాశేన=అశ్వముయొక్క అభ్యంతర ప్రకాశ స్థానముచేత, ప్రీణయామి. స్తనయిత్నుమ్=మేఘదేవతమ, నిర్బాధేన=అశ్వముయొక్క గమన కాలీన శబ్దముచేత, ప్రీణయామి. నూర్యాగ్ని=నూర్యాగ్ని దేవతలమ, చక్షుర్భ్యామ్=అశ్వముయొక్క నేత్రములచేత, ప్రీణయామి. విద్యుతౌ=వృష్టికాలీన, తదితర కాలీన విద్యుద్దేవతలమ, కనానకాభ్యామ్=అశ్వముయొక్క అక్షిగోళమునందలి కృష్ణ మండలముల (నల్ల గ్రుడ్ల) చేత, ప్రీణయామి. అశనిమ్=అశన్యభిమానదేవతమ, (అశని=పిడుగు) మస్తిష్కేణ=అశ్వముయొక్క తలమెదడుచేత, ప్రీణయామి. బలమ్=బలాభిమాని దేవతమ, మజ్జభిః=అశ్వముయొక్క ఎముకలయందలి నేతిచేత, ప్రీణయామి. (తాత్పర్యము సులభము. ప్రీణయామి అను క్రియావదము ప్రతివాక్యమునందు అధ్యాహృతమైనది.)

ద్వాదశానువాకము సమాప్తము.

## అథ వఞ్చమకాణ్డే పఞ్చమ ప్రపాఠకే త్రయోదశాఽనువాకః।

మూలము : [1]కూర్మాళ్ళపై రచ్ఛలాభిః కపిఞ్జలాపెన్తామ కుక్షికాభిర్జవం జఙ్ఘాభిరగదం జానుభ్యాం వీర్యం కుహాభ్యాం భయం ప్రచాలాభ్యాం గుహోవపక్షాభ్యా మశ్వినా వగ్ంసాభ్యామదితిగ్ం శీర్ష్ణా నిర్ఋతిం నిర్బాల్మకేన శీర్ష్ణా (౧)॥ (కూర్మాన్త్ర్యోపిగ్ంశతిః।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం వఞ్చమాష్టకే పఞ్చమ ప్రపాఠకే త్రయోదశోఽనువాకః॥ ॥ ౧౩॥

1. అర్థము: కూర్మాన్-కూర్మాభిమానిదేవతలను, శఫైః-అశ్వముయొక్క కాళ్ళగిట్టలచేత, ప్రీణయామి-సంతోషపఱచుచున్నాను. కపిఞ్జలాన్-కపింజలాభిమానదేవతలను, అచ్ఛలాభిః-అశ్వముయొక్క శఫల మాంసములచేత, ప్రీణయామి. సామ=సామగానాభిమాని దేవతను, కుక్షికాభిః-అశ్వజంఘముల అధఃప్రదేశముచేత, ప్రీణయామి. జవమ్-జవాభిమాని దేవతను, జఙ్ఘాభిః=అశ్వజంఘములచేత, ప్రీణయామి. అగదమ్-ఆరోగ్యాభిమాని దేవతను, జానుభ్యామ్-అశ్వముయొక్క మోఁకాళ్ళచేత, ప్రీణయామి. వీర్యమ్=బలాభిమాని దేవతను, కుహాభ్యామ్-అశ్వ హస్తముల మధ్యసంధులచేత, ప్రీణయామి. భయమ్-భయాభిమాని దేవతను, ప్రచాలాభ్యామ్-అశ్వపాదముల ఉపరిప్రదేశములచేత, ప్రీణయామి. గుహా=గుహాభిమాని దేవతను, ఉపవక్షాభ్యామ్-అశ్వముయొక్క పార్శ్వములచేత, ప్రీణయామి. అశ్వినౌ-అశ్వినీ దేవతలను, అంసాభ్యామ్-అశ్వముయొక్క ముఁపులచేత, ప్రీణయామి. అదితిమ్-అదితిదేవతను, శీర్ష్ణా-అశ్వముయొక్క శిరస్సుచేత, ప్రీణయామి. నిర్ఋతిమ్-నిర్ఋతి దేవతను. నిర్బాల్మకేన-కేశ రహితమైన, శీర్ష్ణా-శిరస్సుచేత, ప్రీణయామి. అశ్వమేధాంగ మంత్ర ప్రతిపాదకానువాకములలో ఇది మూఁడవ యనువాకము. తాత్పర్యము స్పష్టము. కపింజలము-కముఁజుపిట్ట. జంఘము-పిక్క.

త్రయోదశానువాకము సమాప్తము.

## అథ వఞ్చమకాణ్డే పఞ్చమ ప్రపాఠకే చతుర్థోఽనువాకః।

మూలము: [1]యోక్త్రం గృభ్ణామి ర్యగమనతేన చిత్తం మన్యాభిః సంక్రోశాన్ప్రీణై ఃప్రకాశేన త్వచం పరాకాశేనాన్తరాం మశకాన్కేశైరిన్ద్రగ్ం స్వపసా వహేన బృహస్పతిగ్ం శకునిసాదేన రథముష్ణిహాభిః (౧)॥ (యోక్త్రం మేకవిగ్ంశతిః।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం వఞ్చమాష్టకే పఞ్చమప్రపాఠకే చతుర్థోఽనువాకః॥ ౧౪॥

## వేదార్థదీపిక

1. అర్థము: యోక్త్రమ్=దర్భమయ బంధన సాధనాభిమాని దేవతను, గృభ్ణామి=అశ్వకక్ష (చంక)లచేత, ప్రీణయామి=సంతోషపఱచుచున్నాను. యుగమ్=కృత త్రేతాది యుగాభిమాని దేవతను, ఆనతేన=అశ్వముయొక్క గ్రీవాప్రదేశముచేతను, చిత్తమ్=చిత్తాభిమాని దేవతను, మన్యాభిః=గ్రీవా రేఖలచేత, ప్రీణయామి. సంక్రోశాన్=ఆలమందల నభిమానించియుండు దేవతలను, ప్రాణై ఃఅశ్వముయొక్క ప్రాణములచేత, ప్రీణయామి. త్వచమ్=త్వగింద్రియాభిమాని దేవతను, ప్రకాశేన=అశ్వముయొక్క బాహ్యరూపముచేత, ప్రీణయామి. అన్తరామ్=అభ్యంతర దేశాభిమాని దేవతను, పరాకాశేన=అశ్వముయొక్క అభ్యంతర రూపముచేత, ప్రీణయామి. మశకాన్=మశక(=దోమ)భిమాని దేవతను, కేశై ఃఅశ్వకేశములచేత, ప్రీణయామి. ఇంద్రమ్=ఇంద్రదేవతను, స్వపసా=శోభన వ్యాపారము గల, వహేన=ఆంగబలముచేత, ప్రీణయామి. బృహస్పతిమ్=బృహస్పతి దేవతను, శకునిసాదేన=అశ్వముయొక్క లో కడుపుచేత, ప్రీణయామి. రథమ్=రథాభిమాని దేవతను, ఉష్ణిహాభిఃరథవాహన దేశములచేత, ప్రీణయామి. (తాత్పర్యము స్పష్టము. అశ్వమేధాంగ మంత్ర ప్రతిపాదకానువాకములలో నిది నాల్గవది).

చతుర్థానువాకము సమాప్తము.

---

## అథ వఞ్చమకాణ్డే సప్తమ ప్రపాఠకే వఞ్చదశోఽనువాకః ।

మూలము: [1]మిత్రావరుణౌ శ్రోణీభ్యా మిన్ద్రాగ్నీ శిఖణ్డాభ్యా మిన్ద్రాబృహస్పతీ ఊరుభ్యా మిన్ద్రావిష్ణూ అష్ఠీవద్భ్యాగ్గ్ం సవితారం పుచ్ఛేన గన్ధర్వా శ్ఛేపేనాప్సరసో ముష్కాభ్యాం పవమానం పాయునా పవిత్రం పోత్రాభ్యా మాక్రమణగ్గ్ం స్థూరాభ్యాం ప్రతిక్రమణం తుష్ఠాభ్యామ్ (౧) ॥

(మిత్రావరుణౌ ద్వావిగ్గ్ంశతిః ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం వఞ్చమాష్టకే సప్తమ ప్రపాఠకే వఞ్చదశోఽనువాకః ॥ ౧౫ ॥

### వేదార్థదీపిక

1. అర్థము: మిత్రావరుణౌ-మిత్రావరుణ దేవతలను, శ్రోణీభ్యామ్-అశ్వ జఘనగత మాంసములచేత, ప్రీణయామి. ఇన్ద్రాగ్నీ-ఇంద్రాగ్ని దేవతలను, శిఖణ్డాభ్యామ్-అశ్వజఘనముల క్రిందిభాగములందలి మాంసములచేత, ప్రీణయామి. ఇన్ద్రాబృహస్పతీ-ఇంద్ర దేవతను, బృహస్పతి దేవతను, ఊరుభ్యామ్-అశ్వముయొక్క ఊరువుల (తొడల) చేత, ప్రీణయామి. ఇన్ద్రావిష్ణూ-ఇంద్ర దేవతను, విష్ణు దేవతను, అష్ఠీవద్భ్యామ్-అశ్వ జంఘముల పృష్ఠభాగ (గతమాంస) ములచేత, ప్రీణయామి. సవితారమ్=సవిత్(సూర్య) దేవతను, పుచ్ఛేన=అశ్వ పుచ్ఛముచేత, ప్రీణయామి. గంధర్వాన్-గంధర్వదేవతలను, శేపేన-అశ్వ శేపగత మాంస ముచేత, ప్రీణయామి. అప్సరసః-అప్సరస దేవతలను, ముష్కాభ్యామ్-అశ్వ వృషణగత మాంసముల చేత, ప్రీణయామి. పవమానమ్-వాయు దేవతను, పాయునా-అశ్వముయొక్క గుదస్థానమునందలి మాంసముచేత, ప్రీణయామి. పవిత్రమ్-పవిత్రాభిమాని దేవతను, పోత్రాభ్యామ్-అశ్వ పాయుసమీపవర్తి మాంసములచేత, ప్రీణయామి. ఆక్రమణమ్-ఆక్రమణాభిమాని దేవతను, స్థూరాభ్యామ్-అశ్వపాయు సమీపవర్తి మాంసములచేత, ప్రీణయామి. ప్రతిక్రమణమ్-ప్రతిక్రమణాభిమాని దేవతను, తుష్ఠాభ్యామ్-అశ్వపాయు పమీపవర్తి మాంసములచేత, ప్రీణయామి. (తాత్పర్యము స్పష్టము. ఇది అశ్వమేధాంగ మంత్ర ప్రతిపాదకానువాకములలో పంచమానువాకము).

పంచదశానువాకము పమాప్తము.

## అథ పఞ్చమకాణ్డే సప్తమ ప్రపాఠకే షోడశోఽనువాకః ।

మూలము: ఇన్ద్రస్య క్రోడోఽదిత్యై పాజస్యం దిశాం జత్రవో జీమూతా స్హృదయాయశాఖ్యా మన్తరిక్షం పురితతా నభ ఉదర్యేణేన్ద్రాణీం ప్లీహ్న వల్మీకాన్క్లోమ్న గిరీన్ప్లాశిభిః సముద్రముదరేణ వైశ్వానరం భస్మనా (౧) ॥ (ఇన్ద్రస్య ద్వావిగ్ంశతిః ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే సప్తమ ప్రపాఠకే షోడశోఽనువాకః ॥ ౧౬ ॥

## వేదార్థదీపిక

1. అర్థము: ఇన్ద్రస్య=ఇంద్రునకు, క్రోడః=అశ్వ గళభాగము, అర్పితః=అర్పింపఁబడినది. అదిత్యై=అదితి దేవత కొఱకు, పాజస్యమ్=అశ్వ పాదతల భాగము, అర్పితమ్. దిశామ్=దిగ్దేవతలకు, జత్రవః=అశ్వాంస సమీపమునందలి అస్థులు, అర్పితాః. జీమూతాన్=మేఘాభిమాని దేవతలను, హృదయాయ శాఖ్యామ్=అశ్వము యొక్క హృదయ మధ్యమునందలి అష్టదలరూప మాంసపద్మముచేతమ, ఆ మాంసపద్మమును చుట్టుకొని యుండు మాంసముచేతమ, ప్రీణయామి, అన్తరిక్షమ్=అంతరిక్ష దేవతను, పురితతా=అశ్వముయొక్క ప్రేగులచేత, ప్రీణయామి. నభః=నభోఽభిమాని దేవతను, ఉదర్యేణ=ఉదరగత మాంసముచేత, ప్రీణయామి. ఇన్ద్రాణీమ్=ఇంద్రాణీ దేవతను, (ఇంద్రునిభార్య శచీదేవి.), ప్లీహ్న=అశ్వముయొక్క ఉదర పార్శ్వమునందలి మాంసఖండముచేత, ప్రీణయామి. వల్మీకాన్=వల్మీకాభిమాని దేవతలను, (వల్మీకము=పుట్ట.) క్లోమ్న=అశ్వముయొక్క ఉదర పార్శ్వగత మాంసఖండముచేత, ప్రీణయామి. గిరీన్=పర్వతాభిమాని దేవతలను, ప్లాశిభిః=అశ్వముయొక్క ఉదరపార్శ్వ సమీపమునందలి మాంసములచేత, ప్రీణయామి. సముద్రమ్=సముద్ర దేవతను, ఉదరేణ=అశ్వముయొక్క ఉదరగత మాంసముచేత, ప్రీణయామి. వైశ్వానరమ్=వైశ్వానర దేవతను, భస్మనా=అశ్వసంబంధి జీర్ణ తృణాదికముచేత, ప్రీణయామి. (పూర్వానువాకము అందు ద్వితీయా విభక్త్యంతముచేతనే దేవతానిర్దేశము చేయఁబడినది. ఈ యనువాకమునందు షష్ఠీ చతుర్థ్యంతములచేఁ గూడ దేవతానిర్దేశము చేయఁబడినది. తాత్పర్యము స్పష్టము. పురితతా. 'పురితత్' అను తకారాంతశబ్దమున కిది తృతీయైకవచనాంతము.

షోడశానువాకము సమాప్తము.

## అథ పఞ్చమకాణ్డే పఞ్చమ ప్రపాఠకే సప్తదశోఽనువాకః ।

మూలము: [1]పూష్టో వనిష్ఠురన్తాహే స్థూరగుదా సర్పాన్గుదాభిర్ఋతూ న్పృష్టీభిర్దివం పృష్ఠేన వసూనాం ప్రథమా కీకసా రుద్రాణాం ద్వితీయాఽఽదిత్యానాం తృతీయాఽఙ్గిరసాం చతుర్థీ సాధ్యానాం పఞ్చమీ విశ్వేషాందేవానాగ్ం షష్ఠీ (౧) ॥ (పూష్ణ శ్చతుర్వింశతిః ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే సప్తమ ప్రపాఠకే సప్తదశోఽనువాకః ॥ ౧౭ ॥

## వేదార్థదీపిక

1. అర్థము: పూష్ణః=పూషదేవతకు, వనిష్ఠుః=ప్రౌఢమంత్రాదిదేవతకు, అన్తాహేః=అన్తమైన పర్వదేవతకు, స్థూరగుదా=అశ్వముయొక్క గుదకాండమునందలి స్థూలభాగము, అర్పితా. పర్వాన్=పర్వదేవతలను, గుదాభిః=అశ్వగుదకాండముయొక్క సూక్ష్మభాగములచేత, ప్రీణయామి. ఋతూన్=ఋతుదేవతలను, పృష్టీభిః=అశ్వగుదసమీపవర్తి నరములచేత, ప్రీణయామి. దివమ్=ద్యులోకాభిమాని దేవతను, పృష్ఠేన=అశ్వముయొక్క ఊర్ధ్వభాగముచేత, ప్రీణయామి. వసూనామ్=వసుదేవతలకు, ప్రథమా కీకసా=అశ్వముయొక్క ఊర్ధ్వభాగసమీపవర్తియగు మొదటి అస్థివిశేషము, (సమర్పయతే=సమర్పించబడుచున్నది). రుద్రాణామ్=రుద్రదేవతకు, ద్వితీయా=రెండవ అస్థివిశేషము, ఆదిత్యానామ్=ఆదిత్య దేవతలకు, తృతీయా=మూడవ కీకస, అఙ్గిరసామ్=మహర్షులకు, చతుర్థీ=నాల్గవ కీకస, సాధ్యానామ్=సాధ్యదేవతలకు, పఞ్చమీ=అయిదవ కీకస, విశ్వేషాం దేవానామ్=విశ్వేదేవతలకు, షష్ఠీ=ఆరవ కీకస, సమర్ప్యన్తే=సమర్పించబడుచున్నవి. కీకసా=అశ్వోర్ధ్వభాగ సమీపవర్తియైన అస్థివిశేషము. తాత్పర్యము స్పష్టము. ఇచట గూడ షష్ఠ్యంతములచే దేవతలు చెప్పబడినారు.

సప్తదశానువాకము సమాప్తము.

---

## అథ పఞ్చమకాణ్డే పఞ్చమ ప్రపాఠకేఽష్టాదశోనువాకః ।

మూలము: [1]ఓజో గ్రీవాభిర్నిర్ఋతి మష్ఠభిర్వర్ష్మం స్వపసా వహేన రుద్రస్య విచలః స్కన్ధోఽహో రాత్రయో ర్ద్వితీయోఽర్ధమాసానాం తృతీయో మాసాం చతుర్థ ఋతూనాం పఞ్చమఃసంవత్స రస్య షష్ఠః (౧) ॥ (ఓజోవిగ్ంశతిః ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే పఞ్చమ ప్రపాఠకేఽష్టాదశోనువాకః ॥ ౧౮ ॥

## వేదార్థదీపిక

1. అర్థము: ఓజఃశబ్దేన తేజోఽభిమాని దేవతమ, గ్రీవాభిఃశబ్దేన అశ్వముయొక్క మెడనరములచేత, ప్రీణయామి=సంతోషపఱచు చున్నాను. నిర్ఋతిమ్=నిర్ఋతి దేవతను, అష్ఠభిఃశబ్దేన అశ్వముయొక్క ఎముకలచేత, ప్రీణయామి. ఇన్ద్రిమ్=ఇంద్రుని, స్వపసా వహేన=శోభనకర్మమ వహించుటకు సమర్థమైన యశ్వముయొక్క వహనయోగ్య ప్రదేశముచేత, ప్రీణయామి. రుద్రస్య=రుద్రదేవునకు, విచలఃశబ్దేన అశ్వముయొక్క అత్యంత చంచలమైన శరీరభాగము. అహోరాత్రయోఃశబ్దేన అహోరాత్రాభిమాని దేవతలకు, ద్వితీయఃశబ్దేన అశ్వశరీర ద్వితీయ భాగము. అర్ధమాసానామ్=అర్ధమాసాభిమాని దేవతలకు, తృతీయఃశబ్దేన అశ్వశరీర తృతీయభాగము. మాసామ్=మాసాభిమాని దేవతలకు, చతుర్థఃశబ్దేన అశ్వశరీర చతుర్థ భాగము. ఋతూనామ్=ఋతు దేవతలకు, పఞ్చమఃశబ్దేన అశ్వశరీర పంచమ భాగము. సంవత్సరస్యశబ్దేన సంవత్సరాభిమాని దేవతకు, షష్ఠఃశబ్దేన అశ్వశరీర షష్ఠభాగము. స్కంధమనఁగా శరీరము, మూఁపు అని కూడ అర్థము. తత్తదవయవ భేదముచే అది ఆరు భాగములుగా నుండును. అందు ఒక భాగము అత్యంత చంచలమై యుండును. ఆ చంచలభాగము రుద్రునకు సమర్పించఁబడును. అహోరాత్రాది దేవతలకు ద్వితీయాది భాగములు సమర్పించఁబడును. 'మాస్' అను పకారాంతశబ్దమునకు 'మాసామ్' అను షష్ఠ్యంతరూపము. తాత్పర్యము స్పష్టము.

అష్టాదశానువాకము సమాప్తము.

## అథ పఞ్చమకాణ్డే సప్తమ ప్రపాఠక ఏకోనవింశానువాకః।

మూలము: ఆనన్దం నన్దథునా కామం ప్రత్యాసాభ్యాం భయగ్ం శీతిమభ్యాం ప్రశిషం ప్రశాసాభ్యాగ్ం సూర్యాచన్ద్రమసౌ వృక్యాభ్యాగ్ం శ్యామశబలౌ మతస్నాభ్యాం వ్యుష్టిగ్ం రూపేణ నిర్ముక్తిం మరూపేణ (౧)॥ (ఆనన్దగ్ం షోడశ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం పఞ్చమాష్టకే సప్తమ ప్రపాఠక ఏకోనవింశోఽనువాకః ॥౧౯॥

## వేదార్థదీపిక

1. అర్థము: ఆనన్దమ్-ఆనందాభిమాని దేవతను, నన్దథునా-అశ్వముయొక్క గుహ్యేంద్రియముచేత, ప్రీణయామి-సంతోషపఱచుచున్నాము. కామమ్-కామ దేవతను, ప్రత్యాసాభ్యామ్-అశ్వ గుహ్యావయవ సమీపమునందుండునట్టి అవయవ యుగళములచేత, ప్రీణయామి. భయమ్-భయాభిమాని దేవతను, శీతిమభ్యామ్=అశ్వ గుహ్యావయవ సమీపవర్తులయిన అవయవ యుగళములచేత, ప్రీణయామి. ప్రశిషమ్-ప్రశీర్దేవతను, ప్రశాభ్యామ్-పూర్వోక్తములయిన అవయవ యుగళములచేత, ప్రీణయామి. సూర్యాచన్ద్రమసౌ=సూర్యుని చంద్రుని, వృక్యాభ్యామ్-అశ్వ పార్శ్వద్వయమునందలి మాంసగ్రంథులచేత, ప్రీణయామి. శ్యామశబలౌ-శ్యామ శబల వర్ణాభిమాని దేవతలను, మతస్నాభ్యామ్-అశ్వ పార్శ్వద్వయ సమీపవర్తి మాంసగ్రంథుల చేత, ప్రీణయామి. వ్యుష్టిమ్-సమృద్ధ్యభిమాని దేవతను, రూపేణ=అశ్వముయొక్క సమీచీనమైన ఆకారము చేత, ప్రీణయామి. నిర్ముక్తిమ్-నిర్ముక్తి దేవతను, అరూపేణ-అసమీచీన రూపముచేత, ప్రీణయామి. ఇవట ప్రత్యాశ, శీతిమ, ప్రశాస శబ్దములు సమానార్థకములు. తాత్పర్యము స్పష్టము. అశ్వమేధాంగ మంత్ర ప్రతిపాదకానువాకములలో నిది నవమానువాకము.

ఏకోనవింశానువాకము సమాప్తము.

---

## అథ వఇ్చమ కాణ్డే పఞ్చమ ప్రపాఠకే వింశానువాకః ।

మూలము: [1]అహర్మాగ్ంసేన రాత్రిం పీవసాఽఽపో యూషేణ ఘృతగ్ం రసేన శ్యాం వసయా దూషీకాభి ర్హ్రాదునిం మత్రుభిః పుష్ట్యాం దివగ్ం రూపేణ నక్షత్రాణి ప్రతిరూపేణ పృథివీం చర్మణా ఛవిం ఛవ్యోపాకృతాయ స్వాహాఽఽలబ్ధాయ స్వాహా హుతాయ స్వాహా (౧) ॥ (అహరష్టావిగ్ంశతిః।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం వఇ్చమాష్టకే సప్తమ ప్రపాఠకే వింశోఽనువాకః ॥ ౨౦ ॥

## వేదార్థదీపిక

1. అర్థము: అహః=అహరభిమాని దేవతను, మాంసేన=అశ్వముయొక్క మాంసముచేత, ప్రీణయామి=సంతోషపఱచుచున్నాను. రాత్రిమ్=రాత్రిదేవతమ, పీవసా=అశ్వ మాంసగత ద్రవవిశేషముచేత, ప్రీణయామి. ఘృతమ్=ఘృతాభిమాని దేవతను, రసేన=అశ్వ మాంసగత ద్రవవిశేషముచేత, ప్రీణయామి. శ్యామ్=ఏతన్నామక దేవతను, వసయా=అశ్వ మాంసగత ద్రవవిశేషముచేత, ప్రీణయామి. హ్రాదునిమ్, వత్రాయుధాభిమాని దేవతను, దూషీకాభిః=అశ్వనేత్ర మలములచేత, (ప్రీణయామి.) పుష్ట్యామ్=ఏతన్నామక దేవతమ, మత్రుభిః=అశ్వ నేత్రజలములచేత, ప్రీణయామి. దివమ్=ద్యులోకాభిమాని దేవతమ, రూపేణ=అశ్వ నేత్రగోలకముచేత, ప్రీణయామి. నక్షత్రాణి=నక్షత్రాభిమాని దేవతలను, ప్రతిరూపేణ=అశ్వనేత్రగోలక ప్రతిబింబముచేత, ప్రీణయామి. పృథివీమ్=పృథివీ దేవతమ, చర్మణా=అశ్వముయొక్క కండి ఱెప్పల వెంట్రుకల సముదాయముచే, ప్రీణయామి. ఛవిమ్=కాంత్యభిమాని దేవతను, ఛవ్యా=అశ్వ నేత్రగత కాంతిచేత, ప్రీణయామి. ఉపాకృతాయ=ఉపాకృతాశ్వాభిమాని దేవతకొఱకు, స్వాహా=ఈ హవిస్సు హుతమగుఁగాక. ఆలబ్ధాయ=ఆలబ్ధాశ్వాభిమాని దేవతకొఱకు, స్వాహా=ఈ హవిస్సు హుత మగుఁగాక. హుతాయ=హుతాశ్వాభిమాని దేవత కొఱకు, స్వాహా=ఈ హవిస్సు హుత మగుఁగాక. ఉపాకృతాయ=ఆలంభనమునకు పూర్వము మంత్రముచే అభిమంత్రించిన అశ్వము నభిమానించియుండు దేవతకొఱకు. ఆలబ్ధాయ=ఆలంభనము చేయఁబడిన యశ్వము నభిమానించియుండు దేవతకొఱకు. హుతాయ=హవీరూపమున హోమము చేయఁబడిన అశ్వము నభిమానించియుండు దేవతకొఱకు. తాత్పర్యము స్పష్టము. అశ్వమేధాంగ మంత్ర ప్రతిపాదకానువాకములలో నిది దశమానువాకము.

వింశానువాకము సమాప్తము.

## అథ వళ్ళమకాణ్డే సప్తమ ప్రపాఠక ఏకవింశానువాకః।

మూలము: 1అగ్నేః పక్షతిః సరస్వత్యై నివక్షతిః సోమస్య తృతీయాఽపాం చతుర్థ్యోషధీనాం వళ్ళమీ సంవత్సరస్య షష్ఠీ మరుతాగ్ం సప్తమీ బృహస్పతే రష్టమీ మిత్రస్య నవమీ వరుణస్య దశమీ న్ద్రస్యైకాదశీ విశ్వేషాం దేవానాం ద్వాదశీ ద్యావాపృథివ్యోః పార్శ్వం యమస్య పాటూరః (౧)॥ (అగ్నేరేకాన్నత్రిగ్ంశత్।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం వళ్ళమాష్టకే సప్తమ ప్రపాఠక ఏకవింశోఽనువాకః॥ ౨౧॥

## వేదార్థదీపిక

1. అర్థము: దక్షిణ పార్శ్వమూలమునందు ఉండునట్టి యొకానొక అవయవమునకు పక్షతి యని పేరు. దానికి ప్రక్కన నుండునట్టి అవయవమువకు నివక్షతి యని పేరు. ఆ విధముగ వరుసగా వంద్రెండు భాగము లుండును. అవి యిచట సమర్పింపఁబడు హవిస్సులుగాఁ జెప్పఁబడుచున్నవి.

అగ్నేః=అగ్నికి, పక్షతిః=అశ్వముయొక్క పక్షతి, (సమర్ప్యతే సమర్పింపఁబడుచున్నది). సరస్వత్యై=సరస్వతీ దేవతకొఱకు, నివక్షతిః=నివక్షతి. సోమస్య=సోమదేవునకు, తృతీయా=తృతీయ పక్షతి. అపామ్=ఉదక దేవతలకు, చతుర్థీ=చతుర్థ పక్షతి. ఓషధీనామ్=ఓషధ్యభిమాని దేవతలకు, వళ్ళమీ=వంచమ పక్షతి. సంవత్సరస్య=సంవత్సరాభిమాని దేవతకు, షష్ఠీ=షష్ఠ పక్షతి. మరుతామ్=మరుద్దేవతలకు, సప్తమీ=సప్తమ పక్షతి. బృహస్పతేఃకి, అష్టమీ=అష్టమ పక్షతి. మిత్రస్య=మిత్ర దేవతకు, నవమీ=నవమ పక్షతి. వరుణస్య=వరుణ దేవునకు, దశమీ=దశమ పక్షతి. ఇన్ద్రస్య=ఇంద్రునకు, ఏకాదశీ=వదునొకండవ పక్షతి. విశ్వేషాం దేవానామ్=విశ్వేదేవతలకు, ద్వాదశీ=ద్వాదశ పక్షతి. ద్యావాపృథివ్యోఃద్యావాపృథివ్యభిమాని దేవతలకు, పార్శ్వమ్=అశ్వముయొక్క పార్శ్వము. యమస్య=యమునకు, పాటూరఃపూర్వోక్త పక్షతులకు మూలమైన అస్థిపార్శ్వ విశేషము. పక్షత్యాదు లగ్నాద్యది దేవతలకు సమర్పింపఁబడుచున్నవి. హవిస్సుగా హోమము చేయఁబడుచున్నవని యర్థము. తాత్పర్యము స్పష్టము. అశ్వమేధాంగ మంత్ర ప్రతిపాదకానువాకములలో నిది యేకాదశానువాకము.

ఏకవింశానువాకము సమాప్తము.

## అథ వఞ్చమకాణ్డే సప్తమ ప్రపాఠకే ద్వావింశోఽనువాకః।

మూలము: [1]వాయోః పక్షిణిః సరస్వతో నిపక్షతి శ్చన్ద్రమస స్తృతీయా వక్ష్రాణాం చతుర్థీ నవితుః వఞ్చమీ రుద్రస్య షష్ఠీ సర్వాణాగ్ం సప్తమ్యర్యమ్ణోఽష్టమీ త్వష్టుర్నవమీ ధాతుర్దశమీన్ద్రాగ్న్యా ఏకాదశ్యదిత్యై ద్వాదశీ ద్యావాపృథివ్యోః పార్శ్వం యమ్యై పాటూరః (౧)॥

(వాయోరష్టావిగ్ంశతిః।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం వఞ్చమాష్టకే సప్తమ ప్రపాఠకే ద్వావింశోఽనువాకః॥ ౨౨॥

## వేదార్థదీపిక

1. అర్థము: ఉత్తరపార్శ్వమూలమునందు ఉన్న యవయవ విశేషముల వరున పక్షతి యనఁబడును. పూర్వానువాకము నందు దక్షిణ పార్శ్వమూలమున ఉన్న పక్షతి చెప్పఁబడినది.) ఇచట ఉత్తర పార్శ్వ మూలమునకు సంబంధించిన పక్షతి చెప్పఁబడుచున్నది. తత్తదనంతరభావి పక్షతులు తృతీయాదిపక్షతులని యర్థము.

వాయోః=వాయుదేవతకు, పక్షతిః=పక్షతి, సమర్ప్యతే=సమర్పింపఁబడుచున్నది. సరస్వతః=సరస్వద్దేవతకు, నిపక్షతిః=నిపక్షతి. (అర్థము పూర్వానువాకమునందు చెప్పఁబడినది.) చన్ద్రమసః=చంద్రునకు, తృతీయా=తృతీయ పక్షతి. నక్షత్రాణామ్=నక్షత్రాభిమాని దేవతలకు, చతుర్థీ=చతుర్థ పక్షతి. సవితుః=సవితృ దేవతకు, వఞ్చమీ=వంచమ పక్షతి. రుద్రస్య=రుద్ర దేవతకు, షష్ఠీ=షష్ఠ పక్షతి. సర్వాణామ్=సర్వ దేవతలకు, సప్తమీ=సప్తమ పక్షతి. అర్యమ్ణఃఅర్యమన్దేవతకు (సూర్యునకు), అష్టమీ=అష్టమ పక్షతి. త్వష్టుఃత్వష్టృ దేవతకు, నవమీ=నవమ పక్షతి. ధాతుఃబ్రహ్మకు, దశమీ=దశమ పక్షతి. ఇన్ద్రాగ్న్యోఃఇంద్రాణీ దేవతకు, ఏకాదశీ=ఏకాదశ పక్షతి. అదిత్యైఅదితి దేవతకు (భూదేవతకు), ద్వాదశీ=ద్వాదశ పక్షతి. ద్యావాపృథివ్యోఃద్యావాపృథివీ దేవతలకు, పార్శ్వమ్=అశ్వముయొక్క పార్శ్వభాగము. యమ్యైయమి దేవతకు, పాటూరఃపూర్వోక్త పక్షతులకు మూలమైన అస్థిపార్శ్వ విశేషము. వాయ్వాది దేవతలకు అశ్వసంబంధములయిన పక్షతులు సమర్పింపఁబడుచున్నవి. హోమము చేయఁబడుచున్నవని భావము. తాత్పర్యము స్పష్టము. అశ్వమేధాంగ మంత్ర ప్రతిపాదకానువాకములలో నిది ద్వాదశానువాకము.

ద్వావింశానువాకము సమాప్తము.

## అథ వఞ్చమకాణ్డే సప్తమ ప్రపాఠకే త్రయోవింశోఽనువాకః ।

మూలము: [1]వస్తా మనూవృగ్ణ్యాగ్ం సంతతిగ్ం స్నావన్యాభ్యాగ్ం శుకాన్పిత్తేన హరిమాణం యక్ష్మా హలీక్ష్ణా న్పావతేన కూశ్మాళ్భకిభిః శవర్తానూవధ్యేన శునో విశసనేన సర్పాంల్లోహితగన్ధేన వయాంగ్సి వక్వగన్ధేన పిపీలికాః ప్రశాదేన (౧) ॥ (వస్థాం ద్వావిగ్ంశతిః ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం వఞ్చమాష్టకే సప్తమ ప్రపాఠకే త్రయోవింశోఽనువాకః ॥ ౨౩ ॥

## వేదార్థదీపిక

1. అర్థము: వస్థామ్=వధిదేవతను, అనూవృగ్ణ్యామ్-అశ్వ పార్శ్వద్వయ గత మాంసగ్రంథుల సమీపమునందలి మాంస ఖండములచేత, ప్రీణయామి=సంతోషపఱచుచున్నాను. సంతతిమ్-సంతత్యభిమాని దేవతను, స్నావన్యా భ్యామ్-సూక్ష్మము అయిన సరముల యొక్క మూలములచేత, ప్రీణయామి. శుకాన్-శుకాభిమాని దేవతను, పిత్తేన-అశ్వసంబంధియైన పిత్తమనెడి ధాతు విశేషముచేత, ప్రీణయామి. హరిమాణమ్-ఏతన్నామక దేవతను, యక్ష్మా-అశ్వసంబంధి పిత్తగత వర్ణవిశేషముచేత, ప్రీణయామి. హలీక్ష్ణాన్-హలీక్ష్ణ దేవతను, పావతేన-అశ్వసంబంధమైన అపానవాయువుచేత, ప్రీణయామి. కూశ్మాన్-ఏతదభిమాని దేవతను, శకభిః-శకృత్పిండములచేత, ప్రీణయామి. శవర్తాన్-జలాధిష్ఠాన దేవతలను, ఊవధ్యేన-అశ్వముయొక్క అవక్వ శకృత్తుచేత, ప్రీణయామి. శునః-ఏతదభిమాని దేవతను, విశసనేన--అశ్వముయొక్క ఛిన్న స్థానముచేత, ప్రీణయామి. సర్పాన్=సర్పాభిమాని దేవతలను, లోహితగన్ధేన-లోహిత గంధముచేత, ప్రీణయామి. వయాంసి=పక్ష్యభిమాన దేవతలను, వక్వగంధేన-వక్వ గంధముచేత, ప్రీణయామి. పిపీలికాః-పిపీలికాభిమాని దేవతను, ప్రశాదేన-అశ్వ విశసనకాల వలిత మాంసలేశ విశేషముచేత, ప్రీణయామి. ఆశ్చర్యము ప్రష్టము. ఇది అశ్వమేధాంగ మంత్ర ప్రతిపాదకాను వాకములలో త్రయోదశానువాకము.

త్రయోవింశానువాకము సమాప్తము.

అథ వఙ్కమకాణ్డే పఞ్చమ ప్రపాఠకే చతుర్వింశోఽనువాకః।

మూలము: క్రమైరత్యక్రమీద్వాజీ విశ్వైర్దేవైర్యజ్ఞియైః సంవిదానః। స నో నయ సుకృతస్య లోకం
తస్య తే వయగ్ం స్వధయా మదేమ (౧) ॥ (క్రమైరష్టాదశ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం వఙ్కమాష్టకే పఞ్చమ ప్రపాఠకే చతుర్వింశోఽనువాకః॥ –౨౪॥

## వేదార్థదీపిక

1. అర్థము: (అయమ్–ఈ,) వాజీ–పూర్వోక్తావయవ సంపన్నమైన యశ్వము, యజ్ఞియైః–యజ్ఞార్హులయిన, విశ్వైః దేవైః–స్తేగాది పిపీలికాంత సర్వదేవతలతో, సంవిదానః–ఐకమత్యమును పొందినదై, క్రమైః–పాదవిన్యాసములచేత, అత్యక్రమీత్–భూ లోకము నతిక్రమించి స్వర్గ లోకమును పొందినది. (హే వాజిన్!–ఓ యశ్వమా!,) సః త్వమ్–అటువంటి నీవు, నః–మమ్ము, సుకృతస్య–పుణ్యమునకు ఫలమైన లోకమును, నయ–పొందించుము. తస్య–అటువంటి, తే–నీయొక్క తృప్తికొఱకు, వయమ్–మేము, స్వధయా–స్వధోవ లక్షితమైన ఆజ్య హవిస్సుచేత, మదేమ–హర్షమును పుట్టించెదము.

తాత్పర్యము: ఈ వదునాఱగు అనువాకములందు అభిహితము లయిన యశ్వమేధాంగ మంత్రములందు అశ్వమేధ యాగమువందు ఆలంభనీయమైన యశ్వముయొక్క సర్వాంగములు వివిధ దేవతలకు హవీరూపమున సమర్పణీయములుగా విధింపఁబడివవి. అట్టి సర్వావయవ సంపన్నమైన ఈ యశ్వము యజ్ఞార్హులయిన విశ్వదేవతలతోను, పూర్వమంత్రోక్తులయిన స్తేగాది పిపీలికాంత సర్వ దేవతలతోను ఐకమత్యము నొంది పాదవిన్యాసములచే భూ లోకము నతిక్రమించి స్వర్గలోకమును పొందినది. ఓ యశ్వమా! అటువంటి నీవు మమ్ము పుణ్యఫలమైన లోకమునకుఁ గొనిపొమ్ము. అటువంటి నీకు ఆజ్యరూప హవిస్సుచేత సంతోషమును కలుగఁజేయుదుము. పూర్వోక్త చతుర్థమంత్రగత మంత్రార్థసారముతో ముగింపు ఇచట చెప్పఁబడినది.

చతుర్వింశానువాకము సమాప్తము.

## అథ వఞ్చమకాణ్డే సప్తమ ప్రపాఠకే పఞ్చవింశోఽనువాకః ।

మూలము : ¹ద్యౌస్తే పృష్ఠం పృథివీ సధస్థ మాత్మాఽన్తరిక్షగ్ం సముద్రో యోనిః సూర్యస్తే చక్షుర్వాతః ప్రాణశ్చన్ద్రిమాః శ్రోత్రం మాసాశ్చార్ధమాసాశ్చ పర్వాణ్యృతవోఽఙ్గాని సంవత్సరో మహిమా (౧) ॥ (ద్యౌస్తే పఞ్చవిగ్ంశతిః ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం వఞ్చమాష్టకే సప్తమ ప్రపాఠకే వఞ్చవింశోఽనువాకః ॥ ౨౫ ॥

## వేదార్థదీపిక

1. అర్థము : హే అశ్వ!-ఓ యశ్వమా! ద్యౌ:-ద్యులోకము, తే-నీకు, పృష్ఠమ్-ఉపరిభాగము. పృథివీ-భూమి, సధస్థమ్-(యజమానాదులతో గూడ నీకు,) అవస్థాన హేతువు. అన్తరిక్షమ్-అంతరిక్షము ఆత్మా-(నీకు) ఉదర భాగము. సముద్ర:-సముద్రము, యోని:-(నీకు) జన్మకారణము. సూర్య:-సూర్యుడు, తే-(విరాడ్రూప మైన) నీకు, చక్షు:-నేత్రము, వాత:=వాయువు, ప్రాణ:-(నీకు) ప్రాణము. చన్ద్రిమా:-చంద్రుడు, శ్రోత్రమ్-శ్రోత్రేంద్రియము. మాసా: చ=మాసములును, చ-మఱియు, అర్ధమాసా:-అర్ధమాసములును, పర్వాణి-నీకు పర్వములు. ఋతవ:-ఋతువులు, అఙ్గాని-(నీకు) అవయవములు. సంవత్సర:=సంవత్సరము, మహిమా-(నీకు) యుద్ధజయాది రూపమైన మహిమ.

తాత్పర్యము : ఓ యశ్వమా!, ఈ ద్యులోకాదులు నీకు ఉపరిభాగాదులు. వాయువు నీకు ప్రాణము, సూర్యుడు విరాడ్రూపమైన నీకు నేత్రము. చంద్రుడు నీకు శ్రోత్రేంద్రియము. మాసాదులు నీకు పర్వములు. పవంతాది ఋతువులు నీకు హస్తపాదాద్యంగములు. సంవత్సరము నీకు యుద్ధములందు జయాదిరూపమైన మహత్త్వము. అశ్వమేధాంగ మంత్రములందు అభిహితమైన అశ్వము ఈ యశ్వమేధ బ్రాహ్మణముచే పూర్వోక్త విధముగ వర్ణింపఁబడినది.

పంచవింశానువాకము సమాప్తము.

---

అథ వళ్చమకాణ్డే సప్తమ ప్రపాఠకే షడ్వింశోఽనువాకః ।

మూలము : 1అగ్నిః పశురాసీ త్తేనాయజన్త స ఏతం లోక మజయ ద్యస్మిన్నగ్నిః స తే లోకస్తం జేష్యన్యథావ జిఘ్ర వాయుః పశురాసీ త్తేనాయజన్త స ఏతం లోక మజయ ద్యస్మిన్వాయుః స తే లోకస్తస్మాత్త్వాఽన్తరేష్యామి యది నావజిఘ్రస్యాదిత్యః పశురాసీ త్తేనాయజన్త స ఏతం లోకమజయ ద్యస్మిన్నాదిత్యః స తే లోకస్తం జేష్యసి యద్యవజిఘ్రసి (౧) ॥

(యస్మిన్నష్టౌ చ)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం వంచమాష్టకే సప్తమ ప్రపాఠకే షడ్వింశోఽనువాకః ॥ ౨౬ ॥

యో వా అయథాదీవతం త్వామగ్న ఇన్ద్రస్య చిత్తిం యథా వై వయో వై యదాకూతా ద్యాస్తే అగ్నే మయి గృహ్ణామి ప్రజావతిస్తేగాన్వాజం కూర్మాన్యోర్త్రం మిత్రావరుణా విన్ద్రస్య వూష్ణ ఓజ ఆనన్దమహరగ్నేర్వాయోః పన్థాం క్రమైర్యాస్తేఽగ్నిః పశుః షడ్వింశతిః ॥ ౨౬ ॥

యో వా ఏవాఽఽహుతి మభవ న్నధిరవరుద్ధ్యాఽఽనన్దమష్టౌ పఞ్చాశత్ ॥ ౨౭ ॥

హరిః ఓమ్ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం వళ్చమాష్టకే సప్తమః ప్రపాఠకః ॥ ౭ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయసంహితాయాం వళ్చమాష్టకః ॥ ౮ ॥

## వేదార్థదీపిక

1. అర్థము: (హే అశ్వ:-ఓ యశ్వమా:,) (అయమ్) అగ్నిఃఈ యగ్ని దేవుఁడు, (పురా-పూర్వ మొకానొక జన్మ మందు,) పశుఃఅశ్వమేధయాగ హేతువైన అశ్వ మనెడి పశువు, ఆసీత్-ఆయెను. తేన-ఆ యశ్వపశువుచేత, (కేచిత్-కొందఱు యజమానులు,) అయజన్త-యాగము చేసిరి. సఃఆ పశువు, (అగ్నిఃభూత్వా-అగ్ని దేవుఁడై,) ఏతం లోకమ్-ఈ లోకమును, అజయత్-జయించెను. యస్మిన్-ఏ లోకమునందు, సఃఅగ్నిఃఆ యగ్ని, (ఇదానీమ్-ఇప్పుడు, తిష్ఠతి-ఉంటున్నాఁడో,) సఃఅది, తే-నీకు, లోకఃలోకము, భవిష్యతి-కాఁగలదు. (త్వమ్-నీవు,) తమ్-ఆ లోకమును, జేష్యసి-జయింపఁగలవు. అథ-అందువలన, (త్వమ్-నీవు, ఇదమ్ ఉదకమ్-ఈ యుదకమును,) అవజిఘ్ర-ఆఘ్రాణించుము. (పురా-పూర్వ మొకానొక జన్మమందు,) వాయుఃవాయుదేవుఁడు, పశుఃఅశ్వమేధయాగ హేతువైన యశ్వపశువు, ఆసీత్-ఆయెను. తేన-ఆ యశ్వపశువుచేత, (కేచిత్-కొందఱు యజమానులు,) అయజన్త-యాగము చేసిరి. సఃఆ పశువు, (వాయుఃభూత్వా-వాయుదేవుఁడై,) ఏతం లోకమ్-ఈ లోకమును, అజయత్-జయించెను. యస్మిన్-ఏ లోకమునందు, సఃవాయుఃఆ వాయుదేవుఁడు, (ఇదానీమ్-ఇప్పుడు, తిష్ఠతి-ఉంటున్నాఁడో,) సఃఅది, తే-నీకు, లోకఃలోకము. (ఇదమ్ ఉదకమ్-ఈ యుదకమును, త్వమ్-నీవు,) నావజిఘ్రసి యది-ఆఘ్రాణించనిచో, తస్మాత్-ఆ లోకముమండి, త్వా-నిన్ను, అంతరేష్యామి-భ్రష్టమగునట్లు చేయఁగలను. (పురా-పూర్వ మొకానొక జన్మమందు,) ఆదిత్యఃసూర్యదేవుఁడు, పశుఃఅశ్వమేధయాగ హేతువైన యశ్వ పశువు, ఆసీత్-ఆయెను. తేన-ఆ యశ్వపశువుచేత, (కేచిత్-కొందఱు యజమానులు,) అయజన్త-యాగము చేసిరి. సఃఆ పశువు, (ఆదిత్యఃభూత్వా-సూర్యదేవుఁడై,) ఏతం లోకమ్-ఈ లోకమును, అజయత్-జయించెను. యస్మిన్-ఏ లోకమునందు, సఃఆదిత్యఃఆ సూర్యదేవుఁడు, (ఇదానీమ్-ఇప్పుడు, తిష్ఠతి-ఉంటున్నాఁడో,) సఃఅది, తే-నీకు, లోకఃలోకము. అథ-అందువలన, (త్వమ్-నీవు, ఇదమ్ ఉదకమ్-ఈ ఉదకమును,) ఆవజిఘ్రసి యది-ఆఘ్రాణించుచున్నచో, తమ్-ఆ లోకమును, జేష్యసి-జయింపఁగలవు.

తాత్పర్యము: అగ్నిఃఅగ్నిఃపశురాసీదిత్యవఘ్రాపయేత్," "అగ్నిఃపశురాసీత్" అను మంత్రములను పఠించుచు నశ్వమేధయాగ హేతువైన యశ్వముచే మదకముకు ఘ్రాణించవలెనని అశ్వమేధ బ్రాహ్మణము చెప్పినది. ఆ మంత్ర మిచట చెప్పఁబడినది. అశ్వమేధ యాగమునందు అశ్వము నాలంభనము చేయుటకు ముందు అశ్వమును నీరు ఘ్రాణించు సమయమున యజమానుఁ డీ విధముగ అనును.

ఓ యశ్వమాఃఈ యగ్ని వాయ్వాదిత్యులు పూర్వ మొకానొక జన్మమందు నీవలెనే అశ్వమేధ యాగ హేతువైన యశ్వముగా నుండిరి. ఆ యశ్వములచే కొందఱు యజమానులు యాగము చేసిరి. ఆ యశ్వపశువులు వరునగా అగ్ని వాయ్వాదిత్యులుగా అయి యీ లోకమును జయించినవి. ఆ యగ్ని వాయ్వాదిత్యులిప్పుడు ఉంటున్న లోకమే నీకుఁ గూడ మండుము. నీవు ఆ లోకమును జయింపఁగలవు. అందువలన నీ వీ నీరు ఘ్రాగుము. ఘ్రాగనిచో నీవు జయించిన వాయువున్న లోకమునుండి నిన్ను భ్రష్టము చేయఁగలను, ఈ నీరు ఘ్రాగినచో నీ వా లోకమును జయింపఁగలవు. షడ్వింశానువాకము సమాప్తము.

వంశమకాండము పరిసమాప్తము.

ఓం

# పంచమకాండ గత విషయ సమీక్ష

చతుర్థకాండమునం దామ్నాతములైన అగ్నిచిదంగ మంత్రములు కీ పంచమకాండమునందు బ్రాహ్మణ మభిహిత మైనది. కనుకనే చతుర్థకాండమునకు అగ్నికాండమని వ్యపహార మేర్పడఁగా ఈ పంచమకాండము అగ్నిబ్రాహ్మణ కాండమని వ్యపహరించఁబడుచున్నది. చతుర్థకాండములోని మంత్రములకిది వ్యాఖ్యానరూపమని యర్థము. అగ్న్యుత్పాదనము, అగ్నిధారణము మొదలైన అగ్నికి సంబంధించిన విశేషములను ప్రతిపాదించునట్టి మంత్రముల నీ కాండము వ్యాఖ్యానించుటవలన చతుర్థకాండమునకు అగ్నికాండ మను వ్యవహారమువలె నీ బ్రాహ్మణకాండమునకు అగ్నిబ్రాహ్మణకాండ మను సార్థక నామ మేర్పడినది. ఇందు ఏడు ప్రపాఠకము లున్నవి. వానిలోని ప్రథమ ప్రపాఠకమునందు పదునొకం డను వాకములు కలవు. ఆ పదునొకం డనువాకములందు వరుసగా 'సావిత్రాహుత్యభి స్వీకారము, అశ్వభూమ్యాక్రమణము, అశ్వాక్రమణ పూర్వక భూ సంస్కారము, భూమిఖననాదులు, యజ్ఞభూమికి మృదాహరణము, ఉఖానిర్మాణము, ఉఖా సంస్కారము, అగ్నివశ్వభిధానము, ఉఖ్యజననము, ఉఖ్యధారణము, అశ్వమేధ సంబంధి ప్రయాజయాజ్యలు అను విషయములు వివరించఁబడినవి.

ద్వాదశాహాది సత్రయాగములందు అగ్నిచయన మందలి చీయమానాగ్నియొక్క అపేక్ష కలదు. ఆ యగ్నిచయనము కొఱకు చతుర్థకాండమునందు ప్రథమమున నభిహితములైన 'యుఞ్జానః' ఇత్యాది సావిత్ర హోమ మంత్రములకు ఈ కాండమునందలి ప్రథమానువాకమున ప్రథమమున బ్రాహ్మణము చెప్పఁబడినది. 'సవితా యేషు మంత్రేషు ప్రతీయతే తాని సావిత్రాణి.' సవితృదేవుని ప్రతిపాదించునట్టి 'యుఞ్జానః' ఇత్యాది మంత్రములు సావిత్రము లనఁబడుచున్నవి. యజమానుఁడు తనకు కర్మలందు ప్రవృత్తి కలుగుటకై యా సావిత్ర మంత్రములచే హోమము చేయవలెననెడి విధి యిచట చెప్పఁబడినది. అభ్రి యనఁగా భూమిని త్రవ్వుటకై యుపయోగించునట్టి కొయ్యతో నిర్మించఁబడిన త్రవ్వుకోల యనెడి సాధన విశేషము, భూమిని నిర్దిష్ట ప్రదేశమున త్రవ్వుటకై యట్టి యభ్రిని చేతిలోనికి తీసికొనుట అభ్రిస్వీకార మని యర్థము. ప్రథమానువాక మున సావిత్ర మంత్రములచే నాహుతి, అభ్రిస్వీకారము విధించఁబడినవని యర్థము.

ద్వితీయానువాకమునందు ఉఖాపాత్ర నిర్మాణమున కవసరమైన మట్టి గల ప్రదేశమునం దశ్వ మును నడిపించి యనంతరము మట్టికై భూమిని త్రవ్వవలెననెడి విధి చెప్పఁబడినది. ఆ భూమి వశ్వము నాక్రమించఁ జేయుట, భూమిని త్రవ్వుట యను క్రియలు చతుర్థకాండమునందలి మంత్రములను వర్తించుచుఁజేయవలెను. ఈ విధముగనే ఉఖానిర్మాణము, ఉఖాసంస్కారము మొదలగు విధులు తృతీయాద్యనువాకములందు చెప్పఁబడినవి. వీనికి సంబంధించిన మంత్రము లన్నియు చతుర్థకాండమునం దామ్నాతము లగుటవలన చతుర్థకాండ గత విషయ సమీక్షయందు ఉఖానిర్మాణాదులు వివరించఁబడినవి. కనుక అవి యిచట మఱల వివరించఁబడుట లేదు.

ప్రథమ ప్రపాఠకమునందు ఉఖ్యాగ్ని సవిస్తరముగ ప్రతిపాదించఁబడినది. ద్వితీయ ప్రపాఠకము నందు ద్వాదశానువాకములు కలవు. అందలి ప్రథమానువాకమునందు ఆసందియందు ఉఖ్యాగ్ని స్థాపనము, వాత్స ప్రోవస్థానము చెప్పఁబడినవి. ఆసంది యనఁగా పేమునఁ జేసిన చెక్కడము. అట్టి యాసందియందు ఉఖ్యాగ్ని మంచు టయే ఉఖ్యాగ్ని స్థాపనము. ఆసందియందు ఉఖ్యాగ్ని నుంచుటకు ముందు అమష్టించవలసిన విధానము ప్రథమానువాక మున వివరించఁబడినది. ఆసందియందు ఉఖ్యాగ్నిని పమంత్రకముగ స్థాపించిన యనంతరము ఆ యగ్నిని పదునొకండు ఋక్కుల (మంత్రముల) చే నగ్నిచయనకర్త ఉపస్థానము (ప్రార్థన) చేయవలెను. ఆ పదునొకండు ఋక్కులు సాము దాయికముగ నాక సూక్తముగ వ్యవరింపఁబడుచున్నవి. భాలందన పుత్రుఁడైన 'వత్సప్రి' యను పేరు కల మహర్షి యీ సూక్తముచే నగ్నిని ఉపస్థానము చేసి యగ్నికి ప్రియమైన స్థానమును పొందెను. వత్సప్రి మహర్షి ప్రార్థన కుపయోగించిన సూక్తము కనుక ఇది వాత్సప్ర సూక్త మనఁబడుచున్నది.

ఇఁక ఈ ప్రపాఠకమందు వరుసగా ఉఖ్యాగ్ని నయనము (ఉఖ్యాగ్నిని దేవయజన ప్రదేశమునకుఁ గొని పోవుట), గార్హపత్యచయనము, ఉఖ్యాగ్ని సంభవనము (ఆహితాగ్నితో ఉఖ్యాగ్నిని కలుపుట), క్షేత్రకర్షణము (ఆహవ

నీయాగ్ని చయనమున కై కావలసిన భూమిని నాఁగలితో దున్నుట), సికతావాపము (దున్నిన భూమియందు సికతాదుల నుంచుట), రుక్మాద్యుపధానము (బంగారము మున్నగువాని నుంచుట), స్వయమాతృణ్ణోపధానము (స్వతస్సిద్ధమైన రంధ్రము కల ఱాతినుంచుట), ఊఖాస్థాపనము (అన్నమును వండుట కుపయోగించు స్థాలి నుంచుట), అపస్యాదీష్టకోపధానము (అబ్లిం గములైన మంత్రములచే నుపధేయములైన అపస్యలనెడి ఇష్టకలను ప్రాణభృత్తు లనెడి ఇష్టకలను ప్రథమ చితియం దుంచుట), చెప్పఁబడినవి. అనంతరము ఏకాదశ ద్వాదశానువాకములందు అశ్వమేధమునకు సంబంధించిన వ్రక్రియలు వివరించఁబడినవి.

తృతీయ ప్రపాఠకమునందు పండ్రెండనువాకములు కలవు. అగ్నిచయన కర్మయందు అగ్నిని చయ నము చేయవలసిన పంచచితులలో ప్రథమ చితియందు అగ్నిచయనము ఇంతవఱకు పూర్తిచేయఁబడినది. ఇఁక ద్వితీయ చితియందు అశ్విన్యాదులైన యిష్టకలయొక్క యుపధానము విహిత మైనది. ఆ యా యిష్టకల నుపధానము చేయనిచో పంభవించెడి దోషములను పేర్కొనుచు తద్దోష పరిహారోపాయముగా నా యా యిష్టకల యుపధానమును విధించుట యిందలి ప్రత్యేకత. యజ్ఞమస్థానమున సంభవించునట్టి యంగవైకల్యము అశ్వినీష్టకోపధానమువలన పరిహరింపఁబడునని చెప్పఁబడినది. అశ్వినీ దేవతా యుక్తములైన మంత్రములచే నుపధేయములైన యిష్టక లశ్వినీష్టక లనఁబడుచున్నవి. ఏ తదిష్టకోపధానమువలన యజమానుఁడశ్వినీదేవతలచేతనే యజ్ఞమునకు చికిత్సను చేసినవాఁ డగును.

అశ్వినీష్టకోపధానానంతరము ఋతవ్యేష్టకోపధానము విహిత మైనది. ఈ యిష్టకోపధానముచే ఋతువు లన్నియు స్వీయ వ్యాపారములందు సమర్థములుగా నుండును. ఋతవ్యేష్టకోపధానానంతరము ప్రాణభృదిష్టకోపధానము విహిత మైనది. ఏతదిష్టకోపధానము చేసిన యగ్నిచయనకర్త ఋతువులందు ప్రాణములను స్థాపించినవాఁ డగును. అనం తరము విహితమైన వృష్టిసనీష్టకోపధానముచే వర్షలాభము కలుగునని చెప్పఁబడినది. ప్రాణభృదిష్టకోపధానానంతరము వృష్టి సనీష్టకోపధానము కావున, ప్రథమమున వర్షము వాయుప్రేరితమై పిమ్మట కురియుచున్నది. ప్రాణ మనఁగా వాయువు. ప్రాణభృదిష్టకోపధానము పూర్వభావి. వృష్టిసనీష్టకోపధానము తదనంతరభావి. వర్షము మొదట వాయుప్రేరితమై అనంత రము కురియుచున్నదని యిందలి సారస్యము వ్యక్త మగుచున్నది.

వృష్టిసనీష్టకోపధానానంతరము వయస్యేష్టకోపధానము విహిత మైనది. "త్ర్యవిర్వయస్త్రిష్టువ్గన్దః" ఇత్యాది మంత్రముల నుచ్చరించుచు నుపధానము చేయఁదగిన యిష్టకలు వయస్యము లనఁబడుచున్నవి. ఇవి పశుబంధికి హేతువు లగుటచే నీ వయస్యేష్టకలు పశురూపములుగా వర్ణింపఁబడినవి. పశువులు విభిన్న రుచులు, విభిన్న కర్మలును కలిగియున్నవి. నీరు త్రాగుటయందు మాత్రము పశువు లన్నియు నేకమనస్కములుగానే యుండును. ఎట్లనఁగా: — ఒక పశువు కొఱకి పాఱవేసిన గడ్డివఱకను మఱియొక పశువు తినును. అనఁగా మొదటిదానికి రుచించని గడ్డివఱక రెండవదాని కిష్ట మగుచున్నది. కనుక పశువులు భిన్నమనస్కములు. ఒక పశువు నాఁగలిచే భూమిని దున్నుచుండఁగా మఱియొకటి బండిని లాగుచుండును. ఇంకొకటి వీఁపుచే బఱువును మోయుచు. పశువులు భిన్నవ్యాపార ములు కలవనుట కీ యుదాహరణము. మధ్యాహ్నకాలమునందు పశువు లన్నియు ఒకేమాఱు నీరు త్రాగుచుండును. కావున నుదకపాన విషయమున మాత్రము పశువు లన్నియు నేకమనస్కములుగా నుండునని యీ విధముగ పశువుల యభిరుచులను, వ్యాపారములను అతిసహజముగ శ్రుతి వర్ణించినది. దీనితో ద్వితీయ చితి సమాప్త మైనది.

తృతీయ చితియందు స్వయమాతృణ్ణాదిష్టకల యుపధానము విహిత మైనది. ప్రథమ చితియందు నుప ధేయములుగా విహితములైన యిష్టకలలో కొన్ని ద్వితీయాది చితులందుఁ గూడ నుపధేయములుగా విహితము లైనవి. ప్రాణ భృదిష్టకలు, స్వయమాతృణ్ణేష్టకలు ఇందు కుదాహరణము. తృతీయ చితియందు ప్రథమమున స్వయమాతృణ్ణేష్టకోపధానము, పిమ్మట దిశ్యేష్టకోపధావము విహితము లైనవి. "రాజ్ఞ్యసి ప్రాచీ దిగ్వీరుడసి దక్షిణా దిక్" ఇత్యాది దిక్శబ్దోపేత మంత్రము లచే నుపధేయములైన యిష్టకలు దిశ్యేష్టకలు. పూర్వము భూమియందున్న దేవత లొకప్పుడు స్వర్గమునకు వెళ్లుచుండఁగా ఆ దేవతల సంబంధములైన భూమిగత దిక్కులు రక్షకులు లేకుండుటచే ఱాగుగ విశీర్ణము లైనవి. అనఁగా ఆ దిక్కుల యందలి ప్రాణులకు స్వాస్థ్యము లేకపోయెను. అప్పు డా దేవతలు ఱాగుగ నాలోచించి దిక్కులను దృఢముగఁ జేయులకు

సమర్థములైన యీ దిశ్యము లనెడి ఇష్టకలను కనుఁగొనిరి. వారా యిష్టకల నుపధానము చేసిరి. తదుపధానముచే దిక్కులు దృఢము లైనవి. అనఁగా దిక్కులయందలి ప్రాణులకు స్వాస్థ్యము కలిగినదని భావము. కావున దిశ్యేష్టకల నుపధానము చేసినచో నా దిక్కులయందలి ప్రాణులకు స్వాస్థ్యము కలుగును. ఈ విధముగ ఒక్కొక్క విధమైన యిష్టక నుపధానము చేయుట వలన ఒక్కొక్క విధమైన ప్రయోజనము కేవలము చయనకర్తకే గాక, తనతోడి ప్రజలకు, తన దేశమునకుఁ గూడ కలుగునని యీ సన్నివేశమువలన స్పష్ట మగుచున్నది. అనంతరము ప్రాణభృత్, జ్యోతిష్మతీ, బృహతీ, వాలఖిల్య నామ కములైన యిష్టకల యుపధానము విహిత మైనది.

తరువాత అక్షయాస్తోమీయేష్టకోపధానము బహువిశేషములతో విహిత మైనది. తదనంతరము పృష్టి నామ కేష్టకోపధానము, వ్యుష్టి నామకేష్టకోపధానము విహితము లైనవి. వ్యుష్టి నామకములైన యిష్టకల నుపధానము చేయుట వలన నొక విశేషము తెలియుచున్నది. పూర్వము ఈ కాలస్వరూపము దివారాత్రులకు వ్యావర్తకము కాకుండెను. దివా రాత్రులకు భేదకమైన యుషఃకాల మేర్పడకుండుటచే దివారాత్రి విభాగము లేక కాలమంతయు ఒకే మాదిరిగ నుండెను. అప్పుడు దివారాత్రి విభాగ మేర్పడుటకు సాధనములుగా వ్యుష్టి నామకములైన యిష్టకలను కనుఁగొని దేవత లా యిష్టకల నుపధానము చేసిరి. ఈ యుపధానమువలననే కాల స్వరూపము దివా నక్త భేదముచే వ్యావృత్తమయ్యెను. ఆ కారణము వలన వ్యుష్టి సంజ్ఞకములైన యిష్టకల నుపధానము చేయవలెను. ఈ యుపధానము యజమానునకు వరలోక ప్రకాశమును, అవరలోక ప్రకాశమును కలుగఁజేయుటయే గాక బుద్ధియందలి భ్రాంతిరూప తమస్సును గూడ నశింపఁజేయును. విశేషేణ ఉచ్ఛతి-తమః వినాశయతీతి వ్యుష్టిః. విశేషముగ తమస్సును నశింపఁజేయునదని వ్యుష్టి శబ్దమునకు వ్యుత్పత్త్యర్థము. వ్యుష్టిః-ఉషఃకాలః. ఉషఃకాలమువలననే రాత్రి వగలు అను విభాగ మేర్పడుచున్నది. అక్షయాస్తోమీయేష్టకోపధానముతో నారంభమైన చతుర్థచితి వ్యుష్టి నామకేష్టకోపధానముతో పూర్తియైనది.

పంచమ చితియందు అనవశ్నేష్టకాద్యుపధానము విహిత మైనది. ఈ యిష్టకోపధానము చయనకర్తకు శత్రువులు లేకుండఁజేయును. అనంతరము పురీషవతీష్టకలు, విరాడిష్టకలు, స్తోమభాగేష్టకలు, పంచమ చితియందు ఉప ధేయములుగ విహితము లైనవి. ఈ స్తోమభాగేష్టకోపధానమునే మఱికొంత విశేషముగ వివరించిన పిమ్మట నాకసదాదులైన పంచవిధేష్టకలు ఉపధేయములుగా విధించఁబడినవి. ఇటులనే చోడనామకేష్టకోపధానము, ఛందోనామకేష్టకోపధానము, పయుజ నామకేష్టకోపధానము, విధించఁబడినవి. అటుపిమ్మట ఆదిత్యేష్టకలు, ఋతేష్టకలు, యశోదేష్టకలు, ఉపధేయము లుగా విహితము లైనవి. ఈ విధముగ తృతీయ ప్రపాఠకమునందు పంచచితులు వర్ణింపఁబడినవి. చతుర్థ ప్రపాఠకము నందు చితిసంస్కారము, దానితోఁబాటు ఇంద్రతన్వాఖ్యేష్టకోపధానము, యజ్ఞతనూ నామకేష్టకోపధానము, జ్యోతిష్మతీష్టకోప ధానము, నక్షత్రేష్టకోపధానము విహితము లైనవి. అనంతరము శతరుద్రీయ హోమము విహిత మైనది. ఈ శతరుద్రీయ హోమము చతుర్థకాండమునం దామ్నాతములైన "నమస్తే రుద్ర మన్యవే" అను మంత్రములను పఠించుచుఁ జేయవలెను. ఈ మంత్రముల సముదాయము రుద్రాధ్యాయ మనఁబడుచున్నది.

"నమస్తే రుద్ర" ఇత్యాది హోమమంత్రములు గల రుద్రాధ్యాయమును మూఁడు భాగములుగాఁ జేసి హోమము చేయవలెనని "త్రేధా విభక్తం జుహోతి" అను శ్రుతి చెప్పి యట్లు హోమము చేసిన యజమానుఁ డీ మూఁడు లోక ములను శక్తిమంతములుగానే చేసినవాఁ డగునని తత్ఫలమును గూడఁ దెలియఁజేసినది. త్రేధా విభాగ మీ విధముగ నున్నది:—

(1) "నమస్తే రుద్ర.....పథావతిభ్యశ్చ వో నమః"—ఇది ప్రథమ భాగము.

(2) "నమో అశ్వేభ్యః.....అవార్యాయ చ"—ఇది ద్వితీయ భాగము.

(3) "నమః ప్రతరణాయ చ.....య ఏతావన్తశ్చ" ఇది తృతీయ భాగము.

ఈ మూఁడు భాగములనే మూఁడు ఆహుతులను హోమము చేయవలెను. ఇంక మూఁడు ఆహుతులను "నమో రుద్రేభ్యో యే పృథివ్యామ్" ఇత్యాది మంత్ర త్రయముచేత హోమము చేయవలెను. పూర్వోక్తములైన మూఁడు

మంత్రవిభాగములచేఁ జేయఁదగిన మూఁడు ఆహుతులు, ఈ మూఁడు ఆహుతులును కలసి మొత్తము ఱువు ఆహుతుఁ లగుచున్నవి. ఈ విధముగ హోమము చేసిన యజమానుఁడు మూఁడు లోకములకు క్రూరుఁడైన రుద్రదేవుని శాంతింపఁజేసిన వాఁడగును. "నమో రుద్రేభ్యః" ఇత్యాది యజుస్సులచే ప్రతిపాదించఁబడిన దేవతలు ఉత్కృష్టదేవతలు, స్వర్గదేవతలు కూడ. ఏతద్దేవతా ప్రతిపాదకములైన "నమో రుద్రేభ్యః" ఇత్యాది యజస్సులను అధ్వర్యుఁడు చయనకర్తచే పఠింపఁజేయ వలెననియు, ఇట్లు పఠింపఁజేసిన యధ్వర్యుఁ డీ చయనకర్తను ఆ యుత్తమదేవతలచే స్వర్గమును పొందించుననియు "తాభిరేవైనగ్ం సువర్గం లోకం గమయతి" అను శ్రుతి చెప్పినది.

శతరుద్రీయ హోమానంతరము అగ్నికి పరిషేచన వికర్షణాదు లభిహితము లైనవి. అధ్వర్యుఁడు ఉదకుంభ మును పట్టుకొని "అశ్మన్మూర్జం పర్వతే శిశ్రియాణామ్' (కా. 4. ప్ర. 6. అ. 1.) ఇత్యాది మంత్రమును పఠించుచు మూఁడు పర్యాయములు ప్రదక్షిణముగ నగ్నికి పరిషేచనము చేయవలెను. ఈ పరిషేచనముచేత యజమానుఁ డీ యగ్నిని పరిశుద్ధుని గాను, తృప్తునిగాను చేసినవాఁ డగును. తృప్తుఁడైన యగ్ని స్వర్గలోకమందు క్షుత్పీడా రహితుఁడును, సంతాప రహితుఁడు నగుచు ఈ యజమానుని సేవించును. చితిపై భాగమున అటునిటు చెదరివడిన యగ్నికణములను వేతసశాఖచేతను, శైవాలముచేతను అగ్నిలోనికి లాగవలెను. ఇదియే వికర్షణము. వేతసపుఁజెట్టు ఉదకములకు పుష్పస్థానీయము. శైవాలము ఉదకముల సారము. ఉదకములు దాహ నివారకము లగుటచే శాంతము లైనవి. ఉదక సంబంధియగు వేతస శైవాల ద్వయముచే వికర్షణము చేయుటవలన యజమానుఁడు "సముద్రస్య త్వా" ఇత్యాది శాంతములైన ఋక్కులచేతనే యీ యగ్నియొక్క సంతాపమును శమింపఁజేసినవాఁ డగును.

పరిషేచన వికర్షణాదుల యనంతరము అగ్నియందు వ్యాఘార హోమము, ప్రోక్షణము, వైశ్వకర్మణ హోమా దికము లభిహితము లైనవి. వ్యాఘార హోమ మనఁగా విశిష్టమైన ఆఘార హోమము. ఆహుతి విశేషమని భావము. ఈ వ్యాఘార హోమము వక్రరీతిగాఁ జేయవలెను. దక్షిణపుటంచున ఆరంభించి ఉత్తరపుశ్రోణియందు ముగించునట్లుగా హవిస్సు నగ్నియందుంచుట వక్రరీతి. దేవతలు హుతాదులనియు, అహుతాదు లనియు రెండు విధములుగఁ గలరు. ఇంద్రాది దేవతలు హుతమైన హవిస్సును భక్షించువారు హుతాదు లనియు, ప్రాణదేవతలు అహుతాదు లనియు, యజమానుఁడు మధు మిశ్రితమైన దధిచే ప్రోక్షణము చేయవలెననియు, ఈ ప్రోక్షణముచే నుభయవిధ దేవతలు సంతుష్టులై యజమానుని సంతోష పఱచుదు రనియు వివరించఁబడినది. దధి గ్రామమునందు లభించునట్టిది. తేనె అరణ్యమునందు లభించునది. మధుమిశ్రిత దధిచే ప్రోక్షణము చేసిన చయనకర్తకు గ్రామ్యమైన దధి, ఆరణ్యమైన మధువు సమృద్ధముగ లభించును. అనంతరము సమి దాధానము విహిత మైనది. అగ్నీధ్ర స్థానమునందున్న యగ్నియందు మూఁడు ఔదుంబరి సమిధలనుంచుట సమిదాధానము. సమిధల మంచిన పిమ్మట ఆ యగ్నిని పశుబంధ ప్రదేశమునకుఁ గొనిపోవలసియున్నది. "ఉదేన ముత్తరాం నయ" అను మంత్రమును పఠించుచు నగ్నియందు సమిధల ముంచవలెను. దూరదేశమందున్న బంధుజనము నుద్దేశించి పోవుచున్న పురుషుని కొనఁగునట్టి పాథేయమువంటిదే ప్రౌఢిశకుఁ బోవుచున్న యగ్నియందలి సమిదాదానమని యీ శ్రుతి పూర్వజమైన లౌకిక దృష్టాంతము నుదాహరించినది.

అనంతరము "అగ్నావిష్ణూ సజోషసే మా వర్ధన్తు వాం గిరః" అను ఏకాదశానువాక రూప మంత్రమును (చమకమను పేరుతో లోకప్రసిద్ధమైన దానిని) పఠించుచు ఇష్టకోపచితమైన చితియందు ప్రక్షిప్తమైన యగ్నియందు ఆజ్య ముచే హోమము చేయవలెనను విధి విహిత మైనది. దీనికి వసుధారా హోమమని పేరు. 'నాకు నిరంతరము ధనముండుఁగాక' యను భావనతో అహుతి హోమము చేయఁబడుచున్నది. అట్టి యీ ఆజ్యాహుతియే వరలోకమునం దీ యజమానుని తృప్తి పఱచుచున్నదై సేవించుట యీ వసుధారా హోమమునకు ఫలము. ఈ హోమము వాజప్రసవీయమని కూడ వ్యవహరించఁ బడుచున్నది. పిమ్మట కొన్ని కామ్యచయనములు, విశ్వేష్టకోపధానము, అశ్వమేధీయ స్తోత్రమునకు సంబంధించిన ఋక్సామ సామములు నభిహితము లైనవి. ఇంతవఱకు గత ప్రపాఠక చతుష్టయమునందు చతుర్థకాండము (అగ్నికాండము) లోని కొన్ని మంత్రములకు బ్రాహ్మణము చెప్పఁబడినది. ఇఁక మిగిలిన మూఁడు ప్రపాఠకములందు శేషించిన యగ్ని చయన కర్మాంగము వివరించి చెప్పఁబడినది.

పంచమ కాండ గత విషయ సమీక్ష సమాప్తము.

# తప్పొప్పుల పట్టిక

| | తప్పు | ఒప్పు | వంక్తి — | పుట |
|---|---|---|---|---|
| 1. | హరిః ఓమ్ | హరిఃఓమ్ | 2 — | 1 |
| 2. | ద్విక్ష్వేవ | దిక్ష్వేవ | 4 — | 1 |
| 3. | లందు | చర్మవత్రములందు | 15 — | 32 |
| 4. | స్థాన | ముఖ్యస్థాన | 19 — | 50 |
| 5. | ఊద్ధననతత్ | తత్ | 4 — | 108 |
| 6. | విధాయక | ఊద్ధననవిధాయక | 7 — | ,, |
| 7. | దీనికి | వీనికి | 18 — | 146 |
| 8. | చతుర్థానువాక | చతుర్థప్రపాఠక | 18 — | 210 |
| 9. | సమక్ష్య | సమ్యక్ | 14 — | 231 |
| 10. | హరిఃఓమ్ | హరిః ఓమ్ | 3 — | 241 |
| 11. | అన్నమునందు | అన్నముమ | 27 — | 281 |
| 12. | అవధానము | ఆధానము | 27 — | 282 |
| 13. | యాజ్యాత్ | యుజ్యాత్ | 14 — | 303 |
| 14. | హరిఃఓమ్ | హరిః ఓమ్ | 8 — | 315 |
| 15. | ఆహ్వాలైన | ఆహ్వాతైవ | 7 — | 350 |
| 16. | ఆలక్ష్యతే | ఆలభ్యతే | 13 — | 386 |
| 17. | కాలంభనము | ఆలంభనము | 15 — | ,, |
| 18. | మాపః | మాసాః | 32 — | 427 |
| 19. | తండి | తంత్రి | 7 — | 433 |